
# మహాభారతం

## నిఘంటువు

## ఆంధ్ర మహాభారత నిఘంటువు - 2


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 6020010004290


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

**S**ai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

# భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఆంధ్ర మహాభారత నిఘంటువు

రెండవ సంపుటం

కూర్పు :
కీ॥ శే॥ అబ్బరాజు సూర్యనారాయణ

తెలుగు విశ్వవిద్యాలయం
కళాభవన్ - సైఫాబాదు
హైదరాబాదు - 500 004.

# ప్రకాశక విజ్ఞప్తి

కాలగమనంలో భాష అనేకపరిణామాలు చెందుతుంది. ఆయా కాలాల లోని భాషా విశేషాలను తెలుసుకోవాలంటే సమకాలిక సాహిత్యం ఒక ఆధారం.

తెలుగులో వెలువడిన మహాభారతం తెలుగు సాహిత్యానికే పరమ ప్రామాణికంగా నిలిచింది. ఆదికావ్యత్వ గౌరవాన్ని పొందడమే గాక అందలి ప్రయోగ పక్కి తరువాతి కవుల ప్రయోగాలకు ఒజ్జబంతిగా నిలిచింది. దాదాపు ముప్పై దశాబ్దాలుగా మూడు దశలలో ముగ్గురు కవుల చేతి మీదుగా సాగిన ఆంధ్రమహాభారతంలోని భాషా స్వరూపంలో భిన్నత్వం గోచరించడం సహజం. వీటన్నింటినీ క్రోడీకరించి నిఘంటువు రూపంలో పొందుపరిచే ప్రయత్నానికి దోహదం చేసింది పూర్వపు సాహిత్య అకాడమి.

కీ. శే. అబ్బరాజు సూర్యనారాయణగారు ఈ నిఘంటు నిర్మాణం గావించారు అయితే వారు దీనిని సంపూర్తి చేయకుండానే గతించారు. తదనంతరం వారి కుమారులు కీ. శే. అబ్బరాజు శ్రీకృష్ణదేవుడు గారు మిగతా భాగాన్ని పూర్తి చేయడానికి పూనిక వహించారు. దురదృష్టవశాత్తు వారు కూడా సమగ్రంగా నిర్వహించకుండానే దివంగతులయ్యారు. ఇదంతా చూస్తే ఆనాడు మహాభారతం కవిత్రయం చేత సమగ్రరూపం చెందినట్లు ఈనాడు మహాభారత నిఘంటువు నిర్మాణం కూడా ముగ్గురి చేత కానీ పూర్తికాదేమో అని అనిపిస్తుంది

ఆంధ్ర మహాభారత నిఘంటువు అచ్చులకు సంబంధించి మొదటి సంపుటంగా శ్రీ అబ్బరాజు సూర్యనారాయణ గారి పేరుతో వారు జీవించి ఉన్నప్పుడే అప్పటి సాహిత్య అకాడమి పక్షాన వెలువడింది. వారు కూర్చిన నిఘంటువులో 'క' వర్గానికి పరిమితమైన భాగం ప్రకృతం రెండవ సంపుటంగా వెలువడుతున్నది. ఇది ఆంధ్రావళికి మోదం చేకూర్చగలదని నమ్ముతున్నాం.

హైదరాబాదు,
తేదీ. 11-8-1987

ప్రకాశకులు,
**తెలుగు విశ్వవిద్యాలయం**

# ఆంధ్ర మహాభారత నిఘంటువు

## క

క¹ కొన్ని ధాతువులకు వచ్చు కృత్ ప్రత్యయము.

1. అలుక (ల్క) దే. వి. (కోపము)

ఉ. ... ఆ యలుక వైరి గ్రక్కునన్, వాని నడంగ బట్టి పడ వైచి మహో గ్రత నాక్రమించెఁ బం, బాసన మేణముం బొదువు నట్లతఁ డూర్జిత శక్తి నుద్భటుం, డై నెగసెన్ సమీర సుతు నల్కకుఁ బ్రాకిడినట్లు వీఁక తోన్. విరా. 2. 340

2. కినుక(న్క) దే. వి (=కోపము)

చం. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు విల్లు ద్రెళ్లిడిం, దునిమి. ... విరా 5.176.

గీ. అనినవిని కిన్కఁబూనిన యంఁతి నగవు, చెలువు మొగమున కొక క్రొత్త వెలుపొనర్పఁ, బుండరీకాక్షుఁ డగుచెల్లఁబోయి యప్పు, డరుణ కమలాక్షుఁడగుచు మురాంతకుండు. ఉద్యో. 2.364.

3. పోక దే. వి. (ఈ పదము 'పోవు' ధాతువునకువచ్చు కృత్ప్రత్యయమే యగుట ఆధాతువునకు గల పెక్కు అర్థచ్ఛాయా భేదములతో ఆయా తావులందు ప్రయుక్తము).

i. గమనము, పోవుట.

సీ. ... ఈ దివస మతిక్రమింప కుండఁగఁ బోక యెల్లొడఁగూడు .... ఆది. 1 114.

ii. మరలి పోవుట, నివర్తనము.

చం. తన భుజశక్తియున్ విపుల దర్పము నేర్పడఁ జూచి చూచి యెట్లును దెగకున్నఁబోక యిది లోకము చక్కటి .... విరా. 4.31.

iii. గతి, మార్గము, విధము. ఈ అర్థమున బహువచనములోనే ప్రయోగములు గన్పట్టుచున్నవి.

వ. ... అమానుషంబులగు వానిఁ గొన్ని వెరమాయలంబన్ని పెక్క పోకలంబోయితి. ఉద్యో. 4.33.

iv. కపటవర్తనము, మాయ, నటన.

ఆ. ... ఇవ్విధమునఁ, బూని రాత్రి యన్ని పోకలఁబోవుట ... ద్రోణ. 3 3.

v. శృంగార చేష్ట. విలాసము.

ఉ. పొచ్చెము లేక యా నహుష పోయిన పోకలు వానికిం దగం... ఉద్యో. 1.178.

(vi) నాశము, క్షయము.

ఉ. భూమికిఁ గాఁగఁ బ్రాణముల పోక దలంపక ...భీష్మ. 1.15.

క² ద్రు. (కాన్). (కొన్నింట ఇయ్యది 'అగు' ధాతువుయొక్క నుబ్యంత రూపముగా వర్తించును.)

1. కలుగునట్లు.

కం...తరుణి విలోలా, క్షములందు బాష్పసలిలో, ద్గమముగఁ దలవాంచి యుండెఁ గడుఁగోపమునన్. అర. 3.264.

2. అగునట్లు.

గీ... ఎఱచి యాహారముగ మను

నెఱుకులైన. ఆది. 6.58.

**క³** ద్రు.

(అర్థవిశేషము లేకయే తుమున్నంత

ముల కిది యనుప్రయుక్తమగుటకాన

వచ్చుచున్నది)

ఉ. భూమికిఁగాగఁ బ్రాణములఁబోకఁ

దలంపక...భీష్మ. 1.15.

ఉ.... దేవతా విమానమ్ములు నిట్టివే

యని జనమ్ములు దానిన మెచ్చి చూడ

గన్. సభా. 1.32

ఉ. కోరిన కోర్కికిం దగఁగఁ గుంతి

సుతత్రితయంబుఁగాంచె గాం,ధారియు

నక్కడన్ సుతశతంబు ముదంబొ

నరంగ గాంచెనేఁ, బోరచియాడుఁబు

ట్టువునఁ బుట్టి నిరర్థక జీవనైతి సం,

సార సుఖావహంబయిన సత్సుతజన్మ

ముఁ గానఁబోలమిన్. ఆది. 5.129

**క⁴** ప్ర.

(వ్యతిరేక క్త్వార్థకమున ఇది పదాంత

మున వచ్చును)

కం. బాలహృదయమునన్నృపశా,ర్దూలు

నిజాధీశు నిలిపి దుష్టోరగశా,ర్దూలాభీ

ల మృగావలి, కోలిన భయ మంద

కేగె నుగ్రాటవిలోన్. అర. 2.98.

కం. అకాృలంబునరూపం, బికాృల

మునందు ఁజూపనెట్లగుఁ? గాలం,బొ

క్కవిధంబున నుండిక, పెక్కుప్ర

కారములనుండు భిన్నావస్థన్. అర.

3 384

ఛం... ధనమెట్టి వారికిం, గడుకొని

చేయకుండునె జగన్నుత గర్వము

దుర్విమోహమున్. సభా. 1.32

**కంకభట్టు:** సం. వి. అ. పుం.

కంకుఁడు అనుదానికే గౌరవవాచక

రూపము (చూ: కంకుఁడు),

ఆ. నాదు వల్లభుండు నటుఁడింత

నిక్కంబు, పెద్దవారియట్ల పిన్న

వారుఁ,గానఁ బతుల విధమ కాక యే

శైలూషిఁ,గాననంగ రాదు కంకభట్ట!

విరా. 2.152

**కంకుఁడు** సం వి. అ. పుం.

అజ్ఞాత వాస సమయమున ధర్మరాజు

పెట్టుకొన్న మాఱుపేరు. 'కంక' పద

మునకు 'యముడు' అనునర్థముకలదు.

తనతండ్రి యముఁడగుట వలన, పితా

పుత్త్రులకుగల యభేదమునుఁ బాటించి

సత్యనిష్ఠగల ధర్మజుఁడీపేరును పెట్టు

కొని యుండును,

వ. మఱియు నవసరోచితంబులగు

వినోదంబులం బ్రమోదంబు పుట్టించు

చుఁబ్రసాదంబునకుం బాత్రుఁడనై

కంకుండను నామధేయంబుధరియించి

చరియింతు....విరా. 1.73

చం. నృపనయవిద్యకుందగిన నేర్పుల

వడ్డది గొంత కొంత ధ,ర్మపరుల

సంగతిందగిలి మచ్చికనుండుదుఁబేరు

కంకుఁడే,వప్పుగొలువైన నాకునిలువన్

మది గొల్పుదు... విరా. 1.196

**కంచు** వై. వి (సం. కంసమ్)

లోహభేదము.

కం. పరపురుష సంగమంబునఁ, బరి

హృతయైయున్న యట్టిభామిని శుద్ధిం

బొరయు రజస్వలయై కం,చరయఁగ భస్మమున శుద్ధమైన విధమునన్. శాంతి 1.314.

**కంచుకుండ** వై. వి. సమ.
కంచుతోఁజేయఁబడిన పాత్ర.
గీ. కంచుకుండతో మొదవశ్వకలిత శకట మతులతిల ధేనుపీఁబాడి అను 2. 379.

**కంజము** సం. వి. అ. న.
తామర, పద్మము. (నీటఁబుట్టినది). మహాస్రగ్ధర-కమలభవ మనఃకంజ సంవాసభృంగా - సౌ ప్తి. 1.239.

**కంటకము** సం. వి. అ. న.
1 ముల్లు.
ఆ. కంపురూపుఁ దెలుఁపు గలిగియ కంటక భూరుహాదు లందుఁ బుట్టినట్టి పుష్పముల-అను. 4.5, అను. 4.7.
2. బాణాగ్రము, అలుఁగు.
గీ. కంటకము దూటియంగంబుగాడి వోవఁ, గ్రూరనారాచ మేసిన సుక్కెనతఁడు. ద్రోణ. 2.32. (సూ. అ ని, పాఠము) (ఇచ్చట కంకటము అని సం. ము. మొ. వాని యందు. సం. మున కంటకము అని పాఠాంతరముగాఁ గూడలేదు)

**కంటకావనము** సం. వి. అ న.
నరక భేదము-(ఇది మహారౌరవమున కావలనుండును. దీనికిఁ బిమ్మట అగ్నికుండము అను నరకముండును. మానవులు చేసిన పాపక్రియాతార తమ్యములను బట్టి యమధర్మరాజు వారినీ నరకముల కంపును. ఇచ్చట యమభటులు పాపులను గాల్చుదురు, నఱకుదురు, కట్టి కొట్టుదురు, ఆ పాపులను కుక్కలు గఱచును, క్రిములు తొలుచును, గ్రద్దలుముక్కులతో బొడుచును) అను 5.170.

**కంటకించు** దే. అ. క్రి.
నొచ్చు.
వ. (విదురుఁడు ధృతరాష్ట్రునితో)- జూదంబున నప్పుడే నడ్డపడి యప్రియంబగుటకు శంకింపక పథ్యంబు పలికితినది నీకురుచియింపక రోగికిఁ బథ్యాహారంబు దల కంటగించు నట్లయ్యె. ఉద్యో. 2.89.

**కంటకుఁడు** సం. వి. అ. పుం.
క్షుద్ర శత్రువు (ముల్లువలె బాధించు వాఁడు)
వ. ... అయ్యవతారంబు న,గంస కాలయవన ముర నరకబాణ ప్రముఖులైన కంటకులం జెఱుతు - శాంతి. 6.388.
సీ. కిమ్మీరదానవు నమ్మెయి నిర్జించి విగత కంటకము గావించె వనము. (తొలఁగిన క్షుద్రశత్రువులు గలది).

**కంచె** దే. ప్ర. ద్రు.
పంచమీ విభక్తి ప్రత్యయము.
ఉ. రాజగృహంబు కంచె నభిరామముగా నిలుకట్టఁగూడదు, విరా. 1.123.
వ. ... ఇట్టియకృత్యం బాచరించుట కంచె నీచేత నెట్లయినను లెస్స తొల్లి పెద్దలు సెప్పిన చొప్పవధరింపుమని యిట్లంటి. ఉద్యో. 4.308.

(అచరించుట కంటె)
చతుష్కమున కంటె అశ్వ. 2.196.
సీ. విను క్షాత్రవీర్యకంటెను వీరుఁ
దగుట - ఆది. 5.124.
తే. కంటి తనయులు నీకన్న కంటె
నొప్పియుండుదురు వారు. దివిసౌఖ్య
యోగమెస.గ. అశ్వ. 2.130.
(కన్న కంటె=కన్నదాని కంటె)

**కంఠత్వము** సం. వి. అ. న.
కంఠముగానగుట.
దానికి (గరుడ వ్యూహంబునకు) —
త్రిగర్తులతోఁగూడి భూరిశ్రవశ్శల్య
భగదత్తులును సౌవీరజయద్రథులును
గంఠత్వంబు నొందిరి. భీష్మ. 2.96.

**కంఠనాళము** సం. వి. అ. న.
గొంతు నుండి లోపలికి వ్యాపించు
గొట్టము. స్వరపేటిక యుండుతావు.
గొంతు నుండి లోపలికి వ్యాపించు
గొట్టము; స్వరపేటిక యుండుతావు.
తే. దంతములు జిహ్వ గుత్తుక తాలు
తలము, గంఠనాళంబు హృదయం
బగణ్యచరిత మఱియు లోపలనెచటి
కిమనసు మెలఁగెఁ దాఁ, గదల్పక య
చటనయాఁగవలయు. అశ్వ. 1.216

**కంఠము** సం. వి. అ. పుం
కుత్తుక, గళము, మెడ.
వ. దశార్ణ శూరదేశాధీశులు కంఠా
కారంబు దాల్చిరి. భీష్మ. 2.21.

**కంఠీరవము:—** సం.వి.అ.పుం.
సింహము (కంఠమున ధ్వనిగలది).

**కండ** దే. వి.
మాంసము, మాంసపుముక్క
సీ. తునిసిన నెత్తురునె నడును
నెమ్ములు నెఱచియుఁ గండలు నెనసి
సమరతలము ఘోరంబుగాఁ గపిధ్వజు
ముథవళహరులు కోల్మిల్ల ... ఉద్యో.
2.144.
తే. కూర్మిమైనెత్తుఁగండలు గోసియైన.
భీష్మ. 3.274.
సీ. గగనతలంబొ నెత్తురులుఁ గండలు
నెమ్ములు నొక్కయుమ్మడిన్, మొగి
తలులేకయుం గురిసె. ద్రోణ. 1.32.

**కండ²** వై. వి. (సం. ఖండః)
ఖండము, తునియ
సీ. వివిధాస్త్రతతులు వర్షింపఁ గండలై
పండఁదఱిగినట్లుండు పదాతిచయము.
ద్రోణ. 3.158.

**కండక్రొవ్వు** దే. వి.
కండలపుష్టి, మాంసమునందలి చేవ.
సీ. బడుగులనై ననుబాటించి పరికించి.
గోమున మైఁగండక్రొవ్వుదేఱ విరా.
1.101.

**కంతి** వై. వి. (సం గ్రంథిః)
కఱఁతిగడ్డవలెఁబుట్టెడు రోగవిశేషము.
ఇది పోటు మంట నొప్పితోఁగూడి
పగిలిచీమురసిక కానవచ్చును. ఏబాధ
లేకశరీరమున బొడిపివలె కొంతవఱకు
పెఱిఁగి ఆగిపోవచ్చును
కం. తిలకాదుల గంతులచే, నలమట
ఁబడువారు బడియనడిచియు ముష్టిం,
జలమున బొడిచియు సాధుల,దొలుబా
మున నొంచినట్టిదుష్ట చరిత్రుల్. అను.
5.101.

ఇక్కడ ఇది కంతియా? గంతియా? క్రంతియా? నిర్ణయింపవీలులేకున్నది. కంతి, క్రంతిఅయిన తిలకాదులఁ అని 'ల'కు బిమ్మట అఱసున్నయుండ వలయును, అట్లులేదు. గంతియందు మా? ఆపదమునిఘంటువులఁగానరాదు. ఆనందము. సం.ములలో అఱసున్నలే ని పాఠమేగలదు. తి.ప్ర 'క్రంతి' అను పాఠముతెలుపుచున్నది. ఆనంద ముద్రణమున 'క్రంతి'పాఠాంతరముగ లదు.సం.మునక్రఁతి.దీనికిఁబాఠాంతర మేయీయలేదు క్రంతిపదమును విచా ర్యము ఇది గ్రంథి యనుపదమునకు వికృతియగునేమో.

**కందము** వై. వి. (సం. స్కంధః).
పశువులమూఁపు – మూఁపురము.
ఆ. కందములప్పళించి తురగంబుల నించుక నిల్పు వైరినే, నందెలియంగ జూడుము. విరా. 5.69.

**కందము** సం. వి. అ. పుం. న.
1. గడ్డ. దుంప.
తే...కరిబృంహితముల మేల్కాంచు నట్టి, వారు కందమూలము లాహార ములుగః బొదలఁబుట్టలఁ బడియుండి పులుఁగు మెకము, లఱవమేల్కాను చుండిరే యక్కటకట. ఉద్యో. 3. 183.
2. స్థానము.
వ. నితాంత కాంతవికసిత కనకార విందసమధిక సౌరభ సంవాసిత మహా నంద కందంబులైన మందాకినీ తీరమణిమయ వేదికల యందును. అర. 1.363.

**కందమూలములు** సం. వి. సమ.
దుంపలు; వేళ్ళు.
తే. కరిబృంహితముల మేల్కాంచు నట్టి, వారు కంద మూలంబు లాహార ములుగఁ, బొదలఁ బుట్టలఁ బడి యుండి పులుఁగు మెకములఱవ మేల్కనుచుండిరే యక్కటకట. ఉద్యో. 3.183., శాంతి. 1.110.

**కందర** సం. వి. ఆ. స్త్రీ.
గుహ, గుహవంటి కనుమ.
కం. హిమశైల కందరా భాగము కదనిష్పురుష నగము గలదు. ఆది. 1.77.

**కందరము** సం. వి. అ. పుం. న.
గుహ; గుహాకారముగ నుండు కొండ నడిమి ప్రదేశము.
చం. ... ఉద్ధత హరిశూన్యమైన వసుధాధర కందరభూమి చంద మున్, మతిమనసేనఁ దోఁచెఋథమా న్యుఁడు భీష్ముఁడు లేక యుండుటన్– ద్రోణ. 1.16.

**కందర్పుఁడు** సం. వి. అ. పుం.
మన్మథుఁడు.
వ. ఇట్లు కందర్ప దర్ప గోచరుం డైన కీచకుండు. విరా. 2.38.

**కందళము** సం. వి. అ. పుం. న.
మొలక, అంకురము.
చం. దళిత నవీనకందళ కదంబక చంపక కేతకీరజో, మిళిత సుగంధ బంధురసమీరణుఁడన్ సఖుఁడు. అర. 4.138.

**కందళించు** సం. అ. క్రి.

అంకురించు, మొలచు.

మ. వినియుత్సాహము కందళింపఁగ వియద్వీథీగతు-డై. అను. 1.329

**కందళితము** సం. వి అ. న.

1. మొలకెత్తినది, పయికి వచ్చినది

సీ. ... అచ్యుతుండు, నన్నరుండును బరమానంద కందళి తాత్ములైరి — ద్రోణ. 4. 833.

2. వికాసము నొందు.

వ. విదురుండు ... భయభక్తివినయ స్నేహానందంబులఁ గందళితుం డగుచు గోవిందునకు దేవోపచారం బుల ననేక ప్రకారంబులనర్చన లిచ్చి. ఉద్యో. 3.180.

**కందు** దే. అ. క్రి.

నొచ్చు.

తే. మాలకరి పుష్పములు గోయు మాడ్కిఁ దేఁటి, పువ్వుఁదేనియగొని యెడపోల్కి నెడురు, గందకుండఁగఁ గొనునది కార్య ఫలము, బొగ్గులకు వోలె మొదలంటఁ బొడువఁజనదు. ఉద్యో. 2.57.

తే. పుచ్చికొనునప్డు పల్కుల పొందు కలిమి, యెత్తిరిమదిఁ గంద నీదింత యెఱుఁగు మధిప. శాం. 2.332.

కం. ఆయాసంబున విదురుని, కాయము సంజయుని మేనుఁగందక యున్నె, పోయిరి ధృతరాష్ట్ర మహీ, నాయకుపై భక్తిఁగాననమున వసిం పన్. ఆశ్ర. 2.13.

2. తాపము నొందు, పరితపించు, తప్తమగు.

వ. ధృతరాష్ట్ర గాంధారులుం గాల పర్యాయంబు గని డెందంబులు గంద నూరకుండుదురు. ఆశ్ర 1.20.

చం. ... నెవ్వగల సందడి డెందము గంది చేడ్పడున్. విరా. 2.293., విరా. 2.119., సభా. 2.89.

3. వివర్ణత నొందు.

(క) తేజోహీనమగు,

తే. తనకులంబునఁ బుట్టిన ధార్త రాష్ట్రులన్నదమ్ములతో విగ్రహంబు గొనుట, కుమ్మలించి వివర్ణత నొంది నట్లు, గందియెంతయుఁ జెలువేదఁ జందురుండు. ఉ. 2.107.

(చ) మ్లానముగు, వాడు.

ఆ. అతని (నలుని) కరతలద్వయా మర్దితంబులై, కందియును మహా సుగంధ కుసుమ తతులు దొంటి యట్ల తమ కంపు విడువక యుండు. అర. 2. 196.

మత్తకోకిల — పుత్రి యిట్లగునమ్మ శోకముఁబొంది కుందుచు నున్నసీ. గాత్రమొండొక కీడు పాటిలి కందు స్త్రీ. 1.193.

(ట) ఎఱుపెక్కు.

వ. . . పట్టావృత నయనయగు న ప్పతివ్రత దృష్టి పట్టంబునంచు సందునంజని యజ్ఞనపతి పదనఖంబు లంజెందిన నవి గందినం జూచి సవ్య సాచి జనార్దను వెనుక కుంజనె. స్త్రీ. 1.176.

(త) కృశించు.
మ. అటవీ దేశములందు బహుళా యాసంబులం గుంది. శాం. 1.894,
వి.
1. మాలిన్యము, నలుపు.
కం. కందుగల పసిడి గాచినఁ గంది వివర్ణమయినట్లు ..సభా. 2.89.
2; నల్లనిమచ్చ, కళంకము.
సీ. ఇందుబింబము మీఁది కందు చందంబున విరా. 4.138; విరా. 2 52.
3. కోపము.
వ. కిరీటియుం గోపించి
వ. తనకొలఁది యెఱుంగని యమ్మనుజాధము నిపుడ పట్టి మర్దింపక తక్కినగాదు వీని రాజ్యము, నిను నంతయు జేరుగాకనియెధర్మజుతోన్.
చం. అనవుడు నాతఁడిట్లులను.
వ. అని పలికి వారికందు మాన్పి — విరా. 5.311.12,13,14.

**కందుకక్రీడ** సం. వి. అ. స్త్రీ, సమ. బంతియాట.
వ. ... అప్పుర బహిరంగణంబున ధృతరాష్ట్ర పాండునందనులందఱు కందుకక్రీడాపరులయి వేడుకతో నాడుచున్నంత. ఆది. 5.206., ద్రోణ. 4—322.

**కందుకము** సం. వి. అ. పుం. న. చెండు, బంతి.
వ. అకాంచనకందుకంబొక నూతం బడి. ఆది. 5.206.

**కందువ** దే. వి.
1. ప్రదేశము, స్థానము.
వ. .... తమపాసిన కందువలురోసి యెత్తిన మెడలును. విరా. 2.240.
2. ఉనికి, ఉండుతావు.
వ ...వేదవ్యాసముని పాదంబులకెఱంగి భవత్ప్రసాదంబునం గందువగనిన కనకమ్ము మిమ్ముం బురస్కరించుకొని పోయి చేకొనం గలవాడ. అశ్వ. 1.138.
3. సంకేత స్థలము.
కం. కందువచోటికిఁ గొనిపోకందార రుగుటయు. మౌస 196
(అశ్వత్థామ) మ.పరవీరావళియిండ్ల కందువలెదం బాటించుచుం బోయినన్. సౌ. 1.162.
వ. అమ్ముని కుమారుండు కందువలె ఱింగిపోవంబోవ. ఉద్యో. 3.316.
క...పురందరుఁడరిగిన, కందువయే నిప్పుడెట్లుగాంతునెయనుచున్. ఉద్యో. 1.170; ఉ. 4.176
4. కౌశలము. నేర్పు.
(ఉత్తర బృహన్నలతో) సారథ్యంబు సేయువాడులేమికి విషాదంబునొందిన నీకందువ సైరంధ్రి చెప్పినంబ్రియం బందినిన్నుఁ దోడ్తేరనన్నుఁ బనిచిన. విరా. 4.29.
శ్లో. ఆచచక్షే హయజ్ఞానే సైరంధ్రీ కౌశలం తవ. సం. భార. విరా. 33.11.

**కంధరము** సం. వి. అ. స్త్రీ.
శిరస్సును ధరించునది, మెడ.
కం. కంధరములుదెగితలలువ, సుంధరనతిపక్వతాల సుభగ ఫలాళిబంధు

రతరాలుదామ, గ్రంధి పగఅమీఁదఁ గినిసి కవిసిన యెడలన్. విరా. 3.229.

**కంపన** సం. వి. అ. స్త్రీ.

ఒకానొకనది. తీర్థము. ఇందు స్నానము చేసిన వారు పౌండరీక ఫలంబు నొందుదురు. ఆర. 2.275

**కంపనము** సం. విశ. (అ. ఆ. అ).

వణఁకించునది, కదలించునది.

వి. అ. న.

వణకుట.

కం, వినుము నివాత స్థానం,బునఁ గంపన రహిత దీపము వెలిం గెడు చాఁ,డ్పున నంతరాత్మ వెలుగుచు,మునికి ప్రసాదంబు భంగి యుత్తమధిషణా. శాం. 5.116.

**కంపము** సం. వి. అ. పుం.

1. వణఁకు

సీ. ఇచ్చట దిక్కు-లేరెవ్వరు నాకను. భయమున మేనఁ గంపంబు పుట్టఁ విరా. 2. 83.

2. కదలిక

చం. వెరవుగనంగముల్ నుపుల వ్రేటులువమ్మగ దాఁకినప్డు,కరి రదన ప్రహారముఁగంపము నొందక యుండు మేదినీ, ధరములఁ బోల్పఁ బట్టగు నుదగ్రపు మూర్తుల కిద్దఱకు. శల్య. 1 176.

**కంపించు** సం. అ క్రి.

వణఁకు, చలించు.

తే. పాండవాగ్రజుఁ దక్కుఁదుభర్త వలను, శోకదీనుఁడై తప్పక చూచి యేడ్చి, హా మహారాజముఖ్య యెందరి గెదనుచు, నొదలు కంపింపఁ జది కిలఁబడియె నధిప. ఆశ్ర. 1. 140; భీష్మ. 1.92.

**కంపితము** సం విశ (అ. ఆ అ.)

1. చలించినది, తొలఁగినది.

చం. — — — తదంగలత లాదటఁ గొఁగిటఁ జేర్పఁగోరుఁ గం, పిత ధృతియై కలంగఁబడుఁ బెల్లగురాగర సంబు ముంపఁగాన్. ఆర. 5 197.

2 వణఁకినది.

వ. అనిన భీముఁడు భీతికంపితుఁ డగుచు గాంధారికి వినతుండై విన యంబున నిట్లనియె. స్త్రీ. 1 156.

3. వణకింపఁబడినది, కదలింపఁ బడినది.

చం ...మల్లులెల్ల భయ కంపిత మూర్తులు దాల్చి మాఱుబ,ల్కను గనువిచ్చి చూ,డను మొగం బెగయిం పను జాలకున్న. విరా. 2.8.

కం. మదన కంపితుఁడగుచున్. విరా. 1.244; భీ. 3.246.

**కంపు** దే. వి.

1. గంధము, వాసన.

చం. చనదిటులంట గంపెఱుఁగఁ జాలరు నాసిక జిహ్వాయుంజవుల్, గొనవెర వేదు .. నేదొఱంగివన్.

2 సుగంధము, సువాసన.

ఆ. కంపు రూపుఁ దెలుపుఁ గలిగియ కంటకి, భూరుహాదులందుఁ బుట్టినట్టి.

పుష్పములఁ బ్రియంబుఁ బొంది కై
కొంద్రు నిర్జరులు పూజనములఁ
గురువరేణ్య. అను. 4 5.
తే. కేళిసలిపిరి భవన దీర్ఘికలతమ్మి,
విరుల నెత్తావి నెనయంగ బెరసి
చెమట, పొదము మేనులతని కంపు
బ్రోచి తఱచు టూర్పుగాడ్పుల రి
మళముల్లసిల్ల. విరా. 2.238.
కి. దుర్వాసన, దుర్గంధము.
కం వినుకుసుమంబుల వాసించినసొ
ప్పనికంపు విడిచి చెందును సౌరభ్య
నిరూఢిందిల లట్టుల, యనఘా సు
కృతముల జీవుఁ దకలంకుఁడగున్.
శాం. 5.418

**కంపుగొను** దే. స. క్రి.
వాసనచూచు
సీ. ...కంపుగొనఁగ నానఁగానముట్ట
గవినఁగాఁదలంప, తే. నిశ్చయము
దగఁజేయఁగ నేర్పులేదు, గలవు
జీవాత్మునకు, అశ్వ. 2. 51.

**కంబము** వై. వి.
స్తంభము.
సీ. ... దాశంబుగాఁ గరతలమునఁ
బెలుచఁగం,బంబు వ్రేయుచు వెడ
పాటపాడు. విరా. 2 250.

**కంబళము** సం. వి అ. పుం.
కంబళి
సీ. హరివసుజల తారకములఁ గంబ
ళము గుజ్జులమరిన బండియు య
వలఁ....ఈఁబాడి. అను. 2.379.
(ఉన్నితో నేసిన) ఉత్తరీయము
(పయిని వైచుకొను సాలువు ము)

తే. యజ్ఞ దీక్షితుఁడైన ధర్మాత్మజు
నకు, గౌడకాంభోజపతులనేక ప్రకార,
వర్ణ కంబళములు సువర్ణవాహ,ని
వహములు దెచ్చియిచ్చిరి నెమ్మితోడ.
సభా. 2.109.

**కంబువు** సం. వి పుం. న.
శంఖము, సంకు.
సీ లలితకంబు ప్రభా కలిత పతాకా
వి,హారంబువాఁడు రాధాత్మజుండు.
విరా. 5.4.

**కంబుకంధర** సం. వి. ఆ. స్త్రీ.
శంఖము వంటి మెడగలది, స్త్రీ.
సీ. కంబుకంధర చెన్ను కైవడిదల
పోయు, నంగన సౌకుమార్యము
దలంచు. విరా. 2.292

**కంసదాసుని పుత్రుడు**
తొడలు విఱిగి వడియున్న దుర్యో
ధనుఁడు శ్రీకృష్ణ నాక్షేపించుచు
సంబోధించిన పదము. వసుదేవుని
కంసుఁడు కారాగార మందుంచుటచేత
వసుదేవుఁడు కంసుని దాసుఁడనియు
వసుదేవునకుఁ బుత్రుఁడగుటచే కంస
దాసుని పుత్రుఁగునియు భావము.

**కంసమర్దనుఁడు** సం. వి అ. పుం.
శ్రీ కృష్ణుఁడు – కంసుని జంపిన
వాఁడు.
కం. ...... మీ,రీ కార్యము సేయుం
దని, మాకానతి యిమ్ము కంసమర్దన
తెలియన్. ఉద్యో 3.79.

**కంసమర్ది** సం. వి. న్. పుం.
కంసుని జంపినవాఁడు–శ్రీకృష్ణుఁడు

కం. వినుకర్ణునకే నోడితి, నన నేటికి
నీవు నోడి తనిలజ మాద్రీతనయులు
మున్నె యోడిరి, మనతోఁగూడంగఁ
గంసమర్దియు నోడెన్. కర్ణ. 3.53.

**కంసుఁడు** సం. వి. అ. పుం.

కృష్ణుని మేనమామ, ఒకానొక మధురా పురము రాజు. ఇతఁడు కాలనేమి యంశమునఁ బుట్టెను.

సీ. దుర్వృత్తుఁడగు కంసుఁ దునిమి యాతని తండ్రిఁ బట్టంబు గట్టిన ప్రభువితండె. ఉద్యో. 3 175.

వ. కాలనేమి కంసుఁడై పుట్టె. ఆది. 3.80.

**కకుత్థ్సుఁడు** సం. వి. అ. పుం.

అసురులను జయించుటకు వృషభ రూపుఁడగు ఇంద్రుని కకుత్తు (మూఁపు)ను ఎక్కినవాఁడు, శశాదుని పుత్రుఁడగు పురంజయుడు.

సీ. శశాదుండు రాజయ్యె, వాఁడు కకుత్థ్సుఁడన్వానిఁ గనియె. అర. 4. 380.

**కకుదము** సం. వి. అ. పుం. న.

ఎద్దు మూఁపురము.

సీ. కకుదంబునందు శ్రీ కంఠుండు. అను. 3.60.

**కక్కు** దే. స. క్రి.

కడుపులోనిది వెలిపుచ్చు, వెడలించు.

సీ. సభలో నులూకునిబంచి యాడించిన పరుసదనము కక్కించి. భీష్మ. 2.393. (సం. ము)

**కక్షకుఁడు** సం. వి. అ. పుం.

వాసుకి జాతివాఁడు. ఆది. 2.212.

**కక్షము** సం వి, అ. పుం.

1. మఱుఁగు చోటు – పొద.

వ. బహుళ హయకక్షాకీర్ణంబును. శల్య. 1 361.

2. చంక.

వ. ... ... నానా విధంబులగు నక్షంబుల ముడి కక్షంబున నిడికొని. విరా. 1.184.

**కక్ష్య** సం. వి. ఆ. స్త్రీ.

1. ఏనుఁగు యొక్క అంబారిగానిఁ గుఱ్ఱముయొక్క జీనుగాని కదలకుండ ఏనుఁగు లేక గుఱ్ఱము నడుమున గట్టెడు మోకు.

వ. కనకకక్ష్యా సనాథంబులయిన మదాంధ గంధ సింధుర సందోహంబులును. (చూ. హస్తికక్ష్య). సభా. 2.177.

2. ఇంటిలోపలి భాగము, లోఁగలి. చూ. కక్ష్యాంతరము.

**కక్ష్యాంతరము** సం. వి. అ. న.

మఱియొక లోఁగలి

వ. ...... నారాయణుండు సమ్మర్ద మందగమనంబునం జని మణితోరణ సుందరంబగు రాజమందిర ద్వారంబు ప్రవేశించి కక్ష్యాంతరంబులు గడచి యేనుంగు మొగసాలఁ జొచ్చియరదంబు డిగ్గి యల్లన నడచునప్పుడు. ఉద్యో 3. 176.

వ. (ధర్మజుఁడు) అగ్నికార్యంబు నిర్వర్తించి కక్ష్యాంతరంబునకు వెడలి

**చఖరము** సం. వి. అ. పుం.

వెండ్రుకల సముదాయము.

తే. అంఘ్రితలములుఁ గుచములు నా ననంబు, గచఖరంబును నిట్లున్న యచరమూర్తి యనుపమాన భోగములకు నాస్పదంబు. విరా. 2.52.

**చము** సం. వి. అ. పుం.

తలవెండ్రుక, కేశము

చూ కచఖరము

**చుఁడు** సం. వి. అ. పుం.

బృహస్పతి కొడుకు.

చూ. చరిత్ర ఆది. 3.12. మొ.138 వఱకు.

**చ్చ** వై. వి. (సం. కచ్ఛః)

దట్టి, కాసె.

ఆ. కచ్చ యమరఁబట్టి కాళ్ళును చేతులు, గ్రేల మత్తగజములీల మెఱయ, మల్లు నెత్తివైచె. విరా. 2. 17.

**చ్చు** దే. వి.

గర్వము. బింకము.

చం. అగపడి కచ్చువెట్టి యితఁడాడిన మాటల కిప్డు బల్లిదుఁడుగఁగొనియేను బల్విరు గడున్ వడి సీతని జంప కుండనే,మిగ సమయంబు సేసిరిది. శల్య. 2.125.

**చ్చువెట్టు** దే. అ. క్రి.

(గర్వించు) చూ: కచ్చు.

**చ్ఛపము** సం. వి. అ. పుం.

వుచ్ఛముచేత పానముచేయునది, జలప్రాయ ప్రదేశమును క్షుద్ర జంతు భక్షణముచేత రక్షించునది (అమర కోశము). ముఖపుటము శరీరములోఁ జొనుపుకొనిరక్షించుకొనునది.కప్పెర వంటిమేనిచిప్ప చేత తక్కినఅంగము లను రక్షించుకొనునది, (సూ. ఆ. ని) తాఁబేలు.

వ. గరుత్మంతుఁడా గజకచ్ఛపంబు లెచ్చట నుండు నెబ్బంగివియని యడి గిన నమ్మునీంద్రుండవ్విహ గేంద్రున కిట్లనియె, అను. 1.719

**కచ్ఛపవీణ** సం. వి. ఆ. స్త్రీ.

కచ్ఛపాకారముఁ గ నుండువీణ—నారదు నివీణ

వ. నారదుఁడు హేమదండంబును మణికమండలువును కచ్ఛపవీణయుంబొ లుపుమిగులనే తెంచిన—శల్య. 2.218.

**కజ్జము** వై.వి.(సం.ఖాద్యం,ప్రా.ఖజ్జో)

ఖాద్యము, భక్ష్యము, భక్ష్యవిశేషము, అపూపము.

సీ. కజ్జంబులునుబండ్లు గంధమాల్యం బులుధృతరాష్ట్రసుతుఁడుపుత్తెర. ఉద్యో. 3.199

**కజ్జలితము** సం. వి. అ. న.

కలుషము చేయబడినది.

వ. దుర్యోధనుండు లజ్జాకజ్జలితహృద యుండగుచు. ఆర. 8.4.

**కటు** దే. అవ్య.

(సంతాపమును దెలుపును.)

తోటకము... వీరిపద, ద్వితయంబు

గడుఁజెడఁదిన్నవి సూ,చి తెనక్కఁలు
దైవము చెయ్దిగటా. శ్రీ. 1.111.

**కటకట** దే. అవ్య.

కట యొక్క ఆమ్రేడిత రూపము.
మిక్కిలి సంతాపమును దెల్పును.

చం. కటకట నాప్రతాపమునుగాసి
గఁజక్రముచేతనఁటిశే.భీష్మ. ౪.171
కం. కటకటపేరినవెన్నె,త్తుటజొత్రిలి
యున్న మేనితోఁ గొడుకే చక్కఁటిఁ
బడియున్నవాఁడొయ చ్చొటుసూపెడు
వారు లేరె చూచెదవానిన్. ద్రోణ
2.251.

**కటకటా** దే. అవ్య.

కట కట

వ. ... అట్టియెడ దుర్యోధన దుశ్శా
సన కృప కర్ణ కృతవర్మ మద్రేశ్వ
రులు మాతంగంబుల ముందఱ పెట్టు
కొని కటకటాయనుచు నింతపుట్టునే
యనుచు నింకనేమి గలదనుచు ...
ఁనుచుండ. ద్రోణ. 5.326; ద్రో.
4.272; అను. 1.274.

**కటకటఁబడు**
**కటకటంబడు** } దే. అ. క్రి.

1. కష్టపడు, బాధపడు, సంతాపపడు
కం. వంది జనంబులు మాగధ, బృం
దంబులు సంస్తుతింపఁ బెంపొందుదు
మ్రో,లందిరిగెడు క్రవ్యాదుల, క్రం
దున నీవీను లిపుడు గటకటఁ బడవే.
ద్రోణ. 2.౬౬౯.

కం ఇటయేను నిన్నుఁ బుత్తెం,చుట
యుత్తరకాల దివ్య సుఖ సంగమసం,
ఘటనకుగాదే నీకట, కటఁ బఘటకు
దీని దెలుపఁగా రావలసెన్. స్వర్గ.
40.

వ. దీనికి నీవు కటకటఁ బడినం
బోవునే. కర్ణ. 3.85ౌ.

2. కోపించు.

వ. అనుపలుకు లాలించి కర్ణుండు
కటకటంబడి కుంభసంభవున కిట్లని
నియె. విరా. 4. 97.

కం ఆలయక యందఱుఁ జెప్పం,గల
యంతయుఁ జెప్పిరతఁడు గటకటఁ
బడి య,క్కొక్కఁలువు వెడలిపోయెంద
మ్ములుఁ గర్ణుఁడు రాజలోకముందోడ
రుగన్. ఉద్యో. 4. 80.

**కటకము** సం. వి. అ. పుం. న.

1. రాజధాని.

కం...రాఁదొడగిరి భూవిభులు నలు
దిక్కులనులో. కభయంకరలీల ను
భయకటకంబులకున్ ఉద్యో. 1.51.
2. సైన్యము.

వ. ఇట్లుభయ కటకంబులు రణంబు
నకు నుత్సహించి విజృంభించి యుల్ల
సిల్లె. ఉద్యో. 4.210.
3. కడియము

వ. దొల్లిన సకుండల మస్తకంబు
లును వీర కటకంబులును మెఱయ.
ద్రోణ. 2.60.

**కటము** సం. వి. అ. పుం. న.

1. మదజలము కురియునది. ఏనుఁగు
చెక్కిలి.

సీ. మాతంగకటగళన్మద జలబహుళ
ప్ర,వాహ విలాసంబు వానినడఁచె.

కర్ణ. 1.62; సభా. 2.111.

2. కణఁత.

వ. అనుచు విరాటుండు గటంబుల దురఁగన్నులఁ గెంపుగదురఁ బలుక చప్పుడగ్గలంబుగా నాడుచున్న సరకు సేయక యుధిష్ఠిరుండు.-విరా. 5.151.

కం. అనిన విని కెంపు సొంపునఁ, గనుకవ యుగ్రమున* బొమలు గదియఁగ ఫాల,మ్మునఁ జెమట వొడమ నీ సుతుఁగనుఁ,గొని యిట్లని యెనతఁడు కటములదరఁగన్. కర్ణ. 1.248.

**కటా** దే. అవ్య.

(సంతాపమును దెలుపును).

చూ. కట; కట కటా.

**కటాక్షము** సం. వి. అ. పుం.

1. అపాంగ దృష్టి, కడగంటిచూపు.

సీ. వెలఁది కటాక్షముల్ విభునివైఁ గ్రమమున, నెగసి మోమునఁ జోఁకి మగిడివచ్చు. విరా. 5.395.

2. అనుగ్రహము.

వ; నీకటాక్షంబునుగ్రహసంరక్షణంబునం గలిగి గాండీవంబను పామునకు ఱెక్కలు వచ్చినట్లున్న యది. భీష్మ. 1.128.

వ. అనిపలికి కురుపతిదెసఁగటాక్షవీక్షణంబు నిగుడ. శల్య. 2 122.

**కటాక్షించు** సం. స. క్రి

కడగంటఁ జూచు.

వ. ఆరాజుం గటాక్షించుచు హృదయసంతాపంబుదనకు దాన ఉపశమించుకొని. ఆది. 4.77.

**కటి** సం. వి. ఇ. ఈ. స్త్రీ.

మొల.

కం. ఉరమునఁ గటిమైఁ దొడలం, జరణంబులఁగౌరవేంద్రుచతు రంగంబుల్, ధరఁజాపకట్టు వడని,ష్ఠురగతి దాఁకుచు సమీర సుతుఁడు చరించెన్. భీష్మ. 2.221; శల్య. 2.259.

**కటికి** దే. విశ.

1. అధికము, మిక్కుటము, మితిమీఱినది.

ఆ.... మేను, కంప మొందఁ గనలు గటిరిన కటికిన,వ్వెసక మెసఁగనన్న కిట్టులనియె. ద్రోణ. 2.276.

2. కఠినము, గట్టిది, క్రూరము.

సీ. కటికినేల ... ఆది. 6.178.

**కటికినవ్వు** దే. వి.

అట్టహాసము ... చూ. కటికి.

**కటికినేల** దే. వి.

ప్రక్కలేని కఠినమైననేల. చూ.కటికి

**కటుకము** సం. విశ. (అ. ఆ. అ).

1. కారము గలది, గాటు అయినది.

కం. అరుణంబులును సకంటక, తరుభవములుఁ గటుక గంధ ధామములు నొన, ర్తురు శాత్రవాభిచారిక, కరణమున నధర్వ మాంత్రికతఁ గుసుమంబుల్. అను.4 7.

2. కఠినమైనది, పరుషమైనది.

సీ. ... ... కర్ణరో, గార్తుఁడు కటుక

వాక్యములఁ దొల్లి నొప్పించిన. కష్టుండు. అను. 5. 99.

3. అప్రియము ఇంపుగానిది.

వ. అమరేంద్రుండు తనమనంబున నితనితోడ, సముచిత సంభాషణం బులు సేసెద నివ్విధంబు గటుక వచనత్వంబు గాదని యూహించి యిట్లనియె. మహా. 71.

**కటువు** సం. విణ. (ఉ. ట్వీ. ఉ.)

కారముగలది. గాటు అయినది.

కం. సుమధురమును గటువును దీక్ష్ణమునగు గంధముల ధూపకలన వరుస సుహృద్యములు సురయక్ష రక్షస్స మితులకును దత్ప్రకార జాతులకు గృపా. అను. 4.14.

**కట్టు** దే. వి.

ఒకటిగాఁ జేర్చి కట్టిన వస్తు సముదాయము, మోపు.

వ. ... ... ఇది యుంఛవృత్తియైన మానవు కళేబరంబు గావలయు ననుచు నదియునుం గైదువుల కట్టపయింబెట్టి కట్టించె విరా. 1.180.

సీ... ఇధ్మములు దర్భ, కట్టయు జల పూర్ణకలశంబుఁ బువ్వులు పఱచి వచ్చితి నేరికి నేటి మడఁగు మార. అను. 2.446.

2. మట్టి – రాయి మొదలగు వానిచే నెత్తుగా నిర్మింపబడిన అడ్డు.

తే. ధీరయైయిట్లు సమ్మదపూరమునకు గఱువతనమను బలితంపుఁగట్ట వెట్టి. విరా. 3.55.

3. చెఱువు, కాలువ మొదలగు వానిని త్రవ్వి యొడ్డునం జుట్టుప్రక్కల ఎత్తుగాఁ బోసినమట్టి (చెఱువు కట్ట, కాలువకట్ట)

ఆ. కట్టఁదగిన తరువులిడిన సుగతి గలుగు. అను. 3.330.

**కట్టనిచ్చు** దే. స. క్రి.

ధరించుటకు భూషణ వస్త్రాదు లొసఁగు.

కఁ. లలిత మణిమయ విభూషణములు రుచిరాంబరములును బ్రమోద మెడఁద నిట్టలముగ హరి కుంతీ పుత్రుల కెల్లను నిచ్చిపిదప ద్రోవది కిచ్చెన్.

వ. ఇట్లుగట్ట నిచ్చి – విరా 5.378. 379.

**కట్టలుక** దే వి (కడు+అలుక)

మిక్కిలి కోపము, మెండుకోపము.

మ ... ... కట్టలుకన్ బెబ్బులి గోలనేసినటు లుగ్రాకార మేపారఁగన్ విరా. 2.281.

చం ఘనుఁడు వృకోదరుండు దను గట్టలుకం దలపడ్డఁ గోటి కాస్యుని తురంగంబులందునిమి సూతుని కంఠ ముద్రుంచి ఆర. 6 281.

**కట్టాయితము** దే. విణ. (కడు+అయితము)

సంసిద్ధము, సన్నద్ధము.

వ. ... తానునుం బయనంపుఁ జందంబునఁ గట్టాయితంబై జనంబుల చూడ్కులకుం బండువగుచుఁబుండరీకాక్షుండు. ఉద్యో. 3.182.

**కట్టించు** దే. స. క్రి.

1. బంధింపఁజేయు.

వ. ... నిజధ్వజంబు రథంబునం గట్టించి. విరా. 4.170;ఆది.5.171.

2. నిర్మించు.

తే. గుళ్ళుఁ జెఱువులుఁ గట్టించుఁ గోరియూళ్ళుల్రగహారముల్ గావించు వాఁబికేయుఁడు ఆశ్ర. 1. 7.

**కట్టిఁడి** దే. విశ. (కట్టు+ఇడి) క్రూరము, నిర్దయము; క్రూర, క్రూరుఁడు.

ఉ. నెట్టన యాపగాసుతుఁడు నేలకు వ్రాలె ననంగ విన్ననా, కట్టిఁడి పీను లేమి విను కాఱియ కోర్వవు. భీష్మ. 1 65.

కం. అట్టేల రాకతక్కం, గట్టిఁడియే యా లతాంగి కామాతురునన్, బెట్టి యచట దానికి మన, సెట్టు నిలుచుఁడ గవు విడువ నెట్టులు నేర్చున్. విరా. 2.297.

**కట్టిఁడితనము** దే వి.

క్రూరత్వము. కఠినత్వము

కం. ఇట్టివి యెల్లను గనుగొను, కట్టిఁడితన మొందునట్లుగా నేమొకొ తొ,ల్పుట్టువునం జేసితినీ, చుట్టంబిటు నూడకుండఁ జొప్పడదయ్యెన్. స్త్రీ. 2 24.

**కట్టికొను** } **కట్టుకొను** } దే. స. క్రి

బంధించుకొను.

ఉ. పంబిన శోకభారమునఁ బ్రాణవిమోక్షముఁ గోరి కంఠదే,శంబున రాయి గట్టుకొని సన్మునినాథుఁడు నిశ్చితాత్ముఁడై, యంబుధిఁ జొచ్చినం ... ఆది. 7. 119.

సీ. .... అంతకు కింకరు లంటఁబట్టి

తే. కట్టికొనిపోయి కోసియుఁ గాల్చియును. అను 4.263; శాం.3.499.

2. (వస్త్రాదికము) ధరించు, తాల్చు.

వ. ... అక్కన్యకలన్యోన్య పరిధానంబులు పిన్నవంగాని కట్టునెడ దేవయాని పుట్టంబు శర్మిష్ఠ గట్టికొనిన. ఆది. 3.134.

ఆ. నాంచీరయేనిఁ జారుచీనాంబరం, బైనఁగట్టికొనిన-యపుడు హృదయ, మొప్పదొప్పుననక యుండురూపాదుల నలమికొనవు చక్షురాదికములు. శాం. 4.60.

చీర సక్కంగట్టికొని. శాం.3.497.

3. సంపాదించుకొను,తెచ్చిపెట్టికొను.

వ నీ చిత్తమ్మున వలవని వెఱవు గట్టుకొని యెదవు. ద్రోణ. 3.295.

వ. నిదుర సావునట్టిదకాదె పీమంగు లుంబోలె బడియున్న వారిం బొడిచి పాపంబు గట్టికొని నరకంబునఁ బడుట మేలె. సౌప్తి 1.82., ఉద్యో. 2. 222.

తే ... ఈరివారి, కొలయు నెదరుల కెల్లఁ దానుమ్మలికము, గట్టికొనికుందు నట్టులుగాదె వత్స. శాం. 6.320.

4. ధరించుకొను, మోసికొను

ఆ. ఓడివచ్చినాఁడను నుద్ధతినాకేల, యుడుకుమాని నీవ యుర్వి యేలు, గట్టుములునునేనుఁగులులేనిబయలునీ,

తలనె కట్టికొనుము ధర్మతనయ. శల్య. 2.72.

5. సంక్రమింపఁజేసికొను.

సీ. ...మంత్రులా, తనిఁబాసి యతని నందను రాజ్యమునకుఁ బట్టము గట్టి కొనిరి. అశ్వ. 1.18.

వ. నీవ సర్వసేనాధిపత్యంబునకుఁ బట్టంబు గట్టి కొమ్మనిన కర్ణ. 1.54.

**కట్టియ** వై. వి. (సం. కాష్ఠం) రూపాం. కట్టె. ఈ రూపము భారతమునఁ గానరాదు.

కాష్ఠము, పుడుక, చిదుగు.

తే. కత్తి గొడ్డలి యడుగనే కట్టియలకు. విరా. 1.78.

సీ కోట యేమఱకెప్డుఁ బాటించి గడ్డియు ధాణంబుఁ గొల్చును గట్టియలను, నేయు ... వలయువాని సమగ్రములుగ సంపాదించి. శాం. 2.284: శాం 3.8.

2. ప్రాసము, ఈటె

ఉ. కట్టియవైచె నెన్నదురుగాఁడ భవత్తనయుండు మాద్రిలేఁ బట్టిని. శల్య. 1.ఽ77.

"ప్రాసేన సహదేవస్య శిరసిప్రాహరత్ భృశమ్" సం. భార. శల్య 1.377.

3. బాణము

సీ. లీలఁ గట్టియతోడఁ గూలంగవైచియు, డొంకెన పోటులఁబొంక మడఁచి శల్య. 1 340

**కట్టియడుచు** దే. స క్రి.

ముకోౕణము మొదలగు వానికిఁగట్టి కొరడా మొదలగు వానితో గొట్టు.

కం. నఱకుటయర్థముగొనుటయుఁ, జెఱనుచుటకట్టియడిచి చేర్పాటొందంబఱచుటమొదలుగఁగల పలు, దెఱగులఁ దగవు మెయినడచు ధీరవిచారా. శాం. 876

**కట్టు;** దే స క్రి

1. (త్రాళ్లుమొదలగువానితో)బంధించు

నీ. నఱ్ఱలనైనను నలువైన వెఱవున, ముట్టియంటగఁబట్టికట్టివిడువ. విరా. 1 101

ఉ...సూతునిపీను. గు మీదఁ బాండుపు, త్రాఁగనఁ బెట్టి కట్టిరిదయాపరి వర్జిత చిత్త వృత్తులై. విరా. 3.16

సీ. శరభసింహవ్యాఘ్ర సత్త్వచయంబుల. నేడిక లెట్లట్లు యెక్కయాడి, కట్టుచువిడుచుచుఁ గణ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామమిడియె ద్రోణ 2.210.

3. వస్త్రాదులుధరించుకొను

తే. వేడ్కఁదొడిపూసికట్టియ, వ్విరటు డుత్తరుండు దోఁజనుదేరఁ గొల్వుండు బుద్ధి. విరా. 5.317.

చ. కుడువగఁ గట్టబంధులకుఁ గోటి విధంబులఁబెట్ట, జన్నము,ల్నడ పఁగ యెక్కుడుసిరియిచ్చి స్త్రీ. 1.224., ఉద్యో. 3.318, శాం. 1.348

4. కూడఁబెట్టు, సంపాదించు.

క. ఎట్టివిశిష్టకులంబున, బుట్టియు సదసద్వివేకములు గల్గియుమున్, గట్టిన కర్మఫలంబులు, నెట్టనభోగిం

పకుందనేర్తురెమనుజుల్. ఆది. ౬.57

4. అడ్డగించు, నిరోధించు

ఆ. అగ్నినంట హిమవదచలంబుఁగ దలింప, గంగఁగట్టవచ్చుఁగాని విప్ర రాజిఁబరిభవింపరాదు. ఆను. 2.155; ఆది.4.164.

5. వ్రేలఁగట్టు

చ. తైదువులెల్లగేళచ, ర్మావృతసంచయంబుగళవాకృతిగానొనరించికట్టినం బోవరుదీనిది కొక్కురులు. విరా.1. 166

క. అలుకుఁడుమృగ మదమున గ్రుమ్ము, గ్గులువెట్టుఁడుగ ప్పురమున ఁగుంకుమము నగో, దలుపూయుఁడుమణిదామక, ములుగట్టుఁడుపెద్దకూటమున సొంపారన్. ఉద్యో 3.152.

కం. కలువడములుమణితోరణ ములుఁ ఁగట్టిరిక్రముక కాండమోచస్తం, భం బులునాటిరి విరా. 5.882.

6. (కట్టగా) బంధించు

ఆ... చాపములునుదొనలు వర్మములు నసిముద్గరా, ద్యాయుధములుగూఁడ న తఁడుగట్టె. విరా, 1, 177.

కం సరకులుభారవహులకును, భరియింపఁగొలఁదియయినభంగినిమోపుల్, వెరవుపడఁగఁగట్టుఁడు.. మౌ187.

7. ఏర్పఱచు

తే. కుసుమబాణునిబాణముల్ గూడనైదు, గరఁగిసేరిమివాటించికరువు గట్టి, పోసిచేసిచైతన్య సంపుటము దగమ, టించిరొకొకయిట్టి చేడియలు గలరె. విరా. 2.27.

సీ. ... మదువులు గట్టు నెత్తురులను. సౌ. 1.177.

చం.. క, వ్వడివివిధోజ్జ్వలాస్త్రములవాని వెసన్మగిడించితాఁ కుపెల్లదరగఁజే సెమింటి కలయంతయు ఁజిట్టలుగట్టు మంటలన్. ద్రోణ. 3.152.

8. (పూలు. మణులుమొ.) కూర్చు

కం. కలపములు గూర్చి బహువిధ, తిలకంబులు వెట్టి వింత తెరువునఁ బలుపు, వ్వులు గట్టికట్టి మోద్వగదఁ దలముడుచుఁగ సరులు గ్రువ్వదద్దయు నేర్తున్. విరా. 1. 320.

కం. పెట్టక కట్టక మౌళిం, బుట్టిన క్రియ దీధితులు నభో భాగంబున్, మట్టివెలుగఁగ నింద్రుని, పట్టి కిరీటంబు వొలిచెఁ బ్రస్ఫురితంబై. విరా. 4.167.

9. (పూలు మొ.) ముడివైచు

క. కలపములుగూర్చిబహువిధ, తిలకంబులువెట్టివింతతెరువునఁబలుపు, వ్వులు గట్టికట్టిమోద్వఁగ. విరా. 1.320.

(పువ్వులుగట్టికట్టి మోద్వగ; పూలుదారమునకు గ్రుచ్చిముడి వైచిచెండు గట్టగ)

1. (ఇల్లుమొదలగునవి) నిర్మించు

ఉ. రాజగృహంబుకంటెనభిరామముగా నిలుకట్ట, గూడదు విరా 1.198

అ. క్రి.

1 అగు, ఏర్పడు.

ఉ.వెలుబలంబువురికొనక వెఱం, దెరలు చుఁగుంపులు కట్టుచు.ద్రోణ. 1.244

సీ...ప్రోవుగట్టి,నిలిచినహయంబులం బొలియింపవలయు. కల్కి. 1.368., ఆర. 7.264

వి.

1.బంధించుట, బంధనసాధనమగు త్రాడు. మొ.

వ ఇట్లెసఁగు బహుళకోలాహలంబున హయంబులునిక్కంబుఁగట్లుద్రెంచుకొని కలయఁబాఱె.సా.1.197

2.సూత్రధారణము.

సీ.కాళ్ల యొప్పిదమాడుకట్టనుజ్జ్వలము సేయఁగ.విరా 1;228

**కట్టుకొను** దే. స. క్రి. (చూ:కట్టికొను).

**కట్టుపకాను** దే. విశే.

అచలుఁడు,ధీరుఁడు

ఉ. అట్టియెడం గనుంగొని జయద్రథుఁ డున్ద్రుపగుండువచ్చియా. కట్టుపకాసులిద్దఱకు గ్రక్కుననద్దము సొచ్చి యొండొరున్. బెట్టుగఁదాఁకి. భీష్మ. 1.280

చం. కనుగొనిపార్థతుండపుడు కట్టుపకాసయివీఁకదాఁకినం,దునిమెనతండు తద్ధనువు. భీష్మ. 2.882.

ఉ.. రావుతుల్, కట్టుపకాసులైనరునిఁ కప్పిరికక్షులఁదోమంరబులన్. కల్కి. 1.377.

**కట్టుబట్టు** దే. వి. (√కట్టు).

(పశ్వాదులను) కట్టివేయుచోటు,కట్టుమట్టు

వ. కట్టుబట్లకడలఁదిగిచినంజెలంగుకరితురంగంబుల బృంహిత హేషిత ఘోషంబులకు.భీష్మ.1.78.

**కట్టువడు** దే. అ. (√ కట్టు)

బంధింపఁబడు

కం.పరధనహారణముదురితముపరికింపుమువరుణు చేతి పాశంబుల ని,ష్ఠురముగఁగట్టువడకుని,ర్భరనరకకృశాను శిఖలఁబడకు,మమీఁదన్. ఆర.4.148

**కట్టెదురు** దే. వి, (కడు + ఎదురు( ఎట్టయెదురు, మిక్కిలియెదురు

చం.ధరణిపుచక్కఁ, గట్టెదురుదక్కిపిఱుఁదునుగాని యట్లుగా, నిరుగెలనం దగంగొలిచి. విరా. 1.129

**కట్టెఱ్ఱ** దే, విశే (కడు+ఎఱ్ఱ) మిక్కిలియెఱ్ఱనైనది.

సీ. .కట్టెఱ్ఱమేను.తే.వనజసన్నిభముఖమునై యినునిమహిమ,యుజ్జ్వలాకృతి దాల్చినట్లున్నయాల,తాంగినా రాయణునిచెలియలుసుభద్ర,నరునివల్లభసంయమినాథులార. ఆశ్ర. 2.42.

శ్లో అస్యాస్తుపార్శ్వే కనకోత్తమాభా, యైషాప్రభామూర్తిమతీవగౌరీ, మధ్యేస్థితాసాభగినీ ద్విజాగ్ర్యాశ్చక్రాయుధస్యాప్రతిమస్యతస్య. సం.భా.ఆశ్ర. 27.10 (వావిళ్ల).

**కట్నము** దే.వి (రూపాం) కట్నము కానుక, కానుక గానిచ్చెడి వస్త్రము. వస్త్రము.

వ. పాంచాలవిభుండు సపరివారంబు
గా నద్ధశార్ణపతికి విందుపెట్టి కట్నం
బులిచ్చియతనియనునయాలాపంబులు
గైకొనియనిచిపుచ్చిన. ఉద్యో. 4.391.

**కఠారము.** సం. వి. అ. పుం.

1. ఖడ్గము, కత్తి

సీ. పదద్రోచియును వాలఁగడి కంద
ములు గద్రవేసియును కఠారంబులఁ
జీఱిచెఱిచి. శల్య. 1.340.

**కఠినము** సం. విణ (అ. ఆ. అ)

1 క్రూరము.

మ. అనుచున్ క్రక్కునలేచి రోషకఠి
నంబౌహాసమాసూతునె, మ్మనముద్వేగ
ముఁబొందఁజేయబలసామగ్రీ సముజ్జ్వ
లనం,బున వానిందలవట్టివంచుటయు
విరా. 2.340.

("నవీర్యే కఠినాస్త్రయః" కు సం. 4)

2. గట్టి కర్కశము.

సీ. హంసతూలికపాన్పునందు (బొందె
డుమేనుకఠినంపునేలతోఁగదిసెనేఁడు.
ద్రోణ. 2.289

**కఠుఁడు** సం. వి. అ. పుం.

1. ఒకముని (ఇతఁడు వైశంపాయనుని
శిష్యుఁడు అని సూ. ఆ. ని) సభా. 1.20

**కఠోరము** సం. విణ (అ. ఆ. అ).

కఠినము, కటువు.

కం. కర్ణునిసారథినై నను, నిర్ణయమున
కేనుబార్థునింగాచెద, నా, దుర్ణయవిచారు
నెమ్మెయిఁ, గర్ణ కఠోరమ్ము లాడికలఁ
తున్ బోరన్. ఉద్యో. 1.112.

**కడ** దే. వి.

1. సమీపము, దగ్గఱ

వ. విరాటుకడకుం జని. విరా. 1.87

క... ఎగ్గుల్, నాడివెడు వివేకశూన్యుల
కడనుండెడు నంతకంటెఁ గష్టముకలదే
ఆది. 3.149.

ఆ. అగ్నిదాహభీతి నంగారపర్ణుండు,
బమ్మరిల్లినేలఁబడినవానిఁ, గొప్పుపట్టి
యీడ్చికొనివచ్చె ధర్మజు, కడకు నింద్ర
సుతుఁడు కడిమిమెఱసి. ఆది. 7.48.,
ఆది. 6.117.

2. స్థానము, స్థలము, ప్రదేశము.

క. కొలువుగొననొల్లకుండుట, కలిగినఁ
బొమ్మనుట యంతకంటెను మేలే, వల
సినకడకేగెద నీ, తలపెయ్యది యానతి
మ్ము ధరణీనాథా. విరా. 1.224.

కం. ఎక్కడ నడచును సత్యం, బెక్కడ
ధర్మంబు పఁగు నెక్కడ గలుగుం, జ
క్కటి నిలుచుం గృష్ణుం, డక్కడ నతఁ
డున్న కడన యగు జయమధిపా.
ఉ. 3.203, ఉ. 4.178.

ఆ. ఎంతకాలమైన నిప్పాటభరియింప,
నోపనింక నరుగుమొందుకడకు. ఆది.
4.328.

3. అంతము, తుద, మితి, మేర, అవధి.

వ. అనుచు వెండియు నిగుడు మనోర
థంబులను భావరతంబులశిశిరోపచారం
బులఁ ప్రొద్దుగడపి కడగానక. విరా.
2.311.

తే. దెసలుకలయంగఁ జూచుచు దిక్కు
దనకు, నెవ్వరును లేమి వెగడందు నెంత
దవ్వు, సనిన నడవికిఁ గడ లేమియును

స్వర్గప్ర, జంబు పొదపుటయును గొంద లంబు సేయు. స్త్రీ. 1.48.

సీ. పాండుకుమారులు... వేదంబులును ధనుర్వేదాదివిద్యలుగడచుచుఁగడలేని జెలుకఁదనరుచున్న. ఆది. 8.12.

సీ. నిషుపుసఁ దూర్పును బడమరనై రెండు, గడలు నఃభోనిధి గదిసి యుండు. భీష్మ. 1 21.

4. పార్శ్వము, ప్రక్క, వంక, వైపు, పక్షము.

వ. కావునఁ బురుషులు నా కడంచేటి చూడను వెఱతురు. విరా. 1.826.

ఆ. ఎల్లకడలకు వెలువడు నింద్రియ ములు, బాలపుత్రుల ఁదండ్రియు ... నిశ్చలై కాగ్ర భావమొందు టుత్తమతపమది యుజ్జ్వలాత్మ. శాం. 5.179.

కం. వెలయంగ నశ్వమేధం,బులు వేయును నొక్క సత్యమును నిరుగ దలం,దుల నిడ తూఁపఁగ సత్యము వలనన ములు సూపు గౌరవంబున బేర్మిన్. ఆది 4.94

5. దిక్కు, గతి, ప్రాయశ్చిత్తము.

క. అరివధము పాపమని మది, మెర మెర గళిగిఁ ... దగిన మెయిఁ జేయుము భూ,వర ప్రాయశ్చిత్తము గృహ,దుర యుడుఁ ... మేలె కీడుతోఁ జననగునే.

వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుఁడు సాత్యవతేయు నాననం బాలోకించి పుత్రులుం బౌత్రులు నన్నలుం దమ్ములు జనకులు. నాచేత. మడిసిరి. తదీయ స్త్రీజనంబులు పతిసుత సోదర పితృమరణ శోక సంతాపాతిశయంబునం బల వించి పలవించి ప్రాణంబులు విడు తురు. గావున దీని సూక్ష్మంబుగా విచారించిన వనితావధ పాతకంబునుం బాటిల్లు నెయ్యది కడగా నిష్కల్మ షుండనగుదు. శాం. 1.280., 281.

6. దిక్కు, దిశ.

కం. నిగుడు దవాగ్ని జ్వాలల, వెగ డందిన మృగకులంబు విధముననతి భీతి గదిరి వలుగడ విచ్చెన. కర్ణ. 3.208., కర్ణ. 1.208.

7. కాలము. సమయము

సీ. ... సంజకడ నిత్యమును మృగం బుల కురులొడ్డి వేకువవచ్చి యొక్క మాలఁదగ పడ్డవాని గొంచరుగు. శాంతి. 3.203.

వ. ఇట్లు బహుప్రకారంబులం బో రుచు ప్రొద్దు గ్రుంకినప్పుడురణంబుప సంహరించుచు రేపకడ దొడంగుచుం బెనంగ. ఉద్యో. 4.880.

కం. కొలువిమ్ము మాపుకడ, యోధుల కెల్లను సంధ్యవడ్డ దూతలనుం జూపుల సంభావింపుము. ఆశ్ర. 1.61.

1. ఇది ద్రుతాంతముగా నుండి అందు, ఎడ, విషయమున, వలన అను నర్థముల నిచ్చును.

క చెడుతెరు వాకౌరవ్యుల, కడనిలు చుంగాక మనకుఁ గ్రౌర్యం బేలా. విరా. 3.150.

చం...గో,ప్రకరములన్ మరల్చుటకు బంధులు నీవును బోవనాకు నిం,టి కడన యునిక్కి పాడియె. (ఇంటి కడ =ఇంటి యందు) విరా 3 150,

**కడంక** } దే వి.
**కడఁక** }

1. పూనిక, పట్టుదల, యత్నము, ఉత్సాహము.

శా. ఉద్యద్విక్రములైన యీ ద్రుపద మత్స్యోర్వీ పతుల్ నిన్ను సం,పద్యోగోజ్జ్వలు జేయఁబూని కడకం బ్రాణం బులీనున్న, నిట్లుద్యోగం బెదలంగ నేమిటికి. భీష్మ. 2.18,

క్రౌంచపదవ్యూ. కౌరవసేనా వీరులు లావుంగడిమియుఁ బలమును గడఁక యెలర్పన్, ధీరత సొంపుం గ్రూరత పెంపుం దెగువయు నెఱపఁగ స్త్రీ. 1.166.

వ. (కుంతి) అని యిత్తెఱంగునఁ బెక్కులు చింతించి తలంచుకొని కర్ణునకుంబుట్టువు దెలిపి సహోదర స్నేహ భావం బావహించెద నట్లయిన నాహవంబు వలని కడంక యుడుగ కుండునె యని విచారించి. ఉద్యో. 4.58. ద్రో. 5.87,

2 ధైర్యము స్థైర్యము, బరవసము.

తే. ఇవ్విధంబునఁ గ్రందు పాటింత యైన. భీష్మకడఁక నీ సైన్యంబు భీము బలిమిఁ, జేసి యా సేనయును నప్డు సిక్కువడక. పోరె నేమని చెప్పుదుఁ గౌరవేంద్ర. భీష్మ, 3 108.

వ అమ్మహీనాయకుండు సముత్సాహదోహలియై తఱిమిన మూఁకలు కడంక యెలర్ప దర్పస్ఫురితంబు లగుచు నురవణించినం గని గాండీవి గోవిందున కిట్లనియె శల్య. 1.345.

వ. ఇవ్విధంబున విక్రమించిన భీమసేను బరవసంబును దదీయ సైనికుల సంరంభంబునుం బద్మనాభుండు ఫల్గునునకుం జూపిచెప్పె. .

వ ఇట్లు భీముకడంక గని కవ్వడి. కర్ణ. 2.358. 61.

3. చేష్ట, వ్యాపారము.

ఆ. పుట్టినంత నుండి యిట్టివి యెన్నఁడుఁ,గాననెఱుఁగనట్లుగాన చోద్య,మంది యంతరంగ మవశతఁ బొందిన, కితన నింద్రియముల కడఁక దక్కె. విరా 5. 113.

4. ఉద్ధతి, గర్వము. విజృంభణము.

కం భూరిశరాసారంబునఁ గౌరవుల కడంక యుడిపె గాంధార బలాం,భో రాశిఁ దఱియఁ జొచ్చిరి, వీరాగ్రణి సాత్యకియును విజయసుతుండున్. భీష్మ. 2. 106.

కం. ఒక్కొఁ డొకఁడ పాండవులఁ దాఁకిక సైన్యోపేత గాఢ గతి నందఱు న్మార్కొనక తలగాఁ దలపడి వారి కడంక యుడుపఁగవలయుఁ గ్రీడయ పోలెన్. శల్య. 1.170.

కం. కలఁగిన సేనలఁ గాచెద,నిలిపెద నర్జునుని కడఁక నఱపెద బాహా బలమా భీష్ముఁ డెట్ల, గ్గలిక మెఱసె

నట్లు మీకుఁ గన్నులు దనియన్. ద్రోణ. 1.33,

తే.....కమ్మీరవైరి కయ్యంబు కడకి యిట్టులుండెనె. కర్ణ. 3.166.

5. శౌర్యము, పరాక్రమము, ప్రతాపము.

సీ. మున్నను పీరలు మువ్వురకడఁ కం కొలఁదులే నెఱుఁగుదుఁ గొంత కొంత ... విరా. 3.152.

వ. ... వా కడంక గని గురువిభుం డిరువురు ఫల్గునులను బుద్ధి, గలంగు నట్లుసేసెద. ద్రోణ. 4.64.

6. కాంతి, శోభ, పటుత్వము.

(ద్రోణుఁడు అశ్వత్థామతో)

చం. తడఁబడె దివ్యబాణముల తం త్రము మంత్రము దప్పెడుం గడు, న్వడకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబుగాదు వీ,డ్వడియెడుఁ జెయ్యులంగము కడంక దొఱంగెడు వేఁట భంగిఁగ,వ్వడి తన పూన్కి దీర్చుట ధ్రువంబని బుద్ధి జనించె పుత్రకా. భీష్మ. 3.350.

7. మాహాత్మ్యము. గొప్పతనము.

కం. కడు ననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి నఱక కడ వఁగ నెగ్గుల్, నాడిపెడు వివేక శూన్యుల, కడనుండెడు నంత కంటె కష్టము గలదే. ఆది. 3.149.

**కడఁగించు** దే.సక్రి. ($\sqrt{\quad}$ కడఁగు)

1. కడఁగఁజేయు.

కం. సమరమునకుఁ బురికొల్పుచు, మముఁ దలఁచిన నుల్లికుట్టు మాటలఁ దచ్చి, త్తము లుడికించుచుఁ బాండవ, సమితిం గడఁగించు వారచట నెవ్వ రాకో. ఉద్యో. 2.242,

2. ప్రోత్సాహపెట్టు, ప్రేరేచు.

**కడఁగు** } దే, అ. క్రి.
**కడంగు** } (రూపాం.) కఱఁగు.

1. ఉద్యమించు, యత్నించు, పూను, ఉత్సహించు.

చం. అధిపుమఱది సింహబలుఁడ ప్పకుమొక్కఁగ వచ్చి నన్ను న,త్య ధిక మనోజరాగమతియై కనుఁగొంచు గడంగి యెన్నియేన్, విధములఁ బల్కె. విరా.2.170., విరా.1,128., అను. 4 408.

(దుర్యోధనుఁడు భీమునితో)

తే. .. విప్రుల వలనఁ బుట్టరైరె సత్క్షత్రియశ్రేష్ఠులవనిగావఁ,గడఁగి మీజన్మములు నిట్లకావె వినఁగ. ఆది, 6.59.

2. ధైర్యముతో నిలుచు.

తే. నేల నాలుగు నెఱఁగుల నృపుల కొలువు, లందు నేను వర్తించితి నవనినాథ. యగ్గలించి నా యెదుర బాహవ్ఫశించి, కడఁగఁ జాలెడు మల్లులఁ గాననెందు. విరా. 2.7.

మ. ... పాండవులు మోహాంధుండు భీష్ముండు కే, శవ నీవుం గడగుండు నాకు నెదురై సంగ్రామ రంగంబు నన్. సభా. 2.62.

3. మార్కొను, కవియు, తలపడు,

చం మొనలకు హెచ్చుగా మనము మున్న గడంగినఁగాక శత్రులం,గను గొని యిట్టులో:దొరు మొగంబులు చూచుచు నున్నఁ బోవునే. విరా 4.157.

ఆ. కవలవారుఁ గొడుకు గమియుఁ బాంచాల వర్గంబు వృష్ణి వరులుఁ గడఁగి రేని,నొక్క మాత్రలోన నుర్వెత్తు గొనరె దుర్యోధనాది శత ము నుద్ధవిడిన. ఉద్యో. 1.29.

కం కవ్వడి యొక్కడ కంటిరె,చి వ్వనఁ జేరుదమితండు చేద్వడఁగా నిం, దెవ్వరుఁ గడంగ లేరివి, ద్రెవ్వి పడిన ధనము లెత్తిఁగితిమి లోఁతెల్లన్. మౌస. 181.

4. సాహసించు, తెగించు.

కం. కిమ్మీర మర్దనునిచే, నిమ్మెయి నోటారఁ బెక్కులేటులు వడిద,ర్ప మ్మెదలి మూర్ఛ మునిఁగియుఁ, గ్రమ్మఱఁ గురునాథుఁడెట్లు గడఁ గెనొ యనికిన్. భీష్మ. 2.407.

కం. కుడువను గట్టను బూయను, దొడువను బోఁబనిచి కాక తొలుత మొనసారం, గొడుకుంబనుచుట కెవ్వ డుఁ,గడఁగునె నా యట్టి పాప కర్ముఁడు దక్కన్. ద్రోణ. 2.142.

5. ఉపక్రమించు, ప్రారంభించు, తొడఁగు.

కం. కొడుకుల నిధనమునకు నా, కడఁగిన హయమేధ మఖము గడచన మికినేఁ,గడు దుఃఖితుండనయ్యెదఁ, దడయక నీ విపుడు దీనిఁ దలఁగుము కడఁకన్. ఆర. 3 68.

6. సన్నద్ధమగు.

ఉ. ఆతని తమ్ముఁడైన మదిరాశ్వుఁడు కర్ణఝుళంఝుళా సముద్ధూతకులోత్థ రేణుపరిధూ సరితాంబరమైన వారణ, వ్రాతము గొల్చిరాఁ గడఁగి వచ్చె సముజ్జ్వల హేమవర్మ ని,ర్యాత రుచి చ్ఛటా పటల రంజిత హేతిమహోగ్ర సైన్యుడై. విరా. 3.146.

7. అతిశయిల్లుఁ వర్ధిల్లు.

(ఈ యర్థమునని తఱచు పాద పూరకము,)

సీ. మోహంబువలనఁ బైమురు లోభంబు లోభా వేశమునఁ గామ మగ్గ లించుఁ, గామంబు పెంపునఁ గడఁగు క్రోధంబు క్రోధంబు వైరమెంతయు నుబెరుఁ . ఆర. 4.288.

**కడఁత** దే. వి (రూపాం). కణఁత.

కడకంటికి ప్రక్కగా నుండుచోటు. శిరః పార్శ్వము.

సీ. ఆతఁడాతని పెనుఁగడఁత వాలిక యమ్ము గాడ నేయ. (కణఁత అని పాఠాం ) కర్ణ. 2 174.

కం. పెనుఁ గడఁత దొడ్డయ త్రశ, మునవై చిన నతఁడు మూర్ఛమునిఁగి రథము మీఁదన. శల్య. 1.381.

**కడకన్ను** దే వి (కడ + కన్ను) అపాంగము, నేత్రాంతము.

సీ కాంతి దళొౌ త్త నీకడగంటి

చూడ్కితోఁ బొందఁ గానని మేను
పొగులఁటయును. విరా. 2.118.

కం... నరుకడకి,న్నరుణంబగుటయు
దద్రుచి, పరంపరలతోన నిగిడె బాణ
చయంబు. భీష్మ. 2.105.

**కడకొఱవి** దే. వి,
కాలఁగా మిగిలి పొగయు కట్టె.
కం. జ్ఞాతులు తమలోఁ బొందినఁ,
జేతో మోదమున వెలిఁగి చెలువొందు
ధుర,స్నీతిం బాసిన విగతవి, భూతిం
గడకొఱవులట్ల పొగయుదు రధిపా,
ఉద్యో. 2.275.

**కడగను** దే. స. క్రి.
1. పూర్తిగాఁ దెలిసికొను,
చం. విరటుఁడు సూచుచుండ నిమ వే
వుర ముందటనట్లు ద్రోవ నా,క్కరుఁ
డునుగారు గూడదనగల్గెనె పోటరు
లైన భర్త లే,వురుగల రందె వారి
యలవుఁజలముం గడగంటి నింకనె,
వ్వరు గలరెట్లు దప్పెదనివారణఁ
బట్టిద నెందుఁ జొచ్చినన్. విరా.
2.257.

**కడకాలు** / **కడగాలు** } దే. వి. (కడ + కాలు)
1. పాదము, పాదాగ్రము
కం. వడి నసురవాత ముక్కున,
నుడుగక రక్తప్రవాహ మొలకఁగనలు
కం,గడకాలు పట్టి వానిని, మడవక
పవనజుఁడు నూఱు మాఱులు వీచెన్.
ఆది. 6.214.
(కడకాలు అని సం.ము).

**కడచేను** దే. అ. క్రి.
1. మరణించు, చచ్చు.
వ. ఇంతకు ముందు కయ్యంబు
నం గడచనిన మనవారిని వారివారిని
నేర్పడం జెప్పుమనిన. కర్ణ. 1.17.
సీ. జననాథ శల్యుండు సఱుసె
సౌబలుఁడుగీ, టడఁగె నులూకుఁడు
మడిసెనం, శప్తకులు గడచనిరి.
శల్య. 1.9.
సీ. అంబరీషుండు నా నాధ్వరంబులు
సేసి కడచని వాసవు కడకునేగి.
2. క్షీణించు, నశించు
ఆ. ఇట్లుసేసి శక్తి యెల్లను గడచన్న,
నతఁడుబ్రాలె. అను. 1.99.
3. ముగియు, పూర్తియగు, సమా
ప్తమగు.
కం. అనఘా యీయజ్ఞము విధి,
సనాథఋత్విక్ప్రయోగ సంపూర్ణంబ,
య్యెను గడచన నేరదు నడు. మన
యుడుగను భూసురోత్తమ నిమిత్తము
నన్. ఆది. 2.209.

తే. వత్సరంబునఁ గడచను వ్రతము
దాక...,గృజ్జత నెఱపి తొల్లి,యెగ్గు
సేసినవారి జయింపటోరు. విరా.
1.195., శాం. 6.126.

కం. కొడుకుల నిధనమునకు నా,
కడగినహయమేధమఖము గడచన
మికి నేఁ, గడు దుఃఖితుండనయ్యెదఁ
దడయక నీవిపుడు దీనిఁదలగు
ముకడఁకన్. ఆర. 3.68
4. కొనసాగు. నెఱవేఱు, సిద్ధించుఁ
కం. బలవంతుఁడైన శత్రుని, వలన
ప్రయోజనము గలిగి వలను కలిమిఁ

దాఁ, గలసియునది కడచనఁగాఁ
దొలఁగవలయు నమ్మెనేని ఁదుదిగిడా
లయున్. శాం.3.288

5. కడచు, గతించు, విడిచిపోవు.
వ. అనుటయు సంజయుఁ డమ్మనుజ
పతి కిట్లను వగచు గొలంది కడచని
యెుద్ధీరుండ వైవా ర్తలనవధరింపుము.
శల్య.1.109

స. క్రి.

1. దాఁటు, అతిక్రమించు
వ.అంతనినుఁడపరగిరికడచనినం గా
లోచితకృత్యంబు లాచరించి. అను.
2.299

2. అతిశయించు, మిగులు
ఉ. శృంగములేని నీలగిరి చెల్వునఁ
గ్రీడి కిరీటహీనుఁడు, య్యుంగము
పట్టెవెల్ల తలయొల్లియమౌళిదృఢంబు
గానమ, ర్చెంగురునాథ పూర్ణశశి
చెన్నునఁబూర్వ మహీధరంబుకాం,
తింగడచన్న యఁదము ప్రతీతముగాఁ
గ నటించు చాడ్పునన్. కర్ణ 3.327.

**కడచిచను** దే. అ క్రి.

1. ముందుపోవు, (బయలు దేఱినవారి
నందఱ నతిక్రమించి ముందు
గాఁబోవు)
వ...పుండరీకాక్షుండు విదురుసదనం.
బునకుం జనియెదననిపలికి యాంబికే
య ననుమతివడసి యరుగ విదు
రుండు ససంభ్రమంబునం గడచిచని
మంగళోపచార సహితంబుగా నెదు
ర్కొని. ఉద్యో 3.180

**కడచు** దే. స. క్రి.

1. (నదీసముద్రాదులను) దాటు,
తరించు, లంఘించు
తే. ప్రళయకాల సముద్రము భంగిఁ
బొంగికడు భయంకరుఁడగు భీముగ
డవనీద, వళమెనా పుత్రులకు విధివ
శము నొంది యెుక్కరిఁదమ్ముని నెఱుఁ
గరుమదముఃతన. ఉద్యో 2. 190.
తే. ఘనతర ప్రజ్ఞయను తెప్ప గలుగు
వాఁడు, సంసరణ నదికడవంగజేలుఁ
గాక, కామమును క్రోధమును మదిఁ
గలిగి ప్రజ్ఞచించునేని నక్కడ
చుట చిక్కువడదె. శాం. 5.86.
కం. వారలు వారిధి గడవఁగ,
నేరకతారున్న యెడన నిల సత్త్వము
నన్, వారిధిలంఘించె మహా. వీరుఁడు
హనుమంతుఁడనఁగవిందుఁగ పీంద్రా.
అర. 3.327

2. ఉల్లంఘించు, జవదాఁటు, అతిక్ర
మించు.
ఆ. వేదవిదిత విధుల ఆచరించుట
యూర్ధ్వ గతికిఁ దెరువు విధులఁగడచి
యెందు నాఁగఁ బడిన వానిలోఁ గక
చేయుట యధమ గతికి మార్గమనిరి
మునులు. ఆది. 3.220.

3. అతిక్రమించు, మించు,
కం. తలఁపగ రిపులకు నిమ్మగు,
కొలది గడచి వచ్చితిమి.
విరా. 4.93; 2.91.
కం వెనుక దెసవచ్చికదిసియు, దన
రథము దొలంగనిచ్చి తఱియఁబడుట
కొల్లని తలంపు గలిగి క్రీగంటన
మనలం జూచుచుం గడచి యట
నడచెన్. విరా. 2.58.

కం వడిగొని కౌరవులొండొరుఁగడవగ
మునుచనిరి వారిగర్వము సూడం,గడి
మిని ద్రుపదాధిపుతోఁ బోదువగ
దమ కలవి యగునె భుజవీర్యమునన్.
ఆది 6,67 , భీష్మ 2.80.

4. తొలగించుకొను, తప్పించుకొను
తరువోజ-ఏనును ప్రజలును నీ ధర్మ
సతియు నే యుపాయంబున నిబ్బారిఁ
గడవగా నేర్తుము. ఆది. 6.250.

సీ. బిరుదులనైనను బిఱికివాండ్రను
నైనఁజంపుచోఁ గడపఁడు జముఁడు,
స్త్రీ.1,25 ,విరా 2.208 ,ఆశ్వ3.32.

5. త్రోసి పుచ్చు.
తే.తమ్ము చేసిన దురితముల్ దలఁగఁ
బూని, ధర్మబుద్ధివై వ్రతములు పేర్మి
జలిపి, తనమ నీకు నభీష్టంబులైన
వరము, లడుగు మిచ్చెదమీ మెచ్చు
గడవనగునె. ఆర. 3,279.

7. మించు, అతిశయించు.
వ. సహదేవుండా శైనేయు నుద్దేశించి
మిమ్ము ను బాంచాలురం గడచినబంధు
వులు మాకును మమ్మును మిమ్మను
మిగిలిన బాండవులాపాంచాలుకును
వారలకంటె మాకంటె నెక్కుడు
సుహృజ్జనులుమీకునులేకునికిదెల్లంబు.
ద్రోణ. 5 371.

తే, ధర్మమును సత్యమును నుచితంబు
నిన్ను,గడవనెఱిఁగెడు వారలు గలరె
యధిప శాం. 1 90.

వ (ధర్మజుఁడు)కృష్ణనాననం బాలో
కించికర్ణునిగ్రహించుటయశక్యంబయ్యె
సుయోధనాది కౌరవులు గనుంగొన
వానిచేత బరిభవింపబడియేను జీవంబు
తో నునికిం గడచిన కష్టంబునుం
గలదే. కర్ణ. 3.62., అను. 1.84.

అ. క్రి.
1. గతించు, జరిగిపోవు.
ఉ; వారలు పూనినట్లు వనవాసము
సల్పిరి. వీరుశేచితమ్మారయఁగా బయ
ల్పడని యట్లుగ నుండెడు వత్సరం
బును జేరువ బేరువల్ గడచె.విరా.
3.106

2. తొలఁగిపోవు.
ఆ. అరయ జీవలోకమధ్రువమన నరు
నొడలి బ్రదుకుఁజావు గడవదనఁగ
వినియు. స్త్రీ. 1.88. ఉద్యో 1.107
కం. ఇమ్మహియెల్లనునీమది,యుమ్మ
లికకుఁ జాలనొచ్చె నుర్వీవర నీ,
విమ్మెయి నిప్పుడఖిలదురి తమ్ములు
గడచుటకు సమ్మదమ్మును బొదవెన్.
ఉద్యో. 1.107.

3. మేరమీఱు, మితిమీఱు, మర్యాద
నతిక్రమించు.
కం. కను వనురక్తియు నేర్పును,
గడకయు గలవారి నుఱక కడవఁగ
నెగ్గుల్,నొడివెడు వివేకశూన్యుల,కడ
నుండెడు నంతకంటెఁ గష్టము గలదే
ఆది.8. 149

4. తుదముట్టు, పారమునొందు.
కం.మనకడకునేమిదికివ,చ్చెనొకోయే
నిమ్మహాత్మ చెప్పిన పనులెల్లను
జేయువాడ గోరిన, కనకాంబర
మణులు దలపు గడవఁగ నిత్తున్.
విరా 1.187.

**కడ చేరుచు** దే. స. క్రి. (కడ + చేరుచు)=కడతేర్చు
1. గట్టెక్కించు, కృతార్థునిచేయు

కం......కౌరవుల మేటిపీవ కావున
నీవీ భారంబు పూనిమమ్ముఁ గడచేరువ
దగు నెమ్మెయిం బ్రసిద్ధ చరిత్రా.
ఉద్యో.4.145.

**కడతేర్చు** దే. స. క్రి. (√ కడతేఱు)
కడతేఱఁజేయు.

1. కొనసాగించు, నెఱవేర్చు, నిర్వర్తించు.

సీ. తొడగిన పని చలం బెడపక
యతి దుష్కరం బైన గడతేర్చు
ప్రభువులార. విరా. 3.21.

ఉ...ఆ ప్రతినల్ గడతేర్చుగాక బొం
కాడునె ధర్మజావరజుఁ డంచు దదా
ప్తులు వంత బొందగన్. కర్ణ.3.142.

2. చంపు, వధించు.

కం. కురుతనూభవుఁడుపది,దినముల
గడతేర్తు ననియె ధీరవిచారా. ఉద్యో.
4.414. చూ. ఉద్యో. 4 404.

కం కానయవశ్యము బెనఁకువ. గాని
యుపాయమునఁబగఱఁ గడతేర్చు ధృ
తింబూని నడచు నెవ్వఁడుడెం, దానం
జెయివెట్టికొని యతఁడు నిద్రించున్.
ఉద్యో 3.19.

చం.అలఘువిచార నాయలంత యార్పు
ము నన్ గడతేర్పుమెమ్మెయిన్ ఉద్యో.
3.201

**కడతేఱు**

1. నెఱవేఱు, సిద్ధించు

ఉ. ముందటియట్ల యింకఁ బదు
మూడు దినంబుల మాత్రకున్ భవ,
న్మందిర వాసమియ్యకొనినంగడతేఱు
మదీయవాంఛ విరా. 3 62.

కం. మునినాథ దేవకీ సుతుఁడును
సంక్రందన తనూజుఁడుం బూనినయా,
పని యెమ్మెయిఁ గడతేఱెనొ, వినవల
తుందేటపఱువవే పరిపాటిన్. ద్రోణ.
2.379.

కం.వినుమేను జేయఁబూనిన, పనులం
దొకటికడదీఱఁబాపాత్మ సుయోధను
బోరిగొని తలదన్నుదు, నను రెండవ
పనియుఁ దీర్పనరిగెదనెలమిన్. కర్ణ.
3.225

2. తీఱు, నశించు

తే. బుద్ధియు నుబ్రాణమును నిన్ను
బోరయఁజేయఁ,జాలు భక్తి నాకొసఁగు
ము జలధిశయన, పూర్వకర్మఫలం
బులుపొందుఁగాక, యవి ఋణంబులు
కడతేఱుటయైసుఖించు శాం. 4.?45.

3. ముగియు, సమాప్తమగు,కడచను.

సీ. ......పూర్ణ చంద్రుండు మలిను
డై కానవచ్చిన నాయువు సంవత్సరం
బునఁ గడతేఱు రాజముఖ్య. శాం.
6.126.

**కడపల** దే వి. బొ.
అంతము. చివర

వ. పాండవులువన వాసంబుసముచితం
బుగా జలిపి పండ్రెండగునేటికడపటఁ
దమకు ధర్మ దేవతా సమాగమం
బయిన. విరా 1.46.

సీ వనమున నప్పాండుతనయులుండఁ
గనందు వరుసఁ బండ్రెండగు నేటి
కడపటఁ దమకు ధర్మదేవతా సమాగ
మంబయిన విరా 1.46.

సీ. వనమున నప్పాండు తనయు
లుండగ నందు వరుస బండ్రెండగు
వత్సరంబు కడపట నింద్రుఁడు

గడఁగి పాండవహిత కారియై కర్ణుని
కవచ కుండలములు మాయా
ప్రయోగమున హరింపగఁ దలఁచిన
ఆర. 7. 252

**కడపి పుచ్చు** దే. స.క్రి. (కడపి+
పుచ్చు)

1 అభీష్టము నెఱవేర్పక పంపు

గీ శరణు సొచ్చిన రక్షింపఁజాలి
యుండి కడపిపుచ్చిన నూర్ధ్వలోక
ములు దప్పు, ఉద్యో. 1.161.,ఆర.
7.284.

2. నివారింపఁజేయు, ప్రశాంతి
నొందించు

వ. ...కృష్ణుండీయుపాయంబున
నప్పరమ సాధనంబు గడపి పుచ్చె.
ద్రోణ. 5. 390. (చూ: ద్రోణ.
5 289 )

**కడపు** :- దే.స.క్రి √ కడచు)

1. నడపు

సీ సారథి సొచ్చిఁవేరును గడపుచు
నేయుచుఁ గయ్యంబు సేయువారు.
విరా. 3.168.

వ. అనిన విని కవ్వడి నవ్వుచు
నేను గలుగ నీకు నోహటింపనేల
యంతియ వలసినః దురంగంబులఁ
దోడు గడపెద నించుక సైరించి
నిలువ వలయు. విరా. 5.187

కం....మత్స్యగంధి యనఁగా ధర్మా
ర్థంబుగఁవన తండ్రినియోగంబున
నయ్యమున నోడఁగడపుచు నుండెన్.
ఆది. 3,84

2. జరపు, వెళ్ళబుచ్చు

కం. మనమొక యేవురమీ యం,
గనయుం దోనరుగు దేర గానెయ్యెడఁ
బో,యిన నెఱగకుండుదురె యి,ద్దిన
ములు గడపంగ నెద్దిదెఱగయ్యెడినో
విరా. 1.19

వ ఇట్లు పాండవులు పాంచాలీ సహి
తంబుగా విరాటునగరంబున వర్తిం
చుచు గతిపయ దినంబులు గొఱంతగా
నేడు కాలంబు గడపిన సమయంబున.
విరా.2. 22

తే. కడపితే రాత్రి సులభసౌఖ్యంబు
గా మ,నంబు గాఢప్రసన్నమేయంబు
జాష. శాం 2.4.

3. దాటించు, తరింపజేయు

వ. అమ్మహానుభావుండు సంసార
సాగరంబుగడచుటకా దాశ్రితులను
కడపం జాలియుండు. అను. 3.316.

4. తపించు,తొలఁగద్రోలు,దాటించు.

కం కదిసిన బలములు విచ్చినఁ
గదువులఁ బెదరంగనీక గాండీవి
వెసఁ, బొదివి యట కడపెనవియును
గొనకొని తలపోలము సొచ్చె గోపాలు
రతోన్ విరా. 4,272.

5. ఈయక పొమ్మను.

క. అడిగినయప్పుడ చెచ్చెరఁ,గడపిన
బోనవ్వయేను గడుదుర్మతినై,పడఁతి
నను నిలిపితైత్షం, బిడకకడునవజ్ఞ సే
సితేల ముడిమురన్. ఆర. 5.13

సీ. ప్రాణంబులకు విధారకమన్న
మింటిజ, నంబులకుడిగి యైనను సు
భక్తి, నతిథికిఁ బెట్టుటయధికపుణ్యము
శ్రాంతు, వృద్ధుఁ దాపసు బాలువికలు

వనితఁ, గడపగాదాఁకలి గదిరి యర్థించిన. గృహమేధి అను.2 821

6. పోఁజేయు, ఎదురొ్కనకుండు.

కం. బిగువెడలక నిలిచిపడున్,నగము లువేతసచయంబు నమ్రంబై పెల్లగు మావేగము గడపియె, సఁగుఁ బూర్వ స్థితిన బ్రదుకు సమ కూరంగన్.శాం 8.88

7. ఆఁపు. ఆఁగఁజేయు

సీ. మనమునను బ్బమై మాట నాలుక కురాఁగడగిన నాడక కడపి కడపి విరా. 8.55

8. విడిచిపెట్టు, వదలు.

స్త్రీ. బిరుదుల నైనను బిజికివాంద్రను నైనఁ జంపుచోఁ గడపఁడు జముఁడు నేర్పు, లావును మర్త్యుని చావు మాన్ప గలేవు రణ మొంర్చినఁగాని కాదె మర ణము స్త్రీ 1.15

కం. బలిభిక్షము, గడపకిడ స్వలయు సుదేవపిల్ప పూజనంబుల కాలంబుల, అను 5.296.

(కుంతి కర్ణునితో నన్నమాటలు)

చం గొంతిహృదయంబున శోకముని వ్వటిల్లని.ట్లనునిది దైవ సంఘటన మక్కట యెట్లును దప్పనేర్చునే, యనుపమసత్య విస్ఫురణ నాడినమాట మజాకుమన్ననీ, యనుజుల నల్వురం గడపు మర్జునుచేతకుసమ్మతించితిన్. ఉద్యో. 4.70.

శ్లో. త్వయా చతుర్ణాః భ్రాతౄణా మభయం శత్రుకర్షణ దత్తం తత్ప్ర తిజానీహి సఁగర ప్రతిమోచనమ్ సం. భార. ఉద్యో. 145.26.

**కడమ** దే. వి.

కొఱఁత, లోటు, లోపము, వెలితి

స్త్రీ. అన్నకుమార నీయట్టి సత్పుత్రుఁడు గలుగ మాకేమిటఁగడమ సెపుమ. అర. 5.105.

2. శేషము, మిగులు

కం. తెగఁదీర్పకతగనార్పక, తెగటార్పకకడమకొంత ద్రిక్కఁగనున్నన్. జగదీశ యప్పు నగ్నియుఁ బగయును కడుఁబెరుగుఁ గీడు వాటిల్లు దుదిన్. శాం. 3.226.

విణ.

1. శేషించినది, మిగిలినది,అన్యము, ఇతరము.

వ. కులతియును దాని రెండుభాగసులు సేసియందొక భాగంబు భీమునకుం బెట్టి తక్కిన భాగంబు కడమకొడు కులుందాను గుడుచు ఆది 6.238.

**కడమవడు**. దే. అ. క్రి.

1 మిగులు, శేషించు

బంధురవృ... ద్రౌపది పుత్రులలో, నొకడును బ్రదుకక పొడిపొడియుఁగ నయ్యూర్వికి వారల మామల మస్తకములు కడమ వడక వడి బలిగా సంతసమందు పిశాచతతుల్. స్త్రీ. 1 115.

2. కొఱఁతపడు, తక్కువయగు

చం ఎడపక వాఙ్మనః క్రియల నేరికి హింస యొనర్పఁబూన రెయ్యెడలను దీనులం గరుణ యేర్పడఁ బ్రోవన చూతు రిచ్చుచోఁక,డమ వడంగ ని కెదిరి కాంక్షితముల్ తుదిముట్టఁదీర్చు

రెక్కుడు మది గూర్తు రాశ్రితులకు
న్విను మిన్నియు నార్యధర్మముల్.
ఆర. 7.227.

**కడయెయ్యు** దే. అ. క్రి.(కడ + ఎయ్యు)
1. సమాప్తమగు, ముగియు, అంతమగు, నిశ్శేషమగు
(ద్రౌపది కీచకుని వలని పరాభవమును భీమునకు జెప్పుచున్నమాటలు)
ఉ. అక్కట మోసపోయి యడియాస
లం జావక యున్నదానము, న్నొక్కడ
నే దురంత దురితోత్కట బాధలం
బెట్టియున్న నా, కెక్కడి దుఃఖశాంతి
కడయెయ్యుట యెమ్మెయికల్గనేర్చుమీ,
ముక్కుననూర్పుగల్గనొక మూర్ఖునిచేఁ
బడితిన్ సభాస్థలిన్. విరా. 2. 226.

2. ఫలించు
కం. ఆసుకృతము గడ యెయ్యిమ, హా
సత్త్వాయోగ సేవనారామత ను,
ద్భాసితుఁడ వగుచు నిష్ఠా, వ్యాసంగ
విహారి వగు మనామయలీలన్. శాం.
5-260
తే. బ్రాహ్మణత్వంబు గడుదుర్లభంబు
దాని, నెట్టకేలకుఁ గనికడయెయ్యఁజేయ,
వలదె తపమునద మంబు నిశ్చల వివేక,
సంపదయు నూఁదినరుఁడు దుస్సంగము
డిగి. శాంతి 6.230.

**కడలి**: దే.వి. (కడలు + ఇ, అలలు కలది) సముద్రము
తే. పాలకడలి తీరమునఁ దపంబు
సేసి శాం 6 401
చూ కడలు

**కడలు** దే. వి.
అల, తరంగము
ఆ. పాలకడలి కడలపాటియై యొప్ప
న, ప్పాన్పునందు శౌరి పవ్వళించె.
ఉద్యో 3.244
(సం.ము న ఇది పాఠము. ఆ ము ఇది
పాఠాంతరముపాలకడలికకడపాటియై
యనునది పాఠము కాని ఇది సం.ము
న పాఠాంతరముగఁ గూడలేదు)

**కడలుకొను** దే. అ.క్రి. (కడలు + కొను)

**కడలొ్కను**: అతిశయించు.
కం. తలపడి తలమీఱిన కాల్బలముల
బొడిసేయు మఱియు ఁ బైపైఁ బీనుం,
గులఁ ద్రొక్కికొనుచు వెసముం గలిమొన
గవియుటయు గడకకడలు కొనంగన్
విరా. 4.152.
కం. ఉత్తరనలంకరింపను దాత్తాభర
ణాది వస్తుతతి యొసఁగి నరేం, ద్రోత్త
ముఁడు నేర్పుగలచెలి, కత్తియలం ఖు
చ్చెఁ బ్రాతి గడలుకొనంగన్ విరా.
5.288
2. వ్యాపించు, ప్రవించు, కాఖు
కం. అనవినుచు తేరుదిగి గ్ర.కుక్కనఁ
గౌఁగిటఁజేర్చె విరటు కొడుకును
గుంతీ, తనయుఁడు సమ్మదమునఁదన
కనుఁగవఁగడు నశ్రువారి గడలుకొనం
గన్. విరా.4,1F2
మ... ... గ్రద్దె పొందెదలి వీకంగే
సరంబుల్ గడ, లొక్కనఁ దోడ్తో మదు
వుచ్చి పేరెలమి ఁబొల్పుం బొందె నంభో
జముల్ ఉద్యో. 2 110.
3. క్రమ్ము, పొదువు, పొందు.
చం. ... నద్గదిక నెలుంగుగడలుకొన.
ఆశ్ర. 2,31. మౌస. 107.

4 పెనఁగొను పిరిగొను

కం తన తనువు వనితమేనును, గను
గొని యచ్చెరువు ముదముఁ గడలు
కొనఁన,మ్మునితో భవత్ప్రభావము,
గొనియాడగదరమె మాకు గురుతర
కరుణా.అను 2.312

5. పొంగు, ఉప్పొంగు

ఆ....కథవినంగనాకు గౌతుకంబు,
మనమునుండిగడలుకొనుచున్నయది.
ఉద్యో. 3. 412.

వ...కర్ణుండుకనలునఁగనుఁగవకెంపు
గడలుకొన నమ్మద్రపతిం జూచు
చుంజూచి.. కర్ణ 3. 816.

**కడలు కొలుపు** | **కడలు కొల్పు** | దే స క్రి.

(√ కడలు + కొను)

1. వ్యాపింపజేయు

వ...క్రొత్తయగు కాంతిప్రవాహం
బులం గడలు కొల్పు పుప్పొళ్ళుదుల్చి
రాల్చుచుం బొలయు మలయానిలం
బునం గ్రాలుమవ్వంపుఁదీవలఁగడివో
యితొరగిన విరుల వలన మీన కేతన
పురాతన బాణశాలలంబోని లతా
మండపంబులును విరా, 2.240.

సీ.కనుకమై నిగిడిన కనుఁగవ మెఱుఁ
గుల గములు ముందట గెంపుగడలు
కొలుప ద్రోణ. 1.817.

**కడవ** వై వి

1. కుండ

సీ . నృప విను కడవకు సారెపై
నమరమృత్తికయిడునపుడు విరియుట
యును...గీ. గలుగుగతి మేనికెట్లును
గలుగుఁజేటు స్త్రీ. 1.34.

తే.... ఓటి కడవ నీళులు వెట్టిన
కరణియగున,పాత్ర జనులకుఁబెట్టుట
పౌరవేంద్ర. శాం, 1.332.

**కడవఁజెప్పు** దే, స. క్రి.

1 మిగిలినది చెప్పు

కం.చెప్పంగలయది యెల్లను, జెప్పితి
నీకింత గడవఁజెప్ప నొకఁడులే,
దిప్పాట నెలల నాటిటఁ, జొప్పడు
యోగంబు నియతి శుద్ధాత్మునకన్,
అశ్వ. 1.229.

**కడవఁజేరు** దే. అ. క్రి.

1, కూటికుండదగ్గరకుఁజేరు,తిండితిన
బోవు చూ· కడవ. ౕవ అర్థము.

**కడవంబడు** దే. అ. క్రి. (√ కడచు.
స్వార్థమున పడు)

1. మించిపోవు, చేజారిపోవు.

కం. పరిభవ కరుఁడగు కీచకుఁ,బరి
మార్చుట యిపుడు గడవఁబడియె
నెయిమ్మె, దురపిల్లనేల వ్రేల్మిడిఁ,
బొరిగొని నీమనము కలఁకపుత్తు
లతాఁగీ. విరా. 2.188 ,కర్ణ.3,2/3.

2. జరిగిపోవు, గతించు

కం. వెదపనికి నాలి జంపుఁ,గొడుకుఁ
బనిచి వచ్చినాఁడ గ్రూరత్వమునం,
గడవంబడునొకొ పనియని,కడువెస
జనుదెంచె న్నకుకణములు దొరఁగన్.
శాం. 5.281. ఉద్యో. 4.187.,
ఆది. 2.221.

కం. పదపడి దుస్తరమగు నీ, పదు
మూడవ యేడు గడవబడుటయరిది.
ఉద్యో. 1 9.

వ. కడవం బడినదానికి వగవంబని

లేదు. కర్ణ. 1.226.

**కడవఁబలుకు** దే. స. క్రి.

1. నిందించు, నిరసించు

కం. మతిమంతులైనవారికి, హితులగువారలెఱిగింతురుదు,స్థితిగాకుండఁగ గార్యము, గతి యొత్తియుఁ దప్పులిడియుఁ గడవఁబలికియున్. సౌ 1.80.

**కడవం బెట్టు**
**కడవఁ బెట్టు** } దే. స. క్రి.

1. తొలఁగించు

కం.ఆవద గడవంబెట్టగ, నోపితుభంబైనదానినొడగూర్పను మా, కిపుట్టువునకుఁ బాండుక్ష్మాపాలుఁడు నిన్నుఁజూపి చనియె మహాత్మా.ఉద్యో. 3.6.

2. (కష్టాదులనుండి)దాటించు,తరింపజేయు

సీ. మీ దయాసుకృతాదుల పెంపు మిమ్ముఁ గడవబెట్టకున్నె. ఉద్యో. 1.106

కం. నడవడి యను మన్నింటిం,గడవం బెట్టంగ నోడకరణిం దగి తా, నొడఁగూడు ననిన సత్యముఁ,గడచిన గుణ మింక నొండు గలదే యరయన్. ఉద్యో. 2.39.

3. ఉద్ధరించు

కం ఆపత్సముద్రమగ్నం,బైపోయెడు నస్మదన్వయ. బు పెంపెసఁగం, దేపయయి కడవఁబెట్టిన, నీపుణ్యచరిత్రకీర్తనీయము తల్లీ. అర 7.273.

**కడవఁబోవు**: దే. అ క్రి.

1. మించిచను. దాఁటిపోవు. అందకుండ వెళ్ళు

కం, గోవులకు వెనుక యైవెసఁ,బోవుచున్నాఁడు గడవఁ బోవక యుండం బోవలయు నడ్డపడియెడు, దీవసమెడఁ గలిగెనేని దేవర కడకున్. విరా. 3.137.

**కడవసము** దే. వి

ధార్యచర్మము =ధరించుట కుపయోగించు తోలు

కం. కడవసములుఁ గోలలుఁగ, ప్పడములు వీరలధనంబు. ఆది. 7.225.

**కడవాఁడు** దే. విఙ. (కడ + వాఁడు

1.సమీపమందుండువాఁడు, సేవకుఁడు (నకులుఁడు ధర్మరాజుతో నన్న మాటలు)

కం ...నా తొంటివిధం, బా మనుజేశ్వరుఁడడిగిన నే మీకడఁవాడ నందు. విరా.1.96

2. చివరవాఁడు, కనిష్ఠుఁడు.

చూ: పైని యుదా

**కడింది**
**కడిఁది** } దే. విఙ

1. గొప్పది. అధికము, పెద్దది

చం....కోలు పులినైనను గారెనుపోతునైనను, న్మదకరినైన నుగ్ర మృగనాథుని నైనను గట్టి ముట్టి బె,ట్టిదము గఁగాలఁగేలను గడింది మ గంటిమియుల్ల సిల్లఁబ,ట్టుదు. విరా. 1.78.

అ అనుచు బెలుచ నొంప నచ్చటి జనములు,గలఁగియపుడు మేలుఖాంచి

చూచి, భయముతోఁప గడిఁదిబలుగా ముగాఁ దమ యుల్లముల దలంచి యొదిఁగియుండ. సౌ ప్తి. 1.157.

2. అసాధ్యము, అశక్యము.

ఉ....అమ్మహాత్ముల కరిష్టము లేమిట నెందునేలపా,టిల్లెడు వారిఁగాన్పనుగ డిఁది తదీయ మహానుభావలన్. విరా. 3.93.

వ....నీయందు సర్వభారంబును బెట్టి సుఖినై యుండెదనడపుటనీ కెప్పుడేనిఁ గడిఁదియైతోఁచె నప్పుడేను దోఁచి సమస్తంబును సునీతంబు సేయంగల వాఁడననియె. శాం.3 517.

ఆ నవసి పొవసి యనుదినముఁబర ప్రేష్యలై యునికి దలఁ పనర్థమునక చూవె, యట్టి దుఃఖ లబ్ధమైన యయ్యర్థంబు, విడుచుటెవ్విధమునఁ గడిఁది గాదె. అర 3.111

3 బలముగలది, భయంకరము. ద్రోణ. 1.223.

వ...కడింది పగఱకు హృదయశల్యం బగుట గాదె నీకు శల్యుండను నభిదానంబయ్యె. కర్ణ. 1.252.

మహా|స్గర...తన్నెల్లవారుం గడింది యసుర సాఁగానతి క్రూరచేష్టో,ద్ధతి యొప్పఁజొచ్చి సైన్యాస్త్రముల నతని యస్త్రుఁబులద్రుంచి. సౌ ప్తి 1.181.

4. శౌర్యము గలది, పరాక్రమము గలది.

వ.. వెడఁగువడుచుం బెనంగు కడింది మగలును ద్రోణ. 1.280.

వ కవలు కడింది మగలు సాత్యకి సత్యపరాక్రముండు. ద్రోణ. 1.93.

వ. ... కేకయ పతులేవురు సహోదరులు మహారథులు గడింది మగలు. ఉద్యో. 4. 285.

వి.

కడిమి, శౌర్యము.

చం. .... మా,కడిఁదియులావు నీవస దుగా గణుతింపకు గెల్తు మెమ్మెయిన్. ఉద్యో. 2. 204.

(కడిమికి పాఠాంతరము)

**కడికండములు** | **కడికండలు** దే.వి.బ. (కండలు+ కండలు)

ఖండ ఖండములు, ముక్కలు ముక్కలు.

మ. ... తురంగాంగముల్, గడికండలు చేసి. ద్రోణ. 5. 114.

ఉ మండుచు వచ్చు దానిఁబదిమార్గణముల్గొని వేగమొప్పనా, ఖండల నందనుండు గడికండలు చేసిన. విరా. 5. 151.

**కడిమము** దే. వి.

మాంసపుఁగూడు,

వ. ... అప్పుడ చంపి తిత్తొలచి గాలిగొన వైచిన కుక్క కడిమంబు గనుంగొని. శాం. 3. 285.

(కలిమము అని శ.ర., సూ. ఆ. ని ).

శ్లో. సదచర్మ శ్వమాంసస్య కుతంత్రీ వితతాం మునిః. సం. భార, శాంతి. 141. 32.

**కడిమి** దే వి.

1. బలము, పరాక్రమము, శౌర్యము. కడిమినైె సౌగంధికమున యక్షుల

మద, మడఁచి కృష్ణకుఁ బువ్వులట్ల దెచ్చె. విరా. 1. 74

కం. తన కడిమి కలిమి నచ్చియు, మనమునఁ దలఁకదర నూతు మర ణంబు గనుం,గొనుటకుఁ దల్లడపడు ప్రియ,వనిత కతని చావుచెప్పి వడిఁద న్మాత్రన్. విరా. 2 354.

వ. నాకడిమి వినుము.

ఉ. క్రచ్చుఱ నొక్క రక్కసుఁద కాఁడు సురాసురులెల్ల నొక్కఁడై, వచ్చిన నీవచూడఁగ నవార్యబలోన్న తిఁజేసివారలన్, వ్రచ్చి వధింతు. ఆర. 6. 199

2 అధిక్యము, గొప్పతనము, అతి శయము, విజృంభణము.

కం పొడుపఁగ వ్రేయఁగ నతఁడుం, గడు నుఅవగునేర్పు కడిమి కలిమిం దనపైఁ, బడకుండఁ గృపాణమ్మున, గడుజిత్రవు గతులఁ జడిసెఁ గైదువు లెల్లన్. భీష్మ 2. 96.

కం. ... అతని కడిమి కుంభజు,నికి వారింపగరామి నిక్కంబ బరయన్. ద్రోణ. 5. 48.

**కడిమి²** వై. వి (సం. కదంబః)
నీపము, కడిమి చెట్టు.

సీ. కడిమి లేఁమ్రాఁకు లయడవిదోఁచె. అను. 2. 9.

**కడివోవు** దే. అ. క్రి.
తొడిమలూడు.

వ. ... పొంయు మలయానిలంబు నం గ్రాలు మవ్వంపు, దీవలఁ గడి వోయి తొరఁగిన విరుల వలన మీన కేతన పురాతన బాణశాలలంబోని లతా మండపంబులును. విరా. 2.240

**కడు** అవ్య. ద్రు. (వృత్తి యందచ్చు పరమైనపుడు డు'ట్టుగా మాఱును ఉదా:- చూ, కట్టఱుక, కట్టాయితము, కట్టెదురు.)
అత్యంతము, మిక్కిలి.

సీ...ఒకనాఁ దవ్వఱడుతోఁడ నాక్రోతి గటకటా నీకిట్లు గడును హేయమైన పీనుఁగు నంటుఁ దాహారమైనట్టి భవము వాటిల్లుటే పాపమననొ, అను. 1 274.

మధ్యా క్కర. కడునిమ్మగాదున్ని. ఆర. 1 282.

(పైరెండు తావుల 'కడు'వ్యస్త ప్రయోగము)

కం. కడునధికు తోడఁ దొడరి నఁ,బొడిచిన నొడిచినను బురుష వురుషగుణంబె, ర్వడుఁగాక హీనునొ డుచుట, కడిఁదియె పౌరుషముదానఁ గలుగునె చెపుమా. సభా. 1.'28.

చం. కడుఁ బసిబిడ్డ పీఁడొకటి గాద మనానెఱుగండు. విరా. 1.21.

చం. ఇది కడు ముద్దరాలు పనులేమి యుఁజేయఁగ నేరదు. విరా. 1.103.

**కడుఁదురు** వై. వి. (సం. గందోలి)
కందురీఁగ

కం. పెరయీఁగల గతిఁ గమియుచుఁ, బొరిఁబొరిఁ గడుఁదురుల పగిదిఁ బొదువుచు నెరకై, వెరవునఁగా కులుఁ గ్రోఁతులుఁ, బరువడిఁ జీకాకు పఱుచు భంగి నలయుచున్. ద్రోణ 1.268

**కడుకొను** దే. అ. క్రి. (√ కడు)

1. కడఁగు, పూను, యత్నించు, ఉత్సహించు

చం...ఎట్టులుం, గడుకొనిశత్రులం జెఱుపఁగాఁచుట కార్యము రాజనీతి మై ఆది. 6.118.

కం. కడఁగి వృకోదరు ండసురం, బడఁగ వడిన్ వైచి వామ పాదంబునఁ జే,ద్పడ వానిఱొమ్ము దాఁచెం,గడుకొని యసురయును లేచి కడునుద్ధతుఁడై. ఆది. 2.200

కం. అలసినెడ డస్సినెడ నాఁ, కలి తృష్ణయు నైనయెడలఁ గడుకొని ధరణీ, తలనాథ పురుషునకుని, మ్ముల భార్యయ పాచుఁ జిత్తమున దుఃఖంబుల్. అర. 2.74.

చం. ... ద్రుపదకన్యక పాటున కిట్టి వెన్నియుం గడుకొని చేసినన్ మనలఁ గల్మష మొందగఁ నేరదర్జునా. ద్రోణ. 5.357.

2. అతిశయించు. మెండుకొను. (ఈయర్థమునఁ బాదపూరణముగా గూడ నుండును.)

కం. పుడమియు రాజ్యము బంధుల, విడిచి మృగావళులఁ గలసి విపినంబులలోఁ, గడుకొని మాయట్లిడుమలఁ బడిన నరులు గలరె వరమ మునీంద్రా. అర. 2.3.

కం. భూనాథ నీకు భార్యం, గా నన్నుఁ బఱిగ్రహింపఁ గడుకొని యిష్టం, బేని సమయంబు సేయుము, మానుగ నాకిష్టమయిన మార్గము ప్రీతిన్. ఆది. 4 148

చం... ధనమెట్టివారి కిం, గడుకొని చేయకుండునె జగన్నుత గర్వము దుర్విమోహమున్. సభా. 1.31.

**కడుగు** } **కడ్గు** } దే. స క్రి.

1 ప్రక్షాళనముచేయు, శుభ్రముచేయు, ప్రక్షాళించి తొలఁగించు, తొలఁగించు.

వ. తానును శయ్యాతలంబు విడిచి మేనిధూళి జలంబులంగడిగి ననుబెడఁబాసిన క్రియ.

కం. కుడిచేతఁ బిడప డాచేఁగడిగి పొరిన్ సప్తమృత్తికా కలనమునం, గడుగునది కరయుగము మఱి, కడుగవలయు గుహ్యక మృదా కలనన్ అను. 3.280

చం. అడుగులుగడ్గి అశ్వ. 4 223.

**కడుపు** వై. వి, (సం. గర్భః ప్రా. గబ్భో).

(వైకృతము గబ్భము అగుట సమంజసముగాని కడుపు ఎట్లగునో)

1 ఉదరము, కుక్షి, పొట్ట

అ కడుపు వ్రచ్చి యొడలు గలయంగ జల్లించి ద్రోణ. 2.198.

వం. కర్ణుండు సహదేవు నాలోకించి కుంతి మాటలు దలంచి యొండుసేయ నొల్లక యల్లన విఁటి కోపునం గడుపు వొడిచి ద్రోణ. 5.161.

2. గర్భము (పార్వతి శివునితో)

కం నీకడుపున జన్మించుట, నాకుంగొడుక య్యెనితఁడు. శాంతి. 5.474.

(ఇచట గర్భాశయమనుట పొసఁగదు, ఉదరమేయగును)

3 గర్భాశయము.

కం. ...లేది కడుపునఁ బులివుట్టునె. ఆది 3 68

4. సంతతి, సంతానము.

తే. భరత వంశంబెల్ల వెలుఁగఁ గొంతి కడుపు చల్లఁగా బుట్టిన ఘనభుజుండు. ఆది 6.19.

**కడుపుఁద్రోచు** పొట్టపోసికొను

చం...కడుపుఁద్రోచి కొనన్ లఘువృత్తి కిమ్మెయిం, జారనగు వాఁడె దేవపతి సూనుఁడు దైవము చేత సూఁచితే. విరా. 2.206.

తే. ప్రయతులై పుట్టి యేవంపుఁబనులఁ గడుపుఁ ద్రోచికొను వారహంకారమునను గర్వ, మాన మద దంభములఁ దొల్లి మాన్యజనులఁ, బరిభవించిన తుచ్ఛులు పద్మనయన. అను. 5.106

**కడుపుకూడు** పొట్టకు సరిపోవు అన్నము, ఆఁకలికి చాలినంత మాత్రము తిండి

ఆ. ఏను గట్టువాలుదాన నాకెవ్వరు, గడుపుకూడు పెట్టి కట్టఁ జీర యిచ్చి సాకతమున నేలుదు రట్టివారలకుఁ బనులు సేసి మెలఁగఁ బుద్ధి. విరా. 1.298.

**కడుపుచల్లగా** సంతతి పెంపొందఁగా, సంతతి హాయిగా

చూ. కడుపు 4వ అర్థము.

**కడుపునఁ గుట్టెత్తినపుడు అడుకులు తిన్నట్లు** జాతీయము, అడుకులు తేలికగా జీర్ణమగునవి కావు. జఠరాగ్ని బలము ఏమాత్రము తక్కువగానున్నను అడుకులు తిన్నచో గాఢమగు కడుపునొప్పి కలిగించును. అట్టిచో అగ్ని మాంద్యము వలనఁ దిన్న పదార్థము జీర్ణముగాక కడుపులో నొప్పి యేర్పడినపుడు అడుకులు తిన్నచో నిఁకగలుగు గడుపునొప్పి తీవ్రత అపారముగా నుండును. బలవద్వైరోధికి హాని మీఁద హాని, అపకారము మీద నపకారము కావించినపుడీ లోకోక్తి నుపయోగింతురు.

(కౌరవులు మాయాజూదమునఁ బాండవుల సర్వస్వము అపహరించిరి. అంతేకాక సభలో ద్రౌపదిని భంగపఱచిరి. ఇంతటితో నూరకొనక దుర్భాషలు సలిపిరి. ఇట్లెన్నియో విధములఁ బాండవుల నవమాన పఱచిరి. దీనిని బురస్కరించుకొని దుశ్శాసనుఁడు తన వలన బరాజితుడైనపుడు సాత్యకి ఈలోకోక్తి నుపయోగించెను) (దుశ్శాసనునితో సాత్యకి పలికిన పలుకులు)క. అడుకులు తిన్నట్లగు నే, కడుపునకుట్టెత్తినపుడు గడుఁబఱచితి నాఁటొడలెఱుగక పాండుసుతుల నుడిగిమడుగవలసెనిప్పుడొక సాత్యకి చేన్. ద్రోణ 4.89.

**కడుపుశోకము** సంతానము మరణించుట వలన గలుగు శోకము.

కం. ... ఇతఁడు పేరును బెంపు, గని యుండఁగ నిట్లడలున, మును గుటరయఁ గడుపు శోకమున పెంపు నుమీ. స్త్రీ. 2. 34.

**కణపము** సం. వి అ. పుం.

ఆయుధ విశేషము, కుంతభేద మని కొందఱు, శరభేద మని కొందఱు.

మాలిని — పరశుకులిశ కుంతప్రాస బాణాస నోద్య, త్పరిఘ కణప చక్ర ప్రస్ఫురద్బాహు సేనా, పరివృతుఁ డయి (కణయము అని పాఠాంతరము) ఆది. 2. 96.

**కణము** సం. వి. అ. పుం.

1. బిందువు, బొట్టు. (నీరు మొ).

సీ, అశ్రుకణము లురుల. విరా. 2·138.

సీ. నలిన పత్రంబున సలిల కణముఁ బోలె. శాంతి. 4. 127.

సీ. మున్నీశునుదుట, నలుకఁబుట్టి ఘర్మ జలకణ మిలఁ బడ్డ. శాంతి. 4. 439.

2. గింజ.

క. శాక కణమూల ఫలపి,ణ్యాకాదుల భైక్షమైన యన్నంబున ని,శ్శోకత నాఁకలి పుచ్చుచుఁ, లోకాలోకంబున నచలుఁడు గావలయున్ శాంతి. 4.316.

3. లేశము, లవము.

తే. జలములలోన నిడిన, లవణ కణము చందమ్మున. శాంతి. 4.357.

**కణయము** సం. వి. అ. పుం.

కణపము యొక్క రూపాంతరము.

**కణిక** సం. వి ఆ. స్త్రీ.

అణువు, నలుసు, లేశము. అతి సూక్ష్మాంశము. కణము

సీ అప్పుడానంద జనితాంబు కణ కార్ద్రి చక్షుస్సహస్ర జలరుహంబులు రాల్చె సమ్మదంబెసఁగ. ఆది. 8 185

**కణికుఁడు** సం వి. అ పుం.

శకునికి ఆప్తమంత్రి.

ఆ. ... కణికుఁడను వాఁడు సౌబలు నాప్త మంత్రి. ఆది. 6.100.

దుర్యోధనుఁడు యుధిష్ఠిరు యౌవరాజ్యాభిషేకంబునకు భీమార్జునుల పరాక్రమంబునకు సహింపక కర్ణ, శకుని, దుశ్శాసనులతో మంతనంబుండి ఏనేమి సేయు వాఁడ నృపనీతి యెయ్యది నిరతంబుగా మీర నా కెఱిఁగింపుఁడని న విని యితఁడు దుర్యోధనునకు రాజనీతి నుపదేశించెను. ఆది. 6. 100. ఈ కణికుని రాజనీతికై చూ. ఆది. 6. 101. మొ, 119వ.

2, భారద్వాజ వంశస్థుఁడు.

ఇతఁడు సౌవీరపతియగు శత్రుంజయునకు హితవచనంబులుపదేశించెను. చూ శాంతి. 3 267 మొ. 277 వ. ఆంధ్ర మహాభారతమును బట్టి మొదటి కణికుఁడు శకునికి ఆప్త మంత్రియై నట్లును దుర్యోధనునకు రాజనీతి నుపదేశించినటులను దెలియుచున్నది. ఇదే ఘట్టమున సంస్కృత మహాభారతమున కణికుఁడు ధృతరాష్ట్రుని ముఖ్య మంత్రులలో నొకడై నట్లును ధృతరాష్ట్రునకు రాజనీతి నుపదేశించినటులను గలదు.

శ్లో॥ తత ఆహూయ మంత్రజ్ఞం రాజశాస్త్రార్థ విత్తమమ్ కణికం మంత్రి

ణం శ్రేష్ఠం ధృతరాష్ట్రోఽబ్రవీద్వచః — సం. భా. ఆది. 140.2.

శ్లో॥ పశ్చాత్తాపో యథానస్యాత్తథా నీతిర్విధీయతామ్, ఏవముక్త్వా సంప్రతస్థే కణికస్స్వగృహం తతః, సం. భా. ఆది. 140.94.

**కణ్వాశ్రమము** సం వి, అ. పుం. న. ఒకానొక తీర్థ స్థానము.

వ. కణ్వాశ్రమంబును ధర్మారణ్యంబును యయాతిపతనస్థానంబునుం జూచిన పాపక్షయంబగు అర. 2. 248.

2. కణ్వ మహర్షి యొక్క ఆశ్రమము. ద్రోణ. 2 210.

**కణ్వుఁడు** సం. వి అ పుం.

1. ఒక మహర్షి.

వ. ఒక్కయెడ నారద జమదగ్ని కణ్వాదులగు మహామునులం గొందఱం గని. ఉద్యో. 3 115 ఆది. 4.221 ఉద్యో. 3. 45, శాంతి.1 2; అను. 4 129; మౌస 7చూ. వివరము చివరి సంపుటము అనుబంధము.

**కత** వై. వి (సం. కథ)

1. వృత్తాంతము, సమాచారము, సంగతి.

కం. .. కొడుకుల కత విని యెద... ద్రోణ 4. 22/.

2. చరిత్రము, కథ

ఆ. సతికి నొక్కరుండ పతిగాక యెందునుబతులు పలువురవుట కతలఁ గలదె ఆది 7. 260,

కం. మీరు సెప్పుకత వినుటసదే. అను. 4.411.

**కతన** దే. వి

కారణము, కతము (దీనికి వృత్తి యందే, అందైనను తృతీయాంతము గానే, ప్రయోగములు గలవు.

తే. గంధకారికా వేషంబు కతన మూర్తి, యుజ్జ్వలత్వంబు మఱపడియుండ ... విరా. 1.294.

తే. .. భూరేణువు కతన రాత్రి,గాక మున్న యెుండొరువులఁ గానరైరి. విరా. 3.160.

**కతము** దే. వి.

కారణము, హేతువు.

వ. నీకతమున నఖిల ధారుణీ రాజ్యము నాకేకాధిష్ఠితమగు. ఆది. 6.140.

కం. .. దైవంబు కతం,బున నాకు నొక్క చందం,బనువై యున్నది. విరా. 1 86.

కం. ... భూసురునకుఁ దనకతమున న, ద్దీనదశయగుట కోర్వక. శాంతి 3.120

**కతిపయము** సం. విశ. (అ. ఈ. ఆ). కొంత, కొంచెము పరిమాణము గలది, కొన్ని.

వ. ఇట్లు పాండవులు పాంచాలీ సహితంబుగా విరాటు నగరంబున వర్తించుచుఁ గతిపయ దినంబులు గొఱఁతగా కాలంబు గడసిన సమయంబున ... విరా. 2 22.

కతిపయదినంబులు=కొన్ని దినంబులు

వ కతిపయ పరివారంబు పరివేష్టింప రయంబునం జనుదెంచి. ఉద్యో. 4,166.

(కతిపయ పరివారము = కొంత పరివారము)

**క త్తళము** దే. వి.

కవచము, బొందళము.

ఉ. ... పాం,చాలుర నెల్ల, దీవ్రళరంబులం బొలియించి కానిభూ,పాలక పుచ్చుఁ గ త్తళము. శల్య. 2.56,

శ్లో॥ నాహత్వా సర్వపాంచాలాన్ విమోక్ష్యేకవచం విభో. సం. భార. శల్య. 151.34.

**క త్తళముపుచ్చు**

(శరీరము నుండి) కవచమును ఊడఁదీయు.

కం. ... నేనుం జలము మెఱయఁ బాంచాలురఁ, బొలియింపకక త్తళంబు పుచ్చనరేంద్రా. ద్రోణ. 5.62.

శ్లో॥ నాహత్వా సర్వపాంచాలాన్ కవచస్య విమోక్షణమ్, కర్తాస్మి సమరే కర్మ ధార్తరాష్ట్రహితంతవ. సం. భార. ఆర. ద్రోణ 161,34.

**క త్తి** దే. వి.

ఖడ్గము (ఆయుధ విశేషము).

తే క త్తి గొడ్డలి యడుగనేఁ గట్టియలకు. విరా. 1.78.

**క త్తివాతియమ్ము** దే. వి. సమ

అర్ధచంద్ర బాణము.

వ. అవ్వాసవి ... యొక్క క త్తి వాతియమ్మున శల్యు చాపంబు ముష్టి కింద్రుంచిన. ద్రోణ. 3. 223,

(భీముఁడు సైంధవుం బట్టి పరిభవించుట).

ఆ. వాడియైన క త్తివాతి యమ్మునఁ గొని, పగతు శిరము చెక్క లెగయ గొఱిఁగి, నరులకెల్లఁ జూడ నవ్వగు నట్లుగాఁ, గలయ నైదు గూఁకటులనొనర్చె. అర. 3 260.

శ్లో॥ ఏవము క్త్వా ప్రసపటా స్తస్య పంచ చక్రే వృకోదరః సం. భార. ఆర. 271.9. (వావిళ్ళ)

**క త్తెర** వై. వి. (సం. క ర్తరి).

క త్తిరించుట కుపయోగించు సాధన విశేషము.

కం. వికచముఖుఁడగు మశత్రువు,లకు హితులగు నట్టి వారలంగని భూపా, లకుఁడెద్ద క త్తెరయి నా,లుక బెల్లము నైమనంబులుం గనవలయున్. శాంతి. 3. 268.

**కథ** సం. వి. ఆ. స్త్రీ.

కత, చరిత్రము,

మ. హృద యాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు. విరా. 1.7., శాంతి. 5.166.

**కథకుఁడు** సం. వి. (అ. థికా. అ).

వాచకుఁడు, చెప్పువాఁడు. పౌరాణికుఁడు

వ .. సూతుని పుత్రుండైన యుగ్రశ్రవుఁడనియెడు కథకుఁడు సమ్యగవధానంబున నాకర్ణించిన వాఁడగుటను. స్వర్గ 77.

**కథనము** సం. వి. అ. న.

1. చెప్పుట.

వ. ... ఇట్లు సంజయుంఁడు ధృతరాష్ట్రునకు నశ్వత్థామాది రథికత్రయ

వ్యాపార కథన పూర్వకంబుగా దుర్యోధన లోకాంతర గమనంబు సెప్పె. సౌప్తి 1.237; స్వర్గ. 77.

2. వృత్తాంతము.

వ కృప ద్రోణ జన్మకథనంబును... మందపాలోపాఖ్యానంబు నను వృత్తాంతంబుల నొప్పి. ఆది. 1. 34.

**కథితము** సం. విశ. (అ, ఆ, అ.)

చెప్పఁబడినది.

సీ. .... ఇది వివాహ ప్రకార. ఆ - కథిత ధర్మము. అను. 2.27.

వ ... ఏడ్వురు మరుద్వృద్ధి ప్రద దేవతలు శ్రుతిస్మృతి కథితల్. శాంతి. 5. 12.

కం. ... ఇది వేదకథితము సుమ్మీ. స్వర్గ. 3.8.

**కద** } కాదా, కాదె, కదె, కదే,
**కదా** } కదయ్య మొ.

(√అగు-కాదు + ఆ = కాదా; దీనిలో 'దా' లోపించి 'కా' అను రూపమయ్యెను. 'కా' మీఁది దీర్ఘము హ్రస్వమయి 'క' అయ్యెను. 'కాదా' అను దానిలో'కా' మీఁది దీర్ఘము హ్రస్వమై 'కదా' అయ్యెను. కదా అను దానిలోని తుది దీర్ఘము హ్రస్వమై 'కద' అయ్యెను.

కాదు, కదలకు ఏడాదులను ప్రయుక్తమై 'కాదె, కాదే, కదె, కదే అను రూపములు సిద్ధించెను. పురుషవిషయమున 'అయ్య' వచ్చి కదయ్య అను ప్రయోగమును ఇందుఁ గలదు.

అవ్య.

ఇది ప్రసిద్ధిని, నిశ్చయమును, సంతాపమును, ప్రశ్నమును, ప్రార్థనమును, ప్రశంసను దెలుపును. కొన్నియెడల ఊఁత పదముగాఁ గూడ నుండును.

(ప్రసిద్ధికి)

ఉ...నేఁగదా కడప నేర్తు రథంబనంబురిన్. విరా. 4. 9.

(నిశ్చయమునకు)

కం. కలిమికి భోగముల కదా,ఫలమని తను మెఱసి బయలుపడఁ బెల్లగవి,చ్చల విడి భోగింపక వే,డ్కలు సలుపఁగ వలయు భటు ఁడడంకువ లోడన్. విరా.1.140.

కం. మును నీ వచట నచటఁ జే, సిన బంటుతనంబు లెల్లఁ జెప్పఁగ వింటుం, గనినఁగదా నమ్ముదునవి. విరా. 5.96.

(సంతాపమునకు)

మ...సైన్యయు,గ్మజనంబుల్ వినుతింపఁబేర్చెనా తొలంగంబాఱెనో పేరున క్కుజపుం బెంపును దీఱఁడింపఁడు గదా కర్ణుండు దీనాకృతిన్. కర్ణ. 1.36.

(ప్రశ్నమునకు)

వ. బెగ్గలంబు నొందు కాకంబు నాలోకించి పలుక నగుంగాక పలికినట్లు యెవ్వరికిఁ జేయఁ దీరుఁబని తీరెంగదాయనిన రాయంచకు నకాక్కంబిట్లనియె కర్ణ, 2.75.

(ప్రశంసకు)

వ. అమ్మహాత్ములిరువురును దానవుల వధియించుటకును ధర్మ సంస్థాపనంబు సేయుటకునై వలసిన యప్పుడెల్లను జననాది కృత్యంబులు గైకొని వినోదింతురు వారలుగదా యీకృష్ణార్జును లనిచెప్పి కృష్ణద్వైపాయనుండు వెండియునిట్లనియె. ద్రోణ. 5.414

(ప్రార్థనము)

కం. నను మార్కొని గెలువఁగ న, య్యనిమిషులకు నరిది యనుడు నట్లను టఁగదా, నిను వేఁడెదనని కుంతీ, తనయుఁడు పలుకుటయు దత్పితామహుఁడు గృపన్. భీష్మ 1.158.

చం....పాండునృపపుత్రుల నెమ్మెయి నైనఁగాచి కోల్, వినుతిగడియ్య నీకు నిను వేయివిధంబుల నాశ్రయించు టెల్లను ఫలమొందఁ జేయఁగఁ దలంచుట పెంపు సుమయ్య కేశవా. శల్య 2.328

చం తిరమయి నీవు నాలుకకు ఁదెచ్చి నమాటగదా వినందగున్ కర్ణ, 2 11.

వ. నీవిట్లంటివిగదా యని హితోపదేశంబు మాననేర్తునే. కర్ణ 2.56 , అను 8.200.

**కదంబకము** సం, వి. అ. న

1. కడిమిపువ్వు

వం. విలంబిత కదంబక స్థూలముక్తాఫల దామ రమణీయంబై ఆది 6 4.

2. సమూహము

ఉ ... విజయుఁ డోడకు మంచును మారు తాస్త్రము, త్యున్నత చిత్తుఁడేసె నదియున్ విరియించె రయంబుతో నము, త్పన్న సమీరణాహతి నపార పయోద కదంబకంబులన్. ఆది. 8.276

**కదంబము** సం. వి. అ. పుం.

1. కడిమి.

చం. దళిత నవీన కందళ కదంబ కదంబక కేతకీరజో, మిళిత సుగంధ బంధుర సమీరణుఁడన్ సఖుడూఁచుచుండఁగా. అర. 4.138.

న.

2. సమూహము

ఎ. ... మనోహర కుసుమ కదంబ గంధ మకరంద బిందు సందోహ సుందర తరుచ్ఛాయా సేవనంబులను. విరా. 1.147.

ఉ. ... ఇచ్చటన్ దంతి తురంగ నద్భట కదంబముఁ జూచి కలంగు టొప్పునే విరా. 4.68.

**కదనము** సం. వి. అ. న.

విహ్వలత్వము

(కీచకుఁడు ద్రౌపది యందలి మోహంబున).

వ. ఇవ్విధంబున మదన కదన ధూయమాన మానసుండగుచు నిట్లని వితర్కించు. విరా. 2.294.

**కదయ్య** కిద.

(ప్రార్థనకు)

కం అన విని రాజుదేవులు మురారికి

నిట్లని రెంతయున్ రయం, బునఁజను
మయ్యా పాండు నృపపుత్రుల
నెమ్మెయి నైన గాచికోల్. వినుతి
గదయ్య నీకు నిను వేయివిధంబుల
నాశ్రయించు టెల్లను ఫలమొందఁ
జేయఁగఁ దలంచుట పెంపుసుమయ్య
కేశవా- శల్య. 2.526.

**కదలి** సం. వి ఈ. స్త్రీ.
అరఁటిచెట్టు
సీ... కదళీ శోభియును మృగాకీర్ణంబు,
నగు ధృతరాష్ట్రుని యాశ్రమంబు,
నెఱిఁగిన వారదెయిదె యంచుఁ
బేర్కొనిచూపిచెప్పిన. ఆశ్ర. 2.31.

**కదలు** దే. అ. క్రి.
1. చలించు.
వ. అమ్మూఢుండు అశ్వత్థామ దినవామ
కరంబునఁ జక్రంబు నవలంబించి
యెత్తం జాలక దక్షిణ పాణిఁబట్టి
యెట్లును గదలఁ దివియ శక్తుఁడు
గాక యుభయహస్తంబులను లావు
చేసి తివిసినను నది కదలకుండె.
సౌప్తి. 2.48.
సీ. కరువలి సుడియమిఁ గదలక
చెన్నొందు, నెఱవిరి తమ్ముల నుఱక
తెగడి. విరా. 2 88.
చం. గురుకుచయుగ్మముల్ గదలఁ
గ్రొమ్ముడులం దగు పుష్పముల్
పయిందొరఁగ ... ఆది. 8. 175
2. బయలుదేఱు, ప్రయాణమగు.
వ. .... అమ్మహీసురవరేణ్యు నను
మతి వడసి పాండవులు పాంచాలిం
బురస్కరించుకొని యాతండునుదోడ
న యరుగుదేరం గదలి శుభనిమిత్తం
బులు గైకొనుచుం విరా 1.147.
వ.... అతండును (శల్యుఁడు) పుత్ర
మిత్ర సమేతంబుగా నానా సేనాతి
సంకులంబుగా, గదలి పాండవులున్న
యెడకు నిత్య ప్రయాణంబుల నడచు
సమయంబున ఉద్యో 1.91.
వ. అవ్వసుమతీపతి ప్రీతుండై యది
లెస్స వెరవట్లు చేయుదమని సముచిత
భంగిం దగువారల కెఱింగించి కదలి
యచటికి రెండామడ యగు సరస్వతి
పొంతం బయలిక బలంబులంగొని
చని. శల్య. 1.74, ఉద్యో. 3.178
3. నడచు.
ఆ. తేరు గదల నీక వైరులు బలువిడి
బొదివి పట్టి. కర్ణ. 2 231.
4 తొలఁగు.
సీ పటుమొయిల్ గప్పినఁబాదఱినునుఁ
గాంతి, గదలిన యమృతాంశు కళయు
బోలె, విరా 1 294.
(పోవు. నశించు అని సూ. ఆ. ని)
5. వీడు, పాయు, వదలు.
వ. అని యిట్లు సెప్పిన ధర్మతన
యుని పలుకులు విని వెండియు
సైరంధ్రి యచ్చోటు గదలక నిలిచి
యెద్దియేనియుం బలుకం దలంచినఁ
జూచి యతండు. విరా. 2.149.
సీ. అచ్చోటు గదలి వివ్వచ్చుండు
సనఁజన. ద్రోణ. 3. 151.
కం. ఎఱుక గలవారి చరితలు, గద
చుచు సజ్జనుల గోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగిన దానిని, మఱక

కనుష్ఠించునది సమంజన బుద్ధిన్. ఆది. 3.208., సభా. 1 100.

**కదలుచు** | **కదల్చు** దే స. క్రి. (√కదలు) కదలించు
కదలఁజేయు (చలింపఁజేయు)
ఆ. అగ్నినంట హిమవదచలంబుకదలుప,గంగఁ గట్టవచ్చు గాని విప్ర, రాజఁబరిభవింపరాదు. అను. 2.165.
కం. అనుటయు మోఱకు చందం, బున మోమడ్డము గదల్చి. విరా, 1.221,

**కదళి** సం. వి. ఈ. స్త్రీ.
కదలి, అరటిచెట్టు.
మానిని: కాచి బెడంగుగఁ బండిన యా సహకారములం గదళీతతులం, జూచుచు. అను. 4.20., శాంతి. 2.364.

**కదళిక** సం. వి. ఆ. స్త్రీ. కదళి.
సీ. రత్నశిలా రశ్మిరాజిత కదళికా మహిమశోభిల్లంగ మద్ర విభుడు. భీష్మ. 1.87., అశ్వ. 3.202.

**కదళీ గర్భము** సం. వి అ. పుం.
అరఁటి చెట్టులోని నడిమిభాగము, అరఁటి ఊఁచ
కం. అరయ కదళీ గర్భా, సారము సంసారము, శాంతి. 6 530

**కదా** చూ. కద

**కదియంబడు** కదియు దే. అ. క్రి. (√కదియు స్వార్థమున పఁడు) కవియవచ్చు, కవియు, పైకురుకు, కలియఁబడు
వ. అనిన నవ్వేలంది వీఁడు దమకించి యున్న వాఁడు నాయంత్రించు మాటలకు మున్న కదియంబడినఁ గర్జంబు దిప్పునని విచారించి. విరా. 2.258.
వ. మఱియాఁటి కయ్యంబున నేను నుంగడంగి.
కం. కడు బెట్టిదముగఁ గదియంబడి ఉద్యో. 4.350,351., ద్రోణ. 4.162.

**కదియించు** దే. స. క్రి. (√కదియు)
1. ఘటించు, చేర్చు, ఉంచు
వ. కరకమలంబులు మొగిచి ఫాల భాగంబునం గదియించి. విరా. 1.184, ద్రోణ 5.409.
2 దగ్గఱఁ జేర్చు, సమీపింపఁజేయు
చం...త్రిగర్త నాథులు నిరుఁదేరుఁ దద్రథముతోఁ గదియించి తదీయ సారథిన్ బలువిడిఁ గూల్చి రథ్యముల ప్రాణములుం గొని దుగ్రమూర్తులై. ఇవ్విధంబున విరాటుండు విరథుం డగుటయు. విరా. 3.199, 200.
3. (బాణములు) పరఁగించు, ప్రయోగించు.
వ. (కర్ణుఁడు)పాంచాలబలంబు దఱిసి పెక్కు తెఱంగుల మెఱుంగు టమ్ముల గములు గదియించి. కర్ణ. 1.139.
కం. అది ధర్మంబుల కెల్లం, దుది యగు ధర్మంబు మనసుతో దానిఁ దగం,గుదియించి మేధతోడం, గదియింపుము నియతిఁబుత్ర కడు గాఢము గన్. శాం. 5.180.

**కదియు** దే అ. క్రి.

1 తగులు, తాకు, అంటు.

చం. తిగిచి కవుంగిలించి జగతీ విభుఁ
డక్రమలాయతాక్షి నెమ్మొగము
మోపంబునం గదియ మోపు. విరా.
1, 247.

సీ ...పుడునం దూర్పును బడమరనై
రెండు, గడలు సంభోనిధి గదిసి
యుండు. భీష్మ. 1 21.

2 కలియు, కూడు.

(ఉమీవృత్తవర్ణన) సీ...కవట లొం
డొంజితోఁ గడియుచు నెడములు ద్రింగి
ప్రవ్వఁగ సొంపు మిగులు దాని. విరా.
1 162., ద్రో. 2.239.

మధ్యా. ఎదురను దవ్వులఁ జూచిన
పొవత్రలెల్లఁ దక్షిణమ కదియఁగా
నప్పొయెంతయును దవ్వయికనఁబడ,
బిజుఁడనెడి దినేశ్వరు రథమో
యనూరుఁడో యితఁడంచునవుడు,
హృదయమునను గడు విస్మయంబందె
నిక్ష్వాకుకులుఁడు. అర. 2 169.

ఆ. (ఉత్తర) వచ్చి కొలువు సొచ్చి
నెచ్చెలిపించు నం, తంత నిలువఁ
బనిచి యల్లనల్లఁ, గదిసి ప్రౌఢవనిత
తైవడి ముద్దిడు, ముద్దు పుట్టఁదనకు
మ్రొక్కు...యును. విరా. 1.248.

సీ కదిసిన యట్లైనఁ గౌఁగిలింపఁ
గడంగి, యారసి బొంకైన నలఁత
నొందు విరా. 2.501.

స. క్రి.

1. డీకొను, ఎదిరించు.

వ. ...ఆతండును ననిలసుతుండును
బరస్పర మూర్తుల నవలోకించి
... యున్నతంబులగు నపసవ్యకరం
బుల నాకుంచిత సవ్యబాహుతలంబుల
నప్పళించు చప్పళ్ళు గలసి యొక్క
రుండ మల్ల చఱచిన చందంబున
పీతేర వింత తానకంబుల నిలచి
కదిసినయప్పుడువృకోదరుండు. విరా.
2.14.

చం. మదమునఁ గీచకాగ్రజుఁడు
మార్కొని నిల్చిన పీఁకమై మెయింగ
దిసితిమేని నప్పుడు ప్రకాశ రహస్య
విభేది బుద్ధి నా కొదవునె విరా.
2 260.

**కదుపు** దే. అ. క్రి.

2. పోలు, సమానమగు

మధ్యా. పదుంద్రబోలెడు సుతులనూ
ర్వురఁ బడయంగ వలతా, పదుండ్ర
నూర్వుర కెనయగు సుతులఁ బడ
యంగ వలతా వదలక వేవురు
సుతులఁ బడయంగ వలతా వేవురకుఁ
గదియఁగ నుత్తము నొక్కరు
వంతా కమలాయతాక్షి. అర.2.348.

**కదుగదుప** చూ. గదుగదుప

**కదుపు** వి (సం. కదంబం)
(సజాతీయ పశుపక్ష్యాదుల) సంఘము,
గోగణము, పశుసంఘము.

కం. కదిసిన బలములు విచ్చినఁ,
గదుపులఁ జెదరంగనీక గాండీవి
వెసం, బొదివి యట కద పెనవియును,
గొదగొని తమ పొలముసొచ్చె గోపా
లురతోన్. విరా 4 271.
విరా. 1.279., 286.

కం. ద్విరదము లొఱఁగెదివియు
నెత్తురుఁగక్కుచుఁ గూలెదివి గదుపు

లై కలయం, దిరుగుడువడియెడివియు
భువి,బొరలెడివియు నయ్యెం బవనపు
త్రుమునుమునన్. భీష్మ. 2.213.

కం. నడుమన వానింబార్థుఁడు, పొడి
గానేయంగఁ గనలి భూపకుమారుం,
డదరించెఁ దోమరంబులు, గడుఁ
బెక్కవి మిడుతకదుపు గతిఁ
గవియంగన్. అశ్వ. 4.22.

**కదుపులు** గట్టు దే. అ. క్రి. సమ.
గుంపులుగూడు

మం....తీవ్రంబులై, పదశబ్దంబులు
మీఱఁ జూడు కలయం బాఱందొడం
గెంబెనుం, గదుపుల్ గట్టి మృగంబు
లెంతయుభయోత్కంపంబు నాకయ్యె
డిన్. అర.7.254

**కదుపు సేర్చు** దే. అ క్రి
మంద వేయు
ఆ పిదుకఁ గదుపుసేర్చ బెదరు
వాపఁగ నీరు, మేపుగలుగు నెడకు
మెలఁగ వెలువ, మృగమునరయ
ముచ్చురేవగలును గొట్ట, నేర్తుబసికి,
జాలుఁ గూర్తునేను విరా. 1.101

**కదురు** దే అ. క్రి.
1. కలుగు
తే ...అజాత, వైరియల్లన నకులుని
వలను సూచి, నెమ్మనంబున
నుమ్మలికమ్మ గదుర, నెలుగు
చందంబు వేఱుగా నిట్టులనియె
విరా. 1.91
కం విని ప్రహ్లాదుఁడు గృప దన,
మనమున గదురంగ. శాంతి 8.140,
అను. 3.278

2 పర్వు,వ్యాపించు
సీ. కనుగవ క్రొమెఱుఁగులుఁగదిరిన
ముందఱఁ బుష్పోపహారంబు పొలుపు
దాల్ప, వేనలికప్పు పర్వినమీఁదనీందు
కూలంబు మేల్కట్టు కొమరు వడయ.
విరా- 1.308.

3. అతిశయించు, హెచ్చు
చం. కినుక మనంబునం గదిరి
క్రీడి పితామహు విల్లు ద్రెళ్ళిడిం,
దునిమి... ....విరా. 5.176, విరా.
2.128.
(అర్జునుఁడు)కం...ధర్మసుతునివిడి,
దలకరిగెను మోము వెల్లఁ దనమునఁ
గదురన్ ద్రోణ. 2.231.

4 కొట్టుకొను, అంటు
తే. కదలుకొనఁ జుట్టు బఁట్టెడు
గొడుగులెవ్వి, యెసక మెస,గంగ
సీవుు లేలవట్ట, రంగమున నాననంబు
న,నవని ధూళి గదిరెజలక మేలాడవు
కౌరవేంద్ర. శల్య. 2.402.

**కదె-కదే** చూ. కద.
'కద' క్రిందనిచ్చిన యన్నియర్థము
లందును 'కదె' 'కదే' ప్రయోగ
ములు గలవు.
సీ నామాట వినగదె నాథయంటి..
కం. ఇప్పురుషుఁడు (భీష్ముఁడు)
పురుషార్థసార భూషణుఁడు గదే
స్త్రీ. 2 111.

**కద్రువ** సం. వి. ఊ. స్త్రీ.
కశ్యపునిభార్య, నాగమాత. అర.
5252., అను. 1.2040.
(ఇచ్చట 'కద్ధ్రువ' అనిప్రయోగము)

కం కద్రువ గన్గొని సంతో, షద్రు
తమతియగుచుఁ బిలిచి సవతికిఁ
జూపెన్, భద్రాత్మక యవ్వినతయు,
తద్రోహం బెఱుఁగలేమి దైన్యము
నొందెన్. అను 1.300.
చూ. చరిత్ర అను 1 167 నుండి
234. వఱకు

**కద్రువ** సం. వి ఈ. స్త్రీ చూ. కద్రువ

**కనకధ్వజుఁడు** సం వి అ. పుం.

గాంధారీ ధృతరాష్ట్రుల 98వ కుమారుడు; భీష్ముని ఎనిమిదవ నాటి యుద్ధమున భీమునిచేఁ జచ్చెను అది. 6 197. భీష్మ. 3 161. చూ. కురు కుమారులు.

**కనకపక్షుఁడు** సం. వి అ. పుం.

బంగరు ఱెక్కలు గలవాఁడు, గరుడుఁడు.

తే. .. కనక, పక్షుఁదార్క్ష్యాత్ముఁ
దలఁతు నప్పద్మనాభు శాంతి.
2.26.

**కనకబాహుఁడు**
**కనకబాహువు** సం. వి ఉ పుం.

శివుఁడు

సీ. శ్రీకంఠు రుద్రుని శివుఁ....కనక
బాహుఁ బశుపతి భక్తిఁ బ్రస్తుతించి...
అశ్వ. 1.62.

**కనకము** సం వి. అ న.

బంగారము.

ఉ. కూర్చుట నూత్న రత్నమునకుం
గనకంబునకుందగున్ ... విరా
1.28, శాంతి. 5 1.2.

2. ఒక బంగారు నాణెము.

వ. ... అనేక గోవులం గనక రాసు
లను నొసంగిన నా భూసురోత్త
ముండు. అను. 1.282.

కం. కుడువక పెట్టక శూద్రుడు, కడు
నెక్కుడు గూర్చినట్టి కనకముఁ
గొలుచుం, బుడమిపతి ధర్మ కృతు
లకు,నిడునది సగముగాని మేదినీశ్వర
వర్యా. శాంతి. 3.432.

పుం.

సంపెంగ.

కం. కనక ప్రతతి వితతుల, బెనఁగిన
సుర భూరుహముల. ఆది 2 70.

**కనకస్థలము** సం వి అ. న.

హిమవత్పర్వతము నందలి కేశికావనమునందుఁ గల ఒక తీర్థస్థలము. ఇచ్చట శంకరుఁడు సర్వభూతగణ పరివృతుఁడయి కొలువు దీఱి యుండును. అను. 4.418.

**కనకాంబరము** సం. వి. అ. న.

బంగారు చెఱఁగుల వస్త్రము.

వ. వివ్వచ్చుండు సంగీత ప్రసంగంబున మెచ్చువడసిన కనకాంబరాదులు సోదరులకుం జేర్చుచుండు విరా. 2.2.

**కనకాక్షి** సం. వి ఈ స్త్రీ.

సప్త సారస్వతము అనఁబడు సరస్వతీ నది యొక్క యేడు రూపములలో నొకటి శల్య. 2 152.

**కనఖలము** సం వి అ. న.

గంగా తీరమున హరిద్వార సమీపము నను న్న తీర్థ విశేషము. ఆ తీర్థము

దగ్గఱనున్న ఒకానొక పర్వతము. ఇచ్చట స్నానము చేసినవారు పాతకములుపోయి స్వర్గసౌఖ్యములందుదురు. ఇది ఋషిదైవతము. ఇందు సనత్కుమారుఁడు సిద్ధిఁబొందెను అను. 2.74. ఆర. 3.251.

**కనత్** సం. శత్ర.

ప్రకాశించుచున్న

శా... హేమచంద్రక కనద్వర్మంబు నీ కెంతయున్, సత్కారంబున నిచ్చె ... విరా 1.234

కం. .... కనత్కనకమయ విమానము. అశ్వ. 4.247.

**కనలు** దే వి.

కోపము.

వ. కర్ణుండు గనలునఁ గనుఁగవఁ గెంపు గదలుకొన నమ్మద్రపతిం జులుచులుం జూచి. కర్ణ. 3.316.

కం. ... తండ్రి పరిభవంబునకుం, గనలు, గదిరి యిట్లంటిని. ద్రోణ 5.140.

అ. క్రి.

కోపించు.

కం. అని చెప్పి గంటి సూపిన,నని లతనూభవుండుగనలి యాదుష్టాత్మం, దనయాది బంధు హితముగ,ననిచెద జము ప్రోలికనియె నంగము వొంగన్ విరా 5.310.

కం. వనవాసాయాసంబుల, ననయంబును నలఁగి దానినాత్మనిడి మరుత్తనయుండు పెక్కులాడెఁద,గని మాటల

దీన రాజుఁ గనలకు మనుమీ. ఆశ్ర 1.133.

2. తపించు.

చం. కనుగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులురాల నంగము,గ్గనలఁగ సాంద్ర ఘర్మ సలిలంబులు గ్రమ్మ. విరా. 2.133.

3. కలఁతఁజెందు

సీ ఇంపగు నీచెయ్వి తెలమి మైఁ గొనియాడఁ గానని కోర్కులు గనలుటయును. (కలఁగుటయును అని పాఠాం.)

**కనికొను** దే. స. క్రి.

1 గ్రహించు, తెలిసికొను, ఎఱుఁగు

వం. కృపాచార్య భీష్ములు పార్థ బాణపాత ప్రకారంబులు ప్రణామ కుశల ప్రశ్నంబులుగా నంతరంగంబులం గనికొని సంతసిల్లిరి—విరా. 4.255

కం. విను దౌపద్యులఁ గార్యము, గనికొని వలయుపని మున్న కావింపఁ గనేరని జడుఁడు దీర్ఘసూత్రుం,డను నమ్మత్స్యంబు భంగి నాపదనొందున్. శాంతి. 3.199., శల్య. 2.180.

2. విచారించు

కం. వినుమీ గోమాయువు వచ్చిన యంతటి నుండి మనకుఁ జేసిన హితమున్, గనికొన వలవదె యీ తరమున వాఁడిటు సేయుఁ దను సమూహయు వలదే. శాంతి. 3.72.

**కనియు** దే. అ. క్రి

కమియు, పరిపక్వమగు.

చం......ఏట్టిదెప్పుడుం, గనియఁగఁ బండియుండు. అర. 2,445.

**కనిష్ఠము** సం. విణ. (అ. ఆ. అ) అధమము

ఉ. నీతిపథంబునన్ బ్రదుక నేర్చుట యుత్తమభంగి శౌర్యసం, జాతములై కరంబలరు సంపద లొందుట మధ్య వృత్తియ, స్సీతములైన భారవహ జీవనముల్ దలఁపం గనిష్ఠముల్, నీతికి బాహ్యులైన ధరణీవర మెత్తురె వారి నుత్తముల్. ఉద్యో. 2.71.

**కను** దే. స. క్రి.

(దీనికి కానన్, కానఁగన్, కానక, కానఁడు మున్నగు విశేషరూపములు గూడఁ గలవు)

1. చూచు

కం. మున్నెన్నఁడు నివ్విధమేఁ గన్నదిగాదు. ద్రోణ. 3.197.

సీ. కానరే కాననలోన లోకోత్తరు, నని గ్రామని గ్రామనికి నరిగి యరిగి అర. 2 84

2. ప్రసవించు, (బిడ్డను) కాంచు

చం. వెడవెడ యేనుఁ దొల్లియిది విఁటి నముంగని కుంతి యేఁతయుం, జెడ నది వైచిపోయె. ఉద్యో. 4 83

చం. కొడుకులఁగా నరేన్నృపులకుఁ రిత తేజుల నెఁదు నిమ్మెయిం, జెడుతెరు వైనదోఁ దగవు సెప్పక యెవ్వరి కించి చూతురే, ఉద్యో 2.10.

3. ఎఱుఁగు, గ్రహించు, తెలియు

కం. ... అప్పలుకు నం,గనియెను దనపలుకుఁ దప్పుఁగా నతఁడు మదిన్, సౌ. 2. 79.

తే. జనన మరణాదులైన సంసార దురితములకు, నగపడ కుండంగఁ దొలఁగు తెరువు, గనువెలుంగు నీకిచ్చితి ననిన. విరా. 1.23.

కం. మన వంశంబున వృత్తం,బును బెంపును గానఁజాలు పుణ్యసతివి దు, ర్జనులగు తులువల తలఁపులు గను గొని యేమఱక మెలఁగఁగా వలయుఁ జుమీ విరా. 1.110.

కం. ... నీవి,ట్లాతుర వగుట. నేతాప ములేదు. నైజ మెఱుఁగవు గంటే. విరా. 3.51.

4 పడయు, పొందు.

తే. తల్లి నీ కులగోత్ర సౌందర్యము లకుఁ దగిన పతిఁగంటి.

ఆ... వేయి నెలలపై బ్రతికి నతఁడు గంద్రు త్రిదశ పదము. అను. 2.64

కం. ... ఇట్టులనుచిత కృత్యంబు నకుఁ జనఁదగునె దీనం, గనియెడు ఫలమేమి దూష్య గర్వంబేలా శల్య. 2 289.

5. నోఁచుకొను, అదృష్టమును పొందు, భాగ్యమును పొందు,

సీ కానని మేను, కానని వీనులు కానని కోర్కులు, కానని మది. విరా. 2.1'8 , విరా. 1 27.

6 ఆశ్రయించు, శరణుచొచ్చు

కం సన్న్యాసి వేషమునరా, జన్యునిఁ గని యెపుడుఁ గొలిచి. విరా. 1.69. (కృపాచార్యుఁడు దుర్యోధనునితో)

కం. నినుఁగాచికొనుము నీవు,న్నను
సర్వముగల్గు ధర్మనందనుని దగం.
గను మతఁడు రాజనని తన మనమున
నెక్కొంచు కొనఁడు మదగర్వంబుల్.
శల్య. 1.59.

మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞ నీవు
నిఖిలోర్వీనాథులున్ సింధురా, జు న
వశ్యంబును నెల్లిసంపుదు భయస్థుం
డై నినుం జొచ్చినన్, వనజాక్షుంశ
రణంబు వేడినను గర్వంబేది నన్నుం
దగం, గనినం బోరు దొఱంగిపోయిన
నెఱుంగంగాని సత్యవ్రతా -ద్రోణ.
2.277.

శ్లో॥ నచాస్మాన్ శరణంగచ్ఛేత్కృ
ష్ణంవా పురుషోత్తమమ్ భవంతంవా
మహారాజ శ్వోఽస్మి హంతా జయద్ర
థమ్. సం. భార. ద్రోణ. 73.21.

7. గుర్తుపట్టు

కం. అందుల నుండుదురను నా,
సం దెల్లముగాఁగఁ బెక్కు చందంబుల
ము, ట్టందిరిగి తడవి కుంతీ, నఁద
నులం గానలేక నానాభంగిన్. విరా.
3 86.

8. దాలు, పూను

(అర్జునుఁడు ధర్మరాజుతో)కం. మను
జాధిప తగు సమయం, బున నీవెతిఁ
గింపఁగన్నఁ బొరిపుచ్చనెవే, చను
దెంచి నీసుతుం బొది, వినయెడ త
త్తూర యోధ వీరులనెల్లన్.ద్రోణ.
2 255.

ఆ. అర్జునాస్త్ర ఖండితాతపత్ర ధ్వజ,
చామరములుగాలిఁ జదలఁ దూలఁ,
చిహ్నముల విభూతిఁ జెందంగ ఁగని
యుప్పొ, నప్పుడాడుచున్న యట్టుల
చట. విరా. 5.54

9. విచారించు, ఆలోచించు

కం. మనమందఱమును ధృతరాష్ట్రు
నికడకుంబోయి కార్యసూత్రమతనిచే,
వినవలయు నాతఁడెయ్యది, గని పలికి
న నదియ మనకుఁ గర్తవ్యమగున్.
సౌప్తి. 1.41.

10. సంతోషపెట్టు.

మ. అట మిన్నందినయట్టివాని పొద
వెంతన్నట్లు ఫాలాక్షునె,క్కటి కయ్యం
బునఁ గన్న ఫల్గును భుజాగర్వంబు
లెక్కించుట. ఉద్యో. 2.174

శ్లో॥ తోషయామాస యుద్ధేన దేవదే
వముమాపతిమ్. సం. భా. ఉద్యో.
49.58.

11. భావించు, తలంచు.

కం. విను సాంఖ్యసమజ్ఞానం, బును
యోగసమాన బలము భూవర లేవెం,
దునునవి రెండును వేఱుగఁ,గను
వాలిశుఁడొక్క తెరువ కానేఁగందున్.
శాంతి.5.111.

12. బ్రహ్మమునందు బ్రహ్మరూప
మునఁ బుట్టినవానినిగాఁ దెలిసికొను

తే. నాకుఁ బ్రజ గతి నిచ్చుననంగ
వలవ, దేనఁబ్రజనయి పొదమెదఁ గాన
యేను, నన్నుఁగనుచున్న నదిమోక్ష
ణంబుసేయు, నాశపడనట్టులగుటఁ
బ్రజాభియుక్తి - శాంతి. 4 27.

శ్లో॥ ఆత్మన్యేవాత్మనా జాత ఆత్మని
ష్ఠోఽప్రజోఽపివా ఆత్మన్యేవ భవి

ష్యామి న మాం తారయతి ప్రజా. సం. భార. శాంతి. 125.38.

వి. నేత్రము, కన్ను.

కం. కనుబ్రమసిన తెరువరి ఎన, కనుపొడుపైన మార్గమరసి తగ నె ఱింగినవారు సెప్పఁగాఁ గైకొనని కరణిఁ దగిన వెంటకుం జొరవకటా ఉద్యో. 2.280.

సీ. కల్లుద్రావిన పాతకంబది యగ్ని వర్ణముగాఁగఁ గాఁచి పానంబు సేయ, గనుమూసి యుఱుకంగ ననలంబుఁ జొర మహాప్రస్థాన మాచరింపఁగ బాయు. శాంతి, 1.807.

విణ.

అల్పము

చూ: కనుఁజీఁకటి

**కనుంగవ - కనుఁగవ** దే. వి. సమ.

కన్నులజంట

సీ. కనుఁగవ మెఱుఁ గులు గదిరిన ముందఱఁ బుష్పోపహారంబు పొలుపు దాల్ప. విరా. 1.308

చం...అకఁడుగనుంగవ నిప్పులురాలు చుండఁగన్, ద్రోణ. 1.310.

**కనుంగొను, కనుఁగొను కన్గొను**, దే. స. క్రి. (కను+కొను)

1. చూచు, పరీక్షించు

మ...పౌత్రుని భూరిశ్రవసుం గనుం గొనుచు సింద్రుం గ్రేణి సేయంగనే, చిన పెంపొప్పగ బాహ్లికుండరిగె ని శ్చింతంబునన్ బోరికిన్. భీష్మ.1.94

ఉ. ఎందును నిట్టివాని నరు వెవ్వరు గాంచిరె నాకకాదు సం, క్రందన సూతికిం దగిలి కన్గొనఁజాలదె విరా. 2 26

తే...వసిష్ఠుఁడతని, తోడ నజుఁడును హరియు రుద్రుండుఁబోరు, గనుఁగొ నంగ వచ్చినవారు గదఁగుమనుఁడు. శాంతి. 5 423

2. తెలిసికొను, ఎఱుఁగు

కం. తన కడిమి కలిమి నచ్చియు, మనమునఁదలఁకదరసూతు మరణ ము గనుం,గొనుటకుఁ దల్లడపడు ప్రియ, వనితకతనిచావు సెప్పి వడిఁ దన్మాత్రన్. విరా. 2.354.

సీ...తునియలు పెకైక్కనఁ బనివడిఁ గూర్చి రూ,పులు గనుంగొని మూర్ఛ మునుగు వారు. స్త్రీ. 2.22.

**కనుఁగొన-కనుఁగ్రేఁవ** దే వి. కంటి కొలికి.

కం. తనయుఁడు వడ శకుని కనుం, గొని శోకం బాత్మ నూరఁగూరఁగ న శ్రుల్,కనుఁగొనలయందు నినిచె,స్మను జేశ్వర విదురు భాషణంబులు దలఁ చెన్. శల్య 1.387.

చం...కనుఁగ్రేవఁ గెంపడర వీరర సోద్ధతిఁ జూచి సోమద,త్తుని తన యుందు బిట్టతనితోఁ చెలవడ్డ నుతించె సైన్యముల్. భీష్మ. 2. 228.

**కనుఁజాటు** దే వి. సమ.

దృష్టి దోషము, కనుఁబాటు.

సీ. దర్పంబు గనుఁజాటు దాఁకకుండఁ గగొడు,గుల, పెల్లుఖచర దృక్కోటి నాఁగు. భీష్మ. 1. 119.

**కనుఁజీఁకటి** దే. వి. సమ.

అల్పమైన చీఁకటి. సంధ్యాకాల మందలి లేఁజీఁకటి.

కం. తను నేర్పరించి కేవలము శాంతమునైన తత్త్వమును సంతతముం,గనుచున్నఁ దన్ను నెఱుఁగం గనుఁజీఁకటిఁ బాపు వెలుఁగు గలుగుం బుత్రా. అశ్వ. 1. 224.

**కనుఁబాటు** దే. వి (కను + పాటు).

దృష్టి దోషము.

సీ. సుదతి నీమై చక్కఁజూచుటకో దెదఁ,గనుఁబాటు వొరయునో యని తలంచి. విరా. 2.47.

**కనుకని** | **కన్కని** దే. వి సంభ్రమము, తొట్రుపాటు. భయము, వెఱపు.

(అర్జునుఁడు) వ అట్టియెడ దుశ్శాసన శకుని దుర్ముఖ వివింశతివికర్ణులు తన్నుం బొదివి కొనిన వారల రథంధ్య కేతు వర్మంబులు జర్జరితంబులుగా నేసిగాసిచేసిన నందఱుంగను కనిబఱవం దొడంగిన. విరా. 5.161.

చం. ... కలఁగి కన్కనిఁ బాఱె బలంబులు. అశ్వ. 4 128.

చం. ఘనుఁడు వృకోదరుండు దనుఁ గట్టలుకం దల పడ్డఁ గోటికా,స్యుని తురగంబులం దునిమి సూతుని కంఠముద్రుంచి వైచి తీ,వ్రనిశితమైన ప్రాసమున వాని యురంబుఁ బగిల్చి చంపినం, గనుకనిఁ బాఱె భీతి యెసఁగంగఁ దదీయ చమూసమూహమున్. అర ౬ 231.

వ. తత్పరిజనంబు లందఱు నశని పాతంబునఁ బెదరి చెదరినట్లు గనుకనిం బఱచిరయ్యేక స్తంభ హర్మ్యంబును దక్షకు విషాగ్ని దగ్ధంబయ్యె. ఆది. 2 198.

శ్లో॥ భయాత్పరిత్యజ్య దిశః ప్రపేదిరే. సం. భా. ఆది. 44.4.

**కనుకలి** దే. వి (కను + కలి).

చూపు, దృష్టి.

సీ. ఇన్నాతి చెలువంబుగన్న శచీప్రియుండైనను గనుకలి నవయకున్నె విరా. 2.27.

**కనుగలుగు — కన్గలుగు** దే. అ. క్రి. (కను + కలుగు).

జాగరూకత వహించు, అప్రమత్తత గలిగి యుండు.

కం. నాయున్నచోటనెప్పుడుఁ,బాయక కనుగలిగి నిలిచి ఖండనము దగం, జేయంగవలయు నక్కఁరు, నాయకు కోరికి ఫలంబునకు విముఖముగాన్. ద్రోణ- 1.117.

ఉ. ఏమటి రక్షసాలని మృగేంద్రుని నక్కయు గోలుపుచ్చు సం,గ్రామము లోనఁ గన్గలిగి కావక దక్కిన నాశఖండిచే, నీ మనుజేంద్రుఁ గోల్పడమె. భీష్మ. 1.80.

**కనుగీటు** దే. అ క్రి, స. క్రి.

కనుగొలుపు, కనుసైగచేయు.

కం అనలుని నన్వేషింపఁగ, వనగజముకఁక్రంధురావివలనుచతురతం,గనుగీటి చూపవార,వ్వనస్పతిం జేరఁజనఁగ వారనియలుకన్. అను. 3.145.

**కనుదిరుగు** దే అ. క్రి.

భ్రమ క్రమ్ము.

వ. .... కనుదిరిగి తమవారుగాని వారల చెట్టలు వట్టుకొనిచన... సౌప్తి 1.197.

**కనుదోయి** } వి. కనుల జంట
**కన్దోయి** }

వ.నిద్రంబొరయనికనుదోయిమొగిడ్చియుండె. విరా. 3.295; కర్ణ 1.91.

**కనుపట్టు** దే.అ క్రి (√కను)

చూపట్టు, కనఁబడు, గోచరమగు

ఉ. భానుఁడు పశ్చిమాద్రిఁ గనుపట్టెఁ దలిర్చిన మావి మ్రోక నన్. విరా. 3 192

ఉ. శృంగము లేని నీలగిరి చెల్వునఁ గ్రీడి కిరీటహీనుడయ్యుం గనుపట్టె. కర్ణ. 3.322

**కనుపుకొట్టు** } దే. స. క్రి.
**కనుపుగొట్టు** }

1. ఖండించు, నఱకు, సంహరించు

వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపుకొట్టినవ్వుచున్న కవ్వడింగనుంగొని. ద్రోణ.3.159

వ. కాలుబలంబులం గనుపుగొట్టినం గాలు చెయి తల డొక్కయని యేరుపాటులేక వండం దఱిఁగిన యట్లున్న యెడలును. భీష్మ. 3.248.

2. నాశముసేయు

వ. అప్పుడమితేని ముందట నిలిచిపని యేమి పనుపుమనిన నతండు ప్రీతుండై కళ్యపాదులం గనుపుగొట్టుమని పనిచిననది వారలున్నెడరోసిపోయె. అను.3.220

శ్లో॥ జ్ఞాత్వానామాని చైవైషాం సర్వానేతాన్వినాశయ వినష్ణేమ తథా స్వైరం గచ్ఛ యత్రేప్సితం తవ. సం. భార. అను.141.47 (నిర్ణయ)

**కనుభ్రమయు** దే. అ.క్రి

కనుచెదురు. సరియైన తీరుసఁ గనబడకుండు

కం. కనుభ్రమసిన తెరువరితన, కనపాయంబైన మార్గమరని తగనెఱిం గినవారు సెప్పఁగాఁ గై,కొనిన కరణిఁదగిన వెంటకుం జొరవకటా:

**కనుమిడియు** దే,అ క్రి

కనుగ్రుడ్లు వెలికివచ్చు, మిడిగ్రుడ్లు వడు

కం. కడుబెడిద ముగ (బొడిచెం, బగతుఁడు గనుమిడిసి నేలఁబడి తన్నుకొనన్.విరా.2 361

శ్లో॥ ఇత్యేవముక్త్వా పురుషప్రవీరస్తం కీచకం క్రోధ పరాగనేత్రః అస్రస్త వస్త్రాభరణం స్ఫురంత ముద్భ్రాంత నేత్రం వ్యసుముత్ససర్జ సం. భార. విరా. ౹' 83

**కనుమూసి యుఱుకు** దే. జాతీ

మరుప్రపాతముచేయ. సిద్ధ-ప్రదేశమునందుఁ బర్వతాగ్రము నుండి పుడమికి దుముకు.

సీ. కల్లుద్రావిన పాతకంబది యగ్ని వర్ణముగాఁగఁగాచి పానంబుసేయఁ, గను మూసియుఱుకంగ ననలంబు జొర మహాప్రస్థాన మాచరింపంగఁ బాయు. శాంతి. 1.307.

**కనుమోసము** దే. వి. సమ.
ఏమఱుపాటు, అజాగ్రత్త.
కం. వాసవ నందనుఁ డెంతయుగా, సిరి యున్నాఁడు మనలఁ గని యించుకయుం,దా సైరణసేయఁడుగను, మోసములే కొక్కి మొగిన ముసరఁగ వలయున్. విరా. 4.౨60.

**కనువెట్టు** దే. అ. క్రి.
కన్నువెట్టు, జాగరూకత దీనికొను, శ్రద్ధ వహించు.
సీ. ... ఆయువు జనులకు వేగంబ చేనుచుమండు, దీనిపైఁగనువెట్టిధీరత దలకొల్పి మేలు వాటిల నెమ్మెయి జరించు వారొకో. శాంతి. 4.21.

**కనువెలుగు** దే. వి, (కను + వెలుఁగు)
కంటికివెలుఁగు (కంటికి వెలుఁగు వంటిదిమార్గ దర్శకము అనిభావము).
కం. కనువెలుగు నీవుగానీ, వెనుక భవన్మతమయాది వీరలు నేనుం జను దెంచెద మూఱట నెల,కొన వృషభము పజ్జ నడచు గోవుల భంగిన్. ద్రోణ. 1.66.

చం. అనిమిషవాహినీ తనయుఁడస్త్ర గురుండును నీకు నెప్పుడుం గను వెలుఁగై చరింతురు వికర్ణుఁడు కర్ణుఁడు దుస్ససేనుఁడున్ నినునొక యప్డు వాయరు. శల్య. 2.403.

కం. ఆ వెలుఁగు గనువెలుఁగుగఁదా వెలసిన పుణ్యమూర్తి ధర్మ సుతుం డే,లా వెఱచురణమునకు. ద్రోణ. 1.100.

తే. కనువెలుంగు వేదవ్యాసముని వరుండు, నధిప కృష్ణుండు నీకుఁ బరాయణుండు. అను. 5.438.
శ్లో॥ ద్వైపాయన స్త్వయం చక్షుః కృష్ణ స్తేఽస్తు వరాయణమ్. సం. భా. అను. ౨71.63. (నిర్ణయ)

**కనుసన్న** వి.
కంటి సైగ.
వ. ఆతండునుధర్మతనయు కనుసన్న గయికొని. విరా. 2.12.

**కన్కొని** చూ. కనుకని.

**కన్గిఱుపు** దే. అ. క్రి.
కనుగీటు.
చం. ఉఱక నరుండు ద్రోణసుతు యుగ్మములన్ వెసనొంచె నాతఁడుం, దెఱపి యొకింత గాంచి ఘనతీవ్ర శరంబున నారి ద్రుంచి కన్గిఱిపిన మాత్రలోననతనిం బటుబాణచతుష్కయుక్మమేదెఁ దొడి మౌర్వి గ్రమ్మ అఘటించునెడన్ వడినేసియార్చినన్ విరా.5.141

**కన్దెఱ** దే. విణ
(కను + తెఱచు) నేత్రముల తెఱచు నట్లుచయువాఁడు, నేత్రోన్మీలనుఁకు
సీ. అఖిల జగముల కన్దెఱయగుచు జనస,మాజ కరపుట హృదయ సరోజములకు ముకుళంబును జృంభణంబును నొనర్చి భానుబింబంబు పూర్వాద్రి పై వెలిఁగె. విరా. 2.241

**కన్నాకు** (కను + ఆకు)
విణ.

శ్రేష్ఠము. ముఖ్యుఁడు నాయకుఁడు, అగ్రేసరుఁడు (ముఁదుండువాఁడు)

కం. కన్నాకు మనకు భీష్ముఁడు. భీష్మ.1.78

వం. ఇవ్విధంబునం బ్రతివింధ్యుఁడు ను శ్రుతసోముండును శ్రుతకీర్తియు శతానీకుండును శ్రుతసేనుండును సౌభద్రుండును దమకుంగన్నాకుగా జెన్ను మిగిలి చనుదేరం గనుఁగొని కౌంతేయబలంబులు సంతసంబునం బొదలె. భీష్మ.1 101

కం. అనిలజ భీష్మలు దమదమ, మొనలకుఁ గన్నాకులగుచు మునుకొని వడి న, ర్జున కుంభ సంభవులప్రా, పునఁజూపిరి విక్రమంబు భూరిబలం బున్. భీష్మ 2 391.

**కన్నార** క్రి

1. స్పష్టముగా

(అర్జునుఁడు కర్ణునితో)

కం. ...తమ్ముని, పాటును గన్నారఁ గఁటి పాఱకు మింకన్ విరా, 5.69.

2. కన్నులు తనియునట్లుగా, కన్ను లకు తృప్తి గలుగనట్లుగా భీష్మ. 3.277.

(ధర్మరాజు శ్రీకృష్ణునితో)

కం. మున్నును నేఁ గారణముగ, నన్నియుడుమలనుభవించి రనుజులు వీరిం,గన్నారఁజూతుఁగాని,జగన్నుత భీష్మనకగోలుగా సీఁజాలన్. భీష్మ. 3.280.

**కన్నిడు** దే స. క్రి.

దృష్టి నిలుపు.

వ తల దునిసినం దారు మున్నుగన్ని డిన వారిఁబొడిచి పడువారును ... భీష్మ. 1.267.

2. కనిపెట్టు, కాచికొనియుండు.

వ. ... దుశ్శాసన రక్తపాన కౌతు కాధీన మానసుఁడైన యాభీమసేను పై నెవ్వరు గడంగుదురోయని కన్ని డియుండి యతం డప్రతి హతంబుగా బ్రతిన దీర్చుటకు వల్గునుండు ప్రీత చిత్తుండై యుండె కర్ణ. 3.228.

3. అత్యధిక శ్రద్ధతోఁ బరీక్షించు.

చం. ... అన్నిటన్ ధరణిపాలుఁడు గన్నిడియున్నఁ బెంపగున్. శాంతి. 2.283.

4. వలపు పెట్టుకొను, మోహము పొందు.

కం. రుచి మీఁదంగన్నిడి యా,శచీ విభుఁడు దిరుగు. అను. 2.189.

**కన్నియ** / **కన్నె** } వై. వి. (సం. కన్యా).

1. కన్యక, వివాహము కాని బాలిక.

సీ. మునిదత్తమగు మంత్రమునఁ గొంతి కన్నియనాఁడు. వేడు కదిన నాథుఁదనకుఁ బ్రత్యక్షముగఁజేసి పద యుట. శాంతి. 1.18.

కం...కన్నియలకు వాటగ ఉపఁగానో పుదు. విరా. 1.235.

కం. బలిమిమెయి వరుఁడు గన్నెకుఁ గల వారిం బొడిచి కఠము క్రౌర్యం బున న, వ్వాల తుక దుఃఖింపగ వార,లు పొగులగఁ దెచ్చికొనుట రాక్షసము నృపా. అను. 2.224.

2. కూఁతురు, పుత్రిక.

ఉ. పంబిన కోపమున్ సమయ భంగ భయంబును నగ్గలించి యు,ల్లంబు పెనఁగొనఁగఁ బతులందగ సభ్యులఁ జూచు మాడ్కి, రూక్షంబగు చూడ్కి నా ద్రుపదకన్నియ సూచి. విరా. 2.139.

విణ.

మొదటిది. ప్రథమము

చూ: కన్నె కయ్యము.భీష్మ. 1 110.

**కన్నియతఱి** సమ.

కన్యగానున్నపుడు.

సీ మంత్ర బలంబున మార్తాండు వరమునఁ గన్నియ తఱి గొంతి గన్న వాఁడవు. ఉద్యో. ..29.

**కన్నియనాఁడు**

కన్యగానున్నపుడు, కన్నియతఱి.

సీ. కన్నియనాఁడు భాస్కరుని రావించితి వర మంత్రబలమున వచ్చి యతఁడు,సంప్రీతి నొసఁగంగ జన్మించినాఁడవు. ఉద్యో. 4.59.

**కన్నీరు** దే. వి (√ కన్ను).

అశ్రువు, బాష్పము,

సీ. కన్నీరు వట్టొడ్డి కాంతియెంతయు గొన్న, వెలఁది నీ కనుఁగవ విన్న నయ్యె ... విరా. 2.156.

**కన్ను** దే. వి. ఔ, (ఇది హల్లోవంబగు నపుడు వైకల్పికముగా 'కను'. 'కన్' అను రూపముల నొందును).

1. నేత్రము, చూపు, దృష్టి.

తే. మరగి నీ మూర్తి పైఁ గన్ను మనము దగిలి యుండి యొక్కొక్క మాటు. విరా. 2,202.

వ. తదనంతరంబ దామోదరుఁడు ధృతరాష్ట్రి నభిమతం బొదఁగూడ నతని కన్ను లెప్పటియట్ల కావించి. ఉద్యో. 3.411. ఆశ్ర. 1.144.

(ఎండకన్ను = ఎండచూచుట; వాన కన్ను = వానచూచుట. చూ. ఎండ కన్ను, వానకన్ను. ఆశ్ర. 1.148.

2 ఇంగితము, అభిప్రాయము, జాడ

వ. ద్రౌపదియద్ద రాత్మండు (సైంధవుఁడు) తన్నుఁబట్ట సమకట్టు కన్నె ఱింగి తమ పురోహితు ధౌమ్యునిం బేర్కొని యాక్రోశించిన. ఆర. 6 189.

వ. అని పలుకుచున్నయంగదు పరుష భాషణంబులకు రోషించిన యసుర పతి కన్నెఱింగి నలువురు రక్కసులు గ్రక్కున నవ్వాలినదనుం బొదువంబట్టిన. ఆర. 7.683; భీష్మ. 3.187.

3. నేత, నడపువాఁడు, నడపునది

వ. విషమ ప్రదేశంబుల నవ్విభునకు సంజయుండును గాంధారికిఁ గుంతి యుగన్నై మెలంగుదురు. ఆశ్ర2.150

శ్లో॥ సంజయోన్య పతేర్నేతే సమేషు విషమేషుచ. గాంధార్యాశ్చ పృథాచై వచక్షురాసీదనిందితా.సం. భా. ఆశ్ర 39.17.

**కన్నుంగవ** } కనుఁగవ
**కన్నుఁగవ** }

మధ్యా; ఉవిద కన్నుఁగవ మొగిచి తెలవకయుండె ఆది. 4.253

సీ తెలి గన్నుఁగవ కాంతి పొలుపార విరా. 2.46.

**కన్నునీరు-కన్నీరు**

సీ. కద్రువ యిట్లను గన్నునీరు, దొరఁగంగ అను.1.193

**కన్నుమూయు** దే.అ.క్రి (√కన్ను)

నిద్రించు, నిద్రవచ్చు

వ. ఆ సమయంబున నవ్వీటి వారెల్ల ను దమ యుల్లంబుల నెవ్వగలు నివ్వటిల్లం గన్నుమూయక విన్ననయి యుండి. ద్రోణ.2.341

కం. వినవయ్య కర్ణుగర్వం, బనినాతదభేద్యకవచుఁదగుటయు విలునేర్పు నతనిబాహు విక్రమమును దలఁచిన నాఁడు గన్ను మూయదు నాకున్. అర.1.270

**కన్నుమొగుడు** దే. అ క్రి

నిద్రవచ్చు

కం. ఎన్నఁబడి జను లెఱింగిన యిన్నాలుగు తెఱఁగులందు నెయ్యది యైనన్, గన్నుమొగుడ నీదచె మీ, కిన్నియుఁ గలుగంగ నిద్ర యేటికి వచ్చున్. సౌప్తి 1 67. (చూ. 66)

**కన్నుమొగుడ్చు** కనుమూయు, నిద్రించు

ఉ. నన్నుఁ బరాభవించి సదనంబున కుంజని కీచకుండుఁ ము న్నున్న తెఱంగు దిప్పక సుఖోచిత శయ్యను నిద్ర సేయనీ, కన్నుమొగుడ్చు నూఱటకు గారణమెయ్యది భీమసేన. విరా. 2.166

**కన్నులనవ్వు** దే. అ. క్రి.

కన్నుల యందు నవ్వు కనఁబఱచు.

చం. సరభసుఁడై యుధిష్ఠిరుఁడు శల్యునిదాఁకుడునాతఁడమ్మహీశ్వరు మహనీయ చాప మనివారణఁద్రుంచిన నొండు విల్లు భీకర తర శీఘ్ర లీలఁ గొని కన్నుల నవ్వుచుఁ బాండవాగ్రజుం దరిబల ముక్కుదక్క వది నాతనిపైఁ గురిసెన్ శితాస్త్రముల్. భీష్మ. 1.255.

(తిరస్కృతిని దెలుపును)

**కన్నులపండువు** దే. వి

నేత్రోత్సవము. ఉత్సవము.

కం. ... అరిగిరి నగరం బునకుం గన్నుల పండువు, జనపదము జనం బొనర్ప జనసంస్తుత్యా. ఆశ్ర. 2,144., ఉద్యో. 3.247.

**కన్నులసన్న** కన్నుసన్న.

ఉ. ... ఆ సుదేష్ణకుం, గన్నుసన్నలంబనులు గైకొని. విరా. 2.221

**కన్నులార**

స్పష్టముగా, పూర్తిగా.

కం అని తను నుల్లస మాటకుఁ, గినిసి యినతనూజుఁడేను గ్రీడిసిచట మూర్కొను వీకఁ గన్నులారం, గనుఁగొనుమీ నిలిచి యనుచుఁ గవిసెం బెలుచన్. విరా. 5 181.

**కన్నులు గప్పు** దే. స. క్రి.

మోసగించు.

సీ. నేఁడిందుఁ జనుదెంచి నిర్వికారత
బ్రజ. కన్నులుగప్పిన గౌరవంబు....
విరా. ౫.౩౬0.

**కన్నులు గట్టు** దే. స. క్రి.
మోసగించు.
('కన్నులు గప్పు' – నకు పాఠాంతరము)

**కన్నులు గమరు** దే. అ క్రి.
కనులు ఉడుకెత్తు.
కం. మున్నెన్నఁడు నెవ్వరికిం, గన్ను లెదురఁబడని యట్టి కాంతలు జను లెల్లన్నిలిచి చూడ వెదలిరి, కన్నులు గమరన్ సుహృన్ని కాయంబులకున్.
స్త్రీ 1.108.
కం. మున్నింద్రప్రస్థంబున, నున్నతి మెయి ననుజతనుజ యుక్తంబుగ నీ వున్నతెఱఁగు దుర్యోధను, కన్నులు గమరింప నతఁడు గడువగనొందెన్.
శాంతి. ౯.12౬.
(చూచి యోర్వలేకపోయెను అని భావము)
(కన్నుగుట్టెను అని జాతీ)

**కన్నులు చల్లనగు**
నేత్రానంద కరమగు
ఉ. వెన్నుఁడు ప్రీతిఁజెప్పిన సవిస్తరవాక్ప్రచయంబు త్రోవఁబో, వన్న కుమార యట్లయిన నాయువు శ్రీ యును గల్గు మా, కన్నులు సల్లగా.
ఉద్యో. ౩.౩48.

**కన్నులుసెడువాఁడు**
పుట్టినప్పుడుగాక నడుమ కన్నులు పోయినవాఁడు
సీ కాంత జాత్యంధుఁడు గన్నులు సెడువాఁడు తన యొప్పు మెఱయుచు దగిలి యొరుని వనితఁ దొల్మేన జూచినవాఁడు. అను. ౯.99.
శ్లో॥ జాత్యంధా స్త్వైవ దృశ్యంతే, జాతావా నష్టచక్షుషః తేన కర్మ విపాకేన తన్మేకంసితు మర్హసి. సం.భా. అను. 220 1 (నిర్ణ)
(ఇచ్చట పాఠాంతరము యుక్తము గాదు
'కన్నులు చెడువాఁడు' అని సం. ము పాఠము)

**కన్నువఱపు** దే. స. క్రి.
చూచు
సీ. పేర్కొని పలుమాఱుఁ బిలిచి యో యనుట లే.కున్న నయ్యింటిలోఁ గన్నువఱపి, వల్లభఁగానక ....అను. 1.76.

**కన్నువొందు** దే. అ. క్రి.
నిద్రవచ్చు
ఆం. కడుపు నిండఁగుడువఁ గానమి రేయెల్లఁ గన్ను వొందకున్నఁ గరము డస్సి,యున్నవాఁడ. ఆది. 6.286.

**కన్నె** వై. వి. (సం. కన్యా)
చూ. కన్నియ

**కన్నెకయ్యము** వి. (√ కన్నె)
ప్రథమ యుద్ధము
మ. .... కన్నెకయ్యంబు నర్థి భవత్పుత్రుల మీఁద కోపమున నుద్దీపింప నేతెంచిర, య్యభిమన్యుండును ద్రౌపదేయులును మాద్యద్దంతి యూథాకృతిన్. భీష్మ. 1 110.

**కన్నెఱుంగు** (√కన్ను)
అభిప్రాయములను తెలిసికొను.
వ. తన్నుందాన యువశమించు కొనియున్నం గనుంగొని కౌరవేశ్వ రుండతని కన్నెఱింగిన వాఁడై దుశ్శా సనుతో నిట్లనియె. భీష్మ. 3.187.
(చూ. కన్ను. 2వ యర్థము.)

**కన్నోట** దే. వి. (√ కన్ను).
దాక్షిణ్యము, మోమోట.
ఆ. మున్నువలికి నట్ల కన్నోటలేక పల్కుటయు. శాంతి. 4.492.

**కన్మఱుఁగు** దే. వి. (√ కను)
చాటు, ఏకాంతము, రహస్యము, (ప్రదేశము).
కం. తెఱవ యొదఁబాటు మాటం, బఱివోయిన కొంకుతోడ బ్రాహ్మణుఁ గాని కన్మఱుఁగను నెదకు నరిగె న, త్తఱి వచ్చె సుదర్శనుండు ధరణీ నాథా. అను. 1.74.

**కన్మాఱుఁగు** దే. క్రి. (√ కను)
వంచించు.
చం. ... శత్రువుల కన్మాఱగం ద లంచి యీ, వెరవున డాఁగ సర్వ పృథివీపతి దురశనిట్లు వీందునే. శల్య. 2.17.

**కన్య** సం. వి. ఆ. స్త్రీ.
కన్నియ.
1. పెండ్లిగాని పడుచు.
కం. ఉత్తమ కన్యా జనులకు, నృత్త ము గఱపంగ నాకు నేర్పు గలదు. విరా. 1.88., శాంతి. 5.82.

2. (వ్యు.) కామములెల్లను కామించి పొందునది.
సీ. కామంబులెల్లను గామించి పొందుట, నయ్యెఁ గన్యా శబ్దము. అర. 7.387.

**కన్యక** సం. వి. ఆ. స్త్రీ.
కన్య.
సీ... సురకన్యకల యట్టి సురచిరకన్య కాళిచేఁ బరివృతయైన దాని. అర. 2.49.

**కన్యాకుబ్జము** సం. వి. అ. న.
విశ్వామిత్రుని రాజధాని.
వ. తొల్లి కన్యాకుబ్జంబున గాధి పుత్రుండు విశ్వామిత్రుండను రాజు నిరమిత్రంబుగా ధాత్రి నేలుచు. ఆది. 7.95.
(ఇది విశ్వామిత్రుని పూర్వికులకు వంశ పారంపర్యముగా వచ్చు రాజ ధాని. చూ. అను. 1.104).
(ఇప్పుడు దీనిని కనూజ్ అను చున్నారు. అని సూ. ఆ.ని)

**కన్యాకూపము** సం. వి. అ. న.
ఒక తీర్థ స్థానము.
ఇచ్చట అగ్నిహోత్రము వ్రేల్చిన నుభయ లోకము లందును బొగడ్త కెక్కును, అను. 2.76

**కన్యాత్వము** సం. వి. అ. న.
కన్నెతనము అవివాహితగా నుండుట
కం... కన్యాత్వమెడలె మగువానీకున్. ఉద్యో. 4.278. ఆశ్ర. 2.95,103.

**కన్యాదానము** సం. వి. అ. న.

కన్యను వరునకిచ్చి పెండ్లి చేయుట.

వ. .... అజాత శత్రుండు సంజాత ప్రీతుండై పితామహుతో గన్యాదానంబునకు వరుండెట్టి వాఁడు గావలయు ననుటయు. అను 2.2

**కన్యాపురము** సం. వి. అ. న

కన్యలుండు గృహము.

వ. ... కన్యాపురంబు నందు నివాసంబు సేసిన. ఆది. 8.180.

**కన్యావరణము** సం. వి. అ. న

కన్యను వరించుట. వరునకై కన్యను వెదకి పట్టుట.

వ అనిన విని యజ్ఞనపతి జాహ్నవీ నందనునితోఁ గన్యావరణ ప్రకారంబు విచారణీయంబైన కృత్యంబు దాని తెలియఁ గెఱింగింపవే యనుటయు. అను. 2.220.

**కన్యాశ్రమము** సం. వి. అ. పుం, న.

ఒక తీర్థ స్థలము.

వ. ... దధీచ తీర్థంబునం గన్యాశ్రమంబు నందుఁ ద్రిరాత్రంబు వసియించిన వారికి స్వర్గ ఫలంబగు ఆర. 2.267.

**కన్యాసంబోధ్యము** సం వి అ న.

ఒక తీర్థస్థలము.

వ. ... కన్యా సంబోధ్యంబను తీర్థంబునఁ గన్యాదానంబు సేసి యక్షయ ఫలప్రాప్తులగుదురు. అర. 2.275

**కన్వలపు** దే అ. క్రి. (√కను)

దృష్టి సారించు.

(ధర్మజుఁడు శ్రీ కృష్ణునితో)

సీ. ఏవిఁటి విజయుఁ డనేక యుద్ధంబుల నలజడి వడుట... అతని మేను సులక్షణాన్వితంబు.

తే. నామదికి నెక్క నీవు గన్వలపి కన్న, యట్టి కీడు తదీయంబులైన యవయవముల నెఁదేసిఁ గలిగెనే యమిత దుఃఖ, భాగియగుటకు మూలమై పద్మనాభ. అశ్వ. 4.152.

**కపటము** సం. వి. అ. పుం. న.

(కం = బ్రహ్మనుగూడ **పటతి** = అచ్ఛాదించునది)

1. కైతవము, **కుట్ర**, వంచనము.

కం. ద్యూత క్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొవ్వని జనంబులునా, చేతి ధనమెల్లంగొని పరిభూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. విరా. 1 196.

**కపటి** సం. విశ. (న్. నీ. న్.)

కపటము గలవాఁడు.

వ. ... నిజ కార్యార్థులగు కపటుల నేర్పుమాటల తెరువు లెఱింగికొనుటకును నుదాహరణంబైన యీ గృధ్రజంబుకోపాఖ్యానంబు. శాంతి.8.881

**కపర్ది** సం. వి. న్. పుం.

శివుఁడు, కపర్ద మనెడి జటాజూటము గలవాఁడు.

కం. .... సుఖిత్వ, స్ఫురణము నొందుట నీదగు, కరుణాతిశయంబు వడసికాదె కపర్ది... ద్రోణ. 5.411., శాంతి. 3.1‾0., అను. 4.423.

**కపాలధరుఁడు** సం. విశ.(అ. **ఆ. అ.**)

తలపుఱ్ఱెను చేతి యందు ధరించిన వాఁడు, శివభక్తుఁడు.

కం. మంగల రక్షా శుచితా, లింగా ర్చన యోగ్యతలు ఫలించుటకై భూ,తిం గావించితిఁ దల్లి, ప్రాంగులును గపాల ధపటనై శాంతి మెయిన్. అను. 5.288.

**కపాలమాలిక** సం. వి. అ. స్త్రీ.
కపాలములతోఁ గూర్చఁబడిన మాలిక
ఉ...తులసీదళ దామకపాలమాలికా, భావ భవాభిరామ. స్వర్గ. 95.

**కపాలము** సం. వి. అ. పుం. న.
1. శిరస్సును కాపాడునది, తలపుఱ్ఱె
వ. కిరీటి శరపాటవ పరిస్ఫోటిత రిపుకపాలగళిత మస్తిష్క పలలపం కంబునను. విరా. 5.304., 2.168.
2. భిక్షుకుల భిక్షాపాత్రము. బిచ్చపు కప్పెర
సీ. కపాలధారుండు నేకాకియు న క్రోధకామశోకుఁడను గాఁగవలయు భిక్షుకునకు. శాంతి. 5.142.

**కపాలమోచనము** సం. వి. అ. న
ఔశనము అను తీర్థము
తొల్లి రఘురాముని చేతఁ జచ్చిన మహోదరుఁడనురాక్షసుని తలపునుక యొకతపస్వి కాలిలోదిగఁబడి వెలికి రాకబాధపెట్టెను. అతని వేదనను జూచియార్యులు సరస్వతీ నదియందు ఔశనము అను తీర్థము గలదు అక్కడ శుక్రుండు తపస్సుచేసెను. నీవచ్చటికిఁ బోయిన నీచేసిన పాపము తొలఁగును అని ఆనతిచ్చిరి. అంతట మహోదరుడను పేరుగల యా తపస్వి (రాక్షసుని పేరుమహోదరుఁడే, తపస్వి పేరుమహోదరుడే) యచ్చటికిఁబోవు టతోడనే కాలినుండి యా తలపుఱ్ఱె యూడివెలికి వచ్చెను. అప్పటి నుండి యాస్థలము కపాలమోచనము అని ప్రసిద్ధికెక్కిన తీర్థస్థలము అయ్యెను. శల్య. 2.16౨; ఆర. 2 265.

**కపాలి** సం. వి. న్. పుం
ఏకాదశ రుద్రులలో నొకఁడు, శివుడు.
తరు.......కపాలి, యనఁగ రైవ తుఁడన...యా రుద్రు లర్చితులైరి. అను. 3.58.

**కపి** సం. వి. ఇ. పుం.
కోతి, వానరము
తే...... కపులు తోయధియు నింత పుణ్యంబు సేయునే శాంతి. 2.98

**కపికేతువు** సం. వి. ఉ. పుం
హనుమంతుఁడు ధ్వజముగాఁ గల వాఁడు. అర్జునుఁడు
వ...ధార్తరాష్ట్రకుల ధూమకేతువగు కపికేతువుతోఁ,చె. విరా 4, 195.

**కపిధ్వజుఁడు** సం. వి. అ. పుం.
వానరము(హనుమంతుడు) ధ్వజముగా గలవాఁడు. అర్జునుండు.
మ...నిజవంశోచిత వృత్తమున కున్మే షంబుగా నాకపి, ధ్వజుఁడుత్సాహము సేయకున్న నకటా దైన్యంబు వాటిల్లదే. ఉద్యో. 4.16.

**కపిల** సం. వి. ఆ. స్త్రీ.
దక్షుని కూఁతురు, కపిలుని భార్య.

మ. ... దక్షుండు ... అదితి ... కపిలా...కద్రువలను పదుమువ్వురను గశ్యపున కిచ్చె. ఆది. 3 ౭౪.

2. పంచశిఖుఁడు అను మునివరుని గురువు భార్య, ఈమెపాలు త్రాగి పెరిగి పంచశిఖుఁడు కాపిలేయుఁడని పేరు పొందెను శాంతి. 4.౨౩౭.

3. కపిల గోవు, పుల్లావు (కపిల వర్ణమును నీలపీత మిశ్రిత వర్ణమని కొందఱు గోరోచనావర్ణమని కొందఱు చెప్పుదురు).

తే. కపిల యిచ్చిన వానిన కాదు నిజము, కొన్న వానిని బుణ్యాత్ముఁడుగఁ జేయు, నీవు,గపిలా సమర్చనా నిరతమాన మానసుండ వగు టెంతయును మేలు సువ్రతాత్మ. ఆను. 3.102.

గోవునకు కపిలత్వము వచ్చిన విధము ఒకప్పుడొకానొక కారణమున అగ్ని దేవతల నుండి తన్ను మఱుఁగు పుచ్చుకొనఁదలచి గోవులను ఆశ్రయించెను. అవి యగ్నిని దమయందు రహస్యముగాదాచియుంచెను. దేవతలు పావకుని కొఱకై వెదకి వెదకి ఆవుల యందుండుట యెఱింగి ఆవుల యొద్దకు వచ్చి వానితో "అగ్ని దాఁచుట యఖిల బగజ్జనంబులకు నహితంబు సేయుట యగును గదా చూపకుండుట తగదు" అని పలికిరి. గోవులప్పావకునిజూపెను. సుపర్వులు సంతోషించి యా ధేనువులకు వరమొసంగుమనియావాయుసఖునిప్రార్థించిరి. అనలుఁడు దానా గోవులయందు దాఁగియుండ నవి కపిలచ్ఛాయను బొందియుండుట గనుఁగొని గోవులలో కపిల యుత్తమమైనదనియు దానిని ఆరాధించినను దానమిచ్చినను పుచ్చుకొన్నను చేసిన పాపములన్నియుఁ దొలఁగిపోయి యుత్తమలోకములు ప్రాప్తించుననియు వరమిచ్చెను.

చెవులు, కొమ్ములు, కన్నులు,నాసాపుటములు, కుత్తుక, ముష్కములు కపిలవర్ణముండ వలసిన తావులు. ఇఁదేయొక్కచోట కపిలమైయున్నను కపిలాత్వ గుణమునకుఁగొఱఁతరాదు. ఇఁక శరీరమంతయుఁ గపిలత్వము గలిగినదాని యుత్తమోత్తమత్వము చెప్పఁబనిలేదు.పాలుపిదుకువేళలదప్ప దానికాళ్లు కట్టివేయరాదు. కాలితోఁగాని చేతితోఁగాని కఱ్ఱమొదలగు వానితో గాని దానిని దండించిన నరకమునంభవించును. గడ్డిమొదలగునవి పెట్టి పోషించిన స్వర్గము ప్రాపించును. ఆను. 3.100 మొ 107వ

శ్లో॥ ఆగ్నేయా నేత్రకపిలా ఋద్రైర్మాహేశ్వరీభవేత్, గ్రీవాయాం వైష్ణవీ జ్ఞేయా పూష్ణోఘ్రాణా దజాయత॰ కర్ణతస్తు వసఁతేరస్వ యోనిమథి జాయతే గాయాత్ర్యాశ్చ వృషణయో రుత్పత్తిః షడ్గుణాస్మృతాః. ఆను 4.5 (నిర్ణయ)

గోవునకు కపిలత్వము వచ్చిన విధము ఈ ఆనుశాసనిక పర్వములో ఈ యాశ్వాసమునందే మరొక విధముగా నున్నది.

ఒకప్పుడు దేవత లాఁకలికిఁ దట్టుకొన

లేక బ్రహ్మ దేవునిఁ బ్రార్థించిరి ఆతఁడువారికి అమృత మిచ్చెను. వారా యమృతమును పనివి తీఱఁ ద్రాగిరి. ఆ యమృతపు వాసనకు గోవు పుట్టెను. ఆ గోవుకొన్ని గోవుల ను బుట్టించెను.

ఒకప్పుడు గోవులు హిమవత్పర్వతో పరిభాగమున యధేచ్ఛముగఁ దిరుగు చుండెను. ఆసమయమున ఒకలేఁగ తల్లిచన్ను గుడుచుచుండఁగా ఆలేఁగ నోటినుండి జాఱిన పాలనురుగు గాలికిఁ గొట్టుకొని వచ్చి యుగ్రముగ తపముసేయుచున్న శివునిమౌళియందు బడెను. ఆతఁడందుల కుగ్రుఁడై తన మూఁడవకన్ను తెఱచెను ఆ దరిదాపు న నున్నధేనువులన్నియు కపిలవర్ణము చెందెను. ఇదిచూచి దేవతలాశ్చర్య పడిరి. ఆ గోవులచ్చట నిలువఁజాలక యరరి చెదరి పరువు లెత్తెను వానిని జూచి మిగిలినవియుఁ బఱగిచెను. అన్నియు చంద్రుని యొద్దకు జేరెను

ఇదంతయు జూచి బ్రహ్మ శివుని యొద్దకు వచ్చి హస్తములు మోడ్చి 'దేవా! నీవు అమృతమున దడిసితివి గోవులకు ఎంగిలి యనునది లేదు. చంద్రుఁ డెట్టులమృత మిచ్చునో అట్లే గోవులును పాలనిచ్చును, దూడ త్రాగిన పాలు శుచికాని వానికి ఎంగిలి దోషము లేదు, కరుణింపుము.' అని ఒక మహిమ వృషభమును కానుకగానిచ్చెను శంకరుఁడు ప్రియ మంది యా వృషభమును కేతువుగను వాహనముగను పరిగ్రహించెను.

శివుడు ప్రసన్నుఁడై తన చూపువలన పింగలత్వ మొందిన గోవులకు ఉత్త మత్వమును, సర్వ గోవులకు స్వేచ్ఛా సంచారత్వమును గలుగు నటుల వరము ప్రసాదించెను. అను. 8.21. మొ. 25 వ.

**కపిలకేదారము** సం. వి. అ. న.
ఒక తీర్థ స్థలము.
దీనిని సందర్శించిన **పాపవిముక్తులై** అదృశ్యులగుదురు. అర. 2.263.
కపిలుఁడను రాజేంద్రుని పేర దీనికి పేరు గల్గెను. సం. భార. అర. 83.72.

**కపిలము** సం. విణ. (అ. ఆ. అ.)
పింగళ వర్ణము గలది.
పింగళ వర్ణమును నీలపీత మిశ్రిత (నలుపు పచ్చ కలిసిన) వర్ణమని కొందఱు, గోరోచనావర్ణమని కొందఱు చెప్పుదురు.
సీ. ... కపిల జటా జాలకంబు ...
శాంతి. 3. 109.

**కపిల గోవు**
చూ. కపిల శివ అర్థము.

**కపిల గో సంవాదము** సం. వి. అ.
పుం సమ.
కపిలుఁడను మునిసత్తమునకును ఉత్తమాకృతియు ధీరహితయు నహుషసంభావితయు నగు నొక్క గోవునకును జరిగిన వాగ్వివాదము. చూ. శాంతి. 5 300 మొ 324 వఱకు

**కపిలత్వము** సం. వి. అ న
కపిలవర్ణముగ నుండుట చూ:

కపిలము

క, చిచ్చుఅకన్నదరు లెగయ, విచ్చినఁ
గపిలత్వమొందె విబుధ ప్రకరం,
బచ్చెరు వందుచుఁ గన్గొన, నచ్చేరువ
సౌరభేయులమల చరిత్రా. అను.
3.22.

**కపిలాతీర్థము** సం. వి. అ. న.

ఒకతీర్థ స్థలము

ఇందు స్నానము చేసినవారు వేయి కపిలగోవుల దానమిచ్చిన ఫలము నొందుదురు. అర. 2.263

కపిలుఁడు అను నాగరాజు పేర దీనికి కపిలతీర్థము అనియు కపిలాతీర్థము అనియు ప్రసిద్ధికల్గెను.

సం, భార. అర. 84 32.

**కపిలాహ్రదము** సం. వి. అ. న

ఒక తీర్థస్థలము

ఇందు స్నానము చేసిన రాజసూయ ఫలప్రాప్తులగుదురు. అర. 2.273. వారణాసి యందంతర్గతమైన ఒక తీర్థముపేరు, సం. భార. అర. 4.79.

**కపిలుఁడు** సం. వి. అ. పుం.

ఒక మహర్షి

సగరుఁడు అశ్వమేధము సేయదీక్షితుఁడై అశ్వమును వదలెను. సగర తనయులు అఱువది వేపురు అశ్వరక్షకులుగా, జనిరి. ఆ యశ్వము నీళ్లులేని సముద్రమున అదృశ్యమయ్యెను.

సగర పుత్రులఱువది వేవు రొక్కమొగిన సముద్రమును ద్రవ్వి పాతాలమున తపము సేయుచున్న కపిలుని యాశ్రమముఁజేరి యచ్చట యశ్వము బంధించి యుండుట చూచిరి. అతడే యశ్వము నపహరించిన ముచ్చని ఆ కపిలుని పరిభవించిరి. ఆ మహాముని యలిగి యగ్నిచ్చటలు

వెడలఁగ్రక్క నతిఘోరదృష్టితోఁ జూడఁగానప్పుడు సగరసుతులందఱు భస్మమైరి.

పిమ్మట సగరుని మనుమఁడు అంశుమంతుఁడు తాతయాజ్ఞపై కపిలునిజేరి యతని బ్రార్థించియశ్వమును దెచ్చెను. కపిలుని యుపదేశాను సారము. అంశుమంతుని మనుమఁడు భగీరథుఁడు గంగను కొని వచ్చి కపిలుని ఆశ్రమము నందలి తన పూర్వులగు సగర వుత్రుల భస్మము పైఁ బ్రవహింపఁజేసి, వారికిఁ బుణ్యగతులు కల్పించెను. అర. 3. 62మొన 84వ

ఈకపిలుఁడు సాంఖ్యదర్శన ప్రవక్త. స్యూమరశ్మియను మునికి బ్రహ్మచర్య గృహస్థధర్మ వానప్రస్థవృత్తి పరివ్రజనంబులు ముఖ్య ప్రమాణంబులనియు నుపదేశించెను. శాంతి. 5. 300 మొ 316వఱకు

ఈతఁడు నరనారాయణులలో నారాయణుఁడయ్యెను. అర 1. 375

2 విష్ణుమూర్తి పేరులలో నొకటి

కిం. రవియందనుపాధిక విద్యాస్థితిననికిం గపిలాభిధాన ముల్లసితమగున్.

శాంతి. 6.438.

సగరాశ్వమును దేవేంద్రుఁ డవహరించి కపిలాశ్రమమునఁ గట్టివైచెను.

సీ. నగభేది గొనిపోయి నాగలోకంబున

గపిలుని చేరువఁగట్టివైచె, ఆంధ్రభాగ
నవమ. 204. ప
కపిలాతీర్థములోని కపి...డుగాని,
కపిలాకేదా...షులోని ...పిలుఁడుగాని
ఇతఁడు కాఁడు.

**కపోతము** సం. వి. అ. పుం.
పావురము
వ.... ... అమ్మహీరుహంబు కోట
రంబున వసియించి యుండునది
యొక్క కపోతంబు తన వల్లభయెట
యేని మేతకుంబోయి రాక తడసిన
శోకించి. శాంతి. ?.?0?.

**కపోతి** సం. వి. ఈ స్త్రీ
ఆఁడు పావురము
తే......అప్పలుకులెల్ల, బోయవలలో
నున్న కపోతి విని మనంబుసంతోష
పూరమగ్నంబుగాఁగ శాంతి. ?.310.

**కపోలము** సం వి అ. పుం.
గండము, చెక్కిలి
చ....... కరాంగుళుల కపోలమిం,
వుగఁ బుడుకుం విరా ?. 247.

**కప్ప** దే. వి.
మండూకము, భేకము
తోఁకలేనిదై భూమి మీఁదను నీటిలో
ను సంచరించు ఒకానొక జంతువు.
దీని వెనుక కాళ్ళు పొడవుగా నుండి
వ్రేళ్ల సందులలో అల్లిక కల్గి
యుండును, చిఱుచేఁపలను పురుగు
లను నీటిపాఁసి ఆహారముగాఁ దీసి
కొనును

**కప్పడము** వై. వి (సం. కర్పటః
ప్రా.కప్పడ) చినిఁగిన బట్ట.
క. కడవసములుఁ గోలలుగ, ప్పడ
ములువీరల ధనంబు పరికింపఁగ
నెక్కడి దేశికులని వగవక. ఆది.
7.226.

**కప్పము** దే. వి.
కరము, పన్ను, కానుక
సీ...... పరమండలంబుల ధరణి
పతుల నదిమి కప్పంబులముదముతోఁ
గొనుచును. ఆది. 1.7.
సీ......కమనీయ వృషభంబు గప్ప
మిచ్చె. అను. ?.24.

**కప్పయేలుంగు పాము** జాతి.
కప్పయఱపు అఱచెడి పాము, వంచ
కము. (ఇది గోముఖ వ్యాఘ్రము
వంటిది)
చం. ననునవలీల దాఁటి ప్రజనేలకుఁ
గోలకుఁ దెచ్చుచున్న యర్జునుఁ దల
యెత్తియెననటు సూదవు పాండవ వక్ష
పాతినీ, మనమటుగాన యెప్పుడును.
మా దెసఁ గప్ప యేలుంగు పామవై,
యునికి యెఱుంగ వచ్చెనటు లూ
అటగా వరమిచ్చి వాఁడవో ద్రోణ.
8.107.

**కప్పారు** దే. అ. క్రి. (కప్పు + ఆరు)
నల్లనగు.
సీ. కప్పారు రేణువు గమలా ప్రతిబిం
బంబు రాహుమండలమున రమణఁ
గప్పఁ, దెల్లని రజము శోభిల్లు
సంగ్రామ రంగమునకుఁ దగు మేలు
కట్టునట్లు. భీష్మ. 1,242.

**కప్పికొను** దే. స. క్రి. (√ కప్పు).

1. క్రమ్ము
కం అప్పయుఁ బరిజనములుఁ దనుఁ
దప్పక కనుఁగొనుచు నుండఁదగవేది
కరం. బొప్పని తమకము చిత్తముఁ
గప్పికొనుట నుత్తలంబు గదురఁగ
నచ్చోన్. విరా. 2.86.

కం అప్పటి నుండియు నెవ్వగ,
గప్పికొనినఁ జిత్తవృత్తి గలఁగెడి
మేనున్, నిప్పులఁ బొరలినయట్లయి,
చొప్పడదించుకయు నిద్ర శుద్ధవిచారా.
ఉద్యో. 2.19.

2. ఆచ్ఛాదించు, మఱుఁగు పఱచు.
తే. ... అమ్మనుజేంద్రసుతుఁడు,
దృఢతనుత్రాణ మతనికిఁ దేరబని
చె॥ కం తెప్పించి తొడుగు మీవని.
యొప్పించిన నిట్టునట్టు నొఱవలుగా మై
గప్పికొని యాబృహన్నల, యప్పుడు
నగుపించె నచటి యబలా జనమున్
విరా. 4.38,39.

ఆ అనినఁ బేదిఁ బొగడెదవని యవి
వేకియై, కోపమడర సారెగొని
యతండు, వ్రేసె నెత్తురపుడు వెడలఁ
బోయినఁ జీరఁ,గప్పికొంటి నీవుగాన
కుండ విరా. 5 309.

సీ. వదన సరోజంబు వస్త్రాంతమునఁ
గప్పి,కొని యేగె ధర్మనందనుండు.
సభా 2 301.

**కప్పు** దే స. క్రి.
ఆచ్ఛాదించు. మఱుఁగు పఱచు, గోప
నము చేయు.

సీ. వదనంబు కొమరు భావనఁజేసి
వేఱుగా, నుదుటి పెంపలకలఁ
బొదువఁ బదఁగఁ, బవదంపు జొత్తుల
జెవులు రూపడఁగంగఁ బాపట, తల
కట్టు భంగిగప్పు ... విరా. 1 228.
వ. ...అద్దనంబయుండు దనయూష్మ
లత్వంబున నవ్వాక్యంబులు దుస్స
హంబులైనం బదరి దరస్మితంబున,
దద్వికారంబుఁ గప్పి యప్పుడమిఱేని
కిట్లనియె శాంతి 1 47.

ఉ అంబుజమిత్రుఁ డంబుదలవాంత
రితుండగుడుం దదీయతే, జంబు జ
గజ్జనంబులకు శక్యమె కప్పఁగమీరు
గూఢ భావంబుననున్న మీదగు
నవారిత తేజము భూజన ప్రసిద్ధంబగుఁ
గాన దానిఁ బిహితంబుగ నెవ్వరుఁ
జేయనేర్తురే. ఆది. 7.2192. భీష్మ.
1.11.

2. చుట్టుకొను, పరివేష్టించు, ఆక్ర
మించు.

సీ. పఱమొయిల్ గప్పినఁ బాదఱి
నుమఁ గాంతి, గదలిన యమృతాంశు
కళయుఁబోలె. విరా 1.294.

కం పితృవనము దెసకుఁ జనన,య్యా
తివ భయభ్రాంత చిత్తయై బాష్ప
జలోద్గతి మొగము గప్పనిట్లని, యతి
హీనముగా నొనర్చె నాక్రందనమున్.
విరా. 8.19.

3 బంధించు, మూయు.

కం. పలుకఁదసత్యము దూఱం,
బలుకఁడు బెట్టిదముగాఁగ బలుకఁడు
వాదం,బులకుఁ జొరఁడు వాజియనం,
గల వాకిలి యట్టి బుధుఁడు గప్పం
జాలున్ శాం. 5.332.

1. క్రమ్ము, ఆక్రమించు, ఆవరించు.
వ ... రథిక జనంబులు గోపాల వర్గంబు ననర్గళ ప్రసారంబగు శరాసారంబునం గప్పిన. విరా. 4 4,
ఆ. కదఁగియనలుఁడేమి కారణంబున సహదేవు సేనపయి నతిప్రచండ, శిఖలు గప్పె దీనిఁ జెప్పుమేర్పడ నాకు. సభా. 1.252; విరా. 2,304
6. పర్వు, వ్యాపించు, క్రమ్ము.
మహాస్రగ్ధర — అమరేంద్రారాతు లిట్లాహవ ముఖమున నేయంగఁ దత్తీక్ష్ణ బాణౌఘము ఘోరంబై సురానీకముపయిఁ బెలుచం గప్పినం జూచి ...ఆది. 2.22.

**కప్పు** దే. వి.
నలుపు, నల్లరంగు.
చం. అన విని గౌరి నీకు భువనాధిప కంఠమునందుఁ గప్పు గ్రల్గిన కత మేమి నాకు నెఱిఁగింపుము. అను. 4.428.
సీ. సొంపారు దెలుపును గెంపును బసుపు చాయయుఁ గప్పునయ్యు నంద్రార్యవర్యులు. శాం. 4.97.
సీ. కట్టిన నునుఁజేల కప్పెంతయును జెన్ను సేయఁగ. విరా. 1.211.
2. కాటుక.
సీ. ధవళాక్షి తొంగలితఱచు ఱెప్పలు చెన్నుకప్పును చీఁకటి గవియఁదేర- విరా. 2.87.

**కప్పుదెంచు** దే. అ. (√ కప్పు).
స్వార్థమున తెంచు, క్రమ్ము.
ఉ. ఉఱుముచు నెల్లెడం బిడుగులుగ్రగతిం బడ ఘోరమూర్తియై, యఱిముఱిఁ గప్పుదెంచు విలయాభ్రము బాధ్పున. ద్రోణ. 1.89.

**కప్పురము** వై. వి. (సం. కర్పూరః. ప్రా. కప్పురో).
కర్పూరము, కపురము, కప్రము, గంబుర,గంబురము, గంబురా.గంబూర, గంబూరము.
కం. అలుకుఁడు మృగమదమున ముగ్గులు వెట్టుఁడు గప్పురమున, గుంకుమమున గోఁడలు పూయుడు. ఉద్యో. 3.152.
(ఇచ్చట పచ్చ కర్పూరము) అశ్వ. 3.202.

**కఫము** సం. వి. అ. పుం
1, శ్లేష్మము.
కం. స్రోతో మార్గములు గఫము,చేత నిరుద్ధంబులైనఁ జెడు నింద్రియజాతత శక్తులు దానను, వీతములగుఁ జేష్టితములు విను మనుజులకున్. అశ్వ. 1.175.

**కబంధము** సం. వి. అ. పుం. న.
1. తలతెగినను ప్రాణ వాయువులు గలిగి ఆడెడు మొండెము. అట్ట.
సీ. సైంధవు ఘోర కబంధంబు దల యిలఁబడు నంతకును దేరిపైన నిలిచి, మఱి కూలుటయును విస్మయము గావించె, జూపఱకు ద్రోణ. 4.363.
(శరీరం బధ్నాతీతి కబంధం. శరీరమును నిలుపునది.

2. మేఘము.

తే. అర్కు నుదయా స్తమయయముల యందుఁ గ్రప్ప, కాంతి శరీర కబంధంబుఁ గప్పఁజొచ్చె. భీష్మ. 1.11., మౌస. 1.8.

**కబంధుఁడు** సం. వి. అ. పుం.
వనవాస సమయమున శ్రీరామునిచే హతుఁడైన యొకానొక రాక్షసుఁడు. చూ. చరిత్ర అర. 6 857. మొ. 868వ,

**కబరి** సం. వి. ఈ. స్త్రీ.
కేశ బంధము, చక్కని తలవెండ్రుకల సముదాయము. చూ. కబరీ భారము.

**కబరీభారము** సం. వి. అ. పుం.
చక్కని తలకట్టు, తలవెండ్రుకల జడచుట్ట.

కం. గారవమున నిజదేశా, చారముమై నల్లియున్న జడయగు కబరీ,భారంబు విచ్చి శిరముగ, సైరంధ్రీ జాతివేష సముచిత భంగిన్, విరా. 1.291.

**కబళనము** సం. వి. అ. న. కబళించుట.

1. మ్రింగుట

వ. ... రాహుకబళన కలుషితుం డైన రోహిణీపతియునుం బోలె. అర. 6.5.

2. తినుట, భక్షించుట

వ. శవకబళన లోలంబులగు సృగాలంబులను. ద్రోణ. 1. 287.

3. గెలుచుట, అతిక్రమించుట

ఆ. కాలకబళనైకశీలుఁడై మృత్యువు, గెలిచి శాశ్వతము నచలము శివము, నచ్యుతము ననామయము నమృతము నవ్య, యంబు నగు పదంబు నందు నిలుచు. శాం. 6. 132,

**కబళించు** సం. స. క్రి.
నవరించు, పుడుకు, పుణుకు, చక్కఁజేయు.

సీ. అంగుళంబుల నల్ల నలకలు కబళించి, కెమ్మోవి యాని యెక్కింతుఁగాయ్యె. విరా, 2. 310.

2. తిను, భక్షించు.

మ......రక్షశ్శ్రేణి మాంసంబుఁ గీలాలంబుం గబళించి త్రావి మదలీలాలోలతం గ్రాలగన్. సౌప్తి 1.171.

చ. ఒకరుని చేతిప్రోవును తదున్నతి ప్రాపును గాంచి యెల్లవెం, టకును గొఱంత లేక పొగడందగు సంపద నొంది యట్టి దా,తకుఁ దుదిఁ గీడు సేసినకృతఘ్నుని పీనుఁగునైన రోఁత పుట్టక కబళింపఁ గుక్కలు నొదం బడునే కురువంశవర్ధనా. ఉద్యో. 2.77.

శ్లో॥ సత్కృతాశ్చ కృతార్థాశ్చ మిత్రాణామ్న భవంతి యేతాన్మృతానపి క్రవ్యాదా కృతఘ్నాన్నో పభుంజతే సం, భార. ఉద్యో 85.42

3. మించు, అతిశయించు

కం. ఘనతరగర్జాధ్వనులును, ఘనపథమఖిలంబుఁదూటు కట్టెడు తూర్యస్వనములునుం గబళించుచు ననిలతనయు సింహానాద మడరెంబెలుచన్. భీష్మ 1,286.

శ్లో॥ శంఖ దుందుభి నిర్ఘోషం వారణా
నాంచ బృంహితమ్ సింహనాదంచ
సైన్యానామ్ భీమసేనరవోఽభ్యభూత్,
హయానాం హేషమాణానా మనీకేషు
సహస్రశః సర్వా నభ్యభవచ్ఛబ్దాన్
భీమసేనస్య నిస్వనః.
సం. భా, భీష్మ 14 9 10.,

4. చంపు

ఉ. అంగద నాథుఁ మ్రింగిన వృకావలి
దన్ వెసమట్టుకొన్న స,ర్వాంగములుం
జలింప వెగడందుచు దిక్కులుసూచు
చున్న సారంగియ పోచెనుండెఁ గురు
రాజ భవత్సుతు సేన భీష్మునా, జంగ
ఖళించి పాండవులు జృంభితవిక్రమ
లీలఁ బొల్చుటన్. ద్రోణ. 1.17.

5. మ్రింగు

చ. ఇనుఁ గబళించు రాహుక్రియ
నే నొకరుఁడన పోయి పార్థపు
త్రుని బరిమార్తు ద్రోణ 2.48.

శ్లో॥ గ్రసిష్యా మ్యద్య సౌభద్రం
యథారాహుర్దివాకరమ్ సం. భార
ద్రోణ 39.22

6. అణఁగించు, పోఁగొట్టు.

సీ ధరణీ పరాగ సంతానంబు కబళిం
చు కరశీకరచ్ఛటా స్ఫురణములును
శల్య 1.102.

7. పట్టిమ్రింగు

సీ. వీఁడె వికటుండు..... ఇల్వలు
ని ముంజేయి బాలగృధ్ర, మోపదు
కబళించి యును చంచుపుటమునఁ
జీరంగఁ జూచితే శౌరి, స్త్రీ. 2.64.

8. గ్రహించు, తెలిసికొను

ఆ చర్మశక్తిఁ జేసి సంస్పర్శ విష
యంబు, శ్రోత్రయుక్తి శబ్దమాత్ర
కంబు, కానియొంటి నొంటిఁ గబళింపఁ
జాలవె,ట్లధికతా నిరూఢికానపడితి.
అశ్వ. 2 85; శాంతి, 3.85.

9. అతిక్రమించు, గెలుచు

కం. విను యోగివరుఁడరిష్టము కనుఁ
గొని యనిశమును యోగగతియుత
సాంఖ్యం, బనపాయత నడపుచు నా,
త్మనిఁ బరముం జేర్చి కాలముం
గబళించున్. శాంతి. 6.150.

**కబళితము** సం. విణ. (అ ఆ అ )

1. గ్రసితము, మ్రింగఁబడినది

వ. అసమంజస పుత్రు నంశుమంతుం
దన మను మనిం జూచి యయ్యానీయ
య్యలఘువది వేవురు నొక్కటఁ గపి
ల కోపానల కబళిత శరీరులయిరి.
అర. 3.67.

2 స్పృశింపఁ బడినది, తాఁకఁబడినది.

సీ. ప్రాక్పయోనిధి పొంతఁ బర్వతం
బొక్కటి, ఘనశృంగ కబళితాకాశ
మగుచు. అను. 1 220

**కమండలువు** సం. వి. ఉ పుం. న.

కరకము, సన్న్యాసులు గాని బ్రహ్మ
చారులు గాని ఉపయోగించు కొనెడి
గిండి వంటి జలపాత్ర విశేషము.

వ. ...పాండవాగ్ర జుండున్నయునిక
న సన్న్యాసి రూపంబలవడి ధాతుదండ
కమండలు కలిత మూర్తియయ్యె,
విరా. 1.184.

వ. ... సురగణంబు ముదంబునం
బొదలఁ దన చేతి కమండలు వొక్కె
డనిడి. కర్ణ. 1.290, శాంతి, 6,178

**కమఠము** సం. వి. అ పుం.

కూర్మము, తాఁబేలు.

సీ. కమఠంబు దన యంగకముల నెట్లట్లు కా,మముల విద్వాంసుడు మరలఁ దివుచు. అశ్వ. 2.158; శాంతి. 8.286.

**కమనీయము** సం. విశ. (అ. ఆ. అ.)

మనోహరము, ఇంపయినది.

వ ... బలసూదన సూను పలుకులు విని పాంచాలి యంతస్స్మిత కమనీయ కపోల యగుచు నిట్లనియె, విరా. 3 52.

**కమరించు** దే. స. క్రి.

కమరఁజేయు, ఉడుకెత్తించు.

కం. మున్నింద్ర ప్రస్థంబున, నున్నతి మెయి నసుజ తనుజ యుక్తంబుగ నీ, వున్న తెఱఁగు దుర్యోధను, కన్నులు కమరింప నతఁడు గడువగ నొందెన్. శాంతి. 8.128.

**కమరు** దే. అ. క్రి.

1. కాలు, దగ్ధమగు, తాపమునొందు, ఉడుకు.

కం చని దానిచుట్టు మండెడు, ననలంబును జూచి తన్మహత్తర జిహ్వల్, దనికిన నెఱకలు గమరునొ, యను తలఁపున బ్రహ్మఁగా ననరి గెరయము నన్. అను. 1.249.

సీ. ... తీవ్రాంశు సంతాపమునఁజేసి, కమరె నా తెక్కలు గమరవయ్యె.తే. ననుజ పక్ష్మమ్ములు ఆర. 7.31.

శ్లో॥ తతోదగ్ధావిమౌ పక్షౌ పక్షాన దగ్ధౌ తు జమీయుషః. సం. భార.ఆర. 277 50.

వ. ... నీవు సకల సామ్రాజ్య విభవంబు మెఱసి చని యందు నీతేజంబు ఘర్మ సమయంబునాఁటి తపనుతేజంబై పగతురు కన్నులు గమర నతి దుస్సహం బగునట్లుగాఁ జేయుము. ఆర. 5.847.

చం. కమరె నశేష కోకనద కైరవ పంక్తులు శైవలంబులున్ ఆది. 8.286.

కం. మున్నెన్నఁడు నెవ్వంకిం గన్న లెదురఁ బడనియట్టి కాంతలు జను లెల్లన్నిలిచి చూడ వెదలిరి. కన్నులు గమరన్ సుహృన్ని కాయంబులకున్. స్త్రీ. 1.108.

2. ఎండిపోవు.

సీ. ఏఱులుఁ జెఱువులు నివురఁ గర్పనము లెందును జెడఁదరు లతాదులును గమర, భూమియుఁ బనమూల. శాంతి 3 280.

3. కొలుపు.

సీ. పటు తరంబగు ఛటచ్ఛట రవ మెసగంగ మ్రాఁకులుఁ బొదలును గాఁచికొనుచుఁ, గమురను నార్త నాదములును బెల్లుగ నఖిల మృగంబుల నాగికొనుచు. ఆశ్ర. 2.151.

**కమర్చు** దే. స. క్రి. (√ కమరు)

కమరఁజేయు ఎఱ్ఱవాఱు. (కోపముచే) మండు.

గీ. భీముఁడపుడు గమర్చిన మోము తోడ, విదురు వదనంబు సూచుచుఁ

బెదవులదర. ఆ|శ. 1.109.

**కమల** సం. వి. ఆ. స్త్రీ.

లక్ష్మి.

కం. .... కమ,లావరుఁ డిప్లనియె.
వారలకు. అను. 4.405.

**కమలగర్భుఁడు** సం వి అ. పుం.

కమలము నందు పుట్టుక గలవాఁడు
బ్రహ్మ

తే శరణు సొచ్చిన రక్షింపఁ జాలి
యుండి, కడపి పుచ్చిన నూర్ధ్వ లోక
ములు దప్పుఁ, బుణ్య కర్మంబులం
ఫలతఁ బొందు ననఁడె, కమలగర్భుఁ
డుదొల్లి జగద్ధితముగ. ఉద్యో.1.161

**కమలజుఁడు** సం. వి. అ పుం.

కమలము నుండి పుట్టినవాఁడు, తమ్మి
చూలి, బ్రహ్మ,

తే. గోవులకు బ్రాహ్మణులకును గుల
మొకండ, కమలజుఁడు రెండు తెఱఁ
గులుగా నొనర్చె, హవికిఁ బూర్వంబు
గారణ మఖిల మంత్రముల కధిష్ఠాన
మపరంబు భూపవర్య. అను. 2.278.

**కమలనాభుఁడు** సం. వి అ. పుం

నాభియందు కమలము గలవాఁడు,
విష్ణువు.

వ. కానీనుండు కమలనాభునకిట్ల
నియె. ఉద్యో 4.49.

**కమలపాలిక** సం. వి ఆ. స్త్రీ

హిడింబ
(వ్యాసుఁడు పాండవులతో)

వ.......హిడింబఁజూచి దీని పేరు
కమలపాలిక యిది భీమునకు వశ
కర్తినియయి పరిచరించి మహాసత్త్వం
దయిన కొడుకుం గాంచు నాతండు
మిమ్మందఱ నాపద్విషయంబున
నుద్ధరించునని చెప్పి, ఆది. 6.228.

**కమల మిత్రుఁడు** సం. వి అ. పుం,

కమలమునకు స్నేహితుఁడు.
సూర్యుఁడు

తే. పాండు పుత్రులకేను దప్పని
మనంబు, గలుగుదానన యేని నో
కమలమిత్ర, కీచకునిదెస నన్నొక
కీడుతెరువు వొరయకుండఁగ రక్షింపు
కరుణతోడ. విరా 2.108.

**కమలము** సం. వి. అ. న.

తామర

వ...కమలపరాగ పరంపరా ధూసరిత
భాసుర జలాశయ సమవగాహనంబు
లను విరా. 1 147.

**కమలయోని** సం. వి. ఇ. పుం.

కమలము పుట్టుకగాఁ గలవాఁడు.
బ్రహ్మ

వ. దివిజులసూయాగ్రస్తులై కమల
యోనిం గానంజని అను. 2.180.

**కమలవనము** సం. వి. ఆ. న.

కమలముల సమూహము, కొలను,
పద్మాకరము

కం. ఈ కమలవనము చేరువ, నే
కార్యము సేయఁజూచెఁ దీవెవ్వతవం,
చాకొలను సొరఁగ నమ్మునిలోకము
సేరుటయు నమ్మెఁత యెలుఁగెసఁ
గన్. అను. 2.221.

**కమలాకరము** సం. వి. అ. పుం.

తామర కొలను.

వ. మృణాళనాళంబుల నొప్పు కమలాకరోద్దేశంబులఁ గ్రేణిసేయు ప్రదేశంబులను. విరా. 8.236.

**కమలాక్షి** సం. విశే. (ఇ. ఈ. అ) తామరల వంటి కన్నులు గలది స్త్రీ

ఉ. అక్కమలాక్షిఁ బొందు దగనాడి తుదిన్ నిజమేది నేటిరే, యిక్కకు రాకతక్కిన సహించునెనన్ మరుండు విరా. 2.296.

**కమలాక్షుఁడు** సం. వి. అ. పుం తారకా సురుని కొడుకు.

వ. ... సురలతోడి దురంబున సుర వరుండగు తారకుండు దెగిన పిదపఁ దదీయ తనయులు విద్యున్మాలియుఁ దారకాక్షుండును గమలాక్షుండును నను వారలు వారిజాసను నుద్దేశించి. కర్ణ 1.257.

2. విష్ణువు.

ఆ. అమర విభుని భగసహస్ర చిహ్నాని గాఁగఁ జేసినదియు నేత్ర భాసురుండు, గా నొనర్చినదియఁ గమలాక్ష విప్రునల్కయుఁ బ్రసాద సంపదయును గావె. అను. 2.149.

**కమలాప్తుఁడు** సం. వి. అ. పుం. సూర్యుఁడు.

సీ. కప్పూరు రేణువు గమలాప్త బింబంబు, రాహుమండలమున రమణఁ గప్పు. భీష్మ. 1.242.

**కమలావాస** సం. వి. అ. స్త్రీ. కమలము నివాసము గాఁగలది, లక్ష్మి

కం. శతముఖ కమలావాసా. ప్రతిమ సమాగమ విశేష బహు మతము. శాం. 5.16. (చూ. 8 వప).

**కమలాసనుఁడు** సం. వి. అ. పుం. తామరపూవు పీఠముగాఁ గలవాఁడు, బ్రహ్మ.

(అర్జునుఁడు శ్రీకృష్ణుని విశ్వరూపము జూచి)

సీ. దేవ నీదగు దివ్య దేహంబునందు సురాసుర గంధర్వులాది గాఁగ గల దేవయోనులుఁ గమలాసనుండును సచరాచరంబైన జగము నాకుఁదోఁచె. భీష్మ. 1.211.

**కమలాస్య** సం, విశే. (అ. ఆ. అ.) తామరవంటి ముఖము గలది. స్త్రీ.

సీ. కమలాస్య ముద్దుమొగంబు లే మెఱుఁగుల మొత్తంబు పరి చుట్టుముట్టి కొనఁగ విరా. 2.37.

**కమలిని** సం. వి. ఈ. స్త్రీ. తామరతంపర, పద్మ సమూహము.

సీ కలహంస కలనాద కమనీయ కమలినీ దీర్ఘికా సైకత తీరములను. ఆది. 4.216.

**కమలోదరుఁడు** సం. వి. అ. పుం. విష్ణువు (ఉదరమున కమలము గలవాఁడు)

ఉ. నీ వొనరింపఁ బూనిన పనింగమలోదర కీడు పుట్టునే ఉద్యో. 3.78.

**కమియు** దే. అ. క్రి. మాఁగు, మిగులబండు, బాగుగా పక్వమగు.

ఆ. కమియఁ బండ కుందఁగాయఁ గోసినఁ జవి,చేదె కాదు విత్తుచేటు గలుగుఁ, బక్వమైనఁ గొనిన ఫల మింపుఁ జెరదు బీఁ,జంబు కార్యసిద్ధి చందమిట్లు. ఉద్యో. 2.56.

**కము** సం అవ్య. (కమ్)
నీరు

ఉ. భూసతికిం దివంబునకుఁ బొల్పెసగంగ శరత్సమాగమం,బా సకల ప్రమోదకరమై విలసిల్లె మహర్షి మండలో, పాసిత రాజహంస గతి భాసి ప్రసన్న సరస్వతీక మబ్జాసన శోభితం బగుడు నబ్జజు యానముతో సమానమై అర. 4,141.

**కముచు** దే. స. క్రి. (√ కమియు)
గ్రహించు, పట్టుకొను.

వ. ... జక్కవలు కలసి పొలసి నలిరేఁగి చెలఁగుచు రేయిఁటి యాఁకటి పెల్లున గొదగొని కమిచి చంచువులం దిగిచి త్రుంచి యానుచు నిక్కదక్కడఁ బఱచినం జిక్కువడి యున్న మృణాల శకలంబుల వలన బాల చంద్ర శకాభిరామంబులగు శంభు జలమూర్తి విశేషంబులంబోని సరోవరంబులను విరా. 2 240.

**కమ్మ** దే విశే.
(వృత్తియందు విశేష్యముగా నిగాగమము వచ్చును).
ఘ్రాణ ప్రియమైనది, సువాసనగలది.
చూ. కమ్మనూనియ.

**కమ్మని** విశే. (√ కమ్మ)

1. మనోజ్ఞము.
సీ. కాంచన వర్ణుఁడు కడు రూపవంతుఁడు కమ్మని జడలతో అర. 3 108.
2. రుచికరమైనది
ఉ. తేనెలు గ్రోలి క్రోలికడుఁ దియ్యని కమ్మని పండు లింపు సొం,పూన గనానియాని. అర. 7.11.

**కమ్మనూనియ** దే వి.
సుగంధ వస్తువులు చేర్చి కాచినమూనె
సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁబతి కమ్మ, నూనియ దెప్పించి మేను శిరము, నభ్యక్తములు సేయ. అను. 2.308.
"శతపాకేన తైలేన మహార్హేణో పతస్థతః. సం. భా. అను. 58 9.

**కమ్మి** దే. వి
రథము బండి మొదలగు వానియొక్క చుట్టు నుండు కమ్మి, నేమి.
సీ ... కమ్మి గ్రుంకక గదుగదుప రొంపులు గలుగమి నొప్పు చోటు రథములవేల. శాంతి. 3.6.

**కమ్రము** సం. విశే. (అ. ఆ. అ)
మనోహరమైనది. ఇంపైనది.
వ. అని పంచిన వారును వారణావతంబు ననవరత సురభి కుసుమ ఫల భార నమ్ర కమ్ర శాఖా విశాల తరు వన రేఖాలంకృతం బనియును. ఆది. 6.182.
చం....కమ్ర కరాబ్జము వట్టి నూతిలో వెలువడఁ గోమలిందిగిచె విశ్రుత కీర్తి యయాతి ప్రీతితోన్. ఆది. 5.144.

**కయి** కై. (కు+అయి).

నిమిత్తార్థము.

వ. ... పదమూఁడు వత్సరంబులు మత్సరాధికుండగు నగ్గాంధారేయుండు భీము ఱయించుట కయిగదాపరిశ్రమం బాచరిఁచె కల్కి. 2.271.

చం. ... అట్టి కర్ణున కయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రికా. శాంతి. 1 38., ఆశ్ర. 1.26.

**కయికొను** కైకొను.

1. గ్రహించు, స్వీకరించు.

వ. ... అతఁడును (భీముఁడు) ధర్మ తనయు కనుసన్న గయికొని. విరా. 2.12.

2. అంగీకరించు.

కఁ. విను పిన్ననాఁడు నీవీ, యను చితమగు వ్రతము వట్టితది గాకయుబె, ట్టన్నృతమునునీ, కనియెడు చందఁబు బుధులుగయి కొనరెందున్.కర్ణ 3.75

3. అవలంబించు, సత్రమమని తలఁచి గ్రహించు

సీ. వెరవిట్టి తెఱఁగిది వెంగలితన మని, యెల్లవాఁడును తనయెఱిఁగి నట్టి, తెఱఁగున నిజకార్య దృష్టియక యికొను నొరులనేర్పులుపట్టనొల్లఁడు. సాప్తి 1. 45

4 లక్ష్యముసేయు, లెక్క సేయు

వ ఇట్లుగవిసినం బ్రా కార రక్షకులై న రాక్షసవీరులు వారలం జేరనీక శిలాశూల పరశు తోమరాలాత ప్రము ఖంబులు ప్రయోగించినం గయికొనక వనచరులు వృక్షశిలా ప్రకరంబులు వఱగించుచుం గడంగి ప్రాకారంబు ప్రాకుటయు. అర 7.70.

5. అనుభవించు, పొందు, ఒందు

తే అల్ప పుణ్యుండు తొలి తొలి యమరతా సుఖంబు గయికొని మఱియు దుఃఖములు నొందు. స్వర్గ. 89.

**కయిసేయు** దే. స. క్రి, కై సేయు.

అలంకరించు

కం ... మానిని మెయి చెన్నొదవఁ గయి సేసి రప్పుడు, ముదితాజన ములు ప్రమోదమున లలితముగన్, విరా. 5. 855

చం. ... .. అవ్వసుదేవ వల్లభల్, నలువురు నెమ్మిఁ గూడి మరణంబు నకై కయిసేసి రత్తఱిన్. మౌస.140 (సిద్ధపడిరి, ఆయత్తపడిరి. అని భావము)

**కయ్యమిచ్చు** (√కయ్యము)

యుద్ధమునందెదిరించు, పోరాడు.

ఆ. వచ్చిముట్టి కయ్యమిచ్చిన.నవ్విభు నొంచి బాహువనముఁ ఖంచదుగ్ర పరశు ఘోరధార పాల్ సేసి పోయి నిజేచ్ఛనుఁడె మేదినీశవర్య. శాంతి. 2,80.

**కయ్యము** దే వి.

యుద్ధము, పోరు

ఉ. ... మత్స్యభూమి భృగ్గేహము సందుఁ బేడి యఁ గిడ్పడి యుండె నొ కాక యూకురు, వ్యూహము తోడి

కయ్యమున కొండొకరుండిటు లొంటి వచ్చునే. విరా. 4.76.

వ, ... సాల్వుచేత నక్కడ వసుదే వుండు పట్టువడియె నీ, వెవ్వని తోడం గయ్యంబు సేసెదు. ఆర. 1.190.

**కయ్యమునకుఁగాలుద్రవ్వు-** జాతీ.

యుద్ధమునకు సిద్ధపడు, పోట్లాటకు సిద్ధమగు.

ఆ. పాండు రాజసుతులు బాసమై వడివడి, గడచి కయ్యమునకుఁ గాలు ద్రవ్వ.కున్న యట్టులైన నిన్నర నాథుతో, సంధిసేయుటొప్పు సముచిత ముగ. విరా. 8.109. విరా. 4 207.

**కరంకము** సం. వి. అ. పుం.

కంకాళము, చర్మమాంస రహితమగు ఒడలి యెముకల గూఁడు.

కం. పురపురఁ బొక్కుచు బకపతి కరంకముం దేరఁ బనిచి గారవమున నెయ్యురఁ దాను నగ్ని యిచ్చి య,సురపతి యున్నంత వచ్చె సుర పతి నెమ్మిన్. శాంతి. 8.512.

**కరంజ** సం. వి. ఆ. స్త్రీ.

బాలగ్రహములలో నొకటి-వృక్షము లకు తల్లి. ఇది షోడశ వర్షంబులలో పల పట్టి పీడించును. ఇది మాతృగణ ముతోఁ జేరును వారు వ... గర్భపీడ నంబును శిశు పీడనంబును జేయుచు మనుష్యుల వలన బలి మంత్రోపహార దాన తర్పణంబులఁ దృప్తిం బొంది బాలురకు వాయురారోగ్య సుఖంబుల నొసంగుదురు. ఆర. 5.252.

**కరండము** సం. వి. అ. పుం.

సంపుటము, బరణి.

ఉ. .... హృత్కరండ వి,స్తారనివాస తంత్ర ఘనసార విధా పరమాభిరామ రే,ఖా రమణీయ ... భీష్మ. 2.408.

**కరంధముఁడు** సం. వి అ. పుం.

ఖనీనేత్రుని కొడుకు. ఇతని తండ్రి దుర్మార్గుఁడగుటచేత మంత్రులాతని తొలఁగించి యితనికిఁ బట్టముగట్టిరి. ఈతఁడు నిత్యధర్మ పరతంత్రుఁడు, సతతదానకీర్తిత్పరుండు. తనకుఁగల ధనములెల్ల దానముచేసి దారిద్ర్య వికలుఁడయ్యెను.

ఇది కనిపెట్టి శత్రువులీతనిపై దండె త్తివచ్చి రాజ్యముకైవసముచెసికొనిరి. ఇతఁడు ఆప్తులతోడ నడవులకేగెను. ఇతఁడచ్చట ఘోరతపమొనర్చి మహా ప్రభావమొందెను. తనచేతిని గొట్టము వలెఁబట్టి తపశ్శక్తిచే నూఁదెను. అందుండి భటతురగ సామజ రథో ద్భటసేనా సముదయంబులును బహుళ రుచి సముత్కట కాంచన రాసులును ఆశ్చర్యము గలుగ జనించెను. అనర పతి వీని తోడ్పాటుతోశత్రురాజులపై దండెత్తి యుద్ధమునఁ గొందఱఁ జంపెను. కొందఱఁ గానలకు దోలెను కరము = చేయి, ధమనము = ఊదుట; కరధమనము చేయుట చేత నీతనికి కరంధముఁడు అనుపేరు వచ్చెను. ఇతని మనుమఁడు మరుత్తుఁడు. ఇతని జన్మనామ మేదో తెలియదు. అశ్వ. 1,18. మొ. 28. వ.

**కరఁగించు** దే. స. క్రి (√కరఁగు)
కరఁగఁజేయు, మెత్తఁబఱచు, దయ గలుగునట్లుచేయు
ఉ. చుట్టలికంబునన్ మనసు సొచ్చి ననుం గరఁగించి వేడినన్, దిట్టతనంబువో విడిచి తీవ్రరణంబు కడంకదక్కినేఁ, బట్టిన యాయుధంబు వెడఁబాసినఁ గానివధింపఁ బోలదు. భీష్మ. 1.159.

**కరంభ** సం. వి. ఆ. స్త్రీ
కళింగ దేశపు స్త్రీ. అక్రోధముని భార్య, దేవాతిథి తల్లి. ఈమెకు కాళింది దక్షకపుత్రి కరందమ, కరండమ, కరండక, కరండుక, కరిందువ, కరింద, కరఃద మున్నగు రూపములు పాఠాంతరములుగాఁ గలవు ఆది.4.2.
చూ. సం. ము.

**కరఁగు** దే. అ. క్రి.
1. ద్రవమగు
కం. ననుఁబోటులమనములు మెచ్చునఁ గరఁ గెననంగనేల సురతతి కృష్ణా, ర్జునుఁ గనిదుందుభిని, స్వనముంతోఁ గురిసె విరుల వాన వొగడుచున్. కర్ణ. 2.284.
2. చిత్త పారవశ్యము పొందు
చం. పరమ పదాప్తి హేతువగు భారత సంహిత శౌనకాది భూ, సురవరులింపునం గరఁగుచొప్పునఁ జెప్పిన స్వర్గ. 94.
సీ. ఇంద్రియార్థంబుల తెలిసిన పురుషుండు గాఢరాగంబునఁ గరఁగుచుండు. అర. 5.81.

స. క్రి.
ద్రవింపఁజేయు.
తే. కుసుమ బాణుని బాణముల్ గూడ నైదు, గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి, పోసిచేసి చైతన్య సంపుటము దగ ఘటించిరో కాక యిట్టి చేడియలు గలరె. విరా. 2.27.

**కరక** సం. వి. ఆ. స్త్రీ.
వడగల్లు, కరకము.
చం. కురిసెఁ బ్రచండవృష్టి ఘన ఘోషము లెల్ల కెలంకులన్ భయం, కరములుగాఁ గరాళ కరకాతతులొప్ప అర. 3.297.

**కరకర్షణుఁడు** సం. వి. అ. పుం.
ఇతఁడు చేదిరాజగు ధృష్టకేతుని తమ్ముడు. శిశుపాలుని కుమారుఁడు. అన్నలగు ధృష్టకేతు శరభులతో బాటు ఇతఁడు పాండవుల పక్షమునఁ బోరాడెను. భీష్ముని సప్తమ దివస యుద్ధమున మూర్ఛిల్లిన చేకితానుని తన రథముపైనిడి కొని యుద్ధభూమి నుండి తప్పించి రక్షించెను. భీష్మ. 3.42.
చూ. చేకితానుఁడు.

**కరగ్రహణము** సం. వి. అ. న.
పాణిగ్రహణము, పెండ్లి
సీ. సర్వజ్ఞుఁడగు పరాశర నందనుని చేత భాషితంబైన యిప్పరమపుణ్య వృత్తంబు చదివిన విన్నను ... కన్య సద్వర కరగ్రహణంబు వడయు గర్భిణియైన కాంత సద్గుణుని బుత్రుఁ గాంచుఁ ... శాం. 6.417.

**కరజము** సం. వి. అ. పుం.
నఖము. గోరు.
సీ. ... అతి దృఢ దశన కరజు...
ఆ .... హనుమంతుఁ గాంచి...ఆర. 3.819.

**కరటము** సం. వి. అ. పుం.
ఏనుఁగు చెక్కిలి.
సీ. కరశీకరంబులు గరట గళదాన
తోయ-బులును ధరాధూళి ౘమింగ....
విరా. 8.167.

**కరటి** సం. వి. న్. పుం.
పెద్ద గండస్థలము గలది, ఏనుఁగు.
తే. ...కరటి దశకంబు నొకయూరుఁ
ఖురము సొచ్చినపుడ యిచ్చెద నీ
కను నార్తుఁడగుచు .... విరా. 4.80.

**కరడు** దే వి. (బ. కరడులు—కరళులుఁ కరళ్ళు).
సీ. గగనంబుతో రాయు కరడులుగల
జలం, బివురఁ బాటిన మహార్ణవము
కరణి. ద్రోణ. 2.128.
(కరళులు అని పాఠాం)
వ. ... పెను మూఁకలు వెఱఁగునం
జెయ్యేది కరళ్ళుతంగిన మున్నీటి
యట్లుండె. కర్ణ. 3.285.

**కరణము** సం. విణ. (అ. ఈ. అ.)
చేయునది, చేయుటకు సాధనమైనది.
కం. శ్రుతి సీమంత మణికి నాశ్రిత
వాంఛా పరిపూర్తి కరణ చింతామణి
కానతదురిత తమోద్యుమణికిఁ గ్రతు
భూషణ మణికి లోకరక్షామణికిన్.
విరా 1.34.

వి. అ. న.
1. చేఁత, వ్యాపారము, పని, కార్యము.
ఆ. ... బోధనత్వ సంపన్నులు,
సొరరు కర్మతంత్ర కరణమునకు,
శాం. 5.125.
కం. ... పుణ్యకరణ ప్రవణా.
శాంతి. 4 108., శాంతి. 6.361.
2. కారణము.
ఉ. మిత్రుల చెయ్యులన్ సుఖము
మేకొను నంటయుఁ జెందు దుఃఖ
ముల్, శత్రుల చెయ్యినంటయును
సన్మతి దా ధనమూల మంటయున్,
గోత్రవరేణ్య భోగములకున్ ధనముల్
గరణంబు లంటయున్, జిత్రచరిత్రుఁ
డైన విధి చేష్ట దొఱంగిన నీతిత్రాల
గున్. శాంతి. 1.207.
3. సాధనము.
కం. వికృతులు మహాదాదికస, ప్రక
ముఖయ విధేంద్రియములు పదియు
విషయ పంచకమును మనసును
గూడఁగ వికారషోడశక మిది వివేకా
ఢ్యర్దీ ...
కం. ఈ సర్వము దేహత్వాభాసిత
మిది దేహియైన పరమాత్ముని వి,న్యా
సమునకుఁ గా,నొదవి యుపాసించుం
గరణ రూపమై యా కర్తన్. శాంతి
4.273., 274
4. వర్ణాశ్రమధర్మము
క. కరణంబులు దొదరిననిష్కర
ణతనున్నను శమంబుగల యోగికిసు,
స్థిరమగు సమాధి యని ముని, వర
శాండిల్యుండు శిష్యవరులకుఁ జెప్పెన్.
శాంతి. 5 .98.

5. రచించుట, నిర్మించుట

వ. కల్పాది యందు మరీచి యత్రి స్వాయంభువుఁడను మనువుం దారు ననేక వర్షంబులు విష్ణునుద్దేశించి తపంబు సేసిన నద్దేవుం డదృశ్య రూపంబున వారల కట్టెదుర నిలచి వారితో మీకు ధర్మశాస్త్ర కరణ ప్రవణులరై నన్నాశ్రయించితిరి. కారతి మీయందు నిలువనియోగించితి మీచేతం బ్రణీతంబై సకలజగంబుల కు హితంబును మర్యాదా ప్రవర్తకం బునై శాస్త్రంబు వెలుంగు. శాంతి. 6.359

**కరణి** దే. వి.

విధము, రీతి, చందము

సీ. ఘోరగృధ్రము సుకుమార నాగాంగనఁ,బటుగతి నొడియంగఁ బాఱు కరణి. విరా. 2 128.

సీ. హయములఁ బెండాడ నరుగు చోట్లను వేళ్లగమిఁ గిట్టు కోల్పులి కరణి యొలయు గీ అశల్యునందు ... శల్య 1.282.

కం. తరణి వొడిచి తమము సెఱచు కరణిని లోకమునఁ గలుగు కల్మష మెల్లన్, ధరణిపతి ధర్మ మాత్మ, స్ఫురణంబునఁ జెఱచు విమల బోధన చరితా. శాంతి. 2,160.

**కరణీయము** సం. విణ (అ. ఆ అ.)

కర్తవ్యము, చేయఁదగినది.

వ. ... కరణీయంబులగు నధికారం బుల నెల్లను గల్పించి వారల మీఁదన పెట్టి. శాంతి. 1.378.

కం ఆదిత్య మరుద్వసు రుద్రాది సురులు మునులు నంబుజాసనుఁ గని మాకేది కరణీయ మీశద,యా దృష్టిని మమ్ముఁ జూచియానతి యీవే. శాంతి. 6.493.

**కరతలము** సం. వి అ. పుం.

అఱచేయి.

సీ, తాళంబుగాఁగరతలమునఁ బెలుచఁ గంబంబు వ్రేయుచు వెదపాటవాడు. విరా. 2.250.

**కరతలామలకము** (జాతీ) సం వి అ.న.

అఱచేతిలోని యుసిరిక కాయఁ (ఇది యొకరు తెలుప నక్కఱ లేని యే తనంతటనే స్పష్టమగు దానికి ఉప మానముగాఁ జెప్పఁబడును).

కం. లావును వెరవును మెఱయఁగ, నీవీరులు పాండుపుత్రునిం బొదివిన చో,నా వీరుని యక్కఱమగు, లావు వెరవుగరతలామలకమై తోఁచెన్. ద్రోణ 3.154.

(చేతితో ఉన్న ఉసిరిక కాయ స్పష్టముగాఁ గనఁబడుచుండ దాని గుఱించి యొకరు చెప్పనవసరము లేదు. అట్లే ఎదిరించినపుడు పాండు పుత్రుని బలాతిశయము ఒకరు చెప్పకుండఁగనే అనుభవము మీఁదనే స్పష్టముగాఁ దెలియును అని భావము.

**కరతోయ** సం. వి. ఆ స్త్రీ.

కురంగ దేశమునఁ బ్రవహించు ఒక నది.

వ గంధమాదన సంగతయైన యింద్రతోయయుం గురంగదేశగ

యగు కరతోయయం ద్రిరాత్రోప
వాసోపేత స్నాతకులకు నశ్వమేధ
ఫలంబు గలుగంజేయు అను. 2.78.
(గౌరీ వివాహము నందు ఈశ్వరుని
హస్తమునఁ బుట్టిన యేఱు అని,
శ.ర.).
(ఇది గౌరీవివాహకాలమందు హిమ
వంతునిచే ఈశ్వరుని హస్తమున
విడువఁబడిన దానోదకము వలన
నేర్పడినది అని. సూ. అ. ని).

**కరదానము** సం. వి. అ. న.
కప్పము చెల్లించుట.
చం... భూపతులెల్ల మహాధనావళుల్
దడయక తెచ్చి యిచ్చి కరదానము
సేయుటఁ బార్థివత్వ మేర్పడియెఁ
బృథాగ్ర పుత్రునకు, సభా. 2.96.

**కరదీపము** సం. వి అ పుం.
చేతిదివిటీ,
చం. అశుచియుఁ గృష్ణుఁడున్ లఘు
వునైన నిశాగ్రజు మేనితోడ నిత్య
రుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయు
నాఁజనునింతిఁ గాంచుఁ గర్కశమతి
గీచకుల్ బహుముఖంబుల బాంధవ
విప్రలాపముల్, దిశలద్రువం జెలం
గరదీప నికాయము ప్రజ్వరిల్లఁగన్.
కం. పితృవనము దెసకుఁజన ...
విరా. 3.17.18.

**కరదీపిక** సం. వి. అ, స్త్రీ.
దివిటీ, చేతిదివిటీ.
వ. .... పరిమళ పరంపరా భాసిత
నూతన తైలధారాభిషేక ప్రదీపితం
బులయిన కరదీపికా సహస్రంబులు
వెలుంగ. భీష్మ. 3.169. భీష్మ.
2.166.

**కరధమనము** సం వి అ. పుం,
చేతిని గొట్టము వలెఁ బట్టి యూఁదుట.
కం. కరధమనంబున నాతఁడు, కరం
ధముఁడనం గఁబరఁగి.
(చూ. కరంధముఁడు) అశ్వ. 1 26.

**కరపుటము** సం. వి. అ. పుం.
1. అంజలి, దోసిలి,
తే. ... జన సమాజ కరపుట
హృదయ సరోజములకు, ముకుళం
బును జృంభణంబును నొనర్చి. భాను
బింబంబు పూర్వాద్రిపై వెలింగె ...
విరా. 2.241.
2. దొప్పగాఁ బట్టిన చేయి.
తే. అని విలాపంబు చేసిన విని
విభుండు, గన్నుఁగవ నశ్రులుర
లంగఁ గరపుటములఁ, దుడిచికొనుచు
దగ్గుత్తిక దొడరు నెలుఁగు, నెట్ట
కేలకు నూల్కొల్పి యిట్టులనియె.
కల్య. 2.405.

**కరము**[1] దే. అవ్య.
అత్యంతము, మిక్కిలి.
కం. కరమిష్టము సేసితి మాకరి
సూదన దీన నీకునగు సత్ఫలముల్.
ఆది. 1.119.
తే. ఏను వంటలవాఁడనై యా న
రేంద్రుఁ గొలిచి గరగరగాఁ గూడు
గూర చిత్తమునకు వచ్చిన చందంబు
ననయొనర్చి. వేర్పిమెలఁగుదుఁగరము
ఏసీతి మెఱసి. విరా, 1.76.

**కరము2** సం. విశే. (అ. ఈ. అ.)
ఇది సమాసాంతము నందే యుప యుక్తము.
చేయునది.
తే. అయ్యుధిష్ఠిరు గాంభీర్యమతని ధైర్య, మరయ నొండెడఁ గలుగు నె యతఁడు కీర్తిధరుఁడు కరుణోత్త రుఁడు మహీసుర సమృద్ధికరుఁడు నిజవంశ కరుఁడప కారపరుఁడు. విరా. 2.189.
కం. దనుజకుల త్రాసకరంబును రిపు భంజనము ... నగు నిజ కార్ముకంబు మో పెడలించెన్. విరా. 1.120.
వి. అ. పుం.
1. హస్తము, చేయి.
వ. పాండవులు .... భూసురోత్తములు దమ్ముం బరివేష్టించి యుండఁ దార నుష్ఠింపం బూనినపని వారల కెఱిం గింపం దలఁచి కరంబులు మొగిచి సవినయంబుగా నిట్లనిరి. విరా. 1.48
2. ఏనుఁగు తొండము.
సీ. కరికరంబులు గరట కళద్దాన, తోయంబులును ధరాధూళి మ్రింగ. విరా. 3.167.
3. కిరణము.
కం. కరములు నిగుడఁగ నొప్పెదు, తరణి బొదువు వర్షదంబుదము క్రియ విరా. 3.167.
4. కప్పము, పన్ను.
కం. శరనిధి పరివృత విశ్వం, బరఁ గల భూపతులు పాండుపతి కృత మునఁ గిం, కరులై ప్రతి సమకల్పిత కరులై రది మొదలుగాఁగఁ గౌరవ్యుల కున్ ఆది. 5 40.(చూ కరదానము) సభా. 2.96.
5. రెండు (గణితము).
తే...నభో ద్వితయ కరసుధాంశులును. శాంతి. 5 46.
6. ఇరువది నాలుగు బొటన వ్రేళ్ల పొడుగు (ఒక్కచేయి ప్రమాణము).
వ. పసిడి యిటికలం జతుశ్చిత్యంబు నష్టాదశ కరాత్మకంబును గరుడా కృతియునుగా యజనంబొనర్చి. అశ్వ. 4.180.

**కరవాలము** సం. వి. అ. పుం.
ఖడ్గము, కత్తి.
వ. ... తోలూడ్చు మహానాగంబు నుంబోలెఁ గరవాలంబు దొనయొఱ వెలికి నిగుడుచున్నయది. ఉద్యో. 2.186.

**కరవీరుఁడు** సం. వి. అ. పుం.
కద్రువ కొడుకు, సర్పజాతి వాఁడు. ఆది. 2.4.

**కరస్థలామలకము** సం. వి. అ. న. (జాతి)
కరతలామలకము.
కం. అతనికెల్ల ధర్మముఁ, గరస్థలా మలక సన్నికాశం బధిపా. శాంతి. 1.337.

**కరహాటకము** సం. వి. అ. పుం.
దక్షిణ భారతము నందలి యొకదేశ పుపేరు. ధర్మజుని రాజసూయయాగా రంభమున విజయయాత్రకు వెడలిన సహదేవుఁడీ దేశపు రాజును జయిం చెను.

కం. తాళవన పాండ్య కేరళ. కాళింగ
ద్రవిడయవన కరహాటకభూ పాలకుల
నొడిచి దక్షిణ, వేలావన భూము
లందు విడిసి కదంకన్ సలా 1.291

**కరాలితము** సం. విశే. (అ. ఆ. అ)
కలుషితము
వ. అంతనొక్కనాఁడు నిశాంతఘ
ర్మజలవణ కరాలిత శరీరుండై ప్రియా
సమేతంబుగా వాసగృహంబు వెలు
వడి......కమలాకరంబుగిని కృతా
వగాహుండై ఆర. 4.328.

**కరాళము** సం. విశే. (అ. ఆ. అ)
1 వెఱపు పుట్టించునది భయానకము
వ. ... ధారాకరాళరక్తపరిషి, క్తవి
శ్వంభరా భాగంబును. విరా. 5.60.
వ......అతినిశితదంష్ట్రా కరాళంబై
న తన వదన గహ్వరంబుఁ దెఱచి
గ్రుడ్లుమెఱవ బభ్రుకేశంబులు దూల
బాలార్క రశ్మియుతంబయిన బలాహ
కంబు నుంబోలె సకల ప్రాణి భయ
జననంబుగా గర్జిల్లుచున్నవాని ఆర.
1.107.
2. కలుషమైనది, కలఁగఁబాఱినది
మలినము
ఉ......ఆ, ప్పాండు దలంచి నిర్గళి
త బాష్ప కరాళ కపోలయుగ్ముఁడై
ఆది 3. 133
వ ఆనిన దమయంతి నయనాంతర్గ
శిత బాష్పకణ కరాళ కపోలయుగళ
యగుచు, ఆర. 2.51
వి.
కాలుష్యము
వ. అట్టి శారదాగమనంబున నుత్ఫు
ల్లకమల కల్హార కేసర కరాళ కలిత
కల్లోల మాలినియు. ఆర. 4. 148.

**కరి** దే, విశే.
సాక్షి
కం. అనిమిషనాథ గుప్తము, యిన
యమృతము దెచ్చి మీకు నిచ్చితినస్మ
జ్జననీదాస్యము వాసెను, దినకర
పవనాగ్ని తుహిన దీప్తుల కరిగాన్.
ఆది. 2.116.

**కరి** సం. వి న్. పుం
తొండము గలది, ఏనుగు
చం అదియునుగాక కోలుపులినై నను
గారెనుపోతునైనరిను, న్మదకరినైన
...పట్టుదు. విరా. 1.83.

**కరిణి** సం. వి. ఈ. స్త్రీ.
ఆఁడేనుఁగు
సీ కరణి యేనాఁట సూకరము గల
యు ఆర. 6.341.

**కరిపురము** సం వి, అ. న.
హస్తినాపురము
కం. రాధేయుండు...... కరిపురంబు
కరిగె. ఉద్యో. 4.53

**కరిపురి** సం. వి ఈ. స్త్రీ
హస్తినాపురము
చం. కరిపురి నెత్తుపట్టివని గల్గిన
నోపినయంత సేసెదన్. విరా. 5.348

**కరియాన** సం. విశే (అ. అ. అ)
ఏనుఁగు నడకవంటి నడకగలది. స్త్రీ
ఉ...దేవమంత్రి...వరించె ఁజారుప,
ద్మాననఁ దేవసేనఁ గరియాన. ఆర.
5 287

**కరిలుఁడు** సం వి అ. పుం

కద్రువ కొడుకు, సర్పజాతివాఁడు. ఆది. 2.4

**కరిసనము** } వై. వి. (సం. కర్షణమ్. **కర్సనము** } ప్రా. త. కరిసనం)

కృషి, సేద్యము

కం. అరులు మిగుల గొనిరాజులు, నరులకు నెంతయును భయమొనర్తురు ధరణీ, సురులు గడఁగి వాణిజ్యముఁ గరిసనమును జేయఁగలరు కలికాలము నన్. ఆర. 4.293

సీ. గోవులెక్కుడు......వినుతహో మములకెల్లను బాలుఁబెరుపు నేయును నిచ్చుఁ గర్సనంబునకు నొదవు. అను. 2.192.

**కరీషము** సం. వి. అ పుం. న.

పెండ, పేఁడ

తే గోమూత్రంబు ప్రాశించియు గోక రీష, సువిహిత స్నానుఁడయ్యుఁబూ, దివిజుఁదధిక. భక్తి నిత్యంబు గోమ తీపతన మాచరించియును గల్మష ముల నిర్జించు ననఘ...అను. 3.97

**కరుడు** దే. వి.

గట్టిపడిన ముద్ద. చూ. కరుడుగట్టు

**కరుడుగట్టు** దే. అ. క్రి (√ కరుడు)

ముద్దగట్టు, పిండమగు

గీ కలసి శుక్ల శోణితములు కరుడు గట్టి విను మమేధ్య మధ్యమున వృద్ధిఁ బొంది. స్త్రీ 1.86:

**కరుణ** సం. వి. అ. స్త్రీ

కనికరము. దయ

తే తుష్టి దీపించి కరుణార్ద్ర దృష్టిఁ జూచి. విరా. 110.

**కరుణ గలుగు** అ. క్రి.

దయతోనుండు, దయగలిగియుండు

ఆ. వసుమతీ ప్రజకెల్లఁ, గరుణ గలుగుమమ్మ కమలనేత్ర. ఆది. 8.4.

**కరుణము** సం. విశ. (అ. అ. అ)

దీనము, జాలి పుట్టించునది.

వ......తొల్లి సకల గోమాతయయిన సురభి సురరాజునకడకుం బోయి కరుణంబుగా నేడ్చిన. ఆర. 1.72.

వి. అ. పుం.

జాలి, దైన్యము, దుఃఖము

కం. ధరణి నెటి దప్ప నొటిగిన, కరిహయ నరచయము బొటలఁగాఁ గరుణము బూ, వర యొలసె శిబిర మునఁ దన, కరయఁగఁజేరుగద లేమి నది వృథయయ్యెన్.

తే....కరుణమావ, హిల్ల దురపిల్లె ను ల్లంబు దల్లడిల్ల. శల్య. 2 291; స్త్రీ. 2.63

**కరుణించు** సం అ క్రి.

కరుణగలవాఁడగు

వ. అమర నగరంబున కరిగిన యెడ నూర్వశి నన్ను నపుంసకుంగా శపియించిన నాకు నా కేశందు గరుణించి యీ శాపఫలంబు భవద జ్ఞాతవాస వత్సరంబున ననుభ వించి తదనంతరంబ శాపమోక్షంబు

వడయుమని దీవించె విరా. 1 87.,
ఉద్యో. 3.292.

స. క్రి. కనికరించు.

వ. ఇగ్గరుడుఁడు... మీకు బాధయగు
నని యుత్తరుణాకు విడువనేరకున్న
వాఁడు వీనిం గరుణించి మీరాండు
కడకు నరుగుఁడనిన ఆది 2.75.,
ఉద్యో. 4.360.

**కరువలి** దే. వి.

వాయువు, గాలి.

సీ. కరువలిచేఁ దూలు కపిల జటాలి
యు కరమొప్ప శిఖలుగా ... మూఁడ
గ్నులు ప్రత్యక్షమైనయట్లు, తనప్రోల
శర్మిష్ఠతనయులు క్రీడించుచుండఁగ.
ఆది 8 182.

సీ. కరువలి సుడియమిఁ గదలక
చెన్నొందు, నెఱవిరి తమ్ముల నుఱక
తెగడి. విరా. 2 83.

**కరువలి పట్టి** దే. వి.

వాయుదేవుని కొడుకు. భీముఁడు.

కం. అట్టి సమయమునఁ గరువలిపట్టి
త్రిగర్తేశురథము పై కుఱికి. విరా
3.218., భీష్మ. 3..20.

**కరువు** దే. వి.

అచ్చు.

చం. కరువునఁ బోసిరో విధుని కాంతి
సుధాబ్ధితరంగఁ దెచ్చి గం,డరు వొన
రించిరో ... అను. 1.183.

2. గర్భము.

కం. చరువులు నమ్మౌని చెప్పిన, తరు
వులు పిద్పడియె సుతకుఁ దల్లికి నట్ల,
య్యిరువురు నుపయోగింపఁగఁ గరు
వులు దత్తత్ప్రకార కలితములయ్యేన్.
అను. 1.111.

శ్లో॥ అథగర్భా వనుప్రాప్తే ఉభేతేవై
యుధిష్ఠిర, సం. భా. అను. 4.85.

**కరువుగట్టు** దే. అ క్రి.

అచ్చు. ఏర్పఱచు

తే. కుసుమ బాణుని బాణముల్ గూడ
నైదు, గరఁగి నేరిమి వాటించి కరువు
గట్టి, పోసి చైతన్య సంపుటము దగ
మటించిరో కాకయిట్టి చేడియలుగలరె.
విరా. 2.27.

**కరువునఁ బోయు**

అచ్చునందుఁ బెట్టితీయు

చూ. కరువు 1వ ఉదా.

**కరూశదేశము** సం. వి. అ. పుం

దీనినే కులూత దేశమనియు నందురు
దీని నాథుఁడు క్షేమధూర్తి. ఇతఁడు
కర్ణుని మొదటినాటి యుద్ధమున భీము
నితోఁ బోరి మరణించెను. కర్ణ.
1.71., భీష్మ. 1.40.

సంస్కృత భారతమున కరూషదేశమొ
కటి గన్పించుచున్నది. దాని యధిపతి
కరూషుఁడు. అతఁడు పాండవ పక్ష
మునఁ బోరి భీష్మునిచే మరణించినటు
లఁగలదు. ఈ కరూష దేశప్రశంస,
ఆంధ్ర భారతమున, గనఁబడుట
లేదు. 'కరూష' వేఱుగా 'కులూత'
వేఱుగా సంస్కృత భారతమున
గలవు కులూతాధిపతి ఆంధ్రభారత
మునందువలెక్షేమధూర్తియే. అతఁడు

భీమసేనుని చేతిలోనే మరణించెను. కరూశ, కలూత పర్యాయ పదములుగా ఆంధ్ర భారతమున గన్పించుచున్నవి. (కర్ణ. 1.80నుండి 85వఱకు)

**కరేణుమతి** సం. వి. ఈ. స్త్రీ.
చేదికన్య, నకులుని భార్య
**వ.** నకులునకు చైద్యయయిన కరేణుమతికి నిరమిత్రుండు పుట్టె. ఆది 4. 115

**కరేణువు** సం. వి ఉ. స్త్రీ.
ఆఁ దేనుఁగు
సీ సారణ సత్యకాక్రూర.......గదోద్ధవాది యాదవులధిక ప్రమోదులై యొక్కటఁ దరుణులుఁ దారును గరికరేణు, హయశిబి కాయాధులయి తదుత్సవమున కరిగిరి. ఆది. 8 176

**కర్కటకము** సం. వి అ పుం.
కుళీరము; ఎండ్రకాయ, వాడి తేలిన మొనలుగల పదికాళ్లు గలిగి నీటి యొక్క భూరంధ్రములలో నివసించు జంతువు. ఈరంధ్రముల యందు నీళ్లుండును.
ఉ. తిమికూర్మ కర్కటక నక్రభుజంగచయంబుతో భయం బందుచుఁగాలకేయులు బయల్పడి తోఁచిరి దాని లోపలన్ అర. 8.39.

**కర్కటము** సం. వి. అ. పుం.
కుళీరము, ఎండ్రకాయ. చూ. కర్కటకము.
సీ . పర్జన్యుఁ దే దేటఁ బసిఁడివాన, కనకమయములైన కర్కటఝషనక్రకూర్మ చయముతోడఁ గురియుచుండ. ద్రోణ 2.198.

**కర్కటి** సం. వి. ఇ. ఈ. స్త్రీ.
ఆఁడుపీత, ఆఁడు ఎండ్రి చూ° కర్కటి గర్భము.

**కర్కటి గర్భము** సం. వి. అ. పుం.
ఎండ్రకాయ కడుపు.
ఎండ్రకాయ నుండి పిల్లలు కడుపు చీల్చుకొని వచ్చును. అంతటితోనది మరణించును. ఎండ్రకాయకు కడుపు వచ్చుట దాని మరణమునకే యగును. ఎవరినైన దాఁపునకుఁ జేర్చినపుడు అదితనకు వినాశమునకుఁ గారణమని తోచినచో ఈ పదమును జాతీయముగను ఉపమానముగను జెప్పుదురు. పొట్టపగిలి చనిపోవునపుడును బిడ్డగని చనిపోవునపుడును దీని నుపమానముగ గ్రహింతురు.
(సుధేష్ణ ద్రౌపదితో)
కం. దుర్భరవగు నినుఁ గర్కటీ గర్భము ధరించినట్లు గైకొని నాకై నిర్భర విధ్వంస దశా, విర్భావము దెచ్చికొనుట వెరవైయున్నే... విరా. 1.322.
వ. దేవవ్రతుండు దుశ్శాసను నాలోకించి.
సీ. అశనికల్పము లివి యర్జును బాణముల్, గాని శిఖండివి గావు సుమ్ము, కర్కటి గర్భంబు కరణి గాత్రము వ్రచ్చె నిట్టివి పీనికి నెందుఁ గలవు. భీష్మ. 3.404.405.

**కర్కరము** సం. విశ. (అ. ఆ. అ.).
కఠినము.
మ. ...వజ్రపాషాణ క,ర్కరులర్క

ప్రతిమాన తేజులు ... జనియించి రెల్లయెడలన్ నాగాయుత ప్రాయులై. ఆర. 6.292.

**కర్కరుఁడు** సం. వి. అ పుం.
కద్రువ కొడుకు, సర్పజాతివాఁడు. ఆది. 2.4.

**కర్కశము** సం విశ. (అ. ఆ అ.)
గట్టిది. కఠినము.
కం. వ్యాయామ కర్కశ స్థిర,కాయులయుద్ధము భయానకం బయ్యె. సభా. 1.204, ద్రోణ. 2 14.
2 నిర్దయము, కనికరము లేనిది.
చం. అశుచియుఁ గష్టుఁడున్ లఘువునైనని జాగ్రజు మేనితోడని,త్య శుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయు నాఁటను నింతిఁ గొంచుఁ గ,ర్కశ మతిగీచకుల్. విరా. 8.17.

**కర్కోటకుఁడు** సం. వి. అ పుం.
ఒకానొక సర్ప శ్రేష్ఠుడు. అగ్నిదగ్ధముగాకుండ, గాపాడిన నలునిఁగాటు వేసి వికృతరూప మిచ్చి వరమిచ్చిన నాగకుమారుఁడు. ఆర. 2.123. మొ 127 వ.
వ అన్నాగ కుమారుండును నలునకుం గృతాంజలియై యేను గర్కోటకుండను గర్వవశంబున నొక్క బ్రహ్మఋషి నుపాలంభించి తచ్ఛాపంబున నెక్కడం గదలనేరకున్న వాఁడ. ఆర. 2.125.
ఈతఁడు బలరాముఁడు శరీరము విడిచి యనంతుని యందుఁ గలయు వేళ నాతని గొలుచుటకై వాసుకి తక్షకుఁడు మొదలగు వారితో వచ్చెను. మౌస. 76.
ఏ మాత్రము దయా దాక్షిణ్యములు లేక మిక్కిలి కఠినముగా ప్రవర్తించు వానిని కర్కోటకుఁడు మహాకర్కోటకుఁడుఅని పిలుచుట లోకవ్యవహారమునందుఁ గలదు.

**కర్జము** వై.వి. (సం కార్యం. ప్రా.కజ్జ)
1. కార్యము, పని,
ఉ. కర్జము దప్పె నీ యెదుట కష్టపుమాటలకేల యోర్తురు ఉద్యో. 4 242.
సీ. ముదుసళులు దమ కిమ్ముగాఁజదివి కొంద్రు. గాక పతులకు హితమగు కర్జమేల, యోఁసి చెప్పుదురు ఆది. 8.83.
2. విధము.
చం. అరియెడ మిత్ర భావ మొకయప్పుడు కార్యము పొంటెఁ గల్గిన. న్వైరవునఁ బాముఁ బట్టునెడ నిక్కము నమ్మక దాని వాతికిం. గరముదొలంగఁ జేరువగు కర్జము పట్టి చరించు టొప్పదే, పొరుగున నుండి నీకు హితముం దగఁ జేసెద నెప్డు పంచినన్ శాంతి. 3.230.
విశ. కర్తవ్యము, చేయఁదగినది.
వ. వానికినర్తనశాల సంకేత ప్రదేశంబుగాఁ జెప్పి యొంటి మెయిం జను దేర నియమింపుము వాఁడు వచ్చిన నా సొబగునిం చెగఁ జూచి నీకుంజాషి

నీచిత్తంబు వడసెద నిత్తఱింగు దప్ప
నొండు విధంబు గర్జంబు గాదు.
విరా 2.235

తరువోజ. ఏయుపాయంబున నిబ్బారి
గడవఁగా నేర్తు మెయ్యది గర్జమిం
దుండఁగా దేఁగుదమ యొండు
కడకు. ఆది. 6.247.

**కర్ణకఠోరము** సం. విశ. (అ. ఆ. అ.)
విన గటువైనది.

వ. కర్ణుని సారథినైనను, సిర్జయ
మునకేను బార్థునిం గాచెద నా, దుర్జ
య విచారు నెమ్మెయిఁ గర్ణకఠోరం
బులాడి కలఁతుం బోరన్. ఉద్యో.
1.112.

**కర్ణగోచరము** సం. విశ (అ ఆ. అ)
చెవికి వినఁబడినది.

వ. యుధిష్ఠిరుఁడు ......గాండీవగు
ణఘోషంబు గర్ణగోచరంబుగామికి
మనంబు గలంగ. ద్రోణ 3.278.

**కర్ణదళము** సం. వి. అ. న.
చెవిఆకు, చేక్కిలము, బయటిచెవి

మ...కర్ణదళోపాంతము నింతసేయ
నడరెన్ రౌద్రంబు శౌభిల్లగన్.
విరా. 3.173.

**కర్ణధారుఁడు** సం. వి. అ. పుం
పడవ నడపువాఁడు. అరిత్రము
(చుక్కాను) పట్టుకొని పడవనడుపు
వాడు.

వ. కర్ణధారుండు లేని యానపాత్రం
బుంబోలెఁ దద్బలంబు దిరుగుడు
వడియె. భీష్మ. 2.75, శాంతి.
5.577.

**కర్ణపర్వము** సం వి. న్. న
మహాభారతము నందలి ఎనిమిదవ
పర్వము. చూ. పర్వము. కర్ణపర్వావ్యా
సాంతగద్య.

**కర్ణపాళము** సం. వి. అ. పుం
అందమగు చెవి

వ. విప్రవృందు ప్రేల్మిడిం బొడిసే
సి సకేయూరంబులగు బాహుదండం
బులను సకుండలంబులగు కర్ణపాళం
బులను... భూభాగం బలంకరించి.
విరా. 5.133

**కర్ణపుటము** సం. వి. అ. న.
చెవిదోనె; పుటము (దోనె) వంటిచెవి

ఉ. కావున భారతామృతము కర్ణ
పుటంబుల నారఁగ్రోలి. విరా 1.30

**కర్ణపూరము** సం వి. అ. పుం.
చెవికమ్మ, కుండలము.

తే. కదిసి మీఁదికి లంఘించి మద
మెలర్ప, గళము దునిమిన నమ్మ స్త
కంబు దొల్లెఁ, గర్ణపూర కిరీట సంక
లిత వివిధ రత్న రోచులు మెఱయ
ధరాతలమున శల్య. 1.133.

**కర్ణప్రావరణులు** సం. వి అ. బహు
సాగర ద్వీపవాసులైన వారు రాక్షస
జాతికిఁ జెందినవారు, సహదేవుఁడు
దక్షిణ దిగ్విజయ యాత్రాకాలమున
వీరిని వశపగతుల జేసికొనెను. సభా.
1.260.

**కర్ణభూషణము** సం. వి. అ. న.
చెవినగ.

సీ. కర్ణభూషణ మౌక్తిక ప్రభాడోలన
మీక్షణ దీప్తుల నినుమడింప. విరా.
4 26.

**కర్ణము** సం వి. అ. పుం.

1. చెవి.

ఉ, ఆతని తమ్ముడైన మదిరాక్షుఁడు
కర్ణ ఝళం ఝళా సము, ధ్ధూతబలోత్థ
రేణు పరిధూసరి తాంబరమైన వారణ
వ్రాతము గొల్చిరాఁ గడఁగి వచ్చెఁ
విరా. 8,1:6.

2. అరిత్రము, చుక్కాను. చూ. కర్ణ
ధారుఁడు.

**కర్ణరసాయనము** సం. విణ (అ.ఆ అ.)
చెవికి అమృతమైనది. వినసొంపైనది.
కం. అను పలుకులు కర్ణరసాయనము
లగుడు నయ్యుధిష్ఠి రానుజుఁడు
ముదంబునఁ దేలి విరా 2 261.

**కర్ణవేష్టుడు** సం. వి అ. పుం.
క్రోధగణాంశ సంభూతుఁడు. ఆది.
8 80

**కర్ణాంతము** సం. వి. అ. పుం. న.
చెవితుద.
కం...కర్ణాంతాకృష్ట చండకాండములు
కర్ణ. 8.808.

**కర్ణాట దక్షిణ మల్లులు** సం. వి అ. పుం.
సమ.
మత్స్యమండపతులు. భీముఁడు దిగ్వి
జయంబు సేసినపుడు వీరినిజయించెను
సభా. 1.248

**కర్ణాటము** సం వి. అ. పుం
ఒకానొక దేశము, కన్నడ దేశము.
అర్జునుఁడు అశ్వమేధ హాయరక్ష
ణార్థము పోవునపుడు ఈ దేశాధిపతిని
అనాయాసముగ వశగతుని జేసికొ
నెను. అశ్వ. 4.113 , భీష్మ. 1.40.

**కర్ణాభరణము** సం. వి. అ. న.
చెవినగ, కర్ణభూషణము, చెవికమ్మ.
సీ. కర్ణభూషణ మౌక్తిక ప్రభాడోలన
మీక్షణ దీప్తుల నినుమడింప. విరా.
4.26.

**కర్ణిక** సం. వి అ. స్త్రీ
1. పూవులోని పన్నీరుబుడ్డివంటి
దినె్న, పూవుగద్దియ
ఆ. కమలకర్ణికానుకారియై కాంచన,
మణిమయత్వ మహిమ మహిత
మగుచు. భీష్మ. 1.21.
2, బాణవిశేషము.
ఇట్లింద్ర పౌత్రుండు...కర్ణుండుడాసి
నం గర్ణోపాంతంబు కర్ణికా నారాచం
బుల నొప్పించె.. ద్రోణ. 2,96

**కర్ణికారధ్వజము** సం. వి. అ. పుం న
కర్ణికారము గుర్తుగాఁ గలటెక్కెము.
అభిమన్యుని కేతనము,
వ. అభిమన్యుండు గనకవర్ణ తురం
గంబులుం గర్ణికారధ్వజంబును
మెఱయందాఁకి. భీష్మ. 1 271 చూ.
కర్ణికారము

**కర్ణికారము** సం. వి అ. పుం.
కొండగోఁగు చెట్టు, జేల చెట్టు.
తే కనకపుంఖ శరావృత గాత్రుఁడై
న, దుష్ప్రహుఁడు చచ్చియుండియుఁ

దోయజాక్ష, వికచ నవ కర్ణికార సంవేష్టనంబు గలుగు శైలంబు తెఱఁగునఁబోలిచెఁ జూడు.స్త్రీ.2.70. 'కర్ణికార' శబ్దమునకు 'కొండగోఁగు' 'ఱేల' అనురెండర్థములు నిఘంటువులు చూపుచున్నవి. అభిమన్యుని ధ్వజముగుర్తు 'కర్ణికారము' అన్నప్పుడు అది కొండగోఁగా? ఱేలయా యనునది విచార్యము. మూలమునందన్ని చోట్లనాంధ్రమునకువలెఁ గర్ణికార శబ్దమే ప్రయోగింపఁ బడియున్నది. కర్ణికార శబ్దము కొండ గోఁగునకే ప్రధానముగా సంస్కృత నిఘంటువులు తెలుపుచున్నవి.

అమరమునందు 'కర్ణికార' శబ్దము ఱేలకుఁ గానరాదు. అర్థమునకుఁ గల ప్రాధాన్యమును బట్టి యభిమన్యుని ధ్వజము కొండగోఁగు అని చెప్పవలసియున్నది.కొండగోఁగు కొండల యందు విస్తారముగాఁ బెరుగును. దీనికి దోహద క్రియ సల్లాపము. అథ ద్రుమోత్పలః కర్ణికారః పరివ్యాధే అని యమరము. కర్ణికా మియర్తీతి కర్ణికారః.కర్ణిక యనఁగాదుద్దు. దానిని బొందియుండునది. కర్ణికాం కర్ణభూషణత్వమియర్తీతి వా కర్ణికారః బుగకా కర్ణభూషణత్వమును బొందునది.

కర్ణికారపుష్పము కర్ణభూషణ మైనటుల అభిమన్యుని పేరు చెవులకు విన్సొంపైనది అనునర్థము వచ్చునటుల అభిమన్యుడు కర్ణికారమును ధ్వజచిహ్నముగా స్వీకరించియుండెనేమో. ఇచ్చట మఱొక సందేహమును గలుగవచ్చును. అభిమన్యుని ధ్వజము. కర్ణికారవృక్షము నంతయునా? లేక ఒక్క పుష్పము మాత్రమేనా? వృక్షము చిన్నదిగాన పూలతోఁ గూడిన చెట్టంతయుఁ జిహ్నము కావచ్చును. ఇది రెండు గజముల యెత్తువఱకు బెఱుగును. కానిఱేలకుఁ గూడఁ గొంత ప్రామాణ్యము లేక పోలేదు. కొండగోఁగు పూలు ఎఱ్ఱగానుండును. ఎఱుపు రంగు నిచ్చును. రంజనః సుఖదః అని భావప్రకాశ వైద్యనిఘంటువు. ఱేలకును కర్ణి కారశబ్దము వైద్యశాస్త్రమున అత్యంత ప్రామాణిక గ్రంథమైన భావప్రకాశ నిఘంటువు తెల్పుచున్నది.

శ్లో॥ ఆరగ్వధోరాజ వృక్షః శమ్యాకశ్చతు రంగులః, ఆరేవతో వ్యాధిఘాతః కృతమాలః సువర్ణకః॥ కర్ణికారో దీర్ఘఫలః స్వర్గాంగ స్స్వర్ణభూషణః॥ భావప్రకాశ పూర్వఖండము 137,138; ఇవిగాక చక్రపరివ్యాధ,స్వర్ణపుష్ప, స్వర్ణద్రుమ, స్వర్ణస్థాలీ స్వర్ణవృక్ష, మహారాజద్రుమ అను పేరులును అందు గలవు.

ఇది పెద్దవృక్షము. దీని ఆకులు పెద్ద నేరేడు ఆకులవలె నుండును. దీని పుష్పములు అయిదేసి రేకులు గల్గి పసుపు పచ్చగ ప్రతికొమ్మకు పూచియుండును. అప్పుడు వృక్షమును జూచిన పసుపు పచ్చగఁ జాలనందముగ నుండును. దీని కాయ రెండడుగులు మొదలు నాలుగడుగుల పొడవు కల్గి సన్నని రూళ్లకఱ్ఱవలె నుండును,

తే కనకపుంఖశరావృతగాత్రుఁడై న,
దుష్ప్రహుఁడు చచ్చి యుండియు,
తోయజాక్ష వికచ నవకర్ణికార సంవే
ష్టితంబు వెలుగు శైలంబు. తెలుఁగున
పొలిచెఁజూడు స్త్రీ. 2 60.

అను పద్యభావమును బట్టి భారతము నందుఁ జెప్పఁబడిన కర్ణికారము పచ్చని పూలుగలదనియుఁ గొండల యందుఁ బెఱుఁగునది యనియుఁ దెలియుచున్నది. పచ్చని పూలు గలది జేలగాని కొండగోఁగు కాదు కాన భారతమునందుఁ బ్రయోగింపఁ బడిన కర్ణికారశబ్దము జేలకే చెందుచున్నది.

శ్లో॥ దుస్సహ స్త్వేతదా భాతి శరీరం సంవృతం శరైః, గిరిరాత్మ దుహ్మైః పుష్పైః కర్ణికారై రివావృతః శాతకా మ్భ్యస్రజాభాతి కవచేనచ భాస్వతా, అగ్నినేవ గిరిశ్శ్వేతో గతాసురపి దుస్సహః-సం. భార. స్త్రీ 14.20,11

వ భూమధ్యంబున నుత్తర. తటంబు నం గర్ణికార వనంబున గౌరీసమేతుండై సిద్ధ గణంబు పరివేష్టింప విశ్వేశ్వరుండు విహరించుచుండు. భీష్మ 1.23

శ్లో॥ పార్శ్వే తస్యోత్తరే దివ్యం సర్వతః కుసుమై శ్చితమ్॥ కర్ణికారవనం రమ్యం శిలాజాల సముద్గతమ్॥ తత్ర సాక్షాత్పశుపతి ర్దివ్యైర్భూతై స్సమావృతః ఉమాసహాయో భగవాన్ రమతే భూతభావనః కర్ణికారమయీం మాలాం బిభ్రత్వా దావలంబినీమ్. సం. భా భీష్మ 6 23,27.

శివుఁడు కర్ణికార పుష్పమాలను పాదములవఱకు ధరించెనఁట. గోఁగుపూలో జేలపూలో నిర్ణయింపలేము. కానిపైని తెలుఁగు భారతమున విహరించెను అనిచెప్పుటచే రెండుగజముల ఎత్తుగల కొండ గోఁగులలో విహరించెననుట సామరస్యముగఁ దోఁపదు. ఇచ్చట జేలయనుటయే కొంతవఱకు యుక్తముగనున్నది.

సీ కర్ణికారవనంబునఁ గలదు మేరు
తటమున నంద్రితనయయుఁదానును
పశుపతి లీలమై బ్రమథ గణము గొలు
వనుండ ... శాంతి. 8.242.

శ్లో॥ మేరుశృంగే కిలపురా కర్ణికారవనాయతే, విజహార మహాదేవో భీమైర్భూతగణై ర్వృతః శైలరాజ సుతా చైవదేవీతత్రా భవత్పురా తత్రదివ్యంత పస్తేమే కృష్ణద్వైపాయనస్తదా. కర్ణికారవనమున వేదవ్యాసుఁడు తపస్సు చేసినటులఁ జెప్పఁబడినది. కాన కరికార మిట రాజవృక్షమైన జేలయే కాఁదగియున్నది జేలపూవునకును కర్ణికార శబ్దవ్యుత్పత్తిచే కర్ణభూషణ ప్రాప్తియుఁ గలుచున్నది. పూలతో నలరారు జేల చెట్టు బంగరు చెట్టువలె నందముగ నుండును గాన నది అభిమన్యుని ధ్వజచిహ్న మనుట యుక్తియుక్తముగఁ గనిపించుచున్నది.

**కర్ణికారవనము** సం. వి. అ. న.
చూ. కర్ణికారము. భీష్మ 1.23.
శాం. 6.247

**కర్ణుఁడు** సం. వి. అ. పుం
1. కుంతి మొదటికొడుకు (ఇతఁడు

కుంతి యందుఁ గన్యాత్వ కాలమున సూర్యునికిఁబుట్టినవాఁడు) చూ. చివర సంపుటము అనుబంధము.

2 కురు కుమారుఁడు గాంధారీధృతరాష్ట్రుల కొడుకులలో పదునైదవ వాఁడు.ఆది. 6 10/.ఇతఁడు భీమసేనునితోఁ బోరి మరణించెను.

3. ఒకానొకరాజు. భీముఁడు పూర్వ దిగ్విజయ యాత్రా కాలమున నితని వశగతుని జేసికొనెను.సభా. 1.243.

**కర్త** సం విణ (ఋ.స్త్రీ ఋ) చేయువాఁడు, సృష్టించువాఁడు

వ. ఇంతకు గర్తయు, భర్తయు, హర్తయునై దుగ్ధాంబుధి యుత్తరంబున, నారాయణుండు. భీష్మ 1.27.

వ. మఱియు నిట్టి మహాభారతంబునకుం గర్తయయిన వేదవ్యాసుని, ఆది- 3.'2.

(రచించువాఁడు-అని యర్థము)

ఆ. .. ఈన్నపుడ (శకుని) కాఁడె పాండునందనుల తోడి వైరమునకుఁ గర్త. స్త్రీ. 2.136.

4. ఊష్మపులలో నొకఁడు అను. 3.191

**కర్తనము** సం. వి. అ.న విఱుగఁగొట్టుట, త్రుంచుట

వ అందా కర్ణునకు ధృష్టద్యుమ్నునకుం బరస్పర కర్తనంబును నితరేతరచ్ఛత్ర కేతుఖండనంబును నన్యోన్యవర్మవిదారణంబును మిథశ్శరీర పాతనంబును నగు సంగ్రామంబు నెల్లె కర్ణ. 2.326.

2. కత్తిరించుట, ఛేదించుట

సీ అంతకుం దనుపఁబనుచు - తే. దగిన యెడలఁ బాపాత్ములఁదద్భటాలి దహన కర్తన బంధన తాడనముల బఱుప వారలఁ గుక్కలు గఱచుఁ గ్రిములు, దొలుచు గ్రద్దలు నొప్పించుఁ గుండనిహతి అను. 5.170

**కర్తవ్యత్వము** సం. వి. అ, న కర్తవ్యభావము

కం. కారణముల వలనఁ గృత, ప్రారంభంబైన కర్మమంచిత గతికిం గారణమే కర్తవ్య, త్వారబ్ధక్రియల యట్టు లనఘచరిత్రా, శాంతి. 5.287.

**కర్తవ్యము** సం. విణ. (అ, ఆ. అ) చేయఁదగినది.

వ. కావున మీకు నప్రమాదార్థంబుగా నానేర్చిన విధంబున నుపదేశంబవశ్య కర్తవ్యంబు. విరా. 1.120.

కం తమకుఁబలం బెక్కినతఱి, సముచితమగు విగ్రహంబు శత్రులకుత్సాహము మీఱినపుడు కర్తవ్యము సంధి యనంగవిందు మార్యులచేతన్. శల్య. 1 56.

తే. సుజన సంగతి కర్తవ్య కుజనుఁడైన, దాన నిర్మలు డయ్యెడు. శాంతి. 3.488.

**కర్తృత** సం. వి అ స్త్రీ. కర్తృత్వము

కం. అవి...పుణ్యకర్తృత యెసఁగున్. అను. 4.446

**కర్తృత్వము** సం. వి. అ. న.
కర్తృభావము, కర్తయగుట
కం. నృప ధర్మ వైశ్యధర్మము, లపాపకర్మములు జీవనాభావము పా లుపడిన బ్రాహ్మణునకు నరక పాత మగు శూద్రకర్మ కర్తృత్వమునన్. శాం. ౬.498.

**కర్దమము** సం. వి. అ. పుం.
బురద, అడుసు
ఉ...దురంతక్లేదుర్దశా,కర్దమలేపని ర్హరణకారి కృపామృతపూర. భీష్మ. 3.452.

**కర్దముడు** సం. వి. అ. పుం.
1. కద్రువ కొడుకు, సర్పజాతివాఁడు ఆది. 2.4
2. విష్ణుమానసపుత్రుఁడైన విరజుని కొడుకు, వేనుని ప్రపితామహుఁడు
వ...కర్దముండునన పేక్షిత రాజ్యుండై తపంబున కరిగె. శాంతి. 2.205.

**కర్పరము** సం. వి అ. పుం.
1. కటాహము, కొప్పెర, కాఁగు, వెడల్పు మూతిగల గిన్నె
కం. ...గాండివ, క్వణనము రోదసీ హర కర్పరముం బగిలింప నుగ్రతన్. విరా. ౬.30
2. ఒకానొక దేశము.నకులుఁడు దిగ్విజయంబు సేయు కాలమున ఈదేశపు రాజును జయించెను. సభా. 1.286
మూలమునందు దీనికి 'కర్పటము' అని కలదు.

**కర్పూరధూపము** సం వి, అ పుం.
ధూపముగా నిడు కర్పూరము -అగరువుతోఁ జేరి ధూపమునకిడు సుగంధ ద్రవ్యము (పచ్చకర్పూరము)
వ. ధూపదానంబులందు నధికతరంబు కర్పూర ధూపంబని చెప్పి మఱియును. అను, 4.1౭.
దీనికి మూలము గానరాదు ఇదితిక్కన గారి కల్పనయో ప్రక్షిప్తమో తెలియ రాదు. చూ. కర్పూరము. తిక్కన గారి కాలమున పచ్చకర్పూరమును ధూపముగానిడు ఆచారముండి యుండ వచ్చును.

**కర్పూరము** సం. వి అ, పుం, న.
1 ఘనసారము, కప్పురము, పచ్చ కర్పూరము
వ...మధుర సల్లాపంబు సేసి కర్పూర సహితంబగుతాం బూలంబు వెట్టి విరా. 1.248.
కం. కలువడములు మణితోరణ, ములుఁ గట్టిరి క్రముక కుజమోచాస్తంభంబులు నాటిరి కుంకుమమును, గలయనలికి ముగ్గులిడిరి కర్పూరమునన్. ఆది. 5.328.
2. కప్పురపుఁ జెట్టు, కర్పూర వృక్షము.
మ. ఘన ధూమధ్వజ దహ్యమాన లవలీకర్పూర తక్కోలచం, దనకాలాగురు సల్లకీతరుల యుద్యద్ధూమ ధూపాను వా, సననొప్పెన్ సురభీకృతంబులగుచున్ సంక్రీడమానామృతా, శన విద్యాధర సద్విమానవితతుల్

సావిత్ర వర్త్మంబునన్. ఆది.8.262

దీనినిబట్టి కర్పూరము ధూమద్రవ్యములలోఁ జేరినదని బోధపడుచున్నది. కర్పూరములో అనేక భేదములు గలవు మనదేశములో ముఖ్యముగా వాడుకలో నుండునవి: 1. హారతి కర్పూరము

2. పచ్చకర్పూరము (పక్వకర్పూరము). కర్పూరవృక్షమను నొక చెట్టుగలదు దీనిని చీనాజపాను దేశములలో విస్తారముగాఁ బైరుచేయుదురు. అచ్చట పెద్ద పెద్ద తోఁటలు గలవు ఇదిదాల్చిన చెట్టుజాతిలోఁ జేరియుఁగువ చెట్టును బోలియుండును. ఈ చెట్టునకు గంటుపెట్టిన పాలుకారును. ఆ పాల నుండియే కర్పూరము తయారగును. దీనిని అపక్వకర్పూరము హారతి కర్పూరము అందురు. పచ్చకర్పూరము హారతి కర్పూరము నుండియే తయారు చేయుదురు. హారతి కర్పూరములో గవ్వపలుకు, సాంబ్రాణి, లవంగాలు, జాపత్రి, జాజికాయ, ఏలకులు, కస్తూరి, పసుపు, కుంకుమపువ్వు, కచ్చూరాలు కలిపి వండి పచ్చకర్పూరము సిద్ధము చేయుప్రక్రియ యొకటి గలదు.

**కర్పూరము** సం. విణ (అ. ఆ. అ) చిత్రవర్ణము గలది.

కిర్మీంతే నానావర్ణా అత్రేతి కర్బురః దీనియందు నానావర్ణములు నెఱపఁబడును. క్రియతే నానావర్ణైరితి కర్బురః. అనేక వర్ణములచే జేయఁబడునది. అని అమరము. లయగ్రాహి. దారుణదవానల శిఖాఘన శిరోరుహా గభీర ఘన కర్బురశరీరు నద్దనుజవీరుఁ గని రచ్చెరువు గూరఁ గపివీరుల్. ఆర. 7 98.

**కర్మకరుఁడు** సం. విఱ. (అ. ఆ. అ) వేతనమునకై పనిసేయువాఁడు, కూలివాఁడు

కం. వంచనయును జాడ్యంబునుఁ నించుకయును లేక ప్రభువు నిష్టమెఱిఁగి తాఁ,బంచిన పని నెరవునఁగా, వించిన కర్మకరుఁ డొందు విపుల ధనంబుల్. అను. 5.77,

**కర్మకలాపము** సం. వి అ. పుం. చేయవలసిన పనుల మొత్తము.

వ. .... కర్మకలాపంబులు సేయించుటకు నకులు నాజ్ఞాపించి. శాంతి. 1.378.

**కర్మకాండము** సం వి. అ. పుం. న. 1. ధర్మశాస్త్రము.

తే. చుట్టములలోన నొప్పమి వృద్ధి నప్పు, దడ్డపడి వారితోఁడఁ గోట్లాడి యైన, దాని నుడుపంగఁ జొరకున్న వానిఁ గ్రూరకర్ముఁడని చెప్పుదురు కర్మకాండ విదులు. ఉద్యో. 3.242.

వ....ఇతండు గొనియెడనని యొడంబడికొనమి పాతకంబగుట కర్మకాండ విదులెల్ల నెఱుఁగుదురు. శాంతి. 4.156.

2. వేదమునందు యజ్ఞాది కర్మ విషయమగు భాగము.

వ... కర్మకాండవిమంతగు నుపరిచర

వసువు...దేవతా పక్షపాతంబునఁ బకువిశసనంబు గర్తవ్యంబని పలికి యధః పాతంబు ప్రాపించె. అశ్వ-4.2.58.

**కర్మఠుఁడు** సం. విశ. (అ. ఆ. అ,) కర్మశూరుఁడు, ఒక దానియందు సంపూర్ణ సామర్థ్యము గలిగి విడువక యా పనిని నెఱవేర్చువాఁడు

ఉ. ధర్మసుతుండు మెచ్చెననుఁ దాన తురంగమ శాస్త్ర శిక్షకుఁ, గర్మఠుఁ జేసి యాత్మతురంగంబుల కెల్లను సన్న యుక్తుఁగా, నర్మిలి నిల్పి...విరా 1.267.

2. వైదిక కర్మానుష్ఠానము చేయువాఁడు

వ. జనంబులు పుట్టింపను మనువను సమయింపను గర్తలైన దేవతలకు నెట్లు నడచిన నెగ్గులేదు. నేను గర్మభూమిని జనియించి కర్మఠుండనైతి నాకు నిచ్చటి యాచారంబుచితంబు గాదు. ఆర. 1.5.65.

**కర్మణ్యత** సం. వి. ఆ స్త్రీ. కర్మములయందు నేర్పరితనము

క. పుణ్యస్థలముల నెల్లన, గణ్యము లగు యూపములు ప్రకాశములుగఁ గ,ర్మణ్యతయు వివిధరత్నహి, రణ్యాదిక దానములకు బ్రస్తుతికెక్కన్- అను. 4 341.

**కర్మనిష్ఠ** సం. వి. ఆ స్త్రీ. విహిత కర్మముల నాచరించుట యందు ఆసక్తి.

మ. శ్రుతివాక్యంబులు కర్మనిష్ఠ వినుతించున్ నిష్క్రియత్వంబు సద్గతిఁ గావించుట యూఁదిచెప్పు...శాంతి. 1-138

**కర్మభూమి** సం. వి. ఇ. ఈ. స్త్రీ. భరతవర్షము, సుఖదుఃఖానుభవము గలలోకము. మర్త్యలోకము.

వ. జగంబులు పుట్టింపను మనుపను సమయింపను గర్తలైన దేవతలకు నెట్లు నడచిన నెగ్గులేదు. నేను గర్మభూమిని జనియించి కర్మఠుండనైతి నాకు నిచ్చటి యాచారంబు లుచితంబు గాదు ఆర-1-365.

వ ఇది కర్మభూమి భోగా, స్పదమా లోకంబు ధర్మపరులకు సులభంబది సత్యశౌచ సౌజ,న్య దయాదులు లేనివారి కప్రాప్యమగున్. శాంతి. 4.110.

సీ. ... మానుష్యంబు గర్మభూమి. అను. 5.75.

**కర్మము** సం. వి. న్. పుం. న. 1. పని, కార్యము

వ. అమ్మహనీయ చాపంబు .... వరుణుచేత నగ్నిదేవుఁడు వేడుకపడి పుచ్చుకొని పదంపడి యద్భుత కర్మంబునకు మెచ్చి విచ్చ్వచ్చునకిచ్చె విరా. 4 122.

తే శరణుఁ జొచ్చిన రక్షింపఁజాలియుండి, కడపి పుచ్చిన నూర్ధ్వలోకములు, దప్పుఁ బుణ్యకర్మ ఫలంబులఫలతఁ బొందు,ననఁడె కమలగర్భుండు దొల్లి జగద్ధితముగ. ఉద్యో. 1.161.

కం, ఫలములయెడ బ్రహ్మార్పణ, కలన పరుండగుచుఁ గార్యకర్మము నడపెన్ (కార్యకర్మము = చేయఁదగినపని). శాంతి. 1.69.

2. పుణ్య పాపకర్మము. సంచితము.

కం....కడు దుర్మతియైన నాతనూజుఁడు, మఱి గర్మము వెనుకఁ జనక మానునె యెందున్. భీష్మ. 2.359.

3. లౌకిక వైదిక క్రియానుష్ఠానము నిత్య నైమిత్తికాది

ఉ. కర్మముమేలునా విగత కర్మము మేలన రెండు నొప్పునే. కర్మఫలంబునర్పితముఁగాఁ దగనీశ్వరు నందుఁ జేఁతసద్ధర్మము. శాంతి 1.149.

4. విధ్యుక్త ధర్మము, కులాచారము.

తే. ఒప్పుకున్నను నాత్మకులోత్తమ కర్మ, మూర్ధ్వగతిఁ జేర్చుఁబరకర్మ మొప్పనేని, నార్యజనములు గిల్బిష మంద్రు దానిఁ, గాన నడపుము నిజవంశ కర్మమధిప శాంతి 1.279.

శ్లో॥ స్వధర్మే వర్తమానస్య సావవా దేఽపి భారత, ఏవ మాత్మ పరిత్యాగ స్తవ రాజన్ న శోభనః. సం. భార. శాంతి. 32.23.

తే తనదు కర్మంబు విడుచుటయును వృథాపశుప్రహరణంబు... పాపంబులందురు బుధజనములు. శాంతి. 1.293. శాంతి. 4.97.

5 పాపము.

సీ. వినుము కర్మము దెల్పుచును గపాలంబు నెత్తిన భైక్షాన్న మేకకాలమశనంబు గొనుచు...పండ్రెండు వర్షంబులు వ్రతవృత్తి నడపంగ బ్రహ్మహత్య, కిల్బిషంబు దొలంగు. శాంతి 1.304.

6. ఆఱు కర్మములు.

1, యజనము 2. యాజనము. 3. అధ్యయనము 4. అధ్యాపనము 5. దానము 6 ప్రతిగ్రహము

మ......షడ్వర కర్మంబులయందు రాగ భర గాఢ ద్వేషముల్ లేక... శాంతి 2.230.; శాంతి. 5.81.

(బ్రాహ్మణుఁడైన ప్రతివానికి ఈ ఆఱు కర్మములందు అధికారము గలదు.)

**కర్మయోగము** సం. వి. అ. పుం.

నిష్కాముఁడై విహిత కర్మములనాచరించుట (ఇది మోక్షసాధనములలో నొకటి )

సీ జ్ఞానయోగము కృపా సంపన్న బుద్ధి నాకెఱిఁగింపవే యన్న నాతఁ, డతనికి నిట్లను ననఘ సత్కర్మయోగశ్రద్ధ దానికిఁ గారణంబు. శాంతి 4.172; శాంతి. 1.79.

**కర్మవిత్తము** సం. వి అ న.

మణి మంత్రౌషధి సాధనాదిక్రియ, అజగరవ్రతము. మణి మంత్రౌషధ్యాది సాధన క్రియలచే సాధింపఁబడునదియా? యని ధర్మరాజుని సంప్రశ్నము.

అనిన విని యజాతశత్రుఁడు బంధుమత్త్వ కర్మ విత్త ప్రజ్ఞల యందెయ్యది నరునకు సుప్రతిష్ఠఁ జేయునని. యడిగిన నాపగాతనయుండతని కిట్లనియె. శాంతి. 4 67.

**కర్మసాక్షి** సం. వి. న్. పుం.

అగ్ని

మ. అఖిల జగత్కర్మ సాక్షినై యుండి యసత్యం బెట్లు పలుకనేర్తు.. ఆది. 1-127; చూ ఆది. 1-123

**కర్మసూక్ష్మము** సం. వి. అ న

ధర్మరహస్యము, ధర్మసూక్ష్మము

ఆ. కర్మసూక్ష్మ భంగి గానక యిమ్మెయి, సత్యరక్షణంబు సలుపు హొంచె, భ్రాత ధర్మపరుఁడు రాజిమ్మ హాత్ముఁజం, పఁగ్రదలఁచుట ధర్మ పథముగాదు. కర్ణ. 3.74.

శ్లో. స గురుం పార్థ కస్మాత్త్వం హంతుకామో ఽభి ధావసి అసంప్రధార్య ధర్మాణాం గతిం సూక్ష్మాం దురత్యయామ్,

శ్లో. ఇదం ధర్మ రహస్యంచ తవ వక్ష్యామి భారత- సం. భా- కర్ణ 70-22, 30

**కర్మస్థుఁడు** సం. విశ. (అ.ఆ అ)

కర్మమార్గ ప్రవిష్టుఁడు.

ఆ. పౌరుషంబు సూవె ఫలద మందురు గొంద, అనఘ దైవ మిచ్చునంద్రు కార్య, ఫలము గొంద ఱెల్ల ఫలము భూత స్వభావంబ యంద్రు గొందఱ మితతేజ.

వ. ఇవి కర్మస్థులతెఱంగులు. శాంతి. 4. 67 68.

**కర్మాధికారి** సం. విశ. (ఇ. ఈ. ఇ )

స్వర్ణకారుఁడు, శిల్పకారుఁడు.

వ. (ధర్మజుఁడు) కర్మాధికారులం గలయంగనుంగొని యజ్ఞంబునకు వలయునట్టి భాండ ప్రముఖంబులయిన సాధనంబులును స్రుక్స్రువాద్యుపకరణంబులును సువర్ణ మయంబులుగా వేగంబ చేయింపవలయునని నియోగించిన. అశ్వ. 3.218.

**కర్మానురూపము** సం.విశ (అ ఆ అ.)

పూర్వ జన్మమునందుఁ జేసిన పాప కర్మములకుఁ దగినది.

వ ... గర్భాధాన వేళయందును బిండావస్థ యందును బ్రసూతి మాత్రంబునను...వార్ధకంబునం గర్మానురూపంబగు నాశంబు శరీరమునకు సంప్రాప్తంబగు. స్త్రీ 1.35.

**కర్మారుఁడు** సం. వి. అ. పుం.

కమ్మరవాఁడు.

వ. ... పురిగల వైశ్యశూద్ర శిల్పి కర్మారతక్షక క్షౌరిక స్వర్ణకారకరణ కారులమ్మహీపతి బలసి చనిరి. స్త్రీ. 1.104

**కర్మి** సం. విశ. (న్. ఈ. న్.)

కర్మములు చేయువాఁడు.

కం. తాత్త్వికములైన పురుష, స్త్రీత్వంబులు లేవు పార్వతీ జీవునకా, తత్త్వమున నహంకృతి గర్మిత్వ మొలసి కార్య విధమ మెయికొనుచుండున్. అను. 5.187.

**కర్మిత్వము** సం. వి అ. న.

కర్మము. చూ. కర్మి

**కర్మిష్ఠత** సం. వి. ఆ. స్త్రీ.

పనియందు నేర్పరి తనము.

సీ వెలివెలి వస్తువులే విడిచెఁబో

నరుఁడు గర్మిష్ఠతంగాదె శరీరయాత్ర, నడపు వాఁడది మోక్షణంబు గానేరదు. శాంతి. 1.85.

**కర్మిష్ఠుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
క్రియయందు సమర్థుఁడు, పనియందు నేర్పరి. చూ– కర్మిష్ఠత.

**కర్మేంద్రియము** సం. వి. అ. న.
వాక్పాణి పాయూపస్థములలో నొకటి (వ్యతి. జ్ఞానేంద్రియము. చక్షురాది) శాంతి 2.285.

**కర్శనము** కర్సనము, కరిసనము.
సేద్యము, కృషి
కాపు లావు వెరవుగల్గి కర్శనము సే, యంగ వృష్టి దగినయట్లు గలుగ, ఫలము గల్గునట్లు పౌరుషంబునకు దైవంబు తోడుపాటు వలయునెందు. సౌప్తి. 1 31.
ఈ సంఖ్యయందు ఈ పదము ఆనంద వారి ప్రతియందును సంశోధిత ముద్ర ణము నందును 'కర్శనము' గఁ జూపఁ బడినది. శబ్దరత్నాకర కారుఁడు కర్స నముగాఁ దీసికొని ఈపద్యమునే ఉదా హరణముగ నిచ్చెను.

**కర్శితము** సం. విణ. (అ.ఆ.అ)
కృశింపఁ జేయఁ బడినది, పీడింపఁ బడినది.
వ. ... ధృతరాష్ట్ర పాలికిం జనిన నమ్మహీపాలుండు పాండవుల కుశలం బడుగుటయు నవ్విప్రుండు వారేవురు ననవరత శీత వాతాతప కర్శితాంగులై బహుదుఃఖ సాగరంబున మునింగి యున్న వారనియు. అర. 5.326.

**కర్షకుడు** సం. విణ. (అ ఆ.అ).
దున్నుకొని బ్రదుకువాఁడు.
క. విను కర్షకులును వణిజులు, ననఘా గోరక్షకులు ధరాధీశునకున్ ధన మొదఁగూడెడుచోటుల, నెనేక విధ ములకు నెల్ల నాద్యస్థలముల్. శాంతి. 2-381

**కర్షణము** సం. వి. అ. న.
1 దున్నుట
సీ. కర్షణక్రియ భూమిఁ గావింతుఁ జాయయుఁ గృష్ణంబు గావునఁ గృష్ణుఁ డనియు. శాంతి. 6.432.
2 లాగుట.
శా॰ (వాలిసుగ్రీవులు) బాహాబాహినిఁ బోరు నప్పుడమరెం బ్రౌఢద్విపద్వం ద్వహే, లాహస్త ద్వయ గాఢ కర్షణ రణోల్లాసంబు విస్పష్టమై అర 6.384

**కర్షము** సం. వి. అ. పుం.
(విల్లు లోనగు వానిని) లాగుట
మ...మహాస్త్రంబునుం దొడివి కర్షంబు బ్బనం జేయుచున్. కర్ణ 3.358.

**కర్షితము** సం. విణ (అ. ఆ. అ)
ఈడ్వఁబడినది, లాగఁబడినది.
కం. కర్షిత రిపులన్యోన్యా, కర్షణ సంకర్షణాపకర్షణాపకర్షణముల సా, మర్షులయి పెనఁగి రాహవ, హర్షం బునఁబవన సుత బృహద్రథ పుత్రుల్ సభా 1. 203

**కర్సనము** చూ. కరిసనము.

**కఱ** దే. వి.

నలుపు

సీ. కఱలేని హిమరశ్మి కాంతిదాల్చి.
ఆది. 5. 15

(కడలేని అని కొన్ని ప్రతులు)

**కఱకంఠుడు** (సం గరకంఠః)

నీలకంఠుడు, శివుఁడు

కం. ఎఱుకనియెఱుగక నిన్నన్,
మఱుకువ నెదిరితిని దీని మఱవుము
నన్నుం, గఱకంఠా క్షమియింపుము
నెఱి నెవ్వరి కెఱుఁగనగునెనీ చరితం
బుల్. అర. 1.327, సౌప్తి 1.121.

**కఱకు** వై విశే. (సం కర్కశః).

కఠినము, క్రూరము, పరుషము
బిరుసు

ఆ. కఱకు దర్పహారి పఱపులు
బిషాన్న, మశనమట్టి వారినతిముదము
న, నాదరించెఁ బ్రీతి నాది గర్భేశ్వరి,
యయ్యు నేవగింపదయ్యెఁ గృష్ణ.
ఆది. 7. 234

ఆ. అగ్నిశిఖయుఁ బోలె నంటను,
రాయను, జూడరాని యట్టి శుభ
చరిత్ర, నెఱుకలేని కఱకు బెఱుక
పేక్షించెఁ గా దనః తనకు నాయు
వల్పమైన. అర. 2.60.

**కఱగోలు** దే. వి.

లోపము, లోటు

చం. తఱిమి సుశర్మ తమ్ములును
దానును నాజికినప్పుఁ బిల్వనే, నెఱుఁ
గనియట్టు లుండుటిది యే పురుషార్థ
ము వారినెల్ల నే, డైఱ నుఱమాడ
బంపుము వడింబిగఁ జూడకు నీకు
నేమియుం, గఱగోలగాదు పోమి కదు
గష్టమునాకు నదాత్తమానసా ద్రోణ.
1.221.

**కఱచు** దే. స. క్రి.

1. కాటువేయు, కొఱుకు.

గీ. తొఱఁగు వోకుండ మెకములు
గఱవకుండఁ బాఁడి దఱుగకయుండ
నాపాటిగొల్ల, యిచ్చుమెచ్చు నీదృష్టికి
నెక్కఁగడపు, నరయనేర్తు నన్నేలు
ము ధరణినాథ విరా. 1.279.

కం జనపతి పంపఁగ సారథి
ఘన విష కృష్ణోరగములఁ గఱపించె.
ఆది 5,175., అను. 1.14.

కం. అఱచినఁ బఱచిన ప్రేవులు.
గఱచిన వతఁడించుకయును గరుణిం
పక యం. డఱ నుఱుము సేసె సౌ.
2.7, ద్రోణ 3 163.

2. నాటు, గ్రుచ్చుకొను, తగులు,
తాఁకు

కం. అతిముతి ప్రేసినఁ బలకం,
గఱచిన సైంధవుని యలుఁగుఁగని
నరసుతుఁడే, డైఱ మురిసిన. ద్రోణ.
1. 173.

3. పండ్లమున్నగు వానితోఁ బట్టు
కొను, గ్రహించు.

వ......ఇది భూమి పయిం బడిన
నిమ్ముసులకు బాధయగునని దానిం
గఱచుకొని గజ కచ్ఛపంబులం గరం
బుల నిడికొని గరుడుండు గగనంబు
నం బఱచె ఆది. 2.7. ఆది. 8
273

కం. నకులము సులూకమును బో,

కకు సఁతసమంది యుండి గ్రక్కున
నమ్మా, శికమయ్యెరి చేరులు గొఱు.
కకయలసత నల్లనల్ల గఱచుచు
నుండెన్. శాంతి. 3.210.

**కఱచు²** దే. స. క్రి.
నేర్చు, అభ్యసించు, తెలియు
సీ. వేదంబులును ధనుర్వేదాది
విద్యలు గఱచుచు గడలేనియెఱుకఁ
దనరు ఆది. 8. 12.
కం. ఎఱుకగలవారి చరితలు, గఱ
చుచు సజ్జనుల గోష్ఠి గదలక ఆది.
?. 208
సీ. కలకంఠముల చేత గఱచిన
విద్య వీణలకిచ్చు. నట్టి తిన్నని యె
లుఁగు. విరా. 2.67. ద్రోణ. 1.84.

**కఱటి** దే విణ
మూర్ఖుడు.
కం. మఱవిన దలఁపింపఁగనగు
నెఱుఁగని నాఁడెల్ల పాటనెఱిఁగింప
నగున్ః మఱి యెఱిఁగి యెఱుఁగ
నొల్లని, కఱటిఁ దెలుపఁగఁ గమల
గర్భుని వశమే ఆది. 4.72.

**కఱతలు** దే. వి బ.
దుశ్చేష్టలు, పోకిళ్ళు, మాయమాటలు,
కం. నరుడనుఁగు బంటు గావునఁ
బోరిగొనఁ జోర నీవు సూతపుత్త్రుఁ
డొకఁడు మా, ర్ధుర మార్కొనియెడు
నతనికి, వెరవును గఱతలును లేవు
వీనుండగుటన్. ద్రోణ ౯. 2. 6.
(దీనికి పాఠాంతరము గరుదులు,
గరదులు, మరవులు, గలవుగాని 'కఱద
అనుపదము యుక్తమేమో యనిపించు
చున్నది).

కఱదలు=మాయమాటలు సూ. ఆ.
ని. మాయమాటలు అనునర్థమే
యిక్కడ సమంజసముగా నున్నది.

**కఱపించు** దే. స. క్రి కఱవఁజేయు.
1. పండ్లు మన్నగు వానితోఁబట్టి
కొనఁజేయు.
ఆ. వెఱచి తల్లిఁ దోఁకఁ గఱపించు
కొని దివి, బఱచు వానిఁజూచి పార్థుఁ
డలిగి వాని తల్లి శిరసుతోన తత్పు·
చ్ఛంబు, దునిసియగ్ని శిఖలఁ దొరఁ
గఁజేసె. ఆది. 6.273.
2. కాటువేయించు, కొఱికించు.
సీ. విషమిశ్ర పెనుఁబాముల గఱ
పించి నీరిలోఁ గట్టి త్రోచి, లక్క
యిల్ గాల్చి. ఉద్యో. 8.356.
కల్య. 2.78.

కఱపు దే స క్రి. (√కఱచు²)
బోధించు. నేర్పు.
వ. ఉత్తమ కన్యాజనములకు
నృత్తముగఱపఁగ నాకు నేర్పుగలదు.
విరా. 1 88.
కం. ఇతఁడు మదీయాగ్ర పురోహితు
డితనికి నెల్లపనులు నెఱిఁగించి తగన్,
ధృతరాష్ట్రి కరకుఁ బనుపుఁడు,
చతుర వచన రచనఁ గఱపి సంప్రీతి
మెయిన్. ఉద్యో. 1.33.
సీ ద్రోణ గాంగేయులు దురిత విదూ
రుల నన్నెద్ది గఱపిరి నెమ్మితోడ,
దానినచేయుట ధర్మువు. ఆది. 8.43.
2. ఎఱిఁగించు, తెలుపు.
క. ఎఱిఁగెడు వారికినైనను, గఱపక
తక్కరుచిత ప్రకారము శుభముం,

గొఱలు హితులగుట నం, దఱకును
జెప్పంగ వలయుఁ దగియెదు బుద్ధిల్-
విరా. 1.116.

ఆ. భూతలేశ నన్నుఁ బుత్తెంచి
రిప్పుడు తద్భయంబు లెల్లఁ దలఁగు
నట్టి, మంత్రతంత్రవిధు లమర్చి యే-
మఱకుండు,నతి నిరంతరంబు ననియు
గఱప. ఆది. 2.180.

వి.

బోధనము, దుర్బోధనము.

ఆ. అధిప పాండుసుతుల కరయంగ
నతికాంక్ష. లేదు లుబ్ధబుద్ధి నీదు
సుతుఁడు, శకుని కఱపు విని య
సన్మార్గ వృత్తికిఁ జొచ్చి యిట్టియెదరు
దెచ్చికొనియె. భీష్మ. 1. 80.

క. నీ కఱపుల నికృ్కరుకుల,
మాకుల్యముఁ బొందుటేమి యాశ్చర్య
ము సౌ,మ్యా కృతులుగాని వారల
వాకులు శిక్షలు నుపద్రవంబులు కావే.
ఆది. 8.41, శాంతి. 3.76.

**కఱవు** దే వి.

దుర్భిక్షము, క్షామము కాటకము.

కం. కఱవు పయిఁ గఱవు పొరయుచు
వెఱపుపయిన్ వెఱపుదోఁప...శాం. తి.
4.72.

సీ. వహ్నియు భయమును వఱపును
గఱవును వాదిగాఁ గల యెగ్గులడఁగెఁ
బఠమి సభా. 1 271.

విణ.

అలభ్యము.

చం. తేరికి బృహన్నల సారథియైన
దీనిన,వ్వరె పురిలోన నింతకఱవా రథ
చోదకు లింతయేటికిన్. విరా. 4.20.

**కటి** దే, విణ.

నల్లనిది.

సీ. ... విను జ్యేష్ఠఁదగఁ గటివేము
గూర్చి. అను. 2.378. అను.
3.189.

**కటియ** దే. విణ.

నల్లనిది.

ఆ. కటియ జీలకఱ్ఱ కటివేము గురు
జయింగువ ప్రవర్ణనీయ కోటియగుట.
అను. 3.189.

**కటియ జీలకఱ్ఱ** దే. వి

నల్లజీలకఱ్ఱ చూ కటియ

**కటివేము** దే వి.

కటివేపాకు, కృష్ణనింబము

చూ. కటి, కటియ

**కట్టి** దే. వి.

అర్జునుడు

ఆ. కట్టి విక్రమంబు గాల్పనే యిట్లు
బ, న్నములు వడిన ధర్మనంద
నుండు, నేను రాజరాజు పీనుంగుఁ
గన్నారఁ గానఁ బరయ మైతిమేని
కృష్ణ. ఉద్యో. 3.117.

**కల** దే వి

1. స్వప్నము

ఇంద్రియములు ఉపరతి పొంది
నపుడు సంకల్ప స్వభావమైన మన
స్సునకు ఉపరమము ఉండదు. అట్టి
స్థితి కల.

కఁ. క్రమమున నింద్రియములు లీ.
నము లగునది నిద్ర కల యనం ధ

ర్పుంసాక్కారము మిథ్యావిషయ ప్రాప్త మగుట యప్పుడును దేహి దా సాక్షి యగున్. శాం. 4. 324. చూ. 325, 326. 327. చూ. స్వప్నము

సీ..... సాంగవేదవేది గీ॥ యర్థిఁ గలవచ్చి వాత్సల్య మతిశయిల్ల నస్మదీయ ప్రణామంబు నాదరించి, తుష్టిదీవించి కరుణార్ద్ర దృష్టిఁజూచి, యెలమి నిట్లని యానతియిచ్చె నాకు. విరా. 1. 10. శాంతి. 1.225; అర. 2.101.

**కల²** అప (√కలుగు)

1. భవిష్య దర్థకము

చ. వనమున కేగి యందు సుఖవాసత నుండఁగలారం. అశ్వ. 4.192.

కం. గెలుపయ్యుధిష్ఠిరునకును గల దెఱుఁగుదు. ఉద్యో. 4. 50.

2. సమర్థతను దెలుపును.

తే. పోఁడిగా నీకు నీఁగలవాఁడ నేను. సభా. 2 174.

మధ్యా:— కడఁగి చేయంగల దానిఁ జేయునుగాక కర్షకుఁడు. అర. 1.285.

వ. ... అర్జునునిచేత నిర్జింపబడిన యుత్కృష్ట జాతు లనేకులగుట యెఱుంగుదుర కాదె మనుష్యులతని కెంత పెద్ద యిట్టి జెట్టి వెమ్మదన్ని చూడఁగలవాఁడు గావున మముబోం ట్లెల్లఁబోక పెనంగినం బోరు భరం బైనం బ్రాణంబులంపై వచ్చునంత కంటెను బరమ దయాపరుండైన పాండవాగ్రజు మఱువు సొచ్చి బ్రదుకుందనుము. ఉద్యో. 2.244.

4. అ స్త్యర్థకమగు 'కలుగు' ధాతువు నకు వర్తమానార్థ మందుఁ బట్టుపరం బగునపుడు వచ్చు ఆదేశము.

విశ.

ఉన్న.

వ... పరాక్రమ వంతులైన తమ్ములు గలవాఁడు రాజ్య ప్రతిష్ఠితుండయి వృద్ధుల నమాత్యుల బంధు మిత్రులను దొల్లింటి కంటె మిక్కిలిఁ బూజార్హుల నెల్లంబూజించు. ఆది. 6.121.

తరువోజ:— లావును గలవారలకు నవసరము లలిత యశంబుఁ గళ్యా ణంబుఁ బడయ. ఆది. 7 19.

ఆ. గురుఁడు పడిన యపుడ సైన్యము లఁగల వారణాశ్వ సుభట వర్గము లును బడియె. ద్రోణ. 1.91.

ఇది తద్ధర్మార్థమందును గానఁబడు చున్నది.

మ. ... ఇట్టిదిం, గలదే. ఉద్యో. 3. 95.

మ. కలదే యిమ్మెయి పౌరుషంబు జగతింగారుణ్య మేపాఁర నిప్పులు గిట్టిచ్చునె మేము. శాంతి. 3.325.

ఆ. ... కర్ణుఁడిందుఁ గలఁడు వీని కెదురు గలఁడని యెన్నుమా,ధర్మ పుత్రు పాం ధరణినాథ. ఉ. 2 212

**కల³** సం విశ

మనోజ్ఞము.

చం. జలధివిలోల వీచికా లసత్కం

కాంచి సముంచితావనీ, తల వహన క్షమంబయిన దక్షిణ హస్తమున. అది. 8 144.

**కల[4].** సం వి. ఆ. (స్త్రీ)

1. రేఖ

కం... పింఛప్రప్రస్ఫురమర రుచిర బలో రగ, విస్ఫురమర దీధితి కలాప వేష్టిత మౌళీ. భీష్మ. 3 453.

2. చతుష్షష్టి విద్యలలో నొకటి సభా. 1. 4 , విరా. 2.161.

చూ. కళ

3. భాగము (కాలము) చూ కాలకల

చూ. కళ

**కలంకము | కళంకము** సం వి. అ పుం.

పాపము కల్మషము

ఉ. వినిర్ధూత కళంకు......శరణా గత రక్షకు నాశ్రయించెదన్ ఉద్యో. 2. 320

2. దోషము, తప్పు

కం, దురపిల్లకు మయ్యా మది విధూత కళ-కా. శల్య 2.375.

వ. నిహత పాప కళంకుండైన యా శంకరు పంకజాక్షు (పాప కళంకుడు =పాపములను దోషము గలవాడు) ద్రోణ. 2. 165

3. మలినము

తే పరంగం బాపకళంక లేపంబు వాయు. శాంతి 3.331.

**కలఁక | కలంక** దే వి (√కలఁగు)

1 వ్యాకులత, సంక్షోభము

తే. పుత్రశోకాపహంబును బుణ్యత మమునైన యాఖ్యానమున నాదుమాన సంబుకలఁక యంతయుఁ బాసె... నివర్తిల్లెమ్మఁడ నీదయఁజేసి. సంయ మి వరేణ్య. ద్రోణ. 2 212., విరా. 2 113.

వ. ... అవశ్యంబు మీకుం గర్ణసార థ్యంబు గర్తవ్యంబు గాఁగలయది సమర సమయంబున నిరాకరించి పలికి కర్ణు చిత్తంబునకుం గలక పుట్టించి పార్థు రక్షింప వలయు, ఉద్యో. 1.110.

2 ఆవిలత, కాలుష్యము

కం. విను మానస ప్రసన్నతఁ, దనుఁ గనుపురుషుండు గలుషతంగానఁడుదీ, జీన నీట రూపుసూడఁగ, ననువై కలఁ క నదిలేని. యట్టుల పోలెన్. శాంతి. 4.165.

3. భయము, జంకు.

సీ. బంధుల కగపడ్డఁ బాయునన్వయ మను కలఁకమైఁ జెమటలు గ్రమ్మ దేర. విరా. 3.70.

4. దుఃఖము, విచారము

వ. గౌతమీలుబ్ధక భుజంగ మృత్యుకా ల సంవాదం బను నితిహాసంబు తాత్పర్యంబు మనంబునం బట్టుకొల పియాపుట్టిన కలంకం దొలంగజడిసి శమంబున సుఖివిగమ్ము.ఆను 1.42.

4. దురితము

ప్రహరణ కలిత వృత్తము-ఇది యిటు లగుటల్లెటిఁగి పలికెనా విదురుఁడు

సభ గోవిదులు వొగడఁగా,నది విని యును నే నడపన దురితం, బొదవెఁ గలఁక సేటొల యకుడుగునే. స్త్రీ. 1.185.

**కలఁకదేఱు** దే అ. క్రి (కలఁక + తేఱు) ప్రసన్నతనొందు, అవ్యాకుల మగు.

కం. అనవుడు నప్పలుకులు విని, తన చిత్తము కలఁక దేఱి ధర్మత నూజుం, దనుజన్ముం దెసఁ జూచిన ననిలసుతుం డిట్టులనియె నాతని తోడన్ విరా. 1.55.

**కలఁకు** } దే. వి.
**కలంకు** }

1. కలహము

సీ. కలఁకులందుఁ-తే-బుట్టినప్పుడు గాఁడీవి భుజబలంబు, దలఁతురా. ఉద్యో. 1.278.

2. కలఁత

కం. అని యూఱడిల్లఁ బలికిన, విని యతఁడు గలంకుదేఱి విభుఁడుండా నుం,జని సంగ్రామోత్సాహంబునఁ బొదలిరి తూర్యఘోషములు దివి ముట్టన్. ద్రోణ. 2.300

**కలంకుదేఱు** దే. అ క్రి. (కలఁకు + తేఱు)
ప్రసన్నత నొందు, అవ్యాకులమగు. చూ. కలంకు 2వ ఉదా.

**కలఁగఁబడు** కలంగఁబడు, కలఁగం బడు; కలంగంబడు (√కలఁగు-స్వార్థమునపడు) చెదరు, తాఱుమా అగు

కం. శరముల వేగంబున గద, వరుస దనంబునను గలగబడి చేష్టదనా కరులందోలెను భీముఁడు భీష్మ. 2.215.

గీ కాలముల కిడుకతమునఁ గలఁగఁ బడిన, వేదముల నీవు నాఁడును వినులబుద్ధి నంచితవ్యాస మొందించి యఖిల దివిజ, మునిగణముల కొనర్తు సమ్మోదమనఘ శాంతి. 6.527 విరా 4 62; ద్రోణ. 4.5 భీష్మ 3.266

**కలఁగఁబాఱు** కలంగఁబాఱు, కల గంబాఱు, కలంగంబాఱు. దే. అ. క్రి (కలఁగన్ + పాఱు) కలఁగు

1. చెలరేఁగు

వ. ధార్తరాష్ట్రులుం దమకు బ్రదుకు తెరువైన నాపలుకులు పట్టుదురు పట్టక నీతలంచిన చందమునం దులువలై కలఁగం బాఱిన వారు నాముందఱ నిలువంజాలుదురే. ఉద్యో. 3.248

2. వ్యాకులపడు, సంక్షోభము చెందు

ఆ. సూతుశవముతోడ నే తెంచు నెరవులు, దవ్వు దవ్వులన యుదగ్ర రూప, కలితుఁడైన భీముఁ గనుఁగొని నడవక. నిలిచి రంతనంత గలఁగ బాఱి. విరా. 3.27. చూ. 27., ఉద్యో 2.158

3 చలించు, పోవు, నశించు (ముక్తుఁడు) చ......ఎయ్యది యెట్ల యినం బ్రశాంతి సం, పద నొక యింతయుం గలఁగఁబాఱక యుఁడఁ డె నిర్వికారుఁడై ... శాంతి 6 202.

**కలఁగించు** దే. సం క్రి కలఁచు, కలఁబెట్టు. క్షోభ పఁజేయు.

చ. నను విను కీచకాంతక మనంబున
ద్రోణుఁడు మెచ్చఁ జొచ్చియ, మ్మొన
గలఁగింపకిట్లు కురుముఖ్యుడు ధర్మ
సుతుండు గారవిం, చిన జతనంబు
నివ్వంము సేయుదునే నరుఁడున్
సుభద్రయుం, దనయుని గాంచి
సంతసము దాల్చుట యంతయు రిత్తఁ
బుత్తువే. ద్రోణ. 2.10.

2. ముఱికి చేయు

కం. ద్వారవతి నొక్క నూతం, దోర
పుఁదను వక్కఱమగు తాఁద నొక
దన, చ్చేరువ మెంఁగు జనులు గని,
నీ రిది గలఁగించు నిట్ల నిలిచిన
యేనిన్. అను. 2.418.

**కలఁగు కలంగు** దే. అ. క్రి.

వ్యాకులపడు, క్షోభపడు, కలఁతఁ
జెందు.

ఉ. అప్పుడు ధర్మసూతి హృదయంబు
గలంగ లలాటభాగముం, గప్పఁగ
ఘర్మవారి యధికంబగు రోషము
నొంది. విరా. 2.147.

చం. ... నన్నుఁ గే,వలమున ముట్ట
నెవ్వరికి వచ్చునను౦ గలఁగున్ వెనుం
బడున్. విరా. 2.104., విరా.
2.298.

2. బెదరు, చలించు.

కం. నదపింపఁగ బొదిపింపఁగ,నెద
మదువైన కలఁగి నప్పు దేర్పఱుపఁగ
నేఁ,గడు నేర్తుఁబేర్పునా దగు, కడి
మియ నీ సైన్యమునకుఁ గొసెనగాదే.
ఉ. 4.214 ద్రోణ. 8.114.

3. ముఱికి చెందు, కలుషమగు.

కం. కలఁగిన పెద్దమడుపు విను,
తెలివిఁ బొరయునెట్లు దానధీరుండట్లు,
గ్గలములయిన దురితంబులఁ, గలఁగి
యుఁ దనయంత దేలుగౌరవమొప్పన్.
శాంతి. 3.84.

4. కలహించు, పోట్లాడు.

కం. గురుఁడును నీవును మద్రేశ్వరు
డునుగర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు
ననున్, ధర యేలింపఁగ నున్నా,రరు
మీకుందగునె సంగరములోఁ గలగన్
ద్రోణ. 5.111.

**కలచిఁయాడు కలంచియాడు** దే. స.క్రి. (కలఁచి + ఆడు స్వార్థమున)

కలఁచు, క్షోభపెట్టు.

గీ. ఇట్లు కౌరవానీకంబు నెల్లఁ
గలఁచి, యాడి భీష్ముని దెసఁబోవు
క్రీడిఁదాఁకె. విరా. 5.168. కర్ణ.
1.6.

**కలఁచు కలంచు** దే. స. క్రి. (√కలఁగు) కలఁగఁజేయు.

1. వ్యాకుల పఱచు, క్షోభపెట్టు.

సీ. రాజిత బహువిధ రథసమూహముఁ
జొచ్చి, గలిబిలి యగునట్లు గలఁచి
కలఁచి. విరా. 5.58.

కం. పదునొకఁ దక్షౌహిణులను,
బదురున నడిపింతు నెదిరి సైన్యముఁ
గలఁతున్. ఉద్యో. 4.409.

గీ. అదియుఁగాక వేఱొక్కండు
మదిఁగలంచు,చున్న యది దాని
నేర్పద విన్నవింతు. శాంతి. 1.6.,
భీష్మ 2.210.

2. త్రొక్కు, తిరుగవేయు

వ. వెదపదనికి రొంపి గలంచి వరుణులు పదిలంబుగా నమర్చిన కేదారంబు తెఱంగు దోఁచుటకు సీదై. విరా. 5. 69

**కలకంఠము** సం. వి అ. పుం

కోకిలము

సీ నీలకంఠముల చేఁత గఱచిన విద్య పికాల కిచ్చునట్టి తిన్నని యెలుంగు. విరా. 2.67.

**కలకల** దే. వి

నవ్వుటయందగు ధ్వనికి అనుకరణము

కం......ఎవ్వరొకో యీ, పిఱికి తనమింత యలవడఁగ ఱపిన వారనుచు శార్ఙ్గి కలకల నవ్వెన్. ఉద్యో. 3.57.

వ. కపటపు నెత్తంబు నెపంబుగా మిమ్ము వెడల నడచు నప్పుడు దుర్యోధన దుశ్శాసన శకుని సూతనందనులు పురిలోట దక్క కలకల నవ్వుచుం బలికిన పలుకు లుగ్గడింప వచ్చునే. ఉద్యో. 3.32.

**కలకలము** సం. వి. అ. పుం

గుంపునందు పుట్టిన పెద్దమ్రోఁత; అలబలము

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోలది వియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱి, నృత్తశాలఁ జొచ్చి రత్తఱి నా కల, కలమెఱింగి కీచక వ్రజంబు విరా. 3.4.

వ..... పిడుగట్టి పిశాచనిశాచరులు నలిరేఁగి రక్తపానంబును మాంసఖాదనంబునుం జేయుచు మోదంబునం బొందుచు నాడుచుం బాడుచుండు కలకలంబునను. ద్రోణ. 3 187.

**కలగనినట్లు** దే జాతి.

ఏమియు జరుగని విధమున

తే (కుంతి)గూఢ మందిరాంతరమునఁ గొడుకుగంటి.

కం. కని యేటిలోనిడితిఁ గలఁ, గనినట్లయి యుండెఁ దత్ప్రకారంబు.ఆశ్ర. 2.104.

**కలఁగుండు** దే. వి. (కలఁగు ధాతువు యొక్క భావార్థక రూపమగు 'కలఁగుడు' అనునది వ్యత్యయము చేత నీరూపము నొందియుండును. అని. సూ. ఆ ని.)

1. కలఁత, క్షోభము.

ఆ. చేది మగధ కేకయాదిసేన, లెల్ల బెదరదరఁ దల్లడ పడఁగల, గుండు గొనఁగఁ జేసెఁ గుంభజుండు. ద్రోణ. 1 298.

కలగుండుగొను=క్షోభపడు, కలంత నొందు.

2. నిశ్చేష్టత;

వ....పాండవ సైన్యంబు దైన్యంబు నొందియుఁ గలగుండు, గొనియు బెండు వడియుఁ గలఁగం బాఱియుఁ దొలంగం దెరలియుం గోలాహలబహుళంబుగుట గనుంగొని గోవిందుండు. భీష్మ. 3.247.

కలగుండుగొను=చేష్టలుడుగు.

**కలగుండుగొను** దే. అ. క్రి.

చూ. కలగుండు.

**కలగుండుపడు** దే. అ. క్రి.

కలఁగు, క్షోభపడు.

కం. నిజ సింహనాదమున న, గ్గజము
లుగుండియలు వగిలికలగుండువడన్,
విజయాగ్రజుఁ డిట్లేచి ది, విజవర్గము
పిచ్చలింప విస్ఫురితగతిన్. భీష్మ.
2 20'.

**కలగుండుపెట్టు** దే. స క్రి.
క్షోభపెట్టు, కలఁచు
సీ సాత్యకి యేచి ధృష్టద్యుమ్నుఁడు
ను దానుఁగురుసైన్యములఁ గలగుండు
వెట్ట భీష్మ. 3 64.

**కలగొనఁబాఱు** దే. అ. క్రి.
అంతటను పడువిడు, సర్వైనను
పరుగులిడు.

ఆ. కడపులోనునుండి కలగొనఁ
బాఱెడు, విబుధవైరి సదుఁడు వేదం
కుండు,నట్లుగాఁగఁ దెరువులన్నియు
మూసి....అంగ జన్మరిపుఁడు శాంతి.
5.472.

**కలగొను** దే. అ క్రి (కలఁక + కొను)
క్షోభించు, వ్యాకులపడు, గగ్గోలుపడు.
గీ. పక్షిమృగ జాతులెల్లను భ్రమసి
యిట్టునట్టుఁ గలగొనఁ జెదిరె విరా.
4 163.

**కలగొను**2 దే అ. క్రి.
చెలరేఁగు, అతిశయించు.

కం. కలగొన రాజస తామస,ములయి
న భావములు వికృతిఁ బొందింపం
గ మ,ద్భుతకే కాంతిక వృత్తిని, నెల
కొనగా నెట్లు వచ్చు నిర్మలభేషజా.
శాంతి. 6.50'.

2 వ్యాపించు, ప్రోవులుగట్టు, గుం
పులుచేరు

కం. విను కూడు గూరపాకము, గనుఁ
గొని ప్రోయివాపి డింపఁగానప్పుడ
సం, జనితములై ప్రువ్వులు గల
గొన మిలమిల మెరలునందుఁ గురుకు
లముఖ్యా మౌస. 21.

3. ఇంపగునట్లు.

వ..... మేలుకని యెలుకలు వొదల
విదిర్చి కూర్చికొని కలగొనంబలుకు
పులుగుల యెలుంగుల వలన విరా.
2. 240

**కలధౌతము** సం. వి అ. న.
వెండి

వ. ఇట్లు పట్టణాలంకారంబు సంఘ
టించి రత్నకాంచన కలధౌతమ
యంబులగు కలశంబులఁ దీర్థజలం
బులు దెప్పించి. ఉద్యో 4 157;
విరా. 1.72.

**కలన** సం వి. ఆ స్త్రీ
కలుగుట, కలిమి

వ.......మూర్తి కలన లేక యుండి
యుఁ బరిస్ఫుట పుష్పఫలాది సూచక,
ప్రకరముచేత మూర్తమయి రంజిల
దే ఋతువేళ చూడఁగన్. శాంతి.
6.32. విరా, 2.365; విరా. 5.264

**కలనము** సం. వి, అ. న
చేరియుండుట, ఉండుట

వ...... ఆ దుర్యోధనుండును గదా
కలనంబున నంస పీఠంబు పొలుపార.
శల్య. 2.226.

2. పొందుట, ప్రాప్తి

సీ......అఖిల జనములు ఆహార కలన, తే. మాచరించిరి అర్జ. 2.65.

ఉ. సత్త్వరజస్తమో గుణ వశస్థితిఁ గేవలపుణ్య మిశ్రకా, రిత్త్వ విరుద్ధ కర్మములఁ బ్రేరితమైనను మూర్ధ్వ లోక సే, విత్త్వము మానుష త్వ వదవీ కలనంబును రౌరవంబునా, తత్త్వము దన్నెఱుంగమి ప్రధానము చేతల నావహిల్లినన్ శాంతి. 6.101

3. చేయుట.

కం. ఫలముల యెడ బ్రహ్మార్పణ, కలన పరుండగుచుఁ గార్య కర్మము నడపన్ వలయుం. భీష్మ. 1.202., శాంతి. 1.69.

తే. కర్మసంత్యాగ కలనంబు కార్య మిప్పుడను వినిశ్చయ మొందెనీ మనము. మహా. 4.

4. కూర్చుట, చేర్చుట.

కం. తాన సుతుఁడగుట దెలియం, గానగు మను-లాత్మవీర్య కలనం బెవ్వో, నైనం జేయఁగ మునిజా.వా నూనత ఋశ్యశృంగుఁ డాదిగఁ గనుటన్. శాంతి. 5.505.

5. కూర్పు, రచనము.

వ. నాలుగు ముఖములు నీకు,న్నాలన యన కలుగఁ గారణం బేమి మధు, శ్రీలాలిత్యాస్పద వా క్యాలీకలనమున నాకు నానతి యీవే అను. 4.424.

6. కార్యము.

కం. తిల పాయస ఘృతములు పితృ, కలనములకు నుత్తమములు. అను. 3.196.

**కలను** దే. వి. ౙ.

ప్రదేశము.

కం. ఇంటం దెవులునఁ జచ్చుట, కంటెను బాపంబు లొండు గలవెన్న వులకున్, బంటకలను పొలికలనిది, గంట నిధానంబుగ న్టగాదె మనకన్ భీష్మ. 1.99.

ఆ. ఏబలంబు దినకునెక్కుడు గలి గెన,బ్బలము నేలపోరు కలనుగాఁగ, నిసుఁడు సీతు గాలి వెనుకగా మొనన ద,వించిపొదువ సంభవించు జయము. శాంతి. 3.6.

2. యుద్ధము.

తే. కలను పీనుఁగు పెంట గాఁగల యజెరసె. విరా. 3.167.

తే. పాండునందనుల సేన గలనికి నడచు నెపుడు. భీష్మ. 1.119.

చం. గురుఁడును భీష్ముఁడుం గలనఁ గూలుదురట్టి కిరీటి కంక నె,వ్వరెదురు, ద్రోణ 1.102.

**కలప** దే. వి.

ఇల్లు కట్టుకొనుట వంట చేసికొనుట మొదలగువాని కుపయోగించు కొయ్య సామాను.

సీ ... భారవహత్వ, దక్షజనుల్ పెక్కు లక్ష లర్థిఁ గదిసియేనని కదఁగిమోవఁగ యాగనిలయంబుఁ గలపయుఁ గలశములను. అశ్వ. 3.158.

**కలపము** దే. వి. (√కలపు)
మైపూఁత, పరిమళ ద్రవ్యములు చేర్చి కలిపిన ద్రవ్యము
సీ. కలపంబులలదినవ గంధంబులుగ గూర్చి తనువున నలఁదుదు నవుడు. గాఁగ. విరా. 1. 107.

**కలపికొను** దే. స క్రి.
కలియఁజేయు, చేర్చుకొను, తమలో నొకరినిగాఁ జేసికొను
వ. అనిన విని నీపుత్రుండు యుయుత్సుండేను వచ్చెద నన్నుం గలపికొనుమని పలికిన దానికిం బాండవాగ్రజుండు ప్రియం బొందిన పలుకులు పలుకుటయు, భీష్మ. 1 168. ఆది 8. 88.
2. ఐక్యము చేసికొను
కం. అంతయును దివ్యదృష్టి, క్రాంతియగు మురాంతకుండుఁ గనుఁగొన నమ్మో, ర్త్యంతరము గలసికొనియె న, నంతుఁడు మూర్తియందు నరేంద్రా. మౌస. 79.

**కలపు** దే. స క్రి (√కలయు) `కలుపు
1. కలియఁజేయు
చ.........నీవును జక్కఁ జేసి ప, చ్చడి గలపంగ వెండియును జండి తనంబున వచ్చి వచ్చి పో, రెడు మొనలు. విరా. 5. 186.
2. చేర్చు
తే. ఇంద్రియంబులు మనమునం దిపురఁజేసి, మనసుఁ దిగిచి యహంకారమన నదంచి, బుద్ధిలోన నహంకృతిఁబుచ్చి బుద్ధి, బ్రకృతిఁ గలపద ధ్యాన తత్పరత గలుగు శాంతి. 6.117.
వ......పాండవు లేవురుం బాండురాజమహిషి ననుపమతియుంజనియాయాయమనుధృతరాష్ట్రి గాంధారులను గలపి వారల నిరువుర నుద్దేశించి. ఆశ్ర. 1.175., శాంతి. 3.493.,
3. కూడఁగట్టు
......ధర్మతనయుండు దేవవ్రతునితో......భవత్తేజ బు నాశ్రయింెద మని తనవారలం గలపికొని పలికె. శాంతి. 6.2.
4. ఏకముచేయు, కలసి మెలసి యుండునట్లుచేయు.
వ..... అట్టివాఁడనయి యుండియు న ధర్మపరులగు ధార్తరాష్ట్రుల నత్యంత ధార్మికులగు ధర్మనందనాదులతోఁ గలపుటకుం బలు తెఱంగులం బడితి. అశ్వ. 3.44.
వి. కలయిక.
సీ.... పరిభోగమునకు దూషకులైన దొరలు రజస్తమములు. తే. వారి కలపులఁ బడు బుద్ధి నేరకుండి, మన సుతోడ వేర్పడినఁ దానును మనంబు నేకముగఁ గార్యము సూచునేనిదుష్టులఁ గుదురు భోగమవ్వయ మగుఁ గుమార. శాంతి. 5.200.

**కలభుఁడు** సం. వి. అ. పుం.
జరాసంధుని సేవించు ఒకానొక యవన దేశపు రాజు. సభా. 1.112.

**కలమరి** దే. విశే. (కలము+అరి).

ఓడయెక్కి పోవువాఁడు.

గీ. రథికునకుఁ గలమరికి సారథియు గర్ణధారుఁడునుబోలె. శాంతి. 5.588.

**కలము¹** దే. వి.

నావ, ఓడ, పరేతము, పడవ.

సీ. కలములైఁ గీలించి గాలికెత్తిన చాపవోలె మిన్నంతయు బూరటిల్లె. ఉద్యో. 4.116.

వ. వననిధి నడునీటఁగలము, ముని గిన బెగడందు చిత్తములు గలిగిన తజ్జనుల క్రియనున్న సేనలు, గను గొన దీవిగతిఁ దోఁచెఁ గర్ణుండంతన్. ద్రోణ. 1.26., అర. 7.45.

**కలము²** సం. విణ.

మనోజ్ఞము, అవ్యక్తమధురము.

చం. జలధివిలోల వీచి విలసత్కల కాంచి సమంచితావనీ తల వహన క్షమంబయిన దక్షిణ హస్తమున. ఆది. 3.144.

చం. ... మహాత్మ యే, యను వునఁ ద్రుష్ట శ్రోపు వదునట్టి సమంచిత చిత్త ధర్మముం, బనుపఋపంగ జాలుకల భాషణ పంక్తి ననుగ్రహిం పవే. శాంతి. 5.372.

**కలయ** అవ్య—ద్రు (√కలయు)

అంతటను, బాగుగా, పూర్తిగా; మిక్కిలి, యధికముగా

వ. అని పలికి కొలువుఁ గలయం గనుంగొని ఉ. 4.189.

చ. కలయఁగ దుర్నిమిత్తములుగాన గనయ్యె మదీయ చిత్తముంగలఁగెడు. ద్రోణ. 2.226.

వ. నారదుం డమ్మహనీయ ద్విజులం గలయం గనుంగొని శాంతి. 1.2.

గీ. బాలుఁ డొక్కండు కొండొక కోలసేతఁ బట్టుకొని యేను రక్కసుఁ గిట్టిచంపి, చులక గావత్తు మీరేడ్వ వలవదనుచుఁ గలయ నూరార్చెఁ దన తొక్కుబలుకు లొప్ప. ఆది. 6 260.

**కలయంత** దే. వి.

సమస్తము.

చం...కవ్వడి ... ... తాఁకుపెల్ల దరఁగఁజేసె మింటి కలయంతయు జిట్టలు గట్టు మంటలన్ ద్రోణ. 3.152.

**కలయంపి** దే. వి.

కలాఁపి, స్థలశుద్ధికై గోమయముతో, గలిపి చల్లెడు నీరు, కస్తూరి మున్నగు నవికలిపి చల్లెడు నీరు.

సీ. వరుస నేనుంగులు గురిసిన దాన ధారావళి దగు కలయంపిగాఁగ. విరా. 3.74.

వ......... కస్తూరి కలయంపులను గర్పూరమ్రుగ్గులను. శాంతి. 1.654.

**కలయఁబడు** దే. అ క్రి. (కలయన్ + పడు స్వార్థమున) కలయు, కూడు, ఎడము లేకుండకూడు.

ఉ. ముందర రాజుఁ బుచ్చి బలమున్ గలయంబడి గోవ్రజంబులన్, దంద డివెట్టకుండఁ బిఱుదన్ నడపింపఁగ బంచి విరా 4.184.

**కలయఁబాఱు** దే అ. క్రి (√కలయు) నలుదెసలకు చెల్లాచెదరుగా పరుగెత్తు

వ ఇట్లెసఁగు బహుళ కోలాహలం
బున హయంబులు నిభంబులు గట్లు
ద్రెంచుకొని కలయంబాఱె. సౌప్తి.
1. 197

**కలయ-వెఱయు** దే. అ. క్రి
(√కలయ)
కలయఁబడు, కలసిపెనఁగు

తే దొరలు దలపడ్డ నాహవ దోహలం
మున, నుభయ బలములుఁ దమకించి
యోర్వలేక, కలయబెరసి భూరేణు
వుకతన రాత్రి గాకమున్న యొండొ
రువుఁ గానరైరి. విరా. 8.190.

**కలయు** కలియు దే. స క్రి
చేరు

సీ. పాంచాలి నవమాన పఱచిన
తెఱఁగును నయ్యింతి వెనుకరా నద
విఁ గలయ, ధర్మజు చన్న చందం
బును. ఆశ్ర. 1.118.

2. (రతియందు) కూడు, రమించు.

సీ. ఏనేల యన్యుని నెదలోన,గా
మింతుఁ గరిణి యేనాఁట సూకరము
గలయు. అర. 6.341.

3. ఏకమగు, ఏకీభవించు, ఒక్కటియగు

కం. ఊరక యుండక పలువురతో
రవమెసఁగంగఁ బలుకఁ దొడరు
పక మదిం జేరువగల నాగరికులుఁ,
దారుఁ గలసి పలుకవలయు ధరణీ
శకదన్. విరా. 1.127.

వ...అతండును ననిలసుతుండును...
యున్నతంబు లగు నపసవ్య కరం
బుల నాకుంచిత సవ్యబాహా తలం
బుల నప్పళించు చప్పుళ్లు గలసి
యొక్కరుండ మల్లచఱచిన చందం
బునవీతేర. విరా. 2. 14; శాంతి.
2.248.

2. ఒక్కచోఁ జేరు

వ. ఇట్లు గట్టనిచ్చి వేయువేఱ రథిక
రితురగ దాస దాసీజనంబుల నొసంగి
పద్మనాభుండు పాండవులు దానును
గలసి సంతసంబున నలరారుచుండె.
విరా. 5.379.

**కలరూపు** వి.
1. యాథార్థ్యము, ఉన్నవిషయము,
ఉన్నవిధము

వ. మీకలరూపెఱింగి కానియిక్కన్య
వివాహంబు సేయనేరము. ఆది.
7.285., ఆది 1.180.

కం. కులమును విద్యయు వృత్తముఁ,
గలరూ పెఱిఁగింపు మనినఁ గలఁ
గక తన్నుం, దెలియగఁ జెప్పెవిప్రుం
డలఘు డగు నసురపతియు నవిక్ర
తుఁడగుచున్ శాంతి. 3.491.

సీ. జమదగ్నిసుత కృపాశ్రయమునఁ
బడసిన విద్య కలరూపు వెలయఁజేయ.
విరా. 4.105. (కలరూపు = ఉన్న
శక్తి సామర్థ్యములు)

వ ఇట్లు కందర్పదర్ప గోచరుండైన
కీచకుండు నిజసహోదరి వలన
నక్కోమలి కలరూపు దెలియందలంచి
విరా. 2.39.

(కలరూపు = పుట్టు పూర్వోత్తరములు)

**కలవాఁడు** దే. విణ.

ఉన్నవాఁడు, ధనికుఁడు, భాగ్యవంతుఁడు

కం. కలవాఁడు లేనివాఁడు స్వబలుఁ దబలుఁడు మూఢబుద్ధిప్రౌఢుండనఁగా వలవదెవ్వరికైన జనని, కలిమియ యత్యంత సౌఖ్యకరమై యుండున్. శాంతి, 5.278.

2. ఆప్తుఁడు, అండయైనవాఁడు.
ఉ. శాంతనవుండు సర్వకురు సంతతికిం గలవాఁడుగాఁడె ఉద్యో. 3.164.

తే సేన దమకును గలవారు లేనివారు, ననక తగువారిఁ జెప్పెద నఖిలసమర, పండితుల నేరి వారి నీబలము లేఁడు నడపఁ బాలించి. యభిషేచనంబొనర్పు ఉద్యో.4.107

3 అయినవాఁడు, సంబంధి.

కం. బలిమిమెయి వరుఁడు గన్యకుఁ, గలవారిఁబొడిచి కరము క్రౌర్యంబునన, వ్రీలఁతుక దుఃఖింపఁగ వారలు పొగులఁగఁ దెచ్చికొనుట రాక్షసము నృపా. అను. 2.225.

4. శక్తుఁడు, సమర్థుఁడు.
చ...... అంతలం, తలు వడి వాని నీఁగవలదా విను మాపని కెల్ల బాండుపు, త్రులె కలవారు నీకెటులో దోఁచిన నట్టులు సేయువారు. ఉద్యో 3.201; ఉద్యో. 1 281.

**కలవింకము** సం. వి. అ. న
ఒక తీర్థస్థానము
ఇందు స్నానము చేసిన బ్రహ్మత్వము గలుగును అను. 2.35.

**కలశజుఁడు** సం. వి. అ. పుం.
కలశము నందుఁ బుట్టిన వాఁడు, ద్రోణుఁడు. విరా. 5.4.
చూ ; ద్రోణుఁడు

**కలశ పోతకుఁడు** సం. వి. అ. పుం
కద్రువకొడుకు, సర్పజాతివాఁడు. ఆది 2.4.

**కలశభవుఁడు** సం. వి. అ. పుం.
కలశమునందుఁ బుట్టినవాఁడు, ద్రోణుఁడు. ద్రోణ. 3.78.
చూ, ద్రోణుఁడు

**కలశభువు** సం. వి. ఉ. పుం.
కలశమునందుఁ బుట్టిన వాఁడు ద్రోణుఁడు.
వ. కలశభూ శాంతనవుల్. సభా. 2. 253.
చూ. ద్రోణుఁడు.

**కలశము** సం. వి. అ. పుం. న.
ఘటము, కుండ.
వ. ... కనక కలశంబులం గరతలంబు దడిపికొని. విరా. 5.280.
సీ. జమదగ్ని ... దారునూతన కలశంబున హోమధేనువు దాన పిదికి గారవముతోడ. అశ్వ. 4.276.

**కలహంస** / **కలహంసము** } సం. వి అ. పుం.
రాజహంస, రాయంచ.
'కలో మధురాస్ఫుట ధ్వనిః. తద్వాన్ హంసః కలహంసః; అవ్యక్త మధుర ధ్వనిగల హంస. దీని ముక్కు కాళ్ళు

తెక్కలు ధూమ్ర వర్ణము గలిగి యుండును.

వ. ... అక్కాకిం గనుంగొని కలహంసం బిట్లనియె. కర్ణ. 2.71.
కం. దమయంతికి నలునకు సంగమ కారణ దూతయైన కలహంస. ఆర. 2.18.

**కలహప్రియుఁడు** సం. విశ.(అ.అ.అ)
ఎప్పుడును కలహము నందిచ్ఛ గలవాఁడు.

వ. ఆ సమయంబున నిచ్చలోకి జటా మండల కలితుండును గుళచ్ఛాయా సుంచరుండును గలహప్రియుండును నగు నారదుండు...వీతెంచిన. శల్య. 2.218.

**కలహబంధుఁడు** సం. విశ. (ఉ ఉ.ఉ)
జగడాల తోఁబుట్టికము గలవాఁడు, జగడాల యందు ప్రీతిని బొందించు వాఁడు "కలహేషు బద్నాతి ప్రీతిమితి కలహబంధుః. జగడాలమారి.

చం. ... తనకుంచెయుఁ గృష్ణ మృగాజినంబునుం, బలుమఱు పీచు చుం గలహబంధు,డు నారదుఁడాడె వేడుకన్. సభా. 2.81.

**కలహము** సం. వి. అ. పుం.
యుద్ధము
కం. వెలిబి బలరిపుఁడు చలమునఁ, గలహమునకుఁ జొచ్చె వృత్రు ఘన బాహుబలం బలవికి మీఱెను దంభ్రివి, మలతపమున జేసి సుకల మనముబు దలకఁన్. ఉద్యో. 1.128; కర్ణ. 2 42

2. జగడము, వివాదము.
కలహప్రియుఁడు, కలహబంధుఁడు

**కలాపము** సం. వి. అ. పుం
1. సమూహము, గుంపు
ఉ. ధ్వామక్రోధ శిఖాకలాప వికటోద్యద్భ్రూకుటి స్ఫూర్తియై విరా. 8.189.
వ...... కర్మకలాపంబులు సేయుటకు నకులునాజ్ఞాపించి. శాంతి. 1.878.
చం......మనః ప్రియ కార్యకలాప కర్తయన్నను. ఆశ్ర. 2.128.
2. భూషణము
చ... ... క్వణదణు కింకిణీ కలిత కాంచన కాంచి కలాపమున్ రణ, న్మణి నూపురంబులు. ఆది. 8.178.

**కలాపుఁడు** సం. వి. అ. పుం.
ఒక ముని. ధర్మరాజు సభకు వచ్చిన సుబల మార్కండేయాదులలో ఒకడు. సభా. 1.20.

**కలా(ళా)వంతుడు** సం. విశ. (త్.వతీ.త్),
అరువది నాలుగు కళలు తెలిసినవాఁడు. విరా. 2 161.
చూ. కళ (చతుష్షష్టి కళలకు)

**కలి** సం. వి. ఇ. పుం
కలిపురుషుఁడు.
వ...... సకల ప్రజాసంహార కారణంబై కల్యంశంబున దుర్యోధనుండు జనియించె. స్త్రీ. 1.78.
(ఈతఁడు దమయంతిని భార్యగా

గ్రహింపఁజాలనైతి నన్ను కసిచే నలుని బరివరి విధముల వేధించెను. చూ. నలచరిత్ర. ఆర. 2.56. మొదలు,

**కలికాలము** సం. వి. అ. పుం
కలియుగము. చూ. కలియుగము.
కం. కలికాల చలిత ధర్మము నిలు పంగలయట్టి విష్ణునిం గత్మాక్యత్మం, దలఁతుఁ దురగవాహను మ్లేచ్ఛుం నెల్లం గీటడఁచు శుభ చారిత్రున్. శాంతి. 2.48,

**కలికి** దే. విశ.
మనోజ్ఞము; అందమైనది.
సీ పలుకుల ముద్దును గలికి క్రొక్క న్నుల తెలివును వలుద చన్నుల బెడంగు... గలుగు నగ్గిరికనుదలఁచి తలఁచి. ఆది. 3 27.

**కలికితనము** దే వి. (√కలికి)
దిట్టతనము; నేర్పు.
గీ. అ త్తెఱంగున రేఖయు నవ్విధంబు గరువచందంబు నమ్మెయి కలికి తనముః నట్టి చెన్నును సైరంధ్రి యందకాక, కలవె యొరులకు. విరా. 2.67.

**కలిగించు** దే. స. క్రి. (√కలుగు)
కలుగఁ జేయు.
1. చేకూర్చు, ఒనరించు.
ఉ. క్రూరత కోర్చి యించుకయు రో యక పైకొని యెల్ల భంగులన్, వైరు లఁజంపి భూప్రజకు వర్ధనముం గలిగించి. భీష్మ. 3.309,

వ. నీను విన్నపంబు సేయు తెఱంగుగా నంతస్సాన్నిధ్యం గలిగించుకొని. విరా. 1.87.

2. ఉండఁజేయు, నిలుపు.
(దుర్యోధనుఁడు శల్యునితో) వ... మదీయ జీవితంబును రాజ్యంబును భవదధీనంబులు వానిం గలిగింపను జయంబును సుఖంబును గావింపను నీవ యొదయండవు. కర్ణ. 1.294.

3. ఆరోపించు, లేనిది యున్నట్లు కల్పించు.
కం. ఏపాసమేని లేనిది కాపురుషత నాకనిమీఁదఁ గలిగించిన న,ప్పాపము సేసినవాఁడగు, నాపొలువ యనంగ విందుమార్యులచేతన్. శాంతి. 3.489

4. పుట్టించు, సృజించు.
వ. తలఁపుననవాసుదేవుఁడు గలిగింప నునిలుప నడపఁగా నోపుజగంబులు మరియుమ క్రీడార్థము, పలువోకలఁ బుచ్చుచుంటఁ బౌరవ నాథా. ఉద్యో. 2.316.

5. వ్యక్తపరచు.
సీ. ... జనియించి యాబ్రహ్మ సకల సృష్టి,కాది భూతములుగ వేదముల్ నాలుగు గలిగించె నపుడు శాంతి. 6.479.

6. ఉద్ధరించు.
చం. అవఁగఁగనీక శంతమని యన్వయముం గలిగించి శీవ. ఉద్యో. 1.378.

శ్లో. భవతా శంతనోర్వంశో నిమగ్నః పునరుద్ధృతః సం. భా. ఉద్యో. ౬0.9.

7. బ్రతికించు.

సీ. (చిత్రాంగద యులూపితో) పతికి నిమ్ము. తే జీవమాంద్రురఁ బెక్కులం ద్రఁజేసికొనుట, పురుషులకుఁ దప్పె భార్యలి త్తెరవు నందు, నడవరే యోర్చినీదు మనమునవింత, యెఱిగి కలిగింపు వరుపేయునేల తల్లి. అశ్వ. 4.69.

శ్లో. కింతు సర్వాపరా ధోయంయదితే ద్యథనంజయమ్. క్షమస్వ యాచమా నా వై జీవయస్వధనమ్ జయమ్. సం. భా. అశ్వ. 80 ౬.

**కలితనము** మిశ్ర. వి.

శూరత్వము, పరాక్రమము.

కం. అనిలజుని యశ్వములఁ గూల్చిన యప్పుడు శల్యునిం గలితనము మెర యం, దన యంపవెల్లిచే ముం, చెనకులు తమ్ముండు నీదు సేన దలంకెన్. శల్య 1.162.

ఆ. అరుల గుణములైన నగ్గింతు రెప్పుడు, గలయ బెరసినపుడు గలిత నంబు, మెరయుదురు మహాత్ము లెరుఁగడు తుది మొద, లెట్టి వారి నితఁడు బెట్టువలుకు విరా. 4 22౬., స్త్రీ. 1 16౬. కర్ణ. 1 22 మా. 28

2 సామర్థ్యము.

సీ. త్రైలోక్యకంటకు దశ ముఖు బంధు యు క్తఁబుగాఁ జ పిన కలిత నమ్ము. ద్రోణ. 2 201, శాంతి. 1.288.

**కలితము** సం. విశ (అ ఆ అ)

1. పొందబడినది

కం. జలనిధి హిమవద్భూధర, కలిత జనన కేశకౌతుక వ్యక్తాన్య, క్త లలిత సౌందర్య స్ఫుర, దలఘుతను శ్రీ సనాథ హరిహరనాథా. విరా. 1.40

ఆ సూతు శవముతోడ నేతెంచు నెరపులు, దవ్వు దవ్వుల న యుద గ్రరూప కలితుఁడైన భీముఁ గనుఁ గొని నడవక నిలచి రంతనంతఁ గలఁ గబాఱి విరా 8,26, శాం. 2. 2 6.

2. సంపన్నము. (వస్త్ర వస్తుధనా దులతో) కూడినది

వ. ..... ... పాండవాగ్రజుండున్న యునికిన సన్న్యాసి రూపం బలవడి ధాతుపట దండ కమండలు కలిత మూర్తి యయ్యె. విరా. 1.184.

8. కూర్పఁబడినది.

చం. అనుటయు ఫాలభాగ కలితాంజలి యై యతఁడట్ల చేయువాఁ, డనని. విరా. 8. 125

4. కల్పింపఁబడినది గ్రహింపఁబడి నది

కం ద్విజుండఁ గురువిషయజాతుఁడ, సుజనప్రియుడైన ధర్మసుతు సఖుఁ డఁ బరి, వ్రజనాశ్రమ కలితుండ మ, నుజవల్లభ యోగ్య బహు వినోద క రుండన్. విరా. 1 195.

**కలిపికొను** దే. స. క్రి

1. కూడఁగట్టుకొను

వ...... పెద్దవాఁడగు ఖనినేత్రుం
దధికబల శౌర్యుండును నకార్య
పరుండునునై సోదరులం గలిపికొని
నడవక పదునలువురం జెఱచి
సామ్రాజ్యంబుఁ గైకొని యుండి.
అశ్వ. 1.17.

2 చేర్చుకొను, దగ్గఱకుదీయు

వ... ...ధర్మంబులు దేశపడ నను
గ్రహించుచుం బుయిలోట వాసి
నన్నుంగలిసికొని కృపకు భాజనం
బుగాఁ జేయుటం జేసి కొంకక యింక
న నవగెదను. అను. 3 2.

**కలిమి | కల్మి** దే. వి (√కలుగు)

1. కలుగుట, ఉండుట

కం. మృతుఁడయి క్రమ్మఱ సంజీ,
వితుఁడయ్యె నితండు కరము విస్మయ
మిదియూ, నుత యిట్టి మహిమ కలిమికిఁ
గలిమెయ్యది యాసతిమ్ము తాపజి
మనస్ అర 4.193.

కం ఇసిఁయడిగిన వైశంపా, యనుఁ
డమ్మను జేర్చ చంద్రుసధి తౌత్సు
క్యంం, బునకలిమికిఁ దనహృదయం,
బున గాధాదరము భరితముగ నిల్చె
యెన్. విరా 1 45;

కం. ఒలసి మనోవాక్కాయం,
బుల గ్రీహాభావ ... భూతసుల
యెడం, గలిమి విను శీలమది మే
లొం... ...మను దాన నుల్లమూన్పు
ము పుత్రా. శాంతి. 3.147.

ఉ. ... మ,త్పాద నిరంతరస్మరణ
తత్పర భావము కల్మి నాత్మ స,మ్మో
దముఁ బొంద. విరా. 1.15.

2. సంపద, ఐశ్వర్యము, సిరి.

ఉ. కలిమికి భోగము కదా, ఫలమని
తను మెఱసి బయలుపడఁ జెల్లగ విచ్చ
లవిడి భోగింపక వే,ఢ్కులు సలుపఁగ
వలయు భటుఁ దడంకువతోడన్.
విరా 1.140.

కం. కలిమియ చుట్టలఁ జేర్చుం,
కలిమియ చెలులను ఘటించుఁ గలి
మియ శౌర్యోజ్జ్వలుఁ దనిపించుం
గలిమియ, పలువురు సద్బుద్ధి యనఁగఁ
బరఁగం జేయున్. శాంతి. 1.51.

కం. వెరవును లావును గలిగిన, పురు
షులు తేరెట్లులోకమున నెవ్వరికిన్, సిరి
శాశ్వతంబె యని వగఁ బొరయఁడు
ధీరుండు కలిమి పోకకునదిపా. శాంతి.
3.31.

3. జీవించి యుండుట. బ్రదికి
యుండుట.

(పౌలోమి నహుషునితో)

ఉ. అల్లన యింతి యిట్లనియె నారసి
వాసవు కల్మిలేమియుం, దెల్లముగా
నెఱింగికొని తేఁకువ లేకట వచ్చు
టొప్పునా యుల్లము శంకితం బగుచు
నుండఁగ వేగిరపాటు మేలె నీ, వెల్ల
నెఱుంగు దిప్పుడెడ యిచ్చుట యుక్త
మునాకుఁజూడఁగన్. ఉద్యో 1.165.

**కలియు** దే. అ. క్రి. కలయు.

చేరు. ఒకటిగానగు.

ఆ. అర్జునుండు వనమృగావలిఁ
గలిసి యి,ట్లున్న జూచియును. అర.
2.215.

**కలియుగము** సం. వి. అ. న.

నాల్గవ యుగము కృతత్రేతాద్వాపర
కలియుగంబులనియుగంబులు నాలుగు

(కలియుగ పరిమితి 432000 సంవత్స రములు. నాల్గు యుగములలో కలి యుగమే పెద్దది ఇప్పుడు కలియుగ మున 5079 సంవత్సరములు గడచి 5080 వ సంవత్సరము గడచు చున్నది. అందు శాలివాహన శకము 1900 సంవత్సరాలు గడచి 1901 గడచుచున్నది. హూణ శకము 1979 వ సంవత్సరము సెప్టెంబరు 30వ తేది శుక్రవారము.)

ఇందు పాలకులు ధర్మమును దప్పి ప్రవర్తింతురు. వర్ణాశ్రమ మార్గములు తాఱుమాఱగును. శాంతి. 1.292. చూ. యుగము.

**కలు**[1] వై వి. (సం. కల్యా. ప్రా.కల్లాక్ కళ్. కళ్ళు).

ఇదిఇలు శబ్దమునకువలె హల్లుపరమగు నపుడు వైకల్పికముగా కల్ అను రూపము నొందును).

మద్యము; సుర

కం. జీవిత సంశయ వేళ, భూవర యొండన్న పానములు దొరక మిఁ గల్ ద్రావినఁ గల్లగు తెఱఁగక, త్రావిన నద్దురిత మధిక ధర్మమునఁ జెరున్. శాంతి. 1. 297.

కం. (కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి) కం. పలువురకుఁ బుట్టి నిచ్చలుఁ, గలుద్రావుచుఁ బెరిఁగి యెట్లుగఱతురు శీలం,బులు నుచితములగు భాషణ, ములు నీవిమ్మాటలుడిగి పొదపొద మని కిన్. కర్ణ. 2.48.

**కలు**[2] దే వి. (ఇది ఇలు శబ్దమువంటిది చూ. కలు[1])

శిల, ఱాయి. చూ. కలుకట్ట

**కలుకట్టు** దే. వి.

ఱాతి కట్ట,

వ. అల్లనల్లన తెఱపియిచ్చి యవు లవులం జను నంధకారంబు దూరం బులయందును లేకునికివలనం గడళ్ళ పృశించి నెరసి విరిసినం బోలుచు కలుకట్టులుంబోని దిక్తటంబులును. విరా. 2.240.

**కలుగు** } దే. అ. క్రి. (దీనికి 'కల', 'లే' అను రూపములగును)
**కల్గు**

1. ఉండు, నిలుచు.

ఆ. ఏను గలుగ వెఱువనేటికి సేనఁబఁ గాతునీవు మెచ్చఁ గౌరవేంద్ర ఉద్యో. 4.203. విరా. 5 114.

వ. ... పలుదెసల నుండి వచ్చి కూడిన వాహినులు మూఁడ క్షౌహిణుల కుఁ గలిగె. ఉద్యో. 1.225. (కలిగె = చాలియున్నవి)

కం. సూపాధ్యక్షుఁడు గలిగిన, నా పురుషునితోడ సఖ్యమగు నట్లుగ నే, నేపాటనైన నడవఁగ, నోపుదు. విరా, 1.79.

(పరీక్షిజ్జననము) వ. ఇట్లు పుండరీకాక్షుండు పాండవ సంతానంబు కలిగించె. అశ్వ. 3.201. (కలిగించెన్ = నిలిపెను)

2. చాలు, ఓపు, సమర్థమగు.

కం. దుర్యోధను నిఁటుం డగు, కార్యమునకు ఖడ్గమునకు గల వాఁడై చాతుర్యంబు మెఱయు కర్ణుని

యార్యత్వము నెల్లుచున్నయదియే నెమ్మిన్. ఉద్యో. 1.281.

చం విరటుఁడు నూచుచుండనినువేవు ర ముందటనట్లు ద్రోవ న్నా,కర్ణరుఁ డును గాదు గూడదనఁ గల్గెనెః విరా. 3.257.

3. సంభవించు, లభించు, ప్రాప్తించు, దొరకు.

తే. ధర్మదేవత నీదు సత్కర్మ మునకు, మెచ్చియెంతయుఁ బ్రీతిమై నిచ్చినట్టి, వరము గలుగంగ మన మేమి వర్తనమున, నెచటనున్నను నొరులకు నెఱుఁగనగునె విరా,1.61

తె. ధరణిఁ బొగడిత యెందాకఁ బరఁగునంత, కాలమును బుణ్య లోకంబుగల్గు నంద్రు. కర్ణ. 2.20.

తే. పూరున్నప కులభూషణ పూత చరిత, నీవు భక్తి గలుగుము గోవు లందు అను 8.87.

గా. కానంగాని శరీరముంగల మహో గ్రగ్రాహమున్. ఆది. 8.258.

**కలుచ** వై. వి (సం. కలుషమ్, ప్రా. కలుస)

1. దోషము.

కం. కలుషం దోషమి యనవసఁ గలుగునె యంతటనెయమృత కరు నకు నాశం, బలము పరవస్తువున కుం,గలదె యభావంబు మనసుగాన ని కలుచన్. శాంతి. 4 198.

చం. అకట నితాంత లోభమున నావ లఁ బాటిలు కీడుగానఁ జా,లక ధృత రాష్ట్ర సూనులు కులక్షయ మయ్యెడు దాని కోరి పో,రికిఁ దెగి వచ్చిరకక్క లుచ రెండు నెఱింగెదు నీవునేను దీ,నికిఁ జొరనేల వీరినిటు నిర్దయుఁ జంపిన నేమియయ్యెడున్. భీష్మ. 1.186.

కులక్షయ కృతం దోషం మిత్రద్రోహేచ పాతకమ్. (మూలము)

తే. తొంటి చవిగని యిప్పుడుఁ దోఁచి పాండు. సుతులు రాజ్యంబు సేయంగ జూచు కలుచ, నాకు నీఁదీఋనేయింక నాఁటి చూఱ లెక్కడివి ద్రోణ భీష్మ లీదికుక్క సుమ్ము. ఉద్యో. 3.362. శాంతి. 6.554.

2. నెపము, వంక.

మ శ్రుతి వాక్యంబులు కర్మనిష్ఠవిను తించున్ నిష్క్రియత్వంబు సద్గతి గావించుట యూఁది చెప్పునిటు చిత్త ప్రక్రియల్ రెండు చో,దితముల్ వానిని వింటిమన్న కలుచన్ దీపించునే తత్వ సం,గత బోధంబు సుకర్మతం గలుగు నాకం బాత్ర వీరవ్రతా. శాంతి. 1.318.

**కలుపు** దే. స. క్రి. (√ కలియు)

చేర్చు.

కం. నా కొలఁది యిప్పు డెఱిఁగితి, నీ కరుణాలోకనంబు నిగిడించి శర, ణ్యా కావున నన్నుమనుడం, గాకు లలోఁ గలుపఁదగవుగాదే నీకున్ కర్ణ 2 77.

ఆ. పదయరాని యాయు వొదలికిఁ గలిగినఁ, బాపకృతుల దాఁటఁ బదట గలుప, నగునె పుణ్యవిధి సమాచరణ

ముల్గై, సేసవలయుఁగాక చెలువు
మిగుల. శాంతి 5.482.

వి.

పొందిక, కలసియుండుట.

ఆ. అనుడు నకులుఁ, డిట్టులను దేవత
మ తమ నేర్పు పనుల వెంట నెగడి
బ్రదుకి, వలయుఁగాక నగరఁదలము
దప్పింప మెలఁ, కువల కలుపు లియ్య
కొమ్మ డగునె. విరా. 1.262.

**కలుఁవడగ** దే. వి.

కలువడము.

వ. అన్నరనాథుండు నడచి నానగ
రంబును బ్రవేశించె నంతకుమున్న
యందలి జనంబులు గలువడఁ గలను
కోటిజంబులను ... బ్రాలంబ మాలిక
లను గొప్ప మిగుల నప్పురం బలం
కరించి. శాంతి. 1.254.

**కలుకడము** వి. (కలువ+వడము)

కలువడఁగ ఉత్సవాదులందు ధ్వజ
స్తంభములోనగు వానికి వ్రేలగట్టెడు
కలువ పూదండ.

కం. కలువడములు మణితోరణ,
ములుఁ ద్దికి క్రముక కాంచన మోచా
స్తంభంబులు నాటిరి కుంకుమమునఁ,
గలయ నలికి ముగ్గులిడిరి కర్పూర
మునన్. విరా. 6.132.

**కలుషత** సం. వి. ఆ (స్త్రీ)

కలుషత్వము, మాలిన్యము

కం. విను మానస ప్రసన్నతఁ దనుఁ
గను వడమున కలుషతం గానఁడు.
శాంతి. 4.155.

**కలుషము** సం. విశే. (అ. ఆ. అ)

1. చెడినది, భంగపడినది.

ఉ. పాతకియై సుయోధనుఁడు పాండు
తనూజులు సల్పుచున్న య,జ్ఞాత విధి
వ్రతంబు గలుషంబుగఁ జేయఁదలంచి
పంచినన్. విరా. 8.72.

2. మలినము, వ్యాకులత చెందినది.
(దుర్యోధనుం జూచి శకుని)

ఆ ఇన్ని దినములయ్యె నేటికినాలోఁడ,
నిభపు రేశపలుక విట్టుకేల,నీముఖంబు
దీర్ఘ నిశ్వాస ధూమ సంహతులఁ
జేసి కలుషమయిన యదియు. సభా.
2.92., శాంతి. 6.149.

3. కోపము గలది.

ఉ. వారలు పూనినట్లు వనవాసము
సల్పిరి వీరులేచి త,మ్మారయగా
బయల్పడని యట్లుగ నుండెడు వత్స
రంబునుం జేరువ చేరుపల్ గడచెఁ
జిత్తములుం గలుషంబు లమ్మహా.
వీరుల కీనృపాలునెడ వీరికి నూరక
యున్కి కర్జమే. విరా. 3.107.

4. గర్హితము, నిందితము

క. కుంతికినంతవెఱవమీ, కంతవెఱవ
దైవమునకు నంత వెఱవన,త్యంతకలు
షాత్మ విరటుని, కాంతకు నేవెఱతుఁ
బనులు గావించునెడన్.విరా 2.175.

**కలుషించు** సం. అ క్రి

1. కలఁగబాఱు, కలతనొందు

సీ. వెఱవక ననుఁ జూచె వీఁడనియెదఁ
గలుషించిన నొండొండ చెమట
వొదమ విరా. 2.33.

2. కోపగించు.

వ. అని తన యభిలాషంబు దేట
పడఁ బలికిన నబ్బోటి కలుషించియు

దుర్వారంబైన పరిభవ వికారంబు దోఁపకుండఁ దన్నుఁదాన యుపశమించుకొని. విరా. 2.48.

చ. అని పలుకంగ గౌతమమహాముని యచ్చటనుండి యంతయున్, వినికలుషించి యేల యిటు పీఁకను నోరఁఱుఁవంగఁ బ్రేలెదు. ఆర. 4. 192.

**కలుషితము** సం. విణ. (అ. ఆ. ఆ).

1. కలఁగఁ బాఱినది. చెడినది' వికారము నొందినది.

తే. పరశురాముఁడు, భృగుఁడును బలియు లోను, గాఁగ మహనీయ పురుషులు గర్మసూక్ష్మభంగిఁగలుషితదైవ ప్రభావితాత్ములైరి కర్మంబుదైవంబు నలఁతువెట్లు. అను. 1.140

వ. కౌంతేయులచేత బంధమోక్షితుండై దుర్యోధనుండు రాహుకబళన కలుషితుండైన రోహిణీపతియునుం బోలె విషాదవర్ణుండయి. ఆర. 6.5.

2. కుపితము, కోపగించినది.

క. పట్టువడిన సుగ్రీవునిఁ గట్టెదురం గాంచి యెయ్యికలుషితమతియై దట్టుడు లక్ష్మణుఁ డసురన్, బిట్టేసెం బిడుగు బోని పృథుబాణమునన్. ఆర.7.102

క. మారుతాత్మజుండు కలుషితాత్ముండగుచు నెజ్జకువచ్చె. విరా. 2.235.

**కల్కి** సం. వి. న్. ఇ. పుం.

విష్ణుదేవుని పదియవ యవతారము. శాంతి. 2.48.

కలియుగాంతమందు శంబళ గ్రామమున విష్ణుయశుండను పేర విష్ణుండు కలాంశ్యాత్మకుఁడయి జనియించును. సంస్మరణమాత్రన వేద శాస్త్రంబుల నధిగమించును; సార్వభౌముడగును. బ్రాహ్మణానీక సహితుఁడై మ్లేచ్ఛులను మడియించి ధర్మము నిలిపి వాజిమేధము చేయును. వార్ధకమున తపోవనమునందు వసించును. బ్రాహ్మణాది వర్ణములు తమతమ ధర్మములను సక్రమముగా నిర్వర్తింతురు. దాననచేసి కృతయుగము ప్రాప్తమగును. అను. 4. 308 మొ. 312 వఱకు.

**కల్కితనము** దే. వి.

సొంపు.

సీ. తెలుపును గప్పును వెలయంగ మెఱుఁగెక్కు తారకంబులఁ గల్కితనము దొడర. విరా. 1. 245.

**కల్గు** దే. అ. క్రి.

చూ. కలుగు.

**కల్పకము** సం వి. అ. పుం.

కల్పవృక్షము.

చ...సురేంద్రకల్పకం, బు గరము లీలఁదెచ్చె. ఉద్యో. 2 310.

**కల్పన** సం. వి. ఆ. స్త్రీ.

1. చేఁత, చేయుట.

మ. ప్రియ మడిఁఱము నాకు నీ దెస మదిన్ భీతిప్రదోద్వేగసం, శయముల్ సేరఁగ నీను నీకు ఘనరక్షాకల్పనాబుద్ధి నిశ్చయసంపాదని నాదు దృష్టినిను నశ్వవ్రాతముఁజోఁక గాలి యురానీను దృ...రింపు రిపు దోర్లీలాసముల్లాసమున్. విరా. 4.157.

2. విధానము, విధి.

కం. నావుడు మీలోపలనొక, గో వైనను మోహవశతఁగూరుటయు మఖం బా వేళఁ బరిసమాప్తము, గావలయు వినుండు సమయకల్పన దెలియన్. అను 3 ౬ 3.,

క. తమతమ సారములకుఁ దగఁ, గమలాక్షి చేయు దానకల్పనల విశేషము నొక్కరూపయగు. అను. 5. 210.

3. నెఱవేర్చుట, నిర్వహించుట.

క. వారలు లింగాధిష్ఠా, నారూఢుంగా నొనర్చి యర్చించిరి. భవ్యారాధన పరులై మును, గౌరీపతి నతుల నియమకల్పన వెలయన్. ద్రోణ. 5. 417.

4. సాధనము.

క. శమనిరతియు నాత్మజ్ఞానముఁ జువ్వే బుద్ధలక్షణంబులు పర్యాప్తము లవి రెండు నరయ మోక్షము సాధించుటకు వేఱ కల్పనలేలా. శాంతి. 5.177.

5. అలంకరణము, అలంకరించుట.

వ.... సూతనందనుండు దన సూతు నాలోకించి తగురథంబునకుం గల్పన మొనర్చుమని సత్వరంబుగాఁ బనిచిన, కర్ణ. 1.317.

6. ఎక్కుటకై ఏనుగు నాయితము చేయుట.

తే. ... అహహొచ్చి, తోగ్రకల్పనా భంగులు నల్లసిల్లఁ గరులు ధాత్రి తలఁబు గ్రక్కదల కదచె. శల్య. 1.103.

2. నిర్ణయము, ఏర్పాటు.

క. నావుడునల్లనగుచు, నద్దేవుఁడు గరుణించి మునుల దేవతలను సంభావింప భాగకల్పనఁ గావించిరి వారలా జగత్ప్రభువునకున్. శాంతి. 5.442.

**కల్పనము** సం. వి. అ న.

1. నిర్ణయము, ఏర్పాటు.

వ. తొడంగి యనుష్ఠాన ప్రపంచప్రవర్తను లగుచుండిరి గాని రుద్రుని మహానుభావం బెఱుంగమిం జేసి యయ్యాగమూర్తికి భాగకల్పనంబొనర్పరైరి. సౌప్తి. 2.120., శాంతి 5 488.

2. కూర్చుట, కల్గించుట.

కం అనఘీయానుండితఁడనఁ, జను ఋత్విజు నట్లచూచె సంరక్షాకల్పన హీనుఁడై నన్నృపుఁడని, మనువుపలికెఁ గాదె బుద్ధిమంతులు మెచ్చన్. శాంతి. 2 192.

3. కల్పించుట, నిర్మించుట.

సీ. అబలదేవ మురాంతక మహీపుల కతివిభవంబైన యానకల్పతేనంబు నాకల్పరచనంబు నడవినరుడు, చందనాగురుమయచితా సంవిధాన, మాచరించి. మౌస, 204.

4. ఆజ్ఞ, శాసనము.

చం. ...నిఖిల కర్మయోగ సవిశేషత గల్గుటయుం దదీయకల్పనమ తదాజ్ఞకుం దొలఁగఁబాడియె శోకము గారణంబుగన్. శాంతి. 1 79.

తే. సకలభూతంబులకును శాసకుండు గండు, గాదె యొక్కరు డాతని కల్పనమునఁ బ్రాప్తమైనరి నీళ్లలు పల్ల

మునకు, వచ్చుక్రియఁ దానవచ్చు
గీర్వాణముఖ్య. శాంతి. 4.413.

5. సృష్టి.

సీ. శేషభూతములకు జీవనముగ,
నోషధికల్పన మొనరించు. శాంతి. 6.82.

6. అలంకరించుకొనుట.

వ...తత్తుల్యాకల్పనంబున ఋత్విగ్జన
సమాజంబునుం దేజరిల్లె. అశ్వ. 4.2

**కల్పము** సం. విణ. (అ. ఆ. అ)

1. ఉచితము, తగినది. (పదార్థము)

క. లోకమునఁ గలుగు భూసుర,లోక
మునకు నెల్ల గోవులుం బసిండియు నా,
నాకల్పంబులు బంధుల, కై కోటివిధ
ముల నిచ్చె నతులితభక్తిన్.
శాంతి 1.384.

2. ఈషదసమాప్తిని సూచించును
(ఇది యథార్థమున ప్రత్యయము)

తే. అతిరథుండు యుధిష్ఠిరుండగ్ని
కల్పుఁడావహంబున (అగ్నికల్పుడు
=కొంచెము తక్కువగా అగ్నితో
సమానుడు; అగ్నికిఁగల పచన శక్తి
మాత్రము లేదు.)

సీ. అశనికల్పములివి యర్జును బాణ
ముల్. భీష్మ. 3. 406.

వ. తత్సంతతులెల్లను దత్కల్పులై
శాం. 2. 213.

వి. అ. పుం.

కల్పవృక్షము.

తే. కల్పలతానిచయములుపుష్ప, వృష్టి
వెల్లుగఁ గురిసిన విధము దోఁచె.
శాంతి. 1. 355.

తే. మందార కల్పులతలు విరులు
గమియు. విరా. 5. 392.

(కల్పలత=కల్పవృక్షము యొక్క
కొమ్మ.

2. బ్రహ్మదినమున ఇర్వదవభాగము.
పది కల్పములు బ్రహ్మకు పగలు
అగును. అంతియేకాలము రాత్రి
యగును బ్రహ్మయొక్క దివా భాగ
మున జగత్తుచేష్టావంతమై యుండును
రాత్రిబాగమున నిశ్చేష్టమై యుండును)

సీ. విను కల్పములు పది దినమున
కంతియ రజనికాలంబు సర్గంబుపగలు
సేయు రే ప్రళయంబు నెల్లింఁచు
శాంతి 6.82.

మాలిని. గణనరహితలీలా. కల్ప
నిత్యాభిరామా. శల్య. 1. 405.

ప్రళయమునఁబరమాత్ముండుప్రకృతిఁ
బొంది, యఖిలమును జేయించు
కల్పాదియందు శాంతి. 4. 265.

3. వేదాంగములలో నొకటి. ఇది
అశ్వలాయనాపస్తంబ బోధాయన
కాత్యాయనాది సూత్రరూపముగా
నుండును. వేదాంగములు ఆఱు;
1. శిక్ష 2. కల్పము 3. వ్యాకరణము
4. నిరుక్తము. 5. ఛందస్సు
6. జ్యోతిషము. వైదిక కర్మలను
దెల్పునది కల్పము.

గీ వినుము ఋగ్వేదాది వేదముల్
నాలుగుఁ గల్పాదులైన యంగంబు
లాఱు శాంతి 3. 119.

4. శాస్త్రము వైదిక క్రియలను దెలుపు
గ్రంథము. ఋషులు చేసిన చట్ట
ములుగల వేద మంత్రభాగము.

తే. మాతృపితృ హీనయైనను భ్రాతృ
రహిత భావమొందిన నబ్జాల పరిణ
యార్థ, వరణమున కర్హ గాదనికురుకు
లాగ్రగణ్య చెపుదురు పరిణయ కల్ప
విదులు అను. 2. 227.
5. ప్రక్రియ, నిర్వహణము.
కం. కపిలగోప్రదానంబు గోదాన
కల్పంబునకంతకు నధికంబు. అను.2
25.

**కల్పలత** సం. వి. ఆ. స్త్రీ.
కల్పవృక్షముయొక్క కొమ్మ.
సమేశాఖాలతే— అమరము.
తే. ఒండొరుల దోయిళులు నిమ
పొందఁజేయు నక్షత్రప్రకరంబులన్యో
న్యమస్త్ర, కమలఁబోసిరిమందారకల్ప
లతలు, విరులు గమియు నొండొం
టిపైఁగురియునట్లు. విరా. 5.387.
తే. కల్పలతానిచయములుపుష్ప వృష్టి
వెల్లుగఁ గురిసిన విధముదోచె శాం. తి.
1.655.

**కల్పవృక్షము** సం. వి. అ. పుం.
దేవవృక్షవిశేషము.(ఇదిఅయిదుతీరులు
1. మందారము. 2. పారిజాతము.
3. సంతానము. 4. కల్పవృక్షము.
5. హరిచందనము)
తే. దేవదుందుభి వ్రాతంబు దివిరెఁ
గల్పవృక్ష పుష్పధారామయ వృష్టి
కురిసె. ఉద్యో. 3.406.
ఇట్లే కల్పతరువు. కర్ణ. 2. 188
కల్పకతరువు. విరా. 2. 208 కల్ప
భూజము. ద్రోణ. 5. 225.
ఇది వాంఛిత ఫలములను కల్పించు
వృక్షము)

**కల్పాంతము** సం వి.అ పుం. (కల్ప+
అంతము)
ప్రళయము, బ్రహ్మకు రాత్రికాలము.
వ. భీమసేనుండు ...... కల్పాంత
గృహాంత జిహ్వాశ్రీలంబగు కరవాలం
బును బుచ్చుకొని. భీష్మ. 2. 69.

**కల్పించు** సం. నం. స. క్రి.
సృజించు.
వ....పరమేష్ఠియన్నీరజాక్షి నిరీక్షించి
సీ నినుఁ బ్రజాసంహారమునకు నై
కల్పించి, నాఁడుగావున నీమనంబుఁ
బొడము విచారం బుడిగింపుము.
ద్రో. 2. 169.
క. కృష్ణుఁడు ప్రభవిష్ణుండగు విష్ణుం
డనిలాగ్నితోయ వియదిలలఁగ్రియా,ని
ష్ఠాతత్త్వ వినోదన తృష్ణంగల్పించెఁద
నదుదివ్యవిభూతిన్. శాంతి 4.204.
2. కలిగించు, పుట్టించు.
క. తనకులము వీతహవ్యుని, తన
యులచేఁద్రుంపఁబడుట దగ నెఱిఁగిం
పన్, వినియతఁడోడకు నీ కొక తన
యునిఁ కల్పింతురిపు విదారనిపుణున్.
వ. అని పుత్రకామేష్టి సేసిన ప్రభ
వించిన పుత్రుండప్పుడ పదమూ
డేండ్ల ప్రాయంబువాఁడయ్యె అను.
1. 121., 122.
సీ. చంచరీకావళి ఝంకృతుల్
గల్పించు కిర్ణఘనకం ఝశాకలన
ములును. కల్యా 1. 102.
3. (వ్యూహము) పన్ను, ఏర్పఱచు.
వ. అయ్యుధిష్ఠిరుండు మనమొనలం

గనుంగొని వజ్రవ్యూహంబు గల్పింపు
మని సేనాపతిం బనుప, భీష్మ. 3.10.

4. కూర్చు, విధించు.

శా. దక్షుండై తిటుబ్రహ్మశక్తి నభవ
ద్వ్యాహావిలాసంబమి, త్రక్షోభం బొన
రించెనే యనుడు నాతండిట్లు నీవంటి
బ్రహ్మక్షత్రంబులకేక యోనిజననంబ
ద్వైధ గల్పించె. శాంతి. 2. 313.

4. నిశ్చయించు, నిర్ణయించు.

(యుధిష్ఠిరుఁడు) వ... కరణీయంబు
లగు నధికారంబుల నెల్లను గల్పించి
వారల మీఁదనవెట్టి. శాంతి. 1.378.

6. నిర్మించు.

క. చేలిపందిరులును సత్త్రంబులుఁ
బెట్టించెను తటాకములు దేవగృహ
ములు కల్పించెను బంధుజనులకు
సుగతియగుటకై వినుతభంగి నృపా.
శాంతి. 1. 383.

2. భావించు, గ్రహించు, స్వీకరించు.

వ. సగరుండు పుత్రశోకంబుడిగి
యశ్వమేధంబు సేసి సముద్రుం దనకు
బుత్రుఁగాగల్పించిన నది మొదలు
సముద్రంబు సాగరంబు నాఁబరఁగె.
అర. 3.21.

**కల్పితము** సం. విణ (అ. ఆ అ)

1. చేయఁబడినది, కావింపఁబడినది.

శా యానప్రక్రమ సూచకంబులగు
తూర్యంబుల్ దిగాపాదనధ్వాన స్వైర
విహార కల్పిత సముద్ర క్షోభముల్గా.
విరా. 3. 142.

2. కూర్పఁబడినది.

ఉ. కల్పితదృఢచతురంగా, కల్పం బై
గండుమిగిలి యాదవ బలమా, కల్పో
జ్జ్వలతఁగొలువనవి, కల్పుఁడు కృత
వర్మ సనియె గాఢస్ఫూర్తిన్.
భీష్మ. 1.90., అను. 1.179.

3. సిద్ధపఱుపఁబడినది.

వ...ఆసందునఁగల్పిత స్యందనుండై
యా సూతనందనుం డప్పాండునందను
నుపై నురవడించిన. ద్రోణ.
4.215.

4. సృజింపఁబడినది.

తే. సత్యవతియను తన కన్య సంప్ర
మోద,మున బుచీకునకిచ్చె నమ్మౌని
సుకర్మ, నిరతి సంతాన వాంఛమైఁ
జరయుగంబు తనకు కూతురుకై
కల్పితముగఁ జేసి. శాంతి. 2.68,

ఆ...అతఁడు బ్రహ్మాహ్వానైకతిరయంబు
నఁబాటి, భూత తతులునన్నుఁ బొందువ
మంద నాఁ గవల,యు వాని కాహార
ములుగ గల్పి,, తములు సేయవల
యుఁదగ మహాత్మ. సౌప్తి. 2 113;

5. అర్పింపఁబడినది.

కం. శరనిధి పరివృత విశ్వం, భరఁ
గల భూపతులు పాండుపతికృతము
నఁగింకరులై ప్రతి సమకల్పిత, కరు
లైరది మొదలు గాఁగఁగౌరవ్యులకున్.
ఆది. 5.40.

**కల్మషత్వము** సం. వి. ఆ. న.

1. పాపము.

(సవ్యసాచి ధర్మజునితో)
సీ, ... అవగత కల్మషత్వంబును
గౌరవంబు ...
ఆ కలిగి జనుల నేలఁగాని యెన్నం
డును, నొరులఁ గొల్చి తిరుగ వెరవు

లేని యట్టి నీవు విరటు నెట్టి చందం
బున, ననుచరించువాఁడ వధిపచెపు
మ. విరా. 1.67.

2 కాలుష్యము, మాలిన్యము.

ఉ. అమ్మెయిఁ బాపముల్ వాలియు
నంతకు దుఃఖము లంది కీట జన్మ
మ్ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ
బొంది మృగత్వ మానుష,త్వమ్ముల
నొలిఁ బొందుదురు వారినుమెంతయు
గ్రాఁగి కల్మషత్వమ్ము దొఱంగు
మాడ్కినవతామరసప్రతిమానలోచనా
అను. 5.172.

**కల్మషము** సం. వి. అ. పుం, న.
పాపము.

వ. (ఇంద్రుఁడు) తన దుష్కర్మంబు
ప్రకటంబగుటకు రోసి యొక్క
విషమ వ్రతంబాచరించి సముద్రతరు
ధరణీ స్త్రీజనంబుల యందు బ్రహ్మ
హత్య విభాగించి పెట్టి నిజకల్మషం
బు బాపికొని మునిగణ సేవితుం
డయి ఉద్యో 1.120.

ఆ. అగమోక్త కర్మమాచరింపమి
యు ని,షిద్ధమైన దానిఁజేయుటయును
బ్రాజ్ఞ జనులు ధరణిపాలవరేణ్య
చెప్పుదురు పాపములుగ బోధ్యతతికి.
శాంతి. 1. 291

వ. ఇది కల్మష సామాన్య నిర్దేశంబు.
శాంతి. 1.291: 292; శాంతి.
5,:66.

2 దోషము.

వ. ... పాండవులు గల్మషాయత్త
చిత్తులుగామియ మీరు నెఱిలెమియు
విచారింపుము. శల్య. 2.369.

ఉ. ... భవ,ద్భావము కల్మషంబు
దెగఁ జూచి శుచిత్వముఁ బొందు.
శాంతి. 1.221; శాంతి. 1,105.

**కల్మాషపాదుఁడు** సం. వి అ. పుం.

కల్మాషపాదుఁడు ఇక్ష్వాకుకుల సంభ
వుఁడు. ఈతని తొలిపేరు సౌదాసుఁడు.
ఒక్కనాఁడు కల్మాషపాదుఁడు వేట
పోయి యడవులం దిరుగుటవే శ్రమ
నొంది విశ్రమార్థము వసిష్ఠాశ్రమము
నకు వచ్చుచుండెను. ఆ సమయమున
వసిష్ఠ జ్యేష్ఠపుత్రుఁడు అధికతపశ్శక్తి
యుక్తుఁడు శక్తియనువాఁడు దారిలో
నెదురయ్యెను. కల్మాషపాదుఁడు
రాజాభిమానంబున నమ్మహాముని
మెచ్చక దాది తొలఁగి పొమ్మనెను.
ఋషిసత్తముఁడెదురైనచోఁ దానెంత
వాఁడైనను రాజే తొలంగవలయును
గాన నేనుతొలఁగవలసిన పనిలేదనెను
అందులకు రాజు కోపోద్రిక్తుఁడై
కశకోలతో నా మునిని గొట్టెను. శక్తి
యతనిం. జూచి నీవు రాక్షసుంబోలె
నకారణంబ నాకు నికారంబు చేసితివి
గావున రాక్షసుండవయి మనుష్య
మాంసభోజి వగుమని శపించెను.
కల్మాషపాదుఁ డమ్మహామునిని వసిష్ఠ
పుత్రునిగా నెఱింగి శాపమోక్షణంబు
ప్రసాదింపవలయునని ప్రార్థించు నెడ
నిచ్చోటికి విశ్వామిత్రుఁడు వచ్చి
వారలు తన్నెఱుంగకుండ అంతర్హి
తుఁడై కల్మాషపాదు నావేశింప
నొక్క రక్కసుని కింకరుండను
వానిని బంచెను. వాఁడు విశ్వామిత్రు
నాదేశంబునను శక్తి శాపంబునను

కల్మాషపాదుఁ నంతరాత్మ నాదేశించెను. విశ్వామిత్రుతు కల్మాషపాదునకు పురోహితత్వంబు వహింపఁ దలంచితన,పురోహితుడై నవసిష్ఠునితో వైరము వహించి యీ పనిచేసెను. కల్మాషపాదుఁడు దినమంతయు రాక్షసావిష్టుఁడై యుండఁడు. అపరాహ్ణకాలమున నిశీథ సమయమున నుండును. మిగిలిన కాలమున రాజకార్యములు సక్రమముగ నిర్వహించుచుండెను, ఈయన భార్య పేరు మదయంతి. ఒక్కనాఁడొక్క బ్రాహ్మణుఁడు క్షుధార్తుఁడై వచ్చి మాంసభోజనమడిగెను. రాజట్లే పెట్టెదనని అంతపురము చేరి మరచిపోయెను. అర్ధరాత్రమునకా విషయము జ్ఞప్తికివచ్చి బ్రాహ్మణునకు మాంసభోజనము పెట్టుమనిసూపకారు నాజ్ఞాపించెను అతఁడా సమయమున మాంసము లభ్యము కాదని చెప్ప రాక్షసావిష్టుఁడైన కల్మాషపాదుఁడు నరమాంసము వండిపెట్టుమనెను. విప్రుఁడు దివ్యదృష్టివలన దాని నెఱింగి కోపించి కల్మాషపాదుని మనుష్యాదుఁడవు గమ్మని శపించెను. కల్మాషపాదుఁడు తనకు తొలుత శాపమిచ్చిన శక్తిని, అతని సోదరులను విశ్వామిత్ర చోదితుఁడై చంపెను. ఒకనాఁడు కల్మాషపాదుఁడు వసిష్ఠాశ్రమమునకు రాఁగా అతనిని జూచి వసిష్ఠుని భార్య అదృశ్యంతి భయపడెను. వసిష్ఠుఁడు తన కమండలువులోని నుంచి జలమును కల్మాషపాదుని పైజల్లెను. కల్మాషపాదుఁడు శాపము తొలంగి యథాప్రకారము సౌదాసుఁడయ్యెను. చూ. ఉదంకుఁడు. చివరి అనుబంధము.

**కల్మాషము** సం. వి. అ. పుం.
హంసవర్ణముగల గుఱ్ఱము. చూ. మండూకము.
వ. ... తిత్తిరి కల్మాష మండూకాఖ్యమయూర హంస శుకసవర్ణంబులైన హయంబులు. సభా. 2.396.

**కల్మాషుఁడు** సం. వి. అ. పుం.
కద్రువ కొడుకు సర్పజాతివాఁడు. ఆది. 2.4.

**కల్మి** దే. వి. కలిమి.
చూ. కలిమి

**కల్యము** సం. విణ. (అ, ఆ. అ).
1. సమర్థము, నేర్పుగలది.
వ. ... రణంబు రాజులకుత్తమ ధర్మంబుకాదె యందులకు రణంబును సుగతి కరణ కల్యంబు. ఆశ్ర. 1.101.
కం. అంబుజనాభుని కొడుకీ, సాంబుఁడు గను యాదవ క్షయాపాదన కల్యంబగు ముసలము. మౌస. 9.
చం. ... శత్రు సైన్య మథనకల్యుఁడగు శల్యుండు. ఉద్యో. 2.146.
వి. అ. న.
ప్రత్యూషము, వేకువ.
వ. మఱునాఁడు కల్యంబునం గాలోచిత కృత్యంబు లాచరించి. శాంతి, 1. 247., శాంతి 2.166.

**కల్యాణము** సం. విణ. (అ. ఈ. అ.)
శుభ యుక్తము, శుభ కరము, మంగళకరము.

శా. ... వాహన పరిష్కారాంలకసం
భావ్య సంపత్కల్యాణునిఁ జేసి...
వైభవము దర్పంబున్ విజృంభింపఁ
గన్. విరా. 1.285.

కం. వినుతింపందగు రాజసూయ
మునఁ బృథ్వీదేవతా కోటి కెల్లను
సంతృప్తి యొనర్చి వారిదయఁ గల్యా
ణాత్మనై విరా, 3.217., సుభద్రా
కల్యాణంబు ఆది. 1.82.

**కల్యాణి** సం. విశ. (న్. నీ. న్).
కల్యాణము గలది. పుణ్యాత్మురాలు
తే. ఆపతివ్రత యట్లు యీ యాజ్ఞసేని
పరామ కల్యాణి ధర్మ సంభావనీయ.
ఆర. 7,279.

**కల్ల** దే. విశ.
1. కపటమైనది.
ఆ. అట్లు కల్ల భూవమాడి పాప. భాగ
లైన నీదు పట్టుల సుగతికి, ననుచు
వాఁడఁ దపము నతియమున. ఆర.
7.269.
2. మాయా కల్పితము.
ఆ. వినుమేను గల్ల సారెలుగొని.
కపట నెత్తమాడు కుశలతఁగా దొప్ప
నివారి నేపదఁచుట, ఘనబాహు
స్వైరకేళిఁగాని దురాత్మా. శల్య.
2.281.

**కల్లు**[1] వై.వి. (సం కల్యమ్, ప్రాకల్లం
క. కళ్ళు. కళె)
మద్యము, సుర.
ఉ. ఉత్పలగంధి నన్నుడుగు మొద్ద
నుబంపుము కల్లుదేర. విరా, 2.98.
సీ. కల్లు ద్రావిన పాతకంబది యగ్ని
వర్ణముగాఁగఁగాఁచి పానంబు సేయఁ,
గనుమూసియు బకంగ ననలంబు జొర
మహా స్థాన మాచరింపఁగఁ బాయు.
శాంతి. 1.307.

**కల్లు**[2] దే. వి. ఔ. ఆనా.
1. బాయి.
సీ. కుంతి భోజాధిపు కూఁతురు ....
పాండుమహాదేవి ... దప్పిఁ బొంది
కటికి ... ఆ నేలఁగండ్లు లొత్తనిద్ర
వోయినయది. (కండ్లు=బావులు;
కల్లు - బహు వచన రూపము) ఆది.
6.178.
2. (బండి) కన్ను, (బండి) చక్రము.
వ. పరశురామ దత్తంబయిన భార్గ
వాస్త్రంబను పేరిటి మహనీయ సాధ
నం బప్పుడు రాధేయునకుం బ్రతిభా
సింపకుండె; దాపటి కల్లు గ్రుంగినఁ
దేరుఘూర్ణిల్లె. కర్ణ. 3.342., కర్ణ.
2.229.

**కల్లోలము** సం. వి. అ. పుం.
పెద్ద అల.
వ. ... అనిలాలోల కల్లోల మాలా
స్ఫాలన సముచ్ఛలజ్జల కణాసార
శిశిర శిశిరంబగుచున్న గంగా పులిన
తంబున. ఆది. 4.142.

**కల్లోలిని** సం. వి. ఈ. స్త్రీ
కల్లోలములు గలది. నది.
కం. కాల మడఁగించు జనుఁగ, ల్లో
లిని గిరి, ద్రెంచు కరణి లోభక్రోధా,
శీలత్వకామభయములఁ, దేలు జనుఁడు
కాల వృత్తి తెలుఁగు నెఱుఁగునే.
శాంతి. 4.444

**కల్హారము** దే వి. అ. న.

ఇంచుక యెఱుపు తెలుపు గలిగి మిక్కిలి పరిమళించు కలువ.

వ. ... కమల కుముద కల్హార కల హంస సంకుల పంకజాకరంబులను. ఆర 1.285.

నిఘంటువు అందు 'కహ్లార' శబ్దమేకాని కల్హారశబ్దముగానరాదు. సంశోధితముద్రణమునందును ఈ తావునకల్హార శబ్దమే కనిపించుచున్నది. పాఠాంతరముగాఁ గూడ కహ్లార శబ్దము ఈయలేదు, కాని ఆర. 6.34. సంఖ్యయందు పంపాసరోవర్ణన సందర్భము 'కహ్లార' శబ్దము కన్పించుచున్నది. ఆతావున 'కల్హారము' పెక్కు ప్రతులు అని పాఠాంతరము చూపుచున్నది. మూలమున ఈ పుష్ప ప్రశంసయే లేదు. భారతేతర కవిప్రయోగములందు ఈ కల్హార శబ్దము కన్పించుచున్నది. ఈ శబ్దమును గుఱించి శ్రీ నిడుదవోలు వేంకటరావు గారు శబ్దరత్నాకరమునందలి సవరణలు. వివరణలు అను శీర్షిక క్రింద కూలంకషముగఁ జర్చించినారు

**కవ** దే. వి.

జోడు, యుగము.

కం. ... తన, కనుఁగవఁ గడునగ్రు వారి గదలు కొనంగన్. విరా. 4.152

సీ. చిక్కని చనుఁగవఁ జీఱగోరు. ఆది. 3.33.

(బ) చూ. కవలు.

విణ.

రెండు

చం. కవదొనలేల పూనునొకొ కవ్వడి వావలదు, విరా. 5.45.

**కవచధారణము** సం. వి. అ. న.

కవచమును ధరించుటకు సంబంధించిన గొప్ప విద్య. దీనిని ద్రోణుఁ డర్జునునకెఱింగించెను. అర్జునుఁడభిమన్యున కెఱింగించెను.

సీ. కవచధారణమను ఘనవిద్య గవ్వడికే నెఱిఁగించి నితఁడు (అభిమన్యుఁడు) దాని, నేర్చు నీతని నెట్టన నొప్పింపశక్యంబు గాదు. ద్రోణ. 2.105.

యుద్ధ కాలమున దీనిని ద్రోణుఁడు దుర్యోధనున కిచ్చెను ద్రోణ. 3 116 ఈ విద్య బ్రహ్మనుండి దేవేంద్రునకు [illegible] అంగిరసునకు అంగిరసునుండి బృహస్పతికి బృహస్పతి నుండిఅగ్నివేశ్యునకు అతని నుండి ద్రోణునకు వచ్చెను, ద్రోణ. 3 116.

**కవచము** సం వి. అ. పుం.

బొందళము (యుద్ధకాలమందు తొడుగుకొను) ఇనుప చొక్కాయ.

సీ. రాధా సుతుం దర్ధరథుఁడు గుండలముల, గవచంబుఁ బోవుట కారణముగ. ఉద్యో. 4.234.

ఇదినాల్గు విధములు: 1వది త్రాణము (నడుము పై భాగమును గాపాడునది. 2. కంకటము (వక్షస్సును మాత్రము గప్పునది) 3. శిరస్త్రాణము (శిరస్సును గాపాడునది) 4. అంగుళిత్రాణము (చేతివేళ్లను మాత్రము గాపాడునది)

**కవచి** సం. వి. ఇ. పుం.

గాంధారి ధృతరాష్ట్రుల కొడుకు. అది 5.107.

ఇతఁడు తన తొమ్మిదిమంది సోద రులతో నొక్క మాఱుగా భీమునిచేఁ జచ్చెను.కర్ణ. 3.228.

**కవట** దే. వి.

పెద్దకొమ్మ స్కంధశాఖ.

(శమీ వృక్ష వర్ణనము)

సీ. కవటలొండొంటితోఁ గదియుచు నెడములు గ్రమింగి గ్రవ్వ,గ సొంపు మిగులు దాని. విరా. 1.162.

**కవణము** వి.

గుజ్జము మొదలగు వానికిఁ బెట్టు ఉల వలు లోనుగాఁగల భక్ష్యము, దాణ, ఆహారము.

ఆ. బియ్యములును నేయిఁ బెరుగును గూరగా,యలును వంటకట్టియలను గడ్డి, కవణములు బెల్లుగా నొదఁ గూర్చిని, గూఢవృత్తిఁ దానుగూడ నడచె. ఉద్యో. 1.98.

**కవయఁబాఱు** దే స. క్రి.

కవయు. రతిఁగూడు, రమించు.

కం. కుడుచుట కట్టుట పూయుట, తొడుగుటయును వివిధ ధనతతులు గూడుట యెక్కుడు వేడ్క సేయఁ జాలవు, పరఁతికిఁ బరపురుషుఁగ వయఁ బాఱుట పోలెన్. అను. 2,177.

**కవయు** దే. స.క్రి.

(రతియందు) కూడు, రమించు.

కం. సురలోక రాజ్య పదవీ, గరి మంబున నున్న నన్నుఁ గవయం బ రమా, దరతిలఁ జతురయగునీ, సత సిజముఖిగామి యేమి చందమొ తలఁ పన్. ఉద్యో. 1.150.

కం. దినమున సురతంబెయ్యెడఁ, జనదు చెడిపఁగన్యఁ గవయఁజనదు. అను. 4.115.

కం. అందుఁ దన దృష్టి నాటుడుఁ, గందర్ప నిశాత సాయకంబులు పెలు చన్, డెందము గాఁడిన ధృతిసెడి, కంది మునీంద్రుండు దానిఁగవయందివిరెన్. ఆది 4.44.

**కవలవారు** దే. వి.

నకుల సహదేవులు.

ఆ కవలవారుఁ గొడుకుగమియుఁ బాంచాలవర్గఁబు వృష్ణివరులుఁ గడఁగిరేని, నొక్క మాత్రలోన ను వ్వెత్తుగొనరెదు. ర్యోధనాది శతము నుద్దవిడిన. ఉద్యో 1 29.

**కవలు** దే. వి. (√కవ)

నకుల సహదేవులు

(మాద్రికి ఇంచుమించు సమకాలమున జనించిన వారగుటచే వీరికి పేరు వచ్చెను)

కం. ... అ తండ్రి,ట్లను, బవనతన యుఁ గవలం,గొని సమరంబునకుఁ బోవఁ గోరెదు మదితోన్. విరా. 3.151.

ఉ. ...వినయాభరణుల్ కవల్ సమా ,ధానసమేతులే యకట ద్రోవది సాధ్వి సుఖంబె దానికిన్. ఉద్యో. 3.186.

**కవాటము** సం. వి. అ. పుం న.

తలుపు.

ఛాస్త్ర ప్రతతినించి వెగడొందించెన్. ఉద్యో. 4. 342.

4. పైకొల్పు. ఉసికొలుపు.

వ. వారలకైన నక్కురుభూనాథుం డేనుంగుకయ్యంబునకు వెరవుగల కళింగ వంగాంగ మగధ సుహ్మపౌండ్రాది దేశంబుల బలంబులం గవియించిన నవి ఆడీయ చతురంగ బలంబుల మట్టిమల్లాడి చిత్రవధవిహారంబు సలుప. కర్ణ. 2, 345.

5. సమీపింపఁజేయు

ఉ. భీముఁడప్పుడున్ రథము భీమగతిం గవియింప. కర్ణ. 2. 223.

కవియు దే. అ. క్రి.

1. కప్పు, ఆచ్ఛాదించు.

ఆ. మంచు మఱుఁగు వడిన మార్తాండుఁడును బోలె,నీఱు గవిసి యున్న నిప్పుఁబోలె, వేషధారియైన విష్ణుండు బోలెన, వ్విరటు కొలువుసేర నరుఁడు వచ్చె.విరా. 1 228

2. పర్వు, వ్యాపించు, క్రమ్ముకొను

క. సమరంబున భటులుగడు,గ్రమ్మ మొందిరి తమము గవిసినఁగాని, సముద్యమ సంరంభ ముడుగరిరి, సమయంబి తొలఁగినట్లు సవితృఁడు గ్రుంకెన్. విరా 3.194., భీష్మ. 2. 184.

క...భూసురాహుతి మంత్రోద్భవ దారుణ దహన శిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా నెడ గలదే. ఆది. 2. 152.

3. పైపడు పైకొను, మార్కొను, పడు, ఉఱుకు.

క. దిక్కులుఁ దనబాణంబులు,పిక్కటిలంగ నుల్లసిల్లి భీష్ముఁడు నరుతే, రక్కడడించి ద్రుపదవిభు,డుక్క అఁతత్సేనమీఁద నురవడిఁ గవిసెన్. భీ. 1.282.

ఆ. మదము మిగిలి కేతుమంతుఁడు కౌంతేయు, పైకిఁ గవిసి యతని బాణశిఖల ద్రుందిపోయె. భీష్మ. 2. 62. 371.

ఉ. దంతియు...డు, ర్దాంత సముద్యమం బెసగ దానిపయిం గవిసెన్ మహోగ్రమై.

చ. కవిసి ఖరంబులైన మునికాళ్లను ద్రేయగ. అను 1. 281, 282.

క. రవిబింబము రాహువుపయిఁ గవిసినఁ బాసినను దోఁపకయుఁ దోఁచియునుం,డువిధము యజ్ఞానం బున,యవిరతి విరతులయధీ కఁదగు టాతు...కన్. శాంతి. 4. 184,

4. విజృంభించు.

క. అప్పితామహుఁడు వెసన్.

తే అరిబలంబులపై నొక్క దివ్యాస్త్రమేయదఁలఁచి యరిఁబోసి తిగిచియు దగ్రవృత్తిఁ గవిసి ముందటనున్న శిఖండిచూడ్కి, డొడరుటయుఁ దాల్మి మైఁదెగయుడిపె నధిప. భీ. 3.385

5. వచ్చు, ఆసన్నమగు.

వ. పార్థు బాణాంధకారంబునకుఁ దోడు సంధ్యా సమయంబు గవిసినం గురుసైనికులకుఁ దమవారెదిరి

వారలని నిరూపింప, నశక్యంబగుట యు. ద్రో॰ణ. 1.214.

6. పొదువు, క్రమ్ము,

కం. పెరయీఁగల గతిఁ గవియుచుఁ, బొరిఁబొరి గడుఁదురుల పగిది బొదువుచు నెరకై వెరవునఁ గాకులు క్రోతులు బరువడిఁ జీకాకుపఱచు భంగినలఁచుచున్. ద్రో॰ణ. 1.258.

స. క్రి.

ఎదుర్కొను, డీకొను.

చం. ... వి,చ్చలవిడి భూవిభుం గవిసె సామజమున్ · వెసనేయుఁడంచు జో,దులకును జేయివీచి మున్ను దోలె నతండు రథంబు బల్విడిన్. భీష్మ. 2 250.

వ. ... అప్పుడు తన్నుం గవిసిన ధృష్టద్యుమ్ను నమ్ములనవలీలం గుదియించి యగ్గురుండు వెండియుం గొందఱం జీకుఁ్కవఱిచె. ద్రో॰ణ. 1.608.

**కవియుదెంచు** దే. అ. క్రి. (కవియు + తెంచు. స్వార్థమున)

పైకొనవచ్చు, మార్కొనుటకు వచ్చు

కం. రక్కసుఁడును దనమదిలో, నక్కపి వీరులను జీరికైనఁ గొనక పే,రుక్కున రమకులు, దిక్కున కుం గవియుఁ దెంచెఁ దీవ్రస్ఫురణన్. అర. 7 97.

2. కూడవచ్చు, కలిసివచ్చు.

గీ, హస్తిపురిఁ బేరుగల మదహస్తి నెక్కి, కాలు కావలి రథములు గవియుదేర,న భగజముపైఁ బర్జన్యుఁడగనంప, వాన పరఁగ వికర్ణుండు వచ్చితాఁకె. విరా. 5.192.

3. పర్వు, వ్యాపించు.

గీ. జలరుహంబులు పాండవ సైనికుల మొ,గంబులట్లుల విన్ననై కాంతి దఱిఁగె, వారి మనముల భీత్యంధకార మదరు, కరణిఁ జీకటి యెదనెదఁ గవియుఁదెంచె, భీష్మ. 1.300.

సీ. ధవళాక్షి తొంగలితఱచు ఱెప్పం చెన్ను, కప్పను చీకటి గవియుఁదేర. విరా. 2.37.

**కవిల** విశ. (సం. కపిలం-ప్రా.కవిలం, క. కవిల) కపిల వర్ణము గలది,చూ. కపిల

మధ్యాక్కర ;— అవసరజ్ఞుండయి వ్యాసుఁ దేతెంచెనంత నత్తపసి, కవిల గడ్డంబును, కవిల జడలును, ఆది. 4.252.

తే. ఖర శృంగాక్షిఖుర నాసికాపుటములు,గపిలములు గుత్తుకయును ముష్కములు గవిల,పట్టులొందు నెందే నొకపట్టు కపిల,మైనఁ గపిలాశ్వ గుణము న కదియచాలు. అను. 3.105.

**కవుఁగిలి** } దే. వి. బొ. కౌఁగిలి
**కవుంగిలి** } (√ కవుఁగిలి)

ఆలింగనము.

కం. నివురంగఁ దెలిసియతనిం,గవుఁగిటిలోఁ జేర్చిమస్తకము. మూర్కొను కొ,రవ వృద్ధునతఁడు నాశ్లేష విశేషంబున నొనర్చె సంప్రీతునిగన్.

కం. గ్రుచ్చి కవుంగిటఁ జేర్చను,
వచ్చితిరే నృప కుమారవరులార
యనున్. స్త్రీ. 1.180.

**కవుఁగిలించు** | కౌఁగిలించు దే.స క్రి.
**కవుంగిలించు** | (√కవుఁగిలి)

అలింగనము సేయు.

చం. తిగిచి కవుంగిలించి జగతీవిభుఁ
డక్కమలాయ తాక్షి నె, మ్మొగము
మొగంబునం గదియ మోపు. విరా.
1.247.

**కవ్యము** సం, వి. అ. న. (వ్యతి. హవ్యము).
పితృదేవతల కియ్యఁదగినది (అన్నము–మొ.)
మాలిని,– అమల హృదయవేద్యా
హవ్య కవ్య ప్రసాద్యా. శాంతి.
4.457.

కం. ద్విజవర వినిర్మితములగు యజ
నస్వాధ్యాయ కవ్య హవ్య తపోదా,న
జపంబులఁ బిత్రు దేవత లజస్రము
దృప్తులగుదురని కదు నలుకన్. ఆది.
8.101.

2. పితృకార్యము.
కం. విను హవ్య కవ్యములు మ,జ్జన
భోజనములను విప్రజాతి వనితదాఁజని
సేయ నడపునది య,ప్పనులకు బెఱ
సతులు, గామి బ్రాహ్మణుఁడు నృపా.
అను. 2.240; శాంతి. 5.189.

**కవ్వడి** దే. వి. (కవ+వడి)
రెండు చేతులందును సమానమైన వడి
గలవాఁడు. అర్జునుఁడు.
వ కవ్వడి యెయ్యెడఁగవిసె నయ్యెడ
న తలపడ వలయు. విరా. 4.257.

(ఇది నిహతము - నిక్కలాదులు
యథా ప్రయోగంబుగ గ్రాహ్యంబులు.
బాలవ్యా. సమాస 20).

విశే.
రెండు చేతులయందు సమానమైన వడి
గలవాఁడు.
సీ. ఉత్తుంగ ఘనవిశాలోరస్కుఁడని
యును గవ్వడియనియును గరము
వేడ్క,విచ్చు నెప్పుడు విని యెదు
నది-అది. 8.185.

**కవ్వము** దే. వి.
చిలికెడు సాధనము, మంథానము,
మంధరము.
ఉ. మేరు మహామహీధరము మీఁదికి
నందఱుఁ బోయి యేక్రియన్, వారిధిఁ
ద్రచ్చువారము ధ్రువంబుగ దానికిఁ
గవ్వమెద్ది-అది. 2. 9.

**కళ** సం. వి. ఆ. స్త్రీ.
గుఱ్ఱము మొదలగు వానిని కొట్టు
చేబుకు, కొరడా
వ. ఇట్లు నిశ్వాసంబు నిగుడనొడలు
పొంగ బటు కశాఘాతంబునం గెరలు
శూకలాశ్వంబు చందంబున గెరలి.
కల్కి. 2 95.

**కళకోల** మిశ్ర. వి. (కశ+కోల)
గుఱ్ఱము మొదలగు వానిని కొట్టు చబు
కు.నకుగల కఱ్ఱ, కొరడాకఱ్ఱ.
వ. ఏను ధర్మపథంబున నున్నవాఁడ
నేలతొలంగుదు ననిన నలిగి కల్మష
పాదుండు తన చేతి కశకోల నమ్ము
నీంద్రుని వేసిన. శాంతి. 7.112.

మూలమునందు కశతోఁగొట్టినట్లే కలదు. నన్నయగారేలకో కశకోలతోఁ గొట్టించిరి.

శ్లో॥ అముంచం తంతు పంథానం తమృషిం నృపసత్తమః, జఘాన కశయా మోహాత్తదా రాక్షస వన్మునిమ్। కశాప్రహారాభిహత స్తత స్స మునిసత్తమః, తం శశాప నృపశ్రేష్ఠం వాసిష్ఠః క్రోధమూర్ఛితః.

సం. భా. ఆది. 176. 11, 12 శ్లో.

**కశ్యపగీత** సం. వి. ఆ. స్త్రీ.

క్షమను గురించి కశ్యపునిచేఁ జెప్పఁబడిన గీతలు.

ద్రౌపదీ ధర్మరాజ సంవాదమున ద్రౌపది క్షమను గూర్చి చెప్పుచు వీని పేరు గ్రుచ్చియెత్తెను. అర.1.224.

**కశ్యపబ్రహ్మ** సం. వి. న్. పుం.

కశ్యప ప్రజాపతి.

తే. విశ్వసృజులను మునులచే వితతమగు సహస్ర వత్సర కలిత మహాధ్వరమునఁ, గశ్యపబ్రహ్మ యెవ్వానిఁ గనియెఁ గనక, పక్షుఁ దార్క్ష్యాత్ముఁ దలఁతు నప్పద్మనాభు. శాంతి.2.26.

**కశ్యపుఁడు** సం. వి. అ. పుం.

అదితి దితి మొదలగు దక్షుని పదుమువ్వురు కూతులకు భర్త, బ్రహ్మ మానస పుత్రుఁడగు మరీచికి కొమరుఁడగు ప్రజాపతి సప్తర్షులలో నొకఁడు ఇతని పేర భూమి కాశ్యపి యయ్యెను.

క. విను నీవదితి సుతుండవు, వినత కొడుక నేను విజ్ఞుపీఁగెడు మనకున్, జనకుఁడు కశ్యపుఁడొక్కఁడ దనుజుల శోధించి చంపుదమ యిరువురమున్. ఉద్యో. 3. 295.

వ... మరీచికిం గశ్యప ప్రజాపతి జన్మించె. శాంతి, 4. 206.

వ.... విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజ గౌతమ కశ్యప వసిష్ఠాత్రి ప్రభృతి మునివరప్రకరంబు. ద్రోణ. 5.308.

ఆ కశ్యపునకిచ్చి కాశ్యపియను పేరఁ జనఁగఁజేసె నుర్వి జామదగ్న్యుఁడినమె. ద్రోణ. 2. 212.

చూ. వివరము చివరి సంపుట అనుబంధము

2. ఒక బ్రహ్మర్షి -విషవైద్యుఁడు. ఈతఁడు బ్రహ్మవలన సర్ప విషముచేఁ జచ్చినవారి బ్రతికించు మంత్రముపదేశమందెను. ఈతఁడు శృంగి శాపగ్రస్తుఁడైన పరీక్షితుని తక్షక విషాగ్ని నుండి రక్షించుటకై పోవుచుండెను. మార్గమధ్యమున బ్రాహ్మణ రూపమునఁ బరీక్షిత్తు నొద్దకు బోవుచున్న తక్షకుఁడతనిఁజూచి విషయ మెఱింగి యతని బరీక్షింప దలఁచెను. అచట నున్న వటవృక్షంబుఁ గఱచి భస్మంబుసేసి యోపుదేని సంజీవితంబుఁ జేయుమని కశ్యపుని గోరెను. తక్షకవిషాగ్నిచే భస్మీభూతమైన యా వటవృక్షమును కశ్యపుడు తనమంత్రబలముచే నెప్పటియట్ల గావించెను. తక్షకుడు ఆ కశ్యపునకు కోరిన ధనముకన్న మిక్కిలి యిచ్చి దాను

కకు పంపివైచెను.
ఆది. 2. 184 మొ. 198 తిఱకు.
ఈ కశ్యపుఁడు వేఱు మరీచి పుత్రుఁడు కశ్యప ప్రజాపతి వేఱు. కాని మూలమున ఈ పట్టమున కాశ్యప శబ్దము చెప్పఁబడినది గాని కశ్యప శబ్దము గానరాదు, కాశ్యపులు పెక్కండ్రు గలరు అది గోత్రాపత్యార్థక తద్ధిత పదమైయుండును.
శ్లో॥ రాజ్ఞః సమీపం బ్రహ్మర్షిః కాశ్యపోగంతుమైచ్ఛతి తందదర్శాథ నాగేంద్రస్తక్షకః కాశ్యపంమ్ తదా. తమబ్రవీత్ పన్నగేంద్రః కాశ్యపంత్వంతం ద్విజమ్ సం. భా.ఆది. 50. 1719.
3. వసుదేవుని పురోహితుఁడు. వసుదేవుఁడు పాండవుల జననము నినిహర్షించివారికి అమేయ రత్నభూషణావళులిచ్చి తన పురోహితుఁడైన కశ్యపుని వారి యొద్దకుఁ బంపెను. ఈ కశ్యపుఁడు పాండురాజు నొద్ద కొంత కాలముండి పాండవులకుఁ గ్రమంబున జాతోపనయనంబు లొనరించి వేదాధ్యయనంబు సేయించెను. ఆది. 5.126 137.

మూలము నందీ కశ్యప ప్రస్తావనము గానరాదు. కశ్యపునకు పశ్యకుఁడు అని పేరు శ్రుతి స్మృతులందుఁ గాన వచ్చుచున్నది.

కశ్యపః పశ్యకో భవతి సౌక్ష్మాత్ యత్సర్వం పరిపశ్యతీతి శ్రుతిః.

**కషాయపక్వత** సం. వి. ఆ. స్త్రీ.
కషాయపక్వము. ఆయా యోషధులను నీటి యందు వైచి విధి ప్రకారము కాచఁగా ఆ యోషధుల సారము నీటిలోనికి దిగి కషాయముగ నగుట.
కషాయ ద్రవ్యములను జెప్పబడిన పరిమాణములోఁ దీసికొని చెప్పబడిన పరిమాణముగల నీటిలో వైచి యొక రాత్రి నానబెట్టవలెను. మఱునాఁడు దానిని పొయిమీదఁబెట్టి తొలుత సన్నని మంట బెట్టి క్రమక్రమముగా కాచవలెను. నీరు కొద్ది కొద్దిగా తగ్గుచుండ నోషధుల సారము నీటికి క్రమక్రమముగాఁ బట్టుచుండును. ఎనిమిదవ వంతు నీరు మిగులు వఱకు గాచిన ద్రవ్యముల సారమంతయు నీటిని బట్టి యప్పుడది కషాయపక్వత నొందును. దానిని వడఁగట్టి సుఖోష్ణముగా నుండునప్పుడు సేవింపవలయును.

ఇట్లుగాక వస్తువులను ఇష్టము వచ్చిన పరిణామముగఁ దీసికొని యిష్టము వచ్చిన పరిమాణపు నీటిలో వైచి కాచినను లేక మంటఎగదిగ బెట్టి కాచి వైచినను ద్రవ్యసారము నీటికెక్కదు; అది కషాయము గాదుగాన గుణము లేకపోవుటయే గాక చెఱుపును గలిగింపవచ్చును.
అట్లే ఒకపని కాలక్రమముగ మార్పులు చెందుచు వచ్చి పరిణామ స్థితికి వచ్చినప్పుడే ఫలము నిచ్చునదగును. అందువలననే కాల పక్వము కషాయ పక్వము గావలయునను లోకోక్తి యేర్పడినది.

చం. అనుటయు నాతఁడిట్టులను నక్కురుభర్తకు వేగమేటికిన్. ఘన భుజ యెల్లచెందములు కాలముతోడిన

చుమ్మ వర్ణధర్మనిరతి చిత్తపాకము
గ్రమంబున, దెచ్చు కషాయ పక్వ
తం, బనుపడఁ గర్హుఁడేలగు నృపాల
కుమారుఁడు సన్న్యసింపఁగన్ శాంతి.
5.892.

వర్ణాశ్రమ ధర్మములు సక్రమముగా
నాచరించుచు గాలము గడుపుచు
రాఁగాఁగ్రమ క్రమమునఁ జిత్తము పరి
పక్వత నొంది సన్న్యసింప ననువగు
స్థితి దాని యంతటనది యేర్పడును
గాని యొక్కసారిగా చిత్తపరిపక్వత
రాదు అని భావము.

సీ విను ముపనీతుఁడై విప్రుండు
బ్రహ్మచర్యంబు వేదాభ్యసనంబు
నడపి, దార సంగ్రహము సంతాన
సంపాదనంబును నధ్వర క్రియయును
నొనర్చి, దేవ పితృతిథి పూజా విధి
పరుఁడగుచుండి వనమునకు హుత
వహ ప్రయుతముగఁ జని యందున
తిథులఁ గొనియాడి వ్రతము గషాయ
పక్వత నొనర్చి.
ఆ. నగ్నులాత్మయంద యారోపితము
లుగఁ జేసి వీతరాగ చిత్త వృత్తిఁ
బరమ శాంతిఁ బొంది బ్రహ్మాశ్రమ
పదంబుఁ బొందు వాఁడు లోకపూజ్య
చరిత. శాంతి. 6.272.

**కషాయపక్వము** సం. వి. అ. న.
కషాయము పక్వమగుట. చూ. కషా
యపక్వత.
ఇట్లాయురంశంబులు నాలుగుం జెల్లుట
యుత్తమ ధర్మ స్వరూపంబంశత్రయ
కాలాచరితంబైనయాశ్రమత్రితయంబు
ప్రవర్తనంబులఁ గషాయ పక్వంబగు
టయు జతుర్థాశ్రమంబుఁ జెందుట
కృత్యంబు... విరా. 5. 141.

**కషాయము** సం. విణ. (అ. ఆ. అ)
ఎఱ్ఱనైనది.
...వాలిసుగ్రీవులు దాఁకి రొఁడొ
రులకృత్రిమ రోషకషాయ వక్త్రులై
అర. 6. 880.
వి. అ. పుం. న.
క్వాథము. ఓషధులను వేసి విధి ప్రకా
రము మిగులునట్లు కాచిననీరు. చూ.
కషాయపక్వత, కషాయపక్వము.

**కషాయితము** సం. విణ (అ ఆ. అ)
ఎఱ్ఱవాఱినది. ఎఱ్ఱగాఁ జేయఁబడినది.
వ....అనిన విని రోషకషాయితంబు
లగు తారకంబు లుద్వృత్తంబులు
సేయుచు నత్తపోధన సత్తముండు.
అశ్వ 3. 82.

**కష్టత** సం వి. ఆ. స్త్రీ. కష్టత్వము.
పాపము.
చ. పలల వృథోపభుక్తి .... ఉగ్రమతి
దివసంబునంగవయకష్టత... తూఁడు
కింగలపొది ముచ్చిలించుటని కశ్యప
సంయమిపల్కెభూవరా. అను 3.232.

**కష్టత్వము** సం. వి అ. న. కష్టత.
పాపము.
సీ. సజ్జనులం దురాచారవంతుల దురా
చారంబు గష్టత్వకారి యట్లు, గావున
నాచారగతి వింట గడులెస్స.
శాం. 4. 117.

**కష్టపడు** మి. అ. క్రి. (కష్టము + పడు

1. భంగపడు, నిర్జింపబడు.

క. నీవును ద్రోణుఁడు గలుగం,గా వైరులచేత నేను గష్టపడితిం గాదే- భీష్మ. 3. 187.

మహోత్కచం సమాశ్రిత్య పాండవై ర్యుధినిర్జితః.

సం. భా. భీష్మ. 96. 6.

2. బాధపడు.

ఉ. దానవుచేతఁ గష్టపడి దైన్యము నొందుట నోర్వలేకనీ,దైన పదాంబుజంబు లభయంబని చేరితిమి. అర. 6. 290.

**కష్టపఱుచు** మి. స క్రి. (కష్టము + పఱుచు) కష్టపడజేయు. బాధపెట్టు.

చ...సాత్యకి యతిశ్రమ మొందిన చోటఁ దాఁకి కష్టపఱిచి చంపెదీవతఁడు సచ్చునె యాఱడియేను గర్గగాన్. ద్రోణ. 4.220.

**కష్టపాటు** మి. వి.

దుఃఖముపడుట.

తే. క్షత్రధర్మంబు విడిచినఁ గలదె యిహముఁ బరముఁ బేరోలగంబునఁ బలుకు పలుకు, లెల్ల మఱచితె వినుమవిపొల్లులైనఁ గష్టపాటుగాకు సుఖేంగావచ్చు శల్య. 2.56.

**కష్టపుఁబాటు** మి. వి. కష్టపడు.

ఇడుమలు పడుట.

చ. కౌరవకోటి చేత మన కష్టపుఁబాటు దలంపు వచ్చినం, గ్రూరవిచేష్టితంబునకు గొంతి యొడంబడె బంధువర్గమున్ ఘోరముగా వధించుటకుఁ గోల్కొనకున్నది బుద్ధిమీరు నిర్ధారణ సేయుఁడా హితము ధర్మము నయ్యెడ వృత్తి మెట్టిదో. ఉద్యో. 4.90.

**కష్టము** సం. విణ (అ. ఆ. అ)

1. బెట్టిదము, క్రూరము.

ఆ. క్షత్రధర్మమింత కష్టమగునె పెలు, ధర్మ మాచరింపఁదగద యంద్రు,గాన శస్త్రజీవిక యతగియున్నది, యైనవంశ నాశమనభిమతము ఉద్యో. 3.15.

2. నీచము.

ఉ. కర్ణముదప్పె నీయెదురఁ గష్టపు మాటలకేల యోర్తురీ, దుర్జనుఁడైన శాంతనవు దోర్బల మేటిది యాతడొక్కడున్ వర్జితుఁడైన నేమి. ఉద్యో. 4.242.

ఉ, శారదవంద్రుఁ నిన్ మడువు నొచ్చుట శౌర్యము చొప్పెమాన మే,యూరికిఁబోయె నాజినృపులోడుదురేన్నపుఁ దన్నమాత్రయే, కౌరవవంశజాతుఁడవు కష్టపుఁ జచ్చుట దెచ్చుకొంటి నీ, పేరును బెంపు మాలి యరిబృందము నవ్వగ నిట్లుసేయుదే. శల్య.2.55.

వి. అ న.

1. కీడు, హాని, విపత్తు.

వ. దుర్యోధను చేసినయవ,కార్యంబున వచ్చినట్టి కష్టంబులు దా, త్పర్యంబున వినియెదఁ బ్రతి,కార్యంబులు గామిమనసు గందుచునుండన్.

కర్ణ.1.224; కర్ణ. 1.28.

2. అవమానము, హైన్యము, న్యూనత, అపకీర్తి.

సీ. దానినంతయు భీమసేనుఁడు విని రాజ్య. సంప్రాప్తి పాండవ సత్తములకు, సతి కారణంబున ధృతమయ్యెనను నింతకంటెను కష్టంబు గలదె యొండు. సభా. 2.269.

చం. తలిమి సుకర్మ దమ్ములును దానును నాకికి నన్నుఁబిల్వనే. నెఱుఁగనియట్టులుండుటిది యే పురుషార్థము వారినెల్లనే. దైఱనుఱమాడఁ బంపుముకడింది గఁజూడకునీకునేమియుం, గఱగాఁఱగాదు. పోమి గడుఁ గష్టము నాకునుదాత్తమానసా. ద్రోణ.1 228.
ఉ. గాండివి నొవ్వఁ బల్కిటటు గర్ణుని జంపక వచ్చితేనిత,మ్ముండవుగావు నాకునని మూర్ఖత సోదరఘాతినైన కష్టుండ మనంబునం బెఱుఁగు శోకమునెట్లు సహింతుఁ దప్పెనా,తండును నేమునైన విబుధ ప్రకరంబును మాకు నద్దమే, శాంతి. 1,14.
4. దుఃఖము. చూ. కష్టపాటు.

**కష్టముపాటు** మి. వి.
కష్టపడుట, ఇడుములు నొందుట.
ఉ. ఎందును నెవ్వరుంబడని యెంత యుఁగష్టముపాటు వచ్చినన్, ఉద్యో. 2.129.

**కష్టుఁడు** సం. విశ. (అ. ఆ. అ)
1, దుర్మార్గుఁడు.
చం. అరుచియుఁ గష్టుఁడున్ లఘువునైన నిజాగ్రజు మేనితోడ ని,త్యశుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయునాఁ జనునింతిఁ గొంచుఁ గ,ర్కశమతి కీచకున్. విరా, 8.18.
2. క్రూరుఁడు.
సీ. దుష్టాత్మకుఁడుఁ గడుఁ గష్టుఁడు మద్రకుం,డు. కర్ణ. 2 47.
3. పాపి.
కం. సతతంబు నత్తదూఱుట బతియెడ దుశ్చిత్త యగుటఁ పరమాన్నమునా,కృత సేవించుట నగు దుర్గతి బిసముల డాఁచికొన్న కష్టకుఁ గలుగున్, అను. 3.244; శాంతి. 1.14.
4. నీచుఁడు.
సీ... కటుక వాక్యములఁ దొల్లి, శిష్టు నొప్పించిన కష్టుండు. అను. 6 69.

**కసటు** వై. వి.
1. విషాదము, ఖేదము. దుఃఖము.
వ. పార్థున కుపనిషదర్థ జాతం బవగతంబు సేసి మనసు కసటు వాపి వివేకంబునకుం జేవ గల్పించి కృష్ణుండు... భీష్మ. 1.223.
2. మాలిన్యము.
క. ఆ వణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు దెలియఁ బలికెన్, నీవీ వాక్యములన్నిట, భావంబలవడచి కసటు వాపుము వత్సా. శాం. 5.268. మాస 82.
3. పాపము.
క. వినువిష్ణుని సంస్పర్శం,బున నప్పుడచూవె కసటువోయిన నతనిఁగనుటయు శాంతిఁబొందుట యును గురుపత్రకలిగె వృత్రునుల్లంబునకున్. శాంతి. 5 428.
సీ. దురితంబు లెన్నండుఁ బొరయక వెలుగొందు, కమలాప్త కులమునఁ గసటు గలిపి. అర. 6 302.

**కసి** దే. వి.
కీఁట, దురద.
క. చేతులుదలలును బహు విధ,హేతులఁ దునియలుగఁ జేసి యిలఁ దొరఁగించెం,జేతులకసి వోవంగ న రాతులు బెగ్గిలగఁ గ్రీడి ప్రకట స్ఫురణన్. కర్ణ. 2.300.

చ...దుస్సేసముపనియొక్కటిదీర్చితి
తీర్పుమింకజా,వాంకసిపోవ వీనిపని
యుం ద్వరితక్రమ విక్రమంబునన్.
కల్కి. 2.126.

**కసిమసఁగు** కసిమసఁగు. దే. అ. క్రి.
విజృంభించు, చెలరేగు.
క. వారలనందఱరౌద్రా, కారుం డైకసి
మసంగి గాంగేయుఁడు ద్వ్యార పటు
జా ఇసిహతిని, వీరాహవరంగమునకు
విముఖులఁ జేసెన్. ఆది 4.201.
సీ. కసిమసంగిన మారిగడఁగి జీవుల
పొడ,సుగ్రతఁ గవియునట్లురవడించి.
ఉద్యో. 2,129.
క. వెసఁదెక్కమ్ములు మనపైముసుగు
పడఁజపియతఁడు మురభంజన
సంతసమందెదు నింతన యేఁ,కసిమ
సఁగెద,బాడు నన్ను గాండీవంబున్.
కర్ణ. 2,294.

**కసుగందు** దే. అ. క్రి. బాధపడు.
చం. అతఁడు మదీయ సఖ్యపరుఁ
యెడక్కట మే గసుగందకుండ జా
క్షితిపతి యమ్మెయిం బరుల చేతఁ
బరాభవ మొందెి. సా ప్తి 1.71.

**కస్తూరి** సం. వి. ఈ. స్త్రీ.
మృగమదము, కస్తూరిక, కస్తురి (ఒక
రకమైన పరిమళ ద్రవ్యము) ఇది
కస్తూరీ మృగము యొక్క నాభినుండి
పుట్టును)
సీ. కస్తూరి నీళ్ళుల కలయంపులను
గప్పురంపు మ్రుగ్గుల ... అలంక
రించిపురము, అశ్వ. 8.202. శాంతి
1.364.

**కస్తూరిక** సం. వి ఆ. స్త్రీ
మృగమదము, కస్తూరి, కస్తురి,
సీ. కర్పూర చందన కస్తూరి కాదుల

నింపు సొంపార భోగింప గలదె.
విరా. 5.204; స్త్రీ 2.16.

**కహ్లారము** సం. వి. అ. న.
ఇంచుక యెఱుపు తెలుపును గలిగి
మిక్కిలి పరిమళించు కలువ.
సీ. కమనీయ కమలినీ కహ్లార దళ
కేసరాన్విత జలముల నర్ఘ్య విధియు,
అర. 6.364. చూ. కల్హారము.

**కళ** సం. వి. అ. స్త్రీ. కల.
విద్య (నర్తన విద్య. ధనుర్విద్యమొ.)
తే. కనియె బవమాన వివిధ నర్తన
కళాను, వర్తిఁగాక ఘూకారవస్ఫూర్తి
జాత; భీతి పరిసర వర్తి నాఖిలభుజ
గచండ మూర్తి శమీతరు చక్రవర్తి.
కం. వృకు,డను పాంచాల కుమా,ర
కుఁడఋవది తూపులం గరం బరుదు
గన, ప్ర కళాచార్యుం బొదివిన, వికా
సముం బొందెఁ బాండ వేయ బలంబుల్
ద్రోణ. 1.256. ఇవి అఱువది
నాలుగు 1. ఇతిహాసము. 2. ఆగ
మము 3. కావ్యము. 4 అలంకారము
5. నాటకము. 6. గాయకత్వము.
7. కవిత్వము. 8. కామశాస్త్రము
9. దురోదరము. 10. దేశభాషాలిపి
జ్ఞానము 11. లిపికర్మము 12. వాచ
కము. 13. అవధానము. 14 స్వర
శాస్త్రము. 15. శాకునము. 16. సాము
ద్రికము 17. రత్నశాస్త్రము 18. రథా
శ్వగజ కౌశలము. 19. మల్లశాస్త్రము
20. సూదకర్మము. 21. దోహదము
22. గంధవాదము. 23. ధాతువాదము
24. ఖనివాదము. 25. రసవాదము.
26. జలవాదము. 27. అగ్ని స్తం

భము. 28. ఖడ్గ స్తంభము. 29. జల స్తంభము. 30. వాక్స్తంభము. 31. వయస్స్తంభము. 32. వశ్యము 33. ఆకర్షణము. 34. మోహనము 35. విద్వేషము 36. ఉచ్చాటనము 37. మారణము 38. కాలవంచనము 39. పరకాయ ప్రవేశము 40. పాదుకాసిద్ధి 41. వాక్సిద్ధి 42. ఘుటికా సిద్ధి 43. ఇంద్ర జాలికము 44. అంజనము 45. దృష్టి వంచనము 46. స్వరవంచనము 47. మణిమంత్రౌషధాదిసిద్ధి 48. చోరకర్మము 49. చిత్రక్రియ 50. లోహక్రియ 51. అశ్మక్రియ 52. మృత్క్రియ 53. దారుక్రియ, 54. వేణుక్రియ 55. చర్మక్రియ 56. అంబరక్రియ 57. అదృశ్యకరణము 58. దూతీకరణము 59. మృగయ 60. వాణిజ్యము 61. పాశుపాల్యము 62. కృషి 63. ఆసనకర్మ 64. ప్రాణిద్యూత కౌశలము.

ఇవి కొన్నిచేరి కొన్ని శాస్త్రములుగ విద్యలుగ నైనవి నాట్యము, ధనుర్విద్య ఆయుర్వేదము. మొ.)

2. చంద్రునిలోఁ బదునాఱవ భాగము

సీ పఱమొయిల్ గప్పినఁజాడఱినునుఁ గాంతి, గదలిన యమృతాంశుకళ యుఁ బోలె. విరా. 1 294.

3. అంశము (భగవదంశము అను అర్థమున)

మ...బహుకళావిర్భావశాలీనము,ద్భవ రాహిత్య నిరూఢ విరా. 4.275.

4. భాగము, వంతు.

5. 30 కాష్ఠలు (కాలము) కొందఱు

కం...కర్ణుండు పదాఱవ, కళకుసమా నుండు గాఁడు కవ్వడితోడన్. ఆర. 2 293.

ఒక నిమిషము అనియుఁ గొందఱు 4 సెకండులనియుఁ గొందఱు 8 సెకండులనియుఁ జెప్పుదురు కొందఱు దినములో $\frac{1}{900}$ భాగమనియుఁ గొంద ఱు దినములో $\frac{1}{1800}$ భాగమనియు జెప్పఁటగలదు. చూ. కాలము.

క. కళలుంగాష్ఠములోనుగఁ, గలచిదు రలఁగూర్చు కొనుచుఁ గాలంబు జనం బుల వర్ధికిచ్చునాతని నలకడఁ బొదివి తనకువశ్యలఁ జేయున్. శాంతి.4.448

6. మదనకళ.

స్త్రీలకు సీమంతము (పాపట), నేత్రములు, పెదవులు, చెక్కిలి, కంఠము, కుక్షి, కుచములు, వక్షస్థలము,నాభి, పిఱుఁదులు, గుహ్యప్రదేశము (యోని) మోకాలు,పిక్కమండ,పాదము, అంగుష్ఠము, అను నీ పదునైదు ప్రదేశములయందును చంద్రరూపమైన కళలు విహరించుచుండును. కామోద్రేకము కల్గినపుడీ కళలన్నియుఁ బ్రకోపించి యోనియందు గలమదన కళకుఁదోడ్పడును. అంతట యోని యందు స్త్రీశరీర గతమైన శుక్రము వచ్చి అలముకొనును. అది జిగురు పదార్థమగుటచే సుఖరతికి వీలగుట గాక ఆనందదాయకమునునగును. ఈ యవస్థను తిక్కనగారు "కామగ్రహమునఁబదనుతోడికళలు గలుగుట" గా నభివర్ణించెను. ఈ స్థితి గలిగిన

స్త్రీలు కామవాంఛ నరికట్టజాలరు. (యోగరత్నాకరము పూర్వఖండము)
చూ. పసినుతోడి కళలు.
క. కలదొక రహస్య గోపన మలఘు మతీవినుము పురుషనన్యుంగసినం,బొంతులకు నేమి సెప్పరుఁ గలుగుఁబడ నుతోడి కళలు గామగృహమునన్. అను. 2.175.

**కళంకము** సం. వి. అ. పుం.
చూ. కలంకము.

**కళంకితము** సం. విశ. (అ.ఆ.అ)
కలంకము గలదిగాఁ జేయఁబడినది.
సీ...సకలలోకములఁ బొగడొంద బ్రదికిన పుణ్యమూర్తి, విట్టి నీ చరితంబు హింసా కళంకిత, మగుటెంత యొప్పెడు. ఉద్యో 1.332 (హింసా కళంకితము = హింసచేఁ జెడగొట్టఁబనది)
మ...ప్రకటక్రీడా కళా గర్వగర్జిత మందూరికళంకితాంబుశుచితా శుద్ధి ప్రదాబాధ్యుఁడై. అర. 4 146.
కళంకితము = మురికి చేయఁబడినది.

**కళత్రము** సం. వి. అ. న.
పెండ్లాము.
క. లలనా యుదుగుము నీ యే,డ్పులకొలదియె కురున్నృపాల పుత్రకళత్రం,బుల యేడ్పులింక వానిం,గలకల నవ్వుచు వినంగఁ గాలంబయ్యెన్. ఉద్యో. 3 121; అను 1 203

**కళవళించు** దే. అ. క్రి.
కలవరము చెందు, కలఁతపడు.
చ...నె,ట్టన తెగనగ్గలించు నచటన్ జనులం బరికించు బుద్ధిమా, లిన వెసనెంతయుం గళవళించు మనోజవికార మగ్నుడై.. విరా. 2.31,

**కళింగము** సం. వి. అ. పుం.
ఒకానొక దేశము. కురు జనపదమునకు చుట్టుప్రక్కల నున్న యొక దేశము విరా. 1.32.

**కళింగుఁడు** సం. వి. అ. పుం.
కళింగదేశపు వాఁడు.కళింగ దేశీయులు దుర్యోధను పక్షమునఁ బోరాదిరి. ద్రోణ. 2 94.

**కళిక** సం వి. ఆ. స్త్రీ.
మొగ్గ, బిందువు.
సీ. తల్లదం బొందినఁ దన్వికి నవయవం,బులనెల్ల ఘర్మాంబు కళిక లెసఁగెఁ. విరా. 2.106.
అంబుకళిక. నీటి మొగ్గలు. నీటి బిందువులు అని భావము.

**కళేబరము** సం. వి అ. న.
మృతదేహము, శవము.
సీ. ...మూఁడు కళేబరంబులుఁ గంటి నకు్కుదు పుంగవుండు భార్యయు, బాండుపత్నియు సద్గతి నొందిరి ఆశ్ర. 2.156.
కం. ఉరగ కళేబర మంసాం,తర మునఁబడి వ్రేలుచునికిఁ దలంపక... ఆది. 2.171, విరా. 1.180, ద్రోణ 1.396.

**కళ్యము** కళ్లెము.
గుఱ్ఱము నోటఁదగిలించునది ఖలీనము
సీ, కళ్యాలఁ బదిలంబులుగాని గుఱ్ఱాంబుల గొత్త ముట్టున కియ్యకొలువు వెరవు విరా. 1.95., కర్ణ. 1.140.

కశ్మై
కశ్యమునకు పాఠాంతరము.

## క్రా

క్రా1 అవ్య. ద్రు. అగు ధాతువు యొక్క నుజ్యంత రూపము.

1. అగుటకు. అగునట్లు మొదలగు నర్థములను దెలుపును.

వ,....అశ్వమేధం బధిక దక్షిణాన్వితంబు గావలయుననుట దెల్లంబుగా మీరు నానతిచ్చితిరి. అశ్వ. 1.14;

ఉ...వ్రతా, దీనతఁ బెందయన్నమును ధేనువు మాత్రముఁ బాలుఁ బానముం, గానియతిన్ వహించి బహుకామ్య ఫలంబులఁ బొందు భూవరా అను. 3.1.,ఆది. 5.223.

2. అర్థవిశేషము లేకయే తుమున్నంతములకు అనుప్రయుక్తమగు.

కం. కావున నియమాత్ము జగ,త్పావను ధర్మస్వరూపు బ్రాహ్మణుఁ బడయం గావలయు అది. 4.232.

శా. పాపాత్ముండు మదాంధుఁడా తులువ నీ,పఁ పెట్లనుం జేయఁగానో పండ్సు,ఉద్యో. 3.45

3. హేతువును దెలుపు 'కి' 'కు'-లకు అనుప్రయుక్తమగును

చం కలిసినఁ జూచి యాఁగుటకుఁగా నలినాక్షుఁడు వోవునంత. మౌస.50

కం. ఆచపలాక్షికిఁగా మన కీచకులంద ఱనున్ రాత్రి గీటడఁచెవిరా, 5.381

4. అయిఁప్రయోజనమును దెలుపు 'కి' 'కు'లకు అనుప్రయుక్తమగును.)

సీ...వరమెద్దియైన, నడుగుము నీకుఁగా నని సేయుటొక్కటి, దక్కంగ నావుడుధర్మసుతుఁడు భీష్మ.1.158

వ. ఇదియేమి సాహసంబు సేసితి రొర్ల కొడుకులకింగాఁ దమ కొడుకులవిడుచు దుర్బుద్ధులునుం గలరె. ఆది. 1.277

5. 'అని' అను నవ్యయమువలె పూర్వోక్త విషయమును సూచించును (తరచుగానిది యీ యర్థమున ఏకార్థమగు 'అ' కారమునకుఁ దరువాతఁ గనిపించుచున్నది)

వ. భీమార్జునులును ద్రౌపదీ సహితు లయి చనుదెంచి మ్రొక్కి మేమొక భిక్షదెచ్చితిమని తల్లికి నివేదించిన నెఱుంగక యెప్పటియట్లకా వగచి కుంతీదేవి...ఆది. 7. 208

వ. ఇట్లభిమన్యుండు మడిసెనకాఁద లంచి దుర్యోధనుండు సంతోషింప. ద్రోణ. 2 85.

వ...ఆది తన సైన్యాపరాధంబున నయ్యెఁగా వగచి. అర. 3.178.

6. విధేయ విశేషణములకును క్రియా విశేషణములకునుఅనుప్రయుక్తమయి అగునట్లు మొ. అర్థములనిచ్చును.

ఉ...ఎవ్వనిం, బ్రాకట ధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యు బురోహితుం డుఁగాఁ, జేకొనువారము ఆది.2 155

శా...కృష్ణద్వైపాయను నీ వెఱుంగుము. విభున్ నారాయణుంగా. శాంతి. 3.476

**కా2** కద

క... అధికధనలోభమునం, జోరుల
రక్షింపరుగా, వారలచే ధనముగొని
భవధృృత్యవరుల్. సభా. 1.41

**కా3** ప్ర.

(ఇది పెక్కు నామవాచకములకు
మహత్తు వాచ్యంబగునపుడు మతు
బర్థంబునందు వచ్చును. కొన్నిటికి
స్వార్థమునందును వచ్చును.)

సంగడికాఁడు– ఆది. 5.203 తిండి
కాఁడు స్త్రీ. 1.18. (ఇది మతు
బర్థమున) చెలికాఁడు ద్రోణ. 2.239
(స్వార్థమున).

**కాంక్ష** సం. వి. ఆ. స్త్రీ.

ఇచ్ఛ, కోరిక

కం. భారత వర్షమునకుఁగా, గౌరవు
లును బాండవులును కాంక్షం గడుబె,
ట్టైరాసియొండొరులతోఁ, బోరందెగి
రిట్టిలుబ్ధబుద్ధులు గలరే. భీష్మ.1 28;
స్త్రీ. 2 55.

**కాంక్షి** సం. విణ. (న్. జీ. న్)

కం. ఫలకాంక్షిగాక నియతిం,జలిపిన
నీ యఖిల కర్మజాతంబును ని,ర్మల
మోక్షపదముఁజేర్చుట, గలుగు నవ
శ్యంబుఁ బుణ్యకరణ ప్రవణా.
శాంతి. 4. 108

**కాంక్షించు** సం. స క్రి.

కోరు

కం. పొంతకువచ్చిన వానిన, కొంతుని
గాఁ గొనుచు నొరునిఁ గాంక్షింపక.
శాంతి 4 18

**కాంక్షితము** సం. విణ. (అ.ఆ.అ.)

కోరఁబడినది.

కం. అలఘు మతులార పర్వంబు
లనీ యితిహాసరత్నములను వినిన న
ఘంబు,లు వాయు నాకలోకము గలుగు
ను సిద్ధించు ముక్తి కాంక్షిత యైనన్.
స్వర్గ. 85.

వి. ఆ. న.

అభిలాష, కోరిక.

చం. ... కరువెస నా ధనంజయుని
కాంక్షిత మెక్కడ నక్కడెల్ల
నె,క్కుడు ముదమొప్పఁ దేరురథి
కోటుల ద్రైఁ బఱపెన్ ముకుందుఁడున్.
ద్రోణ. 1.248.

**కాంచన బిందువు** సం. వి. ఉ. పుం.

బంగారు కమలము.

వ. అని పనిచి తాను యోధవీరోచిత
ప్రకారంబున సింగారంబు సత్వరంబు
గాఁజేసికొని ఖచిత కాంచన బిందు
సందోహంబగు సన్నాహంబు వెట్టికొని.
విరా. 8.144.

"అభేద కల్పం మత్స్యస్య రాజా
కవచ మాహరత్ ఉత్సేధే యస్య
పద్మాని శతం సౌగంధకాని చ. సం.
భార, విరా. 31.14.

**కాంచనము** సం. విణ. (అ. ఈ. అ.)

సువర్ణమయము, బంగారుది.

వ. కాంచన పీఠము వెట్టఁగ. విరా.
2 89., విరా. 2.102.

వి. అ. న.

బంగారము.

వ. ఉత్తముండైన విప్రుం డుత్తమ మంత్రోపాశ్రితంబులగు విహిత కర్మంబులు నడపుట రత్న కాంచన సాంగత్యంబునుం బోలె సంస్తుత్యం బైయుండు శాంతి. 1,72.,71.

2. ధనము.

సీ. అనఘ మరుత్తుఁడు యజ్ఞంబు సేసి మహాధనరాసుల నవనిసురుల కిచ్చె. ఆ అతఁడెట్లుపార్జించె నంత కాంచనమును మహాత్మ చెపుమ. అశ్వ. 1.15

క. వినుము గుణవంతుఁ డొకరుఁడు ధనవంతుఁడైన యొక్క ధరణీనాథుం దన కూడు సీరకై కాంచన మడిగి తరియ బాలిశత్వము పేర్మిన్. శాం 8.164.

పుం.

కోవిదారము.

ఇది వృక్ష జాతిలోనిది; దీనియాకులు అడ్డాకులువలె రెండాకులు జంటగా కలిసి గుండ్రముగా నుండును. కాయలు తమ్మకాయలవలె పలుచనగా బద్దకట్టి పొడవుగా నుండును. ఇది తెలుపు, ఎఱుపు, పసుపుపచ్చ రంగులు గల పూపుల భేదముతో మూఁడు విధములుగా నుండును. దీనిని 'దేవ కాంచన'మని 'కాంచనార'మని పిలుతురు. వీనిలో సువాసనగల వియు సువాసన లేనివియుఁ గూడఁ గలవు. దీని పూవులు ఇంచుమించుగా సంపెంగ పూపులవలె నుండును.

తే. ప్రౌఢబంధూక పల్లవ భాసిత ములు, వికచకాంచన చంపక విస్ఫుట ములు నైన వర్ణంబు లొప్ప నేత్రాళి రామ, భంగినలరారు గోకదంబములఁ గనియె. అర. 5.375.

ఒకానొక దేశము.

ఈ దేశ సైన్యముతో భగదత్తుఁడు దుర్యోధనుఁ జేరెను. చూ. కాంచన సైన్యము.

**కాంచన సింధురము** సం. వి. అ.పుం.

శల్యుని ధ్వజ చిహ్నము. (సువర్ణ మయమైన ఏనుఁగు).

సీ. ప్రస్ఫురద్వానర పతియును సింహ లాంగూలంబును నుజ్జ్వల గోవృషంబు వారణ కక్ష్యయు భూరిమయూరంబు సీతయుఁ గాంచన సింధురంబు ... కేతనంబుల నొప్పఁ గ్రీడికి నాచార్య సుతునకుఁ గృపునకు సూతజునకు...

తే. నతని నందనునకును మద్రా వనీశ్వరునకు శల్యునకు .. ద్రోణ. 8.284.

**కాంచన సైన్యము** సం. వి. అ. న.

కాంచన దేశమునకుఁ జెందిన సైన్యము వీరు కిరాత జాతికిఁ జెందినవారు. భగదత్తుని అధీనములో నుండువారు

వ. కిరాత కాంచన సైన్య నిచయంబు లం గూర్చుకొని సమరంబునకు నమరి యొక్క యక్షోహిణిగల భగదత్తుండు సుయోధనుంగలిసె. ఉద్యో. 1.225.

**కాంచి** సం. వి. ఇ. ఈ. స్త్రీ.

ఆడుదాని యొంటిపేట మొలనూలు

సీ. అలఘు కాంచీ పదస్థలముల యొప్పును ఆది. 3.27

**కాంచికొను** దే. స. క్రి.

కాచికొను, రక్షించుకొను

వ. కౌరవపతి యిమ్మెయిం దమ్ములు బంధులుఁ జెఁడఁబొలియుట డెలిసియయి నను దీరునకుంజొచ్చి యున్నవారి నైనం గాంచికొననౌకో యని యూహించుచు. ద్రోణ. 4.148

(ఆనందప్రతి కాచికొను—సం. ము. తి. ప. ప్ర. కో. కాంచికొను ఒక దానికొకటి పాఠాంతరముగాఁ గూడ లేదు)

**కాంచు** దే. స. క్రి.

1. పొందు (భాగ్యమును) పొందు

చం...జనవంద్యులఁ బొందితి నీతి విక్రమ, స్థిరులగు పుత్రులం బడసి తిన్ సహజన్ముల ప్రాపుగాంచితి. శాంతి. 6.321

వ. కలలుగాంతురు. నాసి. 1.198.

చం...భవదీయ దివ్యవచనామృతమా ని యశోగ చిత్తతం,గని కృతకృత్య తంబొరయఁగాంచితి. శాంతి. 6.321.

కం. ఎంతతపంబొనరించియు, సంతానములేనివారు సద్గతిబొందం,గాంతురె. ఆది. 8.298; విరా. 2.30

(సద్గతిఁబొందుట యను భాగ్యమును బొందుదురె అని యర్థము)

2. దర్శించు, చూచు.

ఉ. ఖాండవమేర్చె దేవతలఁ గానని యీశ్వరుగాంచె. విరా. 1.66

సీ. జనులుగాంచిన మానుషముదూలఁ దనకిను పుయితోఁట మున మోము పుల్ల గిలఁగ....విరా, 2.70.

వ...వాసుదేవుండు...తన్నుంగాంచిన వారినెల్ల నభినందించి. ఉద్యో. 4 24

3 (బిడ్డను) కను,

వ...అమ్మునివీర్యంబు నలించినదాని సరస్వతి గర్భంబుగా ధరియించి పుత్రుంగాంచి తపస్విజనగోష్ఠి నున్న యత్తపోధను కడకుఁ దెచ్చి వీఁడు నీ కొడుకు భవత్తేజంబు వృధవోనీక యేను వహించి కాంచితి వీనింగైకొను మనిన...శల్య. 2.203

ఆ. కొడుకుఁ గాంచు రాచకూతురెద్దా నికి నట్టి పనికి నుచితమైన సమయ మొదవె. ఉద్యో. 3.199

శో॥ యదర్థంక్షత్రియా సూతీతస్యకా లోయ మాగతః. సం. భార. ఉద్యో. 90.77.

ఎఱుగు, గ్రహించు, తెలిసికొను. కని పట్టు.

సీ. అర్జును నస్త్రవిద్యా ప్రమాణంబు నా,యెఱిఁగిన యంతనీ వెఱుఁగవలని కొలఁదియు వనమాలి కొలఁదియుఁ గాంచి, నా కొలదియు నెఱిఁగి వారల మదీయ, దివ్యాస్త్ర బలమునఁదెగటార్చ నగు ననియే నిశ్చయించితి. కర్ణ 2.45.

చం. తిరమయి బాహు శక్తియును ధీరతయున్ వెరవుంజలంబు నె,వ్వరి దెసఁగాంచె దెక్కుడుగ వారి నుతింపుము. కర్ణ. 2 28.

కం. పనుల యెడ మేలు గాంచిన, మనుగడ యగ్గలము సేసి మన్నింపు మురా,జ నయజ్ఞ భృత్యకోటిం,గొని యాడుము సేతపేరు ద్రుచ్చి కొలువునన్. ఆశ్ర. 1.64.

తే. వీనినెల్ల నసత్కోటిగా నెఱింగి, కొనుచుఁ బ్రకృతి నుపేక్షించి తనకుఁ దాన. కాని యొండెద్దియును లేమిగాంచినపుడు పురుషుఁడపగత ధూమాగ్ని బోలివెలుఁగు. అను. 4.223.

4 నిరూపించు. నిశ్చయించు.

వ. ... ధర్మజుండు సుందరీజనంబులం గాంచు తెఱం గెఱింగింపవే యని యడిగిన నావగాతనూజుండ తనికిట్లను వారు మయ శంబరాది రాక్షసుల మాయలం గడచిన మతకంబులు గలిగి నిరూపింపరాక యుండుదురదియునుం గాక వేఱొక్క విశేషం బాకర్ణింపుము. అను. 2.178.

సీ. దానికజ్జనములుఁ దానును త్రలమంది, చర్చించి కార్యంబు చాయఁగాంచి మౌస. 107.

6 కాపాడు, రక్షించు,

చూ. కాంచికొను.

**కాండము** సం. వి అ. పుం. న.

1. బాణము.

శా. మత్కోదండ చయంబులోన నొక్క సమ్మానార్హ చాపంబు భా,స్వత్కాండంబులు...సత్కారంబున నిచ్చి విరాం. 1.285.

2. చెట్టు [మాను, బోదె

వ. తునిసి చిక్కువడియున్న యూరుకాండంబుల వలన మదగజంబులు సొచ్చిన కదళీవనంబులలోని యెడలును. విరా. 3.236

3. సమూహము.

వ. కంకణాంగద కాంతంబులైన కర కాండంబులగములును. ద్రోణ. 2.60.

4 నీరు.

సీ. కాండ మహోతరంగముల వైరులముంచు, విజయాంబు రాశికివేలనగుదు కర్ణ. 2 95

**కాంత** సం వి ఆ. స్త్రీ

1. ఆఁడుది, స్త్రీ.

క. అంతిపురము చుట్టఱికం, బెంతయు గీడంతకంటె నెగ్గు తదీయా, పాంతచర కుబ్జ వామన, కాంతాదులతోడి పొందు కలిమి ఘటుపకున్. విరా. 1.131

కం. అనికాంతాజనములలోఁదనునగ్గించుటయుఁ బొంగి విరా. 4 8.

2. భార్య, పెండ్లము

కం. గొంతికి నంత వెఱవ మీ, కంత వెఱవ దైవమునకు నంత వెఱవ న, త్యంతకలుషాత్మ విరటుని కాంతకునే వెఱతుఁ బనులు గావించునెడన్ విరా 2 185

**కాంతత్వము** సం. వి. అ. న.

ప్రకాశము, వెలుఁగు

వ. కాంతత్వ రుచి సౌరభంబులు పెంపున సంపూర్ణ చంద్రార్క కమలంబులం గ్రేణిసేయు నాననంబులును. కర్ణ. 1.74.

**కాంతము** సం. విశ. (అ. ఆ అ)

1 మనోజ్ఞము. ఇంపయినది.

సీ. (భీష్ముడు) పిండప్రదానంబు సమయ, మగుటయు దర్భవిన్యాస మొనర్ప నందంగుళీయక కంకణాంగదములఁ

అ. కాంతమైన యొక్క కరము వొదమి యఱ,చేయి సాచుటయును. అను 3.128; శాంతి. 1 350.

2. ప్రకాశించునది

మ. తునిమెంగుండలకాంతమైన. శిరమున్ దుర్దాంతదర్పంబునన్, శల్య 1.288; భీష్మ. 1.82.

**కాంతారము** సం. వి అ. పుం. న.
మహారణ్యము, పేరడవి,

వ. విరాటు నగరంబున కనతి దూరం బగు కాంతారంబునం దఱిమి పోవు సమయంబున. విరా. 1,14?,

**కాంతి** సం.వి. ఇ. స్త్రీ.

1. జిగి, దీప్తి, శోభ.

కం ... ధాత్రీ రమణుం డ లఘుత్రి భుజ విపుల వక్షస్థ్సలరేఖా కాంతిఁ బరవశత్వముఁ బొందెన్. విరా. 1.218.

2. ఒప్పిదము, విధము.

సీ ఘంటికా టంకృతి కాంతి సంభావించు, నిర్భర బృంహిత నిస్వనములు శల్య. 1.102.

3. వర్చస్సు, తేజస్సు.

మధ్యా: ఘనముగ నమరేంద్రపాండునుత సమాగమ మొక్క యేడు, దనరంగ బ్రహ్మచర్య వ్రతస్థులైత గిలి నిత్యంబు, వినిన పుణాత్ములుమ జదివినవారు వినుము నూఱేండ్లు, నొనర జీవింతు రత్యంత సత్కాంతి యుక్తులై ధరణి అర. 4.49.

**కాంతుఁడు** సం. వి. అ. పుం.

1. మగఁడు, భర్త.

వ...మత్స్య మహీకాంతుం డత్యంత సంతుష్టాంతరంగుండై .

2. ప్రియుఁడు.

కం. వింతకు వచ్చిన నానిన, కాంతునిఁగాఁగొనుచు నొరునిఁ గాంక్షింపక. శాంతి. 4.18.

**కాందిశీకుఁడు** సం. విశ. (అ. ఆ అ.)
భయముచే పలాయన మగువాఁడు.

కం. ఆయనయుఁ గాందిశీకుఁడై యుత్తర దిక్కు వాఱె. శాంతి. 3.425.

వ. కౌరవానీకంబు కాందిశీకంబగుటయు. ద్రోణ. 5.192.

**కాంపిల్య నగరము** సం వి. అ. న.
ద్రుపదు పట్టణము.

కం. కలయ నసిముసల దండంబులుగొని కాంపిల్య నగరమున జములెల్లన్, నలిరేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁబొడిచి రాజి బడలు వడంగన్. ఆది. 6 71.

**కాంభోజకటకుఁడు** సం. వి అ. పుం
శ్వేత పర్వతమునకును హాటక దేశమునకును మధ్యగల దేశమున కధిపతి. ఇతఁడు ఉత్తర దిగ్విజయ యాత్ర సలుపుచున్న అర్జునుని బూజించెను. సభా-1-235

**కాంభోజనాథుఁడు** సం. వి. అ. పుం
కాంభోజరాజు. సుదక్షిణుఁడు. ఇతఁడు ఏకాక్షౌహిణీ సమేతంబుగావచ్చిదుర్యో

గలసెను. ఉ. 1.225.
చూ. సుదక్షిణుఁడు.

**కాంభోజము** సం. వి. అ. పుం.
ఒక దేశము. అర్జునుని ఉత్తర దిగ్విజయయాత్ర కాలమున నతనికి ఈ దేశపు రాజు విచిత్ర వస్తు వాహన నివహంబు సమర్పించెను. సభా. 1.235, భీష్మ; 1.40.
ఈ దేశమునఁ బుట్టిన గుఱ్ఱములు శ్రేష్ఠమైనవి. దీనిని కాంభోజ దేశమనియు నందురు. ఇప్పుడిది కాబూల్ ప్రాంతమైయున్నది.

**కాంభోజుఁడు** సం. వి. అ. పుం.
కాంభోజ దేశపు రాజు. ఇతనిని యుద్ధారంభ కాలమున దుర్యోధనుఁడు ఒక యక్షౌహిణీ సైన్యమునకు అధిపతిగా అభిషేకించెను. ఇతఁడు ప్రతాప ఘనుఁడు. ఉద్యో. 4.139.
అర్జునుఁ డీతని వధించెను.

**కాంస్యము** సం. విశే. (అ. ఆ. అ.)
కంచుది.
వి. అ. న.
కంచు
సీ. కాంస్యోపదోహయుఁ గాంచన చారు శృంగయు ధవళాంబర కలిత యును సదక్షిణయును నయి తగు గోవు. అను. 2.333

**కాఁగు** దే. అ. క్రి.
తప్తమగు, సలసల మండు.
సీ. ... కాఁగిన యెసరుం గరణిఁ బొరిం బొరి శరనిధు లుప్పొంగి పొరలఁబడియె. ఉద్యో. 4.116

**కాఁచు** దే. స. క్రి.
1. తప్తముజేయు, లెస్సగ వేడిచేయు.
సీ. కల్లు ద్రావిన పాతకంబది యగ్ని వర్ణముగాఁగఁ గాఁచి పానంబు సేయు
2. వెచ్చగఁజేయు (చలిని పోఁగొట్టుటకై. చం. అనవుడు వాఁడు గుప్త హృదయంబలరం దనయంగకంబుల, య్యనల శిఖాకలాపమున నల్లన యల్లన గాఁచి శీతబాధన ముడుగంగఁ జేయగఁ బదంపడి యాఁకలి సాలఁదోఁచె. .. శాంతి. 3.319.
3. ఉడుకఁబెట్టు, వండు, పక్వము చేయు.
సీ. అమలాత్మ గోవు మూత్రముఁ బాలునేయిని బానార్హమగు పెండతోన వరుస, మూఁడు దినములు మున్ద్రావి మఱి మూఁడు దివసంబులందు వాయువు భుజించి, యవలు నుగ్గగ ధేనునివహంబు ద్రొక్కించి వెలవన త్తెఱగు నూకలన్ గాఁచి, నెల్లు మూఁడత్యంత నియతి నాహారంబు గొన బ్రహ్మహత్యఁ బోవునది మైన ॥తే॥ బాయు, ... అను. 3.49.

**కాఁజాలు** దే. అ. క్రి.
అగుటకు సమర్థమగు.
సీ. జనులొక్క తఱిఁదొల్లి సమయంబు దమలోనఁ జేసి క్రూరత్వయు ప్రుచ్చివిడుచు అంకు, సైపక యట్టి దుర్జను నంధఱును గూడి శాసించువారు గాఁజాలి దమకు సభపతియుఁగ నొరు నాసపడక యుండి .. శాంతి. 2.257.

**కాఁజొచ్చు** దే. అ. క్రి.

అగుటకు మొదలిడు.

ఉ. అచ్చటి మూఁక 'వల్గడల నాతు రతం జెడి పాతె భీముచేఁ, జచ్చెఁ గురుక్షితీశ్వరుని సారథి కూలె, హయాళి నుగ్గు గాఁజొచ్చె ... కర్ణ. 2.368.

**కాఁడి** దే. వి.

(రథము, బండిమొ. వాని) యుగము, ఎద్దు మొదలగు వాని మెడపైనుంచెడు కఱ్ఱ.

కం. పలువులుఁ గాండ్లుం బగ్గం, బులుఁ దన యస్త్రంబులడరి పొడి సేసిన వి,చ్చల విడి బాఱెడు రథ్యంఁ, బులనేయఁడు దివిజరాజ పుత్త్రుఁడు గృపతోన్. విరా. 5.53.

చం. పవనజు చాపమున్ హరుల పగ్గములుం దునుమాడి కాఁడితోనవి పెనఁగాడఁగా వెడద యమ్మునఁ గేతువు గూల్చి .. ద్రోణ. 4.232.

**కాఁడు**[1] దే. స. క్రి.

నాటు, గ్రుచ్చుకొను,లోనికి చొచ్చుకొను.

గీ. కంకటము దూఱి యంగంబు గాఁడిపోవఁ, గ్రూర నారాచమేసిన గ్రుక్కెనతడు. ద్రోణ. 2.32.

ఉ. కామము క్రోధమున్ మనసు గాఁడఁగ బాఱుట మాన్చి యింద్రియ, స్తోమ విమార్గ వర్తనము ద్రుంచుచుఁ ... శాంతి. 1.147.

**కాఁడు**[2] దే. అవ్య.

ఒకానొక పుం ప్రత్యయము.

(ఉ. సొగసుకాఁడు మొ.)

వ అట్టియెడ సంశప్తక గణంబు లన్నియు ... వస్త్ర పరంపరలు గురిసిన, నమ్మేటి విలుకాఁడలుక మానిన యలంతి నవ్వుచెలువంబు మొగంబునకు వింత చెన్నొసంగ విజృంభించి. కర్ణ. 1.176.

చం....పక్షిఁదా, దిరముగఁ జేయగా మృగము తేఁకువ వాపను వేఁటకాఁడు త,త్స్వరములు సూపికాదె తుదిఁ జంపఁదెగుం దన బారిఁ బాఱినన్. శాంతి. 3.21.

**కాఁడు**[3] దే. అ. క్రి.

నఞ్ అర్థకము. (మహదర్థక కర్తృ పదముతో మాత్రమే కననగును). 'అగును' అను క్రియకు ఇది వ్యతిరేకము.

చం. అనవుడు భీష్ముఁడిట్టులను నాత నితో నకటా వధింపగా, మనుజుఁడు గర్తకాఁడు వినుమా యితిహాస మొకండు సెప్పెదన్....అను. 1.5.

చం. ప్రియములు వల్కి నిన్నను సరింపగఁ బార్థుఁడు గాఁడు సుమ్ము. .. ద్రోణ. 4.148.

**కాఁపు** దే. వి.

శూద్రుఁడు, కర్షకుఁడు.

ఆ. కాఁపు లావువెంపు గల్గి కర్షన ముసే, యంగ వృష్టి దగిన యట్లు గలుగ, ఫలము గల్గు .. సౌప్తి. 1.31.

**కాఁపు వచ్చు, కాఁపులు వచ్చు** దే. అ. క్రి.

నివసించుటకు వచ్చు, వలసవచ్చు, కాపురమునకై వచ్చు.

తే. వీనులకుఁ జూడ్కులకు నింపు వెల్లిగొల్పు. ... గంధము విలసిల్లుచునికి

నాకంబువేఁడ్క, నయ్యేడకుఁ గాఁపు వచ్చిన యట్టులుండె. ఆను. 2.318.
కం. వచ్చెం దిమిరము గాపులు,వచ్చె మధుప కులము లబ్జవనములకు. విరా. 3.237.

**కాఁపుపోవు** దే. అ. క్రి.
కాపురము వెళ్ళు, నివసించుటకుఁ బోవు, వలసపోవు.
తే. ... లలితవనము దివికి నలిఁ గాఁపువోయెడు తెలుఁగు దాల్ప. వీరా. 4.50.
వ. ... పటగృహంబులు మొదలుగా వలయు సమస్త వస్తువు లొడఁగూర్చి వెడలిన దండు పఱపై సముద్రంబు గాఁపువోవు చందంబయ్యె. ఉద్యో. 4.130.

**కాక** దే. అవ్య. 'అగు' ధాతువు యొక్క వ్యతిరేక క్త్వార్థక రూపము.
1. కలుగక, సంభవింపక, చాలక మొదలగు నర్థముల నిచ్చును.
వ. అమ్మౌని వరంబునఁ దన కన్యాత్వంబు దూషితంబు గాకునికియు. చూ. 'అగు'. ఆది. 4.237; ఉ.3.399
2. వికల్పమును (పక్షాంతరమును) దెలుపును.
వ. ధర్మతనయునకు ద్రుపదుండిట్లనియె. అయ్యా మీరు క్షత్రియులరో. బ్రాహ్మణులరో మాయావులయి క్రుమ్మరుచున్న మంత్ర సిద్ధులరో కాక కృష్ణా పరిగ్రహణార్థంబు దివంబు నుండి వచ్చిన దివ్యులరో యెఱుఁగను .. అనిన. ఆదీ. 7.235.
మ. భవదాజ్ఞా ప్రతిబంధ సంయమిత శుంభద్వేగమై కాక నాఁడవలీలన్ మన యర్జునద్విపము క్రోధావేశ దుర్దాంత దర్ప విలాసోద్భట భంగి నేపదరి కౌరవ్యాంబుజ శ్రేణి జిక్కి, వధం జేయదె యొక్క వ్రేల్మిడిన నీకున్ వేడ్క సంధిల్లగన్. విరా. 1.56.
3. అంతమాత్రమే కాని-అనునర్థమును దెలుపును.
వ. సత్యాది గుణంబులు శూద్రునందు గలిగెనేని వాఁడు నచ్ఛూద్రుండగుఁ గాక బ్రాహ్మణుండు గానేర్చునే యవియు బ్రాహ్మణునందు లేనినాఁడు శూద్రుండ యనంబడు. ఆర. 4.129.
4. కాని అనునర్థము నిచ్చును.
కం. అలుకఁదనంబున విప్రున,కలుగంగాఁ దగదు గురుఁడునై యున్నాఁడం,చలయక తలఁచితిగాకిటు, నిలుమీ నీ రణముసేత నిజమగునేనిన్. ఉద్యో. 4.312.
తే. పాండుపుత్రుల కెప్పుడుఁ బక్షపాతి, విదురుఁడని చెప్పఁదొల్లియు విందు దీని,నెఱిఁగి వారించుగాకతఁడేల శకుని కైతవంబున కొడఁబడు కౌరవేంద్ర. సభా. 2.126.
5. తప్ప(తక్క) అను నర్థమును తెలుపును.
కం. అమరనదీ తనయుఁడు సింహముగాక నరుండె. శల్య. 1.24.
కం. నిర్బంధము దుర్మానము, దుర్బుద్ధికిఁగాక తగునె దుర్యోధన. ఉద్యో. 3.323.
ఆ. పరశురాముఁడొండె హరుఁడొండె నరుఁడొండె గాక యొరులు - గలరె

రక్షకోర్వ్రు, బలిమి భీముఁడొండె
బలదేవుఁడొండె గా,కొడలు నరులు
కల్గు నోర్వఁగలరె. ఆది. 7.202.
తే. నీవు నలునకుఁ బేర్మితో దేవివైన,
గాక నీ సముజ్జ్వల రూప కాంతి విభవ
నిత్య సౌభాగ్యాభిజాత్య భద్ర,లక్షణా
వళులవి నష్టంబులంగునె. అర. 2.20
6. కాంమ్యు అనునర్థమును దెలుపును.
ఆ. అనిన నట్ల కాక యని సర్వసేనాధి,
పత్య భార పట్టబంధమునకు, నియ్యి
కొనెను భీష్ముఁడయ్యుగ్గలికఁ గాని,
యాదె విభుఁడు ప్రముదితాత్ముఁ
డగుచు. ఉద్యో. 4.155.
7. ఆశీర్వాదమును దెలుపును.
కం. ... అద్దేవుండు పాండవులు నీ
చేత నివారితులగుట యొక్క దివసం
బునం గలుగుఁగాక యని పలికి
యంతర్హితుఁడయ్యె. ద్రోణ. 2.66.
వ. కరుణచేసి ధర్మపథంబు దప్పని
వాఁడను నీ వచనంబున నాకు సంతీ
వని పనిసేయవయ్యెనేని నా చేత
నుపదేశంబు గొన్న వారికిఁ బని
సేయుంగాక. ఆది. 3.132; 3.116
8. నిశ్చయార్థమును దెలుపును.
కం. పెక్కునకుఁ గానియవుడు సంసా
రమునకుఁ బాసితిన యింక భీష్ముని
పొడిచేల, యడుగ నాతండు మూలమీ
పడిత్రెల్లఁ, గాన యాతని సాధింతుఁ
గాక.యేను. ఉద్యో. 4.284.
కం. క్రాంతంబయ్యెను వాహన,
సంతానం బెల్ల నిపుడు సంధ్యా
సమయం బింతట నేటికనని, సాలిం
పము గొకింక బోవలెనైయున్నే.
భీష్మ. 2.340.

9. విధిని దెలుపును (విధ్యర్థము
వ. ... మీకుం జూడం బోలినయెడఁ
దగిన చందంబున నిలుచువారము
గాక ... విరా. 1. 62.
కం. సమశీల వ్రతయుతులకు, సమ
ధనవంతులకు సమసుచారిత్రులకుం,
దమలో సఖ్యమును వివా,హము నగు
గాకగునె రెండు నసమానులకున్.
ఆది. 5.205.
10. సందేహమును దెలుపును.
వ...అద్దేవి (కుంతి) విక్రమోపజీవు
లయిన ముచుకుందుండును సృంజ
యుండుననను తొంటి నరపతుల చరి
త్రంబులు సెప్పి యుధిష్ఠిరుండు వీరిని
వినందా కాక యని పలికి, యెల్ల
వారును వినుచుండ వెండియు
నిట్లనియె. ఉద్యో. 4.13.

**కాకము** సం. వి. అ. పుం.
కాకి. చూ. కాకి.
తే... కాక ఘూకారవ స్ఫూర్తి శమీ
తరు చక్రవర్తి. విరా. 1.162.

**కాకా** దే. వి.
కాకి యఱపు.
కం. ఆకులతఁ బొంది పలుకుచుఁ,
గా కా యని చంచుఁ దెఱచి .. నీ,
రాకరమున మునిఁగెడు న,క్కాకింగల
హంస పరమ కారుణ్యమునన్. 2.79.

**కాకి** వై. వి. (సం. కాకః)
1. గుత్తిగా నల్లగానుండు ఈకలు
గల ఒక జాతి పెద్దపక్షి. వాయసము,
కాకము.
కం. ఎఱిఁగి పిఱుసనిన వెసఁ బై,
కుఱుకుదు సెళువము కాక నొడిసిన
భంగిన్. విరా. 2.282.

సం. వి. ఈ. స్త్రీ.
1. తామ్ర అనుదాని కూతురు;
వ. తామ్రమకుఁ గాకియు శ్యేనియు భాసియు ధృతరాష్ట్రియు శుకియు నను నేవురు కన్యలు పుట్టిరి. కాకి యనుదానికి నులూకంబులు పుట్టె. ఆది. 3.71.

**కాకున్నె** (కాక + ఉన్నె).
ఏవార్థకము (కాకుండ మఱొకటి)
ఆ. అడవిఁ దన్నుఁ జాసి యరిగిన నరిగి కాఁకున్నె యిట్లు సేయ నవిద గడగె. అను. 2.764.
(అరిగియే యిట్లు సేసెను.)

**కాకుత్స్థుఁడు** సం. వి. అ. పుం.
కకుత్స్థ వంశమునఁ బుట్టిన రాజు- శ్రీరాముఁడు.
మ. .. కాకుత్స్థ.కుల ప్రదీపకుని... రామున్ రాజ చూడామణిన్. అర. 6.309.

**కాకేమి** (కాక + ఏమి)
ఏవార్థకము (కాకుండ మఱొకటి గాదు).
వ. అనిన విని యందంకుండ నప్పుడు దలంచి యా వృషభ గోమయ భక్ష ణంబున ..., దైన నాయశుచిభావం బునఁ గాకేమి యప్పరమ పతివ్రత మదీయ దృష్టి గోచరగాకున్నదయ్యె (అశుచిభావంబుననే - అశుచి భావమే గాని మఱొకటి గాదు). ఆది.1.97.

**కాకోదరము** సం. వి. అ. పుం.
ఉదరముతో కుటిలముగా నడచునది, పాము.
ఉ. .. నృపపుంగవ నీవు ననేక భూసురా,పాదిత- సర్పయాగమున భస్మము సేయుము తక్షకాది కా,కో దర సంహతిన్. ఆది. 1.124.

**కాక్షీవంతుఁడు** సం. వి. అ. పుం.
ఇతఁడు గౌతమ వంశీయుఁడు. పేరు చండకౌశికుఁడు. కాక్షీవంతుడైన విధము తెలియదుగాని కక్షీవంత లేక కాక్షీవంత వంశమువాఁడేమో. ఇతఁడు మహా తపస్సంపన్నుఁడు. సంతానార్థి యై బృహద్రథుఁడు ఈతని నాశ్ర యించెను. ఇతఁడు తన తపఃప్రభా వము వలన నొక మామిడిపండు మంత్రించి బృహద్రథునికిచ్చెను. ఆ రాజు దానిని దీసికొని క్రమ్మఱి నిజ పురమునకు వచ్చి తన యిద్దఱు భార్యలకు సమముగా విభాగించి యిచ్చెను. ఆ కారణమున వారికి నిర్భేరర్ధశరీరులు పుట్టిరి. అతఁడే జరాసంధుఁడయ్యెను. సభా. 1.137. మొ. 144 వ.
ఈతఁడు గిరివ్రజమునకు వచ్చి జరా సంధు నాశీర్వదించెను. సభా.1.155.

**కాక్షీవతి** సం. వి. ఈ. స్త్రీ.
వ్యుషితాశ్వుని భార్య. ఈమె పేరు భద్ర. కాక్షీవంతుని వంశజాతగాన కాక్షీవతియై యుండును.
ఈమెయందు భర్త వ్యుషితాశ్వుఁడు అనవరత కామాసక్తుడై క్షయరోగము వలన మరణించెను. ఆనాఁటికీమెకు సంతానము లేదు. ఈమె భర్తశవ మును కౌగిలించుకొని నేను నీతోడ సహగమనము చేయుదును లేదా నీ పుణ్యమూర్తికి ప్రతిమూర్తులైన పుత్రు

లను బ్రసాదింపుమని విలపించెను. వాని శరీరము నుండి యాకాశవాణి "నీవు ఋతుమతివై న యష్టమ దిన మునఁగాని శుచివై శయనంబుననుండి నన్ను దలంపుము. నీకు సంతానము గల్గును". అని పల్కెను. ఆమె యట్లే చేసెను. ఆమెకు ముప్వురు సాల్వులు నల్వురు మద్రులు జనించిరి. ఆది. 5.80; మొ. 84.వ

**కాశీవదాదుఁలు** వి. బ.

1. మాతులేయుని వలన ఁరిభార్య యగు సుదేష్ణ పంపిన దాసికూఁతు నకుఁ బుట్టిన కొడుకులు. వీరు పదు నొకండుగురు. ఆది. 4.234.

2. వీరు గిరివ్రజమున జన్మించిరి. వీరి తల్లిపేరు ఔశీనరి. సభా. 1.175. వీరి పేరులు వేర్వేరుగఁ గన్పింపవు.

**కాచికొను** దే. స. క్రి.

1. కాపాడు, రక్షించు.

ఆ. అట్లు గాకయుండ నీ రెండు తెలుఁగులవారిఁ గాచికొనుము వసుమ తీశ. ఉద్యో. 3.269.

2. రక్షించుటకై వదలక కనిపెట్టు కొని యుండు, కాపాడికొను.

కం. అదియగునై నను దెంపొదవఁగఁ గాచికొని యిచట నుండుట కంటెన్, మదనధికంబై తోఁచిన, యది నీవర్జు నుని పాలికరుగుము నాకున్. ద్రోణ. 3.296.

2. వేచు, ప్రతీక్షించు.

(కృష్ణుఁడు దుర్యోధనునితో) నీ వాపా దించిన పాపంబులకెల్ల .. నేయకేల కాచికొనియుండు. శల్య. 2.328.

**కాచికోలు** దే. వి. (√ కాచికొను).

కాచికొనుట, రక్షించుకొనుట.

చం. ఇది దగదంచు నడ్డపడునింతకు నేరక సభ్యులందఱున్, మది మది నున్న యట్టి యెడ మానినికిం దనుఁ దాన కాచికోలోదవిన దానఁజేసి సభ నొచ్చెము దక్కెనఁ బాండునందనుల్ బ్రదికిరిగాక యయ్యెడరు రాచకొమా రుల కోర్చునట్టిదే. ఉద్యో. 1.248; ద్రోణ. 4.166.

**కాచు¹** దే. స. క్రి.

కాపాడు, రక్షించు.

ఆ. అయ్యులూకు పలుకులన్నియు విని భవత్తనయుతోడ, నిట్టులనియె భీష్ముఁ,డేనుగలుగ వెఱవ నేటికి సేనలఁగాతు నీవుమెచ్చఁ గౌరవేంద్ర. ఉద్యో. 4.213.

కం. తరణియు దుఃఖితయగు నృత్త రుణిం గాచుటకు నత్యుదగ్రభుజావి, స్ఫురణాఢ్యు నొక్క రిక్కసుఁ, గరుణార్ద్ర మనస్కుఁడగుచుఁ గ్రక్కునఁ బనిచెన్. విరా. 2.110.

ఉ. కావునఁ గామరోషములఁ గ్రాచుచు నాశ్రమకోటిఁ గాచుచున్, భూవలయ ప్రజన్ సమతఁ బ్రోచుచు రాజ్యము సేత మేలు. శాంతి. 2.252.

2. ఆఁపు.

ఉ. ద్రోవది ... పొంగు విషాద రోష ముల్, గావఁగ లేక బాష్పములు గ్రమ్మఁగ దిగ్గన లేచి యార్తయై. ఉద్యో. 3.114.

3. రక్షింపఁబూను, కాపాడఁదలచు

కం. నీచమతి నన్ను.. నెవ్వఁడు,

సూచిన నా రాత్రిలోనఁ జూతురు దెగఁ దా, రాచపలు హరిహరాదులు, గాచిన బలవిక్రమము లఖర్వము లైనన్. విరా. 1.324.

కం. గురునట్టివారు పదివేవురు గాచిన నెల్లి సైంధవునిఁ బగలిటిలోఁ, బొరి గొనునట్లుగ నరునకు, వరమిండీ వేల్పులార వారని కరుణన్. ద్రోణ. 2.246.

4. కావలిగాచు, తప్పించుకొని పోకుండఁ గాపాడు.

వ. దానవులు సహింపనోపక బృహస్పతితోడి యలుక నక్కచు నొక్కనాఁడు హోమధేనువులం గాచుచు వనంబున నేకతంబ యున్నవాని వధించి. ఆది. 3.111.

**కాచు2** దే. స. క్రి.

1. (కాయ, కిణము మొ.) పుట్టు, బయలుదేఱు.

ఉ. ... ఆ సుదేష్ణకుం, గన్నుల సన్నలం బనులు గైకొన్ని వారక చేయుచుండుటన్, మున్నటులున్న పాణితలముల్ బలుగాయలు గాచె జూచితే. విరా. 2.221.

**కాచు3** అ. క్రి.

బయలుదేఱిన కాయలు గలది యగు.

మాలిని. కాచి బెడంగుగఁ బండిన యా సహకారములం గదళీ తతులం, జూచుచు. ఆది. 4.20.

**కాటుకకొండ** దే. వి.

అంజనాద్రి.

సీ. పెస మారుతియు నలంబుసుఁడును బోరుచో న్నద్ధానవేంద్రుని యంప బలుపు, చేత నతండు మూర్ఛిల్లి యాలోనన, తెలిసి కాటుకకొండ పొలుపు గెలుచు నాతని మేను పెల్లి లరిన మోదువు తెఱఁగుగాఁ జేసిన. ద్రోణ. 3.259.

**కాటులాడు** దే. అ. క్రి. (కాటులు + ఆడు)

కలహించు.

సీ. అసుఖదంబైన రాజ్యామిషంబునకుఁ గుక్కల భంగిఁ దమలోనఁ గాటులాడి. శాంతి. 1.145; స్త్రీ. 2.9.

**కాఠిన్యాయితము** సం.విణ. (అ.ఆ.అ.)

కఠినముగాఁ జేయఁబడినది.

కం. వాయువు చేష్టారూపము, ప్రోయు నెడ నభంబు ద్రవము మునివర జలమూ, ష్మాయిత మనలము గాఠి, న్యాయితము ధరిత్రి యిట్టు లైదు తెఱంగుల్. శాంతి. 4.86.

**కాడు** దే. వి. ఔ.

శ్మశానము, వల్లకాఁడు, శవములను కాల్చు లేక పూడ్చు స్థలము.

కం. సౌధపైని నుండఁగ వారలు, పదుంద్రునుం జూచి దాని భక్షింపగా, మది, గోరి చేరి చుట్టుం, బొదిగిన సమయమునఁ గాటి పొంత తెరువునన్. అను. 3.210.

**కాడుపడు** దే. అ. క్రి.

నశించు, కనఁబడకపోవు.

చం. తనయుఁడొకండు వాఁడు గుణధాముఁడు క్రీడనవాంఛ సాంద్ర కాననమున కేఁగి కాడుపడెనం దదవం జనుదెంచి యెందుఁ గానని మది యాశ ద్రిప్పికొనినన్ వెగడందుచు వచ్చినాఁడ. శాంతి. 3.158.

శ్లో॥ వీరద్యుమ్న ఇతి విఖ్యాతో రాజాఽహమ్ దిక్షుభ్రశ్శ్రుతః భూరిద్యుమ్నం సుతం నష్టమన్వేష్టుం వనమాగతః. సం. భా. శాంతి. 128.1.

**కాతరము** సం. విణ. (అ. ఆ. అః) అధీరము, పిఱికి.

శా. .... కాతర, స్వాంతత్రాసకరం బునై దురభివేశంబైన యాతోను ని,శ్చింతుండై సతిచేలు వట్టికొని చొచ్చెన్ భీముఁడత్యుగ్రతన్. విరా. 2.327.

**కాత్యాయనుఁడు** సం. వి. అ. పుం. ఒకానొక మహర్షి.

వ. గార్గ్య గౌతమ కాత్యాయనాదులు చేననచేసి దీప్తిబోధులయి. అను. 4.237.

**కాదంబము** సం. వి. అ. పుం. కలహంస, ధూమ్రవర్ణములైన ముక్కుకాళ్ళు ఱెక్కలు గల హంస.

సీ. కాదంబ కాలేయ కాదంబినీ నీల, జాల తమాలికా సన్నిభములు. అర. 5.375.

**కాదంబిని** సం. వి. ఈ. స్త్రీ. మేఘపంక్తి.

సీ. కాదంబ కాలేయ కాదంబినీ నీల, జాల తమాలికా సన్నిభములు. అర. 5.375.

**కాదనక**

యుక్తము కాదని తలంపక, తగదని యెంచక.

ఉ. కాదనకెట్టిపాటి యపకారముఁ దత్తుకుఁజేరచెప్రెపసం, బోధనఁ జేసి చేసె. ఆది. 1.124.

**కాదను** నిరాకరించు.

శా. గంగానందను పోటు మెచ్చక గురుం గాదంచు రాధాతనూ, జుం గీడాడుచు. శల్య. 1.87.

**కాదయ్య** (కాదు + అయ్య)

ఇక్కడ 'అయ్య' పదము వాత్సల్యమును దెలుపును.

"తగదు బాబూ" "కూడదు నాయనా" అని భావము. తరువోజ ... చేసి గాంగేయ విదుర కలశ జాశ్వత్థామ గౌతముల్ బుద్ధి,గా నొడంబడుదురె కాదయ్య యనినఁ గౌరవజ్యేష్ఠుండు ఘనుఁడబ్బులనియె. ఆది 6.130.

**కాదు** 'అగు' ధాతువుయొక్క వ్యతిరేకార్థము. మహదర్థకము 'కాఁడు' అగును.

'అగు' ధాతువునకుగల యర్థము సందర్భానుసారముగా ఆయా తావుల నూహించుకొనునది) (తగదు, కూడదు.)

ఉ. ... భీ,ష్మాదుల సన్నిధానమున నమ్మెయిఁ బల్కిన పల్కుదప్పఁగా, గాదని ధర్మనందనుఁడు గ్రమ్మఱిచెన్ యదువీర కోపమున్. అర. 4.170.

తే. ... బాహువీర్య, ఘనుఁడు మన కార్యయంబయి మనిచె మత్స్య,దేశపతిగాఁడె సేనాపతిత్వమునకు. ఉద్యో. 4.97.

**కాదు గూడదు**

ఎంతమాత్రము కాదు, ఎంతమాత్రము పనికిరాదు.

చం. విరటుఁడు సూచుచుండ నిను వేఁచెద సూతుఁడు పెల్లద్రోవ నొ,క్క

రుఁడును గాదు గూడదనఁగలైనె.
విరా. 2.257.

**కాదె, కాదే = కద**

తే. తెనుఁగుబాస వినిర్మింపఁ దివురు
టరయ, భవ్య పురుషార్థ తరు పక్వ
ఫలము గాదె. విరా. 1.18.

కం. నాయన్నబాము దలఁపవ, యీ
యొదలీచిర యిట్టి యేవపుఁ జందం,
బోయన్న మదన వికృతిం, జేయు
ననుట యెంతయును నిషిద్ధము గాదే.
విరా. 2.49.

**కాదొకో** (కాదు + ఒకో)

కూడదా యేమి? (కూడును, తగును
అని భావము).

వ. నాకు మిమ్మును మీ కుబేరుం
బ్రార్థించికాని యిక్కొలని పువ్వులు
గొనంగాదొకో. అర. 3.366.

**కాదో కదా**

అవును గదా

వ. ... అక్కుంభసంభవుండును
వసిష్ఠుండును శ్రేష్ఠులగుట రాజుల
కొడఁబాటు గాదోకదే యని నను
బ్రయికకున్న యన్నరపతితోడం బవ
మానుండు, అను. 5.346.

**కాద్రవేయుఁడు** సం. వి. అ. పుం.

కద్రువకొడుకు, సర్పము.

వ. ... వైనతేయ కాద్రవేయులను.
అను. 5.313.

**కాన¹** దే. అవ్య. కళ. (ప్రేఁప్రస్తుతి
కమని శ.ర; సూ. ఆ. ని) కాఁబట్టి,
కనుక.

ఆ. నాకుఁ జూడ మత్స్య నరపతి
సద్ధర్మవర్తి సుజనహితుఁ డవార్య
బాహుబలుఁడు గాన యతని పాల
నందఱుఁ దగవైన పనుల నియుప
టభిమతంబు. విరా. 1.64.

మ. ధృతరాష్ట్రుండును బుత్రులున్
వనము గుంతీనందనుల్ సింహముల్,
మతి నూహింప నసింహమైన వన
మున్ మర్దింతు రందున్ వనావృత
వృత్తంబులుగాని సింహములకున్
వేగంబ చేటొందుఁ గాన తగం
బొందుట కార్యమీ యుభయము
న్నంతుష్టిమై నున్కికిన్. ఉద్యో.
1.358.

సీ. ... వీఁడు మహా పుణ్యనిధిగాన
యితరులఁ బనుపక యేన వీనిఁ,
గ్రచ్చుఱఁ గొనిపోవగా జనుదెంచితి.
ఆశ. 7.219.

**కాన²** వై. వి.

అడవి.

కం. ముందిటి భంగిన కానల,యందు
వసింపంగ వలదె. విరా. 2.181.

**కానఁబడయు** దే. స. క్రి.

చూచు భాగ్యమొందు.

ఆ. ... ధర్మనందనుండు, నేను
రాజరాజు మీనుంగుఁ గన్నారఁ గానఁ
బడయమైతిమేనిఁ గృష్ణ. ఉద్యో.
3. 117.

**కాననము** సం. వి. అ. న.

అడవి.

సీ. ... కాననమున సుప్తుండైన
నరుఁ బులి గొనుపోవు నట్టులు సూ
మృత్యువపహరించు. శాంతి. 4.23;
ఆశ్ర. 1.73.

**కాని¹** దే. వి.

దూపెయలో ఆఱువది నాల్గవ వంతు పిఁచవగల రాగి నాణెము. ఇప్పుడు రెండు నయాపైసలకు సమానము.

కం. ఏనుఁగులు సుట్టిరాఁ జే,రేనుఁగు పై మణిమయంపు టెల్లులు మెఱ యం,గా నీవేతెంతువు మముఁ గానికిఁ గొనవప్పు డిపుడు గాడిదవైతే. శాంతి. 4.389.

**కాని2** దే. అవ్య.

1. 'తక్క' అను నర్థమును దెలుపును (దీనికి తర్వాత వచ్చు క్రియ వ్యతిరేకార్థముగ నుండును).

ఆ. కలిమి జనులనేలఁగాని యెన్నం డును, నొడలఁ గొల్చి తిరుగ వెఱవు లేని, యట్టి నీవు విరటు నెట్టి చందం బున, ననుచరించు వాఁడవదివ చెపుమ. విరా. 1.67.

గీ. .. అన్నకవరుండు, దనకు పిన్నాలు కాని లేవనియె హరులుం. ఉద్యో. 3.314.

ఉ. .. తీవ్ర దావానలుఁ బోలి శాత్రవ చయంబు పయిం గవియించి పిల్చినం,గాని యుధిష్ఠిరుల్ సరకుగాఁ గొనరా ధృతరాష్ట్రి నందనుల్. ఉద్యో. 2.137.

2. కొన్నిచోట్ల అర్థ విశేషము లేకయే ఊత పదముగా నుండును.

కం. ... ర,మ్మా చూలముగాని నీ గమనవేగంబున్. విరా. 2.89.

వ. ... నన్ను నిచి వత్తువుగాని రమ్మని కరంబు సాఁచి చెయివట్టి. ఉద్యో. 4.19; భీష్మ. 3.185.

3. పూర్వోత్తరములగు వాక్యార్థములకు కల భేదము సూచించును.

చం. ప్రియములు వల్కి . నిన్నను సరింపఁగ బార్థుఁడు గాఁడు సుమ్ము దుర్జయ భుజశక్తి నిర్మథిత శత్రుఁడు భీముఁడుగాని. ద్రోణ. 4.148; విరా. 1.226.

4. అయిన (అయితే)

కం. వేరొక్క పనికింగానుగాని యే నీవెంట నీమనసు వదయం జాలుదు. విరా. 1.286.

5. వికల్పార్థమును దెలుపును.

వ. ... ద్యూతం జూడఁ బాండవులు పొడవడంగి లేకపోయిరిగాని యీ లోకంబున నునికి గలిగిన నగపడ కుండ నేరరు. (కాని = లేనిచో; అట్లుగాకపోయిన) విరా. 3.87.

**కానిక** దే. వి.

కానుక.

కం. ధనవర్గంబులు వీరి,చ్చినయవి యట్లగుట వేడ్కసేయవు తగ నూతన మగు కానిక యీవల,యును వేతో డ్తెరఁ బనుపుము త్తరఁ బ్రీతిన్. విరా. 3.354; శాంతి. 1.346; అను. 4.433.

**కానికిఁగొను** దే. స. క్రి.

లక్ష్యము సేయు. (దీనికి వ్యతిరేకము ననే ప్రయోగము.)

కం. ఏనుగుఁలు సుట్టిరాఁ జే,రేనుఁగు పై మణిమయంపు బెల్లులు మెఱయం, గా నీవేతెంతువు మముఁ, గానికిఁ గొన వప్పుడిపుడు గాడిదవైతే. శాంతి. 4.389.

**కానినాఁడు** (వికల్పమును దెలుపును)

1. అట్లు జరుగని పక్షమున, అట్లు జరుగని దినమున.

ఉ. దేవతలన్ జయించుచు నతిస్థిర సంపదలం ద్వదీయ వి,ద్యావిభవంబు పెంపునను దానవు లుద్ధతులైరి కాని నాఁ,డీ వనరాశిలోఁ జొరరె యింతకు నంతకకోపులైన య,ద్దేవ పతాకినీ పతుల దివ్య నిశాత మహాయుధాహతిన్. ఆది. 3.151.

2. లేకపోయిన, అట్లు చేయనియెడల.

వ. .. ఇక్కన్యక నీకు ధర్మ పత్నిగాఁ జేయునట్టి యిష్టంబు గలదేని నా వేఁడినదాని నిమ్మనిన శంతనుండు దాని నీనగునేని యిచ్చెదఁ గానినాఁడీ నేర నది యేది సెప్పుమనిన. ఆది. 4.176.

3. లేని యెడల, కాని యెడల.

వ. అయ్యా నీవు బకరూప ధరుండవై యున్న రుద్రుండవో పావనుండవో, పవనుండవో? యట్లు గానినాఁడు కులపర్వత ప్రతిములయిన నా తమ్ములం బడఁద్రోచునట్టి బలంబు పులుఁగులకుం గలదే, ఆర. 7.417.

**కానిపించు** } దే. స. క్రి.
**కాన్పించు** }

చూపు, చూపించు. దర్శింపఁజేయు.

ఉ. అత్తటి లేచివచ్చి తన యన్నలఁ దమ్ములఁ గానిపించె న,య్యుత్తరు నర్జునుండు. విరా. 5.342.

వ. ... ఆ లుబ్ధకుల నగ్రజుఁ గానిపించి. శల్య. 2.41.

మ. (అర్జునుఁడు ఉత్తరునితో) .. ఈ వచ్చు న,న్మద వీరావలికిన్ భుజా విభవ విన్యాసంబు,గాన్పించి మ్మా,న్పెద గర్వంబు. విరా. 4.263.

వ. (ధర్మరాజు) బ్రాహ్మణ సంఘంబులం గానిపించికొని దర్శనమిచ్చి. (కనఁబడునట్లు చేసికొని అని భావము) శాంతి. 1.360; అశ్వ. 3.205.

**కాని పేరిది**

తగనిది, గిట్టనిది, ఇష్టము గానిది.

కం. పలుమాఱుం దలవాకట, మెలఁగుట యసతీ జనైక మిత్రత కలహం, బుల కెలయుట నగు పలుకులఁ బెలుచ నగుట నాకుఁ గానిపేరివి మగువా. ఆర. 5.302.

**కానివాఁడు** దే. వి. ($\sqrt{\ }$ అగు).

1. పనికి మాలినవాఁడు, అసమర్థుఁడు

కం. నరు నద్దెసఁగలవారిని, గురు బల ముబ్బుసెడఁ బొగడి కొఱ కొఱగాఁగన్, గురుని గురుతనయు మద్రే, శ్వరునను నేమిటికిఁ గానివారిం జేయన్. ద్రోణ. 5.105

2. సంబంధము లేనివాఁడు.

వ. ... దేవాసుర గంధర్వ యక్షాదులకు దుర్జయులైన యప్పేరుపుంటట్లు సేసి నీవు కానివాఁడవ పోలెం దొలఁగి యున్న వాఁడవు. ఆర. 7.417; ద్రోణ. 3.168.

**కానీనుఁడు** సం. వి. అ. పుం.

కన్యకకొడుకు, కర్ణుఁడు.

వ. ... అర్జునుండును బ్రీతుండై గాండీవ విక్షేప క్షోభిత నభో భాగుండగుచుం గానీనుపై నారాచప విశిఖంబులు నినిచె. విరా. 5.96.

2. వ్యాసుఁడు.

వ. ... సత్యవతి దొల్లి కొండుక నాఁడు కన్యయైయున్న కాలంబునఁ బరాశరుండు దన్నుఁ గామించుటయు నమ్మునివరంబును... జేసి యమునా ద్వీపంబునఁ గృష్ణద్వైపాయనుండు గానీనుండయి సద్యోగర్భంబునఁ బుట్టి పనిగలయప్పుడ తన్నుఁ దలంచు నది యని చెప్పి తపోవనంబునకుం జనుటయును భీష్మునకుం జెప్పి. ఆది. 4.238.

**కానుపు** } దే. వి.
**కాన్పు** }

1. దర్శనము. దృష్టి, చూచుట.

ఉ. చిత్తము మెచ్చి నావలనఁ జిక్కఁ గనెండియు నాలతాంగి యచ్చొత్తిన యట్లు నాకుఁ దన యుల్లము తెల్లము సేయకున్కి దా నత్తఱిఁ గ్రొత్త కాన్పగుట నడ్డము వొచ్చెనొ సిగ్గు పెంపు నన్నుత్తలమందఁ జేయుటకునో తలపోసి యెఱుంగనయ్యెడున్. విరా. 2.84.

ఆ. జ్యోతి యాత్మయంద యున్నది గాన్ప శక్యము సమాహితాత్ముఁడైన మునికి, నారులవలనఁ దనకు నారులకుఁ దనదెస, భయము లేకయున్నఁ బరముఁ గాంచు. శాంతి. 6.283.

2. తలఁపు, అభిప్రాయము.

కం. ఇరువది నాల్గనువానిలు, నరసి మనశ్శుద్ధి బుద్ధి యను కాన్పున నప్పురుషునఁ బలికెద రేఁ గను తెరువున విను తత్త్వవిధము దేవస్తుత్యా. అను. 4.175.

3. ఎఱుఁగుట, తెలిసికొనుట.

ఉ. తాలిమిఁ బేర్చువారలును ధర్మవిధిజ్ఞులు సత్యవంతులున్, లోలత లేనివారు మద లోభ నిరర్థక కోప హీనులు,న్మల సమేతులుం బలుక నేర్చుట కార్యము కాన్ప పెంపుమై, జాలుట గల్గు భృత్యులును సంపద సేయుదు రాత్మభర్తకున్. శాంతి. 3.468.

4. ప్రాప్తి, పొందుట, భాగ్యమును పొందుట.

ఆ. బ్రాహ్మణులకుఁ బ్రియము పాయక చేయంగఁ గాన్పచూవె పుణ్యకర్మ ఫలము. ఆది. 6. 283.

సీ. ...కూఁతుల గన్న ఫలము దగిన, వరులకు సద్ధర్మ చరితుల కీఁగాన్ప కాదె నావుడు సూర్యుఁడాదరించి. ఆది. 7.86.

కం. జ్ఞానము విజ్ఞానము నీ, మానిత గుణములుగునవి సమగ్రములైనం, గానేరదు మోక్షపదము, గానుపు దృఢనిశ్చయుండు గాకున్నెనిన్. శాంతి. 6.290; సభా. 2.138.

**కానోపు** కాఁబోలు.

సీ. ... ఏ కారణంబున నేమయ్యెనో వానయేపునఁ దెగియెఁ గానోపు నకట. శాంతి. 3.310.

**కాన్పు** దే. స. క్రి. కాంచు

1. చూచు, దర్శించు.

తే. నీవు ధర్మజుపాలికి నెమ్మినరుగు, మతఁడు పేరోలగంబున్న యవసరమునఁ, గాన్పమతనికి ననుజవర్గంబు

నకును, బంధులకు నింపుపుట్టంగఁ
బలుకుమచట. ఉద్యో. 1.270.
కం. నేర్పరి పెక్కు విధంబుల,
నార్పఁగ బొమ్మలు గదంగి యాడెడు
చందం,బేర్పడఁ గాన్పుము కాలస,
మర్పిత కార్యకరులైన మానవుల
దెసన్. శాంతి. 1.283.
2. కనిపట్టు.
ఉ. ... అమ్మహాత్ముల కరిష్టము
నేమిట నెందు నేల పాటిల్లెడు వారిఁ
గాన్చుట గడింది తదీయ మహాను
భావతన్. 3.100.
('కాన్పను' అని కొన్ని ప్రతులు)
3. ఆశ్రయించు.
ఉ. ... భార్గవరాము నాశ్రిత,శ్రీకరుఁ
గాన్పుమాపదలు పెందఁగనీఁడతఁ
డాశ్రయించినన్. ఉద్యో. 4.289.

**కాపవ్యుఁడు** సం. వి. అ. పుం.
ఒక బోయ.
(మూలమున కాయవ్యుఁడు అని
యున్నది).
చూ. చరిత్రము. శాంతి. 3.177. మొ.
1.84 వ.

**కాపిలము** సం. విణ. (అ. ఈ. ఆ.).
కపిలప్రోక్తమైనది.
కం. ఈ పరిబోధంబభవా, కాపిల
మస్మద్గురుండు కపిలుండతని శిక్షా
పరిణతి బహుశిష్యులు, దీపిత విజ్ఞాను
లైరి దృఢనిశ్చయతన్. అను.4.285

**కాపిలేయుఁడు** సం. వి. అ. పుం.
పంచశిఖుఁడను మహర్షి. ఈతఁడు
కపిలాభిధానయగు గురుకుటుంబిని
చన్నుగుడిచిపెరిగినవాఁడగుటచే కాపి
లేయుఁడు అని పేరు పొందెను.
ఈతఁడు సాంఖ్యశాస్త్ర జ్ఞానఘనుఁడు
జనకునకుఁ దత్త్వోపదేశము చేసెను.
చూ. శాంతి. 4.342. మొ. 359. వ.

**కాపు** దే. వి. (√ కాచు).
రక్షణము.
ఆ. విను మహీంస విప్రజనులకు నెల్ల
భం,గులను వలయుఁ బ్రజల వలనఁ
గరుణ,గలిగి వారిఁ గీడు గమరక
యుండఁగఁ గాపు పతికహింసకత్వ
మనఘ. శాంతి. 5.299; అర. 6.324

**కాపురుషుఁడు**
కుత్సిత పురుషుఁడు, దుర్మార్గుఁడు.
వ. ... కాపురుష లక్ష్మి విలాసంబు
నుం బోలె ననుపయోగ్యంబును.
విరా. 2.325.
కం. భూపాల వల్లభాజన, దీపిక
యనఁజాలు ద్రౌపదికి నెయ్యోదలం
దేపాటులు వాటిల్లెనొ, కాపురుషుల
వలన నిట్టి కాఱియ పుట్టెన్. విరా.
4.130.

**కాము**1 దే. వి.
1. గొడుగు ధ్వజము మున్నగువాని
దండము.
ఆ. సిత ముకామ సూడు వదకెడు.
కర్ణ. 2.118.
చం. కనకపుఁగామ తోమరము గర్వ
మెలర్పఁగ నెత్తి పద్మనా,భుని భుజ
శాఖ యుచ్చిచేన. కర్ణ. 1.169.
శ్లో॥ అయస్మయో హేమదండో
జగామ ధరణీం తదా మాధవస్య
త విద్ధస్య తోమరేణ మహారణే. సం.
భా. కర్ణ. 28.17.
2. కలువ తామర మున్నగువాని కాడ.

తే. రాముఁ బాసిన కష్టంబు కరణి.
కర్ణ. 3.371.

**కామ2** సం. వి. అ. స్త్రీ.
వ...అయుతానీకుండు పుట్టె వానికిం బృథుశ్రవసుని పుత్త్రియైన కామకు నక్రోధనుండు పుట్టె. ఆది. 4.2.
(మూలమున నీమె భాస యని పేర్కొనఁబడినది. అయుతానీకుఁడు అయుతాయువుగఁ జెప్పఁబడెను.)
శ్లో॥ అయుతానాయీ తు ఖలు పృథుశ్రవసో దుహితరి ముపయేమే భాసాం నామ తస్యాముస్య జజ్ఞే అక్రోధనః. సం. భా. ఆది. 63.21.

**కామందకుఁడు** సం. వి. అ. పుం.
ఒకానొక ముని.

**కామగమనము** సం. విశ. (అ.ఆ.అ.)
కోరిన చోటికిఁ బోవఁజాలు శక్తి గలది.
వ. మాకు మువ్వురకు మూఁడుపురంబు లెల్ల సుఖంబులుం గలిగి కామగమనం బులై విలసిల్లు నట్లుగా నొసంగుము. కర్ణ. 1.261.

**కామగీతలు** వి.
కాముఁడు చెప్పిన వాక్యములు. చూ. అశ్వ. 1.126. మొ. 131. వ.

**కామగృహము** సం. వి. అ. న.
స్త్రీ జననేంద్రియము, యోని.
సీ. ...వలుగుఁ బదనుతోడి కళలు గామగృహమునన్. అను. 2.175.

**కామచారి** సం. విశ. (న్. ణీ. న్)
యథేచ్ఛముగా సంచరింప శక్తి గల వాఁడు, కామగమనము గలవాఁడు.

సీ. కామచారులకు దుష్కరము గలదె
ఆది. 2.34.
వ. ఏనుఁను గామచారిణిని నీకిష్టంబైన చోటికి నిన్నుఁ దోడ్కొని పోవనేర్తు. ఆది. 6.196.

**కామజము** సం. విశ. (అ. ఆ. అ.)
కామము వలనఁ బుట్టినది. ఇవి: 1) జూదము, 2) వేట, 3) స్త్రీలోలత 4) మద్యపానము, 5) అర్థదూషణము

**కామఠకుఁడు** సం. వి. అ. పుం.
ధృతరాష్ట్ర సర్పజాతివాఁడు. ఆది. 2.212.

**కామతంత్రము** సం. వి. అ. న.
కామశాస్త్రము.
సీ. క్షత్రియుండు... కామతంత్రంబు లోనుగ శాస్త్రముల నెల్లఁదగిన భంగి
ఆ. నలవరించి. అను. 4.124.

**కామతీర్థము** సం. వి. అ. న.
ఒకానొక తీర్థము. దీనిని సేవించిన వారికి ఇష్టసిద్ధి యగును. అర.2.254

**కామదోహిని** సం. విశ. (ఇ. ఈ. ఇ).
కోరికలను ఇచ్చునది.
వ. ఏను నీకుఁ గామదోహిని నయి యుండ నెన్నొట్లు దక్కుపగాఁ బలికితి. అశ్వ. 2.20.

**కామధేనువు** సం. వి. ఉ. స్త్రీ.
కోరిన వస్తువుల నిచ్చెడి ఆవు, వేల్పుటావు.
కం. ... పొగడొందిన రాజునకుర్వి గామధేనువుగా. భీష్మ. 1.41.

**కామధ్వంసి** సం. వి. న్. (అ. పుం.)
కాముని (మన్మథుని ధ్వంసము చేసిన వాఁడు, శంకరుఁడు.)

కం. ... అం,గన పతిఁ జాటింప
వలయుఁ గామధ్వంసీ. అను.5.295.

**కామము** సం. వి. అ. పుం.
1. ఇచ్ఛ, కోరిక.
వ. .. అంబుజాసనుండు, నాయందు
గోపంబును గామంబును లేవు. ద్రోణ.
2.163.
ఆ. అతివ కామకృతములైన కర్మం
బుల, ఫలములనుభవింప వలయు.
అను. 5.108.
(ఇది సంకల్పము వలన గలుగును.
దేహజ్ఞానముచే నశించును.)
సీ. మనుజేంద్ర సంకల్పమునఁ బుట్టు
కామంబు రూపఱు, దేహ నిరూపణ
మున. శాంతి. 3.421.
2. ఇష్టవస్తు ప్రాప్తియందుఁ గలుగు
ఇంద్రియప్రీతి.
కం. ... కామము సంకల్పమునన
గలిగెడు సంకల్పామర్శ రహితమగు
చేతోముద్రం దాల్తు నేను దుది యది
నీకున్. శాంతి. 4.45; శాంతి. 4.343
3. తృష్ణ, ఆశ,
ఆ. వినుమవిద్య గామమునకుఁ
గామము గర్మమునకుఁ బుట్టఁబట్టులు.
శాంతి. 4.343.
4. ఒక పురుషార్థము.
కం. ... తా, మూదల ధర్మార్థకామ
మోక్షస్థితికిన్. విరా. 1.4.
5. సంభోగేచ్ఛ.
కం. ... ఆ లతాంగి కామాతురు
నన్, బెట్టి యచట దానికి మనసెట్టు
నిలుచు. విరా. 2.297.

**కామరూపము** సం. వి. అ. పుం.
కోరిన రూపము.
మ. ... మనోజాతాగ్ని సంజాత
వేదనయై రాక్షసి కామరూపధరస్థ
మర్త్యస్త్రీ స్వరూపంబుతోన్. ఆది.
6.188.

**కామరూపిణి** సం. విణ. (న్. ఈ. న్).
కోరిన రూపము గైకొనునది.
వ. ... ఒక్కనాఁడు కామరూపిణు
లగు గోవులు గొన్ని కాంతాకారం
బులు గైకొని కమనీయంబగు కొలన
జలక్రీడలు సలుపుచుండ. అను.
3.67.

**కామవికారము** సం. వి. అ. పుం.
మన్మథోద్రేకము, మోహముచే శరీర
మునందుఁ గాని మనసునందుఁగాని
రెండింటఁగాని కలుగు మార్పు.
వ. ... అమ్మగ్గకుం దన సన్నిధిఁ
గామవికారంబు పుట్టుట గలుగ భావిం
చుచు. విరా. 2.82.

**కామవైరి** సం. వి. న్. పుం.
మన్మథునకు శత్రువు. శివుఁడు.
సీ. ... అంబి తే. కా సమేతుఁడై
యేతెంచి కామవైరి. శాంతి. 6.252.

**కామహరుఁడు** సం. వి. అ. పుం.
మన్మథుని హరించినవాఁడు, శంక
రుఁడు.
కం. ... అమేయాకార కామహర.
ద్రోణ. 2.161.

**కామాతురుఁడు** సం. విణ. (అ.ఆ.అ.)
మన్మథోత్కంఠ గలవాఁడు. కామ
ముచే ఆర్తిగొన్నవాఁడు.
కం. ... కట్టిడియే యీ లతాంగి
గామాతురు నన్, బెట్టి యచట దానికి

మన, సెట్టి నిలుపు దగవు విడువ నెట్టులు సేర్చున్. విరా. 2.297.

**కామి**1 దే. వి. ('అను' ధాతువు యొక్క వ్యతిరేక భావార్థక రూపము).

1. కాకపోవుట.

ఆ. చెప్పినట్ల యేను జేసెదనని యుకం, బడిన వాఁడ వింక బలుకు దిరుగఁ, గామి మఱవకుండఁగా నీకు పలియుజా, మ్మయ్య దండధారకాగ్రగణ్య. శాంతి. 2.162.

2. తగకుండుట.

కం. విను హవ్యకవ్యములు మృజ్జన భోజనములను విప్రజాతి వనిత వాఁ, డని సేయ నడపునది యప్పను లకు వెఱసతులు గామి బ్రాహ్మణుఁడు స్వాహా. అను. 2.240.

**కామి**2 సం. విశ. (న్. నీ. న్).

కాముకుఁడు, మిక్కిలి మరులు గలవాఁడు.

ఉ. ... కామికి నమ్మఁబడు నొందు పలుపఁబోకునే. ఆది. 4.214.

**కామించు** సం. స. క్రి.

1. కోరు, అభిలషించు.

సీ. ... తపములు యజ్ఞముల్ దానముల్ వ్రతములు, దేవతా సజ్జన సేవనముఁ, గావించుఁ బుత్రుని గామించి జనకుఁడు. అర. 5.5; శాంతి. 6.424

2. మోహించు, వలచు.

వ. ... శుక్తిమతి యను మహానదిం గోలాహలంబను పర్వతంబు గామించి యడ్డంబువడిన. ఆది. 3.26.

**కామిని** సం. వి. ఈ. స్త్రీ.

ఆఁడుది, స్త్రీ.

కం. అని మనసునఁ దలపోయుచుఁ, దన తమ్ముని, నల్లనెత్తి దండదిదొరఁగం, జనుదెంచు నశ్రుపూరము, కనుఁగవలో గ్రెంగిరౌనుచుఁ గామిని పలికెన్. విరా. 2.59.

2. అందముగల = స్త్రీ.

వ. ... కామినీ గండ పాండుచ్ఛవిఁ దొట్టి కుముదంబులకు జగన్నేత్రంబులకు నానందంబాపాదించుచుఁ జంద్రుండు. ద్రోణ. 5.276.

3. మిక్కిలి వలపుగల స్త్రీ, ప్రియ సంగమమునందు మిక్కిలి ఆసగల స్త్రీ.

**కాముఁడు** సం. వి. అ. పుం.

1. మన్మథుఁడు.

ఉ. ... పౌత్తిపై ... నెక్కొను చూడ్కిఁ గ్రమ్మఱుప నేరక యూరక నిల్చెఁ గాముచేఁ జిక్కిన నెమ్మనంబు గడుఁ జేదపుడు మానమునై యతఁ డప్పుడయ్యెడన్. విరా. 2.23.

2. ధర్ముఁడు అను మనువునకుఁ బుట్టినవాఁడు. ఈతని భార్య పేరు రతి. ఆది. 3.69.

రసుని కొడుకు, అమోఘుని తండ్రి. ఆర. 5.159.

**కాముకుఁడు** సం. విశ. (అ. ఈ. అ).

వలపుకొన్నవాఁడు.

**కాము బాణము** వి.

మన్మథుని బాణము, పద్మము.

సీ. గండుమీలకుఁ బుట్టి కాము బాణములతోఁ గలసి యాడెడు నట్టి కన్నుఁగవయు. విరా. 2.67.

**కామ్యకవనము** సం. వి. అ. న.
పాండవులు అరణ్యవాసము చేసిన వనము. ఆర. 1.45.
వ్యాసుని యుపదేశాను సారము పాండవులు ద్వైతవనమును వదలి కామ్యకవనమును జేరిరి. ఆర. 6.101.
కామ్యక వనంబున ఘటోత్కచుఁడు సాహాయ్యము చేసెనని ధర్మజుఁడు వచించెను. ద్రోణ. 5.257.

**కామ్యపూజ** సం. వి. ఆ. స్త్రీ.
అభీష్ట సిద్ధికై యొనరించు దేవతా పూజ.
ఆ. అతఁడు నియతితోడ నగ్ని సముజ్జ్వలంబుగ నొనర్చి కామ్య పూజ దీర్చి, యానసచుయ మంగళార్థంబులగు మంత్ర సంచయము దగ జపించుచుండె. విరా. 1.146.

**కామ్యము** సం. విణ. (అ. ఆ, అ.)
కోరఁదగినది.
కం. ... కామ్యంబులు నా,మనమున లేవేనేమియుఁ గొని నిత్తునకాస యధిప కోరుము లగఁగన్. శాంతి. 4.143.
వి. అ. న.
అభీష్ట పదార్థము.
తే. కుడుపునకు ముందరొడ్డుల గోవునకు సమంచిత గ్రాస ముష్టి నిత్యంబు నేఁడు,గాలమిచ్చిన నతఁడెల్ల కామ్యములును, బ్రాహ్మణుల కొసఁగిన ఫలమువడయు. అను. 2.415.

**కాయ** దే. వి.
1. చెట్టు తీఁగ మున్నగునవి కాచెడి కాయ. పచ్చికాయ. పండనవసరము లేనియే భుజించుట కుపయోగించు ఫలము.
ఉ. కాయలఁ బండ్ల నీశులను గల్గవె సూక్ష్మపు జంతువుల్. శాంతి.1.110.
చం. ... కూరలును గాయలు బండులు భోజనంబుగాన్. ఆర. 1.94.
2. చేతులయందుఁ గాచెడి బొప్పి, కిణము.
ఉ ... కన్నుల సన్నలంబనులు గైకొని వారక చేయుచుండుటన్, మున్నటులున్న పాణితలముల్ బలుగాయలు గాచెఁ జూచితే. విరా. 2.221.

**కాయము** సం. వి. అ. పుం. న.
దేహము.
చం. ... నిరుపాధిక చిన్మయ కాయ. విరా. 2.363; శాంతి. 5.518; శాంతి. 4.333.

**కాయశుద్ధుఁడు** సం. విణ. (అ.ఆ.అ.)
శరీర మాలిన్యము తొలఁగినవాఁడు.

**కాయశౌచము** సం. వి. అ. న.
ఒకానొక తీర్థస్థలము. ఇచ్చట స్నానము చేసినవారికి కాయశుద్ధి గలుగును. ఆం. 2.263.

**కాయికము** సం. విణ. (అ. ఆ. అ).
శరీరమునకు సంబంధించినది (పాపాది)
సీ. ... అభక్ష్య, భక్షణంబును నన్యభామారతము మద్య,పానంబు మొదలైన పాపకృతులు.
తే.... కాయికంబులు. అను. 5.174.

**కాయ్వు** దే. వి.
అనురాగము, కామము.
సీ. ... కెమ్మోవి యాని యెక్కింతు గాయ్వు. విరా. 2.310.

**కారండవము** సం. వి. అ. పుం.
కన్నెలేడి పిట్ట.
వ. ... బక బలాక కోక కారండవ సారస హంస మధుకర సౌఖ్య సరో వర సంకులంబుగు. అర. 1.201.

**కారంధమము** సం. వి. అ. న.
పశ్చిమ సముద్ర తీరంబునఁ బ్రసిద్ధం బులైన పంచ తీర్థంబులలో నొకటి. చూ. పంచ తీర్థములు. ఆది. 8.149.

**కారకత్వము** సం. వి. అ. న.
చేయుట.
కం. ... పాప విశిష్టపు కారకత్వ మునకు మున్నసేయఁడును సూత సుతుండును సౌబలుండుఁ బ్రసంగిరి. కర్ణ. 2.301.

**కారకము** సం. విశే. (అ. రికా. అ.)
చేయునది, కలిగించునది.
కం. రవి సృజియించును వర్షము. రవిరూపమునఁ గిరణ వితతి రసమం దియఁ బాదిచ్చునును విస్మయకార కము. శాంతి. 6.599, కర్ణ. 3.399; స్త్రీ. 1.53.

**కారగ్గి** దే. వి. (కారు+అగ్గి).
కార్చిచ్చు, దవానలము.
గీ.. వగ్గరంబునఁ దాను గార్గ్గిఁగాలె, నదె. అశ్వ. 2.163. చూ. కారు

**కారణజన్మము** సం. వి. అ. పుం. (న. స్త్రీ. న.)
ఏదియో యొక నిమిత్తముతో గలిగిన పుట్టువు
ఉ. ... కారణజన్మమై లపమవిరాగము వచ్చినఁ దెంపు తప్పునే (కారణ జన్మమునంది). విరా. 4.22.

**కారణము** సం. వి. అ. న.
(క్రియా నిష్పాదకమగు) హేతువు.
వ. ... ఒక్క కారణంబున నుద్ధతు లగు విరోధులచేతం బతుల సన్నిధిం దలవట్టి యీడ్వంబడి. విరా. 1.313.
2. సాధనము, కరణము.
సీ. గౌరవంబున నేక కారణంబు ... భార్యయ చూవె. ఆది. 4.84.

**కారము[1]** సం. వి. అ. పుం.
ఒక ధ్వనినిగాని వర్ణమునుగాని చెప్పు నప్పుడు వచ్చు ప్రత్యయము.
వ. ఇట్లతండు మూర్ఛిల్లిన ముని జనంబులును నంబయు నధిక శోక సమాకులత్వంబు నొంది హాహాకారం బులు సెలంగఁ బొదివిరి. ఉద్యో. 4.334.

**కారము[2]** వై. వి. (సం. క్షారః; ప్రా. కారం; క. కారవు; త. కారమ్)-కటుః (సం); కారో (ప్రాకృ); కార (ప్రాకృ. సమ)-అని బాల వ్యా.) ఉప్పుమన్ను, చవుడు (గుడ్డలు శుభ్రము చేయుటకు నుపయోగించునది).
చం. ... అంబరమునఁ బుట్టినట్టి మలపంకము గ్గారములోన నడ్డఁగా, విరిసినయట్లు. శాంతి, 3,364,
శ్లో॥ స తత్పాపమ్ నుదతే కర్మశీలో వాసో యథా మలినమ్, క్షార యుక్తమ్. సం. భా. శాంతి. 152.34.

**కారాకు** దే. వి. (కారు+ఆకు)
పండుటాకు.
కం. వైరమున మలిచి త్రెంపక, కారా కులు డుల్లినట్లు కర్మము లెల్లం, దార పెడఁబాయ వలయుట, సారకృపం

దెలియఁ జెప్పె శౌరి యతనికిన్.
భీష్మ. 1.204.
సీ. ... వెదలు నిట్టూర్పుల వేఁడిమిఁ
బగిలిన, యధర పల్లవము గారాకుఁ
బోల. ఆర. 7.28.

**కారి** సం. విణ. (న్. ణీ. న్.)
చేయువాఁడు (ఈ యర్థమున సమా
సాంతముననే యుండును.)
చం. ..లో,కనయన పర్వ నిర్వహణ
కారి సుపర్ణుఁడు పుట్టె భూవరా.అను.
1.137.
ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున
నుత్తమ, దానములను బడయఁ
దలఁచునట్టి, గతులకంటె సౌఖ్యకారిణి
యగు గతిఁ,బొందె నీ సుతుండు
గుందనేల. ద్రోణ. 2.324.
ఉ. ... దురంత దుర్దశా,కర్దమ లేప
నిర్హరణకారి కృపామృతపూః. ...
భీష్మ. 3.452.

**కారించు** సం. స. క్రి.
బాధించు, పీడించు.
ఉ. ... నీవడియాసల వచ్చి రిత్త
గా,రింపక మానుమాతని చరిత్రము
నీకును మాకు వింతయే. ఉద్యో.
1.314.
సీ. ... కొంచక నీరిలో ముంచుచు
నెత్తుచుఁ గారించి తీరంబు సేరఁబెట్టు•
ఆది. 5.166; స్త్రీ. 1.49; శాంతి.
5.530.

**కారిత** సం. వి. ఆ. స్త్రీ.
కృత్యము.
ఉ. కావున భిక్షుఁజెంది ప్రియకారిత
శూద్రుఁడు గొల్చునేని. అను. 3.316;
కర్ణ. 1.1.

**కారితము** సం. విణ. (అ. ఆ. అ).
చేయింపఁబడినది.
వ. ... వారణావతమ్మున వారెల్లి
నిట్టి దారుణంబు దుర్యోధనునిచే
కారితంబకా నెఱింగి ఆది. 6.167.

**కారు**1 దే. వి.
1. అడవి.
చం. అదియునుగాక కోలుపులినైన
ను,గారెను,బోతునైన నున్మద కరినైన
నుగ్ర మృగనాథునినైనను గిట్టి ముట్టి
ప,ట్టుదు. విరా. 1.83.
కారగ్గి: అశ్వ. 2.163.
విణ.
1. దున్ననిది (పొలము)
సీ. ... తఱచువాన,కారు పొలంబునఁ
గల్గెనేనియుఁ గొల్చు గావింపనేర్చునే
యేవిధమున, వలనేర్పడఁగ దున్నఁ
బొలములోనైన వర్షంబు లేకున్న
ధాన్యంబు లగునె. సౌప్తి 1.31.

**కారు**2 నల్లనిది.
తే. గాండివంబింద్రచాపంబు కరణి
నొప్ప, మెఱసి దివ్య కిరీటంబు
మెఱుఁగులతర, [illegible]
గర్జగా మేని కృష్ణ,కాంతిఁ బొలిచెఁ
గప్పు [illegible] కారుమొగులు. భీష్మ.
1.108.

**కారు**3 వై. వి. (సం. కాలః. క. కారు)
వర్షాకాలము.
తే. ... కారుకాల మేచుతెఱఁగున
నేచుచు నీచకుటిల గతులఁ దునుముచు
నెగడుట పతికి నీతి. శాంతి. 3.105.

**కారుఁడు** సం. విణ. (అ. ఈ. అ).

(ఇది సమాసాంతమందే యుండును).
చేయువాఁడు.
ఉ. ... అగపడుఁ బదార్థ తత్త్వ
నిస్సంశయ రా... పె...
గొల్చెదన్. భీష్మ. 1.71.

**కారుకాలము** వి.
వర్షాకాలము. చూ. కారు3.

**కారుకాను - కార్కొను** దే. అ. క్రి.
విజృంభించు, వ్యాపించు, క్రమ్ము.
కం. కరి తురంగ సమితిఁ గార్కొని,
... మొనలు మొగులు కొమ
రునఁ గవియన్, శరవేగంబున
...దు, ద్ధుర మారుత చండభంగి
దోపఁ దెరల్చెన్. విరా. 4.270.
కం. కారుకొని మేఘజాలా, ...
జాలనొప్పెఁ గౌరవ సైన్యం, బారూఢ
... వి, స్ఫారంబై యుండఁ దోఁచె
... భీష్మ 2.169.
ఆ. ... ...
... దాడి ... లంగ
... ... బెరయ.
... ... సమృద్ధి
... ద్రోణ 3 98.

**కారుణికత్వము** సం. వి. అ. న.
దయ.
ఉ. ... లప్పుడుం, గప్పెడిఁ బట్టమ
... కారుణికత్వ ...
విరా. 1.27, స్త్రీ 1 90.

**కారుణికుఁడు** సం. విణ. (అ.ఈ.అ).
... గలవాఁడు, దయాళుఁడు.
ఉ. ... పరమ కారుణికా పరిణామ
దూర. విరా. 1.333.
వ. ... కారుణికోత్తముండగు నత్తా
పసోత్తముండు. శాంతి. 3.365.

**కారుణ్యము** సం. వి. అ. న.
కనికరము, దయ.
వ. ... నాకుఁ దన దివ్యచిత్తంబునఁ
గల యక్కారుణ్యంబు తెలుంగెలుం
గునట్టి శక్తిం బ్రసాదించి. విరా.
1.11.
కం. నారదుఁడు పరమపురుషుని,
కారుణ్యము వడసివచ్చి. శాంతి.
6.461.

**కారుత** సం. వి. ఆ. స్త్రీ.
కారువు (కళాకారుఁడు) చేయు వృత్తి
సీ. .. విద్య వార్త, సేవ కారుత
యర్థసిద్ధికి మూలముల్. అను. 5.75.

**కారు మొగులు** దే. వి.
నీల మేఘము, నల్ల మబ్బు.
తే. గాండివం బింద్రచాపంబు కరణి
నొప్ప, మెఱసి ... మెఱుఁ
గులవరు, జ్యానినాదంబు గర్జగా మేని
కృష్ణ, కాంతిఁ బొలిచెఁ గవ్వడియను
కారుమొగులు. భీష్మ. 1.108.

**కారువు** సం. విణ. (ఉ. ఉర్వీ. ఉ).
కళాకారుఁడు (శిల్పి, వడ్రంగి, నేత
కాఁడు మొదలగువారు). చూ. కారుత.

**కారూషకుఁడు** సం. వి. అ. పుం.
క్రోధవశగణము వలనఁ బుట్టిన
వాఁడు. ఆది. 3 80.

**కారెనుపోతు** దే. వి. (√ కారు2)
అడవిదున్న.
చం. అదియనుగాక కోలుపులినైనను
గారెనుపోతునైన ను, న్మదకరినైన
.. బట్టుదు. విరా. 1.83.

**కార్కొను** దే.అ. క్రి. (చూ. కారుకొను)

**కార్చిచ్చు** (కారు2 + చిచ్చు).
అడవిలో చెట్లు ఒండొంటితో రాచుకొనుట వలనఁ గలిగిన నిప్పు, దవానలము.
వ. ... విరాటు ప్పట్టుఁజన్నయెడ యెఱింగి కదుపులం గార్చిచ్చు చందంబునం బొదివి. విరా. 3.132.

**కార్తవీర్యార్జునుఁడు** / **కార్తవీర్యుఁడు** } సం.వి.అ పుం.
హైహయుఁడు. చూ. చరిత్ర. శాంతి. 2.73. మొ. 83 వ; సభా. 1.190., ద్రోణ. 3.134.

**కార్తికము** సం. విశే. (అ. ఈ. అ.)
కార్తికమాసమునకు సంబంధించినది.
వ. .. మఱునాఁడు కార్తిక పౌర్ణమాసియైన భూసుర సహస్రంబులు దన గృహంబునం బసిండి పళ్ళెరంబుల భోజనంబులు సేయను. శాంతి. 3.493; ఆశ్ర. 1.109.
(కార్తిక పౌర్ణమాసి = కార్తిక మాసమునందలి పూర్ణిమ).

**కార్తికేయము** సం. వి. అ. న.
ఒకానొక తీర్థము. ఇందు స్నానము చేసిన పాపవిముక్తులయి బ్రహ్మ లోకంబు వడయుదురు. అర.2.265.

**కార్తికేయుఁడు** సం. వి. అ. పుం.
కృత్తికల కుమారుఁడు, కుమారస్వామి.
తే. కార్తికేయుం డధీశుండుగా సమర్థ్య, లెలమిఁ బురికొని దైత్యుల గెలుచు పగిది. శల్య. 1.80.

**కార్తె** వై. వి. (సం. కృత్తికా).
కృత్తికా నక్షత్రము.
సీ. కార్తెఁ బాయసమబ్జగర్భుని తార మాషములు. అను. 2.378.

**కార్పణ్యము** సం. వి. అ. న.
కృపణత్వము, లోభము.
వ. ... ఏను గార్పణ్య దోషోపహత స్వభావుఁడను ధర్మ సమ్మూఢ చేతస్కుండనునై నిన్ను శరణంబు వేఁడెద. భీష్మ. 1.194.

**కార్ముకము** సం. వి. అ. న.
విల్లు, ధనుస్సు.
కం. ... కురు దేవాహ్లాదన,మును నగు నెఱకార్ముకంబు మోపెట్టించెన్. విరా. 1.170.

**కార్యఖడ్గముల మోవు** మి. వి. సమ.
కార్యముల యొక్కయు ఖడ్గముల యొక్కయు; కార్యాలోచన భారమును యుద్ధప్రహరణ భారమును.
కం. ఎందుఁ గలదేని శకునిం, దించి విచారింపఁ బొమ్ము వృషభసుతుఁ నీ, తలన కార్యఖడ్గంబుల మోపెక్కించె రిత్తవోవునె నీకున్. విరా. 5.23.

**కార్యఖడ్గములు** వి. సమ.
కార్యాలోచనము, యుద్ధప్రహరణము.
చం. బలగముఁ బెంపు తేజమును బాహుబలంబును నగ్గలంబు పెక్కు లెఱుఁగుఁ గార్యఖడ్గములందు దగు త్రోవలు ... ఉద్యో. 4.99.

**కార్యగతి** సం. వి. ఇ. స్త్రీ.
కార్యమువలనఁ గలుగు మంచిచెడ్డలు
ఆ. కడవ్రమునకు చెప్పఁ గాలు ద్రిప్పుడు కార్య, గతిఁ జొరవు నీతియుతుల సమము, మధమ సాధస

ముగ నాడుదురర్థసం,సిద్ధిఁ బొందు
తెఱఁగు సేయునెడల. విరా. 4.207.

**కార్యజ్ఞానము** సం. వి. అ. న.
కార్యవిషయకమైన తెలివి.
కం.... పెద్దనకుఁ గార్యజ్ఞాన నిరూఢి
లేక తక్కిన నసుజన్ములు సిక్కు-
వడుదు రవనీనాథా. అను. 4.133.

**కార్యతంత్రము** సం. వి. అ. న.
1. ఇట్లు చేయఁదగినది యని నిశ్చ
యించిన కార్యము.
చం. ... అది కార్యతంత్రముగఁ
జూచితయేని భవన్నియోగమున్, గొన
కొని చేసెదన్. ద్రోణ. 3.115.
2. కార్యనిర్వహణపద్ధతి.
చం. అలుక మనంబునం గదిరి
నాతఁడు తాను నెఱుంగఁడొడ్డచేఁ,
దెలియఁడు కార్యతంత్రములు. సౌప్తి.
1.77., స్త్రీ. 1.17.

**కార్యదాహము** సం. వి. అ. పుం.
కార్యమును సాధించుకొన వలయునను
తాపత్రయము.
వ. (దుర్యోధనుఁడు ద్రోణునితో) అని
పలికి కార్యదాహంబునం జేసి తన
రాజసంబదంచుకొని యతండు.
ద్రోణ. 3.109.

**కార్యము** సం. విశే. (అ. ఆ. అ.)
1. కర్తవ్యము, చేయఁదగినది.
వ. అని పలుమాటలాడి మీమది కలం
గకున్నదేని నీ [illegible]
గర్తవ్యం బెద్ది చెప్పవలయుననెనఁ
[illegible]
మొగంబు గనుఁగొని నీవు చెప్పదలం
చిన యంతవట్టునుఁ జెప్పి కార్యం
ఒపెగితేని నాకుఁదోఁచినదానిం జెప్పెద
[illegible] యిట్లనియె. సౌప్తి. 1.30.
వ. ఇవ్విధంబున గార్యంబు నిర్ణ
యించి. విరా. 1.115.
కం. ... సత్వాం,గత్యంబిటు గొన
[illegible]కార్యము నుండీ. శాంతి.5.556.
2. అర్హము, తగినది.
చం. జనులు నుతింపగా సుకృత
సంపదఁజేసి యమర్త్య భావముం
గనియును జెందకిట్లునికి కార్యమె
ద్రౌపది భీమసేను న,ర్జునుఁ గవలం
[illegible] సువ్రత చాలితి చాల
వయ్యో దీ,శునకము విద్య నిత్తెఱఁగు
సూరిమతుందగు నీకు నర్హమే. మహా.
56.
వి. అ. న.
1. వ్యాపారము, పని.
వ. .. నేఁడు కార్యంబు ముట్టవచ్చి
నం దోఁపక మిడుంగుఱు సోఁకినట్లు
దల్లడించెదవు. ఉద్యో. 2.89.
వ. ... పదంపడి కార్యంబు ప్రసం
గించి నా యాడిన మాటలకు నయ్యు
ధిష్ఠిరుండు పలికిన వచనంబులింత
యొప్పునే యని యగ్గించిన ధృత
రాష్ట్రుండు. ఉద్యో. 2.117.
(కార్యము = వచ్చినపని)
వ. ఆచార్యులైన వారలు కార్యంబు
దవ్వులం గనియెడువారు గాన
కయ్యంబు తెఱంగు వారల నడుగ
పండు. విరా. 4.191.
(దవ్వులం గనియెడువారు = తొంద
ఱగాఁ దేల్చువారు కారు. కార్య నిర్ణ

యమున కాలము గడుపుదురు- అని భావము.)

2. రతి, సంభోగము.

తే. కార్యమగుటయు నరిగెదుగాక పిదప, నిల్వుమంతకు శ్వేతయు నీవ నన్నుఁ, గదియకుండెదవేని నిల్చెద సధర్మ, వృత్తివగు మని వారించె న త్తపస్వి. అను. 2.20.

3. (కార్యముగుట = పనిజరుగుట-రతి జరుగుట. ప్రయోజనము.)

వ. ఉత్తరుండు కాక గాండీవియు నగుట మన కార్యంబు. విరా. 4.185

4. మేలు.

ఉ. కావున దీనియందిడుట కార్యము గైదువులెల్లఁ గేశచ,ర్మావృత సంచ యంబుగ శవాకృతిగా నొనరించి కట్టినం, బోవరు దీనిదిక్కొ,రులు. విరా. 1.166; ఉద్యో. 2.298.

5. మంత్రాలోచనము.

కం. దుర్యోధనునింటం దగు, కార్య మునకు ప్రధానుఁడు గలవాడై చా,తు ర్యంబు మెఱయు కర్ణుని,యార్యత్వము సెల్లుచున్న యదియే నెమ్మిన్. ఉద్యో. 1.281.

ఆ. బ్రదుకఁ దలఁచితేనిఁ బాండు నందనులను, నింకనైనఁ బుడమి యిచ్చునట్లు,గాఁగ నన్నతోడఁ గార్యంబుఁ జెప్పు మ, వ్వేడఁగు భీష్మబుద్ధి వినక చెడియె. ద్రో.4.92.

5. విషయము.

కం. ఒక కార్యము సెప్పెద మీ, సకల బలములందు సవ్యసాచి కెదు రుగా, నొందుఁడు గలిగెనఁ, గయ్య మునకుఁ బూనుఁడు రిత్త బహుజన క్షయమేలా. ఉద్యో. 3.338.

**కార్యవచనము** సం. వి. అ. న.
యుక్తమైన మాట.

వ...వెడంగులగుటం గార్యవచనంబు లెఱుఁగరు. ఉద్యో. 3.235.

**కార్యవాది** సం. విణ. (న్. నీ. న్.)
కర్తవ్యమును బోధించువాఁడు.

ఉ. నీ తెఱఁగిట్టిదేని రణనిష్ఠకుఁ బూనకు కార్యవాదివై, ద్వైతవనంబు నంద సముదగ్ర భుజాబల దుర్జ యుండు రాధాతనయుండు వాని ననిఁదాక నశక్యము నాకునన్న నే,నీ తెరువేల వత్తు మహి యేల నశక్తుఁడు కాంక్షసేయునే. కర్ణ. 3.57.

**కార్యసూత్రము** సం. వి. అ. న.
కార్యనిర్ణయము, కార్యవిధానము.

కం. మనమందఱమును ధృతరాష్ట్రుని కడకుం బోయి కార్య సూత్ర మతని చే,వినవలయు నాతఁడెయ్యదిఁ, గని పలికెన నదియ మనకుఁ గర్తవ్య మగున్. సౌప్తి. 1.41.

**కార్యోక్తి** సం. వి. ఇ. స్త్రీ.
కర్తవ్యమునకు సంబంధించిన వాక్యము.

సీ. ... ఉత్తరంబిచ్చు కార్యోక్తులు నెఱుఁగంగ వేడుక వచ్చిరి వీరలెల్ల. ఉద్యో. 3.146.

**కాఱడవి** దే. వి.
దట్టమైన అడవి. చూ.కాఱు.

**కాఱీయు** వై. వి.
బాధ, కష్టము, యాతన.

కం. భూపాలం వల్లభాఖ్యన, దీపిక యనఁజాలు ద్రౌపదికి నెయ్యెపలం, దేహియు వాడిక్కినా, కాపురుషం డంక పెట్టి కాఱియ పుట్టెన్. విరా. 4.130.

సీ....తమ కలుగమి పుట్టుటయును విన్నవేయితల్ సనిరి సోమ,దదవట్లు సని యిప కాఱియ సెప్పిన. అను. 3.135; ఉద్యో. 4.200; శ్రీ. 1.71.

**కాఱియవెట్టు** స. క్రి. (కాఱియ + పెట్టు)

బాధపెట్టు, కష్టపెట్టు.

ఉ. ... మేన్, గాఱియపెట్టెడు వాడి యెంటుగ వండుచు నెల్ల కూరిచున్. విరా. 1.77.

కం. శ్రీ సంతోషించు తెఱం,గాన వచని మనసు గలుగనట్టి యధముఁ డి,చ్చో నడిగగుఁ జని యచ్చో,గాసిం బడు ఉముని భటుల గాఱియపెట్టన్. అశ్వ. 4.228.

**కాఱు**[1] దే. అ. క్రి.

1. ప్రవహించు.

సీ...ఒక్క,నాఁడ త్రిపస్వి ప్రేల్నాటి దర్భ. ఆ. గంటిఁ గూర్చి యనడు గాఱిన నద్రించె, నతఁడు తపము సిద్ధిపాత్రుఁ బొంగి. శల్య. 2.160.

కం. ఒలము నెమఁ దలఁపఁగా నీ, గలుగెనె వంచాలు నాదలఁ గాఱెడు నీ కేనంఘుసా ప్రాకృదనె యే, తొలఁది ప్రేమంపైన వరము గప్పి యుమ్మిన్. అశ్వ. 3.58.

2. రాలు, పడు.

వ... తన యంగంబున ప్రేలం గిలిన సందు భస్మంబు గాఱిన నా సంయమి సిగ్గువడి దండప్రణామంబు సేసి. శల్య. 2.161.

శ్లో॥ తతో భస్మక్షతాద్రాజన్ నిర్గతం హి సన్నిభమ్. సం. భా. శల్య. 40.49.

3. తొలఁగు.

తే. ఇంద్రియములలో నొక్కటియేనిఁ బట్టు,వడక వెడలిన నాగంటిఁ లంపించి. సభా. 1.171.

శ్లో॥ ధర్మకామార్థలోకానాం కార్యాణామ్ చ ప్రవర్తకా కురుభ్యః ప్రస్థితాస్తేతు మధ్యేన కురుజాంగలమ్. రమ్యం పద్మసరో గత్వా కాలకూట మతీత్యచ, గండకీం చ మహాశోణం సదానీరాం తథైవ చ. ఏక పర్వతకే నద్యః క్రమేణైత్యా వ్రజంత తే. సం. భా. సభా. 20; 26,27; 28.

దుర్యోధనుఁడు దీని తీరమున దండు విడిసెను. ఉద్యో. 1.228.

**కాలకేయులు**

ఒకానొక రాక్షసులు. కాలక పుత్రులు పౌలోములతోఁ గలసి వీరు అఱువది వేవురు. హిరణ్యపుర నివాసులు. మాయావులు. వీరిని అర్జునుఁడు సంహరించెను. ఆర. 4.81. మొ. 87వ., విరా. 4.210.

**కాలక్షేపము** సం. వి. అ. పుం.

కాలము వెళ్ళఁబుచ్చుట.

వ. అనినఁ బాంచాలి ప్రకంపిత చిత్త యగుచుఁ గొండొక దొలంగి వానిదెస నవమానదృష్టిం జూచుచుఁ దనపతుల రాకయ కోపెంచు ప్రతివాక్యంబుల

గొంత కాలక్షేపంబు సేయుటకై
వాని కట్లనియె. ఆర. 6.167.

**కాలగతి** సం. వి. ఇ. స్త్రీ.
కాలము యొక్క పోకడ.
చం. ... భీష్ముఁడెఱిఁగి వారికిట్లను
సురలార కాలగతి నాత్మఁదలంచియ
కాదె మేనిలో నునిచినవాడఁ బ్రాణ
ముల. భీష్మ. 3.414.

**కాలగోచరుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
కాలమునకు అధీనమైనవాఁడు, చచ్చిన
వాఁడు.
వ. ... జటాసుర కళేబరంబెత్తి
యొక్క విశాల పరుష పాషాణంబు
పై జర్జరితంబుగా వైచి వానిఁగాలగో
చరుంగాఁ జేసిన వాయుపుత్రు పరా
క్రమంబు ధౌమ్య రోమశాది మహీసుర
వరులు వర్ణించిరి. ఆర. 3.397.

**కాలఘటుఁడు** సం. వి. అ. పుం.
ఒక ముని. జనమేజయ సర్పయాగ
మునందలి సదస్యులలో నొకఁడు.

**కాలచక్రము** సం. వి. అ. న.
చక్రాకారముగా తిరుగుచుండు కాలము.
తే. కాలచక్రంబు నిరవధికంబు దీన,
సర్గములుఁ బ్రళయంబులుఁ జనుచు
నుండుఁ. శాంతి. 4.265.

**కాలచక్రుఁడు** సం. వి. అ. పుం.
సూర్యుఁడు.
మ. ... అతిదీప్తంబైన తేరొప్పె,
శాత్రవ సంఘంబు మనంబునన్
భయము గూరం గాలచక్రాకృతిన్.
ద్రోణ. 1.124.

**కాలజరము** సం. వి. అ. న.
ఒక పర్వతము. ఇందు దేవహ్రదమను
తీర్థము గలదు. ఆర. 2.278.

**కాలజ్ఞత** సం. వి. ఆ. స్త్రీ.
కాలమును గుర్తెఱుంగుట.
కం. ... తానజ్ఞాతవాసమును గాల
జ్ఞతఁ జలుపండె యన్యులకు వగపేలా.
ఉద్యో. 1.207.

**కాలతత్త్వము** సం. వి. అ. న.
కాలము అను తత్త్వము, కాలము.
తే. ధరణి మొదలైన పంచ భూతము
లకంటె, మనసు కంటెను బుద్ధి
కంటెను మహత్తరంబు గాలంబు
గాలతత్త్వంబు మెగిలె,యుండు విభుఁ
డిజ్జగంబుల కొడయుఁడతఁడు. శాంతి.
4.197.

**కాలదండము** సం. వి. అ. పుం. న.
యముని ఆయుధము.
ఉ. ... అరదంపుఁబై నెత్తిన యా
గద కాలదండము,ద్దామ విలాసుఁడై
పటుటంకముతో విహరింపకుండునే.
ఉద్యో. 2.185.

**కాలదంతకుఁడు** సం. వి. అ. పుం.
వాసుకి కులమునఁ బుట్టినవాఁడు. ఆది.
2.212.

**కాలపక్వము** సం. విణ. (అ. ఆ. అ).
కాలము చేతనే పరిపాకము నొందినది;
మృత్యువు సమీపించినది.
తే. ... అకట కాల,పక్వమయ్యె నీ
సంపద్ప్రకటి యెల్ల. ఉద్యో. 3.377.

**కాలపర్వతము** సం. వి. అ. పుం.
ఒకానొక పర్వతము. రావణుఁడు
శ్రీరాముఁడున్న తావునకు బోవునపుడీ
పర్వతమును దాఁటి సముద్రతీరమును
జేరెను. ఆర. 6.3.7.

**కాలపాకము** సం. వి. అ. పుం.
స్వభావము.
తే. ..ప్రజ్ఞా శాంతిశాలి యగుట, కాల పాకంబుతోఁ దాన కలుగు ననఘ. శాంతి. 4.383.
శ్లో॥ స్వభావాల్లభతే ప్రజ్ఞా శాంతిమేతి స్వభావతః. సం.భా. శాంతి. 222.35

**కాలమగు** అ. క్రి.
కాలము ముగియు, మరణము సంభవించు.
గీ.... నీదు భర్తకు నిపుడు కాల,మగుటయు వీఁడు మహాపుణ్యా నిధిగాన యితరులఁ బనుపక యేన వీనిఁ గ్రచ్చఱఁ గొనిపోవఁగాఁ జనుదెంచితి. అర. 7.218.

**కాలమానము** సం. వి. అ. న.
కాలపరిమాణము, కాలముయొక్క కొలఁది.
సీ. ..అనిఁ బాండవుల బలమంతయు సమయింపఁ జాలుదు వెంతేసి కాల మాన,మున నన్న. ఉద్యో. 4.420.

**కాలము** సం. విశ. (అ. ఈ. అ).
నల్లనిది.
తే. కాల వాల సుందరించుచునసఁ ధర్మనందనుని తురంగమంబులఁ బడనేసి. కర్ణ. 2.386.
వి. అ. పుం.
1. సమయము, (దిన మాస సంవత్సరాత్మకము).
సీ. ... మాత్రాంతరము వయోమానంబు దేశ, కాలోచితాహార ప్రయోగ భంగి. విరా. 1.263.
2. వేళ, తఱి, అదను.
సీ. అర్థముల్ దుర్బుద్ధికై నను సిద్ధించు నగుకాలమున నార్యులయ్యుఁ గాని ఆ - కాలమున ఘటింపగా నేరరనిల వ,ర్ణాతపేందు రుచులు నధిప కాల, కల్పితములు మంత్ర శిల్పౌషధంబులు మేలుసేత కాలకీలితంబు. శాంతి. 1.185.
సీ. కాలంబుతోఁ గుక్క మాలఁడు దుదిగాగఁ నాఁకొని వచ్చిన ననుగుణముగ. ఆ.నాచరింప వలయు నాహార కల్పన. అను. 2.371.
3. జీవిత పరిమాణము.
కం... కౌరవులకుఁ గాలము, తుదియో కాకిట్టి గర్వితుని నేమందున్. ఉద్యో. 2.154.
వ. ... ముని ప్రవరుండాతని పాలికేతెంచి భారద్వాజా నీవు బ్రాహ్మణుండవు వేద వేదాంగ విదుండవు నీకు సంగ్రామంబు సేయ ధర్మంబగునే యింతకుమున్న చేసితేనియుఁ జేసితి గాని కాలంబు పూర్ణంబయ్యెఁ గాన యింకనుడుగుట మేలు. ద్రోణ.౫.308.
4. మృత్యు దేవత.
కవిరాజ. అనయము లోలతమై విషయ ప్రచయంబను దుస్తర పంకమునన్, మునుఁగుచుఁ దేలుచునుండఁగఁ గాలము ముట్టి రుజన్ జర నెవ్వగ పైఁకొన దొరకొల్పి యపాత్రవుఁ జావొనరించుఁ గురుప్రవరా. స్త్రీ. 1.55.
5. మృత్యు సమయము, మృత్యువు.
సీ. ... కాలంబుగాదవి తలశజనకు

ననుచు నీవారు భయంబంద, ద్రోణ. 5. 175., ద్రోణ. 2.201.

క॥. ... పిదపం గాలం,బై తెగియె యొక నృపునకు సం,జాతుండయ్యెను సమస్త సద్గుణములతోన్. అను. 1.279., విరా. 2.193.

6. తడవ, పర్యాయము.

సీ. ..కపాలంబున నెత్తిన భైక్షాన్న మేకకాల, మశనంబు గొనుచు. శాంతి 1.304.

7. సుఖ దుఃఖ ప్రతిపాదక రూపమైన విధి.

ఆ... అనిల వర్షాతపేందు రుచులు నధిప కాల కల్పితములు. శాంతి. 1.185.

8. ఫలప్రాప్తి సమయము.

ఆ. ... మంత్ర శిల్పౌషధంబులు, మేలుసేత కాల కీలితంబు. శాంతి. 1.185.

8. అజ్ఞానము.

సీ. తారు గోందఱకు బాధకులయి నడచుట పరులచే బాధలఁ బడుట గలుగు,నివి కాలభావ్యంబు లెఱుక గల్గిన నొరుఁ బఱిచితి నొరునిచేఁ బడితి ననుచుఁ బురుషుండు ప్రియశోకమునఁ బొందఁడు. శాంతి. 1.188.

9. అవ్యక్తమను పేరు గల్గిన జగత్కారణము.

తే. ధరణి మొదలైన పంచభూతంబు [illegible] కంటె, మనసుకంటెను బుద్ధికంటెను మహత్తరంబు గాలంబు గాలతత్త్వంబు మిగిలియుండు విభుఁడిజ్జగంబుల కొడయఁడతఁడు. శాంతి. 4.197.

10. ప్రకృతి, మాయ.

కం. అతనిఁ బొదువు సంకల్పం, బతుల జ్ఞానంబు దాని నడచును విజ్ఞానితఁ దద్బలముఁ బురుషదేహరసుం గాలంబు వరుస నెడఁజేయున్. శాంతి. 5.76.

క॥. కాలం బెడలిన విద్యో,స్మీలితమగు బోధ మన్మథ [illegible]ల్పంబుం,దూలించి వెలుఁగుచుండు వి,కాలమది బ్రహ్మమది ప్రశస్తము ప్రకటలన్. శాంతి. 5.77.

శ్లో॥ ... శయాన సంజిహానోత్తిష్ఠ. సంచరద్రూపవంతుఁడైన లోక స్వరూపుండగు జీవము. శాంతి.5.33

శ్లో॥కలిః శయానోభవతి సంజిహానస్తు ద్వాపరః ఉత్తిష్ఠంస్త్రేతాభవతి కృతం సంపద్యతే చరన్ (శ్రుతి).

(శయానుఁడు అవిద్యావృతుఁడగు పురుషుఁడు కలిసంజ్ఞఁ బరగును. సంజిహానుఁడు వివయముఁందు వైరాగ్యముకలవాఁడు ముముక్షువు కావున- ద్వాపరసంజ్ఞ చెప్పఁబడును. నిలుచుండువాఁడు శమాద్యుపస్థాన మునకై యుద్యమించువాఁడు త్రేత సంజ్ఞఁ బరఁగును. చరించువాఁడు శమాదిక మాచరించుటచే కృతసంజ్ఞఁ బరఁగును. ఇట్లు కృత త్రేతా ద్వాపర కలి సంజ్ఞలతోఁ జెప్పఁబడు చతుర్విధమైన జీవమే లోకవాస్తవ రూపము. అయ్యది కాలమనఁబడును.)

(ఆంధ్రభారతమున.
18 నిమేషములు (తెప్పపాట్లు) = ఒక కాష్ఠ.
30 కాష్ఠలు = ఒక కళ.
30 కళలు = ఒక ముహూర్తము.
30 ముహూర్తములు = ఒక అహో రాత్రము
30 అహోరాత్రములు = ఒకమాసము.
2 మాసములు = ఒక ఋతువు.
3 ఋతువులు = ఒక అయనము.
6 ఋతువులు = ఒక సంవత్సరము
సంస్కృతభారతమున.
30 ముహూర్తములు = ఒక పగలు లేక ఒకరాత్రి. అనఁగా పగలు రాత్రి కలిసిన దినమునకు ముహూర్తములు 60 అగును. కొందఱు ముహూర్తమునకు 30 కళలు + 3 కాష్ఠలు అని వ్యాఖ్యానించిరి.)

**కాలముఖులు** పేరిని దక్షిణ దిగ్విజయ యాత్రాకాలమున సహదేవుఁడు వశము సేసికొనెను. సభా. 1.260.

**కాలయవనుఁడు** సం. వి. అ. పుం. ఒకానొక రాక్షసుఁడు. శ్రీకృష్ణునిచే సంహరింపఁబడిన వాఁడు. శాంతి. 6.388.

కాలయవనుఁడు శ్రీకృష్ణుఁడజేయుఁడని నారదునివలన విని కృష్ణుపై నొక్కఁడ దండెత్తి వచ్చెను. ఇది ముందుగానే గ్రహించిన శ్రీకృష్ణుఁడు నగరము విడిచి నిరాయుధుఁడై పోవుచుండెను. కాలయవనుఁడతని నెదుర్కొనెను. కృష్ణభగవానుఁ డతనికిఁ జిక్కక పరువిడసాగెను. కాలయవనుఁడు వెంటఁబడెను. వాని శ్రీకృష్ణుఁడు వానికిఁ జిక్కక ముప్పతిప్పలు పెట్టెను. ఇట్లు కాలయవనునకు చిక్కినట్లు దక్కినట్లుగాఁ జాల దూరము తీసికొనిపోయి ఘోరమైన యొక కొండగుహలో దూఱెను. కాలయవనుఁడును గుహలోఁ జొచ్చెను. అంధకార బంధురంబయిన యా గుహాంతరాళమున దీర్ఘతల్ప నిద్రితుఁడై గుఱువెట్టుచున్న ముచుకుందుని జూచి యతఁడే శ్రీకృష్ణుఁడనియు దొంగనిద్దుర పోవుచుండెననియు నట్టహాసంబు గావించి కాలితో నొక్కతన్ను తన్నెను. ముచుకుందుఁడు కన్నుదెఱచి చూచెను. కాలయవనుఁడు భస్మమైపోయెను. అంతట కృష్ణ భగవానుడు ముచుకుందునకుఁ బ్రత్యక్షమై యాతని ననుగ్రహించెను. (శ్రీభాగవతము.)

**కాలయాపనము** సం. వి. అ. న. కాలవిలంబము. జాగు.

ఉ. ... ఆ నహుషు పోయిన పోకలు వానికిం దగం, జెప్పెరఁ గాలయాపనము సేసినభంగియుఁ జెప్పె దేవియున్. ఉద్యో. 1.173.

**కాలరి** దే. వి. (కాలు + అరి)
1. దూత, వార్తాహరుఁడు.

వ. ... మనము వెసగల కాలరుల వేగంబ పుచ్చి శల్య కేకయ జరాసంధతనయ ధృష్టకేతు ప్రభృతులయిన భూపతులకును వారి వారి బంధు మిత్త్రి జనంబులకు నెఱింగించుట కార్యంబు. ఉద్యో. 1.37., అశ్వ. 4 156.

శ్లో॥ శల్యస్య ధృష్ట కేతోశ్చ జయత్సే నస్య వా విభో, కేకయానాంచ సర్వే షాం దూతాగచ్ఛంతు శీఘ్రగాః. సం. భార. ఉద్యో. 4.8.

2. జంఘాలుఁడు. మిక్కిలి వడిగ నడచువాఁడు.

వ. మన పురంబునకు జంఘాలురఁ బంపుము ... విరాటుండు బనిచినం గాలరులు వేగునంతకు వీటికిం జని గెలుపు ప్రకటించి. విరా. 3.23

**కాలవశత** సం. వి. అ. స్త్రీ.

1. కాలానుసారము, కాలానుగుణము.

తే. కలసి శుక్ల శోణితములు కరుడు గట్టి, వినుమమేధ్యమునఁ బ్రవృద్ధిఁ బొంది, కాలవశత నప్పిండమంగంబు లెల్లఁ, గలిగి శిశువయి మారుతగతి యెలర్ప. స్త్రీ. 1.36.

2. మృత్యువునకు లోనగుట.

ఆ. ... అఖిల జనులఁ, దల్లివోలె నరసి దశరథ రాముండు, గాలవశత నొందెఁ గాదె యధిప. ద్రోణ. 2.201

**కాలవిరోధము** సం. వి. అ. పుం.

కాలము ప్రతికూలమగుట.

కం. వాలి వివిధాస్త్ర శస్త్ర, జ్వాలల వెలుఁగొందు పాండవ జ్వలనం బా, భీలత మండందొడరినఁ, గాలవిరోధంబు మఱచి కార్యముఁ దప్పున్. విరా. 1.119.

**కాలవేది** సం. విశ. (న్. నీ. న్.)

భూత భవిష్యద్వర్తమాన కాలముల మూఁడిఁటిని దెలిసినవాఁడు; త్రికాలజ్ఞుఁడు.

కం. విని కాలవేదియగు నవ్వన జాక్షుఁడు. మౌస. 11.

**కాలశైలము** సం. వి. అ. పుం.

ఒకానొక పర్వతము. పాండవులు గంధమాదన పర్వతంబునకుఁ బోవుచు దీనిని జూచిరి. అర. 3.283.

ఇది కాలపర్వతము (అర. 6.317.) అని నిరూపింప వలనుపడకున్నది.

**కాలాంజనము** సం. వి. అ. పుం.

ఒకానొక పర్వతము. ఇది గంగా యమునా సంగమమునఁ గలదు. ఇచట స్నానము చేసిన మోక్షమబ్బును. అను. 2.82.

**కాలాంతకుఁడు** సం. వి. అ. పుం.

శివుఁడు.

కం. అంత విరాటుఁడు ...లయకా, లాంతకుఁడుఁ బోలె. భీష్మ. 2.301.

వ. ... కాలాంతకుండు దక్షుని యజ్ఞంబున ...గిన... శాంతి. 6 441.

విణ.

కాలమును నశింపఁజేయువాఁడు. శివుఁడు, విష్ణువు.

ఉ. ... కాలాంతకుఁడైన రుద్రుని రథాగ్రము చెచ్చెరఁ బట్టెనుద్ధతిన్. అర. 5.279.

ఉ. ... కాలాంతకుడైన యచ్యుతుఁడనంతుఁడు యోగిజనాంతరంగ విక్రాంతుఁడు విష్ణుఁ డద్వయుఁ డసంగుఁడు కౌరవవంశ దీపకా. అను. 1.336.

**కాలాంతరము** సం. వి. అ. న.

మఱియొక కాలము.

ఆ. పగయుఁ గలెనేని పాయునె గూఢమై, ప్రమాన నగ్నియున్న

మాడ్కిఁ బుండుఁ, గాన సమ్మి జేలఁ కాలాంతరంబునసైనఁ, జెడును సంది యుంబు సందు. శాంతి. 3.258; సభా 1.94.

వ. (పరశురాముఁడు) గర్భంబుల నున్న యర్భకులను మఱియు వివిధ ప్రకారంబులఁ బోరం దప్పిపోయి బ్రతికి యుండు రాజులఁ గాలాంతరంబుల వెదకి వెదకి వధియించె. శాంతి. 2 86.

(కాలాంతరంబులు = వేఱు వేఱు సమయంబులు).

**కాలాగరువు** సం. వి. ఉ. న.
నల్ల అగరువు (వ్యు. వి.)
మ.... కాలాగరు సల్లకీతతుల. ఆది. 8.262.

**కాలాగ్ని** సం. వి. ఇ. పుం.
ప్రళయాగ్ని.
వ. ... అప్పుడు ఉగ్రంబుగాని కాలిన కాలాగ్నియుం బోలె. సౌప్తి. 1.202.

**కాలాతిక్రమణము** సం. వి. అ. న.
యుక్తకాలము గడచిపోవుట
వ...ఇట్టేల చింతాపరుండవై యగ్నిహోత్రంబు వేల్పక కాలాతిక్రమణంబు సేసెదు. ఆర. 3.102.

**కాలాత్ముఁడు** సం. వి. న్. పుం.
కాలమే రూపముగాఁ గలవాఁడు.
విష్ణువు.
కం. మాసర్త్వయనాబ్ద మయో, ద్భాసిత రూపుఁడయి సృష్టిఁ బ్రళయంబు లొగిం జేసి పొలుపొందు శౌరి నుపాసింతు నయోగ్యభోగ్యుఁ గాలాత్మున్.
శాంతి. 2.35.

**కాలాయసుఁడు** సం. వి. అ. పుం.
కద్రువ కొడుకు.

**కాలాయసము** సం. వి. అ. న.
ఇనుము.
వ. ... ఆఖండల తనయ ఖండిత పరవీర కాలాయస నారాచ శకలంబుల వలనను. విరా. 5.60; కర్ణ. 2.268.

**కాలావధి** సం. వి. ఇ. పుం.
గడువు, మితి పెట్టిన కాలము.
ఉ. ... కా,లావధి యయ్యెఁగావలయు నక్కట వారికి వారి వారికిన్. ఉద్యో. 3.398.

**కాలావసానము** సం. వి. అ. న.
కాలము ముగియుట, మరణము సమీపించుట.
వ. ... ధార్తరాష్ట్రులకుం గాలావసానంబైనయట్లు సమయ కాలావసానంబయ్యె. విరా. 2.235.

**కాళికాశ్రయ** సం. వి. ఆ. స్త్రీ.
విపాశనదీ తీరమునగల ఒక తీర్థస్థలము. ఇచ్చట మూఁడు దినములు బ్రహ్మచర్య నియతితో సేవింప పునర్జన్మముండదు. అను. 2.77.

**కాలిమ** సం. వి. న్. పుం.
నలుపు.
వ. ... అద్దానవులు నానావిధాయుధ సన్నద్ధులయి నిజకాయ నికాయ కాలిమ తమోభూత భువనులగుచు ఆర. 4.60. (కాళిమ అని కొన్ని ప్రతులు)

**కాలు¹** దే. అ. క్రి.

1. దగ్గమగు.
కం. లక్కయిలు గాలినదిమొదలు. ఉద్యో. 3.136.
వ. .. జనకుండు దన పురంబైన మిథిల గాలునప్పుడు దుఃఖంబులం బొరయమిఁజేసి. శాంతి. 4.359.
2. మండు, ప్రజ్వలించు.
వ. .... పేరడవిగొని కాలి పొనుంగు వడిన కార్చిచ్చు కైవడి. ద్రోణ. 5.321.
3. దహించుకొనిపోవు, తాపమొందు.
కం. కని యేటిలోనిడితిఁ గలఁ,గని నట్లయియుండెఁ తత్ప్రకారంబిది మీ,కనిన యది దివ్యబోధం,బున నత్తెఱఁగంతరంగమునఁగొని కాలున్. ఆశ్ర. 2.104.
వ. ....జనకుండు దన పురంబైన మిథిల గాలునప్పుడు దుఃఖంబులం బొరయమింజేసిం తనకేమియుంగాల దని పలికె. శాంతి. 4.358.

**కాలు2** దే. వి.
పాదము, అడుగు.
తే. .... కాళ్ళలఁ జేతులఁ దొడలఁ బట్టి.కడగి యనువుగఁజేసి ప్రొయ్యి దుదుగాని,కత్తి గొడ్డలి యడుగ నేఁ గట్టియలకు. విరా. 1.78.. శాంతి. 5.117.
సీ. .... శిరంబు గాళ్లేల డొక్క, లోనికిఁ జొరద్రోచి పీనుంగుముద్దగాఁ జేసివైచిరి. విరా. 3.88.
కాలు-సభా. 1.144; కాళులు-భీష్మ. 2.211.
స్త్రీ 1.11; కాళ్ళు-ద్రోణ. 2.87; కాళ్ళులు-ద్రోణ. 5.63.

**కాలుఁడు** సం. వి. అ. పుం.
1. యముఁడు.
వ. అయ్యవసరంబునఁ గాలుండ దృశ్యాకారంబున. కర్ణ. 3.340.
2. శివుఁడు.
మ. గద సారించుచు నంత్యకాల విచలత్కాలాకృతిన్ భీముఁడు. ఉద్యో. 2.138.
3. కాలస్వరూపుఁడు.
తే. .... ధర్మబుద్ధి నీకడకు వచ్చు, యముఁడుఁ గాలుండు మృత్యువు నరు దెంతు,రు. శాంతి. 4.133; మహా. 4.
4. ధ్రువుఁడు అను వసువుకొడుకు. ఆది. 3.57.

**కాలుకొను**, **కాల్కొను** దే. అ. క్రి. (కాలు2 + కొను).
గీ. అంతకంటెను నెక్కుచు సంత మసముఁ, గాలుకొననీక చంద్రుండు గ్రాలె నధిప. ద్రోణ. 5.275.
తే. కరులగమి వాదివి రథములు గాలుకొనఁగఁ, నీకమరలిన ఘోటకా నీకములను, బిరుదుమగల మొత్త మునుబిండిపీఁచు,సేయు ఎలెంపు నేర్పులచ్చెరువు బెనుప. శల్య. 1.122.
ఉ. అతఁడు వాజినం దెరలు నచ్చటి సేనలఁ గాల్కొనంగనీ, కాతత బాహువీర్యులు .... తోలఁగఁ దోలె. ద్రోణ. 1.364.
చం. .... అప్పురుసున నెందుఁ గాల్గొనఁగఁ బట్టదు చిత్తము భీతి

పెట్టఁ దప్పరమతి నంత నక్కపటు
బొటు పసెంబును సంస్మరించితిఁ.
అర. 4.258.

**కాలుగ్రుచ్చు** దే. అ.

ఆ. వేగపడుట మేలె విషము కార్యము
దీఱుఁ, దీఱకుండు దాని తెఱఁగు
వగిన చప్పుడాదరాదె యిప్పుడు
ముకుఁద్రావఁ, గాలు గ్రుచ్చనేల
సోమనాథ. ఉద్యో. 3.220.

(కాలుగ్రుచ్చనేల = నిలువబెట్టియుడుగ నేల.)

**కాలుచు-కాల్చు** దే.స.క్రి. (√ కాలు)
కాలఁజేయు. దహించు.

సీ. అక్కయిల్ గాలిచి పెక్కుభం
గులఁ జంపఁదలఁచిన .... ఉద్యో.
3.365.

చం. .... ధూర్తిఘాతకి పాండవులఁ
నల్లఁడగఁడు ఇట్టిగాఁ వెఱిగి కాల్పఁ
దొడంగె హుతాశనుండు. ఆది.
8.259.

ఆ. కట్టివిగ్రహంబు గాల్పనే యిట్లు
బన్నములు పడిన ధర్మనందనుండు
నేను రాజరాజు పీడింపఁగన్నారఁ
గానఁబడయ మైతి మేనిఁగ్రుక్క. ఉద్యో.
3.317.

(ఇది నిందా సూచకము ఎందుకుఁ
గొఱగానిది-అనుట)

చం. వినుము నరేంద్ర సర్పపుగు
విప్రజనంబునుగూడ నన్నుఁబెంచిన
పితృమాతృదేవతా సేసినపాపము
పెద్ద చంపుచో,జనకుఁడు భ్రాత
పుత్రుఁడను శంక యొకించుకేను
నష్టముఁ,దనియెడి కొంకు బుద్ధి

నిసుమంతయుఁ బుట్టదు వీనిఁగాల్పనే.
శాంతి. 1.399.

(ఇదియు నిందాసూచకము. ఎందుకు
గొఱగానివాఁడు మూర్ఖుఁడు-అనుట)

**కాలుతక్కువవాఁడు**
వడిగా నడువలేనివాఁడు.

గీ. కాలుతక్కువ వారలు గలయఁ
జెదరి, వెనుకఁబడి పోవు నెడఁదన్నుఁ
గని భయమున,బ్రాణదానంబు వేఁడినఁ
బార్థుఁ డభయ,హస్తమిచ్చుచు దయ
పెనుపారఁ బలుకు. విరా. 5.225.

**కాలుదన్ను** } దే. అ. క్రి. (కాలు² + 
**కాల్దన్ను** } తన్ను)

1. కాలుత్రొక్కుకొని నిలుచు,
కాలూను.

వ. ఇట్లు వెఱచఱచి యవిసిన కలంబు
జనంబులు దీవి సేరినయట్లు కర్ణుం
జేరి కాలుదన్ని నిలిచె. ద్రో. 3.165.

2. నిలుచు.

సీ. అచటికి వేగంబ యరుగక యిచట
గా,ల్దన్ని యుండెడు నట్టి ధైర్యమెందు
ఆ. గలదు. మౌస. 97.

**కాలుద్రవ్వు, కాల్ద్రివ్వు** దే. అ. క్రి.
(కాలు² + త్రవ్వు).

1. కారణము లేకయే (కలహమునకు)
సిద్ధపడు.

ఆ. కయ్యమునకు వలదు కాల్ద్రివ్వ
నధిప సా,మమున భేదమునను మార్దు
మనము,మెత్తజేసి చెఱుచు మెయివడిఁ
దప్పించు,కొను తెఱంగెఱింగికొనుట
మేలు. శాంతి. 2.282.

వ. తదీయ సైన్యం బెల్లను బ్రమోద భరితంబై ... గాలుద్రవ్వు చుండె. ద్రోణ. 5.22.
శ్లో॥ పాండవానామ్ రణేహృష్టమ్ యుద్ధాయచ మనోరథే. సం. భార. ద్రోణ. 149.43.
2. వృషభాదులు దర్పాదులచే కాలితో నేలను త్రవ్వు.
ఆ. అధిక దర్పయుక్తమై బలీవర్దంబు నగముదరి విదారణంబు సేయఁ గాలు ద్రవ్వునట్లు గడు జలాఢ్యులతోడ, నేచి పీఁడు విగ్రహింపఁదొడఁగె. సభా. 2.183.

**కాలుద్రోసిపోవు** దే. అ. క్రి.
మిక్కిలి వడిగాఁ బరుగెత్తు.
వ. ఇట్లు దొరయును విఱిగి కలను బాసి కాలుద్రోసి పోవుటయు నతిరథ మహారథులెల్లం జెల్లా చెదరగుటయుం జూచి. విరా. 4.196.
శ్లో॥ రథం సమావృత్య కురుప్రవీరో రణాత్ ప్రదుద్రాయతో పార్థః. సం. భార. విరా. 65.14.

**కాలు నిలుచు** దే. అ. క్రి. (కాలు + నిలుచు)
ఉండుటకు బుద్ధిపుట్టు.
కం. పలపలని మూకలోఁ కాల్‌నిలువక గుట్టంబు డిగ్గి నీ కొడుకు గదా కలితభుజుండై యొక్కఁడు, దొలఁగి చనియె నేమి చెప్పుదుం గురునాథా. శల్య. 1.401.

**కాలుబలము** / **కాల్బలము** మి. వి. (కాలు² + బలము)
కాలితో నడచెడి సేన, పదాతి బలము.
ఆ. చదిసెఁ గాలుబలము చామరచ్ఛత్ర కేతువులు నాయుధములు దునియ లయ్యె. భీష్మ. 2.165.
కం. తలపడి తలమీఱిన కాల్బలములఁ బొడిసేయ. విరా. 5.31.

**కాలుమానిసి** వి. (కాలు² + మానిసి)
పాదచారియైన మనుష్యుఁడు, కాలు బంటు, పదాతి.
వ. ... పదివేల కాలుమానిసియుఁ దానును ధృష్టద్యుమ్నుండు సంగరాంగణంబున మెఱసియుండె. శల్య. 1.400.

**కాలువ** వై. వి. (సం. కుల్యా).
ప్రవహించు చిన్న నది.
సీ. అలిగి యన్నరుఁడు వాలంప కాలువలోలి నడరించుటయును. భీష్మ. 3.234.
(పరంపర - అని ఇక్కడ భావము.)

**కాలుష్యము** సం. వి. అ. న.
(సంశయము, భయము, శోకము, కోపము మొదలగు వానివలన మనస్సునకుఁ గలుగు) కలఁక, అప్రసన్నత.
వ. అకౌంతేయాగ్రజుండు సంతుష్టాంతరంగుండై యగ్గాంగేయునకుం బ్రణమిల్లి గృహస్థధర్మంబు పరిత్యజింపక మోక్షంబు వడయుట గలుగ నోపునే మదీయ చిత్తంబు సంశయాయత్తంబగుచుండు. నిక్కాలుష్యంబు వాపవే యని యభ్యర్థించిన. శాంతి. 6.169.
కం. కాలంబగుటయుఁ గురుభూపాలోత్తమ యాదవేంద్రు పట్టణమునఁ హృత్కాలుష్య సమాపాదన,శాలి

మహోత్సాహముల్ ప్రజాదము లయ్యెన్. మౌస. 16.

**కాలూదు** దే. అ. క్రి. (కాలు2 + ఊదు) కాలు మోపు, కాలు నిలుపు, నిలుచు.
వ. ఇత్తెఱంగున నొక్కయెడనయి నను గాలూదక లీలోద్యానంబు గల యం గ్రుమ్మరుచు. విరా. 2 305.

**కాలేయము** సం. వి. అ. న. పీతవర్ణ సుగంధి వృక్షము.
సీ. కాదంబ కాలేయ కాదంబినీ నీల, జాల తమాలికా సన్నిభములు. ఆర. 5.375.

**కాల్కడ** దే. వి. (కాలు2 + కడ) కాలికడ, పండుకొనునపుడు కాళ్లుంచు కొను శయ్యాభాగము.
గీ. అతఁడు పవడింప మును కౌర వాధినాథుఁడరిగి తలయూఁపి దెస నున్నతాసనమున,నుండెఁ బదపడి కాల్కడ యొట్టి కల్లఁజని వినమ్రుఁడై నిలుచుండె సవ్యసాచి. ఉద్యో. 1.65.

**కాల్గొను** చూ. ...
**కాల్చు** చూ. కాలుచు.
**కాల్దన్ను** చూ. కాలుదన్ను.
**కాల్దివ్వ** చూ. కాలుద్రివ్వు.
**కాల్నడ** దే. వి. (కాలు2 + నడ) కాలి నడక, పాదచారము.
సీ. ఏమెల్లనుండ సీవిట్లొంటి గాల్నడ నేగుచున్కికిఁ గలమెద్ది యొక్కొ. భీష్మ. 1.154; కల్యా. 2.3.
**కాల్పలము** చూ. కాలుబలము.
**కాల్యము** సం. వి. అ. న. ప్రాతఃకాలము, వేకువ.
వ. అపనీసుహాచ్ఛాదంబుల నాదరించుచు నారేయి గడపి కాల్యంబగుట యుం గాలోచిత కర్తవ్యంబులు నిర్వ ర్తించి. అశ్వ. 3.150.

**కాల్వురు** దే. వి. బ. (కాలు2) పదాతులు, కాలిబంట్లు.
మ. తనతోఁ గాల్వురు సాలగల్లు బల సంతానంబుతో ... బాహ్లికుండరిగె నెవ్వెంతయంబునం బోరికిన్. భీష్మ. 1.94.
సీ. వరగథమొక్కండు వారణ మొక్కండు తురగముల్ మూఁడు కాల్వురను నేవు,రు. ఆది. 1.80.

**కావచ్చు** దే. అ. క్రి. (√ అగు) అగుటకు సిద్ధమగు.
కం. ఈ వంశము విచ్ఛేదము గా వచ్చినఁ గులము నిలుపఁగా సత్యవతీ, దేవి వచనమున సంతతి గావించెను వ్యాసుఁడను జగత్కర్త దయన్. ఆది. 5.8.

**కావడి** దే. వి. ఔ. అనా. నీళ్ళు లోనగునవి మోయుటకై రెండు కొనలను ఉట్లమర్చిన వెదురుబద్ద. వివధము.
సీ. కావళ్ళ నెత్తించి. మౌస.175.

**కావరము** దే. ప్రా. ...
1. మదము గర్వము, అహంకారము, పొగరు.
కం. గోవిందు యతఁడు మంత్రులుఁ గావరమునఁ జక్కవినరు కార్యవచన ముల్. ఉద్యో, 3.28. (సం. ము. ప్రతి).
2. కావరము గలవాఁడు.

ఉ. ... ఈ,కావరమైన కీచకుఁడు
కామనిపీడితుఁడై యలంతులం,
బోవక. విరా. 2.228.

**కావరుఁడు** దే. విణ. (√ కావరము)
కావలుఁడు.
కావరము గలవాఁడు, గర్వి,
ఉ. ... పాఱిపోయెఁ గడుఁ బొల్లఁద
నంబున సూతపుత్రుఁడీ, కావరుఁ
గష్టచిత్తు నధికంబుగ నమ్ముదునీవు.
ఆర. 6.62.

**కావలయు** (అగు, కాన్ + వలయు) దే.
అ. క్రి. ద్రు.
కావలెను, అగుట ఆవశ్యకము,
జరుగుట ముఖ్యము, అగుట యిష్టము.
చం. ... సైన్యముల్ వెసఁజని తోడు
గావలయు. విరా. 5.234.

వ. ... అట్లేని నాకు సనామ యయి
నది వివాహంబు గావలయు. ఆది.
2.150.

వ. ... అపత్యార్థం బపర్యంబు వివా
హంబు కావలయునని. ఆది. 2.146.
తే. వంశ నిస్తారకుండు గావలయున్.
ఆది. 8.144.

వ. .. కర్మంబునందుఁ గృతలోత్సా
హుండు గావలయు; నట్టి వానికి. ఆర.
1.233.

అవ్య. ద్రు.
అయియుండవచ్చును-అను ఊహను
దెలుపును; కాఁబోలు.

వ. ఇది యుంఛవృత్తియైన మానవు
కశోచరంబు గావలయు. విరా. 1.180.
వ. ..., మన పర్ణాదునకుఁ బ్రలిపచ
నంబిచ్చినవాఁడు వాఁడ కావలయు•
ఆన. 2.185.

**కావలె** దే. అ. క్రి. ద్రు. కావలయు.
మధ్యా. భూపాల నీకు నిక్కమలి
యందుఁ బుట్టిన సుతుఁడు నీపరోక్షం
బున రాజు గావలె. ఆది. 4.176.

**కావలి** దే. విణ. (√ కాచు)
రక్షకుఁడు.
తే. హస్తిపురిఁ బెరుగల మదహస్తి
నెక్కి, క్రాలు కావలి రథముల గవి
యుదేర,సప్రగజముపైఁ బర్జన్యు
డనఁగ నంప,వాన వరఁగ వికర్ణుండు
వచ్చెతాఁకె. విరా. 5.192.
కం. కావలియై సురరాజ్యశ్రీపాలింప
గఁదగు విశేషంబున సంభావితుఁడు
నహుఁడుఁడు చని,యా విభుఁగని తారు
మునులు నతనికి నెమ్మిన్. ఉద్యో.
1.143

**కావలి యగు**
రక్షకుఁడగు, రక్షకులగు.
వ. మీరెల్లరు వలయునెడల నెరచి
భీష్మునికిఁ గావలి గావలయునని.
భీష్మ. 1.174.
కం. లోకేశ నీవు ధర్మ, క్రీకావలి
గాఁగ నవతరించుట విష్ణు,ల్లోకంబు
సెప్పు. శాంతి. 6.341; ఉద్యో.
1.143.

**కావలిపెట్టు**
రక్షకునిగా నుంచు, రక్షకునిగా
నుంచు.
వ. ... నీతమ్ముండు పెద్ద మొగ
సాలం జాలు మానుసలం గావలి పెట్టి

యుద్ధంబునందు బ్రవేశించి యుండె. శల్యా. 2.26.

**కావలియుండు**
రక్షకుడుగా నుండు, రక్షకులుగా నుండు.
ఆ. వీఁడె సైంధవుండు వీనిచుట్లను నృప శల్య, గురుతనూజ సౌమదత్తి, కర్ణ కర్ణసుతులు గావలియున్నారు, పోటు మగలుగాన పూఁచిపట్టి. ద్రోణ. 3.170.

**కావలివాఁడు** దే. వి. (కావలి + వాఁడు)
కావలియై కాచువాఁడు, రక్షకుఁడు.
ఉ. కావలివారిఁ దోలి యెసకంబున గోమలిఁ బట్టికొంటి నం,చీ వెడమాట లేల. విరా. 4.192; విరా. 3.2.

**కావలె** కావలయు.
మత్తా. భూపాల నీకునెక్కొమలి యందుఁ బుట్టిన సుతుఁడు, నీ పరోక్షంబున రాజు గావలె ఆది. 4.176.

**కావి** దే. వి.
కాషాయ వస్త్రము, ఎఱ్ఱ బట్ట.
కం. ప్రోవులు గట్టిన గుఱ్ఱపుఁ, బ్రేవులు నేనుఁగుల తఱచుఁ బీనుంగులు ర,క్తావిలత వెల్లచీరలు, గావులునై ఘటనిఁకాయ గాయములట్లై. భీష్మ. 2.289.

**విణ.**
ఎఱ్ఱనైన, జేగురు.
చం. ... కుంభముల బ్రవ్వఁగ వ్రేసిన నెత్తురొల్కఁగా, నిభముల యందుఁగావి సెలయేఱుల తోడి నగంబులట్లు. ఉద్యో. 2.254.
గీ. ... పోటులఁ దొరఁగు రక్తంబు ధార,లంగమెల్లను గప్పిన నప్పు డొప్పెఁ,గావి సెలయేఱు లెల్లెడఁ గలయఁబర్వఁ బొలుచు కులపర్వతంబు చాడ్పున నతండు. శల్యా. 2.101.

**కావించు** దే.స.క్రి. (√ అగు.)
కలిగించు, లభింపఁజేయు.
మ. ... విశ్రాంతి గావింపగాఁ,గల యీ భూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్. విరా. 2.136.
సీ. అఱుఁడుపలాలింప నద్దేవు కావించు వర భోజనంబులఁ బెరిగె నితఁడె. అను. 1.270.
కం. సేవితమై జనులకు నది, గావించు ననూన ధర్మ కామార్థంబుల్. ఆర. 2.253.
2. సృజించు, నిర్మించు, రచించు.
కం. నారాయణ నీకేఁగడు,గారవమునఁ బుట్టి యిజ్జగములన్నింటిన్, సారమతిం గావించితి,నీఁ క్షణ వీని కెల్ల నిలుపై యుందున్. భీష్మ. 2 266; శాంతి. 6.479.
సీ. వదలక కురుపతి వారణావతమున,లక్కయిల్ గావించి యక్కజముగ, నందఱఁ జొన్పి యందనలంబు పరికొల్పఁ బనిచిన. ఆది. 3.14.
వ. .. తమ్మురులన్యాయంబు సేసిన యప్పటికింగదా యీ శస్త్రాస్త్ర ధర్మంబులింద్రాదులగు పెద్దలు గావించిరి. ఉద్యో. 1.343.
శా. ... కృష్ణద్వైపాయనుఁ డర్థి లోకహితసిద్ధం బూని కావించె ధ,రా

ద్వైతస్థితి భారతాఖ్యమను లేఖ్యంబైన యామ్నాయమున్. వి. 1.3.

3. చేయు, ఒనరించు.

సీ. ... కిమ్మీరదానవు నమ్మెయి నిర్జించి విగతకంటకము గావించె వనము. విరా. 1.74.

వ. ... కీచకుండు ముదిత హృదయుండయి ... తత్ప్రదేశంబు విజనంబు గావించి. విరా. 2.82; ఉద్యో. 1.7.

4. నియమించు, ఏర్పఱచు.

కం. కావున శుద్ధస్థితికిం, గావించిన యట్టి పుణ్యకర్మములగు స,త్సేవిత యమనియమాదుల,తోవ సొరఁగ వలయు విపయ దూరాత్మకుఁడై. శాంతి. 4.309.

5. ఫలింపఁజేయు, పండించు.

సీ. ... త,త్ఫలసిద్ధులెట్లన్నఁ దఱచు వాన, కారు పొలంబునఁ గల్గె కేనియుఁ గొల్చుఁ గావింప నేర్చునే. సౌప్తి. 1.31.

6. ప్రసాదించు, దయతో నొసఁగు.

కం. నరుఁడగ్ని దేవుఁ దనకును, వరదునిగాఁ గొలిచినాఁడు వానికిఁ గేతు, స్ఫురణంబాదిగఁ గల సం,గర పరికర మెల్ల నతఁడు గావించెదయన్. ఉద్యో. 2.257.

7. సంపాదించు, సమకూర్చు.

వ. అట్లుంగిం గలచోట్లనెల్ల నరసి తురంగంబులం గావించుకొమ్ము. ఉద్యో. 3.3.6.

కం. నీ వాసపఋప ధనములు, గావించెదఁబో. శాంతి. 4.50.

**కావుట** దే. వి. (√ అగు) (ఇది 'అగు' ధాతువు యొక్క భావార్థక రూపము) అగుట.

చం. ... ఇది సిద్ధము గావుటెఱింగి భక్తి నెప్పుడు ధరణీ సురోత్తములఁ బూజలఁ దన్పుదు నల్లనోడుదున్. ఆది. 1.138; ఆది. 8.286.

కం. జీవుఁడు మత్సము పేతుఁడు, గావుటెఱుఁగవలయు దృఢముగా. శాంతి. 6.385.

వ. ఈ సమూహంబంతయు నన్నురక్షించి నాకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి పరమానందంబు లభినందన పూర్వకంబుగా నిచ్చుఁగావుత. అను. 5.313.

**కావుతము** (కావుతన్ + అ). 'అగు' ధాతువుయొక్క ఆశీరాద్యర్థక ప్రత్యయాంత రూపము. ఇది ప్రాయికముగా ఆశీరర్థమున తద్ధర్మార్థక క్రియలకు అనుప్రయుక్తమగును) ఆశీరర్థకము - అగునుగాక, అగును గాత.

ఆ. దాన హోమ జప విధానముల్ మనకవి,గలవయేని ధరణి వలయ రాజ్య,మింద యుండి ధర్మనందనుఁ డొనరించు,చుండుఁ గావుతమ యఖండితముగ. ఆది. 8.63.

**కావున** కాన. అవ్య. ప్ర. (√ అగు హేతువును దెలుపును.

ఉ. .. పోరితమైన నింతకును బుట్టు మహాపద గావునన్. ధరిత్రీ రమణాగ్రగణ్య గణుతించి యవశ్యము పొందొనర్పవే. ఉద్యో. 3.262.

**కావేరి** సం. వి. ఈ. స్త్రీ.
దక్షిణభారత దేశమందలి ఒక పవిత్ర నది. అగస్త్యున కనేకాశ్రమములు గలవు. బ్రహ్మగిరి (కూర్గుమండలమున) యను పర్వతమునందగస్త్యుఁ డొకసారి తపస్సుచేయు తన భార్యను లోపాముద్ర నొంటిగా విడిచి యుండ నొల్లక యామెను దన కమండలు పాత్రమునందుంచి ఉపమునకుం బోయెను. అవల నొక కాకి యా పాత్రను బోరగిలఁద్రోసెను. ఆ నిర్బంధము సహింపలేక యుండిన లోపాముద్ర తన ఉపస్థిత్తచే నేత్రై పాఱెను. ఆ నదికే కావేరి యని పేరు. ఉత్తరమువారికి గంగ యెట్టిదో దాక్షిణాత్యులకు కావేరి యట్టిది. ఈ కావేరి పేరు సుగ్రీవుఁడు చెప్పుటచే ఇది రామాయణ కాలమునాఁటికే గలదని తెలియుచున్నది. శ్రీ. రామా. అర. 13 సర్గ. మండిమ వ్యాఖ్యా. కవేరసర్వతాత్ప్రభవతీతి కావేరి. కవేరమనెడు పర్వతమునఁ బుట్టినది. కవేరస్య రాజ్ఞోఽపత్యం స్త్రీ కావేరీ. కవేరుఁడను రాజు కూఁతురు – అని యందరు.

**కావేరితీర్థము** సం. వి. అ. న.
ఇచ్చట స్నానము చేసిన అశ్వమేధ ఫలము లభించును.

**కావ్యము** సం. వి. అ. న.
రసప్రధాన గ్రంథము, కబ్బము.
ఉ. ... ఆత్మ సమ్మోదముఁ బొంద గావ్యరసముం గొనియాడుచునుండు నెప్పుడున్. విరా. 1.15; అశ్వ. 1.14.,

**కావ్యుఁడు** సం. వి. అ. పుం.
శుక్రుఁడు.
తే. ... యయాతికి నలిగి యేమి, కారణంబున శాపంబు కావ్యుఁడిచ్చె. ఆది. 3.98.

**కాశము** సం. వి. అ. పుం.
1. ఒకానొక దేశము. భీష్మ. 1.40; ఈ దేశమువారు పాండవుల పక్షమునఁ బోరాడిరి. కర్ణ. 2.154. అర్జునుఁడు అశ్వమేధాశ్వము వెంట నరుగునప్పుడు ఈ దేశమువారిని జయించెను. అశ్వ. 4.110.
2. రెల్లు.
తె. వికచ కాశ వనీ పరివేష్టనమున, నతిశయిల్లె నిర్మల కమలాకరములు. అర. 4.147.

**కాశవనము** సం. వి. అ. న.
రెల్లుదటవి.
వ. ... పెనుగాలిం జక్కుపడిన కుసుమిత కాశవనంబునుం బోలు చక్కట్లును. భీష్మ. 3.247.

**కాశవని** సం. వి. ఈ. స్త్రీ.
రెల్లువనము.
తే. వికచ కాశవనీ పరివేష్టనమున, నతిశయిల్లె నిర్మల కమలాకరములు. అర. 4.147.

**కాశి** సం. వి. ఇ. స్త్రీ.
వారాణసి,–గంగా తీరమందలి ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రము. అను. 5.313.

**కాశీశుఁడు** సం. వి. అ. పుం.
విరాటుని జ్ఞాతి. మహారథులలోఁ జేరిన

వాఁడు. యుధిష్ఠిరు పక్షమునఁ బోరాడెను. ఉద్యో. 4.265.

**కాశ్మీరము** సం. వి. అ. పుం.

ఒకానొక దేశము. అర్జునుఁడు ఉత్తర దిగ్విజయ యాత్ర జరుపునపుడు కాశ్మీరపతి విచిత్ర వస్తు వాహన నివహంబులు సమర్పించెను. సభా.1.235

భారత కాలమున ఈ దేశము సమస్త వస్తు సంపత్సంపాదనంబులయిన గుణ విశేషంబుల వెలసి పురుషార్థంబులగు ధర్మార్థ కామంబులకుం గారణంబు. భీష్మ. 1.40.

న.

కుంకుమ పువ్వు.

సీ. సైనిక నికర వక్షస్స్థల పరిలిప్త కాశ్మీరదీప్తులఁ గౌఁగిలించి. శల్య. 1.116.

**కాశ్యప గౌతమాఖ్యానము** సం. వి. అ. పుం.

చూ. నాడీజంఘుఁడు. శాంతి. 3 485.

**కాశ్యపి** సం. వి. ఈ. స్త్రీ.

భూమి.

పరశురాముఁడు భూమినంతయు జయించి కాశ్యపునకు దానమిచ్చుటచే కాశ్యపి యను పేరు వచ్చెను. ద్రోణ. 2.212; శాంతి. 2.88.

**కాశ్యపుఁడు** సం. వి. అ. పుం.

1. నాడీజంఘుని తండ్రి.

కం. మిత్రుండెక్కుడు కాశ్యప, పుత్రుఁడనగు నేను. శాంతి. 3.485.

2. ఒకానొక బ్రాహ్మణుఁడు.

ఈఁతఁడొకనాఁడొక యుద్ధత పురుషుని రథము దాఁకి పడి యాయవమానంబు భరింపఁజాలక యాత్మహత్యకుఁ బూనుకొనఁగా ఇంద్రుఁడు నక్కరూపమున వచ్చి యతనికి ప్రజ్ఞా సంబోధకమగు సంవాదంబు దెలిపి చిత్తప్రసాదంబు గావించెను. శాంతి. 4.69.

3. దేవర్షి. ఈతని శరీరావయవముల నుండి తిలలు పుట్టెను. అందుచేత తిలలకు గొప్పతనము. అను. 2.391.

ఈఁతఁడొక తూఁటి వైశ్వానర మార్కండేయులతో గలిసి గోష్ఠి జరపెను. అను. 2.38.

ఈతఁడు ద్వాపర వార్షికవ్రతక్లిష్టుండై యున్న కృష్ణుని జూచుటకు నారద పర్వతాదులతో విష్ణులోకము గూడఁ దీసికొనివెళ్ళెను. అను. 4.397.

ఈ కాశ్యపుఁడు వాసిష్ఠుఁడును ప్రాణుఁడును అంగిరసుఁడను చ్యవనుఁడును అనేక వర్షములు ఘోర తపస్సు చేసి పాంచజన్యుఁడు అను అగ్నిని కొడుకుగాఁ బడసిరి. అర. 5 559.

4. ఒక బ్రాహ్మణుఁడు.

ఒక సిద్ధుని నాశ్రయించి జ్ఞానోపదేశము పొందెను. అశ్వ. 1.156.

5. కశ్యప వంశీయుఁడు - కణ్వుఁడు.

వ. ఇక్ష్వాకు కాశ్యపుండైన కణ్వ మహామునీంద్రునకు సమస్కరించి వచ్చెద. ఆది. 4 24.

**కాశ్యపుఁడు** సం. వి. అ. పుం.

1. ఒక రాజు. … బలము గలవాఁడు. సమరమున యుధిష్ఠిరు పక్షమునఁ బోరాడెను. ఉద్యో. 1.266

2. ఒక రాజు.

ఇతఁడు తన ప్రాణములిచ్చి బ్రాహ్మణ ప్రాణముఁ గాపాడెను. శాంతి. 4.82

**కాషాయపక్వత** సం. వి. ఆ. స్త్రీ.
కషాయపక్వత.
నిగ్గు తేలుట. కషాయము కాఁగి పక్వమునకు వచ్చునటులఁ బరిపాకమును బొందుట, పరిపూర్ణమైన పరిపాకమును బొందుట.
తే. ... కాషాయ పక్వత బ్రబుద్ధి, బొంది మఱి యుత్తమాశ్రమ మొందు టొప్పు. శాంతి. 5.80. చూ. కషాయ పక్వత.

**కాషాయము** సం. వి. అ. పుం.
కషాయ వస్త్రము, కావి బట్ట.
సీ. ... కాషాయములు ధరించి, ముండుఁడై నతఁడన్నమునకు గృహంబుల కరుగకయున్నె. శాంతి. 1.133.
కం. దండము గాషాయంబును, ముండితయుఁ గమండలువును మోక్షమొసఁగవెట్లంటేని ... న, ఖండ జ్ఞాన ప్రదత్వ కలనము గలదే? శాంతి. 6.178.

**కాష్ఠ** సం. వి. ఆ. స్త్రీ.
కళలో ముప్పదవ వంతు $\frac{1}{30}$ కళ, 18 నిమేషములు.
చూ. కాలము (1 నిమేషము = ఱెప్పపాటు అగును).
కం. కళలుం గాష్ఠలు లోనుగఁ, గల చిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు జనంబుల వర్తికిచ్చు ... వలనఁ ... వచ్చుఁ జేయున్. శాంతి. 4.443.

**కాష్ఠము** సం. వి. అ. న.
1. వంట చెఱకు, వంట పట్టియలు.
వ. ఆ ఫలంబులు జలంబులతోడఁ గూడ నెక్కించి వండుచుండనవి పాకంబునకు రాకయుండ వెండియు సవరించిన కాష్ఠంబులు గ్రమంబున నిడి యనలంబు ప్రబలంబు సేయఁ గాష్ఠంబులు సమసెఁగాని యా రేఁగుఁ బండ్లురియవయ్యె. శల్య. 2.197.
2. కఱ్ఱ.
వ. ... చీర సక్కంగట్టికొని యొక గాష్ఠంబు గరియుగంబునం జక్కనమర్చుకొని. శాంతి. 3.497.
కం. విను పాంసూదకముల చాడ్పున జతు కాష్ఠముల భంగి ... మనుజేంద్ర కలుగుఁ బొందు. శాంతి. 6.192.
3. కట్టె, ...
కం. ... గాష్ఠముఁ గాష్ఠము, నదిలో మఱి కొంతసేపునకుఁ బాయును. శాంతి. 4. 10.

**కాహళము** సం. వి. ఆ. స్త్రీ.
పెద్ద ఢక్క, బాకా (సూ. ఆ. ని.)
కం. తగు శంఖ కాహళాదిక, మగు మంగళ తూర్యసంచయము. ఉద్యో. 4.120.

**కాళింగకుఁడు** సం. విఱ. (అ. ఆ. అ.)
కళింగదేశస్థుఁడు. ఉద్యో. 2.230.

**కాళింగము** సం. వి. అ. పుం.
కళింగదేశము. సహదేవుఁడు దక్షిణ దిగ్విజయయాత్ర చేయునపుడీ దేశపు రాజును జయించెను. సభా. 1.261.

**కాళింగి** సం. విఱ. (అ. ఈ. అ.)

కళింగదేశపు స్త్రీ. (కరంభ అను పేరు గలది). ఆది. 4.2.

**కాళింగుఁడు** సం. వి అ. పుం.
కళింగదేశపు రాజు. సహదేవుఁడు దక్షిణ దిగ్విజయయాత్ర చేయునపు డీతనిని జయించెను. విరా. 1.172.

**కాళింది** సం. వి. ఈ. స్త్రీ.
1. యమునా నది.
తే. సురనదియును కాళిందియు బెరసి నట్టు, కాంతిపూరంబు శోభిల్ల. విరా. 1.12.
2. త్రసునిభార్య.
వ. ఆ త్రసునకుఁ గాళింది యను దానికి బలుండు పుట్టె. ఆది. 4.5.

**కాళి** సం. వి. ఈ. స్త్రీ.
1. పార్వతి.
కం. శ్రీ కాళీత్యాదర, సు,శ్లోకాలోకన విలాస సుస్థిరభవనా. అను. 5.1.
2. ఏడ్వురు కుమార మాతృకలలో నొకతె. 1) హవిష 2) కాళి 3) కాళిక 4) ఉద్ధత 5) శారిక 6) ఆర్య 7) వైధాత్రి అను వారలేడ్వురు కుమార మాతృకలు. ఆన. 5.245.

**కాళికా కాళికానంగమము** సం.వి.అ.న.
ఒక తీర్థము. ఇచ్చట త్రిరాత్రోప వాసము చేసినవారు సర్వపాప విముక్తు లగుదురు. ఆర. ౬.275.

**కాళిమ** చూ. కాలిమ.

**కాళియుఁడు** సం. వి. అ. పుం.
కద్రువకొడుకు. సర్పజాతివాఁడు. ఆది. 2.4.

**కాళీయకుఁడు** సం. వి. అ. పుం.
కద్రువ కొడుకు. సర్పజాతివాఁడు. ఆది. 2.4.

# కి

**కి** కు. ప్ర. ద్రు,
షష్ఠీ విభక్తియందు 'ఇ' 'ఈ' ఏ,లకు తరువాత ప్రాయికముగా 'కి'యును మిగిలిన యచ్చులకుఁ బిమ్మట 'కు'ను వచ్చును.
సీ. దానికిం గినిసి ఘనిమనుముందు. భీష్మ. 3.2.2.
ఆ. మదము మిగిలి కేతుమంతుండు గౌంతేయు పైకిఁ గవిసి. భీష్మ.2.62.
ఉ ..ఈ,యేవురు సూడఁగా సభకు నీడ్చె. ఉద్యో. 3.110
ఆ. ... నీకు వెఱవనేల. ఉద్యో. 4.1.66.
2. సంబంధ సామాన్యమును దెలుపును. ఈ యర్థమున క్రియతో నన్వ యింపదు.
కం. .. కరుణా, నిపుణుఁడవై నీ మఱఁదికి,నపరాధ శతంబు సైపు మయ్య యుపేంద్రా. సభా. 2.59.
(మఱఁదికి = మఱఁది యొక్క)
2. సంబంధ విశేషమును దెలుపును.
క్ర. స్వస్వామిభావ సంబంధము.
ఆ. ఇదియు కాదు మఱియు నెన్నియు దుర్వినయములు గలవు వానికి. ఉద్యో. 1.196.
(చ) జన్య జనక భావ సంబంధము.
వ. పురూరవసునకు నూర్వశికి నాయువు ..నను నార్వురు కొడుకులు పుట్టిరి. ... ఆది. 3.92.

(ట) అవయవావయవి భావ సంబంధము.
పశువునకు కాళ్ళు నాల్గు.
(త) తృతీయా విభక్త్యర్థకము.
కం. . . అతఁడు దండ్యుఁడందు రవనీపతికన్. అను. 4.15.
(అవనీపతికన్ = అవనీపతి చేత)
(ప) చతుర్థీ విభక్త్యర్థము.
వ. ... చక్రంబును గదయును వాసుదేవుని కిమ్మని. ఆది. 8.252.
(వాసుదేవునికిన్ = వాసుదేవుని కొఱకు)
(గ) పంచమీ విభక్త్యర్థకము.
కం. ... దానికధికము గలదే. శాం. 6.599.
(దానికిన్ = దానికంటె)
కం. ధర్మసుతుఁడొడ్డి శకునిక, ధర్మస్థితి నోటువడియె. సభా. 2.279.
వ. చిత్రాంగదుండు బాల్యంబున గంధర్వ నిహతుండయిన వానికిం గొండొకవాని విచిత్రవీర్యు రాజ్యాభిషిక్తుం జేసి. ఆది. 4.112.
(వానికిన్ = వానికంటె)
(జ) సప్తమీ విభక్త్యర్థకము.
గీ. ఎఱుకు విలువిద్య కలిమికి హీనుఁ డయ్యె బార్థునకు. ఆది. 5.244.
(విలువిద్య కలిమికిన్ = విలువిద్య కలిమి విషయమున).
(డ) నిర్ధారణార్థకము-లోపల.
గీ ... అన్నదానంబు, ధర్మంబు లన్నిటికని ముఖ్యము. అను. 4.276.
(అన్నిటికిని = అన్నిటిలోపల)
(డి) పైకి, మీఁదికి, పైని, మీఁది.
గీ. ... ఇది చాలనబల దీని,కలుగఁ జనదు. ఆది. 6.217.
వ. ... శుక్రుండు యయాతికలిగి. ఆది. 3.187.
(యయాతికిన్ = యయాతిపైన, యయాతిమీఁద).

**కింక** దే. వి. కినుక (√ కినియు)
1. కోపము.
ఉ. పంకజనాభ మా పడిన పాటులు రాజ్యము గోలుపోకయుం, గింకకు మూలమై. ద్రోణ. 3.13; ఆర.7.91.

**కింకరత్వము** సం. వి. అ. న.
అనుసరణము, పరాధీనత.
తే. .. అట్టివాని కేల,తపములును యజనంబులు దానములును, వ్రతములును వేదకింకరత్వంబు దొడఁరు. శాంతి. 5.323.

**కింకరుఁడు** సం. విశ. (అ. ఆ. అ)
పరిచారకుఁడు, సేవకుఁడు, భటుఁడు
వ. అమ్మహీకాంతుండు దివిజ కింకరులం జూచి యిమ్ముదుసలి తాపసుని వృద్ధి విహంగంబును గార్హ్యార్థంబు సహాయులుగాఁ దెచ్చితి వీరిని నిజ స్థానంబుల నునిచి వచ్చెద నిలువుం డని. ఆర. 4 371.
2. ఆజ్ఞ ప్రకారము నడచువాఁడు.
సీ. దేవతల్ వేదవిధి ప్రవర్తకులు బ్రాహ్మణులును వారల యట్లు శ్రుతుల కింకరులై కాదె కల్బిషంబులఁ బాసి వారి చందమున శాశ్వత విభూతి, నొందుట. శాంతి. 1.75.
3. అధీనమైనవాఁడు, వశమైనవాఁడు.

వ. .. శంకరుండు కరుణా కింక
రుండగుట. శాంతి. 3.378.

4. ఒక రాక్షసుఁడు.

వ. విశ్వామిత్రుండు...కల్మాషపాదు
నంతర్గతుండయి యుండ నొక్క
రిక్కసుం గింకరుండను వానిం
బంచిన. ఆది 7.112.

**కింకిణ** సం. వి ఇ. ఈ. స్త్రీ.
క్షుద్ర ఘంటిక. చిఱు గంట, గజ్జె
మ. ... కింకిణీ క్వణన వ్యాహృత
హేషిత స్వనములై విరా. 3.159.

**కింకిరిపడు** దే. అ. క్రి. (కింకరి + పడు)
కోపించు, ఏవగించు.
కం. అతిథి నినుఁ గోరనేనిని, మఱిఁ గిం
కిరిపడక యోలమాసగొనక నీ, వలసిన
ప్రియంబు సల్పుము, సరిచేం బతి
పనుపు సేయుఁడను. అను. 1.68.

**కింకిరిపాటు** దే. వి.
కోపము.
సీ. నగు మొగంబుం గాని నాతి నీ
దెస నెప్డుఁ, బరుసఁ, గింకిరిపాటు
లేదు. అర. 5.291.
శ్లో॥ కథం చ వశగాస్తుభ్యం న
కుప్యంతి చ తే శుచే. సం. భార. అర
232.5.

**కింజప్యము** సం. వి. అ. న.
ఒక తీర్థము. ఇచట చేసిన దానంబు
లక్షయంబులగును. అర. 2.263.

**కిందత్తము** సం. వి. అ. న.
ఒక తీర్థము ఇందు తిలలు ప్రస్థము
దానము చేసినఁ బితరుల ఋణము
నుండి విముక్తులగుదురు. అర.2 263.

**కిందముఁడు** సం. వి. ల. అ. పుం.
ఒక ముని. మృగములు నిరంతరము
రమించుటఁ జూచి యీతఁడు మృగమై
(మగ జింకయై) మృగమైన (ఆఁడు
జింకయైన) భార్యతో రమించు
చుండెను. ఆ సమయమున మృగముల
వేటాడుచున్న పాండురాజు అవి వాస్త
విక మృగములనుకొని యైదమ్ములచే
వానిని ద్రెళ్ళనేసెను. కొనయూపిరితో
నున్న కిందముఁడు పాండురాజును
జూచి సర్వప్రాణులకు సాధారణం
బయి యిష్టంబగు సుఖావసరంబున
నున్న మమ్ము ననపరాధుల వధించి
తివి గావున నీవునుం బ్రియాసంగ
మంబయిన యప్పుడ మరణ
మొందెదు మని నీ ప్రియయును
నిన్ను ననుగమించునని శాపంబిచ్చి
భార్యతోఁగూడ నసువులఁ బాసెను.
ఆది. 5.48 మొ. 5.78.

**కిందానము** సం. వి. అ. న.
ఒక తీర్థము. ఇందుఁ జేసిన దాన
జపము లక్షయంబులగును. అర.
2.263.

**కింపురుష వర్షము** సం.వి.అ. పుం.న.
భారతాది వర్షములతో నొకటి. ఇది
హిమవంతంబునకు అవతల గలదు.
భీష్మ. 1.25.

**కింపురుషుఁడు** సం. వి. అ. పుం.
దేవతంయందొక జాతివాఁడు. పుల
హుఁడు అను బ్రహ్మకుఁ బుట్టినవాఁడు
వ. పులహుండను మానసపుత్రునకుఁ
గిన్నర కింపురుషాదులు పుట్టిరి. ఆది.
3 67.

**కింశుకము** సం. వి. అ. పుం.

మోదుగు.

ఉ. .. క్రొవ్విరుల్, నిండిన ింశు
కంబు రమణీయతఁ జూడఁగ నొప్పి.
భీష్మ. 2.55.

దీని ఆకులు గుండ్రముగా మూఁడాకులకు తొడిమ గలిగి యుండును. ఈ ఆకులను విస్తరులుగ గుట్టి భోజన పాత్రలుగా నుపయోగింతురు కాయలు పొడవుగను వంకరగను నుండును. కాయలలోని గింజలకు మోదుగు మాడలని పేరు. గింజ బల్లపరుపుగా బద్దవలె గుండ్రముగా నుండును. రంగు ఎఱుపుగా నుండి పొట్టు తీసిన తెల్లగా నుండును. దీని కఱ్ఱలో అగ్ని గలదు. మథించిన నిప్పు పుట్టును. ఇవి తెలుపు, ఎఱుపు, నలుపు, పచ్చని పూల రంగుల భేదముచే నాలుగు రకములు; కాని తెలుపెఱుపులు తప్ప మిగిలినవి దుర్లభములు. పూవులు వంకరగా నుండును. బాణములచే దెబ్బలు పూర్తిగా తగిలి గాయాల నుండి రక్తము కాఱుచున్న శరీరమును పూచిన మోదుగు చెట్టుతోఁ బోల్చుదురు. ఇది ఆంధ్రారణ్యములలో విస్తారముగాఁ గలదు.

**కిట్టు** దే. స. క్రి.

1. సమీపించు, కదియు.

చం. ... ఉగ్ర మృగనాథునినైనను
గిట్టి ముట్టి పెట్టదముగఁ గాలఁ, గేలను
గడింది మగంటిమి యుల్లసిల్ల బట్టుదు.
విరా. 1.83.

2. చంపు.

ఉ. .. కట్టుదు కర్ణ శల్యులను కీట
ములం గనతాడనంబులం, బెట్టుదు
నేలఁ గౌరవులఁ బీనుఁగు పెంటలు
గాఁగ. కర్ణ. 3.261.

శ్లో. హన్యాం కర్ణం తథా శల్యమ్
బాహుభ్యామివ సంయుగే. సం. భార.
కర్ణ 88.107.

స. క్రి.; అ. క్రి.

3. కలియు, తాఁకు.

(దుర్యోధనుఁడు ద్రోణునితో నన్న
మాట.)

మ. ... భీమాగ్రజుఁ దాజిఁ గిట్టిన
బట్టం గడు నగ్గమైనయెడఁ గ్రేడిం
తెడ్డు. ద్రోణ. 1.388.

(దుర్యోధనుఁడు భీష్మునితో నన్న
మాట).

ఉ. ఇమ్మెయిఁ గిట్టి వాయుసుతుఁడే
పునఁ గోలుమసంగి పొంగి నా,
తమ్ములఁ జంపఁగా నకట తప్పక
చూచెదుగాని రోషశో,కమ్ములు లేవు
తోడుపడఁగాదని నిల్చితా. భీష్మ.
3.77; ద్రోణ. 4.69.

4. పొదువు, క్రమ్ము.

వ. అట్టియెడ సంశప్త గణంబు
లన్నియు నార్పులు నింగిముట్ట నలు
దిక్కులం గిట్టి బెట్టిదంబులగు నస్త్ర
శస్త్ర పరంపరలు గురిసిన. కర్ణ.
1.176.

**కిణము** సం. వి. అ. పుం.

కఠిన వస్తు స్పర్శముచే హస్తాదులందు
కాచెడి కాయ.

వ. ... పేడితనంబు దాల్చి బాహుల

దీర్ఘత్వంబునకు గుణకిణంబులకు, గంచుకంబును శంఖ వలయంబులును మాటు సేసికొని విరాటు కడకుం జని. విరా. 1.87.

**కిణీభూతము** సం. విణ. (అ. ఆ. అ) కాయలుగలదిగా నైనది.

వ....కవలు దాని (ద్రౌపది) పల్లవ తామ్ర పాదతలంబు లాయుధాభ్యాస వశంబునం గిణీభూతంబులయిన తమ కర తలంబులంజేసి మెత్తన యొత్తు చుండిరి. ఆర. 3.298.

**కితవసుతుఁడు** సం. వి. అ. పుం. శకునిపుత్రుడు. ఉలూకుఁడు. చూ. ఉలూకుఁడు.

కం. ..మీ,వారిని మిమ్ము రేపుగ,దారూ పేర్పడఁగ జూచెదం గితవసుతా. ఉద్యో. 4.206.

**కితవుఁడు** సం. వి. అ. పుం. జూదరి.

వ. ... మత్పతి శైలూషండ కాఁడు కితవుండునుం గావున జూదరియాలికి గఱువతనం బెక్కుడియది. విరా. 2.153.

**కినియించు** దే. స. క్రి. (√ కనియు) కోపము తెప్పించు.

ఆ. నాదు బాహుబలమునకు మాఱు కొనఁజాలు, భుజబలంబు గలిగి పోక చిక్కఁ,బెనఁగి నన్నుఁ గొంత కిని యింప నోపెడు. చందమైన వినుము సరసిజాక్షి. విరా. 2.283; ద్రోణ. 1.310.

**కినియు** దే. స. క్రి., అ. క్రి. కోపించు.

చం. అనుడు విరాటుఁడుల్లమున నక్కటికంబ లయంగ నంగనం, గనుగొని కీచకుం గినియఁగాఁదగు సత్వము లేమిఁ జేసి. విరా. 2.144.

తే. అనిన ధృతరాష్ట్రుఁ డాపగాతనయు భక్తి ననునయించి రాధేయునిఁ గినిసి ప్రియము,తోపఁగా నిట్టులనియె. ఉద్యో. 1.255.

ఉ. అత్తఱి భీష్మముఖ్యులగు నచ్చటి వృద్ధజనంబులెల్ల నో,రెత్తక యూర కుండిరి, మహీశ్వరు చిత్తమెఱుంగఁ కున్కిఁ దా,నొత్తి కుమారులం గినియ నోపఁడ. ఉద్యో. 1.346.

**కినుక**
**కిన్క** } దే. వి. (√ కినియు)
కోపము, కనలు.

చం. కినుక మనంబునం గదిరి క్రీడి పితామహు విల్లు వ్రేల్మిడిం దునిమి. విరా. 5.176.

తే. అనిన విని కిన్కఁ జూపెను యలఁతి నగవు, చెలువు మొగమున కొాక క్రొత్త పొఱపొనర్పఁ, బుండరీ కాక్షుఁడగు పెల్లఁ బోయియప్పఁ, డిరుణ కమలాక్షుడగుచు మురాంత కుండు. ఉద్యో. 3.364.

**కినుపు** దే. వి. √ కినియు. కోపము.

కం. వినుమదుగులఁ బడియై,నను... నరులకుఁ బగ లో,గొని యపల కిను పడఁచి యదు,కన వలయు నిహమ్ముఁ

[illegible] ద్రోణ. 4 215

**కినువడు** దే. అ. క్రి. ([illegible]+పడు)
కోపపడు.
[illegible]. జన్నములు సేయునెడ బ్రాహ్మ[illegible] మధిపతి [illegible] జన్నియ విడిచె [illegible] [illegible] పొమ్ము మీ గృహ [illegible] 4.2.8.

**కిన్నరవిభుఁడు** సం. వి. ఉ. పుం.
[illegible]
[illegible] అప్పుడ [illegible] చక్ర[illegible] శ్రీ[illegible] కిన్నరవిభుండు [illegible] చని. ఉద్యో. 4 37.

**కిన్నరి** సం. వి. ఈ. స్త్రీ.
కిన్నర స్త్రీ.
[illegible] కిన్నరీ [illegible] అద్రి [illegible] 27

**కిన్నరుఁడు** సం. వి. అ. పుం.
కిన్నర [illegible]. [illegible]లో. [illegible] వాడు. [illegible] అను బ్రహ్మ [illegible]
[illegible] కిన్నర [illegible] గంధర్వ [illegible]
[illegible] పులస్త్యు[illegible] బ్రహ్మ [illegible] కిన్నర [illegible] ... ఆది. 2 67
[illegible], [illegible], కిన్నరులు [illegible], గంధర్వులు, గుహ్య,

కులు – వీరందఱు దేవతాజాతిలోఁ జేరినవారు–ఆకార భేదమును బట్టి గుణశీలములను బట్టి ఈ భేదము లేర్పడినవి. కాని విద్యాధరాది పదము లన్ని విచక్షణము లేకుండ వాడు టయుఁ గలదు. వీరికందఱకు అధిపతి కుబేరుఁడు.

గుటికాంజనాది విద్యలు నేర్చినవారు విద్యాధరులు. పూజింపఁబడువారు యక్షులు. గుఱ్ఱముముఖము గలిగి ఏవ గింపఁ దగినవారు కిన్నరులు, కిం పురుషులు గుర్తింప శక్యముగాని ఈ షద్భేదముతో నుందురు. సువాసన గలవారు గంధర్వులు. తఱచుగా కుత్సితము పలికెడి వారు గుహ్యకులు.

**కిమ్**
**కిము** సం. ప్ర.

ఏమి.

శ్లో. కిమస్థిమాలాం కిము కౌస్తుభం వా పరిష్క్రియాయాం బహుమన్యసే త్వమ్ కిం కాలకూటః కిము వా యశోదాస్తన్యం తవ స్వాదు వద ప్రభో మే. విరా. 1.11.

ఇది తిక్కనగారు భారత రచనకుఁ బూర్వము భగవంతుని గుఱించి చెప్పు కొన్న శ్లోకము.

త్వమ్ = నీవు; పరిష్క్రియాయామ్ = అలంకరణమునందు, అస్థిమాలాం = ఎముకలదండను(కపాలమాలను); బహుమన్యసే కిం = గౌరవింతువా ఏమి; వా = లేక; కౌస్తుభం = కౌస్తుభ మణిని; బహుమన్యసే కిము = గౌర

విందుజా ఏమి? తవ = నీకు; కాల కూటః = హాలాహలమను విషము; స్వాదు కిమ్ = మధురమా ఏమి? వా = లేక; యశోదా స్తన్యం = యశోదా దేవి చనుబాలు; స్వాదు కిము = మధురమా ఏమి? ప్రభో = ఈశ్వరా; మే = నాకు; వద = చెప్పుము.

నీవు శరీరమును అలంకరింపఁ దలఁచుకొన్నప్పుడు కపాలమాలికపై ఎక్కువ మోజు పడియెదవా? కౌస్తుభ మణిపై ఎక్కువ మోజు పడియెదవా? నీకు కాలకూటము ఎక్కువ తియ్యగా నుండునా? మీ తల్లి యశోదాదేవి చనుబాలు ఎక్కువ తియ్యగా నుండగా? ఈశ్వరా నాకు చెప్పుము ఇది హరిహర నాథుని స్తుతి.

**కిమ్మీర వైరి** = సం. వి. న్. పుం.

కిమ్మీరుఁడను రాక్షసుని జంపిన వాఁడు-భీముఁడు.

ఆ. కీచకాధముండు కిమ్మీర వైరిపైఁ గేలు సాచి. విరా. **2.333.**

**కిమ్మీరుఁడు** సం. వి. అ. పుం.

ఒక రాక్షసుఁడు. బకాసురుని తమ్ముఁడు కామ్యకవనమున ప్రవేశించి నపుడెదురై పైఁబడవచ్చిన ఈ కిమ్మీరుని భీముఁడు సంహరించెను. చూ. ఎపరము ఆర. 1.107 మొ. 1.2 3.

**కిరణము** సం. వి. అ. పుం.

మయూఖము, వెలుఁగు.

వ. ... తరణి కిరణానుకార ప్రాంగతంబులగు నారాచంబులు దవీయాంగంబుల నినుప. విరా. 5.148.

వ. ... వాహనంబుల పైఁపైఁబడి భూషణ కిరణంబులు మెఱయ సైనికులు నేలం గూలునప్పుడు. కర్ణ. 1.74.

**కిరాతము** సం. వి. అ. పుం.

ఒకానొక దేశము.

భారత యుద్ధారంభమున ఈ దేశ సైన్యముతో భగదత్తుఁడు సుయోధనుని గలసెను. అశ్వమేధాశ్వము వెంటఁ జను నర్జునుఁడీ దేశనృపతిని జయించెను. సభా. 1.40; ఉద్యో. 4.425; అశ్వ. 4.110.

**కిరాతుఁడు** సం. వి. అ. పుం.

నిషాదుఁడు, బోయ, నెమలిపింఛము ధరించి యడవి యందుఁ దిరిగెడి వాఁడు.

వ. ... కృత్రిమ కిరాతుండైన పశుపతి మెచ్చి జగత్సంహార సమయంబునం దాను ప్రయోగించునట్టి పాశుపత మహాస్త్రంబు నాకిచ్చె. ఉద్యో. 4.425.

**కిరీటము** సం. వి. అ. పుం.

మకుటము - రాజులు తలను దాల్చు భూషణ విశేషము.

మాలిని - కమలభవ కిరీటగ్రామ పద్మావలీ సంగమ సుభగ పదాబ్జా. విరా. 1.335.

**కిరీటి** సం. విన్. పుం.

అర్జునుఁడు. చూ. అర్జునుఁడు.

వ. అని వితర్కించుచుం గిరీటి యురియాడు చిత్తం బుత్తలం బుడిపి కొని. విరా. 1.161.

**కిల్బిషము** సం. వి. అ. న.

1. అపచారము, అపరాధము, ద్రోహము.

ఉ. [illegible] జవ [illegible] యింత [illegible], [illegible] కిల్బిషముల్ దల [illegible] జూచి [illegible] చేసిన [illegible]. ఉద్యో. 3.[illegible].

2. [illegible].

కం. [illegible] కిల్బిషంబులన్, [illegible] భూజనుల [illegible]. శాంతి. [illegible].23.

3. [illegible], [illegible].

కం. [illegible] కిల్బిషములు [illegible]. విరా. 4.[illegible]9.

4. [illegible].

తే. [illegible] మేలు [illegible]. శాంతి. 2.2[illegible].

తే. [illegible] కిల్బిషంబు, [illegible] ధర్మ, రతికి గంధర్వపతికి నిరంతరంబు, భక్తియుక్తిమైఁ బ్రణమిల్లి బ్రదుకు దాన. విరా. 3.39.

5. పాపము.

కం. దండార్హులైనవారల, దండింపక యున్నఁ జువ్వె ధాత్రీవిభు నా, ఖండల సన్నిభునైనఁ బ్రచండపు గిల్బిషము వొందు జగతీనాథా. శాంతి. 1.06.

వ. ... తొల్లి పరీక్షిత్తనయుండగు జనమేజయుండను మహారాజు దన కబుద్ధిపూర్వకబ్రహ్మహత్య వాటిల్లినం దత్కిల్బిషంబు వాపికొనియె. శాంతి. 3.344.

**కిశోరము** సం. వి. అ. పుం.

1. శిశువు.

కం. జనియించిన మాత్రన యమ్ముని పతి కిశోరమును వేదములు వొందెను. శాంతి. 6.244.

2. శాబకము (పిల్ల).

ఉ. చిత్తము ఉల్లసిల్ల నల సింహకిశోరము లొక్కమై మదోన్మత్త గజావళిం బొదువుమాడ్కి. ఉద్యో. 2.140.

**కిశోరుఁడు** సం. వి అ. పుం.

మగ శాబకము; పదునైదేండ్ల వయసు లోపు బాలుఁడు; చట్ట ప్రకారము మైనారిటీ తీరనివాఁడు

చం. ... భుజవిక్రమాధరిత సింహకిశోరులఁ బాండవేయులన్. ఆది. 5.150.

**కిష్కింధ** సం. వి. ఆ. స్త్రీ.

వానర రాజధాని; వాలి నివాస నగరము.

వ. ... అందఱుం గూడికొని వాలిని వాసంబైన కిష్కింధా నగరంబున కరిగిరి. ఆర. 6.370.

**కిష్కువు** సం. వి. ఉ. పుం. స్త్రీ.

జేన, మూర.

వ. ...దశ కిష్కు సహస్ర ప్రమాణ వృత్తాయతంబును ... గా నపూర్వ సభా భవనంబుఁ బదునాలుగు నెలలు నిర్మించి. సభా. 1,14.

**కిసలయము** సం. వి. అ. న.

పల్లవము, చిగురాకు.

సీ...కిసలయహస్త కేంగేల నేపారు గ్రొమ్మించను లేయెంద మిగులఁ బర్వ. విరా. 2.37.

## కీ

**కీచకారాతి** సం. వి. ఇ. పుం.

కీచకునకు విరోధి. కీచకుని సంహరించినవాఁడు-భీముఁడు.

తే. కీచకారాతిఁ దప్పక చూచి నగుచు నతనికట్లని చెప్పె ధర్మాత్మజుండు. విరా. 3.205.

**కీచకము** సం. వి. అ. పు..

ఒక దేశము. ఇది కీచకుని జన్మదేశమై యుండనోపు. పాండవులు ఏకచక్రపురమును చేరునపు డీదేశమును దాఁటి చనిరి. ఇది అడవిదేశము.

వ. ... పాండవులును ...చని విదర్భ మత్స్య త్రిగర్త కీచక విషయంబులు గడచి యేకచక్రంబను నగ్రహారంబు గని. ఆది. 6.233.

శ్లో॥ మత్స్యాం త్రిగర్తాన్ పాంచాలాన్ కీచకానాం తరేణ చ,రమణీయాన్వ నోద్దేశాన్ ప్రేక్షమాణాస్సరాంసిచ. సం. భార. ఆది. 156.2.

ఆంధ్రమున పాంచాల శబ్దము విడువఁబడినది. దీనిని బట్టి మత్స్యదేశము, దాని ప్రక్కన త్రిగర్తదేశము, దాని ప్రక్కన పాంచాలదేశము, దానికిఁ బిమ్మట కీచకదేశము, దాని యనంతరము ఏకచక్రపురము అని తెలియుచున్నది.

కీచకదేశ నివాసులకు కీచకులని పేరు.

**కీచకుఁడు** సం. వి. అ. పుం.

సింహబలుఁడు-సుదేష్ణకు తమ్ముఁడు, విరాటుని మఱఁది, దండనాథుఁడు.

వ. ... మత్స్యపతి మఱందియు దండనాథుఁడును కీచకాగ్రజుండును రూపాభిమానియు నానాభరణ ధరణ శీలుండును దుర్వ్విదగ్ధుండును బల గర్వ్వితుండును నగు సింహబలుండు తన యప్ప సుదేష్ణకు మ్రొక్కం జనువాఁడు. విరా. 2.22.

ద్రౌపదిపై వలపుగొని యామెను బరాభవించుట కారణముగా నితనిని భీముఁడు సంహరించెను. విరా.2.352

ఈతఁడు సుదేష్ణకు ఏకోదరుఁడుగాఁ గన్పింపఁడు. ఆమె జనకవంశము వారికి కీచక శబ్దము లేదు. కీచకునకు కేకయ శబ్దము లేదు. కీచకుఁడు సూతుఁడు, సూతవంశజుఁడు అని తెలియుచున్నది. "మ. నను నీ విప్పుడు సూతు మందిరమునన్మద్యంబు దెమ్మన్న" విరా. 2.158.

ఆ. సూతు శవముతోడ నేతెంచు
నెరవులు విరా. 3.27.
ఉ. సూతులు భీతులై ద్రుపదసూతి
సమేతముగాఁగ నగ్రజ, ప్రేతము
వైచి. విరా. 3.280.
వీరిది చిన్నరాజ్యమగుటచే రథచోదక
వృత్తి నవలంబించి సూతులని పిలువ
బడి యుండవచ్చును. లేదా వీరి
పూర్వుఁడొకఁడు సూతుఁడై యున్న
కతన వాని వంశమువారు సూతులని
పిలువఁబడి యుండవచ్చును.

బ్రాహ్మణ్యాం క్షత్రియా జ్ఞాతః-
క్షత్రియునివలన బ్రాహ్మణ స్త్రీకి
బుట్టినవాఁడు సూతుఁడని పిలువఁ
బడును. ప్రతిలోమ జాతులలోన అస
ద్విజుండనఁ బరఁగి క్షత్రియునకంటె
నించుక తక్కువయు వైశ్యునికంటె
నధికుఁడునై ప్రాతిలోమ్యంబున రాజ
సంబంధార్హుండగునట్టి సూతు వంశం
బున సూతవిషయాధీశుండును రాజ
కన్యా సముద్భూతుండును నగు కీచ
కుండనువాఁడు గలఁడు. వానికి మాళ
వియందు నూట యార్వురు కీచకులు
పుట్టిరందగ్రజుండు బలవంతుఁడై
యుండి కేకయ రాజపుత్రియగు తమ
తల్లి చెలియలి కూఁతురైన సుదేష్ణకుం
బరిచరింపుచు విరాట నగరంబున
నుండు. వాని తమ్ములు నూట యేవు
రును వానిన యనుసరించి యుండుదు
రని యిట్లు సూతవంశ ప్రకారంబని
వైశంపాయనుండు జనమేజయున
కెఱింగించె. సం. శో. ము. విరా.
2.163. **Foot Note.**

యాదవుఁడైన హృదికునికి దేవమీ
ఢుండు అను కొడుకు గలఁడు.
ఇతఁడు కృతవర్మకు జ్యేష్ఠభ్రాత.
ఇతనికి శూరుఁడను పేరు గలదు. ఈ
శూరునికి మారిషయను భార్యయందు
వసుదేవుండును దేవభాగుండును దేవ
శ్రవుండును స్సంజయుండును శ్యామ
కుండను గంకుండును నసీకుండును
వత్సకుండును వృకుండును ననువారు
పదుగురు గొడుకులును బృథయు
శ్రుతదేవయు శ్రుతకీర్తియు శ్రుతశ్రవ
సయు రాజాధిదేవియు నను కూఁతు
లేవురను బుట్టిరి. ఆంధ్రభాగవతము.
9.714.

ఈ అయిదుగురు కూఁతుండ్రకు
మాఱుపేర్లున్నవో శూరునకు ఇంకను
కూఁతులు గలరో వివరము తెలియ
కున్నది. ఏలయన భాగవతమునందు
జెప్పఁబడిన యీ పేర్లకును భారతము
నందలి పేర్లకును భేదము కనఁబడు
చున్నది. ఇందు పెద్దదియగు పృథ
కుంతిభోజునకు దత్త ఈయఁబడి
కుంతి యను పేరుతో పాండురాజు
నకు భార్యయై ధర్మజ భీమార్జునులకు
తల్లి యాయెను. ఒకతె సాత్వతి యను
పేరుతో చేదిరాజునకు భార్యయై శిశు
పాలుని తల్లి యాయెను. ఒక్కతె
కేకయరాజునకు భార్యయై సుదేష్ణకు
తల్లి యాయెను. ఒక్కతె మాళవి
యను పేరుతో కీచకదేశపు రాజు
కీచకునకు భార్యయై నూటయార్వురు
కీచకులను గనెను. మఱి యొకతె

చివరిది రాజాధిదేవి యను పేరుతోడనే అవంతిదేశపు రాజును వివాహమై విందానువిందులను కొడుకులను మిత్రవింద యను కూతుఁ గనెను. ఆ మిత్రవిందను శ్రీకృష్ణుఁడు స్వయం వరమున వరించి భార్యగాఁ గైకొనెను.

**కీటకము** సం. వి. అ. పుం.
క్రిమి, పురుగు.
వ. ... అక్కీటకంబు నాలోకించిన నది యదృష్టపూర్వ వికృతాకారంబై యుండె. కర్ణ. 2.89.

**కీటకుఁడు** సం. వి. అ. పుం.
క్రోధవశ గణాంశ సంభూతుఁడు. ఆది. 3.80.

**కీటజము** సం. అ. వి. న.
క్రిమికోశోద్భవము, పట్టు, కౌశేయము
వ. ... సౌవర్ణకీటజ పట్టజాండజ శయ్యలను. సభా. 2.113.

**కీటఁడగు** దే. అ. క్రి. గీటడఁగు.
**చేచ్చే.**
లయవిభాతి .. కాల్బలము నెరవు లునుఁ గీటడఁగ,శరగురుఁడుఁ గర్ణుఁ డును గురుసుతుఁడు మద్రేశ్వరుఁడు గృపుఁడుం బరవఁ బరఁగి దివిజుల్ వాగడ,ధరఁబడి ముకుంద మన నర తనయుఁడొప్పెన్. శ్రీ. 2.73.
సీ. ... అట్టి కర్ణుండు మదాంధ సింధు రము బ,లోద్ధత ద్విరద మహోగ్ర విక్ర,మమునఁ గీటడఁగిన మాడ్కి నర్జును బలు గడిమిచేఁ దెగటార్పఁ బడియె. శ్రీ. 2.86.
ఇది గీటడఁగు శబ్దమై యుండవోవు. ఆనందవారి ప్రతి యందును సం.ము. ప్రతి యందును మొదటి యుదాహర ణమునందును సం.ము. ప్రతియందలి రెండవ యుదాహరణము నందును గల యర్ధానుస్వారమును బట్టి యీ పదమిచ్చట నిచ్చినది. తి. న.ప్ర. కోశము ఈ రెండు తావుల 'గీటడఁగు' నిచ్చెను. 'గీటడఁగు'నకే ప్రయోగ బాహుళ్య మన్ని ప్రతులయందుఁ గానవచ్చుచున్నది. శ. ర., సూ. ఆ. ని. కీటడఁగు ఈయలేదు.

**కీటము** సం. వి. అ. పుం.
క్రిమి, పురుగు.
వ. ... ఇంద్రుం డమ్మునీంద్రునకు నన్నుఁ దేటపఱచి యతనిం గోపింపఁ జేయువాఁడై కీటకమువు వాల్చి యట్లు సేసె. కర్ణ. 2.89.
తే. కర్ణు నుత్సంగమున మస్తరంబుఁ జేర్చి,గురుఁడు నిద్రింప వికృతాతి ఘోర రూప, మశకమువియెడు నొక కీట మద్దివేంద్ర తనయు క్రిఁదొడఁ దొలిచె సత్వంము గాఁగ. శాంతి. 1.21.

**కీడాడు** దే. స. క్రి.
(కీడు + ఆడు).
నిందించు, దూఱు, గర్హించు.
మ. ... నను దోర్లీలా నసుగ్రుండవై యనిలో నిల్వఁగ లేని నీవిటులు కీడా డంగ నర్హుండవే. కర్ణ. 3.86., ఉద్యో. 3.195.
శ్లో॥ స భీమసేనోఽర్హతి గర్హణా- మే న త్వం చెత్వం రక్ష్యసే యన్ను హృద్భిః. సం. భార. కర్ణ. 71.7.
సీ. బావ యొప్పందను పలుకుల

నేమగ వాతని నొవుకఁ గీడాడనేల,
కుపమ్మష్టుఁడగు బాహ్లికుని దూఱ
నేటికి భీష్మునిపైఁ బ్రయిపెట్టఁగనె,
యిట్టి క్రూరుల యింటికిచ్చిన మన
వారి నందుఁగాక. ఉద్యో. 3.195.,
ఆ. గురుని గీ,డాడుటయు వధించు
టగుటఁజేసి. కర్ణ. 3.100.

**కీడు** దే. వి. బహు. కీడులు. కీళులు,
కీళ్ళు, కీళ్ళులు.

1. నాశము, చేటు, హాని.

వ. ... రాజులంగొలిచి యెమ్మెయి
నయినను బ్రదుకు జనంబులు గీడు
నం బొందకుండునట్టి సాధారణ నీతి
సంక్షేప రూపంబున నెఱింగించెద...
విరా. 1.120.

ఉత్సాహ. హరిచేత రక్షితయైన
పాంచాలికగునయ్యు యిమ్మెయి
నత్యంత నీచ,పరిభవ దుఃఖంబు
పాలొనేత మీఁదు పరికింపకున్నఁ
గీర్వాణిక్కకున్నె. స్త్రీ. 2.58.

కం. మునుసహితుఁడైన మునులం,గను
గొని యమ్మునుల గరము గారవమున
ని,ట్లనుఁ బ్రళయంబు కీడునఁ జన
కుండఁగ మీకు రక్ష సరిపితిఁ గదు
ఐన్. అర. 4.231.

2 అపకారము, చెడుగు, సెబ్బర.

పం. ... గతాగతఁపు భ్రమణం
బులు కీళ్ళుగాక మేలులే. శాంతి.
5.232.

మ. గురు భీష్మాదులు సూచుచుండ
సభ, మీకుం గీడు నాఁడట్లుమ,ప్క
రుఁడై చేసిరి. ఉద్యో. 3.36.

సీ. పూజా నమస్కారములకుఁ బాత్ర
ములు బ్రా,హ్మణులు వారలకుఁ గీడా
చరించి వాసవుండును జెడు. అను.
5.336.

కం. కీడొనరించినవారికిఁ గీడగుటరు
దయ్య. భీష్మ. 1.68.

3. దోషము.

తే. క్షత్త్రధర్మంబు కీడునఁ గటకటా
మ,హాత్మ నీయట్టి వాని కిట్లధిక పీడ
సేయవలసె. ద్రోణ. 4.272.

తే. కాలముల కీడుకతమునఁ గలఁగఁ
బడిన,వేదముల నీవునాఁడును విమల
బుద్ధి,నంచిత వ్యాసమొందించి యఖిల
దివిజ,ముని గణముల కొనర్తు
సమ్మోదమనఘ. శాంతి. 6.527.

4. పాపము, దురితము.

తే. అడవి గోవులకై కాల్చుటద్వార
మునఁ బశువుఁ జంపుట దాన మపాత్ర
భూతుఁడగుచెఱుంగక యిచ్చుట దగ
నిబంటు బ్రోవకుండుట గీడులుగావు
వత్స. శాంతి. 1.302. చూ. 301,
303.

కం. భూపాలక విను పంచ మ,హా
పాతకకరులుఁ బతితు లక్కీడులు
ప్రా,ణాపాయాంత ప్రతికృతిఁబాపుదు
రత్యధికపుణ్య పరతను దాయున్.
శాంతి. 3.436.

కం. అది పాపము దానికి నా,మది
నెప్పుడు వగతు విమల మానస
యక్కీ,డు దొలంగునట్లుగా స,త్పధార్మ
దానములుసేయు బాత్పర్యమునన్.
ఆశ్ర. 1.153.

5. అకార్యము, దుష్కృత్యము.

వ. అనియప్పుడజ్జనంబుల మనంబుల లేకున్నను దన కీడ్వగ్గడించి యరణ్యాగమనానుజ్ఞకై యుండనకుం బ్రార్థించి యవ్విభుండు (ధృతరాష్ట్రుఁడు) వెండియు. ఆశ్ర. 1.90.

6. దుఃఖము.

తే. మున్నకినియున్న వగ చిత్తమున జనింప, దరయఁ గీడు పరిగ్రహమది సమగ్ర, మైనతఁడు పౌత్రినూలి ప్రవ్వట్ల తాన,తనకు బంధంబు గావించుకొను లతాంగి అను. 5.230.

7. అశుభము.

కం. విముఖుండగుటయుఁ గీళులు, దమయంతన చెందు జనులఁ దా వారల కున్, సుముఖుండగుటయు శుభములు, సమకూరును శివుని యట్ల చరితము లెల్లన్. శాంతి. 5.596.

కం. తనకు మహిత ప్రసాదం, బొనరకయున్నేనిఁ గీళ్ళు లొలయునది దృఢ,త్వనిరూఢమైనఁ జేకుఱు, ననం తపదసిద్ధి దానికనువెఱఁగింతున్. శాంతి. 5.154 చూ. 153.

విశే.

1. దుష్టము. చెడ్డది. నికృష్టము.

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునందొకనాఁడుఁ గీడు పల్కొక్కఁడు లేదు నీ కొడుకులొందొరు మీఱి నికృష్ట వాక్యముల్. పెక్కులు పెక్కుభంగులను బ్రేలుచు నుండఁగ నీవు దానికిన్, బ్రుక్కక వించు నుండెదు. ఉద్యో. 2.63.

వ. (యముఁడు ధర్మరాజుతో) రాజునకు నవశ్యంబును నరకంబు సూచుట గలదు గావున నత్తెఱంగునకయి యేనును వాసవుండును నిన్నుం గడు గీడగు నచ్చోట నొనిపితిమి. స్వర్గ. 49.

వ. ... ఇతండును గీడు తెరువు వాఁడు గాఁడు. విరా. 5.278.

2. హానికరము, అనర్థకము.

(భీష్ముఁడు అర్జునునితో అన్న మాట)

ఉ. ... శౌరియు నీవు గూడిన నసాధ్యము లెవ్వియు లేవు దర్పదుర్వారుఁడవైన నీవలని వైరము గీడని చెప్పఁ జెప్ప నీ,కౌరవ రాజు మానఁడు దెగం జెడుఁగాకిటమీఁద భీముచేన్. భీష్మ. 3.432.

3. అధమము, తక్కువది.

సీ. ... సత్త్రప్రసు నలఘు ధర్మంబు నేమియు బోలదీ యశ్వమేధ మనఁగ.

గీ. ... నీవేమిట నిమ్మహాధ్వ,రంబుఁ గీడంటి చెప్పుము ప్రస్ఫుటముగ. అశ్వ. 4.218.

**కీడుచేయు** దే. స. క్రి.

విడుచు, త్యజించు.

సీ. ... ఆత్మీయ చేతఃప్రవర్తన మరయఁడు దాన బాల్యమునఁ దలఁచు. ఆ. తలఁపు గీడుచేసి యెలప్రాయమున నొండు,తలఁపునందు బట్టుకొలుపుఁ బ్రీతి,ముదిమి వచ్చినతఱి నదియును విడిచి యన్యంబులైన నేర్పులాచరించు. సౌప్తి. 1.45.

**కీడుతెరువు వాఁడు** దే. వి.

చెడు ప్రవర్తనము గలవాఁడు. చెడు మార్గమున నడచువాఁడు.

వ....విరాటుండు భయభక్తి యుక్తంబుగా వేఁడికొనియెం బాండవాగ్ర

జుండు నగుచు నాకు నలుక యెక్క-
డిది యితండును వీఁడు దెచ్చి చెప్పె వాఁడు
గాఁడిదియొక కీడుప్రొద్దుననయ్యె.
విరా. 5.278.

**కీడుపఱుచు, కీడువఱచు, కీడ్పఱుచు, కీడ్వఱచు.**
దే. స. క్రి.
అణఁచు, అణఁగద్రొక్కు.
వ. ... అద్దేవయాని గద్గద వచనయై యధర్మంబున ధర్మంబు గీడ్పఱిచి యిమ్మహీశుండాసురంబున నాసురి యుండ నసక్తుండై పుత్రత్రయంబు వడసి నాకవమానంబు సేసెననిన విని శుక్రుండు యయాతి కలిఁగె. ఆది. 3.187.
కం. శరనిధి నినాద నిభమగు,పుణ్య ఘోషముఁ గీడుపఱిచి పొలుపగుఁ గరమ,ప్పురి బ్రహ్మపురి మహీసుర, వర వేదాధ్యయన రవ మవారితమగుచున్. ఆది. 8.75.
(సం.ము. పారము. కీడ్పరంచి. కీడ్పరించి అని ఆ. ము. పా.)
సీ. .. ధర్మంబు గీడుపఱిచి, పరఁగి యధర్మంబు వెరిఁగినట్లున్నది. భీష్మ. 1.60.
2. తక్కువ పఱచు, తెగడు.
ఆ. ఇక్కరంబు నెయ్యమెక్కింప నేరంగఁ దగిలి సంతతంబుఁ దలఁచు నట్టి,భంగి మెఱయఁ గీడువఱుపంగఁ గొనియాడ,వలఁతి నీఱుసేయ వలనె దీని. స్త్రీ. 2.134.
తే. బాలభాను బింబంబు గీడ్పఱచు నట్టి దీప్తి మండలి దోఁచె నద్దేవ పతియు,మునిపతియుఁ జూచుచుండ గ్రక్కున విమాన,మవతరించి యాసన్నయై యతివ యొప్పె. శాంతి. 5.6.
3. అసత్యమొనరించు, ఖండించు.
వ. ... పాంచాల విభుండు ..అతని మాట గీడ్పఱచి సపరివారంబుగా నద్దశార్ణపతికి విందుపెట్టి కట్నంబులిచ్చి యతని యనునయాలాపంబులు గైకొని యనిచిపుచ్చిన. ఉద్యో. 4.391.
4. మఱుఁగు పఱచు, కప్పిపుచ్చు.
కం. ఉభయ బల దీప్త కేతు,ప్రభలం గీడ్పఱచి కురు ధరావల్లభ సైన్య,క్షయంకరమై శక్ర,ప్రభువు కపి ధ్వజము వెలిఁగె బ్రకట స్ఫురణన్. భీష్మ. 1.132.
మ. ... పక్షతి వితాన స్ఫార దీప్తి ప్రజం,బినరశ్మి ప్రకరంబుఁ గీడ్పఱుపఁ బక్షీంద్రుండు చంచద్గతిఁ, జనియెన్. అను. 1.229.
5. తొంగఁదీయు.
తే. అట్లు వచ్చు నాగదఁ గని యచటి యోధు,లలికి తమ తమ మీఁదన యడరుననియుఁ, దలఁచి యొదిఁగిరి రారాజుఁ దలపరైరి,ప్రాణభయమెట్టి వారిఁ గీడ్పఱుపకున్నె. భీష్మ. 3.58.
6. కష్టముల పాలుసేయు.
(అర్జునుఁడు శ్రీకృష్ణునితో)
ఉ. .. సుజనవత్సల నీవిటులంట వారు మ,మ్మీరసమెత్తి కీడ్పఱచి యింతలు సేసినదాన నీమదిం,గూరిన నొవ్వు సొంపునను గోపము పెంపునఁ గాదె యారయన్. ఉద్యో. 3.74.

**కీడుపాటు, కీడ్పాటు** దే. వి.

1. కష్టము, శ్రమము.

చం. ఇది కడు ముద్దరాలు పను లేమియుఁ జేయఁగనేరదెంతయున్, మృదువౌక కీడుపాటునకు మేకొనఁ జాలదు. విరా. 1.103.

2. దైన్యము.

సీ. ... ఎలుఁగు గద్గదికఁ దొట్రిల నేడ్చు విడుమని ప్రార్థించు మాటఁ గీడ్పాటు దోఁప. విరా. 4.80.

3. పరాభవము, అవమానము.

శా. గంగానందనుఁడాదిగాఁగఁ గురు సంఘంబెల్ల సంగ్రామ ధాత్రిం గూలెం బతి యొక్కరుండుఁ బటు కౌంతేయ ప్రతాపంబు పేర్మిం గీడ్పాటునకోర్చి పాఱె విధి నా మేఁ బ్రాణముల్, నిల్చె. శల్య. 2.21.

3. తక్కువతనము, హైన్యము.

కం. మేలొనరింపఁగ దొరకొను, మేలిమి గల చాయ కీడు మెయికొని చేయున్, లోఁచ్చు రహిత చాయకుఁ, జాలం గీడ్పాటు వొలయు చందము వచ్చున్. శాంతి. 5.415.

**కీడు ప్రొద్దు** వి.

చెడ్డకాలము (లేచిన వేళావిశేషము).

వ. ... పాండవాగ్రజుండు నగుచు నాకు సఖుఁ డెక్కడిది యితండును గీడుతెరువు వాఁడు గాఁడిదియొక్క కీడుప్రొద్దున నయ్యెంగాని యని తాను రాజుదెసం బ్రసన్నుండగుట తెలియు నట్లుగా నుత్తరుతోడం బలికిన. విరా. 5.278.

ఇది సం. ము. పారము. ఆనందవాశి పాఠము ప్రొద్దుకీడు. అప్పుడు 'కాల దోషము' అని అర్థము.

**కీడుమేలాడు** దే. అ. క్రి.

మంచిచెడ్డలు పలుకు.

వ. ... విప్పచ్చుండు నెఱయం బ్రియంబందని డెందంబుతో గీడు మేలాడక యూరకుండె.... శల్య. 2.310.

**కీడ్వడు**
**కీడ్వడు** } దే. అ. క్రి.

1. అఱఁగిమఱఁగి మెలఁగు, లొంగు.

చం. కినుకకుఁ జాలకెంతయును గీడ్వడి నా పడుపాటులెల్ల వమ్మునఁ గలయంగ నిట్టులౌక మూర్ఖునిచే దుదిఁ బోయి కోలుపోయెనె యభిమానము. విరా. 2.186.

2. మఱుఁగువడు, దాఁగు.

ఉ. బాహుల చాయయున్ గమన భంగియు సజ్జనసల్ల దీన సందేహము లేదితండు తన తేజము డాఁపఁగ మత్స్యభూమి భృద్గేహము నందుఁ జేడె యనఁ గీడ్వడియుండెనొ. విరా. 4.76.

3. చేటునొందు, హానిపొందు.

ద. బలవంతుల బలములు నగ్గలమగు బలమెదురఁ గలుగఁగాఁ గీడ్వడునే, కొలఁదుల వారికిఁ గర్వము, నిలుచునె నయమార్గ వృత్తి నిలిచిన భంగిన్. ఉద్యో. 3.303.

4. దైన్యమునొందు.

సీ. కృష్ణుఁ దోడుగఁగొని కీడ్వడి వీరలు వచ్చినఁ జెప్పితి వధ విధంబు. భీష్మ. 3.397.

చం. ... మదికిష్టమైన యది గోరుము
గోవునకంచుఁ జేరె త,క్కొన ధరణీసు
పర్వునకుఁ గీర్పడి యెమ్మెయి వేఁడి
కొన్న నేఁ,గొన భవదీయ రాజ్యముసు
గుత్సితవృత్తికి వెమ్మకొందునే.
తే. అనియెఁగాని నామాట గైకొనఁడు.
అను. 2.429., 430.

5. నశించు.

సీ. (శ్రీదేవి గోవులతో) ఏపు బాసిన
సర్వ దానవకులము గీర్పడియెఁ
బొందిన సురల్ ప్రభుత నొందిరి.
అను. 3.114.

6. వమ్మగు – పొల్లపోవు, నిరర్థక
మగు.

ఉ. ఆదితిఁ బెక్కు మాబలవి
యస్నియు వమ్మయిపోయె నస్త్ర సం,
తాడనశక్తి గీర్పడియె. అర. 4.358

7. తక్కువపడు, ఓడిపోవు.

కం. గెలుపునెడ నేయునెడ వడిఁ,
బలుచునెడఁ బెనఁగునెడ నహార బలం
బుల్, మెలయునెడ భీమునకు నెం,
దొఱుఁ గీర్పడఁ దొడఁగిరుద్ధతులు
రాజసుతుల్. ఆది. 5.164.

**కీర్పరించు** దే. స. క్రి.

అణఁచు, అణఁగఁద్రొక్కు.

చూ. కీడుపఱుచు. 1 వ అర్థము. 2వ
ఉదా.

**కీడ్పెర** దే. వి.

కలయిక, మేళనము, చేరిక

తే. ... జోదుల యందపొదుల దీప్త
లను లేఁతనవ్వుల దీధితులను హారి
రశ్మలఁ గీడ్పెర నగుచు వెలుఁగ.
(సం. ము. పాఠము) శల్య. 1.104.

**కీడ్పెరయు** దే. అ. క్రి.

మిళితమగు, ఏకమగు, చేరు.

వ. ... చతురంగంబుల యవయవం
బులుఁ జామరచ్ఛత్త్రి కేతు శకలం
బులుఁ గోదండ గదాదండాది హేతి
ఖండంబులుం గీడ్పెరసి పాఱు నెత్తురు
టేఱులఁ దెట్టువలు గట్టి. (సం. ము.
పాఠము) ద్రోణ. 4.291.

(బెరసి అని ఆనందముద్రణము. కీడ్పె
రసి–అందు పాఠాంతరము. కీడ్పెరసి
పాఠాం. సం. ము. లేదు).

**కీనాశుఁడు** సం. వి. అ. పుం.

1. యముఁడు.

కం. మృతులైనవారలు నిర్వ్యాకృతులై
యుండుదురు వారిఁ గీనాశభటుల్ ప్రభతి
గొనిచనుట యా పితృపతి శాసించు
టవి యెట్టి భంగులు దేవా. అను.
5.165.

2. రాక్షసుఁడు.

కం. ఏను బకాసురు ననుజుఁడ,గీనా
శుఁడ మానవులకు గీమ్మీరుఁడనం,గా
నెగడుదు నీకామ్యక,కాననమున సకల
సత్త్వ ఖాదన బుద్ధిన్. అర. 1.412.

**కీరము** సం. వి. అ. పుం.

చిలుక.

ఉ. ... మహాతరువుల్ ఫలవృద్ధి
నొంది యి,క్కాన ననేకముల్ గలు
గఁగా నిటులేటికి నెందు నిల్వ నో,
మానితకీరమా యనియె మానునవంగి
కి చూప మొప్పఁగన్. అను. 1.16

**కీర్తన** సం. వి. ఆ. స్త్రీ.

పొగడ్త.

కం. పదపడి పాండవ యోధు,ల్వారి
వినఁ బెనుఁ దుంగమదుపులో గజపతి
యు,న్మదవృత్తిఁ గేలిసేయుచు వ,గిది
నారఁడు వోలె సురలు గీర్తన సేయన్.
కర్ణ. 2.340.
చం. అతులిత రత్న కాంచన గవాశ్వ
విభూషణ వస్త్ర కన్యకా,క్షితి ముఖ
వస్తుదానములు గీర్తనకెక్కఁగ నవ్వి
భుండు సుప్రవృత్తుఁడయి చేసె. ఆశ్వ.
1.135; మహా. 9.

**కీర్తనము** సం. వి. అ. న.
1. స్తుతి; పొగడ్త; స్తోత్రము.
కం. ఇమ్మెయి నతఁడును దివ్యా,స్త్ర
మ్ములు నాకుఁ జేయ రయమునఁ
బ్రతిహ,తమ్మొనరించితి దివిజ గ,ణ
మ్మంబరవీథిఁ గీర్తనమ్మొనరించెన్.
ఉద్యో. 4.339.
కం. జనములు దుస్స్వప్నంబులు,గని
గోకీర్తనము సేయఁగా దద్దురితం,బున
బొరయదు. ... అను. 3.33.
2. కీర్తి; ప్రసిద్ధి.
వ. .... సత్యవతివలన నమ్మహర్షి
కీర్తనంబు విని భీష్ముండు కరకమ
లంబులు మొగిచి వ్యాసభట్టారకుఁ
డున్న దిక్కునకు మ్రొక్కె. ఆది.
4.238.
ఆ. ధరణి నొప్పుచున్న దమయంతి
స్వయంవరము చూచువేడ్క వచ్చి
యున్నవారమిప్పు డమ్ము వారి
సాక్షికి నెఱిం,గింపు నామధేయ కీర్త
నముల. అర. 2.34.

**కీర్తనీయము** సం. విణ. (అ. ఆ. అ.)
కీర్తింపఁదగినది.
వ. ... అయ్యవసరంబున మనము
సమయభంగంబు సెప్పి వారలం
గ్రమ్మఱం బండ్రెండు వత్సరంబులు
వనవాసంబు సలుపం బుత్తమమైన
నప్రతిహతంబుగాఁ జతురంత భూ
చక్రం బాక్రమించి కీర్తనీయులమై
వర్ధిల్లుదము. విరా. 3.117.
సీ. ... దుష్యంత భరతులొందిన
కీర్తనీయోన్నతి నొందుము. స్వర్గ. 45;
శాంతి. 5.438.

**కీర్తి** సం. వి. ఇ. స్త్రీ.
1. ఖ్యాతి.
సీ. ... కొమ్మనదండనాథుండు
మధుర కీర్తి, విస్తరస్ఫురుఁడు. విరా.
1.10; 87.
1. పొగడిక.
ఉ. ... వారికొక యాపద పుట్టక
యుండఁ గాచుటొ,ప్పై ధరఁ గీర్తి
కెక్కఁడె యపాయము సేసిన నింద
పుట్టదే. విరా. 2.95.
క. దశమునకు భరతుఁడయను స్త్రీయందుఁ
బుట్టిన యేఁబండ్రు గూఁతులతో
నొక్కటె. ఆది. 3.81.

**కీర్తించు** సం. స. క్రి.
స్తుతించు, పొగడు.
కం. ఉచితగతిఁ జేరి వందె,ప్రచ
యము గీర్తింపఁ ఉద్యో. 4.123.

**కీర్తికెక్కు** అ. క్రి. పొగడ్త పొందు.
ఉ. ... వారికొక యాపద పుట్టక
యుండఁ గాచుటొ,ప్పై ధరఁ గీర్తి
కెక్కఁడె యపాయము సేసిన నింద
పుట్టదే. విరా. 2.95.

**కీర్తితము** సం. విణ. (అ. ఆ. అ.)

1. పొగడఁబడినది, స్తుతింపఁబడినది.
మ. ఒకవిధ్వంసి ... నాగాయుత సామ్యా కీర్తిత బలోదగ్రుం బ్రతివ్యూహ దా,హకు భీముం గొనివచ్చు ధర్మజుఁడు. ఉద్యో. 2.172; శల్య. 1.42.

2. చెప్పఁబడినది. కథితము.
ఆ. కీర్తనీయుఁడైన కేశవు దివ్యనా, మంబులివి భవద్ధితంబు గోరి, తర తరంబ కీర్తితంబులయ్యె నశేష, భంగి వేయుఁ గురునృపాల వర్య. అను. 5.325.
చం. .... ఆ కృతాను నతిసక్త మన స్థితిఁ గొల్చి దోషని,ష్కృతి దగఁ గాంతురట్లగుటఁ .. గీర్తితమయ్యెఁ దచాఖ్య వానికిన్. అర. 5.157.

**కీర్త్యము** సం. వి. అ. న.
కీర్తనీయము.
కం. ... గంగా గుణసం,తానంబు శతానంద ము,ఖానిమిష ప్రవర కీర్త్య మనఘచరిత్రా. అను. 2.121., ఆశ్ర. 1.13.

**కీల** సం. వి. ఆ. స్త్రీ.
మంట, అగ్ని జ్వాల
కం. భయమేటికి వినుఁడు ధనం, జయునిం గేశవుని నాదు శరకీలా సం,చయములు నేర్చెదఁ జేర్చెద. ద్రోణ. 3.193.
సీ. అమరు పుష్పవేష్టనము పేరు శివునకు ..., తత్కోప దృక్కీల ధర్మ విద్ధపు,జాతుల నెల్లను సమయఁ జేయుఁ. అను. 5.388.

**కిలారము** దే. వి.
కిలారము, పశువుల మంద.
వ. ... దేవా ద్వైతవనంబునందరి కిలారంబుననుండి వీఁడె యొక్క గోపకుండువచ్చెననిన నతండును వాని కథిముఖుండై పసుల సేమ మేమి యని యడుగుటయు. అర. 5.359.

**కిలారి** దే. వి. (కిలారము + ఇ)
గొల్లవాఁడు, పసుల కాపరి.
కం. కిలారితనమునకు నేఁ, జాలుదు నని కొలిచి మత్స్య జనపాలు కడన్, మేలగు నడవడిఁ దంత్రీ,పాలుండను పేరితోడఁ బరఁగుదు నధిపా. విరా. 1.100.

**కిలారితనము** దే. వి.
పసుల కాపరితనము. చూ. కిలారి.

**కీలాలము** సం. వి. అ. న.
నెత్తురు.
వ. ... కీలాల జలంబులపయిం దేలుచు నవ్వినట్లున్న శిరంబుల వలన. విరా. 3.236.

**కీలించు** దే. స. క్రి. (√ కీలు)
1. అగించు, చేర్చు.
సీ. పెనకువఁ దన్నిస్తిన తనువులొండొంటితోఁ గీలించి నిద్రించి మేలుకాంచి. విరా. 2.238; విరా. 2.292.
2. కట్టు, బంధించు.
సీ. .. కుసుమమాలిక వెఱగ్రుచ్చి వ్రేలఁ గీలింప నియమించి. విరా. 5.386.
3. పట్టుకొను.

వ. అని బహుప్రకారంబులం బల వించి యా సూతనందను చేసేతం గీలించి. భీష్మ. 1.57.

4. నాటించు, చొనుపు.

సీ. ... వివింశతి ధనువుఁ దునిమి, వెడఁద యమ్మునవేసి వెండియు మూఁడు వాలిక యమ్ములొడలఁ గీలించి. భీష్మ. 1.272.

కం. .. కృష్ణననుజునకు మార్కొని తీవ్రాంబకములు పదియింట నలంబు సుఁడు దదంగకంబులం గీలించె. భీష్మ. 2.226; ఆర. 7.130; ద్రోణ. 3.82.

**కీలితము** సం. విణ. (అ. ఆ. అ.)

నాటఁబడినది; గ్రువ్వఁబడినది.

సీ. గర్వంబు మెఱయ శిఖండి యశ్వత్థామ నెదిరిన నాతండు మదమెలర్ప, నారాచమురమున నాటింప నొచ్చియు, ద్రుపదనందనుఁడతి క్రూరశరము, దద్వక్షమునఁ గీలితము సేసె. భీష్మ. 1.259; శాంతి. 2.100.

చం. పటుగతి నా శినిప్రవరు బాహువు దోమర కీలితంబు సేయుటయును. ద్రోణ. 4.38.

2. కట్టఁబడినది, బద్ధము.

అ. ... మంత్ర శిలౌషధంబులు, మేలుసేఁత కాలకీలితంబు. శాంతి. 1.185.

**కీలు** దే. వి.

1. మర.

వ. గాంగేయుండు ... పయింబడిన వీరులం గీలెలిన జంత్రంబులుం బోలె నేలం గూలనేయుచు. భీష్మ. 2.137; ద్రోణ. 1.71.

**కీలుకాఁడు** దే. వి. (√ కీలు)

మర త్రిప్పువాఁడు.

సీ. .. కీలుకాఁడెదలింపఁ గదసిన బొమ్మల క్రైవడిఁ బటు తురంగ వ్రజంబు. గీ. వికటముగఁ ద్రెళ్ళె. ద్రోణ. 3.62.

**కీలుకొను, కీల్కొను** దే. అ. క్రి. (కీలు + కొను)

1. తగులుకొను, చిక్కుకొను, అంటి యుండు.

కం. తోలు దిగవిడిచి నాగము, లీలఁ బొలుచుమాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ, గీలుకొనక వెలుఁగు ని,రా లంబన బోధఘనుఁడు. శాంతి. 4.358.

2. నాటుకొను, గ్రుచ్చుకొను.

తే. శోకవారిధి పారంబు గానఁ బొంద,నేలవచ్చుఁ జిత్తంబునఁ గీలు కొని య,సహ్యమై కర్ణ మరణోప జనితమైన, పరిభవంబను శల్యమాతు రతఁ జేయ. కర్ణ. 1.27.

3. నెలకొను, పాదుకొను.

కం. మనమున ధర్మము నర్థం,బును గామముఁ గీలుకొనక పొరపొచ్చె ములై, చని సుఖ దుఃఖముల మద, మును దైన్యముఁ బొందకునికి మోక్ష కర మగున్. శాంతి. 3.466.

4. కలుగు, ఒదవు.

తే. ఇట్టుపనియాడు చిత్తంబు నెట్ట కేని,నాథు చెప్పిన ధర్మంబునకుఁ జొరంగ, నూఁబపోల్ప నియమమునఁ

గీలుకొన్న, లజ్జవేఁగునఁ బోలె వ్రాలంగ మోము. అను. 1.73.
5. పట్టుకొని తగిలియుండుట:
ఉ. లీల యెలర్పఁగా నబల లేఁజిగురాకును బోలె నొప్పు కెం,గేలు కదంబశాఖ తుదిఁ గీల్కొనఁజేసి. ఆర. 6.148.

**కీలుకొలుపు, కీలుకొల్పు** దే. స. క్రి. (√ కీలుకొను).
చేర్చు, కూర్చు, పట్టుకొను.
ఆ. .. అమ్మార్గ పలుకులు, వినఁగఁ గోరుఁ గేలు దనరు కేలఁ గీలుకొలుపఁ దలఁచుఁ గీచకాధముండు. విరా. 2.45.
ఆ. అన్నరేంద్రు పాజి యల్లన తన కరాబ్జమునఁ గీలుకొల్పి ... యమ్మరాంతకుండు. శల్య. 2.361.
2. నాటు, చొనుపు.
కం. వానికిఁ జలమెడలక నీ,సూనుండా పవనసూను సూనుని మేనం, బాసెగ్ర శరములిరువది యేను వెసం గీలుకొలిపె నిశితపుంఖాశా. భీష్మ. 3.114.

**కీలెడపిన జంత్రము** దే. వి.
మరబిగింపు ఊడఁదీసిన యంత్రము. (చూ. కీలెడపు).

**కీలెడపు** దే. అ. క్రి. (కీలు + ఎడపు)
మరబిగింపు సడలించు.
కం. కీలెడపిన జంత్రముక్రియ,నేలం బడనేసె. ద్రోణ. 1.371.

**కీలెడలిన జంత్రము** (కీలు + ఎడలు)
మరబిగింపు ఊడిపోయిన (చెడిపోయిన) జంత్రము. భీష్మ. 2.187.

# కు

**కు**² ద్రు.
1. సంబంధ సామాన్యమును దెలుపును.
వ. ... కాశీరాజ దుహితలం దోడ్కొనివచ్చి భీష్ముండు విచిత్రవీర్యునకు వివాహంబు సేయనున్న. ఆది. 4.211.
కం. ... నాకుం గొడుకయ్యె నితఁడు. శాంతి. 5.474.
(నాకుం గొడుకు = నాయొక్క కొడుకు.)
2. సంబంధ విశేషమును దెలుపును.
(క) స్వస్వామిభావ సంబంధము.
చం. ... భరతవంశముఁ జొచ్చితి నందుఁ బాండుభూవరునకు గోడలైతి ... ఉద్యో. 3.168.
(చ.) జన్య జనకభావ సంబంధము.
ఉ. ... ధన్యులకా సుభద్రకు శతక్రతు పుత్రునకుద్భవించె స,మ్మాన్య యశుఁడు పుత్రుఁడభిమన్యుఁడు: ఆది. 8.224.
కం. ప్రహ్లాదునకు విరోచన కుంభనికుంభులనఁగా ముప్వురు పుట్టిరందు విరోచనునకుఁ బలి పుట్టె. ఆది. 3.63.
3. ద్వితీయార్థకము.
చం. చిరముగ బ్రహ్మకుం దపము సేసి యనంతుఁడనంత ధారుణీ, భర గురుకార్య సక్తుఁడయి ఆది. 2.128.
(బ్రహ్మనుగూర్చి, బ్రహ్మనుద్దేశించి)
వ. వారలకు గోరసంబులం దుష్టి సలుపుచుండు. విరా. 2. 2.
(వారలకు = తుష్టిగలవారలనుగా అని అర్థము).

వ. ... చతుర్ముఖునకుం దపంబు సేసి. అర. 6.271.
వ. జనమేజయునకుం గరుణించి. ఆది. 3.6.
4. తృతీయార్థకము.
వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. విరా. 2.2.
(జనమేజయునకు = జనమేజయునితో)
సీ. ఒకఁడు పెక్కండ్ర కెక్కిన విచ్చియుఁ బొదివి చెఱొక పోటు పొడుచు నెడల. విరా. 3.164.
కం. ... గురులకు మ్రొక్కని యేదము. విరా. 5.120.
కం. శాంతనవుఁడు భీష్ముండు ప్ర, శాంతుఁడు తత్త్వజ్ఞుఁ డెంతేని సంతుష్టుండై, యంతకతనూజునకు ధృతి, మంతునకత్యంత ధర్మమతి కిట్లని యెన్. సభా. 2.3.
(తనూజునకు = తనూజునితో)
5. చతుర్థ్యర్థకము.
కం. ... దీనిని భూభాగమునకు రచియించెనొక్కొ కమలజుఁడు దయన్. ఆది. 4.15.
(భూభాగమునకు = భూభాగముకొఱకు)
చం. కురుపతి రాజసూయమునకున్ ధనమిచ్చిరి రాజులెల్ల. (రాజసూయమునకున్ = రాజసూయము నిమిత్తము) సభా. 1.62.
6. పంచమ్యర్థకము.
కం. ... నాకశాదీ త్రిలోకముల కధికుఁ జూచితిమి యొక యెఱుకున్. ఆది. 5.239.
(నాకు = నాకంటె)
ఆ. సర్వభూత దయకు సత్య వాక్యమునకు, నుత్తమంబు ధర్మ మొం డెఱుంగ. ఆది. 3.219. (సర్వభూత దయకు = సర్వభూత దయకంటె, సత్య వాక్యమునకు = సత్య వాక్యము కంటె).
కం. ఒకనాఁడేమును నాపదలకు విడుమర గాంచి. విరా. 1.49; విరా. 2.109.
(ఆపదలకు = ఆపదలనుండి)
7. సప్తమ్యర్థకము.
చం. ... కోమలి నీకనురక్త. అర. 2.216.
8. పైని, మీఁద.
కం. ... గొఱియల పిండునకుఁ గవియు కోల్పులిక్రియ. భీష్మ. 1.226.
కం. నీకడుపున జన్మించుట, నాకుం గొడుకయ్యె నితఁడు నా సుతునకు సుశ్లోకా యలుగందగునే, నీకు. శాంతి. 5.474.
(నా సుతునకు = నా సుతునిమీఁద.)
9. మాఱుగా, బదులుగా.
చం. కనకము ధేనువుల్ మణి నికాయములిచ్చెడ నేమియైనఁ దక్కును మదికిష్టమైన యది గోరుము గోవున కంచు. అను. 2.429.
10. కాలముయొక్క అవధిని దెలుపును.
కం. ... ఏడెనిమిది దివసములకు నిట సనుదెంచున్. శాంతి. 6.566.

[illegible] ప్రయోగవిశేషములు:
వ. [illegible] మిగి [illegible] నెపంబున. విరా. 2.2. ([illegible] = [illegible] చేయఁగా మిగిలిన.)

**కు²** సం. అవ్య. వృత్తియందు ఉండి పాప [illegible] నిచ్చును. (పాప కుత్సాపపర్థేషు కు).
కం. ... ఘనుఁడ,ద్రుపదుఁడిట్టి నీచ [illegible] కుపురు [illegible]. త్రి. 2.190.
([illegible] = పాపపుఁ బురు [illegible]. పాపి; కుమతి ఉద్యో. 3.36., [illegible]. ద్రోణ. 1.237.)
సం. వి. ఉ. స్త్రీ.
[illegible] వ్యస్తప్రయోగము [illegible].)
[illegible] ఆది. 6.117, [illegible] సభా. 2 259, కువ్యక్తు సౌప్తి. 1.180.

**కుంకుమము** సం. వి. అ. న.
కుంకుమపువ్వు.
సీ. [illegible] పరఁగిన [illegible] కుంకుమరేఖపైన [illegible] విరా. 1.308; త్రి. 2.172.
2. కుంకుమపువ్వుతో సిద్ధము చేయఁబడిన లేపద్రవ్యవిశేషము.
తే. [illegible] కుంకుమ [illegible] తావులు [illegible] భీష్మ. 3.162.
సీ. [illegible] సంగత కుంకుమ చందన పంకములయు ఆది. 3.156.

**కుంచము** దే. వి.
ప్రస్థము. నాలుగు మానికల ప్రమాణము గల కొలఁత పాత్రము.
కం. వినుమొక కుంచెడు ధాన్యము, దనకాయతి గల్గు నతఁడు దాని నొసఁగినన్, ధనకోటి గల్గువాఁడ,ధ్ధనమొసగిన నొక్కరూప తత్తత్ఫలముల్. అను. 5.211.
వ. అట్టియెడ నొక్కనాఁడయ్యంధ ఉను రేపు దొడంగి పదమటి జాము నకు వెదకితెచ్చిన పూరి కొలుచు ప్రస్థమాత్రంబు సక్తువయ్యెం గర్తవ్యానుష్ఠానంబులు నడపి యనంతరంబ యాకుంచెడు పేలపిండియుఁ జెటి [illegible] (నలువురును సమంబుగా) [illegible] యుపయోగించువారై. [illegible] అశ్వ. 4.221.

**కుంచిక** సం. వి. ఆ. స్త్రీ.
ఇనుప కమ్మి.
వ. ... విస్ఫుర ధ్వజ పతాకా కుంచికలు శోభిల్ల. సౌప్తి. 1.116.

**కుంచితము** స.. విణ. (అ. ఆ. అ.)
వంపబడినది. వట్రువగా వంపఁబడినది.
ఉ. ఘోరతర ప్రకారమగు కుంచిత బాహు విలాసమొప్ప. శల్య. 1.282.

**కుంచె** వై. వి. (సం. కుంచికా. ప్రా. కుంచి ఆ)
1. [illegible]
చం. దడిగెలు కుంచెలున్ గొడుగు

తఁచములున్ విలసిల్ల వచ్చినన్. అశ్వ. 3.144.

1. గుత్తిగాఁ గట్టిన నెమిలిపురి కట్ట.

మ. .. నారదుఁడు వేడ్కం గుంచె సారింపఁగన్. విరా. 3.181.

చం. .... తన కుంచెయు మృగాజినంబునుం,బలుమఱు వీచుచుం గలహబంధుఁడు నారదుఁడాడె వేడుకన్. సభా. 2.31.

**కుంజము** సం. వి. అ. పుం. న.

నికుంజము, పొదరిల్లు.

చం. ... ఇందు రోచిరా,కుల శశికాంత,వేది పృథు కుంజగళజ్జల నిర్ఝరంబులన్. ఆది. 8.72.

**కుంజరము** సం. వి. అ. పుం.

ప్రశస్తమైన హనువులును దంతములును గల ఏనుఁగు, ఏనుఁగు.

వ. ... ధనంజయ సాయక విదళిత, కుంజర కుంభ వికీర్ణ మౌక్తిక విసరంబుల వలనను. విరా. 5.60.

విణ. అ. పుం.

శ్రేష్ఠము (ఈ యర్థమున సమాస పూర్వపదముగా నుండదు.)

ఉ. ... పాండునృపాలు పాలుగై కొంటయ చాలునన్న నృపకుంజరు పల్కుల కడ్డమాడ రా,కుంట యెఱుంగవే. ఉద్యో. 3.59., విరా. 3.198.

**కుంజరుఁడు** సం. వి. అ. పుం.

1. ఒక సర్పశ్రేష్ఠుఁడు – కద్రువ కొడుకు.

బలరాముఁడు శరీరము విడుచునప్పుడు వాసుక్యాదులతో వచ్చి యాతని సేవించెను. మౌస. 76;ఆది. 2.4.

2. సౌవీర కుమారులు పన్నిద్దఱిలో నితఁడొకఁడు.

సైంధవుఁడు ద్రౌపదిని బలాత్కారముగా నెత్తికొని పోవుట తెలిసికొని పాండవులు సైంధవుని వెన్నంటిరి. సైంధవుడు వారితో యుద్ధమునకుఁ దలపడెను. సైంధవునకు సాహాయ్యముగా వచ్చిన సౌవీరకుమారుల పన్నిద్దఱను అర్జునుఁడు వధించెను. అర. 6.232.

**కుంటి** దే. విణ.

కుంటు, కుంటిది, కుంటివాఁడు, పాదవికలుఁడు, పాదరహితుఁడు.

చం. అలుఁగుల క్రమంది చెప్పడి మృగావలియున్ విహగంబులున్ భయా,కులగతి బొంది మూఁగలును గుంటులు చీకులునైన యట్టులై, యులియకయున్నచో నడఁగెయుండ గిరాత, బలంబుతోడఁ బింగల నయనుండుమేశ్వరుఁడు గప్పిడి డాయఁగ వచ్చెఁ జెచ్చెరన్. అర. 1.301.

**కుంటువడు** దే. అ. క్రి. ($\sqrt{\text{కుంటు}}$)

నడుపలేనిది యగు. కుంటియగు.

కం. అరయఁగ నాలుగు విధములఁ, బరఁగుఁ జతుష్పాదవృత్తిఁ బరఁగిన గోవున్, దొరయుచు నందొకఁడెచలెన, నరవర సద్ధర్మ వర్తనము గుంటువడున్. అను. 4.285.(గోపక్షమున)

2. చెడు, భంగమగు.

(పైని యుదాహరణము ధర్మపక్షమున.)

**కుంఠితము** సం. విణ. (అ. ఆ. అ.).

1. మొక్కవోయినది, వ్యర్థమైనది.

తే. .. అమ్మారుత పుత్త్రుఁడేయు, సాయకంబులఁ గొన్నింటిఁ జంచదస్త్రు, కుంఠితములఁ గావించి కొన్ని యుఱమ్మునందు డిందఁగ మెఱసె నయ్యసురవరుఁడు. ద్రోణ. 5.215; ఆది. 2.81. శాంతి. 3.150.

2. అణఁపఁబడినది.

కం. కీచకుఁడు ద్రెళ్లువడి... యసుర కతన కుంఠితుఁ డగుచున్. విరా. 2.130.

**కుంఠితవత్** సం. శత్రు.

మొక్కవోయినదగుచున్న, భంగమైన దగుచున్న.

మ. ధరణీచక్రము దిద్దిరం దిరిగె మార్తాండుండు కుంఠీభవత్కిరణుం డయ్యెఁ. ద్రోణ. 5.377.

**కుండ** దే. వి. (సం. కుండమ్. త. కుండం. క. కుండ.)

1. ఇరుసు తగిలించెడు బండికంటి నడిమి గుబ్బ.

వ. ... మున్ను కొండొక క్రుంగిన చక్రంబు కుండ మునుంగం దిగఁబడిన. కర్ణ. 3.250.

2. మట్టి మున్నగు వానితోఁ జేసిన పాత్ర.

ఆ. నేఁతికుండ పోలె యెవ్వెరవున సోఁబనాలు ప్రోఁకు నైపుణంబు గలుగు పురుషునట్లు... శాంతి. 5.581

కం. తేనియకుండఁ గొనుచు సోపాన ములెమఱుట లేక ప్రాఁకిన క్రియ. శాంతి. 5.121.

తే. గొల్లెయు యొఱచి గంపకుండతో. అను. 2.379.

ఆ. కుండతోడి పాలు గూర్చినఁ గిని యక యొఱరకుండె. అశ్వ. 4.276.

**కుండజఠరుఁడు** సం. వి. అ. పుం.

ఒక ముని; ఇతఁడు జనమేజయు చేయు సర్పయాగమందు, ఒక సదస్యుఁడుగా నుండెను. (కుండవలె గుండ్రముగానుండు కడుపు గలవాఁ డగుటచే ఈ పేరు వచ్చెనేమో) ఆది. 2.219.

**కుండధారుఁడు** సం. వి. అ. పుం.

1. కురుకుమారుఁడు – గాంధారీ ధృతరాష్ట్రుల 49వ కొడుకు. ఇతఁడు భీష్ముని అష్టమ దివస యుద్ధమున భీమునిచేఁ దన యార్గురు సోదరులతో సంహరింపఁబడెను. ఆది. 5.107; భీష్మ. 3.73.

2. దేవానుచరుఁడు.

ఈతఁడు నిజభక్తుని ధనకాంక్షనుండి తొలఁగించి తపస్సంపన్నుని జేసెను. శాంతి. 5.346 మొ. 361 వ.

**కుండభేది** సం. వి. పుం.

కురుకుమారుఁడు – గాంధారీ ధృతరాష్ట్రుల 91వ కొడుకు; ఈతఁడు భీమునితో యుద్ధము చేసి మరణించెను. ఆది. 5.107; ద్రోణ. 4.142.

**కుండము** సం. వి. అ. న.

1. మట్టి మున్నగు వానితోఁ జేసిన పాత్రము.

సీ. అండముల్ వేయును నంద యుగము వరుసన యా కద్రువకు వినతకుఁ బుట్టె నవి కుండములనిడి యడసియుండిరి. అను. 1.167; అను. 5.450.

2. నిప్పుల గుండము; హోమ కుండము.

కం. భూరి భుజగ ప్రభులొం,దొరుఁ బిలుచుచు నధికభయా,తురులై కుండాగ్నులందుఁ దొరగిరి పెలుచన్. ఆది. 2.210.

**కుండలము** సం. వి. అ. పుం. న.

కర్ణభూషణము, చెవి నగ.

కం. బలరిపుఁడిచ్చిన కుండల,ములు నుష్ణీషంబుఁ జిత్తమున భక్తిమెయిం, దలఁప నవి వచ్చె. విరా. 4.164.

వ. అయ్యుదంకుండు ... పౌష్యం డను రాజుదేవి కుండలంబులం బ్రతి గ్రహించి తేరంబూని. ఆది. 193.

**కుండలి** సం. వి. ఈ. స్త్రీ.

కుండలాకార నృత్యము.

తే. (బృహన్నల విరటునితో) బందు పనులకు సెలవులేకునికిఁ జేసి,యభ్య సించితి శైశవమాదిగాఁగఁ, దండ లాసక విధమును గుండలియును, ప్రేక్కణంబు తెరంగును బేరణంబు. విరా. 1.240.

**కుండలుఁడు** సం. వి. అ. పుం.

కౌరవ్య సర్పకులమునఁ బుట్టినవాఁడు, జనమేజయుని సర్పయాగమున కుం డాగ్నింబడి మరణించెను. ఆది. 2.2.2.

**కుండశాయి** సం. వి. న్. పుం.

కురుకుమారుఁడు. గాంధారీ ధృత రాష్ట్రుల 68వ కొడుకు. ఆది. 5.107.

**కుండాగ్ని** సం. వి. ఇ. పుం.

నిప్పుల గుండమునందలి అగ్ని - హోమాగ్ని.

కం. ... భూరి భుజగప్రభు లొం, దొరుఁబిలుచుచు నధిక భయా,తురులై కుండాగ్నులందుఁ దొరఁగిరి పెలుచన్ ఆది. 2.211.

**కుండాశి** సం. వి. న్. పుం.

కురుకుమారుఁడు. గాంధారీ ధృత రాష్ట్రుల కొడుకు. ఆది. 5.107.

**కుండి** సం. వి. ఈ. స్త్రీ.

కమండలువు. కుండిక

మ. (రావణుఁడు) కమనీయంబగు జన్నిదంబు శిఖయుం గౌపీనమున్ ధాతువస్త్రము దండంబును గుండి యుం గుశపవిత్రంబుం గడున్ వృద్ధ భావము సందిల్లఁ ద్రిదండివేష ధరుఁడై వచ్చెం ... సీతయున్నెడల. అర. 6.336.

**కుండుఁడు** సం. వి. అ. పుం.

కురుకుమారుఁడు - గాంధారీ ధృత రాష్ట్రుల 81వ కొడుకు (కుండి - అని మూలము).

**కుండోదరుఁడు** సం. వి. అ. పుం.

సర్పజాతివాఁడు - కద్రువకొడుకు. ఆది. 2.4.

**కుంతము** సం. వి. అ. పుం.

ప్రాసము, ఈఁటె, బల్లెము.

మ... కుంత భుశుండి తోమర గదా ఖడ్గాది శస్త్రాస్త్ర తీవ్ర విహారంబు. విరా. 3.181.

**కుంతలము** సం. వి. అ. పుం.

1. ఒక దేశము. వింధ్య పర్వతము నకు దక్షిణముననుండు నొకానొక దేశము అని కొందఱు, మధ్యదేశము నందలి యొకానొక దేశమని కొందఱు భీష్మ. 1.40.

2. (బ)
కేశము, వెండ్రుక.
సీ. ... అళినీల కుటిల కుంతలముల కాంతియు. ఆది. 3.27.

**కుంతి** సం. వి. ఈ. స్త్రీ.

1.పృథ అని పుట్టుకతో వచ్చిన పేరు పాండురాజు భార్య; సిద్ధి యను దేవత యొక్క యంశమునఁ బుట్టినది; శూరుని కూఁతురు; కుంతిభోజుని పెంపుడు కూఁతురై కుంతి యను పేరు వహించెను.

కం. ప్రియమెసఁగ సిద్ధియు,బు,ద్ధి యు నను దేవతలు వసుమతిని గుంతి యు మా,ద్రియునై పుట్టిరి పాండుఁ, ప్రియపత్నులు నిఖిల జగదభీష్ట చరి త్రల్. ఆది. 3.83.
(చూ. చివరిసంపుటము. అనుబంధము)

2. ఒకానొక దేశము. సభా. 1.112. (113 సం. ము)

**కుంతిభోజుఁడు** సం. వి. అ. పుం.

పాండురాజు భార్యయైన కుంతి పెంపుడు తండ్రి. కుంతి కన్నతండ్రి యైన శూరునకు మేనత్తకొడుకు.

సీ. యాదవకుల విభుఁడగు శూరుఁడ నువాని, యాత్మతనూజలఁ బెద్ద,దాని నంబుజముఖి ధవళాక్షి వసుదేవు, చెలి యలిఁ బృథయను చెలువఁ [ప్రీతిఁ,దన మేనయత్తనందనుఁ డపుత్త్రకుఁడైన యా కుంతిభోజున కర్థితోడఁ,గూఁతుగా నిచ్చెన. ఆది. 5.17.
(ఇతనిని అతిరథుఁడుగా భీష్ముఁడు చెప్పెను.)

ఆ. కుంతిభోజుఁ డాజికోవిదుఁ డతి రథుం డతని యొద్ది జోదులధికబలులు ఉద్యో. 4.266.

సంస్కృత భారతమును బట్టి ఈతఁడు తండ్రిగాక సోదరుఁడుగాఁ గనిపించు చున్నది. "మాతులో భీమసేనస్య' అనుటచేత, 'భాగినేయ కృతే వీరః స కరిష్యతి సంగరే'. అనుటచేత. కాని కుంతిభోజుఁడు అపుత్రకుఁడు గదా. ఇంకెవరినైన పుత్రునిగాఁ గూడ స్వీకరించెనా? భోజశబ్దము కుంతిదేశ పరిపాలకులకు పౌరుష నామము, విదేహాధిపతులకు జనకుఁడువలె. విచార్యము. భీష్మమతమున ఇతఁడు రథపుంగవుఁడు గాని అతిరథుఁడు గాఁడు.

శ్లో రిపుజిత్కుంతి భోజశ్చ మహేష్వాసో మహాబలః మాతులో భీమసేనస్య స చ మేఽతిరథో మతః॥ ఏష వీరో మహేష్వాసః కృతీచ నిపుణశ్చ తు,చిత్రయోధీ చ శక్తశ్చ మతో మే రథపుంగవః స యోత్స్యతి హి విక్రమ్య మఘవానివ దానవైః, యోధా యే చాస్య విఖ్యాతాః సర్వే యుద్ధ విశారదాః భాగినేయ కృతే వీరః స కరిష్యతి సంగరే. సుమహత్కర్మ పాండూనాం స్థితః ప్రియహితే రతః॥ సం. భార. ఉద్యో. 171. 2,3,4,5.

**కుంతీసుత మధ్యముఁడు** సం. వి. అ. పుం.

కుంతీ కుమారులలో నడిమివాఁడు. అర్జునుఁడు. వాస్తవమునకు కుంతి కొడుకులలోఅర్జునుఁడుమూఁడవవాఁడు భీముఁడు నడిమివాఁడు. అయినను మాద్రికుమారులైన నకుల సహదేవులును కుంతిచేతిలోఁ బెరిగి పెద్దవారైన కారణము చేతను అయిదుగురు ఏకోదరులుగాఁ బ్రవర్తించుట చేతను వ్యవహరింపఁబడుట చేతను కుంతీకుమారులైదుగురయి అందు అర్జునుఁడు నడిమివాఁడయ్యెను.

శీ. .. వీఁడె వచ్చెం గుంతీసుత మధ్యముండు సమర స్థేమాభిరామాకృతిన్. విరా. 4.95.

**కుందము** సం. వి. అ. న.

మొల్లపూవు.

వసంత:- హారాహిరాజ వరహంస తుషార కుంద,స్ఫారద్యశః ప్రసర పాండురిత త్రిలోకా. అర. 3.399.

**కుందించు** దే స. క్రి. (√ కుందు)

కుందఁజేయు. తక్కువపఱచు, న్యూనపఱచు.

శా. పాపాత్ముండు మదాంధుఁడాతులువ నీ పంపెట్లునుం జేయఁగా, నోపం డడ్డము సెప్పరెవ్వరును మానోద్రేకమున్ గర్వమ్ముం, గోపంబుం దనుఁ ద్రిప్ప నా ప్రజనులం గుందించుటం బోయిన,ట్లే పోనిత్తురు. ఉద్యో. 3.45.

2. తపింపఁజేయు.

శా. క్రోధంబప్రతికారమై హృదయమ్ముం గుందింప. విరా. 2.275.

3. నశింపఁజేయు.

తే. క్షుధహరించుఁ బ్రజ్ఞా పరిశోభన తలఁ,దృష్ణ గుందించుఁ గృప ... అశ్వ. 4.244.

**కుందు** దే. అ. క్రి.

1. చింతించు, శోకించు, ఏడ్చు, పరితపించు.

ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమదానములనుబడయఁ దలచునట్టి గతులకంటె సౌఖ్యకారియగు గతిఁ బొందె నీ సుతుండు గుందనేల. ద్రోణ. 2.324. (చూ.321.)

సీ... భూత. తే. ములును నింద్రియములు నొక్క ప్రోవు గట్టి,యున్న వీనికి వగఁబొందు టూరివారికొలయు నెదరుల కెల్లఁ దానుమ్మలికము,గట్టి కొని కుందు చుట్టుఁగాదె వత్స. శాంతి 6.320.

2. బాధపడు, నొగులు

కం. బలవంతుఁడు పైనెత్తిన, బలహీనుఁడు ధనము గోలుపడిన యతఁడు ముచ్చిల వేఁచువాఁడు గామాకుల చిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. ఉద్యో. 2.21.

3. తపించు, ఉడుకు.

తే. అట్లు దమలోనఁ దగుమాటలాడియాడి,కోపరస వేగమునఁ గుందికుంది వగలఁ బొంది పొంది పురందర నందనుండు,నచ్యుతుండు నారాత్రి యెట్లెట్లో చెపుమ. ద్రోణ. 2.319.

4. తగ్గు, క్షీణించు.

సీ. పెనుమంచు మీఁదఁ బర్వినవితా

గము చిప్పిల్లెలవు గుందిన సరోజిని విధమునఁ. విరా. 1.294.

తే. ... అలుక బొంకు క్రూరత శుచి తాపగమము, గురువిరోధ మాయువుఁ గడుఁ గుందఁజేయు. అను. 5.130.

5. క్రుంగు.

చం. సురపిశిత ప్రయోగములు సూపఁ బొడంగిన నేల దిర్దిరం,దిరిగెఁ బయోనిధుల్ గలఁగె దిగ్గజముల్ మదమేది కుందె. అర. 4.94.

6. నశించు.

ఉ. పాండవ పక్షపాతమునఁ బల్కెడు నోటికి వచ్చినట్లు నీ,వొండన రామిఁజేసి యిది యొప్పునె కౌరవసేనకెల్ల నా,కొండవ మేటి పౌరుష గర్వముఁ గండఁగ నిట్లు శత్రు దో,శ్చండిమకోహటించితి నిజం బరకన్ నడఁచింత యెక్కడే. విరా. 4.98.

2. అలయు, శ్రమచెందు, సొటసొట లాడు.

తే. క్షుత్పిపాసలచే గుందినట్టి,యతిథి వచ్చినఁ బ్రియమున నతని దప్పి, పోవునట్లుగ సముచిత భోజనంబు, పెట్టుచెల్ల పుణ్యములకుఁ బెద్ద దలఁప. అను. 5.34.

వి.

1. దుఃఖము, పరితాపము.

వ. .. ఆ సౌమదత్తి నుపలక్షించి శోకించి యతని కుంద మాన్పం దలంచి. ద్రోణ.4,27., అశ్వ.4.236.

చం. విపుల విషాద తాపమున వేదన నొందు మదీయ బుద్ధి కుం,దపగత మయ్యె నీదు వచనామృత సేచనఁజేసి. శల్య. 2.173.

చం. (విరాటుఁడు)...సాం,త్వనములు పల్కి రోష భరితస్థితిఁ గంపిత మూర్తియైన యా,తని మది కుందు వాపిన నతండును బోయె నివాస భూమికిన్. విరా. 2.144.

3. న్యూనత, తక్కువ, క్షీణత.

ఉ. వచ్చినవాఁడు ఫల్గునుఁడు వశ్యము గెల్తుమనంగ రాదు రా,లచ్చికినై పెనంగిన బలంబులు రెండును గెల్వ నేర్చునే, హెచ్చుగుఁ గుందగుం ... విరా. 4.234.(కుందు = అపజయము అని భావము.)

**కుందెలు** దే. వి.

కుందేలు :- చెవులపిల్లి, శశము, పొడవైన చెవులును, పొట్టితోకయు, వాఁడియైన కోరలును, చీలియున్న పైపెదవియు గలిగి నేలబొరియలలో నివసించుచు మందతో కలిసి తిరుగుచు వేటాడునట్టి యొకానొక అడవి లేక కొండ జంతువు.

ఉ. ... వంటయిల్, కుందెలు సొచ్చె. ఆది. 6.186.

**కుంభకర్ణుఁడు** సం. వి. అ. పుం.

రావణుని తమ్ముఁడు - లక్ష్మణునిచేఁ జచ్చెను.

వ. కిన్నరేశ్వరుండు విశ్రవసుపాలి కరుదెంచి "మహాత్మా యేను నీకుఁ బుత్రుండనయ్యెద, నాకుఁ గరుణింపు"మని యతనిం బ్రసన్నునిం జేసి నృత్త గీత విద్యా విశారదల యిన రాక్షస స్త్రీలం బుష్పోత్కటయు

మాలినియు పాకయు ననువారి ముఫ్వు
ర నవ్విప్రవరునకుఁ బలిచారికలుగా
నిచ్చిన.
కం. పురుడున నయ్యువతులు నొం,
డొరులం గడవంగ విలసదుపచార
సమా,చరణ ప్రవీణ భంగులఁ బరి
తోషితుఁ జేసిరా తపస్వివరేణ్యున్.
వ. ఇట్లు ప్రీతుండై యతండు వార
లకుఁ బుత్రదానంబు సేసిన నందుఁ
బుష్పోత్కటకు రావణ కుంభకర్ణు
లును, మాలినికి విభీషణుండును,
పాకకు ఖరుండును, శూర్పణఖయను
కన్యకయు మిథునంబై ప్రభవించి,. .
ఆర. 6.271, 272,273.
ఇతనిని లక్ష్మణుఁడు సంహరించెను.
ఆర. 7.103,104.

**కుంభకారుఁడు** సం. వి. అ, పుం.
కుండలు చేయువాఁడు. కుమ్మరి.
వ.... పాండవులును గతిపయ దినం
బులకు ద్రుపదు పురంబు సొచ్చి ...
యొక్క కుంభకార గృహంబున
విడిసి. ఆది, 7.164.

**కుంభజన్ముఁడు** సం. వి. న్. పుం.
ద్రోణుఁడు. ద్రోణ. 1.290. (చూ.
ద్రోణుఁడు.)

**కుంభజుఁడు** సం. వి. అ. పుం.
ద్రోణుఁడు.
చం. కురుపతి భీష్మ కర్ణ కృప కుం
భజ ముఖ్యులు మత్సముద్యమ స్ఫుర
ణము చూచి పార్థుఁడనుబుద్ధిఁ గలంగ.
విరా. 4.11.

**కుంభభవుఁడు** సం. వి. అ. పుం.
ద్రోణుఁడు.
సీ. ... కుంభభవుఁడు ధృష్టద్యుమ్ను
ని పాలు. ఉ. 2.229.

**కుంభము** సం. వి. అ. పుం.
ద్రోణుఁడు.
సీ.... కుంభభవుఁడు ధృష్టద్యుమ్నుని
పాలు. ఉ. 2.229.

**కుంభము** సం. వి. అ. పుం.
1. ఘటము, కుండ.
వ. ... కుంభ నిక్షిప్త భుజంగంబు
చందంబుననుండె. కర్ణ. 1.139.
వ...రారాజు దగు రాజులు. దానును
శాతకుంభ కుంభంబులం బవిత్ర
జలంబులు దెప్పించి. కర్ణ. 1.56.
2. ఏనుఁగు కుంభస్థలము.
వ. .. ధనంజయ సాయక దళిత
కుంజర కుంభ విశీర్ణ మౌక్తిక విస
రంబుల వలనను. విరా. 5.60.

**కుంభసంభవుఁడు** సం. వి. అ. పుం.
1. ద్రోణుఁడు.
వ. అనిన విని దరహసిత వదనుం
డగుచుఁ గుంభసంభవుఁ డిట్లనియె.
విరా. 3.96.
2. అగస్త్యుఁడు.
సీ. కుంభసంభవునకై ఘోర దుర్గ
ముల లోపాముద్ర యలజడి పాలు
గాదె. విరా. 2.234.
గీ. కుంభసంభవుచేత నంభోధి యడఁ
గదె. అను. 5.340. (చూ.
అగస్త్యుఁడు.)

**కుంభస్థలము** సం. వి. అ. న.
ఏనుఁగు శిరస్సు - కుంభము.
వ. .. క్రోధారుణ నయన పల్లవి
తంబును దంతకాంతి స్తబకితంబును

గండస్థల ఫలితంబును నగు ఒడియ
కరటి ఘటా వికట విటపి పటలంబు.
విరా. 5.102.

**కుంభి** సం. వి. న్. పుం.
కుంభము గలది - ఏనుఁగు.
మ. బలమత్తాకృతి యైన భీముఁడను
కుంభత్కుంభి సంరంభమున్
దెలిపెన్. ఉద్యో. 1.379.

**కుంభిని** సం. వి. ఈ. స్త్రీ.
భూమి, నేల.
మ. ... ఆ భీముఁడు నన్నునిం
వాడి కినిస్ప్రుక్ప్రహారంబు వెట్టిదమై
తాఁకిన గాలి పర్వతము మాడ్కిం
గంపింపం గూలఁద్రేసెద. ఉద్యో.
2.218.

**కుంభీనసి** సం. వి. ఈ. స్త్రీ.
అంగారపర్ణుఁడు అను గంధర్వుని
భార్య.
ఆ. ... అంగారపర్ణుండు, బమ్మరిల్లి
నేలఁబడిన వానిఁ గొప్పవట్టి యీడ్చి
కొని వచ్చె ధర్మజు,కడకు నింద్ర
సుతుఁడు కడిమి మెఱసి. కం. వాని
మనోవల్లభ కుం,భీనసి యనునది.
ఆది. 7.45,46.
ఈమె పతిదానము ఇమ్మని ధర్మ
జార్జునులఁ బ్రార్థించెను. ధర్మజుని
యాజ్ఞపై నర్జునుఁడు అంగారపర్ణుని
విడిచిపుచ్చెను. ఆది. 7.45, 46,
47, 48.

**కుంభీరము** సం. వి. అ. పుం.
నక్రము, మొసలి.
(ద్రౌపది సైంధవునితో నన్నమాటలు)
ఉ. ఘోర గదావిదారణ విఘూర్ణిత
శాత్రవ కుంభి కుంభ కుం,భీర చిరోరు
మౌక్తిక గభీరితరారుణ సాగరాంబు
కేళీ రస లోలుఁడై సమద లీల
బకాంతకుఁడేగుదేరఁ గన్నారఁగఁ
జూచి కాక యిటులంతకు నీమది
త్రుళ్ళదంగునే. అర. 6.187.

**కుంభుడు** సం. వి. అ. పుం.
ప్రహ్లాదునకు విరోచన కుంభ నికుంభు
లనంగా ముర్వురు పుట్టిరి. ఆది.3.63.

**కుకురము** సం. వి. అ. పుం.
యాదవులలో నొక జాతి.
చం. ... యదు వృష్ణి భోజ కుకురాం
ధక వాహినియుం గలంగె. సభా.
2.33.

**కుకురు** సం. వి. ఉ. పుం.
ఒకానొక దేశము. భీష్మ. 1.40.

**కుక్క** వై. వి. (సం. కుక్కురః - ప్రాకు
క్కుర, త. కుక్కన్, కుక్కర్)
వేఁపి, శునకము.
మాంసాహారియై విశ్వాసముతో కావలి
గాచునట్టియు వేటాడునట్టియు ఒక
పెంపుడు జంతువు.
చం...కృతఘ్నుని పీనుఁగునై నరోత్త
పు,ట్టక రిబళింపఁ కుక్కలు నొడం
బడునే కురువంశ వర్ధనా. ఉద్యో.
2.77, శాంతి. 3.508.

**కుక్కతిత్తి** వి.
కుక్కతోలుతోఁ జేయఁబడిన సంచి.
ఆ. పునుకఁగుక్కతిత్తిఁ బోసినపాలు
నీళ్ళధిక నిందఁ బొరయునట్లు. శాంతి.
1.331.

**కుక్కుటము** సం. వి. అ. పుం.
కోడి.

వ. (కుమారస్వామి) తన సహజంబైన శక్తి యొక్క కేలం గ్రీడార్థ కలితంబైన కుక్కుటంబొక్క కేలను. ఆర. 5.207.

**కుక్షి** సం. వి. ఇ. పుం.

1. జఠరము, కడుపు.

వ. ... శిరః కర వక్షః కుక్షి కటీ చరణంబులును దునియలుం బఱియలుం దుమురునుం బొళ్ళునై రాలిన. ద్రోణ. 1.341.

2. మధ్యప్రదేశము.

వ. (నకులుఁడు) పశ్చిమాంబుధి కుక్షి నివాసులఁ,బరమ దారుణుల బర్బర ... నోడించి. సభా. 1.267.

**కుచము** సం. వి. అ. పుం.

స్తనము, చన్ను.

తే. అంఘ్రితలములుఁ గుచములు నాననంబు, గచభరంబును నిట్లున్న రుచిరమూర్తి. విరా. 2.52.

**కుచరితము** సం. వి. అ. న.

చెడు వర్తనము.

మహాస్రగ్ధర – కుపిత క్రవ్యాదుల లోనాఁ గుచరిత నిరతిం గ్రూరతా ధుర్యులైనన్. సౌప్తి. 2.9.

**కుచ్ఛితము** వై. విణ. (సం. కుత్సితః, ప్రా. కుచ్ఛితో, త. కుచ్ఛితమ్, క. కుచ్ఛిత.)

నీచము, అల్పము, తుచ్ఛము.

ఆ. వలయు పడవియందు నిలిచి నా రాజ్యమం,తయును జక్కఁబెట్టి నయము విక్ర,మంబు నడపునంత మానిసివై యుండి, కుచ్ఛితంపు బ్రదుకు కోరఁదగునె. విరా. 1.282.

కం. జలము నినుఁ దలఁపఁగా నిటు, గలుగునె చండాలు నొడలఁ గాఱెడు నీరే,నలఘుగుణా త్రావుదునే యే, కొలఁది శ్రమంబైన వరము గుచ్ఛిత మయ్యెన్. అశ్వ. 3.58.

**కుచ్ఛితుఁడు** వై. విణ.

నీచుఁడు. అల్పుఁడు. తుచ్ఛుఁడు.

సీ. (కుంతీసుభద్రలు కృష్ణునితో) గురుసుతు నదలించి కుచ్ఛిత నిన్ను మో,ఘాస్త్రునిఁ జేసెద,నంటి దాన, నూఱడియుండుదు. అశ్వ. 3.174.

**కుజనుఁడు** సం. వి. అ. పుం.

కుత్సితపురుషుఁడు – దుర్మార్గుఁడు.

క. మేలనుభవించుఁ జుట్టము,లాలోకింపంగఁ గుజనుఁడదియు నృశంసా శీలమ పంచి కుడుచునతఁ,డేలోకంబునను బేర్మి యెసఁగ సుఖించున్. శాంతి. 3.427; శాంతి. 5.488; ద్రోణ. 1.237.

**కుజము** సం. వి. అ. పుం.

చెట్టు (భూమినుండి పుట్టినది)

కం. మొనసి యపకారిఁ గడనిడి,కొని యుండెడు కుమతి దీర్ఘ కుజ శాఖాగ్రం,బుననుండి నిద్రవోయెడు, మనుజునకు సమానుఁడగుఁ బ్రమత్తత్వమునన్. ఆది. 6.117.

**కుజీవనము** సం. వి. అ. న.

నీచవృత్తి, కష్టపు బ్రతుకు.

మ. మహనీయంబగు నీ శరీరము జగన్మాన్యంబు నీచక్రియా, విహితంబైన కుజీవనంబు విధి గావించెంగదా. విరా. 2.196.

**కుటజము** సం. వి. అ. పుం.
కొండమల్లె-ఇది వర్షరుతువునఁ బూచును
కం. ... రాజహంస కులములం,దిల కించె సప్తపర్ణా,వలి విగళిత కుసుమ కుటజ వాటికల గెడన్. అర. 4.145.

**కుటిలత** సం. వి. అ. పుం.
కుటిలత్వము, కౌటిల్యము.
కం. ఇట్టివి కృత్రిమములు గల,వట్టిదె యానక్క బేలవైతివి భృత్యుల్,పుట్టిన కోలెను గుటిలత, లెట్టెట్టివి సేయరకట యెఱుక గలిగెనే. శాంతి. 3.69.

**కుటిలము** సం. విణ. (అ. ఆ. అ.).
1. ఋజువు గానిది, కపటము గలది.
ఆ. కుటిలబుద్ధు లిచటఁ గొనవు నెట్టన ఘన,దోర్బలంబు మెఱసి తొడఁగ వలయు. విరా. 4.197.
సీ. .. వంటకము సేసిన యింతి దా మున్ను గుడుచుట పనియెడఁ గుటిల యగుట. యెట్టి దుర్గతిదెచ్చు నట్టిద కల్గు. అను. 3.245.
కం. విను కొడుకుగొన్న వేదుఱ,కొని కొట్టిన తిండికాఁడు కుటిలుండతఁడా, జనపతి చందము ధర్మజు,ననుపమ శీలంబు నెఱుఁగుదది యట్లుండెన్. ఉద్యో. 1.56.

**కుటుంబము** సం. వి. అ. పుం. న.
తల్లి, తండ్రి, తాను,తనభార్య, ఇద్దఱు కొడుకులు, ఇద్దఱు కోడండ్రు, ఒక కూఁతురు, ఒక యతిథి, యీ పదుగు రుండునది కుటుంబము.
శ్లో. మాతా పితా స్నుషే పుత్రౌ పుత్రీ పత్న్యతిథి స్స్వయం దశసంఖ్యా కుటుంబేతి విష్ణునోక్తం ద్విజోత్తమ. శ్రీమద్రామాయణము. బాల. 6సర్గ. 88 శ్లోకము.

**కుటుంబిని** సం. వి. ఈ. స్త్రీ.
ఇల్లాలు, మగఁడును బిడ్డలు గల స్త్రీ.
వ. ... అతండు కపిలాభిధాన యగు గుణకుటుంబిని చన్ను గుడిచి పెరిఁ గినవాఁడగుటం గాపిలేయుండు ననం బరఁగు. శాంతి. 4.342.

**కుట్టిమము** సం. వి. అ. పుం.
శిలాదిత్యాది నిబద్ధ భూమి - జాతి కట్టడపు నేల.
తే. చందనార్ద్ర కుట్టిమములఁ జరణ తలము, లొందుటకు నేవగించు నయ్యువిదలిపుడు, నెత్తురుల తేవ మెక్కిన నేలఁ బొరలుచున్నవారేమి సెప్పదు నుడుకుపేర్మి. స్త్రీ. 2.50; విరా. 2.327.

**కుట్టు** దే. స. క్రి.
1. పొడుచు, దిగఁబొడుచు.
వ. దీనిం జిత్తగింపుము బలంబుగల బలీవర్దంబులతో బలహీనంబులయిన వానిం బూనిన నవి దుర్వహ భార వహన మహా లాంగలాకర్షణంబుల యందసమర్థంబులైన నడిచియుం బొడిచియు ములుకోలలం గుట్టియుఁ దట్టియు దుర్బల బలీవర్దంబుల జనులు బాధింపంజూచి యేను దానికి దుఃఖిం చెదనినిన సురభిక సురపతి యిట్లనియె. అర. 1.84.
2. (చీమ, తేలు, తుమ్మెద. మొ.) కుట్టు.
గీ. మధువుగొన నుత్సహించిన

మనుజుఁబట్టి కుట్టి నిర్జించు మధుకరి
కులమునట్లు. అ. 1.251.
వ. ఒక్కనాఁడ బ్బాలకు కురుమ చీమ
గుట్టిన. ఆర. 3.210.
3. (కవచాదులలో) కూర్పు, కప్పు.
వ. ఒండుగడకుం గడంగు తలం
పులు దక్కి తలలు గుట్టుకొనియుండి
యోధులు భగ్నాపరభాగులై పదం
ఛొచ్చిరి. ద్రోణ. 5.225.
4. (ముక్కు., మొ.) కుట్టు.
తే. ... గోవు,ముక్కుఁ గుట్టెడు
వాఁడు దన్మృష్కఘాతి, యగు
నతండు నధోగతి కఱుగువాఁడు.
అను. 2.62.
5. (కడుపులోఁ బుట్టెడు) బాధ,
నొప్పి.
కం. అడుకులు దిన్నట్లగునే, కడు
పున గుత్తెత్తినపుడు గడుఁ బఱచితి
నాఁ,డొడలెఱుఁగక పాండుసుతుల,
నడిగి మడుఁగ వలసె నిప్పుడొక
సాత్యకిచేన్. ద్రోణ. 4.89.

**కుత్తెత్తు** దే. అ. క్రి.
(కడుపులో) నొప్పి పుట్టు, బాధ
కలుగు.
(చూ. కుట్టు ఉదా,)

**కుఠారము** సం. వి. అ. పుం.
1. గొడ్డలి.
చం. మనుజులు సేయనెవ్వరు సమస్త
ము నీశ్వరునాజ్ఞఁ జెల్లెడు. న్వినుము
కుఠార పాణి ... నొకొ కుఠారమున్
జనులు దోసముఁ బొందరు కర్త
యీశ్వరుం,డనియెడి నిశ్చయంబు
దృఢమై మది నిల్చిన జాలు భూవరా.
శాంతి. 1.277; శాంతి. 4.179.

2. పరశువు. గండ్రగొడ్డలి.
శా. ... రాముఁడలుకన్. ... దీర్ఘ
ని,ర్ఘాత క్రూర కుఠారకలాన నిఖిల
క్షత్త్రోర్విరుకాంతారుఁడై. ఆది. 1.78.

**కుఠారుఁడు** సం. వి. అ. పుం.
ధృతరాష్ట్ర సర్పజాతివాఁడు, జనమే
జయుని సర్పయాగమున కుండాగ్నిం
బడి మరణించెను. ఆర. 2.212.

**కుడి** దే. విణ.
ఎడమది కానిది, దక్షిణము, వలపలది.
కం. కుడిచేతఁ బిదప డాచేగడిగి.
అను. 3.280.

**కుడుచు**
**కుడ్చు** } దే. స. క్రి.
తిను, భుజించు.
సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ
గుడువకయుండు నాతఁడు సదోపవాసి
శాంతి. 4.368.
కం. ఏను హవిష్యము కుడుతును.
విరా. 1.205.
సీ. ... ధర్మ,తనయుని బంతి
నిత్యంబుఁబసిడి పళ్ళెరంబులఁ గుడ్చు
బ్రాహ్మణు లతిపుణ్యు లెనిమిదివేలు
సమిద్ధమతులు. ఆర. 5.306.
2. (సుఖదుఃఖాదులు) అనుభవించు,
పొందు, చెందు.
గీ. ... తొంజి,యన్ల యిడుములఁ
గుడువబో నడువవలయు విరా. 3.90
వ.... పితృధనంబగు రాజ్యంబు...
ఈ రెండు తెఱంగుల వారికిం బంచి
కుడువం దగుబయు. ఉద్యో. 1.12.
సీ. మేదినీపతి .. క్రమ్ముఁడగునేని

లోకంబు బెగడుగుడుచు. శాంతి. 2.178.

గీ. కర్మఫలములు గుడిచినఁగాని పోవ, వంటి వానిఁ బ్రాయశ్చిత్తమపహరించు అను. 5.116.

3. ఉదరపోషణము చేసికొను, పోషింపఁబడు.

కం. కౌరవులచేతఁ గుడిచిన వాకికనిది సమయము. ఉద్యో. 4.66.

ఆ. ఒరులఁ గొలిచి కుడువనోపము. ఆది. 6.127.

3. త్రాగు, పానము చేయు

వ. అతండు కపిలాభిధానయగు గురుకుటుంబినిచన్నుగుడిచి పెరిఁగినవాఁడగుటం గాపిలేయుండు నవం బరఁగు శాంతి. 4.342.

వ.... (శృంగి) మొదవుల చన్నులు వత్సంబులు కుడుచునప్పు డుద్గతంబగు పయఃఫేనంబ తనకాహారంబుగా మౌన వ్రతంబునం దపంబు సేయుచున్న మహావృద్ధు మదీయ జనకు నవమానించిన పరీక్షితుండు. ఆది. 2.170.

**కుడుపు** దే. స. క్రి. (√ కుడుచు) కుడువఁజేయు, కుడిపించు, అనుభవింపఁజేయు.

కం. అతుల పుణ్యవతిఁ గృష్ణను మీ, వారెల్లఁ జూడఁ బఱిచిన,క్రూరపుఁ బాపము ఫలంబు గుడుపక యున్నే. అను. 2.87.

(కుడుపక = అనుభవింపఁ జేయక)

1. భోజనము, భోజనపదార్థము

గీ. కుల్యయందుఁ ద్రిరాత్రంబు కుడుపుదక్కి,శౌచియై యఘమర్షణ జపము జేసి,యశ్వమేధ ఫలముఁ బొందు ననఘ నరుఁడు. అను. 2.87.

తే. వింతకూరలు కుడుపున వేడ్కసేయు,భంగి సంగ్రామమున నూత్న భంగులెడఁదఁ గౌతుకము సేయు శల్య. 2.93.

కం. పురరక్షణము దృఢంబుగ,నరవర చేయంగవలయు నమ్మగలుగు సత్పురుషుల నిడఁదగుఁ గుడుపు ని,దుర మొదలగు లోనిపనుల తొడరువులరయన్. ఆశ్ర. 1.57.

2. అనుభవింపుట, భుక్తి.

తే. కొంచెమైనను దగఁ బంచికుడుపు మేలు. ఉద్యో. 2.47.

**కుడుము** దే. వి.

భక్ష్య విశేషము, మోదకము.

కం. ఎదిరిం దమయట్టులకా,మదిఁ దలఁచినఁ బొసఁగుఁగాక మాకుం గుడుమిం,డిదె మీరు వ్రక్కఁ గొనుఁ డని,చదుకడచిన మనసుపొందు చక్కంబడునే. ఉద్యో. 1.313.

**కుడ్యము** సం. వి. అ. న.

గోడ, భిత్తి.

శా. ధ్వాంతాకారిత కుడ్య కుట్టిమ ఘన స్తంభావలీ రూపముం. విరా. 2.327.

**కుణపము** సం. వి. అ. పుం.

శవము, పీనుఁగు.

వ. .. కౌరవకాంతలఁ దత్ప్రదేశంబునకు నడపించిన నప్పడఁతులు పతులును, సుతులును, సోదరులును, పౌత్త్రులును, మిత్త్రులును గుణపం

బులై వడియున్నఁజూచి చెయ్వేది మేదిని నొఱగువారును. శ్రీ. 2.10.; ద్రోణ. 2.137., స్వర్గ. 17.

**కుతపము** సం. వి. అ. పుం. న.
దర్భ.
సీ. ... కుతప ద్రౌహిత్రతి,లలు నితాంత పవిత్రములు పితృక్రి-తే - యలకు. అను. 5.202.

**కుతలము** సం. వి. అ. న.
భూమి.
అ. ... పరాక్రమమున, శత్రువరుల నుగ్రసంగరంబునఁ జంపి,కుతల రాజ్యమెల్లఁ గొందుననుచు. సభా. 2.269.

**కుతిల(ము)** దే. వి.
బాధ, దుఃఖము.
చూ. కుతిలపడు. కుతిలపెట్టు.

**కుతిలపడు** దే. అ. క్రి. (కుతిల + పడు.)
బాధపడు, దుఃఖపడు.
కం. అడుగకయున్నను నాలిం,గొడుకుల రక్షింపలేక కుతిలపడుచు నె,ప్పుడుఁ బేదతనముగల నరు,నెడ రుడుపఁగవలయు. అను. 2.340.

**కుతిలపెట్టు** దే. స. క్రి. (కుతిల + పెట్టు.)
పీడించు, బాధపెట్టు.
సీ. అరాజకత్వ ..ఆ. దోషజాతమైన దురిత బాహుళ్యంబు, కుతిలపెట్ట భూమి యతలముననుఁ, బోవ. శాంతి. 2.89.

**కుతూహలము** సం. వి. అ. న.
కుతుకము, ఉత్సాహము.
వ. ఇత్తెఱంగున మత్స్యరాజ మహిషి ద్రౌపదీదేవినాలోకించికుతూహలంబున. విరా. 1.302.

**కుతూహలి** సం. విఱ. (న్. నీ. న్).
కుతూహలము గలవాఁడు.
వ. ... చలియింపక చెలియలి కట్టయుం బోలె నవి నిలువరించి యవ్విక్రమ కుతూహలి విజృంభించి. ద్రోణ. 3,157.

**కుత్తుక** దే. వి.
కుతిక, గొంతు, కంఠము.
కం. ... శోకము గూరన్ గద్గదిక నెలుఁగు గుత్తురఁ దగులన్. భీష్మ. 2.364.
లయగ్రాహి. కుతుకల బంటియగు నెత్తురులు దోయిళుల నెత్తి చవి గ్రోలుచును శ్రీ. 2.8,
చం. (శివుఁడు గౌరితో) త్రిలోకభీకరంబనితర సాధ్యమై యొదవ నత్తఱిఁ దాల్చితి దానిఁ గుత్తుకన్. తే. అట్లు కంఠంబునందు మహావిషంబుఁ దాల్పఁ. అను. 4.426; 427.

**కుత్స** సం. వి. ఆ. స్త్రీ.
1. నింద, దూఱు.
ఉ. నీతి దొఱంగి కార్యముల నెట్టన యాగ్రహవృత్తిఁ జేసినం, బ్రీతిగ సిద్ధి బొందినను భీతియుఁ గుత్సయుఁ బుట్టు భూజను ల్వేతురు చేటు సేఁతలు ఫలిపక తక్కిన మున్నవచ్చు న,త్యాతుర తాస్పదంబులగు నాపద లిద్ధవివేక వైభవా. సౌప్తి. 1.35,
2. రోఁత, ఏవగింపు.

తే. అవ్యవర్ణుండు దీనఁ డీయనకు
నెట్లు, గూఁతు నీవచ్చునని మదిఁ గుత్స
. ప్రస్థి. అను. 1.55.

**కుత్సపుట్టు** దే. అ. క్రి.
రోతపుట్టు. ఏవగింపు గలుగు.
(చూ. కుత్స. 2. అర్థము).

**కుత్సించు** సం. వి. క్రి.
రోఁతపడు అసహ్యించు.
వ, (ఉత్తరుఁడు) ఇట్లు వాఱినం దన
మనంబునం గుత్సించుచు బీభత్సుండు
యుగ్యంబుల పగ్గంబులు నొగల
ముడిచి రథంబు డిగ్గనుఱికి. విరా.
4.73.

**కుత్సితము** సం. విణ. (అ. ఆ. అ.)
1. నికృష్టము, కీడ్పడినది.
తే. కుక్క మృగములలోనెల్లఁ గుత్సి
తంబు, దీనిఁ దిని ధర్మములకేల హాని
సేయ, నొండుపాయంబు వెదకి కొమ్ము
జ్వాలాత్మ యనుడు వానికి ముని యిట్టు
లనియె నధిప. శాంతి. 3.291.
చం. (భీష్ముఁడు దుర్యోధనునితో)
- అన విని నవ్వి పాండవుల యంతటి
వారికిఁగాక నీకు మా, ర్కొనఁగ
నయ్యె యిప్పురుసు కుత్సిత వర్త
నమిట్టి దుస్తరం, బునఁ దగు లావు
సేయ మముబోటులు లేరె. భీష్మ.
3.138., మహా. 39.
2. నిందితము, దూఱఁబడినది.
కం. వినుము గురుద్రోహికిఁ గ, ల్గునె
యుత్తమగతి నిలాంత కుత్సిత భంగిం
దునిమితివి నీవు గురు నే, నును దుర్వి
ధమునక యిదె నినుం దెగఁజూతున్.
సౌప్తి. 1.156.
3. అధమము, వక్రమైనది, కపట
మైనది.
కం. పరిశుద్ధిలేని కుత్సిత పురోహితులు
నీచదశలఁ బొందుదురు మహీ, వర
యల్పమె శుద్ధుండై, పురోహితత్వంబు
సేఁత భూపతినగరన్. శాంతి. 2.310
చూ. 911, 912.

**కుత్సితుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
అల్పుఁడు, హీనుఁడు, నీచుఁడు.
ఆ. బాహుబలము మెఱసి పరుల సం
పదలు సేఁ, కొనఁగ లావులేని కుత్సి
తుండునియత దుఃఖవృత్తి నిర్వేదప
రుఁడగుగాక నీకుఁ దగునె కౌరవేంద్ర.
ఆర. 1.241.
ఉ. క్రూరుఁడు ధార్తరాష్ట్రుఁడతి కుత్సి
తుఁడెంతయుఁ బాపబుద్ధి గాం, ధారుఁడు
సెక్కుమాయలకుఁ దావలము. ఆర.
7.409.

**కుత్సుఁడు** సం. వి. అ. పుం.
ఒక ముని. ఆది. 1.147.

**కుథము** సం. వి. ఆ. స్త్రీ. అ. పుం.
ఏనుఁగుమీఁదఁ బఱచెడు చిత్ర కంబ
ళము.
వ. ... కనక కక్ష్యా కుథసనాథం
బులయిన మదాంధ గంధసింధుర
సందోహంబులు. సభా. 2.177.

**కుదియపడఁకు** దే. అ. క్రి.
కుంచుకొని పోవునట్లు వణఁకు.
సీ. ... చల్లన నంగంబులెల్ల నిండఁ
జెమర్చఁ బదములుఁ గరములుఁ
గుదియ వడఁకు. విరా. 4.80.

**కుదియించు** దే.స.క్రి. (√ కుదియు)
1. అడఁచు, నొక్కు.

సీ. కుచములురమ్మునఁ గుదియించి క్రమమున నిఱికిన కౌగిట నింపొనర్చు. విరా. 2.310.

2. తగ్గించు.

కం. అనృత భయము నాజిజయముఁ, గొనియెడు తమకంబు పెంపుఁ, గుదియింపఁగఁ బాం,డునరేంద్రు నగ్ర తనయుం,డనుమానము నాత్మఁబెట్టి యస్త్రగురునితోన్. ద్రోణ. 5.314.

3. అడ్డగించు, ఆఁపు.

కం. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్ల పోలెఁ గురువర దైన్యాస్పదమగు విషయోల్లాసముఁ గుదియించును యోగసిద్ధి గురుప్రాచ్యుఁడున్. శాం. 5.582.

శ్లో. తదేవ చ మహాస్రోతో విష్టమ్భ యతివారణః తద్వద్యోగబలం లబ్ధ్వా వ్యూహతే విషయాన్ బహూన్. సం. భార. శాంతి. 300.23.

కం. శరవర్షము నాఁమీఁదం,గురిసిన నేనాకసమునఁ గుదియించితి నా,యరదంబు పొంతకును న,చ్చెరువుగ నొక బాణమైనఁ జేరకయుండన్. ఉద్యో. 4.316., ద్రోణ. 1.308.

4. నియమించు, లొంగజేయు, వశపఱచు.

కం. ... మనసు దూలకయుండన్ మృడ వినుము బుద్ధిఁగొని యెక్కుడు నిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్. అను. 4.208.

గీ. అనఘ శబ్దాది విషయంబులందుఁ దగిలి,యిచ్చఁ జరియించు నెప్పుడు నింద్రియములు, బుధుఁడు దత్త్వభావముఁ దన బుద్ధినెఱిఁగి, యేమఱక వాని దగఁ గుదియింప వలయు.

శ్లో॥ ఇంద్రియాణాం ప్రసంగేన దోష మృచ్ఛస్య సంశయమ్ సంనియమ్య తు తాన్యేన తతస్సిద్ధి మవాప్నుయాత్. సం. భార. అర. 215.21.

5. అణఁచు.

కం. ... కోపో,ద్దీపితులై వారల యా,టోపముఁ గుదియించి రతిపటు ప్రదరములన్. భీష్మ. 3 130.

6. మదమడఁచు, నిర్జించు.

కం. ఇదె యేనుగూడ వచ్చితిఁ, బది లుఁడనై పోరుమింక బకమర్దన యీ కదిసిన వీరులనెల్లం గుదియించెద ననుచుఁ గవిసెఁ గురువితతి పయిన్. భీష్మ. 2.371.

7. త్రుంచు, భగ్నము సేయు.

కం. కదిసి శరాసన [illegible] యేను శరంబు లేయఁ బార్థుఁడు వానిం గుదియించి [illegible] ప్రదరము లదరింపఁ గుంభసంభవుఁడెడఁ ద్రుంచెన్. ద్రోణ. 3.75.

8. అడఁగించు, నశింపఁజేయు.

ఉ. ... కడునల్గి విధీపణుఁ దేగు దెంచి యప్పోరుల మాయయుం జలము ప్రేల్మిడిలోఁ గుదియించి వీరకే,శిరసికుండు వారి నవలీలమెయిం దును మాడె నందిఱన్. ఆర. 7.71.

9. చేర్చు. లగ్నము చేయు.

కం. అది ధర్మంబులకెల్లం,దుదియగు ధర్మంబు మనసుతో దానిఁ దగం, గుదియించి మేధతోడఁ, గదియింపు

ము నియతిఁ బుత్ర కడుగాఢముగన్.
శాంతి. 5.180.

**కుదియు** దే. అ. క్రి.

1. క్రుంగు, దిగఁబడు.
ఆ. ... కడును వ్రేఁగు,గలుగునట్టి వంటకట్టియ మోపట్టు గుదియ మోచి తెచ్చెఁ గురువరేణ్య. అశ్వ. 3.72.

2. అఁగిపోవు, ఉపశమిల్లు.
సీ. మది నిగిర్చిన మాట మగువ నీ పెంపునఁ గుదిసి నా నాలుకతుదికి రాదు. విరా. 2.47.
కం. మరుదస్త్రమేయ గుహ్యక,శర మున వారించె నతఁడు సరభసముగ ను,ద్ధుర శిఖిబాణంబేసిన, గురుఁడు వరుణ విశిఖ నిహతిఁ గుదియం జేసెన్. ఉద్యో. 4.325.

3. వ్యర్థమగు, మొక్కవోవు.
(వజ్రాయుధము) కం. అది యొకఁడుఁ జేయఁజాలక, విదళిత శైలమగు తనదు విలసనమచటం, గుదియుట తనకుం దెలిసిన,మదమతి గిరిభేది కడకు మగుడం జనియెన్. అను. 1.258.

4. మింగు, నశించు, రూపఱు.
(ప్రళయమున.)
వ. ... కూర్మపృష్ఠంబునుం బోని పృథివి జలమయంబగు జలంబు లోకంబులెల్లం దన మయంబకాఁ జేర్చి తన్నుం గాలాగ్ని మడియింపం గుదియుఁ బ్రజ్వల జ్వాలాభీలంబగు నయ్యనలం బనిలంబుచేతం జెడు. శాంతి. 6.88.

5. నిస్తేజమగు.
వ ..(ద్రోణుఁడు) ఖండనంబు సేసి పాండవ బలంబుల నుఱుమాడి పేరి డవి గొని కాల్చి పొనుంగువడిన కార్చిచ్చు కైవడిం,గుదిసి యమ్మహాత్ముండు. ద్రోణ. 5.321.

6. వశపడు, అధీనమగు.
కం. అది గుదిసిన విజ్ఞానము, గద లక నిర్వాత దీపకాంతియు బోలెం, బొదలును. అను. 4.209.

**కుదుట గూడువెట్టు**
తన పంక్తిన భోజనమువెట్టు.
ఆ. ఆలుబిడ్డలు లేనియట్టి త్రిమ్మరి యగు కొయ్యగాక కుదుటఁ గూడువెట్టి కుడుచు వారలిట్టి క్రొవ్విదంబులు సేయఁజొచ్చుటిచ్చగించి చూతు రయ్య. ఉద్యో. 2.9.

**కుదురు** దే. వి. ఔ. అనౌ.

1. పాదు, ఆలవాలము.
కం. పెనుఁగుదుట నిడిన చూతం, బును నవమాలికయుఁ బోలెఁ బొలు పొందిరతం,డును నమ్ముగ్ధయు నేకా, సనమున నున్నపుడు నూత్న సౌభాగ్యముననన్. విరా. 5.401.

2. పట్టు, ఆస్పదము, స్థానము. ఆశ్ర యము, ఆధారము.
తే. ఓపి ధర్మార్థ కామంబులొకటి నొకటి,నాశ మొందింపకుండఁగ నడపవలయుఁ,గాక ధర్మంబు సెడ నర్థకామములను, గోరు పురుషుండు నిందకుఁ గుదురుగాఁడె శల్య. 2.302.
కం. కరి తురగ రథ సమితిఁ బొం పిరివోయెడు నాదు లక్ష్మి పెంపున కెల్లన్, సరసిరుహవదన నీవ కు,దు

రుగా నొనరించెదం గుతూహల మెసఁగన్. విరా. 2.122.

కం. విదురుండొక్కఁడ దక్కఁగ సదస్యులెవ్వరును ధర్మ సంశయమిది గూ,డదునార యతని శీలమ,కుదురీ లోకమునకింతకుం దలపంగన్. ఉద్యో. 3.190.

చం. ధరణికి నింక నాయకుఁడు ధర్మ తనూజుఁడు నేఁడవశ్యముం,గురువతి గూలు నెవ్వగలకుం గుదురయ్యెడు నాం బికేయుఁడు,ద్ధురులగు పాండు నందనుల దుర్దమభంగి యెఱింగి ధర్మద,త్పరులకు గెల్పు భ్రాఁతె హరిభక్తులఁ బొందవె భూరిసంపదల్. శల్య. 1.305.

3. తునియ, ఖండము.

సీ. నానార్థ చంద్ర బాణవ్రాత మద రినఁ దునియలై మేదినిఁ దొరఁగు శరులు, శాత నారాచ పుంజంబులు నిగిడినఁ కుదురులై కూలెడు ఘోటక ములు. ద్రోణ. 3.158.

4. ఏదైన ఒక వస్తువు అటునిటు నొరగకుండ నుండుటకై యేర్పఱుపఁ బడినది, చుట్టకుదురు.

వ. అతండు (కర్ణుఁడు) కేతనంబు నకుం గుదురుగాఁ బెనుపొనరం గావించిన పీఠంబు నడుగున నొదింగిన. ద్రోణ. 4.236.

5. పంక్తి, పార్శ్వము.

ఆ. ఆలుబిడ్డలు లేనియట్టి త్రిమ్మరి యగు కొయ్యగాక, కుదుటఁ గూడు వెట్టి, కుదుచవారలిట్టి క్రొవ్విదంబులు సేయఁజొచ్చుటిచ్చగించి చూతు రయ్య. ఉద్యో. 2.9.

**కుద్దాలము** సం. వి. అ. పుం.
గుద్దలి (భూమిని చీల్చునది.)

ఆ. ... అఱువది వేవురు, నొక్క మొగిన గ్రొచ్చి రుదధిలోన జలధి పంక మగ్న సత్త్వముల్ నిశిత కుద్దాలహతి విదారితములు గాఁగ. అర. 3.61.

**కునికిలి** దే. వి. ఔప.
జత్రు ప్రదేశము – మూఁపులయొక్క సంధియెముకలు.

ఆ. వెండిపింజఁ బొలుచు వెడఁద యమ్మున మిత్రి,సేన ధరణినాథు శిరముఁ ద్రుంచి,వాడి నారసము సువర్మని కునికిలి, నాటె నయ్యమర్త్య నాథ సుతుఁడు. కర్ణ. 1.175.

శ్లో. మిత్రసేనస్య చిచ్ఛేద క్షురప్రేణ మహారథః, సుశర్మాణం సుసంక్రుద్ధో జత్రుదేశే సమాహరత్. సం. భార. కర్ణ. 28.26.

**కునుకు** దే. అ. క్రి.
నిద్రచేతూఁగు, తూలు, కూరుకుపాటు చెందు.

వ. ... నిద్రా పరవశత్వంబున దివి యలవారును హీనప్రయత్నులైనం దమంబు గవియం దొడంగె నట్టి యెడం గునికి కునికి యాయుధంబులు పడవిడుచు వారును ... ద్రోణ. 5.267.

**కుపతిత్వము** సం వి. అ. న.
చెడు రాచఱికము – వక్రమార్గమున వచ్చిన పరిపాలనము.

ఉ. (కుబేరుఁడు ముచుకుందునితో) నాకును నీకు నేటికి రణంబొన

రింపఁగ నేను బంప నీ,పేకముఖం బుగా ధరణి యేలుము నావుడు నవ్వి యవ్విభుండీ కుపతిత్వ మొల్ల నొరు నీగి మహత్త్వకరంబె విద్విపదీకర మద్భుజార్జితమ పెంపొనరంగభజింతు దిక్పతీ. శాంతి. 2.325.

**కుపితత్వము** సం. వి. అ. న.
కోపము.
చం. కనియుట మాను మేలె మునికిం గుపితత్వము. అశ్వ. 3.35.

**కుపితము** సం. విణ. (అ. ఆ. అ.)
కోపగించినది, క్రుద్ధము.
వ. .. ఆ సర్వగ్రామణి కుపిత చిత్తుండై. శాంతి. 6.580., ఉద్యో. 1.7.
వ. ... తత్ప్రదేశంబు దొల్లి విశ్వామిత్రు నాశ్రమంబతండు పసిష్ఠునెడఁ జపోవిషయ మత్సరంబునఁ గుపితుండై. శల్య. 2.168.
కం. కుపితుఁడగువాని వ్రతమును, జపమును దేవార్చనంబు శ్రాద్ధక్రియయుం, దపమును దానము యజనము, నపగతములు గాఁగఁజేయు నంతకుఁ డలుకన్. శాం. 5.554.
(కుపితుఁడు = కోపి, క్రుద్ధుఁడు.)

**కుప్ప** దే. వి.
రాశి, ప్రోగు, గుట్ట.
ఉ. అప్పుడు కర్ణసైన్య మమరాధిప నందనుఁ జుట్టుముట్టఁ దే,రుప్పర వీథిమై వలయమొప్ప పెసం బఱపించి క్రీడి పెన్,గుప్పలుగా రథావళిని ఘోటతతిం గరిరాజిఁ గూల్చుచుం, దప్పక ధానుసూను మెయిదాఁకఁగ నేయుచు నుల్లసిల్లినన్. విరా. 5.88; అశ్వ. 4.107; శాంతి. 2.438.

**కుప్పఁగూర కుప్పఁగూరలు కుప్పంగూరలు** దే. క్రి. విణ. (√ కుప్ప.)
కుప్పనఁగూర, కుప్పకుప్పలుగా, ప్రోగుప్రోగులుగా.
చం. ఎడగని యబ్బలంబు గడు నేడైఱఁ గిట్టి మహాస్త్ర శస్త్రముల్, గడువడిఁ గుప్పఁగూరఁగఁ జలంబునఁ బైఁదొరఁగింప. ద్రో. 3.152.
గీ. నీవు భీష్మున కలికినఁ జోవదేను, గలుగ వెఱపేల యతనిపైఁ గవియు మెయిది,కాని మదీయ బాణంబులఁ గుప్పఁగూర పఱపి కూల్చెద నీతనిఁ బటురయమున. భీష్మ. 3.335.
చం. హిమగిరి సానుదేశమున నెక్కుడు వైభవ ముల్లసిల్ల యజ్ఞము దగఁ జేసి భూమిసుర సంఘముల్లెల్లను దృప్తి బొంద హే,మమొనఁగెఁ గుప్పఁగూరలుసమగ్ర కుయుహలుఁడై కనత్సు, వర్ణమయ గృహక్రియోపకరణ ప్రకరంబులనిచ్చె భక్తితోన్. అశ్వ.1.31
వ.... ఇవ్విధంబున వివిధ వ్యూహంబులగు బహుయోధయూథంబులు గురిసిన యనేకాస్త్ర శస్త్రంబులు నానా ప్రకారంబులఁ గుప్పంగూరలుగాఁ దొరఁగిన. విరా. 5.207.

**కుప్పనఁగూరలు కుప్పఁగూర** క్రి.విణ.
(√ కుప్ప).
కుప్పకుప్పలుగా, ప్రోగుప్రోగులుగా.
కం. అప్పుడు గురుతనయాద్రిం, గప్పఁగ వజ్రోపమాన కాండములు

వెసం,గుప్పనఁగూర వఱప నరుఁ,
దప్పరుసఁడనమున కోర్చి యతఁడు
పెనంగన్. కర్ణ. 2.298.
ఉ. అప్పుడు నీవు సూడఁగ ననంత
ములై ఖచరేంద్ర సైన్యముల్, గప్పె
ననేక సాయక నికాయములన్ వడి
నన్ను నేనునుం, గుప్పనఁగూరవేసి
రిపుకోటి వధించితి నంతలోన న,న్నా
ప్పరికించె సైన్యతతి యొక్కఁడనై
గణభూమి సొచ్చితిన్. ఆర. 6.7.

**కుప్పలుగొను** దే.అ.క్రి. (√కుప్ప)
కుప్పలుగాఁగూడు, ప్రోగులగు,
గుట్టలవడు.
వ. .. మడువులు గట్టు నెత్తురులను
గుప్పలుగొను కండలను బెనంగొను
ప్రేవులను బెనుతిట్టలగు నెమ్ములను.
సౌప్తి. 1.177.
కం. అప్పరుసునఁ బెరిగిన నృపు,
లిప్పుడు భారత రణోపహృతులై
పలువుర్, గుప్పలుగొనఁ బడిరనికిం,
దప్పిన వాఁడొకడొకండ ధరనం
తంతన్. శాంతి. 2.96.

**కుప్పించు** దే. అ. క్రి.
దూఁకుటకు ముందు కాళ్ళు కదియఁ
బట్టి నేలనదుముచు ఊపిరిపట్టు.
తే. అసురనాథుండు నలసత యదర
నీక్షి యావులించిన నత్తఱి నమర
విభుఁడు,దన శరీరంబు సంకుచితంబు
సేసి,కడు జవంబునఁ గుప్పించి
వెడలనుఱికె. ఉద్యో. 1.125.

**కుప్పెకోల** దే. వి. (కుప్పె+కోల)
బాణవిశేషము. క్షుద్రకము (అలుగు
బాణము అని. బ్రౌ. ని)
సీ. కవిసిన నతఁడు వికర్ణు రథ్యం
బులఁ గూల్చి యాతనిపయిఁ గుప్పె
కోల, లిరువదినాటింప భీష్మ. 2.393.
వ. .. సాత్యకి తఱిమి మన మొన
నుఱుము చేయం డొడంగిన
ద్రోణుండు మార్కొని యిరువదేను
కుప్పెకోలల నతనిచేత నేటులువడి.
ద్రోణ. 3.270.
శ్లో॥ సాత్యకిః పంచవింశత్యా క్షుద్ర
కాణాం సమార్పయత్. సం. భార.
ద్రోణ (శ. ర.)

**కుప్యము** సం. వి. అ. న.
బంగారు వెండిగాక తక్కిన లోహము.
సీ. ... అష్టమి వాణిజ్య పుష్టుఁడు
వసు,గజధర్మ విష్ణుచిత్తజ తిథులం
దేక,శత జంతువులను గోచయముఁ
గుప్యములును బ్రహ్మవర్చస్వి పుత్ర
కులును ధనము గలవాఁడు... అను.
అను. 3.161.

**కుబేరుఁడు** సం. వి. అ. పుం.
ధనదుఁడు, విద్యాధర యక్ష కిన్నర
కింపురుష గంధర్వ గుహ్యకులకు
అధిపతి.
వ. (కృష్ణార్జునులు స్వప్నమున) కైలా
సంబు గని యందు సరెత్సరోవర
సుందరంబును బుష్ప లతా భూషి
తంబును రమ్యతరు సంతాన కాంతం
బును నయిన కుబేర విహార స్థానంబు
సూచుచు. ద్రోణ. 2.361., ఉద్యో.
1.197.
(ఈతఁడు కుత్సితమైన శరీరము
గలవాఁడు. ఇతఁడు విశ్రవసునకు
ఇలబిలయందుఁబుట్టినవాఁడు;నరవాహ

నము గలవాఁడు. పార్వతీదేవి శాపము వలన పచ్చనైన యొక కన్నుగల వాఁడు. ఇనుపబ్బనెపి ఱొమ్ముఁడు గల వాఁడు. శంకరుని సఖుఁడు. అని అమ. రావణునకు సవతితల్లి కొడుకు. మూఁడు కాళ్ళు ఎనిమిది పండ్లును మెల్ల కన్నును గల వికృతదేహము గలవాఁడు అని సూ. ఆ. ని.)

**కుబ్జ** సం. వి. ఆ. స్త్రీ.
మఱుగుజ్జు. దుందుభి, ఒకానొక గంధర్వస్త్రీ.
మ. .. పరమేష్ఠి...దుందుభి యను గంధర్వ కామినిం బిలిచి నీవు కుబ్జ రూపంబున మంధర యను పేర భూ లోకంబున నుద్భవించి నీ నేర్చు విధంబున దేవకార్యంబుల నిర్వహింపు మని. ఆది. 6 291.

**కుబ్జము** సం. విణ. (అ. ఆ. అ.)
మఱుగుజ్జు అయినది, గూనుగలది.
కం. అంచెపురము చుట్టిఱికిఁ, బెంత యుఁ గీడంతకంటె నెగ్గ ఱిడీయొ, పొంత చర కుబ్జ వామన, కాంతాదుల లోని పొందుకలిమి దడునదున్. విరా. 1.131.
వ...కౌంతేయులు .. దాస దాసీ కుబ్జ వామన గణంబులం గైకొని యధిక ప్రమద సమద చేష్టితంబుల నుల్ల సిల్లిరి. శల్య. 2.349.

**కుభృత్తు** సం. వి. త్. పుం.
భూమిని ధరించునది, కొండ.
ఉ. అగ్గలమ నందనుండు హరిణావలిఁ గాంచి కుభృత్తటంబు వే,డిగ్గు చు[illegible] చాడ్పునఁ గవెండి మగం టిమి యుల్లసిల్లఁగా, డిగ్గి పఘంబు. సౌప్తి. 1.180.

**కుమతి** సం. వి. ఇ. పుం.
చెడుబుద్ధి గలవాఁడు, దుర్మార్గుఁడు.
తే. కూటికై ద్రోణ భీష్ములు గుమతి యనక,యనుసరింతురు ధృతరాష్ట్రుఁ డును దనూజు, తృష్ణ మానినవాఁడు రాధేయు బోటి,తులువలెల్లను నతని సద్బుద్ధి యండ్రు. ఉద్యో.1.106,286.

**కుమారకుఁడు** సం. వి. అ. పుం.
1. కుమారుఁడు. పుత్రుఁడు.
ఉ. దేవకుమారకుండ యగు...దేజము చందము సూడ. విరా. 5.302,.
2. కౌరవ్య సర్పజాతివాఁడు. ఆది. 2.212.

**కుమారధార** సం. వి. ఆ. స్త్రీ.
ఒకతీర్థము. ఇది పితామహ సరమునఁ బుట్టినది ఇందు స్నానము చేసి త్రిరా త్రోపవాసము చేసినవారు బ్రహ్మ హత్యాది దోషముక్తులగుదురు. అర. 2 275.

**కుమారపట్టము** సం. వి. అ. పుం.
యౌవరాజ్యము.
ఉ. రాజ్యము భూమెల్ల ధృతరాష్ట్రుని యంద వెలుంగుచుండఁ ద,త్పూజ్యు కుమారపట్టమునఁ బొల్చి చరింపఁగ నీవు పొందవుల్, పజ్యతఁ దండ్రి చిత్తము ప్రసన్నతఁ బొందఁగఁ గొల్చి యున్కి సామ్రాజ్యముగాఁ దలంతు దనుక[illegible] దమకున్ ధరాధిపా. ఉద్యో. 3 342.

**కుమార మాతృకలు** సం. వి. ఆ. స్త్రీ.
వీరు ఏడుగురు 1) హవిష 2) కాళి

3) కౌశిక 4) ఉద్ధత 5) శారిక 6) ఆర్య 7) వైధాత్రి. వీరిని 'సప్త మాతృకలు' అనియు నందురు. దేవేంద్రుఁడు కుమారస్వామి శౌర్య ధైర్య పరాక్రమాదులు విని తన ఉంద్రపద్వి మెప్పుడపహరించునో యని యాతని సమయించి ప్రియంబు సేయుడని ఈ సప్తమాతృకలను బంపెను. వీరు వెళ్ళి ఘోరంబుగా కుమారస్వామిపై నడరి యాతని తేజోవిశేషమునకు భయమంది యతని శరణుసొచ్చి "మేము లోకమాతలము. మాయందు నీవు మాతృభావము సేయ నర్హుండవు" అని ప్రార్థించిరి. ఆతఁడు వారి నభినందించి యనుగ్రహించెను.

పిమ్మట ఈ కుమార మాతృకలు "మమ్ము జగత్రయంబునకు మాతలుగాఁ జేయుము. తొల్లి మాతృకలకంటె మేమెక్కుడువారము గావలయు సర్వలోకము తొల్లిటి మాతృకలను గొలువక మమ్మే కొలువ వలయును అని కుమారస్వామిని బ్రార్థించిరి. అందులకు కార్తికేయుఁడు నవ్వి తొల్లి మాతృకల గొప్పతనము మాన్పుట న్యాయము కాదు. మఱొండు వరము గోరుఁడిచ్చెదననెను. వారు జగముల శిశువుల నెల్లప్పుడు పీడించునటుల వరమిమ్మనిరి. కుమారస్వామి కీడు సేయఁ గోరుచున్నారు. ఇది న్యాయమా ? అయినను ఇచ్చెద నన్నాఁడ గాన నట్లే వరమిచ్చితిని. మీకు మ్రొక్కినను కొల్చినను వేడినను దయతో శిశువుల రక్షింపుఁడు. పది యాఱేడుల ప్రాయము వచ్చువఱకే నరులను బాధింపుఁడు. మీకు రక్షకుఁడుగా నా యంశమున బుట్టినవాని నొకని నిత్తునని తన శరీరమునుండి బంగరు రంగుగల యొక పురుషుని బుట్టించెను. వాఁడు స్కందాపస్మారమను పేరి గ్రహమై కుమార మాతృకా రక్షకుఁడయ్యెను. ఆది సప్త మాతృకలు: 1) బ్రాహ్మి 2) మాహేశ్వరి 3) కౌముది 4) వైష్ణవి 5) వారాహి 6) ఇంద్రాణి 7) చాముండి – వీరి కన్న చిన్నలగుటచే వారిని కుమార మాతృకలనిరి. అర. 5.214; 245 మొ. 252.

**కుమార విద్యాధరుఁడు** సం.వి.అ.పుం.
కుమారుఁడైన విద్యాధరుఁడు; రాజ రాజ నరేంద్రుఁడు.
కం. విమలాదిత్య తనూజుఁడు,విమల విచారుఁడు గుమార విద్యాధరుఁడు, త్రమ చాళుక్యుఁడు వివిధాగమ విజితశ్రముఁడు తుహినకరుఁ దురు కాంతిన్, ఆది. 1.4.

**కుమార విషయము** సం. వి. అ. పుం.
కుమారదేశము. దీని ప్రభువు శ్రేణిమంతుఁడు. భీమసేనుఁడు పూర్వ దిగ్విజయ యాత్రాకాలమున నీతని జయించి యపరిమిత ధనములు గ్రహించెను. సభా. 1.243.

**కుమార వీరాశ్రమము** సం. వి. అ. పుం. న.
ఒక తీర్థము. ఇచ్చట ఒక్క మాసము వసియించిన నశ్వమేధ ఫలము లభించును. అర. 2.275.

**కుమారాయుతము** సం. విశ.(అ.ఆ.అ]
కుమారుఁడుగ నయినది.

ఉ. ... కుమారాంచిత శక్తిశాలి ధృతరాష్ట్రుఁడు రాజ్యము సేయుచుండె. ఆది. 5.6.

**కుమారి** సం. వి. ఈ. స్త్రీ.

1. కూఁతురు.

ఆ. ఒక్క కుమారి చతురయగుట పెంచి పత్రనమునెడఁ బ్రమాదమున నెఱింగి, యుగ్గడింప నొల్లఁ డొకఁ డెఱుఁగని, యదియపోలె నుండె నాత్మ నొచ్చి. ఉద్యో. 4.374.

2. కన్య, పెండ్లిగాని పడుచు.

ఉ. భారతపఙ్క్తిలో వినిన భక్తిఁ బఠించిన స్త్రీయు నాయువున్. ..గల్గు... సుపుత్రుని గాంచు సత్పురుష్, గారవ మొప్పఁగాఁ బడయు గర్భిణియున్ వరుసం గుమారియున్. స్వర్గ. 90.

3. కేకయరాజు కూఁతురు, భీమసేనుని (పాండురాజు కుమారుఁడు కాదు) భార్య. ఆది. 4.113.

**కుమారిక** సం. వి. ఆ. స్త్రీ.

కూఁతురు.

వ. ... మత్స్య మహీవల్లభుండు మనంబున సంప్రసన్న మొగంబు సూచి కుమారిక నలంకరించుకొని చెప్పినన. విరా. 5.354.

**కుమారుఁడు** సం. విణ (అ. ఆ. అ.)

భూమియందు మన్మథునివలె సుందరుఁడైనవాఁడు, సుందరుఁడు.

కం. ఆ యమ్మ దితయుఁ దానును, జని యలరించిన తెలుంగు సమంచితముగ జెప్పిన నన్నయ మారవరుఁ బిల్లనియెం బాంచాలి యేద నల్లన నగుచున్. విరా. 4.17.

వ. (ఉత్తర బృహన్నలతో)...నీవును నా పలుకులు గుఱుచ సేయక నీ పెంపునుం బ్రకటంబుగా నయ్యుత్తర కుమారునకు రథంబు గడప నియ్యకొని యయ్యాపదఁ దలఁగవలయు... అనిన. విరా. 4.29. (ఉత్తర కుమారుడు—కుమారుఁడైన యుత్తరుఁడు. విరా. 5.399).

వి. అ. పుం.

1. శిశువు. అయిదేండ్ల లోపలి బాలుఁడు. (సూ. ఆ. ని.)

సీ. ధృతరాష్ట్ర సఖుఁడైన యధిరథుం డను సూతుఁడు ... ఏకతమున, నప్పెట్టె దెఱచి యొప్పు పడుచు. ఆ. వినుత హేమ కవచుఁ గనక కుండల ధరు, ననుపమాన తేజు ఘనుఁ గుమారుఁ గని మనంబులోన ననయంబు విస్మయంబు, నొనరఁ గ్రుచ్చి యెత్తికొని ముదమున. అర. 7.349.

2. ఆదరార్థకము.

(భీష్ముఁడు ఉత్తరునితో)

కం. మెద యొఱఁగఁ జేతి కైదువు, వడ నిను నీ వెఱుఁగకున్న భంగిఁ గనియుఁ గవ్వడి యుపేక్షించె, చెప్పెడు కొలఁదియె వాని కరుణ పెంపు కుమారా. విరా. 5.216.

(భీష్ముఁడు ధర్మరాజుతో)

ఆ. భక్తిగలవు నాకుఁ బ్రజ్ఞాన ఘనుఁడ వట్లగుట నీవు యోగ్యుఁడవు కుమార, సదుపదేశమునకు. శాంతి. 4 263.

3. పెద్దవారు చిన్నవారిని సంబోధించు శబ్దము.

(దుర్యోధనుఁడు దుశ్శాసనునితో భీష్ముని గురించి)
ఆ. ఎల్లవారిఁ గాచు నితఁడని యెప్పుడుఁ దలఁతు మితనిఁ గావవల యుదేమి,యని దలంచెదేని వినుమింద ఱకు నిది,వినఁగ వలయునట్టి పని కుమార. భీష్మ. 1.77.
4. కుమారస్వామి.
(చూ. ఆర. 5.193. మొ. 239వఱకు; ఆది. 3.76; సం. భార. ఆది. 67; శల్య. 2.175 మొ. 193 వ, చూ. చివరి సంపుటము అనుబంధము.)

**కుమారుతనము** వి.
లేత వయస్సు. ముప్పది సంవత్సర ముల వఱకు నుండు వయస్సు. అయిదు సంవత్సరముల [illegible] వయస్సు లనియు, పదునాఱు సంవత్స రముఁ వఱకు నుండు వయస్సు అని యుఁగూడఁ జెప్పుదురు. ఇక్కడ ముప్పది సంవత్సరముల [illegible] వయస్సు యుక్తముగాఁ గనఁబడు చున్నది.
(భీష్ముఁడు [illegible])
చం. ముదుసలివాడైన నాదు బలముం జలమున్ వివిధాస్త్ర శస్త్ర సంపద యును బోయి నీ గురుఁడు భార్గవుచే విను [illegible] నా,పెద[illegible]నవారు పెక్కండల నేమయిరో యెఱుఁగున్ జగంబు నా,ముదిమియు నీ కుమారు తనమున్ వరుసన్ [illegible] గెడున్. ఉద్యో. 4 246.

**కుముదము** సం. వి. అ. పుం. న.
కైరవము, తెల్ల గలువ.
కం. పరమ శమ నిరత సంయమి, వర మానస కుముద హాస వర్ధన చంచచ్చరణ నఖ చంద్రికా వి,స్ఫుర ణా చిత్రప్రకార [illegible]. విరా. 1.35.

**కుముదాక్షుఁడు** సం, వి. అ. పుం.
క్రమపకౌదుఁడు,సర్ప[illegible]వాఁడు ఆది. 2.[illegible].

**కుముదుఁడు** సం. వి. అ. పుం
1. క్రమపకౌదుఁడు, సర్పజాతివాఁడు. ఆది,. 24.
ఇతఁడు ఒంరాముఁడు శరీరము విడుచు సర్పవర్ణనిని సేవింపవచ్చును. మౌస. 76
2. ఒక వానరవీరుఁడు.
కం. అఱువది కోటులు గపివరు,లు అఱ జగ[illegible] నొకట నువ్వెత్తు గొనం,ఉఱిగొన్న యట్లు [illegible], [illegible] కుముదు[illegible] గుదెంచి నృపవరు గనియెన్. ఆర. 7.36.
3. కుమారస్వామి [illegible] ఒక సైనికుఁడు,
వ. ... అద్[illegible] జిత్రాభరణ వర్మాయుధ ధరులును వివిధ ప్రకా రులు నగు గజకర్ణ నికుంచ కుముదాదు లైన సైనికులు [illegible] యుణ్ణిస్సిరి. శల్య. 2.183.

**కుమ్మరి** దే. వి.
కుండలు చేసి జీవించువాఁడు.
కం. విను మృత్[illegible] [illegible] నమ వగుటఁ జేసి [illegible] [illegible] గా,జను [illegible] గుమ్మరి కోలను

సారెఁబోలితం దలఁచి చూడుమెదన్.
అను. 1.16.

**కుమ్మరికోలం** దే. వి.
కుమ్మరివాఁడు సారెత్రిప్పు కఱ్ఱె. చూ. కుమ్మరి.

**కుమ్మరిసారె** దే. వి.
కుమ్మరి కుండలు చేయుటకుపయోగించు చక్రము.
తే. ధాత్రి కుమ్మరిసారె విధమునఁ దిరిగె. ఉద్యో. 4.116.

**కుయి** దే. వి.
1. రక్షణము,
వ. (విరటుఁడు) కురునాథుఁడు భీష్మ ద్రోణ కర్ణ కృపాశ్వత్థామాది యోధ వీరులు బెరసిన యుత్తరంబునఁ బసులఁ బట్టిన నతండు బృహన్నల సారథింగాఁ గైకొని యొక్కరుండ కుయివోవుట విని విషాద వేదనా దోదూయమాన మానసుండగుచు. విరా. 5.233.
2. మొఱ, ఆర్తధ్వని.
ఆ. అనదనైతి నిచట నాలి కుయ్యాలింపుఁ, దకట మీరు గలుగ నాక్రమించి నన్నుఁగట్టి సూతనందను లిమ్మెయి, వెఱపు లేక భంగపఱచువారు. విరా. 3.19.

**కుయివోవు** దే.అ. క్రి. (కుయి+పోవు)
రక్షకముగా పోవు.
(చూ. కుయి, 1వ ఉదా.)

**కుయిగాఁచు** దే. అ. క్రి. (కుయి+ చేను)
రక్షకముగాఁ దోవు.
చం. అసమున మీఁదెఱుంగక మహాగ్రహ వృత్తిఁ గడంగి చెచ్చెరం, బసులకుఁ గూయిగాఁ జనియెఁ బాపఁడు కౌరవసేన యేడ యొంటి సనుట యేడ నాకిది కడింది విచారము పుట్టె. విరా. 5.234.

**కుయ్యాలించు** దే. అ. క్రి.
మొఱ విను. (చూ. కుయి. 2వ ఉదా.)

**కుయ్యి** దే. వి. కూయి.
మొఱ, ఆర్త ధ్వని.

**కురంగ దేశము** సం. వి. అ. పుం.
ఒక దేశము.
వ. గంధమాదన సంగతయైన యింద్రతోయయుం గురంగ దేశ గతయగు కరతోయయుం ద్విరాత్రోపవాసోపేత స్నాతకులకు నశ్వమేధ ఫలంబు గలుగంజేయు. అను. 2.73.

**కురంగము** సం. వి. అ. పుం.
జింక, ఇంచుకంత యెఱుపువన్నె గల పెద్ద యిఱ్ఱి. "కురంగ ఈషత్తామ్రః స్యాద్ధరిణాకృతికో మహాన్,"
వ. ఇట్లు శినిపుంగవుండు సింగంబు వాదివిన కురంగంబుఁ గాచు చందంబున ధృష్టద్యుమ్ను రక్షించి తొలంగఁగొనిపోయె. ద్రోణ. 3.126.

**కురకుఁడు** సం. వి. అ. పుం.
కద్రువకొడుకు. సర్పజాతివాఁడు. ఆది. 2.4.

**కురరి** సం. వి. ఈ. స్త్రీ.
ఆఁడు గొఱ్ఱె.
వ...అప్పుడు పాంచాలియుసుభద్రయుఁ జిత్రాంగదయు నులూపియు సపుత్రయగు నుత్తరయు మొదలుగా గల యట్టి మగువలుం గురరీనిచయ నాదం

బుల చంపంబు దోఁప నాక్రంపనంబు సేసిరి. ఆశ్ర. 1.142.

కం. తనయుఁ బళువఱిచి తద్వపఁ, గొని వేల్చినఁ జూచి యార్త కురరీ నాదం,బున నేడ్చిరి కడు నడలుగఁ, బసపుధ్యలు నూష్పడును సుత స్నేహమునన్. అర. 3.215.

**కురవకము** సం. వి. అ. పుం. ఎఱ్ఱ గోరింట.

వ. దేవయాని యా వనంబునఁ గన్యా కలుం దానును ..నవ వికచ కుసుమ కుమార నికర భరిత సహకార కుర వక వకుళాశోక తమాల సాలచ్ఛాయా శీతల సికతా తలంబున నిష్ట వినో దంబుల మన్న యవసరంబున. ఆది. 3.155

**కురియించు** దే.స. క్రి. (√ కురియు) కురియఁజేయు, వర్షించు.

వ. అని స్తుతియించి పర్జన్య ప్రసాదం బున మహావృష్టి గొడుకుల పయిం గురియించి యయ్యురగుల విగత సంతాపులంజేసి కద్రువ. ఆది. 2.47; అర. 3.206.

**కురియు** దే. అ. క్రి. వర్షించు,

సీ. వలసిన యప్పుడ వానలు కురి యుట సస్యసమృద్ధి ప్రశస్తమయ్యె. ఆది. 5.3.

కం. అత్తఱిఁ బాషాణంబులు,నెత్తురు నెమ్ములను గురిసె నిష్ఠుర నినదా, యత్తమయ నభము; పిడుగుల మొత్తం బులు వడియె నగరమున నెల్లెడలన్. ఉవో. 4.160.

సీ. వరుస నేనుఁగుల కురిసిన దాన ధారావళి దగు కలయంపి గాఁగ. విరా. 3.74.

వ. అవ్వాయుసుతుండు సావమి యెఱింగి భూపతి పెనంగు భంగియుఁ గనుగొని మెచ్చి సురప్రకరంబులు పుష్పవర్షంబులు గురియ. శల్య. 2.267.

కం. ఈరసమునఁ గదిసి శరా,సార ముపైఁ గురియ నీవు సక్రోధుఁడవై పేరురమున వెస నాటిన,తోరంబగు నారసమునఁ ద్రుళ్ళి కెడసెనే. కర్ణ. 3.38.

ఆ. ... అగ్గలముగఁ గురియు తేని యలకుఁ గొంకు. విరా. 2. 304.

స. క్రి. వర్షింపఁజేయు, కురియించు.

కం. నందినియు ... అంగ విక్షేపం బున నంగారవృష్టిఁ గురియుచు. ఆది 7.106.

వ. అవ్వాయుసుతుండు సావమి యెఱింగి భూపతి పెనంగు భంగియుఁ గనుంగొని మెచ్చి సురప్రకరంబులు పుష్పవర్షంబు గురియ. శల్య. 2.267.

తే. జోడులొక్కట వాలంప సోన గురియ. ... విరా. 3.168.

తే. ఒండొరుల దోయిళుల నినుపొంపఁ జేయు,నక్షత ప్రకరంబు లనో క్క మస్తకములఁ బోసిరి మంగాంప కల్ప లతలు విరులు గమియ నొండొంటిపై గురియుసట్లు. విరా. 5.397.

(దట్టముగా రాల్చు అని భావము)

వ హవ్యకవ్యంబులకు నతిథి పూజ నంబులకు నిజాహారంబులకు సద్వి

జావలి సంతోషింప నింపారు పాలు వారికిం గురియుదుము (ఇటు ఎక్కువ గానిచ్చు అని భావము). అను.3.69; ఆది. 4.157.

**కురుఁడు** సం. వి. ఉ. పుం.
కౌరవ వంశమునందలి యొక రాజు- సంవరణునకు తపతికిఁ బుట్టినవాఁడు. పాండవులకు ధార్తరాష్ట్రులకు మూలపురుషుఁడు. ఇతని పేరనే కురుక్షేత్ర మేర్పడినది. ఆది. 4.112; శల్య. 2.214.
(చూ. కురుక్షేత్రము)

**కురుకుమారుఁడు** సం. వి. అ. పుం.
1. గాంధారీ ధృతరాష్ట్రుల కొడుకు. వీరు నూర్వురు: 1) దుర్యోధనుఁడు 2) దుశ్శాసనుఁడు 3) దుస్సహుఁడు 4) దుశ్శలుఁడు 5) జలసంధుఁడు 6) సముఁడు 7) సహుఁడు 8) విందుఁడు 9) అనువిందుఁడు 10) దుర్ధర్షుఁడు 11) సుబాహువు 12) దుష్ప్రధర్షణుఁడు 13) దుర్మర్షణుఁడు 14) దుర్ముఖుఁడు 15) దుష్కర్ణుఁడు 16) కర్ణుఁడు 17) వివింశతి 18) వికర్ణుఁడు 19) శలుఁడు 20) సత్త్వుఁడు 21) సులోచనుఁడు 22) చిత్రుఁడు 23) ఉపచిత్రుఁడు 24) చిత్రాక్షుఁడు 25) చారుచిత్రుఁడు 26) శరాసనుఁడు 27) దుర్మదుఁడు 28) దుర్విగాహుఁడు 29) వివిత్సుఁడు 30) వికటాననుఁడు 31) ఊర్ణనాభుఁడు 32) సునాభుఁడు 33) నందుఁడు 34) ఉపనందకుఁడు 35. చిత్రబాహుఁడు 36) చిత్రవర్మ 37) సుకర్మ 38) దుర్విమోచనుఁడు 39) అయోబాహువు 40) మహాబాహువు 41) చిత్రాంగుఁడు 42) చిత్రకుండలుఁడు 43) భీమసేనుఁడు 44) భీమబలుఁడు 45) బలాకి 46) బలవర్ధనుఁడు 47) ఉగ్రాయుధుఁడు 48) సుషేణుఁడు 49) కుండధారుఁడు 50) మహోదరుఁడు 51) చిత్రాయుధుఁడు 51) నిషంగి 53) పాశి 54) బృందారకుఁడు 55) దృఢవర్మ 56) దృఢక్షత్రుఁడు 57) సోమకీర్తి 58) అనూదరుఁడు 59) దృఢసంధుఁడు 60) జరాసంధుఁడు 61) సరుఁడు 62) సువాక్కు 63) ఉగ్రశ్రవుఁడు 64) ఉగ్రసేనుఁడు 65) సేనాని 66) దుష్పరాజయుఁడు 67) అపరాజితుఁడు 68) కుండశాయి 69) విశాలాక్షుఁడు 70) దురాధరుఁడు 71) దృఢహస్తుఁడు 72) సుహస్తుఁడు 73) వాతవేగుఁడు 74) సువర్చసుఁడు 75) ఆదిత్యకేతువు 76) బహ్వాశి 77) నాగదత్తుఁడు 78) అగ్రయాయి 79) కవచి 80) క్రథనుఁడు 81) కుండుఁడు 82) ధనుర్ధరుఁడు 83) ఉగ్రుఁడు 84) భీమరథుఁడు 85) వీరబాహువు 86) అలోలుపుఁడు 87) అభయుఁడు 88) రౌద్రకర్మ 89) దృఢరథాశ్రయుఁడు 90) అనాధృష్యుఁడు 91) కుండభేది 92) విరావి 93) ప్రమథుఁడు 94) ప్రమాథి 95) దీర్ఘరోముఁడు 96) దీర్ఘబాహువు 97) వ్యూఢోరువు 98) కనకధ్వజుఁడు 99) కుండాశి 100) విరజసుఁడు. ఆది. 5.107.
సంస్కృతము వావిళ్ళవారి ప్రతిఆది. 117లో కుమారులు నూర్వురని చెప్పి

106 పేర్లిచ్చియున్నది. వారు 1. సత్యసంధుఁడు (60. జరాసంధుఁడు తర్వాత) 2. కుండధారుఁడు (81. కుండుడు తర్వాత) 3. వీరుఁడుఁ 84. భీమరథుఁడు తర్వాత) 4. చిత్ర కుండలుఁడు (95. విరావి తర్వాత) 5. వీర్యవంతుఁడు (92. దీర్ఘరోముని తర్వాత) 6 మహాబాహువు (96. దీర్ఘ బాహువు తర్వాత).ఇందుమహాబాహువు 40వాఁడుగ వచ్చియున్నాఁడు. నామ పరిగణనమున సంస్కృత భారతము కలుషితమైన దనక తప్పదు.

2 గాంధారీ ధృతరాష్ట్రి పుత్రులతో జోడుగా తిరుగు ఒకానొక రాజ కుమారుఁడు. చూ. చిత్రరథుఁడు. 1వ అర్థము.

**కురుక్షేత్రము** సం. వి. అ. న. ఒక పుణ్యక్షేత్రము. కౌరవ పాండవ సంగ్రామ మిచ్చట జరిగినది. ఇది ఇప్పటి ఢిల్లీ ప్రాంతమునఁ గలదు. ఇది నైమిశారణ్యమున మూఁడు పుష్కరములతోఁ గూడియున్నది. ఈ కురుక్షేత్రమున నున్నవారిని స్వర్గలోకవాసులని యందురు.ఇయ్యది దృషద్వతికి ఉత్తరమున సరస్వతికి దక్షిణమునసున్నది. ఆ కురుక్షేత్ర శమంత పంచకములు నడుమ రామ హ్రదము నడుమ బ్రహ్మ యుత్తరవేది యనబడునట్టి కురుక్షేత్రము మెట్టిన వారికిఁ గురుక్షేత్రమునకుఁ బోయెద మనినవారికిఁ గురుక్షేత్రమున వసి యించెదమని తలంచిన వారికి సర్వపాపక్షయమయి తదనంతరమున విష్ణుస్థానమున విష్ణువునర్చించిన నశ్వమేధఫలము కలుగును. ఆది. 2.257, 258,259. పూరు వంశజుఁడైన సంవరణునకు తపతియను దాని యందు కురుఁడను మహారాజు జన్మించెను. ఈతఁడు పుణ్యశీలుఁడట, ఇతఁడొకనాఁడు ఇప్పటి యీ కురుక్షేత్ర భూమిని దున్నుచుండెను. అప్పుడు ఇంద్రుఁడు వచ్చి యేల దున్నుచుంటివని యడిగెను. ఇచ్చట పుట్టిన జనులందఱు శాశ్వతముగా స్వర్గమునకరుగ వలయునని దున్నుచుంటిననెను. దేవేంద్రుఁడు నవ్వి గేలిసేయుచుఁ బోయెను. కురుఁడు తన పనిని వదలలేదు. పలుమారా దేవపతి వచ్చి పరిహాస వాక్యములు పల్కుచు బోవుచుండెను. కురుఁడు తన నిష్ఠ వదలక యెల్లపుడు దున్నుచునే యుండెను దేవతలందఱు ప్రేరేప దేవేంద్రుఁడు కురుని యొద్దకు వచ్చి యతనితో 'ఈ పుణ్యక్షేత్రమున నిరాహారులై దేహంబు విడిచిన వారలకును ఇందు యుద్ధము చేసి యే ప్రకారమున మృతిఁ జెందిన సమస్తజంతువులకును సురలోకప్రాప్తి కలిగెడు' మని పల్కి నిజస్థానమునకుఁ బోయెను. పోవుచు ఈ కురుక్షేత్ర మందలి ధూళి గాలికెగసి వచ్చి శరీరమున నంటుకొనెనేని యా నరుని పాపములన్నియు నశించి మరణానంతరము ఉత్తమ గతులు ప్రాప్తించునని పల్కెను.

కురుఁడు దున్నుటచే నాఁటినుండి ఈ భూమికి కురుక్షేత్రము అను పేరు

వచ్చెను. శల్య. 2.215, 216, 217.
చూ. కురుజాంగలము.

**కురుజ** దే. వి.
ఇది 'గురుజ'గా నిఘంటువులు తెల్పుచున్నవి. సం.మున ఈ తావున 'గురుజ' శబ్దమే కలదు. మఱి పాఠాంతరములు కూడ లేవు. ఆనందవారి ప్రతిలో 'కురుజ' అనియుఁ బాఠాంతరము 'గురిజ' అనియుఁ గలదు. సూ. ఆ. ని. దీనిని 'గురిజ'గానే గ్రహించినది. గురివెంది కూరగాయ, ... ఆంధ్రదేశమునఁ గానరాదు. మఱే దేశముననైనఁ గలదేమో. ఆకులంములు తిను ఋషిపుంగవులు వాడెడివారేమో తెలియదు. 'కురుజ'కూడ ఒక కూరాకు దినుసైనటులను గాన్పింపదు. ఇంకను ఇది విచార్యము (చూ. గురుజ)

**కురు జనపదము** సం. వి. అ. పుం.
కురుదేశము.
వ. కురుపాంచాల చట్లం బాంచాల చేది ... మగధ దేశంబులు సుభిక్షంబులు. విరా. 1.62.

**కురుజాంగలము** సం. వి. అ. న.
1. కురుక్షేత్రము. ఇది కామ్యక వనమునందలి ఒక ప్రదేశము.
సీ. ... కురుజాంగలంబునఁ బరిమనిష్ఠ. ఆ. నశ్వమేధ ముఖములైన రాజార్హ యజ్ఞములు పెక్కు సేసె... సుహోత్రుఁడు. ద్రోణ. 2.198, ఉద్యో. 1.228.
2. కామ్యక వనమునందలి ఒక ప్రదేశము.
(మైత్రేయుఁడు ధృతరాష్ట్రునితో)
చం. ... కామ్యక వనంబను మహా విపినంబుననున్న పాండవేయుల కడ నుండి వచ్చితిఁ గురూత్తమ నీసుతు నిన్నుఁ జూడఁగన్.
వ. ఏను తీర్థ దర్శనార్థంబు పరిభ్రమించుచుఁ గురుజాంగలంబునకరిగి యందుఁ గురుకులోత్తములైన పాండుపుత్రులఁ జూచితి. అర. 1 94,95.
చూ. జాంగలము.

**కురుతీర్థము** సం. వి. అ. న.
ఒక పుణ్యక్షేత్రము. ఇది తైజసమను తీర్థమునకుఁ దూర్పునఁ నుండును. దీనిని జూచినవారికి స్వర్గద్వారము తెఱవఁబడును ఆర. 2.267.

**కురుదేశము** సం. వి. అ. పుం.
కౌరవరాజ్య ప్రదేశము.
కం. .. కురుదేశాహ్లాదన,మును నగరవాద్యకంబు మోపెదలించెన్. విరా 1.170.

**కురునాథుఁడు, కురుపతి, కురురాజు**
1, సుయోధనుఁడు. విరా. 3.123; విరా 4.11; విరా. 5.55.
1. ధృతరాష్ట్రుడు. శల్య. 2.360.

**కురుపితామహుఁడు** సం. వి. అ. పుం.
భీష్ముఁడు.
ఆ. కురుపితామహుండు గురుబుద్ధి నంద్రాదు,లకును మాననీయుఁ డకుటిలాత్మ, కుండు పరశురాము కోదండవిద్యాది సుగుణములకునెల్ల. శాంతి. 1.336.

**కురుబలము** సం. వి. అ. న.
కౌరవ సేన.

చం. కురుబల మేగుదెంచెనదె గోవుల
విట్టుఱ బట్ట. విరా. 4.20.

**కురులు** వి.
శిరోజములు. తలవెండ్రుకలు, ముంగురులు, అలకములు.
సీ. ఇందుబింబము మీది కందు చందంబున,గురులు నెమ్మొగమున నెరసియుండ. విరా. 2.138.

**కురువిషయము** సం. వి. అ. పుం.
కౌరవ దేశము.
(సన్న్యాసిరూపము ధరించి ధర్మరాజు విరాటునితో)
కం. ద్విజుఁడఁ గురువిషయ జాతుఁడ. విరా. 1.191.

**కురువు** సం. వి. ఉ పుం.
కురు అను పేరు గలిగిన భూమి.
సీ. కురు భూము లుత్తర కురువులకంచెసు,సభిక లక్ష్మీయుక్తి నలిశయిల్లె. ఆది. 5.3.

**కుర్కురము** సం. వి. అ. పుం.
కుక్క.
సీ. ... అఖిల జంతువులను నచటనచట, వసియించి సుఖముండు వానిలోనొక్క కుర్కుర మెప్డు భక్తిమెఁగొలిచి తిరుగు. శాంతి. 3.92.

**కుఱంగలి** దే. వి. ఔ.
సమీపము, చేరువ.
వ. అనిన గంధర్వుండు పెద్దయుం బ్రొద్దు విచారించి యిచ్చోటిఁ గుఱంగట నుత్కచంబను పుణ్యతీర్థంబునందు దపంబు సేయుచున్నవాని ధౌమ్యుండను బ్రాహ్మణుని. ఆది. 7.156.
విణ.
సమీప స్థలము, చేరువైనది.
వ. ... ప్రభాసంబను తీర్థంబునకుఁ జని యందులకు ద్వారవతిపురంబు [illegible] యని విని. ఆది 8.163.

**కుఱు** దే. క్రి. విణ. (క. త. కుఱు; వృత్తియందు కుఱుచే శబ్దముయొక్క [illegible] లోపింపఁగా [illegible] రూపము.)
కొంచెముగా
కం. వలపలి [illegible] గంగాఁ దుఱుమిడి కుఱుమాపుడు బట్టం,బలవడఁ గట్టి జరర వ,ల్కలమున నెవ్వేఁగు జన్నుగవ గప్పిచగన్. విరా. 1.291.

**కుఱుకు** దే. వి.
ప్రోగు, రాశి, గుట్ట.
మ. [illegible] గట్టె భటాంగసంబులు రజ[illegible] ప్రవాహంబుల పఱచెన్ నెత్తురు భూతకోటి విహరింపన్ బ్రస్తుతింపన్ సురల్. ద్రోణ. 4.83.
వ. ప్రోవులు గొనియున్న ప్రేవుల వలన లావుగల యంచపిండు పేరాఁకలి నటమువిం బెఱికినఁ గుఱుకులు గట్టిన మృణాళ నాళంబులనొప్పు కమలాకరోద్దేశంబులఁ గ్రేపసేయు ప్రదేశంబులును. విరా. 3.236.
[illegible]. గొడుగులు పఱియలు గుఱుకులు గొనుటన్. స్త్రీ.2.3.

**కుఱుకులు గట్టు, కుఱుకులు గొను**
దే. అ క్రి.
ప్రోవులుగా నేర్పడు, గుట్టలుపడు.

**కుఱుచ** దే. విణ. (వృత్తి[illegible] దీనికి [illegible]యెడల అంత్యవరలోపము.చూ, కుఱు).

హ్రస్వము. పొట్టిది; చిన్నది
సీ. కుఱుచ చేతులు మిడిగ్రుడ్లును గడకొన్న లఱటులు మఱి చుంచు తలలు నమర. ... ఆది. 1.300.
కం. ఇన్నగమునందు గాండివ, మున్నది యదిగాని మద్భుజోద్రేక విలా,సోన్నతికోర్వవు పెద్దయు, నన్నువలీ విండ్లు గుఱుచ లలఁతి బలంబుల్. విరా. 4.105.
తే... కుఱుచ తూపు,... బొద్దుండు పలువుర సమయఁ జేసె. కర్ణ. 2.229; శాంతి. 2.206.

**కుఱుచసేయు** దే. స. క్రి.
త్రోసివేయు, ...
వ. ... నీవును నా ... గుఱుచ నేయక నీ పెంపును బ్రకటంబుగా నయ్యుత్తరకుమారునకు ... గడప నెయ్యకొని. విరా. 4 29.

**కురపాల్ (లు)** దే. వి.
కొంచెముగా పాలు.
కం. కడు నర్మిలిఁ గ్రేపుం జను, గుడుపఁదొడఁగె నొక్క సురభి గుఱు పాల్బెరయుంబడు వత్సవక్త్ర ఫేనము, సుడిగాలిం దగిలి పడియె సౌదపై ననఘా. శాంతి. 3.517.

**కుఱుమాపుడు** దే. విశ.
కొంచెముగా మాసినది. చూ. కుఱు.

**కుఱువు** దే. వి.
ఊరువు, తొడ.
వ. అక్కోమలి యొక్కనాఁడు దన కుఱువు దలయంపిగాఁ గృష్టాజినాస్త రణంబున నిజనాథుండు నిద్రితుండై యున్న యవసరంబున ... ఆది. 2.157.

వ. ... మఱి యదియునుంగాక శ్రీ భాగంబైన డాపలి కుఱువెక్కక పుడపభాగంబై పుత్రారోహణ యోగ్యంబైన నా వలపలి కుఱు వెక్కితి గావున నా పుత్రునకు భార్య వగుమనిన. ఆది. 4.138.
వ. ఒక్కనాఁ డబ్బాలకు కుఱువు ... ఆర. 3.210.

**కుఱ్ఱ** దే. విశ.
చిన్నది, లేఁత వయస్సు గలది (కొన్ని చోట్ల సమాసోత్తర పదంబుగా నుప యోగింపబడును).
(చూ. అల్లుఁగుఱ్ఱ, ..., ...గుఱ్ఱ.)
వి.
బాలుఁడు, పిల్లవాఁడు.
సీ. ... మేసును జెన్ను ..., యెప్పుడు పొదసూపె దింకఁ గుఱ్ఱ. ద్రోణ. 2.337.
కం. నీ చక్కదనము నేనే, ... గలుగఁ గందురా రాపుఱ్ఱా. పారాం. భీష్మ. 3.155.
విశ.
చిన్నవాఁడు, లేఁత వయసు వాఁడు.
తే. ... నీకేల రాధ,కొడుకతండను ... కొడుకుఁగుఱ్ఱ. ఉద్యో.4.59; ద్రోణ. 4.136.

**కుఱ్ఱి** దే. వి. ...యావు, ఆవు.
మత్త ... నాలుగేన్పాడి కుఱ్ఱుల నీఁడె ..., ...ద్రావుచు సుంచఁగాన్. ఆది. 5.218.
చం. ... రాజ్యము, గొనినగు నయ్యు ... ఆది. 7.101.

**కులంపునము** సం. వి. అ. న.

ఒక పుణ్యతీర్థము. ఇచ్చట స్నానము చేసినవారి కులము పవిత్రమగును. ఆర. 2 263.

**కులకన్యక** సం. వి. ఆ స్త్రీ.
తల్లిదండ్రుల యధీనమునందున్న యవివాహితయగు బాలిక.
కం. కులకన్యలకు వేడుకఁ, దలవీడుల బరులతోడి రగుమాటలు... గునే గురుజనముల కాక ...వాదు పురుషార్థనిధీ. అను. 1.51.

**కులకాంత** సం వి. ఆ. స్త్రీ.
ధర్మపత్ని.
కం. నా కులకాంతలనెల్లను, నీకుం బనిసేయఁ బనిచి నెయ్యంబున నే, నీ కనుసన్నన మెలఁగెద విరా. 2.124

**కులక్షయము** సం. వి అ. పుం.
వంశనాశనము.
వ. కావునఁ బాండవులతోడి భండనంబునఁ గులక్షయము ... తప్పదు. ... 2.201.

**కులగురు డు** సం. వి. ఉ. పుం.
వంశమునందుఁ బెద్ద.
వ.... తన్నుం బరివేష్టించినం గులగురుండగు నమ్మందాకినీ నందనుండు వారినందఱం జూచి కొలిపించుకొని యుండె. భీష్మ. 3.419.

**కులఘ్నుఁడు** సం. విణ. (అ. ఆ.అ.)
వంశఘాతకుఁడు, వంశమును నాశనము చేయువాఁడు.
కం. కులనాశనము సేసినఁ దత్కుల ధర్మములడఁగు నష్ట కులధర్ముల కుం, గలుగును దుస్సంచరము, కుల ఘ్నులేఁగుదురు నరక కూపంబుల కున్. భీష్మ. 1.187.

**కులజ** సం. విణ. (అ. ఆ. అ.)
గొప్ప కులమునఁ బుట్టినది; గొప్ప కులము...
కం. ...భామిను, లతి ధనవతులయ్యుఁ గులజలయ్యును ననలం, కృతలయ్యెదు మాంగల్య రహితలయ్యెదుఁ గృపణవృత్తి నెదియు మొదలుగాన్. ఆది. 4.229.
సీ, ... తులువ పిమ్మట నిన్ను దూషించు ... నిజముగాఁ గొనుట. అను. 4.384.

**కులజనుఁడు** సం. వి. అ. పుం.
వంశమునందు పెద్ద, ...
వ. .. సుయోధనుండు సింహాసనాసీనుండై యున్నఁ జూచి తల్లిచిత్తంబున గర్హించుచు నరనిచె... కులజన చిత్త ప్రకారంబును ... బల పరాక్రమంబులుఁ దెలియునట్లుగాఁ దెఱుగుపడం జెప్పె. ఉద్యో. 3.388.

**కులట** సం. వి. ఆ స్త్రీ.
కులము విడిచి పోవునది. అసతి, ఱంకుటాలు.
సీ. ... కులటయన్నము వనితోప జీవనశీలు నన్నంబు అభోజ్యమండ్రు. శాంతి. 1.322.

**కులదూషకుఁడు** సం.విణ. (అ.ఆ.అ.)
వ. ...దూషించి కులంబు రక్షించుట ధర్మవు. ఆర. 1.50.

**కులధర్మము** సం. వి. అ. పుం.
వర్ణాచారవిధి.
సీ. జాతిధర్మములుఁ దేశజధర్మములుగులధర్మములును, గుణధర్మములును గాయంబు వికృతులఁ గాల పర్యయముల వచ్చు నాపద్ధర్మ వర్తన

మఱి అ. గాంగేయు ధర్మోపదిష్టైదు గలవు అను. 52.6.

**కులపతి** సం. వి. ఇ. పుం.

పదివేల మంది శిష్యులను అన్నపానాదులచేఁ బోషించి యధ్యయనము చేయించు బ్రహ్మర్షి.

వ. కులపతి సన్నిధియగుట నిలాతలంబునఁ గూర్చున్న యజ్ఞనాథు నమస్కరించి నాసీనుండై (ఇచ్చట వంశమునకు మూల పురుషుఁడు అను నర్థమును జెప్పవచ్చును.) శల్య. 2.360.

కం. ... లైలాపదములఁ గుసుమంబుల బూజించి యర్ఘ్యముకు గోవును నకులపతికి నిచ్చె. శాంతి. 6.268 అను. 2.334.

శ్లో॥ మునీనాం దశసాహస్రం యోఽన్నదానాది పోషణాత్, అధ్యాపయతి విప్రర్షిరసౌ కులపతిః స్మృతః (వాచ)

**కులపర్వతము** సం. వి. అ. పుం.

కులశైలము.

సీ. ... కులపర్వతములు గూర్చి యొండొంటితోఁ దాఁకంగ పికిమై బిన్నదాన. విరా. 2. 34.

ఇవి ఏడు 1) మలయము 2) శక్తిమంతము 3) వింధ్యము 4) పారియాత్రము 5) మహేంద్రము 6) ఋక్షవంతము 7) సహ్యము. భీష్మ. 1.34.

శ్లో. మహేన్ద్రో మలయస్సహ్య శ్శుక్తిమాన్ ఋక్షవానపి విన్ధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః. సం. భార. భీష్మ. 9.10,11.

తిక్కనగారు ఇందలి గంధమాదనమును వదలి ఋక్షవంతమును దీసికొనుటకు ఈక్రింది శ్లోకమాధారమేమో ఇది కొన్ని భారతప్రతుల యందుండ వచ్చును

శ్లో॥ మహేంద్రో మలయః సహ్యః శక్తిమాన్ ఋక్షపర్వతః వింధ్యశ్చ పారియాత్రశ్చ సప్తైతే కులపర్వతాః

**కులపాలిక** సం. వి. ఆ. స్త్రీ.

కులస్త్రీ, మంచి కులమును శీలమును గల యాఁడుది.

వ. ... బలదేవాదులుం దగిన తెఱంగున నప్పాండురాజ మహిషిం గని రక్కులపాలికా తిలకంబు కులకంబలం బెఱిఁగిన మేనితో మాననీయ చరిత్రుండగు నద్దేవకీపుత్రు సంభావించె. అశ్వ. 3.163.

**కులపాంసనుఁడు** సం. విణ. అ. పుం.

వంశమును జెడఁగొట్టువాఁడు, దురాత్ముఁడు.

సీ. .. ఇక్కులపాంసను నిట్టులేను, గదిసియుఁ గ్రమ్మఱఁ గిరిపురంబునకుఁ బోనిత్తునే, ధృతరాష్ట్రుడింత వగలఁ ఆ. బొగులువాఁడుగాక పోడిమితో నుండు,వాఁడె శల్య. 2.242. విరా. 2.175.

**కులపుత్రుఁడు** సం. వి. అ. పుం.

ఉదాత్తమైన కులమునఁ బుట్టి ఉత్తమ శీల స్వభావాదులు గలవాఁడు.

కం. కులపుత్రులైన సద్భృత్యులకును సత్కారమర్థితోఁ జేయుదె వారలు నీరణస్తవమున నిమ్ములఁ గృతము దలంచి ప్రాణములు విడుతురనిన్. సభా. 1.38.

**కులబ్రాహ్మణుఁడు** సం. వి. అ. పుం.

పితృ పితామహ క్రమమున వచ్చిన విప్రుఁడు. ఇచ్చట బ్రాహ్మణ శబ్దము చేత నేఁడు మనకుఁ గనఁబడు వైదికకర్మములు చేయించు పురోహిత నామక బ్రాహ్మణులను స్పృహకుఁ దెచ్చుకొని నన్నయ యట్టివాఁడని తలంపరాదు. ఇక్ష్వాకు వంశీయులకు వసిష్ఠునివలె నన్నయ చాళుక్యులకు పురోహితుఁడు మంత్రియునై యుండ వచ్చును. గంటమొకచేత ఖడ్గమొక చేతఁ బట్టు బ్రాహ్మణులు అమాత్య శబ్దముచేతను గంటము పురోహితత్వ మువహించు బ్రాహ్మణులు కులబ్రాహ్మణ శబ్దముచేతను మంత్రులు పిలువఁబడిరేమో.

సీ. తన కులబ్రాహ్మణు ననురక్తు, నా నిత్య సత్యవచను మత్యమరాధిపాచార్యు సుజను నన్నపార్యుఁ జూచి. ఆది 1.9.

**కులభేదము** సం. వి. అ. పుం.

కులద్వేషము.

కం. నీదెసఁ గోపించునె కుల,భేదముగాఁ బలుకుటయును బిడ్డలఁ జెఱుపం,గాదని కినియుదు లేచన,రాదలఁతును నిన్ను నిష్ఠురంపుఁ బలుకులన్. భీష్మ. 3.443.

**కులము** సం. వి. అ. న.

1. జాతి, తెగ.

వ. .. పక్షికుల ప్రకరానేకభంగి విరుతాకర్ణనంబులను వినోదించుచు (పక్షికులము = పక్షిజాతి· పలురకములైన పక్షులు) విరా. 1.147.

ఉ. ఇయ్యరవిందగంధి కులమేమి. విరా. 2.40.

(కులము = బ్రాహ్మణక్షత్రియాదులలో ఏ జాతి అని అర్థము)

2. సజాతీయ ప్రాణిసమూహము.

ఉ. భీముఁడు ధార్తరాష్ట్రకుల భీషణ రోషుఁడు విరా. 1.177.

సీ. ... వాలఖిల్యాది మునీంద్రులు సిద్ధులు శాఖలఁ జెందియుండు విహగంబుల విధమున వసింతురు. శాంతి. 6.598.

3. వంశము.

కం. నాచిత్తము తాదృశకులకు,గోచరమే యస్మదీయ కులజన సంశీ,లాచార మహిమ యట్టిది,యె విరా. 3.327

వ. అని పలికి తమ కులంబు పేర హవ్యుని కొడుకుల చేత సంచిన విధంబు. అను. 1.127.

**కులమువాఁడు** వి.

సజాతీయుఁడు, తన కులమునకుఁ జెందినవాఁడు.

ఉ. కంసుఁడు నిట్లు తండ్రిమది గందెడు [illegible] ధర్మవి,ధ్వంసము సేసినం,గులమువారలు నాకెఱిఁగింప నేను దు,ర్మాంసము గోయు వైద్యుని క్రమంబున నాచని ద్రుంచి. ఉద్యో. 3.379.

**కులసతి** సం. వి. ఈ. స్త్రీ.

మంచి కులమును శీలమును గల ఆడుఁది, కులపాలిక.

కం. కులసతుల గఱువచందము, దొలఁగగ నిట్టునికేఁదగునె తోయజవదనా. విరా. 2.150.

**కులస్త్రీ** సం. వి. ఈ. స్త్రీ.

మంచికులమును శీలమును గల యాఁడుది, కులసతి.

వ. ... నన్ను ననురక్తు ననువ్రతుఁ దలఁపక యన్యాపేక్షంబున స్వయంవరంబు రచియించుట యిది కులస్త్రీ ధర్మంబు గాదు. ఆర. 2.210.

**కులాంగన** సం. వి. ఆ. స్త్రీ.
కులస్త్రీ పతివ్రత.
ఉ... ఈ, యెవ్వరు చూడఁగా సభకు నీడ్చెఁ గులాంగన [illegible]. ఉద్యో. 3.110.
2. ఇల్లాలు, గృహిణి.
చం. అరిగె మగండు సచ్చిన కులాంగనయున్ శశి గ్రుంకినట్టి శర్వరియును బోల్పఁ బట్టగుచు. ... మౌస. 98.

**కులాచలము** సం. వి. అ. పుం. (కుల+అచలము)
కులపర్వతము. అశ్వ. 1.57. (చూ. కులపర్వతము)

**కులాద్రి** సం. వి. ఇ. పుం. (కుల+అద్రి),
కులపర్వతము. ద్రోణ. 1.273 (చూ. కులపర్వతము).

**కులిశము** సం. వి. అ. పుం. న.
ఇంద్రుని చేతి [illegible] ఆయుధము; పర్వతముల ఱెక్కలు చెదెంచి స్వల్పముగాఁ జేయునది. వజ్రాయుధము (చూ. వజ్రాయుధము).
ఆ. కూలె నగ్గజంబు కులిశ చండాహతిఁ బడు మహానగంబు భంగి దోఁప. విరా. 5.194.
2. గుద్దలి (కుం క్ష్మాం శ్యతి లేశయతీతి. భూమిని స్వల్పముగాఁ జేయునది. 'కులిశ' అల్పీభావే).
మాలిని. పరశు కులిశ కుంత ప్రాస [illegible] శస్త్రోద్యత్పరిఘ కణప చక్ర ప్రస్ఫురద్బాహు సేనా పరివృతుఁడయి. ఆది. 2 96.

**కులీనుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
ఉత్తమ కులమునఁ బుట్టినవాఁడు.
ఆ...నేను మీకు వేఁడిదాఁకు,నట్లుగాఁ జరింప నస్మత్కులీనుల, కధిక దుఃఖకారినై తిఁగాని. ఆశ్ర. 1.93.

**కులూతము** సం. వి. అ. పుం.
ఒక దేశము. దీనిరాజు క్షేమమూర్తి.
వ. అమ్మహావీరు నాలోకించి కులూతదేశాధీశుం డయిన క్షేమధూర్తి నిజబలంబులం బురికొల్పికొని. కర్ణ. 1.77.

**కుల్య** సం. వి. ఆ. స్త్రీ.
ఒక తీర్థస్థలము.
తే. కుల్యయందుఁ ద్రిరాత్రంబు పుష్పపక్వ.శౌచియై యఘమర్షణ జపము సేసి,యశ్వమేధ ఫలముఁ బొందు ననఘ. నరుఁడు. అను. 2.87

**కుల్యము** సం. వి. అ. న.
అష్టద్రోణ పరిమాణముగల రాశి.
కం. ఘృత నదులును నోదన పర్వతములు దధికుల్యములు నవారిత పూరిత బహువిధోపదంశోన్నత పుంజంబులును తత్క్షణంబునఁ గురిసెన్. ఆది. 7.96.

**కువ** దే. వి.
కువ్వ, కుప్ప.
కం. వివిధాస్త్ర కోవిదుఁడు వాసవివాని రథంబుఁ బార్థిసారథుల మహిం, గువలు వడ నేసె. ఆది. 6.82.

**కువలయము** సం. వి. అ. న.

నల్లగలువ.

సీ. ... మేచక నవ కువలయ, వర్ణం బునకు సరివచ్చు కాంతిఁ,జెలువైన తనువునఁ,బొలుచు నన్నలినాయతాక్షి మాద్రీదేవి యగ్రతనయ. తే. పత్ని. ఆశ్ర. 2.44.

పుం. న.

భూమండలము,

కం. చోరులచేఁ జెడకుండం, గ్రూరులచేఁ జావకుండఁ గువలయ జనులన్ జారులచేఁ బడకుండ ధ,రారమణుండు నేర్పు గలిగి రక్షింపఁదగున్. శాంతి. 2 387; ఆది. 2 224.

**కువలాశ్వుఁడు** సం. వి. అ. పుం.

ఇక్ష్వాకు వంశము వాఁడు. ఈతఁడు మధు కైటభుల పుత్రుఁడైన దుంధుడు అను వానిని సంహరించుటవలన దుంధుమారుఁడు అని పేరుపొందెను. చూ. ఆది. 4.373. మొ. 390.వ.

**కువలు వఁడు** దే. అ. క్రి.

కుప్పలు కూలు, తెగిపడు, చచ్చు. చూ. కువ.

**కుశ** సం. వి. అ. పుం. న.

దర్భ.

చం. అతఁడు సమిత్కుశాభిహరణార్థము గానకు నేగియుండఁగా. శాంతి. 2.81.

కౌశతే కుంశ్యతి వా కుశం,శిజ్న్వప్నేశోతనూకరణే. భూమియందుండునది లేక భూమినల్పముగాఁ జేయునది కుశము.

ఇది వరిదుబ్బు వలెఁ బెరుగును. దీని రేకుల కొసలు వాడిగా సన్నముగా నుండును. ఇవి రెండడుగుల వఱకును పెరుగును. దీని వేళ్ళు సన్నని వట్టివేళ్ళ వలె నుండును. వేళ్ళు ఔషధములకు మిక్కిలి యుపయోగములు. దీని గడ్డి శుభాశుభ కర్మలకు మిక్కిలి తఱచుగా నుపయోగించును. దీనికి చిన్న వెన్నుండును. కుంచ వంటి తెల్లని పూవును పూయును. ఈ గడ్డిని పశువులు కూడ మేయును.

**కుశచీరము** సం. వి. అ. న.

దర్భవస్త్రము.

వ. ... కుశ చీరచ్ఛాయా సుందరుండును గలహప్రియుండును. శల్య. 2.218.

**కుశద్వీపము** సం. వి. అ. పుం. న.

ఒకదీవి. భీష్మ. 1.27. చూ. ద్వీపము.

**కుశపీఠము** సం. వి. అ. పుం.

దర్భాసనము.

చం. . . శతయూపుఁడాదిగా,మునివరులేఁగుదెంచినఁ బ్రమోదమునం గుశపీఠ రాజిపైఁ,నునుపఁగఁ బంచె గాథ వినయోక్తుల నా ధృతరాష్ట్రుఁ డండఱన్. ఆశ్ర. 2.67., ఆర.2.236

**కుశముష్టి** సం. వి. ఇ. పుం. స్త్రీ.

దర్భలు గలిగిన పిడికిలి, పిడికెడు దర్భలు.

సీ.... పోకున్నఁ, గుశముష్టి నుజ్జ్వల విశిఖ వృష్టి.

ఆ. గురిసి నరుఁడు సేనఁ గూల్చి యాతని భంగ,పెట్టి పట్టి విడిచె. ఉద్యో. 3.287.

సీ. వేదాంత విదులను మోదించునట్టిది జపకర్మ మత్యంత శౌచశాలి,యై కుశాస్తీర్ణ సమావనీతలమున గుశ

అవిస్థలమునకు 'కుశస్థలము' అనియు 'ఇంద్రప్రస్థ' మనియుఁగూడఁ బేళ్లున్న వని వ్రాసిరి. రెండవ సంపుటములో కుశస్థలము కన్యాకుబ్జ దేశమనిరి. ఇం దేది సత్యమో ఆ నిఘంటుకారులకే యెఱుక. కుశస్థలము మాత్రము ఇంద్ర ప్రస్థముగాదు. అని సంస్కృతాంధ్ర భారతములు చెప్పుచున్నవి.

ఇంద్రప్రస్థములోనుండి రాజసూయ యాగము చేయ సంకల్పించిన యుధి ష్ఠిరుని యొద్దకు శ్రీకృష్ణుఁడు వచ్చెను. వ, అయ్యుధిష్ఠిరు సందేశంబున దాశా ర్హుండును దద్దర్శనోత్సుకుండయి ద్వారవతి గదలి యతిత్వరిత గతిం జని నిరంతర ప్రయాణంబుల నింద్ర ప్రస్థ పురంబునకు వచ్చి. సభా. 1.100.

శ్లో॥ ఇంద్రప్రస్థ పురం యయౌ॥ వ్యతీత్య దేశాన్వివిధాన్ త్వరావాన్ శీఘ్రవాహనః ఇంద్రప్రస్థ గతం పార్థమభ్యగచ్ఛ జ్జనార్దనః సం. భార. సభా. 13.43, 44.

ఈ సందర్భముననే శ్రీకృష్ణుఁడు జరా సంధుని వధించుట ప్రథమ కర్తవ్య మని చెప్పుచు.

''ఏమును వానితోడి వైరంబు బల వంతంబైన నమ్మథుర నుండనొల్లక కుశస్థలంబునకు వచ్చి రైవతక పర్వ తంబున సుఖంబున్నవారము (సభా. 1.117.) అని చెప్పెను.

శ్లో॥ పలాయామో భయాత్తస్య ససుత జ్ఞాతి బాంధవాః, ఇతిసంచిత్య సర్వేస్మ ప్రతీచీం దిశమాశ్రితాః॥ కుశస్థలీం పురీం రమ్యాం రైవతేనోపశోభితామ్. తతో నివేశం తస్యాం చ కృతవంతో వయం నృప. సం. భార. సభా. 14. 50,51.

ఇంద్రప్రస్థము వచ్చిన శ్రీకృష్ణుఁడు జరాసంధుని బాధినుండి తప్పించు కొనుటకు తాము కుశస్థలము చేరినార మని చెప్పెను.

దీనినిబట్టి కుశస్థలము ఇంద్రప్రస్థము కాదు అని స్పష్టపడుచున్నది.

రైవతక పర్వతము ద్వారకకు సమీప మునందున్నటులను యాదవులు రైవత కాచల యాత్రా మహోత్సవములు జరుపుచుండునట్లును గలదు. అశ్వ. 3.119.

**కుశానలము** సం. వి. అ. పుం.
ధర్భాగ్ని.
సీ. తీవ్ర కుశానల దీప్తాకృతియుఁ గనత్కనక మత్స్యంబులుఁ గలుగు ధనువు. విరా. 4.123.

**కుశావర్తము** సం. వి. అ. న.
ఒక పుణ్యతీర్థము. ఇచ్చట స్నానము చేసిన పాతకములు హరించును. అను. 2.74.

**కుశాస్తరణము** సం. వి. అ. న.
దర్భల పఱపు. (పఱచిన దర్భలు)
తే. పితృకరంబునఁ బిండంబు పెట్టు మనదు, శాస్త్ర మంచితమగు కుశాస్త రణముననఁ బెట్టఁజెప్ప నట్లగుటచేఁ బెట్టఁ జేత,నని మనంబునఁ దలఁచి వంచనము సేసి. అను. 3.130.

**కుశాస్తీర్ణము** సం. వి. అ. న.
దర్భల పఱపు (పఱచిన దర్భలు)
చూ. కుశముష్టి 2వ ఉదా.

**కుశిక తనూజుఁడు** సం. వి. అ. పుం.
ఇంద్రుఁడు.
కం... అపవమునకు పుషమున పను గాలము సూవె కర్త కుశికతనూజా. శాంతి. 4.130.

**కుశికుఁడు** సం. వి. అ. పుం.
గాధిచంద్రి. విశ్వామిత్రుని పితామహుఁడు. శాంతి. 2.68.
(చరిత్రకై చూ. అను. 2.291 మొ· 331వ.)
2. ఇంద్రుని తండ్రి. శాంతి. 4.430.

**కుశేశయము** సం. వి. అ. న.
ఒక పుణ్యతీర్థము. ఇందు స్నానము చేసిన నెల్ల పాపములు తొలఁగును. అను. 2.72.

**కుష్ఠము** సం. వి అ. పుం. న.
వ్యాధివిశేషము. అను 3 175.
ఇది మహారోగములలోఁ జేరినది. ఇది పదునెనిమిది విధములు. అందు మహాకుష్ఠములు ఏడు, క్షుద్ర కుష్ఠములు పదునొకండు. మహాకుష్ఠములు అసాధ్యములు సాంక్రామికములు. క్షుద్రకుష్ఠములు చికిత్సకు లొంగును. ఈ కుష్ఠములు వంశ పారంపర్యముగ రావచ్చును. స్వార్జితముగ రావచ్చును. ఎట్లు వచ్చినను కుష్ఠము తాఁజేసిన పాప కర్మముల వలన గాని తానొనరించిన మిథ్యా విహారముల వలనగాని రావచ్చును.

శ్లో॥ సాహసై ర్వా పదార్థ స్వహరణా ద్వైశ్చ సేవితైః పాప్మభిః కర్మభిస్స ద్యః ప్రాక్తనైః ప్రేరితామలాః. ... కుష్ఠముత్పాదితమ్ (వాగ్భటుఁడు)
శ్లో॥ పరుషం భాపతేత్యర్థం సత్స్వోపయుతో భవేత్. "గురుతల్పగ దోషాచ్చ గవిమైథున దోషతః దుశ్చర్మా స్త్ర్యాదసౌ కుర్యాత్. (చింతామణి)
ఆలోపతీ వైద్యులు ఈ పదునెనిమిదింటిలో రక్తజ క్రిములవలనఁ గలిగిన కుష్ఠమునే లెప్రసి (Leeprosy) అని పిలుచుచున్నారు.

**కుష్ఠి** సం. విఙ. (న్. నీ. న్.)
కుష్ఠరోగము గలవాఁడు. అను. 2.56

**కుసుమ బాణుఁడు** సం. వి. అ. పుం.
మన్మథుఁడు, పూలు బాణములుగాఁ గలవాఁడు.
తే. కుసుమబాణుని బాణముల్ గూడ నైదు, గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి, పోసి చేసి చైతన్య సంపుటము దగ ఘటించిరో కాక యిట్టి చేడియలు గలరె. విరా. 2.27.

**కుసుమము** సం. వి. అ. పుం. న.
పువ్వు.
కం. విను కుసుమంబుల వాసిం,చిన నొప్పుని కంపు విడిచి చెందును సౌరభ్యా నిరూఢిం దిలలు. శాంతి. 5.418.

**కుసుమ సాయకుఁడు- కుసుమాయుధుఁడు, కుసుమాస్త్రుఁడు** సం.వి.అ.పుం
మన్మథుఁడు, పుష్పబాణుఁడు.
ఉ. ... శయ్యకుఁ దెచ్చెదం గుసుమ సాయకు పూనికి నేఁడ తీర్చెదన్. విరా. 2.245.
చం. ... ధృతిఁ గోలుపుచ్చె కుసుమాయుధుఁడు. విరా. 2.2

చం.... ఎడసేసిచేసి కుసుమాస్త్రుఁడు
సైపఁడు నన్నుఁ బావకా. అర.5.201

**కుసుమితము** సం. విశ. (అ. ఆ. అ.)
పువ్వులు పూచినది.
వ. .. పెనుగాలిం జిక్కువడిన కుసు
మిత కాశవనంబునుం బోలు చక్క
ట్లును. భీష్మ. 3.248, శ్రీ. 2.153.

**కుసూలము** సం. వి. అ. పుం.
ధాన్యము పోసెడు గాదె, పౌణక.మొ.
సీ. .. అయ్యుదిత విజ్ఞానామృత
స్వరూపునకు నాతండు దొఱఁగ. తే.
గాఢకుడ్య కుసూలాదికంబు చంద
మొప్పు. శాంతి. 5.616.

**కుహరము** సం. వి. అ. న.
గుహ, వివరము.
వ. ... సముదిత సాంద్రసం
రావంబు రోదసీ కుహరంబు నిండిన.
విరా. 4.265.
చ. ... గాండివ క్వణనము. రోదసీ
కుహర కర్పరముం బగిలింప
నుగ్రతన్. విరా. 5 30., శాంతి.
6.423.

**కుహురుఁడు** సం. వి. అ. పుం.
క్రోధవశ గణాంశ భవుఁడు. ఆది.
3.80.

**కుళింగము** సం. వి. అ. పుం.
ఒక దేశము. భీష్మ. 140.

**కుళిందము** సం. వి. అ. పుం.
ఒక దేశము. ఈదేశాధిపతి ధర్మరాజు
నకు వశగతుఁడై రాజసూయమునఁ
గానుకలర్పించెను.
వ. మేరు మందర మధ్య దేశవర్తి
వాసులయిన కుళింద పారద బెంకణ
కోటుల దేశపతుల వశగతులై. సభా.
2.113.

**కుళీరము** సం. వి. అ. పుం.
కర్కటకము. ఎండ్రి.
స్రగ్ధర.. లీన నానా కుళీర వ్యాఘ్రోగ్ర
గ్రాహ మీనావళుల నెసఁగి దుర్వార
వారోఘ గంభీ,రాలంఘ్య ప్రాణవేగం
బగుచు...నుగ్రంబగు జలనిధి నంతం
తటం గంటిమంతన్. అర. 7.16.

# కూ

**కూ**
కూయి, మొఱ్ఱ.
ఆ. అకట యాడుపాయు నాల కూ
యును లాఁతి.వారికై నసరయ వలయు
ననిన,నన్నుఁ గీచకుండు దన్నంగ
నెట్టులు, చూడనేర్చె ధర్మసూనుఁ
డపుడు. విరా. 2.177.

**కూకఁటి** దే. వి.
చిన్న శిఖ, పిల్ల జుట్టు.
ఆ. వాఁడియైన క్షత్రియోపయుక్తముఁ
గొని,పగతుఁరము చెక్కలెగయ
గొఱిగి,నరులకెల్లఁ జూడ నవ్వగు
నట్లుగాఁ,గలయ నైదు గూఁకటుల
నొనర్చె. అర. 6.250.
శ్లో॥ ఏవ ముక్త్వా సతా స్తస్య పంచ
చక్రే వృకోదరః, అర్ధచంద్రేన బాణేన
సం. భార. అర. 271.9.

**కూఁతు** దే. వి. కూఁతురు.
'కూఁతు' శబ్దమునకు ప్రథమైక వచన
మున 'రు'వర్ణము నిత్యముగా వచ్చును
మిగిలిన ప్రథమా బహువచనమునుండి
అన్ని విభక్తులయందును రాదు.
1. ఆఁడు శిశువు, బాలిక.

వ. అంత మేము శిష్యగణంబులతోడ ... చని యమ్మాలినీపులినతలంబున శకుంత రక్షితయైన కూఁతును .. ఎత్తికొనివచ్చి శకుంత రక్షిత యగుటంజేసి శకుంతల యను నామంబిడి కరంబు గారవంబునఁ బెనిచితిమి. ఆది. 4.48.

2. పుత్రిక, కొమార్త.

సీ. పడసిరి పలువురఁ గొడుకు గూఁతుల. ఆది. 3.51.

ఆ. రాచకూఁతు మీఁద రాగంబు పుట్టుట,నాకుఁ జెప్పవైతి నీకు,శాప మిత్తు. శాంతి. 1.242.

సీ. ... కాశీపతి కూఁతులు, కన్యలు మువ్వురు గలుగుటయును. ఉద్యో. 4.273.

**కూఁతు కూఁతురు** దే.వి.

మనుమరాలు; దౌహిత్రి.

వ. వానోద్వాహమందను రాజర్షి... దాని జన్మప్రకారంబును దద్వృత్తాంబును విని తన కూఁతు కూఁతురగుట యెఱింగి. ఉద్యో. 4.288.

**కూఁతురు**

(దీనికి ప్రథమైక వచనమునందే భాంత ప్రయోగములు గలవు).

పుత్రిక, కొమార్త.

గీ. ఆ తనూజుల కంపటఁ బుజమై లతాంగి దుశ్శల యను కూఁతురపుర బుట్టె. ఆది. 5.108; అను. 4.174.

సీ. ద్రౌపది యనఁగ ద్రుపదునికిఁ గూతురై. స్వర్గ. 1.58.

2. స్త్రీ; ఆఁడుది.

కొడుకు గాంచు రాచకూతురద్దానికి నట్టిపనికి నుచితమైన సమయ మెదవె దడయుటింక నొప్పదు. ఉద్యో. ఆది. 3.148.

**కూజితము** సం. వి. అ. న.

అవ్యక్త ధ్వని.

సీ. కలహంస కూజిత కలనాద మొసఁగ నా,పాలికి నేడొక్క బ్రహ్మచారి. ఆ. వచ్చి పోయె. ... ఆర. 3.103.

**కూటము**[1] దే. వి.

1. కొలువుకూటము, సభాభవనము.

కం. అలుకుఁడు మృగమదమున ముగ్గులు వెట్టుఁడు గప్పురమునఁ గుంకుమమున గోడలు పూయుఁడు మణిదామకములు గట్టుఁడు పెద్ద కూటమున సొంపారన్. ఉద్యో.3.152; శాంతి. 1.371.

**కూటము**[2] సం. వి. అ. పుం. న.

1. ప్రోగు, రాశి.

ఆ. .. క్రిమి, కీట రక్త మాంస కూట కుణప,ఘోర విధము శాత దారుణ చంచు వాయస రవాన్వితంబునయ్యెఁ బథము. స్వర్గ. 1.17.

2. అగ్రము, కొన. చూ. కూటస్థుఁడు 1వ అర్థము.

3. పర్వత శృంగము, కొండకొమ్ము. (చూ. కూటస్థుఁడు 2వ అర్థము).

**కూటస్థుఁడు** సం. వి. అ. పుం.

1. కూటమందు (అగ్రమందు) ఉండు వాఁడు. వంశమునకు మూలపురుషుఁడు

వ. ... అతనికి సూర్యుండును నత్రికి సోముండును నుదయించి రాజవంశంబులకుఁ గూటస్థులైరి.

2. కూటమువలె(పర్వతశృంగమువలె) నిర్వికారముగా నుండువాఁడు. పరమాత్మ.

కం. హేతురహితుఁడ వకర్తవు,భూత స్రష్టవు సమస్త భోక్త వతత్త్వంబై తత్త్వము వగుదు జగన్నేతవు కూటస్థుఁడవును నీవ ముకుందా. శాంతి. 4.241.

**కూటువ** దే. వి.
ప్రోగు, గుంపు. (చూ. కూటువమూఁక)

**కూటువ మూఁక** దే. వి. (కూటువ+మూఁక)
ప్రోత్సాహపఱచి యక్కడక్కడ వెదకితెచ్చి ప్రోగుచేసిన పిఱికిదండు.

చం. అడవులఁ గొండలంబడి మహాపద రూపఱి చన్నవారి ని,ప్పుడు గొనివచ్చి కృష్ణుఁడొక ప్రోవుగఁ గూటువమూఁకఁ గూర్చెనం,చొడుతురె పాండునందనులు భూవర యేటికి నింత భీతి. ఉద్యో. 2.208.

**కూడ** అవ్య. ద్రు. ('కూడు' ధాతువు యొక్క తుమున్నాద్యర్థక రూపము)
1. సహార్థకము.

మ. ... చూర్ణంబు గావింతు నొ,క్కనిమేషంబున దేవ దానవులతోఁగూడం బ్రచండంబుగన్. ఉద్యో. 4.424.

కం. భీమునిఁ దత్సోదరులను,భూమీశ్వర యిపుడ పట్టి పొరిపుచ్చెద ను,ద్దామత గ్రింగెదఁ గృష్ణుని మిత్త్రగణంబులో సుతులతోఁగూడన్. ద్రోణ. 5.210.

2. సముచ్చయార్థకము.

ఉ. ... ఇ,ద్ధాత్రిఁ బ్రసిద్ధికెక్క బల దర్పసమగ్రుఁడవైన నీవు నీ,మిత్రులు గూడ నిట్లయిన మెత్తురె వత్తురె కొల్వ భూభుజుల్. విరా. 5.203.

**కూడంగట్టు** / **కూడఁగట్టు** దే. స. క్రి. (కూడన్+కట్టు)
కలిసికట్టుగా బంధించు.

వ. ధర్మజ భీమార్జున నకుల సహదేవులు దమ తమ సమస్తాయుధంబులుఁ గూడంగట్టి యిందుఁ బెట్టినవారు. విరా. 4.108.

**కూడంబట్టు** / **కూడఁబట్టు** దే. స. క్రి. (కూడన్+పట్టు)
కలిపి పట్టుకొను.

ఆ. ఎత్తికొని చనఁగ నిమ్మగునట్లుగా, మెదలుచున్న ప్రాప్యదేహ మెంటిఁ గూడఁబట్టె నదియుఁ గ్రూడి యొండొంటితోఁ, జక్కనంటి రెండు నొక్కడయ్యె. సభా. 1.147.

**కూడంబడు** / **కూడఁబడు** దే. అ. క్రి. (కూడన్+పడు-స్వార్థమున)
కూడు, చేరు.

వ. పాండవులు నవ్వనంబున ననేక మృగంబుల వధియించి యందఱు నొక్కయెడం గూడంబడి యాశ్రమాభిముఖులై వచ్చునెడఁ దమ్ములఁ జూచి ధర్మజుం డిట్లనియె. అర. 6.193.

ఉ....మును వోయెడునప్పుడు సెప్పుకొన్న సంకేతపు, జోటఁ గూడఁబడి వేషముఁ బొందుచుఁ జారుకొంపఱున్. విరా. 3.72.

**కూడంబాఱు** / **కూడఁబాఱు** దే అ. క్రి. (కూడన్+పాఱు. స్వార్థమున)

కలిసికొను, ఏకమగు.

వ. బంధుజనంబులు గూడంబాఱి కీచకశవంబుఁ గనుంగొని విరా. 3.6.

వ. నీవిటవచ్చుట వినినయప్పుడు ధార్తరాష్ట్రులుందఱుం గూడంబాఱి తమలో నిశ్చయించిన తెఱంగు. ఉద్యో. 3.235.

ఆ. నీచదశకు వచ్చి నిషధాచలంబున కరిగి సురవరేణ్యుఁడడఁగియుండె నమరులెల్లఁ గలఁగి యన్యోన్య పీడన భయముఁ బొంది కూడఁబాఱి. ఉద్యో. 1.142.

**కూడంబెట్టు** / **కూడఁబెట్టు** దే. స. క్రి. (కూడన్ + పెట్టు)

సమావేశము చేయు, ఒకచోఁగూర్చు.

వ.... తొల్లి దుర్యోధనుండు **మాతోడి** యీసునం జేసి పెక్కండ్రు, **రాజు**లను బ్రముక్కడి మూఁకలనుం గూడఁ బెట్టి ధనంబు వ్యయపెట్టి భూమియు బండారంబునుం బాడుచేసె. ఆశ్వ. 1.14.

**శా.** తోడంబుట్టిన భీమ పార్థుల మహా దోర్దర్పముల్ లాతుఁలై లోడఁచుం బెఱవారి దుర్బలుల నెందున్ నచ్చి దైన్యంబునం, గూడంబెట్టెదు ... ఉద్యో. 3.334.

**కూడఁగఁదెచ్చు** దే.స. క్రి. (కూడఁగన్ + తెచ్చు).

కదియఁజేర్చు, దాపఱచు.

చం. ... జల్లనం జెదరు దెంపము గూడఁగఁదెచ్చి నన్నుఁ గేవలమున ముట్టనెవ్వరికి వచ్చుననుం గలఁగన్ వెనుంబడున్. విరా. 2.104.

**కూడఁగముట్టు** దే. స. క్రి. (కూడఁగన్ + ముట్టు)

తఱుముకొనివచ్చు.

మ... ఆతండవినీతి సేసినను జేయీ కేను మత్స్యావనీశుని యాస్థానము దిక్కై వే చనిన నచ్చోఁ దీవ్రకోపంబున,న్వెనుకం గూడఁగముట్టి పట్టికొని తన్నెం బల్కులింకేటికిన్. విరా. 2.158.

**కూడఁద్రోచు** దే. స. క్రి. (కూడన్ + త్రోచు)

ప్రోగు చేయు,కుప్ప చేయు,

వ. కశ్యపుఁడు నా భస్మచయంబు గూడఁద్రోచి తనమంత్ర తంత్రశక్తిం జేసి యెప్పటియట్ల వృక్షంబుగాఁ జేసిన. ఆది. 2.192.

**కూడఁబోవు** దే. స. క్రి. (కూడన్ + పోవు.)

సమీపించు.

శా. (భీష్మద్రోణులు దుర్యోధనునితో) ఈ కౌరవ్యుల నెల్లఁ గాచికొనవే యే పొప్పదెందుం దుదిన్,శోకంబొందక వేగమైఁ గదలి కృష్ణుం గూడఁబోవే నృపా. ఉద్యో. 4.24.

**కూడముట్టు** దే. స. క్రి. (కూడన్ + ముట్టు)

తఱుముకొనివచ్చి కలిసికొను.

(ద్రౌపది తన భంగపాటు చెప్పుచు భీమునితో)

తే. పాఱుతెంచిన యక్కులపాంసనుండు, గోపమదరంగ వెనుకన కూడముట్టె,నట యెఱుంగుదు **నీవు** మీయన్న పెద్దతనముఁ **జూచితివే** మందు ననిలతనయ. విరా. 2.175.

వ. ముహూర్తమాత్రంబునఁ గూడ ముట్టి యమ్మృగంబు సమయించి ఆర. 4.339.

**కూడవచ్చు** దే. స. క్రి. (కూడన్ + వచ్చు - స్వార్థమున)
చేరవచ్చు.
**తే.** ... అమ్మహాభాగుఁడప్డు,దోడ కోడకుమని నన్నుఁ గూడవచ్చి. విరా. 5.286.

**కూడవైచు** దే. స. క్రి. (కూడన్ + వైచు).
ప్రోగు చేయు.
**తే.** ... ఆప్రొద్దు సమిధలు సాల గూడ,వైచి యనలంబుఁ గూర్చి యవ్వనిత. ఉద్యో. 4.368.

**కూడికొను** దే. అ. క్రి. (√ కూడు²
1. చేరుకొను, కలసికొను, ఏకమగు.
వ. ... బహు ప్రదేశంబులు రోసి కౌంతేయులం గానక సంకేత స్థలంబు నం గూడికొని మా వర్తించిన తెఱంగు దేవరకు నెఱింగించి యట దివ్య చిత్తంబున నవధరించినభంగి సేయు వారమై. విరా. 3.87; సౌప్తి. 1.90.
కం. వేడుక పుట్టిన జూదం,బాడె నె ధర్మజుఁడు వారలందఱుఁ దమలోఁ, గూడికొని పిలిచి బలిమిన,యాడి కప టజయము గొనుటయది దగవగునే. ఉద్యో. 1.25.
(తామందఱు ఒక కట్ట కట్టుకొని]
2. స్నేహము చేయు.
వ. .. అమ్మాత్సర్యంబున నక్కర్ణుండు మీయెడ నీసు గలవాఁడయి దుర్యోధనుం గూడికొనియె. శాంతి. 1.18.
శ్లో॥ స సఖ్యమకమరోద్వాత్మే రాజ్ఞా దుర్యోధనేన చ. సం. భార. శాంతి. 2.8.

**కూడిమను** దే. అ. క్రి. [√ కూడు²
కలసి మెలసి బ్రదుకు.
ఉ. ... ధర్మజుఁడు... పూన్కి దగ. దీర్చియుఁ గూడి మనంగఁ గోరెడిన్. ఉద్యో. 3.281.

**కూడిముట్టు** దే. స. క్రి. (√ కూడు²
తఱుముకొని వచ్చి యెదిరించు.
ఆ. కూడిముట్టఁ గ్రీడి కురువంశమున కెల్ల,మూలకందమీ నృపాలుఁడితని, నిచటఁ గాచికొనుట యెల్ల పౌరుష ములుఁ జేత నిలిచి లావు సేయవలయు విరా. 5.199.

**కూడియుండు** దే. అ. క్రి. [కూడు²]
చుట్టు చేరు, పరివేష్టించు.
ఆ. చెలఁగి లేవనేడ్చు చిఱుతక దానిఁ గ్ర,వ్యాద ఘోరమృగముల శనబుద్ధిఁ, బట్టకుండఁ జెట్టుపలఁ గప్పి రక్షించు, కొని శకుంతశతులు గూడియుండె. ఆది. 4.46.

**కూడు¹** దే. వి. ఔ.
అన్నము, తిండి.
కం. పేరు వలలుండు గూడుం జీర యు నిడి సాకతంబు సేసినఁ జాలుం గోరిన వంటకములు నా,నేరిమిఁ దగ నెఱపి కొలుతు నిశ్చలభక్తిన్. విరా. 1.219.
తే. కుడుచునెడ వాని పెనుబ్రేలు కూటిలోన, దునిసి పడియున్న ఆది. 7.259.
ఆ. ఆలు బిడ్డ లేని యట్టి త్రిమ్మరి

యగు,కొయ్యఁగావ కుదుటఁ గూడుపెట్టి
కుడుచు వారలిట్టి క్రొవ్వింపఁజులు
సేయఁజొచ్చుటిచ్చగించిచూతురయ్యం
ఉద్యో. 2.9.

**కూడు2** దే. అ. క్రి.

1. గుమిగూడు, ప్రోగగు, సంఘీభవించు.

ఉ. కందువ సెప్పి యొక్కెడఁ ద్రిగర్తులు దాడికిఁ గూడువారు మీ,రందఱు వేఱ యొక్కయెడ నాజికి సేనలఁ గూర్పుఁడు. విరా. 3.126.

2. తగు, యుక్తమగు.

ఉ. రాజగృహంబు కంటె ప్రఫం మముగా నిలు గట్టఁగూడదు. విరా. 1.123.

చం. వికటుఁడు సూచుచుండ పదివేవుర ముందట నట్లు ద్రోవ నొ,క్కరుడును గాదు గూడదనఁగల్గెనె. విరా 2.257.

పద్మకము. కొడుకు పల్కు విని కూడదు నాక దురాత్ముఁడై కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి వె,ల్వడఁగఁ బంచెఁ గడు బాపమతిన్ ధృతరాష్ట్రుఁడు. ఆది. 6.227.

3. కలసియుండు.

వ. సుశర్మయుఁ నేలినవాని పనిఁబూని జోడు పక్కెర కైదువు బిరుదు గూడి పంచేశం బాపోశనంబు గొనం దమకించు తన బలంబు గజిబిజి యుడిపి కొని. విరా. 3.131.

4. తోడ్పడు, సాయపడు.

ఉ. దేవకుమారకుండయగుఁ దేజము చందము సూడ నాతఁడీ, గోవులఁ గ్రమ్మఱించుటకుఁ గూడిన యంతెయు కాదు నాకు సం,భావన సేయు వత్సలతభంగులఁ దా మన వంశమంతయుం,గావను బ్రోవనుం దలఁపు గల్గుట దెల్లము సేసె. విరా. 5.302.

5. ఏకమగు, ఒకటిగానగు.

ఆ. చాపములును దొనలు వర్మములు ననీ ముద్గరా,ద్యాయుధములఁ గూడ నతఁడు గట్టి. విరా. 1.172.

స. క్రి.

పొందు, చెందు.

కం. బాడబ దహనుఁడనై వడి,నేడు సముద్రములు జలములేఁ గ్రోలుదునీ,రేడు జగంబులు విలయము గూడెడునెడఁ దజ్జలంబు గొనకొని విడుతున్. అర. 4.271.

2. కలుపు, సంకలితము సేయు.

మ. ... విరాటపర్వమట యుద్యోగాదులుం గూడఁగాఁ బదియేనింటి ... విరా. 1.7.

స. క్రి., అ. క్రి.

చేరు, కలియు.

కౌరవపతి ముట్టనదరినంత సేనల తనిఁ గూడె. విరా. 5 289.

చం. .... ఎడ గలుగంగఁబోయెఁ బసులిప్పుడ కూడుచమన్న నాతఁడున్,నడపఁదొడంగుఁడున్. విరా. 4.171., విరా. 1.172.

ఉ .. నీచు సుయోధనుఁ డట్టివానిలో బొచ్చెము లేక కూడి మనఁబోవక పోవఁగరాదు నాకు. ఉద్యో. 3.46.

సీ... మనమెంత, దఱిమిన మృగము దప్పియు జవంబు గలదు దర్పంబులు గడుకొని కూడంగఁజాలవు. అర. 4.338.

[కూడు = సమీపించు. దగ్గఱ]

2. రమించు, సంభోగించు.

కం. ... లోపాముద్రం జూచి మునీంద్రుఁడు మన్మథగోచరుఁడై దానిఁ బ్రీతిఁ గూడఁగఁ దివిరెన్. ఆర. 2.331.

**కూడుగూర-కూడుగూరలు** దే. వి.

అన్నమును, కూరలును.

తే. ఏను వంటలవాఁడనై యా నరేంద్రుఁ,గొలిచి గరగరగాఁ గూడు గూ౨ చిత్తమునకును వచ్చిన చందంబునన యొనర్చి నేర్చి మెలఁగుదుఁ గరము వినీతి మెఱసి. విరా. 1.76.

సీ. తల్లికిఁ దండ్రికిఁ దద్దయు భక్తుఁడై ఫల మూల మధు మాంసములును మేలికూడుగూరలు దొరకొల్పి వారికిఁ దృప్తి యావహించుచు. శాంతి.3.177

**కూడువెట్టు** దే. అ.క్రి.

తిండిపెట్టి పోషించు.

ఉ.... విభాజిత రాజ్యతంత్రములు పాలనసేయుదు నేన వీటికిన్,రాజనఁగా నెపంబిడి విరాటునకుం దగఁ గూడు వెట్టుదున్. విరా. 2.254.

**కూడుసీర** దే. వి.

కూడును గుడ్డయును,అన్నవస్త్రములు.

కం. వినుము గుణవంతుఁడొక్కఁడు, ధనవంతండై నయొక్క ధరణీనాథుం, దన కూడుసీరకై కాం,చనమడిగి. శాంతి. 3.164., శాంతి. 4.32.

**కూన** వై. వి. (సం. కుణకః)

పశుపక్ష్యాదుల శిశువు – శిశువు.

కం. పులి గూనలఁ దిను చందము, గలిగిన నంతటను నిలుచుఁగాక ధనంబుల్,గలుగునె మీఁదం గావున,జలగ దిగిచినట్ల గొనఁగఁజను నిల సొమ్ముల్. శాంతి. 2.303.

**కూపము** సం. వి. అ. పుం.

1. నూయి.

వ. ... సరస్వతీజలంబు తత్కూపంబున నుద్గతంబై యా సవనపతి నుద్ధరించె. శల్య. 2.155., శాంతి. 2.284., శాంతి. 5.128.

2. ఒక పుణ్యతీర్థము.

వ. గంగముడువున నొక్క కూపంబున మూఁడు కోట్ల తీర్థంబులు సన్నిహితంబులయి యుండు నందుఁ గృతస్నానులయినవారికి సర్వతీర్థ స్నానఫలంబగు. ఆర. 2.267.

**కూబరము** సం. వి. అ. పుం. న.

బండి నొగ,యుగంధరము.

చం. .. గ్ర,క్కున నతఁడొల్లబోయి రథకూబరమూఁతగ నిల్చె సోలుచున్. విరా, 5.176.

**కూయి** దే. వి.

కుయి, కుయ్యి, కూ.

1. ఆర్తి సందేశము,భయ వార్త.

వ. ... నేఁడు కౌరవులు పసులం బట్టిరని కూయి వచ్చిన. విరా. 4.29.

2. సాహాయ్యము.

వ. .. మత్స్యనగరంబునఁ గొంతే యులున్నవారని శంకించి వారలు గూయివచ్చినం గినుటకుంగాదె యిట్లు నిశ్చయించి చేసినపనికి నిపుడు విచారంబేల. విరా. 4.185.

3. రక్షణము.

చం. అసమున మీఁదెఱుంగక మహాగ్రహవృత్తిఁ గడంగి చెచ్చెరం, బసు

లకుఁ గూయుగా జరిమెఁ బాపఁడు. విరా. 5.234.

**కూయు** దే. అ. క్రి.

అఱచు.

కం. మూసెనఘోపతి నక్కలు కూసెన్ విరా. 4.86.

చం. ... శుక కోకిల భృంగతతుల్ వసంతజలం,బెడనెడఁ బల్కఁ గూయ సొంపెసంగఁగ బ్రోయుఁగుఁడ ద్విరావముల్. ఉద్యో. 2.111.

**కూర** దే. వి.

శాకము (తోటకూర వంకాయ మొదలగునవి)

ఉ. ... మేన్,గాఁచియపెట్టినట్టి నాఁడి కంబుగ వండుదు నెల్ల గూరలు. విరా. 1.77.

తే. చింతకూరలు గుత్తుపున వేడ్క సేయు,భంగి సంగ్రామమున నూత్న భంగులెసఁగఁ, గౌతుకము సేయు. శల్య. 2.93.

**కూరఁగ నాటు** దే. అ. క్రి.

లోతుగా దిగఁబడునట్లు గ్రుచ్చు.

ఉ.... కడునొప్పెడు మేనులు వాఁడికై దువుల్,గూరఁగ నాటినం బుడమిఁ గూలుటకక్కట యోర్వవచ్చునే. ఉద్యో. 3.268.

**కూరదిను** దే. అ. క్రి.

కందమూలములు భక్షించు.

సీ. ... ఇంక నెన్నాళ్లు భుజించెదో, గొంతి వనంబునఁ గూరదినుచు. ఆశ్ర. 2.15.

**కూరగాయలు** దే. వి.

కూరలు, కాయలు (తోటకూర మొదలగు ఆకుకూరలు), వంకాయ మొదలగు కాయచూరలు)

ఆ. బియ్యములును నేయుఁ బెరుఁగును గూరగాయలును వంట కట్టియలును గడ్డి,కవణములును బెల్లుగా నొడఁ గూర్చి. ఉద్యో. 1.93.

**కూర యసరు** దే. వి.

శాక రసము ఆకు పసరు.

సీ... ఒక్కనాఁడ త్రపస్వి వ్రేల్నాటి దర్భ. ఆ. గంటిఁ గూర యసరు గాఱిన న్త్రరించె నతఁడు, శల్య. 2.160

శ్లో. పురా మంకణకస్సిద్ధః కుశాగ్రే ణేతి విశ్రుతమ్. క్షతః కిల కరే రాజం స్తస్య శాకరసోఽస్రవత్. సం. భార, శల్య. 40.39.

**కూరాకు** దే. వి.

కూరకుఁ బనికివచ్చు ఆకు.

కం. ... నేనడవులకున్, మరలం బోయెద నచటం, దిరిగెదఁ గూరాకు గోసి తినియెద. భీష్మ. 2.8.

**కూరాకు గోసి తిను**

తినుటకుఁ బనికివచ్చు ఆకులను ఏఱి త్రుంచి తిను. (చూ. కూరాకు).

**కూరిమి** | దే. వి. (√ కూర్చు)
**కూర్మి** |

1. ప్రేమ. స్నేహము, వాత్సల్యము.

కం. హరి యొకఁడు నీనాకండవుఁ, బరమాప్తులు గలిమి నరుఁడు భారపుఁ బనికిం,జొరనలుకఁడు నీ కూరిమి హొరపొచ్చెము గాక యుండఁ బోవఁగ వలదే. ద్రోణ. 3.285.

చం. తన మునుపడ్డ బన్నములుఁ దమ్ముని పైఁగల కూర్మి పేర్మి నీ,జన పతి సైపకున్నె. ఉద్యో. 2.102.

2. స్త్రీకి పురుషుని మీఁదఁగాని పురుషునకు స్త్రీమీఁదఁగాని యుండు అనురాగము.
కం. వారిజలోచన నీపైఁ గూరిమి గల మగని వెదకికొను మొరు ననఁడే. ఉద్యో. 1.350.
విశే. కూరిమి గలది; ప్రియము.
సీ. ... మల్లన సిద్ధనామాత్యుల, గూరిమి తమ్ముండు గుంటూరు విభుఁడు,కొమ్మనదండనాథుఁడు. విరా. 1.10.
చం, .. సమీరు కూర్మినందనుఁడు. విరా. 2.332.

**కూడు1** దే. అ. క్రి.
1. కలుగు.
కం. .. ఈ ప్రబంధమందలి కధి నాథునిగా నే పురుషునిఁ జే,ర్కొను వాఁడనొ యను తలఁపు గూరిన మది తోన్. విరా. 1.8.
కం. ... శోకము,గూరన్ గద్గదిక నెలుగు గుత్తుకఁ దగులన్. భీష్మ. 2.364., శాంతి. 3.98.
2. చొచ్చు, తూఱు, దిగఁబడు.
ఉ.... కడు నొప్పెడి మేనులు వాఁడి కై దువుల్,గూరఁగ నాటినం బుడమిఁ గూలుటకక్కట యోర్వవచ్చునే. ఉద్యో. 3.268.
స. క్రి.
పొందు.
అ. ఎల్లవారు నెఱుకలెడలి చొక్కెక్కి ని,ద్రాతిశయము టూరినట్టులైరి. విరా. 5.208.
కం. గంగాసుత గురు కర్ణుల,సంగరమునఁ బాండుసుతులు సంపుట గన్నారం గనియు నీ తనయులా,సం గూరిరి వారిఁ జంపు శల్యుండను చున్. శల్య. 1.110.
చం. .. కైకొనుమన్న నతండు ప్రీతినె,క్కొన భుజియించు వెండియను గూరఁదతృప్తి. అశ్వ.4.233.

**కూరు2** దే. అ. క్రి.
నిద్రించు.
గీ. కూరు మొన పెట్టినట్టులు గొందఱుజ్జ్వలాయుధములు గంకటములు నమరనున్నఁ జూచి చావనివారని చూడు చేర,నరుగకున్నవి కంక గృధ్రాదులలికి. స్త్రీ. 2.20.
(కూరు మొన = నిద్రించు సేన)

**కూరుకొను-కూర్కొను** దే. స. క్రి.
క్రుక్కు.
సీ. . .ఏను శంతనుసుతుండు, గురుఁడును విదురుండుఁగూర్కొనికూర్కొని చెవులఁ బోయమె సవిశేష. గీ. కావ్య వచనముల. స్త్రీ. 1.142.

**కూరు మొన పెట్టినట్టులు**
నిద్రింపు సేన పట్టుకొనినయట్లు. చూ. కూరు2.

**కూరుచు-కూర్పు** దే. స. క్రి.
1. చేర్చు. అంటియుండఁజేయు.
కం. అని తలఁచుచు నచ్చట నొక, వననిధిఫేనంబుఁ జూచి వాసవుఁడార్ద్రం,బును శుష్కంబును గాదిది, యనుచుం గులిశమునఁ గూర్చి యధిక రయమునన్. ఉద్యో. 1.1396.
సీ. ... ఇన్నియును సంకలితములుగ,నంచిత క్షేత్రజ్ఞునందుఁ గూర్చిన వాఁడు. ... శాంతి. 2.8;

తే. ... ప్రాణేశ ప్రాణంబులుపుడక, నిన్ను కూర్చి యేలెంతు నీ సన్న కదక. శాంతి 3.332.

2. సంఘాతము చేయు, సంఘటన చేయు.

ఉ. అవల వచ్చు వాడల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి కాకి, వెడమాట లన్ మరలఁడు. విరా. 2.78.

ఆ. ఇంత కలిసినేల యెమ్మెయినై నను నాకు నలవరించి కూర్పుట ఉడి. విరా. 2.80.

3. మిత్రులుగాఁ జేయు, మైత్రిచేఁ గలుపు.

ఉ... కాన సహించి పాండవులఁ గౌరవులం దిగఁ గూర్చు నేర్పునన్. ఉద్యో. 3.75.

4. సంపాదించు, కూడఁబెట్టు, నిలువ చేయు

సీ. .. పాడిచెప్పియు బొంకియు ధనము గూర్చి, జెల్ల పాపములకు నెక్కుడు. శాంతి. 5 2.8

గీ. .. కొంచెకష్టము వారిక కూర్చి యిచ్చితి. ... ఆది. 7.133.

ఆ. ఇచ్చక దొంగి, చక్రమునయందు ఉక్కు వంచన పెంచి ధనము కూర్చితియుదియు ఆది. 5.105.

5. అరుము, ఏకము చేయు.

సీ. వంచుచు నునుఁగాంతి కందేర్చి కూర్చి బాణనకుఁ దెచ్చిన యట్లు గొమరు మిగిలె. విరా. 2.52.

6. సిద్ధపఱచు, ప్రోగుచేయు.

చం. మనబలమెంత యంతయు సమగ్ర సముద్యమ దుర్దమంబుగా, మనమును గూర్చి. విరా. 3.108.

ఆ. కందువ సెప్పి యొక్కెడఁ ద్రిగర్తులు దాడికిఁ గూడువారు మీ, రందఱు వేఱ యొక్కయెడ నాజికి సేనలఁ గూర్పుఁడు. విరా. 3.1 27,

7. పొందించు, చెందఁజేయు.

ఉ. .. విప్రునకుదాత్త ధనంబొడఁ గూడునేని సం,తానముఁ గూర్ప నర్థులకు ధర్మనిరూఢతఁ బంచిపెట్టు దు,ర్మాన విదూరుఁడై పరఁగఁ బ్రాప్తుఁడు కౌరవవంశ దీపకా. శాంతి 2.223.

గీ. దండ్యు దండింపకుండుటదండ్యు దండ,నంబు గూర్చుట విప్రుమనంబు నొచ్చు,నట్టి పనిసేఁత సూ హింస ధరణిపతికి. ... అను. 5 66.

8. సంధించు.

కం. అనవుడు నవ్వీరుఁడు స,య్యన నరదము డిగ్గి నియతుఁడై ధనురా చా,ర్యుని సంస్మరించి చాపము,గొని మంత్రముతోఁడ శరము గుణమునఁ గూర్చెన్. 2.63.

9. కలిగించు, కావించు, చేయు, సమకూర్చు.

కం. కలపములు గూర్చ బహువిధ, తిలకంబులు వెట్ట వింత తెరువునఁ బలుపు,వ్వులు గట్టికట్టి మోదవ్వఁగఁ,

పలముదుపఁగ సరులు గ్రువ్వ,దద్దయు
నేర్తున్. విరా, 1.320.

సీ. కలపంబులకుఁ బూవ గంధంబులుగఁ
గూర్చి తనువున నలదుదు ననువు
గాఁగ విరా. 1.107.

10. ప్రేమించు. చూ. కూర్చువాఁడు.

1. ఇష్టుఁడగు, ప్రియపడు.

కం. కౌరవులకుఁ బాండవులకు,
నారయ నీవొక్కరూప యసదృశ
ధర్మా,చారుఁడవు రాజునకుం,
గూరుతు గలమేమి యిట్లనుటకుం
జెపుమా. ఉద్యో. 3.217.

మ. హరిమేనల్లుఁడు గొంతి కూర్చు
మనుమం డస్మత్తనూజుండు, ద్రోణ.
2.236.

కం. ధనలుబ్ధుల ముచ్చులఁ గూ,ర్ప
నివారలఁ బగఱవలని వారల ధృతి
చా,లని వారల దుర్జనులం,బశుపవుగా
రాచకార్య భారము దాల్పన్. సభా.
1.40.

వ. కృష్ణుండు నీకుం గూర్చు నీకుం
బరమాప్తుండైన సంజయు నతని
పాలికిం బుచ్చితది లెస్స. ఉద్యో.
2.325, అను. 1.274.

చం. ... ఇక్కురువిభుఁ డింతసేపు
గడుఁ గూర్చి విలాపము సేసె వారి
కిన్. ఆర. 5.355.

2. పొదుపు. జోడించు.

ఉ. కూర్చుట నూత్న రత్నమునకుం
గనకంబునకుం దగున్. విరా. 1.28

3. ఉపకరించు.

ఆ. ... పనికిఁ జాలఁ గూర్తునేను.
విరా. 1.101.

**కూర్చికొను** } (చూ. కూర్చుకొను.)

**కూర్చుండఁబడు** } దే. అ. క్రి.
(√ కూరుచుండు.స్వార్థమున'పడు')
కూలఁబడు, చతికిలఁబడు.

ఆ. వలుఁద నారసంబు వక్షంబు
దూఱంగ,నేయుటయును బాండవేయుఁ
డార్తిఁ గూరి నిలువలేక కూర్చుండఁ
బడి సూతు,నరద మెగువు తోలఁగ
ననియె నధిప. కర్ణ. 2.381.

గీ. ఇంత పాపంబు సేయంగ నెత్తి
కొందు,మయ్య రాజ్యలోభంబుననఖిల
బంధు,జనుల వధియింపఁ దొడగితి
మని రథంబు, మీ,దఁ గూర్చుండఁ
బడియెఁ జేయూఁదికొనుచు. భీష్మ.
1.188.

**కూర్చుండు** దే.అ క్రి. (√ కూరుచు)
ఉపవిష్టుఁడగు, ఆసీనుఁడగు.

కం. ... తనకునర్హంబగు నెడఁ
గూర్చుండి. విరా. 1.121.

కం. చని ధర్మసుతుఁడు సింహా,సన
మున భీమాదులాత్మ సముచిత రుచి
రా,సనముల సభాస్థలిం గడు,కొని
పంచాగ్నులనుబోలెఁగూర్చున్నంతన్.
విరా. 5.316.

**కూర్చుకొను** } దే.స క్రి.(√ కూరుచు
**కూర్చికొను** }
వెంటఁ బెట్టుకొను.

వ. ... తమ్ములం గూర్చుకొని తమ
యంతవట్టును నొక్కట విరాటు
నకుఁ బొడసూపిన. విరా. 3.219.

2. ప్రోగు చేసికొను.

కం. కళలుం గాష్ఠలు లోనుగఁ,గల
చిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు
జనం,బుల వర్తించు నాతని,వల నల

వడఁ బొడిచి లోకు వశ్యుఁ జేయున్ శాంతి. 4.443.

కం. నానాదేశంబుల బలు,మానిసులం గూర్చికొని సమత్సర బుద్ధిం, దానే మనియెడు నయ్యమ,సూనుం డలని తెఱఁగు సూతము చెపుమా. ఉద్యో. 2.223. విరా. 3.146.

కూడు, సంకలనము చేయు.

సీ. రెండవ యేట నొక్కండవధిమాస మిక్కిలి యన్నెలలెల్లఁ గూర్చికొనఁ బదిమూఁడు హాయనములు దప్పక నిన్నటితోడన నిండె. విరా. 4.232.

4. (ఱెక్కలు) ముడుచుకొను.

వ...చింతమానిసి మెలంగి మునుంగు పుచ్చి కట్టు మేలుకని యెఱకలు వాదల విదిర్చి కూర్చికొని కలగొనంబలుకు పులుఁగుల మెలంగులవలన విరా. 2.240.

**కూర్పుకోలు-కూర్చికోలు** దే. వి. (కూర్చుకొను) కూర్చుకొనుట, కలియ గట్టుకొనుట.

చం. నరపతుఁడేమ సంగరమునం దరకుండియెఱుఁగకక్కటా,బరివస మేది వచ్చెఁ బడపన్ వినియున్ మముఁ గూర్చికోలు దు,ష్టరమను బుద్ధి నిప్పటికి శత్రుల కన్నొఱఁగం దలంచి యా,వెరవున డాఁగ...పృథివీ పతి మద్దతనిల్లు హొందునే. శల్య. 2.17.

**కూర్పువాఁడు** దే.వి. (√ కూర్చు) ప్రియుఁడు, ఇంటి మగఁడు.

వ. పింగళయను వేశ్య తన కూర్పువాని రాక వార్చి పెద్దయుం బ్రొద్దు పోవు నంతకునుండి వాఁడు రాకుండుటయును. శాంతి. 4.16.

**కూర్పనివాఁడు** దే.వి. (√ కూర్చు) ఇష్టము కానివాఁడు. అప్రియుఁడు.

కం. ధనలుబ్ధుల ప్రముచ్చులఁ గూ,ర్పనివారలఁ బగఱవలని వారల ధృతి చా,లనివారల దుర్జనులం,బనుపవుగా రాచకార్య భారము దాల్పన్. సభా. 1.40.

**కూర్పరము** సం. వి. అ. పుం. మోఁచేయి.

వ. .. బకావరజుండు దన్నినం బవమానపౌత్రుండు పదవైచి తాను మీఁదై తాను కూర్పర ముష్టి ఘాతంబులు నిర్ఘాత పాతంబులుం బోల్కిఁ బ్రయోగించి నొప్పించి ద్రోణ. 3.268.

**కూర్మనఖరము** సం. వి. అ. పుఁ. ఒక రకమైన బాణము (ఇది తాఁబేటి గోటివలె నుండుటచే దీనికీపేరు వచ్చి యుండవచ్చును.)

కం. ఇంతయుఁ గనుగొనియును శత్రుంతపుఁ డోసరిలకాజి దోహల మలరం,గౌంతేయుతోఁ దలఁపడి, వింతలయిన కూర్మనఖర విశిఖము లేసెన్. విరా. 5.75.

వ. ... విజృంభించి భల్లాంజలిక క్షుర ప్రకూర్మనఖర ప్రభృతి బాణ వేటికా వితానంబుల వెగడుపఱచిన. ద్రోణ. 2.39.

**కూర్మము** సం. వి. అ. పుం.

2. తాఁబేలు, కచ్ఛపము.

సీ. బహు పదాతి దుర్భర భారమధ

రిన,నురగ కూర్మంబు లొండొంటిఁ బొంద. విరా. 3.156.

2. శ్రీ మహావిష్ణుని దశావతారము లలో ద్వితీయావతారము.

ఉ. నీ వలమూఁపులావు మును నేల వహించిన నాగ కూర్మగో,త్రావని భృద్దిశాకరుల కారయ నూఱటపట్టు గాదె. విరా. 2.193.

**కూర్మరాజు** సం. వి.

శ్రీ మహావిష్ణుని దశావతారములలో రెండవ అవతారము.

వ. ...అందఱు నప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దాని క్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించిరి. ఆది. 2.11.

**కూర్మ వ్యూహము** సం. వి. అ. పుం.

తాఁబేటి యాకారమునఁ బన్నిన మొగ్గరము. భీష్ముఁడు తన యెనిమిదవ నాఁటి యుద్ధమున దీనిని తీర్చెను.

సీ.నిచఁ ప్రతివ్యూహంబుగా ధృష్టద్యుమ్నుఁడు శృంగాటక వ్యూహము పన్నెను. భీష్మ. 3.69.

**కూర్మి** చూ. కూరిమి.

**కూలఁదన్ను** దే. స. క్రి.

పరిత్యజించు, విడనాడు.

తరలము. కడఁగి బుద్ధిబలంబునందయకంటకంబుగఁ జేసి యేఁ బుడమి రాజ్యము సర్వముం దగ బుచ్చి యిచ్చిన నిమ్ములం,గుడువనేరక దీని నిచ్చటఁ గూలదన్ని శరీరమున్, విడుతుఁగాకని నిశ్చయించెదు వెఱ్ఱివైతె నరేశ్వరా. ఆర. 6 32.

శ్లో॥ మయా హృతాం శ్రియం స్ఫీతాం మోహాదపహాయ కిమ్, త్వమబుద్ధ్యాద్య నృపతే ప్రాణానుత్స్రష్టు మర్హసి. సం. భార. ఆర. 2.503. (వావిళ్ళ).

**కూలఁద్రోచు** దే. స.క్రి.

పడఁగొట్టు.

ఆ. పల్లవ ప్రసూన ఫలభరితంబగు, మ్రాను గూలఁద్రోఁచు మత్తగజము, పోల్కి వివిధ రత్న భూషితుం,డైన సూతుఁగూల్చె ననిలసుతుఁడు. విరా. 2.52.

**కూలవ్రేయు** దే. స. క్రి.

పడవేయు, చంపు.

వ. అతని యరదంబు గుఱ్ఱంబులం గూలనేసిన. భీష్మ. 2.78.

**కూలము** సం. వి. అ. న.

గట్టు, ఒడ్డు.

వ. . . సరస్వతి యత్తపస్వి తన చేరువ నొకప్పుడు జపయుక్తుండై యుండఁ గూలాపహరణంబు సేసి వఱుత నమ్మహాత్ముం గొనిపోయిన. శల్య. 2.170., శాంతి. 5.184.

**కూలవైచు** దే. స. క్రి.

1. పడఁద్రోయు, పడవేయు.

సీ. ... ఉద్ధతవృక్ష వలచినయప్పుడు గొనిపోవు నవలీలఁ గూలవైచు. విరా. 2.15.

2. చంపు.

తే. ... వానిగజముఁ, గూలవైచిన నాతండు నేలకుఱికె. భీష్మ. 2.115.

**కూలవ్రేయు** దే. స. క్రి.

మ. . ఉన్మదుఁడా భీముఁడు నన్నునిం దొడరినన్వజ్రప్రహారంబు వెట్టి

దమై తాఁకిన గూలు పర్వతము
మాడ్కిం గుంభినిం గూలఁ్రవే, సెద
నా కోర్కి గదా గదారణము వచ్చెం
బెద్ద కాలంబునన్. ఉద్యో. 2.218.

**కూలహ** సం. వి. ఆ. స్త్రీ.

ఒకానొక నది.

**తే.** త్రిశిఖరంబను పేరి ధాత్రీధరము
ను, పొంతమున రుద్రకల్పితంబైన
కూల, హాభిధాన కల్లోలిని శోభితోప
కంఠయై యొప్పుఁ డత్తీర కాననమున.
అను. 3.62.

**కూలు** దే. అ. క్రి.

1. పడు, క్రిందఁబడు.

మ. ... దాని మగలన్ వజ్రాహతిం
గూలు శైలనికాయంబన మద్భుజా
సమద లీలన్ గీటడంగించెదన్. విరా
2.75; ద్రోణ. 4 83.

తే. సింహబలుఁ డత్యుగ్రుఁడై చిగురు
బోఁడి, పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు
గదుర, నొడిచి తలపట్టి తిగిచి మహో
గ్రవృత్తిఁ. గొంకు కొసరించుకయు
లేక కూలఁదాఁచె. విరా. 2.128.

2. చచ్చు, మరణించు.

ఉ. కూలెడివారె పాండవులు ఘో
రపుఁ బోర నొకండొకండ యీ, చా
లెడు వారలెల్ల మును చావఁ గ్రమం
బున సేనలన్నియుం గూలగఁ గౌర
వుల్ పిదపఁ గూడుదురింతియకాక
నోరిచే, బేల వృథాభిమానమున నిన్ని
యుఁ బ్రేలెదు సూతనందనా. ఉద్యో.
2.271; ఉద్యో. 3.268.

3. విఱిగిపడు.

వ. .. బలుగాలిం గూలు తరువు
పోలికిం బడిన యగ్రజు నాలోకించి
యనువిందుండు. ద్రోణ. 3.147;
ద్రోణ. 3 95.

**కూల్చు** / **కూలుచు** దే. స. క్రి. (√ కూలు)

1. పడఁగొట్టు.

సీ. కులపర్వతంబులు గూల్చి యొం
డొంటితోఁ దాఁకంగ వీకమైఁ దన్ని
యాడ. విరా. 2.134.

కం. వాలమ్ములు పది మేనం, గీలిం
చిన నాతఁడతని కేతనము ధరం,
గూలిచి. చాపము ద్రుంచిన. ద్రోణ.
1.197.

2. పోఁగొట్టు. కూలద్రోయు.

ఆ. కుండతోడి పాలు గూల్చినఁ గిని
యక, [illegible] నా సముజ్జ్వలా
త్ముఁడు. అశ్వ. 4.276.

3. చంపు, వధించు.

చం. ... తదీయ సారథిన్, బలువిడిఁ
గూల్చి రథ్యముల ప్రాణములుం గొని
రుగ్రమూర్తులై. విరా. 3.199.

ఆ. .. బొంకు మాటలాడి గురుని,
గూల్పనేర్చినట్టి క్రూరాత్ముఁడేగతిఁ
బోవువాఁడు సెపుమ బుధవరేణ్యా.
శాంతి. 1.199.

## కృ

**కృకలాసత్వము** సం. వి. అ. న.

తొండరూపము.

**కృకలాసము** సం. వి. అ. పుం.

సరటము, తొండ, ఊసరవెల్లి.

వ. ... ఇక్ష్వాకువంబునకు వచ్చిన
యపరక్షణంబునం గృకలాసంబులకు

లేని మేను పెంపావహిల్లిన. అను. 2.435.

**కృచ్ఛ్రము** సం. వి. అ. పుం. న.

1. సాంతపనాది వ్రతము.

సీ. .... బ్రహ్మహత్య కిల్బిషంబు దొఱంగుఁ గృచ్ఛ్రముల్ నడిపిన నాఱు వత్సరములు. శాంతి. 1.304.

శ్లో॥ త్ర్యహం త్ర్యహం ప్రాతస్త్ర్యహం సాయంత్ర్యహ మద్యాదయాచితమ్. త్ర్యహం పరంచ నాశ్నీయాత్, ఇతి విధినా ఏకైక కృచ్ఛ్రో ద్వాదశ దినాత్మకో జ్ఞేయః మాసే మాసే ఇతి తస్యైవాండేశః సప్తాహమ్ ప్రాతః సప్తాహమ్ సాయం సప్తాహమయాచితమ్ సప్తాహమనశనమ్ విషమేషు మాసేషు స ఏవాష్టాః క్రమేణ సమేషు మాసేషు ప్రకార ఏవమ్ వర్షత్రయ మితి ద్వితీయః॥

ఇది రెండువిధములుగా మతాంతరములు గలవు· 1) మూఁడు దినములు పగళ్లను మూఁడు దినములు రాత్రులను భోజనముచేసి మూఁడు దినములయాచిత పదార్థములభుజించి పిమ్మట మూఁడు దినములు నిట్టుపవాసముండవలెను. ఇది ద్వాదశ దినాత్మకమైన కృచ్ఛ్రము. ప్రతి మాసముననిట్లు చేయ దలచుకొన్నన్ని సంవత్సరములు చేయవలెను. 2) ఏడుదినములు పగళ్ళను ఏడు దినములు రాత్రులను భోజనము చేసి ఏడు దినముల యాచిత పదార్థములను భుజించి తదుపరి ఏడు దినములు నిట్టుపవాపముండవలెను. ఇట్లు 28 దినములకొక ఆవృత్తి యగును. ఇట్లు జేసి మానము లందుఁగాని సరి మాసములందుఁగాని క్రమముగా ఎనిమిది పర్యాయములు (8 × 28 ది) మూఁడు సంవత్సరములు చేయవలయును.

2. అపాయము, ఆపద, విపత్తు,

కం. జ్వలనంబు వాయువశమునఁ, దొలఁగుడు జీవనము మాకు దొరకొను కృచ్ఛ్రంబుల సంశయయుత కార్యంబులు గర్తవ్యములు నియతములు వర్తింపుఁడల్. ఆది. 8.310.

**కృతకము** సం. విణ. (అ. ఆ. అ.)

నిజము కానిది, కపటమైనది.

కం. .. గూఢమతి నుండుద మింద ఱముఁ బురోచను కృతకము, నెఱి నేర్పడునంతకును వినీతాత్ములమై. ఆది. 6.159.

వ. . . కానీనుండు దరహసితానను డగుచుఁ గృతక భూసురు నుపలక్షించి యిట్లనియె. అర. 7.365.

**కృతకాద్రి** సం. వి. ఇ. పుం,

క్రీడించుట కొఱకు నిర్మింపఁబడిన పర్వతము, చేఁత గట్టు, క్రీడాపర్వతము.

సీ. కృతకాద్రి కందర క్రీడా గృహాంగణ,వివిధ రత్నోపల వేదికలను. ఆది. 4.216.

**కృతకృత్యత** సం. వి. ఆ. స్త్రీ.

కృతార్థత, ధన్యత.

చం. నిన్ను మి,క్కిలియగు భక్తిఁ గొల్చి కృతకృత్యతఁ బొందుదు మట్లు చేయవే. విరా. 1.203; శాంతి.1 385·

**కృతకృత్యుఁడు** సం. విణ. (అ.అ.ఆ.)
విహిత కార్యమును జేసినవాఁడు, కృతార్థుఁడు, ధన్యుఁడు.

కం. పతిమదికి నింతయెక్కిన,యతివ గదా పుణ్యవతి ప్రియాలాపములీ,గతి వినఁగాంచితి జన్మము,గృతకృత్యం బయ్యె నాకు గెలిచితి జమునిన్. శాంతి. 3.311.

వ. కృతకృత్యులమైతిమి ప్రొద్దునం జాలవ్రాలె. శల్య. 2.332.

వ. ... పవనతనయుండట్లు సని మహానస మందిరంబు పరిసరంబున శరీర ప్రక్షాళనము సేసికొని యను లేపంబున న్మసగంధంబుడిపికొని కృతకృత్యుండై. విరా. 3.2.

**కృతఘ్నత** సం. వి. ఆ. స్త్రీ.
చేసిన మేలు మఱచిపోవుట.

తే. . నాకుఁ గృతఘ్నత నెఱపి దొల్లి,యెగ్గు సేసినవారి జయింపఁ బోదు. విరా. 1.198.

కం. అరయ మిత్రద్రోహము దారుణ మగు పాతకము గృతఘ్నతకంటెన్, పైఁకము గొని ఏపఁపపఁయు, నారెండు దెఱఁగులవారి నాప్తులనైనన్. శాంతి. 3.525.

**కృతఘ్నుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
చేసిన మేలు మఱచువాఁడు.

చం. ... అట్టిదా,తకుఁ దుదిఁ గీడు సేసిన కృతఘ్నుని పీనుఁగునైన రోఁత పుట్టక కవళింపఁ గుక్కలు నొడంబడునే కురువంశ వర్ధనా. ఉద్యో. 2.77.

కం.. ..బ్రహ్మ,ఘ్నునకును నిష్కృతి గలుగును, వినుము కృతఘ్నునకు లేద. శాంతి. 3.524.

**కృతజ్ఞత**
చేసిన మేలు జ్ఞప్తియందుంచుకొనుట.

సీ. .. నీకు నెయ్యంబు వాటించు నేర్పు కృతజ్ఞత యనునవి లేవు. కర్ణ. 2.262.

**కృతనిశ్చయుఁడు** సం.విణ.(అ.ఆ.అ)
చేయఁబడిన నిశ్చయము గలవాఁడు, నిశ్చయము చేసికొన్నవాఁడు.

వ. మారుత సుతుండును గృతనిశ్చయుండై యుండె. విరా. 2.292.

**కృతపడు** మి.అ.క్రి. (కృతము + పడు)
1. గతించు, కడచు,

వ. ... దేవా వినుము వగచినం గృత పడిన కార్యంబు గ్రమ్మఱం బొడమునే డెందంబు గుందు నంతియకాక. కర్ణ. 1.226., శాంతి. 1.42.

(శ్లో॥ అతిక్రాంతం హి యత్కార్యం చింతయా చ వినశ్యతి. సం. భార. కర్ణ. 32.31.)

2. చచ్చు, మరణించు.

కం. పనిచి కృతపడిన గాంగే,యుని దెస యుమ్మలిక నాతఁడుల్లము నానా, ఘనతర చింతాభర మొం,దినఁ గుందుచునుండఁ గొన్ని దినంబులకున్, ద్రోణ. 1.6.

శ్లో॥ నిహతం పితరం శ్రుత్వా ధృతరాష్ట్రో జనాధిపః, లేభేన శాంతిం కౌరవ్యశ్చింతాశోక పరాయణః, సం. భార. ద్రోణ. 1.5.

**కృతపుణ్యుఁడు** సం. విణ. (అ.ఆ.అ).

పుణ్యము చేసినవాఁడు. పుణ్యాత్ముఁడు
కం. కృతపుణ్యుఁడు సుశ్లోకుఁడు ధర్మతనూజుఁడు,లోకోత్తరు శల్యుఁదా గెలుచువాఁడధిపా. ఉద్యో.2.231.

**కృతప్రజ్ఞుఁడు** సం. విశ. (అ. ఆ అ.)
కృతబుద్ధి, పండితుఁడు. ప్రాజ్ఞుఁడు.
కం. గురునిఁ గృతప్రజ్ఞుని ధ,ర్మరతు వయోవృద్ధు లోకమాన్యు దయాఘన్, సురతటినీసుతు వంచనఁ బురుషోత్తమ చంప బుద్ధిపుట్టదు నాకున్. భీష్మ. 3.304.

**కృతబుద్ధి** సం. విశ. (ఇ. ఇ. ఇ).
కృతప్రజ్ఞుఁడు; శిక్షితమైన బుద్ధి గలవాఁడు. పండితుఁడు. ప్రాజ్ఞుఁడు.
కం. కృతమెఱుఁగుట పుణ్యము. సన్మతి దానికి సమముసేఁత మధ్యమము మఱి త,త్కృతమున కగ్గలముగస,త్కృతి సేయుట యుత్తమంబుకృతబుద్ధులకున్. ఆది, 6.241.

**కృతమతి** సం. విశ. (ఇ. ఇ. ఇ).
1. పండితుఁడు, ఆచార్యుఁడు.
సీ. ఆచార్యుఁడని వినయమునఁబూజించితే కృతమతుల్ ద్రోణుండుఁ గృపుడునుండ. సభా. 2.11.
2. వి. నిశ్చితమైన బుద్ధి.
చం. ... పోరికిం, గృతమతిన్ మఱిచొచ్చి సరిత్సుతాదులన్,వెరవునఁ గీటడంచెఁ దన విక్రమమెందుఁ బ్రసిద్ధికెక్కఁగన్. శల్య. 2.345.

**కృతము** సం. విశ. (అ. ఆ. అ.)
1. చేయఁబడినది.
వ. ... అమ్మల్లపయుంపు నరపతియనుమతె వడసి కృత పరికర బంధుండై యరుగుడెంచి. విరా. 2.14.
వ. .. కృతంబైన నెద్దానికి నాశము లేకుండు. శాంతి. 5.524.
2. అభ్యస్తము, అలవాటు చేయఁబడినది.
(చూ. కృతాస్త్రుఁడు)
వి. అ. న.
ఉపకారము, చేసిన మేలు.
కం. కృత మెఱుఁగుదు రుపకార,వ్రతమున వర్తింతురెపుడు వదలరు కరుణాన్వితులీ నరపతికి శుభ,ప్రతిపాదకులగుదురేమి భంగులనైనన్. విరా. 3.63.
కం. కృతమెఱుఁగుట పుణ్యము స,న్మతి దానికి సమముసేఁత మధ్యమము మఱి త,త్కృతమున కగ్గలముగ స,త్కృతి సేయుట యుత్తమంబు కృతబుద్ధులకున్. ఆది. 6.341.
2. కృత్యము, చేఁత,పని.
కం. శరనిధి పరివృత విశ్వంభరఁగల భూపతులు పాండుపతి కృతమునఁగిం,కరులై ప్రతిసమ కల్పిత,కరులై రది మొదలుగాఁగఁ గౌరవ్యులకున్. ఆది. 5.40.
3. సత్కారము.
కం. కులపుత్రులైన సచ్ఛృ,త్యులకును సత్కారమర్థితోఁ జేయువా,రలు నీ ప్రస్తవమున ని,మ్ములఁ గృతము దలంచి ప్రాణము విడుతురనిన్. సభా. 1.38.
4. తాఁజేసిన పాప పుణ్య రూప కర్మము.

ఆ. ఒడలికోఁదఁ గృతము వెడలిపో
వునె యిది,తెలియవలయు నాకు నల
ఘుపుణ్యా. అర. 4. 169.

**కృతయుగము** సం. వి. అ. న.
తొలి యుగము(యుగములు నాలుగు:
1. కృతము 2. ద్వాపరము 3. త్రేత
4. కలి) 17,28,000 మానుష
సంవత్సరములు. కృతయుగ
మునకు సంధ్య లక్షయు
నెనిమిది వేలు. సంధ్యాంశంబుగూడ
నంతియే.ఈయుగమున రాజు ధర్మము
నాలుగు పాళ్లు నడిపించును శాంతి.
1.369; శాంతి. 2.288;శాంతి. 5.46;
శాంతి. 5.51,52.

**కృతవర్మ-కృతవర్ముఁడు** సం. వి. న్. పుం.
యాదవ వంశీయుఁడగు నొకానొక
క్షత్రియ వీరుఁడు.
అశ్వపతి యంశమునఁ బుట్టినవాఁడు.
ఆది. 3.80, విరా. 5.375.

(చూ.చివరిసంపుటము. అనుబంధము)
(చూ. అంధకుఁడు - ...
విడూరథుండును విహరథునికి
అనియు నతనికి భోజుండు భోజునికి
హృదికుండునుం గలిగిరి అందు
హృదికునికి దేవమీఢుండు శతధనువు
కృతవర్మ యను కొడుకులు గలి
గిరి. దేవమీఢునకు శూరుడు శూరునకు
మారిషయందు వసుదేవుఁడు
జన్మించిరి. ఆంధ్రభాగవతము -
నవమస్కంధము. 714.

**కృతవీర్యుఁడు** సం. వి. అ. పుం.
చంద్రవంశీయుఁడగు ఒక రాజు;
ఈతని కూఁతురు భానుమతి. ఈమె
భర్త అహంయాతి. ఆది. 4.2.
ఈతఁడు భృగువంశీయుల యాజకత్వ
ముతోఁ బెక్కు క్రతువులు చేసి అనంత
ధనరాసులు వారికి దానమిచ్చెను.
దానము పట్టినవారు గతించిన పిదప
వారి వంశీయులు ధనలుబ్ధులై యా
ధనమును భూమియందుదాఁచిరి. ఆది.
4.2., ఆది. 7.132.

**కృతశౌచము** సం. వి. అ, న.
ఒక పుణ్యతీర్థము. ఇందు స్నానము
చేసిన పుండరీకము చేసిన ఫలము
గలుగును. ఆది. 2.259.

**కృతస్థితి** సం. విశ. (ఇ)
నిలుకడ చేసికొన్నవాఁడు.
ఉ. ...అనా,తంకుఁ డుదంకుడన్మని
గృతస్థితియై మరుభూమి యందు
ని,శ్శంకమతిన్ వసించి ... అచ్యు
తున్ మనః,పంకజవేదిపై నిడి తపం
బొనరించె. ..ననేక వర్షముల్. అర.
4.374.

**కృతహస్తుఁడు** సం. విశ. (అ.ఆ.అ).
చేతినేర్పు గలవాఁడు, గుఱితప్పక
యేయువాఁడు. విలువిద్య యందు
నేర్పరి.
క. మనసిజ రాగంబునఁ బెనఁగిన
యిట్టివి లేడిఁ జూచి కృతహస్తుఁడు
పెల్చన యేనమ్ముల నారెం,టిని
ద్రెళ్ళఁగనేసెఁ గడు కఠినహృద
యుఁడై. ఆది. 5.49.
శా. ద్రోణాచార్య పిఱుంద నొప్పి

కృతహస్తుల్ ... ధర్మజ ప్రముఖులై జ్యేష్ఠానుపూర్వంబుగాన్. ఆది. 6.9.

**కృతాంజలి** సం. విణ. (ఇ. ఇ. ఇ.) దోసిలి ఒగ్గినవాఁడు, చేమోడ్చిన వాఁడు.

వ...దేవా యేను వాసుదేవుని శరణు సొచ్చి బ్రదుకువాఁడ ననుచుఁ గృతాంజలి యగుటయు. ఉద్యో. 2.331.

**కృతాంతుఁడు** సం. వి అ. పుం. యముఁడు.

కం. ... నరుఁడు గింక ర్తవ్య,త్వ తిరోహితాత్మహిత సం,స్మృతియైనఁ గృతాంతుఁడతనిఁ జేర్చుఁ దన పురిన్. శాంతి. 6.383.

**కృతాకృతము** సం. విణ. (అ.ఆ.అ.) (కృతము + అకృతము) చేయఁదగినదియుఁ, జేయఁగూడనిది యునైనది.

కం. కృతమిది యకృతంబిది యది, కృతాకృతంబనుచు. శాంతి. 5,383.

**కృతాత్ముఁడు** సం.విణ. న్.(ఆ.న్.న్.) 1. శిక్షితమగు మనస్సు గలవాఁడు, మనస్సును లోఁబఱచుకొన్న వాఁడు, మనో నిగ్రహము గలవాఁడు.

సీ. నీవు సెప్పిన మహనీయ వాక్య నికాయ, మతిగహనం బకృతాత్ముల కును ... గ్రమ్మఱఁ దెలయవచ్చి యుండదు. అశ్వ. 2.97.

2. దోషరహితుఁడు, నిర్మలమైన మనస్సుగలవాఁడు.

కం. క్రతుపరులు నన్ను తగ సంస్తుతించి ఫలమందఁగంద్రు దోషయుతులు స,మ్మతిఁ బ్రాయశ్చిత్తంబులఁ, గృతాత్ములగుదురు మదీయ కీర్తన పరులై. ఆశ్వ. 3.40.

**కృతార్థత** సం. వి. ఆ. స్త్రీ. నెఱవేర్చుకొన్న కోరిక గల్గియుండు ధన్యత.

ఉ. ... నా,పుట్టు కృతార్థతం బొరసె బుణ్యచరిత్రుఁడనైతి. విరా. 1.27; విరా. 3.34.

**కృతార్థత్వము** సం. వి. అ. న. కృతార్థత. సార్థకత, సఫలత, ధన్యత

మ. .. క్రోధము కృతార్థత్వంబు నొందె. విరా. 2.284.

వ. ... కృష్ణునకు నత్యుత్తమ వస్తు విస్తార మహోదారంబగు నుపహారం బిచ్చి దేవోపచారంబుల నారాధించి కృతార్థత్వంబు నొందె. అశ్వ. 4.212

**కృతార్థీకృతము** సం. విణ. (అ.ఆ.అ.) కృతార్థము చేయఁబడినది. సఫలము గావింపఁబడినది.

వ. .. బృహద్రథుండు వచ్చి ... ఏడ్చుచున్న కొడుకుం జూచి కృతార్థీకృత లోచనుండయ్యె. సభా. 1-149.

**కృతార్థీభూతము** సం.విణ.(అ.ఆ.అ.) కృతార్థీకృతము. సఫలము గావింపఁబడినది.

మ. దివిజాధీశ్వరు పాలిఁటం జని కృతార్థీభూత చేతస్కుఁడై. ఉద్యో. 1.189; శాంతి. 5.187.

**కృతార్థుఁడు** సం. విణ. (అ. ఆ. అ.) 1. నెఱవేర్చుకొన్న కోరిక గలవాఁడు; ధన్యుఁడు.

వ. భక్తవత్సలుండగు హరిహర నాథుండు నీదెస దయాళుండై యుని

కింజేసి నిన్నుం గృతార్థునిఁ జేయం గార్యార్థియయి. విరా. 1.11.
చం. ...నా మనోరథంబు నెరయ సంఘటించి సుఁపుంగవ నన్నుఁ గృతార్థుఁ జేయవే. ఆర. 5.189.
2. నెఱవేర్చుకొన్న పని గలవాఁడు, కృతకృత్యుఁడు.
కం. పాండవులం బాంచాలురఁ జండ భుజా విభవ మెసఁగ సమయించి కృతార్థుఁడనయి పెంపుఁ దేజము గందును దక్కొండు లేదు కార్యము దలఁపన్. సౌప్తి 1.19.
వ. ఇమ్మెయిఁ గృతార్థుండయిన దివ్యాస్త్రంబు. ద్రోణ. 1.257.

**కృతాస్త్రుఁడు** సం.విణ. (అ. ఆ. అ.) అభ్యసింపఁబడిన అస్త్రవిద్య గలవాఁడు, అస్త్రవిద్యయందు ఆఱితేఱిన వాఁడు.
సీ. అలవును వెరవును గలవు కృతాస్త్రుండవని నిన్ను నెఱుఁగుదు. కర్ణ. 2.262.

**కృతాహారుఁడు** సం. విణ. (అ.ఆ.అ.) ఆహారము తీసికొన్నవాఁడు. భోజనము చేసినవాఁడు.
వ. ...ఇట్లు కృతాహారుండైన హరికిఁ జందన చర్చాద్యర్చనంబు లాచరించి. ఉద్యో 3.233.

**కృతి** సం. వి. ఇ. స్త్రీ.
1. చేయుట.
చం. ఒకరుని జంపితేని సకలోర్వియు గైకొనుమంట నీవు మున్,శకునిక మాయజూదమున సంపదలెల్లఁ బ్రయోదశాబ్ద భో,గ్యకృతి నమర్చ యొడ్డి నటులైనది. శల్య. 2.175.
2. కృత్యము, పని.
కం. రథమవితథమైనను సా,రథి పని నెఱపిన మహాస్త్రరాజి విధికృతిన్, వృథ గానున్నను గర్ణునిఁ,బ్రథనంబున గెల్వ దేవపతికిన్ వశమే. కర్ణ. 1.43.
కం. తన యంశమైన కనకము,విను కుంతీదేవికిచ్చె వేదవ్యాసుం,డనఘా ఘనదయం తయు న,వ్వినుతచరిత ధర్మకృతుల వినియోగించెన్. అశ్వ. 4.203.
3. ప్రబంధము, గ్రంథము
ఉ. ... అం,దాదిఁదొడంగి మూఁడు కృతులాంధ్ర కవిత్వ విశారదుండు వి,ద్యాదయితుండొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్. విరా. 1.6. (చూ. 8.)
4. రచన.
కం. పారాశర్యుని కృతియయి,భారత మను పేరఁ బరఁగు పంచమ వేదం,బు. విరా. 1.17.
5. ఉష్మపులలో నొకఁడు. అను. 3.192,

**కృతినాథుఁడు** సం. విణ. అ. పుం. కృతికి అధిపతి, కృతిపతి.
ఉ. ఇట్టి పదంబు గాంచి పరమేశ్వరునిం గృతినాథుఁ జేసి. విరా. 1.27.

**కృతిపతిత్వము** సం. విణ. అ. న. కృతినాథుఁడుగా నుండుట.
తే. .. కలెప,దెచ్చె మర్థించి వచ్చితిఁ దిక్కనశర్మ. విరా. 1.18.

**కృతుఁడు** సం. వి. అ. పుం.
ఉష్మపులలో నొకఁడు. అను. 3.19 2.

**కృత్తము** సం. విశ. (అ. ఆ. అ.)
ఛేదింపఁబడినది.
వ. ... గుత్తుల కొలందిచేఁ గృత్తంబులయి పడియున్న పాదంబుల వలనం గెందలిరుల సెజ్జల చందంబులగు చోట్లును. విరా. 3.236.

**కృత్తి** సం. వి. ఇ. స్త్రీ.
1. రైభ్యుఁడు అవక్రీతుని సంహరించుటకై జట పెఱికి హోమము చేయఁగా బుట్టిన సుందరాంగి. ఇంకొక జట పెఱికి హోమము చేయఁగా బుట్టిన రాక్షసునకు ఈమెను భార్యగా నిచ్చెను. ఆర. 3. 265-272.
2. మారణహోమమున అభిచార క్రియ వలనఁ బుట్టిన రక్కసి. వృషాదర్భి యను రాజు ఆఁకలిగొని శవభక్షణమునకై పూనిన సప్తర్షులకు బహువిధ ధాన్యములు వాహనములు గ్రామములు బహుమతి నిచ్చెదమనఁగా వారు ప్రతిగ్రహణము విషముగా భావింతుమని యంగీకరింపరైరి. అంతనా మహీపతి మంత్రులచేఁ గొన్ని కృత్రిమ వన ఫలములు ఋషుల కిమ్మని పంపెను. వారు ఆ ఫలము హేమగర్భకంబులగుట యెఱింగి స్వీకరింప నిరాకరించిరి. భూపతి యటుపై నాగ్రహాదగ్రుఁడై కృత్తి యను మారణహోమమును వేల్చి ఒక రక్కసిని బుట్టించి సప్తర్షులఁ జంప నాజ్ఞాపించెను. ఆ రక్కసి సప్తర్షులు వచ్చునొక సరస్సు ఒడ్డునఁ గావలియుంచెను కొలను వండలి తామరతూండ్లను పెఱికికొని భక్షింపఁదలఁచిన మునిపుంగవులా కొలనులోనికి దిగఁబోవుచుండ ఆ రక్కసి వారించి వారి నామధేయాదులడిగెను. అప్పుడా సప్తర్షులఁ జేరియున్న శునస్సఖుఁడను పరివ్రాజకుడు బ్రహ్మదండ నిభంబగు నిజహస్తగత దండంబున దాని శిరస్సు వ్రయ్యలు సేసి భస్మము గావించెను. అను 3.212. మొ. 222వ.
3. (మృగాదుల) తోలు, చర్మము. చూ. కృత్తివాసుఁడు.

**కృత్తిక** సం. వి. ఆ. స్త్రీ.
1. వీరు ఆర్వురు పుత్రార్థినులై కుమార స్వామికి నొక్కపెట్ట పాలిచ్చినవారు, కాన వీరు కుమారస్వామికి తల్లులైరి. అతఁడు కార్తికేయుఁడయ్యెను. శల్యా. 2.176.
2. అశ్విన్యాదుల యందు మూఁడవ నక్షత్రము.
వ. .... నిస్త్రింశమునకు గృత్తిక యధిదేవత గురుండు రుద్రుండు ... శాంతి. 3.449.

**కృత్తికాంగారము** సం. వి. అ. న.
ఒక పుణ్యతీర్థము దీనిని సేవించిన కిల్బిషములు దొలఁగి స్వర్గము లభించును. అను. 2.77.

**కృత్తికామఘము** సం. వి. అ. న.
ఒక పుణ్యతీర్థము. దీనిని దర్శించిన దురితములు తొలఁగును. ఆర.2.271.

**కృత్తికాశ్రమము** సం. వి. అ. న.
ఒక పుణ్యతీర్థము ఇచ్చట నియమ పూర్వకముగా స్నానము చేసి పితృ తర్పణము చేసిన పుణ్యాత్ముఁడు కొలువున నానందము పొందును. అను.2.78.

**కృత్తివాసుఁడు** సం. వి. న్. అ. పుం.
తోలుదాలుపు; శివుఁడు.

ఆ. ... కృత్తివాసుఁడు సురశ్రేణి క్రతువు నియతిఁ జేయునెడను, నరుగు దెంచె. సౌప్తి. 2.121. (చూ. 123, 125).

**కృత్యము** సం. విణ. (అ. ఆ. అ.)
చేయఁదగినది.

వ. దేవతలకుం గృత్యంబయినదానిఁ దత్ప్రత్యక్షంబున వింటి. స్త్రీ. 1.72.

వ. ... కృత్యంబులు కృతంబులైన మదీయ ప్రకృతిన పొందుదురు. శాంతి. 6.388; శల్య. 1.49.

ఆ. అద్దురాత్ముఁ గృపణు నాత్మీయ కార్యత, త్పరుని నధికరాగ పరవశాత్ముఁ, దొడరి వాలి చనిన త్రోవనే యని చిరమ్మెల తడయ మనకు నింక నిచట. ఆర. 7.3. (చూ.6).

**కృపసేయు** మి. అ. క్రి.
దయగనఁబఱచు,అనుగ్రహము చూపు.

కం. అడవులఁ బెద్దయు గాలం,బిడుమలఁ గుడిచితిమి మాకు నిది దఱియని యిప్పుడు వచ్చితిమి విపన్నుల యెడ గృపసేయుటయు లెస్స యూరలుగ కుఁడీ. విరా. 5.123.

వ. ఈ యధర్మంబునకు వెఱతు నీవు నామీఁదఁ గృపసేయుము ద్రోణ. 2.169.

వ. అద్దేవుండు వత్సలుండయి వారలతోడం గూడి విహరించుచుండు నామీఁదం గృపసేసి క్షేత్రజ్ఞ ప్రకారంబు సకలంబును దేటపడ ననుగ్రహించి. శాంతి. 6.467.

**కృపాచార్యుఁడు** సం. వి. అ. పుం.
కృపుఁడు; అశ్వత్థామ మేనమామ, కౌరవ పాండవుల ప్రథమాచార్యుడు; ఏకాదశ రుద్రాంశమునఁ బుట్టినవాఁడు. విరా. 3.104; ఆది. 3.80; ఆది. 5.185. మౌ 192 (జన్మవృత్తాంతము, చరిత్రకై చూ. చివరి సంపుటము అనుబంధము).

**కృపాణము** సం. వి. అ. న.
కత్తి.

దీనికి 1) అసి 2) విశసనము 3)ఖడ్గము 4) తీక్ష్ణధారము 5) దురాసదము 6) శ్రీగర్భము 7) విజయము 8) ధర్మపాలనము అను నామములు గలవు. శాంతి. 3.449.

**కృపాయితము** సం. విణ. (అ.ఆ.అ.)
దయ గలిగించునది, దయనీయము.

కం. ... కృపాయితమై శ్రీపర్వము పదునొకండగు పర్వము నా వెలయు సుకవి పండిత సభలన్. ఆది. 1.55

**కృపాలుఁడు, కృపాళుఁడు** సం.విణ.
(ఉ). కనికరము గలవాఁడు.

వ. కొందఱు దమవారిం గానక కన్నీళ్ళు నించుచు నాలింగన రోదన ప్రముఖంబులైన కరుణా భాషణంబులగు నవస్థా విశేషంబులం బొందు వారలం గృపాళురై యాలోకించుచు. కర్ణ. 2.317.

కం. ... దేవా, యాలలనకుఁ దగు వరుఁడ్ఁ గృపాలుఁడవై యొసఁగుమ నినఁ బద్మజుఁడనియెన్. ఆర.5.191

**కృపావిధేయుఁడు** సం. విణ.
(అ.ఆ.అ.) దయకు లొంగినవాఁడు

చం. పరమ కృపావిధేయ. విరా. 2.363.

**కృపి** సం. వి. ఈ. స్త్రీ.
కృపాచార్యుని చెల్లెలు. ద్రోణాచార్యుని భార్య. ఉద్యో. 4 420.
(చూ. జననము. అది. 5.185. మొ. 192వ.

**కృపుఁడు** సం. వి అ. పుం.
చూ. కృపాచార్యుఁడు.

**కృమి** సం. వి. ఇ. పుం.
క్రిమి, పురుగు.
కం. జనవర కృమి గర్దభ ముఖ,జన నంబులఁ బొంది నరక సంవాసముఁ. జెందు నధిక పాపాత్ముండగు, మను జుఁడు కర్మ సవిశేష మహిమ దెలిపె దన్. అను. 4.258.

**కృశత** సం. వి. ఆ. స్త్రీ.
కృశత్వము, కార్శ్యము, బక్కచిక్కిపోవుట.
కం. దారిద్ర్యముచేఁ గుందుచు,నేరిని నడుగంగఁ బోవకెంతయుఁ గృశతం, గూరిన విప్రునకుర్వర,వారని దయ నీగి ఫలము వాగ్గోచరమే. అను. 2.353; ఆశ్ర. 1.172.

**కృశము** సం. విశ. (అ. అ. అ).
క్షీణించినది.
ఉ. . ఆ,వీరభటావళుల్ బహుళ విక్రమ కౌతుకపైన నీ శరా,సారము లన్ బడల్పడఁ గృశంబగుటెప్పుడు నీకుఁ దోపదే. కర్ణ. 3.118.
కం. . సైన్యమ్మదియును నీచేత గృ,శమ్మయ్యెడుఁ జుమ్మ వలదు శంకింపం. శల్యాగన్. 2.31.
2. సన్నము. బక్కచిక్కినది.
వ. .. అతి స్థూలకాయులుఁ గృశ మూర్తులు. సౌప్తి. 1.116.

**కృశానుఁడు** సం. వి. ఉ. పుం.
అగ్ని.
ఉ. నేరక చేర నొక్కనిన నీఱుగఁ జేయఁ గృశానుఁడిద్ధ ధా,త్రీరమణాగ్ని గాల్చు నతితీవ్రత వంశమునెల్లశాంతి. 1.93., ఉద్యో. 2.187.

**కృశీకృతము** సం. విశ. (అ. ఆ. అ.)
కృశించునట్లు చేయఁబడినది.
వ. నియమ కృశీకృత శరీరంబుతోఁ బండ్రెండు వర్షంబులశేష వ్రతంబులు సలిపిన తపోనిధానంబవు. ఆర. 1.120.

**కృశీభూతము** సం. విశ. (అ. ఆ. అ.)
కృశించినది.
వ. .. అనవరతోపవాస కృశీభూత శరీరుల. ఆది. 2 84.

**కృశుఁడు** సం. విశ. (అ. ఆ. అ.)
కృశించినవాఁడు.
వ. ... అమ్మహాత్ముండు గోపించి యఱుఁగు దెవులు గొనుమని శాపం బిచ్చిన నయ్యోషధినాథుఁడు నానాఁటికి గృశుండయ్యె. శల్య. 2.148; 149.
2. ఆఁకలి గొన్నవాఁడు.
సీ. .. విప్రుని గృశు,నామంత్రితు జేసి యచఁడు గుడువవచ్చినఁ బెట్టమి. అను. 2.68.
వి. అ. పుం.
ఒకానొక ముని.
కం. తన జనకు నఱుతఁ బవనా,శన శవముఁ దగిల్చి రాజసమునఁ బరీక్షి,

జ్జనపాలు చనుట కృశుఁడను మునికి
వలన నెఱింగి కోప మూరా ... ...
ఆది. 2.169.

2, ఐరావత కులసంభవుఁడైన సర్ప
శ్రేష్ఠుఁడు. జనమేజయుని సర్పయాగ
మున హోమగుండమునఁ బడెను ఆది
2.212.

**కృశోదరి** సం. విణ. ఈ. స్త్రీ.
సన్నని నడుము గలది; స్త్రీ
వ, అప్పుడా కృశోదరి వృకోదరు
... ... ... ననవుడు.
విరా. 2.322.

**కృషి** సం. వి. ఇ. స్త్రీ.
కరిసనము, సేద్యము.
చం. వెరవున లావునం గృషికి వేయు
విధంబుల మేలొనర్చినన్, ... కొను
నే ఫలంబు దణితోఁ దగు వర్షము లేక
యున్న. ఉద్యో. 3 82.

**కృషిభాగి** సం. విణ న్ పుం.
సేద్యము చేసి జీవించువాఁడు.
సీ. ... సప్తమిఁ గృషిభాగి, యష్టమి
వాణిజ్యవృత్తుఁడు ... అను. అను.
3.161.

**కృష్ణ** సం. వి. ఆ. స్త్రీ.
1. ద్రౌపది.
సీ. కడిమిమై సౌగంధికమున యక్షుల
... ... కృష్ణకు పువ్వులట్లు
దెచ్చె. విరా. 1.74.
ఈమెకు జన్మకాలమున ఆకాశవాణి
ఈ పేరు పెట్టెను, ఆది. 7.20.
(చూ. ద్రౌపది.)

2. పరావసుని భార్య, రైభ్యుని
కోడలు.

ఉ. ... ఆ,రామమునందుఁ జూచె
మునిరాజకుమారుఁడు రైభ్యు కోడలిం
దామరసాక్షిఁ గృష్ణ యను దానిఁ బరా
వసు భార్య, ... ... అర.3.262.

**కృష్ణద్వైపాయనుఁడు** సం.వి.అ.పుం.
వేదవ్యాసుఁడు
శా. ... కృష్ణ ద్వైపాయనుఁ డర్థి
లోకహిత నిష్ఠంబూని కావించె ధ,ర్మా
ద్యైకస్థితి భారతాఖ్యమగు లేఖ్యంబైన
యామ్నాయమున్. విరా. 1.3. చూ.
వ్యాసుఁడు.

**కృష్ణ భుజగము** సం. వి. అ. పుం.
నల్లత్రాచు.
ఉ. ... మై,నాడఁగనేసెఁ గృష్ణ భుజ
గావలిఁ బోలిన నారసంబులన్. భీష్మ.
3.113.

**కృష్ణము** సం. విణ. (అ. ఆ. అ.)
నల్లనిది.
వ. వినుము జీవావస్థలు ఛాయలై
యుండుఁ గృష్ణంబును ధూమ్రంబును
హరితంబును పీతంబును రక్తం
బును శుక్లంబును నైనవి యాఱు
గలవు. శాంతి. 5.412.
కం. అర్కు నుదయాస్తమయము
లందుఁ గృష్ణ,కాంతి ఘోర కబంధం
బు గప్పఁ జూచ్చె. భీష్మ. 1.11,
వి. అ. పుం.
1. నలుపు.
ఉ ... చాయయుఁ గృష్ణంబు గావున
గృష్ణుఁడనియు. శాంతి. 6.432.
2. బహుళపక్షము.
వ. ఈ కృష్ణ చతుర్దశినాటి రాత్రి

పురోచనుండు లక్కయిలు దహనంబు
పరికొల్పు. ఆది. 6.157.

**కృష్ణమృగము** సం. వి. అ. పుం.
లేడి, హరిణము, నల్లయిఱ్ఱి.
వ. ... ఆ కృష్ణమృగంబు నాయిచ్చు
దివ్యదృష్టిం గనుగొను మే చెప్పినట్లు
సేసిన నిన్ను ధనంజయుండవారైయప్పుడు
... గంధర్వులును వీరె విమా
నంబుల నేరెంచిన వారనుటయు.
శాంతి. 5.362,
ఉ. కృష్ణమృగ చర్మ కృతాంబర
కృత్యు...సాత్యవతేయుఁ గొల్చెదన్.
భీష్మ. 1.71.

**కృష్ణవర్త్ముఁడు** సం. వి. న్. పుం.
నల్లని మార్గము గలవాఁడు, అగ్ని.
కం. ఆ కృష్ణవర్త్ముఁడుజ్జ్వల,భీకర
జిహ్వలదనఁ బేర్చెన. శల్య. 1.362.

**కృష్ణవేణి** సం, వి. ఈ. స్త్రీ.
కృష్ణానది.
వ. గంగయుఁ దుంగభద్రయు వేత్ర
వతియు వేదవతియుఁ గృష్ణవేణియుఁ
బెన్నయు. భీష్మ. 1.38.

**కృష్ణశబలము** సం. వి. అ. న.
నలుపు గలిసిన చిత్రవర్ణము గలది.
వ. .. పండ్రెండు కాళ్ళును కృష్ణ
శబల వర్ణంబును గల మహాగజంబా
నూతిదరినున్న తరువుఁ జేరంజనుదేర
స్త్రీ. 1.47.

**కృష్ణశిల** సం. వి. ఆ. స్త్రీ.
ఇనుము.
వ. ... శ్లేష్మంబున స్ఫటికంబును
చిత్తంబున మరకతంబును వాతంబున
గృష్ణశిలయు నఖంబుల ప్రవాళంబును
స్నాయుసంచయనంబు నంబ్రవాళం
బునుం బుట్టె. ఆర. 5.172.

**కృష్ణసర్పము** సం. వి. అ. పుం.
నల్ల త్రాఁచు.
ఆ. ... కృష్ణసర్పంబు బోని పటు
కృపాణంబున నఱకె. కర్ణ. 3.234.

**కృష్ణాజినము** సం. వి అ. న.
నల్ల యిఱ్ఱితోలు జింకచర్మము.
తే. .. శతదళ భవుండు లసిత
కృష్ణాజినంబును నసమ సమర,జయ
ము నొసఁగిరి ప్రీతినా షణ్ముఖునకు
శల్య. 2 184.

**కృష్ణుఁడు** సం. వి అ. పుం.
దేవకీ వసుదేవుల కుమారుఁడు, శ్రీమ
న్నారాయణుని దశావతారములలో
ఎనిమిదవ యవతారము.
కం. అనుటయు దరహసితము మో,
మునకుఁ దొడవుగాఁగఁ బలుకు ముద్ది
య యేఁ గృష్ణునిదేవి సత్యభామకుఁ
బనిసేయుదుఁ దొల్లి పిదపఁ బాంచాలి
కడన్. విరా. 1.3.5., శాంతి. 6.432.
(చూ. కృష్ణుఁడు - చివరి సంపుటము
అనుబంధము).
2. అర్జునుఁడు
వ, ఘనమూర్తులైన రుద్ర విభవంబులు
నాకు గణించి కృష్ణుండను నేకా
దశ నామంబు...నొసంగిరి. విరా.
4.149.
3. వేదవ్యాసుఁడు.
కం. ఆ యమునా ద్వీపమున న,మే
యుఁడు గృష్ణుండు పుట్టె మెయిఁగృష్ణ
ద్వైపాయనుఁడనఁ బరఁగిన వచశ్శ్రీ
యుతుఁడు పనంబు వలనఁ జిత్తము
నిలిపెన్. ఆది. 3.45.

## క్లృ

**క్లృప్తి** సం. వి. ఇ. స్త్రీ.

విభజనము, విభాగము.

సీ. ... అతని వంశమునవారతి ధన లుబ్ధులై, కృతవీర్యుని ధనమెల్ల క్లృప్తి సేసి .. ఆది. 7.132.

**క్లృప్తిసేయు** మి. స. క్రి.

విభజించు. పంచికొను.

సీ. ... అతని వంశమువారతి ధన లుబ్ధులై కృతవీర్యు ధనమెల్ల క్లృప్తి సేసి. ఆది. 7.132.

## కె

**కెంగేలు** దే. వి. (కెంపు+కేలు),

ఎఱ్ఱదనము గల చేయి.

సీ....కిసలయహస్త కెంగేల నేపాటు క్రొమ్మించను లేమెంచ మిగుల బర్వె. విరా. 2.37.

సీ. కెంగేలు గేలితో గీలించి నెయ్యంపు మాటలఁ దగు మఱుమాటలాడ్తు విరా 2.310.

**కెంజాయ** దే. వి. (కెంపు+చాయ)

ఎఱ్ఱని కాంతి.

తే. పుండరీకంబు లుద్దండ పుండరీక చారుభంగి లేమెంత కెంజాయ నొప్పె భీష్మ. 2.22., విరా. 2 240.

**కెందమ్మి** దే. వి. (కెంపు+తమ్మి).

ఎఱ్ఱ తామర.

వ. .... కెందమ్మి రేకుల వలనం దొరంగు జలకణంబుల పోలె. ఆది. 4.77.

**కెందలిరు** దే. వి. (కెంపు+తలిరు)

ఎఱ్ఱని చిగురు, లేఁజిగురు.

వ. కెందలిరు సెజ్జల చందంబులగు చోట్లును. విరా. 3 236.

**కెందామర** దే. వి. (కెంపు+తామర)

ఎఱ్ఱని తామర, కెందమ్మి.

కం. నరుఁడలుక వొడమియు సుస్థిరుఁడై తన యెఱ్ఱసెరల చెలువునఁ గెందామరలం దెగడెడు గన్నుల, నరుణచ్ఛవి నెఱయ నిట్టులనియె నరేంద్రా. ఉద్యో. 2.132.

**కెందూళి** దే. వి. (కెంపు+దూళి)

ఎఱ్ఱని దుమ్ము.

వ.. తురంగమ ఖురాదులం దూలిన కెందూళియుం బైపయి నెగయ విరా. 5.60.

**కెంపారు** దే. అ. క్రి.

ఎఱ్ఱనగు.

తే. చిత్తమున గాఢరాగంబు చేతఁ జూపు, తెఱగు దోఁపఁ గెంపారెడు తీఁగబోఁడి, మృదులపాణిఁ గుమారుండు మెలపుమై గ్రహించెఁ, బల్లవాలంబి మత్తేభలీల. విరా. 5.399.

**కెంపు** దే. వి.

1. పద్మరాగ మణి.

వ. కెంపుసొంపు సంపాదించి యకాల సంధ్యా నావహించిన. విరా. 5.40.

2. ఎఱుపు, రక్తిమ

సీ. పదతలంబుల కెంపు పరిఁగిన తలము కుంకుమ లిప్తమైన చందము

వహింప ... విరా. 1.308, విరా. 5.103., శాంతి. 4.97.

కం. ఇనుఁడు తనకడకు నేతెం,చిన రాగముఁ బొందుటది యుచితమనగాఁ గెం,పున మెఱసి పశ్చిమాశాం,గన జనసంభావనముల గౌరవమందెన్. విరా. 2.3 8.

విణ.

(వృత్తియందు మీఁది వర్ణములు వైకల్పికముగా లోపించి 'కె' యనునది మిగులును. దానికిఁ గొన్నియెడల నుగాగమమును గొన్నియెడల పరనుగు హల్లునకు ద్విత్వము నగును. ఉదా.-కెంగేలు, కెంజాయ, కెమ్మోవి. మొ).

ఎఱ్ఱనైనది.

చం. మేటివిల్లు వే,కొని కనుదోయి కెంపుగ నకుంఠిత విక్రమమొప్పఁ ద్రుంచె నా,తని ఘన కార్ముకంబు. కర్ణ. 1.163., భీష్మ. 3.375, శల్య. 2.19.

(కెఁపుగన్ = ఎఱ్ఱనైనది కాఁగా).

**కెంపెక్కు** దే. అ. క్రి.

ఎఱ్ఱఁబాఱు.

ఉ. (సూర్యాస్తమయ వర్ణనము) చుక్కలు తోడుతోడఁ దలచూపఁ దొడంగె మనోభవుండు వి,ల్లెక్కిడి చక్రవాకముల యిక్కలు రోయఁగఁ జొచ్చె నేల కెం,పెక్కుచువచ్చె దీవియల యేడ్తెఱ సోయగమందె. విరా. 2.319.

**కెడ** దే. వి.

పార్శ్వము, ప్రక్క.

గీ. కృపుఁడు వృషసేనుఁడును వారి కెడనకూడి పార్థు తనువున దూపులు వఱపిరి. ద్రోణ. 4.303. (ఇది పరుషముగా శ. ర పాఠము. కాని సరశాదిగా నేఁటి ముద్రిత ప్రతులు)(చూ. గెడ. శ.ర; కెడ = పార్శ్వ, గెడ = జత. అని).

**కెడఁగూడు** దే. అ.క్రి. (√ కెడ)

1. కూడు, గుంపగు.

సీ. ... కోర్కులు గెడఁగూడుకొని పారమెయ్దిన చిత్తంబుచాయఁ జిగుపలొత్త. విరా. 5.402.

2. ప్రక్కనుండు, పార్శ్వము.

కం. కెడగూడ దీని సిరస్సె యొకలి పయిం బెట్టి కాల్చు టుచితం బరయన్. విరా. 3.12.

**కెడయు** దే. అ. క్రి.

విఱిగిపడు, పడు, కూలు.

కం. కూలెడు గుఱ్ఱంబులు ధర,ద్రావెడు నేనుఁగులుఁ గెడియు రథములునై. భీష్మ. 3.353.

2 దొరలు, దొల్లు.

సీ. . కీలుఁగావెదలింపఁ గెడసిన బొమ్మల కైవడిఁ బటు తురంగవ్రజంబు తే. . . సొక్కు, వెట్టి వెసదొల్లె. ద్రోణ. 3.62.

3. చచ్చు, మరణించు.

కం. ఈరసమునఁ గదిసి శరా,సారము పైఁగురియ నీవు సక్రోధుఁడవై, పేరురమున వెస నాటిన తోరంబగు నారసమునఁ ద్రుశ్శి కెడసెనే. కర్ణ. 3.38.

స్రగ్ధరం. ... వాఁడుం గెడసెను వదనోత్కీర్ణ కీలాల ధారా,పంక ప్రాగ్భా

రమగ్నాపతన విఘటిత ప్రాణుఁడై
యాహవోర్విన్. ఆఁ. 7.91

**కెమ్మోవి** దే. వి. (ఎఱ్ఱ, మోవి)
ఎఱ్ఱని క్రింది పెదవి.
సీ. .... అంగుళంబులవల్ల నలకలు
గబళించి, కెమ్మోవియాని యెక్కుఁటుఁ
గాయ్యి. విరా. 2.310.

**కెరలు** దే. అ. క్రి.
1. విజృంభించు. చెలరేఁగు.
వ. . కుంతిభోజ తనూజు లొక్క
పెట్ట పదుమువ్వురతనిం బొదివినఁ
బదుమూఁడు మేటి తూపులం గీటడంచి
కెరలి ఉముచండంబున గరిల్లి ఘటో
త్కచుం ... బోని కోలం
దేరిపై ద్రెళ్ళి మూర్ఛిల్ల నేసిన. ద్రోణ.
5.84.
వ. (దుర్యోధనుఁడు) ఇట్లు నిశ్వా
సంబు నిగుడ నొడలు పొంగఁ బటు
కశాఘాతంబునం గెరలు శూకలా
శ్వంబు చందంబునఁ గెరలి జల
స్తంభంబు చీపికొని. గదాదండ ము
విపులాంస పీఠంబున సమర్చుకొని
వెడలె. శల్య. 2.95.
మహాస్రగ్ధర. కృపుఁడున్ హార్దిక్యుఁడు
వాకిట నిలిచి .. దుర్వార . . ముగఁ
గెరలిక్రవ్యాదులోనాఁ గుచరిత నిరతిం
గ్రూరతా ధుర్యులై నన్ సౌప్తి. 2.9.
2. ప్రకోపించు, అతిశయించు,పొంగు
గీ. కుడుపుమైఁ గుడ్చు దిననిర్రఁ
గూరు సురతపరత నొడుఁ వెల్లాయా
సపడు విమూఢుఁ,డగు బాధించు
దోపత్రయంబు గెరలి. అప్పా. 1.1.6
3. కోపించు, మండిపడు.
వ. .. అప్పాండుపతి పరివార
సామర్థ్యంబున రథ్యవంతుండయి
వాయవ్యాస్త్రంబున నయ్యంప పరం
పరఁ బరిహరంబు సేసి తదీయ
చక్ర రక్షకులం దెగటార్చి యార్చి
నం గెరలి యగ్గురుచందనుండు తత్స
హచరుల నుఱుమాడి. కర్ణ. 2.323.
5. ప్రవర్తిల్లు, రేఁగు.
వ. ఇత్తెఱంగున గెలుపోటయు లేక
యయ్యిరువురుఁ బోరుటయు నత్తఱిం
గెరలి సందడి కయ్యంబు కతంబున
... మాని యగ్గురు పార్థులు పాంచాల
కొంవ బలంబులపై దఱిమిరి. ద్రోణ.
1.300.

**కెరలు వొడుచు** దే. అ. క్రి.
దుముకు, గంతులిడు.
వ. . . పసులు వెసం దిరిగి మున్ను
వివ్వచ్చుండు వచ్చిన జాడ గైకొని
దక్షిణ దిశకుఁ గెరలు వొడుచుచుం
కెడలం దాటిన. విరా. 4.365.

**కెరల్చు** దే స. క్రి,
కెరలించు, చెలరేఁచు
ప్రకోపింపఁజేయు, ఉద్రేకింపఁ జేయు.
సీ. ... అన్యులఁ బనిఁబంచు నప్పుడ
మ్మద్దియ,పలుకుల తీపు గోర్కులఁ
గెరల్చు. అను. 5.48.

**కెలను** దే. వి. ఔ. (దీనికి బహువచన
మున నిత్యముగా బిందుపూర్వక 'క'
('ంకు') వచ్చును).
1. పార్శ్వము, ప్రక్క.
కం. కెలకులఁ బిఱింది దెసయుం,
గలయం బరికించి తన యఖండిత
బాహా,బల గర్వమ యచ్చట ముం,

గలిగా మదమత్త భద్రగజ సదృశ గతిన్. విరా. 2.326.

2. సమీపము, దాఁపు.

వ. (భీముఁడు) గద యల్లార్చి పేర్చి వ్రేటుగొనిన మెదకెలను దాఁకి నీ కొడుకు మహాపవన పతితంబగు సాలంబు పోలికిం గూలినం గని ధర్మ పుత్రముఖులు ప్రమోదంబు నొందిరి. (శల్య. 2.267).

దిక్కు, దెస.

చం. కురిసెఁ బ్రచండవృష్టి ఘన ఘోషము లెల్ల కెలంకులన్, భయంకరములుగా. అర. 3.297.

4. చుట్టుప్రక్కలు.

గీ. సులభాభిధాన యగు నొక,లలన విమలయోగ ధర్మలంపటు జనకుం, గెలన విని య,తని బోధము, కొలఁది పరీక్షింపఁ దనకు కోర్కి వొడమినన్. శాంతి. 6.170.

ఆ. ఆపులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్తవర్తనములు గాఁగఁ జలుపవలయు నృపతి గొలువున్న యెడల బా,హిరములైనఁ గెలని కెగ్గు లగుట. విరా 1.137.

**కెలనము** దే. వి.

కార్యము, కృత్యము, పని.

వ. పాండవులం బరిమార్చు పని నేఁడ చేయక మఱిచేసిన రారాజు నిర్గత ప్రాణుఁడైన నా కెలనంబెవ్వఁడి కెక్కెడు సౌప్తి. 1.24.

ఉ ... వా,రేమయిరేమి మా కెలస మెక్కె నెఱుంగుము మమ్ము ముప్వురన్. సౌప్తి. 1.231.

వ. ... రఘుకులేశ్వరుండయిన రామదేవుండు నా కెలనము మెచ్చి. అర. 3.330.

2. అక్కఱ – కావలసిన పని, కృత్యము.

ఉ. ... ఏను నీ,చుట్టమునై భుజాబలము సొంపున నీ కెలసంబు దీర్చెదం,జట్టన నన్నుఁ బంపుము భృశంబుగ నెయ్యది కార్యమి త్తఱిన్. అర. 5. 228.

## కే

**కేక** సం. వి. ఆ. స్త్రీ.

నెమలి కూఁత.

సీ. . చారు మయూర కేకారుత కలితంబు,లగుచు నొప్పారు క్రీడాచలములు. అను 2.318.

**కేకయము** సం. వి. అ. పుం.

ఒక దేశము. భీష్మ. 1.40.

**కేకయ రాజు**

కేకయ దేశపు రాజు, సుదేష్ణతండ్రి బృహత్క్షత్రుఁడు (చూ బృహత్క్షత్రుఁడు)

**కేకయసుత** సం. వి. ఆ. స్త్రీ.

సుదేష్ణ. విరటుని భార్య.

కం. ... చనియెం గేకయసుతానుచారికల బడిన్. విరా. 1 306.

**కేకయుఁడు** సం. విశ. అ. పుఁ.

కేకయ దేశస్థుఁడు.

కం. కేకయ సాల్వులు దోడుగ,నా కీచకుఁడాజి నన్ను నపజితుఁ జేసెన్. విరా. 3.118.

2. కేకయదేశపు రాజు.

వ. శల్య కేకయ ధృష్టకేతు జరా

సంధతనయ ప్రభృతులయిన భూపతు
లకును. ఉద్యో. 1-37.

**కేకిసలాడు** దే. అ. క్రి.
పరిహాసము చేయునపుడు కేకలు
వేయుచు చప్పటులు కొట్టు.
తే. వృష్ణిభోజాంధకులు కురువీర
యిట్లు,రేఁగి మద్యపానంబొనరించి
తాము మదముఁ బొంది కేకిసలాడుచు
బొందువడని పలుకులెసఁగంగఁ దిరిగి
నవ్వులు సెలంగ...మౌస. 41.

**కేతకి** సం. వి. ఈ. స్త్రీ.
మొగలి.
(ఇంద్రప్రస్థ పుర వర్ణనము)
చం. సరళ తమాల తాల హరిచందన
చంపక నారికేళ కే,సర కదళీ లవంగ
పనస క్రముకార్జున కేతకీ లతా,గరు
ఘనసార సాల సహకార మహీరుహ
రాజ రాజి సుం,దర వన నందనా
వళుల దత్పుర బాహ్యములొప్పఁ
జూడఁగన్. ఆది. 8.78.
వీనిలో రెండు రకములు కలవు: 1.
తెల్లపూవుల మొగలి (సితకేతకి - ఇది
మగది) 2. బంగారు రంగుగల పూవు
గలది (స్వర్ణకేతకి-ఇది ఆఁడుది). ఇది
సముద్రప్రాంతములలో విస్తారముగా
పెరుగును. ఇది రమారమి రెండు
నిలువుల యెత్తు వఱకును బెరుగును.
ఆకులు పొడవుగా అనాసయాకులను
బోలి ముండ్లు గలిగియుండును. దీని
కాయలును అనాస కాయలవలె
నుండును. కాని కాయకు గదులుం
డును. కాయపండిన ఎఱ్ఱగా నుండును.
దీనికి రూళ్ళకఱ్ఱల వంటి యూడలు
దిగును. వీనినుండి నారదీసి నులక
నేయుదురు. పుష్ప దళములు బాకుల
వలె నుండును. వీనిని స్త్రీలు దల
యందుఁ దాల్తురు.

**కేతన** వి.
తిక్కనామాత్యుని పెదతండ్రి.
కేతన- మల్లన సిద్ధనామాత్యవరుల
కూరిమి తమ్ముండు. విరా. 1.10.

**కేతనము** సం. వి, అ. న.
ధ్వజము.
చం. ... త్రిగర్తనాథు కే,తనమున
చక్కటిన్ మన రథంబు వెసం జన
నిమ్ము. విరా. 3.179.

**కేతుమంతుడు** సం. వి. త్. పుం.
కిరాత రాజు, నిషాదాధిపతి.
తె. అడరెఁ గాళింగ నాయకుండగు
శ్రుతాయు, వునకుఁ దోడయి వీఁకమై
దన నిషాద సైన్యమును దాను భీముపై
సరభసముగఁ గేతుమంతుండు ఫణి
రాజకేతుఁ డలర. భీష్మ. 2.60.
2. అమితాజుఁడై పుట్టినవాఁడు.
వ. ... కేతుమంతుండమితాజుఁడై
పుట్టి. ఆది. 3.80.

**కేతుమాలా వర్షము** సం.వి.అ.పుం.న.
మేరువునకుఁ బడమట నుండు దేశము.
భీష్మ. 1.25.

**కేతువర్మ** సం. వి. న్. పుం.
సూర్యవర్మని తమ్ముఁడు. త్రిగర్తాధి
పతి. ఇతఁడు తన సోదరులతోఁ గలిసి
యాగాశ్వ రక్షణమునకు వచ్చిన
యర్జునునితోఁ బోరి యోడిపోయి
శరణుఁజొచ్చెను. విరా. 4.45.

**కేదారము** సం. వి. అ. పుం. న.
1. వరిమడి.

వ. ... వెదపదనికి రొంపి గలంచి వరుజులు పదిలంబుగా నమర్చిన వేదారంబు తెఱంగు దోఁచుటకు నీడై చతుర హలికుండు ... ఫల్గునాఖగ సంతాడన విశీర్ణ శత్రుశేఖర వజ్ర వ్రణంబుల వలనను సంగ్రామం బఖి రామంబయ్యెను. యోరప్రకారం బయ్యె, విరా. 5.60.

2. మడి, పొలము.

వ. ... నిరతిశయ సాంద్ర చంద్రా తప స్నపన శీతల సమీర వాహ్య మాన వినిద్ర కుముద కేదార సౌరభ్య నిర్భరంబులు నతిదీర్ఘ యామంబులు నైన శారద యామినులు. అర. 7.2.

3. ఒకానొక పుణ్యక్షేత్రము. దీనిని దర్శించిన బ్రహ్మలోకము సంప్రాప్త మగును. అర. 2.263.

**కేయూరము** సం. వి. అ. న.

భుజ శిరస్సున నుండునది, అంగ దము, భుజకీర్తి.

వ. ... కుంభసంభవు బలంబు సర భసంబుగా నతని కర్ణంబు సొచ్చిన విచ్చ్చందు వ్రేల్మిడిం బొడిసేసి సకేయూరంబులగు బాహుదండంబు లను సకుండలంబులగు కర్ణపాశంబు లను సకిరీటంబులగు శిరోభాగంబు లను భూభాగంబలంకరించి యప్పు డావహిల్లిన రుధిర సాగరంబునకు రత్నాకరత్వం బలవరించె. విరా. 5.133; భీష్మ. 3.38.

**కేరడము** దే. వి. (√ కేరు)

1. వక్రోక్తి, వంకరమాట, పరిహా సము, గేలి.

తే. .. కేరడము లాడుచుండురేనిఁ గవియు పాండవ బాణాన్ని గాదు సువ్వె,తమ్ముఁ దమ లోభమను చిచ్చ దరికొనంగఁ దెగినవారయి పోదురిం తియ తలంప. ఉద్యో. 1.353.

**కేరళము** సం. వి. అ. పుం.

దక్షిణ భారతమునందలి యొక దేశము.

సహదేవుఁడు దక్షిణ దిగ్విజయము సేయునపుడు ఈ దేశపు రాజును జయించెను.

భారతకాలమున నిది సమస్త వస్తు సంపత్సంపాదనంబులయిన గుణవిశే షంబుల వెలసి పురుషార్థంబులగు ధర్మార్థ కామంబులకుఁ గారణమై కమనీయ మగుచుండెను.

అశ్వమేధ యాగాశ్వ రక్షణమునకై చను అర్జునుఁడీ దేశాధీశు ననాయాస మున వశగతుని జేసికొనియెను. సభా. 1.261., భీష్మ. 1.40., అశ్వ.4.113

**కేరు** దే. అ. క్రి,

ఉత్సాహపడు.

అ. అనుచుఁ జూచుఁ గేరు నమ్యగ్ర పలుకులు వినఁగఁ గోరు. (పాఠాం ) విరా. 2.45.

**కేలి, కేళి** సం.వి.ఇ.పుం. (ఇ.ఈ.స్త్రీ.)

1. ఆట, క్రీడ.

తే. ... భవదీయ సైన్యంబు బడలు వడఁగ, లీల నిస్సంభ్రమముండయి కేలి సలిపె, గాలిచాలప్డు గగనచరాలి వాగడ. భీష్మ. 2.222.

కం. జలనిధి హిమవద్భూధర,కలిత జనన కేళికౌతుక వ్యక్తావ్యక్త లలిత

సౌందర్య స్ఫుర,దలఘు తను శ్రీస
నాథ హరిహరనాథా. విరా. 1.40.
విరా. 3.169.
2. రతి, స్త్రీపురుషుల కలయిక
సీ. (తరుణులుఁబతులు) తే. కేలి సలి
పిరి భవన దీర్ఘికల. విరా. 2.238.
(సం. ము)
సీ. సొగయించు నీకేళిఁ దగిలి యానం
దంబుఁ జెందఁగానని మది గుందుట
యును. విరా. 2.118., విరా.2.310,
3. పరిహాసము.
తే. ఇట్టి కష్టపుఁ గేలికై యిట్లుసేయఁ
బ్రతినవట్టుట దగదె యిప్పలుకు నీవు
వినఁగ నితఁడాడ నిమ్మహీ విభుఁడు
ధర్మ,వంతుఁడగుఁగాక చంపన
వలయుఁ గృష్ణ. కర్ణ. 3.69.

**కేలు** వై. వి. ఔ. అనౌ. (సం. కులిశ).
హస్తము, చేయి.
చం. ... ఉగ్ర మృగనాథునైనను
గిట్టిముట్టి బెట్టిదముగఁ గాలఁ గేలను
గఱింది మగంటిమి యుల్లసిల్లఁ
బట్టుదు. విరా 1.83.
ఉ. ... కేల్ దనకేల నమర్చి. ఆను
2.456.
సీ. కెంగేలు దన కేలులోఁ గీలించి
నెయ్యంపు మాటలఁ దగు మఱుమాట
లార్తు. విరా. 2.310.

**కేలు దలమోడ్చు** అ. క్రి.
చేతులు శిరముపై ముకుళించు (మొక్కు)
ఆ. ప్రీతి నలుమడింప భీమునిఁ గల
వల నా,లింగనంబు సేసి యంగక
ములఁబులక లెగయ కేలు దలమోడ్చి.
ధర్మజు నాననమున దృష్టి యదర
విలిపె. ... విరా. 5.341.

**కేలుమొగుచు** దే. అ. క్రి. (√ కేలు)
చేతులు ముకుళించు, నమస్కరించు.
కం. అని కేలు మొగిచి మ్రొక్కిన.
ఆది. 5.20.

**కేలుమొగుడ్చు** దే.అ.క్రి. (√ కేలు)
కేలు మొగుచు, నముస్కరించు.
వ. .. కేలు మొగిడ్చి ఫాలతలంబు
నం గదియించిరి. ఉద్యో. 2.121.

**కేలుమోడ్చు** దే. అ. క్రి. (√ కేలు)
కేలు మొగుచు, నమస్కరించు.
వ. ... అమ్మునిపాలికి సూరిజన
సమేతంబుగాఁ జని పరివేష్టించియుండి
కేలు మోడ్చి. శాంతి. 6.271.

**కేవలత్వము** సం. వి. అ. న.
1. మఱియొకదానితోఁ గూడియుండ
కుండుట.
ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁ బరి
కించు జీవుండు, పరము గాంచునపుడు
ప్రకృతి సగుణాత్మ నిరూఢి యడఁగి
తన్మయత్వము నొంది,జీవకేవలత్వ
సిద్ధి యొలయు. శాంతి. 6.58; 145.
2. ఏకత్వము.
తే. తగులు వాసి షడ్వింశకత్వమునఁ
గలయఁ,దనకు మునులేని కేవలత్వ
ముశు నిర్మలత్వ శుచితా స్వతంత్రతత్వ
సత్త్వపరత,లొందుఁ దద్ధర్మ సమ
వాయమొలసి యధిప. శాంతి. 6.62.

**కేవల పదము** సం. వి. అ. న.
కైవల్యము, మోక్షము(చూ. కేవలము_
2వ అర్థము.)
కం. ఇది సాంఖ్యానము దీనిని,మది
కలవడఁ జేసికొనుచు మఱవక గురు
ని,ర్మదుఁడై కొలువఁగఁ గేవల,

పదము నతని కరుణ పెంపు ప్రకటము సేయున్. అను. 3.323.

**కేవలము** సం. విణ. (అ. ఆ. అ.) సామాన్యము.

చం. .. జల్లనం జెదరు డెందము గూడఁగదెచ్చి నన్నుఁ గేవలమున ముట్ట నెవ్వరికి వచ్చుననుం గలగున్ వెనుంబడున్. (కేవలమునన్. సామాన్యముగా) విరా. 2.104.

2. ఏకము, అద్వితీయము.

కం. కేవల సూతులతోడనే - (మఱెవ్వరు లేరని భావము).

తే. ... దానఁ, బరమమున కేవలము నగు పదము గలిగి యేన నీవను నైక్యంపు టెఱుక వొడముఁ,గాత గమనాగమనములు గ్రాఁగిపోవ ... శాంతి. 4.243.

(కేవలమునగు పదము. అద్వితీయమైన పదము. అట్టి పదము మఱియొకటి లేదు- అని భావము.)

3. కారణము లేనిది, అవ్యాజము.

కం. జ్ఞానము కేవలకృప న,జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రజనితము సేయం,గానది సకల ధరిత్రీ,దానంబునకంటె నధికతర ఫలదమగున్. శాంతి.4.255 (కృపకుఁ గారణము లేదు. కృప తప్ప మఱియొక కారణము లేదు. అని భావము).

4. అచ్ఛము. మఱియొక దానితో గూడనిది.

సీ. ... ఒక్క యశ్వంబు గాంచితి మవ్వధూటి, గేవల ధవళంబునా విని యొద్దారమునకు నేనదె నల్లఁదనము గంటి-తే. వెనుకదెస నన్న వాదయ్యె. అను. 1.193.

**కేవలాంగుఁడు** సం. విణ. అ. పుం. శరీరమాత్రము గలవాఁడు.

తే. భోగములు సంపరిత్యక్తములుగఁ జేసి, కేవలాంగుఁడై నిర్మలభావ యుక్తిఁ,దపము గృహముననేనియుఁ దత్పరతఁ జ,రించి సంసార జలధి దరించు నరుఁడు. శాంతి. 6.239. (కేవలాంగుఁడు = శరీరము నిలఁబడుటను మాత్రమే చూచుకొనువాఁడు)

**కేవలుఁడు** సం. విణ. అ. పుం, సామాన్యుఁడు.

కం. ... ఉ,ద్దామ భుజాబలయుతుం డితఁడు కేవలుఁడే. ఉద్యో. 1.30· 2.22.

**కేశపాశము** సం. వి. అ. పుం. కేశ సమూహము.

వ. కాంతారధూళి మలినాంగుండును జటీభూత కేశపాశుండును దిగంబరుం డునునగు విదురుండు. ఆశ్ర. 2.59.

**కేశభారము** సం. వి. అ. పుం. కేశముల మొత్తము, పెద్ద మొత్తము గానున్న శిరోజములు.

వ. ... రథంబు డిగ్గనుఱికి లంబ కేశభారుండును. విరా. 4.73.

**కేశము** సం. వి. అ. పుం.

1. తలవెండ్రుక.

తే. అంబుదంబులు గేశంబులందు నదులు సర్వతను సంధులందును జలధులుదరదేశమున యందునున్నట్టి దేవదేవుఁ గొలుతుఁ దోయాత్ము దేవకి కొడుకుఁ గృష్ణు. శాంతి. 2.33.

2. వెంట్రుక.

వ....కాలాంతకుండు దక్షుని యజ్ఞంబున కలిగిననది భీతిఁ బఱతెంచి నాయురస్స్థలంబు నొందిన మదీయ కేశంబులు ముంజనిభంబు లగుటంజేసి ముంజకేశుండను పేరు గలిగె. శాంతి. 6.441., విరా. 1.165.

**కేశవుఁడు** సం. వి. అ. పుం.

కృష్ణుఁడు, విష్ణువు.

ఉ. వారల జూచి కేశవుఁడు వచ్చిన కార్యము సెప్పుఁడన్న ఉద్యో. 2.69.

సూర్యకాంతులు, చంద్రకాంతులు, అగ్నిజ్వాలలు కేశసంచయ మగుటచేత కేశవుఁడను పేరు వచ్చెను. (ప్రశస్తాః కేశాస్సన్త్యస్య కేశవః- మంచి వెంట్రుకలు గలవాఁడు. అథవా శోభనాః కేశాః యస్య సః).

కం. ఇనరశ్ములు జంద్రాంశులు,ననలశిఖలుఁ గేశ సంచయము నాకుంగా,వునఁ గేశవాభిధానం,బునఁ గొనియాడుదురు నన్ను బ్రబుద్ధ జనంబుల్. శాంతి. 6.426.

(కేశినమసురం సంహతవానితి- కేశి యను నసురుని జంపినవాఁడు.)

(శ్లోక ఇతి బ్రహ్మణోనామ ఈశోఽహం సర్వదేహినాం,ఆవాం తమంశే సంభూతా తస్మాత్కేశవ నామవానితి. బ్రహ్మ రుద్రులు ఈయనయందు జనించిరి. గనుక కేశవుఁడు అను పేరు వచ్చెను. -హరివంశము)

**కేశాకేశి** సం. అవ్య.

ఒండొరులు జుట్టు జుట్టు పట్టుకొని చేయునది. (పోట్లాట, యుద్ధము).

వ. ... అయ్యిరుదెఱంగుల వారికింగేశాకేశియగు సమరంబయ్యె. ఆర. 7.70.

**కేశి** సం. వి. న్. పుం.

ఒక రాక్షసుఁడు; దనువునకు కశ్యపునకుఁ బుట్టినవాఁడు. ఈతఁడు దేవసేన యను అరిష్టనేమిప్రజాపతి కూఁతును అపహరించుకొని పోవుచుండ దేవేంద్రుఁడితనితోఁ బోరి యోడించి విడిపించెను. ఆది. 3.63., ఆర. 5.178.

**కేశిని** సం. వి. ఈ. స్త్రీ.

1. దమయంతిదాసి; బాహుకునియొద్దకీమెను దమయంతి దూతిగాఁ బంపెను. ఆర. 2.185.

2. ఒక దేవాంగన.

కుమారస్వామి యొద్దకుఁ బోవు శివునితోఁగూడఁ బోవుచున్న దాక్షాయణిఁ గొల్చుచు నీమెయు నేగెను.

**కేసరము** సం. వి. అ. పుం. న.

పుప్పొడి గలది; కింజల్కము.

మ. ... గ్రద్దపొందెదలి పిఁకంగేసరంబుల్ గడ,ల్కొనఁ దోడ్తోమధువుచ్చి పేరెలమిఁ బొల్పుం జెందె నంభోజముల్. ఉద్యో. 2.210.

పుం.

పకుళము, పొగడ.

చం. సరళతమాల....కే,సర కదళీ లవంగ .... మహీరుహ రాజ రాజి సుం,దర నవనందనావళుల. ఆది. 8. 78.

**కేసరి** సం. వి. న్. పుం.

1. హనుమంతుని తండ్రి.

వ .. హనుమంతుఁడు భీమునిం జూచి నగుచు నేను కేసరిక్షేత్రంబున వాయుభట్టారకునకుం బుట్టినవాఁడ. ఆర. 3.330.

2. సింహము.

ఉ. కేసరివిక్రముండు కపికేతనుఁడు. విరా. 5.82.

**కేళిక** సం. వి. అ. స్త్రీ.

తే. ... ఇత్తుషార నగంబునకేను వచ్చి,కంటి రమణీయ కేళికావనంబు. అను. 4. 416.

# కై

**కై** దే. ప్ర. కయి (కు-ఐ-) ఇది ఉభయ యతుల లోనిది; చతుర్థీవిభక్తి ప్రత్యయము - కొఱకు.

(క) ప్రయోజనమును దెలుపును.

గీ. అనఘ మా మామ శకుని నాకై కడంగి,జూదమాడెదు నీతోడ. సభ 2.174.

వ. .. దేవకుండను భూవల్లభుండు తన పుత్రికి దేవకికి స్వయంవర మహోత్సవం బాచరించిన నవ్వసు దేవునకై నయ్యాదవాన్వయ జాతుం డగు శిని యవ్వనితఁ బరాక్రమంబున దేరం గూడిన రాజలోకంబు దొడరి పోరంజాలక నిలిచిన. ద్రోణ.4.275.

కం.... పాండవులకై కొంత సమర, కేలి వేడుకఁ జలుపుట పోలదొక్కొ. భీష్మ. 1.163. (ఇట 'పక్షమున' అని భావము)

కం. దుర్భరమగు నినుఁ గర్కటి, గర్భము ధరియించునట్లు గైకొని నాకైనిర్భర విధ్వంస దశావిర్భావము దెచ్చికొనుట వెరవైయున్నే విరా. 1.222.

(నాకై = నాకు నేనే స్వయముగా- అని భావము).

మ. ...విలసచ్ఛాయ సుపాశ్రిత ప్రతతికిన్ విశ్రాంతి గావింపఁగాఁ గల యీ భూజము వంటకట్టియలకై ఖండింపఁగా నేటికిన్. విరా. 2.136.

ఆ. అరివిమర్ది యితనికై వగపేటికిఁ బుణ్యలోకమునకుఁ బోయె. స్త్రీ.2.35.

**కైకేయి** సం. వి. ఈ. స్త్రీ.

కేకయరాజు కూఁతురు.

1. సుదేష్ణ- విరటుని భార్య, ఉత్తరుని తల్లి.

వ. ... కన్యకా పరివృతయై యరిగి యంతఃపురంబు సొచ్చి సహోదర మరణ శోకాతురయగు కైకేయి కడ కుం జనునప్పుడు. విరా. 3.54.

2. సుమన.

తే. సుమన యనియెడు కైకేయి యమరపురము,నందు శాండిలిఁ గని భవ్యమైన దివ్య,పదవి యే వర్తనమునఁ జొప్పడియె నీకు, నతివ చెప్పుము నాకని యడిగె నధిప. అను. 4.356.

3. అజామీఢుని భార్య.

సీ. అయ్యజామీఢునకుఁ గైకేయియు గాంధారియు,ఋషయు నను మువ్వురు స్త్రీలకు-కం. బలయుతులు నూట యిరువది నలువురు సుతులుద్భవిల్లిరి. ఆది. 4.110,111.

దశరథుని మూఁడవ భార్య, భరతుని తల్లి.

వ. అందుఁ గౌసల్యకు రాముండును గైకేయికి భరతుండు, సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులును, జని యించిరి. అర. 6.269.

**కైకొను** దే. స. క్రి.

స్వీకరించు, గ్రహించు, తీసికొను.

ఉ. ... కావున దీనియందిడుట కార్యము గైమవులెల్ల ... ఎచ్చో వసియించినం బిదపఁ జొప్పడుఁ గ్రమ్మఱ వచ్చి కైకొనన్. విరా. 1.166.

ఉ. ... ఆ సుదేష్ణకుం,గన్నుల సన్నలం బనులు గైకొని వారక చేయుచుండుటన్, మున్నటులున్న పాణితలముల్ బలుగాయలుగాచెఁ గాచెఁ జూచితే. విరా. 2.221.

చం. వనిత మనోహరంబులగు వస్తువులెల్లను వేడ్కనేఁటి నీ,కని నియమించి తెచ్చితిఁ బ్రియంబునఁ గైకొనుము. విరా. 2.334.

చం. ... వేఱ యొ,క్కని నుపదర్శనంబునకుఁ గైకొనుమారసి నీవు నావుడున్. అశ్వ. 1.41; సభా. 1.288.; సభా. 2.266.

2. లక్ష్యపెట్టు, సరకుసేయు, పాటించు, ఆదరించు.

శా, .. మహాత్ముఁడా సరకు సేయం దచ్యుతున్ మమ్మతం,దేలా కైకొను నా సుయోధనుండు గ్గెది యూహింపఁగన్. ఉద్యో. 2.145.

మ. ఏయ నా యాడినమాట గైకొనవు సంతాపంబు లెచ్చుం జమీ,న్నయ మెట్లుం దుది నీకు. .. ఉద్యో. 4.47.

తే. తప్పు సేసితిరిట్టులు దగునె వీర, లేమి గతిఁ బల్కినను నదియెల్ల మనము, గైకొనవలయుఁ గాకిట్లు గాదు గూడ,దని నిషేధించుటొప్పునె మనుజనాథ. విరా. 5.275.

మ. మన సేనఁ గలఁగంగఁ జేయును మదిన్ మందాకినీనందనుండు ననుం గైకొనకున్నవాఁడితని యాటోపం బడంగించెదన్. భీష్మ. 2.31.

కం. .. నిర్ధనుని నిజప్రజయును గైకొనదు విరోధులును సరకుగొనరు కుమారా. శాంతి. 3.173.

3. సమ్మతించు, అంగీకరించు, ఒప్పుకొను.

కం. అని నిశ్చయించి పలికిన,విని కేకయరాజపుత్రి విభుతలఁపు మనం, బునకుఁ బ్రియంబగుటయుఁ గైకొని యా పని యట్ల చేతకుం బూనెఁదగన్. విరా. 3.33.

కం. తగుమాట లాంబికేయుం,డగునని కైకొనునె యెన్నఁడైనను గొడుకున్, మగఁటిమి గలఁడనియెడు న,మ్మిగఁ జూచుచునుండు విషము ద్రింగెన యేనిన్. ఉద్యో. 1.315.

కం. అమరులు విమల శ్రద్ధా,సమేతములు గాని తాపసత్వము గ్రతుమ, త్త్వముఁ గైకొనరు. శాంతి. 5.244.

కం. అని చెప్పిన విని యగుఁ బొ, మ్మని కైకొని ధర్మతనయుఁ దండడఱ మును ని,ట్లనపాయత వర్తిల్లుద,మని

తమ్ములతోడ నిశ్చయంబుగఁ బలికెన్. విరా. 1.114.

4. ఆక్రమించు, వశపఱచుకొను.

కం. కోపోద్రేకంబున నతఁడా పాం చాలపతిమీఁద నతులిత సైన్యాటోప మున వచ్చి పురి పరిఖా పరిసర తల ముచుట్టుఁ గైకొని విడిసెన్. ఉద్యో. 4.379.

కం. మఱియుఁ బ్రాకారంబుపైనున్న గదా పరిఘ కుంత ప్రముఖంబులు గైకొని లంకామధ్యంబున వైవం దొడంగిన. ఆర. 7.67.

5. పెండ్లియాడఁగోరు, వరించు.

కం. వినుము మనోవాక్కాయము,లన మూఁడు దెఱంగులందు నంతఃకరణం బనఘ ప్రధానము గావున మనమున గైకొన్న భర్త మానందగునే.

వ. సత్యవంతుఁ డెట్టివాఁడైన నగుం గాని యే నింక నొరుల వరియింప నొల్ల. ఆర. 7.182-123.

6. భావించు. ఎంచు

సీ. ... అతి ఘోరమగు నఖిల జ్ఞాతి వధ మొనరించుట వలన నధిక, గుణుని సౌభద్రునిఁ గులభూషణంబు బాంచాలీ తనూజ పంచకముఁ గోలు- తే-పోకఁజేసియు, గెల్పు గెల్పుగ మదీయ, బుద్ధి గైగొనదయ్యెడు. శాంతి. 1.6.

7. ధరించు, తాల్చు.

ఆ. వివిధ దుర్నిరూప వేషముల్ గైకొని,నిఖిల దిశలయందు నిపుణ వృత్తి నెఱుఁగునట్లుగా ననేకులఁ బుచ్చిన,నెల్లి నేఁటిలోన నెఱుఁగఁ బడరె. విరా. 3.93.

వ. ... భీముండు నిగిడించు హేమ లిప్త నారాచధారలు గగనలక్ష్మి కనకాభరణంబుల చెన్ను చేకొనియె. ద్రోణ. 4.232., భీష్మ. 3.105.

కం. అంతవునంతకు నీదగు,కాంతా రూపంబు నేను గైకొనియెద ని,శ్చిం తమున మగుడఁ జనుమని, యింతికిఁ బురుషత్వమిచ్చె నెంతయు వేడ్కన్. ఉద్యో. 4.388.

(శ్లో॥ స్త్రీలింగం ధారయిష్యామి తవేదం పార్థివాత్మజే. సం. భార. ఉద్యో. 193.5)

8. అనుభవించు.

తే. అల్పపుణ్యుండు తొలి తొలి యమ రతా సుఖంబు గైకొని మఱియు దుఃఖ ముల నొందు,భూరిపుణ్యుండు మును ఘోర నిరయ,యాతనల నొంది వెండి సౌఖ్యంబులొందు. స్వర్గ. 39. (కయి కొని అని కొన్ని ప్రతులు)

9. పట్టు, అనుసరించు.

తే. ... పసులు సన్న,జాడఁ గైకొని యమ్మత్స్య జనవిభుండు.

వ. ఇట్లు చేని కూడముట్టిన. విరా. 3.158; విరా. 3.124.

వ. మాధవుండును ... కరెనగరంబు పెందెరువు గైకొని చాదనపు చతుర త్వంబునఁ దురంగంబుల పటుత్వం బున నత్యంత సమీచీనంబైన యానం బున మనంబలరం జని చని. ఉద్యో. 3.145.

10. పూను, ఆవలంబించు.

కం. చనుటయు ద్రౌపది యతనిం, గనియుం గానని విధంబు గైకొని చిత్తం,బున చెదరక తన మునువలె,

పని వెరవున నుండె భీముపలుకుల యూఁతన్. విరా. 2.248.

సీ. ....అత్యుగ్రుఁడగు హిడింబాసురు వచ్చినచోటఁ గైకొన్న నిష్ఠురతతోడ .. సౌప్తి. 2.39.

11. పొందు, చెందు.

వ. పాండవులు పాంచాలిం బురస్కరించుకొని యాతండును దోడన యరుగుదేరం గదలి శుభ నిమిత్తంబులు గైకొనుచుం జని. విరా.1.147

సీ. ... ఉల్లంబు సరసత దెల్లంబుగా శీలఁ గైకొన్నగాదె పంకరుహనయన. విరా. 2.45.

12. పోషించు, ఏలుకొను.

కం. దుర్భరవగు నిను గర్కటి, గర్భము ధరియించునట్లు గైకొని నాకై, నిర్భర విధ్వంస దశా, విర్భావము దెచ్చికొనుట వెరవై యున్నే. విరా. 1.322; చూ. 328.

13. కొలుచు, సేవించు.

ఉ. మమ్ము జగత్త్రియంబునకు మాతలగా నొనరింపు మిప్పు, మున్నిమ్మల నొప్పు మాతృకలకెక్కుడు గావుత మేము సర్వలో,కమ్ములు దొంటి మాతృకలఁ గైకొనకుండుటయుం బ్రియంబుతో, మమ్మనిశంబు గొల్చుటయు మాకు వరంబుగ నిమ్ము షణ్ముఖా. ఆర. 5.246.

14. ఎన్నుకొను, నిర్ణయించు, నియమించు.

కం. మునుముట్ట నెఱిఁగి శ్రాద్ధం,బునకుం గైకొనుట మేలు భూసురునిం గైకొని యరసి కాఁడనిన నా,తని యమ్మలకంబు సెఱచు ధార్మికునైనన్. అను. 3.182.

15. రక్షించు, కాపాడు.

(ధర్మనందనుఁడు సాత్యకితో).

కం. కురుబలము సొచ్చి నీదగు, దర్పంబు సూపి నయ్యన జని గైకొని నా యుల్లము, పరితాపము దీర్పవే నృపాలురు మెచ్చన్. ద్రోణ. 3.290.)

(శ్లో. అర్జునస్య పరిత్రాణం కర్తవ్య మితి సంయుగే. సం. భా. ద్రోణ. 110.39.)

కం. కని కౌరవపతి దుశ్శాసనుతో నిట్టు, లనియెఁ గంటె శాంతనవునిపై, ఘనసేన ద్రోచెఁ జని కై,కొనుఁ డీవును సౌబలుఁడు నకుంఠిత వృత్తిన్. భీష్మ. 3.237,

(శ్లో. ఛాదితః పాండవైః శూరైః స్సమంతాత్ భరతర్షభ, తస్య కార్యం త్వయా వీర రక్షణం సుమహాత్మనః. సం. భా. భీష్మ. 106.3.)

**కైకోలు** దే. వి. కయికోలు (√ కైకొను) కైకొనుట, గ్రహించుట.

కం. లాభంబు ధర్మముఖ్యముగా, భరపడి మార్గశుద్ధి గనుఁగొని కైకో, ల్గా భూవరునకు నిహపర శోభనములు సేఁత చెప్పు శ్రుతివాక్యంబున్. శాంతి. 2.410.

**కైజీతగాఁడు** దే. విఋ. (కైజీతము + కాఁడు)

బత్తెము తీసికొని పనిచేయువాఁడు. భృతకుఁడు, భృతక యోధుఁడు.

ఆ. కాననంబుబలముఁ గైజీతగాండ్రు
ను,నైనయట్టి బలములాఱు నరసి.
ఆశ్ర. 1.73.

**కైజీతము** దే. వి.

బత్తెము; భృతి. (చూ. కైజీతగాఁడు)

**కైటభుడు** సం. వి. అ. పుం.

ఒక రాక్షసుఁడు.

ప్రళయకాలయందు క్షీరసాగరమున యోగనిద్రాంతి పొందియున్న శ్రీ మహావిష్ణువు మేలుకాంచి లోకములు సృజింపఁ దలచెను. మున్నాతని యందు లయించియున్న మూఁడు గుణములలో సత్త్వగుణము వలన బ్రహ్మ యాతని నాభికమలమునఁ బుట్టెను. సృష్టికార్యమునకు బూనిన బ్రహ్మ తొలుత వేదములు సృజించెను. విష్ణువునందలి మిగిలిన రెండు గుణములగు - రాజసము, తామసము అనువాని వలన మధువు, కైటభుఁడు అను నిద్దఱు రాక్షసులు పుట్టిరి. వారు దురహంకారులై బ్రహ్మదేవుని నుండి వేదములపహరించి రసాతలమున దాఁచి కాపాడుచుండిరి. బ్రహ్మదేవుఁడు మొరవెట్ట విష్ణువు హయగ్రీవావతార మెత్తి పాతాళమునకుఁ బోయి ఓంకారనాదము చేసెను. అది మధు కైటభులు విని రోసముతో ఆ ధ్వని వచ్చి నదెసకుఁ బరుగిడి వచ్చిరి. అంతలో హయగ్రీవుఁడు మఱొక ఒక్కన బర్విడి వేదములు తెచ్చి బ్రహ్మకిచ్చి యేమియు ఎఱుఁగనటుల సముద్ర జలముపైఁ బరుండి యుండెను. దానవులు వేదములు కోల్పోవుట గ్రహించి యపహరించిన వానికై తిరిగి తిరిగి చివరకు నారాయణుని గాంచి యుద్ధమునకు బిల్చిరి. వెన్నుఁడు వారి నిర్వుర సంహరించెను. శాంతి.6.479 మొ. 488వ.

విష్ణుమూర్తి కర్ణములనుండి మధు కైటభులు పుట్టిరని కొన్నిటఁగలదు.

**కైతవము** సం. వి. అ. న.

1. జిత్తు, ఉపాయము.

వ. (ద్రోణుఁడు) తన్నుం గదిసినం గని యయ్యజాతశత్రుండు వెండియుఁ గైతవంబున రణంబునకుం దొలంగం బాఱిన.

2. కపటము, మోసము.

దుర్యోధనుండు శకుని కైతవంబున మాయాద్యూతంబున ధర్మరాజుం బరాజితుం జేసి. ఆది. 3.17.

**కైదువు** దే. వి.

ఆయుధము.

ఉ. కావున దీనియందిడుట కార్యము గైదువులెల్ల. విరా. 1.166.

కం. దురమునఁ గైదువుఁ గొని తనుఁ బొరిగొన నేతెంచునట్టి పురుషుని వేదాంత రహస్యవేదినయినను, బొరిగొనినను గిల్బిషంబు వొందరు వత్సా. శాంతి. 1.295.

**కైదువుఁ బెట్టినవాఁడు**

ఆయుధమును క్రిందఁబెట్టిన వాఁడు. ఇఁక నీతో యుద్ధము చేయలేను, ఓడిపోయితిని నన్ను కొట్టకుము, దయ చూపుము-అని తెలుపుటకై యోధుఁడు చేతియందలి యాయుధమును క్రిందఁ

బెట్టుసు అడ్డివానిపైఁ బ్రతియోధుఁడు సామాన్యముగా చేయి చేసికొనఁడు.
వ. జోడు పుచ్చినవానిని గైదువుఁ బెట్టినవానిని యేటుఁ బోటుఁ దక్క సమరంబు సేయమానుదు. భీష్మ. 3.302

**కైపు** దే. వి.
దృఢత్వము, రూఢి.
మ. ... సంధియే లయగు నంచున్ మున్న కైపెక్కనట్టి తలఁపప్పాత నీకు గల్గినది గాండీవంబు దివ్యాస్త్ర సంహతియుం బెట్టినయట్ల యుండ మము జెండం దాఁకరాదో కదే. ఉద్యో. 3.72.

**కైపెక్కు** దే. అ. క్రి.
రూఢిచెందు, దృఢమగు. (చూ. కైపు)

**కైరవము** సం. వి. అ. న.
తెల్ల కలువ.
వ. ... కమల కైరవోత్పలాకీర్ణంబగు కొలని ననుకరించు ప్రదేశంబులు నునై. భీష్మ. 3.248.

**కైరాతము** సం. విశే. (అ. ఈ అ.)
కిరాత సంబంధమైనది. కిరాతచరిత్ర.
ఇది. ... ఇంద్రకీలాధిగమనంబును గైరాతంబును అన్నది ప్రథమాశ్వాసము. అర. 1.401.

**కైలాపుత్రుఁడు** సం వి. అ. పు.
కద్రువకొడుకు – సర్పజాతివాఁడు. ఆది. 2.4.

**కైలాసము** సం. వి. అ. పు.
వెండికొండ (ఇది శివునికి ఉనికిపట్టు)
వ. ... కైలాస శిఖరాకారంబగు సౌధంబున. ఉద్యో. 3.209.

వ. ... మయుండును బూర్వోత్తర దిశాభిముఖుండై పోయి కైలాసంబు నుత్తరంబున మైనాక శైలంబునందు హిరణ్యశృంగంబున. సభా. 1.8.

**కైవడి** దే. వి.
మాదిరి, విధము, పోలిక, రీతి, ప్రకారము.
ఆ. ... ప్రౌఢవనిత కైవడి ముద్దియ, ముద్దుపుట్టఁ దనకు మ్రొక్కుటయును. విరా. 1.246.
సీ. .. కంబుకంధర చెన్ను కైవడి తలపోయు. విరా. 2.292.
ఆ. అతని మేను కుంతియట్టుల కైవడి యరయ నేను జూచి యాత్మ నెద్ది, కారణంబొ యిట్లుగాననుచుండుదు, నేమి సేయువాఁడ నింకఁ జెపుమ. శాంతి. 1.12.

**కైవల్యదము** సం. వి. అ. న.
మోక్షము నిచ్చునది.
కం. కేవల నిష్కర్మత మోక్షావహ మగునేని గిరులు నవనీజములున్, భూవర ముక్తం బడయంగా వలవదె యడవినునికి కైవల్యదమే. శాంతి. 1.68.

**కైవల్యము** సం. వి. అ. న.
మోక్షము.
కం. కావున గృహస్థవృత్తిన్, నీవతి లోలుఁడవుగాక నెఱిఁ జేయుము రక్షా విధి ధరణీప్రజకుం, గైవల్యము దాన నీకుఁ గలుగుం జులకన్. శాంతి. 5.466, శాంతి. 1.68.
కం. ప్రజ్ఞయ ప్రతిష్ఠ లాభము, ప్రజ్ఞయ నాకంబనంగఁ బ్రజ్ఞయ

చువ్వే.ప్రజ్ఞయ కైవల్యంబును ప్రజ్ఞా సాధ్యములుగాని పనులుం గలవే. శాం. 4.68.

**కైవారము** దే. వి.
స్తోత్రము, పొగడ్త.
తే. శౌర్యవైభవ ప్రాభవ శౌచము లకు, నొరులకైనఁ గైవారమై యుల్ల సిల్లు, నొక్కరునికివి యెల్లను నిక్క మట్టె, యెందుఁ గలుగునె యర్జును నీడువాఁడు. విరా. 2.204.

**కైవారము సేయు** దే. స. క్రి.
పొగడు, స్తుతించు.
కం. ... సంజయ, కై వారము సేసె దీవు కౌంతేయుల... ఉద్యో. 2.227.

**కైసేయు** దే. అ. క్రి.
అలంకరించుకొను.
కం. (కీచకుడు) కైసేసె మదవి కారోల్లాసంబున మేను వొంగ. విరా. 2.329.

కం. వేగినఁ గౌరవ సేనలు,వేగమ కై సేసి యనికి వెడలె. భీష్మ.2.274.
కం. లలన యిలువాడి నాథుఁడు,వల చిన చవివంటకములు వండి యిడి తనుం,గలయఁ దలంచిన మెయికొని యెలమిం గై సేసి హృదయమీవలయు శివా. అను. 5.290.
స. క్రి.
అలంకరించు.
ఆ. పడయరాని యాయువొదలికిఁ గలి గినఁ బాపకృతుల దాని బదటి గలుప, నగునె పుణ్యవిధి సమాచరణములఁ గై సేయ వలయుఁగాక చెలువు మిగుల. శాంతి. 5.480.

(ఇక్కడ సార్థకము చేయు అని భావము).

## కొ

**కొంక నక్క** దే. వి. (కొంకు+నక్క పిఱికి నక్క).
చిన్నజాతి నక్క, క్షుద్ర జంబుకము.
ఉ. చీమలుఁ గాకులుం గ్రిములు జింకలు నక్కలు గొంకనక్కలున్. అశ్వ. 2.117.

**కొంకు** దే. అ. క్రి.
1. భయపడు, జంకు.
మ. ... అం,తటి వానిం గొని ధర్మ సూతి సమరోత్సాహంబుమై నెత్తి వ,చ్చుటకుం గొంకునె వీఁపు సక్క నయి నిల్చుంగాక మీ సైన్యముల్. ఉద్యో. 2.174.
ఆ. ... కురియు తేనియలకుఁ గొంకు. విరా. 2.304.
2. సంకోచించు, వెనుదీయు.
కం. పనివంపఁగాని యొకతనుఁ బని సేయనెఱుంగ నన్నుఁ బనిగొనునెవఁ డొం,డుని యగ్రమహిషి గొంకుచుఁ బనిగఱపెడు చందముననఁ బనుచు టెఱుఁగవే. విరా. 2.119.
ఉ. ఇట్టిది క్రూరకర్మమని యించుక కొంకక లంకయింటఁ జిచ్చొట్టితి మాయజూదమున నుత్తమ ధర్మజుఁ దూలఁబుచ్చితి. శల్య. 2.134.
కం. తన యగపాటొరు లెఱుఁగుదు, రని సూతుఁడు సమయభంగ మగు టకు భీముం,డును గొంకుచుఁ జప్పుడు సే,యనిగూఢ విమర్ద నప్రహారములఁ దగన్. విరా. 2.345.

కం. పతి దనకు నేమి యిచ్చిన, నతి
ముదమునఁ బొందవలయు నాత్మజుఁ
డైనన్,మఱిఁ గొంకక యేకాంతస్థితి
నేకాసనత నున్కి సెట్ట ప్రమదకున్.
ఆము. 5.284.

వి.

భయము, జడుపు, బెదరు.

ఆ. తలఁకు పుట్టెఁ గొంకు కొలఁదికి
మీఱె వెన్నాటు దోఁచె ముట్టుపాటు
దొడరె, వెఱఁగుపాటు దనిరె. విరా.
2.106.

2. సంకోచము.

కం. తెలవ యొడఁబాటు మాటం,బఱి
వోయిన గొంకుతోడ బ్రాహ్మణఁగొని
క,న్నఱఁగగునెడ కునరిగె. అను.1.74.

3. సందేహము.

చం. వనగజ మంబుజాకర మవారణఁ
జొచ్చి కలంచి యాడఁగా, మనమునఁ
గొంకులేక కృపమాలిన బోయలు
ముట్టి చంపు చా,డ్పున. ద్రోణ.
2.124.

**కొంకు కొసరు** దే. వి. (కొంకు+
కొసరు)

భయమును సందేహమును.

(సంకోచము, జంకు. ఈ రెండు సమా
నార్థకములని. సూ. ఆ. ని.)

గీ. సింహబలుఁ డత్యుగ్రుడై చిగురు
బోడి పజ్జఁ గడువడిఁ దగిలి కోపంబు
గదుర,నొడిసి తలపట్టి తిగిచి
మహోగ్రవృత్తిఁ గొంకు కొసరించు
కయు లేక కూలఁదాఁచె. విరా. 2.128.

**కొంకువెట్టు** దే. అ. క్రి. ($\sqrt{}$ కొంకు)

భయపడు, జంకు, వెనుదీయు.

సీ. ... యుధామన్యుఁడెఱిఁగి కదఁగి
చనుదెంచి రాక్షసుఁడని తలంచియుఁ
గొంకు,వెట్టక పెనుగద బెట్టువ్రేయ.
సౌప్తి. 1.169.

**కొంకువోవు** దే. అ. క్రి. ($\sqrt{}$ కొంకు)

1. భయపడు, జంకు, వెనుదీయు.

వ. అని శంకించియుఁ గొంకువోవక
యజ్జగన్నాథు వచనంబునకు నన్య
థాత్వంబెల గలుగునని యద్దేవునిం
దలంచి. శల్య. 1.284.

2. మెలికలు తిరుగు.

చం. కుడిచిన పళ్లెరంబును నకుంతిత
హర్షముతోడఁ నిచ్చినం,గడు ముద
మంది యెత్తికొని గాఢభరంబున
మార్చి మోవ....నె,క్కుడు వెస నేగు
దెంచెఁ గని కొక్కెర సమ్మదమంద
మత్తికిన్. శాంతి. 3.495.

3. (శీత బాధాదులచే) కొంకరలు
పోవు, వంకరయగు.

చం. ... ఆపదం, బొఁదయకయుండ
జేయుము ప్రభూతపు సీతునఁ గొంకు
వోయెడున్. శాంతి. 3.313.

**కొంగు** దే. వి.

చెఱఁగు, చేలాంచలము.

సీ. ఇట్టి కర్ణునిఁ గొంగున నగ్ని
దాఁచి,నట్టులు డాఁచితో యమ్మ
చెపుమ. స్త్రీ. 2.138.

**కొంచు** దే. అ. క్రి.

భయపడు, సంకోచించు.

సీ. .... కొంచక నీటిలో ముంచుచు
నెత్తుచుఁ గారించి తీరంబు సేరఁబెట్టు.
ఆది. 5,168. (పాఠాం.)

**కొంచెపు నగవు** దే. వి.

చిఱునవ్వు.
ప. ... పాంచజన్యధరుండు ...
కొంచెపు నగవున నెమ్మొగంబొప్ప
నప్పుడమితేని నాలోకించి యిట్లనియె.
శాంతి. 2.11.

**కొంచెపు వాఁడు** దే. వి.
బలము తక్కువవాఁడు, అల్పుఁడు.
(సూ. ఆ. ని).
కం. పోరఁ బరిమార్తుఁ గొంచెపు,
వారై యున్నెడన యని యవశ్యముఁ
గడకన్. ఉద్యో. 1.14.

**కొంచెము** వై. విణ. (సం. కించిత్).
1. కొంచెపుటశనంబు గొనుచు సంగ
మంబులఁ బాసి యింద్రియముల పజ్జఁ
జనమి. శాంతి. 6.38.
వ. కొంచెంబు పెద్ద యన లేదు. సమ
రంబున జయంబు దైవాధీనంబు.
భీష్మ. 1.14.

**కొంట** దే. వి. కొనుట (అనుప్రయుక్త
మైన 'కొను' ధాతువునకు వచ్చు
రూపము).
(క్రైకొంట, పుచ్చికొంట మొ.)
ఉ. ... పాండునృపాలు పాలు
గై,కొంటయ చాలునన్న. ఉద్యో.
3.59.
చం. ... పరిశాంతి యొనర్చికొంట
యున్. అను. 5.31.
చం. .. అతని సొమ్ము పుచ్చు
కొంటయును మదర్థముంగొనుట
డాఁపక చెప్పితి నిక్కమింతయున్.
అను 5.6.

**కొండ** దే. వి.
1. పర్వతము.
సీ. .. ఎవ్వని గుణలత లేదు
వారాసుల, కడపటి కొండపై గలయఁ
బ్రాకు. విరా. 2.181.
కం. ... ఘన వజ్రతనులు దాఁకిరి,
తనరఁగ నట కొండ కొండఁ దాఁకిన
భంగిన్. ఆది. 8.111.
2. గొప్పది, ఘనము.
చం. ... ఎక్కుడు సిరి యిచ్చి
యొక కొండఁగ మన్చిన నీవు
సావఁగా,నొడలిటు నోమితిన్ గురు
కులోత్తమ యేనొక సేవకుండనే.
సౌప్తి. 1.224.

**కొండ చిలువ** దే. వి.
కొండల యందుండు పెద్ద పాము,
గోనసము.
కం. ఇది యొక చాపము, విస్మయ
మొదవించుచుఁ గొండచిలువ యొకొ
నాఁ దగియున్నది. విరా. 4.118.

**కొండ్రముచ్చు** దే.వి. కొండముచ్చు.
నల్లని ముఖముగల పెద్ద కోఁతి.
ఉ. కూడిన కొండ్రముచ్చులను
గ్రోఁతుల నుగ్రత ముట్టి కిన్కఁ
జెం,దాడెద. అర. 7.111.

**కొండిక** దే. విణ.
చిన్న, కొద్ది వయస్సుగల.
వ. ... కొండికవాని శర్మిష్ఠాపుత్త్రుఁ
బూరుం బిలిచి (పాఠాం.) ఆది.
3.195.
వ. పెద్దవారుండఁ గొండికవానికి
వివాహంబగుట ధర్మవిరుద్ధంబు.
(పాఠాం.) ఆది. 7.212.
మం. శర్మిష్ఠ రాచకూఁతురు కొండిక
యధి. ఆది. 3.148. (పాఠాం.)

అ. పరశురాముఁడాది పురుషమూర్తి,
పంచిరాహితుండు గొండిక
యయ్యెప,పెద్ద గుణములందు,బెద్ద
యయ్యె. ఆది. 3.70. (పాఠాం.)

**కొండియము** దే. వి. కొండెము.

చాడి, ఇతరులపై కొండెపు నేరములు చెప్పుట, పైశున్యము.

సీ. .. గురుజనంబుల, నిందించుటా గమనించ తదీయ విక్రయ విధి తద్వి లేఖనము గొండియము గీ...ఆర్య కోటి, నరయ హేతువుగఁ జెప్పు నృప వరేణ్య. అను 2.61.

తే. దోషములు గొండియముఁ గ్రూర భాషణంబు. అను. 4 61.

**కొండియుఁడు** దే. వి.

కొండెములు చెప్పువాఁడు, చాడీలు చెప్పువాఁడు.

ఉ. క్రూరుఁడు లోభియన్ శఠుఁడుఁ గొండెయుఁడున్ జడుఁడున్ గృత ఘ్నుఁడున్... జేరువనున్కి భూపతికిఁ జెట్టయొనర్చు నరేశ్వరోత్తమా. శాంతి. 3.469.

**కొండుక** దే. విశ.

కొంచెము, చిన్న, చిన్నవాఁడు.

వ. దేవవ్రత దివ్యచిత్తంబున నన్నుం దలంచిన దానం జేసి బృంహితుండ నయ్యును గొండుక ప్రాయంబువాఁడు నుం బోలె నయితి. శాంతి. 2.145.

కం. అని పలికి హరి కిరీటిం, గనుఁగొని కొండుకవు నీవు గావున నీకున్,మును గోరఁ బాడి యనవుఁడ.. విని కృష్ణుని గోరికొనియె పిలుచుచెంచెమిన్.ఉద్యో. 1.76.

మ. . అర్జును కొండుకనాఁటి పరాక్రమ గుణసంపదలు వైశంపాయనుండు జనమేజయునకుఁ జెప్పె. ఆది. 5.259.

వ. .. చిత్రాంగదుండు బాల్యమున గంధర్వ నిహతుండయిన వానికిం గొండుకవాని విచిత్రవీర్యు రాజ్యాభిషిక్తుఁ జేసి. ఆది. 4.113.

కం. అకటకట యుత్తరుఁడు గొండుక కాంభోజుఁడునుం గడున్ బాలుడు వ్రాలిక కైదువులాదిన నేలకొఱగి యొప్పెరభిమన్యు లక్ష్మణుల క్రియన్. స్త్రీ. 2.84.

**కొండునవాఁడు** దే. వి. ఔ.

చిన్నప్పుడు, బాల్యమున.

వ. ... సత్యవతి దొల్లి కొండుక నాఁడు చన కన్యయై యున్న కాల మునఁ బరాశరుండు నన్నుఁ గామిం చుటయు. ఆది. 4.239.

**కొండుకవాఁడు** దే సర్వ.

చిన్నవాఁడు.

వ. చిత్రాంగదుండు బాల్యంబున గంధర్వ నిహతుంతయిన వానికిం గొండుకవాని విచిత్రవీర్యు రాజ్యాభిషిక్తుం జేసి. ఆది. 4.103.

**కొండుకాతఁడు** దే. సర్వ.

చిన్నవాఁడు. యువకుఁడు.

తే. రాజపుత్రుండు బలియుండు రాజసుండు, గొండుకాతండు వేడుక గొనుచు నరిగె,నశ్వములఁ గ్రమ్మ ఱగ నిత్తునను విచార,మెవ్విధంబున నతనికి నేల కలుగు. అర. 4.342.

**కొండొక** దే. విణ. కొండుక.

1. చిన్నవాఁడు. చిన్నది.

వ.. .కురువిభుండు గురుపుత్త్ర కృప కర్ణ కృతవర్మ బృహద్బల సౌబల సమేతంబుగా సౌభద్రు నెదుర్కొనిన నతండు గెలుపునుబ్బునం గొండొక పెద్ద యనక పిడుగు చందంబునన్ గర్జిలి యుఱికిన. ద్రోణ. 2.87.

కం. అకటకట యుత్తరుఁడు కొం,డొక కాంభోజుండునుం గడున్ బాలుఁడు. స్త్రీ. 2 84.

2. కొంచెము, అల్పము.

కం. ద్యూతజ్ఞులదెసఁ గొండొక ప్రీతియుఁ గలదు. విరా. 1.207.

వ. ... కొండొకయు నుపేక్ష లేక. విరా. 3.88.

వ. అని యొడంబడిచి కొండొక కాలం బెడవలికి కొని యింద్రాణియు మగుడం జనుదెంచె (కొండొక కాలము = కొంచెము కాలము, కొంత కాలము) ఉద్యో. 1.166.

గీ. బాలుడొక్కఁడు కొండొక కోల సేతఁ బట్టుకొని. ఆది. 6 260.

క్రి. విణ.

ఇంచుక, కొంచెము.

కం. ద్యూతక్రీడకుఁ గొండొక, నేతుం గపటమున నొవ్వని జనంబులు నా, చేతి ధనమెల్లఁ గొని పరి,భూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. విరా. 1.196.

వ. ... కౌంతేయాగ్రజుండు గురు బలంబు గనుగొని కొండొక విన్ననై వివ్వచ్చు నాలోకించి. భీష్మ. 1.124.

వ. అనిన నదియు, గొండొక లజ్జించి కోర్కిపెంపున సిగ్గు దొలంగంద్రోచి ప్రకట కౌతూహల తరళితాంతరంగ యగుచుఁ దండ్రి కిట్లనియె. అర. 7.177.

2. కొంచెము సేపు, కొంచెము దూరము.

వ. అని పలికి కొండొక విచారించి. విరా. 2.276.

వ. ఏనును భక్తిమయంబగు దండ ప్రణామంబాచరించి కొండొక దొలంగి. విరా. 1.13.

**కొండొక నవ్వు** దే వి.

చిఱునవ్వు, మందహాసము.

గీ. అనినఁ గొండొక నవ్వులయంగఁ జూచి, యింద్రనందనుఁ డాతని కిట్టు లనియె, నేను గలుగంగ నీకేమి. విరా 5.114.

**కొంత** సర్వ. (చూ. కొంచెము-కొంచెము + అంత).

ఇంచుకంత.

కం. .. ధర్మపుత్రునితో ని,ట్లని చెప్పె నాతనికి బు,ట్టిన యుత్తలపాటు గొంత డిందుపడంగన్. విరా. 1.99.

కం. కౌంతేయుల బారింబడ,నింతియ సిరి చాలు రాజ్యమొల్లను దార్తై,పొంత ననుఁ బెట్టుకొని యొక,కొంత యొసఁగి రేని నట్టి హుదేమిటికిన్. శల్య.2.13.

మ. ... భుజ బలాటోపంబుమై నొండొరున్, మిగులం జాలక కొంత సేపు వడి మేమేఁ బోరిరుగ్రాకృతిన్. విరా. 2.343.

సీ. ... మున్నును వీరలు మువ్వుర

కదఁకల, కొలఁదు లే నెఱుఁగుదుఁ
గొంత కొంత. విరా. 3.152.

**కొంతేసి** కొంత చొప్పున (ఒక పరిమితిని దెలుపును).

వ. ... ఇందులోన సంధ్యలును సంధ్యాంశంబులు నను పేళ్ళఁ గొంతేసి కాలంబు సెల్లు. శాంతి. 5.47.

తే. ఇటము నియతుఁడై కొంతేసి కాలముల శరీర ధర్మావిరోధిగా రేయుఁ బగలు ప్రాణ సంయమనము నడపంగ వలయు,దాన చిత్తంబు దనువు శుద్ధత వహించు. శాంతి. 6.115.

**కొందఱు** స. బ. ('కొంత' శబ్దమునకు మహన్మహత్యర్థక రూపము).
కొంత సంఖ్య గలవారు.

●. . . కొందఱకైన నిష్ఠ కృపకుం దఱిగాదటె యేమి సెప్పుదున్. విరా. 2.142.

మ. మును నీవెన్నితి విక్రమాఢ్యులని మమ్ముం గొందఱన్. ద్రోణ. 2.294.

వ. ... అప్పుడందులోనం గొందఱు గొందఱు నివేశనంబు లధికాభిలాషంబున నొత్తికొనుట కారణంబుగా వివాదంబు పుట్టిన. మహా. 19.

**గొందలంపడు, గొందలపడు** దే అ. క్రి. (కొందలము + పడు).
కలఁతపడు, సంక్షోభించు.

(సైంధవుని మాటలు). కం. పెదవులు దడుపుచుఁ గాళ్ళున్, గుదివడ వడఁకుచు మనంబు గొందలపడఁగా, నిది యేటి మాటలాడెదఁదుదిఁ బార్థుఁడు గానకుండ దొలఁగన వలయున్. ద్రోణ. 2.292.

చం. తలరు నలందురున్ నవయుఁ దాపభరంబున వెచ్చనూర్చుఁ గొందలపడుఁ దల్లడంబఱరి ధైర్యము దూలిన బెగ్గడిల్లు వి,చ్చల విడిఁబేర్చు నెవ్వగల సందడి డెందము గంది చేద్పడున్. విరా. 2.293.

2. సందడిగొను, తఱచగు.

తే. అనుచుఁ గొందలపడు కోర్కులగ్గలించి,చిఱుముఱ్ఱాడుచుండ నచ్చెలువ చెలువుఁ, దగిలి తనయిచ్చఁ బాఱు చిత్తంబు పజ్జ నరిగి యిట్లను నక్కీచకాధముండు విరా. 2.85.

3. పరితపించు.

వ. ...నీ సైనికులు డప్పియు నిదురయుం గదిరి మేనులలయం గొందలంపడి రెల్లవారికి నా త్రియామ సహస్రయామ యయి తోఁచె. ద్రోణ. 5.267.

**కొందల పఱుచు** దే. స. క్రి.
(√ కొందలపడు) కలఁతపెట్టు.

కం. ... విభుండమానుష తేజో, ధనుఁడగు సహదేవుఁ గనుం,గొని యిట్లను వగలు మిగిలి కొందల పఱుపన్. విరా. 1.97.

**కొందలపాటు** దే. వి. (√ కొందలపడు) కలఁత, సంక్షోభము.

సీ. .. అందంద కదిరెడు కొందలపాటుచేఁ దలకుచుఁ నునికికి నిలుకడయును. విరా. 2. 315.

1. విహ్వలత్వము, భయాదులచే అవయవాదులు స్వాధీనము తప్పుట.

కం. అన విని తగుమాటల నా,తని గొందలపాటు పాండుతనయుండు గ్రమం,బున డిందుపఱిచి. విరా. 4.178.

కం. క్రందున మేను సిదియునను,
కొందలపాటొంది ప్రాణ గొడ్డమగుటఁ
ద ప్పందొలఁగఁ జాతెదను. అను.
4 320.

**కొందలము** దే.వి. (√ కొందలపడు)

1. సంక్షోభము, కలఁత.

చం. కినుకకుఁ జాలకెంతయును
గీడ్పడి నా పడుపాటులెల్ల వమ్మునఁ
గలయంగ నిట్టులోక మూర్ధునిచేఁ దుది
బోయి కోలుపో,యెనె యభిమానమన్వ
గపు నే డైఱ డెందము కొందలంబుఁ
బొం,దిన ధృతిమాలి యేఁ బలికితిం
దగ వెల్ల నెతింగియుండియున్. విరా.
2.186.

మ. కలఁగెం దోయధి స ప్తకంబు గిరి
వర్గంబెల్ల నూటాడె సం,చలతం
బొందె వసుంధరా వలయమాశా చక్ర
మల్లాడెఁ గొం,దలమందెం ద్రిద
శేంద్రు పట్టణము పాతాళంబు
ఘూర్ణిల్లె. విరా. 4.172.

ఉ. ఎందున నెవ్వరుం బడని యెం
తయు గష్టముపాటు వచ్చినం,గొందల
మంది పాండువిభు కోడలు దవ్వల
నున్న నన్ను,గో,విందుఁడ కావు
మంచుఁ బలవించుట యీఁగగఁరాని
...యెప్పుడున్ మదిన్. ఉద్యో.
2.129.

2. పరితాపము, దుఃఖము.

వ. ..తన్మాంసంబాహారంబు గొనుట
కణు దారుణుండగు దానవుండతనిం
బట్టికొనిన సాంత్వన భాషణంబులు
ప్రయోగించువాఁడయి యవ్విప్రుండు
గలంకయుఁ గొందలంబును లేని
డెందంబుతో నద్దానవు నాననంబు
గనుంగొనిన. అను. 4.381.

తే. దెసలు గలయంగఁ జూచుచుఁ
దిక్కు దనకు,నెవ్వరును లేమి వెగ
డందు నెంత దవ్వు,సనిన నడవికిఁ
గడలేమియును మృగవ్రజంబు
పొదువుటయును గొందలంబు సేయు.
స్త్రీ. 1.46., భీష్మ. 2.157.

3. బాధ.

చం. ... తనకుఁ దోడ్పడు వారలు
లేక నన్ మదిం,దలఁపఁడె యత్తజిన్
రిపువధంబునకెయ్యము తండ్రి యేను
గొం,దలమునఁ బొందకుండ నని తా
బలుమాఱును జీరకుండునే. ద్రోణ.
2 247.

**కొంపోవు** చూ. కొనిపోవు.

**కొక్కెర** దే. వి.

పెద్ద కొంగ, మహాబకము.

వ. ఒక్క మహాబకంబు వచ్చె నది
పద్మభవునకుం బ్రసాదపాత్రంబగుచు
నాళీజంఘుండను రాజధర్ముండు
నను పేళ్ళం బరఁగు నా కొక్కెరకు
నమ్మఱ్ఱి నివాసంబై యుండు. శాంతి.
3.478.

**కొట్టము** వై. వి. కొట్టాము (సం.గోష్ఠక
ప్రా. గొట్టం)

గోవులు ఏనుగులు గుఱ్ఱములు మొద
లగు వాని నుంచెడి సాల.

సీ. . పొడువైన మువ్వంచఁ బొలుచు
నట్టుగ నేనుఁగులకు గుఱ్ఱములకుఁ
గొట్టములును. ఉద్యో. 1.93.

**కొట్టిన తిండికాఁడు** దే. వి. జాతీ.

తినఁదగిన పదార్థములలో ఏది పట్టిన
అది మిక్కుటముగాఁ దినువాఁడు.

అడిచేటక తింపెపోదు. తిండిపని తప్ప మరొకటి యేది పట్టనివాఁడు (వివేకవిహీనుఁడు-అని భావము).

కం. విను కొడుకుఁగన్న పేరుఁ,కొని కొట్టిన లింపికాఁడు కుమిలుంచఁడా, జనపతి వంశము ధర్మజు ననుపమ శీలంబు నెఱుఁగుపడది యట్లుండెన్. ఉద్యో. 1.56.

**కొట్టు** దే. స. క్రి.

1. వెదలఁగొట్టు, పాఱఁదోలు.

ఆ. మృగము నరయ ముచ్చు రేవ గలును గొట్టి,నేఁడు బసికిఁ జాలఁగూర్తు నేను. విరా. 1.101.

2. దంచు.

సీ. పసపు పోఁ గొట్టినపిలఁ గొన్నింటిఁ జిఱుసగ్గగాఁ బొడిసేసి చేసి. విరా. 5.35.

3. పరిపాకము బొందు, ఉడికేఁబు. (చూ. కొట్టిన పిండికాఁడు).

**కొదవలి** దే. వి. జౌ. అనా.

లవిత్రము కక్కులు గలిగి వక్రాకారమై గట్టి మున్నగునవి కోయుట కుపయోగించు నొకానొక పనిముట్టు.

గీ. నొండుమేమిఁ దెగవెట్టలమగ నాలయు వైరాగ్యమను కొదవలిన కాని. శాంతి. 4.192.

**కొడుకు, కొడుక్కు** దే. వి.

పుత్రుఁడు

చఁ. ... కొంతి ముద్దుసేయు కొడుకు. విరా. 1 98,

చం. ... ఈ, కొడుకుఁడు వోకకున్ మనము గుండెడు నిన్ గని యూఱడిల్లెదన్. విరా. 2.2.3.

చం. ... చూపరే పవను కొడుక్కను నింద్రసుతుండు మాద్రినం,దనులును న్నచోటు సుఖదంబయినన్ సుఖహీనమేనియున్. మహా. 70.

వీరు పన్నిరువురు (చూ. పుత్రుఁడు).

2. మగ శిశువు, బాలుఁడు.

ఆ. ఘన భుజుఁడు రాధ యనుదాని పతి యొక్క,సూతుఁడరుగుదెంచి రత్న,పుంజ భరితమయిన మంజసలో నున్న,కొడుకు దానితోన కొనుచు వచ్చి. ఆది. 5.31.

వ.... సాత్వతియు నబ్బాలుఁ బలదేవు చేతికి నెత్తుకొన నిచ్చి తదనంతరంబ నారాయణు చేతికిచ్చిన.

కం. అక్కొడుకు నబ్జనాభుం,డక్కజముగ నెత్తికొనుడు నందఱుఁ జూడన్, గ్రక్కున నొక్కట నడఁగెను,మిక్కలి చేతులును వాని మిక్కలి కన్నున్. సభా. 2.56;57,

**కొడుకుఁగుజ్జు** దే. వి.

కుజ్జువాఁడైన కొడుకు (ఆదరము ను దెలుపును).

గీ. ధర్మతనయాదులైన నీ తమ్ములకును, ధార్తరాష్ట్రులకును నీవ తగు విభుండ,వేలుమీ లోకమెల్ల నీకేల రాధ,కొడుకితండను తక్కువ మాటలుపట్ట ఉద్యో. 4.59.

**కొడుకుఁజూలు** దే. వి. మగ శిశువును గర్భయున్న గర్భము.

ఆ. గొంతి కడుపునందుఁ గొడుకుఁ జూలై నీవు దోఁపకుండవైతి, తోచినట్టి పిండ మెడలియైనఁ బిడప దిగం ఒడదిమ్మె. నింత పుట్టవట్టునైన. కర్ణ. 3.66.

**కొడుకుఁదనము** దే. వి.
పుత్రత్వము.
తే, కూఁతురై పుట్టి పదపడి కొడుకుఁ దనముఁ గాంచి భీష్ముని నాజిరంగ మునఁ జంపు,నట్టి యుజ్జ్వలాపత్యంబు పుట్టు నీకుఁదప్పదిది యని రుద్రుండు సెప్పె చనియె. ఉద్యో. 4 370.

**కొదమ** దే. వి.
పశుపక్ష్యాదుల పిల్ల, శిశువు.
సీ. త్రాళ్ళఁ బట్టింపంగఁ బెట్టైన కొదమల సంచు లెఱింగి శిక్షించు నేర్పు. విరా. 1.95.
కం. కదిసి లక్ష్మణునిం బులి,కొద మను సింగంపుఁ గొదమ గొదకొను లీలఁ,బొదువుగతిఁ గిట్టి మోదము, మదము నెలర్పంగ నింద్రు మను మఁడు కడిమిన్. ద్రోణ. 2.89., అశ్వ. 3.217.
లేడికొదమ;- కర్ణ. 3.205, గాడిద కొదమ. అను. 1.89.
1. తరుణము, పడుచుది (పశుపక్ష్యాదికము).
సీ. గోడిగజాతిలోఁ గొదమ పెంటుల నేర్చి మావుల హత్తించు మార్దవంబు. విరా. 1.95. (కొదమ తుమ్మెద. విరా. 5.60).
2. తీక్ష్ణమైనది.
ఆ. కొడుకుపాటుఁ జూచి కోపించి కాళింగ,పతి రయమునఁ దేరువఱపి భీముఁ బొదివి పిడుగుఁగొదమ వోని నారసము బి,ట్టేసె నది యతండు వ్రేసెఁ దునియ. భీష్మ. 2.65., ద్రోణ. 2.118.

**కొదమ పెంటి** దే. వి.
పశుపక్ష్యాదులలో పడుచుది, కట్టుకారు వచ్చిన ఆఁడు జంతువు.
సీ. గోడిగజాతిలోఁ గొదమ పెంటుల నేర్చి మావుల హత్తించు మార్ద వంబు. విరా. 1.95.

**కొన** దే. వి.
చివర, అగ్రము.
ఆ. వెలవాలు ప్రేమముం నల్లన నల్లార్చు సొర్ణగంధ్లయందుఁ జొచ్చి సుడిసి,తిరిగి వేసఁబోక తెమ్మెర లెలఁదీఁగ కొనల పంకహౌస్తు ననలఁ బ్రోచు. ఉద్యో. 2.112.
2. వృక్షాదుల చివరకొమ్మ, అగ్రశాఖ
సీ. నెగసిన కొనలేచి నింగి యంతం తను నవులఁ ద్రోవఁగఁ బనరాడువాని. విరా. 1.162.
చం. ... ఉగ్రత మహాబలు రాకకు నోర్వఁజాల నా,చని నొకభంగి గెల్తు నని తాఁ దలపోసి హరించె నాకులుం గొనలును జొంపముల్ నిడుప కొమ్మలు రేయగుడున్ బియంబు నన్. శాంతి. 3.394.

**కొనకొను** ఇది సరళాదిగనే భాండోదాహరణములు గనిపించుచున్నవి. శ.ర 20.3.201 కొనకొనుగాఁ జూపు చున్నది. కాని అదియు గొనకొనగనే కన్పించుచున్నది. (చూ. గొనకొను.)
1. యత్నించు.
వ. అమ్మెయి బలదండము గొనకొని యయ్యిరం గొఱుకటుడుఁ యెటెంగె
...
వ. అగునే యిట్లు కృతార్థుఁడ,వగు నీకురి గొఱుకట్టు లాలస్యము సేఁ,త

గటా కృతఘ్నతకు నెల,వగుటొప్పునె కొఱకు కడఁక నద్రోహుఁడవై. శాంతి. 3 2.0:211.

**కౌనటి** దే. విణ.
కురూపి.
తే. రూపవిహీనులు దారు రూపు గలిగి తొలుమేనఁ గౌనటులఁ బలికినారు. అను. 5.93.

**కౌనటివాడు** దే. వి.
కురూపి -కౌనటి.
తే. .. రూపసి వలనఁ గౌనటి,వార సూయలు సేయుచు రీరసమున,నింత యెఱుఁగంగ వలవదే యావు గొడుక. శాంతి. 3.70.

**కొనలు నిగుడు** దే. అ. క్రి.
($\sqrt{}$ కొనలు + నిగుడు).
కొనలొత్తు, వర్ధిల్లు, అతిశయించు.
తే. స్వర్గముననున్న రాజులుఁ జక్ర వర్తు,లును యథోచితచ్ఛత్రంబులును నిజార్హ,చామరంబులుఁ జెలువొందఁ జారులీలఁ గొలిచియుండిరి వేడ్కలు గొనలు నిగుడ. విరా. 4 240.
ఆ. వాఁడు నతనిరాక పోఁడిగ నిజ బుద్ధి,నెఱిఁగి యతని యున్న యెడకు వచ్చి పరమభక్తి మ్రొక్కి ధరణీ సురేశ్వరుఁ గుశలమడిగి ప్రియము గొనలు నిగుడ. ఆర. 5.28.

**కొనిపోక** దే. వి.
తీసికొని పోవుట.
వ. అమ్మునియుఁ దన హోమధేను వుం గానక వశంవెల్లఁ గలయరోసి తన యోగదృష్టిం జూచి దాని వసు వులు గొనిపోక యెఱింగి ఆర. 4.159.

**కొనిపోవు; కొంపోవు** దే. స. క్రి.
(కొని + పోవు).
తీసికొనిపోవు.
తే. ... అర్ధసాళులు గలవు నాకభి మతముగ,వాని గొనిపోయి చూపుదు వరుసతోడ. విరా. 1.72.
వ. ... సుభద్రాభిమన్యులం బాంచాలి పాలికిం గొనిపోవ నభ్యంతర జనం బుల నియోగించి. విరా. 5.377.
2. సాహాయ్యముగాఁ దీసికొనిపోవు.
చం. విగటుఁడు దక్షిణంబునకు వీరుల సారథులన్ నిజాజికై పురి గలవారి నెల్లఁ గొనిపోయిన. విరా. 4.77.
3. బలాత్కారముగాఁ దీసికొనిపోవు.
ఉ. అంగజరాగ మత్తుఁడగు నన్నుకు నిమ్మె యినైనఁ బ్రీతి సే,యంగల వాకమీ జరభి యాతనితోడన తీఱుఁ గాక యం,చుం గొనిపోయి దైన్యమున సూతుని పీనుఁగుమీఁదఁ బాండు పు,త్రాంగనఁ బెట్టి కట్టిరి దయాపరి వర్జిత చిత్తవృత్తులై. విరా. 3.16.
మ. ... కౌరవులు గోవర్గంబు గొం పోవఁగాఁ,గని యేఁ గ్రమ్మఱి రిత్త వోదునె భయోత్కంపంబు నీకేటికిన్. విరా. 4.68; విరా. 3.139.
సీ. ... నీవు గర్భంబుసొచ్చి,నప్పటి నుండియు నన్వేషణము సేయుఁ గొని పోవుటకు మృత్యువని యెఱుంగుము. శాంతి. 4.23.

**కొనియాట** దే. వి. ($\sqrt{}$ కొనియాడు)
కొనియాడుట.
1. పొగడ్త, పొగడుట.
ఉ. .... అ,త్యాదర వృత్తి మీరు విజ

యాశ నను౦ గొనియాటఁ జేసియు౦,
గాదనకియ్యకొ౦టి. ద్రోణ. 1.73.
క౦. నకుల సహదేవ నయకళా,ప్రకళా
వేదిత్వమునకు జనులనురాగా,ధికులై
మిమ్ము౦ గొనియా,టకు నాతఁడు
మనసు గిడప్పడ౦ జి౦తిల్లున్. శా౦తి.
1.17.
2. ఆదరి౦చుట.
సీ. తల పంగ నాద్యమై తనరు ధర్మ
మ యెప్డుఁ గొనియాట నాస్తిక గోష్ఠిఁ
జనమి. గీ. ఇన్నియును శిష్టచరిత౦బు
లిద్ధచరిత. ఆర. 5.44.

**కొనియాడు** దే. స. క్రి.
1. మెచ్చు, పొగడు, స్తుతి౦చు.
ఉ. ... స,మ్మోదముఁ బొ౦దఁ
గావ్వరసము౦ గొనియాడుచును౦డు
దెప్పుడున్. విరా. 1.15
క౦. అనుసరి౦చు, ఆచరి౦చు, అవ
ల౦బి౦చు.
క౦. తన పలుకు లోకమెల్లను గొని
యాడఁగఁ దగిన లోకగురుఁడు. ఆది.
7.246.
2. కాపాడు, రక్షి౦చు, పోషి౦చు.
గీ. ... అతని పుత్రకులు దాని,నె౦
గిళులు పెట్టి కొనియాడ నెలమిఁబెరిఁగి
కర్ణ. 2.54.
క౦. వినుమగ్గోవి౦దుఁడు సఖుఁ,డును
బ౦ధుఁడుఁగార్యకర్మరుఁడునై నిన్ను౦
గొనియాడుచు౦డ దురిత౦,బను
పేరును గలదె నీకు నవఘచరిత్రా.
శా౦తి. 3.48.
క౦. విను భక్తియు వెలపుఁ గలిగి,
యనుజన్ములు పెద్ద వాని నారాధి౦పన్
జనవర యత౦డు తమ్ములఁ గొని
యాడన్ సిరికిఁ బట్టగుదురుజ్జ్వలులై.
అను. 4.132.
3. ఇది శతవృద్ధ మా జనని
యిప్పుడు మృత్యువుఁ బొ౦దె నిట్లు
సే,యుదుము కులప్రయుక్తమగు
చున్న సనాతన ధర్మ మిత్తెఱ౦గ
దహన కర్మమెల్ల మదిగానిదిగా
మును నిశ్చయి౦చి మా,మొదలిటి వా
రొనర్చు విధము౦ గొనియాడితి మేము
నియ్యెడన్. విరా. 1.179.
క౦. అనిన నతఁడిట్టి ధర్మము,కొని
యాడక వ్రతములొ౦డుగోరి నడపఁ
గాఁబని యేమి. శా౦తి. 6.504.
క౦. అది దురిత నిరాసము న,భ్యు
దయానఁద౦బుఁ జేయుఁ బుణ్య యశ
స్స౦,పద నిచ్చు నూర్ధ్వలోక,ప్రద
మగుదానిఁ గొనియాడు భరతవరేణ్యా.
అను. 3.343.
(కొనియాడు = ఆచరి౦చు).
తథా చకార సతత౦ త్వమప్యేవ౦
సదాఽచర. స౦. భార. అను. 154.
-25. (నిర్ణయ).
4. గౌరవి౦చు, ఆదరి౦చు, పాటి౦చు.
చ౦. ... నీ గురువు బొత్తిలి తగ౦
గొనియాడు మెట్లు సె,ప్పెనటుల
భక్తిమై నడపు. విరా. 1.252.
సీ. కు౦తీమహాదేవి కోడ౦డ్రలోపల
నగ్గల౦బుగఁ గొనియాడఁ బరగి.
విరా. 2.216.
5. భజి౦చు, సేవి౦చు, కొలుచు.
క౦. ... నీవు నివ్విధముల జనము
ల౦,గొనియాడుము వారలు శో,భనము

రోసంగుదురఘంబు, బాపుదురు.
కృపన్. అను. 2.136.

6. తలపోయు.

కం. విధివశమున వచ్చిన కీ,డధ
ములు గొనియాడి వ్రేఁగులై విపుల
భవాంబుధి మునుఁగుదురు. అను.1.9.

శ్లో॥ కోహ్యాత్మానం గురుం కుర్యాత్
ప్రాప్తవ్యే సతి చింతయన్, ప్లవంతే
ధర్మలఘవో లోకేంభసి యథా ప్లవాః
మజ్జంతి పాపగురవః శస్త్రం స్కన్న
మివోదకే. అను. 1.22.23.

7. అభినందించు.

తే. ... దరుల, దవులు గొనియాడ
నేరని జాడిపొందు హృదయమున
కింపుసేయమి నెఱుకగలుగు,వారు
దీని సుఖంబుగాఁ గోరరింపు. విరా.
2 70.

8. అనుభవించు.

చం. ... వి,చ్చలవిడి రాజ్యలక్ష్మిఁ
దగు చందమునం గొనియాడు మున్న
తిన్. విరా. 3.95.

9. నొక్కి పలుకు.

కం. (శ్రీకృష్ణుఁడు సంజయునితో)
నెట్టన సభలో నేవుర, కట్టెదుర
నరాతిజనము గాకెంతయు వా,రెట్టి
ఘటవలో ద్రౌపది నట్టుల పటిచెడిదె
జూదమాడరె యెందున్.

వ. అనవుడు సంజయుండు దేవా నీ
చిత్తంబున నిడి దీని నింత గొనియాడిన
గర్జంబోదఁగూడునే యనిన వాసు
దేవుం డిట్లనియె. ఉద్యో. 1.344;345.

10. వితర్కించు.

తే. ... పోయిన్న పుణ్య,పాప చింత
యింకేటికిఁ బద్మనాభ.

వ. అనుటయు నట్లకాక దీని నింత
గొనియాడనేల యని యతండు భీమ
సేన పక్షపాతంబున నతని చింత
గీటునం బుచ్చె. శల్య. 2.310,

11. కావించు, ఒనరించు, చేయు.

కం. తన ధనమిది యని యూఱడి,
మనఁ బరిణయమాది యైన మహితో
త్సవముల్, గొనియాడ నెవ్వరికి
వ,చ్చునె జనపాలుండు లేనిచో నిర్భ
యతన్. శాంతి. 2.267.

12. పూను, వహించు.

వ. నీవతి క్రోధనుండవగుటయు
నెఱుంగుదు ... క్రోధంబు గొని
యాడుట లగ్గు గాదని యిట్లనియె.
అర. 5.22.

వ. కావున బుద్ధి గలవారికిఁ గ్రోధము
గొదుయాడం దగదు.ఆది. 3.148.

**కొనివచ్చు** దే. స. క్రి. (కొని + వచ్చు)
తెచ్చు,
తీసికొనివచ్చు.

వ. .... అడవినుండి వన్యఫలముల్
గొనివచ్చి విభాండకుండు గొడుకుం
జూచి యిట్లేల చింతాపరుండవై యగ్ని
హోత్రంబు వేల్వక కాలాతిక్రమణంబు
సేసెదనినఁ దండ్రికి ఋశ్యశృంగుం
డిట్లనియె. ఆర. 3.102.

చం॥ వినుతయశుండు పాండునృప
వీరుఁడు దిగ్విజయంబు సేసి పెం,
పునఁ గొనివచ్చి యిచ్చిన యపూర్వ
మహాధనరాశి పేర్మివా,రని విభవంబు
తోడ ధృతరాష్ట్రుడు సేసె శతాశ్వ
మేధముల్. ఆది. 5.42., ఆది.6 92.

**కొను** దే. స. క్రి.

1. పట్టుకొను.

తరళము ... ఏను తీర్థంబులీ సముద్ర తటంబునన .. వీనినెప్పుడు నాడ నో,డుదురు సన్మనులిందుఁ గోల్మొ సళుల్ గొనున్ వడిన్ జొచ్చుడున్. ఆది. 8.148.

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోలది వియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాటి, నృత్తశాలఁ జొచ్చి రత్రటి నా కల,కలమెటింగి కీచక వ్రజంబు. విరా. 3.4.

2. పెసికొను, తీసికొనిపోవు.

వ. .. అగ్నిహోత్రంబులఁ దోడన కొని వర్తిల్లు భూసురోత్తములు తమ్ముం బరివేష్టించియుండ. విరా. 1.46.

చం. అశుచియుఁ గష్టుఁడున్ లఘువునైన నిజాగ్రజు మేనితోడ ని,త్యశుచియుఁ బుణ్యశీలయు నుదాత్తయు నాఁ జను నింతిఁ గొంచు గ,ర్కశమతిఁ గీచకుల్ విరా. 3.17.

సీ. ... ననుఁబెట్టి నాయెడఁ గొనుచు జనిరి. ఉద్యో. 3.183.

కం. చని సంప్రార్థించి యతనిఁ,గొని రుద్రునిఁ గాంచి నీ సఖుండీతఁడు వ,చ్చిన కార్యము గృపతోడను,విను మని దండంబు తెఱఁగు వినిపించెఁ ధగన్. శాంతి. 3.117.

ఆ. కరులఁ దురగములను నరదంబులను గొని,యరుగుదెంచెఁ గృష్ణుఁ డనిన. మౌస. 115.

3. ధనాదులు ప్రతిగ్రహించు, పరిగ్రహించు, స్వీకరించు.

తే. కపిల యిచ్చిన వానిన కాదు, నిజము, కొన్నవానిని బుణ్యా ప్రతిపాదనఁ జేయు. అను. 3.103.

కం వినుమిచ్చెదనని యీమియుఁ, గొనియెదనని పలికి పిదపఁ గొనక నికియు న,త్యనృతంబుల సత్యవ్రత, మునకుం దొలఁగంగ మనకు భూవర తగునే. శాంతి. 4.150.

తే. క్రతువుఁ జేఁత సేయించుట శ్రుతులు గాథ,నియతిఁ జదువుట చదివించుటయును ధనము,నిచ్చికొనుట షట్కర్మంబు లింత వట్టి సత్కృత్యంబు లంద్రు ధరామరులకు. శాంతి. 5.81.

4. లోఁగొను, ఇముడ్చుకొను.

తే. ఎన్నఁడును మున్ను వారలయేష్ట నోపఁ,గానమెట్లు సముద్రంబులోన బుట్ట,వైవ, గొన్నంత,నొనుఁగాక వారి గెల్వ,మాకు శక్యంబె చవిగాని మాట లేల. భీష్మ. 2.282.

5 అంగీకరించు, స్వీకరించు, గ్రహించు.

కం. కొలువుగొన నొల్లకుండుట, గలిగినఁ బొమ్మనుట యంతకంటెను మేలే, వలసినకత చేసెద. విరా. 1.224.

వ. . నావలనం బ్రయోజనంబు గొనవలయునేని నొండుమాటలు దక్కి పనులం బరికింప నియోగింపుము. విరా. 1.286.

తే. పితృ పితామహ గురులమై ప్రీతిఁ గోరు,చున్న యట్టి మా పరమ హితోప

దేశ,వాక్యములు విని దుర్జన వచన రచనఁ గొనక బంధులతోఁ గూడి మనుము. ఉద్యో. 3.347.
వ. ... భండనంబు వలదని యెన్ని భంగులం జెప్పినం బాండవులకుం గీడు దలంచి యప్పలుకులు గొనవైతివి. కర్ణ. 1.226.
శ్లో॥ గృహ్ణీషే నచ తన్మోహాద్వచనం విశాంపతే. సం. భార. కర్ణ. 32;33.
6. పనిగొను, తోడ్పాటుచేసికొను.
చం. ... ఈ,యనఁగొని పార్థుని యహంకృతి మాన్పుము ధీరమానసా. కర్ణ. 1.315.
7. లక్ష్యము పెట్టు, సరకుసేయు (భీముఁడు పడిపోవ నపుడలనిలో. ధర్మజుఁడన్నమాటలు).
చం. ... భవదీయమైన భో,జనమతి మాత్ర ముద్ధతిఁ బ్రచండుఁడవై భుజశక్తి నెవ్వరిం,గొనక కడంగి రజ్జు పలుకుల్ గడు పెక్కులు పల్కు-డెప్డు. మహా. 1.44.
కం. .. కొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ. శాంతి. 6.225.
సీ. ... వాయుతనూజుఁ డశ్వత్థామ సచ్చెఁ జుమ్మని కుంభజునితోడ నాడుటయును నమ్మాటగొనక ధర్మాత్మజు నవ్వార్త యాచార్యుఁడేర్పడ నడుగుటయును. ద్రోణ. 5.328., ద్రోణ. 2.254.
8. అపహరించు, హరించు.
కం. ఆమిషమని దానిఁగొనఁగా మది సమకట్టి యొక్క ఖగమా ఖగమున్, వ్యోమమునఁ దాఁక దివి సం,గ్రామంబా రెంటికయ్యెఁ గడు రిభసమునన్. ఆది. 3.29.
కం... కపటమున నొవ్వని జనంబులు నా,చేతి ధనమెల్లఁ గొని పరి,భూతి యొనర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. విరా. 1.196.
శా.....గం,ధర్వుల్ మానముఁ బ్రాణముం గొనుట తథ్యం బెమ్మెయిం గీచకా. విరా. 2.55; విరా. 3.199.
కం. ... అప్పుడఁతి యో,యన్న విడువు భుజగనాథు ననవుడు నతఁడీ, పిన్నాతని ప్రాణంబులు, గొన్నది యిది దీని యసులు గొనియెద ననియెన్. అను. 1.7.
చం. .... వధూటి వధించుట విప్రునర్థముం గొనుట యనంగ గల్గునివి గూడి సమంబగు నాకుఁ జూడ భ,క్తుననపరాధునిన్ విడుచు దోషముతో. మహా. 58.
9. అవలంబించు, వహించు, పూను.
ఆ. ... తాల్మి గొనఁగలేక యలందురి,తనువు నింద్రియములు మనము ధృతియుఁ, దన వశంబుగాక తల్లడపడి సింహ,బలుఁడు విషమబాణు బారిఁ బాతె. విరా. 2.315.
కం. వినుమప్పలుకులు పాటిగఁ గొని దుర్యోధనునితోడఁ గొంటిని బగము,న్న నిజంబుగ నెఱుఁగను వీఁ, డని రాధేయునకు వెఱచునని యేనిన్నున్. కర్ణ. 3.60.
(కొంటిని బగ = విరోధము వహించితిని.)
10. ఆకర్షించు, రంజించు

కం. పెఱవారలు దమ మెలఁగెడు, తెఱఁగులు దొరఁకొన్న వింత తెరువుల నేర్పుల్, మెఱయుచుఁ బతిచిత్తము గొన,నొఱపు గలిగి మాన్యవృత్తి నుండుదురు దగన్. విరా. 2.21.

11. అభ్యాసముగాఁ జేసికొను, అనుసరించు.

వ. .. భూపాలుండింత జేల యగునే యుధిష్ఠిరుం డెవ్వరిఁ గొని యెత్తివచ్చుచున్నాఁడని యడుగుచున్నాఁడు. ఉద్యో. 2.169.

కం. తమ తమ దేశంబులకై, మిముఁ గొని పాండవుల గెలుచు మెయికోలున శూరమణులు గొందఱు వచ్చిరి. భీష్మ. 1.31.

12. పెండ్లి చేసికొను.

తే. బక మహాసురు నిర్జించి బ్రాహ్మలకుఁ బ్రీతి గావించెఁ గిమ్మీరు పేరడంచి,వనము నిష్కంటకము సేసెను హిడింబుఁ గూల్చి యాతని చెలియలిఁ గొనియె నితఁడు. విరా.5.324

13. భుజించు, తిను.

కం. విను మధురాహారంబులు,గొనుటయుఁ బెక్కండ్రు నిద్ర గూరిన యెడ మేల్కని యునికియు, గార్యాలోచనముఁ దెరువునడచుటయును జనదొక్కనికిన్. ఉద్యో. 2.38;56.

వ. ... (దుర్యోధనుఁడు) ధృతరాష్ట్రునితో భవద్గృహంబున నిచ్చట బదివేవురు భూసురులు పసిండి పళ్లెరంబులం బాయసాహారంబులు గొనుట మొదలుగాఁగ లక్ష్మి పెంపుగ్గడించి .. శాంతి. 3.129.

కం. తనుయాత్రకుగా నశనము గొను బూర్ధముగాఁగొనండు. శాంతి. 5.321;

14. త్రాగు, ఆను.

తే. మాలకరి పుష్పములు గోయు మాడ్కిఁ దేటి.పుష్పఁదేనియఁ గొను యెడు పోల్కి. ఉద్యో. 2.57.

15. పొందు.

ఆ. ... నిన్ను నాఁడ,కొలుచునెడ ననుజ్ఞగొననె నీచములగు, పసులకేప జాలకునికి సెప్పి. విరా. 2 96.

తే. ...నెదురు, గండకుండంగఁ గొను నది కార్యఫలము, భోగ్యంకుఁ బోలె మొదలంటఁ బొడుచఁ జనదు. ఉద్యో. 2.57.

16. ఇది పెక్కుపద్ద విశేష్యముల కనుప్రయుక్తమై "పొందు, ప్రాపించు" అను నర్థములతో శబ్దపల్లవ క్రియగా ఏర్పడుచున్నది.

భయముగొను. అర. 2.84; చవిగొను. ఉద్యో. 3.35.

17. వశపఱచుకొను, ఆక్రమించు, స్వాధీన పఱచుకొను.

సీ. ... అభయంబు వేఁడిన నందజుఁ గృపఁ గాచి యేచి యీ పెన్నేలయెల్లఁ దాన,కొని యర్థ్యనముల పెక్కొనరించి. శాంతి. 1.238.

కం....విజయం,బునకునయి తపము సేయనె,మును తత్పుతు కృతిమునఁ గొననె మూఁడు జగముల్. శాంతి. 5.403.

18. వెలకుఁ దీసికొను, విలుచు.

కం. ఏమమ్మెదమనినఁ బ్రాభవ,యో మనుజాధీశ కొనుట యొప్పెవు తెఱ

విం,దేమియును నెగ్గలేదే, ఘ ... కోర్కె దీర్చెద్భుచ్చము ప్రీతిన్. అశ్వ. 4.195.

19. పొలియించు, చంపు.

కం. ఒలిసిపు ... నా,బోతుం,బలి గొనినం ఒసులు వాఱు పోలిఁ గ్రోఫో,జ్జ్వలించు పార్థుఁడు కర్ణుని, బొలియించిన నీడ సైన్యములు వెఱఁ ఒఱచెన్. కర్ణ. 3.372.

20. ఆక్రమించు, పొదవు, క్రమ్ము.

వ. ... పొందిన బలంబుల నుఱుమాడి పేరడవి గొని కాల్చి పొనుంగు పడిన కార్చిచ్చు కైవడిం గుదిసి యమ్మహాస్త్రంబు. ద్రోణ. ..321.

21. ఎఱుఁగు, తెలిసికొను.

ఉ. ... ఒజ్జ వాద్భుకం జెప్పుచు వీరి బుద్ధిగొని చేయుము కార్యము నీకు రక్షగా,నిప్పుడు మేల్పడుదు గలఁ డిచ్చి శుభంబని చూపెఁ గృష్ణునెన్. ఉద్యో. 4.114.

22. ఎంచు, తలఁచు.

కం. అవి దివి గ్రుంకకుఁగాఁగాని,మద మెసకంబెసఁగ నార్చి మన సైన్యం బుల్,వాడలెఁ ఓలమెత్తి హర్షా,స్పద మతి సింధుపతి యపుడు పదమద సూచెన్. ద్రోణ 4.3!6.

కం. తన మనుమలు పాండుతనయు, లనిసేతకు వేడ్క సేయుటాత్మఁ గని క్రమం,బున వారు మెఱయరని వచ్చినట్రియ శశి పూర్వశైల శిఖరం బెక్కెన్. విరా. 3.198.

23. వహించు.

శా. అనలాస్త్రమట్లు పక్షముఁగొనిన విదిం ప్రోఁడు గూలెఁ గుతలంబద్రు వన్,ఘను వాని జూచి హాహాస్వనము లెసఁగ సాల్వసేన సంక్షోభించెన్. ఆర. 1.162.

24. కొట్టు, వ్రేయు.

మ.... భీమ పార్థులును గోకొమ్మంచు నొక్కుమ్మడిం. భీష్మ. 3.318.

25. నాఁటు, కాఁడు.

చం. ఒక బలు తూపురంబుగొని యుచ్చి చనం గరమల్గి యేయుడున్. ద్రోణ. 5.173.

అ. క్రి.

పనికివచ్చు. చెల్లు, సాగు.

ఆ. కుచెల బుద్ధులిచటఁ గొనవు నెట్టన ఘన, దోర్బలంబు మెఱసి తొడర వలయు,నతడు గాండివమున నడ్డ సాఁటులు వైవ,దురుల సంపవాన గురియుఁగాని. విరా. 4.167.

ఇది సకర్మక క్రియంకు ఆత్మనే పదార్థమునందును అకర్మక క్రియ లకు స్వార్థమునందును అనుప్రయుక్త మగును. చంపికొను-ఉద్యో. 4.207; రతిమికొను-విరా. 3.155; ముట్టి కొని-ఉద్యో. 1.46.

ఈ ధాతువునకు ఈ క్రింది విశేష రూపములు గనబడుచున్నవి.

కోన్. కర్ణ. 1.83. (పాఠాం); కొంచు విరా. 5.151; ఉద్యో. 3.97, కొన్న - ద్రోణ. 5.166; శాంతి. 1.202; కొందు-ఆశ్ర. 1.175; విరా.1.135. చూచికొందము- మౌస. 173.

కొంద్రు-కొందురు; శాంతి. 2.255; కొమ్ము-ఉద్యో. 3.97; కోకొమ్ము-

విణ.
మనోహరము, మనోజ్ఞము. చక్కనిది
కం. ... హయరత్నము త,ద్విమ
లోదధి తీరంబునఁ గొమరుగ నే
కతను యిచ్చ గ్రుమ్మరుచున్నన్.
ఆది. 2.26.

**కొమరుఁడు** వై. వి. (సం. కుమారః).
కొమారుఁడు, కొడుకు.
ఆ. రాచకొమరు లెల్లఁ జూచుచు
నుండిరి. ఆది. 5.207. (పాఠాం).

**కొమరు మిగులు**
అందగించు, ఒప్పు, చెన్నొందు.
సీ. చందురు నునుఁగాంతి కందేర్చి,
కూర్చి బాగునకుఁ దెచ్చినయట్లు
గొమరు మిగిలి. విరా. 2.52; విరా.
4.26.
తే. మహిత లావణ్యమున సుకుమార
మైన,యంగమును బూర్ణచంద్ర నిభాన
నంబు గ్రొత్త పెంపుగ నెంతయుఁ
గొమరు మిగిలి,చెన్నుఁ దలకట్టునై
పఁటియున్నఁ జూచి. ద్రోణ. 2. 30.

**కొమారుఁడు** వై. వి. (సం. కుమారః)
కుమారుఁడు, కొడుకు, పుత్రుఁడు.
చం. ... అయ్యెడరు రాచకొమారుల
కోర్చునట్టిదే. ఉద్యో. 1.348.

**కొమ్మ** దే. వి.
1. ఆఁడుది, స్త్రీ.
కం. నాకొలువు వారకార,న్నాకేశం
గొలుచు నంగనలలో నైనన్, లేకు
నికి నాకుఁ దెల్లం,బాకొమ్మకు నీడు
వోల్ప నయ్యెడు సుఁతుల్. విరా.
2.66.
2. శాఖ.
చం. .... తాఁ దలపోసి హరించె
నాకులుం,గొనలును జొంపముల్
నిడుదకొమ్మలు రేయగుడున్ దయం
బునన్. శాంతి. 3.394; ఉద్యో.
1.355.

**కొమ్మన** వి.
తిక్కన తండ్రి; భాస్కరమంత్రి
తనయుఁడు; అన్నమాంబాపతి; కేతన
మల్లన సిద్దనలకు తమ్ముఁడు;
గుంటూరు విభుఁడు.
సీ. .. మజ్జనకుండు కొమ్మన దండ
నాథుఁడు. విరా. 110.

**కొమ్ము** దే. వి.
పశుశృంగము, విషాణము.
సీ. అమల సువర్ణ మయములగు
కొమ్ములఁ గొమరారు పశువులు
గోటులు. ద్రోణ. 2.199.
కం. ధనువు దునిమి కొమ్ములు ముఁరి
సిన వృషభము చందమగుడు. కర్ణ.
1.162.
సీ. ... గోవుతోఁ బెరిఁగెడు కొమ్ము
లట్లు. శాంతి. 5.375.
2. ఏనుఁగు దంతము.
వ. ... ఇభంబులు వాఁదివి నేలతో
వ్రేసియుఁ జమరియుఁ దూలవైచియుఁ
గొమ్ముల గ్రుచ్చియెత్తియు. భీష్మ.
1.266.
ఉ. కొన్నిఁటి హస్తముల్ సదియుఁ
గొన్నిటి గొమ్ములుదుమ్ము దూశిగా ..
ఏనికవేఁటలాడగన్. భీష్మ. 2.211.
కం. కొమ్ములఁ గ్రుమ్మియు ... నర
దమ్ముల నేనుఁగులు వీటతాఁకము
సేసెన్. ద్రోణ. 1.275.
సీ. ... కొమ్ములు నఱికి యంకుశ

ములు దునిమి తొండములు ఖండించి కుంభములు వ్రచ్చి. కర్ణ. 1.140.
3. బాలచంద్ర రేఖయందలి రెండు కొనలలో ఒకటి.
కం. మన మొనఁ గని దృష్టద్యుమ్నున కిట్లనుఁ బన్నుబంపు మోహర మర్ధేందుని చందంబున ...
వ. అనిన విని యతండట్ల చేసినం బాండ్య మగధ బల పరివృతుండై భీమసేనుండు దక్షిణ శృంగంబున నిలిచె ... సకల లోకంబులకు రక్ష కుండైన రాజీవాక్షుం డెవ్వానికి రక్షణం బొనర్చు నట్టి రథికశ్రేష్ఠుండు డాపలి కొమ్మునం బన్నె ... భీష్మ. 2.97;98.
4. విల్లు మొదలగువాని కొన.
కం. గొడుగునను వింటికొమ్ముల, సిడమున నరదంబు నందు సెలలవిసి కడున్, వడి నిగిడెడు చాడ్పున న,వ్వడముడి దెస నమ్ములడరె వసుధాధీశా. ద్రోణ. 4.222.
5. బండిపోలుగట్టు యొక్క కొన
వ. ... కర్ణుండతి నిశిత క్రూర నారాచ జాలంబులు ధృష్టార్జునుల మీఁదం గురిసి వెగడుపఱచి యరదంబు పిఱిందికొమ్ము క్రిందికి మూపు సొనిపి లావుననెత్తిన. కర్ణ. 3.357.

**కొయ్య** దే. వి.
స్తంభము, గుంజ.
సీ. ... మార్గముఁ గ్రంపనడిచి కొయ్యలు ప్రాఁతి, చెఱచుట నరకంబు సేయునంద్రు. అను. 2. 62.
ఘిఱ.
మొద్దు, మూర్ఖుఁడు, పెదకట్టె. పెద సరకట్టె.
ఆ. ఆలు బిడ్డ(ల)లేనియట్టి త్రిమ్మరి యగు, కొయ్యగాక కుదుటఁ గూడు వెట్టి, కుడుచువారలిట్టి క్రొవ్వి దంబులుసేయఁ, జొచ్చుటిచ్చగించి చూతురయ్య. ఉద్యో. 2.9.

**కొయ్యకోల** దే. వి.
దండకాష్ఠము; మొన అలుగువలె నుండిన కఱ్ఱ.
సీ. ...ఆ సువ్రతపరుఁడు దీవ్రముఖ కాష్ఠము గొని త్రవ్వఁ దొడఁగె.
తే. దాని సైరింపఁజాలక ధరణి దలరె విప్రుఁడై వచ్చి గీర్వాణవిభుఁడు గొయ్య, కోలఁ ద్రవ్వినమాత్రఁ బాతాళ యాన,మేల సిద్ధింపనేర్చు మునీంద్ర వినుము. అశ్వ. 3.105.

**కొఱు**[1] దే. వి.
మేలు, మంచి, శ్రేయస్సు.
ఆ. ... రాజు శయ్యఁ జచ్చుట గొఱ గాదుగాన యోడఁగాదు పోర. శాంతి. 2.120.
2. ప్రయోజనము, ఉపయోగము.
వ. ... ఇంకనిట్టి మాటలాడితేనిఁ బ్రాణంబుల కొఱ యొల్లవు కర్ణ.2.46.
కం. అఱ పొఱడు కుఱుచ చేతులు నొఱవ శరీరంబు గలిగి యొరులకుఁ జూడం, గొఱకాకుండియు మన్మథు, నొఱపులఁ బడియెడు నితండు యువతీప్రీతిన్. ఆర. 2.134.
కం. విను దార పుత్ర మిత్రులు, సనిరి కొడుకు, మున్ను చనిన జన్మంబుల నీ,కును వారు వారలకు నీ,వును మఱు

పుట్టువులఁ గొఱయవపుట గల్గెనొకో,
శాంతి. 6.240.

విశే.

ప్రయోజనకారి, ఉపయోగకరము, పనికివచ్చునది.

చం. ఒక ఋషిచేత నాయుధ సమ
త్కరమెల్లను సప్రయోగమం,త్రక
ముగ నభ్యసించి సమరంబునకుం
గొఱయైనవాఁడ. విరా. 3.170.

తే. అధమవృత్తి సుయోధనుండంత
కంటె నేముఁ గొఱగాము మాచేత
నింతపుట్టె. అశ్వ. 4.47.

2. ప్రియము, మనోహరము.

కం... నీకున్, మదవక మాయట్టివారి
మాటలు గొఱయే. సభా. 2.190.

3. అర్హము, యుక్తము.

కం. చెలిమియు సంభాషణమును,
ఒలిమి వివాహంబుఁ బ్రోష్ఠఁజాయుఁ
దమయం,తల వారితోన తగు నధి.
కుల హీనుల తోడనైనఁ గొఱగా
దధిపా. ఉద్యో. 2 46.

4. సమర్థము, చాలినది.

చం. ఒక ఋషిచేత నాయుధ సము
త్కరమెల్లను సప్రయోగ మంత్రక
ముగ నభ్యసించి సమరంబునకుం
గొఱయైనవాఁడ. విరా. 3.170.

**కొఱ²** దే. వి. కొఱత.

అల్పము, శేషించినది. కొనకువచ్చినది.

వ. ... కొఱప్రాణంబులతో నొఱలు
నర తురగ ద్విరదంబులను. కర్ణ. 2.317.

**కొఱంత-కొఱఁత** దే. వి.

1. తక్కువ, లోపము.

ఆ. ఎల్ల చుట్టములును దల్లియుఁ
దోడును జెలియుఁ బరిజనంబు జెలువ
నీకు,గురువ యింకనొక్క కొఱఁతయు
లేదిందుఁ,జేరి బ్రదుకు బుద్ధిగౌరవమున.
విరా. 1.253.

2. లోపము.

కం. మునిగోష్ఠి వలని కొఱఁతయె,
విను భవదీయాంతరంగ వృత్తి కలు
షయై,నిను సంశయాత్మునింగా, నొన
రించుచు నున్నయది సముజ్జ్వలతేజా.
శాంతి. 6.149.

2. దోషము, తప్పు, అపరాధము.

తే. అనిన సంజయుఁడిట్లను నకట
కొడుకు,మీఁదఁ దప్పు పెట్టెదవు నీ
మీఁది కొఱఁత,నీకుఁ గానంగవచ్చునె
నీవెఱుంగ,కుంద బఱచెనె యాతండు
పాండుసుతుల. ఉద్యో. 4.'86.

వ. ... పుత్ర నిర్విశేషుండగు నిజ
ప్రియశిష్యుని నగ్గించుట గురునకుం
గొఱంతయె. విరా. 4.195.

వ. . ఆ శకుని యాడి యుధిష్ఠిరుం
దొడ్డిన యొడ్డిమియు గెలుచుచువచ్చె;
నట్లగుట నాతనియందుఁ గొఱంత
లేదు. ఉద్యో. 1.22.
తత్రాపరాధః శకునేర్న కశ్చిత్. సం.
భార. ఉద్యో. 2.11.

3. తరువాయి, శేషము.

వ. .. ఇటమీఁద నియమాచరణంబు,
నకు నొక్క సంవత్సరంబు గొఱంత
గలదు. విరా. 1.318., విరా.2.235.
వ. ...ఈ పదుమూఁడవ యేటి
కొఱంత గలుగం బార్థుండు దన్నెఱిం

గించికొనియె నేని నెప్పటియట్ల వన వాసంబునకుం జనవలయు. విరా. 4.185.

సీ. ... అన్న నీవింతేల యడలెదు కాలపర్యయము నుడుపవశమె యెవ్వరికిని వార్తల కొఱఁతఁ జెప్పుము .. మాస. 197.

విశే.

1. చేయవలసిన పని, మిగిలియున్న పని.

(ద్రౌపది భీమునితో) కం. నాకొఱఁతఁ దీర్చి వచ్చితి,నీకొఱఁతయ యింక సూతునిం దెగఁజూడన్,లోకము వంచింపను దగు,చీకటి రేయొదవ నేమి సేసెదొ చెపుమా. విరా, 2.271

2. తక్కువ, న్యూనము, అల్పము.

గీ. .. కెరలి పంద్రెండు వాలమ్ము లేసి,పద్మనాభుని నొప్పించి పార్థు నొకటి,కొఱఁతగా నూఱు శరముల నుఱక నొంచె. కర్ణ. 3.331.

2. మిగిలిన వాఁడు, శేషించిన వాఁడు

వ. ... ఎల్లపనులును జక్కనయ్యె రాజొక్కరుండు గొఱంత యాతం దభిమాని మనలంగని సరకుగొనండు. విరా. 5.187.

**కొఱఁత** దే. వి.

కొఱ్ఱు, శూలము. (చూ. కొఱఁత నుఱుకు).

**కొఱంత పఱచు; కొఱఁతపఱచు** దే. స. క్రి. (కొఱఁత+పడు).

తక్కువపడు, న్యూనమగు, హీన మగు.

తక్కువపఱచు, న్యూనము చేయు.

వ ... అయ్యుత్తరకుమారునకు రథంబు గడప నెయ్యెడ యియ్యా పదఁ దలఁగవలయు నెట్లొకండొడక తక్కుట నావలని వాత్సల్యంబు గొఱంతపఱచుట యనిన యమ్ముద్దియ పలుకులు.ముద్దుసేసి. విరా. 4.29.

**కొఱఁతనుఱుకు** దే. వి. జాతి.

కొఱ్ఱుమీఁదికి దుముకువాఁడు. తన ప్రాణముమీదికిఁ దాను తెచ్చుకొను వాఁడు. సాహసకృత్యము చేయువాఁడు (అకార్యముచేయువాఁడు-అ.వి.శ.ర.).

వ. .. నీ చెప్పెడి ధర్మంబులు కౌరవులకుం జెప్పవలదా? వారలుగదా మీఁదెఱుంగక కొఱంతనుఱుకులై చెడు తెరువునం బోయెడు వారు. ఉద్యో. 1.343. (చూ. స్త్రీ. 1.17.)

(కొఱతనుఱుకు = సాహసికుఁడు - అనిసూ. అ. ని.)

**కొఱఁతపడు** దే. అ. క్రి. (కొఱఁత+పడు).

1. తక్కువపడు, తఱుఁగు, తగ్గు.

కం. మఱియును నొక్క విశేషం బెఱింగించెద నతని యున్నయెడ గోధనమున్ మెఱుఁగెక్కి పాడినేమిం, గొఱఁతపడక యుండఁ జేసి కురియు చునుండున్. విరా. 3.104.

కం. ... విక్రమలీలం,గొఱఁతపడ నీక కర్ణుఁడు, మెఱుఁగులవడ శక్తి సూతులు మెచ్చఁగ వైచెన్. విరా. 5.100.

సీ. ... కేకయపతులు నాది - తే. యైన బంధులు మిత్రులు నగ్గలికలఁ గొఱఁతపడియెడు వారె.ఉద్యో.1.268

2. మిగులు, శేషించు.

కం. ప్రళయాంతకుండు బడబానల మును మ్రుచ్చవును వెదిరినం గొఱఁత వదన్, నిలిపినను నిలుపు మార్కొని చెలఁగిన నరుశరము లనవశేషము సేయున్. విరా. 4.186.

**కొఱఁతపెట్టు** దే. స. క్రి. (కొఱఁత+ పెట్టు).

కొదువచేయు, మిగిలించు, మిగుల్చు. కం. కంకుఁడు ధర్మసుతుఁడు వల, లాంకుఁడు భీముండు కవలు హయ శిక్షక గో,కింకరులు సెప్పదొడఁగితి, నింకిఁ గొఱఁతవెట్టనేల యే నర్జునుఁ డన్. విరా. 4.134.

(కొఱఁత వెట్టనేల = దాఁచుకొనుట యెందుకు-అని భావము).

**కొఱకు** దే. ద్రు. (కొఱ¹+కు. చతుర్థీ విభక్తియందు వచ్చు ప్రత్యయము). కై, కోసము (ఉద్దేశ నిమిత్తార్థ ములను దెలుపును).

కం. జ్ఞానంబు వడయుటకు వాఙ్మన, సములు సునియతములు గావింతురు స,మ్మానిత శాంతికొఱకు వి,జ్ఞానం బున నాత్మనియతి సల్పుదురు బుధుల్. శాంతి. 5.90; శాంతి. 4.98.

కం. మీ తండ్రి కుఱికి నఱికిన హేతియ నీకొఱకు నునిచితిపుడ నఱుకుదున్. కర్ణ. 2.329.

**కొఱకొఱ** దే. వి.
కోపము.

కం నరు నద్దెసగలవారిని, గురుబల ముబ్బుసెడఁ బొగడి కొఱకొఱ గాఁగన్,గురుని గురుతనయు మ,ద్రే శ్వరు నను నేమిటికిఁ గానివారిం జేయున్. ద్రోణ. 5.105.

**కొఱగామి** దే. వి. (√ కొఱ¹)

1. అకార్యము, దుష్ట కృత్యము, చెడ్డ పని, కొంటె చేష్ట.

సీ. ధార్తరాష్ట్రుల కీడు దలఁపక సైంధవు కొఱగామి లెల్లను మఱచి తండ్రి,లేని యీ శిశువుపై మానితం బైన నీ యక్కటికంపుఁ జూపదరఁ జేయుము. అశ్వ. 4.47; ఉద్యో. 3.172.

2. దౌష్ట్యము, చెడ్డతనము.

కం. ఎఱుగుదు నేను సుయోధను, కొఱగామియు నతనితోడఁ గూడిన నృపులందఱుఁ బగ మనమున నిడి కాని యఱుముటయును సంధి పొసఁగ దనియు మహాత్మా. ఉద్యో. 3.237.

శ్లో॥ దౌరాత్మ్యం ధార్తరాష్ట్రస్య క్షత్రియాణాంచ వైరితాం, సర్వమేత దహం జానన్ క్షత్తః ప్రాప్తోద్య కౌరవాన్. సం. భార. ఉద్యో. 93.5.

3. దోషము, లోపము, తప్పు, నేరము

కం ఇక్కొఱగాముల లోపల. నొక్కటి నీ చిత్తవృత్తి నొందెనొ. ఉద్యో. 2.21.

శ్లో॥ కచ్చిదేతైర్మహాదోషైర్న స్పృష్టోసి నరాధిప. సం. భా. ఉద్యో. 32.13.

4. కృతఘ్నత.

సీ. చూచితే లక్ష్మణ సుగ్రీవు-కొఱ
గామి,యమ్మెయిఁ దన పగ యడఁచి
మనము,కపిరాజ్యమిచ్చినఁ గైకొని
యింద్రియ సుఖముల నెంతయుఁ
జొక్కి నేఁడు,మన దిక్కు దలఁ
పఁడు. ఆర. 7.3.

**కొఱప్రాణము** వి.
కుట్టుసురు, కొనయూపిరి.

వ. ... అప్పుడు గొఱప్రాణంబులతో
నొఱలు నర తురంగ ద్విరదంబులను.
కర్ణ. 2.317.

**కొఱయగు** చూ. కొఱ.

**కొఱలు** దే. అ. క్రి.
కోపించు, దూషించు.

కం. పిఱుదం గురు ధరణీపతి, నఱ
చేతం బ్రాణములు ఘనారాతి బలం,
బుఱని తెగువ ముందటఁ బె,న్గొఱలుట
చిత్తమునఁ బెట్టుకొని విహరించెన్.
స్త్రీ. 2.87.

స. క్రి.
కోరు, అభిలషించు.

కం. ఎఱిఁగెడు వారికినైనను,గఱపక
తక్కరుచితప్రకారము శుభముం,
గొఱలు హితులట్లగుట నం,దఱకును
జెప్పంగ వలయుఁ దగియెడు బుద్ధుల్.
విరా. 1.116.

2. పొందు, పడయు.

కం. ఆసవమునకని సీదు ని,వాసము
నకు దివములో నవశ్యంబును నే,నా
సుదతిం బుత్తెంతు ని,జాసక్తి ఫలింపఁ
గొఱలు మభిమత కేళిన్. విరా. 2.81.

కం. గురు నలుక నాకు నస్త్ర,స్ఫురణ
మెదలె నంద్రు జనులు బొంకది
పూజా, పరతమెయి నమ్మసీస్రైరు,
కరుణ దొఱలి మగుడఁ బడయఁ
గాంచితిఁ బ్రీతిన్. ఉద్యో. 2.266.

సీ. ... శాంతిఁ గొఱలి విప్ర-తే-
కులము దైవ స్వరూపంబగుట మనం
బునందు దృఢముగ నిల్పి తదాశ్రయ
మున, వెలయువాఁడవైనను మేలు.
అను. 5.353; ఆర. 5.81.

చం. ... సనా,తనమగు మోక్షముం
గొఱలి తా విడుచున్ గృహధర్మ
వర్గమున్. శాంతి. 5.310.
(కోరు- అభిలషించు-అని సూ.ఆ.ని)
శ్లో॥ తేషాం గతిం పరాం ప్రాప్య
గార్హస్థ్యే కిం ప్రయోజనమ్. సం.భార.
శాంతి. 5.31.

**కొఱవి** దే. వి.
కొఱవచ్చు, అలాతము, ఉల్ముకము,
మండుచున్న కట్టె.

కం. కొఱవియుఁ గొఱవియుఁ దాకిన,
తెఱఁగున నర్జునుఁడు సురనదీ
సూనుఁడుఁ జూపఱు వొగడఁ దాకు
టయు. భీష్మ. 1.288.

వ. ... అర్జునుండు ప్రకాశార్థంబును
రక్షణార్థంబునుఁగా నొక్క కొఱవి
సేతఁబట్టుకొని ముందఱంబోవ. ఆది.
7.37.

కం. కొఱవి ద్రిప్పిన యొప్పున
మెఱసెఁ బార్థు, గాండివము వాలుఁ
దూపుల గనియనంగ. ఆర. 6.226;
విరా. 2.103.

**కొఱవిగొని తల గోఁకికొను** దే.జాతీ.
బుద్ధిపూర్వకముగా కీడు తెచ్చుకొను.

తే. ధరణి మెఱయును బెక్కు విధం
బులందు, బ్రహ్మవిష్ణుల బ్రాహ్మణ
ప్రభుల మహిమ.వినమె యెఱింగి
యెఱింగి సద్విప్రుచరిత,కొఱవిగొని
వెట్టవే తల గోఁకికొనఁగ. ఆర.5.19.

**కొఱవోవు** దే. అ. క్రి. (కొఱ¹+పోవు)
మూర్ఛవోవు.
కం. వినుమమ్మయి నిర్దేశం,బున
నవ్వాగ్దేవి మూర్ఛవోయిన యట్లే,మిని
బలుకకుండి పదపడి,వినయం బున
నజుని శరణు వేఁడె లతాంగి. వ.
అనిన బ్రాహ్మణి పతితో బ్రహ్మ
మాటకుం గొఱవోయిన వాణి యేమిటం
దేజెనని యడిగిన. అశ్వ. 2.21;22.

**కొఱసంది** వి.
మర్మస్థానము, ఆయువుపట్టు.
కం. . పిడికిటఁ గొఱసం,ది గడు
ఒడిపముగఁ బొడిచెం, బగతుఁడు
గనుమిడిసి నేలఁబడె తన్నికొనన్.
విరా. 2.351.

**కొఱుకు** దే. స. క్రి.
కలుచు, ఒంటికము చేయు, పంటితో
ఛేదించు.
కం. ఉరె ద్రెవ్వఁగొఱికి యిప్పుడ,
వెరవారగఁ నీకు నేను విడుగర సేయం
దొరకొనుట నీదు భాగ్యం,బు. శాంతి.
3.205; అను. 5.27.

**కొఱుతనుఱుకు** దే. అ. ($\sqrt{\phantom{x}}$ కొఱ్ఱు)
కొఱఁతనుఱుకు. ఆరాట్యము చేయు.
(అని. శ. ర.)
కొఱ్ఱుమీఁదికి దుముకు, తన చావు
తనకు దెలియకుండ సాహస కృత్యము
చేయు.

ఆ. కొఱుత నుఱుకుఁగాని కొడుకెన్న
డును గార్యతంత్రముసకుఁ జొరఁడు.
స్త్రీ. 1.17.

**కొఱ్ఱు** దే. వి. ఔ.
1. ముల్లు. ఇనుపముల్లు,
కం. సౌలయక తూనిఁగలం గొ,ఱ్ఱుల
బెట్టితి నీవు నీ చిఱుతకాలము. ఆది.
4.270.
2, శూలము, వధసాధన విశేషము.
చూ కొఱుతనుఱుకు. (కొఱుతన్-
కొఱ్ఱునందు).

**కొలంకు-కొలఁకు** దే. వి.
కొలను. సరస్సు.
సీ. కొలఁకుల కెలకులఁ గూడి క్రీడిం
చుచుం,డెడు నంచతండంబు నడ
బెడంగు. అను, 1.181.
కం. కావునఁ జెఱువులు నూతులు,
బావులుఁ గొలఁకులును నెపుడుఁ బౌర
పవర్యా, కావింపవలయు. అను.
2.384.
2. గుంట.
వ. ... పాంచాలి...యపాంగములఁ
దొరఁగు కన్నీరు చెవుల కొలంకులు
నిండ నెవ్వగలు నివ్వటిల్లం దల
పోయుచుండి విరా. 2.163.

**కొలంది-కొలఁది** దే. వి.
1 పరిమాణము, మితి.
కం. జంబూద్వీప విష్కంభంబు
కొలఁది యెనుబదివేలు నాలుగునూఱు
యోజనములు భీష్మ. 1.27.
కం. ... అతని బోధము కొలఁది
పరీక్షింపఁ దనకుఁ గోర్కి వొడమి
నన్. శాంతి. 6.170.

ఆ. నిద్రపెంపు నిద్ర నిగ్రహించుట
యును, గొలఁది మీఱు కుడుపుఁ గుడు
వమియును. అను. 5.263.
సీ. ... దుష్టజనుల, దండించునెడ
వారి తప్పుల కొలఁదులు మదిఁ దూచి
చూచి తన్మాత్ర దండ,మాచరింపుము.
ఆశ్వ. 1.60.
2. మేర, అవధి.
కం. తలఁపఁగ రిపులకు నిమ్మగు,
కొలఁది గడచివచ్చితిమి యకుంఠిత
బాహా,బలము నెఱపఁ దలియయ్యెను.
విరా. 4.93.
గీ. లక్షకంబున కొలఁదిఁ లక్ష్మ
ణుఁడు, వెడఁద యమ్ముల నభిమన్యు
విల్లు దునియ,నేసి యార్చెన. భీష్మ.
2.86.
వ. ... గుత్తుల కొలఁదికి గృత్తంబు
లయి పడియున్న పాదంబుల వలనం
గెందలిరుల సెజ్జల చందంబులగు
చోట్లును. విరా. 3.236; స్త్రీ. 1.35.
3. శక్తి, సామర్థ్యము, శక్తితార
తమ్యము.
ఆ. ఇట్లు దొరలు నొవ్వ నేద్దెఱఁ దన
చేతి,కొలఁది సూపి క్రీడి సెలఁగి.
విరా. 5 66.
వ. నీ కొలంది గంటి మగపడితివింక
నెందుఁ బోవవచ్చు. శల్య. 2.60.
కం. తన కొలఁది యెఱుంగని
యమ్మనుజాధము నిపుడ పట్టి
మర్దింపక త,క్కనఁ గాదు వీని
రాజ్యము,నిను నంతయుఁ జేరుఁగా
కనియె ధర్మజుతో. విరా. 5.312.
కం. కొలఁది యెఱుంగక కృష్ణుఁ,
గలన గెలుతు ననియెదవు. కర్ణ.2.35.
చం. కొలఁది యెఱుంగకిట్టి పలుకుల్
పలుకందగుఁగాదునాక. ఆది. 5.203.
4. స్థితి, అవస్థ.
వ. .. సంజయుం డమ్మనుజపతి
కిట్లను వగచు కొలంది కడచనియె.
ధీరుండవై వార్తలవధరింపుము.శల్య.
1.109.
చం. ఇతఁడు గదారణంబునకు నీ
కొలఁదిన్ నిను బిల్చినన్ మఱు,ల్పతి
సుతుఁ గోరినం జెఱుతతమ్ములలో
నొకనిన్ వరించినన్, మతిసెడిరొక్కొ
వీరలనుమాటకుఁ బాత్రముగాదె. శల్య.
2. 114.
కం. బల విక్రమ ఘనులగు దొర,
లలిగిన మన సేన మేదినీశ్వర విను
క,న్నులు సెడినట్టున్నది యీ,కొలఁ
దిం బొరిగొనుట నరునకున్ సుకర
మగున్. శల్య. 1.51.
5. విధము, తెఱఁగు, రీతి.
కం. నా కొడుకుల కెక్కుడి బ్రదు,
కేకొలఁదిఁ దలంప నిప్పుడెన్నిన వీరా
నీకంబు నోర్వవచ్చునె,యీ కూడిన
సైనికులకు నేమనువాఁడన్. ఉద్యో.
2.235.
కం...లో,కుల చిత్తమునను బ్రేఁగగు
కొలఁది మనన్ గొంతి పెద్దకొడుకు
నకమరున్. విరా. 2.190.
6. ప్రమాణము.
వ. ... వీకలించబు కుడక దహన
క్రియారచణ యోగ్యంబుగను పేరు మన
మేది కొలఁదిగా నిప్పని సేయుదము.
స్త్రీ. 2. 172.
7. తోడ్పాటు.

వ. .. పితృ భ్రాతృ పుత్త్రి పౌత్త్రి సఖి సుహృత్సహాయులుం దెగిరందు వగపునకుం బనిగాని వారలు గలరే యేది కొలందిగా వగచెదందఱకు నగ్ని కార్యంబు నిర్వర్తింప దనవారలకుం దిలోదక ప్రదానంబు సేయను వలయు. స్త్రీ. 1.7.

(ఏది కొలందిగా-ఎవరు బ్రదికివచ్చి యిప్పుడీ శోకము మాన్ప సహాయ పడుదురని భావము).

శ్లో॥ కం శోచసి మహారాజ నాస్తి లోకే సహాయతా. సం. భార. స్త్రీ. 1.6.

విశ.

1. పరిమాణము గలది.

కం. మెద యొఱగఁ జేతికైదువు,వడ నిను నీవెఱుఁగకున్న భంగిఁ గనియుఁ గ,వ్వడి యూరకుండునటె చె,ప్పెడు కొలఁదియె వాని కరుణ పెంపు కుమారా. విరా. 5.216.

2. శక్యము, సాధ్యము, తరము.

ఆ. తారకములు వృష్టిధారలు లెక్కింప,వచ్చుఁగాని యతని యిచ్చు గోవులెన్నఁ గొలఁదిగాదు సన్నుతి పాత్రమా,శిబికిసుర్వీసునికి సెల్లెనెట్లు. ద్రోణ. 2.200.

కం. మనలను దానవులను గడ,చిన యవి భుజబలము లస్త్రశిక్షా విధముల్ గానియెడఁ గొలఁదిగా,దీతని నాతఁడ యతని నితఁడ తగుఁ జెనయంగన్. 5.167., విరా. 5.216.

వ. .... తమకు మమ్ము గెలువం గొలఁదిగాదు. ఉద్యో. 1.377.

చం. ఆశిత విరోధి యుట్టిదని దాని తెలంగెఱుఁగంగ బ్రహ్మకుం, గొలఁది యె తానవాఙ్మనస గోచర మద్భుత రూపము. సభా. 1.80.

3. అంతలో, ఇంతలో, అలోపల, ఈలోపల- అనునర్థములను స్ఫురింపఁ జేయును.

కం. అనుచుఁ బటుశక్తి న,ప్పార్థుని వైచిన నది యతండు దునుమాడుఁడు శాం,తనవుఁడు వాలుం బలకయుఁ గొని యరదము డిగ్గఁజూచు కొలఁదిఁ బెలుచన్. భీష్మ. 3.405.

చూచుకొలఁది = చూచునంతలో, చూచులోపల.

వ. ... అట్లు జనమేజయుండు సర్ప యాగ కర్మానుష్ఠానంబుల యెడ వైశంపాయను వలన నివ్వినుతేతిహా సంబు విని విస్మితుండును బ్రమోద భరితుండును నయ్యె నక్కొలఁదిఁ దదీయ యాజకులు యజన సమాపన విధి యనుష్ఠించిరి. స్వర్గ. 79.

(అక్కొలఁది-అంతలో, అలోపల)

వ. ... కౌరవపతి తనవారి నెలుం గెత్తి కర్ణునకుఁ దోడ్పడుండని పనిచె నక్కొలఁదికిం గిరీటికోపాటోపంబున. ఉ. తురగవ్రాతముఁ గూల్చి సూతు తనువుం దున్మాడి. ద్రోణ. 4.301; 302.

(అక్కొలందికి = అంతలో - అ లోపలనే.

శ్లో॥ యత్నాద్రక్షేత రాధేయం నా హత్వా సమరేఽర్జునమ్, నివర్తిష్యతి రాధేయ ఇతి మా ముక్తవాన్ వృష॥

గొంని కర్దపడన్ వెసవచ్చె. అను. 1.231; అను. 3.220.

ఆ. ఒకటి కొలనిలోన నుండు నొక్కటి కొండ,మీఁద సంచరించు. అను. 1.225.

**కొలిపించు** } దే.స.క్రి.(√ కొలుచు)
**కొల్పించు** } కొలువఁజేయు

1. సేవింపఁజేయు.

వ. ... నన్ను నాకర్షించి కొలిపించు కొని పీఁడె విజయం చేయుచున్న వాఁడు. విరా. 1.11.

తే. .. మూర్ధాభిషిక్త వర్గంబు దనదు చరణయుగ్మంబు గొలిపింపఁజాలు సార్వభౌము పదవికిఁ దగియెడు భంగి వాఁడు. విరా. 1.186.

వ. ...కులగురుండగు నమ్మందాకినీ నందనుండు వారి నభినందించి కొలి పించుకొని యుండె. భీష్మ. 3.420.

వ. ... ఐప్పిళంబున సుఖిం జేసి నను గొలిపించుకొని మఱియు దవ్వు సని యాకాశంబునకెగసిన. అను. 1.369.

2. పరివేష్టింపఁజేయు

వ. ... ఇరుదెఱంగుల వారలుం దత్కాల ప్రకాంత స్వాంతులై యన్యోన్య విషయ రోషంబులు దక్కి తన్నుం బరివేష్టించినం గులగురుం డగు నమ్మందాకినీ నందనుండు వారి నభినందించి కొలిపించుకొనియుండె. భీష్మ. 3.421.

**కొలుచు¹** } దే. వి.
**కొలువు** }

ధాన్యము.

కం. కుడువక పెట్టక శూద్రుఁడు,కడు నెక్కుడు గూర్చినట్టి కనకముఁ గొలు చుఁ,బుడమిపతి ధర్మకృతులకు,నిడు నట సగము గొని మేదినీశ్వరవర్యా. శాంతి. 3.432.

కం. కొలుచపహరించు నన్నరుఁ డెలుకయుఁ బందియును నైన యీ దుర్జననంబుల బొందునంతఁ బాపము పొలియక యాతనికిఁ గుక్కపుట్టువుఁ గల్గున్. అను. 4.261; అను. 5.104 సౌప్తి. 1.31; శాంతి. 2.284.

**కొలుచు²** దే. స. క్రి.

ఉపాసించు, ధ్యానించు.

ఉ. .... సూరి చే,తోరుచిరాబ్జ బోధన రతుండగు దివ్య పరాశరాత్మజాం, భోరుహమిత్రుఁ గొల్చి. ఆది. 1.22.

ఉ. .... పరతత్త్వముఁ గొల్చెద నిష్ట సిద్ధికిన్. విరా. 1.1.

2. ఆరాధించు.

వ. నరుఁడగ్ని దేవుఁ దనకును,వరదు నిగాఁ గొలిచినాఁడు. ఉద్యో. 2.257.

కం. సన్న్యాసివేషమున రా,జన్యునిఁ గని యెపుడుఁ గొలిచి సభ్యత్వమునన్ మాన్యుఁడనై పుణ్యకథా, విన్యాస మొనర్తు నతని వేడుకకుఁ దగన్. ... విరా. 1.69.

ఆ. గురుని గురుతనూజుఁ గొలిచి యయ్యిరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పుపేర్మి. ఆది. 3.110.

3. కొలువునకుఁ గుదురు, సేవసేయ నొప్పుకొను.

ఆ. ఎవ్వరేని యింటికెద్దియే నొకటికి, నన్నుఁబంపఁదగునె నిన్ను నాఁడ,

కొలుచునెడ ననుజ్ఞగొననె. నీచము లగు, పనులకేను జాలకునికి సెప్పి. విరా. 2.86.

6. కొలువునఁ గూర్చుండు.

వ. ... (సంజయుఁడు) మఱునాఁడు ధర్మతనయు నొడ్డోలగంబున్న సమయంబు వేచి సముచితంబుగా నతనిం గని సాష్టాంగంబుగాఁ బ్రణమిల్లిన నతఁడుం బ్రియపూర్వకంబుగా నాదరించి సమీపంబున నునిచికొనినం గొలువుండి యతనికిట్లనియె. ఉద్యో 1.272.

7. ఉపయోగపడు, ఫలించు, పనికి వచ్చు, చెల్లు, సాగు.

ఉ. మాయలు గల్గు దుష్టులకు మాయపు భంగులె మందుగాక ని,ర్మాయత నల్లసిల్లెడు పరాక్రమ లీలలు గొల్చునెట్లు, శల్య. 2,52.

('కొల్పు'. అని. సూ. ఆ. ని. పాఠము.)

**కొలుపు** / **కొల్పు** } దే. అ. క్రి.

1. పురికొల్పు.

కం. అలిగి దశార్ణాధీశుఁడు, కొలిపెను భగదత్తుమీఁదఁ గ్రూరగజము. భీష్మ. 3.151.

చం. మగధమహీశుఁ దేచి యభిమన్యునిపై దరిఁగొల్పి. భీష్మ. 2 209.

శ్లో॥ మాగధోఽథ మహీపాలో గజమైరావతోపమమ్, ప్రేక్షయామాస సమరే సౌభద్రస్య రథం ప్రతి. సం. భార. భీష్మ. 2.46.

2. కలిగించు, ఉద్భవించు, పుట్టించు.

కం. ప్రకృతి గుణంబులఁ గొని బహువికృతపు రూపముల నట్లు వెట్టిగొలిపె. శాంతి. 6.51.

**కొలువిచ్చు** దే. అ. క్రి.

సభదీర్చు, సభచేయు.

వ. ... దుర్యోధనుండప్పుడు గొలువిచ్చియుండి యశ్వత్థామ లోనగు దొరలం గలయం గనుగొని. కర్ణ. 1.47.

వ. ... విరాటుండును వెడలివచ్చి బయలి కొలువిచ్చుటంజేసి తదాస్థానంబు సేరఁబోవునప్పుడు. విరా. 1.184.

(బయలి కొలువిచ్చు = బహిరంగసభ చేయు).

సీ. ... అక్కురుకుల శ్రేష్ఠుఁడుర్వి, నెడనెడ గ్రుంగుడు వడియున్న రాజులు సనుదెంచి కను నవసరము వేచి,యునికి కృపునిచేత విని పూని తొడికట్టి కొలువిచ్చి ... కానికల్గె కొని. శాంతి. 1.346.

**కొలువు** / **కొల్వు** } దే. వి. ($\sqrt{\;}$ కొలుచు[2])

సేవ, పరిచర్య.

చం...ఏవపుగొలువైన నాకు నిలువన్ మది గొల్పెదుగాన నిన్ను భూ,మిపతులలోన సాధుజన మిత్త్రుఁడునా విని కొల్వవచ్చితిన్. విరా. 1.197.

2. ఆస్థానము, రాజసభ.

సీ. కొలువులోపల నిన్ను కోపమగ్గలిత్తినఁ, దలఁకక నిలిచిన ధైర్యమహిమ. విరా. 2.360.

కం. అలయక యందఱుఁ జెప్పం, గల యంతయుఁ జెప్పిరతఁడు గట

కట్టఁబడియ,కొ్కొలువు వెదలిపోయెన్.
ఉద్యో. 4.80.
వ. చని ధృతరాష్ట్రుని మందిరంబు
ప్రవేశించి లోపలి కొలువున గాంధారి
యుం గోవంద్రుడును విదురుండును
మఱియును ఒగు చుట్టంబులుసుం
బరివేష్టింప శల్య. 1.8.
(లోపలి కొలువు = సౌధాంతర్భాగము
నందుండు కొలువుకూటము)
3. సేవ.
చం. ...నీ,కనుగుణమైన యాసమును
నాసనముల్ రుచిరాతపత్రముం,జన
వరికొల్వు నిచ్చెద గజవ్రజముం బరి
కింపు పెంపుతోన్. విరా. 1.220.
చేనవరి కొల్వు = అధికారిగాఁజేయు
సేవ.
ఉ. కావున మేలు సేయదె జగజ్జన
కోటికి రాజనాజ్ఞమైఁ,బోవుట యాటెంచం
దగిన పూజలఁ దృప్తునిఁజేత దేవసం
భావనఁ గొల్వు. శాంతి. 2.260.
4. ఆరాధనము, పూజనము.
ఆ. ... విప్రుల కొల్వు,కల్పవృక్ష
సేవ కరణి యధిప. అను. 2.155.
5. ఆస్పదము, స్థానము, కుదురు.
తే. సర్వజన సమ్మతుండగు గర్వ
ముడిగి,క్రోధమడఁచి. శోకమునకుఁ
గొలువుఁగాఁడు. అర. 7.451.

**కొలువుండు-కొల్వుండు** దే. అ. క్రి.
ఆస్థానమునందుండు, సభ చేయు.
ఆ. అవులింత తుమ్ము హాసంబు నిష్ఠీ
వనంబు గుప్తవర్తనము గాఁగఁ,
జలుపవలయు నృపతి కొలువున్న
యెడల బా,హ్యముకైనఁ గెలనికెగ్గు
లగుట. విరా. 1.137.

తే. ... అవ్విరటుఁడు త్తరుండు
దోఁజనుదేరఁ గొల్వుండుబుద్ధి. విరా.
5.317.

**కొలువుకూటము** దే. వి.
ఆస్థాన మండపము, సభా మందిరము
వ. ... తారందఱు విరాటు కొలువు
కూటంబునకు. బోయి బయలు మెఱసి
యుండువారుగా నిశ్చయించి. విరా.
5.314.
కం. ... కురురాజేతెంచె కొలువు
కూటంబునకున్. ఉద్యో. 4.137.

**కొలువుకొను** దే. అ. క్రి.
సేవ చేయించుకొను, పనిగొను.
కం. కొలువు గొననొల్లకుండుట,గలి
గినఁ బొమ్మనుట యంతకంటెను
మేలు. విరా. 1.224.

**కొలువు వడయు** దే. అ. క్రి.
సేవాధికారమును బొందు.
కం. నీపాలికి వచ్చి నిఖిల,గోపాలక
వృత్తిఁ గొలువు వడసి తం,త్రీపాలుఁ
డనఁగ. విరా. 5.327.

**కొలువువారు** దే. వి.
సేవించు జనము (ఇచ్చట రమింపఁ
జేయు స్త్రీలు).
కం. నా కొలువు వారకాసన్నాకేశుం
గొలుచు నంగనలలోనైనన్ లేకునికి
నాకుఁ దెల్లం,బాకొమ్మకు నీడువోల్ప
నయ్యెడు సుదతుల్. విరా. 2.66.
(కొలువువారు = అంతిపురము
వారు).

**కొలువు విరియు** దే. అ. క్రి.
సభ చాలించు.
వ. ... ధర్మనందనుండు ... సర్వ

సన్నాహంబులు సమకట్టుమని పనిచి కొలువు విరిసి చనియె. ఉద్యో. 4.210.

**కొలువు సేసికొను** దే. అ. క్రి.
సేవ చేయుటకై అనుమతి పొందు, సేవ యిప్పించుకొను.

కం. కని కొలువు సేసికొని మ్రొక్కి నిన్నాఁ జని. విరా. 1.106.

**కొల్చివచ్చు** దే. స. క్రి.
వెంటనేతెంచు.

ఉ. ఆతని తమ్ముఁడైన మదిరాశ్వుఁడు కర్ద ఝుళంఝుళా సముద్ధూత బలోత్థ రేణు పరిధూసరితాంబరమైన వారణ, వ్రాతము గూర్చిరాఁ గడఁగి వచ్చె సముజ్జ్వల హేమవర్మ నిర్యాత రుచిచ్ఛటా పటల రంజిత హేతి మహోగ్ర సైన్యుడై. విరా. 3.146.

**కొసరి తిండి** దే. వి.
కోరి కోరి తినుట; 'ఇచ్చినది చాలదు, ఇంకగావలెను. ఇంకఁగావలెను.' అని కోరికోరి యనుభవించుట.

సీ. .. అర్థులు కొసరితించియు ధన గుప్తిమీది-తే- భరముఁ దమ లోవిరోధులై పట్టి మనసుఁ, జిక్కు వఱుపంగ. శాంతి. 6.200.

**కొసరు** దే. స. క్రి.
ఇచ్చినదానికన్న పెచ్చుగా నడుగు. చూ. కొసరి తిండి.

వి.
సందేహము- సంకోచము- జంకు. (ఈ యర్థమున 'కొంకు' పదముతోఁ గూడి కన్పట్టుచున్నది).

తే. ఒడిచి తలపట్టి తిగిచి మహోగ్ర వృత్తిఁ గొంకు కొసరించుకయు లేక కూలఁదాచె. విరా. 2.128.

## కో

**కో**[1] దే. వి.
(యుద్ధాదులందు) ఉత్సాహసూచకముగా చేయు అఱపునకు అనుకరణము.

కం. ఏయుఁడు పొడువుం, దడువుఁడు వ్రేయుఁ డనుచు వారు జాహ్నవీతనయు గడున్, డాయుఁడు మన సైనికులున్, కో యని తలపడ్డఁ బోరు ఘోరం బయ్యెన్. భీష్మ. 3.409.

**కో**[2] (√కొను, కొన్నిపట్ల 'కొను' ధాతువునకు ఆదేశముగా వచ్చునది.

చం. ఉఱక సమీరసూనుఁడు దదుగ్ర ధనుర్దళనం బొనర్చి యే, డైఱఁ గరి నొంప నాతఁడు గడిఁది మగంటిమి నొందు వింటనున్మొఱుగులు గ్రమ్ముకో నతని మేన్గడునొంచి. కర్ణ. 1.88. (పాఠాం.)

మ. ...భీమ పార్థులను గోకొమ్మంచు నొక్కుమ్మడిన్, గవియన్. భీష్మ. 3.318.

**కోంకణము** సం. వి. అ. పు.
ఒక దేశము. భీష్మ. 1.40. (ఇది సహ్యాద్రికిని సముద్రమునకును నడుమ నున్నది. (సూ. ఆ. ని.)

**కోఁత** దే. వి. (√కోయు) కోయుట. ఛేదనము, ఖండనము.

కం. వెడగోఁతల నెత్తురొలుకఁ బడఁ ద్రోచిన వచ్చి కుక్కపదుపు వెసు

కకున్, జడిసెఁ గుఱింపఁ బల్లక. శాంతి. 3.508.

**కోకనదము** సం. వి. అ. న.

1. చక్రవాకములఁప కూయునట్లు చేయునది, చెంగలువ, ఎఱ్ఱకలువ.

2. చెందామర, ఎఱ్ఱతామరపూవు.

'రక్తాబ్జే రక్తకుముదే బుధైః కోకనదం స్మృతమ్.''

కం. ... మనం, బేకాగ్ర్యములం దగు లదు, కోకనద దళాంబు బిందు గుణ మొనరంగన్. శాంతి. 5.229.

**కోకము** సం. వి. అ. పుం.

జక్కవ, చక్రవాకము.

వ. . . ఇవ్వనంబు బక బలాక కారండవ సారస రమ్య మధుకర సౌమ్య సరోవర సంకులంబును. అర. 1.201.

**కోకాముఖము** సం. వి. అ. న.

ఒకానొక పుణ్యస్థలము. అను. 2.87.

**కోకిలము** సం. వి. అ. పు.

పికము, కోయిల. వీనికి జ్వరము వచ్చిన కన్నుజబ్బు వచ్చును.

చం. ... శుక కోకిల భృంగరుతుల్ వనంబులం,చెదనెదఁ బల్కఁ, గూయ సొగియింపఁగ మ్రోయఁగఁ దద్విరా మముల్. ఉ. 2.111.

వ. ... కోకిలంబులకు నేత్రరోగం బును. శాంతి. 5.443.

**కోకిలాదేవి** సం. వి. ఈ. స్త్రీ.

ద్రుపదుని భార్య.

వ. సౌత్రామణి యయిన కోకిలాదేవి పత్నిగా ద్రుపదుఁడు పుత్రకామేష్టి సేసిన. ఆది. 7.16.

**కోకొమ్ము** (కొనుము+కొనుము)

కొట్టుము, కొట్టుము.

మ. .. భీమ పార్థులును గోకొమ్మంచు నొక్కుమ్మడిం గవియం బాండవసేన యుబ్బి. భీష్మ. 3.318.

**కోట** వై. వి. (సం. కోటః; ప్రా. కొట్ట-కోట)

1. చుట్టును గట్టి ప్రాకారము గలిగి రాజవాస స్థానమగు పురము.

సీ. కోట యేమఱకెప్డు పాటించి గడ్డియు ధాణంబు గొల్చును గట్టియ లును,నేయి నూనియయును నానాయు ధమ్ములు నౌషధములు నాభీల యంత్ర ములుఁ గూప,ములు లోనుగా నందు వలయువాని, సమగ్రములుగ సంపా దించి. శాంతి. 2.284.

2. కోటవంటిది. కోటవంటివాఁడు, రక్షణ సాధనము.

కం. నమ్మము వెఱవకు మేనను దమ్ములునుం గోట నీకుఁ దాత్పర్య ముమ్మై, నిమ్మేటి మగలు సూరెల,నెమ్మి నిలువ నింద్రుఁడైన నీకెదురగునే. ద్రోణ. 2.295.

కం. అలఘుబలుఁడు శైనేయుఁడు, గలుగఁగఁ బాండవులఁ గెలువఁగా వచ్చునె వా,రలకతఁడు గోట యంద్రు రిపులు వానిఁ దగఁగ నెఱపు భుజ గర్వంబున్· ద్రోణ. 3.288.

**కోటరము**1 దే. వి. ($\sqrt{\phantom{x}}$ కోడలు).

కోడంట్రికము, కోడలితనము.

చం. అరయమిఁజేసి కోడలనఁకప్పుడు దాసిగఁ జేసె నమ్మహా, పురుషుని పాలికన్ బతుకు వోవఁగ వీరలతోన యేను జె,చ్చెరఁ జని కోటరంబు దగ

జేయుదునో యటుగాక పాడిమై, వర
వుడ మోపి చేయుదునా వారికి మాధవ
నిశ్చయింపుమా. ఉద్యో. 3.102.

**కోటరము2** సం. వి. అ. పుం. న.
చెట్టుతొఱ్ఱ.
వ. అమ్మహీరుహంబు కోటరంబున
వసియించి యుండునది యొక్క కపో
తంబు దన వల్లభ యెటయేని మేఁత
కుం బోయి రాక తడసిన శోకించి·
శాంతి. 3.309.

**కోటి** దే. వి.
నూరు లక్షలు.
వ. ... నివాతకవచులనియెడు దైతే
యుల మాతలి సారథికంబగు నైంద్ర
స్యందనం బెక్కి యొక్కండన
మూఁడు కోట్లు నిర్జించితి. విరా. 4.149
ఆ. ధర్మలబ్ధమైన ధనము పాతిక
యేని బహుళ ఫలము నిచ్చుఁ బాప
వృత్తి, పార్జితంబు కోటియైన నిష్ఫల
మంద్రు, దానశాస్త్ర విదులు. శాంతి.
5.492.

**కోటి** సం. వి. ఇ. ఈ. స్త్రీ.
1. సముదాయము, సమూహము.
ఉ. ....నా, నేర్చినభంగిఁ జెప్పి వర
ణీయుఁడనయ్యెద భక్తకోటికిన్. విరా.
1.28.
ఆ. బభ్రువాహనునకుఁ బరమ విశే
షంబు మెఱయ గారవించి మేలి వస్తు,
కోటులొసఁగి ప్రీతిగూరిన మనముతో,
నతని దత్పురమునకరుగఁ బనిచె.
అశ్వ. 4.208.
2. వింటికొప్పు.
చం. గుణమున లస్తకంబునను గోటి
యుగంబునఁ గేల దార భీషణముగ
నుప్పతిల్లి రభసంబుగ రేఁగిన
మాడ్కిఁ దీవ్ర మార్గణ ???
లొక్కట నరాతి బలంబులఁ గప్ప.
విరా. 5.3.
వ. ... అమ్మేటి మగండు గాండీ
వంబు మౌర్వి కోటిఁబాసిపో, నేసిన·
కర్ణ. 3.348.
3. జాతి, తరగతి, శాఖ.
తే. అధ్యయనమున మస్తకంబంటుట
యును,నిద్రయును నశుచిత తోడ
నింద్యకోటి,శిరముఁ గ్రోకంగఁదగ
దిరుసేత మస్తకంబు తైలంబు
బూయఁగాఁ గాదు మేన. (నింద్య
కోటి = నింద్యములజాతిలోఁ జేరినవి)
అను.4.102.

**కోటికాస్యుఁడు** సం. వి. అ. పుం.
సైంధవుని చెలికాఁడు.
తే. ... కందర్ప,దర్ప గోచరాత్ముఁడై
నిజసఖుఁ గోటికాస్యుఁడను నృపా
త్మజుఁ జూచి యిట్లనియెఁ బ్రీతి.
అర. 6.146.

**కోటితీర్థము** సం. వి అ. న.
ఒక పుణ్యస్థలము.
వ. దీనియందు స్నానము చేసిన అశ్వ
మేధఫలము గల్గును. అర. 2.248.
వ. ఇచ్చటఁ గుమారు నర్చించిన రాజ
సూయ ఫలంబు గల్గును.

**కోటికుఁడు** సం. వి. అ. పుం.
వాసుకికుల సంభవుఁడు, జనమే
జయుని సర్పయాగమున హోమకుండ
మునఁ బడినవాఁడు. అది. 2.212.

**కోటీరము** సం. వి. అ. పుం.
కిరీటము, బొమిడికము.

తే. ... వీర కోటీర మణిఘృణి వేష్టి
తాంఘ్రి,తఁడు కేవల మర్త్యుఁడే
ధర్మసుతుఁడు. విరా. 2.191.

**కోట్లాఁడు** దే. అ. క్రి.
దెబ్బలాడు, పోట్లాడు.
తే. చట్టములలోన నొప్పమి పుట్టి
నప్పు,డడ్డపడి వారితోడఁ గోట్లాడి
యైన, దాని నుడుపఁగఁ జూరకున్న
వానిఁ గ్రూరకర్ముఁడని చెప్పుదురు
కర్మకాండ విదులు. ఉద్యో. 3.242.

**కోడలు** దే. వి. ఔ. (కోడలు+ఆలు-
శ. ర.) (బహు. కోడండ్రు, కోడం
డ్రురు.)
కొడుకుయొక్క భార్య, స్నుష.
కం. తనయులు గోడలు సేమం,
బున నున్నారు. ఉద్యో. 3.204.
సీ. .. పార్థివ ప్రభుఁడైన పాండు
మహీపతి కోడలనయి. ఆర. 1.'36.
వ. ... భృగుండు కోడలికట్లనియె.
ఆర. 3.135.
సీ. కుంతీమహాదేవి కోడండ్రలోపల,
నగ్గలంబునఁ గొనియాడఁ బరఁగి.
విరా. 2.216.
తే. గొంతి కోడండ్రుఁ రెల్లను గురువ
రేఙ్బ, యెత్తినడుగులనున్నవారు.
ఆశ్ర. 2.25.
కం. సుందరి ... ... ...,...
భ్యర్చితవు నీవ. సభా. 2.257.

**కోడి** వై. వి. (సం. కుక్కుటః ప్రా.
కుక్కుడో).
కుక్కుటము. ఆహారమునకుగాను
మాంసము, గ్రుడ్లు సరఫరా చేయు
ఒకజాతి పెంపుడు పక్షి.

ఉ. పాములుఁ దేళ్లునుం బసులుఁ
బందులుఁ గుక్కలు మీలుఁ గోళ్ళులుం
జీమలు.. అశ్వ. 2.117.

**కోడియ** దే వి. కోడె.
కోడెదూడ, గిత్త, వత్సతరము.
సీ. .. లంకియతోన గండుమీఁటి,
పాతె నక్కోడియల్. శాంతి. 4.40.

**కోడె** దే. వి. కోడియ.
కాడికి మరపఁదగిన మగ దూడగిత్త,
ఎద్దు, వృషభము.
వ. ... (మంకి) యివ్విధంబునం
గోడెలు సచ్చినం బుట్టిన నిర్వేదం
బున. శాంతి. 4.54.

**కోణనాసికుఁడు** సం. వి. అ. పుం.
కద్రువకొడుకు, సర్పజాతివాఁడు.
ఆది. 2.4.

**కోణము** సం. వి. అ. పుం.
మూల.
కం. ... కోణ,వ్యాయామ గతుల
వలయములైయుండం దిరిగి కలఁచు
నరిసైన్యంబున్. భీష్మ. 1.269.

**కోదండము** సం. వి. అ. న.
విల్లు, ధనుస్సు.
కం. చక్కని చిక్కని మేనులు,
నిక్కోదండములునైన నెఱుఁగరె
మనమీ,చక్కటి నిలుతమె శస్త్రము.
లొక్కెడ దాఁచుటకు వేష యోజన
ములకున్. విరా. 1.157.

**కోపనుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
కోపస్వభావము గలవాఁడు.
సీ.... మదీయ, జనకునికడకుఁ గోప
నుఁడైన దుర్వాసుఁ, డన్మహాముని
వచ్చె...ఆశ్ర. 2.95; ఆది. 4.37.

**కోపపరుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
కోపనుఁడు, కోపస్వభావము గల వాఁడు, కోపి.
ఉ. ... ఉగ్రగతం, బమ్మిన యట్టి కోపపరుపాలికి భామలు వోవనోడరే. ఆది. 4.38.

**కోపము** సం. వి. అ. పుం.)
క్రోధము, కినుక.
కం. అను నప్పలుకులకయ్యం,గన కోపము గదిరి. విరా. 2.54.

**కోపి** సం. విణ. (న్. నీ. న్.)
మిక్కుటమగు కోపము గలవాఁడు.
ఆ. ... శృంగియన్, వాఁడు భృంగి సముఁ డవంధ్యకోపి. ఆది. 2.168.

**కోపించు** సం. అ. క్రి.
కోపగించు.
ఆ. కొడుకుపాటు చూచి కోపించి కాళింగ,పతి రయమునఁ దేరు వఱపి. భీష్మ. 2.65.
కం. ఇడుమలఁ బడుమూఁడేండ్లుం, బడి కడుఁ గోపించి వచ్చె బలువిడి నీక,వ్వడి. ... విరా. 4.253.
స. క్రి.
కినియు
వ. ఆ జమదగ్నిం బితృదేవతలు కోపించి.

**కోపితుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
కోపింపఁ జేయఁబడిన వాఁడు. కోపము వచ్చునట్లు చేయఁబడిన వాఁడు.
ఉ. ... కళింగుఁడు... నాటనేసినం, గోపితుఁడై కడంగి...భీముఁడుద్ధతిన్. భీష్మ. 2.73.

**కోపు** దే. వి.
(వింటియొక్క) కొప్పు, కొన, కోటి.
వ. ... కర్ణుండు నిశ్చేష్టితుండగు సహదేవు [illegible]...[illegible]కోపునం గడుపు వొడిచి నవ్వుచు .. పొమ్మని పలికి పోయె. ద్రోణ. 5.161.
2. విధము, రీతి, రూపు.
ఉపేంద్ర. ... ఇది తల్ల నే సం,స్మరించి యీ కోపు నమర్చి కొంటిన్. శ్రీ. 1.136.
3. మోపు.
తె. బిసములాదట నంచఱుఁ బెఱికి రొంపి,వోవ నీటఁ దెమల్చి కోపుగ నమర్చి. అను. 3.223.
(మోపుగనమర్చి – పాఠము; కోపుగ నమర్చి–పాఠాంతరము.)

**కోమటి** దే. వి. (వైకృతము అని శ. ర., కార్పటిక శబ్దభవమని సూ. ఆ. ని. ఇది ముడిపెట్టిన రకముగాఁ గన్పించుచున్నది.)
వైశ్యుఁడు, మూఁడవ కులమువాఁడు.
వ. ... ఆ కోమటికొడుకు లక్కా కంబునకు వానిఁ జూపి యిట్లనిరి. కర్ణ. 2.55.
చం. . . కొనుఁడు పరార్థ్య రత్నములు గోరినవానిన యిత్తుమ నెఱం, గునఁ బచరింతురంగడులఁ గోమటు లప్పురి సిద్ధరత్నముల్. ఆది. 8.73.
వ. కొందఱు కోమట్లు బేహారంబు వెంట దేశాంతరంబునకుం జన. శాంతి. 3.473.

**కోమలము** సం. విణ. (అ. ఆ. అ.)
మృదువు, మెత్తనిది.
చం. కడుఁ బసిబిడ్డ పీఁడొకటి గాధ

వునా నెఱుగండు ముందరె,య్యేడ
నొక పాలెఱుంగఁడెద యెంతయుఁ
గోమలము. విరా. 2.213.

**కోమలి** వై. వి.
చక్కదనము గల ఆఁడుది.
మ. ... కందర్ప దర్ప గోచరుండైన
కీచకుండు నిజసోదరి వలన నక్కో-
మలి కలరూపు దెలియండలంచి.
విరా. 2.38.

**కోయు** దే. స. క్రి.
1. (పూలు, పండ్లు మున్నగునవి)
త్రుంచు.
కం. చనుఁ జనదని చూడక యం,దని
మ్రాఁకుల పండ్లు గోయఁడిలఁచుట
హితవే. విరా. 2.58.
ఆ. కోరి తోటవాఁడు కుసుమఫలంబులు
గోయునట్లు రాజు గొనఁగ వలయు,
నవ్వనములు నఱికి యంగారములు
సేయు ఘ...మైన భూమి పాడుగాదె.
శాంతి. 2.300.
2. ఛేదించు, నఱకు, ఖండించు.
ఉ. .. నేను దు,ర్మాంసముఁ గోయు
వైద్యుని క్రమంబున నాతనిఁ ద్రుంచి
యన్వయో, త్తంసముఁ జేయనే. ఉద్యో.
3.376.
చం. ... ఇంక నేమనిన పాఱుఁడ
నాలుక గోయుదుం జుమీ. ద్రోణ.
5.103.
తే. ... నేలకు లంఘించి మెఱుఁగు
మెఱచి,నట్లు సని ంలగోయుటకప్పు
శించి,యెగిరె నగ్గురు తేరిపైకేపు
మెఱయ. ద్రోణ. 4. 101.

**కోర** దే. వి.
కల్లు త్రాగెడు గిన్నె, చషకము.
చం. ...మదవిహ్వల భావము సేయఁ
జాలి యింపొనరిన యాసవంబులు
సముత్సుకతం గనకంపు గోరలం,
గొని హరిసన్నిధానమునఁ గ్రోలిరి
యాదవులు. మౌస. 39.
విణ.
పెద్ద (చూ. కోరమీసము. కోరదౌడ)

**కోరకము** సం. వి. అ. పుం. న.
మొగ్గ.
వ. ... (దేవయాని) యవ్వనంబునఁ
గన్యకలుం దాను ... నవ వికచ
కుసుమ సుకుమార కోరక నికర భరిత
సహకార కురవక వకుళాశోక తమాల
సాలచ్ఛాయా శీతల సికతా తలంబున
నిష్ట వినోదంబులనున్న యవసర
మున. ఆది. 3.155.

**కోరదౌడ** దే. వి. (√ కోర)
పెద్దదియు సోగదియు నగు దౌడ
చప్పిదౌడ, లోనికణఁగినదౌడ(బ్రౌ.)
సీ. ఆ రేయి గల నెల్లవారును గోం
దౌడలును నల్లని మేను గల నెలంత,
యొక్కత యిలు సొచ్చి యువిదల
నడిచి కానిపోవ. మౌస. 25.

**కోరమీసము** దే. వి. (√ కోర).
పెద్దదై పొడుగైన మీసము (శ. ర.);
సూక్ష్మాగ్రము గల మీసము (బ్రౌ.).
ఆ. మనుజరక్త సిక్త తనువును గోం
మీ,సములు వృత్త లోచనములు.
అశ్వ. 3.87.

**కోరిక - కోర్కి** దే. వి. (√ కోరు)
1. వాంఛ, ఇచ్ఛ, అభిలాషము.

కం. నీ కోరిక యప్రతిహత,మే
కార్యము గోరి వచ్చి తెలిఁగింపుము.
ద్రోణ. 2.161.
చం. ... ఇత్తెఱంగు గోర్కికిఁ గత
మేమి పాండవుల గెచ్చి ధరన్
సగమీఁ దలంచితే. ద్రోణ. 1.109.
1. వాంఛితార్థము, అభీష్టార్థము.
కం. నా కోర్కి పిదపఁ జెప్పెద,
లోకనుతా యొకటి యడుగ లోల
త్వము చిత్తాకలితమయ్యె. శాంతి.
6 596.
సీ .. చెలువ నీకు. ఆ. నిత్తు వరము
వేడుమియ్యది కోరికి యనియె,
నట్లఁడు మీ ప్రియంబుకంటె, నసఘ
మిగులు కోర్కియును గలదే నాకు,
నంటిఁ గాని యొకఁడు నడుగనైతి.
అశ్వ. 2 85.

**కోరికొను** దే. స. క్రి. ($\sqrt{}$ కోరు)
(స్వార్థమున కొను).
కోరు, ఎన్నుకొను.
ఉ. ... మీవలపెట్టులట్ల తగ నీవును,
నీతడు, గోరికొండొగిన్. ఉద్యో.
1.72.

**కోరు** దే. స. క్రి.
1. అభిలషించు.
వ. ... బ్రహ్మానంద స్థితిం గోరి
సర్వాలింగిత మహీతలంబుగ
నమస్కారంబు సేసిన నజ్జగన్నా
థుండు. విరా. 1.22.
కం. కోరిన వంటకములు నా,నేరిమిఁ
దగఁ నెఱపి కొలుతు నిర్మల భక్తిన్.
విరా. 1.2.9.
2. (రతిక్రీడకు) వాంఛించు,
కామించు, వరించు.
సీ. తనుఁ గోరి యూర్వశి దాన వచ్చి
ననైన, లోలుండు గాఁడను మేలి
మాట. విరా. 2.204.
తే. ... నీరసాకార సైరంధ్రిఁ గోరఁ
దగునె. విరా. 2.61.
వి.
వంట మున్నగు వానియందలి భాగము,
పాలు-వంతు.
ఉ. వైరుల జంపి భూప్రజకు వర్ధ
నముం గలిగించి పాడిమైఁ, గోరరి
గొంచు సద్వ్యయము గోరి యొనర్చుట
రాజధర్మ విస్తారముగా ఒలారికి వచ
స్పతి సెప్పుట యప్రసిద్ధమే. భీష్మ.
3.309.

**కోఱ** వి. (ఖరుశబ్దభవమని సూ. ఆ.ని.)
పల్లు, దంష్ట్ర.
గీ....వాసుకి కోఱలు వెఱుకఁ గదఁగి
నట్లుగాదె. విరా. 4.213.
తే. ... నిర్జింపవచ్చుఁ గోఱలెల్లఁ
బుచ్చిన నురగంబులేమి సేయు.
ఉద్యో. 3 391.
2. పొడుగైన ప్రక్కపన్ను. ఉద్యో.
3.391. (చూ. కోఱదౌడ).

**కోఱడము** దే. వి.
తిరస్కారము, ధిక్కారము.
తే. ... అమ్మెయిఁ జని యొక్క
ప్రోవుగట్టి, వేఱ యంతంత నుండిరి
కోఱడమున. ఉద్యో. 3.374.

**కోఱదౌడ** దే. వి.
కోఱలు గలిగిన దౌడ. ప్రక్క
దంష్ట్రలు గల దౌడ.
వ. ... వాదరిఁ జిక్కిన యెముక

తునకలు గోఱదాడల కై వడి గలిగి రుధిరాసక్తేషణ [illegible] నాభీలంబగు నసిపట్టిక ఘోరాకారయైన రాక్షసి పగతుర [illegible]ంగించుటకుఁ దనకుం దోడు వచ్చిన తెఱంగున మెఱయ. సౌప్తి. 1.177.

**కోల** దే వి.

1. చేతికఱ్ఱ, కఱ్ఱ, బెత్తము.

సీ. బాలుఁడొక్కండు కొండొక కోల సేతఁ బట్టుకొని. ఆది. 6.260.

చం. ... అయ్యురగ వల్లభు రజ్జునఁ గట్టి తెచ్చి య,మ్మగువకుఁ జూపి దీని దల క్రుంపగ మోఁదెదఁ గోల. అను. 1.6.

2. బాణము.

కం. . కాయముల నపాటం,బునఁ బదియుఁ బదేను నుచ్చిపోయెం గోలల్. విరా. 5.32.

కం. విందుని సారథి నొక కో,లం దునిమిన వాహనములు గలగంబడి. భీష్మ. 3.33.

వ....ఒక కోలఁ గృతవర్మయుగము నొంచి. భీష్మ. 1.272.

3. కఱకుట్లు కాల్చుటకుపయోగపడు శూలము, ఇనుప శలాక, వంటకట్టెలు (శ. ర).

సీ. చట్టువంబొక చేతఁ బట్టి ఖడ్గము నంకఁ దగిలించి సురియతోఁ బిగియ ద్రిండు,గట్టిన నునుఁజేల కప్పెంత యును జెన్ను సేయంగ వాపఁ చేతి యందు, వెడిచంపుఁ గోలలు బెడఁ గొంద. విరా. 1.211

నేలకుఁ గోలకుఁ దెచ్చు (కొందఱను నేలఁబడవైచు, కొందఱను బాణము లతో కొట్టు)పలువిధముల శోధపెట్టు, (క్రింది మీఁదు చేయు = శ.ర;బ్రౌ)

కం. నకులుఁడు సహదేవుండును, బ్రకట భుజాస్ఫురణమున నరాతి బలము నే,లకుఁ గోలకుఁ దెత్తురు నో,రికి వచ్చినయట్టులాడిరే యిబ్బంగిన్. కర్ణ. 3.88.

గీ. కోలుమసఁగి గురుండు పాంచాల సేన,నేలకును గోలకును దెచ్చె. ద్రోణ. 5.301. (కోలకుఁదెచ్చు = బాణమునకు గురిసేయు).

**కోలదివియ** దే. వి. (√ కోల)

కాగడా, దివిటి, ఉల్క(కఱ్ఱకు పై భాగమునఁ గల యినుప సలాకకు చమురులోఁ దడిపిన వంటను తగిలించి మండించి పట్టుకొను దివిటి, గుడ్డలతో చేతితోఁ బట్టుకొనుటకు వీలైన లావుతో పొడుగుగాఁ జుట్టి పై భాగమును ఆముదముతో దడిపి వెలిగించి పట్టుకొను దివిటి).

ఆ. వారు సంభ్రమించి వడిఁ గోల దివియలు, గొనుచు నులివు మిగులఁ గూడఁబాఱి, నృత్తశాలఁ జొచ్చిరి. విరా. 3.4.

"సహసైవ సమాజగ్ము రారాయోల్కా సహస్రశః"సం. భార. విరా 22.94

**కోలశైలము** సం. వి. అ. పుం.

ఒక కొండ; సహదేవుఁడు దక్షిణ దిగ్విజయ యాత్ర చేయునపుడు ఇచ్చట నివసించువారిని వశగతులఁ జేసి కొనెను. సభా. 1.260.

**కోలాహలము** సం. వి. అ. పుం.

కలకలము అలబలము, పెద్ద రొద.
సీ. దెసలు బీటలు వాఱఁ దివురు చింద
ముల కోలాహలంబులకుఁ గలఁగఁ
బడక. విరా. 4.62.

2. ఒకానొక కొండ.

ఈ కోలాహల పర్వతము శుక్తిమతి యను నదిని గామించి దానికత్తంబు పడెను. ఆ సమయమున శుక్తిమతి సమీప ప్రదేశమును బాలించు యుప రిచర వసువను మహారాజు కాలితో ఆ పర్వతమును దొలఁగఁద్రోసెను. ఆ శుక్తిమతికి కోలాహల సమాగమ మున వసుపదుఁడను కొడుకును గిరిక యను కూతును బుట్టిరి. వారిద్దఱను తనకుపకారము సేసిన వసువున కిచ్చెను. వసువు వసుపదుని సేనాపతి గను గిరికను భార్యగను స్వీకరించెను ఆది. 3.26.

**కోలు1** దే. వి. (కొను)

1. అనుప్రయుక్తమైన 'కొను' ధాతు వునకు భావార్థక రూపము.
ఉ....ఆ, మారుఁడికిన్ జయంబొసఁగె మాల విధాతృఁడు వాని గెల్పుకో,లేరికి సమ్మతంబగునె యిట్టిది దీనను బెంపు గల్గునే. సౌప్తి. 1.219.

2. కొల్ల.
కం. మున్నును నేఁ గాగణముగ, నన్ని యుడుమ లనుభవించి రనుజులు వీరిం,గన్నారఁ జూతుఁగాని జ,గ న్నుత భీష్మునకుఁ గోలుగా నీఁజాలన్. భీష్మ. 3.279.

**కోలు2** క్రి. విణ.
మిక్కిలి (చూ. కోలు మసఁగు)
విణ.
పెద్ద.
చం. అదియునుగాక కోలుపులినై నను గారెనుపోతునైన ..బట్టుదు నదగంగ మోత్స్యుఁడు గడున్ వెఱఁగందుచుఁ బిచ్చలింపఁగన్. విరా. 1.83.
తరల ... వీనినెన్నఁడు నాదనో,దు దురు సన్మనులిందు గోల్మొసఫల్ గొనున్ వడిఁ జొచ్చుడున్. ఆది. 8.148.

**కోలుతల** / **కోల్తల** దే. వి. (కోలు2 + తల)

1. ఎదుట నిలిచి చేయు యుద్ధము-యుద్ధము.
వ ...ఎదుట శకుని కడంగి యోధవరు లతో మీరు కోల్తలసేయుండేను బెద ముట్టున దాఁకి ధర్మనందనాదుల సమ యించెదనంచు సముద్ధతిం గదిసె. శల్య. 1.337.
శ్లో॥ యుధ్యధ్వమగ్రతో యావత్ పృష్ఠతో హన్మి పాండవాన్. సం. భార. శల్య. 22.26.
ఆ. అతఁడు వదిన వేఁడి యాసేనఁ గోల్తల,సేయ నొకఁడు గేమి సిద్ధము. ఉద్యో. 2.219.
శ్లో॥ భీమసేనే నిహతే కోన్యో యుధ్యేత భారత, పరేషాం తన్మమా చక్ష్వ యది వేత్థ పరంతప.॥ సం. భార. ఉద్యో. 55.61.
కం. భూరి బలఘోరమగు నా,భూరము జుని కోలుతలకుఁ బోవక భీష్మ,స్ఫార బలము ద్రోణుని దో,స్స్ఫారంబును

నచ్చి నీదు సైన్యము పెనఁగెన్. భీష్మ. 2.109.

కం. తలలను గుదముల వక్షస్స్థలముల ఒప్పసము దొడలఁ జంఘలంబుల న,య్యోల గప్పెడు సాత్యకికోల్తల కోల్పక నిలుచు గలగం బడియెన్. ద్రోణ. 4 5.

కం. పులిచేఁ బసులు వాటినక్రియ, నలవుఁ జలము సిగ్గు విడిచి యిట్లొక్కని కోల్తల కోర్వక విటిగెన, పుత్రుల నేమని విందు రోయక యింకన్. ద్రోణ. 4.33

"యాదృశం కృతవాన్ యుద్ధం శినేర్నప్తా మహాయశాః."

సం. భార. ద్రోణ. 121.10.

2. ఎగురుట, గంతు.

చం. అలిగి యతండు వేపొక శరాసనమెత్తి రథమ్ము ఘోటకమ్ముల నిలఁ గూలనేయఁ బొలివోవని ధైర్యము పేర్మి వాఁడుసుం బలకయుఁ గొంచు మాద్రిసుతుపట్టె ధరిత్రికి దాఁటి బెట్టు గోల్తలఁ జని దర్పహాయ భట దారుణ కేళి యొనర్చి పేర్చినన్. కర్ణ. 3.233.

శ్లో॥ తతో హతాశ్వాద్రథతస్యయానాదాదాయ చర్మాకులం రుక్మచంద్రం, ఆకార సంకాశ మసిప్రగృహ్య పోథాయమానః ఖగవచ్చచార. సం. భా. కర్ణ. 85,26.

**కోలుతల సేయు** దే. అ. క్రి.
**కోల్తల సేయు**

1. యుద్ధసన్నాహము చేయు, యుద్ధమునకు సన్నాహము చేయు.

వ. సుశర్మ తమ్ముండు సంగడంబుగాఁ గోల్తలసేసి రథ సమూహంబుతో విరాటవ్యూహంబు నెదురుకొని. విరా. 3.182.

2. యుద్ధము చేయుటకు ప్రోత్సహించు.

గీ. ఉన్నచోటన కదలక యున్న ద్రోణ,భీష్ములును గోలుతల సేయఁ బెఱిగి సేన,చంద్రోదయుదయింపఁ బెరిగిన శరధియట్లు తోడుతోడుతఁ బొంగారి చూడనొప్పె. భీష్మ. 2.117.

3. యుద్ధమునకుఁ గవియు.

వ. పాండవాగ్రజుండు పాంచాలపురస్సరుండై యవ్వలనిచం గ్రొవ్వలరఁ గోల్తలసేసె. భీష్మ. 3.152.

4. (సేనలను) నడపు.

కం. సమరథుఁడు నీసుత లక్ష్మణ, కుమారకుండేచి మొనలఁ గోల్తల సేయున్,మిమునెల్ల మిగులు భుజ, గర్వము ముదము గలఁడు కొనఁ దరాతుల నధిపా. ఉద్యో. 4.224.

శ్లో॥ లక్ష్మణస్తవ పుత్రశ్చ తథా దుశ్శాసనస్య చ యుద్ధానాం చ విశేషజ్ఞా ప్రణేతారౌ చ సర్వశః. సం. భా. ఉద్యో. 166. 14. 15.

**కోలుపడు - కోల్పడు** దే. అ. క్రి. (కోలు + పడు.)

1. హింసింపఁబడు.

కం. ద్రోణాచార్యుని యుగ్రపు,బాణంబులకోర్చి యుపఁడు పడునంతకు న,క్షీణ ధృతి నసమ సమర క్షోణి నిలిచి కర్ణుచేతఁ గోల్పడియెఁగదే. కర్ణ. 3.24. (పారాం.)

2. పోఁగొట్టుకొను, కోలుపోవు.

చం. తమ సగఁబాలు గోలుపడి దానిన యిప్పుడు గోరు వీరికిన్, సముచిత వృత్తినిచ్చి తమ సామున సంతస మంది యున్కి యుక్తము ధృతరాష్ట్రసూనునకు దాన నపాయము లేక యుండు. ఉద్యో. 1.19.

కం. బలవంతుఁడు పైనెత్తిన, బల హీనుఁడు ధనము గోలుపడిన యతఁడు ప్రముచ్చిల వేచువాఁడుఁ గాఁమాకుల చిత్తుఁడు నిద్రలేక చెడుదురధిపా. ఉద్యో. 2.21.

చం. అమరనదీ తనూజు సమరావని గోల్పడి నాదు యోధవర్గము మఱి యెవ్వరిం గాని పరాక్రమదుర్దమ పాండుపుత్ర సైన్యమునకు మార్కొనం దలఁచె. ద్రోణ. 1.9., శాంతి. 3.145.

చం. ... నిన్నునుం, బుడమిని దమ్ముఁ గోల్పడిరి పౌత్త్రి భవత్పతులైన పాండవుల్. సభా. 2.214.

**కోలుపుచ్చు - కోల్పుచ్చు** దే. స. క్రి. (√ కోలుపోవు) కోలుపోవఁ జేయు.

1. పోఁగొట్టు, హరించు.

చం. అనవుడుఁ గీచకుఁడు హృదయంబునఁ బొంగి లతాంగితోడ నిట్లను ధృతిఁ గోలుపుచ్చెఁ గుసుమాయుధుఁ దేటి విచార మిట్టు వేఁపచనునె. విరా. 2.263.

తే. మిగిలి యప్పాండవాగ్రజు మగటిమియును, జలముఁ గోల్పుచ్చి తూలఁ బోఁబలికి మెఱసెనధిప యతఁడె వీఁకమై నష్టపడఁగఁ గడఁగు నద్దెస యోధుల గర్వమడఁచి. కర్ణ. 2 142.

2. చంపు.

కం. నను ఢీకొ గురుని సూతసుతుని భూరిశ్రవుఁ జయద్రథుం జక్కటి దప్పని యనిఁ గోల్పుచ్చఁగ వచ్చునె నీకు,గపటశూర సుచరిత దూరా. శల్య. 2.327; ఆశ్ర. 1.69.

ఉ. ఏమఱి రక్ష సాలని మృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు సంగ్రామము లోనఁ గన్కలిగి కావకదక్కిన నా శిఖండిచే, నీమనుజేంద్రుఁ గోల్పడమె. భీష్మ. 1.80.

**కోలుపులి** | దే. వి.
**కోల్పులి** |

పెద్దపులి.

చం. ఉడుకుడుకు కోలుపులినైనను గారెపపోటునైన... కడింది మగంటిమి యుల్లసిల్లఁ బట్టుదు నదఁగంగ మాత్స్యుఁడు గనుచు వెఱఁగందుచుఁ బిచ్చలింపఁగన్. విరా. 1.83.

సీ. కోల్పులి వీఁకమై గొదగొని లేళ్ళకు, నుఱుకు తెఱఁగునఁ దఱియఁ జొచ్చి. ఉద్యో. 2.139.

**కోలుపోక** దే. వి. (√ కోలుపోవు). పోఁగొట్టుకొనుట.

ఉ. పంకజనాభ మా పడినపాటులు రాజ్యము గోలుపోకయుం, గింకకు మూలమై కడఁగి గెల్పు వరించి నీఁ దలంచి యీ వంకకు ప్రాలి భక్తజన వత్సలతన్ రథచోదకుండవై, తింకట మమ్ముఁగావుమని యేటికిఁ జెప్పఁగ మాటమాటికిన్. ద్రోణ. 3. 3.

సీ. ... అధిక, గుణుని హేమప్రముని గుణభూషణుఁబుఁ బాంచాలి తనూజ

పంచకముఁ గోలు-తే-పోకఁజేసియుఁ
గెల్పు గెల్పుగ మదీయ,బుద్ధి గైకొన
దయ్యె. శాంతి. 1.6. ఆను. 4.386.

**కోలుపోవు-కోలోవ్పు** దే. స. క్రి.
(కోలు+పోవు) కోలుపడు.

1. పోఁగొట్టుకొను.

వ. అతని కడనుండి యమ్మహీపతి
యత్తాపస ము... నకు నిజ వృత్తాంతం
బెఱింగించి కొడుకు గుణంబులగ్గించి
వానిం గోలుపోవుటంజేసి విజయంబు
ప్రియంబు సేయకున్నది. ద్రోణ.
2.158.

మ. అరయం దప్పొకయింత నావలన
లేదాధర్మపుత్రుండు జూదరివెంటం
దమకించి సౌబలుని చేతన్ భూమి
గోల్పోయి ము,ష్కరుఁడై వెండియు
నొడ్డఁగా నతఁడు నక్షప్రౌఢిమై గెల్చె
నే,తెరువై నం దమ యిచ్చతోఁ బడియె
నింతేకాక యేఁ బూటయే. ఉద్యో.
8.358.

1. చెడు.

చం. కినుకకుఁ జాలకెంతయును
గీడ్పడి నా పడుపాటులెల్ల వ,మ్ముగఁ
గలయంగ నిట్టులోక మూర్ఖుసిచే దుదిఁ
బోయి కోలుపో,యెనె యభిమానమన్వ
గపు నేత్రైఅ దెంచము గొందలంబుఁ
బొం,దిన ధృతి మాచి యేఁ ఇచెంతిం
దగవెల్ల నెఱింగి యుండియున్.
విరా. 2.186.

గీ. ఇట్టులగుట యెఱింగి యెల్ల
భంగుల రహ,స్యంబు కోలుపో
యట్లుగాఁగ, నడరు నీదు కోర్కికను
రూప మెట్టిచె, యట్టి భోగఫల నమభ
విం పు. 2.262.

(రహస్యము కోలుపోనియట్లు - రహ
స్యము ఒయల్పడకుండునట్లు.)

చం. ...యుడు మాను మేలె మునికిన్
గుపితత్వము శాంతవృత్తి నా,యను
నయ మాదరింపు విను మల్పతపం
బుల చేత గోలుపో,దునె మఱి యట్లు
గాక యతి దుష్కరమైన తపంబు
సంచితం,బనఁదగు బ్రహ్మచర్యమును
నాఱుడిపోవె కటా శపించినన్. అశ్వ.
3.35.

శ్లో॥ న చ మాం తపసాల్పేన శక్తో
భవితుం పుమాన్. సం. భార. అశ్వ.
53.24.

2. క్షీణించు, అడఁగు, నశించు.

తే. సింహబలుఁడు గంధర్వులచేత
నొక్క,సతిచేగా నిట్లు ఘోరంపుఁ
జావు సచ్చె,నకట రిత్తకు రిత్త
మత్స్యావనీశు, లావు గోల్పోయె సూత
కులంబు వాలిసె. విరా. 3.70;
శల్య. 2.116.

3. భంగపడు.

కం. ద్రోణాచార్యుని యుగ్రపు,బాణం
బులకోర్చి యతఁడు పడునంతకు
న,క్షీణ ధృతి నసమ సమర,క్షోణి
నిలిచి కర్ణుచేతఁ గోల్పోయెఁగదే. కర్ణ.
3.24.

4. చచ్చు.

ఆ. అట్ల సవ్యసాచి యడిగిన మురవైరి, నగుచు నినుఁడు గూలినను
భవిత్రి, పఱియలైన మేరువాఱఁగినఁ
గర్ణుచే, నీవు గోలుపోవుటేల కలుగు.
కర్ణ. 3.259.

శ్లో॥ పతేద్దివాకరః స్థానాత్ శుష్యేదపి మహోదధిః, మగ్నివియాన్నత్యామ్ హన్యాత కర్ణో ధనంజయ. సం. భార. కర్ణ. 88.106. 259.

**కోలుమసంగు** } (కోలు2 + మసఁగు)
**కోలుమసఁగు** } దే. అ. క్రి.

కసిమసఁగు, మిక్కిలి విజృంభించు, అతిశయించు.

సీ. .... కోలు మసంగెడు గోర్కుల, వెసుపెం.., ..........నూఱట యును. విరా. 2.315.

తే. కోలుమసఁగి గురుండు పాంచాల సేన, నేలకును గోలకునుదెచ్చె. ద్రోణ 5.301.

చం. కుపిత యుగాంత రుద్రుగతిఁ గోలుమసంగిన వాఁడు భీష్ము,డేచి పటు భుజాబలంబు విలసిల్లఁగ మార్కొనకున్కి యొప్పునే. భీష్మ. 2.138.

**కోలె** అవ్య. ద్రు.

1. మొదలుకొని, ఉండి.

సీ. గోగ్రహణంబునఁ గోలె. ఉద్యో. 3.92.

సీ. జననుత దాని వత్సంబు నిన్నటఁ గోలె నుడుగక యఱచుచు నున్న యదియు. ఆది. 8.118.

గీ. ... పుట్టినకోలెను. విరా. 1.74. (పుట్టినది మొదలు కొని.)

2. వఱకు, దనుక.

వ. దాని శరీర సౌగంధ్యంబు యోజనంబునం గోలె జనులకు నేప్పుడు నట్లుగాఁ బ్రసాదించిన. ఆది. 3.41. (యోజనంబునం గోలె = యోజనంబు వఱకు.)

**కోలెముక** } దే. వి. (కోల + ఎముక;
**కోలెమ్ము** } కోల + ఎమ్ము).

వెన్నెముక, కశేరుక.

ఉ. .. కొన్నిటి నప్పళించు కోలెముకల్ నుఱమాడు నిట్టుల,య్యన్నిటి నయ్యులూకము రయంబెసఁగన్వధియించె. సౌప్తి 1.18.

ఆ. . . నేలఁబెట్టి వాని కోలెమ్ముఁ బ్రల్లన, విఱిచి నడుము ద్రుంచి వీచి వైచె ఆది 6.218.

**కోల్కొను** దే. అ. క్రి. (కోలు2)

ఒప్పుకొను, అంగీకరించు.

ఉ. . . బంధువర్గమున్, ఘోరముగా వధించుటకుఁ గోల్కొనకున్నది బుద్ధి మీరు ని,ర్ధారణ సేయుఁడీ హితము ధర్మము నయ్యెడు వృత్తమెట్టిదో. ఉద్యో. 4.90.

**కోల్పడిపోవు** దే. అ.క్రి. (కోల్పడు + స్వార్థమున పోవు).

కోల్పడు, పోగొట్టుకొను.

తరల. పురుషసింహులు పాండుభూవరపుత్రులక్కట మోదముం, బొరయనేర్తురె నిన్నుఁ గోల్పడి పోయి పుష్కరలోచనా. స్త్రీ. 2.79.

**కోల్పాటు** దే. వి. (కోలు + పాటు)

చావు, మరణము.

శా. ...వహ్ని య,త్యంతంబున్ శిశిరత్వ మొందినను గోత్రాభుల్ వడంకాడినం, గుంఁతీసూనుని చేతఁ గర్ణునకనిం గోల్పాటు వాటిల్లనే. కర్ణ 3.275.

**కోలొమ్మసడి** దే. వి. (కోలు + మొసడి) పెద్ద మొసలి,
తరలము ... ఓసినెన్నఁడు నాడ నో,డుదురు సమ్మనులిందు. గోలొమ్మ సడుల్ గొనున్ వడిఁ జొచ్చుడున్. ఆది. 8.148.
(సం. ము - ప్రారాం. ఆనంద పాఠము)

**కోలొమ్మసలి** దే. వి. (కోలు + మొసలి) పెద్ద మొసలి.
తరలము...ఓసి నెన్నఁడు నాదనో. డుదురు సమ్మనులిందుఁ గోలొమ్మసళల్ గొనున్ వడిఁ జొచ్చుడున్. ఆది. 8.148.
(సం. ము. పాఠము).

**కోవిదుఁడు** సం. విశ. (అ. ఆ. అ.) పండితుఁడు, విద్వాంసుడు. ఇది యది యను నియమము లేక సర్వము నెఱిగినవాఁడు.
ప్రహరణ ... వృత్తము· ఇది యిటు లగుటల్లెఱిఁగి పలికె నా,విదురుఁడు సభఁ గోవిదులు వొగడఁగా. శ్రీ. 1.185.
కింనా మనవాత్తీతి కోవిదః-అమ.
2. నిపుణుఁడు, కుశలుఁడు.
వ. హితుఁడవు మతిమంతుఁడవు, చతురవచన కోవిదుఁడవు సమయజ్ఞుఁడ వు,న్నత వంశవర్ధనుఁడ వి౦,గితవేదివి నెచ్చెలివి సుకృతివట్ల గుటన్. ఉద్యో. 1.63.

**కోశము** సం. వి. అ. పుం.న.
2. ఒఱ.
ఆ. పొందివాగ్రగజంపుఁ బవన పుత్రుఁడు నకు,లుండుఁ దదనుసంభవుండుఁ బట్టు,నవి కుమార యగ్గ వాజిన కోశ మహాశరంబు పార్థు నదియె. చూవె. విరా. 4.123.
2 బొక్కసము, ధనరాశి.
వ. స్వామ్యమాత్య రాష్ట్ర దుర్గ కోశ సుహృద్బలంబులు మొదలగు వానికిఁ బ్రబోధకంబులగు...శాంతి. 2.203.
3. వస్తి, మూత్రాశయము.
సీ. కోశమశ్మరిని శర్కరను బాధితుఁడగు నడుఁపస్వరూపె గన్య. ఆ. మహిషి గోవుఁ దురగి మదనాతురత మున్ను, గవిసినాఁడు. అను 5.99.
4. పంచకోశములలో నేదేనొకటి.
1) అన్నమయము 2) ప్రాణమయము
3) మనోమయము 4) విజ్ఞానమయము
5) ఆనందమయము.

**కోష్ఠము** సం. వి. అ. పుం.
1. అంతరాధి లోపతిభాగము.
శ్లో॥ స్థానాన్యామాగ్నిపక్వానాం మూత్రస్య రుధిరస్య చ,హృదుండుకః పుప్పుసశ్చ కోష్ఠ ఇత్యభిధీయతే... సుశ్రు. చికిత్సా. 2. అ. 12 శ్లో॥.
1. ఆమాశయము (అన్నకోశము)
2. అగ్న్యాశయము 3. పక్వాశయము
4. మూత్రాశయము 5. రక్తాశయము
6. హృదయము 7. ఉండుకము
8. పుప్పుసము. ఇవి ఎనిమిది యిమిడి యుండు మధ్యకాయమునకు కోష్ఠమని పేరు.
సీ. కోష్ఠమునందు వహ్ని పవనుండు బయలను. శాంతి. 5.602.
3. సామగ్రులుంచెడి కొట్టు.

వ. ... ఘృత లవణ తైల తండుల ధాన్యాది సమస్త వస్తు విస్తృతంబయి కోష్ఠాగారంబు సకల సంకల్ప సిద్ధి కరంబై కల్పద్రుమంబు ననుకరించు చున్నది. సభా. 1.272.

**కోసలము:** సం. వి. అ. పుం.

ఒకానొక దేశము. భీష్మ. 1.40. అశ్వమేధాశ్వము వెంటఁజను అర్జునుఁడీ దేశవాసులను జయించెను. అశ్వ. 4.110.

కోసలదేశమునకు రాజు బృహద్బలుఁడనియు నాతని పూర్వదిగ్విజయంబు సలుపు భీమసేనుఁడు ఓడించి వానిచేత నపరిమిత ధనంబులు గొనెననియు సభాపర్వము ప్రథమాశ్వాసము 230 వచనము దెల్పుచున్నది. అదే పర్వము అదే ఆశ్వాసము 235 వచనములో ఉత్తర దిగ్విజయము సేయు అర్జునుఁడు కోసలపతిచేత విచిత్ర వస్తు వాహన నివహంబులు గొనినటులఁ గలదు.

దీనినిబట్టి కోసలదేశము హస్తినాపురమునకు తూర్పునను ఉత్తరమునను వ్యాపించి యుండెననియు ఆ ప్రదేశమునకింతయు నొక్కఁడే రాజుఁ గాఁడనియుఁ బెక్కండ్రు గలరనియుఁ దెలియఁదగియున్నది. భీముఁడు అయోధ్యాపురాధిపతి దీర్ఘయజ్ఞుని జయించి ధనంబులు గొన్నట్లును గలదు. (సభా. 1.243.)

ఇతఁడు సమరమున; దుర్యోధను పక్షమునఁ బోరాడెను. ఉద్యో. 4.225.

ఆనాఁడు కోసలదేశమన్నారుగాని ఈనాటి వ్యవహారమునుబట్టి కోసలప్రదేశ్ అనవలసివచ్చును. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా, ఉత్తరకోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ – అని ప్రత్యేకించి చెప్పుటయున్నట్లే ఆనాఁడు ఉత్తర కోసల, దక్షిణకోసల, తూర్పుకోసల, పశ్చిమకోసల, మధ్యకోసల – అను భేదములతో నుండవచ్చును. రామాయణ కాలములోనే కోసలదేశము ఉత్తరకోసలము, దక్షిణకోసలము – అని రెండు భాగములుగా వ్యవహరింపఁబడి యున్నరి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కంతకు హైదరాబాదు ముఖ్యపట్టణమైనట్టు లప్పుడు మొత్తము కోసలకు అయోధ్య ముఖ్యపట్టణమై యుండును.

**కోహలుఁడు** సం. వి. అ. పుం.

ఒకానొక ముని. ఈతఁడు జనమేజయుని సర్పయాగమున సదస్యుడుగా నుండెను. ఆది. 2.210.

## కౌ

**కౌండిన్యుఁడు** సం. వి. అ. పుం.

ఒకానొక ముని. జనమేజయ సర్పయాగమందు ఒక సదస్యుఁడు. ఆది. 2.210.

**కౌంతేయుఁడు** సం. వి. అ. పు.

కుంతికొడుకు 1) యుధిష్ఠిరుఁడు, 2) భీముఁడు, 3) అర్జునుఁడు, 4) నకులుఁడు, 5) సహదేవుఁడు, (చూ. కుంతీసుత మధ్యముఁడు.)

వ. వివిధ ప్రకారంబులయిన బహు

ప్రదేశంబులు రోసి కౌంతేయులం గానక సంకేత స్థలంబునం గూడుకొని మా వర్తించిన తెఱంగు దేవరకు నెఱింగించి యట దివ్యచిత్తంబున నవధరించిన భంగి సేయువారమై చనుదెంచితిమి. విరా. 3.87.

**కౌఁగిటఁ జేర్చు** దే. స క్రి.
కౌఁగిలించు.
కం. అన వినుచుఁ దేరు డిగి గ్రక్కునఁ గౌఁగిటఁ జేర్చె విరటు కొడుకును గుంతీతనయుండు. విరా. 4.152.

**కౌఁగిలి** దే. వి. ఔ.
1. కవుంగిలి. భుజాంతరము, బుజముల నడిమి ప్రదేశము.
సీ. ఇట రమ్ము నన్నుఁ గౌఁగిటఁజేర్చు కొడుక. శల్య. 1.18.
చం. ... ఆ,పతియును జిక్క జేర్చె గరుపాఱెడు మేనును హర్షబాష్ప సం,ప్లుతమగు నాననంబునయి పుత్రుని బెద్దయుఁ బ్రొద్దు గౌఁగిటన్. విరా. 5.271.
శుద్ధవిరాటివృత్తము...ఉచ్చె నవ్విభుం డల్లం గౌఁగిట నా నృపాలకున్. శ్రీ. 1.125.
కం. ... మ్రొక్కి య,తని కౌఁగిలి వడసె సమ్మదము దళుకొత్తన్. విరా. 5.340.
2. ఆలింగనము, ఆశ్లేషము.
కం. పదపడి నయమున మెయి మెయి గదియించి లతాంగి చిక్కఁ గౌఁగిటఁ జేర్పం. అను. 2.14.
సీ. పచమములపంబునఁ గుదియించి క్రమమున, నిఱిసిన కౌఁగిట నింపొనర్తు. విరా. 2.310.

**కౌఁగిలించు** దే. స.క్రి. (√ కౌఁగిలి)
కవుఁగిలించు.
1. ఆలింగనము చేయు, ఱొమ్మునఁ జేర్చు.
సీ. ... కదిసిన యట్లైనఁ గౌఁగిలింప గడంగి యారసి బొంకైనఁ గలఁత నొందు. విరా. 2.301.
చం. ....చిక్కఁగఁ గౌఁగిలించె వా,రి నయన వారిచేఁ దడిచి ప్రీతిగ దీవన లిచ్చె భూవరా. ఆశ్ర. 2.35.
సీ. ... సైనిక నికర వక్షస్స్థల పరిలిప్త కాశ్మీర దీప్తులఁ గౌగిలించి.
గీ. బాల్య రమణీయుఁడగు చిత్రభానుఁడొప్పె. శల్య. 1.116.

**కౌఁగిలించుకొను** (కౌఁగిలించు + కొను. స్వార్థమున.) కౌఁగిలించు, ఆలింగనము సేయు, ఱొమ్మున జేర్చుకొను.
వ. . . కొడుకులఁ గౌఁగిలించుకొని. ఆది. 6.144.
వ. ... కర్ణుని గౌఁగిలించుకొని నాతో బద్ధసఖ్యుండవయి. ఆది. 6.35.

**కౌఁదీఁగ** | **కౌఁదీఁగె** } దే. వి.
తీఁగెవలె సన్ననైన నడుము.
సీ. ... పాలిండ్లు దనువెడ ప్రాలింపఁ జెన్నొందు నసఁదు గౌఁదీఁగె యల్లాడు చుండ. విరా. 4. 26.
సీ. . . అన్నువ కౌఁదీఁగ యందంబు మదినిల్పు జఘన చక్రంబుపైఁ జలుపు దృష్టి. ఆది. 3.38.

**కౌశేయకము** సం. వి. అ. పుం.

కుక్షికి దగ్గరగా తోలుతిత్తిలో ఉంచు కొనఁబడినది.
ఖడ్గము, కత్తి.
సీ. ... కౌక్షేయక, క్షురికాది శస్త్రంబు లురగకులము. ద్రోణ. 2.128.
కుక్షౌ చర్మనిర్మిత కోశే భవః కౌక్షేయకః.
చర్మనిర్మితమై కుక్షిప్రాయమైన యొరలో నుండునది. అమ.

**కౌక్షేయము** సం. వి. అ. పుం.
కౌక్షేయకము.
ఖడ్గము, కత్తి.
స్రగ్ధర. కౌక్షేయ హేలాభ్యసన లసిత బాహార్గళా భీషణుండై. సౌ ప్తి. 2.5.

**కౌటిల్యము** సం. వి. అ. న.
కుటిలత్వము, కపటము.
తే. ... [illegible] సాధ్య వస్తు,సంచ యనములుడిగి యతి సంచరించు. అశ్వ. 2.174.

**కౌణపుఁడు** సం. వి. అ. పుం.
వాసుకికుల సంభవుఁడు. సర్పజాతి వాఁడు. ఇతఁడు జనమేజయుని సర్ప యాగమున హోమకుండమునఁ బడెను. ఆది. 2.212.

**కౌతుకము** సం. వి. అ. పుం.
కోరిక, ఇచ్ఛ.
కం. అని రచనా కౌతుకమున,మనమ లరఁగ. విరా. 1.8.
2. సంతోషము.
కం. జలనిధి హిమవద్భూధర,కలిత జనన దేశకౌతుక వ్యక్తావ్యక్త లలిత సౌందర్య స్ఫుర,దలఘు తను శ్రీ సనాథ హరిహరనాథా. విరా. 1.40.

**కౌతుకి** సం. విశ. (న్. నీ. న్).
కౌతుకము గలవాఁడు.
తే. సమర కౌతుకియైన యజాత శత్రుఁడు. భీష్మ. 1.152, అను. 5.284?

**కౌతూహలము**
కం. అతనితో నాక్కొకమరి, కౌతూ హల వృత్తికిం దగం దొడఁగి మృదు, ద్యూతంబునఁ గ్రీడింతుం, జేతోముద మొదవ నక్షశిల్ప ప్రౌఢిన్. విరా. 1.71; శాంతి. 2.180.

**కౌతూహలి** సం. విశ.
కౌతూహలము గలవాఁడు.
కం. చనుదెంచి మల్లవర్గము,గని మై వెలుగంగ నిలిచెఁ గౌతూహలియై. విరా. 2.11.

**కౌత్సుఁడు** సం. వి. అ. పుం. ఒక మహర్షి. జనమేజయుని సర్పయాగము నందు ఉద్గాతగా నున్న వాఁడు. ఆది. 2.210.

**కౌను** దే. వి.
నడుము, మధ్యము.
సీ. ... పాలిండ్లు దనువెడ ప్రాలింపఁ జెన్నొందు ననదుఁగౌఁదీఁగె యల్లాడు చుండ. విరా. 4.26.
సీ. ... అన్నువ కౌఁదీఁగ యుంచంబు మదినిల్పు జఘన చక్రంబుపైఁ జలుపు దృష్టి. ఆది. 3 38.

**కౌపీనము** సం. వి. అ. న.
గోఁచి.
మ. [illegible] జన్నిదంబు శిఖ యుం గౌపీనమున్ ధాతు వస్త్రము దండంబును గుండియుం గుశపవి

త్రంబున్ గడున్ వృద్ధభావము సంధిల్లఁ ద్రిదండి వేషధరుఁడై వచ్చెన్. అర. 6.336.

**కౌబేర తీర్థము** సం. వి. అ. న.
ఒకానొక పుణ్యస్థలము. ఇచ్చట కుబేరుఁడు దపంబు సేసి ధనాధిపత్యంబు మొదలైన వరంబులు వడసెను. శల్య. 2.195.

**కౌబేరము** సం. విశ. (అ. ఈ. అ.)
కుబేర సంబంధమైనది.
సీ. ... కౌబేర దిగ్విజయార్థముగ్ర ప్రతాపాగ్ని వెలుఁగఁ జని (కౌబేర దిక్కు = ఉత్తరపు దిక్కు) సభా. 1.228.
కం. ... కౌబేరాస్త్ర మర్థినిచ్చెఁ గుబేరుఁడు విజయునకు. అర. 1.340
(కౌబేరాస్త్రము = కుబేరుఁడు అధిదేవతగాఁ గల బాణము.)

**కౌమారము** సం. వి. అ. న.
అయిదేండ్ల వఱకునుండు వయస్సు అని కొందఱు, మూఁడవ సంవత్సరము మొదలు ఎనిమిదవ సంవత్సరము వఱకుండు వయస్సు అని కొందఱు, పదునాఱు సంవత్సరముల వఱకుండు వయస్సు అని కొందఱు, ముప్పది సంవత్సరముల వఱకుండు వయస్సు అని కొందఱు సూ.ఆ.ని.
వ. ... అట్లని నయ్యీశ్వరుపతుల యందును త్రిలోకసంగమంబునను నాకుఁ గౌమారంబును [illegible] సిద్ధియుఁ గామభోగేచ్ఛయు సౌభాగ్యంబునుం బ్రసాదింపవలయు. ఆది. 7.263.
(ఇచ్చట పదునాఱు సంవత్సరముల వయస్సు [illegible].)

**కౌమారి** సం. వి. ఈ. స్త్రీ.
సప్త మాతృకలలో ఒకతె.
సీ....కౌమారిసుతుఁడు శ్రీ సర్వుఁడు. . విష్ణువు దండమై యావహిల్లు. శాంతి. 3.110.

**కౌమారిసుతుఁడు** సం. వి. అ. పుం.
విష్ణువు. (చూ. కౌమారి.)

**కౌముది** సం. వి ఈ. స్త్రీ.
[illegible] జేయునది, వెన్నెల.
సీ. .. కౌముదిఁ దన నీడఁ దూటు సూచిన నొక్క యేట మరణమొలయునండ్రు. అను. 3 304.

**కౌమోదకి** సం. వి. ఈ. స్త్రీ.
విష్ణుని గద. దీనిని అగ్నిదేవుఁడు విష్ణువునకిచ్చెను. ఆది. 8.254.

**కౌరవుఁడు** సం. వి. అ. పుం.
కురువంశమునఁ బుట్టినవాఁడు.
తే. కౌరవాన్వయజాతులై గారవమునఁ బెరిగినట్టి మీరొండొక నరుని గొలిచి మసలి వర్తిల్లి మానావమానములకు, నోర్చి యడకువతోడన యునికి యరిది. విరా. 1.118.

**కౌరవ్యుఁడు** సం. వి. అ. పుం.
కురువంశము వాఁడు.
వ. ... మందాకినీ నందనుండు పయింగవియు పాండవ సైనికులును నతని కష్టపడు [illegible] జూచునెడ సురలకనిమిషత్వంబు సార్థకం బయ్యె. భీష్మ. 3.337.

మ. ...మన యర్జున ద్వీపము క్రోధా
వేశ దుర్దాంత దర్పవిలాసోద్భట
భంగి నేపదరి కౌరవ్యాంబుజశ్రేణిఁ
జిక్కువడం జేయదె యొక్క ప్రేల్మి
డెన....విరా. 1.56.
(ఇక్కడ కౌరవ్య శబ్దము ధార్తరాష్ట్ర
లకు మాత్రమే చెందును. కౌరవ
కౌరవ్య శబ్దములు లెంపును జాతి
వాచకములై లఱచు ధార్తరాష్ట్రుల
యందే వర్తించుచున్నవి).
2. కద్రువ కొడుకు, సర్పజాతివాఁడు.
ఆది. 2.4.
3. నాగరాజు. ఐరావత కులసంభ
వుఁడు. ఉలూచితండ్రి (చూ. ఐరా
వతుఁడు.) ఆది. 8.130.

**కౌశము** సం. విణ. (అ. ఆ. అ.)
కుశ సంబంధమైనది.
వ. కౌశ బృసీ సమాసీనుండును జప
పరుండునునైన యా సంయమివరు
నాలోకించి. అను. 2.323.

**కౌశలము** సం. వి. అ. న.
నేర్పరితనము.
వ. ఏమిరువురము నొండొరులకు
బాహుబల విలాసంబును విక్రమ క్రీడా
కౌశలంబును ప్రకటించు యుచితంబు
గాదె. విరా. 4.204.
చం. ... భీముకంటె గదయందలి
కౌశలమెక్కుడి మహీశ్వరునకు భీము
మేన [illegible] ఎక్కుడి. శల్య.
2.116; 269.

**కౌశిక** సం. వి. ఆ. స్త్రీ.
కుమార మాతృకలలో నొకతె. అర.
5.245.

**కౌశిక చిత్రసేనులు** కౌశికుఁడు + చిత్ర
సేనుఁడు.
హంస డిభకులు – హంసుఁడు (కౌశి
కుఁడు), డిభకుఁడు (చిత్రసేనుఁడు).
హంసడిభకులు కౌశికచిత్రసేనులను
పేరులతో మహా సేనాన్వితులై జరా
సంధునకు వామ దక్షిణ భుజంబులుం
బోలె సర్వసాధన సమర్థులయి వర్తిల్లు
దురు. సభా. 1.112.

**కౌశికము** సం. వి. అ. పుం.
గ్రుడ్లగూబ.
వ. ... నిద్రావశంబులైన యవ్వాయ
సంబుల వివిధంబులగు వధంబుల
గీటడంచి యా కౌశికంబు శత్రువులం
బొద్దివి సమయించిన మేటి మగని
మాడ్కి మోదంబు నొందినం గని
యశ్వత్థామ. సౌప్తి. 1.19.

**కౌశికహ్రదము** సం. వి. అ. పుం.
ఒకానొక తీర్థస్థలము. ఇందు స్నానము
చేసినవారికి అశ్వమేధము చేసిన
ఫలము గలుగును. అర. 2.275.

**కౌశికి** సం. వి. ఈ. స్త్రీ.
ఒక నది.
తే నందకౌశికి యనియెడు నదులఁ
బెక్కు వ్రతము లొనరించి. ద్రోణ.
2.172.
మృత్యుదేవత యీ నదిచెంతను
వాయువాహారంబుగా నతి దుష్కర
వ్రతంబులచేత వర్షము లాచరించెను.
శాంతి. 5.207.

**కౌశికివాలము** సం. వి. అ. న.
ఒకానొక తీర్థస్థలము.
ఇచ్చట మౌనవ్రతముతో అనాహార

దీక్ష వహించి ఒకపక్షమేక దిన
ములున్న పరమగతి నొందుదురు.
అను. 2.81.

**కౌశికీ దృషద్వతీ సంగమము** సం.వి.
**అ.** న.
ఒక పుణ్యతీర్థము. ఇచ్చట స్నానము
చేసిన మనుజులు సర్వపాప విముక్తు
లగుదురు. ఆర. 2.263.

**కౌశికుఁడు** సం. వి. అ. పుం.
1. ఇంద్రుఁడు.
ఉ. కాయజుఁ గ్రేణిసేయుననఁ గౌశికు
మీఱు ననంగ విభ్రమ,శ్రీయును
బెంపునుం గలుగజేసి విధాతృఁడు
పేడిఁ జేసెనే. విరా. 1.234.
2. కుశికుని కొడుకు గాధి- విశ్వా
మిత్రుని తండ్రి.
సీ. ... కుశికుఁడింద్రు, మెచ్చించి
జగముల మేటినాఁ దగు పుత్త్రు వేడిన
జనసప్తిష కుద్భవమ్మయి కౌశికుఁ
డిమ్మహి గాధి నామమ్మునఁ బరఁగె.
శాంతి. 2.68.
3. కుశిక వంశమునఁ బుట్టినవాఁడు.
విశ్వామిత్రుఁడు.
చం. అవిమిష కాంతయున్. నవ
లతాంత విభూషణ లీల నల్ల న,ల్లన
వనకేళి లాలస విలాసగతిం జనుదెంచి
ముందటం గనియె మునీశ్వర ప్రవరుఁ
గౌశికు. ఆది. 4.41.
4. ఒక ముని.
ఇతఁడు నిరంతర జపతత్పరుఁడు,
యముఁడు కాలుఁడు మృత్యువు నీతని
బరీక్షించిరి.
శం. నారద దేవల కౌశిక,పారాశర్యాది
మునుల పలుకుల భీష్మోదార వచన
ముల నిను నఘ,దూరా యేనెఱిఁగి
యుండుదును సకలముగన్. అశ్వ.
3.11; ఉద్యో. 4.363.
5. ఒక బ్రాహ్మణుఁడు, నిరంతరజప
తత్పరుఁడు. యముఁడు కాలుఁడు
మృత్యువు నీతని బరీక్షించిరి. ఇక్ష్వాకు
మహారాజునకు నీతనికి సంవాదము
జరిగెను. తుదకు నిక్ష్వాకునితోఁ గూడ
బ్రహ్మపద ప్రాప్తి నొందెను. (చూ.
శాంతి. 4.133 మొ 170 వఱకు.)
6. ఒక బ్రాహ్మణుఁడు.
ఈతఁడొక్క విశిష్ట గ్రామమున కనతి
దూరమువ సరిత్సంగమ పుణ్యక్షేత్ర
మున వసియించి సత్యము పలుకు
వాఁడనని వ్రతము పట్టి సత్యవాది
యనఁ బ్రసిద్ధుఁడయి తపము సేయు
చుండెను. ఒక్కనాఁడు దొంగలు
కొందఱు తఱుముకొని రాఁగా జనులు
పరుగిడి వచ్చి యీ బ్రాహ్మణుని
యాశ్రమము సమీపమునందలి పొదల
యందు దూఱిరి. అంత వెన్నడి వచ్చు
మ్రుచ్చులీ తపోధను కడ కేతెంచి
జనులెందుఁ బోయిరని యడిగిరి.
సత్యవ్రతము పట్టిన యాతఁడు తన
కసత్యంబు వాటిల్లునను శంకతో
జనులు దాఁగియున్న పొదలఁ
జూపెను. ఆ తెక్కలికాండ్రా జనులఁ
జంపి వారియొద్ద గల ధనమును దీసి
కొనిపోయిరి. హింసాకరంబగు
సత్యంబు ధర్మంబు గాదు గావున ఆ
ముని నరకలోక గతుండయ్యెను కర్ణ
3 78.

2. ఒక బ్రాహ్మణుఁడు.
ఈతఁడు తల్లిదండ్రులకొక్కఁడే కొడుకు. వృద్ధులైన తల్లిదండ్రులఁ బరిత్యజించి వారి యనుమతి లేకయే సంతతాధ్యయనము చేయుచుండెను. తనపై రెట్టవేసిన కొక్కెరను దృష్టి మాత్రము చేతనే హతమార్చెను. పతి శుశ్రూష యందుండి యొక పతివ్రత తనకు భిక్షము పెట్ట జాగుచేసినదని యామెపైఁ గోపించి పలికెను. ఆతనికా సతీతిలకము క్రోధము వలని చెఱుపును వివరించి యాతనిచే మఱియుటకుఁ గొక్కెరను గానని హెచ్చరించెను. "మిథిలానగరంబునకుఁ బొమ్ము. అందు జితేంద్రియుండును. సత్యవాదియు మాతాపితృ భక్తుండును నయిన ధర్మవ్యాధుఁడు అను కిరాతుఁడు గలఁడు. అతఁడు నీకఖిల ధర్మంబుల నెఱిఁగించు" నని పల్కెను. అంతట తెలివిఁ దెచ్చుకొని కౌశికుఁడు ధర్మవ్యాధుని చేఁ ధర్మోపదేశము పొందెను. ఆర. 5.7. మొ. 145 వ.

**క్రాశేయము** సం. వి. అ. న.
పట్టుబట్ట.
సీ. ... పీత కౌశేయ సంవీతయూర్తి-
ఆ. అమ్మురారిఁ గని. శాంతి. 2.3.

**కౌసలము** సం. వి. అ. పుం.
ఒకానొక దేశము ఈ దేశవాసులు పాండవుల పక్షమునఁ బోరిరి. కర్ణ. 2.154.

**కౌసల్య** సం. వి. ఆ. ఈ.
1. పూరుని భార్య.
వ. యయాతికిఁ బుత్రుఁడయిన పూరుండు సకల మహీరాజ్యంబు సేయుచు వంశకర్త యయినవానికిఁ గౌసల్య యనుదానికి జనమేజయుండు పుట్టి రాజై యశ్వమేధ త్రయంబుఁ జేసి ప్రఖ్యాతినొందె. ఆది. 4.2.
2. అంబిక, అంబాలిక.
వ. ఇట్లు పాండురాజు దిగ్విజయంబు సేసి తదుపార్జితంబులైన యపరిమిత ధనంబులఁ దెచ్చి ధృతరాష్ట్రు నను మతంబున భీష్మునకు సత్యవతికిం దమ తల్లులైన కౌసల్యలకు విదురునకు సుహృజ్జనులకు బ్రాహ్మణులకు నిచ్చె. ఆది. 5.41.
3. దశరథుని పెద్దభార్య-శ్రీరాముని తల్లి.
వ. అందుఁ గౌసల్యకు రాముండును గైకేయికి భరతుండును సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులును జనియించిరి. ఆర. 6.269.
ఈమె పూర్వజన్మమున స్వాయంభువు మనువు భార్య, సుశీల. మందరము.

**కౌసల్యుఁడు** సం. వి. అ. పుం.
కోసలదేశపు రాజు - వసుమనుఁడు. ఈతఁడు వామదేవునిచే ధర్మప్రకారమును దెలిసికొనెను. శాం. 2.407.

**కౌసుమము** సం. వి. అ. న.
మకరందము, పూఁదేనె.
వ. కౌసుమశాస్త్రపాత్రంబులను ... ఇచ్చిరి. సభా. 2.113.

**కౌస్తుభమ్** చూ. కిమ్.

**కౌస్తుభము** సం. వి. అ. పుం.
విష్ణుమూర్తి వక్షస్థలమునందలి మణి.

వ. కిమస్థిమాలాం కిము కౌస్తుభం వా. విరా. 1.11.

## క్ర

**క్రంచఱ** క్రచ్చఱ. క్రి. విణ. క్రు. (క్రంచు + అఱన్.)
ఎదలెగకుండ.
**సీ.** క్రంచఱ నీరిలో ముంచుచు నెత్తుచుఁ గారించి తీరంబు సేరఁ బెట్టు. ఆది. 5.166.

**క్రంత**[1] దే. వి.
పెండ్లికొడుకువారు పెండ్లికూతునకుఁ దీసికొనిపోవు ప్రధాన ద్రవ్యము.
వ. ... అభిమన్యునకు శృంగారంబు సేయించి ... మణిగణంబులు నంబర నికరంబులుఁ బుష్పపుంజంబులు ఫల ప్రచయంబులు లోనుగాఁగల యోగ్య వస్తువుల విస్తరిల్లిన క్రంత నడవ.

**క్రంత**[2] వై. వి. (సంగర్తః.)
1. సంద, త్రోవ.
వ. ... క్రంతల నెఱకటంపు చోట్ల మానవకోట్ల పిడుగు తిట్టెలగుచుండ. సౌప్తి. 1.197.
2. రంధ్రము, బెజ్జము, చిల్లి.
చం. విశ్చుటపుఁ జావు సంప మది వేడుక పుట్టినఁ గట్టి పట్టి మస్తక మును దీర్ఘ భుజాశాఖలఁ బాపయుగంబు మేనిలోనికిఁ జొర నుగ్గుగాఁ దుటుమి సించిన గ్రంతల ఁత్తియైన కీచకు ధరణీస్థలిం జదిపి చప్పగ ముద్దగఁ జేసెఁదుష్టుడై. విరా. 2 353.

**క్రంతల తిత్తి** వి.
చిల్లుల తోలుసంచి - (చూ. వుంబే.)

**క్రందారు** దే. అ. క్రి.
సమ్మర్దమగు.
మహాస్రగ్ధర .. నలిం గ్రందారఁ బైపై నురవడిఁ గవియున్ హుంకృతా భీల భంగిన్, సౌప్తి. 1.201.

**క్రందు** అ. క్రి.
1. ధ్వని గలుగు, మ్రోత పుట్టు.
వ. .. కృతవర్మ కృప ద్రౌణి దుర్యోధనులును శకునియుఁ దత్సోద రులు గొందఱును గ్రందం దఱిమి దుర్వార విశిఖ వర్షంబుల వారలం గప్పినం గని. కర్ణ. 3 235.
2. విలపించు.
తే. ... కృతఘ్ను నుగ్ర కంటక సముదయము మీఁదఁ గ్రంద నది మియు దుఃఖములఁ బెట్టు,తెలుఁగు లెన్ని యన్నింటను బఱతురధిప. అను. 4 265.
వి.
2 పెద్ద మ్రోఁత.
సీ. సిరిఁ బాసియుమ నొక్క చింత యును లేక వీచుల క్రందడంచిన జలధివోలె... శాంతి. 4.412.
కం. ... మ్రోఁలం దిరిగెడు క్రవ్యా దుల,క్రందున నీ వీనులిపుడు కట కటఁ బడవే. ద్రోణ. 2.335; శల్య. 1.152.
3. సందడి, సమ్మర్దము.
చం. అదకువ లేమి పల్కి యురి యాడుట నొండొరుఁ గూడ కుందు టన్, బుడిబుడి మాటలుండుటను బోవుచు వచ్చుచుఁ గ్రందు గ్రమ్మఱం బడుటను దెల్లమైన మును పన్నుగ

దాఁ బరికించి యున్కి నప్పుడు హరి బుట్టు సంకుంము పుట్టుట సాత్యకి నిశ్చయించుచున్. ఉద్యో. 3.393., సౌప్తి. 1.197.

సీ. ఉత్సవ సందర్శనోత్సుకులై పోయి కడుఁ బెద్ద ప్రొద్దయ్యెఁ గొడుకు లేల,మసలిరో కౌరవుల్ విసువక వైరింబు గావించు పాపస్వభావు లెటఁ గి,క్రందునఁ జంపిరొ. ఆది. 7.209.

4. సంకులము, గొడవ.

కం. పొందైన లెస్స విరసపుఁ గ్రంద య్యెడు చందమైన రాజులనెల్లన్, ముందఱ రావించి క్రమం,బొందఁగ మముఁ బిలువఁబంపుడయ్యనపిచపన్. ఉద్యో. 1.45.

వ. అట్టి క్రందున జయద్రథుండు ద్రౌపదిని దిగవిడిచి రథంబు దోలు కొని పఱచె. అర. 6.237.

శ్లో॥ తస్మిన్ సంకులే సైన్యే ద్రౌపదీ మవతార్యతామ్ సం. భార. 276.33 (వావిళ్ళ).

వ. ... తమ పాసిన కందువలు రోసి యెత్తిన మెడలును బచరించిన చూడ్కులు వేడ్కలం గ్రందైన దెందంబులుం గలిగి మెలంగుచు నొండొంటి బిట్టు గాంచి యొదవు సమ్మోదంబునం బొదలు మేనులు బెర యించి పరమానందంబునం జొక్కుచు జక్కవలు గలసి పొలసి నలరేఁగ దెలంగుచు. విరా. 2.240.

6. ఉపద్రవము.

తే. ఒరు... బగతుం బరవస మున, నిత్తెఱంగున గలుగు క్రందెల్ల నోర్చి, నిల్చి గెల్చిన సత్కీర్తి నెగ డుఁగాక. విరా. 4.62.

7. అతిశయము, ఆధిక్యము.

కం. .... ప్రస్పందిత పాతక రవ ముల,క్రందున ధర్మజుఁడు మేలు కనియె నరేంద్రా. ద్రోణ. 3 6,

కం. తలఁపులు గ్రందుగఁ బొడ ముట, గలగనుటేమఱుట భ్రమలు గదురుట జాడ్యం,బలసత యను నీ భావం,బులు దామసకోటి యంద్రు బుధులు నరేంద్రా. శాంతి. 4.352.

8. ఒత్తిడి, త్రొక్కుడు.

కం. క్రందున మేను సిదియునను, కొందఱు ప్రాణగొడ్డమగుటఁ ద,ప్పం దొలఁగఁ బాఱెదనుముని. బృందారక యనదె ప్రాణభీతి దలం పన్. అను. 4 320.

9. భయము.

తే. నీవు నామీఁద వేడుక నెఱయు నిష్ఠ,తోడఁ దలఁచుట మామక స్థూల రూప,దర్శివై యుండుదని నన్ను ...,నారవించిన ననలంబు క్రందువాసె. అను. 1.368; చూ. 365.

10. గుంపు, మొత్తము.

మ. అదె నక్తంచరు ... మహోగ్రాకారులై క్రందుగా మెదలం జొచ్చిరి. అర. 7.254.

చం. ఇదె యొక పిన్నవాఁడదరి యెక్కుడు మూఁకలఁ గ్రందు దోలె డుం,గదుపుల వెల్చు గోపకుని కైవడి. ద్రోణ. 2.11.

11. ఒక్కుమ్మడి.

సీ. విందానువిందులు గ్రందుగ వెసఁ గుంతిభోజుని నాఁటి పుత్త్రుఁదాఁకి. భీష్మ. 1.266.

ఉ. ఈసునఁ దాను దమ్ములు నరేంద్రుఁడు గ్రందుగ సౌమదత్తికిన్, బాసటయై కడంగె. భీష్మ 2.231.

వ. ... అప్పటి యాచార్య ప్రభృతి యోధులును నీ కొడుకులలోనఁ గొంద ఱును గ్రందుగం దఱిమి యనేకాస్త్ర శస్త్ర పరంపరలం బొదివిన. ద్రోణ. 2.32.

12. భేదము, అన్యోన్య ద్వేషము. పౌరవు.

కం. అందులకు ... నృప,నందను లెల్లను ముదంబునం బోషింపఁ బేర్కొ౦ం, దమలోఁ గలహంబును, గ్రందును లేకున్న వారు గడు నెయ్యమునన్. ఆర. 2 32.

ఆ. సూతపుత్త్ర యిట్టిఁడు నాతలఁ బెద్ద మో,పెత్తి నమ్మియున్న యిట్టి చోటఁ, గ్రందు సేయ నాకుఁ గాదని సైరించి, యున్న బ్రదికెతింక నూర కుండు. ఉద్యో. 4 252.

శ్లో॥ సముద్యతోయం భారో మే సుమ హాన్ సాగరోపమ, మిథో భేదేన కార్యస్తేన జీవసి సూతజ. సం. భార ఉద్యో. 167. 31.

**క్రందుఁగయ్యము-క్రందుకయ్యము** వి.

సంకుల యుద్ధము, దొమ్మి జగడము.

తే. క్రందుఁగయ్యంబు లోన నరాతి భయద,బాహు విక్రమ నీవిట్లు పాద చారి వగుట వలదని కేకయ నరద మెక్క బనిచె భీముని బాంచాలపతి సుతుండు. భీష్మ. 2.380.

వ. ఇత్తెఱంగున నపరాహ్ణంబున దొరల మొత్తంబు లొక్కదెసకుం దార్కొనిన నుభయ బలంబులు నుర వడించి కలయన్ బెరసినం గ్రందు కయ్యంబయ్యె కర్ణ. 1.186.

**క్రందుకొను** అ.క్రి. (క్రందు+కొను)

1. కవియు, తలపడు.

వ. ... తక్కిన బలంబులు నంతకు మున్ను కౌంతేయు దెస మరలి చూచు చుం బాఱుచునికిం జేసి యేలినవాఁడ ఱుముటయును దొరలు తెగి తిరుగుట యుంగని తెంపుసేసి కూడికొని రభ సంబునం జుట్టుముట్టి యతనిపైఁ గ్రందుకొన నడరె. విరా. 5.207.

2. తఱచగు. నెలకొను, ఆవరించు కొను.

తే. క్రందుకొను సర్వధర్మ వికల్ప ములను, వెడల విడిచి దృఢంబుగ నేనొకండ, శరణముగ నాశ్రయిం పుము సకల దురితములకుఁ దొలఁ గింతు నిన్నుఁ బ్రమోదమంద. భీష్మ. 1.224.

3. గగ్గోలుపడు, కలవరపడు.

చం. కనుఁగొని సైన్యముల్ విఱిగి క్రందుకొనన్ వెసఁ బాఱ నాపగా,తన యుఁడు సేననాఁగి. భీష్మ. 3.135.

తే. క్రందుకొని యిట్లు మాతంగ ఘటలు విఱుగ. భీష్మ. 3.221.

కం. . సొచ్చెద భేరీరవ బృంహిత హేషా ఖై,రవ కౌరవసేనఁ గలఁగి క్రందుకొనంగన్. ద్రోణ. 3.301.

4. ఆకీర్ణమగు, క్రిక్కిరియు
వ. పంచ శిరంబులును నగనిభంబులు నగు నాగంబులనేకంబు లవ్వనంబు నం గ్రందుకొనం దిరుగుచుండె. శ్రీ. 1.47.
శ్లో॥ పంచశీర్షధరై ర్నాగై శ్శైలైరివ సమున్నతైః నభస్ప్రశై ర్మహాఘోరై పరిక్షిప్తమ్ మహావనమ్. సం. భార. శ్రీ. 5.9.
5. ఉవ్వెత్తుగఁగొను, ఒక మొత్తముగాఁ బట్టు.
కం. ... ఇవురం,బాతె మడువంత వేడుక,కాఱులు జాలరులు సొచ్చి క్రందుకొనంగన్. కం. వెరవున నూఁతల నెత్తెలఁ గరములఁ బట్టి సంతసముం,బొరయుచు గ్రాళ్ళం గ్రువ్వఁగ,గని మూహించి మదిఁ బ్రాప్త దాలక్ష్మముకొ.
కం. ఇందొక త్రాడు గఱచి యే,నొం దంగాఁ గ్రుచ్చినట్లు యుండెద వీరీ క్రందుకొనుట మానంగ న,మందత నది యెడలవిడిచి మడువు దఱిసెదన్. శాంతి. 3.192; 193; 194.
6. కలుగు.
వ. ఇట్లు నిలచిన యవ్వేదవ్యాస మునీశ్వరుం గాంచి జలవిహారంబు సలుపు నయ్యప్సరోజనంబులు సిగ్గు నగ్గలిక గ్రందుకొన నందఱు నంబరంబులు ధరియించిరి. శాంతి. 6.336.
7. గుమికూడు, ఒకటిగా చేరు.
కం. గగనమున సురవిమానము,ల గణితములుగ గ్రందుకొనియె. ఆర. 4.406.

**క్రందుడోలు** స. క్రి.
గుంపుగా కూడఁగల్పి తోలు.
చూ. క్రందు-10వ అర్థము 2వ ఉదా.
**క్రందుపఱుపు** స.క్రి.($\sqrt{\ }$ క్రందుపడు)
ఒక మొత్తముగా త్రోలు.
సీ. రథ దంతి హయ భటరాజి కత న,నతి విషమంబైన యా నేల నవి హత,గతి నరదంబులు గ్రందు పఱపి ఆ. వారు సేసిరాహవము ద్రోణ. 2.71.
**క్రందుపాటు** వి. ($\sqrt{\ }$ క్రందుపడు)
సమ్మర్దము, క్రందు.
తే. ఇవ్విధంబునఁ గ్రందుపాటింత యైన, భీష్మకడఁక నీ సైన్యంబు భీముఁ బలిమిఁ జేసి యా సేనయును నష్ట సిక్కువడక,పోరె నేమని చెప్పదుఁ గౌరవేంద్ర. భీష్మ. 2.103.
**క్రందుసేయు** (క్రందు + చేయు)అ.క్రి.
భేదము పుట్టించు.
చూ. క్రందు 12వ అర్థము 2వ ఉదా.
**క్రంప** దే. వి.
కంప.
సీ...మార్గము గ్రంపనడచి కొయ్యలు ప్రాఁతి,చెఱచుట నరకంబు సేయు నంద్రడు. అను. 2.62; అను. 2.235.
**క్రంపనడుచు** దే. అ. పుం.
ముండ్లకంప త్రొక్కు.
సీ. ... మార్గము గ్రంప నడిచి కొయ్యలు ప్రాతి చెఱచుట నరకంబు సేయునంద్రడు. అను. 2.62.
**క్రంపయగ్ని** దే. వి.
ముండ్లకంప వలనఁ గలుగు మంట; గడ్డిమంట.

కం. అని పలికి భరద్వాజుం,డను
మఱియు హవిస్సు గ్రంపయగ్ని నిడుట
యొ,జ్ఞ నధఃకరించి చదువుట యను
నివి సరియౌ బిసాపహరణంబునన్.
అను. 3 235.

"ఉపాధ్యాయ మధఃకృత్వా ఋచోఽ
ధ్యేతు యజూంషి చ జుహోతు చ స
కక్షాగ్నౌ బిసస్తైన్యం కరోతి యః.
సం.భార. అను. 93. 124. (వావిళ్ళ)
142.63. (నిర్ణయ).

**క్రక్కించు** దే.స.క్రి. (√ క్రక్కు)
క్రక్కునట్లు చేయు, కడుపులోనున్నది
వెలిపుచ్చు, వెడలించు,

ఉ. ... బా,ధించి మనుష్య మాంస
ములు దించును గ్రొవ్వితి వానినెల్ల,
గ్ర,క్కించెద. ఆది. 6.294.

సీ. ... సభలో సుయోధనుఁ, బంచి
యాడించిన పరుసములును గ్రక్కించి
(ప్రతిఫలము అనుభవింప జేసి యని
భావము) (కక్కించి. అని. సం.ము)

కం. ... తనయుం,గ్రక్కించెద
నిపుడ పట్టి కండలు దిందున్
ద్రోణ. 5.74.

(తనయుని చంపినందులకుఁ బ్రతి
ఫలముగా నిన్నును సంహరించెద.
అని భావము.)

ఆ. కుడువనిచ్చు తఱియుఁ గుఱువర
క్రక్కించు,నవసరంబు నెఱిఁగి యరి
నృపాలు,నీవు ధీరవృ త్తి నిడుఁద్రాటఁ
బోనిమ్ము (క్రక్కించు నవసరంబు =
దండించు సమయము అని భావము)
ఆశ్ర. 1.72.

**క్రక్కు** దే. స. క్రి.
కక్కు.
కడుపులోనిది వెలిపుచ్చు, వెడలించు.

కం. ద్విరదము లొఱగెడివియు
నె,త్తురు గ్రక్కుచుఁ గూలెడివి గదు
పులై కలయం,దిరుగుడు వడియెడి
వియు భువి,బొరలెడివియు నయ్యెఁ
బవనపుత్రు మునుమునన్. భీష్మ.
2.213.

మ. గదలన్యోన్య సమాహతిన్ మిడు
గుఱుల్ గ్రక్కంగ సారించుచున్.
ద్రోణ. 1.185.

కం. అలుగుల పడి ఖాండవమునఁ,
గల యాశీవిష మహోరగములెల్ల,
విషాగ్నులు గ్రక్కుచు. ఆది. 8.267.

కం. నలు దొల్లి యాక్రమించిన,కలి
కర్కోటక విషంబు గ్రక్కుచు
నొడలన్ వెలువడి. అర. 2.178.

**క్రచ్చఱ** క్రి. విఱ.ద్రు. క్రంచఱ(క్రచ్చ
+అఱన్. ఇది ..................లోనిది)
1. శీఘ్రముగా.

చం. తఱియగు ............. రిపు నుద
గ్రత సైంచుట నీతి నీవు నా,కఱపిన
యట్ల చేయుము తగం జని యాతనిఁ
గాంచి దన్ను నే,తెఱగుననైనఁ బొం
దఁగ మదిం దలఁపోఁతయ కర్గదేని
క్ర,చ్చఱ మునివర్గ వాహనుఁడవై
..................... దీఁజెదున్. ఉద్యో.
1.176.

2. అమోఘముగా, నిష్ఫలముగాకుండ
ఉ. ఇచ్చెద శక్తి నీకు వినుమేర్పడ
నాజి మదీయ శత్రులం గ్రచ్చఱఁ
జంపిచంపి యది గ్రమ్మఱి చేతికి
వచ్చుచుండు. ఆర. 7.369.

3. ఎల్లప్పుడు, సదంతము.
చం. ఎఱిఁగితి నేను నిన్ను విబుధేంద్రుండ వీవు జగత్త్రయంబు గ్రచ్చఱ భవదీయ రక్షణమునందు వెలుంగుచునుండు. అర. 7.366.
4. అనాలోచితముగా, లెలివి తక్కువగా.
ఉ. క్రచ్చఱ నొక్క రక్కసుఁడ కాఁడు సురాసురులెల్ల నొక్కఁడై, వచ్చిన నీవ చూడఁగ నకార్య బలోన్నతిఁ జేసి వారలన్, వ్రచ్చి వధింతుఁ గాక. ఆది. 6.199.
5. ఇది సందర్భానుసారముగా సవిలాసముగా మున్నగు నర్థముల నిచ్చును.
ఉ. క్రచ్చఱ వేఁటవచ్చి యిట కణ్వమహామునిఁ జూచిపోవఁగా,వచ్చితిమి. ఆది. 4 27.

**క్రచ్చు** దే. వి.
ధాన్యాదుల యందలి పనికిమాలిన పదార్థము (పొల్లు. మొ).
తే. గూనివాఁడును బిచ్చుకకుంటు గుజ్జుఁ, గొలుచులమ్ముచోఁ గ్రచ్చులు గలిపి ... పూర్వభవమున లాభంబుఁ బొందినారు. అను. 5.104.

**క్రచ్చుకొను** దే. అ. క్రి.
చిక్కుకొను.
తే. రాజభావము తొడుసునఁ గ్రచ్చుకొన్న మనసుతో నుండకెన్నదోమరల యింద్రియముల నిర్జించి సత్త్వాదులవులఁ ద్రోచి, యేను శాంతి సుఖంబున కెలయుటనఘ. శాంతి. 5.395.

**క్రతు పురుషుడు** సం. వి. అ. పుం.
యజ్ఞ పురుషుఁడు, విష్ణువు.
వ. ... ఇక్ష్వాలుఁడు యాదవుండైన వసుదేవునకుఁ గంసానుజయైన దేవకి యందు జన్మించినవాఁడితని నీవు క్రతుపురుషుండని పొగడియాడుటకు గతంబేమి యని యడిగిన.అను.1.164

**క్రతుమత్త్వము** సం. వి. అ. న.
యజనము.
కం. అమరులు విమల శ్రద్ధా,సమేతములుగాని తాపసత్వముఁ గ్రతుమత్త్వముఁ గైకొనరు. శాంతి.5.244.

**క్రతువు** సం. వి. ఉ. పుం.
1. యజ్ఞము.
కం. . క్రతు భూషణ మణికి లోక రక్షా మణికిన్. విరా. 1.34.
2. సప్త బ్రహ్మమానసపుత్రులలో నొకఁడు (వారు: 1 .మరీచి 2. అత్రి 3. అంగిరసుఁడు. 4. పులస్త్యుఁడు 5. పులహుఁడు. 6. క్రతువు. 7. దక్షుఁడు. శాంతి. 4.206.
ఈతఁడు తొలి యెదుగురుతోడను వసిష్ఠునితోడను (దక్షునకు మాఱుగా వసిష్ఠుఁడు చెప్పఁబడెను.) అనేక వర్షములు విష్ణుపద్దేశించి తపస్సు చేసి ధర్మశాస్త్ర కరణ ప్రవణుఁ డయ్యెను. శాంతి. 6.359. ఈతఁడు తోడి ఆర్గురతోఁబాటు సాంఖ్యయోగములకుఁ బ్రవర్తకుఁడయ్యెను (ఇచ్చటను దక్షునకు మాఱు వసిష్ఠుఁడు చెప్పఁబడెను) శాంతి. 6.410.

**క్రథనుఁడు** సం. వి. అ. పుం.
1. దేవేంద్రుని భటుఁడు.
కం. తలరఁగ పేఱుగ క్రథన ప్రలిహ

ప్రరుజాశ్వ కృంత పద నఖల,ను
ర,క్షులఁ గలిశ నిశాత నఖా,వలిఁ
బక్షీంద్రుండు వచ్చి వందఱలాడెన్.
ఆది. 2.100.
(ఇట 'క్రథన' అనుచో 'క్ర' వర్ణ
మును దేలఁబలుక వలయును, లేనిచో
గణభంగము. రేణుక్రథన అని. సం.
ము. పాఠము.రేణుకమథన, రేణుకకు
దర, రేణుకకుంత అనునవి పాఠాంత
రములు.)
2. కురు కుమారుఁడు.
గాంధారీ ధృతరాష్ట్రుల 80వ కొడుకు
(చూ. కురుకుమారుఁడు).

**క్రథుఁడు** సం. వి. అ. పుం.
క్రోధ గణాంశ భవుఁడు. ఆది 3.80.
ఈతఁడు దుర్యోధను పక్షమునఁ బోరా
డెను. ద్రోణ. 4.66.

**క్రన్న-క్రన్నన** క్రి. విశ. ద్రు.
1. శీఘ్రముగా
తరల. తరుణి ద్రౌపది యిట్లు పాండవ
ధార్తరాష్ట్రులదైన భీ,కర పరస్పర
కోపవేగము గ్రన్నఁబాచి విపత్తి
సా,గర నిర్ధమగ్నుల నుద్ధరించె....నిజే
శుల. సభా. 2.268.
2. పిమ్మట.
తే. మున్ను దన్నోటువడి మఱి నన్ను
నోటువడియెనో నన్ను మున్నోటువడి
విభుండు, గ్రన్నఁ దన్నోటువడి
యెనో యన్న నాకు, నెఱుఁగఁ
జెప్పుము దీని నీవెఱుఁగుదేని. సభా.
2.209.
3. మరల
ఆ. ఇన్నరేంద్రుచేత మున్ను గృహీ
తమై, యున్న నా కరంబు క్రన్న
నింక,నొరుల కర్హమగునె. ఆది.
3.168.

**క్రన్నన-క్రన్న**
శీఘ్రముగా, చయ్యన.
కం. విను నీవు దడయుటకు మీ,
జననియు జనకుండుఁ గరము సంతాప
భరం,బునఁ బొందుదు రింతకుఁ
గ్ర,న్నన వారికి సంతసంబొనర్పవె
యధిపా. అర. 7.256.

**క్రమము** సం. వి. అ. పుం.
1. వరుస.
చం. ... ఏమి గతి సమ్యగుపాయ
నిగూఢ వృత్తిమై నహితుల కప్రభేద్య
మగు నా పదుమూడఁగు నేఁడు మత్ప్రి
తా,మహులు చరించిరంతయుఁ గ్రమం
బున నాకెఱుగంగఁ జెప్పుమా. విరా.
1.44.
తే. ప్రణవపూర్వకమగు నమఃపదము
పొం,ల,షడ్గుణైశ్వర్య వాచక సర్వ
వసన,నిర్వచన శబ్దములు గ్రమనిష్ఠ
మెయిఁ జ,తుర్థిఁ గూర్పంగ మంత్రం
బు దోఁచు బెరసి. శాంతి. 4.213.
2. మెల్లమెల్ల, తిన్నన (ఒక్క
సారిగాఁ గాకుండ,వెంటనే గాకుండ).
వ. నీవుం గ్రమంబున నొడంబడుట
భావించుకొని వానికి నర్తనశాల సం
కేత ప్రదేశంబుగాఁ జెప్పి యొంటి
మెయిం జనుదేర నియమింపుము.
విరా. 2.235.
3. న్యాయము, ధర్మము, అనుసరింప
వలసిన పద్ధతి.
చం. కనుఁగొని యప్డు గ్రొత్తయగు

కౌతుకవృత్తి మునింగి పల్లటిల్లిన ధృతితోఁ గ్రమంబరయలేని మనంబు చలింప నచ్చటన్, జనులెడయాట గాంచునెఱి సాలక గ్రక్కున నింతిఁ జేరఁగాఁ, జనియె విధాతృ లుబ్ధక వశంబునఁ బోవు మృగంబు చాడ్పునన్. విరా. 2.247.

కం. దానికి ధీరుఁడనై య, మ్మానవతీ ప్రార్థనం గ్రమంబొనరఁగ సం, తానము వడసితి నెదలో, దీనికి నలుగంగఁ దగునె దివ్య మునీంద్రా. ఆది. 3.189.

కం. ఆ పాపాత్ముల నీచ, వ్యాపార క్రమము వారలందఱు మృత్యు ప్రాపితులైన తెఱంగును, నీ పలుకుల నెఱుఁగవలయు నెలఁతుక చెపుమా. విరా. 3.46.

5. పద్ధతి-ప్రకారము, విధము.

ఉ. కంసుఁడు నిట్లు తంత్రిమది గందెడు చంద మొనర్చి ధర్మ వి, ధ్వంసము సేసినం గులమువారలు నాకెఱిగింప నేను దు, ర్మాంసము గోయువైద్యుని క్రమంబున నాతనిఁ ద్రుంచి యన్వయో, త్తంసముఁ జేయనే జనకుఁ దద్విధ మొప్పదె మీరుఁ జేసినన్. ఉద్యో. 3.379.

6. నడక, గతి.

సీ... వక్రయానము వలయక్రమంబు .... ఆ. లోనుగాఁగనెట్టులైనను మీ కోరి, నట్లు పఱచి మేటి యంచయైన దానినిపుడ గెలుతు. కర్ణ. 2.61.

7. జరుగుట, నడచుట.

కం. ఏపుమెప్పుఁ గాలక్రమ, మును దప్పియు రోగములును ముదిమియు లేవు. 2.465.

కం. ఒక విధమగు వేదపాఠము 1-2; 2-3; 3-4-ఇట్లు పదములు చేదువుట (చూ. వేదము).

చం. ద్విజవరులం గుమారుల నతి ప్రియ దర్శనులైనవారి, ఋ, గ్యజుష పదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారిన, గ్గజపుర వల్లభుండు గని. ఆది. 2.195.

**క్రమించు** సం. స. క్రి. క్రమియించు.

చంపు.

సీ. .. ఆ చక్రధరుని, జరయను రాక్షసి వెరవునఁ బట్టి క్రమించుఁ డండని చెప్పి. మౌస. 10.

**క్రముకము** సం. వి. అ. పుం.

పోఁకచెట్టు

కం. కలువడములు మణి తోరణ, ములుఁ గట్టిరి క్రముకకాండ మోచాస్తంభం, బులు నాటిరి. విరా. 5.382.

**క్రమ్మన** దే. అవ్య.

శీఘ్రముగా.

ఉ. ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గ్రమ్మన విడ్చి వెంట్రుకల్, డావలచేతఁ బూని. ఉద్యో. 3.114.

(ఇక్కడ 'క్రమ్మున' అని. సం. ము).

ఉ. తమ్ములు నిన్నుఁ గేసవు రెమ్ముని ద్రౌపది యన్నదమ్ములం గ్రమ్మన గీటడంచెద నొకండన యేనిదె వచ్చి. శల్య. 2.86.

(ఇక్కడ 'క్రమ్మున' సం. ము. పాఠాం.)

**క్రమ్మఱ** దే. అవ్య. క్రమ.

(√ క్రమ్మఱు).
పునరర్థకము. మరల.
ఉ. ... ఎచ్చో వసియించినం బెడపం
జొప్పడుఁ గ్రమ్మఱ వచ్చి కైకొనన్.
విరా. 1.66.
వ. ..వగచినం గృతిపడిన ... గ్రమ్మఱం బొడమునే. కర్ణ. 1.226;
మౌస. 15.

**క్రమ్మఱంబడు** దే. అ. క్రి.
మరల.
చం. అడకువ లేమి పల్కి యురి
యాడుట నొందొరుఁ గూడకుండుటన్
బుడిబుడి మాటలాడుటను బోవుచు
వచ్చుచు గ్రందు గ్రమ్మఱం, బడుటను
దెల్లమైన మును పన్నుగఁ దాఁ బరి
పంచి .... ఉద్యో. 3.393.

**క్రమ్మఱఁదెంచు** దే.స.క్రి. (క్రమ్మఱన్ + తెంచు).
మరలించు.
చం. ...పార్థుఁడను బుద్ధిఁ గలంగఁగ
బెట్టి గిట్టి సంగరమున నోర్చి యేఁ
బనులఁ గ్రమ్మఱఁదేరకయున్న నన్ను
ఘా,వరుఁడు సుహృజ్జనంబుఁ బరి
వారముఁ జిత్తములందు మెత్తురే.
విరా. 4.11.

**క్రమ్మఱి** దే. అవ్య. (√ క్రమ్మఱు)
పునరర్థకము, క్రమ్మఱ, మరల, తిరిగి.
వ. ఇంక దైవాంబకాని యొందు శర
ణంబు లేదని యప్పుడమ పతివ్రత
తనయుం జోద్యాని క్రమ్మఱి పోవ
నున్న యవసరంబున. ఆది. 4.103.
వ. అఱంచును గృతార్థుండై క్రమ్మఱి
నిజ పురంబునకు వచ్చి తన యుద్ధః
భార్యలకు నప్పండు సమంబుగా విభ
గించి పెట్టిన. సభా. 1.143.
వ. గరుత్మంతుండు క్రమ్మఱి వచ్చి
యమ్మునితో. ఉద్యో. 3.318.

**క్రమ్మఱించు-క్రమ్మఱుచు** దే.స.క్రి.
(√ క్రమ్మఱు).
మరలించు, త్రిప్పు, వెనుకకుఁ ద్రిప్ప
కం. చిత్తము పసిఁ గ్రమ్మఱిం
జడిముడి పడఁగన్. విరా. 4.40.
తే. గతములయిన కార్యంబులు గ్రమ
ఱింపరాదు. మౌస. 138.
ఉ. ... విప్రుఁ దోపు నో,పంచ
శాంతుడయ్యె నరపాలుఁడు శాప
గ్రమ్మఱింపఁగన్. ఆది. 1.100
ఆది. 4.206.
సీ. రోషారుణాక్షుల యిచులును
దూర కాంతియు రవిదీప్తిఁ గ్రమ
ఱింప. విరా. 3.167. (ఇట బౌపచ
ద్యోతకము).

**క్రమ్మఱు** దే. అ. క్రి.
నివర్తిల్లు, మరలు, మరలివచ్చు,
మరలిపోవు.
తే. విని మురాంతకుఁ డేఁడు శాం
తవు కడకు,నరుగఁ జూచిన వాఁడ
యాత్మ నెఱిఁగి, క్రమ్మఱంగ నేర
చెదుగాక యనిన, యన్నదిసూ
తొంటి వాక్యములు దలఁచి. భీష్మ
3.289.
ఆ. తనకుఁ దాన కలఁడు జననం
నప్పుడు, మరణమునను సుగతి న
కమునను, దల్లి దండ్రి దిక్కుగానె
బంధులు శరీరంబు ననుగమిం

క్రమ్మఱుదురు. ఆను. 4 250.
మ. పఱచున్ దవ్వగఁ జేయలఁతి
నిలుచుం బట్టీక యాసాసలం, బిఱు
వోవున్ ... క్రిమ్మఱిచూచుం జెవి
దార్చి నిల్చి ... మాయామృగం
బెమ్ములన్. ఆర. 6 327.
ఉ. అమ్మొస సొచ్చు చొప్పు తెలి
యన్ వినె నంతియకాని యిమ్ములం,
గ్రమ్మఱు భంగి వాఁడు వినఁగానఁడు.
ద్రోణ. 2.235.

**క్రమ్మఱుచు-క్రమ్మఱించు**
మఱలించు, త్రిప్పు.
ఉ. అక్కజమైన చెల్వమున నాత్మకు
వేగయి హొల్చు హొర్తిపై నెక్కొను
చూడ్కిఁ గ్రమ్మఱుప నేరక యూరక
నిల్చె. విరా. 2.23.
ఉ. ... ధర్మనందనుఁడు గ్రమ్మఱి
చెన్. యదువీర కోపముల్ ఆర.
3.170. (ఉపశమిల్ల జేయు అని
భావము).

**క్రమ్మఱుదెంచు** (క్రమ్మఱు + తెంచు)
కవియు, మార్కొను.
ఉ. ఇమ్మెయి సూ[illegible] యేత్తె
ఱకోడిన యోధవీర సంఘమ్ములఁ
బాండవాగ్రజుఁడు గన్గొని పేర్కొని
పేరెలుంగునం, గ్రమ్మఱుదెంచు
కౌరవ నికాయము గర్వమడం
పుమన్న. కర్ణ. 2.198.

**క్రమ్మించు** దే. స. క్రి. క్రమ్మఁజేయు.
(√ క్రమ్ము)
వ్యాపింపఁజేయు, పరఁగించు.
కం. తొమ్మిది తొమ్మిది వాలిక,
యమ్ములు మున్వేసి పటు శరాసారము
పైఁ, గ్రమ్మించిన మనదెసఁ దూర్య
మ్ములునుం గీర్తనములు నార్పులుఁ
జెలఁగెన్. ద్రోణ. 3.207.

**క్రమ్ము** దే. అ. క్రి.
వ్యాపించు, ప్రసవించు, స్రవించు,
కాఱు.
చం. కనుఁగొని కోపవేగమునఁ
గన్నుల నిప్పులు రాల నంగముద్ద
నరఁగ సాంద్ర ఘర్మ సలిలంబులు
గ్రమ్మ ...భయద స్ఫురణా పరిబద్ధ
మూర్తియై విరా. 2.133.
కం. నిలిచి మహాస్త్రం బెఱమంటలు
గ్రమ్మఁగఁ బెలుచ నేయుటయు భీష్మ.
3.117.
మ. గద తీలంగొని తేరు డిగ్గి మెఱుఁ
గుల్ గ్రమ్మంగ సారించి యున్మద
యానంబునఁ గిట్టి ఘోటకములన్
మ్రందించి. కర్ణ. 3.204
తే. రమణి పౌరిఁబౌరిఁ గన్నీరు
క్రమ్మఁ జుట్టు మెలఁగి కాకుల గ్రద్దల
దాలఁగ నడుచుచున్నయది. స్త్రీ.
2.64.

2. కవియు, పైఁబడు, పడు.
కం. పతి పురికొలిపిన నమవస, నతి
శయముగఁ బొంగు జలధియన
గ్రమ్మిన యుద్ధత బలము నిలిపె
నమ్మారుతి సెలియలి కట్ట క్రియ
నిరూఢస్థితియై. భీష్మ. 2.217.
మ. .. అబ్బలములుం బోకేచి
క్రమ్మంగ నెత్తుటఁ దేల్చెం బోరి
మార్చె నాతఁడు డరం ద్రుంచెన్
మథించెం గడున్.
3. ఆమకొను. ప్రాపగు, ఆధారమగు

ఆ. కుడువనిచ్చు తఱియుఁ గురువరి
క్షక్కించు,నవసరంబు నెఱిఁగి
యరినృపాలు,నీవు ధీరవృత్తి నిడుఁ
ద్రాటఁ బోము క్రమ్మ కపిల
యనఁగాఁ గ్రమ్మి చెఱపు. ఆశ్ర.
1.72.

**క్రమ్ముదెంచు** దే. అ.క్రి. (క్రమ్ము + తెంచు - ప్రేష్ఠమున)

క్రమ్ము.

1. వ్యాపించు.

సీ. ... బంధులకగపడ్డఁ బాయు నన్వ
యమను,కలఁకమైఁ జెమటలు గ్రమ్ము
దేర. విరా. 2.70.

2. స్రవించు, కాఱు.

తే. అంతరంగంబు నిండి రెండలువు
లందు, వెడలు సంతోష పూరంబు
విధము దోఁపఁ,గన్నుఁగవ సమ్మ
దాశ్రులు గడలుకొనుచు,గండ పుల
కాంకురములతో గ్రమ్ముదేర. విరా.
5.240.

3. త్రోసికొని వచ్చు.

చం. కనుఁగొని దర్పమంఘముగా
నతఁడిట్లనుఁ బాండవాగ్రజున్ము,నకు
వడిం బెనంగఁగ సనుం బవనాత్మజుఁ
జూచు వేడ్కని,జ్జనతతి యంతకంత
కిటు సందడిగాఁ దనయిచ్చఁ గ్రమ్ము
దెంచునో యుపవేశ నిశ్చలతఁ
జూచిన మేలఖిల ప్రియంబుగన్.
శల్య. 2.231.

4. ఉబుకు.

తే. గాఢ సంస్పర్శ భంగులు గలుగు
నట్టి, హోమ సమయ కృత్యంబుల
నొఁదవి సౌఖ్యరసము పెన్నిట్ట పొరిఁ
బొరిఁ గ్రమ్ముదేర,సమ్మదాంబుధిఁ
దేలిరి సతియుఁ బతియు. విరా.5.402.

5. కలుగు, ఉప్పొంగు.

తే. శోకవేగ సంతప్తుఁడై సొలసి
వ్రాల,సంభ్రమమ్మునఁ బట్టిరి సాత్య
కియును,గవలు భీమసేనుండును గర
తలముల సుమ్మలికము నెమ్మనములఁ
గ్రమ్ముదేర. సౌప్తి. 2.11.

**క్రమ్మున** దే. అవ్య.

చూ. క్రమ్మన.

**క్రయ్య** దే. వి. కయ్య.

చిన్న కాలువ.

ఆ. అధికబలము గెల్చి యవనీపతులు
గొంద,అతి విహీన రిపుల యాక్రమ
మున, మడిసిరకట జలధి వెడలి
సన్నపుఁ గ్రయ్య మునిఁగి రూప
డంగు జనుల మాడ్కి. సౌప్తి.
2.17.

శ్లో. ఇంద్రోపమాన్ పార్థివ పుత్ర
పౌత్రాన్ పశ్యావిశేషేణ హతాన్
ప్రమాదాత్, తీర్త్వా సముద్రం వణి
జస్సమృద్ధాః మగ్నాః నద్యామివ పేల
మానాః. సం. భా. సౌప్తి. 10.23.

**క్రవ్యాదము** సం. వి. అ. పుం.

మాంసమును తిను జంతువు (పులి,
గ్రద్ద. మొ).

వ. అప్పుడర్జునుండు ... రక్తనదీ
ప్రవాహంబు భవదీయ సేనామధ్యం
బునం బఱపి బేతాళ క్రవ్యాదాది
భూతంబుల నోలలార్చె. భీష్మ.
2.166.

**క్రవ్యాదుఁడు** సం. విణ. (అ. ఆ. అ)

మాంసము దినువాఁడు. రాక్షస భూత పిశాచాదులు.

వ. ఇవ్విధంబున వివిధ వికారాననం బులు బహుభంగి కరపాదంబులు గలుగు నపరిమిత క్రవ్యాదులు గలిసి మేదో మాంస మస్తిష్క మజ్జంబు లానుచుం జవియైనవానిఁ బుత్త్ర మిత్త్ర కళత్త్రాదుల కొసంగుచు ... ననేక ప్రకారంబుల విహారంబు సలుపుచు నుల్లసిల్లిరి. సౌప్తి. 1.202.

కం. వందిజనంబులు మాగధ,బృం దంబులు సంస్తుతింపఁ బెంపొందుచు నెమ్మో,లం దిరిగెడు క్రవ్యాదుల క్రం దున నీ పినుఁగుపుడు గటకటఁబడవే. ద్రోణ. 2.335.

## క్రా

**క్రాంతము** సం. విణ. (అ. ఆ. అ.)

ఆక్రమింపబడినది.

ఉ. ... నేక బలసంతతి... సముజ్జ్వల శాత సాయక, క్రాంత పరీత నిర్మథిత కంపిత పాతిత మూర్తిఁ జేసి. భీష్మ. 3.246.

**క్రాంతాత్ముఁడు** సం. వి. న్. పుం.

క్రాంతదేవుఁడు, నారాయణుఁడు.

కం. వామన రూపంబున నుద్దామ బలున్ బలినడంచి త్రైలోక్యాతి, క్రామితఁ బేర్చిన యద్భుత, ధాముం గ్రాంతాత్ముఁ దలఁతు దామోదరునిన్. శాంతి. 2.43.

**క్రాంతి** సం. వి. ఈ. స్త్రీ.

అడుగిడుట. పాదవిక్షేపము.

సీ. ... భూమితోయముల బలము, గంధకుసుంభ క్రాంతి యుపేంద్రప్రసి యందును నర్ధంబు లోభమును .. గరంబు. అ. దగులు. శాంతి.5.602.

2. ఆక్రమించుట, వశము సేసికొనుట

కం. అంతయును దివ్యదృష్టి,క్రాంతి యగు మురాంతకుండు గనుఁగొన నమ్మో క్షాంతటము గలపికొనియె న,నంతుఁడు దన పరమమూర్తి యందు నరేంద్రా. మోస. 1.79.

**క్రాంతుఁడు** సం. వి. అ. పుం.

త్రివిక్రముఁడు, విష్ణువు.

కం. వామన రూప ... నుద్దామ బలున్ బలి నడంచి త్రైలోక్యాతి, క్రామితఁ బేర్చిన యద్భుత,ధాముం గ్రాంతాత్ముఁ దలఁతు దామోదరునిన్. శాంతి. 2.43.

**క్రాఁగిపోవు** దే. అ. క్రి.

నశించు.

తే. ఏను దీవను సైన్యంపు టెఱుక వాడముఁగాత గమనాగమనము గ్రాఁగిపోవ శాంతి. 4.243.

**క్రాఁగు - కాఁగు** దే. అ. క్రి.

నశించు.

తే. ఏన నీవను నైక్యంపు టెఱుక వాడముఁగాత గమనాగమనము గ్రాఁగి పోవ శాంతి. 4.243.

**క్రాఁగు - కాఁగు** దే. అ. క్రి.

1. దగ్ధమగు, కాలు, ఉడికించు,మండు

ఉ. కొటపకోట దర్పమునఁ గానక నిన్నుఁ బరాభవించి దు,ర్వార భవ త్ప్రతాప శిఖిఁ గ్రాఁగె మదిన్ వగపేల దీనికిన్. శాంతి. 1.93.

చం. ... పాండునం,దనులకు ధర్మ

మూర్తులకు ధర్మ మెఱుఁగక యిట్టి లెగ్గు సేసిన ధృతరాష్ట్రజాదము నశేష సుహృత్పుత్ర బంధు దాహ సూచనమయి లక్కయిల్లతి కృశాను శిఖాహతిఁ గ్రాఁగె గ్రక్కునన్. ఆది. 6.162.

తే. నాదు గురు కోపాగ్నిచే నీదు దేవ, గణ విభుత్వ మహోన్నతి గ్రాఁగి పోదె. అను. 2.201.

వ. అప్పథంబునఁ బాందవ్యాగ్రజుఁడు సని చని యారంగ్రాఁగిన నూనియ వోలెఁ బెటలుచున్న జలంబులు గలిగి ...వైతరణి యను పేరఁ బరఁగిన యేఱును... జూచి. స్వర్గ. 18.

సీ. ... నా వివేకమున కానందింపఁ గనిన యంగన యెట్లు నిలువునఁ గ్రాఁగకుండు. విరా. 2.335.

2. పాయు, తొలఁగు, నశించు.

ఆ. కడుఁ బ్రసిద్ధమిదియుఁ గర్కోట కుని దమయంతిఁ బుణ్యమూర్తియైన నలుని, నుతిచరిత్రుఁడైన ఋతుపర్ణుఁ గీర్తింపఁ, గలిభయంబులెల్ల గ్రాఁగు నధిప. అర. 2 231.

తే. క్షత్రవధనైన పాపంబు గ్రాఁగ వలయు గడగి సద్గతియును నాకుఁ బడయవలయు. అర. 2.262.

చం. అనయముఁ బేర్చు కామమున నర్థము ధర్మముఁ గ్రాఁగు. శాంతి. 3. 124.

**క్రాఁచు-కాఁచే** దే. స. క్రి.

($\sqrt{}$ క్రాఁగు.)

1. దహించు, కాల్చు, తపింపఁజేయు.

సీ. పటపటబగు చటచ్చట రవం బెసఁగంగ ప్రూఁపుడుఁ బొదలును గ్రాఁచికొనుచు. గీ. .. పరఁగె, నద్భుతోద్భవంబైన మహానలంబు. ఆశ్ర. 2.151.

కం. ఏనమరేంద్రుఁడ నాదగు,మానము గామశిఖి గ్రాఁచె మానిని దడయం,గా నేల నన్నుఁ దగ సమ్మానింపుము నీకు సిగ్గుమాటింకేలా. అను. 2.198.

చం. ... కౌరవకులముఖ్య యుమ్మలిక గ్రాఁచితె చిత్తము బ్రీతిఁ బొందెనే. ... శాంతి. 1.4.

2. నశింపఁజేయు, పోఁగొట్టు, అడఁచు.

తే. పరశురాముని శాపంబు బాణశక్తి, గ్రాఁప బ్రాహ్మణ శాపంబు రథము సిక్క,వఱప గాండీవధరు చేతి మెఱుఁగుటమ్ము మన్నిగొనియెనె యో కర్ణ మగలరాజ. స్త్రీ. 2.90.

ఉ. ..వావిరిఁ జెప్పఁగావలసె వాలిన దుఃఖము దాల్మిఁ గ్రాఁచినన్. శాంతి. 1.115.

సీ. ... కౌంతేయులపుడు తే. దయ దలిర్పంగ దుస్సలఁ దలఁచి యలుక గ్రాఁచి మందల విడిచిరిగాక. స్త్రీ. 2.95.

ఉ. కావునఁ గామరోషములఁ గ్రాఁచుచు నాశ్రమకోటి గాఁచుచున్. శాంతి. 2.252.

3. చంపు,

గీ. విప్రు కడుపులోనున్న యవ్వీరు ననుజుఁ,బిలిచె రమ్మని వాతాపి ప్రియ ముతోడ, జీవితుండయి వాఁడు వెచ్చెంను విప్రు, కడుపు వ్రచ్చుచు

బువడి క్రాఁచె విప్రు. అర. 2.323.
(అప్పు మొదలగువానిని) తీర్చు.
. ... గృహస్థ, ధర్మ మాశ్రయ
ంఁద్రు లక్కిన మూఁటికిఁ గావున
విపూని దైవ పితృ. తే. కంబులైన
ంణంబులఁ గ్రాఁచు వడుగు,నాఁటి
తవడి ఋషుల ఋణమ్ము దీర్చి,
చ్చి కాన కాషాయపక్వతఁ బ్రబుద్ధిఁ
'ంది మఱి యత్తమాశ్రమ మొందు
ెప్పు. శాంతి. ?.80.
పీడించు.
ం. ... పోం నిశాచరులన్ బడల్ప
న్,ఘన భుజదండ చండహతిఁ
ాఁచిన నుక్కఱి రక్కసుల్ కుబేరు
కెఱిఁగింపఁ జాఱిరి సరోష వృకో
ర భీమకర్మముల్. ఆర. 3.367.

ంఁడు సం. వి. అ. పుం.
రుకుమారుఁడు.
తఁడు గాంధారీ ధృతరాష్ట్ర పుత్రు
లో 80వ కుమారుఁడు, క్రథనుఁడు
వచ్చును. ఈతఁడు భీముచే మర
ంచెను. కర్ణ. 2.216.
ు దే. అ. క్రి.
చలించు, కదలు.
. ... పొలయు మలయానిలంబునం
ాలు మవ్వంపుఁ దీవలఁ గడివోయి
ెఁగిన విరుల వలన మీనకేతన
ణశాలలం బోని లతామండపంబు
ను. విరా. 2.240.
. సంచరించు, తిరుగు.
ం. నేలకు నల్లెడు పొడుపునఁ
ాలుచు మును మెఱయు గురుని రథ
క్రము ల,క్కాలంబున సమర జయ

శ్రీ లోపము దెలియ నంటసిలఁడిమె
నృపా. ద్రోణ. 5.317.
సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగు
లిరుగడ,రాఁ బురవీధులఁ గ్రాలఁ
గలదె. విరా. 5.204.
చం. .. మత్స్య మహీకమణుండు
సారథింఁగనుఁగొని యల్ల గట్టిమొనఁ
గ్రాలుచునున్న త్రిగర్తనాథ కేతన
మున చక్కటిన్ మన రథంబు వెసన్
జననిమ్ము నావుడున్. విరా. 3.179.
వ. మన మూఁకల నడుమం బతం
తుల పిండులోనం గ్రాలెడు విలా
సియుఁ బోలె విలసిల్లుచు. ద్రోణ.
8.166.
4. ఒప్పు, ప్రకాశించు.
ఉ. ... సర్వపయోనిధుల్ నిరాకులా,
కారతఁ గ్రాలెడుం గులనగంబులు
నిశ్చలరూఢిఁ జాలనొప్పారెడు. ఆర.
7.243.
(ధర్మజుఁడు శ్రుతాయువును జాఱఁ
ద్రోలుట).
ఉ. ... తత్తనువు రక్తమయంబుగఁ
జేయ వాఁడు భీ,తుండయి పాఱె
సీబలము దూలఁగ నబ్బలముప్పి క్రాల
గాన్. భీష్మ. 3.40.
సీ.. ?? నెలడీఁగ లీలఁ గ్రాలుచు
వింర,?ంబు దలకొనఁ జేరి నిలిచి.
విరా. 2.64; విరా. 4.177.
కం. .... దొరలు ద,ర్పము పల్లవింప
వెడలిరి, తమ తమ కేతువులు గ్రాల
ధరణీనాథా. భీష్మ. 1.88.
కం. ఆలోనన భోజపతిన్,వాలమ్ముల
బొదవి రెల్లవారలు దానం,దూలకతఁడు

బలు విలుగొని,క్రాలుచు నా భీమ ముఖ్య రథికుల నొంచెన్. ద్రోణ. 4.29.

**క్రాల్గన్ను** దే. వి. ఔ.
చంచల నేత్రము, తరళ నయనము.
సీ. పలుకుల ముద్దును కలికి క్రాల్గన్నుల,తెలిపను వలుద చన్నుల బెడంగు. ఆది. 3.27.

## క్రి

**క్రించు** దే. విశే.
అల్పుఁడు, నీచుఁడు.
తే. పాడి మానిసులంద్రు నిన్నాలు నొకనిఁ, బొదివిరిస్సిరో పెక్కండ్రు ప్రోడలడియు,మగటిమియె క్రించు పనికిట్లు దెగినయప్పుడుల్లములు వార లకు, నెట్టుండ నొక్కొ. స్త్రీ. 2.76

**క్రించుపని** దే. వి.
నీచకార్యము. నీచపుఁబని.
చూ. క్రించు.

**క్రింది** దే. వి. ఔ.
1. అధోభాగము, దిగువ.
కం. .... భూరిశ్రవసుఁ,దనూన బల మొప్ప దానవాంతకు ననుజన్ముని, బట్టి పుడమిపై వైచినఁ, గ్రిందై యోపినంత సేయుచుండెన్. ద్రోణ. 4.264.
చం. ...(ఎక్కడఁ జనుము శిరంబు క్రిందుగ నజస్రము వ్రేలగలాఁడ వీ భవంబున తుదిఁ గ్రూర కాకచయముల్ దొలువన్ నరకాధివాసివై. శాంతి. 3.348.
తే. ఒకటి యడిగెదఁ గృప చిగురొత్త జెప్పు,వలయు మీరు మా యింటికి వచ్చి యొక్క,ప్రక్క క్రిందుగ నిరు వదియొక్క దినము,లనఘ నిద్రించి తది మొదలైన నీదు. అను. 2.329.
సీ. రౌరవంబనఁగ ధరాస్థలిక్రింద. అను. 5.170.
2. పూర్వకాలము.
వ. .. వీరలు తమ తమ పుణ్యాచారంబులం జేసి క్రిందం బదితరంబుల వారిని మీఁదం బది తరంబుల వారిని దమ్ము నుద్ధరింతురు. ఆది. 3.221.

**క్రిందుపడు** దే. అ. క్రి. ($\sqrt{}$ క్రిందు)
అడుగునఁబడు.
వ. క్రిందుపడం దొరఁగిన గాత్ర ఖండంబులును. ద్రోణ. 2.60.

**క్రిక్కిఱియించు** దే.స.క్రి. (క్రిక్కు + ఇఱియు + ఇంచు.)
ఎడము లేకుండఁజేయు, నించించు.
ఉ. తక్కటి వారలుం గని ముదంబలరారఁగఁ గౌఁగిలించుచున్, మ్రొక్కుచు నాదటం దనదు మోముపయిం దని వోని చూడ్కులం, క్రిక్కఱియించుచుం బొదివి గెల్పు నుతింపఁగ రాజపుత్రుఁడ,య్యెక్కుడు మాటకోరు వక యిట్లను సర్వజనంబుతోఁ దగన్. విరా. 5.265.

**క్రిక్కిఱియు** దే అ. క్రి.
దట్టముగా వ్యాపించు, నిండు,ఎడము లేకుండ నిండు.
కం. మతిముల చీకటి యప్పుడు,నతి ముచె భటు లుడుగ కదరి యని సేయంగా,నెఱసి తమ మెల్లయెడఁ

గ్రిక్కిఱిసిన మఱి పాసి నిలిచిరింతను
నంతన్. విరా. 3.195.
కం. మెఱసి యుదయించు గ్రహముల
తఱచు ప్రభలఁ గ్రేణి సేసి దశ
దిశలం గ్రిక్కిఱిసి వెడలె నా విం
డ్లన్, మెఱుఁగులు నృపతనయ దృష్టు
మిఱుమిట్లు గొనన్. విరా. 4.114.,
విరా. 3.215.

**క్రిమి** సం. వి. ఇ. పుం. కృమి.
పురుపు.
తే. .... వారలఁ గుక్కలు గఱచుఁ
గ్రిములు, దొలుచు గ్రద్దలు నొప్పించుఁ
దుండనిహతి. అను. 5.170; అశ్వ.
2.117.

**క్రియ** సం. వి. ఆ. స్త్రీ.
1. చేయుట.
మ. మదిరాశ్వుండు గడంగి యన్నకు
బలోన్మాదంబు రెట్టింప స,ప్రవర
జ్యాలతికా క్రియా సమభిహార క్రీడనం
బప్పుడొ,ప్పిదమై యోగ వియోగ
సంధులు నిరూపింపంగ ధాకుండఁ
గ.ర్దదశోపాంతము వింతసేయ నడ
రెన్. విరా. 3.174.
2. చేష్ట, వ్యాపారము, కార్యము, పని
సీ. .. ధర్మమయ క్రియా తత్ప
రత్వంబును. విరా. 1.67.
కం. పురుషుఁడన వేఱొకండే, పురు
షోత్తముఁడైన యేన పురుషోత్త
మతా,స్ఫురణకుఁ బురుషత్వంబను
మెరమెర గలదదియ కాదె మెయికొను
క్రియకున్. భీష్మ. 1.199.
కం. అలసులు ధనహీనులునై,సొలసి
క్రియలు విడుతురది విసూత్రత
దానం,గలదే సద్గతి వేదం,బులు
విడిచి యఘంబు పరతఁ బోవరె
తంద్రీ. శాంతి. 5.314.
3. ఉదాత్తానుదాత్త స్వరిత స్వర
విధానము.
చం. ద్విజవరులం గ్రుమారుల నతి
ప్రియదర్శనులైన వారి ఋ,గ్యజుష
పదక్రమంబులు క్రియన్ గుణియిం
చుచు వచ్చువారి. ఆది. 2.195.
3. వృత్తము, ప్రవర్తనము.
సీ. సత్య క్షమా దమ శౌచ దయా
తపో,దాన శీలంబు లెందేని కాన,నగు
నట్టివాఁడు బ్రాహ్మణుఁడగు... యగ్గుణ
ములివియు, క్రియ శూద్రునందుఁ గల్గిన
నతండుత్తమ ద్విజుఁడుగా నేర్చు
నేనిజము విడిచి. ఆర. 4.128.
5. విధము.
సీ. ఎలదీఁగఁ గప్పిన లలిత పరా
గంబు క్రియ మేన మేదినీ రేణువొప్ప.
విరా. 2 138.
కం. కరి కరి గిరి గిరి నంభో,ధర
మంభోధరముఁ బెలుచఁ దాఁకిన
క్రియఁ దాఁకిరి. కర్ణ. 3.277.
(ఈ యర్థము తెనుఁగుననే కలదు.)
6. దక్షుని కూఁతురు - ధర్ముఁడను
మనువు భార్య.
వ .. దక్షుఁడపుత్రుండు గావునఁ
బవిత్రీకరణంబు సేసి యందుఁ గీర్తి
లక్ష్మి ధృతి మేధా పుష్టి శ్రద్ధా క్రియా
బుద్ధి లజ్జా మతులను వనితలఁ బదుం
డ్రను ధర్ముండను మనువునకిచ్చె.
ఆది. 3.61.

**క్రియగొను** దే. అ. క్రి.

కలుగు, ఒనగూడు.
కం. ఉడుగక మేమహితము బలి,
చెదు వారము నీవు హితవు క్రియ
గొనఁగాఁ బల్కెదువాఁడవు. ఆది.
8.40.

**క్రియావంతుఁడు** సం.విణ.
(త్. వతీ. త్.)
పనియందు పూనిక గలవాఁడు.
క్రియాసక్తుఁడు.
కం. సంతత గృహమేధి ఫలం,
బంతయుఁ బడయంగ నోపు నసుగుణ
భార్యా,వంతుండగువాఁడు క్రియా
వంతుఁడు దాంతుండు బుత్త్రవం
తుండు నగున్. ఆది. 4.82.

## క్రీ

**క్రీ** దే. విణ.
(వృత్తియందు 'క్రిందు' శబ్దము నందలి 'ందు' వర్ణము లోపించి లుప్త శేషంబునకు దీర్ఘము వచ్చిన రూపము).
క్రిందిది. చూ. క్రీఁదొడ, క్రీనీడ.

**క్రీఁదల** దే.వి. (క్రింద + తల).
తలగడ, తలక్రింద ఎత్తుగాఁ బెట్టుకొను మెత్త, దిండు.
తే. తనకుఁ గ్రీఁదల యని భవత్తన
యులకు నెఱుఁగఁ జెప్పిన వారు
గడంగి మెత్తఁ,దనము గల తల
గడలు దేఁటనుమటియును జూచి చిఱు
నవ్వుతో సవ్యసాచిఁ బలికె. భీష్మ.
3.420.

**క్రీఁదొడ** దే. వి.
క్రిందితొడ, తొడ అడుగుభాగము.
తే. వికృతాతి ఘోర రూప,మశకమని
యెడు నొక కీట మద్దినేంద్ర తనయు
క్రీఁదొడఁ దొలిచె సత్వరముగాఁగ.
శాంతి. 1.21.

**క్రీడ** సం. వి. ఆ. స్త్రీ.
పాచికలు మున్నగువానితో ఆడు ఆట. ఖేలనము
కం. ద్యూతక్రీడకుఁ గొండొక,నెపుం
గపటమున నొవ్వని జనంబులు నా,
చేతి ధనమెల్లఁ గొని పరిభూతి యొన
ర్చిన విరక్తి పుట్టి వెడలితిన్. విరా.
1.196.
2. లీల, విలాసము.
మ. వనితావేషము గల్గియున్నయది
చెల్వంబాడుచందంబు గా,దు నిరూ
పింప మహానుభావతయు నిర్దోషత్వ
మున్ రాజసం,బును శోభిల్లెడు నెవ్వఁ
డేనొక జగత్పూజ్యుండు క్రీడార్థ
మి,ట్లొనరం దాల్చిన రూపు గావ
లయు ... విరా. 1.231; శాంతి.
4 206
3. రతి
తే. క్రీడదెసఁ గౌతుకంబురియాద
రతుల,చవులు గొఱయాప నేరని
జారపొందు, హృదయమునకింపు
సేయమి నెఱుక గలుగు,వారు దీని
సుఖంబుగాఁ గోరరెందు. విరా 2.70.

**క్రీడనము** సం. వి. అ. న క్రీడ.
1. ఆట, ఖేలనము.
చం. తనయుఁడొకండు వాఁడు గుణ
ధాముఁడు క్రీడనవాంఛ సొంప్రప
కా,ననమునకేగి కీడుపడినం దదవం
జనుదెంచి యెందుఁ గా,నన మది
యాశ ద్రిప్పికొనకన్ వెగపందుచు
వచ్చినాఁడ. శాంతి. 3.158.

2. లీల, విలాసము.
మ. మదిరాక్షుండు గదంగి యన్నకు బలోన్మాదంబు రెట్టింప స,ప్రదర జ్యాలతికా క్రియా సమభిహార క్రీడనం బప్పుడా,ప్పిదమై యోగ వియోగ సంధులు నిరూపింపంగ రాకుండ ..నడరెన్. విరా. 3.173.
సీ. ... కీర్తిధనార్జన క్రీడనంబు. విరా. 1.67.

**క్రీడాగృహము** సం. వి. అ. న.
కేళీగృహము.
వ. .. దుర్యోధనుండు నిజ భృత్య జనులు నక్కాలని దరిం గ్రీడా గృహంబులు నిర్మింప నియోగించిన. అర. 5.380.

**క్రీడాఘూతము** సం. వి. అ. పుం.
ఆటవోలెఁ జంపుట-లీలావధ.
శా. ... త్రిగర్తేశుండు చేవీచుడుం గ్రీడాఘూత నిరూఢి నాశ్వికులు వారిం దున్మి తూఁటాడినన్. విరా. 3.132.

**క్రీడాచలము** సం. వి. అ. పుం.
క్రీడకొఱకు ఏర్పఱుపఁబడిన పర్వతము.
సీ. .. చారుమయూర కేకారుత కలితంబు,లగుచు నొప్పారు క్రీడాచలములు. అను. 2.318.

**క్రీడి** వై. వి. (సం కరీటి-ప్రా. కిరీడి)
అర్జునుఁడు.
చం. ... క్రీడి మనంబున మెచ్చునట్టి నే,ర్పును భుజశక్తియుం గలిగి రూఢికి నెక్కిన సూతవృత్తిమై,నని సడిసన్న యేడ్దెల బృహన్నలకుం గలచంబు జానసా. విరా. 4.15.

**క్రీడించు** సం. అ. క్రి.
ఆట్లాడు.
కం....మృదు ద్యూతంబునఁ గ్రీడింతు జేతోముద మొదవ నక్షశిల్ప ప్రౌఢిన్. విరా. 1.71.
2. విహరించు.
సీ. .... కొలకుల కెలఁకులఁ గూడి క్రీడించుచుండెడు నంచతండంబు నడపెడంగు. అను. 1.181.
కం. ఆడుచుఁ బాడుచు గణములు, గూడి చరింపంగ గిరిజకుం బ్రియముగఁ దా,వేడుక నమ్మృడుఁ డెప్పుడుఁ గ్రీడించుచునుండు మునులు గీర్తింపంగన్. అను, 2.4.
3. రమించు.
కం. పలువురు క్రీడింతురు భూ,వల యాధిప యాయ మంచివారును గలరు. అను. 2.218.

**క్రీతము** సం. విశ. (అ. ఆ. అ).
కొనఁబడినది. (చూ. క్రీతుఁడు).

**క్రీతుఁడు** సం. విశ. అ. పుం.
తల్లిదండ్రుల నుండి కొనఁబడిన పుత్రుఁడు (వీఁడు ద్వాదశ పుత్రులలో నొకఁడు. చూ. పుత్రుఁడు). అను. 2.254.

**క్రీనీడ** దే. వి. (క్రింద + నీడ)
క్రిందినీడ.
కం. ఇమ్మెయి నలంగి యొక వృ,క్షమ్మున క్రీనీడ నిలిచి చనుదెంచుట నా,కిమ్మరి దదయ వలసెనని,యమ్ముద్దియ సెప్పెఁ జెమట యవరఁగ మేనన్. అను. 3.258.

## క్రు

**క్రుంకించు** దే. స. క్రి. (√ క్రుంకు)
క్రుంకఁజేయు.
అ స్తమింపఁజేయు.
తే. అసుఁ గ్రుంకింపరాని ప్రొద్దరసి యరసి. విరా. 2.314.

**క్రుంకు** దే. అ. క్రి.
మునుఁగు, స్నానము చేయు.
చం. ఇటు తగునే సుయోధన .... ఏమిటఁ గ్రుంకెతి నీళ్ళను చావు దప్పునే. శల్య. 2.54.
కం. అవనీశ యశ్వమేధము,నవభృథమున నీరఁ గ్రుంకి యన్ముఁడు శుద్ధుం డగుఁ బాపుఁడైనఁ ద,త్క్రతు విశేషము లోకపూజితంబగుచుండెఁ శాంతి. 1.305.
సీ. భార్గవ చ్యవనుండు భాగీరథీ యమునలు గూడునెడ ... తేగి యల మునిష్ఠఁ గ్రుంకి సుస్థిరుఁడయి. అను. 2 258.
2. అ స్తమించు.
కం. మాయరవి యేల క్రుంకదొ,కో యనుఁ గ్రుంకఁబోయెడుఁ జూ యిప్పుడ యను. విరా. 2.312.
సీ. .... మీరలిక్కడ భయంబు, దక్క యేడ్చుచునుండఁ దగనిదె క్రుంకెడుఁ బ్రొద్దు రాక్షసులును భూతములుఁ బి. తే శాచములు వచ్చి తిన నిపుదేచి వచ్చు. శాంతి. 3.366.
3. అడఁగు, దాఁగు.
కం. అటులఁ బునఁ గ్రుంగిన న,ద్భుతముగ దివమునకు నెగసిపోయిన బగతున్,హతుఁజేయక మగుడము. అర. 6.241.
ఆ. నడవు సమరమునకు వెడ జంకఁ బోదింకఁ దప్పఁగ్రుంకలేదు తటికిఁ జోరుము. ఉద్యో. 4.191.
(తప్పఁగ్రుంకు = తప్పించుకొను)

**క్రుంగు** దే. అ. క్రి.
వంగు, క్రిందికొదుగు, పొట్టిదగు.
ఆ. ... వానిమెడ గ్రుంగ బిడికిటఁ బొడిచె నసుర ముడిఁగి పడియెఁ బుడమి. అర. 3.396.
(మల్లయుద్ధ వర్ణనము) సీ. ... బలువిడి వాఁడు పైనడరిన జరగక యవనిఁ గ్రుంగి నిలుచు. ... విరా. 2.15.
2. దిగఁబడు.
కం పలుదెస మంటలు ప్రబ్బఁగ, సలఘు స్ఫురణమున నిగుడు నయ్యస్త్రంబున్,జలజాక్షుఁడు గని పంచాం, గుళ మాత్రము రథము ధరణిఁ గ్రుంగనదుముడున్. కర్ణ 319; 351.
సీ. క్రమ్మ గ్రుంగక ... ఒప్పుచోటు రథములనేల. శాంతి 3 6.

**క్రుచ్చు** దే. స. క్రి.
ఈ పదమును శ. ర. కారుఁడు గ్రహింపలేదు. నాతఁడు సరళాదిగ 'గ్రుచ్చు' అని గ్రహించెను. సూ. ఆ. ని. వారును 'కూర్చు'అను నర్థమొక్కటియే వ్రాసి 'వాక్రుచ్చు' చూడుమని వదలిరి. వారి మతమునను ఇది 'గ్రుచ్చు'గనే కనఁబడుచున్నది. "క్రుచ్చు", "గ్రుచ్చు" – రెండు పదములు గనఁబడుచున్నవి. కాని

(ఊమ్ముఁను ఁమ్ముతోఁ బొడుచు)

**క్రుయ్యు** దే. అ. క్రి. 'కృశ్' అను సంస్కృత శబ్దమునుండి పుట్టిన పని కొందఱు. కాని అది కృతకముగాఁ గన్పించును) కృశించు, తగ్గు, క్షీణించు.

కం. అయ్యంగరాజుతోడం,గయ్యము సేయుచును దుర్ముఖ ప్రాణంబుల్, సయ్యనఁ దొమ్మిది యమ్ములఁ గ్రుయ్యక దయ్యక యతండు గొనియె నరేంద్రా. ద్రోణ. 4.198.

2. వెనుదీయు.

చం. .. అంపఁబకన్ని రూపులై,తనువులు సించుచున్ హయవితానము నొంచుచుఁ గేతుదండ ఖం,డన మొనరించుచుం బెనఁగె దయ్యక క్రుయ్యకతండు గండునన్. కర్ణ. 3.169.

# క్రూ

**క్రూర** సం. వి. ఆ. స్త్రీ.

దక్షుని కూఁతురు; కశ్యపుని భార్య. 'విశ్వా' అని మూలమునఁ గలదు.

**క్రూరత** సం. వి. ఆ. స్త్రీ.

క్రూరత్వము, కనికరము లేనితనము, కఠినత్వము.

ఉ. సూతులు ... ద్రౌపది ... తమ చేఁదవనున్నఁ గాంచి సం,జాత మహోగ్ర కోపులయి చారువిలోచనఁ బట్టి క్రూరతన్. విరా. 3.11.

సీ. ఉపలొక్క్రతతి దొల్లి సమయంబు దమలోనఁ జేసి క్రూరతయు ముచ్చిమియు ఁకఁ, సైపక యిట్టి దుర్జనుల నందఱును గూడి శాసించువారుగాఁ జూచి. శాంతి. 2.257.

**క్రూరత్వము** సం. వి. అ. న.

కనికరము లేనితనము, కఠినత్వము.

కం. వెడపనికి నాలిఁ జంపం, గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం,గడవంబడునొకొ పని యని,కడు వెసఁజనుదెంచె నశ్రుకణములు దొరఁగన్. శాంతి. 5.281.

**క్రూరము** సం. విణ. (అ. ఆ. అ.)

1. కనికరము లేనిది, కఠినము.

ఉ ... ధర్మముం, దక్కుట కోర్వఁజాలుదునె ధర్మజు తమ్ములు క్రూరకర్ములే. భీష్మ. 3 306.

2. ఉగ్రము, భయంకరము.

శా. .... గాండీవ ని,ర్ముక్త శరావలీ దళిత శత్రువ్రాతముల్. విరా. 5 38.

సీ. క్రూర దానవుఁడు భూచారి నిర్జరకాంతఁ, బొదువ రయమ్మునఁ బోవు భంగి. విరా. 2.128.

సీ. ... కృపుని నాలోకించి క్రీడి తద్వక్షఃస్థలంబునఁ గ్రూర భల్లంబు నాట. విరా. 5.150.

కం. క్రూరములగు సూతసుతుని, నారాచములొడలఁ బెక్కు నాటిన. కర్ణ. 3.23.

**క్రూరుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)

కనికరము లేనివాఁడు, కఠినుఁడు.

వ. క్రూరుండగు కొడుకుఁ గనుట కోర్వననుటయు. శాంతి. 2.71, 178.

# క్రే

క్రే (వృత్తియందు 'క్రేవ' శబ్దమునకు తుదివర్ణము లోపింపఁగా మిగిలిన రూపము) ఉదా. క్రేఁగన్ను.

**క్రేంకారము** సం. వి. అ. పుం.
చిఱుగంటల ధ్వని.
వ. ... ఊర్వశి యర్జున సంగమ కాంక్షంజేసి చంద్రికా ధవళ దుకూలంబు గట్టి . . మణిమయ భూషణాలంకృతయై, కటి కలాప కింకిణీ క్రేంకారంబును మదనాజ్ఞా వాద్య ఘోషంబునుం బోలె మ్రోయుచుండ మందగమనంబునఁ బురందర నందను మందిరంబున కరుగుదెంచిన. ఆర. 1.358.

**క్రేఁగన్ను** దే.వి.ఔ. (క్రేవ+కన్ను)
నేత్రాంచలము, కడకన్ను, కటాక్షము
కం. వెనుకదెస వచ్చి కదిసియుఁ,దన రథము దొలంగనిచ్చి తటియఁజడుటి కొల్లని తలఁపు క్రేగంటన మనలం జూచుచుఁ గడచి యట నడచెన్. విరా. 4.258.
వ. ధనంజయుండును దనకు దుర్యోధన సైంధవులగ్గంబై యున్నను గ్రేఁగంటం జూచుచు గాంగేయుపై నడరె. భీష్మ. 3.53.
సీ. ... హరి యా భోజపతిమీఁదఁ గడునెఱ్ఱనైన క్రేఁగంటి చూడ్కి,నిగిడించి సక్రోధమగు మానసంబుతో. మౌస. 45.

**క్రేడించు** దే. స. క్రి. క్రేడించు.
ఉపేక్షించు, అలక్ష్యము చేయు.
తే. భీష్మునకుఁ దోడుపడువారి బెట్టు దాఁక నతఁడు ఫల్గును నేఁబది శిత శరముల,నేసి పేర్చినఁ గౌరవులెల్ల సార్వ,నుఱక యాతఁడు గురుసేనఁ దఱియఁ జొచ్చె. వ. ఇట్లు క్రేడించి గాంగేయు డించి గాండీవి తన యరదంబు రయంబున. భీష్మ. 2 37;38.
అ. క్రి.
తొలఁగు.
కం. ... విప్రుతోడ మెయికొని పో,రిట్లచ్చుపడ నేటికని వి,వ్వచ్చుఁడు క్రేడించి యొండు వలనికి నడచెన్. భీష్మ. 2.307.
కం. ఓడితిమె మేము రణమునఁ గ్రిడికిఁ గ్రేడించి రాక గెలుపే యతఁడె,చ్చో డాఁగిపోయెనాకో మా,తోడి బవరమిట్లు తాను దొలఁగిన దెగునే. ద్రోణ. 1.374.

**క్రేణి చేయు-క్రేణిసేయు** దే. స. క్రి.
1. హేళనము చేయు, పరిహాస మొనరించు.
ఉ. ఆయత బాహులున్ వెడఁదయైన సమున్నత వక్షమున్ సరో,జాయత లోచనంబులుఁ బ్రసన్న ముఖంబు నుదాత్తరేఖయుం,గాయజుఁ గ్రేణి సేయు నన (మించునని భావము). విరా. 1.234.
2. పురడించు, పోలు.
వ. ... ప్రోవులు గొనియున్న ప్రేవుల వలన లావుగల యంచపిండు పేరాఁకలి నటిముటఁ [illegible] గుఱుకులు గట్టిన మృణాళ నాళంబుల నొప్పు కమలాకరోద్దేశంబులఁ గ్రేణి సేయు

ప్రదేశంబులును. విరా. 3.236.
వ. ... గాంగేయుండు .. సందర్శ నీయ గభస్తి వితానుండగు నస్త మయ భానుం గ్రేణి సేయుచు. శాంతి. 2.19.
తే. రూప విభ్రమముల నప్సరో జనంబుఁ గ్రేణి సేయు వారాంగనా శ్రేణి. శాంతి. 6.269.

**క్రేపు** దే. వి.
దూడ, వత్సము.
వ. ... నాచేతం గ్రేపులు పురాజం చుటం జేసి కొండొక కాలంబునన కదుపులం బెనుతు. విరా. 1.286.
కం. అరి మిగులఁగొనుట క్రేఁపులఁ, బొ రిమాలం బిదికినట్ల భూవర. శాంతి. 2.389.

**క్రేవ** దే. వి.
ప్రక్క, పార్శ్వము (వృత్తియం దంత్యవర్ణ లోపము. చూ. క్రే.)
వ. ... కయ్యంబు కలరూపంతయుఁ గనుఁగొనుటకు మింటి క్రేవనున్న వెరవుగాదను పరుసున సవితృండు చక్కని మింటికిం జనుదెంచె. భీష్మ. 3.345.
ఉ. ... కెంపెక్కిన కంటిక్రేవ చెలువెక్కుడు సేయఁగ క్రీడి కృష్ణుతోన్. భీష్మ. 2.30. (కంటి పార్శ్వము, కంటికొన.)

**క్రేళ్ళు** దే. వి. బ.
గంతులు, పర్వులు (చూ. క్రేళ్ళు దోలు, క్రేళ్ళుఱుకు, క్రేళ్ళువాఱు)

**క్రేళ్ళుదోలు** దే. స. క్రి. (క్రేళ్ళు + తోలు)
పరుగులెత్తించు.
వ. అని పలికి సమర ప్రకారంబునం దేరు క్రేళ్ళు దోలి పాంచాలబలంబు పయి నడరె. భీష్మ. 3.368.

**క్రేళ్ళుఱుకు** దే. అ. క్రి. (క్రేళ్ళు + ఉఱుకు)
1. ఎగిరిపడు.
సీ. కేళిమై నొక్కటఁ గ్రేళ్ళుఱికెడు వాలుగు సోగల నేలుదెంచి. విరా. 2.83.
2. ఉఱుకు, దూకు.
కం. ఆలోనం గురుధరణీ,పాలుఁ డదరి వ్రేయుటయును బవన సుతుని మై, సోలె నది గానఁడాపతి కేలివిభ్రమము దోఁపఁ గ్రేళ్ళుఱికె నృపా. శల్య. 2.275.

**క్రేళ్ళువాఱు** దే. అ. క్రి. (క్రేళ్ళు+ పాఱు),
గంతులు వేయు.
తే. మలఁగి గజకంధరము ద్రుంచి తొలఁగ నుఱికి, కెంపు దళుకొత్త వాలుతోఁ గ్రేళ్ళువాఱు,నా వృకోదరుపై గవియంగఁ జేయి,వీచె సేనకుఁ గాళిం గవిభుఁడు గడఁగి. భీష్మ. 2.70.
2. పరుగెత్తు, పాఱు.
ఉ....సూతు డు దెగన్ హయలోటతి గ్రేళ్ళు వాఱఁగాన్. ద్రోణ. 4.125.
శ్లో॥ తస్య సూతే హతే తేఽశ్వా రథ మాదాయ విద్రుతాః. సం. భార. ద్రోణ. 125.70.

# క్రొ

**క్రొ** దే. విణ. (వృత్తియందు 'క్రొత్త' శబ్దముయొక్క లుప్తశేష రూపము. చూ. క్రొత్త)

**క్రౌంచే** వై. వి. (సం. క్రౌంచః; ప్రా. కొంచ).
క్రౌంచపక్షి; సజాతీయ పక్షులతోఁ జేరి ఒక వరుసగట్టి పోవునట్టి కుటిల మైన పక్షి. కొంగజాతిలోఁ జేరినది. ("క్రుంచ గతి కౌటిల్యాల్పీభావయోః- పం_్తరూపముగాఁ బోవునది, లేక కుటిలమై యుండునది. అని. అమ.)

**క్రొక్కారు** దే. వి. (క్రొత్త+కారు) వర్షాకాలము.
సీ. . . పొలపంబు మెఱసి దిక్కులఁ గాంతి పూరించు క్రొక్కారు మెఱుఁగులఁ నుక్కడించి. విరా. 2 83.

**క్రొత్త** (వృత్తియందు మీఁదివర్ణము వికల్పముగా లోపించి 'క్రొ'అనునది మిగులును;దీనికి హల్లుపరమగునపుడు కొన్ని యెడల 'ను'గాగమంబును కొన్నియెడల మీఁది హల్లునకు ద్విత్వ మును వచ్చును. ఉదా. క్రొక్కారు, క్రొత్తావి, క్రొమ్మావి మొ.
దే. విణ.
1. అపూర్వము, నూతనము.
చూ. క్రొత్త తావి.
2. ప్రథమమైనది.
చూ. క్రొత్త కాన్పు.
చం. కనుఁగొని యప్తు గ్రొత్తియగు కౌఁటకవృత్తి మునింగి పల్లవిల్లిన ధృతితోఁ గ్రమంబఱయలేని మనంబు చలింప. విరా. 2.247.
తే. అమ్మకుందుఁడు క్రొత్తయై యడలు దసడు డెందమలరఁపంగఁ జెలియలిమందిరమున,కరిగి పురపురఁ బొక్కెడు నా సుభద్ర గాంచి యుట్లను నెంతయు గారవమున. ద్రోణ.2.821.
వ. . . . అప్పేముడి పలుకులు విని గాంధారికిం గుంతికిం బాంచాలికి సుభద్రకు మఱియునుం గల యంగ నలకుం జిత్తంబుల సెవ్వగఁ గ్రొత్తలయ్యె. ఆశ్ర. 2 89; విరా. 2,221; అశ్వ. 2.216.
3. ప్రథమమైనది, మొట్టమొదటిది.
ఉ. చిత్తము వచ్చి నావలనఁ జిక్కఁగ వెండియు నా లతాంగి య,చ్చొత్తిన యట్లు నాకుఁ దన యుల్లము దెల్లము సేయకున్కి దా,నత్తఱిఁ గ్రొత్త కాన్పగుట నష్టము సొచ్చిన సిగ్గుపెంపు న,న్నుత్తలమందఁ జేయుటకునో తల పోసి యెఱుఁగఁజాల్నైదున్. విరా 2.84.
క్రి. విణ.
సీ. ... గుహలలోన నుండుచు దంప కములకు వంటకములకును తే. భోజన ములకుఁ దఱియైన ప్రొద్దు గడపి, భిక్షఁగొనుఁ బ్రీతి మన్నన పెద్దపెట్టు నట్టియెడఁ దక్కి క్రొత్తగా నరుగు యతి ని,రంతరంబు నాత్మారాముఁడై చరించు. శాంతి. 5. 393.
అపూర్వత, నూతనత్వము.
ఉ. ఆఱు రసంబులం జవుల యందుల క్రొత్తలు పుట్ట నిచ్చుఁ దా వేఱొక భంగిఁ బాకము విన్ననువొప్పఁగఁ

జేసి చేసి న,స్మిఱఁగ బానిసీని నొక
నిన్ బురిఁ గాననియట్లుగాఁగ మేన్,
గాజియ వెట్టెమైన నాడికంబున వం
డుదు నెల్ల గూరలున్. విరా 1.77.

**క్రొత్త కాన్పు** దే. వి.
మొట్టమొదటి సారిగాఁ జూచుట.
ప్రథమ సందర్శనము.
(చూ. క్రొత్త. రెండవ అర్థము.)

**క్రొత్తడి** దే. వి.
మగనాలు, సాధ్వి, పతివ్రత.
చం. కొడుకులకంటె నయ్యుఁబిప
కోడలికెక్కుడుః గూర్తుఁ గోడలుం,
గొడుకులు సేయు భక్తికట కోటి
మడుంగులు భక్తి నాకు నె,ప్పుడుఁ
దగఁ జేయుచుండునది పుణ్యచరిత్ర
కులాగ్రగణ్య క్రొ,త్తడి సకలంబుఁ
జూడ సభ దైన్యముఁ బొందుట సూచి
పొక్కితిన్. ఉద్యో. 3.187.

**క్రొత్తతావి** దే. వి. (క్రొత్త+తావి)
అపూర్వమైన వాసన.
తే. ద్రుపదనందన పరిభవ దుఃఖము
నకు,నుల్లమున దురపిల్లుచునున్న
నరసి,వేఁడి నిట్టూరుపో యన వెడలెఁ
గ్రొత్త,తావి మూఁతులు విచ్చు
నెత్తమ్మి విరుల. విరా. 2.236.

**క్రొత్తముట్టు** దే. వి. (క్రొత్త+ముట్టు)
వడుక నారంభించునప్పుడు ఏకున
నుండి పురి లేకుండ చాఁగఁ దీసి
కదుపనకంటించెడు నూలు-నూలు
పోగు.
సీ కళ్ళాలఁ బదిలంబుగాని గుఱ్ఱం
బులఁ గొత్తముట్టున కియ్యకొలుపు
వెరవు. విరా. 1.95.

**క్రొత్తసేయు** దే. స. క్రి.
1. మెఱుఁగు పెట్టు.
సీ. ... చక్రవాకద్వయ సంతతి
యెఱకల కొమరారు కెంజాయఁ గ్రొత్త
సేసి. ఉద్యో. 2.114.
2. పునశ్చరణము చేయు (మంత్రము
సిద్ధియగు వఱకు పునః పునః పఠ
నము చేయు.)
వ. .... అచ్యుతుండు... యవ్విజయు
వీక్షించి ఁహఁలపెఁఁఁ బరమ సాధ
నంబైన పాశుపతంబు నీకుం బ్రస్ఫుట
పరిజ్ఞానంబయిన నీవు జయద్రథ
వధం బవశ్యంబును జేయుదు వమ్మహా
స్త్రంబు కలిమి సమంత్రక ముష్టిక
స్థానక విజ్ఞానంబుగాఁ గ్రొత్త సేసి
కొనుట మేలు తదర్థంబుగా నద్దేవు
జిత్తంబున నిలిపి సభక్తిక ధ్యానంబు
సేయుమనవుడు. ద్రోణ. 2. 361.

**క్రొత్తావి** దే. వి. (క్రొత్త+తావి)

**క్రొమ్మావి** దే. వి. (క్రొత్త+మావి)
క్రొత్త మామిడిచెట్టు. లేమామిడి.
తే. ఉచ్చిపోయిన యేటుల నొలుకు
శోణి,తమున సర్వాంగకంబులుఁ
దడిసి యొప్పెఁ, జిగురుఁ దఱచునఁ
గెంజాయ మిగిలి చెలువు,వడయు
క్రొమ్మావి చాడ్పున భార్గవుండు.
ఉద్యో. 4.321.

**క్రొమ్మించు** దే. వి. (క్రొత్త+మించు)
నూత్న కాంతి.
సీ. ... ఁసలయు హస్త కెంగేల
నేపారు క్రొమ్మించను లేయెండ
మిగులఁ బర్వ. విరా. 2.37.

**క్రొమ్మెఱుఁగు** దే. వి. (క్రొత్త+మెఱుఁగు).
క్రొత్త కాంతి.
చం. తఱిమి వికర్ణుడప్పు తనుఁ దాఁకిన నా యభిమన్యుఁడగ్గి బిట్టఱ విలు ద్రుంచి సారథివడం దురగంబులఁ జావనేసి క్రొమ్మెఱుఁగులతోడఁ దద్ధ్వజము మేదినిఁ గూలఁగఁజేసి యంగముల్, గిఱికొన బాణముల్ నినిచె. భీష్మ. 2.402.

**క్రొవ్వడగించు** దే స. క్రి. (క్రొవ్వు+అడఁగించు).
1. నాశనము చేయు, దహింపఁజేయు.
కం. శరజిహ్వా భీకరుఁడగు, నరుఁ డను శిఖి నిగుడఁజేసి నారాయణ దు, ర్భర పవనుఁడింక బంధుర, కురు సేనా కాననంబు క్రొవ్వడగించున్. ద్రోణ. 1.48.
2. మదముడుగఁ జేయు.
ఉ. ... అది నాకు నశక్యమె కర్ణ శల్యులం, గ్రొవ్వడగించుట. కర్ణ. 3.262.

**క్రొవ్వడఁచు** దే. ప్రేర... (క్రొవ్వు+అడఁచు).
మదమడఁగఁ జేయు.
కం. దవ్వని చూడకు మార్తుర, క్రొవ్వడఁచెద. ద్రోణ. 3.304.

**క్రొవ్వదరు** దే. అ. క్రి. (క్రొవ్వు+అదరు).
మదమెక్కు.
ఉ. బాసట లేదు క్రొవ్వదర బంటు తనంబునఁ జాలలేనియుఁ, బాసిన చోట వాయు. విరా. 5.280.

**క్రొవ్వఱు** దే. అ. క్రి. (క్రొవ్వు+అఱు).
1. నిరుత్సాహపడు.
కం. ఎవ్వరు వినఁగను దీని, కవ్వాడు దని యెఱుఁగఁడకట నామెదురెదుకన్ వివ్వచ్చుఁ జూపి సేనలు, గ్రొవ్వఱఁ బలుపలుకులిట్లు ద్రోణుఁడు పలికెన్. విరా. 4.189.
2. మదమడఁగు.
కం. హరితలఁపొప్పదు భీష్ముని, గురునిం గూర్చికొని మనలఁ గ్రొవ్వఱఁ బట్టం, గర ముత్సహించు చున్నాఁ డరయ నతని వచనరచన నంతయుఁ దెలిసెన్. ఉద్యో. 3.389.

**క్రొవ్వఱుగు** దే. అ. క్రి. (క్రొవ్వు+అఱుగు)
మదమడఁగు.
సీ. ... అద్దిరా నీకుఁ గ్రొవ్వఱుగదేఁ జూతుగాకని తలనూపక యడఁగు వారు. విరా. 3.37; విరా. 4.71.

**క్రొవ్వాడి** దే. విఱ. (క్రొత్త+వాడి)
మిక్కిలి వాడియైనది.
తే. తునిమి తోడన క్రొవ్వాఁడి దొడ్డ నారసంబు భీముని వక్షస్థలంబు దూఱ,నేయుటయు. భీష్మ. 3.126.

**క్రొవ్వాడిమి** దే.వి. (క్రొత్త+వాడిమి)
మిక్కిలి పదును, నైశిత్యము.
తే. మరుఁడు దోడ్తోడఁ దేఁకుపమాలి కదిసి, తూపుగముల క్రొవ్వాడిమి నూప. అను. 1.48.

**క్రొవ్విదము** దే.వి. (క్రొవ్వు+ఇదము)
దుష్కార్యము, దుశ్చేష్ట.
ఆ. తలఁచిన్నఁ లేనియట్టి త్రిమ్మరి

యగు,కొయ్యగాక కుదుటఁ గూడువెట్టి కుపచుచా లిట్టి క్రొవ్విదంబులు సేయఁ, జొచ్చుటిచ్చగించి చూతు రయ్యా. ఉద్యో. 2.9.

**క్రొవ్వు** దే. అ. క్రి.

గర్వించు, మదించు.

ఉ. .... ఉ,క్కిని మనంబు గీడు పరికించునె క్రొవ్వినఁ జేటు దప్పునే. విరా. 3.7.

సీ. వినుము దంభోద్భవుఁడను రాజు దనకెదురెవ్వరు లేరంచు క్రొవ్వి నరుఁడు,నారాయణుండను వారలు గంధమాదనమను నగమునఁ దపము సేయ,వారిపైఁ జని యాహవమునకుఁ బిలిచిన. ఉద్యో. 3.287.

సీ. ...ఒక కాకి యతని పుత్రకు... దాని. తే. కెంగిపుటు పెట్టి కొనియాడ నెలమిఁ బెరిఁగి, క్రొవ్వి కడు మీఁజి యెట్టి పక్షులును దన్నుఁ బోలవని యెడు దుర్మానమునఁ దృణీకరించి. కర్ణ. 2.54; ఆది. 6.294.

2. బలియు, అతిశయించు.

ఉ. ... లావునం, గ్రొవ్విన భీష్ము నోర్చు రణకోవిదుఁడైన శిఖండి. భీష్మ. 2.11.

వ. . . ఇమ్మహాబకంబు శరీరంబు గ్రొవ్వియున్నది. శాంతి. 3 497.

వి.

1. శరీరమునందలి సప్తధాతువులలో నొకటి. మేదస్సు. ఇది మాంసము నుండి పుట్టును. దీనివలన ఎముకలు ఏర్పడును.

శ్లో॥ రసాద్రక్తం, రక్తాన్మాంసం మాంసాన్మేద స్తతోఽస్థిచ. అస్థ్నో మజ్జా తతశ్శుక్రం శుక్రాద్గర్భః ప్రజాయతే. అష్టాంగహృదయము. శారీర. 3 అధ్యా. 62,63.

సీ. ... బడుగులనైనను బాటించి పరికించి,గోమున మైఁ గండక్రొవ్వు దేఱ. విరా. 1.101.

కం. కరికచ్ఛపముల పెన్నె,త్తురుఁ గండలుఁ గ్రొవ్వు మెదడు దుష్టిగఁ బక్షీశ్వరుఁడాని యధిక బల బంధురుఁడై యమృతమునకేగె దుర్దాంత గతిన్. అను. 1.247,

తే. వాయువంగంబులందు దుర్వ్యాప్తి గదిరి,నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు సెఱచు,సందు లెడలించు. అశ్వ. 1.178.

సీ. ... క్రొవ్వు దెమలిచి నమలుచు నెముకయూట చవిగొని యానుచు. స్త్రీ. 2.9; అను. 2.379.

కం. ఇవ్విధమున నాయితమై,క్రొవ్వెలరారంగ నిలిచి కురు పాండవులం, దెవ్వరు మును గడఁగిరి. భీష్మ. 1.232.

కం. వివ్వచ్చు నొవ్వు నెంతయు. గ్రొవ్వున భీష్ముండు గడఁగు కోల్తలయుఁ. భీష్మ. 3.259.

కం. ఇవ్విధమున శినివీరుని,క్రొవ్వు చెఱిచి పాండు పుత్రకుల బాణంబుల్ నివ్వటిలనీక నలువుర,నవ్వీరుఁడు నొవ్వనేసె నద్భుత భంగిన్. శల్య. 1.228.

3. పుష్టి, బలుపు.

అ. ... ఆఁ,కొని ముసిండి దినినఁ గ్రొవ్వులావుఁ, గలుగునయ్య. ఉద్యో. 3.333.

కవిరాజ విరాజితము ... కాలము ముట్టి రుజన్ జర నెవ్వగ పై,కొన దొరకొల్పి క్రమంబున నంగము క్రొవ్వును జెల్వును బాపి ప్రయో,జన రహితంబుగఁ జేసి యపాత్రపుఁ జావొనరించుఁ గురుప్రవరా. శ్రీ. 1.55.

4. విజృంభణము, అతిశయము.

కం. అంతకంతకు నివ్వటిల్లు నా కర్ణు క్రొవ్వున నివ్వెఱపడిన నవ్వీ రుండు గోవులందోలు కోల్పులి కైవడి గౌంతేయ బలంబులం బఱప. కర్ణ. 3. 172.

7. మదోక్తులు, గర్జనములు. రజ్జులు (బడాయి కొట్టుటలు).

చం....తగు మును ఘోషయాత్రను బదంపడి గోగ్రహణంబునందుఁ బే,రు గొనిన నీకు నిట్లనుట క్రొవ్వులు దిక్కుమ సాలునిన్నియున్. ద్రోణ. 5.99.

శ్లో. బహుశః కత్థసే కర్ణ కౌరవస్య సమీపతః సం. భార. ద్రోణ. 158.14

శ్లో. తావత్ గర్జసి రాధేయ యావత్ పార్థం న పశ్యసి. ద్రోణ. 558.20.

**క్రొవ్వెద** దే.వి. (క్రొవ్వు + వెద) కబరి, కొప్పు.

సీ. ... తఱివేచి వెనువెంటఁ దగులు కామాంధకారము లీలఁ గ్రొవ్వెద గొమరు మిగుల. విరా. 4.26.

# క్రో

**క్రోఁతి** దే. వి.

వానరము, కోఁతి.

కం. ... ఎరకై వెరవునఁ గాకులుఁ బరువడిఁ జీకాకుపఱుచు భంగి నలఁచుచున్. ద్రోణ. 1.258.

ఉ. ... కూడు గూరలా,కోమలు లాఁగఁగా గడఁగి క్రోఁతులకన్నియు బంచివెట్టి రు,ద్దామ విహారకేల వసుధా వర యాదవు లేమిసెప్పుదున్. మౌస. 37.

ఉ. కూడిన కొండముచ్చులను గ్రోఁతులనుగ్రత ముట్టికన్కఁ జెండాడెద. అర. 7.110.

**క్రోడము** సం. వి. అ. పుం.

1. పంది.

సీ. ... క్రీడాకిరాటుఁడై క్రోడంబు నకుఁగాఁగఁ, బెనఁగి చిక్కిన త్రిలో చనునికంఠె. ... కర్ణ. 2.24.

2. లోపలి భాగము.

వ. అఖిల గగన క్రోడ పీడనంబు సేయుచున్న దాని ఋశ్యమూక శైలంబుఁ జేరి...అర. 6.368.

**క్రోడాడు** దే. స. క్రి.

కోరాడు

(ఏనుఁగు, వృషభము, లేడి మున్నగునవి కొమ్ములతోఁ బొడుచు).

మ. ... నిల్చు మలయున్ మట్టాడు గ్రోడాడు నే,మఱినట్లుండుఁ దృణంబు మేయు మలయున్ మాయామృగం బిమ్ములన్. అర. 6.327.

**క్రోడాత్ముఁడు** సం. విణ. న్.

వరాహావతారమెత్తిన వాఁడు, విష్ణువు
కం. వారాహరూపమునఁ బెం,పారిన
దంష్ట్ర నొకట నవని సగిరి కాఁ,తా
రంబుగ నెత్తిన యా,శౌరిం గ్రోడా
త్ముఁదలఁతు సమ్యగ్భక్తిన్. శాంతి.
2.41.

**క్రోధ** సం. వి. ఆ. స్త్రీ.
దక్షుని కూతుఁరు. కశ్యపుని భార్య.
ఆది. 3.61.

**క్రోధకీర్తి** సం. వి. ఇ. పుం.
సుపర్ణుండు క్రోధకీర్తియై పుట్టె. ఆది.
3.80.

**క్రోధజము** సం. వి. అ. న.
కోపము వలనఁ గలిగినది–వ్యసనము,
వాక్పారుష్యము, దండపారుష్యము.
వ. .. క్రోధజంబులగు వాక్పారుష్య
దండపారుష్యంబులును దగులక
... శాంతి. 2.285.

**క్రోధన, క్రోధనుఁడు** సం. విణ.
(అ. ఆ. అ.)
కోపము గలది, కోపము గలవాఁడు.
సీ.... పైశాచి క్రోధన భర్తృపుత్రుల
యందు నిఃస్నేహ గృహకార్య నిపుణ
గాదు. అను. 5.299.
కం. వినుమలసుండును గర్వియు,
ననర్థభాషియును మత్సరాళిసుఁడుఁ
గ్రోధనుఁడును గావలవదు శ,క్త్యను
రూపతఁ జేయవలయు నాతిథ్యంబున్.
శాంతి. 5.454.
వ. నీ వతిక్రోధనుండ వగుటయు
నెఱుంగుదు నీ కోపంబున నొక్క
కొక్కెర పెట్టుబడ్డ గాదె.
ఆర. 5.22, అశ్వ. 4.277.

**క్రోధము** సం. వి. అ. పుం.
కోపము, కినుక, ఇష్టార్థప్రాప్తికి నిరో
ధము గలిగినప్పుడేర్పడు మనోవికా
రము. ఇది పరుల దోషములచే వృద్ధి
పొందును. ఓర్పుచే నశించును.
మ. ... మన యర్జునద్వీపము క్రోధా
వేశదుర్దాంత ద,ర్ప విలాసోద్భట
భంగి నేపదరి కౌరవ్యాంబుజ శ్రేణిఁ
జి,క్కుపడం జేయదె యొక్క వ్రేల్మి
డిన. విరా. 1.56.
సీ. మానలోభములఁ గామక్రోధములఁ
బాసి సర్వజంతుప్రియుఁడు సముఁడ
వగుచు. శాంతి. 2.210.
సీ. పరుల దోషంబునఁ బ్రభవించుఁ
గ్రోధమక్షీణ క్షమాయుక్తిఁ జేసి
పొలియు. శాంతి. 3.421.
శ్లో॥ లోభాత్క్రోధః ప్రభవతి పర
దోషై రుదీర్యతే. సం. భార. శాంతి.
163.7.

**క్రోధలిప్త బృందారకులు** సం.వి.బ.
ఒక తెగకుఁ జెందిన రాజులు. వీరు
దుర్యోధను పక్షంబునఁ బోరాడిరి.
ద్రోణ. 2.94.

**క్రోధవశగణము**
క్రోధకు కశ్యపునకుఁ బుట్టిన సంతా
నము. ఆది. 3.65.

**క్రోధవశుఁడు** సం. వి. అ. పుం.
ఒకానొక రాక్షస సేనాధిపతి. ఈతనిని
రావణుఁడు కపివీరులపైకిఁ బంపెను.
విభీషణుఁడీతని సంహరించెను. ఆర.
7.70;71.

**క్రోధాత్ముఁడు** సం. విణ. న్. పుం.

క్రోధస్వరూపము గలవాఁడు. పరశు
రాముఁడు.
ఆ. పరశురాముఁడనఁగ భవ్యుండు
జమదగ్ని,కుద్భవించి యిరువదొక్క
మాఱు, మనుజపతులనెల్లఁ దునిమిన
క్రోధాత్మ నధికభక్తి శార్ఙ్గి నాశ్ర
యింతు...శాంతి. 2.44.

**క్రోధి** సం. విణ. (న్. నీ. న్).
కోపము గలవాఁడు.
తే. (దుర్యోధనుఁడు) బరుల యున్నతి
సయిరింప నోపఁ డధిక,బలుఁడు క్రోధి
శూరత్వ సంపన్న బుద్ధి, బుద్ధిసెప్పిన
వినియెడు ప్రోడగాఁడు. స్త్రీ. 179.
కం. ... క్రోధిగాఁ దపస్వికిఁ జన్నే
ఆది. 2.173.
వి.
ప్రభవాది అఱువది సంవత్సరము
లలో 38వ సంవత్సరము.

**క్రోధుఁడు** సం. వి. అ. పుం.
1. సర్పశ్రేష్ఠుఁడు; బలరాముఁడు శరీ
రంబు విడుచునప్పుడు సేవింపవచ్చిన
వారిలో ఒకఁడు. మౌస. 77.
2. రాహువంశమునఁ బుట్టినవాఁడు.
ఆది. 5.158.
3. రుజస్కరుని కొడుకు. అర.
5.158.
4. మృగి, మృగమంద మొదలగువారి
తండ్రి. ఆది. 3.71.

**క్రోయు** దే. స.క్రి.
(సర్పము వహ్ని మొ. జిహ్వలు
చాఁచు).
కం. నాలుకలు గ్రోయుచు విష,
జ్వాలలు నిగుడంగ నుగ్ర సర్ప
ద్వయ మా,భీలాకృతి నుండఁగ...
ద్రోణ. 2.371.
(కృష్ణుఁడు కుంతితోననిన మాట).
తే. నాలుకలు గ్రోయు నర్జునానలము
దఱిసి,యెర గొనంగని సంతృప్తి
యెసకమెసఁగు. ఉద్యో. 4.12.

**క్రోలు** దే. స. క్రి.
త్రాగు, పానము చేయు.
సీ. అలరు తేనియ గ్రోలి యన్ను
సోలంబుల మురియు తేఁటెల నును
మ్రోఁత యింపు. అను. 1.181.
చం. ... విషమెత్తి క్రోలి యది
యంగము నారటపెట్ట నన్యులం గిని
సినయట్లు. ద్రోణ. 4.209.
చం. .. ఆసవంబులు సముత్సుకతం
గనకంపుఁ గోరలం, గొని హరిసన్ని
ధానమునఁ గ్రోలిరి యాదవులు ...
మౌస. 39.
తే. ... నెత్తురెత్తికొని క్రోలు క్రూ
రాత్మలెచటనైన,నెన్నఁడేనియుఁ గలి
గిరే. స్త్రీ. 1.162.
వి.
ఉ. కావున భారతామృతము కర్ణపుటం
బుల నారఁ గ్రోలి (భారతము ఆస
క్తితో విని-అని భావము).విరా.1.39.
చం. ... నీ,వదన సరోజ సౌరభ
మవారణ నన్నును గ్రోలనిమ్ము.
(ఇచ్చట 'ఆఘ్రాణించు'అని భావము)
విరా. 2.121.
చం. పొలఁతుక కాంతి యింత పొలి
వోవఁగనీకెసలాఁ దార ని,శ్చలత
గడంగి క్రోలికొనఁ జాలుటఁ గీచక
ముఖ్యలోచనం,బులు 'నయనం ప్రథా

న'మను పూర్వవచస్స్మితి తప్పకుం డగా నెలమి వహించెఁ దక్కఁగల యింద్రియ వర్గము ధిక్కరించుచున్. విరా. 2.35.

(ఇచ్చట 'అత్యాదరముతో చూచు' అని భావము).

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రముల యర్థము లారఁగఁ గ్రోలి తత్త్వసం,వేద సుధా రసంబున చవిం జిరసౌఖ్యము బొంద నేరక. శాంతి. 1.141.

(ఇచ్చట 'అభ్యసించు' అని భావము)

చం. ... నెనడును గ్రోలి భూతములు నిక్కుచు నీల్గుచుఁ బొక్కుచుండఁ గాన్. ద్రోణ. 2.312. (ఇట 'తిను' 'మ్రింగు' అని భావము)

మ. చతురంగంబుల నొక్కపెట్ట వివిధాస్త్ర జ్వాలలం గప్పఁగా,నతి వేగంబున మ్రింగెఁ గ్రోలె ఘనమా యన్ రూపడంగించె ద్రోణ. 3 167 (నీరువలె త్రాగెనని భావము).

సీ. వరుచూడ్కి ముద్దియ వదనంబుపైఁ బాఱ తివుటమై నునుఁగాంతి తీపు గ్రోలు. సుందరీ రత్నంబు చూపు. విరా. 5.395.

(ఇచ్చటను 'అత్యాదరముతో చూచు' అని భావము).

వి.

క్రోవి, గొట్టము.

వ. అమలగతిఁ గరముఁ గ్రోలుగ, నమరిచి మానిత ఓహో మయాధిక శక్తిన్,ధమనక్రియ నొనరించిన, నమిత గుణా చెప్పఁ బట్టలయ్యెడు ధానన్. అశ్వ. 1.21.

**క్రోవి** దే. వి.

భూమిలోపల నీళ్ళు వచ్చుటకేర్పఱచిన మార్గము సొన, ఊట కాలువ.

చం. కొలఁకుల వాఁగులన్ నదులఁ గ్రోవుల బావుల నిర్ఝరంబులం,గల యఁగ రోసి రోసి. ఆర. 4.332.

**క్రోవి** వై. వి. (సం. కురవకః)

కురవకము. ఎఱ్ఱ గోరింట.

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల. ఆది. 4.20.

**క్రోశము** సం. వి. అ. పుం.

కోసు. కూఁత వినిపించు దూరము. $\frac{1}{4}$ యోజనము. రెండుమైళ్ళు. సుమారు $3\frac{1}{2}$ కిలోమీటర్లు. వేయిదండముల పరిమితి అని కొందఱు; రెండువేల దండముల పరిమితి అని కొందఱు. రెండు వేల విండ్లపట్లు కొలఁది. (శ. ర.)

శ్లో॥ హస్తై శ్చతుర్భి ర్భవతీహ దండః క్రోశస్సహస్ర ద్వితయేన చ తేషాం. (లీలావతి) ఆ. ని.

గవ్యూతిలో సగము. ఇరువది నాలుగు అంగుళము లొక హస్తము; ఎనిమిది వేల హస్తములొక క్రోశము.

శ్లో॥ చతుష్కాధిక వింశత్యా అంగుళైర్హస్త ముచ్యతే. సహస్రైరష్టభి ఖ్యాతం హస్తకై క్రోశ మాత్రకమ్. అమరము.

ఉ. తమ్ములు ధౌమ్యుఁడున్ సతియుఁ దానరదంబుల తోడఁ గ్రోశమాత్ర మ్మొకచోటి కల్లఁజని. విరా. 1.58.

# క్రౌ

**క్రౌంచద్వీపము** సం. వి. అ. పుం. న.
క్రౌంచము అను పేరుగల ఒకానొక దీవి. ఇది సప్తద్వీపములలో నొకటి (సప్తద్వీపములు: జంబువు, ప్లక్షము, కుశము, క్రౌంచము, శాకము. శాల్మలము, పుష్కరము).
ఇది జంబూద్వీపమునకు ఎనిమిది రెట్లుండును. భీష్మ. 1.27.
చూ. ద్వీపము.

**క్రౌంచము** సం. వి. అ. పుం.
కొంచెపిట్ట. (భూ. క్రౌంచే)
సీ. ... అన్నఁ దిట్టిన క్రౌంచమై పుట్టు.... అను. 4.263.
2 ఒకానొక పర్వతము.
కం. ఒరికొదుకు బాణుఁడనియెడు, బలవదసుర వల్లభుండు బాధించు నమర్త్యులఁ గ్రౌంచపర్వతాశ్రయ బలిష్ఠుఁడయి జగములెల్ల భయముం బొందెన్. శల్య 2.190; అర.5.207
3. ఒకానొక ద్వీపము (చూ.క్రౌంచ ద్వీపము).
4. భీష్ముఁడు తన రెండవనాటి యుద్ధమునఁ బన్నిన వ్యూహము. (చూ. వ్యూహము). భీష్మ. 2.20;25.

**క్రౌంచారి** సం. వి. ఇ. పుం.
వాడియగు బాణమున, క్రౌంచ పర్వతమును ఛేదించినవాఁడు. కుమారస్వామి
వ. ... సకల భూతగణంబులుం బఱతెంచి క్రౌంచారిం బరివేష్టించె. అర. 5.214.

**క్రౌర్యము** సం. వి. అ. న.
క్రూరభావము. క్రూరత్వము, నిర్దాక్షిణ్యము.
కం. ఇంత యెఱుంగక సైన్యము, లింటిపడిఁ తలల చీరలెఱుఁగక మోహాక్రాంతంబులయ్యెఁ బని దెగుఁ గౌంతేయుఁడు సొరఁడుగాని క్రౌర్యంబుసకున్. విరా. 5.215.
కం. జనపతియుఁ గృపప్రముఖులుఁ, గనుఁగొన నిట్లనిలసుతుఁడు గ్రౌర్యమొదల్ గై,కొనినట్లు పేర్చి దుశ్శాసనుఁ జంపుటఁ జూచి రోషసంరంభమునన్. కర్ణ. 3.227.

# క్లి

**క్లిష్టము** సం. విశ. (అ. ఆ. అ.)
క్లేశము నొందినది, నొవ్వునొందినది, ఉపవాసాదులచే కృశించినది.
వ. ... ద్వాదశ వార్షిక వ్రత క్లిష్టులై యున్న కృష్ణుంగాన మునీంద్రులు... వచ్చిన. అను. 4 397.

**క్లిష్టుఁడు** సం. విశ. (అ. ఆ. అ.)
(చూ. క్లిష్టము.)

# క్లీ

**క్లీబుఁడు** సం. విశ. (అ. ఆ. అ.)
పుంస్త్వము లేనివాఁడు, మగతనము లేనివాఁడు.
వ. . సవ్యసాచి నిక్షిప్తాయుధంబైన శమీవృక్ష సమీపంబున కరుగు నవసరంబునం గ్లీబ రూపచ్ఛన్నుండయ్యును బ్రస్ఫురణ విశేష భీషణుం డగు నతనిం గనుఁగొని. విరా. 4.85.

తే. (దైవపిత్ర్యములకు) క్లీబుఁ గష్టి
దేవలకు ... వేదవిక్రయు విడువ
వలయు. అను. 2.56.

## క్లే

**క్లేదము** సం. వి. అ. పుం.

ఆర్ద్రత, తడి.

వ. ... తదీయ చర్మాస్థి శ్రేణులు దటంబులై తనరం బ్రభూత రక్త మేదః క్లేదంబులేక పాఱి చర్మద్యుతి యనుపేరం బరఁగె. అను. 3.86., ఆశ్వ. 4.252.

**క్లేశము** సం. వి. అ. పుం.

1. దుఃఖము.

తే. వినుము ప్రజ్ఞాధిరూఢుఁడై వనట దక్కి, సంసృతి క్లేశపరుల భూస్థలిఁ జరించు, వారి సచలంబుపై సున్న వాఁడు సూచు, నట్ల చూచుట సూవె నేర్పు మల హృదయ. శాంతి. 1.129.

2 వ్యథ, బాధ, కష్టానుభవము.

కం. కావున మీపడిన యర,ణ్యావాస క్లేశమునకు నజ్ఞానవిధిన్ సేవకులరైన దానికి నోవకుఁడీ మీరు లఘుమనో వృత్తులరై. ఉద్యో. 1.208.

## క్వ

**క్వణత్** సం. శత్ర.

ధ్వని సేయుచున్న.

చం. క్వణదనుకింకిణీ కలిత కాంచన కాంచి కలాపమున్. ఉ... 8.178.

**క్వణనము** సం. వి. అ. న.

చిఱుగంటలు మొదలగువాని ధ్వని, మ్రోఁత.

మ. ... కింకిణీ, క్వణన వ్యావృత హేషితస్వనములున్. విరా. 3.159.

కం ..రథనేమి క్వణనంబు. శల్య. 1. 128.

## క్వా

**క్వాణము** సం. వి. అ. పుం.

ధ్వని, మ్రోఁత.

శా. బాణజ్వాలలు బెట్టు పర్వ గగన ప్రక్షోభణ జ్వాలతా, క్వాణ స్ఫూర్తి చటచ్చటారవముగాఁ గర్ణోగ్రదావాగ్ని ... వెలుఁగొందె. కర్ణ. 2.184.

## క్ష

**క్షణము** సం. వి. అ. పుం.

1. $\frac{4}{5}$ సెకండు. అతి సూక్ష్మకాలము.
2. ఒక గడియలో 6వ వంతు కాలము, ఇది సుమారు 4 నిముసము లగును.

"క్షణః తే తు ముహూర్తో ద్వాదశా స్త్రియామ్. ఘటికా ద్వయం ముహూర్తః. (అమ.)

ఉ. ఖేదము దక్కుమీ క్షణమ కీచకు దండితుఁజేసి నీకు నాహ్లాద మొనర్తు నేనని నయంబునఁ గేకయరాజపుత్రి. విరా. 2.160.

2. ఉత్సవము.

మ. ప్రణుత శాస్త్ర గుణంబు విక్రమము దర్పంబేర్పడన్ విక్రమ క్షణ దానంబొనరింపుము. అర. 1.253.

**క్షణికము** సం. విశ. (అ. ఆ. అ.)

నశ్వరము, క్షణకాలముండునది.

కం. మతిఁ దలఁపఁగ సంసారం,బతి
చంచల మెందమావులట్టుల సంప,
త్ప్రతతులతి క్షణికంబులు,గత
కాలము మేలు వచ్చుకాలము కంటెన్.
ఆది. 5.159.

**క్షణియించు** సం. స. క్రి.
(భోజనమునకు రమ్మని) ప్రార్థించు.
వ. అయ్యా నీ వతిథివి. మాయింటం
గృతభోజనుండవై పొమ్మని క్షణి
యించిన. ఆది. 1.99.

**క్షతజము** సం. వి. అ. న.
గాయమునుండి పుట్టినది, నెత్తురు,
రక్తము.
శా. . సంగ్రామాగ్ని కాజ్యాహు
తుల్గా వైరిక్షతజంబు వ్రేల్చి.
శాంతి. 1.181.

**క్షతము** సం. విశ. (అ. ఆ. అ.)
గాయపడినది, చీల్పఁబడినది, బాధిం
పఁబడినది, కొట్టఁబడినది.
వ. ఇట్లు విరథుండును విశిఖక్షత
దేహుండునై యతండేదుపెడఁగినట్లు
నీదు మఱందియగు వృషకు నర
దంబు మీఁదికరిగె. భీష్మ. 3.30.
వి. అ. న.
గాయము, గంటి.
కం. క్షతములఁ బెల్లు దొరఁగు శోణి
తము. విరా. 3.191.
చం. క్షతమున ముక్కునం జెవులఁ
గన్నుల నొక్కెడు రక్తమంగ
మాప్లుతముగఁ జేయఁగా నతఁడు
బోరగిలం బడియెన్. శల్యా. 1.285.
2. అపాయము, కీడు.
తే. బ్రాహ్మణ క్షతత్రాణ తత్పరతఁ
జేసి, క్షత్రియాభిధానంబు రంజకము
సెల్లఁబ్రజకుఁ జేయుట కతమున రాజ
నామమును బ్రవర్తిల్లె నా నృపాలు
నకు నధిప. శాంతి. 2 215.

**క్షతి** సం. వి. ఇ. స్త్రీ.
గాయము, గంటి.
ఉ .. అత్తఱిన్ సహస్రాక్ష తనూజ
సారథి రథాశ్వ చయ ధ్వజముల్
పరాస్త్ర క్షతిలేక యొప్పెఁ గురు
సైన్యము వెక్కసమంది చూచెన్.
విరా. 5.57., ఉద్యో. 4.385.

**క్షత్త్రదేవుఁడు** సం. వి. అ. పుం.
పాంచాలుఁడు: మహారథులలోఁ జేరిన
వాఁడు. ఉద్యో. 4 265.
ఈతఁడు లక్ష్మణునితోడ యుద్ధము
చేసెను. ద్రోణ. 1.165.
ఈతఁడు శిఖండి కొడుకైనట్లును
దుర్యోధనుని కొడుకగు లక్ష్మణునిచే
జచ్చినట్లును సంస్కృతమున గలదు.

**క్షత్త్రధర్ముఁడు** సం. వి. న్. పుం.
పాంచాలుఁడు; ఇతఁడు సాత్యకితోఁ
జేరి ద్రోణునితోఁ బోరెను. ద్రోణ.
2.4.
(ఈతఁడు ధృష్టద్యుమ్నుని కొడుకై
నట్లును అర్ధరథులతోఁ జేరినవాఁడై
నట్లును ద్రోణాచార్యునిచే వధింపఁ
బడినట్లును సంస్కృత భారతమునఁ
గలదు.)

**క్షత్త్రబంధుఁడు** సం. వి ఉ. పుం.
ఒకానొక రాజు
ఆ. క్షత్త్రబంధుఁడనఁగ గలఁడొక్క
నరపతి. అను. 4.46.

**క్షత్త్రము** సం. వి. అ. న.

క్షత్రియ వర్ణము. రాచే కులము.

ఆ. క్షత్రమునకుఁ బట్టు బ్రాహ్మంబు,బ్రాహ్మణునకు యోని రాజుగాన,యుభయ వర్ణనంబు నొం దొంది విడువమి,వెలుఁగు రెండు మాయ విడిచెనేని. శాంతి. 2.314.

ఆ. క్షత్రధర్మమింత కష్టమగునె. ఉద్యో. 3.15., శాంతి. 6.333.

వ తొల్లి జమదగ్నిసుతుండయిన రామునిచేత ధాత్రి యపగత క్షత్రం బయిన. సభా. 1.109.

2. క్షాత్రము, క్షత్రియత్వము.

వ. .... అప్పరమేష్ఠి వారలతో భృగు కుశిక వంశంబులకు బ్రహ్మ క్షత్రం బులు దడంబడి సంకరంబు వాటిల్లు నని చెప్పె. అను. 2.331; శాంతి. 2.312.

**క్షత్రవర్మ** | **క్షత్రవర్మఁడు** | సం. వి. న్. పుం.

ఈతఁడు ద్రోణునితో యుద్ధము చేసి మరణించెను.

వ. ... సాత్యకి ధృష్టద్యుమ్న... క్షత్రధర్మ క్షత్రవర్మలును ... యక్కుంభసంభవుం దలపడిన .... ద్రోణ. 2.4.

ఆ. క్షత్రవర్మ గురుని చాపంబు ద్రుంచిన,వేఱ యొక్క దొడ్డవిల్లు రియము,మెఱయఁ గొని యతండు మెఱుఁగులు గిఱికొను,నారసమున వాని నామమడఁచె. ద్రోణ. 4.124.

**క్షత్రాత్ముఁడు** సం. వి. న్. పుం.

క్షాత్రమే స్వరూపముగాఁ గలవాఁడు; శ్రీరాముఁడు.

కం. క్షత్రాత్ముఁ గొలుతు దశరథ, పుత్రున్ శ్రీరాముఁ డనఁగఁ బొలిచిన దేవున్. శాంతి. 2.45.

**క్షత్రియుఁడు** సం. వి. అ. పుం.

క్షత్రియ జాతియందుఁ బుట్టిన వాఁడు; రాచేవాఁడు.

ఉ. క్షత్రియుఁడోడునే తగదు కౌరవ రాజ యొకండ నేఁ బృథా,పుత్రుల లోనఁ జిన్న నినుఁ బోరికిఁ బిల్వఁగ. విరా. 5.203.

2. విణ.

తే. బ్రాహ్మణులను అపాయమునుండి రక్షించువాఁడు.

తే. బ్రాహ్మణ క్షత త్రాణ తత్పరతఁ జేసి, క్షత్రియాభిధానంబ. శాంతి. 2.215.

క్షతాత్ త్రాయతే క్షత్రః తస్యాపత్యం క్షత్రియః

**క్షపణము** సం. వి. అ. న.

నాశనము.

ఉ. శిక్షితచిత్తులార శుభసిద్ధులు వొందు ననేకజన్మ పాప క్షపణంబునన్ వెలుఁగు భారత సంహితకెల్లఁ బుండరీ కాక్షుని వాసుదేవుఁ బ్రకటార్థముగాఁ గని విన్న మానవుం,డక్షయ పుణ్య లోకముల యందు రమించు నిరామయ స్థితిన్. స్వర్గ. 91.

**క్షపితము** సం. విణ. (అ. ఆ. అ.)

త్రోసివేయఁ బడినది.

శిఖరిణి. .తపస్స్వాధ్యాయాది క్షపిత మల చిత్త ప్రకలితా, స్త్రీ. 1.187.

**క్షపితుఁడు** సం. విణ. (అ. ఆ. అ).

కృశించిన వాఁడు.

కం. జప నియమ స్వాధ్యాయ,
ప్రపంచములు విడువఁగలరు బ్రాహ్మ
ణులు జనాధిప శూద్రులు విపుల
తపః క్షపితులు గాఁగలరు వినవె
కలికాలముననన్. అర. 4.289.

**క్షమ** సం. వి. ఆ. స్త్రీ.

1. ఓర్పు, అపకారులయందు సైతము
కోపము జనింపకుండుట. ప్రియా
ప్రియ సంఘటనలయందుఁ గలుగు
ఓరిమి.

కం. క్షమియించు వానిఁ గని చాలమి
వెట్టుదురైననుం దలంప ననూన,క్ష
మయ కడు మెఱయు తొడవు, త్తమ
రూపము గోరువారు దాల్తురు దానిన్.
ఉద్యో. 2.40., అర 1.223.

తే.....ఏను శాంతి,దాంతి సత్య క్షమా
భూతదయలఁ జెంది,నాఁడ లోభాదు
లొందవు నన్ను నింక. శాంతి.4.52;
శాంతి. 3.417.

2. సామర్థ్యము.

కం. అమరాధిపుఁ డమృతము గొని,
యమరావతి కరిగి తొంటియట్టుల
సుస్థానమున నవిచలిత రక్షా,క్ష
ముఁడై రక్షించుకొని సుభస్థితినుండెన్.
ఆది. 2 120.

3. భూమి.

వ.... ఆసన్న క్షమాసీనుండై జనక
జననాథ సంవాదవిధంబు విన్నవించి
విశేష సమ్మదం బావహించె. శాంతి.
6.295.

కం. ... పాండు క్షమారమణు పెద్ద
కొడుకు కౌరవముఖ్యా. అశ్వ.4.211.

**క్షమత** సం. వి. ఆ. స్త్రీ.

సమర్థత.

కం. తమ జాతికిఁ దగు కర్మ,క్షమ
తలు లేకున్నయట్టి జనములు గపిలా,
సమధిక పూజన తద్దానము లొన
రింతురవి వాచు నా దురితములన్.
అను. 3.100.

**క్షమము** సం. వి. అ. త్రి.

చాలినది, సమర్థమైనది.

చం. అనవుడు మత్స్యభూరమణుఁ
డాతనికిట్లను నెట్లు శూద్రుఁగా,నెనుఁ
దలఁపంగవచ్చు ధరణీభరణ క్షమ
మూర్తివీవు. విరా. 1.220.

చం. ... భూ,భర వహన క్షమం
బగుచుఁ బౌరవ కౌరవ పాండవాన్వ
యం,బురుగుణ సంపదం బెరిఁగి
యొప్పె సమస్త జగత్ప్రసిద్ధమై. ఆది.
3 88., అర. 1.223.

**క్షమాధరము** సం. వి. అ. పుం.

కొండ.

మ...అప్పాఁపతూ,పు రయఁబుగ్రము
గాఁగ బిట్టదరి దంభోళి ప్రభగ్న
క్షమా,ధర శృంగాకృతిగా హరించె
బహురత్న స్యూత రశ్మిచ్ఛటా,స్ఫురి
తంబైన కిరీటమున్ విజయునొప్పుఁ
దేజముం గుందఁగన్. కర్ణ. 3.321.

**క్షమావంతుఁడు** సం. వి. (త్. తీ. త్.)

ఓర్పు గలవాఁడు, సహనశక్తి గల
వాఁడు.

వ... వర్ణంబులు నాలుగింటి మీఁదను
మేఁడిస్స్వరుఁడు దయ గలుగవలయు
గేవల క్షమావంతుఁడగుటకు సాదుచే
నుంగు దంపంబై యుండు. శాంతి.
2.177.

**క్షమి** సం. విణ. (న్).
ఓర్పుగల వాఁడు.
కం. క్షమగల వానికిఁ బృథ్వీ,సము
నకు నిర్వాఁజు విజయ సంసిద్ధిఁ బొసఁగెన్,
క్షమియైన వాని భుజ వి,క్రమము
గడున్ వెలయు సత్ప్రకార్య క్షమమై.
ఆర. 1.223.

**క్షమించు, క్షమియించు** సం. స. క్రి.
సహించు, ఓర్చు.
కం. క్షమియించు వారిఁ గని చా,లమి
వెట్టుదురైనను దలంప ననూన,
క్షమయ కడు మెఱయు తొడ,వుత్తమ
రూపము గోరువారు దాల్తురు దానిన్.
ఉద్యో. 2.40; ఆది. 7.143.
2. మన్నించు, తప్పు సైరించు, ఓర్పు వహించు.
కం. క్షమియింప వలయు నొకఁ
డెఱుఁ,గమి సేసేసన్న. విరా. 4 225
కం. క్షమియింప నెప్పరము విరా.
4.227.
వ. ... నీవు నాకు బసన్నుండవై క్షమింపుమనిన. ఆర. 3.195.

**క్షయము** సం. వి. అ. పుం.
1. నాశనము.
చం. అఖిల జనక్షయంబు జయాప
జయంబులు రెండునుం దడన్ సుఖ
ముఁగాని యా పనికిఁ జొత్తురె
యుత్తములు. ఉద్యో. 1.296.
కం. అంబుజనాభునికొడుకి,సాంబుఁడు
గను యాదవ క్షయాపాదన క,ల్యం
బగు ముసలము. మౌస. 9.
2. ఇల్లు, గృహము.
చం. ... హంసుఁడు నా డిభకుండు నంతక, క్షయగతులైన నిష్టు గత
గర్వమునన్ మగధేశ్వరుండు ని,శ్చ
యమతి నున్న వాఁడు నిజసంక్షయ
కాల విశంకితాత్ముఁడై. సభా.1.160.

**క్షరణము** సం. వి. అ. న.
నశించుట.
మాలిని. క్షరణ రహిత వృత్తి. భీష్మ.
3 454.

**క్షరత్** సం. శత్ర.
స్రవించుచున్న, కాఱుచున్న.
మాలిని ... మథ్యమానేందు బింబ,
క్షరదమృత వికారోత్సారణానంద
రూపా. శల్య. 2.422.

**క్షరము** సం. విణ. (అ. ఆ. అ.)
1. నశించునది, నాశనము.
తే. క్షరము నక్షరమును నీవ కర్త
యును వి,కర్తయును నీవ యాద్యంత
గతులు నీవ,యొక్కఁడై వెలిఁగెడు
పురుషోత్తమాభి,ధాన వాచ్య వినమ్ర
వాత్సల్య కల్య. శాంతి. 2.10.
వి. అ. న.
2. నశించునటువంటిది, వినాశిజడము.
ఇయ్యవి సర్వభూతములగు స్థావర
జంగమముల యొక్క శరీరములందుఁ
గల నాశన భావము.
తే. క్షరము నక్షరము ననంగలవు
రెండు మూర్తులాత్మ;కఖిల భూతము
లను బూన్పి, మెలయు మృతమన
దివమునముండు నమృత,మనఁగ నప
రంబు రెండినగను బుధుండు. శాంతి.
5.111.
3. ఇరువదినాల్గు తత్వములు.
కం. క్షరమంద్రదు దాని వలనను, క్షరి

యించిన తత్త్వములను జనవత్సల
య,య్యిరువది నాల్గింటిని దర,తరమ
విభాగించి చెప్పెదం దెలియంగన్.
శాంతి. 6.6.
కం. క్షర మయ్యిరువదినాలుగు,నర
నాథా యక్షరంబునకు నెయ్యెడలన్,
క్షరభావము లేదయ్యక్షరము విలాస
ములు సూవె క్షరతత్త్వమ్ముల్.శాంతి.
6 9.

**క్షరితము** సం. విణ. (అ. ఆ. అ).
స్రవించినది, కాఱినది.
సీ. క్షరిత రోచిరుచిర శార్దూల
చర్మంబు,పరిధాన కరణి విభాసిత
ముగ. సౌప్తి. 1.9‌.

**క్షరియించు** సం. అ. క్రి.
పుట్టు, కలుగు.
కం. క్షరమంత్రుఁడు దాని వలనను,క్షరి
యించిన తత్త్వములను జనవత్సల
య,య్యిరువదినాల్గింటిని దర,తరమ
విభాగించి చెప్పెదం దెలియంగన్.
శాంతి. 6.6.

## క్షా

**క్షాంతి** సం. వి. ఇ. స్త్రీ.
ఓర్పు, క్షమ.
కం. స్మృతి సౌఖ్య క్షాంతి శ్రీ,ధృతి
కీర్తులు గలుగు దుర్మతియుఁ గ్రోధము
లుబ్ధతయును మాత్సర్యము లే,వతి
పుణ్యత విష్ణుభక్తులైన జనులకున్.
అను. 5.32.

**క్షాంతుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
ఓర్పుగలవాఁడు, సహించువాఁడు.
శా. ... నీకొకరుండం జెల్లెన్ సహిం
పంగ వి,ఖ్యాత క్షాంతులు లేరె ధార్మి
కులు నిక్కంబిట్టిరే యెప్పుడున్. ఆం.
4.157.

**క్షాత్త్రము** సం. విణ. (అ. ఈ. అ.)
క్షత్త్రియునకు సంబంధించినది.
వ. ... ఉత్తమ క్షాత్త్రసరణి సాధితం
బైన భూవలయంబు పాలింపుము.
శాంతి. 1.222.
వ. .. క్షాత్త్రంబయిన చరువు మీ
ఁదకెత్తిచ్చి బ్రాహ్మంబైన దాని నీవు
పుచ్చుకొనుము. అను. 1.110.
వి. అ. న.
క్షత్త్రియ ధర్మము.
ఉ. క్షాత్రసమగ్రు లాఖ్యానుత గౌరవ
దీప్తులు వర్ణనీయ సౌ,భ్రాత్రులుదాత్త
దైవబల భవ్యులు దివ్యసమానులా
పృథా,పుత్రులు.
2.ఒక విధమగు వివాహము-వధూవరు
లిర్వురొకరి నొకరు గోరి నిశ్చలమగు
పరస్పరానురాగము గలిగియుండుట
చూచి చేయు వివాహము; ప్రేమవివా
హము. తల్లిదండ్రులు అంగీకరించి
చేసిన అది క్షాత్రమను వివాహమగును.
ఉ. క్షాత్రమంత్రుఁడు బుధులు గన్య
పురుషుఁ గోర,నతఁడు గన్యఁబెండ్లి
నాససేయ,నచలమగు పరస్పరాను
రాగము గని,ప్రమద మెసఁగఁ జేయు
పరిణయంబు. అను. 2.222.
(ఇతర స్థలములందుఁ జెప్పఁబడిన
అష్టవిధ వివాహములలో దీని పేరు
గానరాదు. చూ. వివాహము).

**క్షాళనము** సం. వి. అ. న.
కడుగుట.

కం. పంకజభవ సన్నిభుఁడఘ పంక
క్షాళన మహా తపస్సలిలుఁడనా,తంక
మతి పైలశిష్యుఁడు,దంకుండను ముని
వడుఁడు. ఆది. 1.91.

కం. మేలై యున్నది జలము వి,శాల
నయన చెమట యొడలఁ జయ్యన
దేహక్షాళన మొనరింపుమనిన. అర.
4.329.

## క్షి

**క్షితి** సం. వి. ఇ. స్త్రీ.
భూమి, నేల.
తే. మణిమయోరగ రుచిజాల మహిత
మైన, పడగవాఁడు కురు క్షితిపతి.
విరా. 5.4.

**క్షితిజము** సం. వి. అ. పుం.
చెట్టు, భూమినుండి పుట్టినది.
ఉ. ... వసంత పుష్ప భరిత క్షితిజ
ప్రకరంబు. అర. 3.262.

**క్షితిపతి** సం. వి. ఇ. పుం.
రాజు, నేలఱేఁడు. (చూ. క్షితి.)

**క్షితిపాలుఁడు** సం. వి. అ. పుం.
రాజు, నేలఱేఁడు.
మ. ... పాండు క్షితిపాలు కోడ
లనఁగా ... పొగడ్తగంటి. విరా.
2.217.

**క్షితిపుఁడు** సం. వి. అ. పుం.
రాజు, నేలఱేఁడు.
ఉ. .... ద్రుపద క్షితిపాత్మజ. విరా.
4.184.

**క్షితిభృత్తు** సం. వి. త్. పుం.
కొండ.
కం. అటనికి సరిత్సముద్ర,క్షితిభృద్ద్వీ
పములు గేలికిం బట్టు. శాంతి. 5.595.

**క్షితిరుహము** సం. వి. అ. పుం.
చం. ... ప్రభంజనుఁ డేఁగుదెంచి
యీ,క్షితిరుహముం గనుంగొని.
శాంతి. 3.396.

**క్షితీశుఁడు** సం. వి. అ. పుం.
రాజు, నేలఱేఁడు.
తే. తాను జొచ్చిన కతన మత్స్య
క్షితీశు,నింట నిమ్మెయిఁ గ్రొత్త
యొప్పెసకమెసఁగ. విరా. 1.308.

**క్షిప్తము** సం. విశే. (అ. ఆ. అ.)
1. త్రోయఁబడినది, విసరి వైవఁ
బడినది.
కం. ఒరుఁడయ్యేనేని మామక,శరా
సన క్షిప్త దీప్త సాయకపంక్తిం బరి
మార్చెద. విరా. 4.102.
మ. ... కపి ప్రకర సైన్య క్షిప్త
శైలాకృతిన్. అర. 1.185.
2. ఛేదింపఁ బడినది.
మ. ... శక్తిం బూన్చి మంత్రించి
యు,ద్ధత తేజుండు ప్రహస్తు వైచిన
వెసం దద్రూక్షర సంపాత పా,టిత
వక్షుండయి కూలె వాఁడు శతకోటి
క్షిప్త శైలాకృతిన్. అర. 7.84.

**క్షిప్తుఁడు** సం. విశే. (అ. ఆ. అ).
1. త్రోయఁబడిన వాఁడు.
వ. నా శరీరంబు ప్రవేశించి సుఖం
బున శయనింపుమని తన వదనంబు
వివృతంబుగాఁ జేసిన నేనును బలా
త్కారి క్షిప్తుండుం బోలెఁ బరవశుం
డనై తన్మార్గంబున నతని యుద
రంబుఁ బ్రవేశించి యుండు. అర.
4.256.

2. ఉంపఁబడినవాఁడు.

వ.. . నిజధర్మ క్షిప్తుండును విద్వాం సుండును శాంతుండును నగు పురో హితునకు సర్వసంపదలును సమ ర్పించి జనపతి... యుభయ లోకం బులనుం బెంపు వహించు. శాంతి. 2.302.

## క్షీ

**క్షీరము** సం. వి. అ. పుం. న.

దుగ్ధము, పాలు.

ఖరిణి. జపాపుష్ప క్షీరచ్ఛవి కిరణ సంసర్జన ధురా స్త్రీ. 1,187. భీష్మ. 1.27.

**క్షీరాంబుధి** సం. వి. ఇ. పుం.

పాల కడలి, పాల సముద్రము.

కం. భూరి భవత్కారుణ్య,క్షీరాంబుధి లోన నాదు తుచ్ఛ చిత్తంబును వి,స్తా రమహితముగ నునిచితి. విరా.1.20.

**క్షీరోదకవృత్తి** సం. వి. ఇ. స్త్రీ.

పాలును నీరును కలియు విధము. క్షీరోదక న్యాయము.

కం. క్షీరోదకవృత్తి మనము,వార లునుం గలసి బ్రదుక వలదే నెమ్మిన్. ఉద్యో. 1.263.

## క్షు

**క్షుతము** సం. వి. అ. న.

తుమ్ము.

కం. ... సక్షుతుఁడైనన్. ఆ. అట్టి యెడలఁ దనకు నాచమనము దొర, కొనకయున్న సూర్యుఁగనుచుఁ బ్రణ వకలనతోడఁ గూడ వలచెవి ముట్టుట, శుచిత నిచ్చునంద్రు సూరిజనులు. అను. 4.116; శాంతి. 3.116.

**క్షుతుఁడు** సం. వి. అ. పుం.

1. బ్రహ్మదేవుని గర్భమునుండి తుమ్ముటవలనఁ బుట్టి ఋత్విజుఁడైన వాఁడు.

సీ. అజుఁడధ్వరము సేయంగఁ దలంచి ఋత్విజు నాత్మసదృశుని వెదకి యొందు,గానక తానొక్క గర్భంబు ధరియించి వేయేండ్లకును దుమ్మి వెలువరించె. క్షుత సంభవతఁ జేసి క్షుతుఁడను పేరిటఁబరఁగెడు నా ప్రజాపతియు ఋత్విజుండుగఁ గ్రతు వొనర్చుచునుండ. శాంతి. 3.116.

2. ప్రజాని కొడుకు. ఇక్ష్వాకుని తండ్రి. అశ్వ. 1.17.

**క్షుత్తు** సం. వి. ధ్. స్త్రీ.

బుభుక్ష, ఆఁకలి.

తే. క్షుత్పిపాసలచేఁ గడుఁ గుందినట్టి, యతిథి వచ్చినఁ బ్రియమున నతని దప్పి,వోవునట్లుగ సముచిత భోజ నంబు, వెట్టుటెల్ల పుణ్యములకుఁ బెద్ద తలఁప. అను. 5.33.

**క్షుద్రము** సం. విణ. (అ. ఆ. అ.)

నీచమైనది, హేయమైనది.

కం.... నెత్తురెత్తి త్రావుట భీముం,డు గడున్ ఘోరము సేసెను,మగల కతిక్షుద్రవృత్తమా పొగడొసఁగున్. స్త్రీ 2.63; శల్య. 2.41; శాంతి. 5.276.

ఆ. క్షుద్ర జంతువులకు. శాంతి. 5.276.

వ. . . క్షుద్ర జనంబులకు మఱు వెట్టం దలంచి. వి. 1.178.

**క్షుద్రుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
హీనుఁడు, తెలివి లేనివాఁడు.
కం. సారంబు లేని ధర్మా,చారంబున మునుఁగు మాదృశ క్షుద్రులకుఁ,దీరం బిట్టిది యని తెలి,వార భవాదృశుల తగుదురర్మిలిఁ జెప్పన్. అను. 5.416.

**క్షుధ** సం. వి. అ. స్త్రీ.
ఆఁకలి.
వ. ... కళ్యాపాదుఁడు నతి క్షుధార్తులై యాహారం బన్వేషించునెడ ... అను, 3.209.

**క్షుభితము** సం. విణ. (అ. ఆ. అ.)
కలఁత పెట్టఁబడినది, సంక్షోభింపఁ జేయబడినది.
కం. అభిమన్యు ద్రుపదసుత, ప్రభృతు లతనితోన మెలఁగి బడలు వడఁగ న,య్యిభచయము ... క్షుభితముగాఁజేసిరేపు సొంపారంగన్. భీష్మ. 2.212.

**క్షుభ్యమాణము** సం. విణ. (అ.ఆ.అ.)
క్షోభ పెట్టఁబడుచున్నది.
సీ. .. నాగ నక్రమకర కుల క్షుభ్య మాణమైన తద్బాహకోపనియడి వోలె నుచ్చ భీమ. ఆ. ... నీరధి యొద్దకు. అర. 3.38.

**క్షుబ్ధము** సం. విణ. (అ. ఆ. అ.)
కలఁత పెట్టఁబడినది.
మ. .... తత్సైన్యముల్ రాజుమూఁక నతిక్షుబ్ధముగాఁగఁ జేయుటయు ప్రసుక్కఁబడ్డ చిత్తంబుతోన్. శాంతి. 2.3.9.

**క్షురప్రము** సం. వి. అ. పుం.
గుఱ్ఱపు లాడమువలె అర్ధచంద్రాకార మగు అలుఁగు గల బాణము; ఒక రక మైన అర్ధచంద్ర బాణము.
వ. .. భల్లాంజలిక క్షురప్ర కూర్మ నఖర ప్రభృతి బాణ వేణికా వితానం బుల వెగడు పఱచిన. ద్రోణ. 2.39.

**క్షురము** సం. వి. అ. పుం.
1. ఒక రకమైన బాణము.
ఉ. ...భీమ దృఢక్షురప్రచయ భిన్న తనుండుగఁ జేసె. భీష్మ. 2.309.
2. బాణ విశేషము.
వ. ... అప్పాండవ వీరుండు .. పటు భల్లంబున నతి నిశిత క్షుర ప్రముఖంబున శిత ప్రదరంబున శాత క్షురికా ముఖంబున దీప్త చంద్రాంబ కంబున ... నారాచంబునఁ గ్రూర బాణంబున నక్కుమార సప్తకంబు సమవర్తి సమీపంబునకనిచిన. భీష్మ. 3.73.

**క్షురిక** సం. వి. అ. స్త్రీ.
కత్తి, చురకత్తి, సురియ.
వ. ... కుంత క్షురికాదులఁ గూలం బొడుచుచు. భీష్మ. 2.172.
2. ఒక రకమైన బాణము.
వ... పటు భల్లంబున నతి ... క్షుర ప్రముఖంబున శిత ప్రదరంబున శాత క్షురికా ముఖంబున దీప్తార్ధ చంద్రాంబ కంబున ఖర నారాచంబునఁ గ్రూర ... నక్కుమార సప్తకంబు

సమవర్తి సమీపంబునకనిచిన. భీష్మ. 3.23.

## క్షే

**క్షేత్రజుఁడు** సం. వి. అ. పుం.
ద్వాదశ పుత్రులలో నొకఁడు. భర్త యనుజ్ఞచేత, భర్త లేనిచో అధికారము గల మరియొకరి యాజ్ఞచేత, భార్యకు అర్హుడైన మఱొకరివలనఁ బుట్టిన వాఁడు.

తే. ధర్మపథమునఁ బనిచిన దనదు పత్ని, యర్హపురుష సంగతిఁ గన్న యాత్మజుండు, క్షేత్రజుండనఁగా నిజపుత్ర భావ, మొందు ధర్మ ప్రపంచాభివందితాత్మ. అను. 2.245.

వ. ... సత్యవతి కృష్ణద్వైపాయను నియోగించి ఋతుమతియు శుచిస్నాతయునైయున్న యంబిక కడకుం జని క్షేత్రజుండైన వాఁడు సుపుత్రుఁడు గావున ధర్మ్యంబైన విధానంబున నీవు రాజ్య ధురంధరుండైన కొడుకుం బడసి భరతవంశంబు నిలుపుము, ఆది. 4.252.

**క్షేత్రజ్ఞుఁడు** సం. వి. అ. పుం.
పరమాత్మ, జీవుఁడు, పురుషుఁడు.

సీ. .. ఇన్నియును సంకలితముగ. నంచిత క్షేత్రజ్ఞునందుఁగూర్చినవాఁడవీ పరమ ధ్యానమేమి కతన. తే. నొలసె నొకో. శాంతి. 2.8.

కం. క్షేత్రజ్ఞుండనఁగ నిఖిల, గాత్ర వ్యాప్తత్వ మహిమ గలిగి సమీరా సూత్రణమున జీవుండును, గోత్రమునై సర్వ వర్తనుండగుచుండున్. శాంతి. 4.93.

వ. క్షేత్రంబన నవ్యక్తంబనం బ్రకృతియనం బ్రధానంబనం బరఁగు తత్త్వంబొక్కటియ దానిన సత్త్వంబు నంద్రు జీవుండా క్షేత్రంబు నెఱిఁగెడి వాఁడు గావున క్షేత్రజ్ఞుఁడును నవ్యక్త పురంబున వసియించుచుండుటను పురుషుండు నన వెలుంగు శాంతి. 6.43.

**క్షేత్రము** సం. వి. అ. న.
1. స్థానము, ఉనికిపట్టు.

కం. శత్రునృప కాలకూటము, మిత్రామృత వృష్టి బుధ సమీహిత సిద్ధి, క్షేత్రము సజ్జన సంస్తుతిపాత్ర మితఁడు మాద్రీలాలితపట్టి నరేంద్రా. విరా. 5.326.

2 భూమి, నేల.

సీ. అర్కుని యుదయంబు నస్తమయము, నగునట్టి పొలమేరదైన మహాక్షేత్రమంతయు నొక్కండె యనుభవించి (మాంధాతృఁడు) ద్రోణ 2.204.

కం. పరిపస మయ క్షేత్రము, సేకౌషధి రసమయంబయిన యట్లు. శాంతి. 4.195.

3. దేహము, శరీరము.

కం. సువ్యక్త క్షేత్రంబున నవ్యక్తాకృతి నిరూఢ నాసీనుండై, ధన్యత నుండెడు క్షేత్రాత్మ వ్యపదిష్టుఁ బ్రణుతింతు వాసుదేవున్. శాంతి. 2.27.

4. భార్య.

వ. ఇవ్విధంబున నుత్తమ క్షత్రియ క్షేత్రంబులందు ధర్మమార్గంబున

**క్షోభము** సం. వి. అ. పుం.
వ్యాకులత, కలఁత, గగ్గోలు.
శా. పక్షివ్యాకులముం బరేత నిలయోపాంతోత్థమున్ డాకినీ రక్షోభూత పిశాచ గోచరము దుర్గంధంబునై చూడఁ జిత్తక్షోభం బొనరించు నట్లు గుట జెంతం జేరరారీ శమీ,వృక్షం బెవ్వరికిం. విరా. 1.164; విరా. 3.142.
(దుర్యోధనుఁడు ద్రోణుని దూఱ నాడుట),
కం. ఈభంగి నీవదంగుట, మా భాగ్యముగాక యింక మాటలు వలదీ, క్షోభం బెట్టుటుడుగుఁ జెపు,మా భవదీయబల శౌర్యమతులకుఁ దగగాన్. ద్రోణ. 4.165.

**క్షోభితము** సం. విణ. (అ. ఆ. అ.)
కలఁత పెట్టఁబడినది.
వ. అనుచు వాలమ్ములు గురిసిన నర్జునుండును బ్రీతుండై గాండీవ విక్షేప క్షోభిత నభోభాగుండగుచుఁ గానీనుపై నానా నిశిత విశిఖంబులు నినిచె. విరా. 5.96.

## క్షౌ

**క్షౌద్రము** సం. వి. అ. న.
తేనె.
వ. ... కుళింద పారద బర్బర, తురుష్క బెంకణ కోంకణాధి పతులు ...కౌసుమ క్షౌద్ర పాత్రంబులను .. ఇచ్చిరి. సభా. 2.113.

**క్షౌమము** సం. విణ. (అ. ఈ. అ).
పట్టు సంబంధమైనది (వస్త్రము).
వ. ... మున్న తెప్పించిన చందనాగురు ఖండ క్షౌమ వసన కస్తూరికా కుంకుమ ఘృత తైల ప్రభృతులగు వలయు వస్తువులా ధౌమ్యు ముఖ్యుల కొప్పించిన. స్త్రీ. 2.172.
నారచీర,
సీ. .... అయ్యుధిష్ఠిరుఁడును నమ్మరున్నదీతనయు పుణ్య,గాత్రంబును స్నానకలితంబు నుత్తమ క్షౌమావృతంబు నుజ్జ్వ,లాభరణ భూషితంబుగా నధికభక్తిఁ జేసిరి. అను. 5.469.

**క్షౌరకుఁడు** సం. వి. అ. పుం.
మంగలి.
వ. ... పురిఁగల వైశ్య శూద్ర శిల్పి కర్మార తక్షక క్షౌరక స్వర్ణకారక రజకాదు లమ్మహీపతి బలసి చనిరి. స్త్రీ. 1.104.

## క్ష్మ

**క్ష్మ** సం. వి. ఆ. స్త్రీ.
నేల.
తే. గగన పవన తేజో జల క్ష్మా గుణములు, సూవె శబ్దాదికంబును. శాంతి. 5.164.

**క్ష్మాజము** సం. వి అ. పుం.
చెట్టు.
మ. వలలుండెక్కడఁ జూచె నొండెడ నసేవ్య క్ష్మాజముల్ పుట్టవే. విరా. 2.136.

**క్ష్మానాయకుఁడు** సం. వి. అ. పుం.
రాజు.

కం. ఏనమ్రహానుభావుల, మేనల్లుఁడ
వారలార్ష మిత్రులు శత్రుక్ష్మానాయక
గర్వితమో, భానులు బంధు హిత
కార్య పరతంత్రాత్మల్. విరా.
5.128.

**క్ష్మాపాలుఁడు** సం. వి. అ. పుం.
రాజు.
స్రగ్ధర ... క్ష్మాపాల శ్రేణీ విశాలాం
ఒక కుముదవనీ బాంధవాయత్త
చంద్ర శ్రీలీలా గాఢకాంతి స్మిత
వదన రుచిస్ఫీతు నాగేంద్ర కేతున్.
విరా. 3.78.

## ఖ

**ఖ** సం. వి. అ. పుం.
1. ఆకాశము.
(దీనికి భారతమున వ్యస్త ప్రయో
గము గానరాదు.)
చూ. ఖతలము, (ఖగము, ఖద్యోతము)
2. శూన్యము, సున్న (గణితము)
తే. ఖద్వయిర్తు గుణంబులు. శాంతి.
5.46.

**ఖండన** సం. వి. ఆ. స్త్రీ.
ఛేదించుట. నఱకుట.
ఉ. శిక్షిత చిత్రసంగర విశేషులం
ప్రతిహేతి ఖండనా,దక్షత పెంపు
సొంపునను దైవబలంబున నత్తఱిన్
సహస్రాక్ష తనూజ సారథి రథాశ్వ
చయ ధ్వజముల్ పరాస్త్ర శస్త్ర క్షతి
యొప్పెఁ గురుసైన్యము వెక్కసమంది
బెగ్గిలన్. విరా. 5.57.

**ఖండనము** సం. వి. అ. న.
నఱకుట, ఛేదించుట.

వ. ... అందిరుదెఱంగుల యోధులు
నన్యోన్య ధ్వజ భంజనంబును ...
మిథః కోదండ ఖండనంబును జేయు
చుండం. భీష్మ. 3.345.

**ఖండ పరశువు** సం. వి. ఉ. పుం.
విష్ణువు.
వ. ... రుద్రుండు రౌద్రాకారంబున
నయ్యజ్ఞంబు వెనుకొని నాపయిం గవి
సిన నొక్క యిషీక పరశురూపంబుగా
నభిమంత్రించి యతనిపయిం బ్రయో
గించిన నతండు దాని ఖండితధారంబు
సేయుటంజేసి ఖండపరశువను నభి
ధానంబు గలిగె నను... శాంతి.
6.441.

**ఖండము** సం. వి. అ. పుఁ. న.
1. భాగము (భూభాగము).
కం. తొమ్మిది ఖండములై వర్షమ్ము
లనం జాల నొప్పెసగు జంబూద్వీప
మ్మున జనపదములు వినుమమ్మ
హితాంశములు దెలియ ననువర్ణింతున్.
భీష్మ. 1.24.
ఆ. ... కడచి వచ్చె భరత ఖండ
మునకు. శాంతి. 6.261.
(భరతఖండము = భరతదేశము)
2. ముక్క, తునక.
తే. ధరణి నెత్తుటఁ దోఁగి యాభరణ
కాయ,శస్త్ర ఖండ జాలంబులఁ జాల
నొప్పె, బలుచ గాకుండఁ గుంకుమ
మలఁది పెక్కు, దెఱఁగు తొడవులు
దొడిగిన తెఱవవోలె. భీష్మ. 3.162.
3. తెంపు, విచ్ఛిత్తి.
సీ. .. ఆత్మ - ఆ - నాత్మయందు
కని యనామయత్వముఁ బొంది,ఖండ

రహితమగు సుఖమున మునిఁగి,
యుండువాఁద భూసురోత్తమ చెప్పవే,
యనిన నతనికిట్టులనియె నతఁడు.
శాంతి. 6.550.

**ఖండశర్కర** సం. వి. ఆ. స్త్రీ.
కండచెక్కెర, పులకండము, పటిక
బెల్లము.
(భీముఁడు దుశ్శాసనుని రక్తము చవి
చూచుచు అన్నమాటలు.)
తే. తల్లిచన్నుల పాలేను త్రావనెట్టు,
లాననే పలు తెఱఁగుల తేనియలును,
ఖండశర్కర తోడి దుగ్ధంబులనుభ,
వింపఁ బడవె యవియనింత యింపు
గావు. కర్ణ. 3.216.

**ఖండించు** సం. క్రియ.
ఖండములు చేయు.
మ. ... ఈ భూజము వంటకట్టియ
లకై ఖండింపఁగా నేటికిన్. విరా.
2.136; ద్రోణ. 3 242.

**ఖండితము** సం విశ. (అ. ఆ. అ.)
1. ఖండింపఁ బడినది, నఱకఁ
బడినది.
ఆ. అర్జునాస్త్ర ఖండితాతపత్ర ధ్వజ,
చామరములు గాలిఁ జదలఁ దూలఁ.
విరా. 5.54.
2. విఱుగఁగొట్టఁ బడినది.
మ. తన కోదండము ఖండితంబ
గుడుఁ గ్రోధంబార మందాకినీ,తన
యుండష్టుసటా విలుంచన సముద్య
త్క్రోధ సింహాకృతిన్,ధనువాం
డుద్ధత లీల నెత్తికొని యస్త్రశ్రేణిఁ
బర్వించె. 5.173.
3. చెఱుపఁబడినది, నాశనము చేయఁ
బడినది.
కం. .... ధర్మము, ఖండితమై
మొదలుకొని క్రకార్యంబులకున్.
శాంతి. 2.200.
4. మొక్కవోయినది, కుంఠితము.
వ. ... ఆ రుద్రుండు రౌద్రాకారం
బున నయ్యజ్ఞంబు వెనుకొని నాపయిం
గవిసిన నొక్క యిషీక పరశు
రూపంబుగా నభిమంత్రించి యతని
పయిం బ్రయోగించిన నతండు దాని
ఖండితధారంబు సేయుటంజేసి ఖండ
పరశువువను నభిధానంబునుం గలిగె
ననుటయు. శాంతి. 6.441.

**ఖండీభూతము** సం. విశ. (అ. ఆ.అ.)
తునియలైనది, ముక్కలైనది.
శా. గాండీవంబు గుణంబు ఘోర రవ
మాకాశంబునం బర్వ వేదండ స్యందన
ఘోటకంబులు మహాస్త్ర క్రూర పాతం
బుల, ఖండీభూతములున్విదారితములు
న్భగ్నంబులుంగా సముద్దండుండై
యదరం గలంగి పఱచెం తత్సైన్య
సంతానమున్. ద్రోణ. 4.306; కర్ణ.
2.282.

**ఖగము** సం. వి. అ. పుం.
పక్షి (ఆకాశమునఁ బోవునది).
తే. ఖగములకు జీవనంబనఁ గలదె
సంగ్రహించినట్టిది యాఁకలికేమియైన
మాకు దొరకొన్నఁ దిందుము. శాంతి.
3.321.

**ఖగముఖుఁడు**
ఒక ముని ముఖ్యుఁడు. సహస్రపాదుఁ
డను మునిముఖ్యుని స్నేహితుఁడు.

సహస్రపాదుని డుండుభమ్ము గమ్మని శపించినవాఁడు. ఆది. 1.156.

**ఖచరుఁడు** సం. విణ. (అ. ఆ. అ.) ఆకాశమునందు సంచరించువాఁడు. దేవతా జాతివాఁడు.

కం. సుర గరుడ ఖచర విద్యాధర కిన్నర యక్ష సిద్ధ తరుణులలో,నర యఁగ నొక్కత వగుదు. విరా. 1.314.

కం. సుర గరుడ ఖచర విద్యా,ధర ఖేచరు లంబరంబుదాత్త ధ్వని సం, ఛరితముగఁ బొగడి ర,మ్మరహరు దివ్య ప్రసవ విరచితార్చన తోడన్. కర్ణ. 3.320.

(ఇచ్చట సమానార్థక ప్రతిపాదకము లైన 'ఖచర', 'ఖేచర' శబ్దములు రెండు నుపయోగింపఁబడుటచే 'ఖేచరులు ఖచరులు' అను వారికి కొలఁది శాఖాభేద ముండియుండునని తలంప వలసి యున్నది- బ్రాహ్మణులలో నాఁడు భేదము వలె. లేదా 'ఖచర' శబ్దమునకుఁ బాఠాంతరమైన(సం.ము) సిద్ధ శబ్దము యుక్తమనియైనఁ దలంప వలసి యున్నది. మూలమునందీ దేవతాజాతి వివరము గానరాదు. శ్లో॥ తతోఽంతరిక్షే సుమహన్నినాద స్సం పూజనార్థం మధుసూదనస్య. దివ్యాశ్చవాచస్సహసా బభూవుర్దివ్యాని పుష్పాణ్యథ సింహనాదాః. సం.భార. కర్ణ. 91.35.

**ఖచితము** సం. విణ. (అ. ఆ. అ.) చెక్కఁబడినది, పొదుగఁబడినది. తాఁపఁబడినది.

వ. ... ఖచిత కాంచన బిందు సందోహంబగు సన్నాహంబు వెట్టికొని .. విరా. 3.144.

**ఖచియించు** సం. స. క్రి. చెక్కు, పొదుగు, తాచు.

కం. ఖచియించిన వజ్రంబుల,రుచులను లొలుపారు సేవిరులు బెరయంగన్. ఉద్యో. 4.123.

**ఖట్వాంగ ధరుఁడు** సం. వి. అ. పుం. శివుడు.

సీ. స్థాణు నుగ్రుని శివు .... శూల ఖట్వాంగధరు .... సౌప్తి. 1.112.

**ఖట్వాంగము** సం. వి. అ. పుం. శివుని యాయుధవిశేషము.

సీ. స్థాణు నుగ్రు శివు...శూల ఖట్వాంగధరు. సౌప్తి. 1.112.

2. కపాలము చివకగల కఱ్ఱ. కపాల దండము (యోగులు యోగినులు ధరింతురు).

సీ. వినుము కర్మము దెల్పుచును గపాలంబున నెత్తిన భైక్షాన్న మేక కాల,మశనంబు గొనుచు ఖట్వాంగ చిహ్నము బ్రహ్మచర్యంబునై యధశ్శయన మాచరించుచు నిట్లు పండ్రెండు వర్షంబులు వ్రతవృత్తి నడపంగ బ్రహ్మహత్య,కిల్బిషంబు దొఱంగు. శాంతి. 1.304.

**ఖడ్గము** సం. వి. అ. పుం.

1. కత్తి.

సీ. చట్టువం బొకచేతఁ బట్టి ఖడ్గము సంకఁ దగిలించి. విరా. 1.211.

బ్రహ్మ లోకముల రక్షింపను రాక్షసుల వధియింపను సాధనంబుగా

దీనిని గల్పించెను. బ్రహ్మ యీ ఖడ్గమును దైత్య సంహరణార్థము శివున కిచ్చెను. శివుఁడు విష్ణువున కొసఁగెను. విష్ణువు మరీచికిచ్చెను. మరీచి భార్గవునకు భార్గవుండనేక మునులకు మును లింద్రునకు నింద్రుండు లోకపాలురకు నిచ్చెను. క్రమముగా మను ప్రభృతులైన మానవేంద్రులు దీనిని బొంది నిజ సంతతికి నిచ్చుచు వచ్చిరి. అందు దుష్యంతుఁడు భరతునకిచ్చెను. ఆ భరత వంశంబునందు ఖడ్గ సంప్రదాయము గలిగివచ్చెను. ఒక ముని అనుగ్రహింప ద్రోణుఁడధిగమించి కృపునకిచ్చెను. కృపునిచేతఁ బాండవులేవురుపడసిరి. దీనికి నక్షత్రము కృత్తిక. అగ్ని అధిదేవత. గురుఁడు రుద్రుఁడు. దీనికి 1)అసి, 2)విశసనము, 3) ఖడ్గము, 4) తీక్ష్ణధారము, 5)దురాసదము, 6) శ్రీగర్భము, 7) విజయము, 8) ధర్మపాలము అని నెనిమిది పూజ్యనామములు గలవు. ఇది ఆయుధములలోఁ బ్రధానమైనది. శాంతి. 3.442; మొ. 450 వ.

(ఖడ్గము ఇచ్చుట అనఁగా ఖడ్గమంత్రమును సాంగన్యాస కరన్యాసముగా నుపదేశించుట అని అర్థము. ఆ మంత్రసిద్ధి పొందినఁగాని ఖడ్గము పనిచేయదు; ఉపయోగింప శక్తి రాదు.)

2. యుద్ధ వ్యాపారము.

కం. దుర్యోధను నింటం దగు, కార్యమునకు ఖడ్గమునకుఁ గలవాఁడై చా,తుర్యంబు మెఱయు కర్ణుని, యార్యత్వము నెల్లచన్న యదియే నెమ్మిన్. ఉద్యో. 1.281.

3. ఖడ్గమృగము.

తే. గొఱియనంబులు ఖడ్గంబునెఱచి గండ,మృగమునందలి పలలంబు మేఁకమాంస, మొక్కఁడొకటికి ఫలమున నెక్కుడండ్రు, పితృ సమర్చన విదులైన పెద్దలధిప. అను. 3.167.

(ఖడ్గమృగము, గండమృగము ఒక్కటిగఁ. శ. ర. చెప్పుచున్నది గాని పై పద్యమునుబట్టి రెండును వేఱువేఱని పై పద్యము దెలుపుచున్నది. బహుశః ఈ రెండును ఒకే జాతికిఁ జెంది ఈషద్భేదము గల జంతువులేమో.)

**ఖతలము** సం. వి. అ. న.

ఆకాశము ('తలము' అర్థరహితము. ప్రదేశము అని భావము.)

కం. మృతిఁ బొంది రాక్షసుఁడై, ఖతలంబుననుండి పలుకు. శాంతి. 1.23.

**ఖద్యోతము** సం. వి. అ. పుం.

మిడుఁగురు పురుగు (ఆకాశమునందుఁ బ్రకాశించునది.)

తే. గొంతికొడుకును దేవకికొడుకు మనము, గనియెదము దినకర నిశాకరులుఁ బోలె,వెలుఁగనయ్యెడ ఖద్యోతవిలసితంబు తోడిదగుఁగాక నీ పెంపు దోఁపఁగలదె. కర్ణ. 2.86.

**ఖద్వయర్తు గుణంబులు** సం. సమ. 3600. శాంతి. 5.46.

**ఖనకుఁడు** సం. విణ. (అ. నికా. అ).

1. త్రవ్వెడు వాఁడు.

వ. అట హస్తిపురంబున విదురుండు

దుర్యోధను దుర్మంత్రంబంతయు
నిమ్ముగా నెఱింగి కడు విశ్వాసి
నొక్క ఖనకు నతికుశలుం బాండ
వుల పాలికిం బుత్తెంచిన. ఆది. 6.158.

**ఖననము** సం. వి. అ. న.
త్రవ్వుట.
తే. ... ఖనన మథనముల నెట్లు
జలముఁ, జిచ్చుఁబుట్టు నమ్మెయి నరు
చేష్ట దైవ,యోగమున సిద్ధిఁ బొందు.
అను. 5.155.

**ఖని** సం. వి. ఇ. ఈ. స్త్రీ.
రత్నములు పుట్టెడు చోటు-గని,
స్థానము.
సీ. ... మహిత విభవ,ఖనియగు శిశు
పాల తనయుండు దోర్దర్ప ధుర్యుండు.
ఉద్యో. 4.109.
సం. వి. ఇ. పుం.
గర్గవంశమునఁ బుట్టినవాఁడు. ఒకా
నొక తపస్వి. ఈతఁడు పరమ తప
మున నొక కన్యఁ బడసి పెంచి దివ
మునకేగెను. శల్య. 2 208.

**ఖనీనేత్రుఁడు** సం. వి. అ. పుం.
వివింశుని కొడుకు. అశ్వ. 1.18.

**ఖరకరుఁడు** సం. వి. అ. పుం.
తీక్ష్ణమైన కిరణములు గలవాఁడు.
సూర్యుఁడు.
కం. ఖరకిరణ తాపమున నురు,తర
దవదాహమున శోషితములైన వనాం,
తర తరుతతి. అర. 4.134.

**ఖరము** సం. విశే. (అ. ఆ. అ.)
గట్టిది, కఠినమైనది, బిరుసైనది.
వ. ... యుధిష్ఠిరానుజాతి నిష్ఠుర
భల్ల భజ్యమాన బలవదరాతి ఖరాస్థి
నిస్వనంబుల వలనను. విరా. 5.60.
చం. కలిసి ఖరంబులైన మునికాళ్ళను
వ్రేయఁగ. అను. 1.232.
2. వాడిమి గలది.
వ. ... అప్పాండవవీరుండు రోషాతి
భీషణుండై ... ఖరనారాచంబునఁ
గ్రూర బాణంబున నక్కుమార సప్త
కంబు సమవర్తి సమీపంబున కనిచిన.
భీష్మ. 3.23.
3. తీక్ష్ణము.
కం. ఖరుఁడు ఖరతేజుఁడవనీ,సుర
పరిభవకారి. అర. 6.275.
4. గాడిద, వేసడము, కంచర గాడిద.
సీ. .... ఉష్ట్ర ఖర గోహయంబుల
యందులో నొక్కటి చందమొంది.
తే. యడఁగి యున్నాఁడు. శాంతి.
4.387.
సీ శకల ఖరోష్ట్ర ఘోటక కుంజ
రంబుల,నేకసహస్రంబు లెలమి
సంఘటించి భారంబు లెత్తించి ..
అశ్వ. 3.156.

**ఖరి** సం. వి. ఈ. స్త్రీ.
ఆఁడుగాడిద.
కం. తురగియు, నుష్ట్రియు ఖరి
యును, గురిసిన దుగ్ధములు నింద్య
కోటి గణితముల్, ధరణీసురాది
జనుల,ప్రారుపునఁ బోయిన నఘంబుఁ
బొందుదురధిపా. శాంతి. 1 321.

**ఖరుఁడు** సం. వి. అ. పుం.
1. రావణుని సవతితల్లి కొడుకు;
శూర్పణఖ యన్న.
వ అతండు (విశ్రవసుఁడు) వార
లకుఁ బుత్త్రప్రదానంబు సేసిన నందు

ఋహ్పోత్కటకు రావణ కుంభకర్ణులును మాలినికి విభీషణుండును రాకకు ఖరుండును శూర్పణఖ యను కన్యకయు మిథునంబై ప్రభవించిరి. ఆర. 6.273.

(చూ. విశ్రవసుఁడు.)

2. ఒకానొక రాక్షసవీరుఁడు. ఇతని రావణుఁడు కపిసేనల పైకిఁ బంపెను. విభీషణుఁడీతని చునుమాడెను. ఆర. 2.20;21.

యాజ్ఞవల్క్యునకు ముగ్గురు కొడుకులు పుట్టిరి వారు 1) చంద్రకాంతుఁడు, 2) మహామేధుఁడు, 3) విజయుఁడు. ఈ ముగ్గురు బ్రాహ్మణోత్తములు. శివ శాపముచే బ్రహ్మవిత్తములైన ఖరుఁడు, దూషణుఁడు, త్రిశిరుఁడు అనువారు జన్మించిరి. వారి శిష్యులు పదునాలుగు వేవురు రాక్షసులైరి. కావున వారి వాక్యములు బాహ్య దృష్టికిఁ బరుషములైనను వాస్తవమునకు సౌమ్యములే. శ్రీమద్రామాయణము. 19 సర్గ. ఖండము. 320. ప. వ్యాఖ్య.

**ఖర్వటము** సం. వి. అ. పుం.

కొండదాపున నాశ్రయించి యుండెడు పల్లె కమ్మరి, పచ్చంగి లోనగు వారుండెడు పల్లె (అని కొందఱు) (శ. ర.) ఒక ప్రక్క గ్రామమును ఒక ప్రక్క నగరమును గలదిగాను నదీ గిరి సమాశ్రయము గలదిగాను నుండు గ్రామభేదము. (సూ. ఆ. ని.)

చం ఆ రాజు నగ్నిదేవుఁడు, గారవమున నడుగ నతఁడు గడుఁ బెంపున నా,హారముగ నిచ్చె గిరి నగరా,రణ్య గ్రామ ఖర్వటాదు లతనికిన్. శాంతి. 2.75.

**ఖలుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)

క్రూరుఁడు, దుష్టుఁడు.

చం ఎఱుఁగవుగాక రాఘవు సుదీర్ఘ ఘనాంబు రూధి .. న,క్కఱ మడి నీకు నిత్తెఱఁగుఁ గాదన కేటికిఁ బొక్క బుద్ధిఁగాఁ,గఱపినవాఁడు చేటునకుఁ గాలము చేరెనొ కాక యిట్టు యిన్. ఆర. 6.32

## ఖా

**ఖాండవ గృహము** సం. వి. అ న.

ఖాండవమునకు ఉనికిపట్టు

కం. పాండుసుతుఁడంత నానా,కాండ సహస్రము నేసి ఘనముగఁ జేసెన్, ఖాండవగృహము నఖండా,ఖండల ధారలకుఁ దూఱఁగాకుండంగన్. ఆది. 8.271

పాండవులు హస్తినాపురమునుండి వెడలిన తరువాత నివసించిన చోటు-ఇంద్రప్రస్థము (చూ.ఇంద్రప్రస్థము)

కం. నెమ్మిఁ జని ఖాండవప్ర,స్థమ్ము నివాసమ్ముఁ జేసి ఆది. 8.67

**ఖాండవము** సం వి. అ. న.

కురుక్షేత్రము దండిలి యొక అడవి పేరు. ఇంద్రుని యొక్క యొకానొక వనము కృష్ణార్జునుల సాహాయ్యమున అగ్నిదేవుఁడు దీనిని దహించి తన అజీర్ణవ్యాధిని బోఁగొట్టుకొనెను. (వివరమునకై చూ. ఆది. 8.250. మొ. 281. వ.)

**ఖాణము** వై. వి

గుణ్ణము మొదలగువానిం బెట్టెడి యులవలు లోనుగాఁగల భక్ష్యము, దాణా.
కం. మునుదివ్యాస్త్రబలంబున,జనియిం
చిన వీరిలోన స ఖాదంబై యొనరిన
ఖాణము మేపెం,దనివు సనం దుకగ
ములకు దర్పమెలర్పన్. ద్రోణ 3.165.

**ఖాతము** సం. వి. అ. న.
త్రవ్వుట
వ. ... వసుమతీఖాత గర్వితులైన సగరసుతులు. ఆ. 1.375.
సం. విశ. (అ. ఆ. అ.)
త్రవ్వఁబడినది
వ. .. అంశుమంతుం డాక్షణంబ చని సగరసుత ఖాత ద్వారంబున సముద్రంబు సొచ్చి. అర 3 69

**ఖాదనము** సం. వి. అ. న.
తినుట.
వ... పిండుగట్టి నిశాచరుఁ నలిరేగి రక్తపానంబును, మాంస ఖాదనంబునుం జేయుచు. ద్రోణ. 2..37

**ఖాది** సం. విశ. (న్. నీ. న్.)
తినునది.
తే. జనునె కమల సుగంధి కాసార
కేళి,కలుప శవఖాదియైన సృగాలము
నకు. అర. 6.201.

**ఖాదిరము** సం. విశ (న్. నీ. న్.)
చంద్ర సంబంధమైనది.
వ. ... ఖాదిరంబులాఱును. .. శ్లేష్మాతక లరు కల్పితం బౌకండునుగా నిరువదియొక్క యూపంబులు. ఆశ్వ. 4..80.

**ఖాద్యము** సం. విశ. (అ. ఆ. అ.)
తినఁదగినది, భక్ష్యము, భోజ్యము.
వ. ... కీచకుండు ముదిత హృదయుండయి నిజ సదనంబునకుం జని వివిధ పధ్యాపంబులొనరించి సముచిత ఖాద్యంబులు సమకట్టి. విరా. 2 82
2. మేఁత, దాణా మొ.
వ. ... పార్థుండు నిజరథంబు సవిశేష కల్పితంబు సేయించి రథ్యంబుల జలపాన ఖాద్య ఖాదనంబులం బ్రబలంబులఁ గావించి పూన్పించి. కర్ణ. 8..12.

## ఖి

**ఖిన్నము** సం. విశ. (అ. ఆ. అ.)
ఖేదము నొందినది, దుఃఖము నొందినది.
వ కౌంతేయాగ్రజుండు. . ..పాంచాలి నాలోకించి ఖిన్నాంతఃకరణుండగుచు బ్రట్లనియె. విరా. 1.102
తే అటుల యిది భవన్మాత ...
ఖ్వగమన,ఖిన్నయైనది. ఆర.3 306.

## ఖు

**ఖురము** సం. వి. అ. పుం.
గొరిజ, గిట్ట.
సీ. ... తురగ ఖురోద్ధూత ధూళి
పర్వెరసిన,వననిధి వండలి వండు
గాఁగ విరా 3..57, శాంతి 5.443.

## ఖే

**ఖేచరుఁడు** సం. వి, అ. పుం.

మింటను జరించెడివాఁడు (ఆకాశ మునందు సంచరించు వాఁడు).

ఉ. ... మేటి మగంటిమిం జూపక వారణలేక పేచరుల్,వెక్కసపుంజ నొచ్చియుఁ జలింపక పోరిరి. పెక్కు భంగులన్. విరా. 3.168

(చూ. ఖచరుఁడు)

**ఖేటకము** సం. వి. అ. న.

డాలు,పలక, కేడెము.

ఉ. ఖడ్గము ఖేటకంబు నుద్దండత గొంచుఁ దేరు డిగి తాఁ గవిసెన్ రయముల్లసిల్లఁగన్. విరా. 5.151.

ఉ. కోపమెలర్ప ఖేటకముఁ బ్రహార కృపాణముఁ గొంచు. ద్రోణ. 2.95.

**ఖేటము** సం. వి. అ. న. ఖేటకము

పలక, కేడెము

వ. ... ఆ ధృష్టద్యుమ్నుండు గడి గొనినం మిడియలు గావించె ... వాఁడును గొనివచ్చి యప్పీడుంబు సారథి తురంగంబుల యంగంబుల వ్రయ్యనేయఁ ... వాల ఖేట పాట నంబు సేసి ... జంత కాండం బులు ... ద్రోణ 5 32 ,

**ఖేదనము** సం. వి అ న

దైన్యము, విన్నఁదనము, దుఃఖము.

ఆ. ... తమోగుణము లవ,కాక మోహ జహూతరాః స వాచ ప్ర,మాది మౌర్ఖ్య ... ఖేదనములు. శాంతి 6.98

**ఖేదము** సం. వి. అ. పుం

1. దైన్యము, విన్నఁదనము, దుఃఖము, వగపు.

వ. ... (ధర్మజుఁడు) అనిలతనయు నిరీక్షించి తత్కాల జనితంబయిన ఖేదంబునం దొరఁగ సమకట్టు బాష్ప జలంబుల మగుడ నింకించుచు నిట్టూర్పులడంచి ధైర్యంబవలంబించి యిట్లనియె. విరా. 1.73, కర్ణ. 2.58.

2. పరిశ్రమము, మిక్కిలి అలపు.

వ. .. ... నాఁడతి వ్యాయామ ఖేదంబున సుప్తుండైన వాని సర్పా ... గృష్ణ సర్పంబులం బట్టి కఱపించిన నాతండు వజ్రమయ దేహుండు గావున ... అది 3.13.

**ఖేలగమన** సం. విణ. (అ. ఆ. అ.)

విలాసయుక్తమైన నడక గలది.

తే. అబల యిది భవన్మాత ... ధ్వగమన, ఖిన్నయైనది గజరాజ ఖేలగమన, దీనికె త్తికొని నడువవమ్ము మా న,మీపమునకు సుతుని ... మించెనప్పుడు ఆది. 3 306

**ఖేలత్** సం. త్రి.

నటించుచున్న, క్రీడించుచున్న

మధు ప్రగ్గర —. ... కుంభభృంగ చూలా సౌ ప్తి 1.238.

**ఖేలన** సం. వి. ఆ. స్త్రీ ఖేలనము

క్రీడ, ఆట, విలాసము

ఉ గోత్ర మహా మహీధర నికుంజ ములన్ విపినంబులం గురు, క్షేత్ర మునం బ్రకామగతి ఖేలన నొప్పి మహాస్వసేనుఁడై,ధాత్రిఁ ... పవిత్ర మించు...లక్షకుఁడు మాకుఁ బ్రసన్ను డయ్యెడున్. ఆది. 1.107

**ఖేలనము** సం. వి అ న

క్రీడ, ఆట.

చం. మునివర శాపసంభవదమోఘ
గతిన్ ముసలంబు సాదృతంబును
నతిదారుణంబు నగు భూరి సముద్భట
శక్తి ఖేలనంబున ముసలత్వ విస్ఫు
రణముం గలిగించె. ... మౌస. 55.

**ఖేలము** సం. విణ. (అ. ఆ. అ.).
విలాస యుక్తము.
(చూ. ఖేలగమన).

## ఖ్యా

**ఖ్యాతము** సం. విణ. (అ. ఆ. అ),
ప్రసిద్ధము, వాసికెక్కినది.
ఉ. ఈతఁడ జాతశత్రుఁడు ... అర్థ
సిక్తాంప సంపద,ఖ్యాత చరిత్రుఁడీ
చిఱుత గద్దియకుం దగఁడే నరేశ్వరా.
విరా. 5 321.

**ఖ్యాతి** సం. వి. ఇ స్త్రీ.
ప్రసిద్ధి, వాసి.
కం. పాతివ్రత్యము గలిగిన,నాతి
యనఁగ దైవమన జనస్తుత వేతే,
యాలత ధర్మార్థ సుఖ,ఖ్యాతులు
సద్భార్యవలనఁగాదే కలుగున్ అను.
2.2 9, అశ్వ. 1.221.

2. మహత్తత్త్వము, (వేదాంత)
జ్ఞానము.
సీ. అవ్యక్తమున మహత్తత్త్వముద
యించు,నది బుద్ధి మతి ధృతి ఖ్యాతి
సంవి,దుపలబ్ధి నామంబు లొంది
యెందును గని,విని చని కావించి.
విభుతనొప్పు. అశ్వ. 2.135.

## గ

**గంగ** సం. వి ఆ. స్త్రీ.
భాగీరథి. హిమవత్పర్వతము నుండి
ప్రవహించుచున్న యొకానొక నది
భగీరథుఁడు దీనిని ఆకాశమునుండి
భూమికి తెప్పించెను ఆకాశమున
నుండి శంభుని శిరస్సుపైఁ బడెను.
అందుండి శీతాద్రిపైఁ బడెను.
అందుండి భూమిపైఁ బడెను. అందుండి
పాతాళమునకుఁ బ్రవహించెను
ఎం. గంగయుఁ దుంగభద్రయు ...
తామ్రపర్ణియు నను మహానదులు
మఱియు ననేక నదీద్వీశేషంబులును
గలిగి... భీష్మ. 1.38.
చూ గంగాదేవి.

**గంగపట్టి** మి వి.
గంగాదేవి కొడుకు భీష్ముఁడు.
తరువోజ పరమ హితంబుగఁ బలి
కిరి గంగపట్టియు విదురుండు. స్త్రీ
2 52, ఆశ్ర 1.134

**గంగపుత్రుఁడు** సం వి
గంగకొడుకు, భీష్ముఁడు.
వ. అని యిట్లు తుల స్తోత్రంబునఁ
బూజించి గంగపుత్రుఁడు మదిలో,న
నమః కృష్ణాయ యనుచు,వివశ శిర
స్కుఁడయి మ్రొక్కి విశ్రుత భక్తిన్
శాంతి 2 56.

**గంగమడుపు** వి.
ఒకానొక పుణ్యతీర్థము.
వ ... గంగమడుపున నొక్క
నదూపంబు మూడు కోట్ల తీర్థంబులు

సన్నిహితంబులయి యుండు నందుఁ గృతస్నానులయిన వారికి తీర్థస్నాన ఫలంబగు. అర. 2.267.

**గంగాకూలము** సం. వి అ. న.
గంగానదియొక్క సమీప ప్రదేశము. ఇచ్చట యుద్ధ సన్నద్ధమై దుర్యోధ నుని దండు విడిసెను.
కం. ఇత్తెఱంగునఁ గురుజాంగలం బున . .గాలకూటంబున గంగాకూలం బున . విచ్చలవిడి విడిసి . యెలమి మిగిలియున్నంత . ఉద్యో. 1.228.

**గంగా గోమతీ సంగమము** సం. వి. అ. పు.
గంగానదియు గోమతీనదియు కలిసిన చోటు; మార్కండేయ తీర్థము
వ .. మార్కండేయ తీర్థంబయిన గంగా గోమతీ సంగమంబాడియు బ్రహ్మకల్పితంబయిన యూపంబుఁ బ్రదక్షిణంబు సేసియు వాజపేయ ఫలంబు వడయుదురు. అర. 2.273

**గంగా ఘోషము** సం. వి. అ. న.
ఒకానొక పుణ్యతీర్థము.
అరణ్యవాస కాలమున ధర్మజుఁడు దీనిని సేవించెను అర. 2.314.

**గంగాదేవి** సం. వి ఈ. స్త్రీ.
స్త్రీరూప ధారిణియైన గంగానది.
తొల్లి యిక్ష్వాకు వంశమున మహాభి షుండను వాఁడు పుట్టి మహాధర్మ పాలుడై వేయి యశ్వమేధములను నూఱు రాజసూయములను జేసి యింద్రాది దేవతలను తృప్తి పఱచి దేవలోకమునకుఁ బోయి యందు దేవర్షి గణములతోఁ గలిసి బ్రహ్మదేవుని గొల్చుచుండెను. ఆ సమయమున గంగాదేవి స్త్రీరూప ధారిణియయి బ్రహ్మసభకు వచ్చెను. ఆమె కట్టిన వస్త్రము గాలికిఁదొలగియూరుమూలము గనఁబడునటులఁ దొలఁగెను. దేవత లెల్లరు పరాఙ్ముఖులైరి. మహాభిషుఁడు సాభిలాషుఁడై దానిని జూచెను దాని నెఱిఁగి బ్రహ్మదేవుఁడు మహాభిషుని మర్త్యుఁడుగాఁ బుట్టుమని శపించెను. మహాభిషుఁడు ప్రతీపుఁడను మహా రాజునకు శంతనుఁడను పేర జన్మిం చెను. గంగయు ఆ మహాభిషుని మహా నుభావంబును రూప సౌందర్యంబు లను దనయందలి యభిలాషయు నెఱింగి తానును మన్మథ శర బాధిత యయి వానిన తలంచుచు మర్త్యలోక మునకు వచ్చెను. మార్గమధ్యమున వసిష్ఠ శాపగ్రస్తులై మర్త్యులుగా పుట్టు టకు భూలోకమునకు వచ్చుచున్న అష్ట వసువులు ఆమెను కలిసికొని తమ్ము నామెగర్భమునఁ బుట్టునటు లను బుట్టినవెంటనే మొదటి యేడ్వు రను నీళ్ళను వదలునట్లును ఎనిమిదవ వాఁడు, దీర్ఘాయుష్మంతుఁడుగ నుండు నటుల ననుగ్రహింపఁ బ్రార్థించిరి. ఆమె అంగీకరించెను.

ఒకనాఁడు ప్రతీపుఁడు గంగానది యొడ్డున యమ నియమ వ్రత పరా యణుఁడై యుండ గంగ స్త్రీరూపము ధరించి వచ్చి యాతని కుడి తొడపై గూర్చుండి తన మన్మథ వికారమును వెలిబుచ్చెను. ప్రతీపుఁడామెతో "నేను వ్రతశీలుఁడను, కుడితొడపైఁ

గూర్చుండు స్త్రీని భార్యగాస్వీకరింపఁ దగదు. కావున నా కొమరునకు భార్య వగుము" అని పల్కెను. మహాభిషుఁడు ప్రతీపునకు శంతనుఁడుగఁ బుట్టెను. అంతని తాఁజేయు పనికడ్డు చెప్పకుండు నియమముతో గంగాదేవి వివాహమాడి సప్త వసువులను గని నీళ్లవైచి అష్టమ వసువుకు నీళ్లవైవ గొంపోవుచుండ శంతనుఁడు వారింప విడ్డను వదలి స్వస్వరూపము దాల్చెను. అతఁడే భీష్ముఁడు. ఆది. 4.121, మొ 162. వ.
(చూ. జహ్నుఁడు.)

**గంగాద్వారము** సం. వి. అ. న.
ఒకానొక పుణ్యతీర్థము హరిద్వారము.

క౦. ధారుణిలోనను స్వర్గద్వారంబను బుధ నిషేవితంబగు గంగా,
ద్వారంబాడిన ధన్యుఁడు, జేయును శతకోటి తీర్థ సేవాఫలముల్. అర. 2.270.

తే. ఉచితఫలమున గంగాద్వారమునను కోటితీర్థమునను కుశావర్తమునను బిల్వకమున సుస్నాతుఁడై పాపరహితముగ వెలుఁగి నాకలోక విహారంబు సేయుఁ బో వాఁడు. అను 2.74.

(ఇది గాంధారీ ధృతరాష్ట్రులు కుంతీ సమేతులై నివసించిన ఆశ్రమము సమీపమున నున్నది. ఇచ్చట వీరి తీరమున స్నానము చేయుచుండురు. వీరి సమీపముననే అగ్నిప్రవేశము చేసిరి.)

వ. ఒక్కనాఁడు వారలందఱు గంగాద్వారంబునఁ గృతస్నానులై యాత్రికుల బృందమునకు వచ్చుచుండ. ఆశ్ర. 2.150.
(గంగానది పర్వతముల వరుసనుండి సమతల భూమిఁ ప్రవేశించిన స్థలమనియు, ఇచ్చట భరద్వాజుని యాశ్రమము గలదనియు ప్రతీపుఁడిక్కడ తపస్సు చేసెననియు మూలమునఁ గలదు.)

**గంగాధరుఁడు** సం. వి. అ. పుం.
గంగను శిరస్సుపైన ధరించిన వాఁడు—శివుఁడు.

కం. సుర ముని సిద్ధ గణంబులు,
పరివేష్టింపంగ నతని పాలికి గంగా,
ధరుఁ డేగుదెంచి నెవ్వగఁ బొరయు
నతనితోడఁ గరుణఁ బొంపారి పోవన్. శాంతి. 6.337.

**గంగా యమునా సంగమము**
సం. వి. అ. న.
గంగానదియు యమునానదియుఁ గలిసినచోటు. పుణ్య తీర్థము, ప్రయాగ. అలహాబాదు.
ఇందు స్నానము చేసినవారు రాజసూయాశ్వమేధులయు సత్యవాదులయుఁ బుణ్యలోకంబు వడయుదురు. అర. 2.281.

**గంగా సరస్వతీ సంగమము** సం. వి. అ. న.
గంగానదియు, సరస్వతీ నదియు గలిసిన చోటు. పుణ్య తీర్థము
ఇచ్చట స్నానము చేసినవారు పుణ్యలోకంబుల వడయుదురు. అర. 2 271.

**గంగా సాగర సంగమము** సం. వి. అ. న
గంగానది సముద్రములోఁ గలియు చోటు ఇందు స్నానము చేసినవారు శతాశ్వమేధ ఫలంబు పడయుదురు. అర. 2.275.

**గంగా సుతుఁడు** సం. వి. అ. పుం.
గంగాదేవి కొడుకు, భీష్ముఁడు.
కం. ... కృప ద్రోణ విదుర గంగా సుతులన్ వ. వారి వారి మందిరంబు లకుం జని కని ఉద్యో. 1 230.
(చూ. గంగాదేవి)

**గంగోద్భేద తీర్థము** సం. వి. అ. న.
ఒకానొక పుణ్యతీర్థము.
ఇందు స్నానము చేసినవారు వాజపేయ ఫలంబుఁ బడయుదురు. అర. 2.273.

**గంట** దే. వి.
గడ్డిదుబ్బు, తృణ స్తంబము.
వ. ఏమాతని పితృ పితామహులము, మాపట్టిన యవురుగంట వేళ్లెల్లం గాలుఁడు మూషక వ్యాజంబునఁ బర తరంబ కొఱికెను నొక్క వేర తక్క యున్నది. ఆది 2.143.
గడ్డికాడకు గనుపు (గంటు) లుండును గాన దుబ్బు గంటయై యుండవచ్చును. గనుపులు గలిగియుండునది గంట.

**గంటి** దే. వి. (√ గంటు)
గాయము, క్షతము.
వ ఇవ్విధంబున వ్రేటువడి యజాత శత్రుండలుక గదురను వ్యాపియుండు తోడఁ ... చెనసు జూడ్కి మలంగ నూరకుండె ... నమ్మారీచత్నంబును ... యంబునఁ జేరి వ్రేటు గంటిఁ దొరఁగు రుధిరంబుఁ బనయుత్తరీయం బున మెత్తన యొత్తి. విరా. 5.260.
సీ. ... విను మొక్కనాఁడ త్తపస్వి వ్రేల్నాటి దర్భగంటిఁ గూరయసరు - గాఱిన నర్తించె నతఁడు తపము సిద్ధి కాల్మఁ బొంగి. శల్య. 2.160.

**గంటు** దే. వి. గంటి.
1. గాయము, క్షతము.
కం. గురుముఖ బహు రథిక శరో, త్కరములచేనైన క్రొత్త గంటును సుమనో,భరిత నవ కర్ణికార,స్ఫురితా చల యుగము భంగిఁ బొలిచిరి చూడన్. ద్రోణ. 3.177.
2. వెండ్రుకల ముడి.
అ. బలియుఁడపుడు వెండ్రుకలు పాచి ముడిచి గం,టెనఁగఁ దాల్చి వీరరసిక వృత్తి,నుద్ధతుండు మల్లయుద్ధ ప్రసా ధనం,బమర నిలిచె వేడ్క నమిత బలుఁడు. సభా. 1.200.
(గ్రంథికి వికృతి యని కొందఱు. 'గ్రంథి'కి 'కంతి' వికృతి గావచ్చును గాని 'గంటి' వికృతి యనుట వికృత ముగానే యుండును.)

**గంటుపెట్టు** దే. స. క్రి. (గంటు + పెట్టు)
(కోపాదులచె) ముడివడఁ జేయు, ముడుచుకొను
వ. ... ఏనిట్టిమాట వినంజాలననుచు మొగంబు గంటుపెట్టుకొని దిగ్గన లేచి పోయె ఉద్యో. 3 172; ఉద్యో 4.2
శ్లో॥ ఇత్యుక్త్వా భరతశ్రేష్ఠో వృద్ధః పరమ మన్యుమాన్. సం. భార. 87 23

**గండ** సం. వి. అ. స్త్రీ.
సప్తర్షుల దాసి.
వ. ... అయ్యరుంధతికి ఒకపరిచారికయై గండ యను చేడియ వర్తించు. అను. 3 209.
శ్లో॥ సర్వేషామథ తేషాం తు గండా౽భూత్పరిచారికా శూద్రః పశుసఖశ్చైవ భర్తాచాస్యా బభూవహ. సం. భార. అను. 140.5. (నిర్ణయ.)
శ్లో॥ సర్వేషామథ తేషాం తు గండా భూత్కర్మకారికా. సం. భార. అను. 93.22.
(ఇచ్చటఁ బాఠాంతరమైన 'చండ' యుక్తముగాఁ దోఁచదు.)

**గండకి** సం. వి. ఈ. స్త్రీ.
గంగానదికి ఉపనది యగు ఒక యేఱు. కాలకూట, శోణ, గండకి, సదానీర అను నేఱులు ఒకే పర్వతమునఁ బుట్టినవి. కృష్ణ భీమార్జునులు జరాసంధుని జంపఁబోవునపుడు దీనిని దాఁటిరి. సభా. 1.171.

**గండడంగు** దే. అ. క్రి.
**గండడఁగు**
పౌరుషహీనుఁడగు. నిస్తేజుఁడగు.
కం. భీమసేనుఁదాఁకి నొంచిన, గండడఁగక యతఁడు. ద్రోణ. 4 153
తే. భంచనంబునఁ బినయుండు గండడఁగి, పోకి విని తీవ్రవేదంబుఁ బొంది యంబికా తనూభవుఁడప్పు డా సూతపుత్త్రి, నడిగె నుత్తరవర్తన మాదరమున. భీష్మ. 3.3; ద్రోణ. 4.32.
2. ముదియు, వయస్సు చెల్లు.
తే. ముదిసి ధనేశుఁడగు న, రుండు

ప్రాయంబునాఁడీక గండడంగి, తొంటి భవమునసీగిఁ బొడగిసతఁడు అను. 5.91.

**గండడఁచు** | దే. స. క్రి.
**గండడంచు** |
మదమణఁచు, ఓడించు.
వ. ... కౌరవులు గవిసినన్ గండడంచి గాండీవిం గనుంగొని. ద్రోణ. 4.255.
2. చంపు, సంహరించు.
వ. .... కౌరవులు గవిసినం గండడంచి కడచి = గాండీవిం గనుంగొని. ద్రోణ. 4.255.

**గండభైరవుఁడు** సం. వి. అ. పుం.
పిరులకు భయంకరుఁడు.
మత్తకోకిల. పరగండ భైరవ ... ఆది. 3.228.

**గండమరు** దే. అ. క్రి.
పౌరుష మొప్పు.
ఉ. గండమరంగ నిల్చి చెలికాఁడ్రయి క్రమ్మఱ వత్తురిద్దఱున్. విరా. 3.167

**గండము** సం. వి. అ. పుం.
కపోలము, చెక్కిలి.
తే. . కన్నుఁగవ సమ్మదాశ్రులు గడలుకొనుచు, గండ పులకాంకురము లతో గ్రమ్ముదేర. విరా. 5.240; ద్రోణ. 5.276.
2. ఏనుఁగుచెక్కిలి.
వ. ... అమ్మహాబల సింధురంబు గండతలంబునం దొరుఁగు నెత్తురను మదంబున మత్తకరి ననుకరించుచు. శల్య. 2.266.

(పై రెండు అర్థములను నిదే యుదాహరణము.)
మత్తకోకిల ... వైరివే, చండ గండ విదారి ఘోర తరాసి భాసి ఘూర్జరా. ఆది 3.208.

**గండమృగము** సం. వి. అ. పుం.
ఖడ్గమృగము జాతిలోనిది. (చూ. ఖడ్గమృగము.)

**గండరించు** దే. స. క్రి.
(√ గండరువు.)
పడియచ్చు మున్నగు వానిచే విగ్రహములను నిర్మించు, చేయు.
గీ. ... ప్రళయకాలానలమును, గండరూపంబు కరణి భీముఁడతి భయంకరాకారత నతిశయిల్లె. విరా. 2.134.

**గండరువు** దే. వి.
పడియచ్చు; ఒత్తి రూపమేర్పడునట్లు కొట్టి, మైనము మొదలగువానిని తొలచి చేసిన అచ్చు; అట్టి అచ్చునఁ దీసిన ప్రతికృతి.
చం. కరువునఁ బోసిరో విధుని కాంతి సుధాబ్ధి తరంగఁ దెచ్చి గం, డరువొనరించిరో హరు జటాస్థలికిం దొడవైన యేటి పెన్నురువునఁ జేసిరో యన మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లు సుందర తురగోత్తమంబు దమ దవ్వుల గాఁచిరి వారలోచనల్. అను 1.183.

**గండశైలము** సం. వి. అ. పుం.
కొండనుండి జారిపడిన పెద్దబండ.
శా. ... సురారి శీర్షములు డొల్లె ... మన గండ శైలములతో నూహింప తుల్యంబులై. అర. 5.296.

**గండి** దే. వి.
1 సందు, అవకాశము, తెరపి.
ఉ. ... వాహము వారి యమ్ములన్ గీఱఁగ నొండు పెద్ద గొని ... యెలర్పగి నేసిరెమ్మెయిం, బీఱఁడ గండి గాంచి చనుతేరి పథంబున బోవ వారికిన్ ద్రోణ. 3.83.
2. సన్నని లోఁతైన పొడవైన గొయ్యి.
ఆ. .. రాతిరెల్ల నుఱికి పవన తనయుఁ డిటుఁ బవలు నడచె ల్లిక్కటి యడవి ముండ్లు గండ్లు ... తెరలి ఆది. 6.161.

**గండు** వై. వి. (సం. గండక; క. గండు)
1. మగతనము, మగటిమి. పౌరుషము బలము, పరాక్రమము ... ముల, బలము, పరాక్రమము.
ఉ. .. గండమదంబు ... కాల్త్రొక్కి ... విరా 3.166.
విశే.
మగజాతిది. మగది.
సీ. చంపలఁ జిగురాకు జిలిబిలి యాడుచు నలి చెలంగింప గండుఁ గోయిలల సొంపు. అను. 1.181.

**గండుఁగోయిల** సం. వి.
మగకోయిల. (చూ. గండు. విశే.)

**గండుఁడు** సం. వి. అ. పుం.
శూరుఁడు. వీరుఁడు
మత్తకోకిల ... పరగండ భైరవ ... ఆది. 3.228

**గండు నెఱయు** అ. క్రి.
పరాక్రమము చూపు.

నీవు వేగమ గంత నెఱసి యుధుల
ప్రీతి బొంది(జేయుచు గెలవోలె
నయ్యె. ద్రోణ 2 377.

**గండు మిగులు** అ. క్రి.
విజృంభించు చెలరేగు
వ. దప్పిడించుచుం బోరు భగదత్తుం
గనుంగొని గండు మిగిలి కురు
విభుండు గురు కృపాది యోధవీర సమే
తంబుగా నడచిన. భీష్మ. 3.152.
కం. పాండవ పాంచాలాదులు, గండు
మిగిలి బెట్టు దఱుమ( గౌరవబల
మొందొంట నలంగెడు. ద్రోణ.
5.95.
వ. . శ్రీమంతి గాంగేయుండు గట్టి
డురగా నిలిచి గండు మిగిలి యొప్పె
భీష్మ. ..30

**గండు మీఱు** అ. క్రి.
పొగరున చెలరేగు.
సీ ... లంకియతోన గండుమీఱి,
పాఱె నక్కొండియల్. శాంతి. 4.40.

**గంతవ్యము** సం. విశే. (అ ల. అ.)
పోదగినది.
సీ. .. మతి తపస్స్వాధ్యాయ రతు
లకు గంతవ్యమవోట. అను. 4.70,
శాంతి 6.90; అశ్వ 2..3.

**గంధకము** సం. వి. అ. పుం.
ఉపరసములలో( జేరిన ద్రవ్యము.
ఉపరసములు ఎనిమిది
శ్లో॥ గంధాశ్మ శారికా సీస కాంక్షీ
తాళ శిలాంజనం, కంకుష్టం చేత్యు
పరసాశ్చాష్టౌ పారదకర్మణి (రస
రత్న సముచ్చయము. తృతీయా
ధ్యాయము)

అగ్ని దేవుడు తన శరీరమును విడిచి
ధరాతలంబు ప్రవేశించినపుడు అతని
చేత విడువబడిన దేహము పంచ
భూతమున గంధకముపుట్టెను. ఆర.
5.170.
పార్వతీ దేవియొక్క రజస్సు గంధక
మైనది.
(రస రత్న సముచ్చయము–తృతీయా
ధ్యాయము – గంధకోత్పత్తి) ఇది
రంగులనుబట్టి మూడు విధములుగను
నుండును. అమరశిల నెల్లికాయ అని
ఇప్పుడు రెండురకములు ప్రసిద్ధిగా
వాడుకలో నున్నవి.

**గంధకారిక** సం. వి. ఆ. స్త్రీ. వాసన
ద్రవ్యముల నాయితపఱచు పనికత్తె,
సైరంధ్రి.
తే గంధకారికా వేషంబు కతన
మూర్తి, యుజ్జ్వలత్వంబు మఱుపడి
యుండ( బాండు, తనయ మహిషి
యంచితగతి(, జనగ రాజవీథి(
బౌరజనులెల్ల చూచి. విరా.
1.294.

**గంధగజము** సం. వి. అ. పుం.
మంచి పరిమళము గల ఏనుగు.
"యస్య గంధం సమాఘ్రాయ న
తిష్ఠతి ప్రతిద్విపాః, స వై గంధగజ
నామ నృపతే ర్విజయావహః–ముద్రా
రాక్షసము. 2 7." వ్యాఖ్య.
ఏ ఏనుగు వాసనను ఆఘ్రాణించి
ఏనుగులు ఎదురుగా నిలువలేవో అది
గంధగజము ఇది రాజునకు జయము
గలిగించును.
వ ... అభ్రావంతుం బోదివి సెల

కట్టెల వాణ్ల డొంకెలపోట్ల నొప్పించిన ఐరిగోలం పోటులు తాఁకిసంగినిసిన గంధగ.. చందింపై. భీష్మ. 3 91.

ఇట్లే గంధదంతావళము విరా.3.156.

**గంధమాదనము** సం. వి. అ. పుం. న. ఒకానొక పర్వతము (ఇది మేరువు నకుఁ దూర్పున నున్నది, సుగంధి వనములకుఁ బ్రసిద్ధము)

అర్జునుండుత్తర దిగ్విజయ యాత్ర సేయునపుడు దీని నతిక్రమించెను. సభా. 1.235.

నరనారాయణులిచ్చట తపస్సుచేసిరి ఆ సమయమున దంభోద్భవుండను రాజు ... లేరంచు గర్వించి వీరిపైని వచ్చెను నరుఁడు కుశముష్టి నస్త్రాల విశిఖవృష్టి గురిసి యాతని సేనను గూర్చి యాతని భంగపెట్టి పట్టి విడిచెను ఉద్యో. 3.287.

ఈ గంధమాదనంబున నారాయణుఁడు తపము సేయుచుండఁగా ... దక్షుని యజ్ఞంబునకలిగిన అది ప్రీతిం ఒఱలెంచి నారాయణుని యురస్థలంబు నొంచెను. ఆ కారణమున నాతని కేశములు ముంజకేశములుగాఁ జేసి ముంజకేశుఁడను పేరాటని వచ్చెను శాంతి. 6.44.

పాండవులరణ్యవాస కాలమున గంధమాదనయాత్ర సలిపిరి. అప్పటిని పెట్టిదమగు గాలివాన గొట్టి చిప్పిల్ల యిరి. భీముఁడు ఘటోత్కచుఁడు వచ్చి వారినందఱ సుర క్షిత ప్రదేశమునకుఁ జేర్చెను అర. 3 291, ద్రోణ 5 257.

**గంధము** సం. వి. అ పుం.

సువాసన, పరిమళము

గీ. కలపంబు లభినవ గంధంబు లుగఁ గూర్చి కమ్మపూ నలముదు నమవుగాఁగ. విరా. 1 167, విరా 1.147.

2 ఉబుఁకుఁ ... వచ్చిన లేపన ద్రవ్యము, గంధము, చందనము. కం. ఉత్తమ కన్యాజనములు, సుత్రవ యుసు గంధమాల్య యుక్తముగ గుమారోత్తము ... నందగు, నత్తెఱఁగ సంఘటించు వభిరామము గాను. విరా. 5.243.

3. కుసుమాదుల పరిమళము ... ఇది తొమ్మిది విధములు.

1) ఇష్టము, 2 అనిష్టము, 3) మధురము, 4) కటువు, 5) నిర్హారి, 6) సంహతము, 7) స్నిగ్ధము, 8) రూక్షము, 9) విశదము

1) ఇష్టము-కస్తూరికాది; 2) అనిష్టము - ... 3) మధురము - మధుపుష్పాది, 4) కటువు - మరిచ్యాది; 5) నిర్హారి - ... హింగ్వాది, 6) సంహతము - చిత్రగంధము అనేక ద్రవ్యమిశ్రము, 7) స్నిగ్ధము - సర్పిస్సప్త ఘృతాది, 8) రూక్షము-సర్షపతైలాది, 9) విశదము-శాల్యన్నాది

ఉం. ... గవు ఖేతమున చిత్తమున శాంతి. 2 303

కం. అసమాలంఒ మకాఢ్యము. ఏస గంధ స్పర్శ రూప రహితంబగుటం, బ్రసరించు నింద్రియములను వసం బుగా దొందం ఒరమవస్తువు పుత్రా. శాంతి. 4.174

**గంధర్వతీర్థము** సం. వి. అ న.
ఒకానొక పుణ్యక్షేత్రము.
వ. ... పదింపడి గంధర్వ తీర్థంబు నకు నేఁగె నది విశ్వావసు ప్రభృతి గంధర్వ తపస్సిద్ధి స్థానంబు. శల్య. 2.157.

**గంధర్వ రాజు** వి.
గంధర్వులకు రాజు. చిత్రరథుఁడు
వ. గాంధారి నందనుండు గంధర్వ రాజుచేతం బట్టుపడిన యప్పుడు.విరా. 4.149.

**గంధర్వి** సం వి. ఈ. స్త్రీ.
సురభికిఁ బుట్టినది. గుఱ్ఱములను గన్నది. ఆది. 3.7 .

**గంధర్వుఁడు** సం. వి అ. పుం.
దేవతలలో నొక తెగవాఁడు.
వ. గాంధారి నందనుండు గంధర్వ రాజుచేతం బట్టుపడిన యప్పుడు పదు నాలుగ్వే వేల గంధర్వుల జయించి యతని విడిపించితి. విరా. 4.149.

**గంధవతి** సం. వి. ఈ. స్త్రీ
మత్స్యగంధి, సత్యవతి (వ్యాసుని తల్లి).
వ.. గంధవతీ నందనునకు గాంధారి రాజ నందన ల క్ష్మి... (చూ. మత్స్యగంధి.) స్త్రీ. 1. 53.

**గంధవహుఁడు** సం. వి. అ. పుం.
గంధమును కొనిపోవువాఁడు, వాయు దేవుఁడు. గాలి
కం. . ఆచార్యునిపై గంధవహ సుతుఁడు గవియ న,మందగతి నెవ్వఁ డాఁగు మన యోధులలోన్. ద్రోణ. 1.88.

**గంధవాహుఁడు** సం. వి. అ. పుం.
గంధవహుఁడు.
వ....కౌరవులకు విపరీతంబులునైన గంధవాహాది నానానిమిత్తంబు లను సంధించి ద్రోణ. 3.19.

**గంధసలిలము** సం. వి. అ. న.
వాసనగల నీరు, పన్నీరు మొ.
వ.... మంగళ తూర్య నాదంబులును ఒరస్పర గంధసలిల సేచనంబులును గీత వాద్య నృత్యంబులును నాదిగాఁ గలవివిధ శుభాచారంబులం బ్రవర్తింప నియోగింపవలయు విరా. 3.237.

**గంధికుఁడు** సం. వి. అ. పుం.
పరిమళ ద్రవ్యములనమ్మె వర్తకుడు.
కం. ఘోరాగారులు మాలాకార గృహంబులకు గంధిలగృహంబులకుం దారరిగి ముప్వురు బలాత్కారంబునఁ గొనిరి పుష్పగంధములొప్పన్. సభా. 1.177.

**గంభీరత** సం. వి. ఆ. స్త్రీ.
గాంభీర్యము.
కం బలదస్వన గంభీరత, నెలుఁ గొప్పఁగ ఉద్యో. 3 256.

**గంభీరము** సం. విణ. (అ ఆ. అ.)
1. లోఁతు గలది (సముద్రము మొ.)
స్రగ్ధర ... దుర్వార వారోఘ గంభీ

రాలంభస్య ప్రౌఢ వేగంబుగుచు జల
నిధి . ఆర. 7 16

2 మంద్రము, ధ్వని.

కం తగు శంఖ కాహళాదిక,మగు
మంగళ తూర్య సంచయము గంభీ
రం,బుగ మ్రోసె జయము వెలుపుచు,
జగదీశ్వరు మ్రోల నాకసము దీటు
కొనన్ ఉద్యో. 4.120.

**గగనము** సం. వి. అ న.

ఆకాశము.

సీ. .. గగనభాగంబెల్లఁ గప్పి
క్రాలుచు బెగ,డడరించె నుగ్రంపుఁ
బనిగపటప్పు. విరా 4. 80.

2. ఆకాశ తత్త్వము.

ఆ విను మహన్మనో గగన పవనా
నల,సలిల భూములఁగ సంభవించు
మహిత విభవముల గ్రహంబున నేడు
రూ,పములు జన్మ జనక భావమొందు.
శాంతి 5 9.

3 (గణితము) శూన్యము, సున్న

తే గగన యుగళ వేద నేత్రంబు
లును శాంతి 5.46

**గగన మూర్ధుడు** సం. వి అ. పుం.

కేకయ రాజయి పుట్టినవాఁడు. ఆది.
3 80

**గగన యుగళ వేద నేత్రంబులు**
సం సమ.

2400

**గజకర్ణుఁడు** సం వి. అ. పుం

1 కుమారస్వామి సైనికులలో
ఒకఁడు.

వ ... జన్యులుబలఁ జిత్రాభరణ
వర్మాయుధ ధరులును వివిధ ప్రకారా
కారులు నగు గజకర్ణ వికుంఠ కుము
దాదులైన సైనికులు మెండి యుల్ల
సిల్లిరి శల్య. 2. 83

2. ఒకానొక యక్షుఁడు.

వ. ... వరాహకర్ణ గజకర్ణ పూర
భద్ర హేమనేత్ర విభీషణ పింగళ
ప్రభాకాదులగు యక్షులును సభా.
1.76

**గజతిథి** సం వి. ఇ పుం

అష్ట దిగ్గజములు అధిపతిగాఁగలవు
తిథి దశమితిథి.

సీ ... వసు,గజ ధర్మ విష్ణు వి త్తజ
తిథులందేక,శత జంతువులను గోవ
యముఁ గన్యలును ద్విజ బ్రహ్మ
వర్చస్వి పుత్రికులను ధనము గల
వాఁడు. 3. 6 .

**గజపురము** సం. వి. అ న.

హస్తిపురము, కౌరవ రాజధాని.

వ ఇవ్విధంబున గజంబులు పోలిన
గజపురనాథుండు రోషంబున మడి
శిబి. భీష్మ. 3.1 2

**గజము** సం వి అ పుం.

ఏనుగు. (భద్రము, మంద్రము,
మృగము అని గజజాతులు మూఁడు.
త్రివిధ గజములకును మాఁదేవిములే
అరాకము, అప్రాకము, మద్యమి
పన్నము, వామనము అను నామములు
గలవు. మఱియు పిష్టకము, ప్రాకమి
పూతనము, మాత్రాకము, మాయుకము
పంచమంగళము మున్నగు గజభేదము
లనేకములు కలవు గజముయొక్క
శరీరపిండములు కుంభములు , కుంభ
ముల క్రింది పోటు అంకము

కుంభముల నడిమిచోటు విదువు; చెక్కిలి కటము; నొసలు అవగ్రహము; కనుగ్రుడ్డు ఈషిక, కడగంటిచోటు నిర్యాణము, కర్ణమూలము చూళిక; [illegible] శరీరిక; [illegible] మధ్యము శంఖము. అడ్డముగా [illegible] పరిణాహము. నొసలిపలకము కాక కుంభము కాక కుంభము క్రిందిచోటు వాహిత్థము, వాహిత్థము క్రింది కొమ్ముల లోపలి చోటు ప్రతిమానము తొండము శుండ, తొండము చివర కర్ణిక, తొండమున వచ్చు తుంపురులు వమథువు, తొండముననుండి బొట్లు (చుక్కల) గుంపు పద్మము, మూపు ఆసనము మేద్రము కకుదము. [illegible] చోటు సంహారము. పిక్కకు ముందుచోటు అయస్కారము ప్రక్కచోటు పక్షభాగము మండిచిచోటు గాత్రము వెనుకటి కాళ్ళ పిక్కలు మొదలుగాగల చోటు అవరము.

మెడకుగట్టెడు గొలుసు [illegible] కాళ్ళఁగట్టెడు గొలుసు త్రిపది. నడుమున కట్టెడు మోకు వరత్ర (కక్ష్య); దీనినిఅయితము సేయునపుడు మెడకు గట్టెడు త్రాడు సజ్జన వీపుమీఁద [illegible] కంబళము విధానము గంతశారి. ఇదినీళ్ళ మునుగుట నిర్వాణము. దీని అలంకారము శృంగారము దీనిని జట్టుటకు త్రవ్వెడు పల్లము అవపాతము దీనికిఁ గలిగెడు పిత్తజ్వరము పాకలము. మదము దానాది (దానాదులకు. చూ. మదము).

**గజముఖుఁడు** సం. వి. అ. పుం
విఘ్నేశ్వరుఁడు. ఏనుఁగుమోము గలవాఁడు.
ప. ... [illegible] గౌరికి గజముఖ షణ్ముఖులకంటె [illegible] ధవ్వులు. సౌ. ప్తి. 1.118

**గజరిపువు** సం. వి. ఉ. పుం
ఏనుఁగునకు శత్రువు - సింహము
పం. . వాయుజు [illegible] గజరిపు చంక్రమణ రేఖ గతి యందొలయన్. కల్కి. 2.296

**గజసాధనుఁడు** సం. వి. అ. పుం.
ఏనుఁగు మీఁదనుండి యుద్ధము సేయువాఁడు.
వ. గజసాధనులు [illegible] రవలించి. కర్ణ. 3.235

**గజాననుఁడు** సం. వి. అ. పుం.
ఏనుఁగుమోము గలవాఁడు విఘ్నేశ్వరుఁడు
ఉ. పలము. హరిహరాజ గజాననార్క షడాస్య మాతృ సరస్వతీ, గిరిసుతాదిక దేవతాతతికిన్ నమస్కృతిసేసి. ఉది 1.2 .

**గజాలస్యము** సం. వి. అ. న
ఏనుఁగు ఎట్టిత్రుణ మృగములను లెక్కసేయక సంచరించునో యట్లే సంచరించుట (తృణీకరణమును దెలుపును.)
వ ... అని మైత్రస యిచ్చుకొని గర్జించి గజాలస్యంబున నంగణంబు సొచ్చి. విరా. 2,1

**గజిబిజి** దే. వి.
1. ఘోషము, సందడి, కలవరము

చం. గజిబిజి లేక యుబ్బక ... డిం శౌర్యము కర్త్రికమున్ భుజబలము ... భీష్మ. 2.33
వ ... దాపర ... దేరు తెచ్చి ... సూచి యది కృష్ణుని పనుపని యెఱుంగని వాఁడగుటఁ గయ్యంబు గజిబిజిగాఁ ... వాని పిన్నవిమ్ముండు. ద్రోణ. 4 285
2. తమకము, ఉద్రేకము.
వ .. ప దేశం ... ... తన ... గజిబిజి యుడిపికొని గోగ... ... యగ పాటూహించి విరా 3 31

గజుఁడు సం. వి అ పుం.
1. వానరాధిపతి. ... గవ యుఁడును రెండవ ... కోట్ల వానర సైన్యముతో వచ్చి శ్రీరామునకుఁ దోడుపడిరి. ఆర. 7 35
2 శకుని తమ్ముఁడు.
... ... యెదుగురు సోదరులతో గలిసి భీష్ముని యష్టమ దివస యుద్ధమున ఇరావంతునితోఁ బోరి చచ్చెను, భీష్మ 2 91.

గట్టి దే వి
దృఢము, కఠినము, కర్కశము.
సీ. ... గట్టిమై మఱువులు పట్టముల్ గావి. ... ... ... రములు. విరా. 3 .62; విరా. 4.107; భీష్మ. ఉపజాతి వృత్తము.- మునీంద్రు నిర్భాగ్య ... ముట్టి చావుంగానేని ... గడు గట్టి చిత్తం, ... మూర్ఖం ... దా రానేరె

... ... గ్రామ్యులు ... శ్రీ. 1.64
2 సఫలము, ...
తే అమ్మహీ... ... ... ... ... ... ... ... గట్టియై ... ... ... ... ఆర. 7 438
3 అవేద్యము, ...
వ. ... ఇత్తెఱంగున గట్టి మోహ ... ... కొ... ... భీ 3 3 5.
ఉ సూతసుతుండు మోహము ... ... ... గట్టియై సముద్ధతి ... ... కర్ణ. 2. 56
4 ...
వ. ఇది యొక పెద్ద గట్టి మొన యా మొనముం ... గో ... ... యొక యప్పసైన్యము. విరా 4 245
వ ... అక్కర్ణుండా గట్టిమూ ... ... కర్ణ. 2 .57
వి.
1 గట్టితనము, దృఢత్వము.
ఉ మునిఁ ... రాజు ... ... గలమం... గోగ్రహణంబులను ... పెట్టకుండఁ బొఱుదన్ నడపి ... ... గట్టిమైనవాఁడు ... పెనుకయై మొనలే ... విరా 4..84
2. శౌర్యము ...
తే. పులికి సింగమునకుఁ, ... యుగ్రగుణము గట్టి మె... గల యోధపీ... ... శాంతి 3 10
3 ...

సీ. ... హరి హర బ్రహ్మ ప్రముఖ
భావంబు లొక్కటిగాఁగ గరఁగిన
గట్టి యనఁగ విరా. 2.241. (ప్రాత
ప్రతి.)

**గట్టిగ, గట్టిగా**
పూర్ణముగా.
చం. కడఁకయు లావునుం గరఁగి
గట్టిగఁ గూర్చి యొనర్చినట్టి పేరొడ
ళులఁ దాల్మియుం గడిమియుం గలయం
బరికించి. శల్య. 1.105.
కం. నెట్టన మూఢమి నయ్యోడు నట్టిది
యొక మాపునం బరానందంబున్,
గట్టిగఁ జేయఁగ విక్రాంతమూర్తులు
పురుషుండు త్రిత్వబోధాత్ముఁడగున్.
శాంతి. 6 159.
2. గట్టితనముగా.
వ. . శీఘ్ర గట్టిగా నభిమంత్రించి
వానిపై గరి తురగాదుల నడపిం
పను ... ఎఱుంగుము. ఉద్యో.
2 2౬2.

**గట్టిప్రాయమునది** వి.
ప్రౌఢ వయస్సు గల స్త్రీ
ఆ. అది పవిత్రదేహ మచ్చోటు
సూచుచుఁ గడచి చేనఁగ నీవ కాక
నంబు,గానవచ్చు నండ గట్టి ప్రాయ
మునది, పుణ్యమూర్తి యమలబుద్ధి
యొర్తు. అను. 2.5. (చూ. అను.
2.10.)
'తపస్వినీం మహాభాగాం వృద్ధాం
దీక్షామనుష్ఠితామ్'' సం. భార. అను
50.27; 19 24 (నిర్ణయ).

**గట్టివాలు** దే. వి
సైరంధ్రీజాతి స్త్రీ, పడలయింటి
నుండి గంధపుష్పాదులచే నలంక
రించు స్వతంత్ర స్త్రీ.
ఆ. ఏను గట్టివాలుదాన నాకెవ్వరు,
కడుపుకూడు వెట్టి కట్టఁజీర యిచ్చి
సాకఁతమున నేలుదు రట్టివారలకుఁ
బనులు సేసి మెలఁగు బుద్ధి. కం.
వచ్చితి. విరా. 1.298 299.
(ఇది పాఠంతరము) ('గట్టువాలు'
అని శ. ర. కాని భారతాదుల పెక్కు
ప్రతుల ఇది పాఠమును బట్టియు,
కన్నడమును బట్టియు 'గట్టివాలు'
అని గ్రహింపఁబడినది. క. గట్ట =
పరిమళద్రవ్యవిశేషము, వళ్తి స్త్రీ
ప్రత్యయము గట్టివళ్తి = సైరంధ్రి,
గంధ కారిక అని సూ. ఆ. ని.)
గట్టి + వా = గట్టివ = గట్టివాక్కు
గలది = ధూర్త అని. శ. ర. గట్టివ
+ ఆలు = గట్టి యైన ఆలు = ధూర్త
యైన స్త్రీ. సైరంధ్రి సామాన్యదాసి
వంటిది గాదు. గట్టివాక్కు గలది.
నిష్కర్షగా మాట్లాడునది. మోమోట
లేకుండ మాట్లాడునది అని శబ్దార్థము
సైరంధ్రియైన ద్రౌపది గట్టివాక్కు
కీచకుని బెదరించుపలోఁ గానఁబడును.
ఇతర దాసులవలె పొల్లుమాటలు వేళా
కోళపు మాటలు మాటలాడదు నిష్కృ
ర్షగా మాటలాడును. కం. . మిత్ర
భాష విరచనమును వ్రతసంభావన
మును గౌరవంబుఁ బాపభయంబున్
పాతివ్రత్యాచారముమై వర్తింతురు
సైరంధ్రీ జాతివారు సౌజన్యములం
విరా. 1.113. కాబట్టి గట్టివాలు అను
పదమే సైరంధ్రికి సరిపోవుచున్నది.

గట్టువాలు శబ్దార్థము. విచార్యము-

**గట్టు** దే. వి.

1. పర్వతము.

అ. ఓడిపోయి దప్పినూని గట్టును జెట్టుఁ,జేరి యొదిగియున్నవారిగాఁగఁ, మనలఁ దలఁతురరులు మనముల నా వంత,శంకలేదు సంతసంబు ఘనము. సౌప్తి. 1.52.

2 సన్నని కట్ట.

తే. మిఱ్ఱుల బల్లంబు గట్టును మెట్టు నొక్క,మట్టమై యది నునుపారు మహితమైన,యక్కొలన నీరు ద్రావఁగా ననుదినంబు నరుగు నయ్యె భవల్లచుఁ డనఘచరిత. ఆ౹. 1.220

**గట్టువాలు** చూ. గట్టివాలు.

**గడ**[1] వై. వి.

నిడుపాటి కోల (వెదురు గడ)

కం. జ్ఞాతులు దమలో బొందినఁ జేతోమోదమున వెలిఁగి చెలువొందుదు రన్ని,తిం బాసిన విగత, విభూతిం గడకొఱవులట్లు పొగయుదురధిపా. ఉద్యో. 2.275.

**గడ**[2] ప్ర.

చేర్వాదులకంటి వచ్చు నొకానొక ప్రత్యయము (చూ. చేరుగడ, మను గడ మొ).

**గడకొఱవి** వి.

కాలుచున్న నిడుపాటి కోల. (చూ గడ).

**గడన** వి.

స్తోత్రము.

ఆ అనిన రౌద్రరసము మనమున నడంగఁగ,ఒడగ యెత్తు నురగపాలు రేఖ,నెనయు చేతిసారెఁ గాని ప్రేసెఁ బతి పేడిగడిన యుడుగుచున్న సుక నవపుచు విరా. 5.259.

**గడి** దే. వి.

సీమ, పొలిమేర, ఎల్ల, సరిహద్దు

వ. .. కాననమార్గంబుల సరిగి మత్స్యమండలంబు గడిసేసి గొమ్మ వీడకొని. విరా. 1.147.

**గడియ** వై. వి. (సం ఘటికా).

ఘటిక, ఇరువది నాలుగు నిమిషముల కాలము.

వ. ఇవ్విధంబున నాలుగు దివసంబులు నొక్క రాత్రియు నేసగు దివసంబులో నిరువది గడియలు నిరువది వేలట్టలాడ ధండనంబు సేసి .. పాండవ బలంబుల పుఱుమాడి . యమ్మహాత్ముండు (ద్రోణు ప.. ద్రోణ. 5.321.

2. ముహూర్తము, అల్పకాలము

చం. ... లావు విద్యమైయు దర్పముఁ బేర్చి పెనంగు జెట్టిమ,ల్లుల వికుతుల్ వడిన్ గడియలోనన చూచిపుచ్చి వేడ్క సేయుదున్. విరా. 1 223.

చం పేర్చిన యట్టి బాహు నొక్కి గడియలోన గర్వమునఁగుంచిమారె ఉద్యో. 2.3.0.

**గడ్డ** దే. వి. వ్రణము అను నర్థములో వైకృతము కావచ్చు ) మట్టిపెల్ల లోష్టము. బెడ్డ.

కం. ఘనతరమగు ప్రీ నౌచిత్యము మునిఁగినఁ బాపమఖిలముసు చూష సెడుం,బెనుపున యగ్గలికిఁ దొరకు, గనిన పయోరాశిఁ బడ్డ గడ్డయుఁ బోలెన్. అను 2 40

**గడ్డము** దే. వి.
గడ్డముమీఁది పొడుగు పాటి వెంట్రుకల మొత్తము.
మహాక్కర అవసరజ్ఞుండయి వ్యాసుఁడేతెంచి నంత నత్తపసి కవిల గడ్డంబును .. దీర్ఘపుం చనువున జూచి. ఆది. 4 253.

**గడ్డి** దే. వి.
కసవు, తృణము, పశువుల మేత.
ఆ. ఓపమ పమలను నేయుఁ బెరుఁగును గాచగా,యలను వంటకట్టియలను గడ్డి,కవణములును బెల్లుగా నొదగూర్చి, ని,గూఢవృత్తిఁ దానుఁ గూడ నడచె. ఉద్యో. 193

**గణకుడు** సం. వి. అ. పుం.
జోస్యుఁడు.
వ. .. కవి గణక ప్రముఖ నిఖిల విద్వజ్జనంబులు ... అప్పరమేశ్వరుఁ గానవచ్చి ప్రెద్దపుచ్ఛ యభిమతార్థంబులు వడసి చనిరి ఉద్యో 3.233

**గణధర్మము** సం. వి అ పుం
సంఘాచారము.
సీ .. జాతిధర్మములు దేశజధర్మములుఁ గులధర్మంబులను గణధర్మములును గాచుంబు వికృతులఁ గాల విపర్యయముల వచ్చు నాపద్ధర్మవర్తనములు. ఆ. గాఁగ నిట్లు ధర్మగతులైదు గలవు. అను. 5. 216

**గణన** సం. వి. ఆ. స్త్రీ
ఎన్నిక, లెక్కించుట.
ఆ అనిన భుజగమిట్టులను నీవలన నేను,గుణము సెప్ప దోపగణన సేయ అను. 1.25; అను. 5 22.

కం. మిత్రత్వము శత్రుత్వముఁ, బాత్రతయు నపాత్రతయును బరికించు సుచా,రిత్రుఁడు చిరతరగణనాసూత్రితముగ దాననెల్ల శుభములు నొందున్. శాంతి. 5.289.

**గణనము** సం. వి. అ. న.
1. ఎన్నిక, లెక్కపెట్టుట.
సీ. ... ఊర్జి,తాంగక విలసదజావికలంబులు గణనాతీతములు. ద్రోణ. 2.199.
2. వర్ణనము.
కం. జగములకెల్ల శరణ్యుండగుచు సన్నుత సిక్తమైన యట్టి మనసుతో, విగతాఖిల లేపస్థితి,గగనము నట్లుండు నతఁడు గణనాధికుఁడై. శాంతి. 5.147.
కం. ... గుణములఁ బెడఁబాపంగా, గణనాతీతమగు ... గనుఁ దాన తనన్. శాంతి. 4 191.

**గణనాతీతము** సం విణ. (అ.ఆ.అ)
(గణనా + అతీతము)
1. లెక్కకు మించినది. (చూ. గణనము. 1 అర్థము.)
వర్ణించుటకు అలవిగానిది. (చూ. గణనము. 2. అర్థము.)

**గణనాథుఁడు** సం. వి. అ. పుం.
ప్రమథుల సమూహమునకు అధిపతి. శంకరుఁడు.
సంస్థాణు సుగ్రుని శివు.. శంకరుఁ త్రినేత్రు...గణనాథు ... అ. ఆశ్రయించి యతని కాత్మోపహార మర్పించువాఁడ. సౌప్తి. 1. 112.

**గణపతిత్వము** సం. వి. అ. న.

ప్రమథులకు నాయకత్వము.

వ. ... రుద్రవటంబను రుద్రస్థానంబున రుద్రుం బూజసేసి గణపతిత్వంబు వడయుదురు ఆర. 2.248.

**గణము** సం. వి. అ. పుం.

1. సమూహము.

వ...గోగణంబుల యగపాటూహించి

2. శంకరుని పరివారము; ప్రమథుల సమూహము.

కం. రాజీవల్లభ వినుమేఁ బ్రాణముతో నుండ నిన్నుఁ బట్టికొనఁగ నా,ద్రోణునక కాదు. సగణ, స్థాణునకైనను వశంబె ఉలఁకేమిటికిన్. ద్రోణ. 1.120.

3. ఒకే కార్యము నిర్వహణమునందు నియుక్తులైన జన సమూహము. యుద్ధమునందు ఐకమత్యముతో ఎవరికని భేదింపరానట్లు బలవత్తరమై ప్రవర్తించుఒకజాతి శూరసమూహము. వీరు. 1) అర్థార్జనులు, 2) కార్యనిపుణులు, 3) ఆయుధాజీవులు, 4) ఇతర పనుల జనులు అని నాలుగు తెఱఁగులు

వ. .. ధర్మనందనుండు పరిజనంబులయందు గణంబులై యున్నవారిం బరిపాలించు సమ్యక్ప్రకారంబు సెప్పు మనుటయు నమ్మహీకాంతునను శాంతనవుండిట్లనియె. శాంతి. 3,37.

4. సేనా విశేషము.

(ఇర్వదేడు రథములు, అన్ని ఏనుఁగులు, నూటముప్పది యేవురు కాల్వురును గల సేన) (చూ. అక్షౌహిణి) ఆది. 1 80.

**గణముఖ్యుఁడు** సం. వి. అ. పుం,

గణమునందు ప్రధానమైనవాఁడు.

తే. ఈగి మన్నన గలఁగంగ నీక పొదివి,యధికముగ గణముఖ్యుల నాదరించి, పనులుగొనునది. శాంతి. 3.40.

**గణించు-గణియించు** సం. స. క్రి

1. లెక్కపెట్టు.

ఆ. అడవిలోన నేము దడసిన దినములన్నియును గణించి యంబునిధిపురంబు రేపకడయ ముంచునేపాట నిమ్మెయి,వచ్చు నెడరు దలఁగువార మెక్కొ. మౌస. 1.197.

2. ఉగ్గడించు, చెప్పు.

చం. కనియమి సంగవర్జన మకించనభావము దాల్మి విప్రవాసనము ప్రశాంతి యార్జవము శౌచము సద్వ్రతనిష్ఠ నైష్ఠ్యబో,జన మిల నిద్రసేఁతకృప సంతత తత్త్వవిచింతనంబు మా,నిని యతిధర్మముల్ శ్రుతి గణించిన భంగిస యేను జెప్పితిన్. అను 5.16.

ఉ...మా,చేయుపనంబునుం బనియుఁ జెందఁగఁ బద్ధ విరోధివర్గమున్ నీయెడకిం బౌనర్పఁగ గణింపఁగ భాగ్యము గల్గె భూవరా. సౌప్తి. 1.226.

3. స్మరించు, తలపోయు

సీ. .. కలహంస, పలికిన పలుకులు గణియించు, వడి దాని పోయిన వలన చూచు. ఆర. 2.26.

4. కల్పించు.

సీ. .. అచ్చటి మాటలవి కొన్ని గణియించి చెప్పి యీ రేయి సెప్పెరిఁ బ్రయాణ,మునకుఁ గృత్యములగు పను

తెల్ల సమకట్టి వేగంగ గ్రక్కున వెడల
వలయు. మౌస. 170. (పారాం).

**గణిక** సం. వి. ఆ. స్త్రీ.
వారాంగన, వేశ్య.
కం. . సుందర గణికా నిచయము
నొప్పించువాఁడ నీకుం. దరుణీ. విరా.
2.123.

**గణితము** సం. విణ. (అ. ఆ. అ).
గణింపఁబడినది. లెక్కింపఁబడినది.
చెప్పఁబడినది.
కం. తురగియు నుష్ట్రియు ఖరియును,
గురెసిక దుర్గములు నిండ్యకోటి గణిత
ముల్. శాంతి. 1.321.

**గణితుఁడు** సం. వి. అ. పుం.
ఊష్మపులలో నొక్కఁడు. అను.
3.192. చూ. ఊష్మవులు.

**గణుతించు** స. క్రి.
1. ఎంచు, భావించు.
చం. . పొడుతురె పెండుకొంపసల
భావక యేడకి నింత భీతి మా,కది
మియు లావు నీవసముగా గణుతింపకు
గెల్తుమెమ్మొయిన్. ఉద్యో. 2.203;
ద్రోణ. 5 308.
కం. యాగంబునందు శ్రద్ధాయోగము
గల యశుచి శ్రద్ధ యొనరని శుచి
ఫణ్యాగమ సంపదఁదుల్యంబుగా గణు
తించిరి నిరూపకత నమరవరుల్.
శాంతి. 5.247.
శ్లో॥ శుచే ర[శ్రద్ధధానస్య శ్రద్ధధానస్య
చాశుచేః దేవా విత్తమన్యంత సదృశం
యజ్ఞకర్మచ. సం భార. శాంతి.2.64.
10,11. (వావిళ్ళ).
2. గ్రహించు, తెలిసికొను.

కం. గుణవంతుల గుణములు ని,ర్గు
ణుఁడెఱుఁగమి దెల్లమీవు గుణహీనుఁడ
వీ,గుణమితనియందుఁ గలదని, గణు
తింపఁగ నైపుణంబు గలదే నీకున్.
కర్ణ. 2.44.
3. లక్ష్యపెట్టు, సరకుసేయు.
ఉ. . . . బంధు సుహృజ్జనంబు లా,
దిక్కున నున్నవారు గణుతింపక
సంపదకై వధించి దూ,తెక్కుటి
ద్రోపదనుండుటను నీ దురవస్థల కోర్వ
వచ్చునే. ఉద్యో. 3.13.
4. స్తుతించు, కొనియాఁడు.
వ. ... అతండు గన్నీరు కరతలం
బున నొత్తికొని మెత్తనిమాటల
ఘటోత్కచు గుణంబులు గణుతించి.
ద్రోణ. 5.257.
5. వర్ణించు.
చం. . ఇట్లని గణుతింపరాదు
గురునట్టిడ యీతఁడనంగవచ్చు ని,
న్ననఘచరిత్ర యిట్టి రథికావలివైరుల
నెట్లుఁ జేయదే. స్వా్రపి. 1.64.
కం. గుణమూర్తి మాయ దానిని,గణు
తించెదనన్నఁ దెగడు గ్రాహ్యత్వం
బున్,గుణములఁ బెడఁబాపంగా
గణనాతీతమగు వెలుఁగు గనుఁ దాన
తనన్. శాంతి. 4 191.

**గణ్యము** సం. విణ. (అ. ఆ. అ.)
1. లెక్కింపఁ దగినది.
కం. వినుతించిన నిందించిన,ననఘా
మనమునఁ బ్రియంబును నప్రియమును
లే,కునికియు బ్రవేసిననైనను,గనలు
వొడమమియుఁ బ్రబుద్ధ గణ్య గుణం
బుల్. శాంతి. 5.22.

కం. అస్మత్పితామహుం డతి,విస్మయ
జననప్రతాప విభవాగ్ని శిఖా,భస్మీ
భూత ప్రతిపక్ష స్మయ కాననుఁడు
ప్రథమ గణ్యుఁడు బుద్ధిన్. విరా.
5.17.

2. నుతింపఁదగినది, కొనియాడఁ
దగినది.

కం. . . ధీగణ్య. అను. 2.75.

ఆ. .. కర్ణుఁ జూడఁగాంచు గణ్య
చరిత. ఆశ్ర. 2.107.

**గతకాలము** సం. వి. అ. పుం.
జరిగిపోయిన కాలము.

వ. మతిఁ దలఁపఁగ సంసారంబతి
చంచల మెండమావులట్టుల సంప
త్ప్రతతు లతిక్షణికంబులు,గత
కాలము మేలు వచ్చు కాలము
కంటెన్. ఆది. 5.159.

**గతజల సేతుబంధనము** సం.వి.అ.న.
నీరు పోయినతర్వాత కట్టవేయుట.
నీరున్నప్పుడు కట్టవేసిన ఆ నీరు
అఁగిపోయి చెఱపు చేయక మేలు గలి
గించును. నీరు పోయినతర్వాత కట్ట
వేసిన నిష్ఫలము. అట్లే ఒక పని లేక
విషయము జరుగకమున్నే దానిని
ప్రతిఘటించి అనుకూల పఱచుకొన
వలయునుగాని మిగిలిపోయిన తరు
వాత విచారించుట నిష్ప్రయోజనము
అని భావము.

సీ. అధిప చెప్పెదను నీకు నంతయు
నిర్విలాపము గతజల సేతుబంధ
నంబు. ద్రోణ. 3.29.

శ్లో॥ గతోదకే సేతుబంధో యాదృక్తా
దృగయం తవ విలాపో నిష్ఫలో
రాజన్ మా శుచో భరతర్షభ. సం.
భార. ద్రోణ. 86.2.

**గతము** సం. విశే. (అ. అ. అ.)
1. ప్రాప్తము, పొందినది. చెందినది.

తే. అట్టి భీష్ముండు నన్నిప్పుడాత్మఁ
దలఁచు,చునికిఁ దద్గతమయ్యె నా
మనము నధిప. శాంతి. 2.12.

చం. .. వట్రువులు గతానుభావ.
విరా. 5.40 .

2. నశించినది.

కం. ఆ నహుషువలన నాపద,రానీను
. . . మునివాహనత గత స్థైర్యుఁడగున్.
ఉద్యో. 1.183.

3. పోయినది.

వ. ఇట్లు మండలప్రచార గత ప్రత్యా
గత వివిధ గతులం దేరు సంచరింపఁ
జేయుచు. ద్రోణ. 1.250.

4. జరిగిపోయినది నడచినది.

కం. గత వృత్తములకు వగవం,గత
మేమి. ద్రోణ. 4.227.

కం. గతమునకును వగవ కనా,గత
మునకును నోరు దెఱచి కడుఁ గోరక
దీ,నతఁ బొందక దైవంబే,గతిఁ
బుచ్చిన దానఁ బోదుగాకనవలయున్.
శాంతి. 3.30.

వి. అ. న.
పోవుట.

తే. వినుము బ్రహ్మోదితంబు ప్రవృత్తి
ధర్మ మది గతాగత వ్యాప్తుల నావ
హించు. శాంతి. 4.330.

వ. ... ఆ మనుష్యులు దురితంబులు
సేయుచుఁ దిర్యగ్యోనులం బుట్టుచు
నరకాగ్నులం గ్రాఁగుచు గతాగత

భ్రమణంబుల వలయంబొడంగిరి
అర. 4.170

**గతాగతము** సం. వి. అ. న. (పోక + రాక.)
రాకపోకలు.
కం. జీవుఁడు జీర్ణ శరీరముఁ బోవిడిచి నవంబు బొందఁ బుట్టును పేరం,దా వెలయుం దద్దశ జీ,వావలి వర్తించు నిటు గతాగతపద్ధయై. అను. 5.126.
కం. నీదగు తనువున దివ్యా,మోదము సాంద్రమయి సోడు ముట్టెడు నత్యా, హ్లాద మహాశ్చర్య సముత్పాది యగుచు నీ గతాగతములఁ జెపుమా. అను. 2.453.

**గతాగతకారి** సం. విణ. (న్. జీ.న్.)
(రాకపోకలు గలిగించునది) వెనుకకు ముందుకు ఊగునది.
వ. కలి సమయంతి బాప సమకట్టు ఏతెంచి బతి వాయనోఁపడా,లలన నుదీర్ణ సౌహృదబలంబున నిట్టులు వెంటజేసి యన్నలుఁడు విమోహ విజ్ఞులఁ జెనఁగి గతాగతకారియైన యుయ్యెలయును బోలె నూఱడక యొంటయుఁ బ్రొద్దు వినిశ్చితాత్ముఁడై. అర. 2.78.

**గతాగత జనంబులు** వి. బహు.
వచ్చి పోయెడి వారు.
వ. ... తాను మున్ను గతాగత జనంబుల వలనఁ బ్రసంగాధీనతం జేసి యవ్విడిదల తెఱంగు...విని యునికి కతంబున. సౌప్తి. 1.143.

**గతాయువు** సం. విణ. (న్)
క్షీణించిన ఆయుర్దాయము గలవాఁడు (ఆయువు క్షీణించినవాఁడు); చావు దగ్గఱకు వచ్చినవాఁడు.
కం. వృద్ధులు గతాయువులు దు,ర్బుద్ధులు నగువారిచేత బోదురె శస్త్రా స్త్రోద్ధతియు బాహుగర్వ స,మృద్ధియు గల పాండుసుతు లమిత్రధ్వంసీ. భీష్మ. 2.124.

**గతాసువు** సం. వి. ఉ. పుం.
చచ్చినవాఁడు, మృతుఁడు.
వ. ... (భీముఁడు) జయరాతునిపైఁ గవిసి యాతని నతనిసూతునిఁ గాళ్ళు లిరుగేలం బట్టి బెట్టిలపైవేసి గతాసులం జేసిన. ద్రోణ. 5.63.
కం. ... నేనును ఏద్రా,క్షసులఁ గతాసులఁ జేసితి. అర. 1.193.

**గతి** సం. వి. ఇ. స్త్రీ.
1. గమనము. పోక.
వ. ... గరుడునిగతి నన్యవిహంగంబు లనుగమింపనోపని యట్లు మానవులు వీని వీర్యంబు ననుగమింప నోపరు. సభా. 1.157.
కం. పులుఁగులలో నీవెక్కుడు విల సద్గతి నంచలిట్లు వినువీథిఁ గరంబెలమిం జనియెడు వీనిం,గలసి పఱచి గెలువవలదె గతుల బహులతన్. కర్ణ. 2.56.
2. నడక.
తే. గంధకారికా వేషంబు కతన మూర్తి,యుజ్జ్వలత్వంబు మఱుపడి యుండఁ బాండు,తనయ మహిషి యంచితగతిఁ జనఁగ రాజ, వీథిఁ బౌర జనంబులవ్వేలఁదిఁ జూచి. విరా. 1.284.

కం. కొన్ని వెడమాట లాడుచు,నన్ను నతఁడు చెట్టవట్టినం ద్రోచివెసం,జన్న వెనుకొనుటయును మీ,యున్నెడకే నపుడు సంభ్రమోపేత గతిన్. విరా. 2.174.

3. పథము, మార్గము, త్రోవ.

చం. ... సురేశ్వరుఁడు సుదర్శనం బనఁ బ్రశంసకు నెక్కు విమానమెక్కి యం,బరగతి వచ్చె దేవ మునిపఙ్క్తులు సిద్ధగణంబుఁ గొల్వఁగాన్. విరా. 4.298.

4. స్థానము, లోకము.

వ. అనిన విని కురుపతి కురు పితామహునితో జప విధి ప్రకారంబును జపశీలురగువారు పోవు గతియును నెఱింగింపవే యనుటయు నమ్మహాత్ముండిట్లనియె. శాంతి. 4.129.

సీ. ... దేవి నీకత్యుదాత్త గతియు నగు. శాంతి. 4 .33; ద్రోణ. ..22

5 ప్రాప్తి.

వ. అనిన విని జనక జనేశ్వరుండు పరాశర మునీశ్వరునితో మేలెయ్యది పరమగతి యెయ్యది, కృతంబైన నెద్దానికి నాశంబు లేకుండు. శాంతి. 5.524.

ఉ. ఆదరణీయ సార వివిధార్థ గతి స్ఫురణంబు గల్గి. విరా. 1.6.

ఉ. ... తేరు బృహన్నలా వశగతిం జరియించిన గెల్వవచ్చు. విరా.4 22

6. ఒడుపు.

కం. అతఁడు గని గంధమాల్యార్చితమై దొన మెఱయుచున్న శితశరము గ్రోర్ధతి నేయదేగ పులుఁగును,గతిఁ గొను క్రియ నది హరించె గ్రక్కున శిరమున్. ద్రోణ. 4 319.

7. వేగము, త్రోపుడు.

తే. కాలవశతనప్పిండ మంగంబులెల్లఁ గలిగి శిశువయి మారుతగతి యెలర్ప.

కం. వెడలునెడ గాఢపీడం,బడి సుడివడి యోని నొత్తువడి యొక భంగిన్. వెడలఁగ. స్త్రీ. 1.37,38.

శ్లో॥ తతస్తు హి వాయువేగేన ఊర్ధ్వపాదో హ్యధశ్శిరాః యోనిద్వార ముపాగమ్యబహూన్క్లేశాత్ సమృచ్ఛతి, యోని సంపీడనాచ్చైవ పూర్వ... ...స్మాన్ముక్త స్స సంసారాదన్యాన్ పశ్యత్యుపద్రవాన్ సం. శార స్త్రీ 4 4,5,6. శ్లో॥.

8. చలనము, కదలిక.

తే. రతియు నరతియు. జవనంబు గతియునుడిపి, ధారణానిశ్చలుండయి తన్నుఁ దాన,కనుచునుండెడు యోగి. శాంతి. 5.92.

9. శరణము, దిక్కు.

వ. .. అమ్మానవనాథుండు నలు దిక్కులకు మొగంబు ద్రిప్పి విదురు నుద్దేశించి పుత్త్రహీనుండ ననాథుండ నగుట యెఱింగితిఁ దమ్ముండ యిట మీఁద నీవ నాకు గతి యగుమనుచు మగుడి నిగుడు మూర్ఛాతిశయంబునం బరవశుండయిన. శల్య. 1.10.

10. స్థితి, దశ.

తే క్షరము నక్షరమును నీవ కర్తయును వి,కర్తయును నీవ యాద్యంత గతులు నీవ,యొక్కఁడై వెలిగెడు పురుషోత్తమాభి,ధాన వాచ్య వినమ్ర వాత్సల... శల్య. శాంతి 2.10.

11 తారణము, ఉరింపు.

తే. నాకుఁ బ్రజ గతినిచ్చు ననంగ వలవ, దేను బ్రజనయి పౌఢమెడఁ గాన యేను, నన్నుఁ గనుచున్నది మోక్షణంబు సేయు, నాశపడ నట్టు లగుట. ప్రజాభియుక్తి. శాంతి. 4.27.

తే. కపిలు కోపాగ్నిఁజేసి సాగరులు గ్రాఁగిరనియు గతిఁగానకున్న వార నియు నెఱిఁగి, వారలకు హితమొన రింప వగచి గంగఁ, దేరఁ గడఁగె వీరుండు భగీరథుండు. ఆది. 3.79.

(గతి = తరించు మార్గము.)

12. విధము, రీతి, మాడ్కి.

సీ. ... హరినీల పాత్రిక సురభి చందన మున్నఁగతి నాభి ధవళ పంకజము మెఱయ. విరా. 1.12.

చం. ... జనమాన్యు లంగనా, సహితముగాఁగ నేమిగతి సమ్యగుపాయ సహాధవృత్తిమై, నహితుల కప్రభేద్యమగు నా పదుమూఁడగు నేడు మత్పితామహులు చరించిరి. విరా. 1.44.

కం... చిత్రగతుల విహరింతుఁదగన్. విరా. 1.82.

కం. ధర్మ మధర్మమ వోలె న, ధర్మము దా ధర్మవిధి విధంబుగఁ దోఁచుం, గర్మసమితి నొక్కొకయెడ, ధర్మగతి యెఱుంగవలయుఁ దచ్ఛాస్త్రములన్. శాంతి. 5.88; శాంతి. 5.585.

**గద** సం. వి. ఆ. స్త్రీ.

గుదియ, దుడ్డువలెనుండు ఆయుధ విశేషము.

మ. .... కవిసెన్ గుంత భుశుండి తోమర గదా ఖడ్గాది శస్త్రాస్త్ర తీవ్ర విహారంబు విరోధి దుర్నిషహ సంరంభంబుగా. విరా. 3.182; 5.2.94.

**గదాదండము** సం. వి. అ. పుం.

గద.

ఆ. ఆ సుశర్మతేరి యందున్న ఘన గదాదండ మెత్తికొని యుదగ్రవృత్తి, జరఠదేహుఁడయ్యు దరుణ వయస్కు నట్లవని కుఱికి పోయి యతని బ్రేసె. విరా. 3.217; విరా. 4.124.

సీ. .. ఎనిమిది యంచుల నెసఁగు మెఱుంగుల, దారుణంబగు గదాదండ ముగ్రగ. తే. రేఖ సారించి రౌద్ర ముద్రేకమందఁ గవిసి మద్రాధిపుని తురంగములఁ జదియ, మోదె. శల్య. 1.16.

**గదాధరుఁడు** సం. వి. అ. పుం.

విష్ణువు, కృష్ణుఁడు.

వ. మదీయ తేజోవిశేషంబున నప్పురుహూతున కుత్సాహంబు సంభవింపఁ గలయది యప్పుడ నాయాసంబునఁ బగతు వధియింపనగునని గదాధరుం డూఱడిలం బలికిన. ఉద్యో. 1.132.

(ధృతరాష్ట్రుఁడు శ్రీకృష్ణునితో)

ఉ. . దుఃఖపాటు నీ, కౌరవజాతికిం దెలిసెఁగాదె గదాధర నీదు సన్నిధిన్. ఉద్యో. 4 3.

**గదుఁడు** సం. వి. అ. పుం.

ఒకానొక యాదవుఁడు. తిలోత్తమ కంటె సుభద్ర రూపవతి యనియు సద్గుణాన్విత యనియు నర్జుననకుఁ జెప్పెను ఆది. 8.164.

ఈతఁడు సముద్రతీరమున తోడి యాదవులతోఁ గలసి మద్యపానము

సేసి సంకుల యుద్ధమున మరణిం
చెను. మౌన. 40-61.

**గదుగదుప** దే. విశ.
మిక్కిలి పలుచన యైనది. మట్టిగోడ
పెట్టు పాకములో నున్నది.
సీ. .. కమ్మి గ్రుంగక గదుగదుప
రొంపులు గలుగమి నొప్పుచోటు
రథమునేల. శాంతి. 3.6.
'కడకడవ, కరికడవ, గదగదప
అనునవి పాఠాంతరములు;కదుకదుప-
అని తి. ప. ప్ర. కో.

**గద్గదకంఠము** సం. వి. అ. పుం.
డగ్గుత్తిక పడిన గొంతు.
వ. ... అత్యంత శోకాక్రాంత
స్వాంతుండగు సుభద్రాకాంతుండు
గద్గద కంఠంబుతోడం దోడంబుట్టు
వుల కట్లనియె. ద్రోణ 2 259.

**గద్గదము** సం. విశ. (అ. ఆ. అ.)
డగ్గుత్తిక పడినది (కంఠము)
తే. ధర్మనందను పలుకులు దనకు
హృదయ,తాప మొనరింప మోమున
దైన్యమొంద,నున్న పాంచాలి యిట్లని
యెయ్యం బలికెం గనలి శౌరితో గద్గద
కంఠియగుచు. ఉద్యో. 3.100.

**గద్గదిక** సం. వి. ఆ. స్త్రీ.
డగ్గుత్తిక.
(ఉత్తరుండు అర్జునుని జూచి)
సీ. ... ఎలుంగు గద్గదికం దొట్రిల
నేడ్చు విడుమని,ప్రార్థించు మాటం
గిడ్పాటు దోంప. విరా. 4.80.

**గద్దియ**[1] దే. వి. గద్దె.
ఉన్నత పీఠము, సింహాసనము
ఉ. ఖాండవమేర్చె .. యా,ఖండలుం
డున్న గద్దియ సగంబున నుండె.
విరా. 1,85.

(ఖట్టికా శబ్దభవ మనుట యెట్లో)

**గద్దియ**[2] - గద్దె వై. వి.
(సం. గద్యాణమ్)
బంగారు నాణెము, వరహా. నల్వదెన్మిది
గుంజల (గురిగింజల) ఎత్తు.
సీ. పదివేలు మొదవులు బదివేల
గద్దియల్, పసిండియు నిమ్మహీపతుల
కిమ్మ. ఆర. 2.347.
వ. ... ఇరువదివేల గద్దెల పసిం
డియు మునివరునకచ్చిన. ఆర.
2.348.

**గద్యము** సం. వి. అ. న.
వచనము (వ్యతి - పద్యము)
ఉ. ..మహాకవిత్వ దీ,క్షావిధి నొంది
పద్యముల గద్యములన్ రచియించెదం
గృతుల్. విరా. 1.30.

**గద్యాణము** సం. వి. అ. పుం.
ఒక బంగారు నాణెము,వరహా. నల్వ
దెన్మిది గుంజల (గురిగింజల) ఎత్తు.
దాదాపు 5 గ్రాముల ఎత్తునకు సరి
పోవును. గద్దియ.[2]
వ. ... నల దమయంతులున్న చోటె
ఱింగి వచ్చిన వానికివేయుగద్యాణంబు
లిత్తుననియు వారలం దోడ్కొని ...
పలికి పంచిన. ఆర. 2.140.

**గనగన** దే. వి కనకన.
మండుచుయండలి యనుకరణము.
కం. విను చల్లని మాటలో,మునింగి
యలుక గుబ్బటిలు సముద్రజలము
లో,నన యుండి యాఱకెప్పుడు,గన
గన మను బాడబాగ్ని కరణి
నరేంద్రా. శాంతి. 3.263.

**గనవ** దే. విశ. పెద్దది, ఎత్తైనది.

(వృత్తియందే దీని ప్రయోగములు కనఁబడుచున్నవి.)

**గనప పగ్గము** పెద్ద పగ్గము.
కం. తేరు శరీరము దానికి,సారథి సత్త్వంబు తురగచయ మింద్రియ ముల్,దారుణ తని బుద్ధివ్యాపారము లొనరంగ గనపపగ్గము లధిపా. శ్రీ 1.57.

**గనపపుట్ట** పెద్దపుట్ట.
సీ. .. కాంచి యుదంకుఁడు గ్రమ్మన దిగడాఁచి వెనుకొను నంతకు గనపపుట్టఁ జొచ్చె నయ్యురగము. అశ్వ. 3.105.

**గనపమేను** ఎత్తైన శరీరము
సీ. పాంఙానపచ్ఛాయ చండంబు వర్ణంబు గలిగిన పలుచని గనపమేను ఆశ్ర. 2.40.

**గనప యెద్దు** పెద్ద ఎద్దు.
తే. బలము లేఁబ్రాయమును రూపుఁ గలుగునట్టి,గనపయెద్దు సద్ధర్మ విప్రు నకు నిచ్చి,నతఁడు సద్విధి గోదాన మాచరించి నతని పడసిన గతిఁ గాంచు ననఘచరిత. అను. 2.460.

**గనప లొట్టెను ఁగు** ఎత్తైన పెద్ది బండె.
సీ. ... లంకియతోన గండుమీఱి, పాఱ నక్కోడియల్ పడి యున్న గనప లొట్టేనుఁగుపై. శాంతి. 4.40.

**గనప లోఁగిలి** పెద్ద లోఁగిలి.
వ. ... అశ్వత్థామ చల్లడము దట్టి మొదలయిన పరికరంబులు పాటించి యున్న గనప లోఁగిళ్ళకుం జని. సౌప్తి. 1.77.

**గనయము** దే. వి.
1. పోఁకముడి, నీవి.
సీ. . అనయంబు దిన్నని యను వున గనయంబు ప్రిదులంగ మెలఁగి చొక్కాదవఁ జేయు. ఆ. నిక్కారంబు త్రి. 2.183.
2. వింటి కొప్పు.
కం. వడి నౌడుగఱచి వలకేల్,నిడు చన గనయమునఁ బెనఁచి నీల్గి బలం బేర్పడ విల్లు వంపనోపక, యుడిగిరి నృపసుతులు గొందఱొయ్యన లజ్జన్. ఆది. 7.175

**గని** వై. వి. (సం. ఖనిః).
గీ. .. అధిక శుభంబులకు భవత్పా సాదంబు గని కాదె వాసుదేవ. శల్య. 2.339.

**గన్నేరాకమ్ము** దే. వి. (గన్నేరు + ఆకు + అమ్ము).
గన్నేరాకు వంటి యలుఁగు గల బాణము. బాణవిశేషము.
వ. అట్లు తాఁకుటయు వారల నతండు గన్నేరాకమ్ములం జీకాకుపఱచె. భీష్మ. 3.219.

**గన్నేరు** దే. వి.
గన్నేరు, కరవీరము. దీని యాకు మిక్కలి సన్నముగా నుండును.

**గభస్తి** సం. వి. ఇ. పుం.
1. సూర్యుఁడు.
వ... శినిమనుమండు పొగరు మిగులు నారాచ నిచయంబులం బొదివిన నశ్వత్థామ రాహుగ్రస్తుండగు నుగ్రగభస్తియుం బోలెనైనం. భీష్మ. 3 212.
2. కిరణము.
వ. .. గాంగేయుండు ... సందర్శ

నీయ గభస్తి వితానుండగు నస్తమయ
భానుం[?]ఁ జేయుచు. శాంతి. 2 19.
3. కాంతి.

చం. తమము నడంచుచున్ వెలుఁగు
తత్పురగోపుర శాతకుంభకుంభముల
విచిత్ర. . గభస్తివితానములన్.విచిత్ర
వర్ణములను నాత్మవాహముల నమ్మక
పల్మఱుఁ జూచి యన్వ వా,హములని
సంశయ ప్రణిహితాత్ముఁడగున్ హరి
దశ్వుఁడెప్పుడున్. ఆది. 8.77

**గభస్తిమంతుఁడు** సం. వి త్ పుం.
సూర్యుఁడు.

వ. గభస్తిమంతుం డస్తశైలాంతరి
తుండయిన. ద్రోణ. 1.2,3.

**గంభీరత** సం. వి. ఆ స్త్రీ. గాంభీర్యము.

తే. మేరువౌఁటగుట యినుఁడిలమీఁదఁ
బడుట,యబ్ధియింకుట గాదెధైర్యమునఁ
బేర్చి, ప్రభ వెలింగి గంభీరత రాశి
కెక్కి, యెందుఁ బొగడొందు
నాచార్యుఁడిట్టులగుట. ద్రోణ. 1.85.

**గభీరము** సం. విణ. గంభీరము,
భేరి మొదలగువానిని వాయించునపుడు
కలుగు ధ్వనివంటి.

1. గొప్ప ధ్వని.

శా. శ్రావ్యంబై చెలఁగన్ గభీర
మధుర జ్యానాదము విరా. 5.132.

2. మిక్కిలి లోఁతైనది.

ఉ. ఘోర గదాభిదారణ విఘూర్ణిత
గాత్రవ కుంభి కుంభ కుటిభేద చిరోరు
మౌక్తిక గభీరతరారుణ సాగరాంబు
కే,శీరస లోలుఁడై సమదలీల బకాం
తకుఁ డేఁగుదేర ఆర. 6.187.

**గమనము** సం. వి. అ. న.

1. పోక. వెడలుట.

తే అనుభవించుచు గమనంబు నాగ
మనము,నాచరించుచు బ్రహ్మసభాంత
మైన,పుణ్యలోక నికాయంబుఁ బొంది
యెల్ల,నెఱిఁగి యూహించి యిట్లని
యెదఁ దలంచు. అను. 3.307.

వ.. ధర్మజ భీమార్జున నకుల సహ
దేవులకు గ్రమంబున నుత్తరఁ బ్రణా
మంబు సేయించిన వారు దీవించి
యంతఃపుర గమనంబునకు ననుజ్ఞ
సేయ నెచ్చెలులుం దానును దత్స
మయ సముచిత పరివార పరివృతయై
యరిగిన యనంతరంబ. విరా.5.367.

2. చలనము. కదలిక.

కం. రవిదీప్తులు సొరనేమిఁ గసిసెం
జీకట్లు పవను గమనంబుడఁగెన్,
వివిధాస్త్రంబుల సంచర,మవిరళముగఁ
గొదువపడుట నద్భుతభంగిన్. విరా.
5.97

3. నడక.

తే. . .. సమీరణ పుత్రుఁడగ్ర,జుండు
వోయిన దెసఁ బట్టు నొండువలన,
సమద వారణపతి గమనమున మత్స్య
ధరణి వల్లభు సభ చేరనరుగుటయును.
విరా. 1 212.

4. పొందుట

వ ...దేహాంతర గమనంబాత్మహానిం
జేయదు భీష్మ 1.196.

5. జ్ఞానము.

తే.. . ఏను నీవను నైక్యంపు బెళుక
వొదముఁ,గాల గమనాగమనములు
గ్రాఁగిపోవ. శాంతి. 4.243.

6. రమించుట.

సీ. అర్జును(జంపుదు మతనికోడిటి మేని,గోవధంబును ... పరదార గమనంబు ... గృహదాహంబు జనుల నెట్టి. ఆ. గతుల( బుచ్చు నట్టి గతులు వాటిలు. ద్రోణ. 1.221; శాంతి. 1.293.

**గమనిక** సం. వి. ఆ. స్త్రీ.

నడపు.

సీ. ... మంత్రవర్తనము( దంత్రి, గమనికయును వివిధములైన దాన విధులు బహుళ ... లోక, సంస్తుతములయ్యె. అశ్వ. 4.218. (సూక్ష్మ పద్ధతి, విధము. అని సూ. ఆ. ని.)

**గమి** దే. వి.

సమూహము, గుంపు.

సీ. .. గమి( బాసి తలిరు జొంపము నకు మెయిమెయి( దా(కంగ( జను పిక దంపతులను విరా. 2.306; విరా. 5.397.

ఆ. కవలవారు( గొడుకుగమియు( బాంచాలవర్గంబు వృష్ణివరులు( గడగి రేని,యొక్క మాత్ర లోన నువెత్తు గానరె దుర్యోధనాది శతము నుద్ద విడిన. ఉద్యో. 1.29.

విణ.

సాంద్రము, తఱచైనది.

కం. నెఱి పస( దేజితమై గమి, మెఱు(గులదరు నాదసమున మిక్కిలి వడి నే,డై మెఱయ నురము నొంచిన. కర్ణ. 3.5.

**గమించు** సం. అ. క్రి.

తిరుగు, సంచరించు.

వ. . . ఆణిమాండవ్యుండు నా( బర(గుచు నమ్మహాముని ఘోర తపంబు సేసి యెల్ల లోకంబులు గమించి యొక్కనా(డు యముని పురంబునకుం జని. ఆది. 4.267.

**గము** సం. విణ. (అ. ఆ. అ.)

(ఇది సమాసాంతమునందే యుండును)

1. పోవునది.

భుజగము. విరా. 1.39. (కుటిలముగా( బోవునది.)

ఖగము. శాంతి. 3.321. (ఆకాశమునందు బోవునది.)

2. పొందునది

తే. ... తృష్ణ,జని జరా మృత్యు వశగ వర్తనుని( జేయు. అశ్వ. 2.35.

**గమ్యము** సం. విణ. (అ. ఆ. అ.)

1 పొంద(దగినది.

కం. త్యాగమొక నెలవు శమ సం, యోగంబుత్తరము దానికూర్ధ్వము సంతోషాగమము మోక్షలాభో,ద్యోగికి నివి గమ్యభూము లుత్తమధిషణా. శాంతి. 5.343.

ఆ. ... ప్రభువు భక్తగమ్యు( డలతు. శాంతి. 4.216.

2. పో(దగినది.

సీ... గమ్యదిశ యొక్కడ(దన(గ లేక ఆ. మెల(గుచుండి పక్వఫలము దొడిమ( బాయు,పగిది గుణచయంబు( బాసి యక్ష,యంబు నచలమును నిరామయంబును నగు,పదము జెందు శుద్ధ భావమెస(గ. అను. 3.312.

**గయ** సం. వి. ఆ. స్త్రీ.

ఒక పుణ్యక్షేత్రము (బీహారునందుఁ గలదు.) షోడశ మహారాజులలోఁ జేరిన గయునిపేర నిది యేర్పడెను. ఇదొక యాత్రాస్థలము. గయయందుఁ బిండము వైచిన వాని పితరులు ప్రేత భావము వదలి సుగతికేగుదురు. అను. 3.200.

అనపత్యులైన (బిడ్డలులేని) గృహస్థులు గయకేగి యుభయ పక్షములు (శుక్ల పక్ష కృష్ణపక్షములు రెండు) వసించిన మిక్కిలి పుణ్యులై యుభయ పక్షముల వారిని (తండ్రి వైపు వారిని తల్లివైపువారిని) ఉద్ధరింతురు ఈ గయయందు పిండమిడిన పితృదేవతల దయచే కృతార్థులగుదురు. అర. 2.274.

**గయపర్వతము** సం. వి. అ. పుం.

ఒకానొక కొండ. ఇందు అనేక పుణ్యనదులుపుట్టెను. అరణ్య వానకాలమున పాండవులు దీనిని సేవించిరి. అర. 2.314.

**గయుఁడు** సం. వి. అ. పుం.

1. షోడశ మహారాజులలో నొకఁడు. అమూర్తరయుని పుత్రుఁడు. ద్రోణ. 5.208; అర. 2.318.

ఈ గయుని పేరనే 'గయ' అను పుణ్యక్షేత్రము వెలసెను. ద్రోణ. 2.208. ఈతఁడు క్రతువు సేయు సమయంబున నారీవేష యుక్తయై సరస్వతీనది విశాల యను పేరుతోఁ జని యజమాన సకలముని సంభావన వడసెను. శల్య. 2.159.

ఈతఁడొక్క సమయంబున సకల ప్రపంచమును బ్రాహ్మణులకు దానమిచ్చెను. శాంతి. 5.82.

2. నహుషుని తమ్ముఁడు.

పురూరవునకు నూర్వశికి నాయువు జన్మించెను. అతనికి స్వర్భానవి యందు నహుష వృద్ధ గయా నేనసు లనఁగా నలువురుద్భవించిరి. ఆది 3.92.

**గరగ** వై. వి.

నీళ్ళు త్రాగుటకొనగు వాని కుపయోగించెడు చిన్నపాత్రము.

గీ. గరగతొసఁగిన నరుఁడు భూసురులొనర్చు నాచమన ముఖకర్మంబు లందు షష్ఠభాగ ఫలమొందు. అను. 2.388.

''స్రాప్నుయా చ్చ వ్యసనం కర కాన్యః ప్రయచ్ఛతి. సం. భా. అను. 66.12.

**గరగర** దే. విణ.

చక్కనైనది, రుచికరమైనది, కమ్మనైనది.

తే. ఏను వంటలవాఁడనై యా నరేంద్రుఁ గొలిచి గరగరగాఁ గూడు గూర చిత్తమునకు వచ్చిన చందంబునన యొనర్చి, నేర్చి మెఱుఁగుడు గరిమ వినీతి మెఱసి. (రుచ్యముగా అని భావము.) విరా. 1.76.

**గరగరిక** దే. వి. (గరగర + ఇక)

నైర్మల్యము.

సీ. పరమైన చెలువంబు గరగరికయుఁ దియ్య తెలినీరుఁ గలిగిన దీర్ఘికలును. ఉద్యో. 1.93.

**గరదుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)

విషము పెట్టువాఁడు.

కం. గరదుని గృహదాహక మంత్రి
రహస్య విభేది వధవిధాయిఁ బరసతీ,
హరు బంధుఘాతిఁ బరధన,హరణ
పరునిఁ జంపి పుణ్యుఁడగు నృపు
రనఘా. శాంతి. 1.95.

సీ. ... కడుపునఁ దెవులైనతఁడు
పూర్వ భవమునందు గరదుండు.
అను 5.99. (విషము పెట్టినవాఁడు.)

**గరిమ(ము)** సం. వి. న్. పుం.

1. గొప్పతనము, పెద్దఱికము,
గౌరవము.
(విరటునితో ధర్మజుఁడు.)

చం. మనుజవరేణ్య నావలని మన్నన
యట్టిదకాదె శత్రుమర్దన మొనరించి
మత్స్య నగరంబున కుత్సవ మ్ముల్లసిల్ల
నీ,చనుటయు నాకుఁ దేజమును సంప
దయున్ గరిమంబుఁగాక యి,ట్లనఁ
దగునయ్య యేనిచటనైనది యేటిది
యింత యేటికన్ విరా. 3.225.

ఉ. దైన్యము దక్కి దూత యుచి
తంబుగఁ బాండునృపాలు పాలు రా,
జన్య వరుండు ధర్మజుఁడు సమ్మతి
వేఁడెడునన్న లోకసా,మాన్య విధిం
...గరిమంబున నిచ్చినఁ బుచ్చికొంచి
మ,న్నోన్య విరుద్ధభాషణములాడిన
దప్పుల మాటఁడఁడెడున్. ఉద్యో.
1.32.

2. శ్రేష్ఠత.

వ ...ప్రభూత విభవ విభ్రాజితులగు
రాజసూనుల మాననీయ గరిమ లలిత
విహార విశేషంబుల వలనను. విరా.
5.403.

3 ఆదరము.

చం. కనుగొని ఫల్గునుండు దుగగం
బుల వాగెలు కట్టి యెత్తి తత్తనువుల
నూల్కొనన్ నిమిరి తత్పరతం దగ
మత్స్యభూమిభృ, త్తనయుని నూఁది
పట్టి వికృతంబగు రూపము చక్కఁ
జేసి నె,మ్మనమొక భంగిఁ దేర్చి
గరిమంబుగఁ గౌఁగిలిఁజేర్చి యిట్లనున్.
విరా. 4.174.

4. వినయము.

చం. ... బోయలప్టు నె,మ్మనములు
మోదమందం గరిమంబున భార్గవుఁ
జేరి మమ్ముఁగ,న్గొనినది యాదిగాఁ
గరుణ గూరెదవా క్కటి విన్న
వింతుమే అను. 2.278

చం. అనుటయుఁ గొంతి యక్కురు
కులాగ్రణి చట్లు నీవు తోడఁగా,న
నమున కేగుఁదెంచుట జన స్తవనీయ
చరిత్రుఁడివ్విభుం,డనుమతి సేయునే
యుడుగుమాపని యియ్యమ యత్త
నాకు నీ,మనుజవిభుండు మామ గరి
మంబుగ వీరల గొల్చి పోయెదన్.
ఆశ్ర. 1.147.

**గరిష్ఠము** సం. విణ. (అ. ఆ. అ.)
మిక్కిలిగొప్పది, మిక్కిలి శ్రేష్ఠమైనది
మ. ...వార్ధిసోచ్చి గరిష్ఠస్థితి నొందు
నేఱులును. ద్రోణ. 1.49.

**గరిష్ఠుఁడు** సం. విణ. (అ. ఆ. అ)
1. మిక్కిలి ఆధిక్యము గలవాఁడు;
మిక్కిలి గొప్పవాఁడు; శ్రేష్ఠుఁడు.

మ. మగుడం గీచకుఁ బట్టి వాఁడును
బలోన్మాదంబునన్ బాహు గ,ర్వగరి
ష్ఠుఁడగు నా హిడింబకుఁ దీవ్ర

క్రోధుఁడై పట్టి బెట్టుగఁ ద్రోపెడఁగ. విరా. 2.343.

గీ. కృపాగరిష్ఠుఁడవై, పేర్మి ప్రతిన గాచెద నవశ్యమును సుత్తరా గర్భ జనితు నేనని అశ్వ. 3.170

వ, ...మన కులంబునం దేజో ధైర్య ధార్మికత్వాది గుణంబుల గరిష్ఠుండ యిన యుధిష్ఠిరుండు నీ సిరికి వెలియై యట్లుండుట దగవగునే .. ఉద్యో. 2.65.

సీ. .. ఆ గరిష్ఠుఁ డమ్మహితాత్ము లకరితో మఱునాఁడనుజ్ఞ యిచ్చిన. ఆశ్ర. 2 69.

**గరీయః - గరీయసి** సం. విణ (స్. యసీ. స్).

గురుతరము. మఱొకదాని కంటె గురువైనది.

వ. ... వివిధ తర్కశాస్త్ర విగాహిత సమస్త శాస్త్ర సాగర గరీయః ప్రతిపత్తైన తార్కికులును. ఆది. 1.8.

సీ. ఘోషిణి నాఁగ నఘోషిణి యన రెండు,దెఱఁగులు గలిగి వాగ్దేవి పరఁగు,నంద ఘోషిణిగరీయసి.అశ్వ. 2.27.

**గరుడండు** వై. వి.

గరుడుఁడు, గరుత్మంతుఁడు.

వ. గరుడుండును గద్రువ పంచిన పనులెల్లను వినత యనుమతంబున నతివినయపరుఁడై చేయుచు. ఆది. 2.43.

వ. ...అనిన గరుడని కవ్విప్రవరుఁ డిట్లనియె. ఆది. 2.62.

ఇది గరుడ శబ్దభవము గానోపు. ఈ శబ్దసాధుత్వమును గూర్చి కాఁబోలు 'ఆనందు'వారు గరుడఁడు అను పదము వాడక యది వచ్చినతావుల నెల్ల గరుడుఁడు అనియే వాడి యుండిరి. ఆదిపర్వము ద్వితీయాశ్వాసమునందలి సౌపర్ణాఖ్యానమున 35తావుల 'గరుడని' అనియే కలదు. నన్నయపద ప్రయోగకోశమున మొదటి 34తావుల 'గరుడఁడు' 'గరుడని' అనియుండి 35వ తావున 'దేవేంద్రుండు గరుడున నిట్లనియె (ఆది 2.115) అని గరుడుఁడు శబ్దమున్నది. ఈతావునందును సం.మునఁ 'గరుడని కట్లనియె' అనియే కలదు. ఇకపోగా ఉద్యోగపర్వము ప్రథమాశ్వాసమున గల సౌపర్ణాఖ్యానములో 'గరుడఁడు' అను శబ్దము గానరాదు. ఒక్కచోట మాత్రము 'సిద్ధసాధ్యులగ్గింప గరుడుఁడు' సనియె మఱి.డి(ఉద్యో 1 260) అని 'గరుడుఁడు పదప్రయోగము గలదు. సం. మువారును ఈ తావున గరుడుఁడు అనిచూపి పాఠాంతరముగా గరుడఁడు చూపిరి. దీనిని బట్టి గరుడుఁడు అను శబ్దమే భారతకవి సమ్మతముగాదా యేమి? అను సంశయము గలుగుచున్నది. నిఘంటుకారకులు (సూ. ఆ. ని; శ.ర. మొ.) గరుడఁడు అను శబ్దము చూపరైరి. భారతమున 'గరుడండు' తప్ప 'గరుడఁడు' అని ప్రథమైకవచన పదప్రయోగము గానరానందున 'గరుడండు' అనియే ఇందు ఈయఁబడినది

(గరుడని చరిత్రకై చూ. సౌపర్ణాఖ్యానము. ఆదిపర్వ ద్వితీయాశ్వాసము; అను. ప్రథమాశ్వాసము.)

**గరుడధ్వజము** సం. వి. అ. పుం. న, గరుడుఁడు చిహ్నముగాఁగల టెక్కెము; శ్రీకృష్ణుని ధ్వజము.

వ. ...ప్రియంబునఁ గట్టాయితంబైన తేరెక్కి భేరీ శంఖ చామర ప్రముఖ భద్ర చిహ్నంబులతో వెడలి గరుడ ధ్వజంబు గ్రాల. ఉద్యో. 3.247.

**గరుడధ్వజుఁడు** సం. వి. అ. పుం. విష్ణువు, శ్రీకృష్ణుఁడు-గరుత్మంతుఁడు ధ్వజచిహ్నముగాఁ గలవాఁడు.

వ. ... అయుతాయువు నాలోనన శూలంబు వైచి సోలంజేసిన విషాదంబున గరుడధ్వజుండు సొగయ నా కపిధ్వజుండు నిజ స్యందనం బొక్కింత యూఁతగొనిన. ద్రోణ. 3 96.

**గరుడము** సం. వి. అ. పుం. గరుడపక్షి – గరుత్మంతుఁడు.

కం. గరుడాస్త్రంబేసిన న,చ్చెరువుగ గరుడములు గవిసి చీరెం జంచు, స్ఫురణము మెఱయఁగ వెస న,య్యురగాత్మక బంధమూడ సుర్వీనాథా. కర్ణ. 2.235.

**గరుడ వ్యూహము**
గరుడాకారముగఁ బన్నిన మొగ్గరము. దీనిని భీష్ముఁడు తన తృతీయ దివస యుద్ధమునఁ బన్నెను. ద్రోణుఁడు తన రెండవనాఁటి యుద్ధమున దీనిని బన్నెను.

కం. రేపకడ రభసమున గంగాపుత్త్రుఁడు సేనఁ గూర్చి గరుడ వ్యూహం,బేపారఁ దీర్చుకొని ము,క్కైకొలుపును బలుపు మెఱయునట్లుగ నిలిచెన్. భీష్మ. 2.95.

వ. ...గడుండునను గరుడవ్యూహంబు పమకట్టి దానికిఁ జంచువై తాను నిలిచె. ద్రోణ. 1.222

**గరుడాశ్మము** సం. వి. న్. పుం. గరుడపచ్చ, ఆకుపచ్చ వన్నెగల మాణిక్యము, గారుత్మతము.

సీ. ... ప్రస్ఫుత కేతనాగ్రస్థిత కపి దేహ,రోచులు గరుడాశ్మ రుచులు గాఁగ. భీష్మ. 1 106. స్త్రీ. 2.6.

**గరుడి** వై. వి. (సం గరుడః) గరుత్మంతుఁడు.

వ. . అదియును నటని నభిమత భోగంబులం బ్రీతునిం జేసి తదీయ తేజోధాతువు ధరియించి యచ్చోటు వాసియు క్షణంబ గరుడియై గగనంబునకు నెగసి యతిత్వరిత గమనంబున శ్వేతపర్వతంబునకుం జని. ఆర. 5.202.

**గరుడుఁడు** సం. వి. అ. పుం.

1. గరుత్మంతుఁడు, గరుడి (ఇతఁడు కశ్యప ప్రజాపతికి వినతయందుఁ బుట్టినవాఁడు).

తే.... సిద్ధ, సాధ్యులగ్గింప గరుడుఁడు సనియె మగిడి. అను. 1.270. (చూ. సౌపర్ణాఖ్యానము).

2. ఒకానొక దేవతా జాతివాఁడు.

కం సుర గరుడ ఖచర విద్యా,ధర కన్యా యక్ష సిద్ధ తరుణులలో నీ,వర యఁగ నొక్కతవగుదు. విరా. 1814.

**గరుత్తు** సం. వి. త్. పుం.

పక్షము, ఱెక్క.

**గరుత్మంతుఁడు** సం. వి. త్. పుం.
గరుడుఁడు, గరుడి.
కం. అని పలికి విమలయోగం,బున
నాకసమునకు నెగసిపోయె గరుత్మం,
తుని భంగి, శాంతి. 6.328.

**గరుపాఱు** దే. అ. క్రి. (గరు + పాఱు)
గగుర్పొడుచు, గగురుపాటు చెందు,
ఉ. అంబురుహాక్షి వచ్చు తెరువారయఁ
గీచక ముఖ్యుఁడప్పు డెల్లంబుగఁ జూచి
యుల్లము కలంకయు వారక మేన
వెమ్మతా,పంబును డిగ్గఁద్రావి గరు
పాఱుచు నుత్కట సంభ్రమంబు
హర్షంబు పెనంగొనంగ నతిచంచల
భావ పరీతమూర్తియై. విరా. 2.113.
కం. నరపతి యానందాశ్రులు, గర
సరసిరుహముల నొత్తికను దనియఁగ
నయ్యుపపుఁ జూచుచు మేనులు,
గరుపాఱఁగ గ్రుచ్చి యొక్క కౌఁగిటఁ
జేర్చెన్. ద్రోణ. 5.16. స్త్రీ. 1.45.

**గరువంపు దనము** దే. వి.
గౌరవ భావము, మర్యాద భావము.
చం. (వాసుకి ప్రభృతులు తల్లితో)...
అవ్వనితయుఁ దల్లిగాదె గరువంపుఁ
దనంబునఁ జూడ మాకు నిట్లనఁదగు
నమ్మ యెట్లయిన నమ్మోను బాపము
సేయవచ్చునే. అను. 1. 194.

**గరువము**[1] వై. వి. (సం. గౌరవమ్)
1. గొప్పతనము, గౌరవము, మర్యాద
(రావణుఁడు సీతతో ననిన మాటలు).
చం. ... విను మది నాదరింపుమిది
నీదగు భాగ్యముగాదె యింతయున్.
అర. 6.405.
కం. మును నీవెచ్చో నిలుతే,పని
మెయి వర్తిల్లుదనినఁ బాంచాలికి నే,
ననుచారిణినై తగఁ,బంచిన గరువంపు
బనులు నేర్చి చేయుదునందున్. విరా.
1.108; అను. 1.188; ద్రోణ. 2.50
ఉ. వచ్చిన సంభ్రమంబు గరువంపు
దెలర్పున నుల్లసిల్లి మే,నచ్చుపడంగఁ
జేయఁ జెలువు. శాంతి. 6.574.
విణ.
1. విస్తృతము, సవిస్తరము.
చం. ... వనటఁ దొలంగఁ బెట్టి గరు
వంబుగఁ జెప్పుము దీని మూలమున్.
ఉద్యో. 4.295.
2. అధికమైనది, అతిశయమైనది.
వ.... గరువంపు సంభ్రమంబులతోడ
నిజ మందిరంబునందు. విరా. 5.385.
3. గంభీరమైనది.
చం. ... ధర్మనందను గరువంపుఁ
బల్కుల విధంబునకున్ మదిలోన
నుల్కుచున్. ఉద్యో. 1.290.

**గరువము**[2] వై. వి. (సం. గర్వము).
కం. కనుగొని యెలనవ్వొలయు
వ,దనమున గరువంపుఁ జెన్ను దల
కొనఁగా నర్జునుఁడు విరాటసుతున
కిట్లనుఁ గేవల పౌరుష మయాత్మకుఁ
డగుచున్. విరా. 5 3.
చం. వలవదు సంభ్రమంబు గరువం
బుగ నియ్యెడఁ నెల్లవారు నే,ర్పలవడ
వాహనంబులు మహాస్త్రములున్ సమ
కట్టి క్రమ్మఱుండు ... అర. 5.271.

**గరుసు** దే. వి.
మేర, మర్యాద, అవధి, హద్దు.
కం. గురునకు నాకును బాంధవ్యు,లవ

యఁగఁ గూరిమిఁ జాత్రమగుదుర
యైనన్, దురమునఁ జుట్టఱికంను
గడసిడి కొనుచేల... ద్రోణ. 5.123.
సీ. గరుసులు గదవంగ గదలి యల్ల
ల్లన, యొత్తుచు నెడముల నుత్తరించి.
ఆ. ... ఉగ్రభంగిగాఁ బయోనిధు
లొక్కట బెల్లురేఁగి జగము వెల్లి
వొడిచె. ఆర. 4.228.
(సైంధవుఁడు ద్రౌపదితో నన్న
మాటలు).
కం. వినుమదియఁగాక జగమున,
వనితా గత్నంబు లెల్లవారికి భోగం,
బున యెడ సాధారణము లొ,కని
ధనమని గరుసు గలదె కరినిభగమనా.
ఆర. 6.172.

**గర్గస్రోతము** సం. వి. స్. న.
బలరాముఁడు సేవించిన యొకానొక
పుణ్య తీర్థము. ఇచ్చట గర్గుఁడు
సన్మని సేవితుఁడై చిరకాలము
వసించెను. శల్య 2 157.

**గర్గుఁడు** సం. వి. అ. పుం.
ఒకానొక ఋషి. ఈతఁడు చిరకాలము
సన్మనిసేవితుఁడై నివసించిన కారణ
మున ఆ స్థలము గర్గస్రోతము అను
పుణ్యతీర్థమని పేరొందెను. శల్య.
2.156.
ఈతఁడు వైన్యునకు పట్టాభిషేకమును
సాంవత్సరికుఁడుగ నుండి నడపెను.
శాంతి 2.211.

**గర్జ** సం. వి. ఆ. స్త్రీ.
మేఘ ధ్వని, ఉఱుము.
మ. విలసద్గాండివ చాలనోద్ధతి కన
ద్విద్యుల్లతా ఓలగా, నలఘు స్ఫార
కపిధ్వజ ధ్వని సముద్గర్జక చండం
బుగా, జలదాక్రాంత నొందెఁ దేరు...
విరా. 4.251.

**గర్జత్** సం. శత్ర.
గర్జించుచున్న.
కం. గర్జద్గుణుఁడై పగతుర,జర్జరి
తాంగులుగఁ జేసె .. నిర్జరవర నంద
నుఁడు నిమిషార్ధమునన్. విరా. 5.37.

**గర్జన** సం. ఆ. స్త్రీ.
గర్జనము.
ఆ. మండలప్రచార మహితాకృతులు
గర్జనలుగఁ బొలిచి మాఱుమలసి
ఱంకెలెసఁగఁ బోరి కమరి యేపారు
వృషభ యుగంబునట్లు వారు గవిసి
రధిప. శల్య. 1.172.

**గర్జనము** సం. వి. అ. న.
మేఘధ్వని వంటి ధ్వని.
తే. ప్రళయ భైరవ సహస్ర గర్జనో
దగ్ర తర్జనుఁ దర్జునుండు. విరా.
4.243.
2. కాఱు, ప్రల్లదము.
చం. అనుడు నెదిర్చి నీ తనయుఁ
డాతని కిట్లను నేల రిత్త గర్జనములు
గానవే పటు భుజాకలితోగ్ర గదా
సముద్భటున్, నను నిటురమ్ము
సూపుము రిణంబున నీదు బలంబుఁ
జేవయున్, మనమిటు చేరి నిల్చి
వెదమాటల యాడుచు నున్కి
యొప్పునే. శల్య. 2.126.
3. అట్టహాసము, ఱంకె.
వ. ... భీమసేనుండును దుర్యోధ
నుండును.
సీ. అఖిల గర్జన శోభితదేహులై,

యుద్భట వృషముల యొప్పుఁ దాల్చి
శల్య. 2.231-232.
(భీమ దుర్యోధనుల విషయమున అట్ట
హాసము, వృషభము విషయమున
అంకె).

**గర్జాయతము** సం. విణ. (అ. ఆ. అ.)
గర్జగాఁ జేయఁబడినది.
కం. సాయపడు రథచయంబులు,
సాయకహతిఁ జెదరుఁ బ్రళయ జల
ధర పటుగ,ర్జాయత తర్జనలీలఁ బ,లా
యితమగు పాండుసుత బలంబు
నరేంద్రా. ద్రోణ. 1.143.

**గర్జించు** సం. అ. క్రి.
మేఘధ్వని పోలిన ధ్వని సేయు.
వ. అని మెత్తన యియ్యకొని గర్జించి
గజాలస్యంబున నంగణంబు సొచ్చి.
విరా. 2.14.

**గర్జితము** సం. వి. అ. న.
గర్జ, ఉఱుమువంటి ధ్వని.
ఉ. ..మౌ,ర్వీకృత గర్జితంబు పృథివీ
వియదంతర మెల్ల నిండ. విరా.3.171

**గర్జిలు(ల్లు)**
1. ఉఱుము ఉఱిమినట్లు పెద్ద ధ్వని
సేయు, అఱచు.
వ. కురు విభుండు ... సౌభద్రు
నెదుర్కొనిన నతండు గెలుపునుబ్బు
నం గొండొక పెద్ద యనక పిడుగు
చందంబునన్ గర్జిలి యుఱికెన.ద్రోణ.
2 87.
2. మ్రోగు, ధ్వనించు.
శా. భీముండుం గవలుం గుమారు
లును సంప్రీతిన్ గదాద్యాయుధో,ద్దామ
స్ఫీత రుచుల్ వెలుంగ .. ,... శంఖ
ములు గర్జిల్లంగఁ బూరించుచున్·
భూమీశుం గని యగ్రభాగమున—
ఉద్యో. 4.126.
3. సింహనాదము సేయు.
కం. వల్లెయని రాజనందను,లెల్లరు
సమకట్టి రథము లెక్కి దిశల్ భే,ది
ల్లఁగ గర్జిల్లి నిశా,తోల్లసిత కృపాణ
కార్ముకోద్యత కరులై. ఆది. 6.64.

**గర్తి** దే. వి.
ఆలు, భార్య.
చం. వినుమొక బ్రాహ్మణుండు కుల
వృత్తము పెంపుఁ దొఱంగి బోయ
దా,ని నొకత గర్తిఁ జేసికొని. శాంతి.
3.472.
గర్త (గరత) అని సూ. అ. ని.
పాఠము. 'ఆలి' పాఠాంతరమని
యందుఁ దెల్పఁబడెను. సం.ము.న
'ఆలి' పాఠముగా సీయఁబడినది.
పాఠాంతరము క్రింద 'గర్తి' యీయఁ
బడినదిగాని 'గర్త' యీయఁబడలేదు.

**గర్దభము** సం. వి. అ. పుం.
గాడిద.
కం. జనవర కృమి గర్దభ ముఖ,జన
నంబులఁ బొంది నరక సంవాసముఁ
జెం,దు నధిక పాపాత్ముండగు, మను
జుఁడు. అను. 4.258

**గర్ధించు** సం. అ. క్రి.
పేరాసపడు.
సీ. ... లోభంబ యది ....ధర్మంబు
గలఁచి నరునిఁ బ్రయిమాలి యేమిటి
కయినను గర్ధించు వానిగా సమకట్టు.
శాంతి. 3.399.

**గర్భదాసుఁడు** సం. వి. అ. పుం.

పుట్టినది మొదలు ఇతరులకు ఊడిగము సేయువాఁడు.

తీ. ... అసంతానుఁడగుట గర్భ, దాసుఁడగుట దరిద్రత్వ తప్తుఁడౌటఁ జెందుఁ దూఁడులకట్ట ద్రుచ్చిలిన కష్ట,నరునికని పల్కె బకసఖ నాముఁ డధిప. అను. 3 245.

**గర్భపాతము** సం. వి. అ. పుం.

గర్భస్థ పిండము జారిపడుట.

వ. గాంధారి యుధిష్ఠిరు జన్మంబు విని మన్యుతాపంబున నుదరతాడనంబుఁ జేసికొనిన గర్భపాతంబగుడు. ఆది. 5.98.

(నాలుగు మాసముల పిదప గర్భము చెడిపోవుట అని సూ. ఆ. ని. అర్థము. సాధారణ స్త్రీ విషయము ఇచట యుక్తమనిపింపదు. గర్భపాతంబునకు గాంధారి గర్భంబుదాల్చి యొక్క సంవత్సరము నిండెను. ఆది 5 98. దీనినిబట్టి తెలియునదేమన సాధారణ స్త్రీకి నాల్గవమాసము గర్భస్థ పిండ మెంత వృద్ధిపొంది యుండునో సంవత్సరమైనను గాంధారీ గర్భస్థపిండ మంతే వృద్ధిపొంది యుండెనని యూహింపవలసి యున్నది.

**గర్భమగు** అ క్రి.

పిండోత్పత్తియగు.

(కణ్వుఁడు శకుంతలతో) తే. తల్లి నీ కులగోత్ర సౌందర్యములకుఁ దగిన పతిఁ గంటి దానికి దగఁగ గర్భ మయ్యె. ఆది. 4.61.

"శుక్ర శోణితం గర్భాశయస్థం ఆత్మ ప్రకృతి వికార సమ్మూర్ఛితం గర్భ ఇత్యుచ్యతే" సుశ్రుత శారీరము.

(కుంతి సూర్యునితో) ఆ. నాకు గర్భమైన నా తల్లిదండ్రులు జుట్టములును నన్ను జూచి నగరె. ఆది. 5.24.

**గర్భము** సం. వి. అ. పుం.

1. కుక్షి, కడుపు.

సీ. ... అదితిగర్భమున నవతారమై వామ,నాకారమున హరి యడఁగుట యును. విరా. 1.54.

2. లోపలి భాగము.

శా. అంభోగర్భము సొచ్చి పాండుసుత బాహాగర్వ దుర్వార సం,రంభం బోర్వక డాఁగి యుండె నట రారాజు. శల్య. 2.58.

3. గర్భాశయము.

ఆ. మూత్రమునఁ బురీషమున నూనుచును గర్భ,మునఁ బ్రవర్తనమ్ముఁ. బొంది వెడలి, సంతతానుబంధ సంసార దుఃఖ ని,మగ్నుఁడగుచు నుండు మానవుండు. శాంతి. 4.292.

(ఇచ్చట గర్భాశయమున మలమూత్రములుండునని చెప్పుట పొసఁగని విషయము చూ. అమేధ్యము).

4. పిండము.

శుక్ర శోణితములు గర్భాశయమునఁ జేరు సమయమున కర్మప్రేరితుఁడైన జీవుఁడు ప్రకృతితోఁ గూడ నందుఁ జేరును. అప్పుడు అది కరుడుగట్టి చైతన్యావస్థను బొందును. దానినే గర్భమందురు.

వ. తేజోమయంబైన యా గర్భంబు గంగ హిమవన్నగము మీఁద సము

తన్ప్రప్తిం జేసిన. శల్య. 2.176; విరా. 1.263.
(చూ. గర్భమగు.)

**గర్భవాస గుప్తి** సం. వి. ఇ. స్త్రీ.
కడుపులో దాఁగియుండుట.
తే. చాల దుస్తరమైన యజ్ఞాతవాస సంవత్సరంబు భవద్గర్భవాస గుప్తి వలనఁ గడపితిమి సుఖావాప్త చిత్తి, వృత్తినేము నిర్భయులమై విందులట్లు. విరా. 5.344.
(కడుపులోనున్న బిడ్డ ఎవ్వరికిఁ గాన రాకుండ ఎంత సురక్షితముగా నుండునో అట్లే మేము ఎవ్వరికిఁ దెలియరాకుండ మీ యింట నున్నా మనియు తల్లి బిడ్డను కడుపులోఁ బెట్టికొని రక్షించునట్ల మీరు మమ్ము లను దగ్గఱకుఁ దీసి రక్షించితిరనియు భావము).
శ్లో॥ ఉషితాః స్మో మహారాజ సుఖం తవ నివేశనే, అజ్ఞాతవాస ముషితాః గర్భవాస ఇవ ప్రజాః. సం. భార. విరా. 71.10.

**గర్భవాసము** సం. వి. అ. పుం.
1. గర్భమునందుండుట.
వ. .... గర్భవాసంబను నరకంబు భేదంబు గలదె. అను. 1.309.
2. గర్భము.
చం. చిరముగ గర్భవాసమునఁ జెందితి పుత్ర చిరంబుగాఁగ సిన్నర సె గదయ్య తల్లియనయంబును నేఁ బను పంగఁ బూనియున్. శాంతి. 5.285.

**గర్భవ్యూహము** సం. వి. అ. పుం.
మధ్యభాగము (లోపలి భాగము) ననున్న మొగ్గరము. ద్రోణుఁడు తన నాలవనాఁటి యుద్ధమున పద్మవ్యూహ మును శకట వ్యూహమునకు పశ్చి మార్ధమున గర్భవ్యూహముగాపన్నెను. ద్రోణ. 3.21. (చూ. వ్యూహము).

**గర్భాధానము** సం. వి. అ. న.
గర్భము కలిగించుట.
వ. ... గర్భాధానవేళయందును బిండావస్థయందును, ప్రసూతిమాత్రం బున బాల్యంబునను యౌవనంబునం ప్రౌఢత్వ సమయంబున వార్ధకంబునం గర్మానురూపంబగు నాశంబు శరీ రంబునకు సంప్రాప్తంబగు. స్త్రీ. 1.35.
వ. అని యొడంబఱిచి సూర్యుండు తత్సమాగమంబునం ప్రీతుండయి దానికి గర్భాధానంబుసేసి గగనంబున కరిగె. అర. 7.339, శాంతి. 5.315.
(చూ. గర్భమగు.)

**గర్భిణి** సం. వి. ఈ. స్త్రీ.
అంతర్వత్ని, చూలాలు, కడుపుతో నున్నస్త్రీ. తెలంగాణాలో పొట్టతో నున్నదని యందురు.
కం. విను గర్భిణి ప్రజ ప్రజదుకున, కనురూపములైన యట్టి యాహారం బుల్ గొనుగతి. శాంతి. 2.179, స్వర్గ. 90.

**గర్భితము** సం. విణ. (అ. ఆ. అ).
అంతర్గతము.
కం. .. యోగిజన క్షేమసమీ,హా గర్భిత దివ్యచిత్త హరిహర నాథా. శల్య. 1.1.

**గర్వము** సం. వి. అ. పుం.

1. ప్రభావ శ్రీ బల కులీనతాదులచే జనించు మనోవికారము.

కం. అజగవ శార్ఙ్గాలంకృత,భుజగర్వ నిరస్త దైత్య భూమస్తుత్యా విరా. 1.39.

2. అహంకారము, స్వాభిమానము.

శా. దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాప స్ఫుర,ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన విద్యాపారగుల్ మత్పుతుల్. విరా. 8.55.

**గఱి** వై. వి. (సం. గరుల్. క. గఱి).

బాణమున కిరువ్రక్కలఁ గట్టిన ఱెక్కలు లేక ఈకెలు.

కం. గురు శరములు సితపక్ష,స్ఫుర ణంబున నంచపిండు పొలుపు వహిం చెన్,నరు బాణతతి ఘనావలి, కరణి మిగుల నొప్పె నల్ల గఱుల చెలువు నన్. విరా. 5.130.

**గఱువ** వై. విశ. (సం. గురుః).

గౌరవము గలది, మర్యాద గలది

కం. పలుపోకలఁ బోవుచు వి,చ్చల విడి నాట్యంబు సూపు చా,ద్పున నిచ టం,గులసతుల గఱువచందము దొల గఁగ నిట్లునికి దగునె తోయజవదనా. విరా. 2.150.

వ. ... జూదరియాలికి గఱువతనం బెక్కుడియది. విరా. 2.153.

2. గాంభీర్యము గలది, గంభీరము.

గీ. ధీరయై యిట్లు సమ్మదపూరము నకు, గఱువతనమను బలితంపు గట్టు వెట్టి, వెలఁది యెఱుఁగనియది వోలె వికృతిలేక యల్ల నెప్పటియట్టుల యరు గుటయును. విరా. 3.56

3. పెద్ద, వృద్ధుఁడు, గొప్పవాఁడు. (కర్ణుఁడు వికర్ణునితో నన్న మాటలు).

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లని ధర్మ వు,బేల నీకుఁ జెప్పనేల వలసెఁ, జిఱుతవానికింత గఱువతనం బిది, చన్నె వృద్ధజనములున్న చోట. (సూ. ఆ. ని. పాఠము). సభా. 2.228.

శ్లో॥ త్వం తు కేవల బాల్యేన ధార్తరాష్ట్ర విదీర్యసే,యద్బ్రవీషి సభామధ్యే బాలః స్థవిరభాషితమ్. సం. భార. సభా. 90.30.

**గఱ్ఱు** దే. వి.

త్రేఁచుట యందలి ధ్వనికనుకరణము.

ఆ. ఇల్వలుండు ననుజు నెప్పటి క్రియఁ బిల్వ,నెఱిఁగి దాని నమ్మ నీశ్వరుండు,గడుపుఁ దడవికొనుచుఁ గఱ్ఱనఁ ద్రేఁచిన, నసుర జీర్ణమయ్యె నా క్షణంబ. ఆర. 2.342.

**గలిబిలి** దే. వి.

కలఁత, గగ్గోలు.

నలఁగుడు (గజిబిజి. శ.ర. పాఠము)

సీ. ... రాజిత బహువిధ రథసమూ హముఁ జొచ్చి గలిబిలి యగునట్లు గలఁచి కలఁచి విరా. 5.56.

**గవయము** సం. వి. అ. పుం.

గురుపోతు, వృషభము.

సీ. ...పశువుఁ జేయ,విప్రులు పట్టరా వెఱసొచ్చి యొదిగెడు గవయంబు చాడ్పున గర్ణభీతి, నల్లల నుడుకుచు. కర్ణ. 3.33.

**గవయుఁడు** సం. వి. అ. పుం.

శ్రీరామునకుఁ దోడ్పడిన యొక వానరవీరుఁడు.

డుఁడు గజునితోఁ గలిసి రెండు వందల కోట్ల కోఁతుల సైన్యముతో శ్రీరాముని జేరెను. అర. 7.35.

**గవాక్షుఁడు** సం. వి. అ. పుం.
శకుని తమ్ముఁడు. సోదరులగు శుకాదులతో గలిసి ఇరావంతునితోఁ బోరాడి యాతనిచేఁ జచ్చెను. భీష్మ. 3.91.

**గవాజినము** సం. వి. అ. న.
గోచర్మము, ఆవుతోలు.
ఆ. ... అగ్గవాజిన కోశ మహాశరంబు పార్థునదియ చూవె. విరా. 4.123.

**గవాధ్యక్షుఁడు** సం. వి. అ. పుం.
ఆవుల మందకధిపతి, ఆల కాపరుల కధిపతి.
వ. ... కౌరవబలంబగుట యెఱింగి జెగ్గలించి గవాధ్యక్షుండు రథంబు దోలికొని యాక్రోశించుచు బురంబున కరుగుదెంచి. విరా. 4.4.
"గోపాధ్యక్షో భయత్రస్తో రథమాస్థాయ సత్వరః. సం. భార. విరా. 35.7.

**గవిజాతుఁడు** సం. వి. అ. పుం.
ఒకానొక ముని. నహుషుని యొద్దకు వచ్చి గోబ్రాహ్మణులకు కులమొకండనియు బ్రహ్మ రెండు విధములుగా నొనర్చెననియుఁ జెప్పెను. అను. 2.272,273.

**గవుసెన** దే. వి. గౌసెన.
పైన తొడుగు వస్త్రము, గలీబు.
తీ. తనువు గవుసెనఁ బెట్టి పుచ్చిన విధమున నరుగుదే వచ్చునే యదియ యక్షజంబు అశ్వ. 4.160.
(గలీబు తొడిగి తీసిన వస్తువునకు వలె శరీరము చెక్కు చెదరకుండ నున్నదని భావము).

**గవ్యము** సం. విశ. (అ. ఆ. అ).
గో సంబంధమైనది. పాలు మొదలగునవి.
[పంచ గవ్యములు – 1. ఆవుపాలు 2. పెరుగు 3. నేయి 4. పంచితము (గోమూత్రము) 5. పేడ.]
కం. తిల పాయస ఘృతములు పితృకలనములకు నుత్తమములు గవ్యంబు మహాఫలము. అను. 3.165.

**గవ్యూతి** సం. వి. ఇ. స్త్రీ.
రెండుక్రోసులు (చూ. కోసు.)
వ. ... భారద్వాజుండును ద్వాదశ గవ్యూతి దీర్ఘంబును బంచ గవ్యూతి విస్తృతంబునుగా శకట వ్యూహంబు సమకట్టి. ద్రోణ. 3.31.

**గహనత్వము** సం. వి. అ. న.
చొరరాని తనము, దుష్ప్రవేశత్వము.
వ. ... ఆంబికేయుండు సంసార దుఃఖ బహుళతయును దద్గహనత్వంబును నెఱిఁగింపు మనుటయు నవ్విభునకు విదురుం డిట్లనియె. స్త్రీ. 1.35.

**గహనము** సం. విశ. (అ. ఆ. అ.)
1. దుర్లభము, పొందరానిది.
వ. దేవా నాకిష్టంబైన వరంబు భవత్ప్రసాదంబున దివ్యాస్త్ర లాభంబనిన నదియేమి గహనంబు దానిన యిచ్చెదఁ బుణ్యలోకంబులు దేవప్పించుఁను సర్వకామంబులు వేఁడుమనిన నర్జునుం డిట్లనియె అర. 1.293.

మాలిని – ... సుగమ గహన భూమా.
అను. 3.347.

2. తెలిసికొన శక్యము గానిది, దుర్బోధము, దురవగాహము.

వ. ... అమ్మహాత్ముండు తన పూర్వవృత్తంబు దలంచునో తలంపకుండునో దాని నిశ్చయం బతిగహనంబు. శాంతి. 5.613.

సీ. నీకు సెప్పిన మహనీయ వాక్యని కాయ,మతిగహనం బకృతాత్ములకు. ఆశ్వ. 2.97.

వి. అ. న.

అరణ్యము, దుర్గమ ప్రదేశము, దట్టమైన అడవి.

వ....ఈ గుల్మలతా గహనంబు సొచ్చిరని చూపి చెప్పిన. కర్ణ. 3.78.

వ. ... వినుము చెప్పెద నా దుర్గంబు సంసార గహనంబు వాలుమృగంబులు దెక్కలికాఱురులు రోగంబులు కామిని జర. స్త్రీ. 1.52.

వ. ... సంసారంబు దుఃఖబహుళంబని యెఱింగి తద్రూపగహనంబు గడచి. స్త్రీ. 1.35.

సీ. ... అసత్యోపచారంబు గహన దాహము నన్యకర్మ కృతియు ...
తే. ... పాపంబులందురు బుధజనములు. శాంతి. 1.293.

**గహ్వరము** సం. వి. అ. పుం.
గుహ.

వ. ... తన వదన గహ్వరంబుఁ దెఱచి. ఆర. 1.107.

**గళత్** సం. శత్ర.
స్రవించుచున్న, జాఱుచున్న.

సీ. కర శీకరంబులు గరట గళద్దాన తోయంబులును ధరాధూళి గ్రుంగ. విరా. 3.168.

**గళము** సం. వి. అ. పుం.
కుత్తుక.

వ. ... క్రౌంచ వ్యూహంబమర్చి గళంబు శూరసేన పరివృతుండై సుయోధనుఁడును. భీష్మ. 2.344.

మ....ఉదగ్రోద్ధతిఁ ద్రుంచె దద్గళము రక్తాంబు ప్రసారంబుగన్. మౌస.48.

**గళితము** సం. విశ. (అ. ఆ. అ.)

1. జాఱినది.

వ. ... కిరీటి శరపాటవ పరిస్ఫోటిత రిపుకపాల గళిత మస్తిష్క పలల పంకంబునను. విరా. 5.60.

చం. ... రక్కసుం,దని వెఱఁగందువారు గళితాయుధులయ్యెదు వారు. కర్ణ. 3.217.

2. స్రవించినది.

కం. తనువున శితశరములు వడిఁ జొనిపి యతండతని గళిత శోణితుఁ జేసెన్. కర్ణ. 1.162; శాంతి.3.339.

# గా

**గాంగము** సం. విశ. (అ. ఈ. అ).

1. గంగకు సంబంధించినది.

వ. ... దానిచుట్టునుం బార్థివంబులు హైమంబులు రాజతంబులు రత్నమయంబులు నగు కుంభంబు లొనర్చి వానను గాంగంబులగు జలంబులునిచి. శాంతి. 1.373.

3. గంగానదీ తీరంబునఁ గలది, గంగా సంబంధమైనది.

తరలము - కనియె ముందట నమ్మ
హీపతి గాంగసైకత భూములన్. ఆది
4. 164.

**గాంగేయుఁడు** సం. వి. అ. పుం.

1. గంగాపుత్రుఁడు, భీష్ముఁడు.
తే. ద్రోణ గాంగేయ భానుమత్సూను
కృప సుశర్మ దుశ్శాసనులు సర్వ
సైన్యపతులు నార్కుఁ గొలువ.
విరా. 3 76

2. కుమారస్వామి.
మ. అయ్యగ్నిభవుండు గాంగేయుం
డును శరజన్ముండును గార్తికేయుం
డును నయ్యె. శల్య. 2.176.
కం. శరవణము నందుఁ బొలుపుం,
బొరసిన గాంగేయుఁ డాదఁ బోల్పఁగ
ననువై, శరతల్పంబునఁ దేజో, భరి
తుఁడు గాంగేయుఁ డొప్పెఁ బంక
జనాభా. శ్రీ. 2.114.

**గాండివధరుఁడు** సం. వి. అ. పుం.
గాండివమును ధరించినవాఁడు, అర్జు
నుఁడు.
ఉం. ... నిజ శంఖములొత్తిరి శార్ఙ్గ
ధరుఁడు గాండివధరుఁడున్. ద్రోణ.
3.191; శ్రీ. 2.90.

**గాండివము** సం. వి. అ. పుం
గాండీవము, అర్జునుని విల్లు.
కం. ... వీవెఁగని, గాండివముం గొని
పోయితిమేని సుయోధనునకు నగ
పాటు నిశ్చితంబూహింపన్. విరా.

**గాండివి** సం. వి. న్. పుం.
గాండీవి - గాండీవము గలవాఁడు.
కం. తమ పేరు యుద్ధి వలంబులు,
క్రమవిక్రమములైన దొరలు గాండీవిపై
నుగ్రముగఁ బఱువుచు రాఁగఁడు,
సమరోల్లాసమున దివ్యశర తత్ప
రుఁడై. విరా. 5.65.

**గాండీవధన్వుఁడు** సం. వి. న్. పుం.
గాండీవము ధనుస్సుగాఁ గలవాఁడు;
అర్జునుఁడు.

**గాండీవము** సం. వి. అ. పుం.
అర్జునుని విల్లు. గాండివము
కం. గాండీవధన్వునాహవ పాండి
త్యము. ఉద్యో. 1.237.
వ. ...ఆ కట్టు విడిచి యందు గాండీ
వంబు పుచ్చుకొని తత్ప్రభావము
చెప్పవియ్యఁ బంధింపుము. విరా.
4.108.

గాండీవము అర్జునునకు లభించిన
విధము :- కృతయుగమున కణ్వ
మహర్షి నిష్ఠానియాధితోఁ జిరకాలంబు
తపస్సు చేయ నతనిపై పెద్ద పుట్ట
పెరిఁగెను. అప్పుడయందొక వేణువు
(వెదురుగడ) పుట్టి మహోన్నతమైన
యెత్తు లావు నుండునట్లు పెరిగెను.
బ్రహ్మ ఆ కణ్వునికిఁ బ్రత్యక్షమై వర
మిచ్చెను. అతని మీఁదఁ బెరిఁగియున్న
వెదురును దానాసించి తీసికొని మూఁడు
ఖండములుగఁ జేసెను. మొదటిది
యగు అగ్రఖండముతో గాండివమును,
మధ్య ఖండముతో శార్ఙ్గము అను ధను
స్సును, చివరి ఖండముతో పినాక
మను చాపమును గావించెను. శార్ఙ్గ
మును శ్రీ మహావిష్ణువు కొనఁగెను.
పినాకమును శివుని కిచ్చెను.

గాండీవమును దనయొద్దనే యుంచుకొని వేయి సంవత్సరములు ధరించెను. తర్వాత దానిని విధాత ప్రజాపతికిచ్చెను. ప్రజాపతి దానిని అయిదు వందల మూఁడు సంవత్సరాల వఱకు దనయొద్ద నుంచుకొని ఇంద్రునకిచ్చెను. ఇంద్రుఁడు దానిని ఏఁబది సంవత్సరములుంచుకొని సోముఁడను మహారాజునకిచ్చెను. సోమ మహారాజు అయిదు వందల సంవత్సరములుంచుకొని వరుణునకిచ్చెను. వరుణుఁడు వంద సంవత్సరములు దానిని ధరించి యుంచుకొనెను. కృష్ణార్జునులం గని ఖాండవ దహనార్థంబు ప్రార్థించిన అగ్ని దేవునకు అర్జునుఁడు. "నా భుజబల శీఘ్ర సంధానములకుఁదగిన ధనువును సర్వవహన రథాశ్వములును కృష్ణునకు నాయుధములును ఇపుడులేని కారణమున ఈ మహాకార్యమునకు పూనుకొనలేకపోవుచున్నార"మనెను. అగ్నిదేవుఁడప్పుడు వరుణుని దలఁచి యాతని దనను సన్నిహితుని జేసికొని తొల్లి సోముఁడతనికిచ్చిన గాండీవమును అక్షయ తూణీరంబులును గంధర్వహయములు పూనిన రథమును నర్జునునకును చక్రము గద శ్రీకృష్ణునకు నిమ్మని పంచి యిప్పించెను.

గాండీవము సుర నాగ గరుడ యక్ష సిద్ధ కిన్నర కింపురుషాదులకు అజేయము, అభేద్యము, ప్రతిష్ఠము. ఇతరాయుధములను భేదింప దక్షతగలది.

సర్వలోక మనోజ్ఞము, దివ్యము. ఇది అర్జునునియొద్ద 65 సంవత్సరములుండెను.

పాండవులు మహాప్రస్థానము చేయుచు పూర్వసముద్రతీరంబు సేరినపుడు అగ్నిదేవుఁడు భీషణాకారమున వారి యెదుట నిలిచి 'అర్జునా గాండివముపై మమకారము వదలఁజాలక వెంట దీసికొని వచ్చుచున్నావు. కృష్ణుని చక్రమెన్నఁడో దివమునకేగెను నీవేల గాండీవమును విడువవు. దేవకార్యమునకుఁగా దానిని వరుణునిచేత నీకిప్పించితిని. ఆ పని ముగిసినది. తిరిగి ఆ ధనుశ్శ్రేష్ఠ మమ్మహానుభావున కప్పగింపుము' అనెను. అర్జునుఁడు సరే యని యా విషయము సోదరులకుఁ జెప్పి గాండివమును సముద్రమునందుంచెను. అగ్ని యంతర్ధానము సేసెను. గాండీవమునకు కోశము (గలీబు) గోచర్మము.

**గాండీవి** సం. వి. న్. పుం. గాండివి. గాండీవము గలవాఁడు, అర్జునుఁడు. వ. ... పాండవాగ్రజుండు గాండీవి చేతి విల్లుపలక్షించి యిట్లనియె. విరా. 1.157.

**గాంధర్వగ్రహము** సం. వి. అ. పుం. నిద్రించినప్పుడుగాని మేల్కొని యున్నప్పుడుగాని నరుఁడు భ్రాంతాత్ముఁడై గంధర్వులను జూచినయెడల నది గాంధర్వగ్రహము. అర. 5.254.

శ్లో॥ స్వాచారం సురభిం హృష్టం నర్తనకారణమ్, స్నానోద్యాన రుచిర వస్త్ర మాల్యానులేపనం, శృంగారలీలాభిరతం గంధర్వాభ్యుషితం వదేత్.

తా॥ గాంధర్వ గ్రహము సోఁక మను

జుఁడు మంచి యాచారముల నవలంబించువాఁడును, సుగంధచందనాదులను ధరించువాఁడును; సంతోష సహితుండును, గానము చేయువాఁడును. నృత్యములను జేయువాఁడును, స్నానము చేయుటయందు ప్రీతిగలవాఁడును, ఉద్యాన వనమునందిచ్ఛ గల వాఁడును, ఎఱ్ఱని వస్త్రములు ఎఱ్ఱని చందనము వీనిని ధరించుటయందధిః ప్రీతి కలవాఁడును, శృంగార లీలలయందాసక్తి కలవాఁడునై యుండును. అష్టాంగహృదయము. ఉత్తరస్థానము 18. 1.

**గాంధర్వము** సం. వి. అ. పుం.

1. వధూవరులు పరస్పరేచ్ఛచేతఁ జేసికొను వివాహము.

కం. కన్ను మనంబును దనిసినఁ, గన్నియ యెవ్వానిఁ గోరు గాంధర్వంబా, యన్ను నతనికిచ్చుట. అను. 2.223.

(చూ. వివాహము).

2. సంగీత విషయికమగు ఒక ఉపవేదము.

సీ. ...గాంధర్వ...ః గామతంత్రంబు లోనుగ శాస్త్రముల నెల్ల, దగిన భంగి ... అ ... నలవరించి. అను. 4 124.

3. గంధర్వుఁడు అధిదేవతగాఁ గల యొకానొక యస్త్రము.

వ. .... ఇంద్రాది దేవతల వలన నైంద్రాగ్నేయ యామ్య రాక్షస వరుణ వాయవ్య కుబేర గాంధర్వ పైశాచ బ్రాహ్మ్యంబులనం బరఁగు దివ్యాస్త్రంబులు వడసి. అర. 4.52.

**గాంధర్వ విద్య** సం. వి. ఆ. స్త్రీ.

గంధర్వ విద్య; సంగీత విద్య; పదునెనిమిది విద్యలలో నొకటి (చూ. విద్య),

తే. వైద్య కోదండ గాంధర్వ విద్యలర్థ,శాస్త్రమగు నీతి.విద్య తత్సహిత వృత్తి వెలయఁగాఁ బదునెనిమిది విద్యలభవుఁ డేర్పరించె జగత్త్రియ హితము పొంది. శాంతి. 3.119.

**గాంధర్వి** సం. విశ. (ఇ. ఈ. ఇ).

గంధర్వ సంబంధమైనది.

వ. ... ఆ సౌభద్రుండు భద్రగజంబు బరిగోలల పోట్లం గనలు కైవడిం గినిసి గాంధర్వియైన మాయ గావించె. ద్రోణ. 2 85.

**గాంధారము** సం. వి. అ. పుం,

ఒకానొక దేశము. అర్జునుఁ డుత్తర దిగ్విజయంబు సేయునపుడీ దేశపు రాజును వశము సేసికొని విచిత్ర వస్తు వాహన నివహంబులు గొనెను. భారత కాలమున ఈ దేశపురాజు తొలుత సుబలుఁడు, తర్వాత నాతని కొడుకు శకుని. సభా. 1.235; భీష్మ. 1.40.

**గాంధార రాజు** సం. వి. అ. పుం.

గాంధారదేశపు రాజు, శకుని. ఉద్యో. 1.22; ఉద్యో. 3.253.

**గాంధారి** సం.వి.ఈ స్త్రీ.

1.గాంధారదేశపు రాజు (సుబలుఁడు) కూతురు; ధృతరాష్ట్రుని భార్య; దుర్యోధనుని తల్లి, మతి యను

వేల్పునంశమునఁ బుట్టినది. విరా. 4.149; ఆది. 5.9.
(చూ. అనుబంధము)
2. అజామీఢుని భార్య. చూ. ఆది. 4.110.
3. ఒక దేవాంగన. ఈమె ఈశ్వరుఁడు కుమారస్వామి యున్న భద్రవటయు సేర నరుగునప్పుడు విద్య, సావిత్రి, కేశిని యను లోఁడి దేవాంగనలతోఁ గలిసి దాక్షాయణి సేవించుచు, బోయెను. ఆది.1.264.

**గాంధారుఁడు** సం. వి. అఁ. పుం. శకుని.
సీ...విభుఁడు సహోదరులును గర్ణ, గాంధారులును ప్రియబాంధవులును సముచిత వాహన సైన్య సమేతులై, కొలువంగ వెడలె. అర. 5.373.
ఉ. క్రూరుఁడు దార్తరాష్ట్రుఁడతి కుత్సితుఁడెంతయు బాపబుద్ధి గాంధారుఁడు పెక్కు మాయలకుఁ దావలము. అర. 2. 409

**గాంధారేయుఁడు** సం. వి. అ. పుం. గాంధారి కొడుకు, దుర్యోధనుఁడు.
వ ... అమ్మువ్వురు మునీంద్రులు సెప్పిన హితోపదేశంబుల దెస ననాదరంబు సేసి గాంధారేయుండు రాధేయుం గనుంగొని చేయప్పళించి నవ్వి పిలిచి వెఱ్ఱులగుదురే యని పలికి వారల నవలోకించి. ఉద్యో. 3 324.

**గాంభీర్యము** సం. వి అ. న. క్రోధ శోకాదులచే వికారము నొందకుండుట.
తే. అయ్యుధిష్ఠిరు గాంభీర్య మతని ధైర్య,మరయ నొండెవఁ గలుగునె. విరాట. 2.189.

**గాడిద** వై. వి. (సం. గార్దభః) గాలి గాఁడు. ఖరము.
ఉ. గాడిదరూపు దాల్చి యెముకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసం, బాడెదు శక్ర. శాంతి. 4.96.
సీ. ... చిత్రలలిత, గతి నొప్పు నేనూఱు గాడిదలను.. . అరణమిచ్చె. వామనుండు. ఆది. 8.221.

**గాడ్పు** దే. వి. గాడుపు. వాయువు, గాలి.
సీ ... చల్లని గాడ్పు. ఆది. 4.23.
సీ. ... నాసిక వేఁడిగాడ్పు నిగుడ. విరా. 2.137.

**గాడ్పుచూలి** దే. వి. (గాడ్పు+చూలి) భీముఁడు.
ఆ. గాడ్పుచూలి పిఱుఁదఁ గావంగ నర్జును,నొర్వ నమరులైన నోపరు. ఆది. 8.23.
('గాడ్పుచూలు' అని పాఠాం).

**గాడ్పుపట్టి** దే. వి. (గాడ్పు+పట్టి) భీముఁడు.
ఆ. ... ఇట్టి పాఱ గాడ్పుపట్టిచే దుశ్శాస,నాదులెల్ల బాధితాత్ములైరి. ఆది. 5.166.

**గాఢత** సం. వి. ఆ. స్త్రీ. దార్ఢ్యము.
ఆ. నీకుఁజూడ ముష్టినెలవు నాకర్షణ, గాఢతయును బాణగతియుఁ దొంటి యట్లు యొండు భంగియై తోఁచెనో

నాకు నున్న రూపు సెప్పవన్న పార్థ. ద్రోణ. 3.198.

**గాఢము** సం. విణ. (అ. ఆ. అ).

1. దట్టమైనది.

వ, ... నీవు దొల్లి రచియించిన పద్యంబు గాఢాదరంబున నవధరించి. విరా. 1.11.

2. బిగుతైనది.

కం. ... ద్రిండు గాఢముగఁ గట్టి. విరా 4.165.

3. మిక్కుటమైనది, అధికము.

కం. .. తగు దీ,వనలిచ్చె నతండు గాఢ వాత్సల్యమునన్. విరా. 1.144.

చం. ... ఉపన్యసించిన వచఃప్రక రంబు మహార్థగాఢము. శాంతి. 1.273.

కం. వెదలునెడ గాఢపీడం బడి. స్త్రీ. 1.37.

**గాణిక్యము** సం. వి. అ. న.

గణికల సమూహము, వేశ్యా సమూహము.

మ. మద మాతంగ తురంగ కాంచన లసన్మాణిక్య గాణిక్య సం,పదలోలిం గొనివచ్చి యిచ్చి ముదమొప్పం గాంచి సేవించి. .. ధర్మజు. సభా. 1.18.

**గాత్రము** సం. వి. అ. న.

1. కళేబరము, శరీరము.

వ. ... అవయవ భేదంబు లదంగు నట్లుగాఁ దుత్తునియలై పడియున్న గాత్రంబుల వలనం గృతాంత మహానస శాలల పగిది నొప్పె పట్లును. విరా. 3.236.

కం. క్షేత్రజ్ఞుండనఁగ నిఖిల,గాత్ర వ్యాప్తత్వ మహిమ గలిగి.

మ. ... ఉర్వీనాథ యీ పుత్రగాత్ర పరిష్వంగ సుఖంబు సేకొనుము. ఆది. 4 90.

2. అవయవము, అంగప్రత్యంగము లలో నొకటి.

మ. ... భల్లమ్ము లొక్కుమ్మడిం, బరఁగం జేయుము, కర్ణు గాత్రము లలోఁ బార్థుండ .... కర్ణ. 3.280.

సీ. ... పద ప్రభృతి గాత్రంబుల ... శాంతి. 6.327.

**గాథ** సం. వి. ఆ. స్త్రీ.

కథ.

వ. ... తొల్లి కశ్యపగీతలైన గాథల యందీ యర్థంబు వినంబడు ఆర. 1.224.

**గాదిలి** దే. విణ.

ప్రేమ పాత్రము.

వ. ఇవ్విధంబునం దన గాదిలికూఁతు నుపలాలించి.

కం. గాదిలి తనయుఁడ నేఁ,గాదనకి క్కురుకులాగ్రగణ్యుని నిమ్మె మదినిఁ గూర్చితి. అశ్వ. 4.74; ఆది. 4.235.

**గాధి** సం. వి. ఇ న్. పుం.

విశ్వామిత్రుని తండ్రి.

జహ్నుని కొడుకు అజహ్నుఁడు; అజహ్నుని సుతుఁడు పల్లవుఁడు; పల్లవుని కుమారుఁడు కుశికుఁడు; కుశికుఁడు తపస్సు చేసి యింద్రుని మెచ్చించి జగముల మేటి యనఁదగు పుత్రుని వేడెను. ఆ యింద్రు డనుగ్రహమున కుశికునకు గాధి జన్మించెను. ఈతఁడు తనకూఁతురు సత్యవతిని

ఋచీకుఁడను మహర్షికిచ్చెను. శాంతి. 2.68.

**గానము** సం. వి. అ. న.
సంగీతము, పాట.
వ. ... మాగధ మంజుల గానంబులు వీనులం బొరయ.... భీష్మ. 3.169.
2. పాడుట.
సీ. ...సామ గాన సంయుక్త వదను. ఆ. సూచి. స్త్రీ. 2.123.
3, స్తోత్రపాఠము.
వ. ... మాగధగానంబులు చెలంగ ... విరా. 5.389.

**గామి** సం. విణ. (న్. నీ. న్.)
సమాసాంతముల నుపయోగింపఁబడి 'పోవునది' 'పొందునది' మొదలగు నర్థముల నిచ్చును.
ఉ. .... సలిలగామివి గమ్ము. ఉద్యో. 1.187.
(నీటిలోనికిఁ దోయిన వాఁడవు-నీటి యందు బ్రవేశించిన వాఁడవు).
సీ. ... శీఘ్రగామి... అశ్వ. 2.34.
(వేగముగాఁ బోవువాఁడు).
వ. ... సంసారసాగర గామినియునై ఘోరప్రకార యగుచు నకృతాత్ము లకుం గడవరానియట్టి లోభవాహిని సత్యతీర్థంబున నుత్తరించి. శాంతి. 5.184.
(సంసారమను సాగరమును బొందునది).

**గాము** వై. వి. (సం. గ్రహః).
దయ్యము, పిశాచము.
ఆ. అనుచుఁ బెలుచ నొంప నచ్చటి జనము, గలఁగి యపుడు మేలుకాంచి చూచి, భయము దోఁపఁ గడిఁది బలుగా ముగాఁ దమ యుల్లములఁ దలంచి యొదిగియుండ. సౌప్తి. 1.157.

**గాయకుఁడు** సం. విణ. (అ. యికా. అ.)
పాట పాడువాఁడు.
వ. ...గాయక పాఠక వాంశిక వైణికాది వినోదపాత్రంబులు నప్పర మేశ్వరుం గానవచ్చి. ఉద్యో. 3.232.

**గాయత్రి** సం. వి. ఈ. స్త్రీ.
1. దేవతా విశేషము.
కం. వసుధామక గాయత్రీ వసంతములు సత్య గో సువర్ణంబులు నేక సముద్భవంబులని తా,పన వర్యుల చేత విందుఁ బావన చరితా. అను. 3.110.
2. ఆఱు అక్షరముల ఛందస్సు.
సీ. .. ఛందములకు గాయత్రి యగ్గలము అశ్వ. 2.161.
3. ద్విజులు సంధ్యోపాసనమందు జపించు మంత్రవిశేషము.
వ. గాయత్రీస్థానంబునం ద్రిరాత్రంబు గాయత్రిజపంబుఁ జేసిన వారికి జన్మ దుఃఖములు లేవు. అర 2.278.

**గాయత్రిజపము** సం వి. అ. పుం.
గాయత్రీ మంత్రమును జపించుట.
(చూ. గాయత్రి-మూఁడవ అర్థము.)

**గాయము** దే. వి.
కత్తి, బాణము మొదలగువాని తాఁకున గల్గు క్షతి. నఱకు,
కం. తన దృష్టియు ముష్టియుఁ దగు ననువున మున్నెత్తి యేయు నతఁ డప్పుడు డింగిన గాయముల నపా

టంబున బదియుఁ బదేను నుచ్చిపోయెం
గోలల్. విరా. 5.32.
(ఆనందవారి పాఠము 'కాయము';
పాఠాంతరముగ 'గాయము' లేదు.
సం.ము.పాఠాం. గాయము లేదు.

**గారవము.** వై. వి (సం.గౌరవము. ప్రా. గారవం)
1. గారవము, ఆదరము.
కం. సైరంధ్రీ వేషంబునఁ జేఱుదు
నంతఃపురంబు చెంతకు నన్నా
భూరమణుదేవి యెంతయు, గారవ
మునఁ బిలువ నంపగా వినయమునన్.
విరా. 1.102.
ఆ. అతని దమకునెల్ల నాధిపత్యము
సేయు,వానిఁగా వరించువారు గాఁగ,
నిశ్చయించి కూడ నెమ్మిమైఁ
జనుదెంచి కాంచి యిట్టు లనిరి
గారవమున. శాంతి. 3.129.
2. ప్రేమ, అనురాగము,వాత్సల్యము.
కం. ఆ రాజు మాదెసం గల,
కారుణ్యము కతముననను సుఖంబున
నిట్లు, న్నారము నినుఁ బుత్తెంచిన,
గారవమున నాదు మది వికాసము
బొందెన్. ఉద్యో. 1.226.
విణ.
ప్రియము.
చ.కమల వనంబుపొంత నునుగాడ్పొక
యించుక యాదరించుఁ జిత్తము
నకు దానఁ దల్లడము దన్కుటయుం
జని గారవంపు జాతముకడ నిల్చు.
విరా. 2.303.
గారవించు. స. క్రి (గారవము)
1.గౌరవము చేయు.
చం. ....నీ గురువుఁబొత్రి తగఁ
గొనియాడు మెట్లుసెప్పె నటుల
భక్తిమై నడపు పెంపెసలారఁగఁ
గూడు గూర చందన కుసుమాదులున్
నడపి తప్పక యారసి గౌరవింపు.
విరా.1.252.
వ.. అతనికి సత్కారము సేసి
గారవించి. ద్రోణ. 3 9.
2. ఆదరించు.
గీ. నాకు బ్రాణంబు ప్రాణమై నన్ను
దన్ను,కాఁగ భావించి యా దేవి
గారవించు. విరా.1.316.
చం. అనవుడు నక్క రాఁబనిచి
యప్పులి గౌఁగిట జేర్చి బాష్పముల్,
గనుఁగవఁ గ్రమ్మగన్ బలుకులం
దగ బెద్దయు గారవించినన్. శాంతి.
3.24.
3. లాలించు, బుజ్జగించు, ఓదార్చు.
కం. ... వాసవాచార్యుండున్.
వ. పరమాదరంబున నద్దేవిని గార
వించి నిన్ను నహుషు దుర్వినయంబు
బొరయకుండ నరయువాఁడ...నని
యూరడించిన. ఉద్యో. 1.152.

**గారాబము.** దే. విణ.
అనుఁగు, ప్రియము.
వ...నేనును వనవాసంబున నానేర్చు
విధంబున మీకునెల్లను గారాబమైన
తమ్ముని నమ్మెయిం బరికించుకొని
వచ్చిన. (పాఠాం.) విరా. 2. 215.

**గారాబు.** దే. విణ.
గారాబము. ప్రేమ, ప్రియము
3. కొడుకుఁ బొడగానకర్జునుఁ దడిగెనేని
వానితో నింక నేమనుభాఁద హరికి,

నతని గారాబు చెలియలి
కధికదుఃఖమేను చేసితి వగవంగ
నేమి గలదు. ద్రోణ. 2.140.
ఆ...సుభద్ర గారాబుపట్టి. ద్రోణ.
2.238; స్త్రీ. 2.127.

**గారాము.** దే. వి.

1. గొప్పతనము
కం. పారాశర్యాది మునులు,నీ
రాజన్యులను వినికి యెంతకు లేదీ,
గారాము నాకు బఱ మోదార పదావా ప్తి
గాదె ధర్మతనూజా. అను. 4 394.
సీ... మారేడు పండుల గారాము
సెఱచు నీ యెల చన్నుగవ వేడుకల
నొనర్చె. అను. 1.50.
2. ఆదరము.
కం. ఆ రాజు సేయు నెయ్యము,
గారామును జెప్పెదీవు గడుఁ దీపు
లుగా. ఉద్యో. 1.340.
3. మరియాద, గౌరవము.
ఆ. ... విగత నాథలైన మగువల
గారామును సెడక యుండునట్లు
నడపికొనుచు. మౌస. 175.
4. అనుఁగు, ప్రియము.
వ. .... నేనును వనవాస కాలంబున
నా నేర్చు విధంబున మీకు నెల్లను
గారామైన తమ్ముని నమ్మెయిం బరి
కించికొని వచ్చితి. విరా. 2.215.
సీ...భూరిశ్రవసుండు నీదు గారాపుఁ
బట్టి. స్త్రీ. 2.127. (శ. ర. పాఠము)

**గార్గ్యుఁడు** సం. వి. అ. పుం.
ఒకానొక ఋషి. అను. 4 237.

**గార్దభము** సం. వి. అ. పుం.
గర్దభము, గాడిద.
ఆ... గార్దభ రూప,ధారణైక నిపుణ
దానవేంద్ర. శాంతి. 4.391.

**గార్దభి** సం. వి. ఈ. స్త్రీ.
ఆఁడు గాడిద.
వ. ఆ గార్దభి దన కొడుకుతో వీఁడు
చండాలుండు ప్రచండ స్వభావుండు
గాకుండునే, అను. 1.90.

**గార్హపత్యము** సం. వి. అ. పుం.
గృహపతితో నిత్యము కూడి యుండు
నది; అగ్నిహోత్రభేదము; శ్రౌతాగ్ను
లలో నొకటి (శ్రౌతాగ్నులు మూఁడు:
1. గార్హపత్యము. 2. ఆహవనీయము
3) దక్షిణాగ్ని).
కం. విను గార్హపత్యమను నయ్యా
నలము విహరింపఁబడి తదాహవనీ
యంబన వెలుఁగు నట్ల వెలుఁగును,జన
కుఁడు దాఁ బుత్త్రుఁడై నిజద్యుతి
తోడన్. ఆది 4 87.

**గార్హస్థ్యము** సం. వి. అ. న.
గృహస్థ ధర్మము, గృహస్థాశ్రమము.
కం. విను మోక్షము గార్హస్థ్యంబునఁ
గాదని ... చెదటఁ బురుషుం
డెవ్వండు నిరూపించి పలికె న,రవ
నిధానము గృహము వేదవాక్య ఫలజ్ఞా.
శాంతి. 5 3 3.

**గాలఁగాఁడు** దే. వి. (గాలము + కాఁడు)
గాలము వేసి చేపలు పట్టువాఁడు.
సీ ... పాప నిర్ముక్తుఁడై మతి యోగ
మాచరింపఁగ యోగ్యుఁడగు నరుండు.
...గీ. మనసు వట్టుట ముఖ్యపుటనువు
దానికామిషము గాలగానికెట్లట్ల. అను.
5 256.

**గాలము** దే. వి.

దేఁపలను బట్టుటకు ఉక్కు కమ్మితో వంకరగాఁ జేసిన సాధనము, బడిశము (దీని భేదములు: ఉంటగాలము, గోరు గాలము. మొ. ఇది గోరుగాలము).

ఉ. దక్కెను రాష్ట్రమంచు నకటా యిటు దమ్ముని భాగమీక నీ వెక్కటి మ్రింగఁ జూచెదది యెట్లుగున్ విను మీను లోలతన్, గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగినచాడ్పు నూవె యి,ట్లుక్కివుఁడైన నీ కొడుకు నుల్లము నున్నటు లాడఁగూడునే. ఉద్యో. 2.52.

కం. వల యురి యోదము గాలము, గలిగికదా మృగముఁ బక్షి గజము ఝషము ద,క్షులు పట్టుదురు. శాంతి. 4.181.

**గాలవాత్మజుఁడు** సం. వి. అ. పుం.
గాలవుని పుత్రుఁడు (ఇతని పేరేమో ఆంధ్ర సంస్కృత భారతముల రెండింటను గానరాకున్నది.సం.భా.న 'గాలవ సంభవ', 'గాలవి' యను పదములు గలవు. ఆంధ్రమున గాలవాత్మజుఁడు అని కలదు. గర్గవంశ వర్యుండగు ఋని యను తపోధనుఁడు పరమ తపమునఁ బొందిన ఒక కన్యక వివాహము పరిత్యజించి వృద్ధ యయ్యెను. పాణిగ్రహణము సేయని వనితకు పుణ్యలోకము లేదని యా వృద్ధకన్యక యీ గాలవాత్మజుని వివాహము చేసికొని యొక్క రాత్రి మాత్రము గడపి దివంబునకేగెను. వారు గడిపిన స్థలమొక పుణ్య తీర్థ మాయెను. శల్య. 2.207. మొ. 21 వ.

**గాలవుఁడు** సం. వి. అ. పుం.
1. విశ్వామిత్రుని శిష్యుఁడు, మహర్షి. (చరిత్రకై చూ. ఉద్యో. 3.305 మొ. 321 వ.)
2. ఒక మహాద్విజుఁడు. నారదుని వలన శాస్త్రతత్త్వము తెలిసికొనెను. శాంతి. 5.447; మొ. 4568 వ.
వీరిద్దఱ వేఱు వేఱనుటకుఁగాని ఒక్కరనుటకుఁగాని సరియగు నాధారములు గానరాకున్నవి; కాని ఒక్కరే కావచ్చునని యూహపడవచ్చును.

**గాలి** దే. వి.
వాయువు.
తే. .... కాయలాకులు నీళ్ళును గాలి యనుభవించి యున్న మునీంద్రులు వెట్టివారె. శాంతి. 1.124.

**గాలిగొను** దే అ. క్రి. (గాలి + కొను)
గాలివాఱు, గాలిచే తడియాఱు.
వ. . . తిత్తొలిచి గాలిగొన వైచిన కుక్కకడిమంబు గనుంగొని. శాంతి. 3 285.,

**గాలిచూలు** దే. వి. (గాలి + చూలు)
భీముఁడు.
తే. తుంగమడువున నాడు మాతంగ విభుని,భంగి భవదీయ సైన్యంబు బడలువడఁగ, లీల నిస్సంభ్రమముం డయి కేలి సలిపె గాలిచూలప్డు గగనచరాలి వొగడ. భీష్మ. 2.222.

**గాసి** దే. వి.
బాధ. వ్యథ, క్లేశము.
కం. శ్రీ సంతోషించుచెలిం,గాసపడని మనసు గలుగు నట్టి యధముఁడి,చ్చో సడిఁగొనుఁ జని యచ్చో,

గాసింబడు జముని భటులు గాఱియ వెట్టన్. అశ్వ. 4.228.
విణ.
1. నష్టము, నశించినది, చెడినది.
గీ. ... బేహార మాడు,టయును గోరక్ష గావించుటయును మొదలు, గాఁగ బ్రతికెడు తెరువులు గాసి గావె. శాంతి. 2.255.
గీ. కర్ణ శకుని దుశ్శాసనుల్ ఘనులు గాఁగఁ, దలఁచి వారలఁ గొని మమ్ము గెలుచువాఁడ,వై మనంబున శంకింప కట్టు కీడు, చేసి తాపూఁపుదప్పిన గాసి యైతి. శల్య. 2.59.
2. వ్యర్థము, పనికి మాలినది.
చం. ... నీదగు సహాయతఁ గౌరవ సేన రూపుమా,పుట యవలీల నాకు, నను బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే, కటకట నా పరాక్రమము గాసిగఁ జక్రము చేతనంటితే. భీష్మ. 2.161.

**గాసిబడు** దే. అ. క్రి. (√ గాసి)
1. బాధపడు, వ్యథచెందు. (చూ. గాసి-మొదటి ఉదా॰)
2. చెడు.
కం. .... ఆ సురపతి విప్రులనలుప. గాసిఁబడఁడె తెలచి పడసెఁగాదె నయనముల్. అను. 5.68.

**గాసిఁబెట్టు** దే. స. క్రి. (√ గాసి).
దుఃఖపెట్టు, శ్రమపెట్టు, బాధపెట్టు
కం. ఆ సభ నమ్మెయి నీ దు,శ్శాసనుఁడ ప్పాండుపుత్రసతిఁ గ్రూరాత్ముండై సంక లేక పెద్దయుఁ గాసిం బెట్టంగ. స్త్రీ. 2.57.
కం. అసాసల వచ్చితి ననుఁ,గాసిం బెట్టి యడి యడవిఁ గలసెను. మృగయా,వ్యాసక్తుఁడు వగచుం డన, యేసిన మృగ మనఘ తప్పి యేగుటకుఁ గడున్. శాంతి. 3.153.

**గాసియగు** దే. అ. క్రి.
1 వ్యథచెందు, క్లేశపడు.
వ. ...తమవారిం దామ యెదిరి పొడుచువారును మఱియు ననేక ప్రకారంబులగు వికల సంచారంబుల గాసి యగు వారును నగుటయుం గని గాంచిపి. ద్రోణ. 5.267.
వ. ఏకాదశాక్షౌహిణీ భర్త మన్నించు మానవతులు గాసి యగుచుఁరే శల్య. 2.22.
2. నాశనమగు, చెడు.
తే. ... భూపతి లేకున్న మంత్రి జనము,లధిక కృషి సేయుటయును బేహార మాడు,టయును గోరక్ష గావించుటయు మొదలు,గాఁగ బ్రదికెడు తెరువులు గాసిగావె. శాంతి. 2.255.
3. చిందఱ వందఱ యగు, కలగుండు వడు.
కం. వడిఁ బొదివి భీముఁడార్చినఁ, జెడ విఱిగిన సేననేమి సెప్పుదుఁ దన దొం,వడి దాన చదిసె వెనుకొను కడిఁది మగల చేత గాసిగాదె నరేంద్రా. కర్ణ. 2.354.
4. భంగపడు, పరాజయమొందు.
ఆ. ఆతఁడు నగుచు భృగుల యడుగులకెఱఁగి మహాత్మ దీన నేఁ గృతార్థవృత్తి, నైతిఁ బగతునిట్టు జాతికం దెడఁబాపి, గాసిగాఁగఁ జేయఁ గంటిఁ గాన. అను. 1.130.

తే. కాశిరాజ కన్యకలకుఁగా బెనంగి,
వానిచే గాసియైరి భూవరులు పలువురు.
అను. 5.475.

5. కీడ్పడు.

వ. అట్లు గాసియై కోపించి నీ కొడుకు
పురికొల్ప .. బలంబులు...సాత్యకిం
జుట్టుముట్టిన. ద్రోణ. 4.82.

తే. కర్ణ శకుని దుశ్శాసనుల్ ఘనులు
గాఁగఁ, దలఁచి వారలఁగొని మమ్ము
గెలుచువాఁడ,వై మనంబున శంకింప
కట్లు కీడు,చేసి తాపూఁపు దప్పిన
గాసియైతి. శల్య. 2.59.

**గాసిలు** దే. అ క్రి. ($\sqrt{\ }$ గాసి)
శ్రమపడు, ఆయాసపడు, కష్టపడు.
బాధపడు.

కం. వాసవనందనుఁ డెంచియు,
గాసిలి యున్నాఁడు మనల,గని
యించుకయుం, దా సైరణసేయఁడు.
విరా. 4.230.

కం. ముని యట్లు నెమ్మిఁ గాంచినఁ,
గని యతఁడాఁకొనుటఁ జేసి గాసిలి
యెచ్చోఁ,గనువాఁడనొ తగు భక్ష్యం,
బనుచుండఁగ వచ్చితివి ప్రియంబుగ
ననుడున్. అశ్వ. 3.88.

కం. ఈసును రోసముఁ గల దు,శ్శా
సను నొప్పించి పఱచి చతురంగము
లన్, గాసిలఁజేయుచు నట్లు,ల్లాస
ముతో మెలఁగఁగాఁ దలంచె యెరుల
కున్. ద్రోణ 2.139.

## గి

**గింజ** దే. వి.
బీజము, విత్తనము, విత్తు,

వ. .... ఉంఛవృత్తి పరాయణుండై
పాద్యమిం దొడంగి పదునాలుగు దివ
సంబు లొక్కొక్క గింజయకాఁ
దూమెడు వడ్లు సమకూర్చి. అర.
6.115.

**గిరి** సం. వి. ఇ. పుం.
కొండ.

మ. కలఁగెం దోయధి సప్తకంబు గిరి
వర్గంబెల్ల నూటాడె. విరా. 4.172.

**గిరిక** సం. వి. ఆ. స్త్రీ.
శుక్తిమతి కోలాహలుల కూఁతురు -
వసురాజు భార్య. ఆది 3 26.
(చూ. 1. ఉపరిచర వసువు,
2. వసువు.)

**గిరికొను** గిఱికొను. భీష్మ. 2.132.
దీనిని ఆనంద. సం. ము. ప్రతులు
లఘురేఫ యుక్తముగాఁ జూపుచున్నవి.
లఘురేఫమైనచో అలఘు లఘు రేఫ
ముల మైత్రి యంగీకరింపవలసి
యుండును. అంతియగాక గిఱి -
వలయాకారపు రేఖ; "గిఱికొను -
చుట్టుకొను- సరిపోవుచున్నది.

'వాఁడు గీచిన గిఱి దాఁటఁడు.' అని
వ్యవహారమును గలదు. కాన ఇది
అలఘు రేఫము గల పదమే యై
యుండుననుట సమంజసము. తి. వ.
ప్ర. కోశము వారి పదము సీతావున
అలఘురేఫ యుక్తముగనే చూపిరి.

చుట్టుకొను.

కం. ఉఱక పడవాలంబులు గిఱి
కొన నట్లేయుటయును, గినుక గది
రినన్,మెఱుఁగారు నారసమ్ములు,పఱ

చుగ నించితి గదంగి తద్గాత్రమునన్. ఉద్యో. 4.320.

**గిరికొలుపు - గిరికొల్పు** (ఇదియు సం. ము. న అలఘు రేఫముగనే యున్నది. 'గిరికొను' వలె ఇదియు అలఘు రేఫయుక్తమే అనుట యుక్తము గానోపు)
(చూ. గిఱికొలుపు-)

**గిరిజ** సం. వి. ఆ. స్త్రీ.
కొండకూఁతురు. పార్వతి.
కం. శ్రీ గిరిజా సమవాయ. కల్యా. 1.1.

**గిరిభేది** సం. విణ. (న్. సీ. న్.)
ఇంద్రుఁడు - (కొండలను భేదించిన వాఁడు.)
వ. . . గిరిభేది గికీటంబొసంగె... విరా. 4.149.

**గిరివ్రజము** సం. వి. అ. న.
ఒక పట్టనము (ఇది మగధ దేశము నందలిది; జరాసంధుని రాజధాని. ఇది అలకాపట్టనమును బోలి యుం డెను. గోరథము, ఋషభము, వైహా రము, ఋషిగిరి, చైత్యకాద్రి అను నైదు పెద్దకొండలు దీనిని శూర భటుల వలెఁ గాచి చుట్టు నుండును. దానవచేసి యీ పురము నకు గిరివ్రజము అనుపేరు వచ్చెను.) సభా. 1.172, 73, 74, 75.

**గిరిశల్యము** సం వి. అ. పుం.
గిరి కంటకము, వజ్రము.
సీ. శకుని కైతవము దుశ్శాసను చేసిన దుష్కర్మమును గర్ణు తులువ తనము, దుర్యోధనుని దైన దుర్ణయం బును జిత్తమున గిరిశల్యముల్ వోలె నలఁప. ఆర. 5. 335.

**గిరిశుఁడు** సం. వి. అ. పుం.
గిరీశుఁడు, శివుఁడు.
సీ. స్థాణు నుగ్రుని శివు శర్వు నీశా నుని భద్రప్రదుని శంభు రుద్రు గిరిశు. సౌ ప్తి. 1.112.

**గిరీశుఁడు** సం. వి. అ. పుం.
శివుఁడు.
కం. గిరిజయు గిరీశుఁడును నొం, దొరువులకై తపమొనర్చి. అను. 3 141.

**గిఱికొను - గిఱిగొను** దే. స. క్రి.
($\sqrt{\ }$ గిఱికొను).
1. చుట్టుకొను, పరివేష్టించు, గిరికొనఁ జేయు, క్రమ్ముకొనఁజేయు.
కం. మఱియును శరశతకము మెయిఁ గిఱికొలిపిన వృష్ణివరుఁడు గినియఁగ లేకే,పఱి యున్నఁ జూచి యార్చుచు, మెఱసిరి నీ తనయులుబ్బు మిగిలి నరేంద్రా. ద్రోణ. 3 271; ద్రోణ. 5.63.
కం. మఱియు నతని మొయి బాణము, లఱువది గిఱిగొలుప నా బృహత్క్షత్త్రుఁ డే, డెఱ సూతు నొంప నాతం,డఱి ముఱి నారాచతతుల నవ్విభుఁ బొదివెన్. ద్రోణ. 4 114; ద్రోణ. 5.138.

**గిఱుపు** దే. స. క్రి.
1. (కన్ను) గిటు.
చం. ... ఆతఁడుం,దెఱపి యొకింత గాంచి ఘన తీవ్ర శరంబున నారిఁ ద్రుంచి క,న్నిఱిపిన మాత్రలోన నత నిం బటు బాణ చతుష్కయుగ్మ

మే, దైఱఁ దొడి మౌర్వి గ్రమ్మఱ ఘటించు నెడన్ వడినేసి యార్చునన్. విరా. 5.141.

(కన్నిఱిపిన మాత్రలోన = ఱెప్పపాటు లోపల).

2. బాలక్రీడా విశేషము. ఒకరినొకరు జుట్టు తల మోకాళ్ళు బుజములు మొ. వానిని పట్టుకొని యెత్తి కుదియ వైచుట లేక గిరాటు కొట్టించుట.

కం. గిఱుపునెడఁ నేయునెడ వడిఁ, బఱచునెడం బెనఁగునెడ నపార బలంబుల్, మెఱయునెడ భీమునకు నం, దొఱుఁ గీడ్పడఁదొడ గిరుద్ధతులు రాజసుతుల్. ఆది. 5.164.

శ్లో॥ జవే లక్ష్యాభిహరణే భోజ్యే పాంసు వికర్షణే, ధార్తరాష్ట్రాన్ భీమసేనః సర్వాన్ పరిమర్దతి. హర్షా త్ప్రక్రీడమానాం స్తాన్ గృహ్య రాజ న్నిలీయతే శిర స్సువినిగృహ్యా తాన్ యోధయామాస పాండవః. కరేషు చ నిగృహ్యైనాన్వినిహత్య బలాద్బలీ,చ కర్ష క్రోశతో భూమౌ ఘృష్ట జాను శిరోఽంసకాన్. సం. భార. ఆది. 128-16, 17, 19.

# గీ

**గీ** అప.

నిందయందు దీర్ఘాదియైన ఆమ్రేడిత శబ్దము యొక్క ఆద్యక్షరమునకు వచ్చెడి ఆదేశము.

కం. మిఱుతురె యాడిన మాటలు, పిఱుసని పోఁదగునె మీకు బెదరిక యెదురై తఱుముఁడు భీష్మని గీష్మని నెఱుఁగరె మున్నేను గఱుగసేలా వెఱవన్. భీష్మ. 2.150.

**గీటడంగించు-గీటడఁగించు** దే.స.క్రి.

(√ గీటడఁగు) చంపు, నశింపఁ జేయు.

చం. అని ధృతరాష్ట్రి నందనుల నందఱ గీటడగించి వేఁడి యా,యన కడకచ్యుతుండనుపు నంటటి కార్య విశేషమేమి గ,ల్గెనొ మునిశాఖ యా నృపతికిన్. కల్కి. 2.357.

సీ. ... ఉరవడిఁ దఱిమి యా రాధేయుఁ గీటడఁగింటిము. కర్ణ. 3.173.

మ...అతండా సేనలం గాచునొ,క్క రుఁడుం గీటడఁగించు నీ బలముంక్ గాండీవి దుర్దాంతుఁడై. ఉద్యో.4.258

**గీటడఁగు** దే.అ.క్రి. (గీటు+అడఁగు) చచ్చు, నశించు.

సీ. ... యాదవులెల్లను నమ్మున లము,నద్భుతశక్తి గీటఁడగుదురు. మౌస. 108.

సీ. .. సౌబలుఁడు గీటడఁగె ను,లూ కుండు మడిసె. శల్య. 1.9.

**గీటడఁచు** దే. స. క్రి. గీటడఁగించు. చంపు.

గీ. మేటి మగని ఘటోత్కచు గీటడఁ పఁడె,యిట్టి జెట్టికిఁ బోర జావెట్టిఫంగి నయ్యె. కర్ణ. 1.42.

**గీటు** దే. వి.

1. అనాదరము, ఉపేక్ష. (చూ. గీటు నఁబుచ్చు)

2 గర్వము, మదము.

(చూ. గీటడఁగించు, గీటడఁగు = గీటడఁచు.)

**గీటునఁబుచ్చు** దే. స. క్రి.

1. అనాదరించు, ఉపేక్షించు.

వ. అని తలంచుచుఁ గీచకుని మాటలు గీటునంబుచ్చి యొండు పలుకుల జరపిన...విరా. 2.42.

వ. ... వీఁడు సంయమివరు మాట గీటునంబుచ్చి తన వలసినట్లు సేయు వాఁడయ్యె సౌప్తి. 2.79; శాంతి. 4.140.

2. పోఁగొట్టు.

వ. ... అతఁడు భీమసేన పక్షపాతంబున నతని చింత గీటునంబుచ్చె. శల్య. 2.310.

**గీత** సం. వి. అ. స్త్రీ.

ఆధ్యాత్మిక తత్త్వవిషయమై ప్రశ్నోత్తర రూపమునను౦డు గ్రంథము. (పరాశర గీత, హంసగీత, అంబరీష గీతలు మొ.)

**గీతము** సం. విణ. (అ. ఆ. అ.)

1. పలుకఁబడినది, చెప్పఁబడినది.

కం. పరమమగు నీ వ్రతమునకం, గిరనుఁడు దర్శకుఁడు దత్పుగీతవిధమునన్, నరులెవ్వరు దర్శకులగు, దురు వారిం బొరయ వేమి దుఃఖములు నృపా. అను. 4.158.

2. గానము చేయఁబడినది. పాడఁబడినది.

కం. .. వసుధాజన గీత కీర్తి వాసవమూర్తీ. ఆది. 5.260.

మాలిని. .. మంత్ర గీతాధిరాజ్యా. ఉప. 5.484.

వి. అ. న.

గానము, పాట.

కం. విశ్రుత వాద్యంబులు మం, జుశ్రుతి గీత సంగతులు సద్భా,వాశ్రయములుఁ దజ్జన్య ర,సాశ్రయములునైన యభినయంబు లెఱుఁగుదున్. విరా. 1.241.

తే. ....వారాంగనా శ్రేణి గీత,నృత్య నిరతి నారాధింప నిర్విశేష,యోజితేంద్రియుఁడై యతఁడుండె నధిప. శాంతి. 6.269.

**గీయమానుఁడు** సం. విణ. (అ.ఆ.అ).

నుతింపఁ బడుచున్నవాఁడు.

వ. గంధర్వ కిన్నర గీయమానుండగుచు జనునప్పుడు. అర. 1.349.

**గీర్వాణుఁడు** సం. వి. అ. పుం.

దేవత, వేల్పు.

శా...మత్పతుల్ గీర్వాణాకృతు లేపరిష్టు నిను దోర్బలం వెసం గిట్టి గం, ధర్వుల్ మానము ప్రాణముం గొనుట తథ్యం బెమ్మెయిన్ గీచకా. విరా. 2.55.

కం. నలినంబులు జాజులునుం,దుల సీదళములుఁ బ్రభూత తోషము గీర్వాణులకుం జేయును. అను. 4.6.

**గీఱించు** దే. స. క్రి.

నాటించు, నాటునట్లు చేయు.

కం. ఆఱమ్ములతని మేనం, దూఱంగా నేసి నాల్గు తురగాంగములన్ గీఱించిన. ద్రోణ. 4.13.

**గీఱియుండు** దే. అ. క్రి.

నాటుకొని యుండు, పాదుకొనిపోవు.

సీ. పాంచాలి నవమాన పఱచిన తెఱఁగును, నయ్యుంతి వెనుకరా నదవిఁ

గలయ,ధర్మజు చన్న చందంబును
మది గీఱి,యుండక మఱపెట్టులోలసె
నీకు. ఆశ్ర. 1.118.

**గీఱు** దే. అ. క్రి.

1. నాటు, గ్రుచ్చుకొను, పొడుకొను.

చం. ... ద్రౌపతి నింత కాల మ,ప్ప
లుకు లలంచుచుండె మదిఁ బాయవు
గీఱిన యమ్ములట్ల. కర్ణ. 3.36.

ఉ. .. వృకోదరుండు పదితూవులు
పాములు పుట్టలోనికిం, దూఱిన
యట్లుగాఁ బ్రబల దోర్బల మేర్పడ
చేయ నెమ్ములన్,గీఱిన మూర్ఛ వచ్చి
యొఱగెన్. భీష్మ. 2.398.

సీ. పాంచాలి నవమాన పఱచిన తెఱఁ
గును,నయ్యింతివెనుక రానడవిఁ గల
య,ధర్మజు చన్నచందంబును మది
గీఱి,యుండక మఱపెట్టులోలసె
నీకు. ఆశ్ర. 5.138.

స. క్రి.

(గోరు మొదలగు వానితో) గీకు.

వ. తన యంగుళంబు బ్రేలం గీఱిన
నందు భస్మంబు గాఁటిన నా సంయమి
సిగ్గుపడి. శల్య. 2.161.

2. భేదించు, వ్రచ్చు.

ఉ. ... వృకోదరుండు పదితూపులు
పాములు పుట్టలోనికిం దూఱిన యట్లు
గాఁ బ్రబల దోర్బలమేర్పడ నేయ
నెమ్ములన్ గీఱిన మూర్ఛ వచ్చి
యొఱ,గెం దలచె రుధిరలబు
గ్రమ్మఁగన్. భీష్మ 2.398.

# గు

**గుంట** వి. కుంట

గొయ్యి, గుంత.

సీ. ... బ్రహ్మకులాధికారతఁ గవసి
శూద్రుఁడు నరకపుగుంటఁ బడ్డట్లు.
అను. 4.263.

**గుంటూరు** దే. వి.

ఆంధ్రప్రదేశమున సముద్ర ప్రాంత
మందు కృష్ణా, ప్రకాశము మండల
ములకు నడుమనున్న యొక
మండలమునకు ముఖ్యనగరము.
ఆ మండలమునకును ఈ నగరము
పేరుతోడనే గుంటూరు జిల్లా అని
పిలువఁబడుచున్నది. తిక్కనతండ్రి
గారైన కొమ్మనామాత్యుఁడీ నగరము
నకు విభుఁడుగ నుండెను. విభుఁడన
కరణము అని కొందఱు వ్యాఖ్యా
నింతురు. కరణము గావచ్చును, లేదా
పరిపాలకుడు గావచ్చును లేదా పరి
పాలకుడు కరణము రెండును
గావచ్చును. దీనినిబట్టి తిక్కనగారి
జన్మస్థలము గుంటూరు అని తోఁచెడిని.
విరా. 1.10.

**గుండియ** దే. వి.

గుండెకాయ, హృదయము
(చూ గుండె.)

**గుండు** దే. వి.

1. ఉత్తమాంగము

వ. గోడిగంలకై పంచిపెట్టి కలహం
బులం దెలు గుండ్ల గ్రుంచునను.
సౌప్తి. 1.197.

2. గుండ్రని పెద్ద ఱాయి, ప్రస్త
రము.

(చూ. గుండ్లు దేలి బెండ్లు
మునుఁగు.)

**గుండె** (గుండియ) దే. వి.

1. గుండెకాయ, హృదయము.

గీ. ... ద్రోణుని పాటు వినియు, వేయి పఱియలై పోఁడు రాయి గాఁగ,నోపు నా గుండె యేమని యుమ్మలింతు. ద్రోణ. 1.80.

కం. నిజ సింహనాదమున న,గ్గజములు గుండియలు వగిలి కలగుండువడన్,విజయాగ్రజు డిట్లేచి. భీష్మ. 2.207.

2. ధైర్యము.

సీ. పాండుపుత్రుల ఒహిఃప్రాణంబు నుత్తమ శీలసమగ్రఁ బాంచాల తనయఁ, గానిపోవునంతటి గుండె గల్గెనె విమోహాంధ మానసుఁడైన సైంధవునకు. ఆ. 6.197.

**గుండెకాయ** దే. వి.

హృదయము, గుండె.

తే. ... దొడ్డ నారసమున గుండెకాయ వగుల బెట్టేయుటయు. ద్రోణ. 3.95.

"చిచ్ఛేద హృది బాణేన పృథుధారేణ పాండవః" సం. భార. ద్రోణ. 82.71.

**గుండ్లు దేలి బెండ్లు మునుఁగు** — జాతీయము.

మునిఁగి పోవలసిన గుండ్లు (పెద్ద పెద్ద బండ్లు లేక పర్వతాలు, శిలలు.) మునిఁగిపోక పైకిఁ దేలినవి. తేలవలసిన బెండ్లు మునిఁగినవి. బలవంతులపై బలహీనులు పరాక్రమించి మించినపుడీ లోకోక్తి వాడుదురు. సంజయుఁడు ధృతరాష్ట్రునితోఁ గురుసైనికులు కృష్ణార్జునులఁ జేరి పరాక్రమించిరని చెప్పుచు ఈ లోకోక్తి వాడెను.

వ. పొదివిన యగ్గురుప్రాపున భవదీయ సైనికులు గొందఱా కృష్ణులం జేరి పరాక్రమించుట గుండ్లు దేలి బెండ్లు మునిఁగి నట్లయ్యె. ద్రోణ. 3.67.

**గుంపు** దే. వి.

సమూహము, గుమి.

చం. కరి తురగాది ఘట్టనయు గాలియు నొంపదె యొంటినున్న య,త్తరువు ననేక భూరుహ వితానము గుంపయి పేర్చి బాధలం బొరయునె. ఉద్యో. 2.88.

వ.... ఇచ్చటి ప్రజ మూఁడు గుంపులయ్యె. ద్రోణ. 3.120.

**గుంపులు గట్టు** దే. అ. క్రి. (గుంపులు + కట్టు).

గుంపులగు, గుమికూడు.

వ. ఇవ్విధంబున విషమంబగు రణభూ భాగంబునం జరియింపం జతురులుగాక రథిక జనులంతంత గుంపులు గట్టిరి. భీష్మ. 2.137.

కం. .... పెఱబలంబు పురికొనక వెఱం దెరలుచు గుంపులు గట్టుచుఁ గురుపతి సైన్యంబు పొంతకుం జనుచుండెన్. ద్రోణ. 1.244.

**గుంపులు గొను** దే. అ. క్రి. (గుంపు + కొను).

గుంపులుగాఁ జేరు.

కం. ... కుంతీతనయుఁడనిఁదనివి సనక గుంపులు,గొని యున్నెడలరసెఁ గలయఁ గురు సైన్యమునన్. విరా.

5.177., ద్రోణ. 3.120.

**గుంపులు సేయు** దే. అ. క్రి. (గుంపు + చేయు).
గుంపులుగాఁ గూర్చు.
కం. పాయవడ జొచ్చు గుంపులు, సేయును మలఁకిలఁ జరించి చించును ...అరిసైన్యంబున్. భీష్మ 1.269.

**గుగ్గిలము** వై. వి. (సం. గుగ్గులః)
గుగ్గులువృక్షపు బంక.
తే. సల్లకీజాత నిర్యాసమెల్ల దేవ, తలకు మేలంతకంటె గుగ్గిలము లెస్స. అను. 4.12.

**గుచ్ఛము** సం. వి. అ. పుం.
1. తోఁక మొదలగువాని వెంట్రుకల కుచ్చు.
ఉ. ... చటుల వేగ సముచ్ఛ్రిత పుచ్ఛ గుచ్ఛ వి,స్ఫోటిత దిగ్విభాగుఁ డగుచుం జనుదెంచె సుషేణుఁ డత్తఱిన్. ఆర. 7.37.
2. సమూహము.
మ. కులిశ ప్రస్ఫురణాపహాసన విభా గుచ్ఛంబులం గల్గి. కర్ణ. 3.358.

**గుజగుజ** దే. వి.
గుసగుస. (చూ గుజగుజలాడు — గుజగుజలు వోవు.)

**గుజగుజలాడు** దే. అ. క్రి. (గుజ గుజలు + ఆడు.)
గుసగుసలాడు.
తే. ... సభవారలందఱు నంతనంత, నల్లనల్లన గుజగుజ లాడుచుండిరి. విరా. 2.146

**గుజగుజలువోవు** దే. అ క్రి. (గుజ గుజలు + పోవు)
గుసగుసలు పోవు, తమలోఁ దాము బయటికి స్పష్టము గాకుండునట్లు రహస్యముగా మాటలాడుకొను.
కం. వలలుని దెస మాలిని చూ,డ్కుల తెఱఁగెఱపొందుఁ దెలిపెడుం గంటిరె వీ,రలు వచ్చిన సమయంబున,దలఁ పఁగ నొక్కటియ యుప్పొంగం బెట్లొక్కొ.
వ. అనుచుం గలరు లేటని పెక్కు విధంబులం దలపోసి గుజగుజలు వోవుచుండుదురు. విరా. 2.201.

**గుజ్జు** వై. వి. (సం. కుబ్జః, ప్రా. కుజ్జో, హిం. గుజ్జు).
1. పొట్టివాఁడు. వామనుఁడు.
గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు, గుజ్జు. అను. 5.104.
(ఈ యర్థమున మఱుగుజ్జువాఁడు అని వ్యవహారము).
2. కోడెదూడ.
సీ. మంకినాఁ బరఁగు బ్రాహ్మణుఁడు ధనేచ్ఛమై వర్తించు; శిక్షింపవలయు నట్టి, గుజ్జదోయిని జట్టిగొని ప్రీతి లంకించి యుండ లంకెయతోన గండు మీఱి. శాంతి. 4.40.
సీ. ... గుజ్జులమరిన యంతెయు. అను. 2.379.

**గుటిక** సం. వి ఆ. స్త్రీ.
1. ఉండ, మాత్ర.
సీ....ఘన రసాయన గుటికా ప్రయోగంబున దేహతాపంబు వర్తిల్లెనిందు. ఆర. 4.363.
2. గుంత్రని పదార్థము.

సీ. హరి హర బ్రహ్మ మహాను
భావంబు లొక్కటిగాఁగఁ గరఁగిన
గుటిక యనఁగ. విరా. 2.241.

**గుట్ట** వి.
రాశి, కుప్ప.
చం. పసరపుదెంప ప్రోవులును బం
దుల దొక్కలు గుక్కగుట్టలున్,
ముసుఁగు పడంగ భూమితలముం
దఱచారఁగఁ గప్పుచున్. శాంతి.
3.284

**గుట్టు** వై. వి. (సం. గూఢమ్).
మర్మము, రహస్యము.
ఆ. ... లో,గుట్టుచేటు లేనియట్టి
నృపతి,వలన మత్సరంబు వలదు.
ఆశ్ర. 1.71.

**గుడము** సం. వి. అ. పుం.
బెల్లము.
తరలము: పలు దెఱంగుల పిండి
వంటలుఁ బప్పుఁగూడును నేతికుండలు
గుడంబు దధిప్రపూర్ణ ఘటంబులుఁ
గొనివచ్చి యీ. ఆది 6.288.

**గుడాకేశుఁడు** సం. వి. అ. పుం.
గుడాకా = అలసత్వమును,
ఈశుఁడు = శాసించువాఁడు.
అనఁగా సోమరితనమును అణఁచు
వాఁడు. గుడా = తర్జన్యంగుష్ఠాగ్ర
సంయోగ వలయ పరిమితి గల,
కేశుఁడు = జుట్టుగలవాఁడు. గుడా
= జెముడువలె మిక్కుటముగాఁ బెరి
గిన, కేశుఁడు = జుట్టుగలవాఁడు.
(సూ. అ. ని.)
అర్జునుఁడు.
వ. అనిన గుడాకేశు పలుకులకు
హృషీకేశుఁడు భీష్మ ద్రోణ ప్రముఖ
యోధవీరులు గనుంగొనుచుండ నత్తె
ఱంగున రథోత్తమంబు నిలిపి. భీష్మ.
1.180.

**గుడి** దే. వి.
దేవాలయము.
కం. .. తా,మతిఁ దలఁచెనేని బరి
కాం,తతనున్నను గుడియు గుహయుఁ
దగు మందిరముల్. శాంతి. 5.595.

**గుడిసె** వై. వి. (సం. కుటీరః.)
ఆకుటిల్లు, కుటీరము, స్తంభములు
గోడలు వెన్నుగాడియు లేకుండ
తృణాదులతో నిర్మించిన చిన్న యిల్లు.
తే. అనుడు వాఁడు శుశ్రూషకుఁడై
వసించె,గుడిసె యొకదెసఁ గావించు
కొని ముదమున. అను. 1.276.

**గుడుసు** దే. విశే.
గుండ్రము, వర్తులము.
వ. ఇట్లేయు నా సూతనందనుని విల్లు
విదుర్పు దోఁపక గుడుసువడుటఁ
జక్రాకృతిఁ బొలుచు ననలశిఖల
చెలువు దాల్చె. ద్రోణ. 4.232.
వ. ... గాండీవంబు దివియకయును
గుడుసువడియెడు. ఉద్యో. 2.146;
కర్ణ. 3.41.

**గుడుసువడు** దే. అ. క్రి. (గుడుసు +
పడు).
గుండ్రమగు, వర్తులాకారముగ నగు
(చూ. గుడుసు).

**గుడ్లూరు** దే. వి.
ప్రకాశము మండలమునందలి కందు
కూరు ఉపమండలము (తాలూకా)
నకుఁ జెందిన యొక గ్రామము. ఇది

ఎఱ్ఱనగారి నివాసస్థలము, ఇచట అతి పురాతనమైన శివాలయము గలదు. ఇటీవల దేవాలయావరణమునందు ఎఱ్ఱనగారి విగ్రహమును బ్రతిష్ఠించిరి.
సీ. .. గుడ్లూరు నెలవుగ గుణగరిష్ఠత నొప్పు ధన్యుఁడు ధర్మైకతత్వరాత్ముఁ తే. దెఱ్ఱనార్యుండు. ఆర. 7.470.

**గుణకేశి** సం. వి. ఈ. స్త్రీ.
దేవేంద్రుని సారథియైన మాతలి కూతురు; ఆర్యకుఁడను భుజంగపతికి మనుమఁడును చికురుని కుమారుఁడు నగు సుముఖుని భార్య. గరుత్మంతుఁడు చికురుని జంపి యొక నెలలో సుముఖుని జంపుదునని ప్రతినపట్టెను. మాతలి దేవేంద్రుని బ్రార్థించెను. అతఁడు విష్ణుమూర్తితోఁ జెప్పి సుముఖుని దీర్ఘాయుష్మంతుని జేసెను. ఉద్యో. 3.291,292.

**గుణము** సం. వి. అ. పుం.
గొనము, వస్తుధర్మము.
ఉ. ఇందఱుఁ జూడఁగా నిచట నిమ్మెయి నన్నుఁ బతివ్రతాగుణా, స్పందిత వర్తనం బరమ సాధ్వినినిందితశీలఁ గీచకుం,డెందును నెట్టి యంగనల నెవ్వరుఁ జేయని యట్లు సేయఁగాఁ గొందలకైన నిప్పు కృపకుం దఱిగాదటె యేమి చెప్పుదున్. విరా. 2.142.
ఉ. ... శూరగుణ ప్రతిభాస. విరా. 3.21.
2. మంచి గుణము,
వ. గుణవంతుల గుణములు నిర్గుణుఁ డెఱుఁగమి దెల్ల పిడ్డ గుణహీనుఁడవీ,గుణమితనియుఁడుఁ గలదని గణుతింపఁగ నైపుణంబు గలదే సీకన్. కర్ణ. 2.44.
3. ప్రకృతిగుణము: 1. సత్త్వము, 2. రజస్సు, 3. తమస్సు.
చం. .. గుణతత్త్వ వికార నియత్యభేద్య ... విరా. 2.363.
కం. అగు నీ తత్త్వము సత్త్వాది గుణత్రయ వికృతి కత్యతీతంబై. శాంతి. 4.94; శాంతి. 6.33.
ఆ. అదిని ధనరహితుఁడగు నిరంజనుఁ జెంది గుణము వెడల విడిచి. శాంతి. 5.175.
4. స్వభావము, ధర్మము.
కం. లోకంబెల్లను నేఁ జిత్రాకారము గాఁగఁ జూతునట్లగుట మనం,బే కార్యములం దగులదు,కోరనడదశాంబు బిందుగుణ మొనరంగన్. శాంతి. 5.229.
5. మంచి
తే. ధనము కలిమియు లేమియుఁ ద్రాసునందు, నిలిపి యొత్తంగ ములుసూపె నిర్ధనత్వ,మెక్కుడై వానిదిక్కున నెట్టులన్న విను గుణదోషముల భంగి విస్తరింతు. శాంతి.4.33.
(గుణ దోషములు - మంచి చెడ్డలు)
(పంచ గుణములు 1. శాంతి, 2. దాంతి, 3. ఉపరతి 4. తితిక్ష 5. సమాహితము).
షడ్గుణములు (రాజనీతి గుణములు): 1) సంధి 2) విగ్రహము 3) యానము

4) ఆసనము 5) ద్వైధము 6) ఆశ్ర యము. శాంతి. 6.197.

7. లొమ్మిది గుణములు: 1) స్తంభము 2) అతిమానము 3) హర్షము- ఈ మూఁడు సాత్త్వికములు; 4) క్రోధము 5) సంరంభము 6) శోకము- ఈ మూఁడును రాజసములు; 7) మోహము 8) తంద్ర 9) స్వప్నము- ఈ మూఁడును తామసములు. అశ్వ.2.83 ఐశ్వర్యాది (ఐశ్వర్యము, వీర్యము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము. ఇవి భగవంతుని గుణములు); శబ్దాది (శబ్దము, స్పర్శము, రూపము, రసము గంధము. ఇవియైదు భూతగుణములు); కావ్యగుణములు: శ్లేషము, ప్రసాదము, మాధుర్యము, సౌకుమార్యము, సమత, అర్థ దీవపము, ఔదార్యము. శాంతి, ఓజస్సు, సమాధి-అని పది.

వ. అల్లెత్రాడు, మౌర్వి.

వ. ... పేడితనంబు దాల్చి బాహుల దీర్ఘత్వంబునకు గుణకిణంబులకుఁ గంచుకంబును శంఖ వలయంబులును మాటుసేసికొని విరాటు కడకుం జని. విరా. 1.87; విరా. 5.30.

9. ఆవృత్తి, రెట్టి, మడుఁగు.

ఆ. అస్థి గలిగి హీనమగు జంతువైనఁ దద్ద్విగుణవృత్తి వలయుఁ బ్రగుణ జంతు,వునకు నలుమడించుకొనునది నరమాత్ర,హింస యష్టగుణ కృతీహఁ బాయు. అను. 3.298, ఆది. 1.80.

10. యుక్తము, తగవు.

ఆ ఏను మంత్రశక్తి యెఱుఁగక కోరితిఁ,గన్యకిదియు గుణము గాదు. ఆది. 5.24.

సీ. ... అస్మాదృశులకు ధర్మాను బంధులకిట్టి క్రోధంబు దాల్చుట గుణమె చెపుమ. అర. 1.222.

**గుణవతి** సం. విణ. (త్. తీ త్).
మంచి గుణములు గలది.

కం. సతియును గుణవతియుఁ బ్రజా వతియు నను[వ్రతయునైన వనిత నవ జ్ఞా,న్విత దృష్టిఁ జూచు నతిదు,ర్మతి కహముం బరముఁ గలదె మతిఁ బరి కింపన్. ఆది. 4.81.

**గుణవంతుఁడు** సం. విణ. (త్.తీ.త్.)
మంచి గుణములు గలవాఁడు.

వ. అదియును సాళ్వపతియైన ద్యుమ త్సేను కొడుకు సత్యవంతుండు రూప వంతుండనియును గుణవంతుండని యును విని. అర. 7.173; కర్ణ. 2.44.

**గుణహీనుఁడు** సం. విణ. (అ. ఆ.అ.)
మంచి గుణములు లేనివాఁడు.

కం. గుణవంతుల గుణములు ని,ర్గు ణుఁడెఱుఁగమి దెల్లమీవు గుణహీనుఁ డవీ,గుణమితని యందుఁ గలదని, గణుతింపఁగ నైపుణంబు గలదే నీకున్. కర్ణ. 2.44.

**గుణి** సం. విణ. (న్. నీ. న్.)
గుణము గలవాఁడు.

కం. చేసినదానికి మాఱుగఁ జేసిన పగ యంతతోడఁ జెడుఁగాక గుణుల్,డాసిన నమ్మేలు విడిచి, దోసము బట్టుదురె యెట్టి తుచ్ఛులుఁ జతురా. శాంతి. 3.254.

**గుణితము** సం. విణ. (అ. ఆ. అ).
(గణిత.) హెచ్చు చేయఁబడినది (సంఖ్య).
సీ. ... తత్ప్రతన మూఁట. ఆ. గుణితమైనఁ జమువగున్. ఆది. 1.80

**గుణిత్వము** సం. వి. అ. న
గుణిభావము, గుణము గలిగి యుండుట.
కం. ఏ విధమునఁ జూచినను మహీశ్వరుని,గుణి,త్వావేశము పొరయఁదు. శాంతి. 6.33.

**గుణియించు** సం. స. క్రి.
1. (గణిత) హెచ్చుసేయు.
సీ. ... తద్గణము త్రిగుణితమైన, వాహినియగు దాని వడి మూఁట గుణియింపఁ బృతనాఁ బరఁగు తత్ప్రతన మూట.
ఆ. గుణితమైన, జమువగున్. ఆది. 1.80.
2. వల్లెవేయు, ఉచ్చరించినదే మఱల మఱల నుచ్చరించు.
చం. ద్విజవరులం గుమారుల నతిప్రియ దర్శనులైనవారి ఋ,గ్యజుష పదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారి న,గ్గజపురవల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి. ఆది. 2.194.
వ. .. కౌశికుండను బ్రాహ్మణుండు ... ఒక్కనాఁడు గ్రామ సమీపంబునందొక్క వృక్షమూలంబున నాసీనుండై వేదంబులు గుణియించుచుండ. అర. 5.7.
శ్లో॥ స వృక్షమూలే కస్మింశ్చిద్వేదానుచ్చారయన్ స్థితః. సం. భార. అర. 205. 2 (వావిళ్ళ).

**గుణోత్తర** సం. విణ. (అ. ఆ. అ.)
ఉత్తమ గుణములు గలది.
చం. మఱచితె యా సభన్ భువనమాన్య గుణోత్తర యాజ్ఞసేని నీ,పఱచిన పాటుఁ బాండవులఁ బల్కిన వల్కులు. ద్రోణ. 4.91.

**గుత్తి** వై.వి. (సం. గుచ్ఛః, ప్రా. గుత్తీ, క. గుత్తు. త. కొత్తు)
1. పువ్వులు మొదలగువాని గుచ్ఛము.
చం. మొల్ల గుత్తులను నుయ్యెల లొప్పఁగ నెక్కి యూఁగె న,ల్లల దళినీ కులంబు...అర. 4.138.
2. చీలమండ.
వ. గుత్తుల కొలందికిఁ గృత్తంబులయి పడియున్న పాదంబుల వలనం గెంచలిరుల సెజ్జల చందంబులగు చోట్లును. విరా. 3 236.

**గుదము** సం. వి. అ. న.
పాయువు, ముడ్డి.
కం. గుదతలము నొవ్వఁదోమినఁ గదురును రోగంబు. అను. 3.278.
సీ. ... గుద వస్తితలము లాస్పదములుగా వహ్ని పరిగతుండగుచు నపానుడుఁడు. అర. 5.101.

**గుది** దే. వి.
ఆకులు లోనగువాని దండ.
చం. కరముననున్న శూలమునఁ గ్రమ్మ మెఱుంగులు శత్రుసైన్యశ్రీ,కరములుగా గజాశ్వ భట కాయములన్ గుది గ్రుచ్చినట్లుగాఁ జెరువుచు

వచ్చు వానిఁ గురుసింహుఁడు సూచి. భీష్మ. 3.108.

కం. అని యొక గుదిమీల నడుమ, నెనయంగాఁ దూఱి కఱచి యిరు దౌడలఁ ద్రావాఁడా నరఁగఁ బట్టుకొని క్రుచ్చిన చందము దోఁప మూర్ఛఁ జెందిన భంగిన్. శాంతి. 3.195.

2. గుత్తి.

వ. ... అనేక ప్రకారంబులగు క్రూర శరంబులఁ జతురంగంబులం దుని యలుం బఱియలుం దుమురులుం గుదులునై బడలువడం జేయుచు. భీష్మ. 1.138; కర్ణ. 2.317.

**గుదివడు** దే. అ. క్రి. (గుది+పడు)

1. గుది వేసినట్లగు, బద్ధమగు, కట్టు వడు.

మ... చెదంబాఱియు నీరు సొచ్చియును నిశ్చేష్టం బదద్వంద్వముల్,గుదివడ్తం బెగడొందియున్.

ఆ. నాగపాశ బంధనంబుల గుదివడి, వారు వివిధబాణ దారితాంగులై రథం బుల విడిచి కర్ణ. 2.234; సౌప్తి. 1.197.

2. కుంటువడు.

వ. .. ఇట్లమ్మొత్తంబు గమనంబు గుదివడుచు మందంబై చెల్ల ధృత రాష్ట్రుండు గొండొక యెడగలుగం జనియె. ఆశ్ర. 1.157.

**గుద్దలి** వై. వి. ౦౦. (సం. కుద్దాలః).

వేళ్ళు మొదలగునవి పెల్లగించెడి సాధనము, కుద్దాలము.

వ. ... కురుకులంబునకు గుద్దలి గాని దుర్ద్యూతంబు నీవ తొడరితి దాన నింతలు పుట్టె. శల్య. 2.328.

**గునకము బండి** దే. వి.

బాట బండి, సవారి బండి, గూఁడు బండి.

వ. ద్రౌపదీ ప్రముఖ వధూ జనంబుల నుం దక్కనుం గల భరతభార్యల నందలంబులను గునకబండ్లను నిడి కొనిరండని యంతఃపురాధికారుల నబ్బూరమణుండు నియమించిన... ఆశ్ర. 2.28.

**గుప్తము** సం. విణ. (అ. ఆ. అ).

గూఢము, దాఁపఁబడినది, రహస్య ముగా నుంపఁబడినది.

వ. అనినం బాంచాలి సంచలిత స్వాం తయై నిజాంతర్గతంబున నతని తీవ్ర క్రోధంబు గుప్త సాధనంబునకు బాధ కంబగునని బోధింపం దలంచి యిట్ల నియె. విరా. 2.285.

కం. సురతంబు గుప్తమగుటయు, గురుశ్రూషయును బ్రహ్మకుల భజ నము నాయురవాప్తిఁ జేయు. శాంతి. 4.119.

సీ. అన విని బలి దేవతాధీశుతో నీకు నా విభవంబు గానంగరాదు, గుప్తమై యున్నది గుహయందు, నాకిచ్చపుట్టిన నప్పుడ పొలిచి తోఁచు. శాంతి. 4.392.

2. రక్షితము. కావఁబడినది.

కం. అమృతంబు దుర్లభం బయ్యె మరులకేనియు నతిప్రయత్నంబున గుప్తము సేసియుండు వాసవుఁడు. అను. 1.214.

**గుప్తవర్తనము** సం. వి. అ. న.
చాటుపని, రహస్యకార్యము.
ఆ. అవులింత తుమ్ము హాసంబు నిష్ఠీవనంబు గుప్తవర్తనములు గాఁగఁ, జలుపవలయు నృపతి గొలువున్న యెడల బాహిరములైనఁ గెలనిరెగ్గ లగుట. విరా. 1.137.

**గుప్తి** సం. వి. ఇ. స్త్రీ
1. రక్షణము, కాపాడుట.
సీ. .... పావకుఁడు మొఱఁగి ... ఆ. యరిగి తనదు గుప్తి యర్థించి గోవుల నాశ్రయించె నవియు నగ్ని గోపనంబు సేసె. అను. 3 101.
ఆ. .... ఇంక సురలకైన శంకింతునే భవద్బాహు వప్రగుప్తి బలుపు గలుగ. విరా. 4.162; విరా. 1.180.
సీ ....ధర్మమున నుపార్జి. ఆ. తంబులైన యట్టి ద్రవ్య సంచయములఁ, దృప్తిసేసి దేహగుప్తి నడపి. అను. 3.291.
2. దాఁచుట.
తే. ... నిజపాప గుప్తి యకృత్య మరయ. శాంతి. 4.118.
తే. వాహనాసన శయ్యా నివాసములును,భోజ్య గంధ మాల్యాంబర భూషణములు, గుప్తియును నరపతికి నెక్కుడుగ వలయునను తలంపుతో మనుట భూజనుల గుణము. శాంతి. 2.262.

**గుప్పించు** దే.స.క్రి. (గుప్పు + ఇంచు. స్వార్థమున)
1. గుప్పు (బాణాదుల నధికముగా) ప్రయోగించు.
మ. కల్పాంత భైరవ భీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు గుప్పించినన్. భీష్మ. 3.318.
ఉ. ...కోపించి శితాస్త్రముల్ గవలు భీముఁడు సాత్యకియుంగడంకగుప్పించిన వానిఁ ద్రుంచి శరపీడిత దేహుల జేసె వారలన్ శల్య. 1.192.

**గుబ్బతిలు** దే. అ. క్రి.
ప్రజ్వలించు, మండు.
కం. విను చల్లని మాటలతో, మునిఁగి యలుక గుబ్బతిలు సముద్ర జలముతో,నరయుంపి యాఱబెప్పుడు,గన గనమను బాడబాగ్ని కరణి నరేంద్రా. శాంతి. 3.263

**గుమి** దే వి గుంపు (చూ. గుములు గట్టు).

**గుమురు** దే. వి.
గుంపు (చూ. గుమురు గట్టు)

**గుమురు గట్టు** దే. అ. క్రి.
గుంపులుగాఁ జేరు.
కం హయముల మసల్పు మీఁద,న్లియు బంధులు నెడలు సంచలింప గుమురుగ,ట్టి యెదురు సూతురు వారికిఁ బ్రియముగ శీఘ్రమ్ము నం బురికిఁ బోవలయున్. విరా. 5 223.

**గుముఁడలు గొను** దే. అ. క్రి
గుంపులు గూడు.
కం. ఆ దేవుడు వాంచలు,నేఁటికుక్కలఁ బోవకుండ నెయిది భయంబాపాదించుచు నలి నాఁగెం,గోషందము నారి సాఁచి గుముడులు గొనఁగన్. సౌప్తి. 2.125.

**గుములు గట్టు** దే. అ. క్రి.

సంపులుగాఁ జేరు.

వ. ... కురుపతి వీటి జనంబులు గిరీటి పరాక్రమ ప్రకారంబులం దమదెస నానా దేశంబుల చతురంగంబులు వొలిసిన పెల్లును నంతంతం గసముఁగట్టి చెప్పకొనుచుండ. భీష్మ. 2.177.

**గుమ్మడి** వై. వి. (సం. కూశ్మాండః). కూశ్మాండము.

ఉ. గుమ్మడిపువ్వుఁ దేనియయుఁ గూపము నైందవ రేఖకాంతియుం, జుమ్మరయంగఁ గర్మఫల శోభన సంపద. శాంతి. 5.128.

**గురుఁడు** సం. వి. అ. పుం.

1. ద్రోణుఁడు.

కం. గురుఁడొక్కరుండు దక్కఁగ, గురుఁడు గడగినపుడు మాఱుకొనఁ జాపధరుం, డొరుఁడు గలఁడె మఱి వెదకిన, హరుఁడు గలండింకఁ గలుగు ననరాదెందున్. విరా. 5 128

ఆచార్యుఁడు.

కం. తన తనయుకంటె నెమ్మన,మున నాకుం గూర్చు భావమున గురులకు మా,ర్కొనియెదము రాచధర్మం,బున కీడునఁ జేసి యింత పుట్టఁగ వలసెన్ విరా. 5.120.

2. బృహస్పతి

వ. అని సముచితంబుగా సంబోధించిన గురుని సంభాషితంబుల నిర్దోషితుండయి నిజ రూపంబు వహించి. జంభారి. ఉద్యో. 1.190.

3. పెద్దవాఁడు, తండ్రితో సమానుఁడు.

కం. హరి గురుఁడు నీకుఁ గ్రీడియు, గురుఁ డిరువుర యెడరు దీర్పఁగోరి గురులకున్ గురుఁడనగు నేన చేసెదఁ బరమ ప్రార్థనము దీనిఁ బాటింపు తగన్. ద్రోణ. 3 289.

4. తండ్రి.

వ. తదనంతరంబ లోకగురుండగు నా హరిచేత ననుజ్ఞాతుండై. కర్ణ. 1.307.

5. వేదవ్యాసుఁడు.

చం. శిరమున నర్ఘ్యపాత్ర గొని చెచ్చెర వచ్చి ప్రియంపెలర్చ న,గ్గురుసుతుఁ గాంచి యంతిపురికోటకు లోనగు నొక్క సౌమ్య మందిరమున కమ్మనిం గొనుచు. శాంతి. 6.266. (గురుసుతుఁడు = వేదవ్యాసుని కుమారుఁడు - శుకుఁడు).

**గురుతల్పగుఁడు** సం. వి. అ. పుం.

గురుని భార్యతో సంగమించువాఁడు.

కం. గురుతల్పగు భ్రూణహనున్, నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నుని బెలుచన్. ధరణి వెడలనడుచ వలయు శరీర నిగ్రహము సేయజనదెయ్యెడలన్. శాంతి. 2.176; శాంతి.1.307

**గురుజ** దే. వి,

ఒకజాతి కూరాకుచెట్టు. ఉత్తుండి.

ఆ. కఱియ జీలకఱ్ఱ కఱివేము గురుజయుం, గువ ప్రవర్తనీయకోటి యగుట. అను. 3.189. (చూ. కురుజ).

**గురుతార** సం. వి. అ. స్త్రీ.

పుష్యమి.

సీ.... గురుతార నధిప సువర్ణము.... మేలు దానమునకు అను. 2 378.

**గురుత్వము** సం. వి. అ. న.

గురుభావము.

గౌరవము, పెద్దఱికము. గొప్పతనము
చం..... గురుత్వము ప్రభుత్వమునుం
గల పెద్దవారి మాటగానమి యా
సుయోధను కడన్ నిలువన్ మనమెల్ల
గారవంబునఁ గురువృద్ధు పల్కఁ
దలఁపుం జనవుం జననిచ్చిన మెచ్చరే
జనుల్. ఉద్యో. 3.24.
కం. అగు నీ తత్త్వము సత్త్వాది
గుణత్రయ వికృతి కత్యతీతంబై
పూర్వ గురుత్వంబునకుం జనవిగ
తత్వంబునకు నెలవు విమల విచారా.
శాంతి. 4.94.
2. ఆధిక్యము.
చం. ... యక్కుమారు రుచిరమూర్తి
కిన్ గుణగురుత్వ విభూతికి సీడు
గాఁగ నిమ్మరసి యుదాత్తమైన పద
మన్న నతండు ప్రియం బెలర్పఁగన్.
శల్య. 3.182.
3. ఆచార్యత్వము.
సీ. ...భార్గవుండెవ్వనిఁ బరమ శిష్యుఁ
డుగాఁగ బడసి గురుత్వ మెక్కుడుగ
నెగడె. శాంతి. 2.12.

**గురుదక్షిణ** సం. వి. అ. స్త్రీ.
గురువునకిచ్చు కానుక (విద్యాభ్యాసము
ముగించుకొని).
స్నాతకుఁడై గృహస్థాశ్రమము స్వీక
రింప గురువుచే ననుజ్ఞ పొంది గురు
కులమును వదలి పోవునపుడు గురువు
నకు సమర్పించు కానుక.
వ. ... విశ్వామిత్రుపాల విద్యాభ్యా
సంబు సేసి గాలవుండను ముని
కుమారుండు గురుదక్షిణ యేమి సమ
ర్పింతునని యడిగిన. ఉద్యో. 3.306.

**గురుద్రోహి** సం. విశే. (న్. ఈ.న్.)
గురువునకు ద్రోహము చేయువాఁడు.
ఆ. ఇట్లు సేయనైతినేని గురుద్రోహి,
గతికి బ్రహ్మఘాతిగతికిఁ బోవువాఁడ
నధిప. ద్రోణ. 2.279.

**గురుముఖము** సం. వి. అ. న.
గురువు ద్వారము, గురువు నోరు.
కం. గురుముఖమునఁ బడయక
దుష్కర తపమునఁ జేసి వడయఁ
గాఁబడు విద్యల్ పరమార్థము మద
మును మత్సరమును గావించు నెట్టి
సాధులకైనన్. అర. 3.256.
(గురుశుశ్రూష చేసి ఆయన బోధిం
పఁగా).

**గురువు** సం. వి. ఉ. పుం.
ఒజ్జ, ఉపాధ్యాయుఁడు.
చం. .... నీ గురువుఁ బొత్తి తగం
గొనియాడు మెట్లు సెప్పె నటుల
భక్తిమై నడవు. విరా. 1.252; విరా.
4.27.
కం మానవపతి నీవెక్కడి దానవు
నీవనియేనేని ద్రౌపది సమ్మానంబు
నరసి మెలఁగుదునా నగళుల నృత్య
గురువు ననఁగల వాఁడన్. విరా.
1.90.
2. దర్పము, అతిశయము.
కం. బలవిక్రమములు మెఱయఁగఁ
దలపడి రథ దంతి హయ పదాతి
చయంబుల్, గలను సుడివడఁగఁ
దామరకొలనేనుఁగు సొచ్చినట్లు గురు
వుగఁ జొచ్చెన్. విరా. 3.183.
3. ఉత్తమ ప్రాణి.
ఆ. క్షుద్ర జంతువులకు గురులకు

నెమ్మెయిఁ, దలప నొక్క రూప తల్లి వలయు. శాంతి. 5.276.

4. తండ్రి.

కం. హరి గురుఁడు నీకుఁ గ్రీడియు, గురుఁడిరువుర యెడరు దీర్పఁగోరి గురులకున్ గురుఁడనగు నేన చేసెదఁ బరమ ప్రార్థనము దీని బాటింపు తగన్. ద్రోణ 3.289.

విణ.

1. గొప్పది.

చం. .... గురు కార్యవర్తనములున్ రుచియింపక యుండునేని గో,ధనము లకెల్ల రక్షణము దత్పరతం దగఁ జేయు ముఖ్యతన్. విరా. 1.287. అను. 2.387.

2. అధికము, మిక్కుటము.

కం. గురువుగ నాహారమెపుడుఁ గొనఁ దేచవులన్. అను. 4 207.

**గురుపులు వాఱు** దే. అ. క్రి. (గురువులు + పాఱు).

పరుగెత్తు.

వ. ... పాడుచు, నాడుచు బొబ్బలిడుచు నపుడు గఱచుచు ద్రు,ళ్ళుచు గురువులు వాఱుచు. సౌప్తి. 1.116.

2. అతిశయించు, విజృంభించు.

కం. నరుఁడును రాధేయుఁడు నొం,దొరువులతోఁ బెనఁగు వేడ్క యుల్లంబులలో, గురువులు వాఱఁగ నిలిచిరి. ద్రోణ. 1.135.

**గురును** దే. వి.

మర్మస్థానము, ఆయువుపట్టు.

కం... తురఁగముల సూతుఁ జంపినఁ గురుపతి పొలివోక యతని గురుసున వేయన్. ద్రోణ. 5.185.

**గురుసుతుఁడు** సం. వి. అ. పుం.

1. వ్యాసుని కుమారుఁడు- శుకుఁడు.

చం. శిరమున నర్ఘ్యపాత్రగొని చెచ్చెర వచ్చి ప్రియంబెలర్ప న,గ్గురుసుతుఁ గాంచి యంతిపురితోటకు లోనగు నొక్క సౌమ్య మం,దిరమునకమ్మునిం గొనుచు. శాంతి. 6.266.

2. ద్రోణుని కుమారుఁడు, అశ్వత్థామ.

కం. గురుసుతుఁడొక్కరుఁడును సుస్థిరుఁడై తద్బాణనిహతిఁ దెరలక. ద్రోణ, 5.70.

**గురుస్థానము** సం. వి. అ. న.

గురుపీఠము; ఏది చెప్పిన దానిని భక్తితో నంగీకరింపవలసిన గౌరవనీయమైన వ్యక్తి.

వ. (కృష్ణుఁడు ద్రుపదునితో) అని పలికి ద్రుపదు నాలోకించి మీరు మాకెల్లరను గురుస్థానంబు. ఉద్యో.1.43.

**గుఱి** దే. వి.

1. లక్ష్యము.

చం. తఱిమి ఘటోత్కచుండు బలదర్పము లేర్పడ ద్రోణుమీఁద నే,త్తె ఱనడితేరఁ గాంచి చనుదెంచి యలంబుసుఁ డమ్మహాసురుం,గుఱియుగఁ జేసె శాత శరకోటికి. ద్రోణ. 3.262.

2. గుఱుతు, చిహ్నము.

సీ. గుఱియైన చెలువున నెఱపిన లోక రక్షణమున గరళంబు చాయ దోఁప. విరా. 1.12.

3. దృష్టాంతము, నిదర్శనము.

కం. లోకంబుతోడి వారుగ,మీకుం జనునయ్య మగఁటిమికి గుఱిగానే

నాకెడరైన యెడం దగు,జేకొని యది
మీరు చక్కఁజేయుట యరయన్.
విరా. 5.201.

ఆ. గాలవుండు గుఱియశాఁడె మనకు.
ఉద్యో. 3.305.

4. పరిమితి, మేర, అవధి.

కం. ... అద్దిది,గోవు దదీయ మహి
మకున్ గుఱి గలదే. అను. 3.92.

5. సాక్షి.

కం. అనిమిషనాథ సుగుప్తమ,యిన
యమృతము దెచ్చి మీకు నిచ్చితి నస్మ,
జ్జననీ దాస్యము వాసెను,దినకర పవ
నాగ్ని తుహినదీప్తులు గుఱిగాన్.
ఆది. 3.119, (పాఠాం).

6. తీరు, పద్ధతి, విధము.

ఆ. నీ తనూభవుండు నెఱి గుఱి
యెఱుఁగమి,యెఱిఁగి యెఱిఁగి యతని
కేల చెప్పు,మన యుపేక్షవలన విను
నాఁటి యూదంబు,నేఁడు గయ్యమయ్యె
నృపవరేణ్య. భీష్మ. 2.355.

**గుఱించి** దే.(గుఱి + ఇంచు = గుఱించు)
ఉద్దేశించి.

ఇది పదమా? అపదమా? అనునదొక సమస్య. దీనిని ద్వితీయావిభక్తి ప్రత్యయములలోఁ జేర్చి నిన్, నున్, లన్, కూర్చి, గుఱించి' అని చెప్పు వాడుక యున్నది. విభక్తి ప్రత్యయములన్నియు పదములనుండియే యేర్పడిన రూపములని విమర్శకుల అభిప్రాయము. శ.ర. కారుఁడు 'గుఱించు = ఉద్దేశించు' అని యిచ్చి 'గుఱించి' ఉదాహరణమిచ్చినాఁడు. 'గుఱిచి' అనునది 'కూర్చి' ప్రత్యయమునకు పర్యాయ పదముగఁ జెప్పినాఁడు. 'గుఱించి' అనుదానికి భిన్నార్థములు చూపినాఁడు గాని 'గుఱిచి'కి లేదు. సూ. ఆ.ని కారులు 'గుఱించు' నుండి 'గుఱించి' 'కూరిచి'అను ప్రత్యయములేర్పడినటులను 'గుఱి'నుండి'గుఱించి 'గుఱియించు' రూపములేర్పడి క్రియా రూపము అందినట్లును చూపి యున్నారు. 'గుఱిచి' అనునదియు 'కూరిచి' అను నర్థముతో 'గుఱించు' నుండి యేర్పడినదా యని సూచించినారు. సూ.ఆ.ని. కారుల విభజనము కన్న శ.ర. కారుని విభజనమే యుక్తముగఁ గన్పించుచున్నది. 'గుఱి + ఇంచు' 'గుఱించు' అయి 'గుఱించి'అయినది (గుఱి = లక్ష్యము ఉద్దేశము) భారతమున 'గుఱించి' 'గుఱిచి' అను రెండును పర్యాయ పదములుగనే వాడఁబడినవి.

చం. ... యతపోధనుం డెదఁగాంచి
దయానురక్త న,వ్వనిత గుఱించి
యిట్లను భవన్మతి నొందిన కోర్కి
సెప్పుమే,ననఘచరిత్ర దాని ఫల
మందఁగఁ జేసి యలంతఁ బాపెదన్.
ఆశ్ర. 2.93.

సీ. తారకాక్షున కొక్క తనయుండు
హరి యన జనియించి వారిజాసను
గుఱించి తపము సేయంగ. కర్ణ.
1.264.

వ. ... భగీరథుండు ... ఈశ్వరు
గుఱించి పెద్దగాలంబు తపంబు
సేసిన. అను. 3.81; అర. 4.52.

**గుఱిచి** దే అవ.

కూర్చు ప్రత్యయమునకు పర్యాయము (కూర్చు ప్రత్యయము కూర్చు ధాతువునుండి యేర్పడిన రూపమే కావచ్చును.)

తే. ... మృదుని గుఱిచి దపమొన రించె నగ్గిరితటమున. అను. 2.3.

ఆ. నేలఁ గూలి మ్రానువోలె నిట్లున్న యి,ప్పాపకర్ము గుఱిచి పాడితెఱఁగు, తేటపడఁగ మాటలాడ నేల. శల్య. 2.323.

తే. ఆతఁ డారణ్యకోద్గీతమైన వాక్య, సంచయము విష్ణుగుఱిచి పఠించె. శాంతి. 6.362.

ఆ. ... అ,ప్పాండవులను గుఱిచి బహు విధంబులగు నిమిత్తములు నయంబునఁ జూచితి,నెగ్గులేదు వారి కెల్ల లగ్గు. ఆది. 7.23.

చం. మనసు నుదానవాయువును మానిని గూడి వెలార్చు వాక్కు నా,త్మని వలనన్ భవద్వచనమున్ జనతానుభవంబు చొప్పయె,నను విను కార్యమున్ గుఱిచినం దగ వాగను వర్తనంబుసే,యన వలసెన్ మనంబు నకు నమ్మెయి గల్గుట నట్లు సెప్పితిన్. (గుఱిచినన్ = గుఱిచియైన యెడల, కూర్చినచో) అశ్వ. 2.170.

(చూ. గుఱించి.)

**గుఱుకొను**[1] దే. అ. క్రి.

(ఇది క్త్వార్థముగానే ప్రయోగము లందుఁ గనఁబడుచున్నది.)

1. యత్నించు, పూను, పట్టుదల పట్టు.

చం. గుఱుకొని నాకు మాఱుకొని కోల్తలఁజేసిన వీరవర్గమున్, నఱికెద. శల్య. 1.36.

కం. ... ఎఱుకలకెల్లన్, మెఱుఁ గిడుట మమ్ము మువ్వురి, గుఱుకొని యొకఁడుగ నెఱింగికొనుట దలంపన్. అశ్వ. 2.163.

కం. మఱియును నొకనాఁడెవ్వరు, నెఱుఁగకయుండంగఁ గౌరవేంద్రుఁడు ధర్మం,బెఱుగక విషమన్నముతో, గుఱుకొని పెట్టించె గాడ్పుకొడుకున కలుకన్. ఆది. 5.178.

(గుఱుకొని = బుద్ధిపూర్వకముగా—కావలయునని—అని భావము).

2. అతిశయము.

కం. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁ బడ నివారిత వృష్టుల్,గుఱుకొని కురియఁగఁ బంచెను, మఱియును నయ్యనలుమీఁద మఘవుండలుకన్. ఆది. 8.270.

ఆ. క్రోధవర్జితుండు గుఱుకొని తేజంబు,దాల్చి దేశ కాల తత్త్వమెఱిఁగి. ఆర. 1.222.

3. అభిలషించు, కోరు.

సీ. ... శంతనుఁ డతనిచే సంతర్పితుండయ్యె,గుఱుకొని మీదైన కుశల మడిగె. ఆర. 4.35.

4. కొన్నియెడల వాక్యాలంకారముగఁ గూడ నుపయోగించును.

కం. గుఱుకొని కార్యాకార్యము, లెఱుగక దుశ్చరితుఁడై యహితుఁ డగు నేనిన్,మఱవక గురునైనను జనులెఱు

గంగ శాసించునది మహీశుండు బుద్ధిన్.
ఆది. 6.102.

కం. మఱచునొకొ మఱవకుండియు,
నెఱుఁగక యుండునొకొ యనలుఁ
దెఱేఁగియు నెడ నే,మఱునొకొ
పుత్రులఁ గావఁగ గుఱుకొని నమ్మం
గఁదగునె. (గట్టిగా నమ్మవచ్చును.
అని భావము).

సీ. ఇంద్రసేనుండను నిక్కుమారకు
నింద్ర,సేన యన్కూఁతుఁ జెచ్చెరన
తోడు. తే. కొని విదర్భకరిగి గుఱు
కొని మద్బంధు, జనుల యొద్దఁ బెట్టి
చట్ట రమ్మ. అర. 2.64.
(గుఱుకొని = భద్రముగా,జాగ్రత్తగా
అని భావము).

**గుఱుకొను²** దే. అ.క్రి. (గుఱ్ఱు + కొను = గుఱు + కొను).

గుఱ్ఱుపెట్టు.

ఆ. కోమలాంగి యిపుడు గుఱుకొని
పాంసుల,స్థలమునందు నిద్ర దగిలి
నదియు. అర. 2.36.

**గుఱుతు** దే. వి.

ఆనవాలు, చిహ్నము.

ఆ. నాదు గుఱుతు సెప్పి వారెవ్వ
రనినను,జెంద నారమందు సెప్పె
ననుము. ఆశ్వ. 1.45.

**గుఱుము** దే. వి.

బీజము; గింజ.

కం. జీవుఁడు శుక్లచ్ఛాయా భావితుఁ
డై నపుడు విష్ణు ఘటింపఁ జడకుం,గా
వెరవరియగుఁ దగ్గిఱ,భావ మొసఁగు
గుఱుము లేని పండగు నెలవున్.
(సం. ము. పాఠము. అనందపాఠము
గుఱుమ.) శాంతి. 5.421.

సీ. ... కొందఱు పందులఁ గొఱికి
కొందఱు గన్న గుఱుముల గువ్వల
తెఱఁగు దోఁప నప్పటి కప్పటి కాన
నంబున వైచికొని. అను. 5.28.

**గుఱ్ఱము** దే. వి.

అశ్వము.

ఆ. ... గుఱ్ఱములకు వలయు,తెఱఁగు
లెల్లఁ జాల నెఱుఁగుదు. విరా. 1.94.

**గుల్మము** సం. వి. అ. పుం. న.

1. బోదెలేని తీఁగ.

వ. ... బహుప్రకార పాదప గుల్మ
లతావలోకనంబునను. విరా. 1.147.

2. పొద.

ఆ. ... కురియు తేనియలకుఁ గొంకు
లతా గుల్మ తరు సమీపములకు నరిగి
యరిగి. విరా. 2.304.

వ. .... తనకసత్యంబు వాటిల్లునను
శంక నీ గుల్మ లతా గహనంబు
సొచ్చిరని చూపి చెప్పిన నత్తెక్కలి
కాండ్రు వారలం జంపి ధనమ్ముగొని
రమ్మని తద్వచన దోషంబున నరక
ప్రాప్తుండయ్యె. కర్ణ. 3.78.

3. రోగవిశేషము. హృదయమునకును
నాభికిని మధ్యప్రదేశమున గ్రంథివలె
(పిండాకారముగ) పుట్టి సంచరించుచు
నైనను, కదలక రాయివలెనైనను
ఉండి అప్పుడప్పుడు వృద్ధిపొందుచు
తగ్గుచు నుండు స్వభావము కల్గి
యుండు దానిని గుల్మమందురు.

శ్లో. హృన్నాభ్యోరన్తరే గ్రన్థిః
సంచారీ యది వాఽచలః వృత్తశ్చ

యాఽపచయవాన్ స గుల్మ ఇతి కీర్తితః. మాధవ నిదానము.
"పిణ్డితశ్చావతిష్ఠతే" చరకము.
చం. జ్వరమున గుల్మపీడ నతి సారమునన్ ... నిరంతరా,తురులగు వారు నిర్దయతఁ దొల్లి వినోదముగాఁగ జీవులం, దరమిడి చంపినారు. అను. 5.103.
4. వనము.
వ. ... అతఁడు గుల్మాంతరితుం డగుచుం దోఁచుచుఁ బోవంబోవ. ఆశ్ర. 2.59.
శ్లో॥ ప్రవిశంతం వనం ఘోరం లక్ష్యా లక్ష్యం క్వచిత్ క్వచిత్. సం. భార. ఆశ్ర. 28.20.
5. మూఁడు సేనాముఖములును తొమ్మిది రథములును దొమ్మిది యేనుఁగులును ఇరువదేడు గుఱ్ఱములును నలువదేవురు కాల్వురును గల సేన.
సీ. వరరథమొక్కండ్రు వారణ మొక్కండు తురగముల్ మూఁడు కాల్వురును నేవురను సంఖ్య గలయది యగుఁ బత్తి యది త్రిగుణంబైన సేనాముఖంబు దీని త్రిగుణంబు గుల్మంబు దీని ముమ్మడుగగు గణము. ఆది. 1.80.

**గుల్లపఱచు** దే. స. క్రి.
అవమాన పఱచు.
సీ. ... రారాజు నొక్కరునిఁ బాండు, తనయులు దమవారుఁ దారును బెక్కండ్రు గూడి చుట్టుముట్టి గుల్ల పఱచిరి. సౌప్తి. 1.27.

**గువ్వ** దే. వి.
కపోత భేదము. అడవి పావురము (శ. ర.) దీని భేదములు : కురుకుట గువ్వ, పొడ గువ్వ, పచ్చ గువ్వ, చిటి గువ్వ, రాగువ్వ, ఎలుబొంత గువ్వ (బ్రౌను.)
చం. అనవుడు వాఁడు గువ్వహృదయం బలరం దన యంగకంబుల,య్యనల శిఖా కలాపమున నల్లన యల్లన కాచి శీతబా,ధన ముదుగంగఁ జేయఁగఁ బదంపడి యాఁకలి సాల దోఁచెఁ దోఁ,చిన నెఱిఁగించె గువ్వకది సేయు నుపాయము లేక యాత్మలోన్. శాంతి. 3.319; అను. 5.28.

**గుహ** సం. వి. ఆ. స్త్రీ.
1. కొండయందలి బిలము, బిలము.
శా. సింగంబున్న గుహానికేతమున కున్ శీఘ్రంబునన్ వచ్చు మా,తంగంబుం బురుడించుచున్. విరా. 2.330.
సీ. ... దారుణ ధ్వనులగు తర్జన లీలలఁ,బరఁగు పర్వత గుహా ప్రతిరవముల. శల్య. 2.255.
2. హృదయము.
కం. గుహయందు నిహితమనియెదు, మహనీయ బ్రహ్మపదము మహిత దమత్వోపహితుండగు వానికి స,న్నిహితంబని చెప్పుదురు మనీషి జనంబుల్. శాంతి. 3.409.
3. బుద్ధి, మనీష.
కం. కామక్రోధాద్యములగు,నీ మానస వికృతులుడిపి యేకాంత గుహారాముఁ డవై నిను వెదుకుట,నూ మేలొండెల్ల నుడుగు సులభవివేకా. శాంతి. 4.30.
కం. విను నూఱంచులఁ బంద్రెం,

దనుపమ ధారలునై నిజాస్యము
విశ్వంబును బొదువఁ దిరుగు కాలం,
బను చక్రము దురవబోధమది
యడఁగు గుహన్. శాంతి. 5.152.

4. మూల ప్రకృతి.

సీ. అన విని బలి దేవతాధీశుతో నీకు
నా విభవంబు గానరాదు గుప్తమై
యున్నది గుహయందు నా కిచ్చ
పుట్టిన నప్పుడ పొలిచి తోఁచు.
శాంతి. 4.392.

5. పాతాళము.

సీ. గోవన మహి యది గుహలోనఁ
బడకుండఁ జెంది యెత్తుటను
గోవిందుఁడనియు. శాంతి. 6.432.

**గుహకుఁడు** సం. వి. అ. పుం.
సౌవీర కుమారులు పన్నిరువురలో ఒకఁడు, తన సోదరులతోఁ గలసి సైంధవు పక్షమున నర్జునునితోఁ బోరాడి మరణించెను. ఆది. 6.232; 233.

**గుహువు** సం. వి. ఉ. పుం.
అంగిరసునకు శివ యనుదానికిఁ గూఁతురు. ఆర. 5.153.

**గుహ్యక శరము** గుహ్యకుఁడు (యక్షులలో నొక జాతివాఁడు) అధిపతిగాఁ గల బాణము. గుహ్యకాస్త్రము. ఇది వాయవ్యాస్త్రమునకు వ్యతిరేకాస్త్రము.

కం. మరుదప్రమేయ గుహ్యకశర
మున వారించెనతఁడు. ఉద్యో. 4.325.

**గుహ్యకుఁడు** సం. వి. అ. పుం.
దేవతలలో నొక జాతికిఁ జెందిన యక్షులలోని ఒక తెగవాఁడు.

కం. రక్షః పిశాచ గుహ్యకయక్షా
దులు బాధపెట్టు నవనీనాథున్, దక్ష
పురోహిత మంత్ర సురక్షా సంస్కార
విధి విరహితుండైనన్. శాంతి. 2.307.

ఉ. యక్షుఁడెతెంగి వచ్చి యిటులాడి
చావఁగనేల చెప్పు మబ్జాక్షి భవన్మ
నోరుజకు నౌషధ మేఁ గొనరింతు నన్న
పాలాక్షుఁడు దక్క నొడ్డకును నా
పని సేయఁగరాదు నాదు చిత్తక్షతి
పుంస్త్వమేను దగఁ దాల్చిక మానసు
గుహ్యకోత్తమా. ఉద్యో. 4.385.

**గుహ్యము** సం. విశే. (అ. ఆ. అ.)
రహస్యమైనది.

వ. ... అత్యంత గుహ్యంబులగు
నర్థంబులు పురాణుండయ్యును
కుమారుండగు సనత్సుజాతుండు దెలు
పనోపు. ఉద్యో. 2.102.

మ. అతిగుహ్యంబిది నీవు భూరికృప
నీ యధ్యాత్మము గానఁజేసితి నాకి
మ్మెయి విన్కిఁ గొంత భ్రమ వాసెన్.
భీష్మ. 1.206.

వి. అ. న.
రహస్య విషయము.

సీ. కురువర యిది దేవగుహ్యంబు
మునివరుఁడైన వేదవ్యాసుఁ డతుల
కరుణఁ జెప్పినయది. స్వర్గ. 65.

2. ఉపస్థేంద్రియము (రహస్యావయవము).

సీ. నరనాథ యుత్క్రమణ ప్రదేశం
బులు పాద జంఘా జాను పాయు
గుహ్యములు. శాంతి. 6.124.

3. గుదము, ముడ్డి.

కం. .... కడుగ వలయు గుహ్య
మల్పక మృదాదికలసన్. అను. 3.280.

**గుళిక** సం. వి. ఆ. స్త్రీ.
1. గుండ్రని పదార్థము, ఉండ, మాత్ర, గోలీ.
సీ. నలువ చెందొవల తేకులకు నన్నువు వెట్టఁగోరి కావించిన గుళిక యనఁగ. ద్రోణ. 5.275.
2. (కను) గ్రుడ్డు.
సీ. .. లోచన గుళికల నొలిచి మ్రింగుచును. స్త్రీ. 2.9.

## గూ

**గూఁడు** దే. వి. ఔ.
కులాయము, పక్షిగృహము.
సీ. చలనంబు లేక జాజలి తపోనిష్ఠ నాసీనుఁడై యుండఁ బిచ్చికలు గూడు,గావించె తన్మస్తకంబున. శాంతి. 5.224.
సీ. ... పిల్లలై వర్తించి ...యిగ్గూఁట వసియింప. శాంతి. 5.224; 226.

**గూఢచారుఁడు** సం. వి. అ. పుం.
చారుఁడు, వేగులవాఁడు- ప్రణిధి.
మహాస్రగ్ధర .... దనుజతతి యాటోపమున్ గూఢచారుం,దను దృష్టిం జూచి రానిట్లను. శాంతి. 2.434.

**గూఢజుఁడు** సం. వి. అ. పుం.
గూఢోత్పన్నుఁడు. ఎవనికిఁ బుట్టిన దియుఁ దెలియకుండ ఒకనికి పరభార్యయందుఁ బుట్టినవాఁడు. ఇతఁడు ద్వాదశ పుత్రులలో నొకఁడు.
(చూ. పుత్రుఁడు.)
"గృహే ప్రచ్ఛన్న ఉత్పన్నో గూఢజస్తు సుతః స్మృతః". యజు.
తే ఎవ్వనికిఁ బుట్టెనేనియు నెఱుఁగకుండ నొక్కనికిఁ బరభార్య యందుదయమైన,సూనుఁ డా భార్యగలవాని సుతుఁడు వాని, పేరు గూఢజుఁడనఁబడుఁ గౌరవేంద్ర. అను. 2.248.

**గూఢమందిరము** సం. వి. అ. న.
రహస్య గృహము, లోపలిభవనము.
తే. జనక ముఖ బంధు చిత్తవంచనము నడపి,గూఢమందిరాంతరమునఁ గొడుకుఁ గంటి. ఆశ్ర. 2.103.

**గూఢము** సం. విణ. (అ. ఆ. అ.)
1. రహస్యమైనది, పైకిఁ దెలియనిది.
కం. తన యగపాటొరు లెఱుఁగుదు,రని, సూతుఁడు సమయ భంగమగుటకు భీ,ముంఁడును గొంకుచుఁ జప్పుడు సే,యని గూఢ మర్దన ప్రహారములఁ దగన్. విరా. 2.345.
చం. అనలము గూఢ యత్నమున నయ్యెదకుం గొనివచ్చి దానిఁ జయ్యన వెలుగొందఁ జేయుటయు. విరా. 2.355.
2. దాఁగియున్నది, మఱుగుపడియున్నది.
కం. ... చతురోక్త రీతి య,తని గూఢ క్రోధవహ్ని దరికొల్పంగన్. విరా. 2.270.
వ. ... గూఢంబులగు విష్ణునామంబుల నిర్వచనంబులు. శాంతి. 6.418.
(గూఢములు = అంతరార్థము గలవి).

**గూఢవృత్తి** సం. వి. ఇ. స్త్రీ.
రహస్యమైన నడవడి. అజ్ఞాతవాసము.
ఉ. ... నీవు నల్కమెయిఁ జేసిన యా పని గూఢవృత్తికిన్. దవ్వగు

నేని యియ్యభిమతం బొదగూడియు
నిష్ఫలంబగున్. విరా. 2.286.

**గూఢోత్పన్నుఁడు** సం. వి. అ. పుం.
గూఢజుఁడు.
వ. .... కర్ణుండు గూఢోత్పన్నుండు.
ఆది. 3.54.

**గూనివాఁడు** దే. వి. (√ గూను)
గూను గలవాఁడు.
గీ. గూనివాఁడును బిచ్చుకకుంటు
గుజ్జు. అను. 5.104.

**గూను** దే. వి. ఔ.
వీఁపుమీఁద వంపుగానున్న భాగము.
(చూ. గూనివాఁడు).

**గూబ** వై. వి. (సం. ఘూకః).
గ్రుడ్లగూబ.
తే. గ్రువ్వ గ్రద్ద దివ్వారుపు బ్రువ్వ
గూబ,యిల్లు సొచ్చిన శాంతి సేయింప
వలయు. అను. 4.119.
తే. ... చంద్రకుండను గూబపులుఁ
గు,హాలికుఁడను ముంగియు నంత
నంతఁ దోఁచె. శాంతి. 3 203.
కం. ముంగికి గూబకు నగపడి,యం
గంబులు వడకుచున్నయవి నాకు...
శాంతి. 3.206.

## గృ

**గృత్సమదుఁడు** సం. వి. అ. పుం.
వీతహవ్యుని కొడుకు. అను. 1.132.

**గృధ్రకూటము** సం. వి. అ. పుం.
ఒక పర్వతము. ఇచ్చట పరశురాముని
బారినుండి తప్పించుకొని బృహద్రథ
కులజాతుఁడైన భూరి యను పేరుగల
వాఁడు గోలాంగూలములు రక్షించుట
వలన దాఁగియుండెను. శాంతి. 2.92.

**గృధ్రకేతనము** సం. వి. అ. న.
ఘటోత్కచుని టెక్కెము.
వ. . . అసురవరుం డరుణంబగు
తన యరదంపుటెక్క గృధ్ర కేతనంబు
గ్రాల. ద్రోణ. 5.207.

**గృధ్రము** సం. వి. అ. పుం.
గద్ద.
సీ. ... ఘోర గృధ్రము సుకుమార
నాగాంగనఁ,బటుగతి నొడియంగఁ
బాఱు కరణి విరా. 2.128.

**గృహదాహకుఁడు** సం.విశ.(అ.ఆ.అ.)
ఇల్లు తగులఁబెట్టు వాఁడు.
కం. గరదుని గృహదాహకు...జంపి
పుణ్యుఁడగు నృపుఁడనఘా. శాంతి.
1 95.

**గృహదాహము** సం. వి. అ. పుం.
ఇల్లు తగులఁబెట్టుట.
సీ. అర్జునుఁ జంపుదు మతనికోడిటి
మేని, గోవధంబును...గృహదాహంబు
జనుల నెట్టి. ఆ. గతులఁ బుచ్చు నట్టి
గతులు వాటిలు. ద్రోణ 1.221.

**గృహదాహి** సం. వి. (న్) పుం.
ఇల్లు తగులఁబెట్టు వాఁడు.
సీ. ... గృహ,దాహి కుష్ఠము గల
తనువు నాతఁడు. అను. 3.175.

**గృహదేవత** సం. వి ఆ. స్త్రీ.
ఇలువేలుపు.
వ. ... అభ్యంతర నివాసంబు సొచ్చి
గృహదేవతలం బూజించి. శాంతి.
1.360.

**గృహ దైవతము** సం. వి. అ. న.

ఇలువేలువు.
(పుంలింగముగ మమ్మట ప్రయోగము కావ్యప్రకాశయందుఁ గలదు.)
కం. ఉపహార సమర్చకుఁడగు, సుపు రుషు గృహదైవతములు శుభములఁ గూర్చున్. అను. 4.28.

**గృహ ధర్మము** సం. వి. అ. పుం.
గృహస్థుని విధి: గార్హస్థ్యము.
కం. జ్ఞాతివధ మట్లు సేసియు,నీతనిఁ గొల్చుటకుఁగాఁగ నీ గృహధర్మో, పేతత్వముఁ బొరసితి ... శాంతి. 1.377.

**గృహనీతి** సం. వి. ఇ. స్త్రీ.
గృహస్థ ధర్మము.
సీ. .. గృహనీతి విద్యకు గృహము ... భార్యయచూవె. ఆది. 4.84.

**గృహపతి** సం వి. ఇ. పుం.
గృహస్థుఁడు.
కం. అతిథిజనులు దమ తమ వాం,ఛితము లనుభవించునట్లు సేయం, గనినం గృతకృత్యతఁ బొందరె గృహపతియును గృహిణియును ధర్మ భారము వలనన్. అను. 1.67.

**గృహపాలకుఁడు** సం.విణ.(అ.ఆ.అ.)
ఇంటి కావలివాఁడు.
వ. ... భరద్వాజుండు ..గృహపాలకుండైన శూద్రువలన నంత వృత్తాంతం బెఱింగి నిహతుండైన పుత్త్రుం జూచి దుఃఖితుండై. అర. 3.272.

**గృహప్రవేశము** సం. వి. అ పుం.
నూతన గృహమునఁ బ్రవేశించుట.
వ. ...(పాండుసుతులు)...పుణ్యాహవవ పుఃస్సరంబుగా గృహప్రవేశంబు సేసిరి. ఆది. 6.149.

**గృహభారము** సం. వి. అ. పుం.
గృహస్థ ధర్మము; ఇంటిపనుల చక్క దిద్దుట.
చం. ... అ,ప్పుడఁతుక యెట్టులోర్చు గృహభారము నెమ్మది నిర్వహింపఁ గన్. శాంతి. 1.202.

**గృహిణి** సం. వి. ఈ. స్త్రీ.
ఇల్లాలు, భార్య.
వ... పతికి ననువ్రత యగుట గృహిణికి ధర్మంబు... అను. 5.289.

**గృహీతము** సం. విణ. (అ. ఆ. అ).
1. గ్రహింపఁబడినది, స్వీకరింపఁబడినది,
వ. ... పౌష్య మహారాజుం గాంచి దీవించి గృహీత సత్కారుండై. ఆది. 1.93.
2. తీసికొనఁబడినది.
వ. ... అతండు సారథి సముపనీతంబైన రథంబు సాదరంబుగానెక్కి గృహీత శరాసనుండై విక్రమించె. అర. 6.220.
3. ఆక్రమింపఁబడినది.
వ. ... ఇప్పంచతీర్థంబు లిప్పుడు నూతేండ్లం గోలె నుగ్రగ్రాహ గృహీతంబులయి దుర్జన గృహీతంబులయిన రాజుల విభవంబులుం బోలె సాధుజన వర్జితంబులయి యుండు. ఆది. 8.149
4. పట్టుకొనఁబడినది.
వ. .. ఎవ్వరిడేని మీచేత గృహీతుండయి మీయున్న జలాశయంబుల మిమ్ము వెలువరించు నాతఁడ మీకు

శాపమోక్ష కారణుండగుననిన ...
ఆది. 8.160., అర. 4.115.
5. వెఱగొని పోఁబడినది.
ఉ. ఆ విభు కాంత గాదె జనకాత్మజ రావణుచే గృహీతయై పోవదె. అర. 6 266.

# గె

**గెడ** దే వి.
1. కడ, సమీపము, పార్శ్వము.
కం. విను ప్రద్యుమ్నాది భవ,త్తన యుల గెడనైన నేకతంబున నేకా, సనమున నుండుట దూష్యం,బని యెఱుఁగుము సతులచరిత లతిదుష్క రముల్. అర. 5.320.
కం. కల నీలకంఠ కోలా,హల లీలలు సెందె రాజహంస కులములం చిలకించె సప్తపర్ణా,వలి విగళిత కుసుమ కుటజ వాటికల గెడన్. అర. 4.145.
2. జత.
సీ. వక్షస్థలంబున వనమాల గ్రాలంగ వెలిమావు గెడల వాగెలు ధరించి, నొగలపై హరి యొప్ప. ఉద్యో. 4.125.
ఉ. ఏమును బాండునందనులు నేక కులంబునఁ బుట్టి యొక్కచో,నేమొకఁ డైనఁ జేసి గెడనెప్డు చరించిన యట్టి వారము. ఉద్యో. 2.239.

**గెడగూడు** దే. అ. క్రి. (గెడ + కూడు)
జతగూడు, జతయగు.
కం. ... పాపపుం ఓడవగు నిది గాదె యితనిఁ బొడపడఁగించెన్, గెడ గూడ దీని సీతని,యొడలిపయిం బెట్టి కాల్చుటుచితఁ బరయన్. విరా. 3.12.

**గెడనిగుడు** దే.అ.క్రి. (గెడ + నిగుడు)
ప్రక్కలకు ప్రసరించు.
వ.... ఎడనెడ నష్టపడు కురువీరులం జిఱునగవు గెడనిగుడ మెఱుంగు వాలమ్ములఁ దొలంగ జడియుచు. విరా. 5.187.

**గెలి** దే. వి.
అపహాసము, ఎగతాళి.
కం. ఈ గెలి వెలార్చెద బా,హా గర్వము మెఱయ మిమ్ము నందఱను మహీ,భాగమునఁ గూల్చి. శల్య. 2.100. (చూ. శల్యా. 2.98.)
శ్లో॥ అస్యావహాసస్య ఫలం ప్రతి భోక్ష్యథ పాండవాః, గమిష్యథ హతా స్సద్యః సపాంచాలా యమక్షయమ్. సం. భా. శల్య 33.47.

**గెలిపించు** దే. స. క్రి. (√ గెలుచు)
గెలువఁజేయు, జయింపఁజేయు.
ఉ. ... ఇతఁడకాఁడె వెసన్ గెలిపెంచె నన్నునిన్. విరా. 3.228.
వ. ... ఇతండు గొమకెలందు లాఁతి యని తలంపక మధ్యస్థుండై సుధన్వు గెలిపించి. ఉద్యో. 2.68.

**గెలుచు** | **గెల్చు** | దే. స. క్రి.
జయించు.
వ.. ధర్మసూనుండు ... ఒక్కొక్క మాటు మధుర ప్రసంగంబుగా నాడెన నెత్తంబున గెలిచిన విత్తంబులు దమ్ములకొసంగుచుండు. విరా. 2.2

కౌరవులనందఱ గెల్చె మరిల్చె గోవులన్. విరా. 5.244

తే. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప నీవుదక్క నిందొక్కరు నీవ యరసి, చెప్పుమా కలఁడేని రక్షింపుమమ్ముఁ, బూని పట్టంబు దాల్పుము పొడిచి గెలుము. ఉద్యో. 4.146.

సీ.... మునులును సురలును ముదము బొంది, గెలు గెలుమంచు నగ్గింప నయ్యుగ్రుఁడు దెగవాపి యేసిన. కర్ణ 1.293.

సీ. ...కాటుకకొండ పొలుపు గెలుచు నాతని మేను (ఇట ఔపమ్య వాచకము). ద్రోణ. 3.259; కర్ణ. 3.152

2. పోఁగొట్టు, నశింపఁజేయు.

తే. విందు నారాయణ పరాయణుండు పాతకముల గెలిచి వెలుంగుటె కాదు తన్ను, నాశ్రయించిన వారికి నతులమైన, వెలుఁగు నొసఁగంగఁ జాలుట వేధచేత. అను. 4.374.

అ. క్రి.

వెడలు, బహిర్గతమగు, నిర్గమించు.

వ. ... ఇరుమెయిన్ గెలిచిన కుంతశురికాదులును. భీష్మ. 1.267.

**గెలుపు** | **గెల్పు** దే. వి. (√ గెలుచు)

జయము.

కం. చావును నోవును మన యోధావలికన్ గెలుపు నుబ్బు నావలికిని నీ, చే వినియెద. భీష్మ. 2.199.

ఉ.... గెల్పు నుతింపఁగ రాజపుత్రుఁడ, య్యేకుక్కుడు మాటకోరువక యిట్లను నర్థజనంబుతోఁ దగన్. విరా. 5.264.

**గెలుపుకొను** దే. స. క్రి. (గెలుపు+కొను) గెలుచు;

జయించు.

కం. క్రీడికి మును మనమందఱు, నోడుటెఱుఁగు దన్నలును ఘటోత్కచుఁడుఁ దగం, దొడుపడ బంధు నృపతులుఁ, గూడి నడవ మనకు గెలుపు గొన నెట్టులగున్. ద్రోణ. 5.102.

**గెల్పుకోలు** దే.వి. (√ గెలుపుకొను)

జయము పొందుట.

ఉ. ... మారుతికిం జయంబొసఁగె మాలవిధాతృఁడు వానిగెల్పుకో, లేరికి సమ్మతంబగునె యిట్టిది దీనను బెంపు గల్గునే. సౌ ప్తి. 1.219.

**గెళవు** దే. వి.

ఖడ్గము.

కం. నేరిమిమై గెళవున శిని, వీరుం డిరువటియగాఁగ విందుని ద్రెసెన్. కర్ణ. 1.94. (చూ. కర్ణ. 1.92).

# గే

**గేదగి** వై.వి. (సం. కేతకి. కం. గేదిగి) పచ్చపువ్వుల మొగలి.

మాలిని :- .... పూచిన మంచి యశోకములన్ సురపొన్నలఁ బొన్నల గేదగులన్. ఆది. 4.20.

**గేలి** దే.వి. ('కేళి' శబ్ద భవమని కొందఱు) అపహాసము, పరిహాసము, ఎగతాళి.

కం. ఈ గేలి వెలార్చెద బా, హాగర్వము మెఱయ మిమ్ము నందఱును మహీభాగిమునఁ గూల్చి .. శల్య. 2.100. (సూ. ఆ. ని. పాఠము).

ఆనంద సం. ము పాఠము. ఈగెలి

వేలార్చెద. సం. ము. 'గేలి' పాఠాం
తరముగాఁ గూడ లేదు.

**గేలిగొను** స. క్రి. (గేలి + కొను).
అపహాస్యము చేయు, పరిహసించు.
సీ. ... ఇంద్రుఁడు సనుదెంచి యేల
యిచట, దునియెదవనిన నమ్మను
జాధిపతి తన,కోర్కి నెప్పిన గేలి
గొనుచుఁ జనియె. శల్య. 2.215;కర్ణ.
2.67.
శ్లో॥ అపహాస్య తతః శక్రో జగామ
త్రిదివం పునః. సం. భార. శల్య.
54.7.

**గేలిచేయు** స. క్రి. (గేలి + చేయు).
గేలిగొను.
ఉ. సీరి యనారతంబుఁ దన శిష్యుల
లోపల నెల్ల నిన్ను దు,ర్వార పరాక్ర
మాఢ్యుఁడని వర్ణన సేయుట గేలిచేసి
యా,మారుతికిం జయంబొసఁగె మాల
విధాత్రుఁడు. సౌప్తి. 1.219.

**గేహము** సం. వి. అ. న.
గృహము, ఇల్లు.
చం. .... ముదంబునఁ గీచకముఖ్యుఁ
డాత్మగేహమునకుఁ బోయె. విరా.
2.269.

## గై

**గైరికము** సం. వి. అ. పుం న.
కొండయందుఁ బుట్టినది, పర్వతధాతు
విశేషము, జేగుఱు.
ఇది 1) పాషాణగైరికము 2) స్వర్ణ
గైరికము అని రెండు విధములు.
వ. ... వివిధాయుధ వ్యాపార ఘోర
విచేష్టిత విగళిత రక్త సిక్తంబులగు
నంగంబుల యచలత్వంబున గైరిక
గిరిద్వయంబు చందంబున నొప్పిరి.
ద్రోణ. 5 207.

**గైరికాచలము** సం. వి. అ. పుం.
గైరిక పర్వతము.
మ. పెలుచన్ గోత్రల నొత్తి యగ్గ
జముఁ దాబేలున్ వసంజేది మూ,ర్చల
నొందన్ వెసనెత్తి మేఘయుగళ
రక్తోల్లసద్గైరికా,చలం వైహాయసకేళి
యోయన నభస్సంచారియై. అను.
1.235.

## గొ

**గొంటు** దే. ప్ర.
కలది, కలవాఁడు - అను నర్థమును
దెలుపును.
(చూ. తెవులుగొంటు).

**గొంతి** వై.వి. (సం. కుంతీ; కం. కొంతి)
పాండురాజు పెద్దభార్య, ధర్మజ
భీమార్జునుల తల్లి.
చం...గొంతి ముద్దుసే,యు [illegible].
విరా. 1.98. (చూ. కుంతి).

**గొంది** దే. వి.
కొండయొక్క చిన్న మఱుగుచోటు,
మూల.
క. పులి నమలెడు మాంసము వెర,
వలవదఁ దా నపహరించి యా
నక్కకు ని,మ్ముల నిల్వం గావించిన
నిలయంబున గొందిఁ బెట్టి నేర్పా
రంగన్. శాంతి. 3.62.

**గొజుగు** దే. వి.
గొడుగు, ఛత్రము.
సీ...గొజుగుల నీడ పైనడరఁ జెన్నగు

మోము పొరిఁ బర్వు పెంధూళి గ్రుంగె
నేడు. ద్రోణ. 2 239.
శ్లో॥ ఛత్రచ్ఛాయా సముచితం తస్య సద్వదనం శుభమ్. నూనమద్య రజో ధ్వస్తం రణేరేణుః కరిష్యతి. సం. భార. ద్రోణ. 72.42.43.
'గొడుగు' అనియే సం. ము. తి. ప్ర. కో.

**గొడిగరాయి** దే. వి.
గులకరాయి.
అక్కడ ... ఇత్తరుణి,చరణతలంబులు గొడిగరాలపైఁ జనుచునికిఁ జేసి పరుసంబులై కడు నెఱ్ఱనైనవి. అర. 3.299.

**గొడుగు** దే. వి.
ఛత్రము, ఆతపత్రము.
చం. అనినఁ బ్రశాంతుఁడై తపసు నా భృగుముఖ్యుఁడు ప్రీతి గారవించినఁ బ్రమదంబునన్ గొడుగుఁ జెప్పులు మానవవృత్తిఁ దెచ్చి యమ్మునికరఁ బెట్టి. అను. 3.263.
వ. ... కొండొక దవ్వు వెన్నడిందఱిమి బిరుదులతోడి గొడుగులు నడియాలంబులతోడి సిడంబులును వైపించుకొని. విరా. 5.221.

**గొడ్డలి** వై. వి. ఔ. (సం. కుఠారః).
చెట్లు మున్నగువానిని నఱకెడి సాధనము.
కం. బెడిదముగఁ గత్తి గొడ్డటఁ, బొడువఁ దెగిన మ్రానఁ జిగురు వొడమ. ఉద్యో. 2 61.
తే.... కత్తి గొడ్డలి యడుగ నేఁ గట్టియలకు. విరా. 1,78.

**గొడ్డు** దే. వి.
గొండ్లి, సంతతిలేని పశువు.
వ...ఆఁబోతు పంచితంబు మార్కొని నను బైగాలి వీచినను గొడ్డునకైనఁ జూలు నిలుచు. విరా. 1.289., అను. 2.402.

**గొడ్డుపోయిన వాఁడు** దే. వి.
పౌరుషము లేనివాఁడు.
వ. మఱియు దుశ్శాసనుఁడు వీరలందఱును గొడ్డుపోయిన వారలు పౌరుషంబు గల మానిసి యిందెవ్వండనియె. ఉద్యో. 1.352.

**గొడ్డుపోవు** దే. అ. క్రి.
1. పౌరుష హీనమగు.
వ. ... అతని చెప్పినట్లు పెద్దగాలం జేని పీరలు గొడ్డుపోయిరిగాక. ఉద్యో. 1.352.
2. నపుంసకుఁడుగా నగు, షండుఁడుగా నగు.
చం. మును మును గొడ్డువోయిరని ముష్కరతం జెడనాడినట్టి దుర్జనుల ననిం గడంగి ధృతరాష్ట్ర తనూజుల బంధువర్గ మిత్రనికర సైన్యకోటి సహితంబుగ గిటడఁగింపఁగంటి మింక నమరలోకమైన నరకంబయినన్ సరి మాకు నారయన్. శల్య. 2.285.
శ్లో॥ యేనః పురా షండతిలానవోచన్ క్రూరా రాజ్ఞో ధృతరాష్ట్రస్య పుత్రాః తేజో హతా సగణా స్సానుబంధాః కామం స్వర్గం నరకం వా పితామహః సం. భార. శల్య. 60.12.

**గొద1** వై. వి. (సం. క్షుధా).

చూ. గాదగొను¹

**గాద²** దే. వి.

అతిశయము, త్వర (చూ. గాదగొను²)

**గాదగొను¹** | అ. క్రి. (√ గాద).
**గాదకొను** |

ఆఁకలిగొను.

సీ. కోల్పులి వీఁకమై గాదగొని లేళ్ళకు నుఱుకు తెఱంగునఁ దఱియఁజొచ్చి. ఉద్యో. 2.139.

**గాదగొను²** దే. అ. క్రి.

విజృంభించు, అతిశయించు, చెలరేఁగు

కం. కదిసిన బలములు విచ్చినఁ, గదుపులఁ జెదరంగనీక గాండీవి వెసం,బొదివి యట కడపె నవియును గాదగొని తమ పొలము సొచ్చెగోపాలురతోన్. విరా. 4.272.

చం. గాదగొని ధార్తరాష్ట్రు లతిఘోర విధంబునఁ జుట్టుముట్టినన్. భీష్మ. 2.467.

వ. .... అబ్బలుమగండు గదాహస్తుండయి గాదకొన వాఁడును గదగొని. ద్రోణ. 5.217.

కం. కదిసిన లక్ష్మణువిం బులి,కొచ మను సింగంపుఁగొదమ గాదగొని లీలం,బొదువుగతి. ద్రోణ. 2.89. సం. ము. పా).

(గాదగొను-అని ఆనందపాఠము)

**2.** త్వరపడు.

వ. ... రేయింటి యాఁకటి పెల్లున గాదగొని కమిచి చంచువులం దిగిచి త్రుంచి యానుచు. విరా. 2.240.

**గొనకొను** దే. అ. క్రి,

1. సమ్మతించు.

చం. జననము దెల్పి యేఁ దొలఁక సత్యము సుమ్మర కుంతిభాషణం,బి తనుజత్వ జాత కృప సంబుజ మిత్రుఁడు వల్కె నేమిటన్,గొనకొన నేరదయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టి క,ర్ణునకయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా. శాంతి. 1.39.

కం. దారాపేక్షం గష్ట,ప్రారంభముఁ బూని యిహమునందుఁ బరమునన్, వారని సంక్లేశంబుల, గూరు నదఁడు దానిఁ జేయఁ గొనకొండ్రె బుధుల్. శాంతి. 6 242.

ఉత్సాహ వృత్తము:- వినుము నారదుండు దీని వినఁగఁ జెప్పె ధర్మనం,దనున కతని మనము కరుణ దవిలి యున్కి హింసకున్,గొనకొనంగఁ జొరమి నతఁడు గురుకులంబు తోడి పొం,దునక పడదె జగము మెచ్చఁ దొరఁగి పెక్కు భంగులన్. శ్రీ.: 85, ఉద్యో. 2.246.

2. ఉద్యమించు, పూను.

కం. అనుటయు నతండు వినియును, వినని చెవులు సేసి మగుడ విక్రమము నకున్,గొనకొని యేమియుఁ బలుకక, చనియె శినిప్రవరు పజ్జ సమరంబునకున్. ద్రోణ. 4.95.

చం. .. సధర్మ వృత్తికిన్,గొనకొన దేని విన్కి మునికుంజర యేల. శాంతి. 6.243; శాంతి 2.420.

3. ఉత్సహించు.

కం, తన తన శంఖంబును ద,క్కును గల దొరలెల్ల ననికి గొనకొని పూరిం

చిన వివిధ తూర్యనాదంబును జెలఁగె
నభంబు దిశలుఁ బూర్ణంబులుగాన్.
భీష్మ. 1.175.
చం. ... పరిచారము నీవును నీదు
పత్నియున్,గొనకొని చేయఁగా
వలయు. అను. 2.295.

**గొఱుగు** దే. స. క్రి.
క్షౌరము సేయు.
ఆ. వాడియైన కత్తివాతి యమ్మునఁ
గొని,పగతు శిరము చెక్కుచెగయ.
గొఱిగి,నరులకెల్లఁ జూడ నవ్వగు
నట్లుగాఁ, గలయ నైదు కూఁకటుల
నొనర్చె. అర. 6 250.

**గొల్ల** దే. వి.
గొల్లవాఁడు, ఆలకాఁపరి.
తే. తొఱఁగు వోకుండ మెకములు
గలవకుండఁ,బాఁడి తఱుఁగకయుండ
నాపాటి గొల్ల,లిచ్చమెచ్చ నీచ్ఛక్తిక
నెక్కఁ గదుపుఁనరయనేర్తు నన్నేలు
ధరణినాథ. విరా. 1 279.

**గొల్లతనము** దే. వి.
గోపభావము.
ఉ. ఎక్కడి మాట గొల్లతనమించుక
యేమియు లేదు నీదెసన్ విరా.
1.281

## గో

**గోఁకు** దే. స. క్రి.
గీఁకు, గీఱు.
గీ. .. శిరము గోఁకఁగఁ దగదిరు
సేత. అను. 4.102. (సూ. ఆ ని.
పాఠము.)

**గోకర్ణము** సం. వి. అ. పుం.
దక్షిణ దేశమందలి ఒక శివక్షేత్రము.
అర్జునుఁడు అశ్వమేధ హయము
ననుగమించుచు ఈ ప్రాంతమునఁ
బ్రవర్తించెను. అశ్వ. 4.113.
అర్జునుఁడు తీర్థయాత్ర చేయునపుడీ
తీర్థస్థలమును సేవించెను. ఆది.
8.163.
ఇందు స్నానము జేసినవారికి జాతి
స్మరణము గల్గును. అర. 2 275.
ఇది పరమేశ్వరునకు నివాసస్థానము.
ఇచ్చట శ్రీరాముని వలనఁ బరాభ
వము పొంది ప్రవ్రజనము పొందిన
మారీచుఁడు తపస్సుచేసెను. అర.
6.317.

**గోకింకరుఁడు** సం. వి. అ. పుం.
గోవుల పరిచారకుఁడు.
కం. .. కవలు హయశిక్షక గోఁకిం
కరులు. విరా. 4.134.

**గోకులము** సం. వి. అ. న.
ఆవుల మంద; ఆవుల సమూహము.
గీ. ... గోవులు సుట్టుఁ దేకువ సెడి
తిరిగి నన్,సంకటపెట్టెనఁ బంకజాక్షి,
కోపించి చూడ సంతాపాకులత్వంబుఁ
బొందె గోకులము. అను 4.433;
అను. 3.59.

**గోగ్రహణము** సం. వి. అ. న.
ఆలమందలను పట్టుకొనుట.
కం. బహుళాష్టమి నీతఁడు సన్నాహ
నముతోఁ బసులఁ బట్టు నవమిని మన
గోగ్రహణమని నిశ్చయించిన,నహి
కేతను పలుకులకు మహాహ్లాదమునన్.
విరా. 3.128.

**గోఘృతము** సం. వి. అ. న.

ఉవునెయ్యి.
తే. గోఘృతంబు ప్రాశించియు గోశ
రీప,సుపవిత స్నానమయ్యు భూ
దివిజుల పిదప,భక్తి నిత్యంబు గోమయ
పటు మాడలంచియు గల్మషముల
ఎత్తిండు నఘ. అను 3.97.

**గోచరత** సం. వి. అ. స్త్రీ.
వశముగుట, అధీనత్వము.
మ. (కృతవర్ముడు సొట్టు
దొరుట) విరథుండై యవిరాము జాల
మున నప్పౌరుండు శైనేయు బై,చెర
యంజారక నడుడు ఖడ్గముగ బ్రుంచెం
దెక్కు చుండఁబుట్టై, దొరుఁగం
జూచి విహ్వలియై నిజరథస్థుఁ జేసి
తద్బాణ గోచరతా దుర్దశా వ్యతి
క్రమముఁ గృపాచార్యుండు దప్పించి
నన్. కల్కి 1.325, అను 5 225.
తే. ముక్కు బ్రాలుటు కన్నముడి
మ్రొగ్గడముఁడి సూచనములు కడో
మృతి గోచరతను శాంతి 6.128

**గోచరత్వము** సం వి అ న గోచరత
1. పొందు, వశముగుట, లొంగుట.
వ .. నన్నుదరిసుడు దగ్నికార్య
పరుండై దాని పుచ్చుకొని మఖ వ
డొడంగిన మృతాచి యను నప్సరో
వనిత లోచన గోచరమగుటయు
దానును గామగోచరత్వంబు నొందెను
శాంతి. 6 250
2. నిగ్రహము, వశము చేసికొనుట.
వ. .. పాంచ భౌతికమగు బుద్ధియు
మనంబు నింద్రియంబులును గోచ
రత్వ సంప్రాప్తంబులు గావించి
కొంచెపు నగవున నెమ్మొగంబొప్ప

నన్నుదమిచేని నాలోకించి యిట్లనియె.
శాంతి 2.11

**గోచరము** సం. విశే (అ అ అ.)
1. కనఁబడునది.
వ. .. నన్నువరిసుడు దగ్నికార్య
పరుండై యతడు పుచ్చుకొని మఖంబు
డొడంగిన మృతాచి యను నప్సరో
వనిత లోచన గోచరంబగుటయు
శాంతి 6 250
తే. మహిత లావణ్యములు నసమాన
యమునగ,జనిన హెలోమి యా నహుష
నకు నయన,మార్గ గోచరి యగు
చియు చిన్ను. 1.149
2. వశమైనది, అధీనమైనది
వ. ... ఒక్క మునీశ్వరుని హోమ
ధేనువునకుం ... వాటి దాన
గోచరంబై మృతిం బొందిన శాంతి
1.20
వ. ... ఇదుగా గోచరంబగు చిత్తం
బుతో నక్షత్రోదయ పర్యంతము ...
శాంతి 6.61..
వ. ఇష్టిఫలంబున దేవతలకును
గోచరంబైన రచనాంకిత ముండియు
గనుంగొని సౌప్తి 1.184.
3. తెలిసినది, ఎరుగఁబడినది.
తే. ఎల్లెడల్లను మాకు హితంబు
సెప్పి,నన్ను నరుడిని కృష్ణునకు
నకుఁ బొందఁగఁ ద్రోవదిని లోకమున
నీవు గోచరంబుగాని ధర్మ విరోధంబు
గలదె గృష్ణ. ద్రోణ 3 79
కం నా చిత్తము తాప్పుటకు,గోచ
రమే. విరా. 1.327.
4 సాధ్యమైనది. విద్యమైనది

కం. ఆ చండ మెందు గలదది, గోచ
రమే యిప్పుడకును గానుటకుఁ దగు
మై, సూచి యడుగుండు జభదం, బై
వెల్లడునట్లుగా బ్రియంబున నిత్తున్.
కర్ణ. 1.260.

కం. దారిద్ర్యముచేఁ గుందుచు, నేరిని
నడుగంగఁ బోవకెంతయుఁ గృశతం,
గూరిన విప్రునకుర్వం, నారని దయ
నీగిఫలము వాగ్గోచరమే. అను. 2.353.

కం. ఆ చర్మణ్వతి యనునది, గోచ
రమే వర్ణనమునకు. అను. 5.62.

వి. అ. పుం.

1. విషయము.

వ. జలులుభయ ప్రకారంబులు వాని
యందు ధర్మాధర్మౌషధి వన రక్షో
జనాది విషయంబైన శ్రౌతబలి యేను
మున్న నిర్దేశించినయది యిప్పుడు
సెప్పెనయది పశు పక్షి చండాల
ప్రభృతి గోచరంబగు స్మార్తబలి.
అను. 3.340.

2. ఇంద్రియార్థము. ఇంద్రియములచే
గ్రహింపఁబడు విషయము (రూప
రసాదు).

కం. విను నారాయణ పరములు, జన
నాయక వేదములును జన్నంబులుఁ
దక్కిన పుణ్య సమారంభము, లును
రసముఖ గోచరంబులును భూతము
లున్. శాంతి. 6.492.

3. స్థానము,

వా. ... డాకినీ, రక్షో భూత పిశాచ
గోచరము దుర్గస్థంబునై చూడఁ జి, త్త
క్షోభం బొనరించునట్లగుటఁ జెంతం
జేరరాదీ శమీవృక్షం బెవ్వరికి. విరా.
1.164.

**గోచర్మము** సం. వి. న్. న.

భూపరిమాణ భేదము.

శ్లో॥ దశహస్తేన వంశేన దశవంశాన్
సమంతతః, పంచగాభ్యధికాన్ దద్యా
దేతద్గోచర్మ చోచ్యతే. బృహస్పతి.

కం. వినుమర్థుఁడైన విప్రున కసభూ
గోచర్మమాత్ర యగు మేదిని నిచ్చినఁ
బోనియట్టి పాపము, నిను పొడువుసఁ
జెడని తపము నెందును గలవే. అను.
2.355.

**గోడ** వై. వి. (సం. కుడ్యమ్. క. గోడె).

భిత్తి.

సీ. ... అంగంబు నునుఁగాంతి యడ
రస గోడలు, వేదులు మణిమయ
విధమునొందఁ. విరా. 1.308.

**గోడి** విణ. ఒడ్డగెడవు. ఒక ప్రక్క
క్రిందికొఱఁగి రెండవప్రక్క పైకి
లేచినది. (చూ. గోడివడు.)

**గోడిగ** వై. వి. (సం. ఘోటికా).

సీ. గోడిగ జాతితోఁ గానము పెం
టుల నేర్చి మావుల హత్తించు మార్గ
వంబు. విరా. 1.95.

**గోడివడు** దే. అ. క్రి.

ఒడ్డగెడవగు. ఏటవాలగు.

గీ. ... గోగణము ముంగలిగ నేల
గోడివడఁగ, నడచు కౌరవరాజ
సైన్యంబు గనియె. విరా. 4.50.

**గోడు** దే. వి.

దుఃఖము, పరితాపము.

కం. పరమ మునీంద్ర సమానృత,
కురువీరుల మా మనముల గోడుగ

సవ,ల్కారుణ వెలయ లోకంబు,చ్చెరు
వందఁగఁ జూపవే పవిత్ర పుష్పహాసా.
ఆశ్వ. 2.92.

**గోత** దే. వి.
ఉడుపడి. స్త్రీ
కం. జ్ఞాతులయెడ గోత్రులయెడ,
గోతులయెడ ధర్మమెడలి క్రూరుఁ
డగుటకా,ర్యాతుర విప్రోపేక్షా,నీతి
విసము లపహరించు నిపుణత యపర
యను. ఆను. 3.234

**గోత్రభిత్తు** సం. వి. త. పుం.
పర్వతములను భేదించువాఁడు.
ఇంద్రుఁడు.
శా. ... గోత్రభిత్సూనుండుం బటు
సాయకోత్కరముసం జూపెన్, ఘన-
టోపము. విరా. 5.91.

**గోత్రభిదుఁడు** సం. వి. డ. పుం.
గోత్రభిత్తు
చం. గర్వించి పలికితగు నీ,గర్వము
భుజవీర్యమును బ్రకాశం,బుగ నీ,
పర్వత విసరము దెర్చి వి,గర్వం
పుము మాతమనిన గోత్రభిదుండున్.
ఆది. 7.275

**గోత్ర** సం. వి. ఆ. స్త్రీ
భూమి.
కం. చిత్రాంగదయు నులూపియు,
వృత్రారిసూజు పాల నిలచ మహి
తలై, గోత్రాధ నిలువఁగ నద్ధాత్రీ
శుఁడు సనియె సమ్మదం బెలరాఁగన్.
అశ్వ. 4.209

**గోదానము** సం. వి. అ. న.
అవును దానము చేయుట
తే. ఒకఁడు గోదానమొసరింప
నొక్కరుఁడు తత్ఫలము వేఁడ-
శాంతి. 4.155.

**గోదావరి** సం. వి. ఈ. స్త్రీ.
దక్షిణ భారత దేశమునఁ బ్రవహించు
ఒకానొక నది; గౌతమి భీష్మ. 1.38.

**గోధ** సం. వి. ఆ. స్త్రీ.
అల్లెత్రాటి దెబ్బ తగులకుండునట్లు
ఉడుముయొక్క తోలుతో కుట్టి ఎడమ
చేతికిఁ దొడిగికొను కవచము.
శా. ... కృతహస్తుల్ బద్ధ గోధాంగుళీ
త్రాణుల్ దంశితవర్ములై వరుసన్
నిల్చిరి. ఆది. 6.9.

**గోధనము** సం. వి. అ. న.
గోకులము, గోవుల గుంపు.
చం. .. సురకార్ముక వర్తనమున్
సహించి యుండునేని గోధనముల
నెల్ల నిక్షణము వత్సపురంబు జగ జేయు
ముట్టుదున్. విరా. 1.287.

**గోధేనువు** సం. వి. ఉ. స్త్రీ
క్రొత్తగా ఈని దూడగల యావు
క. .. కొనుమిచ్చెద నీకు లక్ష
గోధేనువులన్. ఆది. 7.9

**గోపకుఁడు** సం. విశ. (అ. పికా. అ ).
గోవులను కాచువాఁడు, ఆల కాపరి.
కం. కరులం దోరెను భీముఁడు,వెని
పున గోపకుఁడు గదుపు వెలిచిన
మాడ్కిన్. భీష్మ. 2.215

**గోపతి** సం. వి. ఇ. పుం.
1. స్వర్గాధిపతి, ఇంద్రుఁడు.
తే. బలునిఁ దెగటార్చి మాలి గోప
తియు హరియుఁ, బోలెఁ గర్ణుని సమ
యించి పేలమెఱయ, మదవదర్పోంత
మోద సంభరితులగుచుఁ దప్పుదేచుఁ

గ్రహించును [illegible] గుణములను. కర్ణ 3 383.

2. పశుపతి, శివుడు

హిమవత్పర్వతమున శివుడు మహా తపము చేయుచుండగ గోవులు చుట్టు చేరి యాతనిని సంకటపెట్టెను. అంత లకు రుద్రుడు కోపించి చూడ గోకులము సంతాపముచే ఆకులత్వ మొందెను. అమరులు వచ్చి శంకరుని ప్రార్థించి వృషభమును కానుకగా నిచ్చిరి. గోపతి యను నామమిచ్చిరి అంతట శంకరుడు గోబాధ మాన్చి వృషభమును వాహనముగను కేతువు గను జేసికొనెను. అను. 4.433

3 [illegible]

పరశురామునకు భయపడి వనమున కేగి యచట గోవులు రక్షించిన ప్రజ [illegible] శాంతి 2 92.

4. ఒకానొక ముని

ధర్మరాజునకు వచ్చి ధర్మ [illegible] వినిపించెను సభా. [illegible] 21.

5. తపుడు అను నగ్ని పుత్రుడై సకల యజ్ఞభాగ భుజుడైన యెడు గడలో నైదవవాడు, [illegible] సమస్త ధర్మక్రియలందు హేతువై ప్రశస్తి వహించెను అర. 5 166

**గోపనము** సం. వి. అ న

1. దాచుట, కప్పిపుచ్చుట, మరుగు పఱచుట

వ. ... (ధర్మజుడు) [illegible] తద్దేవి నాలోకించి యపేక్ష మంత్ర కార్య గోపనంబున గాదె యింత పుట్టె నని పలికె శాంతి 1 40.

సీ. ... పాపకుడు మొఱగి. ఆ యంగిరసుడు గుప్తి యర్థించి గోవుల నాశ్రయించె నవియు నగ్నిగోప, నంబు సేసె అను 2.101; అశ్ర. 1 58.

2 కాపాడుట, కాచుట రక్షణము.

మ. ... (ధర్మజుడు) సహదేవుం జూచి నీవు మదీయ గోపన పరుండవై సర్వార్థంబులందును [illegible] నిచ్చునది యని పలికె శాంతి.1 378.

కం. కోపంబులేమి సత్యాలాపము [illegible] విహారపరవిలాసము [illegible], గోపన మద్రోహం బవ,నీపాలక సర్వవర్ణ నియతి గుణంబుల్. శాంతి. 2.221.

**గోపభావము** సం. వి అ పుం.

గొల్లతనము, గోపత్వము.

కం. తలుగుల [illegible] మొనదెస ... బలు ప్రాపుం బట్టి గోపభావంబులను. విరా 1.275.

**గోపవేషుడు** సం. వి. అ పుం.

కృష్ణుడు

వ. అంతనప్పుడు [illegible] సకల రాజన్య సామాన్యంబుగా గోపవేషు [illegible] విచారించె. ఉద్యో 1.62, శల్య. 1 367.

**గోపాలుడు** సం విశ. (అ ఆ. అ)

గోవులను కాచువాడు.

వ. ... తమ చేసిన విధంబు సత్ర దేశ వర్తులయిన గోపాలాది సత్ర [illegible] జనంబులకు [illegible]. విరా. 1.178.

**గోపిక** సం. వి. ఆ స్త్రీ.

స్త్రీ, గొల్లది, గోపస్త్రీ.

తే. వెన్నలను గోపికా చిత్త వృత్తములును,నరసి ముచ్చిల నేర్చిన హరియితండె. ఉద్యో. 3.175.

**గోవుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)

గోవులను రక్షించువాఁడు.

కం. మున్ను గల గోపవర్గము,నిన్నుం గని కొలిచి భక్తి నీ పని సేయన్. విరా. 1.288.

**గోపురము** సం. వి. అ. న.

పురద్వారము – గవను.

చం. హరితనయుండు పార్థుఁడు ఏయంబున సంచుల నాహవక్రియా, వికతుం( జేసి యప్పురము వీథుల వేదుల రమ్యహర్మ్య గో,పురముల... ఖాండవమయంబులఁ జేసె నీసునన్. ఆది. 8.201; కర్ణ. 1. 263.

**గోప్రతారము** సం. వి. అ. న.

ఒకానొక పుణ్యతీర్థము. ఇది శ్రీరాముఁడు స్వర్గతుఁడైన సరయూప్రదేశమున నున్నది. ఇచ్చట స్నానము చేసిన అశ్వమేధ ఫలము దక్కును. ఆర. 2.278.

**గోభవనము** సం. వి. అ. న.

ఒకానొక పుణ్యతీర్థము. ఇచ్చట స్నానము చేసిన గోసహస్ర సమృద్ధి గనుదురు. ఆర. 2.263.

**గోమతి** సం. వి. ఈ. స్త్రీ.

1. ఒకానొక పుణ్యనది. ఇది నైమిశారణ్యమునఁ గలదు. శాంతి. 6.555. దీని తీరములు దేవతలకు, ఋషులకు, యజ్ఞభూములు. ఈ నదియందు స్నానము చేసిన అశ్వమేధఫలము దక్కును. ఆర. 2.273.

2. గోస్తోత్రము. దీనిని గోసమూహము నడుమ నిలిచి జితేంద్రియుఁడై జపించినఁ బవిత్రుఁడగును. అను. 3.49.

**గోమయము** సం. వి. అ. పుం. న.

1. ఆవుపేడ.

కం. .... గోమయయుత,పసుతాంబు స్నాన మతి పవిత్రం బనఘా. అను. 3.33.

2. ఎద్దుపేడ.

వ. అయ్యింటికుండు ... ఏనుం గొక్క మహోక్షంబు నెక్కి ఏను వెంట వాని నొక్క చిత్రపురుషుం గని వాని పన్నిన వృషభ గోమయ భక్షణంబు సేసి ... ఆది. 1.93.

**గోమాత** సం. వి. ఋ. స్త్రీ.

గోలోకమున ముఖ్యమైన గోవు.

వ. గోలోకంబున ముఖ్యంబులగు గోమాతలంతయు నెడిం... అను. 3.80.

**గోమాయువు** సం. వి. ఉ. పుం.

గోవులను పోఁదోలునది. జంబుకము, నక్క.

వ. అనుటయు నాపగానందనుండు చేత త్రియోజనంబైన శ్మశానంబున గోమాయు సంవాదంబను నితిహాసంబు గలదా కర్ణింపుమని యిట్లనియె. శాంతి. 3.53.

**గోము** దే. వి.

సౌకుమార్యము, మార్దవము.

సీ. .. బహుగంధమైనను ... పరికించి గోమునమైఁ గంధగ్రాహ్య దేఁబు. విరా. 1.101.

ఉం. గోమునఁ బెరిగిన వాఁడు మహా
మానోదగ్ర చిత్తుఁడప్లుగుటను సం,
గ్రామంబున కలకండు,ద్వాను ధ్వజా
పీశ్య దుర్మద స్ఫురితు...
ద్రోణ. 3.191.

**గోముఖము** సం. వి. అ. పుం. న.
వాద్య విశేషము.
వ. ... శంఖ భేరీ పణవ గోముఖ
ప్రముఖ తూర్యంబులు దిక్కులు
పిక్కటిల్లఁ జెలంగె. శల్య. 2.185.

**గోముఖుఁడు** సం. వి. అ. పుం.
క్రోధ గణాంబ సంభవుఁడు ఆది.
3.80.

**గోయజనము** సం. వి. అ. న. గోయజ్ఞము.
అను. 2.469.

**గోయజ్ఞము** సం. వి. అ. పుం.
గోవులను దానము చేయుట – గోయ
జనము.
ఉం. ... గోయజ్ఞములొనరి ఎది
నడపె నింద్రుఁడమలచరిత్రా. అను.
2.472

**గోరక్షకుఁడు** సం. విణ. (అ. క్షిత్రా. అ)
గోవులను రక్షించువాఁడు.
కం. విను కర్షకులును వణిజులు,
ననఘా గోరక్షకులు ధరాధిపునకున్,
ధన మొదవఁగూడెడు చోటుల, ననేక
విధములకు నెల్ల నాధ్యస్థలములౌ.
శాంతి. 2.39.

**గోరథము** సం. వి. అ. పుం.
ఒక పర్వతము, గిరివ్రజము చుట్టు
నున్న యైదు పర్వతములలో నొకటి.
ఉం. గోరథమును ఋషభము, వై
హారము ఋషిగిరియుఁజైత్యకాద్రియు
ననఁగా, భూరిరుచిన్ దీపించు, తార
ఘటలు వోలెఁగాచి చుట్టును నుండున్.
వ. దాననచేసి యిప్పురంబు గిరివ్ర
జంబు నాఁ బరఁగె. సభా. 1.174,
175.

**గోరసము** సం. వి. అ. పుం.
ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి.
వ. ..సహదేవుండు గోవులఁ జూచి
భూవల్లభుండు సంకల్పించిన సమయం
మున సముపార్జితంబులగు పదార్థంబు
లన్నియు నన్నుల వశంబు సేయుచు
వారలును గోరసంబులు మెస్తి నలుపు
చుండు. విరా. 2.2, అను. 5.55.

**గోరు** దే. వి. ఔ. ఇది 'గీఱు' అను
ధాతువునుండి యేర్పడి యుండ
వచ్చునేమో గాని సంస్కృత 'ఖుర'
శబ్దము నుండిగాని, ప్రాకృత 'ఘోరు'
శబ్దము నుండిగాని పుట్టెనని చెప్పుట
సంస్కృతమునందలి మితిమీరినాభిమానము
యుండవచ్చును.
బహు. గోళ్లు, గోళ్ళు, గోరులు.
నఖము.
ఆ. గురుని మాట సరకుగొనమి దుష్టు
లరి పిట్ట పులుగు గోరు పిసుకఁ
బ్రమంపఁ గఱవ మఱుగు బుడియ కాలా
స్త్రమయ సమయముల భానుఁ జూచు
చాయువరంచు. అను. 4.90
సీ. గోరంటఁ బోఁజిననామానికఁ గొన్నిఁ జేఁ
జిక్కఁ గోఁదాయఁగా వ్రయ్యలవాపి
పాపి. విరా. 4.35.
మ. పెలుచన్ గోళల నొత్తి యగ్గ
జముఁ దాఁకేలున్ పసపు మూర్ఛం
బొందెన్ వెసనెత్తె అను. 1.235.

ఉ. చిప్పి జనించె ప్రేమల [illegible]
హెక్కుదొరదంగె గోక్కలోం జిప్పిలం
జొచ్చె నెప్పుడుం విరా. 1 118
ఉ. గ్రహ్మన [illegible] ఈడివి
[illegible]పమున్ వలకాల వాము [illegible]
[illegible]న వా[illegible] ముమమ్ము[illegible]
[illegible]ట్టి [illegible]గిచ్చె గో[illegible] [illegible]
1.233.

**గోల** దే. వి
1. [illegible]
[illegible] గోల
[illegible]
[illegible] 2.281.
2. [illegible]
సీ. [illegible]
[illegible] గోలతో, [illegible]
[illegible]సేసి విరా [illegible]

**గోల్రేయు** దే అ క్రి
[illegible]వేయు. (చూ. గోల)

**గోలాంగూలము** సం. వి. అ. పుం.
1 [illegible]
[illegible], [illegible]
[illegible] నల్లగా [illegible].
ఎ. [illegible]
[illegible]
[illegible]
[illegible]. 8 254

**గోలోకము** సం. వి అ పుం.
[illegible] వసించు విష్ణులో[illegible]
బ్రహ్మలో[illegible]
[illegible]
[illegible] 3 68, [illegible] 2 465, 466
[illegible]

[illegible] లోకము [illegible] గోలోకము
సజ్జన [illegible] మీదై, [illegible]
వెలుగజేసె నది మహో[illegible]
[illegible]. అను. 3..24

**గోవాటము** సం. వి. అ పుం
ఆవుల కొట్టము.
కం. దేవగృహము [illegible], గోవా[illegible]
ము[illegible] [illegible]ట్టము [illegible],
[illegible]
[illegible]
4 96.

**గోవాసము** సం. వి. అ. పుం.
[illegible]
ప. [illegible]
[illegible]
[illegible]
[illegible]. సభా. [illegible]

**గోవిందుడు** సం. వి. అ పుం
శ్రీకృష్ణుడు. [illegible]
[illegible] గోవిందుడను
పేరు వచ్చెను (విష్ణువు).
ప .. [illegible]
[illegible] గోవిందు[illegible]
ఉద్యో. 1 64
సీ. [illegible]
[illegible]
[illegible]. [illegible] 6 132.

**గోపు** సం. వి ఉ పుం
1. [illegible]; [illegible]
[illegible]
ప. ... ([illegible]
[illegible]) [illegible]
[illegible]

బులు వరుసన నాటనేసియు. ఉద్యో. 6 28.

వ. ... కపిల యనుదానిం నమృతం బును గోగణంబులును బ్రాహ్మణు లును ఘృతాచీ మేనకాపంబయిన యప్సరసలును బుట్టిరి. ఆది. 3.65

సీ. ... గోవృషముక్క గుట్టెడువాడు డన్మొష్క ఘాతియగు నక్కడు నధో గతి కరుగువారు. అను. 2.62.

స్త్రీ.

1. ఆవు.

వ. ఒక భార్గవునకు సంగరసంబంధను నొక్క మహాప్రభావము సఖ్యంబునను సౌజన్యంబునను గోరక్షక యొనం గిన నమ్మునిం తన గోవు నెయ్యోషధి మేపి పోషించిన నది సుపుష్టయు సుస్వరయు సురూపయునై యొక్క వృషభంబు పొందుపడసి గర్భిణియై మిషయంబు నీనిన అను 3.63.

2. భూమి.

సీ. ... మహి యది గుహలోనం బడకుండం జెంది యెత్తుటను గోవిందుం డనియు. శాంతి. 6.432

పుం. స్త్రీ.

కిరణము

కం. గోవులు సూర్యుని యుత్తుల, గోవుల యుల్లసిల్లేని గోదానపదల్, భావింపంగా సూర్యసన్నిభులై వెలుం గుదురిట్లు చెప్పు నాగమ పటిమల్. అను. 2.461.

**గోవృషము** సం. వి అ. పుం.

1. శ్రేష్ఠమైన ఎద్దు. ఇందోటు ఇక్కడ 'గో' శబ్దము వృషభ వాచ కము. వృషభశబ్దము శ్రేష్ఠవాచకము. ఇది కృపుని ధ్వజచిహ్నము.

సీ. కనక గోవృష సాంద్ర కాంతి పరిస్ఫుట,ధ్వజ సముల్లాసంబువాఁడు కృపుఁడు. విరా. 5.4; ద్రోణ. 3.233

2. ఒకానొక దేశము ఈ దేశాధిపతి ధర్మజుని రాజసూయమునకు వచ్చెను. సభా. 1.283.

# గౌ

**గౌణము** సం. విశే. (అ. ఈ. అ.)

గుణ సంబంధమైనది

**గౌతమ గోత్రము** సం. విశే.

గౌతమఋషి సంప్రదాయము. తిక్కన గారి గోత్రము జనకమహారాజ గోత్రమును ఈ గోత్రమునకు ఋషులు. (1) ఆంగీరసుఁడు, (2) ఆయాస్యుఁడు. (3) గౌతముఁడు.

సీ. మజ్జనకుండు సమ్మాన్యు గౌతమ గోత్ర మహితుండు భాస్కరమంత్రి తనయుఁడు విరా. 1.10.

**గౌతమి** సం వి. ఈ. స్త్రీ.

1. గౌతమవంశమునం బుట్టినది. ద్రోణుని భార్య, కృపాచార్యుని చెల్లెలు – కృపి, అశ్వత్థామ తల్లి.

2. ఒక బ్రాహ్మణ స్త్రీ (చూ. గౌతమీ లుబ్ధక సర్ప మృత్యు సంవాదము) ఆను. 1.5. మొ. 42 వఱకు.

**గౌతమీ లుబ్ధక సర్ప మృత్యు సంవాదము** సం. వి. అ పుం.

ఒక ఇతిహాసము. యుద్ధానంతరము పశ్చాత్తాపపడు ధర్మజునకు భీష్ముఁడీ

ఇతిహాసము చెప్పెను. (చూ. ఉ. 1 5 మొ. 12 వఱకు.)

**గౌతముఁడు** సం. వి. అ. పుం.

1. ఒక మహర్షి; శరద్వంతుని తండ్రి; కృపాచార్యుల పితామహుఁడు.

సీ. వినవయ్య గౌతముం డన బ్రసిద్ధుండైన మునికి శరద్వంతుఁడను మహాత్ముఁ డుదయించి తేజుఁడై శర సమూహముతో నుదయించి. ఆది. 5.185

2. శరద్వంతుఁడు — కృపాచార్యుని తండ్రి.

కం. ఆ విరుచి విలాక్షేపణ పాటుని గౌతమునకపుడు పటు దావ ధనుః పాటము తోడన రేత,పాతము గావించె రాగి పరవశుఁడగుటన్. ఆది 5 187.

కృపాచార్యుఁడు - కౌరవ పాండవుల తొలి గురువు.

వ. అయ్యాపదకుఁ బాండు వెనుకకు లంఘించి పోయినం గృపాచార్యుఁడు పదాఱమ్ము లెమ్ములం గీలించుటయు నతండు గదాదండంబు వైవ నగ్గౌతముండు దుండంబులు సేసిన. భీష్మ. 3.42.

3. ఒక మహర్షి - ఇతఁడు వ్రజ యందు కాక్షీవదాదులను సృజియించెను. అట్టి గౌతమానుగ్రహము వలన మాగధులనెప్పుడు జయింపలేక పోయిరి. సభా. 1.175.

4. అహల్యాపతి. సప్తర్షులలో నొకఁడు

సీ. ... అహల్యాయుక్తుండు, గౌతముఁడు లింగన గాసించుచుండె. ఉప 5 340.

వ. ... విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజ గౌతమ కశ్యప వసిష్ఠాత్రి ప్రభృతి మునివరు ల్ప్రకారంబారని పాలికేతెంచి ద్రోణ 5 304.

వీడు గంగాతీరమందు తపస్సు చేసెను పరశురాముని వలన భయపడి వచ్చిన అతఁడు వానిని రక్షించెను. శాంతి. 2.92.

ఇతఁడు అంగిరసుఁడు పెద్దమాహాత్మ్యము చెప్పెను అను. 2 71.

ఇతఁడు సాంప్రదాయముగా తెలిసిన సోమయాజి (చూ. గౌతమ గోత్రము).

5. ఒక బ్రహ్మర్షి. మహాగ మహాముని (చూ. వినా. ఉప 4 53 మొ 79వ.

6 మధ్యదేశీయ ... బ్రాహ్మణుఁడు. (చూ. నాడీజంఘుని చరిత్ర) శాంతి 3 472. మొ 523 వ.

**గౌరము** సం. విశే. (అ. ఈ. అ) తెల్లనిది.

సీ. ... రాజురాజ గౌరములను కోలుల ... ...బునొంది. విరా 4.50.

**గౌరముఖుఁడు** సం. వి అ పుం.

శమీకుని శిష్యుఁడు; తన పుత్రుఁడు శృంగి యిచ్చిన శాప వివరమును పరీక్షిత్తున కెఱిఁగించి పమ్మని యాతని బంపెను ఆది. 3. 179;180, 181.

**గౌరవము** సం. వి అ న.

గురుత్వము, ఒప్పు
కం. వెలయఁగ సర్వమేధంబులు
వేయును నొక్క సత్యమును నిడఁగ
దలంచుల నిడి చూఁపఁగ సత్యము,
వలనన ములు సూపు గౌరవంబున
పేర్మిన్. ఆది 4.94.

2. గొప్పతనము,
కం. పారాశర్యుని కృతియును, ధారుణి
మను పేరఁ బరఁగు పంచమ వేదం,
బారాధ్యము జనంబులకుఁ దద్గౌరవమూ
హించి [illegible] భక్తిన్. విరా.
1.17; శాంతి. 4.370.

3. మర్యాద.
సీ. మహనీయ మూర్తియు మానవైభ
వమును ... నవగతకల్మషత్వంబును
గౌరవంబు ... ఆ. గలిగి జనుల
నేలఁగాని యెన్నండును నొరులఁ
గొల్చి తిరుగ వెరవు లేని, యట్టి నీవు
విరటు నెట్టి చందంబున, ననుసరింప
వాఁడవదియ చెప్పుము. విరా. 1.67.
సీ. నేఁడింతఁ జనుదెంచి నిప్పురాంతఁ
బ్రజ కిన్నులు గప్పిన గౌరవంబు.
విరా. 2 360; విరా. 2 228.

**గౌరి** సం. వి. ఈ. స్త్రీ.
1. పార్వతి,
ఉ. శ్రీయన గౌరినాఁ బరఁగు చెల్వకు
చిత్తము పల్లవింప. విరా. 1.1; అను. 4 4.9; అను. 5 112.
2. ఎనిమిదేండ్ల కన్య.
శ్లో॥ అష్టవర్షా భవేద్గౌరీ నవవర్షాతు రోహిణీ
కం. గౌరియను కన్య పరమాన్న, రూఢం
జేసి పెండ్లైన వృషభమున్, గావుముగ
విడుపు ముదం,బారంగాఁ జేయు
ఓత్పాదయము చిత్రములన్. అను. 3 201.

**గౌరీశిఖర కుండము** సం. వి. అ. న.
(ఒక పుణ్యతీర్థము. ఇందు స్నానము చేసిన అశ్వమేధము చేసిన ఫలము గల్గును) అర. 2 275

**గౌట** దే. వి.
ఏనుఁగు.
ఉ. సీ. ... నీరుద్రావు గౌ,డుఁ దెగి
యడఁగించి వగ రోషమెలర్పఁగ
నాఁడు నాఁటిన్. ఉసు. 1.221.
తే. ఇంద్రుకరద మర్త్యకోటికి నిచ్చి
మగల గౌం సీంత్తునని చెప్పె. అను 4.70.

**గౌసెన** వై. వి. గవుసెన
పీఠ, విల్లు మొదలగువాని తొడుగు
గలేబు, ఆచ్ఛాదనము ...
కం ... నాపగ ... నీ సైన్య
మునకు గౌసెన గాదే. ఉద్యో. 1 214.

**గౌళము** సం. వి. అ పుం.
ఒకానొక దేశము. గౌడదేశము,
గౌదము. భీష్మ. 1 10.

## గ్ర

**గ్రంథ ధారణము** సం. వి. అ. న.
గ్రంథము నేర్పువిధము.
సీ. గ్రంథంబు చదివియుండుగాని నీవు
బోధంబు లేదు ...
గ్రంథధారణ ...
శాంతి. 6 29.

**గ్రంథము** సం. వి. అ. పుం.
కావ్యాది - పొత్తము.
ఆ గ్రంథం బధిగమించి దాని నభ్య
సించుటకు మర్త్యుల కాయుర్బుద్ధులు
సాలవు. శాంతి. 2.203; శాంతి.
6.29.

**గ్రంథము ధరియించు** సం. అ. క్రి.
గ్రంథమును వల్లెవేయు.
నీ గ్రంథంబు ధరియింతుగాని నీ
కర్థబోధంబు లే దర్థబోధ వ్యపేత,
మగు గ్రంథధారణ మప్రయోజనము.
శాంతి. 6.29.

**గ్రంథి** సం. వి. ఇ. పుం
1. ముడి.
ఉ. ... భక్తిహృద్గ్రంథివిభేదనా.
విరా. 1.333.
కం. క్షమయును దమమును సత్యము,
నమేయ మహిమాస్పదంబైన
విద్యము ధర్మములందెల్లను నభి,
వర్ణ్యములవి హృద్గ్రంథి భేదన
ప్రౌఢంబుల్. శాంతి. 5.544.
(ఈ తావుల రాగాదిచే నైన బంధము
అని భావము.)
2. వ్యూహ.
ఉ. అంధక వృష్ణి భోజ కురురాష్ట్రము
పూపడుబల్ల నిడెదసన్ బాంధవ
సౌహృద ప్రణయ భక్తి విశేషము
లొప్ప నీ మనోగ్రంథి యడంగగ
జేయ నెనయించునట్టి బూనినవారు లోధ
మోహాంధులు ధార్తరాష్ట్రుల జనా
ధిప మార్కొనువారె వారలన్. ఆర.
4.160.

**గ్రక్కదలు** దే. అ. క్రి.

(గ్రక్కు + అదలు - ఉత్వము యతుల
తోనిది.)
కంపించు, అదరు.
తే. వెదలి ముత్తులు దగువారు వివిధ
భృత్యగణముం దానును నేల గ్రక్క
దలగ గదలి,రాజరాజు గాంగేయుం
బురస్కరించు కొని సముద్ధతి నడచె
దిక్కులు వదంక. ఉద్యో. 4.163.
చం. గదం గొని భీముం డంత్య
లయకాల కృతాంతుండ పోలె నేల
గ్రక్కదలంగ నడల్చి నిల్చిన నికంపి
తుండై మనిపించుచుండ. ఆర. 4.18.

**గ్రక్కు** దే. వి. కక్కు.
నోటను మొదలగు వానియందలి అను
పరిణము.
ఆ. చన్ను పెదవివాతి యమ్ముల యమ్ము
లముగ నొక్క ముష్టిం దొడిగి గ్రక్క
నంగ, నంతటు లీలం బునిన నందల
దలయు. విరా. 5. 49.

**గ్రక్కున** దే. క్రి. విణ. ప్ర.
శీఘ్రముగా.
కం అనిన విని పూని గ్రక్కున,
ఉనుదేవమి నందు దస్సెం జాలదని
నెమ్మనమున నెరింగి యూరించెయును
ఉన్మనిం బనిచె పలుకు. సభయ
ను. విరా. 1..52.
మ. ధరణీచక్రము సందడింపగ
సముద్ధాంతంబుగా గ్రక్కునంగదలు
సైన్యంబులు వచ్చి ముట్టికొనిరి
గోవర్గమున్ చేనమై,మండల చెప్పు
టకుం గడంగుము ... విరా 4 5
(వడ వడిగా వచ్చి ముట్టికొనిరి -
అని అర్థము )

చ. ఇంతు పిన్న ప్రపన్నత
పాల సుతుండు గ్రక్కునం, గని
శరసప్తతిం గరిసి కోపము ఔంచిన
నాలుఁడు గ్రక్కన్. భీష్మ. 2 382.
(గ్రక్కునన్ = వెంటనే).

**గ్రథితము** సం. విణ (అ. ఆ. అ).
కూర్పఁబడినది.
సీ. లోకప్పరూపంబు లోలాడి రెండు
వి, షమ్ములు శీల ముష్టమ్ము నాఁగఁ
ఉను నివి రెండును సరిలంబు గ్రథిత
మైయుండు 4 441.

**గ్రద్ద** వై. వి (సం. గృధ్రః; ప్రా. గద్దో) గద్ద.
తే లవలి పసనేనపై గ్రద్దలావఁ
జొచ్చె. భీష్మ. 3 354.

**గ్రద్దన** దే క్రి. విణ. ప్ర.
శీఘ్రముగా.
కం. ... అయ్యెడఁ దమ రథముపై
గ్రద్దన నిడికొని లెంగగా ఉని
పదిపా. భీష్మ. 3 43.

**గ్రద్దె** దే. వి.
పువ్వులలో నుండెడి మొద్దె, దుద్దు.
(చూ. గ్రద్దెపొందు).

**గ్రద్దెపొందు** దే. వి.
గ్రద్దెతో సంబంధము.
మ. ముద సౌరభము నివ్వటిల్లఁగ
మనోమోదంబునం చేఁటులల్లన
యోలిన్ వెతలంగ రేపలు నమ్మల్లా
సంబునన్ వింపమె, క్క నయంబెక్కె
చు గ్రద్దెపొందెదలి పేరం గొనదంబుల్
గడ, ల్కొను దోప్తో మధుపుప్చ పేరెల
మి దొబ్బు డించె సంభోజముల్.
ఉద్యో 2.110.

**గ్రమ్మన** దే. క్రి. విణ. ప్ర. స.
శీఘ్రముగా.
చం. ... ఈ ఐని సీప్రను నేనునుండి
మొ, క్కలముసఁ బోపఁగాదు
గ్రమ్మన నెద్దును నిల్పుమవ్వెపె.
ద్రోణ. 5.118

**గ్రసనము** సం. వి. అ, న.
భక్షించుట, మ్రింగుట
మహాస్రగ్ధర :- ఐవి ధూమ్రామముండు
విశ్వగ్రసన ఐన నసల్కాలమేఘంబు
పోలెన్, ఘన గర్జా ఘోష ముప్పౌఁ
గడఁగి ఆ. 7.87.

**గ్రసియించు** సం. స. క్రి.
భక్షించు, మ్రింగు.

**గ్రస్తము** సం. విణ. (అ ఆ అ.)
1. భక్షింపఁబడినది మ్రింగఁబడినది
వ. .. అశ్వత్థామ రాహుగ్రస్తుండగు
సుగ్గ నిభ స్థియుం బోలె నైన. భీష్మ
3 212.
2. ఆక్రమింపఁబడినది
సీ. ... ఒక్కరుఁ, గై కొన్న మన్నన
గ్రస్త బుద్ధినమ్ము ఒపరిపలై నలం
గక యుండువాడు నాపలయు ద్రోణ.
1.62.
సీ. ఎనసూయాగ్రస్త గాను ఏంలఁ
చడిఁబలఁతునె శ్రీ 1.154.
వ ... అవిద్యా దూషితుండై దురా
గ్రస్తుండైన వాఁడు విష్ణు నెఱుంగఁడు.
ఉద్యో. 2.320, శాంతి 2 11

**గ్రస్తుఁడు** సం. వి అ పుం.
ఒక రాక్షసుఁడు- వీడిని రావణుఁ
పంపిన సేటుకూప రాలి.
ఈలఁడు పరశురాముఁడు ఆచిసంలి

మరణించి స్వస్వరూపము పొందెను. (పంపరాముని చూచి రాక్షసుడు పల్కిన పల్కులు).
వ. గ్రహుండను పేరం బరగు నొక్క రక్కసుండ నగ్నివహ్ని నప హరించి తదీయ పాపంబున గ్రాహంబనై యుండి భవదీయ విలోకనామృత సేవనంబున సుఖినైతి. శాంతి. 1.24.

**గ్రహచారము** సం. వి. అ. పుం.
సూర్యాది గ్రహములు మేషాది రాసుల యందు సంచరించుట.
తే. నాతి వినుము గ్రహచారంబు హేతు వులగ, నశుభములు శుభములు నరుల కొదవు, గ్రహము సేవించుచో నాకు కాదు చేకూడదయుఁ దట్లుగాన ఫలములు గుణపరంపయు. ఉద్యో. 5 123. (చూ. 122)

**గ్రహణము** సం వి. అ. న.
తెలిసికొనుట.
సీ. నీవు సెప్పిన మహనీయ వాక్య, మతిగహనం బశ్రుతాత్ములకును, సర్వ గ్రహణ శక్తి యనఘ కల్గునె. అశ్వ. 2 97
2. తలచుట, అభ్యసించుట
వ. .. కుమారాస్త్ర విద్యా గ్రహణము. ఆది. 1.34.
3. బందిగాఁగొనుట, చెఱపట్టుట
కం. ... ద్రుపద గ్రహణ మోక్షణం బును ఆది. 1.34.
4. పట్టుకొనుట.
వ. ఇట్లు పాణిగ్రహణం బాచరించి. విరా. 5.100

**గ్రహపతి** సం. వి. ఇ. పుం.
సూర్యుఁడు.
కం. ఉగ్రగ్రహములు లయకా, లగ్రహ పతిఁ జెందు ద్రోయ నగును విక్రమ గ,ర్వాగ్రహమున ముట్టిరి రిపు, నిగ్రహ లంపటుని భీము నిండు బలంబు గతిన్. భీష్మ. 2 358

**గ్రహము** సం వి. అ. పుం.
1. సూర్యాది.
కం. మెఱసి యుదయించు గ్రహముల, తఱచు ప్రభలఁ గ్రేఱిసేసి దారుణ మం గ్రొక్కటిగొని మెఱసె నా దిక్కున్ మెఱుఁగులు నృప తనయు దృష్టి మెయి మెట్టి గొనుచు విరా. 4 114.
వ.. తన సమీపంబునఁ గనకప్రభ రవి సన్నిధిఁ దారాగ్రహంబుల చందం బగుచుండం దేజోరాశియగు రాజీవా క్షుండు సని ఉద్యో. 3 249.
(ఇచ్చట గ్రహంబులు సూర్యుఁడు తప్ప మిగిలిన గ్రహములని లేదా అశ్విన్యాది నక్షత్రములనే గ్రహము లని గాని చెప్పవలెను సందర్భము. మొదట తారాంతరంబైన 'తారకలు' యుక్తముగఁ దోఁచెడిని).
2. పిశాచములలో నొక జాతి. శాకినీ డాకినీ యక్షిణీ పూతనాదులు.
తే. ... మాడుగతి యెఱప్ప
కం. వెతలు నెద గాద ... సుతుని యోని నొత్తువడి ... భంగిన్,వెసలఁగ గ్రహ భూతము లప్పుడు దొడఁగి యనేక దురితములు గల్పించున్. స్త్రీ. 1.37.
3. బాలగ్రహములు, మాతృగ్రహణము

స్కందాపస్మారము (చూ. బాలగ్రహములు) ఆర. 5.252.

4. పదాఱేండ్ల పిదప మనుజులను వేధించు గ్రహములు.

1) దేవగ్రహము :- నిద్రించు సమయమునఁగాని మేల్కొని యున్న సమయమునఁగాని మానవుని బట్టి భ్రమసిన పలుకులు పలికించునది. 2) పితృగ్రహము :- పరుండి యున్నప్పుడు గాని కూర్చుండి యున్నప్పుడుగాని పితరులను జూచి యున్మదించునటుల జేయునది. 3) గంధర్వగ్రహము :- భ్రాంతినొంది గంధర్వులను జూచునట్లు చేయునది.

4) యక్షగ్రహము:- అప్పుడప్పుడు ప్రవేశించి భ్రమియింపఁ జేయునది. 5) వికృతగ్రహము ;- వాతపిత్తాదులచే బుద్ధి చెడి యేర్పడునది. ఆర. 5.253.

5. మొసలి.

మ. ... మహాగ్రాహి గ్రహోత్కరగ్రస్తస్యనమై పేర్చు పయోధి దాఁటితి జనాశ్చర్యైక సంపాదినై. ... ఆర. 7.25.

6. అధ్యాత్మయాత్మకుఁడైన విష్ణుని నామములలో నొకటి. శాంతి. 3.110.

**గ్రహించు** సం. స. క్రి.

1. పట్టుకొను, స్వాధీనము చేసికొను.

వ. ..అతనిపయి నెత్తివోయి తదీయ గోధనంబుల గ్రహించిన ధర్మతనయుందును దమ్ములు నద్దపడం బఱతెంతురు. విరా. 3.117.

2. చేతితోఁ బట్టుకొను (పాణిగ్రహణముచేయు).

తే. చిత్తమున గాఢరాగంబు చేతఁ
జూపు తెఱఁగు దోఁపఁ గెంపారెడు
తీఁగబోఁడి, మృదులపాణిఁ గుమా
రుండు మెలపుమై గ్రహించెఁ బల్ల
వాలంబి మత్తేభలీల

వ. ఇట్లు పాణిగ్రహణం బాచరించి. విరా. 5.399,400.

3. తెలిసికొను, అభ్యసించు.

కం. శ్రౌత స్మార్త నిమిత్త, జ్యోతిర్వి
ద్యలు గ్రహించి యోగ్యసమయ సం,
జాత ప్రాగల్భ్యుఁడనై, చాతుర్యము
మెఱసి మానసంబలరింతున్. విరా. 1.70. (పాఠాం.) (పఠించి పాఠము)

4. సహించు.

చం. ప్రతిబల దర్పభంజనుఁడు
పార్థుఁడు దారుణ బాణవర్షము, న్నతి
నతివీరుఁడై కురిసినం బరముండు
మహాంబువృష్టిఁ బ,ర్వతము గ్రహించి
నట్లు బలవంతుఁడు దాని గ్రహించి
పోర న,క్షత తనుఁడయ్యె వాని నతి
గర్వితుఁ బార్థుఁడు సూచి యాత్మలోన్.
ఆర. 1.311; చూ. ఆర. 1.312.

**గ్రహోపఘాతము** సం. వి. అ. పుం.

(గ్రహ + ఉపఘాతము).

గ్రహముల వలని బాధ.

కం. విను డెబ్బదియేండ్లగు దాఁ,కను
మానవులకు గ్రహోపఘాతంబులు
గ,ల్గు ననంతరంబ గ్రహముల,పని
వలవదు ముదిమి యెల్ల పనులకుఁ
జాలున్. ఆర. 5.254. శ్లో. యావత్ సప్తతి వర్షాణి భవంత్యేతే గ్రహ స్పృశాన్, అతఃపరం దేహినాం తు

గ్రహపర్వో భవేజ్జ్వరః. సం. భార ఆను. 230.58. (మూలములో జ్వరః అని యుండఁగా ఎఱ్ఱన 'ముదిమి' అని మార్చుటంబట్టి ఎఱ్ఱన భారతము వ్రాయునాఁటికి వెట్టిదివాఁటి ముదిమిబాధ పడుచుండెనేమో.)

## గ్రా

**గ్రామణి** సం. విణ. (ఇ. పు. ఇ).
ముఖ్యుఁడు
ఉ. భీముఁడువగ్ర దర్పమున నీపు నిమ్మైఁ జన సిద్ధమై కురుగ్రామణి భల్లపంచక యుగంబున నాఁటె మేను పించుడుగె. భీష్మ. 2.309, ఎఱ్ఱ. 1.146.

**గ్రామణీయుఁడు** సం. విణ.(అ.ఆ అ).
గ్రామవాసి.
వ. ... పుష్కరారణ్య నివాసులైన యాభీర గణంబులను సరస్వతీ సింధు మూలాశ్రితులైన గ్రామణీయులను పంచనదాదిపర్వత నివాసులను వశంగతులం జేసెను. సభా 1.266.

**గ్రామము** సం. వి. అ. పుం.
1. ఊరు.
సీ. ఉపప్లవ సంధ్యాస్తమయ కాలముల నిద్రఁ బొందుటయును ... గ్రామంబు సెఱుచుటయును పాపంబులందురు బుధజనములు. శాంతి. 1.293; ఆది. 3 221.
2. (శబ్దాదిపూర్వకమైనపుడు) సమూహము.
ఇంద్రియ గ్రామము శాంతి. 4. 364, భూత గ్రామము. శాంతి. 4 90; పుర గ్రామము స్త్రీ. 2.1. 8 ప్రదేశము, స్థలము.
మాలిని - పదుపదప ... గ్రామ పద్మావలీ సం,గమ సుభగ పదాబ్జా. విరా. 1.335.

**గ్రామ్యము** సం విణ. (అ ఆ అ).
గ్రామజము.
1. ఊరియందుఁ బుట్టినది.
వ ... పశువులనుండి గ్రామ్య వస్తువుల ... 3 22.
2. అసభ్యము, అశ్లీలము.
మ. ... యున్మత్త ... వస్తువుల ముక్తకేశుఁడు బహుగ్రామ్యోక్తి ... హితపుణ్యుఁడు మునీశ్వరుండు ... దుర్వాసుఁడన్ పేరి యమ్మునిపుంగవులు పాలికిన్. అను. 6.116.

**గ్రామ్యోక్తి** సం. వి ఇ. స్త్రీ.
అసభ్యపు మాట.
(చూ. గ్రామ్యము రెండవ అర్థము)

**గ్రావము** సం. వి. న పుం.
కొండ, ఱాయి.
ఉ ... భూరి భూరుహ,గ్రావ నఖాయుధుల్ ... వాలి సుగ్రీవ ... దాఁటి రొప్పారుచుం అర. 6.380.

**గ్రావస్తుతుఁడు** సం. వి. అ. పుం.
ఒక మహర్షి. ధర్మజుని రాజసూయమున సుబ్రహ్మణ్యుఁడుగా ... వాఁడు. సభా. 1.292.

**గ్రాసము** సం. వి అ పుం.
తిండి, ఆహారము.
వ. ... నదుల ... తురగ ...

గ్రాసంబులం గొంకొ ధనంబులు లోడం
బెట్టినట్లుకం బెట్టినవాడు. విరా
272.
తే. గ్రాస మాచ్ఛాదనంబు చక్కంగ
నెవ్వం,వర్ధి ... యిచ్చిన నంటి
అశ్వ. 2. 172.
శా. . సిరి నా... గ్రాసవా,సో
దైన్యంబులు వచ్చు నాయందు నీ
వుద్ధులకున్. ఉద్యో. 3.12.

**గ్రాహిణి** సం వి ఈ. స్త్రీ.
గ్రహించునది (...).
వ. ... అష్టమంవిభక్తమునందు భవ
ద్రూపావలంబున పదీయ మతి యని
వదయు పూర్ణగ్రాహిణియు నయి
యున్నయది. అశ్వ. 2 . 03.

**గ్రాహ్యత్వము** సం. వి అ న
ఎఱుక.
చం. గుణమూర్తి మాయ ...,గణు
...న్న ... గ్రాహ్యత్వం
బున్,గ... ...
...గు వెలుగుం గను దాన ...
శాంతి. 4.191.

**గ్రాహ్యము** సం. విశ. (అ. ఆ అ.).
గ్రహింపదగినది, గ్రహణీయము.
వ. . . సకల లోక గ్రాహ్య వచనుం
డగు నమ్మహాముని యిట్లు సెప్పం
దెలివొందకయున్న ధర్మనందనుం
డనుంగాని పురందరనందనుండు
శాంతి 1.182, శాంతి. 4.121,
శాంతి 4 283

# గ్రి

**గ్రీవము** సం వి. అ. స్త్రీ.
మెడ, కంధరము.
సీ. హ్రస్వ దీన గ్రీవ నవనతాయత
హను ... ...
అర. 3.319

**గ్రీష్మము** సం. వి. అ. పుం.
వేసవి, ఎండకాలము.
శా. ... దుర్యోధన, గ్రీష్మాదిత్య
పటుప్రతాప విస్ఫూర్తంబు విరా
4 52, భీష్మ. 2.278.

# గ్రు

**గ్రుచ్చిపట్టు** దే స. క్రి.
... గాఢముగా ఒత్తి
పట్టు.
మ అనునట్టియెద నర్జునుండు రయం
బున రథంబు డగ్గఱనుతికి వఱచి పురు
షోత్తము పిలిచెందిదెనం గ్రుచ్చిపట్టిన
నతండు దీర్ఘబాహుండగు నతని
నాయత శాఖంబగు విపులశాఖిం గొని
పోవు మహావాతంబునుం బోలెం గొని
పోవ నాలండు పది యడుగుల
కొలంది ... చక్కం ద్రొక్కి
... నిలువంబట్టి నిట్టనిమ.
భీష్మ. 2 159.

**గ్రుచ్చియెత్తు** దే. స క్రి.
1. చేతులు ... దూర్చి
పైకి లేవనెత్తు
క. ... సుప్రమహీ,పతి
గ్రక్కున గ్రుచ్చియెత్తి పాయలగాని
యు,ద్ధతి వాయం ... మాటలం
సుతుండాలోం దెలిసి లేచి ...
గడున్. ద్రోణ. 1.190.

2. తూర్చి పైకి లేవనెత్తు.
వ. ... ఇభంబులు వాదివి నేలతో బ్రేసియుఁ గాలం జమరియుఁ దూల వైచియుఁ గొమ్ముల గ్రుచ్చి యెత్తియు బారి సమరిన విడబాకారంబులగు ఘోరంబులనై. భీష్మ. 1.267.

**గ్రుచ్చు** దే. స. క్రి
నాటించు
శా. ... ప్రచండ... నారాచంబులు పెక్కు రొక్కుమొగి మేనన్ గ్రుచ్చ మూర్ఛిల్లె కర్ణ. 1.165
2. గాఢముగాఁ బట్టుకొను, బిగియఁ బట్టుకొను
సీ. ధర్మపుత్రుఁ డపస్మారయుమున నతిభక్తి నెఱఁగిన నతని నిర్మైత్రి గ్రుచ్చి నెమ్మిఁగేలఁ బెద్దయుఁ దడవుగాఁ గౌఁగిలించఁగ. ఉద్యో. 3.353.
కం. హరియును సాత్యకియు వినయ, భరితాంతఃకరణులగుచుఁ బ్రణతులయిన నయ్యిరువురను గ్రుచ్చి పెంపెయఁ బరిరంభణ మాచరించెఁ బరమప్రీతిన్. శల్య. 2.140.
ఆ వేగపడుట మేర వినుము కార్యము దీఱఁ, బిఱుకుఁడ దాని తెఱఁగు దగిన యప్పుడాడరాదె యిపుడు ముకుఁ ద్రాటఁగాలు గ్రుచ్చనేల కమలనాథ. ఉద్యో. 3.220.
ఆ. ... భూమి యఖిలమునకుఁ, బోవ నెఱిఁగి కశ్యపుఁడు నిజోరువు నెఱి, గ్రుచ్చి, దాపుగాఁగ నిల్చి యెత్తె. శాంతి. 5.89, భీష్మ. 1 263.
4. (మాలిక మొ.) కూర్చు.
కం వెరవున నూఁతల నెత్తెలఁ గరముల మత్స్యములఁ బట్టి కడు సంతసముం, బొరయుచుఁ ద్రాళ్ళం గ్రుచ్చఁగఁ, గనుఁగొంచి ప్రాప్తకాలజ్ఞుండున్. శాంతి. 3.193.
సీ. . . హారముల్ మెఱయ నాయ్యాదంబుగా గ్రుచ్చి యుపహారంబు లిందంగా నలవరించు. విరా. 1.107; భీష్మ. 3 '08.
5. ఎత్తిచెప్పు, ఉదాహరించు
కం పనులఁదెల్ప మేలుగాంచిన పసగడ యగ్గలము రాజనయజ్ఞ భృత్యకోటి, గొనియాడుము సేరఁ పేరు గ్రుచ్చి కొలువుననన్. ఆది. 1.64
వ. నీ వలసినట్లొకనొకని పలికింపుమని వారలం బేరుగ్రుచ్చి యుపదేశించిన. శాంతి 2.366.
6. నాటించు.
వ. ... పది బాణంబులు పద్మనాభునురంబునం గ్రుచ్చి. ద్రోణ. 3 196.
వ. అతండు . .నిశాత సాయకసప్తకంబు శరీరంబున గ్రుచ్చినం గోపించి యుపేక్షింపక. భీష్మ. 3.39.
ఆ. మొనసి క్రీడి...చండ మార్గణములు గ్రుచ్చె, సూతు నశ్వంబు కర్ణ. 3.298.

**గ్రుడ్డు** దే. వి. (క. గుడ్డు.)
నేత్రగోళము కనుగ్రుడ్డు, తారక, నల్లగ్రుడ్డు.
కం. ఈ పగ దీర్చెదనంచుఁ గోపంబున రాజుకొడుకు గ్రుడ్డులు రెండుం, లోపడునట్లుగ గోళ్ళన్, వే పెఱికి రయమున గగనపీఠికి నెగసెన్. శాంతి. 3.249.

వ. .... అతి నిశిత దంష్ట్రా కరాళం
బైన తన వదన గహ్వరంబుఁ దెఱచి
గ్రుడ్లు మెఱవ .. గర్జిల్లుచున్న
వాని... అర. 1.107.

సీ. కుఱుచ చేతులు మిడిగ్రుడ్లును
గడుగొన్న తలఁటులు మఱి చెంచుఁ
ఒలలు సమర.....అర. 1.300.

2. పక్ష్యాదుల యండము.

తే....అంత నుదయమయ్యె నవ్వేయి
గ్రుడ్ల నధిక బలముఁ దేజమును
గల్గి యా సర్పరాజి... అను. 1.167.

**గ్రువ్వ** దే. వి. గువ్వ.
అడవి పావురము.

గీ. గ్రువ్వ గద్ద దివ్వారుపుఁ బువ్వు
గూట,యిల్లు సొచ్చిన శాంతి సేయింప
వలయు. అను. 4.119.

ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి
ముచ్చిలికొన్నఁ, గ్రోఁతి వాయసంబు
గ్రువ్వ నీచ,కృమియు నగు. అను.
4.266.

## గ్రొ

**గ్రొచ్చు** దే. స. క్రి. (√ గ్రొయ్యి.
వ్రాఁతయందిది పరుషాదిగాను గానఁ
బడుచున్నది. అని. శ. ర.)
గుద్దలి లోనగువానితో పల్లము చేయు,
గుంట త్రవ్వు.

చం. ... బం డనిన సపుత్ర మిత్ర
ముగ నద్దెస నందఱ గ్రొచ్చి పాఁతు
దున్. ఉద్యో. 3.142.

వ. అంత నా క్షతియులొక్క భార్గ
వుని యిల్లు గ్రొచ్చి యనంతంబయిన
యర్థంబుం గని. ఆది. 7.133.

ఉ. .. నూయి గ్రొచ్చి నీర్వావిరి
గన్నయట్టులు శివంబగు తత్త్వము
గాంచు నెమ్మెయిన్. అను. 3.316.

శ్లో॥ యథా ఖనత్ఖనిత్రేణ జాంగలే
వారి విందతి,అనిర్వేదాత్తథా స్థాన
మీప్సితం ప్రతిపద్యతే॥ సం. భార.
అను. 152.3. (నిర్ణయ).

**గ్రొప్పించు** దే. స. క్రి.
త్రవ్వించు.

వ. అప్పుడప్పుట్ట గ్రొప్పించిన నలిగి
నిమీలిత నయనుండై చ్యవనుఁడు
సంయాతి సైన్యంబులకెల్ల మూత్ర
పురీష నిరోధంబుఁ జేసిన. ... అర.
3.178.

**గ్రొయ్యి** దే. అ. క్రి.

గీ. అమ్మహాత్ముఁడు .... ఇచ్చు,
గోగణంబుల గొరిజల గ్రొస్సి యయ్యెఁ
గాదె యీ సరోవరము జగన్నుత
ముగ. అర. 4.368.

## గ్రో

**గ్రోఁకు** దే. స. క్రి.
గోఁకు, బరుకు.

తే. ... శిరము గ్రోఁకంగఁ దగదిరు
సేఁత. అను. 4.102.
('గోఁకు'-అని సూ. ఆ.ని. పాఠము).

శ్లో॥ న సంహతాభ్యాం పాణిభ్యాం
కండూయేదాత్మనః శిరః. సం. భార.
అను. 161.73. (నిర్ణయ).

## గ్లా

**గ్లాని** సం. వి. ఇ. స్త్రీ.
(శ్రమము, మనస్తాపము, క్షుత్పిపాసలు

మొదలగు వానిచేఁ గలిగిన)
దౌర్బల్యము.
వ. ... (ధృతరాష్ట్రుఁడు) విదుర కృప సంజయుల నుద్దేశించి తనకు ముఖశోషయుం దను గ్లానియుం గలిమి నుగ్గడించి. ఆశ్ర. 1.39.

## ఘం

**ఘంట** సం. వి. ఆ. స్త్రీ.
గంట.
మ. ... ఘంటా నినాదా త్త ఘోషణ నానా పటు బృంహితధ్వనియు. విరా. 3. 159.

**ఘంటాకర్ణుఁడు** సం. వి. అ. పుం.
వ. .... తన యనుచరుఁడైన యితని నిని శివుఁడు కుమారస్వామికి అను చరుఁడుగా నిచ్చెను. 2.183.

**ఘంటిక** సం. వి. ఆ. స్త్రీ.
1. చిఱుగంట.
చం. ... కరీంద్ర ఘంటికా,ధ్యుదిత నినాదము. విరా. 5.39.
ఉ. ...ఘంటికా స్వనో. పేతముగాఁగ వాఁడెలమిఁ బెద్ద యెలుంగునఁ జాటె నెల్లెడన్. మౌస. 1.24.

**ఘట** సం. వి. ఆ. స్త్రీ.
ఏనుఁగుల సమూహము, సమూహము.
సీ. ... ఉభయ పార్శ్వంబుల నిభ ఘటలేలకో చనుదేవు సమదాశి సమితి మొరయ. విరా. 1.186.

**ఘటకుఁడు** సం. విశ. (అ. టికా. ఆ).
ఘటిల్లఁ జేయువాఁడు,
కం. ... సమంచితానల సంస్కా,ర దశా పూతత్వము నా, విదితయశుఁ డౌనర్చె విప్రవితతి ఘటకుఁడై. మౌస. 1.152.

**ఘటజానకుఁడు** సం. వి. అ. పుం.
ఒక మహర్షి. ధర్మరాజు సభకొకపరి వచ్చినవారిలో నొకఁడు. సభా.1.21.

**ఘటన** సం. వి. ఆ. స్త్రీ.
ఘటనము, చేయుట.
చం. ... నితాంత దంత రటదాస్య రంగ వికట భ్రుకుటీ చటుల ప్రవృత్త న,ర్తన ఘటనా ప్రకార భయద స్ఫురణా పరిణద్ధ మూర్తియై. విరా. 2.133; విరా. 3.77.
2. కృత్యము, యోగము, కూర్పు.
తే. ... గడవరాని, దైవఘటనకు నొత్తుఁ జిత్తంబులోన. విరా. 2.208.

**ఘటనము** సం. వి. అ. న. ఘటన.
కూర్పు, యోగము, కృత్యము.
కం...అ,ప్పలుకులకు నసత్యత్వము, గలుగఁగ నేర్చునొకొ దైవఘటన బలమునన్. శల్య. 1.263

**ఘటపృష్ఠము** సం. వి. అ. న.
బాన యడుగు భాగము, బొచ్చె.
తే. స్థావరములుఁ దన్నుఁ గలయ, విలయ మొందిన ఘటపృష్ఠ విధము దాల్చు. శాంతి. 5.74.

**ఘటము** సం. వి. అ. పుం.
1. కుండ, కడవ.
సీ. ... తనదు శుక్లము నిర్గమించిన ఘట సురక్షి,తము సేయ స ప్రభేదము లొంది యది సత్పురుషులైరి. శల్య. 2.160.
కం. వినుము ఘటము సేయుట సాధ నములు లేకున్న నగునె. శాంతి. 5.368.

2. ఖాన.
చూ. ఘటపృష్ఠము

**ఘటశుద్ధి** సం. వి. ఇ. స్త్రీ.
భాండములను శుద్ధిచేయుట.
సీ. ... ఇలువడి ఘటశుద్ధి గలిగిన కాంతలందు. తే. నిల్చు. అను 1.285.

**ఘటి(యి)ంచు** సం. స. క్రి
1. చేయు, కావించు.
కం. జనకుఁడు వేడుకఁ జేసెం,చిన యంతన సంతసిల్లి చేతం బిండం, బనుమానింపక యేఁ,బెట్టిన శాస్త్ర విధానగతి ఘటింపమి వచ్చున్. అను 3.129.
వ . ఆకాంత ... అంజలి ఘటించి యవ్విరించి కిట్లనియె. ద్రోణ. 2.167
2. సమకూర్చు, నెఱవేర్చు.
తే. కుసుమబాణుని బాణముల్ గూడ నైదు,గరఁగి నేరిమి వాటించి కరువు గట్టి, పోసి చేసి దైవము సంపుటము దగ ఘటించిరో కాక యిట్టి చేడియలు గలరె. విరా. 2.27.
3. ఆయత్తపఱచు, సిద్ధముచేయు
చం.... ఘటింపఁగఁ బంపు రథంబు చయ్యనన్. విరా. 3.150.
4. మోపు, ఆరోపించు.
ఉ. ... అన్నపైఁ, తప్పు ఘటించి నీవు నొక తాలిమి గల్గినవాఁడవై నెపం బొప్పినఁ జెల్లె నీదు నిలు వోపును జాతముగాక యిచ్చుటన్. విరా 5.93.
5. ఏర్పఱచు, కూర్చు.
చం. ... అట్టిదియును ధర్మువే తగ ఘటించిన నిక్కము లేదయేని. ఉద్యో. 2.70.
వ. .... లలాటంబుల నంజలి పుటంబులు ఘటించి. ద్రోణ. 2.363; విరా. 1.13.
6. జరిపించు.
సీ. ... కపటంపు జూదంబు ఘటియించి ధర్మాత్ముఁడగు ధర్మసుతు సిరి యపహరించి. కర్ణ. 3.356.
7. కల్పించు.
సీ. .... అచ్చోటి మాటలవి కొన్ని ఘటియించి చెప్పి. మౌస. 76,
8. నిర్మించు, పన్ను.
ఉ. ... వైరిదృష్టులకు భీకరమై చనుఁ గ్రౌంచవ్యూహరం,బెల్లి ఘటింపు నీదు వెరవేర్పడ నమ్మెన యద్భుతంబుగన్. భీష్మ 2.20.
9. పొందు, సిద్ధింపఁజేయు.
సీ. ... అర్థముల్ దుర్బుద్ధికైనను సిద్ధించు నగుకాలమున నార్యులయ్యుఁ గాని ఆ — కాలమున ఘటింపఁగాఁ నేరరు. శాంతి 1.185.
కం. వెండియు ధనార్జనంబులు, గొండలవలనను ఘటించుకొననగు. భీష్మ. 1.37.
10. చెప్పు.
తే. వ్యాస మునినాథు షడ్గుణైశ్వర్య ధుర్యు నాగమ వ్యాస కర్మరు నమిత తేజుఁ,గొలిచి తత్ప్రసాదంబున వలను దెంపుఁ గలిగి యేను నారాయణకథ ఘటింతు. శాంతి. 6.346
11. సంపాదించు.

చం. .... భోగపరుండు గావునన్, ధనము ఘటింపఁగాఁ దగు విధంబని చూచి. శాంతి. 3.472.

అ. క్రి.

సంభవించు, జరుగు.

కం. మొదల విధినియతియును నట్టిప యందురు పెద్దలది ఘటింపంబో దే, మదిఁ జూచి చెప్పినను, దప్పదు మేరువు దిరిగేనేని బాంచాలసుతా. ఉద్యో. 3 123.

**ఘటిక** సం. వి. అ. స్త్రీ

గడియ, అఱువది విగడియల కాలము ఇది ఇరువదినాలుగు నిమిషముల కాలము, $2\frac{1}{2}$ గడియలు ఒక గంటలేక 60 నిమిషములు.

సీ. ... అమ్మని నెడనాడి,యుంటర్హి తుండయ్యె నొకటఘటిక. అను. 2 308.

**ఘటితము** సం. విణ. (అ. ఆ. అ).

యోజితము, కూర్పఁబడినది.

వ... భీమసేనుండు ఘటిత కాంచన బింధు సందోహ సుందరంబును వృథ విశాలంబును నగు పంకయుం .. బుచ్చుకొని. భీష్మ. 2 64.

వ. ... విప్పుటద్భాగంబుఁ గవాట ఘటితంబని చొరనొల్లక కవాటఘటి తంబు విప్పంబడగా వగచి చొరం బోయి తత్కవాటస్పర్శ శిలా ఘట్టిత లలాటుండనైన నన్నుం జూచి ... ద్రౌపది న... సభా. 2.140

**ఘటిల్లు** సం. అ క్రి.

కలుగు

సీ. ... భూతంబుల యందెల్ల దయ ఘటిల్లు. శాంతి. 5.228; శాంతి. 6.145.

**ఘటోత్కచుఁడు** సం. వి. అ. పుం.

భీమునకు హిడింబయందుఁ బుట్టిన వాఁడు. ఆది. 6.232.

(చూ. చివరి సంపుటము అనుబంధము)

**ఘటోదరుఁడు** సం. వి. అ. పుం.

వరుణుని సేవించు దానవులలో ఒక్కఁడు. సభా. 1.72.

**ఘట్టన** సం. వి. అ. స్త్రీ.

1. సంఘర్షణ, ఒరపిడి, రాపు.

చం. కరితురగాది ఘట్టనయు గాలియు నొంపక యొంటియున్న యత్తరువు ఉద్యో. 2 88.

2 హతి, వ్రేటు.

తే. బాణఘట్టనఁ గలఁగఁ బడి నొచ్చి. ద్రోణ. 4.117.

**ఘట్టనము** సం. వి. అ. న. ఘట్టన.

1 సంఘర్షణము, ఒరయుట, రాపిడి.

మ, గుణరావంబులఁ గ్రుపాణ ఘట్టన రవ ఘోషంబునున్. విరా. 3.160.

2 తాఁకుడు, త్రొక్కుడు.

వ. .... తురంగ రింఛా రథనేమి గజ పద ఘట్టనంబుల నిల గ్రక్కదల. ద్రోణ. 5 342.

3. హతి, వ్రేటు.

వ. ... కౌంతేయ సైన్య సంతానంబు నానాస్త్ర ఘట్టనంబుల విఘటితంబు సేయుచున్న నశ్వత్థామ నంత నంత సుందు. ద్రోణ 5.225.

**ఘట్టము** సం. వి అ పుం.

సన్నివేశము.

ఆ. ఎట్టి ఘట్టములను నెట్టి యాపద
లను,నెట్టి తీఱములను ముట్టఁబడిన,
వంతలెల్లఁ బాయ నింతులఁ బ్రజలను,
నానరఁ జూడఁగనిన జనుల కెందు.
ఆది. 4.84.

**ఘట్టితము** సం. విణ. (అ. ఆ. అ).
కొట్టఁబడినది.
వ. ... లలాట ఘట్టిత గృహద్వారుం
డయి. సభా. 2.86.
మ. .... గాంధారేశు వీతధ్వజున్,
విరథున్ విస్ఫురితాస్త్ర ఘట్టితునిఁ
గావింపన్. ద్రోణ. 1.160.

**ఘనత** సం. వి. ఆ. స్త్రీ.
గొప్పతనము.
ఆ. ఒలసి లోభ మోహములు దోష
సంసేవనం బౌనర్పఁగా ఘనత్వగాథ
యగు నవిద్య భూమియై బహు కర్మ
బీజముల కంకురాది శక్తులొసఁగు.
శాంతి. 4.344.

**ఘనపథము** సం. వి. అ. పుం.
మేఘమార్గము, ఆకాశము.
కం... ఘనపథ మఖిలంబుఁ దూఁటు
కట్టెడు తూర్య స్వనములును. భీష్మ.
1.236.
చం. ... సింహనాదముల్ఘన పథమెల్ల
నిండఁగ. మౌస. 52.

**ఘనము** సం. విణ. (అ. ఆ. అ).
1. దృఢమైనది, గట్టిది
వ. .. నిద్రితుండైన భీమసేను నతి
ఘన లతా పాశ బద్ధుఁ జేసి గంగ
మడుగునం ద్రోచిన. ఆది. 3.13.
సీ...పొదవును ఘనమును నగు కోట
గలిగి శాంతి. 2.383.

2. గొప్పది.
మ. .. చతురస్సారాశి మధ్యంబునన్
ఘన బాహాబలమొప్ప నన్ను నెదు
రంగా నొక్కఁడున్ లేమి యెవ్వనికిం
దెల్లముగాదె. విరా. 2.75.
3. అధికమైనది.
మ. ... త్రిదశేంద్ర సూనుఁడు ...
ఘన కాతోజ్జ్వల దుర్నివార విలసత్
కాండంబులన్ ద్రోణు వాహన సూత
ధ్వజ దేహముల్ వొదివె. విరా.
5.137.
వి. అ. పుం.
1. మేఘము, మబ్బు.
చం. .... ఘనపంక్తులు లేని వియత్త
లంబు. శాంతి. 6.119.
ఉ. .. ఘన ప్రకారంబును బోలెఁ
గాఱుకొంచు. విరా. 5.69.

**ఘన సమయము** సం. వి. అ. పుం.
మేఘముల కాలము, వర్షఋతువు.
వ. ఆ వనచరుండు రామునకుఁ
గృతాంజలియై దేవా యీ ఘర్మసమయ
శేషంబును ఘనసమయంబునుం గడపి
మఱి సీతాన్వేషణంబునకు నుత్సహిం
చుట లెస్స. ఆర. 6.387.

**ఘనసారము** సం. వి. అ. పుం.
1. కర్పూరపు చెట్టు.
చం. సరళ తమాల .... ఘనసార
మహీరుహ రాజ రాజి సుందర నవ
నందనావళుల. ఆది. 8.78.
2. కర్పూరము.
చం. నల దమయంతులిద్దఱు .... సలి
పిరి దీర్ఘ వాసర నిశల్ ఘనసార
పాంసులం,దలిరుల శయ్యలన్. ఆర.
2.24.

3. శ్రేష్ఠమైన మేఘము (విశేషణోత్తరపదము).

ఉ. భూరి తపోవిశేష పరిపూర మృదుస్థిర హృత్కరండ విస్తార నివాస తంత్ర ఘన సార విధా పరమాభిరామ రేఖా రమణీయ ఘనసారము = (విష్ణు పరమున) శ్రేష్ఠమైన మేఘము; (శివ పరమున) కర్పూరము.

**ఘనాంతావసరము** సం. వి. అ. పుం. (ఘన + అంత + అవసరము).
మేఘములు చివరి కాలము; శరత్కాలము.

కం.....జేవీసహితంబుగఁ బ్రాప్ఱవరుఁడవ్వనమునందు విహరించె ఘనాంతావసర వాసరంబుల. అర. 4.327.

**ఘనాఘనము** సం. వి. అ. పుం.
వర్షాకాలము, వానకారు.
వర్షుక మేఘము, కురియు మేఘము.

కం. చని ఖాండవంబుఁ గాల్పఁగ, మొనసి మహాహస్తి యూథముల్ బోని ఘనా, ఘనములచే బాధితుఁడయి,వనజుకడ కరిగి హవ్యవాహనుఁడనియెన్. ఆది. 8.249.

**ఘనుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
గొప్పవాఁడు, అధికుఁడు.

సీ. .. కర్ణార్జునులయందు ఘనుఁడెవ్వఁడగునొక్కొ,యను ఘనంబుల సందియంబు మాన్ప. విరా. 4 205.

ఆ. ... అనుపమానతేజు ఘనుఁ గుమారుఁ గని. 7.350.

తరువోజ...కౌరవజ్యేష్ఠుండు ఘనుఁడిట్టులనియె. ఆది. 6.129.

(ఇక్కడ దృఢమైనవాఁడు, గట్టివాఁడు, ఒక పట్టుపలయే నెగ్గవలయు ననువాఁడు-అని భావము).

**ఘర్మజలము** సం. వి అ న.
చెమటనీరు, చెమట (చూ. ఘర్మము).

**ఘర్మము** సం. వి. అ. పుం.
చెమట.

ఉ. ఉల్లము చల్లడిల్లఁ దనువున్నత ఘర్మజలంబు దాల్చుచున్. విరా. 2.91; శాంతి. 5.439.

2. వేసవికాలము.

వ. అట్టి ఘర్మదివసంబులు సహింప నోపకెద్దునుం దొక్కనాఁడు కృష్ణునట్లనియె ఆది. 8 230.

**ఘర్మసమయము** సం. వి. అ పుం.
వేసవికాలము (చూ. ఘన సమయము, ఉదా.)

**ఘస్మరుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
చంపినవాఁడు.

చం. కనుఁగొని వల్లభుండు మురఘస్మర ఁ...... ద్రోణ 1.356.

# ఘా

**ఘాతకుఁడు** సం. విణ. (అ. ఆ. అ).
చంపువాఁడు, హింసించువాఁడు.

సీ. ... పొలియుదు రన్యోన్య ఘాతకులై భవత్ జ్ఞాతిజనులు. స్త్రీ.2.161.

**ఘాతము** సం. వి. అ. పుం.
1. దెబ్బ, వ్రేటు, ప్రహారము.

వ. ... బకావరజుండు దస్సినం బవమానపౌత్రుండు పదవైచి తాను మీఁదై జాను కూర్పర ముష్టి ఘాతంబులు నిర్ఘాత పాతంబులు బోలెఁ బ్రయోగించి నొప్పించి. ద్రోణ. 3.268.

2 చంపుట, సంహారము.
వ... భృగు వంశజుండైన రురుఁడు
గావించు సర్పఘాతంబు సహస్ర
పాదుఁ డుడిగించినట్లు. ఆది.1.128.
సీ. పూతనాఘాతంబుఁ జేటనేచరమైన
శకటంబు ద్రోపును. సభా. 2 41.

**ఘాతి** } సం. విణ. (న్. నీ. న్.)
**ఘాతిని** }
చంపినవాఁడు, చంపినది. (వృత్తి
యందు కర్మవాచకము పూర్వపద
ముగా నున్నపుడే ఈ రూపమగును).
ఉ. .. సోదర ఘాతినైన క్రష్టంద
మనంబునఁ బెఱుగు శోకము నెట్లు
సహింతు...శాంతి. 1 14.
కం. బంధుఘాతిఁ బర ధనహరణ
పరునిఁ జంపి పుణ్యుఁడగు నృపుఁ
డనఘా. శాంతి. 1.95; అను.
5.105.
కం. పడయఁగరాని కొడుకులఁ,
గడుఁ బలుపుడఁ బడసి పుత్రఘాతిని
వైతి. ఆది. 4.152.
2. నాశనము చేయునది, హరిం
చునది.
తే. అధిప సర్వాస్త్ర ఘాతియై యతఁ
డిల్లు,నస్త్రమునఁ జిత్రముగఁ దెగ
యంచఁ దునిమె. ద్రోణ. 3.205.
3. కొట్టువాఁడు, నలియఁగొట్టువాఁడు.
తే. ...గోవు, ముక్కు గుద్దెడువాఁడు
దుష్కృష్టఘాతి, యగు నతండు
నధోగతి కరుగువారు. అను. 2 62.
వి ఇ. పుం.
దెబ్బ, పోటు.
చం. ఉఱఁడు సురేంద్రుడైన బలి
యుండు హిడింబుఁడు వాని దాడికిన్
వెఱవనివారలుం గలరె. ఆది. 6.195.

**ఘాతుకుఁడు** సం. విణ. (అ. ఆ. అ.)
ఘాతకుఁడు.
చంపువాఁడు, హింసించువాఁడు.
సీ. ... పొలియుదు రన్యోన్య ఘాతు
కులై భవద్జ్ఞాతిజనులు. స్త్రీ. 2.160.
(సం. ము. పాఠము)

**ఘాసము** సం. వి. అ. పుం.
లేఁత పచ్చిక.
ఉ. ... వెల్వడియె శైల విశాల
గుహాలిను-చ నా,గంబుల యూధ
ముల్ సరస ఘాస పరిగ్రహణోత్సు
కంబులై. ఆది 6 175.

# ఘూ

**ఘూకము** సం. వి. అ. పుం.
'ఘూ' అని ధ్వని చేయునది, గుడ్ల
గూబ.
తే. ... కనియె .. కాక ఘూకా
రవ స్ఫూర్తి . కమీ తరుచక్రవర్తి.
విరా. 1.162.

**ఘూత్కారము** సం. వి అ పుం.
'ఘూ' అను ధ్వని, ధ్వని.
కం ...ధార్తరాష్ట్రి వీరుల కయ్యా,
గారముల నెగసె నెంతయు, ఘోరం
బుగఁ గాక ఘూక ఘూత్కారంబుల్.
సభా. 2.253.

**ఘూర్జరము** సం వి. అ. పుం.
ఒకానొక దేశము. గుజరాతిదేశము
భీష్మ. 1.40

**ఘూర్జరుఁడు** సం. వి. అ. పుం.
ఘూర్జరదేశ పురుషుఁడు, గుజరాతి
వాఁడు.

వ. . . ఘూర్జరులు బ్రద్ధపరుల నడి దంబులం ... యుండుదురు శాంతి. 3.11.

**ఘూర్ణనము** సం. వి. అ. న.
భ్రమణము, తిరుగుడు.
మ. అవనీచక్రము ... .. అర్ణవముల్ ఘూర్ణన మొందఁ .. సూతునకు రాజ్యంబొప్పదం జూపెనన్. విరా. 2.284.
కం. ... ఘూర్ణనమొందిన యర్ణవం బనఁగ. అశ్వ. 4.163.

**ఘూర్ణమానము** సం. విణ. (అ.ఆ.అ)
తిరుగుచున్నది, కల్లోలపడుచున్నది.
వ. ... ధర్మజుం దమ్మెయికి సమ్మతించి బీభత్సు వీక్షించి ఘూర్ణమాన మానసుండగుచు. విరా. 1.84.
తే. మందరాచల చటుల విమర్దనమున ఘూర్ణమానమై గాధ సంక్షోభ మెసఁగఁ దలఁకు జలనిధి నాఁ ద్రిగర్తక్షితిప, బలము దిరుగుడు వడియె సంకులము గాఁగ. విరా. 3.177

**ఘూర్ణము** సం. విణ. (అ. ఆ. అ).
భ్రాంతము, తిరుగునది. కలఁగునది.
తే. .. ద్రోణుండు గుణరవ స్ఫురణ ఘూర్ణ,రోదసీ ... భాసుఁడగుచు మార్కొనఁ గడంగి. భీష్మ. 3.347.

**ఘూర్ణిక** సం. వి. ఆ. స్త్రీ.
దేవయాని పరిచారిక.
వ. ... దేవయానియు .. తన్ను రోయుచు వచ్చుదాని ఘూర్ణిక యను పరిచారికం గని. ఆది. 3.145.

**ఘూర్ణితము** సం. విణ (అ. ఆ. అ).
భ్రాంతము, తిరుగుడువడినది
ఉ. ... తలఁకి వాఁడు మహోన్నత ఘూర్ణితాకృతిన్ ద్రోణ 5.229.
తే. అరుణములు ఘూర్ణితంబులునైన లోచనంబులు మెఱయ. మౌస. 17
వ. .. ప్రసంగము నాకర్ణించి కోప ఘూర్ణిత బాష్పపూరిత నయనయై యున్న దేవయానిం గని యిట్లనియె. ఆది. 3.145.

**ఘూర్ణిల్లు** సం. అ. క్రి.
తిరుగుడువడు, సంక్షోభించు
మ... కొండలమూడు ... ప్రస్ఫుటము పాతాళంబు ఘూర్ణిల్లె. విరా 4 172.
వ. .. దాపటి కల్లు ... వేగ ఘూర్ణిల్లె. కర్ణ. 3 342.
వ. ... పురంబు సముత్సాహ రవం, ద్రోపదియంబునకు ... ఘూర్ణిల్లుచుండె. ఉద్యో 4 136

## ఘృ

**ఘృణ** సం. వి. ఆ. స్త్రీ.
కనికరము, దయ.
కం. అవ్వసుధాధిపుఁడల్లని నవ్వొల యఁగ మాఱుకొనె ఘృణాకలితుండై కల్యా. 1.218.

**ఘృణి** సం. వి. ఇ. పుం. స్త్రీ.
కిరణము, వెలుఁగు.
తే. అతఁడు భూరి ప్రతాప మహా ప్రదీప, దూర విఘటిత గర్వాంధకార వైరి,వీర కోటీర మణి ఘృణి వేష్టితాంఘ్రితలుఁడు కేవల మర్త్యుఁడే ధర్మసుతుఁడు. విరా 2.191.

**ఘృతము** సం వి. అ. పుం. న.

ఆజ్యము, నెయ్యి.

కం. ... అది భోధశ్రీకి ఘృతంబు నకు వెన్నక్రియ జనకుడై పేర్చె. శాంతి 4.333.

**ఘృతాచి** సం. వి. ఈ. స్త్రీ.

ఒక యప్సరస్త్రీ కపిలా కశ్యపులకుఁ బుట్టినది ఆది 3.65.

వ్యాసుడు ఒకప్పుడు అగ్నికార్య పరుఁడై యరణి పుచ్చుకొని మథింపఁ దొడఁగెను. ఆ సమయమున నచటి ఘృతాచి యను నప్సరోవనిత లోచన గోచరంబగుటచేఁ గామ గోచరత్వము నొందెను. అతనిని వంచింపఁ దలఁచి ఘృతాచి చిలుకయై యుండెను. అప్సరో రూపాతిశయ సక్త చిత్తుండైన వ్యాసునకు శుక్రస్రావమై యరణి యందుఁ బడియెను. అతఁడు నిర్వి శంకంబగు నంతఃకరణమున నరణి మథించెను. ఆ యరణియందు శుకుఁడు జనించెను. శాంతి. 6.250-251.

శ్లో॥ ఊర్వశీ మేనకా రంభా ఘృతాచీ చ తిలోత్తమా, సుకేశీ మంజుఘోషాద్యాః కథ్యంతేఽప్సరో బుధైః.

**ఘృతార్చి** సం. వి. స్. పుం.

విష్ణువు.

కం. ఘృత మర్చిస్సంపద యయి, ఘృతార్చిరభిధాన మొందె. శాంతి. 6.435

## ఘో

**ఘోటకము** సం. వి. అ. పుం.

అశ్వము, గుఱ్ఱము

వ. .. ఆస్థానంబు సేరవచ్చి ఘోటకంబుల నుపలక్షించుచున్న నన్నరేంద్రుండు గనుగొని. విరా. 1.257.

**ఘోటము** సం. వి. అ. పుం.

ఘోటకము, గుఱ్ఱము.

శా. ... ఘోట స్యందన వారణ ప్రతతులం గూడన్ సతూర్యంబుగన్. విరా. 5.242.

ఘోణ సం. వి. ఆ. స్త్రీ.

నాసిక, ముక్కు.

కం. ప్రాణాయామము గ్రమమునఁ బ్రాణోత్పీడనముగాని భంగి నడుపుచున్, ఘోణాగ్రస్థితి విషయశ్రేణి దొఱఁగియుండి యోగసిద్ధుఁ డగు యున్. శాంతి. 6.113.

**ఘోరము** సం. విణ. (అ. ఆ. అ.)

భయంకరము

సీ. ... ఘోర గృధ్రము సుకుమార నాగాంగనఁ, బటుగతి నొడియంగ బాలుకరణి. విరా. 2.128.

వి. అ. న.

దారుణము, భయానకము, దురాగతము.

కం. తగుఁ బగదీర్చుట యిమ్మెఁ, బగపగనే నెత్తురెత్తి త్రావుట భీముండు గడున్ ఘోరము సేసెనుఁ మగల కతిక్షుద్ర వృత్తమా పొగడొసఁగున్. స్త్రీ. 2. 63.

ఘోషము సం. వి. అ. న.

1. ధ్వని.

సీ. ... రథ ఘోషమునఁ బ్రతిరవ మిచ్చు నచల భయమున వాపోవు

ఘంగినుండ. విరా 3.157; భీష్మ. 1.104

2 చాటుట, ప్రకటించుట.

వ. మన నగరంబునకు జంఘాలురం బంపుము పురంబున వారలు వోయి భవద్విజయ ఘోషంబాచరించి. విరా. 3 237.

3. చెప్పుకొనుట.

చం. ... అర్జునుఁ బోలఁగ ... లేరను జనఘోష ముచ్చ... ... మహీవలయాం... ఆది. 6 85

4. గోవులుండు ప్రదేశము, గోశాల, తొట్టుపట్టు.

వ. విభాండకుంపు ... ... నకు వచ్చి గోగణ సంకీర్ణంబైన యొక ఘోషంబునందు గోప సత్కృతుండై యొక్క దివసంబు వసియించి యిది యొక ఘోషంబని గోపాలురఁ నడిగిన. ఆర. 3.116. (చూ. 117, 118,)

5. ఆలమంద.

(చూ. ఘోషయాత్ర).

**ఘోషయాత్ర** సం. వి. అ. స్త్రీ.

ఆలమందలను పరికించి వచ్చుటకై చేయు ప్రయాణము.

ద్వైత వనమునందున్న పాండవుల నవమానింపఁ దలఁచి కౌరవులు ఘోష యాత్ర సలిపిరి. (చూ. దుర్యోధనుఁడు) ఆర. 5.373.

**ఘోషించు** సం. స. క్రి.

చాటించు, ప్రకటించు.

వ. ... నీ విజయంబు పురంబున ఘోషింప గోపాలురం బుచ్చుమనిన. విరా. 5.231.

**ఘోషిణి** సం. వి. ఈ. స్త్రీ.

శబ్ద సహితమైన వాక్కు.

సీ. ఘోషిణి నాఁగ నఘోషిణి యన రెండు దెఱఁగుల ... వాగ్దేవి పరఁగు. అశ్వ. 2 27.

## ఘ్న

**ఘ్న** విశ. (మూఁడు లింగములు సమాసాంతమున నుండి).

చంపు - అను నర్థమిచ్చును ప్రత్యేక ప్రయోగము లేదు.

నాశనము చేయు.

శత్రుఘ్నుఁడు. ఆర. 6 269.

## ఘ్రా

**ఘ్రాణము** సం. వి. అ. న.

మూర్కొనుట, వాసన చూచుట.

వ. ... అతండెత్తి యాలింగనంబును మూర్ధఘ్రాణంబును జేసె. కర్ణ. 3.386

2. జ్ఞానేంద్రియములలో నొకటి.

వ. త్వక్చక్షు శ్రోత్ర జిహ్వా ఘ్రాణంబులను బుద్ధీంద్రియములును. శాంతి. 2.285.

3. ముక్కు.

సీ. గంధంబు ఘ్రాణంబుకాని తక్కిన యాఱు నధిగమింపఁగ నోపవు. అశ్వ. 2.29.

**ఘ్రాత** సం. విశ. (పు. స్త్రీ. న,)

ఆఘ్రాణించు వాఁడు, వాసన చూచు వాఁడు. అశ్వ. 2.13.

**ఘ్రేయము** సం. విశ. (అ. ఆ. అ.)

మూర్కొనఁదగినది, వాసన చూడఁ దగినది. అశ్వ. 2.13.